

# పూజ్యగౌరవనీయులైనగురుదేవులు

## లాలాజీ









షాజహాన్పూర్ కేంద్రముగా ఉంటుంద

ప్రతివారికి ప్రకాశము ఇక్కడినుండి నుండి వస్తుంది

**కరపత్రము ఉర్దూలో ప్రచురించినది**

**ఉర్దూలో వ్రాసి నిక్షిప్తము చేయబడిన మూలము నకు**

**ఇది తెలుగు అనువాదము**

***"మీరు మీ తండ్రి వారసత్వాన్ని పొందాలనుకుంటే, మీరు మీ తండ్రి గారి యొక్క క్రమశిక్షణ/విద్య మరియు జ్ఞాన విధానాన్ని తప్పనిసరిగా నేర్చుకోవాలి."***

ప్రియమైన సోదర అభ్యాసిలారా!

మీ అందరి కొరకు పూజ్యగౌరవనీయులైన గురుదేవులు, ఫతేగడ్ వాస్తవ్యులు అయిన శ్రీ మహాత్మారామచంద్రజీ మహారాజ్ గారి యొక్క నడవడికను మరియు జీవన విధానము గురించిన విషయములు సంక్షిప్తముగా మీముందుంచబడుచున్నవి. పూజ్యగౌరవనీయులైన గురుదేవులను ప్రేమించువారికొరకు మరియు అనుసరించువారి కొరకు, విధేయులైన శిష్యులుగా ఆయన అడుగుజాడల్లో అడుగులు వేసేందుకు సంసిద్ధులైన అనుచరులుగా మిమ్మల్ని ముందుకు నడిపంచగల దివ్యజ్యోతిగా దీనిని ఉపయోగించుకుంటారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము. మీరు సాధించే పురోగతి మరెందరకో స్ఫూర్తినిచ్చి గురు పాదాలను ఆశ్రయించి ఆధ్యాత్మిక పథంలో ముందుకు సాగేందుకు తోడ్పడగలదని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాం.

పూజ్యగౌరవనీయులైనగురుదేవులు యొక్క మొట్ట మొదటి నియమమేమనగా, మనము దేనినైతే చెప్పేదమొ అదే ఆచరణలో పెట్టవలేను మరియు ఏదైతే ఆచరింతుమొ అదే చేప్పవలేను అనగా మనము చెప్పేది మరియు చేసేది ఒక్కటై వుండాలి . నిస్వార్థత మరియు సత్ప్రవర్తన అనునవి ఒక యోగికి వుండవలసిన ముఖ్య లక్షణములు. మీరందరూ పూజ్యగౌరవనీయులైన గురుదేవులు జీవితచరిత్రను సంపూర్ణముగా పరిశీలించినచో, వారు చెప్పిన నియమములు సంపూర్ణముగా మనము అమలుపరుచవచ్చును. వీటిని మీకు

గుర్తుకు తెచ్చుటకు ఇక్కడ సంక్షిప్తముగా చెప్పబడుచున్నవి. వారు ధరించే దుస్తులు పరిశుభ్రముగాను మరియు అతి సాధారణముగాను వుండేవి. వారు మనస్సును ఉత్తేజపరచు పదార్థములు లేని ఆహారమును తీసుకునేవారు.

ఆత్మగౌరవము: ఏ స్నేహితునినుండిగాని, సన్నిహితునినుండిగాని లేక తనను ప్రేమించు చున్న వారి నుండి గాని ఎప్పుడూ ఏ వస్తువునూ కోరలేదు. తన మనసును నొప్పించి నపుడు తనలోనే బాధపడేవారు, కాని ఎందుకు ఇలా అన్నావని ఎవరిని ప్రశ్నించేవారు కాదు.

హజ్రత్ బూ అలీ షాహ్ కలందర్ గారు భోదించిన సూక్తిని పాటించిరి: ఒకవేళ ఆకలితోప్రాణము పోయినను సరే కాని ఇతరుల భోజనముపై పరన్నజీవిలాగ ఆహారమును తినరాదు.

దేనికి చింతించని స్థితి: పర్షియారాజైన కైకస్ సింహాసనమునైన కాలితో తన్నివేయుము శిరస్సునైనా ఇమ్ము, కాని నీ గౌరవమును మాత్రము చేజారిపోనీయకుము.

వారి వీలునామాలోని మాటలను పరిశీలించిన: “నా దగ్గర చిల్లి కాసు లేదు. అయినా మహా మహా రాజుల దగ్గర కూడా లేని అమూల్యమైన సంపదను మీకు నావారసత్వ సంపదగా అందిస్తున్నాను.” ఎంతటి (సంతృప్తి) నిరాసక్తత ! ఎంత గొప్ప మాటలు !! సోదరులారా, ఆలకించండి. ఆ మాటలను ఆచరించండి. ఉత్తమమైన ఫలితం అందుకోండి.

ఒకవేళ పిత్రార్జితమైన ఆస్తిని ఆశించినట్లైన, నీ తండ్రి యొక్క గుణములను కూడ నేర్చుకొనవలెను.

దివ్య భోదన: భగవంతుడు ప్రేమస్వరూపుడు.

ఆచరణ: పూజ్యగౌరవనీయులైనగురుదేవులు యొక్క కృప ఏవిధముగా ఉండేదంటే, ప్రతి ఒక్క ప్రియమైన సోదరుడు, తన గురువు లాలాజీ గారు తననే ఎక్కువగా ప్రేమిస్తున్నాడని చెప్పుకునేవాడు. ఇది వారి పరిపూర్ణమైన ప్రేమకు నిదర్శనం.

దివ్య భోదన : ఈశ్వరుడు నిష్పక్షపాతి.

<u>ఆచరణ :</u> పూజ్యగౌరవనీయులైనగురుదేవులు ధనవంతులలో ధనవంతుడైన భక్తునితో ఏవిధముగా ప్రేమ పూర్వకముగా వ్యవహరించేవా వారో, పేదలలో నిరుపేదయైన భక్తునితో కూడ అంతే ప్రేమపూర్వకముగా వ్యవహరించేవారు.

<u>దివ్య భోదన :</u> భగవంతుడు ఎప్పుడూ పరోక్షంగానే చూస్తు ఉంటాడు.

<u>ఆచరణ:</u>పూజ్యగౌరవనీయులైనగురుదేవులు అన్ని రహస్యములను ఛేదించగలవారై నప్పటికిని, ఎప్పుడు కూడా ఎవరి లోపములను ఎత్తిచూపేవారు కాదు. దానికి బదులుగా వారిలోనిలోపములను దూరము చేయు ప్రయత్నము చేసేవారు.

<u>దివ్య భోదన:</u> సిద్ధులు మరియు శక్తులు, పతనమునకు కారణము.

<u>ఆచరణ:</u> పూజ్యగౌరవనీయులైనగురుదేవులు సిద్ధులు మరియు శక్తుల యొక్క అద్భుతములను చూపించగల శక్తి వున్నప్పటికి, ఎప్పుడు కూడా వాటిని ప్రదర్శించలేదు. మరియు వాటిని కలిగియుండుట అనునది, ఉన్నతఆధ్యాత్మిక ఉన్నతికి చిహ్నమని కూడా భావించలేదు. కాని అవసరమైన సమయములలో, తనను ప్రేమించువారి యొక్క బాధలను, దుఃఖములను తొలగించుటకు వారికి అద్భుతములు జరిగినట్లు తెలియనీయకుండా మరియు అనుమానమురాకుండా, సాధారణ లౌకిక పద్ధతులను అనుసరించేవారు.

<u>దివ్య భోదన:</u> మాధవ సేవకన్నా మానవ సేవకన్నా ఉత్తమం.":

<u>ఆచరణ:</u> పూజ్యగౌరవనీయులైనగురుదేవులు ప్రతియొక్క స్నేహితునకు, తనను ప్రేమించువారికి, ప్రియమైనవారికి లేక పరిచయము లేనివారికి సేవచేయుటకొరకు సిద్ధముగా వుండేవారు. వారు స్వయముగా అప్పు చేసి మరి ఇతరులను ఆదుకొనేవారు.

<u>దివ్య భోదన:</u> ఫకీరు దుస్తులు ధరించినంత మాత్రమున సాధువు కాలేడు.

<u>ఆచరణ:</u> పూజ్యగౌరవనీయులైనగురుదేవులు ఏ వస్త్రములైతే తనకు లభించునో, వానినే ధరించేవారు. తనకు లభించిన స్థానములోనే కూర్చునేవారు. వారు ఎప్పుడుకూడ

తనకొరకు ప్రత్యేకమైన వస్త్రములుగాని, ప్రత్యేకమైన స్థానమునుగాని, ఆసనమునుగాని ఆశించలేదు.

దివ్య భోదన: సేవించగలిగే వారికే సేవలు అందుకునే అర్హత ఉంటుంది.

ఆచరణ: పూజ్యగౌరవనీయులైనగురుదేవులు తన గురువునకు గురువైన, గురుదేవులు రహమతుల్లాహ్ అలైహి గారి సూచన మేరకు చివరి క్షణము వరకు రామనామ ప్రచారము గావించివరి.

ఆధ్యాత్మిక వనాన్ని పెంచి పోషించేందుకే తన రక్తమును నీటివలె ధారపోసి, అభివృద్ధి చేసినారు,మరియు చివరి క్షణము వరకు ఆధ్యాత్మిక వనాన్ని తడుపుతూనే వుండెను. దానిని మన అసమర్థతతో ఇంకను అభివృద్ధిలోనికి తేలేకపోయినను, కనీసము ఉన్నదివున్నట్లుగానైన కాపాడుకొనుట మన కర్తవ్యము కదా! ఇట్లు చేయుటద్వారా మన గురువుగారికి సేవ చేసిన వారము మరియు సంతోషమును గలిగించిన వారమగుదుము.

దివ్య భోదన: భగవంతుడు మన తప్పులను మనించడం ఆయన నైజం."

ఆచరణ: పూజ్యగౌరవనీయులైనగురుదేవులు ఎప్పుడుకూడ ఏ శిష్యుని యొక్క తప్పులకు బాధపడలేదు,వారిని మందలించలేదు, దండించలేదు. ఆ తప్పులను తన తప్పులుగా భావించి, భగవంతునికి భగవంతుడిని ముందు మోకరిల్లేవారు వారి తప్పులను క్షమింపమని ప్రార్థన చేసారు. ఆ తప్పులను గూర్చి పరులముందు ఏనాడు ప్రస్తావించలేదు. దానికి బదులుగా అతనిలో వున్న మంచి గుణములను పేర్కొనేవారు.

దివ్య భోదన: నమ్రతే భూషణం – సాధన సంపత్తికిసోపానం.

ఆచరణ: పూజ్యగౌరవనీయులైనగురుదేవులు ఎప్పుడు ఏ మహాత్ముని గాని, ఏ మతమును గాని లేక ఏ ధర్మమును గాని పరిహసించేవారు గాదు. దానికి బదులు వారిని గౌరవించి, ఆదర సత్కారములు చేసేవారు. ఎవరైన గొప్పవారు వచ్చినచో వారిని తన స్థానమున లేక

తనకంటె ఉన్నతమైన స్థానమున కూర్చోబెట్టేవారు. నమ్రతాపూర్వకముగా వారి సేవకై వారి ముందు కూర్చునేవారు.

దివ్య భోదన: ఇతరులు హృదయమునకు బాధగలిగించు పనిచెయకుము .

ఆచరణ: పూజ్యగౌరవనీయులైనగురుదేవులు నోటినుండి ఎప్పుడు కూడా ఇతరులకు బాధ కలిగించు ఏ ఒక్క కఠినమైన మాటకూడా వెలువడేదికాదు. ఒకవేళ అవసరమై ఏదైనా సలహా

ఇచ్చినచో, అది ప్రేమానురాగములతో ఇచ్చేవారు.

11-5-1944

పూజ్యులైన నా గురుదేవులు లాలాజీగారిని:

"నీకు తెలియకుండానే నా అంతర్గతస్థితిని అనుకరించినావు. మరెవరికీ ఈ సామర్థ్యము లేదు" అని లాలాజీగారు తెలిపిరి. ఒక ఆలోచన వచ్చింది: "ఫతేగర్‌లోని సమాధి వద్ద పాడటం నిషేధించబడింది. ఈ సూచనను పాటించవలెనా?

ఆదేశించబడినది: ఎప్పుడైన ఒక ప్రదేశమును దర్శించినప్పుడు అచటి యజమానిగాని, అధికారిగాని నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పైనను, ఒప్పైనను పాటించవలెను, ఈ నిబంధనలు నీ సత్సంగ్‌లో పాటించవలసిన అవసరం లేదు, నీ ఉన్నత స్థితి అభివ్యక్తమైనపుడు ప్రజలంతా నిన్ను అంగీకరించవలసి వస్తుంది, నీ స్థితియే స్వయముగా వారిని ఒప్పుకునేటట్లు చేస్తుంది. నీవు ప్రవేశపెట్టిన ఆలోచనల మేరకు సత్సంగీయులు(అభ్యాసిలు) సాధన చేయుదురు, మునుపెన్నడూ లేని విధంగా నేను కాన్పూర్ వెళ్ళుట నిషేధింపబడినది. ఒకవేళ అనుకోకుండ వెళ్ళుట జరిగితే పూఫాజీ వద్దకు పోరాదు. నీకు సమంజసమనిపించినపుడు ఎవరి శక్తినైనా సరే పూర్తిగా ఉపసంహరించవచ్చును. నీవు కోరికలు లేనివాడివైనావు. కావున ఎవరి మంచిగాని, చెడుగాని మాట్లాడకు. నీవిప్పుడు బంధవిముక్తుడవు. కావున నీవు ఎవరి శిక్షణ విషయములో నైనా జాగ్రత్తగా నుండవలెను. నీవు ఎన్నడును పూర్తి (శక్తితో) సంకల్పబలంతో ప్రాణాహుతిని ప్రసరింపజేయకుము, మంచికి ఆనందపడుట, చెడుకు కోపము తెచ్చుకొనుట తగదు.

18-05-1944:

(ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు)

నీ కీర్తి ప్రతిష్టలు M1 కు కూడా పేరును తీసుకువస్తుంది. అతడు తనని కూడా తయారు చేయలేదు అని బాధ పడనవసరం లేదు. బాహ్యంగా ఎన్నడూ అతనికి విధేయతను చూపించడంలో లోటు రానీయకు. అంతరంగం విషయంలో నీవు స్వేచ్ఛను

కలిగి ఉన్నావు. నీవు సంస్థను అభివృద్ధి చేయాలి. నీ భావనలూ ఊహలు నావే అవుతాయి మరియు ఇవి ఖచ్చితంగా ఉంటాయి. నాకు ఉన్న అనుభూతి తో కూడుకున్న నమ్రతా పూర్వక అలవాటు నీవు కలిగి యుండాలి, అనుసరించాలి. అలాగే ఎన్నడూ నా స్వీయ లక్షణమైన భిక్షకుని పాత్రను నీవు వీడవలదు. అది కూడా 'ఆయన' ద్వారం వద్ద మాత్రమే! అయినప్పటికీ రాచరికపు గాంభీర్యము కలిగి ఉండాలి.

M1 లోని ధైర్యం లోపానికి కారణం నీవే నీవు ఖచ్చితంగా ఉండాలి. మెతక-దనపు అలవాటును మానుకోవాలి. నీవు ఎలా ఉండాలని నేను కోరుతున్నాను అలా నీవు ఉండవలెను. నేను M1 ను నా కుమారునిగా భావిస్తున్నాను కనుక అతడు తన మనసులో ఈ భావముతో ఉండి పని చేసినట్లయితే తగిన ధైర్యమూ ఉంటుంది. సింహ పిల్ల సింహమే అవుతుంది. ఎవరిని నేను కొడుకుగా భావించానో అతడు కూడా సింహమే! అతనిని నేను నా పెద్ద కుమారునిగా భావించాను. మిగతా వారు అందరూ పిల్లలే. ఇప్పుడు M1 కాన్పూరు లో పొందిన ప్రభావము నుండి పూర్తిగా విముక్తుడు. చెడు కాలము వెళ్ళిపోయింది. మంచి కాలము ఆసన్నమవుతున్నది. అతని రక్షణ నా బాధ్యత. ఇప్పుడు అతడు తన ఆరోగ్యమును పుంజుకుంటాడు. అతడు తన స్థితి గూర్చిన ఎఱుకలో లేడు. ఇప్పుడు అతనిని ఎవరూ ఎదుర్కొనలేరు.

M1 ప్రశ్న: నేను ఏ తప్పు చేశాను R1 భావాల ప్రభావం నాపైన పడింది?

***లాలాజీ నిర్దేశము***:

నీవు ఎప్పుడైతే ఒక వ్యక్తికి నీ హృదయాన్ని సమర్పిస్తావో అప్పుడు నీవు ఆ వ్యక్తి ఇచ్చే వరం లేక శాపం తాలూకు బహుమతులు స్వీకరించాల్సి ఉంటుంది. అదే ఇప్పుడు నీవు చూస్తున్నావు. అయినప్పటికీ నీవు ఆందోళన చెందనవసరం లేదు. ఇప్పుడు ఏ మాత్రం ప్రభావం మిగిలియుండలేదు. అనుభవించలేదు. నీవు ఈ ప్రమాదాన్ని అనుభవించలేదు అయినప్పటికీ తప్పక ఇబ్బంది మాత్రం పెరిగింది.

M1 ప్రశ్న: ఒక శిష్యుడు తన గురుదేవులు ఎడల 'అనంత మైన ప్రేమను' ఎలా పెంపొందించుకో గలుగుతాడు?

***లాలాజీ మహరాజ్:***

"గురుదేవులు యొక్క నిరంతర స్మరణ ద్వారా !"

సాయంత్రం: నీ గురించి R1 నీతో ఎప్పుడో ఒకసారి ఘర్షణ పడవలసిన అవసరం వస్తుందని సూచన వచ్చింది. నా వద్దకు రావడం అతనికి ఇష్టం లేదు. ఎప్పుడైతే ఇతర పద్ధతులు సఫలీకృతం కాలేదో అప్పుడే ఆయన నీ పూజ్య గురువులకు అనగా లాలాజీ గారి గురువు గారికి నిన్ను ఆధ్యాత్మిక అభివృద్ధికి దూరం చేయమని ప్రార్ధనలు సమర్పించారు. ఇది ఆయనకు చాలా అయిష్టతను కలిగించినది. ఆ విధంగా అది ఆయన ఆనందాన్ని భంగ పరచిన ప్రయత్నాలు జరిగినవి. నీకు ఇచ్చిన దీక్ష విరమింప చేయాలని నీవు పతనం చెందేట్లు నీకు కొన్ని కథలు వినిపింప చేశారు. గ్రాండ్ మాస్టర్ యొక్క అనుజ్ఞ తీసుకొని R1 పై తగిన చర్య తీసుకోవాల్సి ఉన్నది. నీకు వీలైనప్పుడు ఆయన సమాధి చెంతకు వెళ్ళుము. R1 విషయంలో M1 తన బాణానికి గురి అయి M1 ఏమీ చేయలేని స్థితిలో ఉన్నాడని R1 సంతృప్తి చెందాడు. R1 ఎప్పుడూ నిన్ను క్రిందకు దిగజార్చే వేసే విషయంలో సతమతమవుతుండేవాడు. నేను ఎప్పుడూ నిన్ను రక్షిస్తూనే ఉన్నాను. లైంగిక సంబంధిత ఆలోచనలు నీలో ప్రవేశ పెట్టబడినాయి. ఈ విధానాల వలన విజయం లభించకపోవటంతో దిగంబర స్త్రీల ప్రతిబింబాలు నీ హృదయంలోనికి చొప్పించ బడ్డాయి. నీవు నాకు వదలకుండా ఏది మిగల్చలేదు కనుక ఆ నగ్న స్త్రీల రూపాల నుండి రక్షింపబడినావు. నీవు నీ గ్రాండ్ గురుదేవుల దృష్టిలో పడేంతగా అభివృద్ధి పొంది ఉండుటచే నీ పై ఉపయోగించిన ఏ ఉపాయమూ విజయవంతం కాలేదు! ఒక స్త్రీ నీవు సంభోగిస్తున్నట్లు భావన లోనికి తీసుకోబడినది. ఆ విధంగా నీవు చేసేట్లు చేయటానికి నిన్ను దిగజార్చేట్టు చేయడానికి అతనికి R1 కి ఇది చివరి ప్రయత్నం. రూపంపై ధ్యానం బులంద్-షహర్ నుండి వచ్చిన స్త్రీకి ఉపదేశించడం జరిగినది. దాని వలన ఆమె వ్యామోహపు బంధము R1 తో ఏర్పాటు

అవుతుంది. R1 యొక్క గృహము కుమార్తెలు కోడళ్ళు ఉండదగ్గ నివాసముగా లేదు! నీ యొక్క పతనంకై మరియు B1 యొక్క అభివృద్ధికై ప్రార్థనలు అర్పించడం, ప్రయత్నాలు జరగడం అయ్యాయి. నిన్ను క్రిందకు దిగజార్చేట్టు వేయడానికి ఎంతో ప్రయత్నం చేశారు ఆయనా, కానీ అతని మనసుకు ఎన్నడూ దైవ సంకల్పమే అంతిమ విజయం పొందుతుంది అనేది తోచలేదు! ఈ విషయాలు నీకు ఎందుకు తెలియ చేయబడ్డాయంటే నీవు కరుణ చూపించకుండా ఉండటానికి. నేను అతనికి మూడు సార్లు నీ అదృష్టం గూర్చి సమాచారం అందజేశాను.

<u>19-5- 1944:</u>

<u>**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు**:</u>

ఆ స్థలానికి సంబంధించిన మొత్తము పనిని ఈ రోజుతో పూర్తిచేయుము నేను మూడు రోజులు సమయం ఇచ్చాను ఇది పూర్తి అయిన తర్వాత మరో పనిని చేపట్టాం, ప్రస్తుతం చేత ఉన్న కార్యం ముగిసిన తర్వాత S1 కు సంబంధించిన దానిపై ప్రత్యేక శ్రద్ధ చూపుము ఆడవారిపై అతని ప్రేమపెరుగుతున్నది. నేను ఎంతో ఇష్టంతో అతనిని పెంచాను నా చేతి మీదుగా ఎవరికైతే దీక్ష ఇచ్చాను,వారి యెడల నేను బాధ్యుడిని. నీవు ఎప్పుడైతే బాధ్యత తీసుకుంటావో అప్పుడు నేను ఊరట చెందుతాను నీవు K2కు ఏదైతే ఇచ్చావో అది అతనికే గ్రహించు నట్లు చూడము. భవిష్యత్తులో అలాంటి పొరపాటు చేయకుము ఇంకా ఏ మాత్రమైనా దృష్టి అతనిపై పెట్టి ఉన్నట్లయితే అతని మనసు తల కిందులయ్యేది నిన్న అతనికి నీవు చెప్పిన ప్రత్యేక పద్ధతి త్వరపడి చెప్పావు, అంతకు ముందు ఇచ్చిన శిక్షణ గ్రహించిన తరువాత ఆ విధానము తెలపవలసినది.

ఎప్పుడు నీ దినచర్య ముద్రణకు వస్తుందో అప్పుడు నీ పేరు తొలగింపబడుతుంది, ఇది P1 యొక్క తప్పుడు పని మరియు R1 మేధావితనం! వారు ప్రజలు నీ వైపు మొగ్గ కుండా ఉండేందుకు ప్రయత్నం చేస్తున్నారు. లేకుంటే వారి జీవనాధారం పోతుంది. ఆ

అంధుడైన R1 ఒక విషయం ఊహింపలేకున్నాడు. లక్షల దుష్ట భావనలు శత్రువులకు ఉన్నప్పటికీ దైవ సంకల్పం మేరకు మాత్రమే ఏదైనా జరుగుతుంది!

నీవు నీ హృదయాన్ని చీల్చి అక్కడ చూసినట్లైతే నా రూపాన్ని అక్కడ చూడగలవు అలాగే నీవు అక్కడ లెక్కలేనంత శక్తి, నా రూపం వెనుక ఉన్నట్లు గమనిస్తావు.

నిన్ను నేను నా హృదయంలో దాచుకున్నాను ఎవరు అనుమాన పడకుండా! R1 మాత్రమే ఈ విషయమై కొంత పసిగట్టె ఉద్దేశ్యం కలిగి ఉన్నాడు, ఎందుకంటే అతడు నా 'స్థితి' తో సంబంధం కలిగి ఉన్నాడు కనుక ఊహించగలిగాడు. నాకు అతని పేదరికం గురించి సానుభూతి ఉన్నది. అందుకని అతనికి ఒక హోదాను కలిగించాను. అందుకే అతడు ఒక హోదా గల వ్యక్తిగా జీవించడం ప్రారంభించాడు లోభం బాగా పెరిగింది. దైవము పూర్తిగా మరచిపోబడ్డాడు. నీకు సంపద యున్నను కూడా నీవు నన్ను మరిచి పోకుండా ఉండగల సామర్థ్యం నీకు మాత్రమే ఉన్నది. అలాంటి సమర్ధత గల వ్యక్తులు చాలా కొద్దిమంది మాత్రమే ఉంటారు. R1 ఇంటి వద్ద ధనము ఆనందం, సౌఖ్యములకు దుర్వినియోగం చేయబడుతున్నది. అర్హత గల వ్యక్తులకు విలువ లేదు. పేదల గూర్చి తలంపే లేదు! భాగ్యవంతులకు ప్రాముఖ్యం. చాలా తరచుగా అరుదుగా అర్హులైనవారు పేదవారు డబ్బు లేక పోవడంతో ప్రయోజనం పొందకుండా వెళ్లిపోవాల్సి వస్తున్నది. ఇలాంటి విషయాలు నీవు దృష్టిలో పెట్టుకోవాలి.

నేను నీకు "పరిపూర్ణత్వం" కేవలము 15 రోజులలో ఇచ్చాను. అప్పుడు నీవు నీ ఉద్యోగానికి సెలవు పెట్టి నా ఇంటి దగ్గర ఉన్నప్పుడు. (నేను బహుశా ఇది జూలై 1931లో చేశాను – రామచంద్ర) నేను నిన్ను ఆ ప్రయోజనం కోసమే పిలిచాను అది లేఖ ద్వారా పిలిపించి ఉంటే అందరికీ తెలిసి ఉండేది. నీవు నీ దినచర్య R1 పంపించడంలో పొరపాటు చేశావు. నీకు ఎప్పుడైతే నాలాంటి వ్యక్తి లభిస్తాడో అప్పుడు నీవు అతనితో సూటియైన సంబంధం ఏర్పరచుకోవాలి.

నేడు నీవు S1 కి మంచి పని చేశావు. నేను ఆందోళన  నుండి పూర్తిగా ఊరట చెందాను. B1 పూర్తి అహంకారముతో చేడిపోయాడు. M3 పనికిరాని వాడుగా తయారయ్యాడు. కానీ అది అతని మార్గదర్శి బాధ్యతగా మిగిలిపోతుంది. B1 'నా' స్మరణ లో ఎక్కువ గా ఉంటున్నాడు. నా నుండి ఏమి నేర్చుకోవాలో అది నేర్చుకొనుము. అప్పుడు నేను ఈ కార్యం నుండి విముక్తులవుతాను. నా వార్ధక్యపు వయసు గూర్చి దృష్టిలో పెట్టుకో! నేను తప్పక సహాయం చేస్తూనే ఉంటాను.

<u>ఒక ప్రశ్నకు సమాధానం:</u> దివ్య కృప వలన పొందినది  ఉన్నత శక్తివంతంగా స్వయంకృషిచే పొందిన ఆధ్యాత్మిక శక్తికి ఉండదు! పూర్ణశక్తి బహుమతిగా మాత్రమే ఇవ్వబడుతుంది. R1 దుష్కార్యాలకు రావణుని దానికి పోలిక లేదు.

రావణుడు తన శత్రువులను సవాలు చేసి హెచ్చరిక చేసి ఎదుర్కొన్నాడు. R1 నీకు మిత్రుడిగా నటించి నీకు అపకారం చేశాడు.  బాహాటమైన సవాలు చేసి ఎదుర్కొంటే అపకారం కానీ చాలా తగ్గి ఉండేది. అతనిచే కారణ భూతమైన వానిని నేను తొలగించి వేస్తాను. నేను నీకు జడ పదార్థములపై అధిపత్యం ఇస్తాను. నేటికి ఇది సిద్ధం చేయడం జరుగుతుంది, పనిని ముగింపుము. నీకు ఇవ్వాల్సినది ఏమున్నది అని నేను ప్రయత్నిస్తున్నాను. విశ్వాసం గూర్చి ఎవరైతే నేర్చుకోవాలను కుంటారో వారు నీ నుండి నేర్చుకోవాలి. ఎవరేని జిజ్ఞాసి నీ సాంగత్యంలో ఉంటాడో అతడు దృఢ విశ్వాసము పొందుతాడు –  ఇది నా ప్రార్ధన!

**<u>సూచనలు</u>**:

(1) జల పక్షివలె నీ జీవితాన్ని మలచుకొనుము. అది నీటి నుండి బయటకు రాగానే దాని రెక్కల తడి ఆరిపోతుంది.

(2) సత్సంగ సోదరులపట్ల ప్రేమను పెంపొందించుకొనుము, దైనందిన ప్రవర్తనలోను, మాటలలోను తియ్యదనాన్ని, గాంభీర్యాన్ని పెంపొందించుకొనుము.

(3) నీ మిత్రుని మరియు శత్రువుని సమానంగా ఆదరించుము. అంటే, వీరిరువురికి శుభం కలగాలనే కోరుకొనుము".

నీవు జీవితంలో చక్కని సహధర్మ చారిణిని పొందావు ఒక యోగి/మహాత్ముడు ఇలాంటి చురుకైన భార్యను కలిగి యుండాలి. కేవలం ఆవిడ వలన మాత్రమే నీవు ధృవ పదవిని పొందగలిగావు.

ప్రశ్న: పొగడ్తలు లేక స్తుతిని అనుసరించాలా....?

జవాబు: అది సంస్కృతికి విరుద్ధం. నీవు నా ఉదాహరణ నుండి పాఠాన్ని నేర్చుకో!

ప్రశ్న: మిమ్మల్ని అనుసరించేది ఎలా ? మిమ్మల్ని అనుసరింప గలిగే శక్తి ని మీరింతవరకు ప్రసాదించలేదు !

జవాబు: నేను ఇప్పటికే ఈ శక్తులన్నింటినీ నీకు ప్రసాదించాను. అవి తగిన సమయానికి ఉపరితలం పైకి వస్తాయి.

20-5-1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నీవు నీ సెలవును సెప్టెంబర్‌కు మించి పొడిగించాల్సిన అవసరం లేదు లేకుంటే నీవు నష్టపోవచ్చు. డాక్టరు సలహా మీద లేక నీ ఆరోగ్యము బాగుండకపోతే నీవు నాలుగు నెలలు సెలవు పొడిగింపుము. అప్పుడు నేను నీ నష్టానికి బాధ్యుడను అవ్వుతాను. నీవు మాకు ప్రియతముడవు. నీ ప్రవర్తనా సరళి లోని ప్రతి చర్య నాకు కష్టం కలిగిస్తున్నది. నీవు ఏది చెప్పినా నిర్ణయించుకున్నా నేను అది జవదాటి పోను. అలాగే నేను ఊరకే నీవు బాధలు పడుతూ ఉంటే చూస్తూ ఉండే ప్రేక్షకుడిలా ఉండలేను. నీవు బాధపడుతుంటే నేను కూడా బాధ పడతాను.

**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు**:

నీవు ఎప్పుడూ నీజీవిత విధానాన్ని నన్ను ఉదాహరణల గడపాలి. ఏ వ్యక్తి నైనా కోపగించే టప్పుడు నీ హృదయం అందులో నిమగ్నమవ్వకుండా చూడు, ఎందుకంటే అలా జరిగితే  నేను అతని నాశనము తెచ్చేందుకు బద్ధుడనై ఉంటాను. ఆందోళన చెందవద్దు ఎవరైనా వేలకొలది శాపనార్థాలు నిందలు నీపై వేయని, నీవు దానిని సహించుము. దీని అర్థము ఎవరైనా నిన్ను నిందిస్తే నీవు తిరిగి అతనిని నిందించకు అవసరమైతే త్రిప్పి కొట్టవచ్చును. కానీ ఎన్నడు నీ హృదయంలో అతడి గూర్చి చెడుగా తలంపును కోరుకొన రాదు. భూకామందుగా సంబంధించిన వ్యవహారములలో నీవు నీ స్వీయ విధానం అనుసరించుము. అక్కడ ఈ నియమము వర్తింపదు. అయినా కొంత మేర అదుపు కలిగి యుండుము. కోర్టులలో కేసులు వేయవచ్చును. తీర్పు(ఉత్తరువు) పొందవచ్చును. సందర్భం వచ్చినదంటే ఆయుధాలతో సంఘర్షణకు దిగినా హాని లేదు, అన్ని పరిస్థితులలోనూ నేను నీతోనే ఉంటాను. మోసగించబడిన అమాయకుడికి రక్షణ ఇవ్వడం నీ కర్తవ్యం. అవసరమైన వేళ నీవు శిక్షించిన అందులో తప్పులేదు.

నిన్ను అధోగతికి తీసురావడానికి మరియు B1ని ముందుకు తీసుకెళ్లడానికి ప్రార్థన సమర్పించబడినది. ఇక్కడ దృక్పథం ఏమంటే నీవు B1 కంటే ఎన్నడూ ముందుకు పోకూడదనే దృష్టి ఉన్నది. కానీ ప్రార్థనలో మాటలు ఇవి: నా R1 గృహంలో ఎప్పుడూ ఆధ్యాత్మిక సంపద ఉండాలి. B1 ఆధ్యాత్మికతలో పరిపూర్ణుడై ఉండుగాక!

22-5- 1944:

**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు**:

(ఆధ్యాత్మిక పద్ధతుల ద్వారా హాని కలిగించే ప్రయత్నాల సమయంలో): ప్రపంచం ఎంత చెడుగా గడిచిపోతున్న దంటే నిన్ను  స్పృశించకుండా చూడాలంటే చాలా కష్టంగా ఉన్నది. నీవు A1 ని కూడా లెక్కలోకి తీసుకోవాలి. నీవు నీ దేహంలో అనుభూతి చెందే వేడిని, ఉష్ణాన్ని ఎప్పటి కప్పుడు బయటకు తిసివేయడం కొనసాగిస్తూ ఉండుము. నీ సంకల్పాన్ని ఇప్పుడే ప్రయోగించాల్సిన అవసరం లేదు. సరే కొంత బాధను అనుభవించు.

ఇప్పటికే రక్షకుడవుగా నీవు ఉంటూ, నీ సంకల్పాన్ని ఉపయోగించ కుండా ఉండు. నిన్ను జాగ్రత్తగా చూడాల్సిన అవసరం దృఢంగా పెరిగినది. వ్యతిరేకత బాగా పెరిగింది. నా పూజ్య గురుదేవులు తో సంబంధము ఏర్పరుచుకో! ఈ సమయంలో నేర్పడం శిక్షణ ఎవ్వరికీ ఇవ్వవలదు. నా పూజ్య గురుదేవులు నుండి సహాయమునకు ప్రార్థిస్తూఉండుము. పగటిపూట నిద్రించుట ఆపివేయుము.

పూజ్య గ్రాండ్ గురుదేవులు విచ్చేశారు. ఇలా అన్నారు. "నీవు చింతించవలదు. నీకు ఇష్టమైతే ఆ ప్రాంతమంతా మరియు అక్కడ నెలకొని ఉన్న పరిస్థితిని పూర్తిగా నాశనం చేయవచ్చును.

"అదంతా నీ ఇచ్చాను సారం కానివ్వండి ప్రభూ!" అని శ్రీ బాబూజీ బదులు ఇచ్చారు.

ప్రతిగా గ్రాండ్ గురుదేవులు ఈ విషయమై చర్య తీసుకోబడుతుందని చెప్పి తగినంత అంతరంగిక బలాన్ని ప్రసాదించి వెళ్ళి పోయారు.

***<u>పూజ్య లాలాజీ మహారాజ్:</u>***

నీ బుద్ధిని పాడుచేయు ప్రయత్నము చేయబడుచున్నది. నీ స్థితి ఎవరు కూడ పాడుచేయలేని దశకు చేరినది. నిన్ను జాగ్రత్తగా ఉండమని నిన్న నేను తెలిపియుంటిని. ఏ మాత్రం ఏమరుపాటు పనికిరాదు. ఈ రోజు ఏదైతే నేను ఊహించానో అదే జరుగుచున్నది. ఏపనైతే జరిగిపోయిందో ప్రపంచంలో ఎవరుకూడ దానిని వెనుకకు తేలేరు. నేను నినుండి ఎప్పటికి దూరంకాను. రాత్రి భోజనము మితముగా తినుము. అట్లని ఆకలితో ఉండకుము. M3ఇపుడు అక్కడే వున్నాడు. ఇవన్నీ నీ శ్రేయస్సు కొరకే. ఈ పెనుగులాటలో నీకు లభించిన ప్రయోజనము మరో విధముగా పొందుట కష్టతరము. నా అభిలాష ఫలించినది. నీవు అదృష్టవంతుడవు. ఇప్పుడు నేను నీవద్దనే యుండి అన్ని పనులు చేస్తాను. ఇంతవరకు ఎవరు చేయగలుగలేని సేవలు, నీవు నా కొరకు చేసితివి. ప్రతిపని చేయుటకు సిద్ధముగా ఉన్నావు. నా కొరకు దొంగతనము మరియు దోపిడిచేయుట కూడ సబబు అని

తలంచితివి. M1 కూడా నాతో ఎక్కువ సంబంధం కలిగి ఉన్నాడు. నాకు అతనంటే ప్రేమ ఉన్నది. అతడు కొన్ని విషయాలు వదిలివేయాలి. తగిన సమయంలో చెబుతాను. అహంకారపు గర్వానికి అతీతంగా అతని యాత్ర జరుగుతున్నది. వినమ్రత బిందువు తెరువబడినది. దానికి అతీతముగా నీవు వికసింప చేయుము.

ప్రశ్న: ఎవరేని వ్యక్తి లో విశ్వాసం పెరగాలంటే ఆ ప్రత్యేక బిందువు నిర్దిష్టమైన వ్యక్తి యొక్క భావన లోనికి తీసుకు వచ్చి ఎప్పుడైతే విశ్వాసము వృద్ధి చెందినదో అప్పుడు ఆ భావన బిందువును వెనుకకు తీసుకువచ్చేలా చేయాలా?

బదులు: అలా చేయవలదు అని !

"సంఘటనల దారి మళ్లినది. బహుశా M3 నీ చెంతకు రావచ్చును. అయినప్పటికీ ఈ విషయములో ఆశ తక్కువే. అతడిని క్షమింపకము. అట్లా జరిగినట్లయితే అతనికి ఏమీ చేయవద్దు. R1 ఇప్పుడు బాగు చేయబడలేదు. ఈ విషయము ఇదివరకే గమనించబడింది.

నీకు నాకు మధ్య సంభాషణ జరిగేటప్పుడు స్వామీజీ అనగా B3 నీ ప్రక్కన ఉంటే మంచిది. రాత్రి పూట పడుకోవడం లో తప్పు లేదు. అణకువకు చెందిన బిందువు సూఫీలు ఇబిద్ అని అంటారు. ఆ బిందువు చాలా ఉన్నత స్థితికి చెందినట్టిది. B3 ఒక నిర్దిష్టమైన ధ్యానమునకు తగినట్టుగా అలవాటు చేయించడంలో M1 ఎంత చక్కని పనిచేశాడు. అతడు దీనిని అభ్యసిస్తే తప్పక ఇంకా అభివృద్ధి చెందుతాడు. ఆ వ్యక్తి చాలా సూక్ష్మంగా అభివృద్ధి చెందుతున్నాడు. అతడు తనకు తానుగా వృద్ధి పొందుతున్నాడు. అతడు నీకు ఉపయోగపడతాడు. అతని ఆధ్యాత్మిక మార్గదర్శకి నీవంటే గొప్ప ప్రేమ ఉన్నది. నీ అభివృద్ధికి అతని కృప సహాయకారిగా పనికి వస్తున్నది.

ఆయన ఇప్పటికే నీకు చాలా ఇచ్చరు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువగా ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నారు. ఆయన నీకు ఏమి ఇచ్చినా నీవు తిరిగి బదులు ఇవ్వాలి. ఆయన్ని

కలుసుకుంటూ ఉండుము. దానికి సరియైన సమయము ఆగస్టు. ఇప్పుడు చాలా పని నీ వద్ద ఆగి ఉన్నది. ఆ సమయానికి నీ స్థితి లో కూడా బాగా మార్పు పొంది ఉంటుంది.

R2 నాకు బాధ కలిగించాడు. నీవు అతనిని క్షమిస్తే నేను క్షమిస్తాను. B2 నుండి చాలా కొద్దిగానే ఆశింపవచ్చును. అతనిపై పనిచేయుట దాదాపుగా వృధాయే అతడిని జగ్మోహన్ కు J1 వదిలి వేయండి. నీకు డబ్బుకు ఎప్పుడూ లోటు ఉండదు. జగ్మోహన్ కు 25 రూపాయలు పంపించు. భోజనాల ఖర్చు చాలా ఎక్కువగా ఉన్నాయి. నీ తోట నుండి ఆదాయం ఎంత ఎక్కువగా ఉంటుందంటే అది ఆశ్చర్యం కలిగిస్తుంది. చెట్లు కూడా అమ్మ బడతాయి. నా పేర తోట పని ప్రారంభించు. నీ చిట్టచివరి విశ్రాంతి స్థలము అదియే! నేను కూడా అక్కడే ఉంటాను! నీ అంతము కూడా నా అంతము వలననే ఉంటుంది. నీవు M1 కు కూడా అక్కడ స్థలం ఇవ్వాల్సి ఉంటుంది. ఎక్కడ ఇద్దరు పిచ్చివాళ్లు కలిసి కూర్చుంటారో అది అద్భుతంగా ఉంటుంది అనేది ఉర్దూ సామెత. ***షాజహాన్పూర్ కేంద్రముగా ఉంటుంది ప్రతివారికి ప్రకాశము ఇక్కడినుండి నుండి వస్తుంది.*** ఒక బావి యొక్క పునాదిని స్వహస్తాలతో ప్రారంభించు. నీవు రేపే వెళ్లి స్థలాన్ని ఎంపిక చేయుము. నేను మీ తోటను రక్షిస్తుంటాను. తోటలో ఒక బావి సరిపోతుంది అవసరమనిపిస్తే అవతలి వైపున ఉన్న బావికి పూడికతీయ వచ్చును. అది మంచి స్థితిలో ఉన్నది. కొంతమేర అది అవసరాలు తీర్చ వచ్చును. ఒక రాతిని సిద్ధము చేయుము. దాని పైన నేను చెప్పినది చెక్కించి పేద ప్రజలకు కొన్ని మామిడి పండ్లు పంచుము. ముఖ్యముగా పిల్లలకు కూడా! దినేష్ బాగా సంతోషిస్తాడు. నేను అతని పై నా ప్రత్యేక దృష్టి నిలుపుతాను. నేను J2 ను సమూలంగా పెకిలించాలనుకుంటున్నాను. నీవు రెండు రకాల శక్తులు కలిగి ఉన్నావు. నేను దానితో కూడా పని చేయాలి. M4 ని ఆహ్వానింపకుము. అతడు తనకు తానే వస్తే అది వేరే విషయం. ప్రకాష్ కూడా చక్కగా పైకి వస్తాడు. విషయం సరిచేయ బడినది. నా ఆందోళన పోయింది. మరి కొంతమంది హాని అనుభవించాలి. ఎందుకంటే వారు నిన్ను కష్ట పెట్టాలను కున్నారు. నీ కష్టాలు చూస్తూ పట్టించుకోని ప్రేక్షకుడిలా నేను ఉండలేను. నీవు ఎంతో నెమ్మదిగానూ ఓరిమితో నువ్వున్నావు.

జరుగుతున్న పనుల యొక్క అద్భుతాలను ప్రజలు చూడబోతారు. నీవు ఇప్పటికీ యువకుడివే. ఎంతోమంది గొప్ప మరియు ఉన్నత వ్యక్తుల సాధించలేనిది నీవు ఇంత చిన్న వయసులోనే సాధించావు. నిన్ను నా కంటే ఎక్కువగా వెలుగు లోనికి తీసుకువస్తాను.

M1 యొక్క సాంగత్యము విలువైనదిగా మెలగుము. అతడు ఎంతగానో R1 వలన మోసపోయాడు. R1 తన పనుల ఫలితాన్ని తానే పొందాడు. B3 యొక్క మార్గదర్శి అతడిని ఇంకా ముందుకు తీసుకువెళ్ళాలని ప్రేరేపితుడై నాడు. ఆయనకు ఈ స్థితి గూర్చిన ఉద్దేశ్యము లేదు. నిన్ను తప్పుడు దారిలో ఉద్రిక్తత పరచడం చాలా పెద్ద పొరపాటు. అతనిపై నీ దృష్టి మరల్చాలని నీకు కోరిక కలగడానికి కారణం అదియే. ఆ కోరికను ఆపడం నీ అదుపుకు అతీతముగా నున్నది. నేను దానిని ఆపేస్తాను. ప్రస్తుతానికి గ్రూపు సత్సంగము ఆపివేయము.

ఈ రోజు నా పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిన్ను ఒక ఊహ్-తీతునిగా చేశారు. నీ స్థితి వృద్ధి చెందుతున్నది. నేను దీనిని కూడా రక్షించాలి. శత్రువుల శక్తులు బలహీన చేయబడ్డాయి.ఇప్పుడు వారు నీకు ఏ హాని చేయలేరు.

ఈ స్థితి దీర్ఘ కాలం కొనసాగదు. ఇది తరువాత సంక్షిప్తం చేయబడుతుంది. మొట్ట మొదటిగా నా గురుదేవులచే నీకు అనుమతి లభింపబడినది. సాయంకాలము ఎక్కువ దూరం నడక సాగింపుము. ఇక్కడ చాలా గుసగుసలు జరుగుతున్నాయి.

1 నవంబరు, 1934 న M1 కు వచ్చిన కలకు సంబంధించిన వ్యక్తీకరణ ! "ఈ విషయము పూర్తిగా తేటతెల్లముగా ఉన్నది. ఈ ప్రపంచము ఒక ప్రతిబింబము వాలె ఉన్నది. అలాగునే స్వగృహము తన అసలు రూపములో వాస్తవికతగా అగుపించడమైనది."

M1: అభ్యర్థన: దయచేసి అవసరమైన సహాయము చేయండి!

జవాబు: అది అలా చేయబడింది. ఈ సమస్యలు అన్నీ అంతరిస్తాయి. ఇప్పుడు సమయం కూడా మారినది. నేను అది ఇంతటితో సరి అన్నాను !"

నీవు ధృవునిస్థితి వరకూ కూడా వెళ్లావు. ఒకటి లేక రెండు రోజులు M1 మధ్యాహ్నము నీతో ఇక్కడ ఉంటాడు. గురుదేవులు ఎడల చూపించవలసిన గౌరవము, విధేయతల పటమును  నేను నీకు చూపించాను. నీవు ఇంకా ముందుకు వెళ్లడానికి అది అవసరం. నీ తండ్రి గారి చివరి ఆధ్యాత్మిక హోదా మంచి స్థితికి వచ్చింది. ఆ నిర్దిష్టమైన రోజునీవు ఇచ్చిన ప్రాణాహుతి మంచి పని చేసినది. నా దృష్టికి ఏది వస్తున్నదో అది నేను నీకు చెబుతున్నాను.

“నా పూజ్యగౌరవనీయులైన గురుదేవులు ధైర్యానికి ఉత్తమమైన ఉదాహరణ”. ఇప్పుడు నేను ప్రక్కకు తొలగుతున్నాను. ఆయన తనకు తానే నిన్ను ఆదేశిస్తారు. నేను ఈ మాటను ఆయన నుండి పొందియున్నాను. ఆయనను సర్వస్వముగా భావింపుము. ఆయన మాత్రమే నీకు సహాయం చేయగలరు. నేను నీలో లయమై ఉన్నాను. అందుకే ప్రతి విషయంలో కూడా ఆయనపైన మాత్రమే ఆధారపడిఉన్నాను. ఆయన నిన్ను ప్రేమిస్తున్నారు. మొదటగా ఆయన నుండి నీకు శిక్షణ ఇవ్వడానికి సిఫారసు వచ్చింది. ఇది నా జీవిత కాలంలోనే వచ్చింది. నీ కదలికలు ఇంకా పై నుండి అనగా నా గ్రాండు పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నుండి అదుపు చేయబడ్డాయి. ఆయన కూడా వస్తున్నారు. చాలా అప్రమత్తంగా గౌరవప్రదంగా కూర్చుని ఉండుము. ఈ రోజు నీలో దేనికి లోటు లేదు! నీకు అనుమతి ఇంకా చాలా చాలా దూరం అనగా అతీతము నుండి ప్రదానం చేయబడినది! ఇప్పుడు నీలో ఏ లోటూ లేదు! ప్రతీది చాలా జాగ్రత్తగాను నిరంతరముగా వ్రాయమని M1 కు చెప్పుము.

పూజ్యగౌరవనీయులైన గ్రేట్ గ్రాండు గురుదేవులు వచ్చారు. వారు A1 తో అంతా మాట్లాడినట్లు చెప్పారు. వారు నన్ను పూర్తిగా పరిపూర్ణంగా తయారు చేసినట్లు చెప్పారు. నీ గురుదేవులు నామము నీ ద్వారా ఎంతో ఖ్యాతి చెందుతుంది. ప్రజలు ఎంతగానో అద్భుతాశ్చర్యాలకు లోనవుతారు. ఇలా చెప్పి వారు - (పూజ్యగౌరవనీయులైన గ్రేట్ గ్రాండు గురుదేవులు) వెడలి పోయారు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** :

దిలారామ్ కు వ్రాయము. అతడు కాన్పూరు ఇంకే మాత్రం వెళ్ళనవసరం లేదు అని. M3 వలన అతనిలో ఈ తారుమారు జరిగినది. అతనిది బలహీన హృదయం కనుక అతని హృదయాన్ని కదిలించి వేశాడు.(దుర్బల హృదయుడు). M3 అతని హృదయాన్ని కదలించి వేసాడు. నీవు ఎప్పుడూ సన్యాసులను గౌరవించాలి. ఇది నా కోరిక. M3 పై A1 కురిపించిన శక్తి నీకు వచ్చింది. గుసగుసలు తప్పించుకోవడానికి వెళ్ళమన్న సాయంత్రపు షికారు ఆపివేయయుము. M4 ప్రాధేయపడుటచే క్షమింపబడ్డాడు. "ఈ ప్రపంచము ఆది అంతము లేకుండా ఉన్నది ఎప్పుడైతే ఈ ప్రపంచం అలా ఉన్నదో ఇక దీనికి అతీతమైన దానికి కూడా పరిమితము లేదు కదా!"

ప్రశ్న: కొత్తగా చేరే వారికి ప్రాణాహుతి ఎలా ఇవ్వాలి.

జవాబు: : "సముద్ర కెరటం వలె ఒకేసారి కాకుండా, హృదయముపై ఒక బిందువును గుర్తించుకొని ప్రాణాహుతి ధారను సున్నితంగా ప్రసరింపచేయవలెను. ప్రాణాహుతి ధారను అవసరమునకు తగు రీతిగా పెంచవలెను".

M1 ప్రశ్న: సునిశితత్వం పరిపక్వత చెందనంత వరకు సరిగ్గా ఉండేది ఎలా?

జవాబు: "అనుభవమే ప్రతీదీ నేర్పుతుంది. నీకు నా అనుభవాన్ని పూర్తిగా ఇచ్చి ఉన్నాను. దాని దర్శనమే వెల్లడి చేయబడటం ఇక అవసరం. నీ కొరకు నేను ప్రార్థించుట తప్ప మరేదీ లేదు నా వద్ద. అదినీతో ఎప్పుడూ ఉన్నదే. నీకుదూరంగా ఏది నేను ఉంచలేదు. ఇప్పుడు నా గురుదేవులు తన అనుభవాన్ని విడుదల చేస్తారు.

***పూజ్యగౌరవనీయులైన గ్రాండ్ గురుదేవులు***:

"అతని M1 అంతరంగిక సంబంధము నాతోనే ఉంది. అతడు తన స్వంత స్వభావము చే మోసగించ బడ్డాడు. అతని అంతరంగిక సంబంధము యొక్క లోతు బయల్పడేంత గా

అతని స్థితి వ్యక్తీకరించ బడింది. ఈ విషయమ లో A1 చెప్పింది పూర్తిగా తప్పు. అతనిలో లోతుగా ఉన్న అనుబంధము నా తోనే ఉంది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** నిర్దేశము కొనసాగిస్తూ:

రఘుబీర్దయాళ్ సంబంధము ఎవరికీ అవసరంలేదు. బ్రిజ్ మోహన్ లాల్ నీ స్థితిచే మోసగింపబడి నాడు. అతనికి చిన్నిమట్టిపాత్రలో మహాసముద్రము నిండి ఉన్నదని ఊహ రాలేదు. M3 నిన్నుఉట్టి తెలివితక్కువ వాడివని తలచు తున్నాడు. కాని ఎన్నడూ నీకై నీవుఈ మాట వాడరాదు. మాటకు ఎప్పుడైతే పదును ఉందో అప్పుడు ఆ బాణములు(మాట) నిన్ను కూడా చీలుస్తుంది. వ్యక్తి తనను తాను విధేయుడిగా భావించడంలో హాని లేదు. N1 కి నీగురించి అనుమానం ఉన్నది. అది అతని ఎడల కంటకం (ఇబ్బంది) అయ్యింది. నీకు నేను ఇంతకు ముందే చెప్పిన ప్రకారము నా గురుదేవులు పై అన్ని వేళలా దృష్టి నిల్పుము.

S1 ఇప్పుడు ఏదోలా అవుతున్నాడు. C1 యొక్క స్థితి ఆశాజనకంగా ఉంది. అతనిలో నీవు జీవాన్ని పోశావు. S2 పైన చేసిన పని వృధాయే. వాడు N1 కి బానిస. అతడికి ఏది సరియైనది అనే అవగాహన చేయాలంటే చాలా కష్టం అనిపిస్తుంది. అయినప్పటికీ నీవు ప్రయత్నం చేస్తూ ఉండు. అందులో ప్రమాదమేమీ లేదు. B1 విషయం లో నీ వదిన గారి సిఫారసును లెక్కచేయక. మీ ఇద్దరి మధ్య చాలా ఆప్యాయత ఉన్నదని నాకు తెలుసు. అతనికి లాభం చేకూరడం వలన హాని లేదు కానీ శక్తులు ప్రసాదించడంలో నేను చేసిన పొరపాట్లు నీవు చేయవద్దు. శక్తి ఒక్కరిలోనే నిలిచి ఉంటుంది. కానీ ప్రయోజనం అందరికీ చేరుతుంది.

కాన్పూర్ వద్ద నీకు ఎండు రొట్టెలు ఇవ్వబడ్డాయి. M3 ఏమో షడ్రసోపేతంగా ఆనందిస్తూ తింటున్నాడు. నాకు చాలా బాధగా ఉన్నది. నీ సహనం నాకు మరింత బాధ కలిగిస్తున్నది.

“L చెందిన M5 కు నీవు అనుమతి ఇవ్వవచ్చును”.

M5 సమర్పణ. దయచేసి నా ప్రణామములు గ్రేట్ గ్రాండ్ గురుదేవులకు అందచేయండి. ***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: నా దీవెనలు. నేను ఎక్కడికీ వెల్ల లేదు.

ఇప్పుడే M5 కి అనుమతి ఇవ్వబడటం వలన నీవు ఏమిటో అన్నది వ్యక్త మైనది. తగిన సమయం కై నిరీక్షించుము.

నేను అడిగిన ప్రశ్నకు సమాధానంగా పూజ్యగౌరవనీయులైన గురుదేవులు “అది రఘుబీర్ దయాళ్ చేసిన అపకారము. మోసము. అనుమతి అంటే అనుమతియే. ఒకే ఒక్కటి. అది పరి పూర్ణ మైనది అని తెలియచేయ బడుతుంది. షరతు పై అనుమతి అనేది భిన్నమైనట్టిది. ఇది రఘుబీర్ దయాళ్ యొక్క మానసిక అల్లిక. మదన్ మోహన్ లాల్ కు పరిపూర్ణ మైన అనుమతినే, నేను అనుమతి ఇచ్చే సమయం లో ఇచ్చాను.

"ఈ దీక్ష కు సంబంధించిన హడావుడి బ్రిజ్ మోహన్ లాల్ యొక్క ఎన్నిక బలం చేసేందుకై. నీకు తెలియదా నేను మదన్ మోహన్ లాల్ కు చతుర్భుజ్ సహాయ్ ద్వారా దీక్ష ఇచ్చాను అని ? ఎప్పుడు మదన్ మోహన్ లాల్ నేను అనుమతి ఇస్తేనే, దీక్షకై వెళ్తానని నన్ను అడిగి నప్పుడు నేను బదులు ఇవ్వలేదు. ఈ గందర గోళం దానికదే తొలగిపోతుంది అనే ఆశతో ! ఈ రోజు ఆ విషయాలన్నీ స్పష్ట మైనాయి. నేను నిన్ను వదలి ఒక క్షణమైనా కూడా ఉండను. నిన్ను వదలి ఒక్క క్షణమైనా ఉండటానికి నా హృదయం నేడు కాక్షించుట లేదు. ఈ రోజు నా కెంతో ఆనందం గా ఉంది.ఋషి పెద్దల అందరి దృష్టి నీ వైపే తిరిగినాయి. ఆ వైపు నుండి అనుసంధానాలన్నీ త్రెంచి వెయ బడ్డాయి. M3యొక్క పెద్ద కుమారుని ఎడల ఆప్యాయముగ ఉండుము. నీకు నీ మేనత్త (ఆంటీ) తో రక్త సంబంధం ఉన్నది."

"మదన్ మోహన్ లాల్ పూర్తిగా ఖిన్నుడైనాడు. అతడు దానిని పూర్వపు దశ తో పోల్చి చూడ వచ్చును. రఘుబీర్ దయాళ్(N1), L1 ను, ఎంతో మోసం చేసాడు. L1 యొక్క

దశ ఇప్పుడు ఇది వరకటి వలే ఉండదు. అతడు నిదానంగా సరి అవుతాడు. నీవు అనవసరంగా త్వరపడుతున్నావు. M3 మూర్ఖుడు.

R2 నుదురుపై రక్తం తో చందనం పూయడమనేది అతని మెడ నరక డానికి ఉద్దేశించినది. ఆ ఉత్సవపు ముద్రలు ఇప్పటికీ ఉన్నాయి. నేను జాగ్రత్త తీసుకుని ఉండక పోతే ఎవరికీ తెలుసు ఏం జరిగి ఉండేదో ! ఈ ఆత్మా నీకు హాని చేసి M1 ను ఓడించాలని ! R2 లోనికి పంపించిన ఉధృత అనుభూతి ఏమంటే R2 తన చేతులను నీ రక్తంతో కడుగ వలెనని. కాని ఇది జరుగ కుండా నేను జాగ్రత్త తీసుకున్నాను. రక్తం చందనంగా పూయ బడినది నీ శరీరం నుండి లాగ బడిన రక్తము. అది పూయ బడిన వ్యక్తి నిన్ను హత్య చేయగలుగుతాడు. ఎవరి రక్తం అయితే చందనంగా చేయబడినదో వారిని. ఈ పనికి R2 తగిన పరికరం వలే వారికి కనబడ్డడు.

నీవు కాన్పూర్ వద్ద మజిలీ చేసి నప్పుడు M3 నీకు విష ప్రయోగం చేద్దామనుకున్నాడు. కాని నేను ఈ ఆలోచన అతని మనస్సులో నిలువకుండా చేసాను. నీవు నన్నెప్పుడూ మరువలేదు. నీ సద్భావన గల ప్రకృతి సరళ స్వభావము వలన నేను నీ గూర్చి ఎక్కువ జాగ్రత్త తీసుకునేట్లు చేసింది. నీ మేనత్త ఈ పధకం లో భాగం కాదు. అందుకే నేను ఆమెను వదలి వేసాను.

ఒక రోజు నీ భోజనంలో ఏదో కలిపారు కూడా. దాని ఉద్దేశ్యము నీ మనస్సు తారు మారు చేద్దామని. కాని నేనది పూర్తిగా  జీర్ణం చేసుకున్నాను. నీవు తల దిమ్ముగా వాంతిగా అయ్యేట్లుగా ఉన్నట్లుగా అనుభూతి చెందావు. ఆ మందు బంగాళా దుంపల్లో కలుపు బడినది. ఈ చర్య లో ఎవరైతే పాల్గొన్నారో వారికి తగిన శిక్ష విధింపబడినది. రఘుబీర్ దయాళ్(N1) కు ఈ రహస్యం/విషయం తెలుసు. ఈ మందు ఉద్దేశ్యం నీవు నన్ను ఎన్నడూ స్మరించకుండా ఉండేట్లు చేయడం.  నీ మనస్సు లో నుండి నా స్మరణ ను వీడేట్లు చేసి ఆ పై N1 నీ స్థితి ని ఎటుక  తీసి వేయుటకుకే ! ఈ మందు ప్రయోగింప బడినది. M3 రఘుబీర్ దయాళ్ ను అడిగాడు. నీ స్థితి ఎందుకు ఎటుక  తీసి వేయ బడలేదు అని ? దానికి N1

ఏమని బదులిచ్చాడంటే నీవు ఎప్పుడూ నీ గురుదేవుల స్మరణ లో ఉంటున్నావని. 'ఆయన' నీ భావనలో స్థిరంగా ఉంటున్నాడని! ఆ భావనని నీవు ఎన్నడూ వదలటం లేదని. అందువలన దాని ఫలితంగా నీ స్థితి తీసి వేయబడ లేక పోతున్నది. అందువల్ల ఆ M3 మహానుభావుడు ఈ పధకాన్ని వేసాడు. ఆ మందు (దతూరా) ఒక రకమైన ఉమ్మెత్త నుండి తయారు చేయబడియుండవచ్చును )

25-5- 1944:

" ***బంధము గురుదేవులు తో మాత్రమే నిలిచి ఉంటుంది. మార్గదర్శక గురుదేవులు కూడా అందులో కలిపి ఉంటారు.***

***ప్రశ్న : "గురుదేవులుకు ముందున్న పెద్దవారి బంధాలు కూడా తీసుకోవాలా!?"***

***జవాబు: "అన్ని బంధాలూ గురుదేవులు తోనే కలిసి ఉంటాయి."***

26-5- 1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** :

నీవు చేస్తున్న పని పూర్తికాగానే ప్రస్తుతమున్న స్థితి నుండి నీ పూర్వస్థితికి రమ్ము. అదే నీ నిజమైన స్థితి. ఈ రెండు స్థితులపై నియంత్రణ కలిగియుండుము. ఈ రోజు మీకు ప్రసాదించిన శక్తి మా గురువు ఆదేశాలకు అనుగుణంగా వచ్చింది. అతను నీ కోసం ప్రత్యేక శ్రద్ధను పెంచుకున్నాడు. నీ సరళత్వంతో అందరినీ గెలిచావు."

27-5- 1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** సూచన:

నీవు చేపట్టిన పనిలో తీవ్రత పెంచిన కారణంగా దానిని తాత్కాలికంగా నిలుపుదల చేయవలసిందిగా కోరుచున్నాము. ఇటువంటి వేగమును నేను కోరలేదు నీ మేధాశక్తి ప్రశంసించు దగినది ఎందుకంటే నీవు వాడిని(తీవ్రత) పెంచి శ్రమ తప్పించుకుని ప్రస్తుతము ఈ పని చేయకు, దానికి బదులు నీ దృష్టిని సత్సంగము లోని సోదరుల వైపు మళ్లించు నీ

హృదయంలో కర్కశత్వం ఉండుట వలన “నీ ఆలోచన ఆ దిశగా వెళ్ళకుండా కొంత నియంత్రించు మరియు శిక్షణ కార్యక్రమం ప్రారంభించు.”హృదయంలో కొంచెం కర్కశత్వం ఉండడం వల్ల, ఆలోచన ఆ వైపుకు మొగ్గు చూపడం వల్ల ఆ ఆలోచన ఆ దిశగా సాగకుండా అదుపులో పెట్టాలని ఆదేశాలు వచ్చాయి. ఇది జరిగింది, హృదయంలో కర్కశత్వం ఇప్పటికీ ఉంది కాబట్టి, నేను వేరే పనిలో నిమగ్నమై నిద్రపోవాల్సి వచ్చింది. అందుకు తగ్గట్టుగానే పాటించాను.

నిన్న రాత్రి 1.00 గంటకి, ఎవరో వచ్చి నా కుడి భుజానికి దగ్గరగా ఉన్న దిండు దగ్గర కూర్చున్నట్లు నాకు అనిపించింది; వెంటనే (హబ్బబ్‌లో) కంగారుగా లేచి పారిపోయాడు. పీడకల భయం అనిపించింది, మరియు నేను సూచించినట్లుగా ఒక మంత్రాన్ని జపించాను. గౌరవనీయమైన లాలాజీ యొక్క సూచన క్రింది విధంగా ఉంది: “ఇది ఒక దుష్ట ఆత్మ, పంపిన వ్యక్తి యొక్క అన్ని ఆధ్యాత్మిక శక్తులను లాక్కోండి; మరియు వచ్చిన దుష్టాత్మను పట్టుకొని, దానిని తరిమి కొట్టివేయుము; మరియు ఆలస్యం చేయకుండా సంబంధిత విషయంలో కఠినత్వంతో ప్రారంభించండి. ఇదంతా నీఅత్త యొక్క అపస్మారక చర్యవలన జరిగింది. ఉదయం జ్ఞానం ఇవ్వబడింది: "."

**S1 సంబంధించిన సూచనలు:** “ఇతరులకు శిక్షణ ఇచ్చే పనిని అతను కొంతకాలం ఆపాలి. శిక్షణ ఇవ్వాలనే ఉన్మాదాన్ని విడనాడాలన్నారు. ఆ శక్తి పూజ్య గురువుకు జోడించబడాలి. అది దర్శనం యొక్క ప్రయోజనం. వారి నుండి సంభాషణ ద్వారా నీకు (రామ్ చంద్ర) ఏమి వస్తుంది అనే దానిపై దృష్టి పెట్టవద్దు. ఇది హృదయాన్ని ముద్రలుల నుండి దూరంగా ఉంచుతుంది. తీవ్రమైన అలవాట్లను వదులుకోండి; మరియు నియంత్రణకు రండి. ఈ సూచన సమయంలో, M1 జోక్యం చేసుకుని, అతనికి ప్రత్యేక అధికారాలు మంజూరు చేస్తే, అతను చాలా త్వరగా పని చేసేవాడినని చెప్పాడు. దీనికి గౌరవనీయులైన లాలాజీ ఇలా సమాధానమిచ్చారు: “ఈ కారణంగా అధికారాలు మంజూరు చేయబడవు. ఈ ప్రయోజనం కోసం చల్లని మరియు ప్రశాంతమైన హృదయం ఉన్న వ్యక్తి అవసరం.

30-5- 1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

“సంస్థను ప్రారంభించండి. ప్రజలను నీవైపుకు ఆకర్షించడం ప్రారంభించండి. ఒక ఆలోచనా విధానాన్ని ఏర్పాటు చేయాలి. ప్రజలను నైతికంగా, ఆధ్యాత్మికంగా ఉద్ధరించడానికి ప్రయత్నించుము. నేను ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసాను. ”

“ఈథర్ శక్తిని ఆ వైపుకు మళ్లించవద్దు. అది చాలా వినాశకరమైన శక్తి. ఆ శక్తిని ఎవరి అనుభవంలోకి తీసుకురావాల్సిన అవసరం లేదు. మహాభారత యుద్ధ సమయంలో అర్జునుడి ఆదినంలో ఉన్న శక్తి అది. దానికి సమాధానం రాలేదు. ప్రత్యర్థులపై ప్రయోగించిన ‘బ్రహ్మాస్త్రం’ (విఫలం కాని అత్యున్నత ఆయుధం) గురించి ప్రస్తావన ఉంది. 'కాల చక్రం'అనేది శివుని ప్రత్యేక ఆయుధం. అర్జునుడి 'గాండీవంలో' (విల్లులో), ఆలోచనా శక్తి రూపంలో అవసరమైన కణాలు గడ్డకట్టబడ్డాయి. వీటన్నింటికీ వ్యతిరేకంగా రక్షణ ఇలా ఉంటుంది ... (దృశ్య ప్రణాళిక ద్వారా వెల్లడి చేయబడింది). వశిష్ట మహర్షి యొక్క 'బ్రహ్మదండ', (ఓటమి తర్వాత ఋషిగా మారిన రాజు విశ్వామిత్రతో అతని పోరాటం యొక్క పురాణ గాథలో) ఆలోచనా శక్తి ద్వారాసమ్మోహనం (హిప్నటైజ్) చేయబడింది. ఇలాంటి ప్రక్రియల ద్వారా బాణాలు కూడా సమ్మోహనం చేయబడ్డాయి."

“N1 కి నేను అధికారం ఇచ్చాను, కానీ పూర్తి పరిమాణంలో కాదు. అతను దానితో చాలా వ్యాపారం చేసాడు. అతను ఆ శక్తులలో తనను తాను విలీనం చేసుకోవడం ప్రారంభించాడు. కాబట్టి శక్తి మాత్రమే మిగిలిపోయింది; వాస్తవము(రియాలిటీ) పోయింది... ఇవి అత్యంత రహస్యమైన, ముఖ్యమైన అంశాలు, ఇవి ఒకరికి మాత్రమే అప్పగించబడతాయి. అలాంటి వారు ఎవరైనా అందుబాటులో ఉన్నట్లయితే, మూలము (జాత్) ఆదేశాల ద్వారా ఆయుధాలను విచ్ఛిన్నం చేయవచ్చు, అప్పుడు ఒకరి స్థితిని సున్నాకి తగ్గించేంత వరకు అందులో విలీనం చేయాలి. ‘వాస్తవము యథాతథంగా’ అనే ఆలోచన ఎక్కడ పోతుందో అక్కడ ఆ స్థితి ఉంది; ఊహ లేదా ఆధారం మాత్రమే మిగిలి ఉంది.

ఇది కూడా ఆ తర్వాత ఉండదు. దానిలో తనను తాను విలీనం చేసుకున్న వ్యక్తి, అలాంటి వ్యక్తిని ఏదీ ప్రభావితం చేయదు. అలాంటి స్థితికి చేరుకున్న వ్యక్తులు చాలా అరుదు. ఇవి చాలా సూక్ష్మమైన మరియు రహస్య విషయము. వీటికి సంబంధించి శిక్షణ ఇవ్వడానికి నేను తప్ప మరెవరూ లేరు. నీ చిక్కులు విప్పుతూనే ఉంటాయి. (పరిస్థితి అనుభవంలోకి వచ్చింది, కేవలం 'వాస్తవికత'కి మించిన ఊహ; మరియు ఆ తర్వాత కూడా కాదు)."

"నీ దృష్టికి తెచ్చిన స్థితి - దానిలో విలీనం కావడమే 'సద్గురు' స్థితికి నాంది గురువు. దీనికి అతీతంగా ('బాగ') - శాశ్వత స్థితి ఉంది, అది కూడా నీకు ప్రసాదించబడింది. ఇంతకు మించి, చెప్పడానికి లెక్కలేనన్ని విషయాలు ఉన్నాయి. నీ అడుగులు శాశ్వత ('బాగ') అనే స్థితిని దాటి పోతున్నాయి. మరింత జ్ఞానోదయం తరువాత అనుసరించబడుతుంది."

30-5-1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** M1 గురించి చెప్పినది :

నిన్న రాత్రి భయం అనుభవం చెందావు. ఆభయము భగవంతునికి సంబంధించినది. ఇది ఇప్పటికే ఉన్నది. ఇప్పుడు విడిపోతున్నది. ఇప్పటి వరకు నీవు నిద్రాణిత స్థితిలో దాటిన స్థితులు అన్నియు ఇప్పుడు వివరణ విధానంలో విడివడుతున్నాయి. ఆలోచనలు నీవు వేటిగూర్చి అయితే ఫిర్యాదు చేస్తున్నావో వాటిని పైకి రానిమ్ము మరియు వెళ్లిపోనీయ్. అలా నీ లో నిద్రాణిత మైన దశలు విశాలమై వ్యాప్తి చెందుతాయి.

31-5- 1944:

సూచనలు :

"ప్రతి ఒక్కరి విషయంలో అంతఃశుద్ధీకరణము తప్పనిసరి. తనవద్ద శిక్షణ పొందినవారిపుడు తమలో స్థూల్యతను పెంచుకొని తమ స్థితిని తాము నాశనము చేసుకున్నారు, R3 ఇప్పుడు ముందుకు సాగడం ప్రారంబించారు. M5కి కొంచెం ఎక్కువ శ్రద్ధ అవసరం. B1ని శుభ్రం చేయండి. నీవు పూర్తిగా శుభ్రపరచలేదు. ఇంకా చాలా అవసరం. ఒకేసారి శుభ్రం చేయడం వల్ల ఎలాంటి నష్టం ఉండదు. నీవు ఆ నిర్దిష్ట ఆయుధాన్ని

శుభ్రపరచడంలో ఉపయోగించవచ్చు కానీ ప్రసారంలో కాదు. అందులో చాలా జాగ్రత్తలు అవసరం."

<u>1-6- 1944:</u>

<u>సూచన (ద్యోతకం) (బయలుపర్చుట) (రివిలేషన్స్)</u> :

"నేను కలల సమయంలో నీ పై మోపబడిన K.. యొక్క ప్రభావాలను ఎక్కువగా శుభ్రం చేసాను. కానీ ఇవి కుండపోతగా మారిన తర్వాత, నేను నీ తో ఎల్లప్పుడూ ఉండటం ప్రారంభించాను. R2 ని హంతకుడిగా మార్చడానికి బాగా ప్రయత్నించ బడ్డాడు.

<u>3-6-1944:</u>

<u>సంస్థకు సంబంధించిన సూచనలు:</u>

"R3కి షరతులతో కూడిన అనుమతి ఇవ్వబడవచ్చు మరియు J.. వద్ద శిక్షణ అతని బాధ్యత కింద ఉంచబడవచ్చు. మరికొంత సంస్కరణ తర్వాత M5ని అనుమతించవలసి ఉంటుంది. ప్రతి ప్రదేశంలో ఎవరైనా లేదా మరొకరు అభివృద్ధి చేయబడాలి మరియు అక్కడ శిక్షణా పనికి బాధ్యత వహించాలి. మొత్తం పర్యవేక్షణ నీమీదే ఉండాలి. సర్వత్రా పర్యవేక్షణ నీదే. K2 ఇప్పుడు బాగానే ఉన్నాడు; కానీ నీవు అతనికి ఇచ్చినది నీ సహాయం ద్వారా గ్రహించు కోవాలి. B2 పనికిరాని వ్యక్తి.

<u>04-06-1944:</u>

వేరే సంస్థ కు చెందిన B3 కి సంబంధించిన ఆదేశాలు "అతని నుండి బంధాలు తిసివెయడం, వేయడం మంచిది అతడు ఈ సంభాషణ లో పాల్గొని వెళ్లిపోవచ్చు. అతడు నీకు ఆధ్యాత్మికంగా ఏమీ చేయలేడు. అతడు టక్కరివాడు. నీవు సరళుడవు మరియు ఋజువర్తనుడవు. నీవు అతనికి చెప్పాల్సినదేమీ లేదు. అలాగే అతడు చెప్పేదేది నీవు వినాల్సినదీ లేదు. అతడు తన టక్కరితనాన్ని నీ పై ఉపయోగించడానికి వస్తే నేను ఆ విషయంలో కూడా నీకు సహాయం చేయాలి. అలాంటప్పుడు ఎందుకు అటువంటి సందర్భాన్ని కల్పించుకోవడం. అతను ఉండే చోటుకు వెళ్ళవద్దని ప్రకాష్ ను

హెచ్చరింపుము. అనుకోకుండా ఎప్పుడైనా పెడితే హాని ఏమీ లేదు. ప్రకాష్ విషయంలో జరిగిన సంఘటన నా అభిప్రాయాన్ని మార్చివేసింది. అది అతడు B3 చేసిన కృతఘ్నుత పని మరియు చేయరాని పని.

<u>సమర్పణ:</u>

అతని వైఖరి, దృక్పథం, శాపంతో కూడిన ఆలోచన ప్రకాష్ పరీక్షలో విఫలుడయ్యేట్లు చేసింది.

<u>జవాబు:</u>

నేను పరిస్థితిని సరి చేస్తాను. కొంత వరకూ హాని జరిగినది. ప్రకాష్ పరీక్షల్లో B3 వలన మంచి క్లాసు పొందలేదు.

జగ్మోహన్ గురించి ఆలోచన మరియు రక్షణ వచ్చినప్పుడు "J1 ని సోదరునిగా భావింపుము, మెలగుము అని నిర్దేశం వచ్చింది.

నేను వారు చేసినది ఉటంకిస్తూ "నీ సార్వభౌమత్వం నీ సంకల్పానికి/వీలునామా కి లోబడి కొన్ని షరతుల ప్రకారం అతడిని B1 క్రింద శిక్షణకు ఉంచడమైనది."

<u>జవాబు:</u>

"వీలునామా అసంతృప్తిగా, అసంపూర్తిగా వ్రాయబడినది. ఎందుకంటే ఒక ఆలోచన వచ్చింది. ఆ వీలునామా పూర్తి అయినది అంటే అందులో నీ పేరు రావాలి. అది ఆ సమయానికి, పరిస్థితులకు సరియైనది కాదు. మంచిది కాదు. B1 మారడానికి ఇంకా ఎక్కువ సమయం తీసుకుంటాడు. అతని స్థితి ప్రస్తుతం బాగానే ఉంది. మొత్తం పరిస్థితి కూడా J1 ని అతని వద్దనే శిక్షణ పొందినట్లు చేయాల్సి వచ్చేట్లు జరిగినది. నా హృదయం J1 నీ వద్ద శిక్షణ పొందేలా చేయాలని కోరుతున్నది. అయినా నేను నిస్సహాయుడను.

<u>ప్రశ్న:</u> ఎందుకు M1 తాను అధోగతి లో ఉన్నాను అని అనుకుంటాడు ? అది నా హృదయాన్ని గాయ పరుస్తుంది.

<u>జవాబు:</u> నిస్సారత పెరిగినది. అతనికి పాలు మంచివి.

<u>ప్రశ్న:</u> ప్రస్తుత పరిస్థితుల్లో అతడు పాలని తీసు కోలేడు.

<u>జవాబు:</u> నీవు అది నీ భావనతో కూడా తొలగించ వచ్చును.

సాయంకాలం ఆరు గంటల తరువాత:

<u>***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***</u> <u>చెప్పినది: (వ్యక్తీకరణ):</u>

"నేను చనిపోవుచున్నాను. B1 తన ఆశయాలతో తీరిక లేకుండా ఉన్నారు. అతడు తన ప్రాతినిధ్యపు ఆలోచనలతో నిమగ్నమై ఉన్నాడు. నా జీవిత అవశాన దశ సమయంలో కూడా ప్రజలు తమ స్వార్థ కోరికలు వదలలేదు. నేను డబ్బు గనుక మిగిల్చి పోతే ఎవరికి తెలుసు ? ఏమి జరిగి ఉండేదో ?

<u>ప్రశ్న:</u>

వారు జగ్మోహన్ (J1) సంగతి పట్టించుకోరు.

<u>జవాబు:</u>

అది సామెతలా ఉన్నది. మందు కొట్టే వాడు ఎవరికీ మిత్రుడు కాదు! వాడు దమ్ము కొట్టి జారుకుంటాడు. వారిలో ఎవ్వరికీ నా ఎడల నిస్వార్థ ప్రేమ లేదు. నా అసలు గృహానికి నేను వెళ్లడానికి ముందే రఘుబీర్ దయాళ్ తన ఔన్నత్యము ధృవ పరచు కోవడానికి పథకాలు, ప్రణాళికలు పెంచుకున్నాడు. అతనికి తెలుసు నేను ఇంక ఉండను అని.

<u>05-06-1944:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** <u>చెప్పినది (సమర్పణ):</u>

"నొప్పి చాలా బాధగా ఉంది. ఇది దైవ సంకల్పమే అయితే నేను చెప్పేదేమీ లేదు. నేను సంతోషిస్తాను. కానీ ఇది రోగమే అయితే చాలా భరింపరానిదిగా ఉన్నది.

<u>జవాబు:</u>

ఇది జబ్బు కాదు. ఇది మిగిలిపోయిన ముద్ర మాత్రమే. నీవు దీనిని భరించాలి. నేను కూడా ఈ బాధను భరిస్తున్నాను. నేను దానిని చివర్లో భరించాను. నీవు దానిని ప్రారంభంలో అనుభవిస్తున్నావు. మందులు తీసుకోవడం కొనసాగింపుము. మదన్ మోహన్ లాల్ విశ్రాంతి సమయం దాదాపు ముగుస్తుంది. ఈ బాధ ఉధృతానికి కారణము రఘుబీర్ దయాళ్ యొక్క చలవ కూడా!

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు లాలాజీ వెళ్లి పోయారనే ఆలోచన వస్తూంది.

***<u>పూజ్య గురుదేవుల</u>*** నిర్దేశము వెంటనే ఇలా వచ్చింది.:

"నేను ఎన్నడూ నీనుండి వెళ్లిపోలేదు. నీ దేహాన్ని నా గృహముగా చేసుకున్నాను. భావన మాత్రమే వెళ్తుంది. నీవు నా శాశ్వత ఉనికిని నీలో తెలుసు కోవాలి. నేను నీలో లయమై ఉన్నాను. కొద్ది కొద్ది గా నీకు వెల్లడి చేస్తున్నాను. ఒక్క క్షణం కూడా నిన్ను తలంపక నేను ఉండలేను. రాత్రి పూట నేను నీకు విశ్రాంతి ఇస్తున్నాను. నిన్ను జాగ్రత్తగా చూస్తుంటాను."

**<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు లాలాజీ మహారాజ్:</u>**

నీవు నాకు ఎప్పుడు విశ్రాంతి ఇస్తే నేను అప్పుడు విశ్రాంతి తీసుకుంటాను. నీవు ఎప్పుడూ బాధ భరించాల్సి వస్తుందో అప్పుడు నావలె గానము చేయము. అప్పుడు అందులో ఆకర్షణ ఉంటుంది. బాధ వైపు దృష్టి తగ్గుతుంది. నీ గానము ప్రభావితాన్ని పొందినది. నేను నీ కొక సూక్ష్మమైనది ఇచ్చాను. కానీ అది ఇప్పుడే వెల్లడి చేయబడదు.

06-06-1944:

R1 యొక్క ఉద్దేశ్యమైనట్టి ప్రాణాహుతి మనకు ఇష్టపడని వ్యక్తి నుండి వచ్చినప్పుడు అతనికి మనకు మధ్య ఊహాత్మక అడ్డుగోడ నిర్మించాలి అనేది తప్పు. ఎందుకంటే ప్రాణాహుతి ఎప్పుడైతే గోడల ద్వారా దాటి ఇవ్వబడుతున్నదో అప్పుడు అది గోడల ద్వారా ఎందుకు దాటి వెళ్ళదు ? ఎవరైనా ఒక వ్యక్తి ఇనుప గదిలో మూయబడి ఉన్నాడనుకోండి. అతని వైపు ప్రాణాహుతిని ప్రసారం చేస్తే అది అతడిని చేరలేదా ? తప్పక చేరుతుంది. అలాంటప్పుడు ఊహాత్మక అడ్డుగోడ ఏ శక్తి కలిగి ఉంటుంది ? ఎవరి నుండి ప్రాణాహుతిని పొందడం ఇష్టం లేదో ఆ వ్యక్తిని కలవ కుండా ఉండటమే మంచిది. ఒకవేళ నీవు స్వయంగా ఫలానా వక్తికి ప్రాణహుతి స్వికరింకుడ చేయలి అంటే అది ఊహాత్మక గోడ వలన సాధించబడుతుంది.

ఇతరుల గూర్చి చెప్పేదేముంది ? జగ్మోహన్(J1) తేలికగా నిన్ను నా వారసునిగా ఒప్పుకునేట్లు లేడు. సత్సంగంకై నీవు ఎవరి వద్దకు వెళ్ళాల్సిన అవసరం లేదు. ప్రాణాహుతి అణువులు ఇతరుల నుండి వచ్చి నిన్ను దుష్ప్రభావానికి గురి చేయడం నాకు ఇష్టం లేదు. అలాంటి సందర్భం వస్తే నీవే ప్రాణాహుతిని ప్రసారం చేయుము. సింహం వలే ఉండుము. నిన్ను ఎవరైనా అంగీకరిపక పోతే అవసరమైతే అవతలివారిని సవాలు చేయుము. ప్రకాష్ కి నీవే దీక్ష నిమ్ము. ఈ సారి ఫతేఘర్ లో సాంవత్సరిక ఉత్సవానికి వీలైనంత మేర C1 హాజరవ్వాలి. C1 కి మరల నీ వైపునుండి అనుజ్ఞ నిమ్ము. అంటే నా వైపు నుండి అని అర్థము. ఈ విషయం లో అతని సంకల్పము బలహీన మైనట్టిది. నేను నీకు ఇచ్చిన సూచన అతనిలో బలాన్ని సృజిస్తుంది.

<u>సమర్పణ:</u> నేను చతుర్భుజ్ సహాయ్ కు అనుమతి ఇస్తే అది నీకు అనుసంధింపబడి ఉంటుందా ? నేను ఇది అర్థం చేసుకోలేక పోతున్నాను.

<u>జవాబు:</u> నీ వైపు నుండి ఏదీ తలంపుకుము. నీవు ఏది చెప్తావో అది నా అనుజ్ఞ అయి ఉంటుంది.

S1 కూడా అనుజ్ఞ పొందబడాలి. కానీ ఇది ఇంకా చాలా దూరంలో ఉంది. S2 పూర్తిగా నిరుపయోగి. అతడు పూర్తిగా భావంలో M1 గూర్చి స్థిర పరచుకుని ఉన్నాడు.

M1 చక్కగా ఉన్నాడు. K4 ఇంకా ఉద్రేకపు స్థితి లోనే ఉన్నాడు. కాని దాని దృష్టి ఆవతలి వైపుకి ఉన్నది. అతను అలాగే ఉంటాడు.

<u>మదన్ మోహన్ లాల్:</u> ఎవరైతే నాస్తికుడో అతనికి నిజమైన విశ్వాసం ఉంటుంది అని చెప్తున్నాడు.

అలాంటి వ్యక్తి సత్సంగానికి తగిన వ్యక్తి కాడు. అతని సాంగత్యం నుండి దూరంగా ఉండు. J1పేలవమైన స్వభావం గల వ్యక్తి కార్యకర్త. అతని హృదయానికి ఏ విధమైన ఒత్తిడినీ కలుగ నీయకు. నీ ఎడల విశ్వాసం ఉంటే M5 ఎంతో చక్కగా పైకి వస్తాడు. అతనికి నీ అవసరం ఉంది. N1 శిష్యులలో ప్రతి ఒకరి దీక్ష విషయం మరల పునరాలోచించవలసిందే! అవి అలాగే ఇవ్వబడతాయి అని నీవు బలవంతంగా చెప్పవద్దు మరియు ఒత్తిడి చేయనవసరం లేదు. ఇష్టమైతే వారు అలా చేయించుకుంటారు. బాధ్యత నాది అయినప్పుడు ఎందుకు దీక్ష ఇచ్చేందుకు మీరు కంగారు పడతారు?

<u>ప్రశ్న:</u> అనుజ్ఞ ఇచ్చేటప్పుడు అనుజ్ఞ ప్రసాదింపబడినదని చాలు అంటే చాలునా లేక ప్రాణాహుతిని కూడా ఇవ్వాలా ?

<u>జవాబు:</u> ప్రాణాహుతి కూడా ఇవ్వాలి. ఈవిషయం నీకు ఇది వరకే వెల్లడి చేయబడినది. స్థితిని పూర్తి సామర్థ్యంతో ప్రవేశ పెట్ట బడాలి. కాని నీ విషయంలో అనుసరించిన పద్ధతినే ప్రయోగించరాదు. అది ఒకే ఒక్కరి విషయంలో చేయబడుతుంది. బంధనాలు ఎన్నడూ తెంచి వేయవద్దు.

<u>సమర్పణ:</u> నీవు ఏది సూచించారో అంత మేర మాత్రమే నా ద్వారా చేయబడుతుంది.

<u>జవాబు:</u> దాని జాగ్రత్త నేను తీసుకుంటాను.

<u>మదన్ మోహన్ లాల్:</u> కాని నీవు పరిపూర్ణత ఒకే ఒక వ్యక్తికి ప్రసాదించావు!

<u>జవాబు:</u> సమర్ధతను బట్టి నేను ఎవరి విషయంలోనూ పొరపాటు చేయలేదు. సమర్ధతను బట్టి నేను ప్రసాదించాను. బంధనాలు త్రుంచి వేయుట వలన ప్రత్యేక ప్రయోజనం ఎన్నడూ జరగదు. బాధ్యత పెరుగుతుంది అతనికి 24 గంటలు అంతయు తీరిక లేకుండా అయిపోతాడు. నేను నా స్వంత నివాసానికి స్థలం చేసుకోవాలా వద్దా ?

రామచంద్ర వైపుకి తిరిగి "నీ భౌతిక దేహత్యాగము తర్వాత నేను విముక్తుడను అవుతాను. మొత్తం బాధ్యత నీకు అప్పగించ బడుతుంది. ఈ పరంపర నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది! ప్రకృతి తన పరికరంలా ఒక్కరినే తయారు చేస్తుంది, ఉపయోగిస్తుంది. చతుర్భుజ్ సహాయ తన కుమారులకు తానే దీక్షను ఇవ్వవచ్చు.

<u>నిన్న రాత్రి నేను ఇలా అడిగాను:</u>

" గురుదేవులు యొక్క ప్రతి కణం అంతిమ వాస్తవికతలో కలిసిపోయి, అలా మారినప్పుడు, అతని ఊహను చివరి వరకు కొనసాగించాలా?"

సమాధానం: "నేను అలాగే చేశాను. (రూపాన్ని స్థాపించకుండా భగవంతుని ఊహ సాధ్యం కాదు).

<u>08 06:44:</u>

<u>**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు *లాలాజీ సాహెబ్:***</u>

ప్రాణాహుతి ప్రసార సమయంలో, ఎవరికైతే ప్రాణాహుతి ఇస్తున్నామో వారికి "తన యొక్క స్థితి" ఇవ్వరాదు. "అది" వారి పై ఆవరించరాదు. నీవు నీ యొక్క స్థితిని కొద్ది "ఛాయా మాత్రం" ప్రసారం చేయవచ్చు! కానీ ప్రతి ఒక్కరికీ కాదు! కాని ఈ జాగ్రత్త నీ ఒక్కడి విషయం లోనే!!

నీ ప్రాతినిధ్య విషయం బ్రిజ్ మోహన్ లాల్ కి మహా దిగ్భ్రాంతిని కలుగజేసింది ! అతని మనసు, హృదయం మామూలు స్థితికి రావడానికి చాలా కాలం పడుతుంది. అతని తల్లి కూడా అసంతృప్తిగా ఉంటుంది మరియు ఆమె తన సోదరుని పురికొల్పుతుంది. అతడు నీతో

బాగా శతృత్వం పెంచుకుంటాడు. ఇంతకు ముందు ఏమీ చేయలేక పోయాడు. ఇప్పుడైనా అంతే. కాన్పూర్ యొక్క అందరు వ్యక్తుల స్థితి చాలా చెడ్డగా తయారయ్యింది. కొంతమంది వ్యక్తులు B1 యొక్క గాఢమైన ప్రభావము వలన అతని వైపు మొగ్గి ఉంటారు. నీవు రక్షించు కోవాల్సిన అవసరము లేదు. సర్వ శక్తులు నీ వైపు తిరిగినా అవి నీ పైన తమ చెడు ప్రభావాన్ని కలిగించలేవు. సత్సంగ సహోదరులు అందరూ నీకు వ్యతిరేకంగా ఉన్నను B1 నిన్ను తన శత్రువుగా తలంచినను నీకు ఏమి హాని జరగదు.

ప్రశ్న: వారు మదన్ మోహన్ లాల్ ఎడల కూడా వ్యతిరేకమా ?

జవాబు: ప్రజలకు అతడంటే భయం. నీవు B1 వద్దకు వెళ్లడం ఆపి వేయాలి. R1 నిన్ను అంగీకరించడానికి చాలా కష్టపడతాడు. అతనితో నీవు జాగ్రత్తగా ఉండాలి.

రాత్రి 8.30. H1, ఫ్రాన్సు లో అడుగు పెట్టాడు. అతను చక్కగా ఉన్నాడు.

సమర్పణ: అతని రక్షణ దివ్యత్వానికి వదులుతున్నాను. నాకు అతని ఎడల ఎంతో ప్రేమ!

జవాబు: విశ్వాసము కలిగి ఉండు. కర్తవ్యము నేనే నిర్వహిస్తున్నాను. అతడు సురక్షితంగా తిరిగివస్తాడు. నీవు రెండవ ప్రపంచ యుద్ధం స్పర్శ కలిగియుండు వార్తలు వస్తున్నాయి. నాశనం చేయ బడాలి. యుద్ధ ఫలితము లోకి వ్యతిరేకంగా ఉంది. ఈ పనికి నీవే నియమింపబడ్డావు. పని ప్రారంభం అయ్యింది. ఈ పనికి ఎవరిని సహాయకుడిగా ఏర్పాటు చేయక కొంత మంది ధృవులు నీ క్రింద పనిచేస్తున్నారు. ఇది చాలా పెద్ద పని. కేవలం నీవు మాత్రమే ఈ పనికి తగిన వ్యక్తివి.

ప్రశ్న: ధృవస్థితిలో ఉన్నవారు ఎవరూ ఈ పనిలో నిమగ్నమై ఉన్నారు ?

జవాబు: వెల్లడి చేయబడటం జరుగుతుంది. నేను ఇప్పుడే అక్కడికి వెళుతున్నాను. ఈ పని నీకు నాకు ఇద్దరికీ అప్పగించబడినది. అక్కడ ఫ్రాన్సు లో నీవు కూడా నాతో పాటు ఉండాలి. శిక్షణ కార్యక్రమం నీకే అప్పగించబడినది. అది ఎవరికీ బదిలీ చేయరాదు. దాని అనుభవం వచ్చినది. ఎంతో మంది మహా వ్యక్తులు నీ నుండి ప్రయోజనం పొందబోతారు!

యూరోప్ దేశాలకు నీవు  ప్రభువు!

ఇప్పుడు నీ సూక్ష్మ శరీరాన్ని K నుండి తొలగించు.

ఇప్పుడు నీకు మరియు నాకు మధ్య అణుమాత్రమైనా తేడా లేదు.

09 -06-44:

**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు** సూచన:

ఇప్పుడు ఫ్రాన్సు లో చాలా భయానకమైన యుద్ధము ప్రారంభమైనది. నీవు వినాశన శక్తిని (కాళి ని) పెంచుతూ పో! ఆ దేవత లో నాశన శక్తి కంటే ఉన్నత మైనది ఉన్నది. ఇవ్వాళ వాళ్లు ఆ ప్రాంతంను శరణుకోరి అప్పజెప్పాలి.

10- 06-44:

నీవు అనుభవ శక్తిని నిస్తేజంగా చేస్తున్నావు ప్రతిదీ నన్ను అడగవలెనని ఇష్టపడతావు దీని అర్థం ద్వంద భావము ఇంకా కొంత మేర ఉన్నది అనే! ఒక చెడ్డ ఉదాహరణనే తీసుకో. ఒక వ్యక్తిని పాయిఖానా లాంటి చెడ్డ స్థలము నుండి మంచి చోటికి తీసుకు వచ్చాముా అనుకో. లోనికి వచ్చినా అతనికి అంతకు ముందు అనుభవ ప్రభావం కొంత కాలం నిలిచి ఉంటుంది. నిజానికి చూస్తే అతడు పాయిఖానాలో లేడు. కానీ గత అనుభవం గాలి అతని మనసులో ఇంకా ప్రతిధ్వనిస్తున్నది. ఇది శిక్షణ ద్వారా తొలగింపబడుతుంది. నీవు ఎప్పుడైతే ఒక వ్యక్తికి దీక్షను ఇస్తావో అప్పుడు అతని వ్యవస్థను నీహృదయానికి అనుసంధానంచేసుకో. నేను ఇదియే చేశాను. పొగ పద్ధతి అవసరం లేదు. "ఒక సూచనను పునరావృతం చేయమని అడగవలసిన అవసరం లేదు. సమయాన్ని ఆదా చేసుకోండి."

<u>11- 6- 44</u>

<u>సమర్పణ:</u> ఎప్పుడు నేను దృష్టి సారించినా అన్ని బిందువులు వికసితమయి ఉండుట కనబడుతున్నది. అప్పుడు, పరిస్థితిలో మార్పులకు గల కారణము స్థితికి చెందినది అవగాహన కావడం లేదు!

<u>సమాధానం:</u> ఇది కూడా ఒక ఆశ్చర్యకరమైన విషయమే!

<u>12- 06:44</u>

"పుస్తకాల ప్రచురణ నిలిపివేయాలి. అది మీకు వ్యతిరేకమైన ప్రచారానికి కారణమవుతోంది."

<u>16- 06-44</u>

**ఎప్పుడైనా ఒక వ్యక్తి యొక్క లోపము తొలగించాలన్నా లేక ఒక స్థితి సృష్టించగలగాలి అనుకొన్నా అది జరిగే లోపు అవతలి వ్యక్తికి దానిని గూర్చి ఎఱుక ఉండరాదు. ముందుగా సమాచారం తెలిస్తే ఆ వ్యక్తి యొక్క మనస్సు ఎదురు తిరుగుతుంది. మరియు నీ కృషిని ఎదుర్కొంటుంది. ఎందుకంటే అది ఆ లోపానికి సంబంధించి అలవాటుగా మారింది.**

<u>17 -06-44</u>

దైవాన్ని సూటిగా ప్రేమించిన దానికి నా గురువు ఒక ఉదాహరణ అది ఆధ్యాత్మికతలో చాలా అభివృద్ధి చెందిన తరువాత సంభవిస్తుంది. నాకు నేను మధ్యవర్తి (గురువు) ద్వారా ప్రేమించిన దానికి ఉదాహరణ. ఎవరైతే సన్యాసత్వంనకు చెందిన మార్గము వైపు మొగ్గుచూపుతారో వారు తమ ద్వారా దైవాన్ని సూటిగా ప్రేమించడమే తగినదని తలంచు తారు. పరస్పర పునాదిపైన ఎవరైతే ఆధారపడతారో వారు ఒక స్థిరమైన పునాది గల ప్రకృతి పెంపొందించుకుంటారు. వారి దేహమంతా ప్రతి నరనరాల్లోనూ గాఢంగా పాతుకుపోయినట్లు (fiber deep rooted) చేసుకుంటారు. ఈ తరువాత వారు మధ్యవర్తి గురువు ద్వారా మాత్రమే ప్రయోజనాన్ని పొందుతారు. ఒక వ్యక్తి యొక్క ధోరణిని  కనుగొన్నప్పుడు నీవు ఈ పద్ధతిని ఇమ్ము.

22 -06-44:

నీ హోదా ధృవాధిపతి అయినది. ఇది సామాన్యమైనది కాదు! చాలామంది ధృవులు నీ ద్వారా పని చేస్తుంటారు. నీకు సహాయకులుగా ఉంటారు. వారికి ఆదేశాలు నీ ద్వారా మాత్రమే చేరతాయి. పెద్ద పెద్ద పనులు వారు చేయలేనివి నీ చేతనే నిర్వహించబడాలి. నీవు ధృవాధిపతి గా నీకు ధృఢమైన భావన ఉంది.

23 -06-44:

ఆదేశము కొనసాగింది:

వినమ్రత నీవు అనుసరించేది ధృవాధిపతి కి అతీతమైనది. అట్టి వినమ్రత స్థితి సృష్టించబడటంలో ధైర్యం ఆత్మవిశ్వాసం కొంత సన్నగిల్లుతుంది. అయినా నిస్సందేహముగా వ్యక్తి ఆ స్థితికి వచ్చి తీరాలి. మన సహచరులలో నీతో పోల్చుటకై దివ్య రహస్యములు వెల్లడి చేయబడే దశ వరకు ఎవ్వరూ ప్రసాదింపబడినవారు లేరు.

“ధైర్యము మదన్ మోహన్ లాల్ కన్నా ఎవరికి ఎక్కువ లేదు. మరియు ప్రేమ నీ కన్నా ఎవరు ఎక్కువగా కలిగి ఉండలేదు. అహంకారపు గర్వము పోయిన తర్వాత మాత్రమే ధృవాధిపతి స్థితి వస్తుంది!”

రామేశ్వర ప్రసాదు మిశ్రా తర్వాత నీ వైపు తిరుగుతాడు. కానీ చాలా సమయం తర్వాత. నీవు ఏ పని అయితే నాకు సమర్పిస్తావో దానికి నేను బాధ్యుడినయి ఉంటాను.

సమర్పణ: నన్ను నేనే నీకు సమర్పించుకున్నప్పుడు ప్రతి పని కూడా నీకు సమర్పించినట్లు అవుతుంది ?

జవాబు: అలాగయితే పరిపూర్ణంగా హాయిగా ఉండు. అయినప్పటికీ నీ మనస్సులో పనిని గూర్చి చైతన్య భావన ఉండాలి ఎందుకంటే నీవు నా పరికరం కనుక!

మదన్ మోహన్ లాల్: ప్రతి ఒక్కరి విషయము కూడా ఇంతేనా?

<u>జవాబు:</u> పరిపూర్ణ విశ్వాసమున్న వారెవరి విషయం లో నైనా ఇది వర్తిస్తుంది. ప్రతివారు విశ్వాసము విషయంలో లోటు తో ఉన్నారు. అంటే దాని అర్థం విశ్వాసం పరిపూర్ణమై ఉంటే ఇంకా చేయాల్సింది ఏదీ లేదు. మరో మాటలో చెప్పాలంటే పరిపూర్ణత వచ్చేవరకూ! ప్రతివారిలోనూ ఏదో ఒకటి లోపం ఉంటూనే  ఉంటుంది పరిపూర్ణ విశ్వాసానికి చేరేందుకు విశ్వాసము బహిర్గతపడాలి. "S1 లో ప్రేమకు లోటు లేదు, కానీ అతని పద్ధతులు సరిగ్గా లేవు."

<u>27- 6 - 44</u>

మదన్మోహన్ లాల్ ని మాత్రమే నా కుమారునిగా తలంచారు. దాని అర్థము నేను అతడిని ఎలా ప్రేమించానంటే ఎవరికైనా ఒక్కడే కొడుకు ఉంటే ఆ కుమారుని ఎలా ప్రేమిస్తారో అలా ప్రేమించాను! కాని అతడు మదన్ మోహన్ లాల్ తన భావనలకు అతీతంగా ఎదగ లేక పోయాడు. అతడిని ఇక నింపవలసిన అవసరము లేదు. ఈ విషయంలో అతనికి అప్పుడప్పుడు ప్రాణాహుతిని ప్రసారం ఇవ్వండి.

<u>28 -06-44</u>

<u>**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు** </u>:నుండి M1 కోసం సూచనలు స్వీకరించబడ్డాయి:

“అతను స్వయంగా ఆచరించకుండా ఇతరులకు స్వీయ నియంత్రణను బోధిస్తాడు.”

1) మదన్ మోహన్లాల్ ఇతర వ్యక్తుల హృదయాలను గాయపరిచే విషయాల్లో జోక్యం చేసుకోరాదు. అతడిని కూడా నేను తీర్చిదిద్దాలి. ఎవరి మీదైనా ఎంతో శ్రమ పడితే ఎవరికి తెలుసు అతడు ఏమి అయి ఉండేవాడో? అంతర్గత దశకు సంబంధించి నంతవరకూ  ఏ లోటూ లేదు అతనికి. అతనికి సమయం తక్కువ. ఎంత కాలం అతడు ఈ అనుమానం మరియు అనిశ్చిత స్థితిలో ఉంటాడు ?

2) అతడు ముస్లిం తత్వవేత్త లాంటి ధోరణి విడనాడాలి. అతడు వయస్సు గూర్చి నిరాశ చెంద రాదు. ఎవరిని తనకంటే అధముడు అని తలంప రాదు.

"నీవు శిక్షణ గూర్చి నీ యొక్క 27- 6- 44 లేఖలో S1 కి ఏమైతే వ్రాశావో అది ప్రతి వారికి తెలియ బడాలి. దాని నకలు మదన్ మోహన్ లాల్ కు మరియు ఒక నకలు చతుర్భుజ్ సహాయుకు పంపించాలి. ఇది ఒకరికి వచ్చిన దివ్య బహిర్గత మని సూటిగా అతనికి తెలుపుము మరియు అతడు ఇలా చేయాలనియు. నకలులో నీవు S1 కు పరస్పర సహకారం మరియు ఐకమత్యంగా ఉండటం గూర్చి వ్రాసినట్లే వ్రాయము. ఇదంతా S1 కూడా వ్రాసినట్టు వ్రాయము. నీవు పద్ధతిని చక్కగా వివరించావు మరియు ఉదాహరణ కూడా చాలా బాగున్నది. అతడు అది సాధనలో పెడితే నీ పని చాలా వరకు నెరవేరినట్లే!

N1 జీవితం ఇక కొనసాగించబడదు/ఉపెక్షింప బడదు. B5 మరణము నాకు చెడ్డ పేరు తీసుకు రాగలిగే అవకాసమును తీసి వేసినది. నీవు నీ లేఖలో B5 ఆత్మశాంతి గూర్చి వ్రాయడంలో పొరపాటు చేశావు. ఆతను నా క్రోధానికి (టార్గెట్) లక్ష్యం!

అప్పుడు పూజ్య గురుదేవులు చిరు నగవుతో సరే మనిషికి మరో మనిషి అంటే జాలి ఉంటుంది. నేను అతని పొరపాటును క్షమిస్తున్నాను. అతని చోటులో మరొకరిని తయారు చేయుము.

వారు చెప్పినది నాకు అర్థం కాక పూజ్య గురుదేవులను వివరణ కోరితే "ఎవరు నా సమాధి వద్దకు తరచుగా వెళుతుంటారో వారికి ఈ ప్రార్ధనను బదిలీ చేయమని తెలిపారు".

<u>అప్పుడు మదన్ మోహన్ లాల్:</u> ప్రార్థన, నదిలో మునిగి పోయిన వ్యక్తి కీర్తిశేషులు R4 కుబదిలీ చేయవచ్చునా ? అని అడిగారు.

<u>సమాధానం:</u> "ఆయన ఆత్మకు శాంతి కలగలేదు. అతను మంచి వ్యక్తి, కానీ నిస్సహాయుడు. అతనికి ఏమి చేసినా సరిపోదు. అతను చాలా స్వీయ నియంత్రణను పెంచుకున్నాడు. B5 గాఢాంధకార గుహలో ఉన్నాడు.

(చీకటి గుహలో పడి ఉన్న వ్యక్తి పడుకొని ఉండుట కనబడినది.).

29 -06-44

**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు** :

"(భండార), వార్షిక భండార సమయంలో ఎవ్వరూ ప్రకటన చేయక పోతే మదన్మోహన్ తనకు తానే ఆ పని చేయ వచ్చును. గౌరవనీయులైన నీ మేనత్త మొదటిగా తెలియ జేయడం అనేది మర్యాదగా, సత్ప్రవర్తన చిహ్నముగా ఉంటుంది.

A1 తన అధిపత్యం తనకున్న శక్తులను ప్రదర్శిస్తాడు. మదన్ మోహన్ లాల్ కు తన స్వంత దశకు గూర్చి ఎరుక లేదు. అది వెల్లడి చేయబడినది. కానీ అతడు అనుభవం పొందడం లేదు.

ఈ నిర్దేశ సమయం లో ఒక ఆలోచన వచ్చింది...ఒక సారి M3 ఒక ఊరిలో కొంత కాలం క్రింద B5 ను B1 ఒకే సిట్టింగ్లో ఆ క్షేత్రపు ఆధిపత్యపు  బిందువును దాటించడం అనేదాని గురించి...వెంటనే అది అంతా ఒట్టి మోసమే! ఇప్పటి వరకు ఎవ్వరూ నీవు తప్ప ఆ పని చేయలేదు. ధైర్యముంటే మదన్ మోహన్ లాల్ చేయవచ్చు.

మదన్ మోహన్ లాల్ యొక్క మొత్తం దశ వెల్లడి చేయబడినది. కొంత రహస్యము మినహాయించి. అప్పుడే దానిని వెల్లడి చేయడం సరియైనది కాదు.

K1 ను సిట్టింగును కొనసాగించమని చెప్పుము. అక్కడి అభ్యర్థులను అతని వద్దకు ప్రాణాహుతిని స్వీకరించుటకు వెళ్ళమని చెప్పుము. అతని దిగ్భ్రాంతిని తొలగింపుము. నీవు ఇప్పుడే అది చేయవచ్చును. అతడిని నీ కంటే పెద్దవాడిగా తలంపుము. ఈ ప్రదేశానికి ఏమి చేయాలనిపిస్తే అది చేయుము. ఈ విషయంలో ఎవరినీ నీ కంటే పెద్దవారు లేక చిన్న వాడు అని తలపవద్దు. అయినప్పటికీ మర్యాద పాటించాలి. B1, M3 లు పూజ్య లాలాజీ సమాధి అయిన తరువాత J... వెళ్లి K1 70-80 మందికి ఇచ్చిన సిట్టింగులో పాల్గొని అతడు సరిగ్గా సిట్టింగ్ ఇవ్వలేక పోతున్నారనియు కొన్ని లోపాలు ఉన్నాయని తెలిపారు. అందుచే K1 సిగ్గుపడి ఉత్సాహం కోల్పోయాడు. దీని వలన అక్కడి సంస్థ ముక్కలు ముక్కలు గా

విడిపోయింది. K1 ఉత్సాహం కోల్పోవడం వలన వదిలేశాడు. అప్పుడు పిన్ని తన ఇద్దరు కుమారులు B1 మరియు M3 లను మందలించింది . ఈ సంఘటన అంతా నాకు (M1) కు K1 వలన తెలిసింది.

సాయంకాలం R2 వెళ్ళిపోయిన తరువాత నిర్దేశము మరల కొనసాగింది. “అతనికి సమాచారం ఇవ్వడంలో నీవు మంచి పని చేశావు. ఎందుకంటే అతడు భవిష్యత్తులో నీ వైపు మళ్ళినపుడు తనకు ఎందుకు ఎరుక పరచలేదు అనే అవకాశం లేకుండా చేశారని నిన్ను అడిగే అవకాశం లేదు. కొంత సమయం తరువాత అతడు నీ వైపు మరలుతాడు. అతని దృష్టికి నేను కనబడుటలేదు. అతడు తన భావనా శక్తి మరియు ఊహతో నా రూపాన్నే స్థిర పరచుకున్నాడు. అతడు తన ఆలోచనలో నేను ఆనందిస్తున్నానని అనుకుని ఉండటంతో అలాంటి రూపాన్ని అతడు కల్పించుకున్నాడు. నన్ను పిలవడం తేలిక కాదు. అయినప్పటికీ కొన్ని సార్లు నేను ప్రేమ భరితులైన వారి వద్దకు నా అంతట నేను వెళ్తాను

ప్రజలందరూ తమ మనస్సులతో తామే మాట్లాడుకుంటున్నారు. అంతిమ ఆత్మ పరిపూర్ణత్వం పొందితేనే అసలైన అంతర్వాణి యొక్క ఆశ నెరవేరుతుంది. అహం ప్రభావంతో బాధపడేవారికి అహము యొక్క ప్రభావము ఇంకా మిగిలివున్న వ్యక్తినే ఆకర్షిస్తాడు!

R2లో ‘బంధుత్వం’ అనే పరిస్థితి కూడా ఇంకా అభివృద్ధి చెందలేదు. నాతో ‘బంధువు’ అనే షరతును పొందిన అలాంటి వ్యక్తులు (శిష్యులు) చాలా తక్కువ. అతను దానిని నిలుపుకోగలిగితే నా బంధుత్వం R3లో ప్రారంభమైంది.

<u>30- 06 -44</u>

<u>ఆదేశము:</u>

"R4 ఆలోచనలు మరియు జ్ఞాపకం లేకుండా పోయింది.". ప్రజలు తమ కాలాన్ని అతిగా కాన్పూరు ప్రజలతో వృథా చేసుకున్నారు. వారు నాకు శిక్షణ ఇచ్చే అవకాశం లేకుండా చేసుకున్నారు. వారి ఆలోచనల యొక్క కేంద్రము ఎక్కువగా అటు

కేంద్రీకరింపబడి ఉన్నది. అందుకే నేను వారిని అతని(N1) వద్దకు పంపాను. నా పొరపాటు నుండి నీవు పాఠాన్ని నేర్చుకో. [ఇది వినగానే చాలా చెడ్డ స్థితి దృశ్యము లోనికి వచ్చింది. నాకు చాలా బాధ వేసింది.]

నీవు విషయాలను చాలా మేరకు సరిచేశావు. ప్రజలు నీ వద్దకు వచ్చినప్పుడు నీవు చూసి తెలుసుకుంటావు.

"ఎచ్చట అన్ని అస్థిత్వాలు నాస్తి(noon-entities) అవుతాయో మరియు ఏకత్వమే-ఏకత్వమై ఉన్నట్లు కనబడుతుందో అచ్చట విశ్వప్రేమ ఉంటుంది. ఎప్పుడు ఈ స్థితి వృద్ధి చెందుతుందో అప్పుడు మరియు ఒక వ్యక్తి దానిని ఉత్తేజపరచాలనుకుంటే అప్పుడు అతడు తనను అందులో కలుపుకొని దానిని తనకు అప్పుడు ఆపాదించు కోవాలి లేక దానిని అనుసరించాలి. దీనికి ముందు ఎవరైనా ఆ స్థితిని ఉత్తేజ పరచడం చేస్తే, ఉదాహరణకు అతడు పదిమంది పై ప్రేమ సృష్టించుకొంటే 20 మంది మిగిలి ఉంటారు. ఇంతకు ముందు ఉన్న స్థితికి పదును పెట్టాలనుకుంటే వ్యక్తి తనను కలుపుకొని ఉన్న స్థితిని ప్రేమ మరియు ప్రేమ పూర్వకమైనదిగా మాత్రమే తలంచాలి. ఘటన దృశ్యమాన మైనది. దానిని మాటల్లో వర్ణించడం చాలా కష్టం.

ఎవరైనా నీ దినచర్య జాగ్రత్తగా పరిశీలిస్తే అది అన్ని స్థితులని తెలుపుతుంది. ఒక్క దానిని మాత్రమే పరిపూర్ణము చేయడానికి మన వ్యవస్థలో జీవితమంతా అంకితం గావింపబడదు. "ఏదో ఒక్క 'విశ్వ ప్రేమ' లాంటిది ఒక విషయమే గమ్యాన్ని లేక పరిపూర్ణ సాఫల్యాన్ని నీకు తీసుకురాదు"

***"గురుదేవులు అంటే ఆదర్శంగా తీసుకోబడినవాడు; మరియు గురుదేవుల సహచరుడు (అసోసియేట్) ఆ ఆదర్శాన్ని పక్కానికి తీసుకువచ్చే వ్యక్తి.*** ప్రాపంచిక బాధల నుండి నీ హృదయాన్ని కాపాడుకో. ఇది సాంగత్యం ద్వారా సాధించబడుతుంది. ధృవుని (ధృవ-స్థిర ధృవ నక్షత్రం లేదా ప్రాంతీయ వ్యక్తిత్వం) దశ వరకు ఉన్న వ్యక్తి యొక్క

సహవాసం ప్రయోజనకరంగా ఉంటుంది మన గతించిన ప్రతినిధులు ధృవునితో సంబంధము పొంది ఉన్నవారు.

1-07- 44

సూచనలు: “నీ మనస్సులో ప్రతిధ్వనించే తత్వశాస్త్రం, నీవు ఇప్పుడు దానిని వ్రాయడం ప్రారంభించండి. ఇది తరువాత క్రమంలో ఉంచబడుతుంది. ”

సమర్పణ : "నేను పాయింట్లను విస్తరించలేకపోతున్నాను.

"జవాబు: నీవు శాస్త్ర విషయాల్ని సరిగ్గా వ్రాయగలవు. అభ్యాసము ప్రతిదానిని సరిచేస్తుంది. దినచర్య (డైరీలు) వ్రాయడం మొదలు పెడితే నీవు పేజీలకు పేజీలు వ్రాస్తుంటావు. నీవు మొదలు పెట్టుము చాలు.

నిర్దేశము ఇంకా కొనసాగుతూ “హృదయ బిందువు వద్ద లయ అవస్థ అనేది తనను తాను కోల్పోయే స్థితి నిరంతరం ఉండిపోవాలి, మనసులో భావనలు వస్తున్నప్పటికీ. లోనికి వచ్చే ఆలోచనలు ఎడల విముఖత ఉంటుంది. లయత్వం లేక తనను తాను కోల్పోవడం అనేది వివిధ రూపాల్లో ఉంటుంది. ప్రతి స్థితిలోనూ అది ఉంటుంది. కానీ ఒకదానికి మరొకదానికి భేదము ఉంటుంది. స్వీయ మరపు తనను తాను కోల్పోవడం యొక్క మొదటి రూపము హృదయ-క్షిప్తము(heart resolution) అని పిలవబడుతుంది. వ్యక్తిత్వములోని అనాలోచిత అసంకల్పిత భాగములోని కోరికల పోరాటము ఆపివేయబదుతుంది. ఇది సాధారణ జీవితంలో నిమ్న ప్రవృత్తుల వలన కలిగే భారము నుండి విముక్తి కలుగగా వచ్చే స్థితి.” ఎప్పుడూ “అధో-ఆత్మ ప్రక్షాళన కావించబడుతుందో” (Tazkia e-Nafsa) అప్పుడు విచక్షణాపూర్వక బుద్ధి యొక్క అభ్యాస సామర్థ్యము ఉత్తేజ మవుతుంది. సామాన్యంగా హృదయం లేక అధో-ఆత్మ అనవసరంగా ప్రాపంచిక విషయాలలో మునిగి ఉంటుంది. ఆలోచనలకు మూలము రెండు కనుబొమల మధ్య పాలభాగము పైన - దానిని సాంకేతికపరంగా త్రికుటి లేక 2 దళాల పద్మము లేక ఆజ్ఞ చక్రము లేక దృఢ నిశ్చయ బిందువు అని కూడా పిలవబడుతున్నది.

1-7-44

రాత్రిపూట మొక్కను గుడ్డ చేత కప్పబడ రాదు. ఒక చొక్కాను ఆర వేయట కొరకు పూలమొక్క పై పరిచినపుడు ఈ ఆదేశం వచ్చింది.

“S2కి ఉత్తరం రాయండి. SI మరియు Clకి రాయడం కొనసాగించండి. సమాధానం కోసం వేచి ఉండకండి. అర్చక(పూజారి) వర్గంపై దైవ ఆగ్రహం ఉంది. వారిపై ఎక్కువ శక్తిని వృధా చేయడం పనికిరానిది."

02 -07- 44

ఉత్తర్వు: “ప్రజలు నీ వైపు ఎక్కువగా మొగ్గు చూపుతారు. నీ స్వభావమూ నా స్వభావాన్ని పోలి ఉంది. అందుకని, నీలో నా గుర్తింపు చొచ్చుకుపోతుందనే వాస్తవంపై నమ్మకం ఉంటుంది.. ఉత్తర ప్రత్యుత్తరాలు పెరుగుతాయి. మరియు బదులివ్వడం అనేది సరియైనదే. నీ సద్గుణాలు అవీ ఇప్పటికీ నీకు స్పష్టం కాలేదు. నిన్న నీకు వివరించినట్లు నీకు అప్పగించబడిన పని జీతం బత్తెం లేని నిరుపయోగమైన కష్టమని తలంప వద్దు. (గమనిక : ఇది 1-7-'44లో 'లోయర్ సెల్ఫ్ శుద్ధి' (తజ్కియా-ఇ-నఫ్సాకి సంబంధించిన అంశాన్ని సూచిస్తుంది). ఇలా అసంకల్పిత, అనాలోచిత ఇంద్రియముల ఉత్తేజిత చర్యల ద్వారా ప్రాపంచిక కోరికలు తీర్చుకున్నంత కాలమూ అధో-ఆత్మ ప్రక్షాళన పరిపూర్ణంగా జరగలేదని అర్థము. అలా అధో-ఆత్మ ప్రక్షాళన సాధించినప్పుడు వ్యక్తి కలయిక మొదలగు ప్రాపంచిక మైన వాటి నుండి ఆనందము పొందడు. కానీ పని నిర్వహింపబడుతుంది. అది జీతం బత్తెం లేని నిరుపయోగమైన పని వలె. దాని పరిధిలో ఈ సూత్రం సరియైనదే. కాని నీవు నీ స్వయం కల్పిత సూత్రం ప్రకారం ముందుకు సాగాలి. నీకు నాకు ఉన్న బంధము సూటి అయినది. ఈ నియమాలకు కట్టుబడి ఉండడం నీ విషయంలో ఉపయోగం లేనిది. మదన్ మోహన్ లాల్ యొక్క అంతర్ దృష్టి(Insight) గాఢమైనది కాదు. నీకు వచ్చేది ఏదైతే ఉన్నదో అదే “అసలు” నుండి వస్తుంది. అందులో మిశ్రమములు ఏవీ లేవు.

నేను నిన్ను గందరగోళంలో పడేశాను. నీవు దాని బహుమతిని కూడా పొందుతారు. నీ జీవన కథ చాలా కాలం పాటు ప్రపంచ ప్రజలకు చర్చనీయాంశంగా ఉంటుంది. నీ కోసం ఈ పరిమితి వర్తించదు, ఎందుకంటే ప్రజలు నా చేతుల మీదుగా దీక్ష చేస్తారు. నీవు నా ప్రతినిధిగా శిష్యులకు శిక్షణ ఇవ్వగలవు.

3- 7 -44:

సూచనలు: నా ఆసనము వద్ద నా ఫోటోను ఉంచ వలదు. ప్రజలు నన్ను ఫోటో దిగమని అప్పట్లో మొహమాట పెట్టారు. ఇప్పుడేమో ఫోటోలు పూజించడం ఆరంభమైనది. K2, 4 లేక 5 రోజులలో వస్తున్నాడు. అతనిని కొంచెము తయారు చేయుము. M2 గౌరవనీయమైన గురుదేవుల ఆదేశాల మేరకు M1 ద్వారా ఈరోజు దీక్ష పొందాడు.

4 -7 -44

సూచనలు: "ప్రారంభించబడిన సభ్యుల జాబితాను సిద్ధం చేయండి, కానీ దానిలో R2 పేరును చేర్చవద్దు అతడు కొత్తగా మరలా దీక్ష పొందబడాలి. మీ సోదరులను మార్చడంలో నీవు చాలా సత్వరంగా ఉన్నావు. కానీ వారు అంత మేర ప్రాణాహుతిని గ్రహింప లేకున్నారు. అందుచే దానిని - వారి గ్రహణ సామర్థ్యాన్ని కూడా ప్రక్కప్రక్కనే పెంపు చేయుము. సోదరులకు శిక్షణ ఇవ్వడం అనే పిచ్చి-అత్యుత్సాహము మంచిది. అది నాకు బలాన్నిస్తుంది. త్వరలోనే నీవు రంగాన్ని పొందుతావు.

5 -7 -44

"M1. స్థలము వద్ద సామూహిక ధ్యానము నిర్వహింప బడాలి. నీ వద్దకు ప్రజలు ఒక్కొరొక్కరుగా వస్తారు. దీని అర్థము నీవు సమూహాలకు ప్రాణాహుతి ప్రసారం చేసే హక్కులేని వాడవని కాదు. నీవు ప్రతి విషయానికి హక్కు కలిగిన వాడవు. V1 మరల కొత్తగా దీక్షను పొందాల్సి ఉంది. నీవు దీక్షను బదిలీ కూడా చేయవచ్చును. ఇది ఇప్పటికీ సాధ్యమే. అతని సంబంధము N1 తో మాత్రమే నిలిచి ఉన్నది. దీక్ష భూతము అతనిని ఇంకా వెంటాడుతూనే ఉన్నది. అందుకే అన్ని ప్రయత్నాలు వృధాగా పోతాయి. ఇవన్నీ నీ

భవిష్యత్తును దృష్టి లో పెట్టుకుని పూర్తి సమాచారము ఇవ్వబడుతున్నది. పట్టిక నుండి B6 పేరు తొలగింపుము. నాతో సంబంధము లేనివాడు G.. వద్ద మరొక వ్యక్తి ఉన్నాడు.

7- 7 -44

"నేను ఎక్కడికీ వెళ్ళను. నేను ఎప్పుడూ నీకు దగ్గరగానే ఉంటాను. ఎలా ? ఈ రహస్యము నీవు ఎప్పుడైతే దేహము వదులుతావో అప్పుడు వెల్లడి చేయబడుతుంది. నీవు పడే శ్రమను గూర్చి నేను బాగా ఎఱుకలో ఉన్నాను. వ్యవహారాలు సంక్లిష్టంగా చిక్కులుగా అవుతున్నాయి. అందుకే నేను నీకు వెల్లడి చేయ నిశ్చయించుట లేదు. ప్రస్తుతానికి ఉత్తర ప్రత్యుత్తరాలు ఆపి వేయమని చెప్పు. ధైర్యము విడవ వలదు. విజయం తప్పక వరిస్తుంది. S1 నీ లేఖలను లెక్కచేయలేదు. ఈ అగౌరవ లోపము నన్ను గాయపరచినది. అతని అభివృద్ధి ఆగిపోయినది. ఆందోళన చెందవద్దు. S1 కు ప్రాణాహుతి ప్రసారము ఆపివేయుము. చతుర్భుజ్ సహాయ తన ఆరోగ్యం గూర్చి జాగ్రత్త తీసుకోవాలి. అతనిలోని శక్తిని కూడా పెంచుము. అతనికి రహస్యాన్ని వెల్లడి చేయడంలో హాని ఏమీ లేదు. కానీ అతడు ఇతరులకు సమాచారము ఇవ్వరాదని హెచ్చరింపుము. ఈ వ్యక్తి నీకు ఉపయోగపడతాడు. నీ చేత వ్రాయబడిన వివరణము అతనికి మొత్తంగా చెప్పవచ్చును. కానీ ఇవి అతనివద్ద రహస్యంగా ఉంచబడాలి. అతడు వీటి గూర్చి నకలు అతని వద్ద ఉంచుకోరాదు. ఇవి భావితరాలవారికి అనుభవం పొందడానికి ఉన్నవి. సామాన్యంగా ప్రజలకు వీటి గూర్చి చెప్ప నవసరం లేదు. నేను నా అనుభవాన్ని నీకు ఒసంగినట్లుగా నీవు నీ అనుభవాన్నిఅలాగే చేయుము. నీవు చతుర్భుజ్ సహాయం నుండి పనిని తీసు కొనవచ్చును. కాని అతని నరాల వ్యవస్థ బలహీన మైనది. దానికి సమయం వచ్చే వరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రహస్యం అతడు వెల్లడి చేయరాదని చెప్పుము. అతడిని ఆహ్వానించడంలో హాని ఏమీ లేదు. M1 రంగు గాజు సీసాల నుండి నీటి చికిత్స నుండి ప్రయోజనం పొందవచ్చును

8- 7 -44

***సూచన:*** M1 E.. కు వెళ్ళినప్పుడు అతడు చతుర్భుజి సహాయ్ తో తగినంత సత్సంగము చేయాలి. మనం చూస్తున్న ఈ సంఘానికి ఎంతమేరకు దుర్గతి చీలికలు పట్టిదో అది పట్టునని మనం ఎన్నడూ ఊహించలేదు కూడా! ఇప్పుడు మన ముందు ఈ స్థితి ఉన్నది. పథకము మరియు స్థితి దృశ్యరూపంగా గోచరించినది. ప్రజలకు ఒకరి తరువాత ఒకరికి వ్యక్తిగతంగా ప్రాణాహుతిని ఈయవలసిన అవసరం ఉంది. అప్పుడు వారి హాజరు లేకుండానే పనికూడా జరుగుతూనే ఉంటుంది.

***"ప్రజలు నన్ను చనిపోయినట్లుగా భావించారు. ఎప్పుడు వారు నేను చనిపోయానని తలంచారో అప్పుడు ప్రాణాహుతి ప్రసారానికి అడ్డు కూడా సృష్టించబడింది! అంతేగాక చాలా వరకు ప్రజలు(అభ్యాసులు) నాతో సంబంధాన్ని ఏర్పరుచుకుని లేరు."***

సమర్పణ: "నేను అలాంటి విషయాలను వినడానికి కలవరపడితిని (తట్టుకోలేకపోతిని)." ఈ మాటలు విని నేను తట్టుకోలేకపోతిని

సమాధానం: "నేను కూడా నిరాశ చెందుతున్నాను, కానీ అందరితో కాదు.

09 07 1944:

**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు**:

ఆదేశాల మేరకు ఈరోజు K2కి ప్రిసెప్టర్‌గా పని చేయడానికి తాత్కాలిక అనుమతి మంజూరు చేయబడింది.

10 -07 -1944:

సూచనలు"K2ని విశ్వ ప్రాంతానికి తీసుకునిరండి (బ్రహ్మాండ లాగండి). (గౌరవనీయులైన గురుదేవులు నిర్మూలన మేరకు తన నియంత్రణను ఇష్టపడ్డారు). నీ కాలాన్ని వృధా చేయకు. ఏదో ఒక పనిలో నిమగ్నుడవు కమ్ము. నీకు ఎప్పుడు తీరిక ఉంటే అప్పుడు ప్రాణాహుతి ప్రసారము చేయుము లేక నడక సాగించుము లేక మంచి పుస్తక పఠనము

మరియు గృహస్థ సంబంధ కార్యముల ఎడల కాస్త శ్రద్ధ చూపుము. నీ పైన చాలా పెద్ద భారము ఉన్నది.

ప్రశ్న: తీరిక వేళల్లో నేను వార్తాపత్రికలు చదవవచ్చునా ?

జవాబు: చదవ వచ్చును. కానీ మదన్ మోహన్ లాల్ వలె కాదు. వార్తలు నీ చుట్టూ ఉంటాయి. నీకు అవసరమైనంత నీవు గమనిస్తావు. వార్తాపత్రిక అంత మంచి పఠనార్హతగల విషయములు కలది కాదు. ఆంగ్ల భాషను పెంపొందించు కోవాలి అని నీ దృష్టిలో ఉంటే సంపాదకీయాలు చదవు. నేను నీకు ఇచ్చే దానికంటే ఎక్కువగా వార్తా పత్రికలు ఇవ్వలేవు. అలాగని నిషేధము లేదు. కాసేపు హుషారుకు చదువుకో. కాని దాని ముద్ర మనస్సుపై ఉండరాదు. ఎవరైనా విమర్శకుడు అవ్వాలంటే అతడు వార్తాపత్రికలు చదవాలి. అది నీ ఉద్యోగం కాదు. లేక నీవు దానికి రాలేదు. ఏ విషయాని కైనా మోహము కలిగి యుండుట ఆధ్యాత్మికతకు హానికరము.

నివారణ: "పిండ మనస్సు బ్రహ్మాండ మనస్సులో లయము పొందితే మానసిక బలంలో పెరుగుదల ఉంటుంది. నీకు అది అవసరం లేనప్పటికీ నీ భావనకు వెనుక శక్తి ఉన్నది.

M1యొక్క సమర్పణ: 1922లో నేను బాగా ఘటైన మాటల్లో ఒక లేఖ వ్రాసి ఉన్నాను. అది నీద్వారా S1 కు అంద జేయబడింది. అతడు నాకు తిరిగి ఇచ్చాడు. నేను ఆ పరుష పదాలకు క్షమార్పణలు కోరుతున్నాను.

జవాబు: నేను M1 యొక్క ప్రతి తప్పిదాన్ని క్షమించాను ఎందుకంటే అతనికి ప్రేమ ఉన్నది. అయినప్పటికీ అతడు తన ప్రస్తుత స్థితిని మెరుగు పరచు కోవడం లేదు. అది నన్ను బాధిస్తున్నది. అతని లో చేవ ఉన్నది. అందువలన దానికి అతనినే బాధ్యునిగా తలుస్తాను. బాధ్యతాయుతం గా ఉండమని నేను నిలదీస్తున్నాను. స్థితి యొక్క పథకము దృశ్యమాన మైనది.

నీవు పథకాన్ని సరిగ్గా గ్రహించావు. నీవు ఇప్పుడు స్థితిని తీసి వేయటానికి ప్రయత్నము చేయుము. కానీ కష్టమైన విషయము ఏమిటంటే అతడు తనకై తానే మరలా దానిని కల్పించుకుంటాడు. అతడు N1 తో సుదీర్ఘ కాలం సత్సంగము కలిగి ఉన్నాడు. ఆ సాంగత్యపు కొద్దిగా ప్రభావము ఇంకా ఉన్నది. N1, M1 లోని ప్రతి దానిని అణగ దొక్కాడు. అందుచే అతనిలో పోటీ మనస్తత్వము చెదిరిపోయింది. N1 సంకల్ప శక్తి M1యొక్క ధైర్యము పోయేట్లు చేసినది. మదన్ మోహన్ లాల్ యొక్క శిక్షణ అతని స్థితి కి అనుగుణంగా జరగబడలేదు. లేక మరో మాటల్లో చెప్పాలంటే అతని స్థితి గూర్చి అతడు ఎఱుక లేకుండా ఉంచ బడ్డాడు. అందుచే అది తన సహజ తేజస్సు పొంద లేదు. అయినప్పటికీ M1ను నేను నింపడంలో ఏమీ తక్కువ చెయ్యలేదు.

మరల N1 యే P1 నుండి మొత్తాన్ని తీసి వేశాడు. దుర్భాగ్యుడైన ఆ P1 కు దాని గూర్చి అవగాహన కూడా లేదు. తరచుగా P1 చూసిన వారు అతని పోలికలు దగ్గర దగ్గరగా నా(లాలాజీ) వలె ఉన్నాయని అనుకుంటారు. N1 యొక్క సునిశితత్వం దిగజారిపోవడం వలన అతడు P1 నా స్థానాన్ని, నేను దేహ త్యాగము చేసిన తరువాత పొందుతాడు అని తలంచాడు. అందుకే అతడు ముందు జాగ్రత్తగా అలా చేశాడు. కాని నా ఉద్దేశ్యము వేరే విధంగా ఉండటం వలన నేను P1 కు రక్షణ ఇవ్వడం లో ఉత్సాహం చూపలేదు. P1 అప్పటికే తన పూర్తి నమ్మకం విశ్వాసములు N1 పై ఉంచాడు కనుక అది ఒక అదనపు కారణం అయింది. ఎంత అవసరమైనంత రక్షణ నేను నీ విషయంలో మాత్రమే చూశాను. నా వారసత్వం నాశనం కాకుండా ఉండేందుకు. N1 సామాన్యంగా ప్రజలను నా వద్దకు రానీయకుండా ప్రశ్నలు వేయకుండా నిరోధించాడు. ఇది అతని తప్పు కాదు. అతడు అలాంటి శిక్షణ పొందాడు. ప్రజలను నా వద్దకు శిక్షణకు సత్సంగాలకు పంపడానికి బదులు అతడు N1 వద్దకు పంపే వాడు. ఇది నాకు చాలా అసంతృప్తి కలిగించింది. PI మంచి వ్యక్తి కాదు.

11- 07 -44

సూచనలు: " తగు స్థాయికి కంటే తక్కువ ఉన్న ఎల్లయ్య, దానయ్య, పుల్లయ్య (టామ్స్, డిక్స్ మరియు హ్యారీలు) ల తో మన సంస్థ (సత్సంగు) నింపబడటం నాకు ఇష్టం లేదు.

సమర్పణ: అనుమతి పొందిన ప్రిసెప్టర్లు తెలియకుండా అలా చేస్తున్నారు. ఇలాంటి పొరపాట్లు చేయకుండా వారికి కొంత వెలుగు ఇస్తే బావుంటుందేమో!

జవాబు: ఈ ప్రశిక్షకుని అనుమతి కలిగి యుండి అలాంటి పొరపాట్లు తమ తెలివి తేటలు ఉపయోగించ కుండా తమ ఉత్సాహముతో అలా చేస్తుంటారు. అటువంటప్పుడు వారు కొత్త వ్యక్తులను సత్సంగంలో తీసు కొనుటకు ముందు నిన్ను సంప్రదించడం బాగుంటుందని నేను తలుస్తున్నాను. ఈ విషయంలో మదన్ మోహన్ లాల్ ఒక్కడికే మినహాయింపు. అర్హత ఉన్న మిగతావారి స్థితులకు సంబంధించిన చిత్రము తళుక్కున దృశ్యంగా మెరిసినది. కొంత మందికి సత్సంగం సంఖ్య పెంచడం అనేది తన స్వీయ ప్రాముఖ్యము పెరగడం కోసమే చేస్తారు(ఉదాహరణ S1). కొంత మంది సత్సంగములో సంఖ్య వారి మూర్ఖత్వము వల్ల పెంచుతారు (ఉదాహరణ S2). ఉదాహరణకు అలా అతనిచే ప్రవేశ పెట్టబడిన వారు మందకొడిగా ఉంటారు. చతుర్భుజ్ సహాయ్ మంచి పద్ధతిని అనుసరించాడు. అతడు మంచి వ్యక్తులను పొందాడు కూడా. కాని అతడు వారికి మేలు చేకూర్చ లేక పోయాడు. అతడు కొంత మేర పని పెంపొందించాడు. కానీ తగినట్లుగా సమర్థించుకో లేక పోతున్నాడు. ఎవరైనా తనకు పనిలో సహాయ పడే స్థితికి వచ్చేంతగా అతడు ఒక్క వ్యక్తిని కూడా తయారు చేయలేక పోయాడు. ఆశించిన స్థాయికన్నా దిగువున ఉన్న వారిని చేర్పించు కోరాదని ఉత్తరాలు పంపించబడ్డాయి. నిన్ను సమ్మతించక పోతే నాకు అయిష్టత కలుగుతుంది. ఎందుకంటే నీ లో ఉంటూ నేనే ఆదేశాలు జారీ చేస్తున్నాను కాబట్టి ! కనుక K2 కూడా ముందుగా వ్రాయము ఎవరినైనా సత్సంగాలలో చేర్చు కొన్నట్లైతే అతని స్థితి గూర్చి నీకు రాసి నీ అంగీకారం పొందాలని. ఒకవేళ ఏ వ్యక్తి స్థితి అయినా అతని మనస్సుకు పూర్తిగా సంతృప్తికరంగా ఉంటే అప్పుడు నీ అంగీకారము కోరే అవసరము లేదు. ఇదే నియమము

ప్రతి ఒక్కరికి వర్తిస్తుంది. ఇప్పుటి వరకూ నీవు S1 తో చేసిన సంభాషణ కి ఏ విధమైన విలువ లేదు. ఎప్పుడు అతడు ఒక గుణపాఠం పొందుతాడో అప్పుడు వింటాడు. ఎప్పుడైతే అతడు నన్ను ప్రేమించడంలో తన కన్నా ఉత్తముడైన వాడు ఉన్నాడని నిశ్చయంగా తెలుసు కుంటాడో అప్పుడు అతడు దారిలోకి వస్తాడు.

"నిజమైన ప్రేమ ఏది అంటే తను గురుదేవులను ప్రేమిస్తున్నట్లు గానీ లేక గురుదేవులు తనను ప్రేమిస్తున్నట్లు గాని ఎఱుకలో లేకుండా ఉండటం. ఇది ఒకే ఒక వ్యక్తిలో వృద్ధి చెందుతుంది. మరియు ఆ వ్యక్తి ప్రజలు తనను ప్రేమిస్తున్నారా లేక తాను ప్రజలను ప్రేమిస్తున్నాడో అనే జ్ఞానము లేకుండా ఉంటాడు. ఎవరిలో అయితే ఇది వృద్ధి చెందుతుందో ఆ వ్యక్తి - అతడు ఒక్క దూకుతోనే 'అంతిమ అస్థిత్వం' తో సంబంధం స్థిర పరచు కుంటాడు. ప్రపంచంలో అట్టి ఉపమానము అరుదు మరియు ఇది అందరి నుండి ఆశింపతగ్గది కాదు."

దీనితో పోల్చేందుకు ప్రేమ యొక్క ప్రణాళిక దృశ్యము కనబడింది. ప్రణాళిక యొక్క వివరణ. 'గురుదేవులు శిష్యుడిని ప్రేమిస్తే అప్పుడు గురుదేవు ప్రేమికుడు మరియు శిష్యుడు ప్రియురాలు.' ఒకవేళ శిష్యుడే గురుదేవులను ప్రేమిస్తే అప్పుడు అతడు ప్రేమికుడు మరియు గురుదేవులు ప్రేయసి అవుతారు. రెండు ఉదంతాల్లోనూ సంబంధము స్థిర పడుతుంది.

స్థితి స్థాయికి తగినంత వృద్ధి చెందిన తర్వాత ప్రేయసీ ప్రియులకు బేధము అని అడిగితే అవగాహనకు బదులు ఉండదు. వాకబు చేసిన విషయానికి తగువిధంగా పూజ్య మాష్టరు "జీవితాన్ని బదిలీ చేసే విధానము నేను నీకు చివర్లో వెల్లడి చేస్తాను. ఇప్పుడే చేసినట్లయితే నీవు ఎప్పుడు గృహస్థ సమస్యలతో సతమవుతున్నావో  అప్పుడే ఇది అనుసరిస్తావు."

<u>12 -07- 44</u>

<u>ప్రశ్న:</u> సంస్థకు ఎప్పుడైతే పునాది వేయ బడుతుందో అప్పుడు B1 మొదలగు వారికి సన్నిహితులైన సోదరులను వారి వద్దకు వెళ్లడానికి అనుమతి ఇవ్వవచ్చునా ?

జవాబు: "అతను వారిని పాడు చేస్తాడు;. వారిని తన వైపుకు తిప్పు కొనడానికి ప్రయత్నించి తనతో అంటి పెట్టుకునేట్లు చేస్తాడు. అలాంటి సాంప్రదాయాన్ని స్థిర పరచ వలసిన అవసరం లేదు. నాకు ఓ ఆలోచన వచ్చింది. సోదరులకు నేను సహాయం చేయడమే. కాని వారి నుండి నేను సాయం పొందక పోయినా ఫరవాలేదనే సంప్రదాయాన్ని పాటించాలని దానికి పై నుండి ఆదేశం వచ్చింది.

M1 ద్వారా ప్రశ్న: స్థితి మొదలగు వాటి పథకము అతనికి రామచంద్రకు దృశ్యంగా కనబడింది. అది నాకు ఎందుకు కనబడదు?

జవాబు: పూజ్యగౌరవనీయులైన గురుదేవులు యొక్క దృష్టిని తన వైపు ఆకర్షించు కోవడ మనేది శిష్యుని యొక్క సమర్థతపై ఉంటుంది. ఎవరైతే మొదట్లోనే చాలా దశలు దాటుతారో ఆ శిష్యుని లోనే ఈ సామర్థ్యం వృద్ధి చెందుతుంది. గురుదేవులు అప్పుడు నిస్సహాయులు అవుతారు. ఆ శిష్యునికి మారుగా ఎవరినైనా ఆస్థానం లో పెట్టాలంటే వారు ఆ పని చేయలేరు. ఆ సామర్థ్యము దైవ ప్రసాదితం. ఈ విషయంలో గురుదేవులు యొక్క అదుపు ఏమి ఉండబోదు. నా పై వ్యతిరేకత అన్యాయము. నాకు ఎవరి ఎడల అసూయ గాని పక్షపాత వైఖరిగాని లేదు. నీ ఉద్దేశాలకు ఇది బదులుగా నీవు నా ముందు ఉంచుతున్నందుకు నేను చెబుతున్నాను.

M1కి నిర్దేశము: ఏది అయినా నిజాయితీగా శ్రమిస్తే అది వృధా అవదు. వ్యక్తి ఎప్పుడూ ఆశావాది గానే ఉండాలి. M1 తాను ప్రత్యేకమైన శ్రమ పడవలసిన అవసరం లేదు. అది అతని మనసులో మెదులు తుంది. భావనలను సూక్ష్మము చేసుకొన వలసిన అవసరం మిగిలి ఉన్నది. అతడు తన అనవసరపు అహంకార యుత ఆత్మ విశ్వాసాన్ని వదిలి వేయాలి. దాని తరువాత ముందు ముందు నేను ఇంకా చెబుతాను. ఆధ్యాత్మికత లో అతడు ఏ మాత్రమూ వెనుక బడడు. అతడు ఇది పోయినదని దృఢ విశ్వాసము కలిగి ఉండాలి. ఆ పై దాని ఎడల మోజు ఉండరాదు. అతనికి తెలియక పోయినప్పటికీ అతని సంకల్ప శక్తి బలమైనది. అతడు ఏ పని అయినా చేయగలడు. అందరికంటే అతడు ఉత్తముడని నేను

అతని గూర్చి భావిస్తున్నాను. ఒక ప్రయోజనం కై ధైర్యము మరియు సంకల్పాన్ని వినియోగిస్తే అది అంకారమని పిలవబడదు. ఇది నీవు చతుర్భుజ సహాయ్ కి కూడా చెప్పుము. అతడు కూడా లోటు కలిగి ఉన్నాడు.

ఈ విషయాలు మరియు స్థితులు సామాన్యంగా ఇతరులకు వెల్లడి చేస్తే నీకు హాని జరుగుతుంది. శత్రువులు పెరుగుతారు. నీవు నాకు కష్టం కలిగింపదలిస్తే నీవు ఈ విషయాన్ని వెల్లడి చేయవచ్చును.

<u>సమర్పణ:</u> నేను చాలా అదృష్టవంతుడిని.

<u>జవాబు:</u> లేదు నేను చాలా అదృష్టవంతుడిని. ఒక మంచి సంతానము కల్గితే తల్లి దండ్రులు తాము అదృష్టవంతులము అని తలుస్తారు. ఈ విషయాలు చాలా ఉత్సాహకరమైనవి మరియు చాలా సరియైనవి కూడా. నీ ధైర్యాన్ని ఎన్నడూ పరీక్షకు పెట్టకు. చరుభుజ్ సహాయ్ ను ఇప్పుడే పిలువ వద్దు. నేను నీకు చెపుతాను. నీవు త్వర పడతావేమో అని నేను భయపడుతున్నాను. అది అతని నరాల వ్యవస్థను స్తబ్దత చేస్తుంది. అతడిని ఇంకా ముందుకు తీసుకు వెళ్ళాలంటే చాలా జాగ్రత్త అవసరం. ఇది నువ్వు M1 కూడా చెప్పుము. అతనికి (C1) పరబ్రహ్మాండ ప్రాంతము లోనికి ప్రవేశము ఇంకా చాలా దూరం లో ఉంది. అయినప్పటికీ ఆతను దీని గురించి దిగ్భ్రాంతి చెంద రాదు. ఇందులో ఒక మంచి ప్రయోజనము అతర్లీనమై ఉంది. అతడు ప్రస్తుతం ఉన్న స్థితిలో ఒక ప్రత్యేకతను చూస్తాడు. అప్పుడు ముందుకు వెళ్ళడానికి వెలుగును పొందుతాడు. చతుర్భుజ్ సహాయ్(C1) ప్రస్తుతము నివసిస్తూ కదులుతూ ఉన్న క్షేత్రము సామాన్యమైనవి కాదు. ఈ ప్రాంతపు స్థితులన్నీ వికసించబడి మరియు దీని ద్వారా యాత్ర పూర్తయితే ముందు ఉన్న చాలా విషయాలు మరియు సమస్యలూ తీరి పోతాయి. సులభమౌతాయి. నేను నిన్ను ఆపివేసాను అందుకే నీవు ప్రతి దాని పైననూ ఆధిపత్యము సంపాదించావు. అయినప్పటికీ నిస్సందేహముగా నీవు ఆధిపత్యము వహించిన వేగము మరెవ్వరికైననూ కష్టమే. నేను అతడిని(C1) కూడా ఇదే మార్గములో పైకి తీసుకు వద్దామను కున్నాను. కాని అతడికి

సమయం పడుతుంది. అతడు చాలా కాలం వృధా చేసాడనేది చాలా ఖచ్చితమైన విషయం. నీవు ప్రజలను ఈ రంగంలో యాత్రను సాధ్యమైనంత అత్యున్నత స్థాయికి చేసేట్లు నీవు చూడాలి. ఈ ప్రాంతము ప్రజలకు చాలా త్వరగా దాట గలిగేది కాదు. ఈ ప్రాంతములో వదిలినట్లయితే ముందు ముందు ఆ త్వరపాటు., తగ్గి అపరిపక్వత నిలిచి ఉంటుంది. ఈ ప్రాంతము తరువాత సూక్ష్మత్వం లో ఉత్తేజం ఉంటుంది. కాని ఆ ఎక్కువ సూక్ష్మత కలిగిన ప్రాంతములో  యాత్ర చేసే సామర్ధ్యము అంతకు ముందు దాటిన ప్రాంతము నుండి ఉంటుంది. దానికి అతీతంగా చాలా ప్రాంతములు ఉన్నవి. కాని అవి సామాన్య ప్రజలకు దాట శక్యము కానివి. (స్థితి యొక్క దృశ్యము కన్పించింది). మదన్ మోహన్ లాల్(M1) ఆ ప్రాంతము నుండి  కొంత త్వరగా దాటింప బడ్డాడు.  అక్కడ ఉన్నట్టి దివ్య మెరుపును అతని మనస్సు భరింపలేక పోయింది. అతడు ఇంకా  కోపిష్టి వాడిగా  అయి ఉండే వాడు. అయినా అతడేమీ దాని వలన హాని పొందలేదు.

M6 గురించి విచారణలో, ఉత్తర్వు కొనసాగింది: S4 (M6 ఇతనికి అనుసంబంధించ బడిన వ్యక్తి) కనీస సాంఘిక మర్యాద స్థాయికి ఇంకా దిగజారి పోయిన వ్యక్తి. కాని మర్యాద కోసమైనా అవసరమైన దానిని అతడు నా నుండి సమాచారం కోరి ఉండాల్సింది. అతనికి ప్రాణాహుతి ఇచ్చే హక్కు ఉన్నది. అతడు తనను తాను సమర్ధుడు అని తలచుతున్నాడు. నీకు ఇష్టమైతే నీవు అతని సంబంధాన్ని త్రెంచి వేయుము! M6 దానిని నమ్మేట్లయితే! భవిష్యత్తులో ఈ ప్రాంతములోనికి వచ్చేవారికి ఈ సంఘటనలు, విషయాలు దీపం వలే ఉపయోగ పడతాయి.

తదుపరి విచారణలో, ఉత్తర్వు కొనసాగింది: M1నిస్సందేహముగా బ్రహ్మాండ మండలములో కొంత పట్టు సంపాదించాడు. కాని అతను నీతో పోల్చ దగ్గ వాడు కాదు. నీవు దాటిన లోయలు అతని అదృష్టానికి ఎన్నడూ లభ్యం కాలేదు.”

13-07-44:

**సూచనలు:** "ప్రజలు మూర్తీభవించిన సంక్లిష్టతలవలె అవుతున్నారు. అన్నిటికన్నా ముందుగా వారిని ఒకే ఆలోచనకు తీసుకు రాబడాలి. అది గురుదేవులు గురించి. వారు ఏ ఇతర వ్యక్తీ గురించి ఆలోచన నిమగ్నం చేయరాదని హెచ్చరిక చేయాలి. నీవు కూడా వారికి ఈ విషయంలో సాయం చేయాలి. భావ పరిపక్వత అనేది నీ బాధ్యత. ఒకవేళ ఎవరైనా దానికి వ్యతిరేకంగా ఉంటే అతడిని మరో దారి చూసుకోమని చెప్పాలి. ఇది సంస్థ కు పునాదిగా ఉండాలి".

"ఈ వ్యక్తులందరికీ నీ తోటి సూటియైన సంబంధము ఉంటుంది. నీవు అనుమతిస్తే తప్ప ఎవరూ నీ పని లో జోక్యం చేసుకోలేరు. ఈ పని పరిపూర్ణంగా చేయబడితే ఇంకా వృద్ధి చేయవచ్చును లేక అందులో పరిపూర్ణత పొందారనే నమ్మకం ధృడపరచబడినట్లు చేయవచ్చును. నిరుపయోగమైన సంభాషణలు విడనాడాలి. మూర్ఖపు ప్రలాపనలు విడనాడాలి. ఊహ్ లోకాల్లో ఊరేగే పుస్తకాలు చదవడం మానివేయాలి. 'ఆయన్ని' తప్ప మరెవ్వరి ప్రేమతోను హృదయం ఆర్ద్రతో చూడరాదు. స్నేహమనే పిచ్చి వదలి వేయాలి. భగవంతు ఒక్కడినే మిత్రునిగా స్వీకరిచాలి. 'దివ్య ప్రేమ' భరితమైన మత గ్రంధాలు చదువ వచ్చును. కష్టమూ గాడమూ ఐన తత్వ శాస్త్రాన్ని చదువ వలసిన అవసరము లేదు. పరస్పర ప్రవర్తన సోదర సంబంధమై ఉండాలి. (ఒకరి ఎడల ఒకరికి సానుభూతి, కష్ట సమయాలలో సాయం చేయడం మొదలగునవి) సత్ప్రవర్తన ఈ విధానంలో ముఖ్యసారము. ప్రతి ఒక్కరూ ఈ సూత్రాలను పాటించాలి. తెల్లవారుజామునే లేవడం, ధ్యానం చేయడం, ప్రార్థనలు చేయడం, ఇంటి విధులను సక్రమంగా నిర్వహించడం వంటి స్పష్టమైన మంచి ప్రవర్తన సూత్రాలకు కట్టుబడి ఉండటం ప్రతి ఒక్కరిపై విధిగా ఉంటుంది.

14-07-44:

**ఉత్తర్వు:** "సంఘటనలన్నీ నా దృష్టిలో ఉన్నాయి. నేను ఎక్కువ అవకాశం ఇస్తున్నాను. నాశనానికై నిరీక్షిస్తున్నాను. నేను ఉత్తర ప్రత్యుత్తరాలు ఆపివేసాను. ఎందుకంటే ప్రజలు

సంస్కార హీనులౌతున్నారు. మానవ మర్యాదలు ఎగిరి పోయాయి. దిలారాంకు వ్రాయుము అతడింకా సూర్యుణ్ణి చూడలేదని. ఆయన్ని చూస్తే తన కనులు జిగేల్ మనిపించి మూసు కుంటాడు. సాంఘిక మర్యాదలకు భిన్నంగా పలికే ప్రలాపనలు అంటే నాకు చాలా అయిష్టం. ఈ అమర్యాద నాకు కలిగినది".

"నిన్ను నీవు కోల్పోయవు. ఎంతగా అంటే నీ ప్రతి నర నరాన నీవు నాతో పరి పూర్ణ అస్థిత్వాన్ని పొందావు. నీకు అవమానం జరిగితే నేను అది ఎన్నడూ భరింపలేను."

మన ఇంటిని శిధిల పరచడానికి శతృవులు చేయని కృషి లేదు. ఇప్పుడు నేను ప్రజలు నిన్ను ఎలా సమ్మతింపరో చూస్తాను. నేనిప్పుడు ఉత్తర ప్రత్యుత్తరాలు పరంపరను ఆరంభించమన్నాను. ప్రజలు ఒక సౌలభ్యమైన మార్గములో పడతారు. ఇప్పుడు నీవు కూడా నీ స్వంత స్థితికి రమ్ము. నీవు నీ కనులకు ఒక విభిన్న మలుపును ఇవ్వాలి, చూపుమార్చాలి. ప్రజలు హానిని కూడా అనుభవించాలి.

D1 చాలా మొరటైన బదులిచ్చాడు. N1 అతని మరో ప్రపంచాన్ని పూర్తిగా నాశనమయ్యే మేర నాశనం చేశాడు. ఇది ఎలాంటిదంటే దానిని మూర్ఖపు దౌష్ట్య దురదృష్టవంతుడు (ఖాండ్వా) అని పేరిడ వచ్చును.

***<u>మధ్యాహ్నం 4 మరియు 5 గంటల మధ్య కల:</u>***

ఎవరో ఒక వ్యక్తి వచ్చి నా మంచం మీద తలకు దగ్గరగా కూర్చుని ఉన్నాడు. ఆతను ఒక కత్తి తీసుకుని నా తలకు రెండు వైపులా జుట్టులోంచి గాయపరచాలని ప్రయత్నించాడు. కాని కత్తి కపాలం గుండా చొచ్చుకొని పోవడంలో విఫలం అవడంతో ఆ కత్తిని నా పీక మీద ఉంచి కోసివేయడానికి ప్రయత్నించాడు. అప్పుడు నేను అతనిని క్రిందకు తోసిపైచి అదే కత్తిని అతని పీక మీద ఉంచాను. అతడు ప్రాధేయ పడుచూ నిజానికి ఆ ఉద్దేశ్యము తనది కాదని బాగా దెబ్బ తిన్న నా సహచరుని ఆలోచన అని చెప్పాడు. అతను ఎవరు అని అడిగితే చెప్పబోయాడు సరిగ్గా అదే సమయాన నా కల చెదిరి బయటకు వచ్చాను. అప్పుడే నాకు

ఆ వ్యక్తి R2 అయ్యి ఉంటాడని ఆలోచన వచ్చింది. ఎందుకంటే ఈ కల మునుపు ఇంకొక కలలో R2 నా పడక గదిలోనికి వచ్చి అటునిటు చెడ్డ ఉద్దేశ్యముతో తిరుగుతున్నట్లు కల వచ్చింది. కాని ఆ కలను ప్రస్ఫుటంగా గుర్తుకు రావడం లేదు.

రాత్రి ఉత్తర్వు: నేను నీ ఆలోచనను రామేశ్వర ప్రసాద్ మిశ్రా దిక్కుగా వెళ్లే దారిని ఆపివేశాను. లేకుంటే అది అతనికి ప్రసాదింపబడిన శక్తిని (N1 చేత) నీ హానికై ఇచ్చిన దానిని ఇంకా పెంపొందించుతుంది. రామేశ్వరం ప్రసాద్ మిశ్రా అటు నుండి కలిగిన సంబంధాన్ని త్రెంచుకోలేదు కనుక నీవు ఇప్పుడు అతనికి N1 ద్వారా అందించిన శక్తిని తీసుకున్నారు. ఇది జరిగింది.

నీకు అయిష్టత కలిగితే దిలారం ని కూడా వినాశన కార్యక్రమంలో చేర్చుము.

సమర్పణ: నాకు అలా చేయడం ఇష్టం లేదు. అది నీ ఆజ్ఞ అయితే వేరే విషయం.

నాకు అప్పగింపబడిన పని పూర్తి చేసిన తరువాత పూజ్య గురుదేవులు ఈ విధంగా వ్యక్త పరచారు "ఈ శక్తులు నెమ్మదైన ప్రవృత్తి కలవారికి ప్రసాదింపబడతాయి. నీవు నీ మన ప్రవృత్తి నా వలె పెంచు కున్నావు. ఈ శక్తులు మదన్ మోహన్ లాల్ కు ప్రసాదింపబడిన అతడు చాలా బలాన్ని పొంది ఉండేవాడు. అప్పుడు అతడిని అదుపు చేయాల్సిన అవసరము ఉండేది.

సమర్పించినది : "నా స్వభావాన్ని నీ స్వభావాన్ని పోలి ఉంటుందనడంలో సందేహం లేదు, కానీ కొన్ని సందర్భాల్లో అకస్మాత్తుగా మొండితనం(క్రోధపు) వస్తుంది.

సమాధానం: "అది పిత్త ప్రభావం."

15- 7- 44

సూచనలు : నేను చేసినట్లుగా నీవు అర్హత లేని వ్యక్తులతో సంస్థను నింప వలదు. నీవు నీ ఆరోగ్యం గూర్చి శ్రద్ధ వహింపుము. నీవు ముమ్ముందు ఇంకా పని కలిగి ఉన్నావు ఔషధాలు మాత్రమే పూర్తిగా సహాయము చేయవు. కాళ్లల్లో కూడా కదలిక ఉండాలి. నీవు ఉదయం

షికారుకి వెళ్ళలేక పోతే సాయంత్రం వెళ్లాలి. నీవు చాలా సమయం వృధా చేస్తున్నావు. విద్యా సంబంధమైన సామర్థ్యాన్ని వృద్ధి చేసు కోవాల్సిన అవసరముంది.

సమర్పణ: కొంత అనారోగ్యం వలన మరికొంత బద్దకం వలన నేను సరిగా పని చేయలేక పోతున్నాను. ఈ విషయంలో నాది మాత్రమే తప్పు.

జవాబు: అది నా తప్పు నీ తప్పులన్నీ సమానంగా నా తప్పులే అవుతాయి. నాకు బాధగా వున్నది. బాధను అనుభూతి పొందాను. వేళకు భోజనం చేయుము. సమయం చిక్కితే విశ్రాంతి తీసుకో. పాలు నీకు మంచివి. నెయ్యి నీకు అంతగా మంచిది కాదు. నీవు మనసులో రెండు విషయాలు గుర్తుంచుకోవాలి –

1 ఆరోగ్యము 2 ఆత్మ గౌరవం.

సమర్పణ: ఆత్మ గౌరవం అంటే మాటకు నేను అర్థం చేసుకున్నది ఇతరులు ఏది చేస్తే మనకు ఇష్టం ఉండదో అది మనం ఇతరులకు చేయరాదు.

జవాబు: ఇది అంతా సత్య-యుగానికి అన్వయిస్తుంది. దాని అర్థం తను ముక్తసరిగా ఉండటం ఎవరికి ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం, అంటే చర్చకు సుదీర్ఘమైన అవకాశం ఇవ్వకపోవడం; ఒకరి ఇంటి రహస్యాలను అందరికీ బహిర్గతం చేయకపోవడం; తనను తాను బలహీనుడిగా తలచక పోవడం; ఇతరులు నీపట్ల అసభ్యంగా మారేలా ఏదైనా మాట్లాడకూడదు-ఇదంతా ఆత్మగౌరవానికి నిర్వచనం.

16- 7- 44:

సూచనలు : ***“శిష్యుని కారణశరీరం గురువులో కలిసిపోయేలా చేయబడింది. గురువు ఇలా చేసిన తరువాత, శిష్యునిలో ముద్రలు (సంస్కారాలు) ఏర్పడటం ఆగిపోతుంది, స్థితి యొక్క పథకము గోచరించినది. (పరిస్థితి యొక్క ప్రణాళిక వీక్షించడానికి వచ్చింది). పిండ దేశమునకు కారణము బ్రహ్మాండ దేశము. బ్రహ్మాండ దేశ భావనకు కారణము పరబ్రహ్మాండ దేశము. అచ్చట ఏది సంభవిస్తుందో అది బ్రహ్మాండ మండలమునకు అక్కడి నుండి అది***

***పిండదేశమునకు అప్పుడు అది బాధ లేక ఆనందముగా అనుభూతి అవుతుంది. అంటే దీనిని ఏదైతే శారీరక బాధ లేక ఆనందముగా కనబడుతుందో అది పర బ్రహ్మాండ మండలంలో ప్రారంభము అవుతుందని చెప్పవచ్చును.***

పైన ఇప్పుడు చెప్పినది చాలా సూక్ష్మమైనది. ఇప్పుడు నీ మనస్సు అదుపునకు అతీతంగా ఉన్నది. నీవు ఎప్పుడు తాపీగా ఉంటావో అప్పుడు నేను ఇంకా వివరిస్తూ వివరంగా చెప్పాను. నీవు మరి కొంతమంది వ్యక్తుల దీక్షలను తప్పించవలసి ఉంది. మరియు దీని గూర్చి ప్రకటించుము. G1 కనుక పశ్చాత్తాపము చెంది తన చర్యలను మరల చేయనని ప్రతిజ్ఞ చేసిన ఎడల మరల దీక్ష గురించి అర్ధిస్తే అతనికి ఏదైనా చేయవచ్చును. నీవు ఎవరి దీక్ష నైనను, ఏ వ్యవస్థ లేక స్థాయికి చెందినను త్రెంచి  వేయగల సామర్థ్యం కలిగి ఉన్నావు. అయినా నీవు అది చేయనవసరము లేదు. G1 గూర్చి ప్రకటించుము.  అతడు తనకు తానే దీక్షను త్రెంచుకున్నాడు. నీవు ఎవరితో నైనా అతనికి మనసు మనసులో లేదని అంటే దాని ప్రభావం అచట ఉంటుంది. ఒకవేళ అలాంటిది జరిగితే నీవు దానిని బయటకు తీసి ఆ ప్రభావాన్ని నిర్వీర్యం చేయము. ఈ పద్ధతి నీవు అనుకోకుండా చేసే నీ చర్యలకు ఉపయోగించ వచ్చును ఎవరైనా, మరెవరి యొక్క శాపం యొక్క ప్రభావంలో నైనా ఉంటే నీవు ఆ ప్రభావాన్ని నాశనం చేయ వచ్చును. అప్పుడు నీవు పుణ్య-గోళం లోనికి ప్రవేశించి ఆ ప్రభావాన్ని బయటకు తీసి వేయము. దీనికి ప్రతి చర్యగా చేయడ మనేది దాదాపు అసాధ్యము. ఈ పవిత్ర పుణ్య మండలము చేరిన వారు చాలా కొద్ది మంది మాత్రమే. నీ అడుగులు దానికి కూడా అతీతంగా వెళుతున్నాయి. నీకు ఎవరూ సాటి లేరు! నీవు ఇతర గోళాలను కూడా వేగంగా దాటినట్టు అక్కడ కూడా ప్రయత్నిస్తున్నావు. ఇతరుల విషయంలో ఉద్ధృత వేగాన్ని ప్రయోగింపకు.

నీవు నీ జనన కాల సూక్ష్మతను (పవిత్రను) దృష్టిలో పెట్టుకుని చూస్తే దానితో ప్రసాదింపబడినట్టిది ఎవరినైనా చూస్తే అది ముందుకు సాగమని సంకేతము. ఈ రంగము దేవ దూతలకు కూడా అందరాని అదృష్టము. వారు ఈ బిందువు వద్ద తిరుగులాడాలని

ఆకాంక్షిస్తారు. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే నిన్ను నీవు బలహీనుడిగా తలంపవలదని.

నీకు నీ పూర్వ జన్మలో ఆధ్యాత్మికత ఎడల నీకు ఎంతో ఇష్టం ఉండినది. అలాగే తపన కూడా! నీవు ఆ తపన తోనే మరణించావు. నీవు మార్గదర్శిని పొందలేక పోయావు. ఆ తపనతో మరియు ఆవేదనతో నీవు అత్యంత బాధను అనుభవించావు. నీకు చాలా మంది పిల్లలు ఉండేవారు. ఎంతో పేదరికముతో కనాకష్టంగా జీవితం గడిపేవాడివి. నీ భార్య చాలా పుణ్యాత్మురాలు మరియు నిరాడంబరంగా ఉండేది ఆవిడ. ఆ పథం కనబడినవి. నీవు నీ పూర్వ జన్మ నుండి తెచ్చిన ఆ తపన ఇప్పటికీ ఉన్నది. నీవు గనక ఒక పూజారి వర్గ కుటుంబంలో జన్మించి ఉంటే నీవు ఉన్నత దశను పొంది ఉండే వాడవు కాదు. ఇది అనుభవైక విషయమే కానీ మూల నియమము కాదు. నీవు నీ పూర్వ జన్మలో వైశ్య కులంలో పుట్టావు.

M1 పూర్వజన్మలో ఒక ఉన్నత పదవిలో ఉన్నాడు. అతనికి సంసారము లేదు. ఆర్థిక హోదా బాగా ఉన్నది. అతడు సుఖం అన్వేషకరమైన జీవితాన్ని ఇష్టపడేవాడు. చివర్లో మితవాది తయారయ్యాడు. చతుర్భుజ్ సహాయ్ పూర్వ జన్మలో తక్కువ కులానికి చెందినవాడు. అతనికి చాలా వినమ్రత ఉండేది. అతడు చాలా సహన మూర్తి. అతనికి చాలా కఠినమైన జీవితం గడపాల్సి వచ్చింది. కానీ ఆ పేదరికము దైవము నుండే వచ్చిందని తలంచి నిరాశ పొందేవాడు కాదు. అందువలన అతడు దుఃఖితుడు కాలేదు. దృశ్యం కనబడింది. S1 గత జన్మలో కూడా వైద్యుడు, వృత్తి రీత్యా. అతడు ఖచ్చితమైన వాడు. అతడు ఒక వేశ్యతో సంబంధము కలిగి ఉండే వాడు. ఆమె మరణం అతనికి అఘాతమును కలిగించి. అది దైవ స్మరణ వైపుకు మరల్చినది. అది అలా చివరి వరకు ఉంది. అతని ఆర్థిక స్థితి బాగున్నది. దాని గురించి నీవు అడిగావు. అతని ప్రకృతిలోని ఇంద్రియ ప్రేమను తుడిచి చేయము. కానీ ఇప్పుడే కాదు. చతుర్భుజ్ సహాయ తన హృదయ దౌర్బల్యాన్ని పూర్వజన్మ నుండే తీసుకు వచ్చాడు. మదన్ మోహన్ లాల్ నిస్సందేహముగా తనతో

భోగలాలసత మురికి మరియు అదృష్టమని తెచ్చాడు. కానీ దాని ప్రభావము మార్పు చెందినది. అది ఇప్పుడు హానికరము కాదు.

ఉత్తర్వు : "ఈ దైవభక్తి (ఖుద్సా) యొక్క ప్రాణాహుతి ప్రసారం నేను నీకు తప్ప మరెవరికీ ఇవ్వలేదు. అదియును స్వప్నావస్థలో ఇవ్వడంజరిగింది. నాపై పక్షపాత వైఖరి పీనాసి అని నింద వేయడం ఆధార రహితం. ఎవరు నా వద్దకు వికసిత హృదయంతో రాలేదు. ఈ విషయంలో నేను ఆదేశాల రీత్యా చేశాను. ఆపై నీవు కూడా నన్ను అలా చేసేట్లు ప్రోద్బలం చేశావు...

"నాకు ఏమి తెలుసో అది నేను నా హృదయంలోనే దాచుకున్నాను. దానిని నా నుండి తీసుకోగల సమర్ధ వ్యక్తి ఎవరు ఇంత వరకు జన్మింలేదు! ఇవ్వాలనే కోరిక నాలో అలాగే మిగిలిపోయింది."

సమర్పణ: "కనీసం నాకు చెప్పండి, నా ప్రభూ!".

జవాబు: నేను దానిని అంతా నీకు ఇచ్చేశాను కూడా! దానిని తీసుకునే సమర్థుడు ఒకరు జన్మించాలి అనే భావన నీలో నెలకొని ఉన్నది. ఇది నా మనస్తత్వ ప్రభావము. ఇది నా ప్రభావమే నీలో రగులుతున్నది. ఎవరికి తెలుసు  నీవు కూడా అది సాఫల్యం అవ్వకుండా తిరిగి వెళ్ళిపోతావేమో అని ? 'దానిని' స్వీకరించగల సమర్ధత గల వారు చాలా చాలా అరుదుగా ఉంటారు. ఈ సమర్థత వృద్ధి చెందగల వ్యక్తి బ్రిజ్మోహన్ లాల్ (B1) ఒక్కరు ఉన్నారు. కానీ అతనికి చాలా సమయం పడుతుంది. కానీ అతడు ఇంకా తన నరాల్లో N1 రక్తాన్ని మోస్తున్నాడు. అతడు నిన్ను దృష్టిలో పెట్టుకోవడం దాదాపు అసాధ్యం. S1 ఆ బిందువును చేరలేడు. నీ రాకలోపు చతుర్భుజి సహాయ్ C1 అది  పొందేందుకు బ్రతికి ఉండటం కష్టం. M1 ఈ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. కానీ ఆతను  తన ఔన్నత్య హోదాను వదులు కోడు. ఎప్పుడు సర్వ ప్రవృత్తులు అంతరిస్తాయో అప్పుడే దానిని చేరడానికి అవకాశం ఏర్పడుతుంది. నీ విషయంలో జన్మతః నీ ప్రవృత్తులు దాదాపు అంతరించిన స్థితిలో ఉన్నాయి ! ఇంద్రియ వాంఛలు నిర్మలంగా ఉన్నాయి. కాని పితృ సంబంధిత

వారసత్వపు లక్షణాల ప్రభావం ఉన్నది. అసలు నీ పోషణకు 'ఆవేదన' అంతర్భాగము. నీ ప్రవృత్తిలో ఎంతో మృదుత్వము ఉన్నది. దానిని వదులుకోవడానికి ప్రయత్నించుము. నా ఉద్దేశ్యం నీవు దానికి పూర్తిగా వీడ్కోలు చెప్పమని కాదు. అది దివ్య వరము. అది అందరి అదృష్టానికి ప్రాప్తించేది కాదు. నేను చెప్పే దాని అర్థము నీవు దానిపై అదుపు వహించి ఉండాలని. అతి సూక్ష్మత ఇబ్బంది కలిగిస్తుంది. దీనిని నీకు నీవే అనుభవించి ఉంటావు. నీవు చెడు వ్యక్తులతో మెలగవలసిన ఉంది. నీవు అప్పుడు దానిపై ఊరకే చింతించ నవసరం లేదు. అది అలా గడచిపోనీ. నీవు ప్రవృత్తి రీత్యా తొందరపాటు గలవాడివి. ప్రజలు దానిని తట్టుకోలేరు. ప్రతివారు సామర్థ్యాన్ని బట్టియే పొందుతారు. దానిని సత్వరం చేయడం ద్వారా ఆ వ్యక్తి నరాలు ప్రమాదభరితమైన హానిని పొందే అవకాశము ఉన్నది. మనస్సు ద్వారా ఇచ్చే ప్రాణాహుతి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు వహించాలి. ఎచ్చటనైనా ఒక బిందువును వెంటనే వికసింప చేయాలంటే మాత్రమే ఆ బిందువు పై బలముఉపయోగించాలి.

<u>M1 గురించి ఉత్తర్వు</u>: అతడు విషయాలు బాగానే అర్థం చేసుకుంటాడు. ఎవరైనా సంభాషణలో తనను దాటి పోతున్నట్లు అనిపిస్తే చాలు అతడు మండిపడతాడు. అతడు ఈ లోపాన్ని సరిదిద్దు కుంటే తక్కిన వన్నీ పోతాయి. భోజనాల వద్ద రాజకీయాలు ఇబ్బంది కలిగిస్తుంది. ఇది వార్తా పత్రికలకు వ్యామోహం పెంచుకోవడంవలన జరుగుతుంది. ఒక సామెత "మతాధికారి ఎందుకని అంతచాలా చురుగ్గా సన్నగా ఉన్నాడు నగరంలోని వ్యవహారాల్లో మునిగి ఉండటం వలన"! మదన్ మోహన్ లాల్ వార్తా పత్రికలు చదువుతాడు. దాని పై ఆలోచిస్తూ ఉంటాడు. తర్వాత ఇక తిట్లు మొదలు పెడతాడు. గదిలో ఒంటరిగా ఉండి కూడా! అతన్ని వినేవారు ఎవరైనా ఉన్నా లేకున్నా సరే! ఇంకొక లోపం వున్నది. ఎవరినైనా మంచి వ్యక్తి అని అభిప్రాయం కలిగితే ఇక అతనిలో అన్నీ సద్గుణాలే కనబడతాయి. అదే అసంతృప్తి పడ్డాకా ఇక అతనిలో ఒక్క సద్గుణాన్ని చూడడు. అలాగే అతనికి పొగడ్తలు ఇష్టము. ఎవరు పూర్తిగా లోపరహితంగా ఉండజాలరు. లోపాన్ని గమనించే అలవాటు ఉన్నది, అంటే ఏ లోపమైతే ఇతరులలో చూస్తున్నారో అది తనలోనే బీజరూపంలో ఉండి అది ఇతరులలో ప్రతిఫలిస్తుంది/ప్రతిబింబిస్తుంది. ఇది ఎలా సూచింపబడుతుంది అంటే ఆ

లోపాన్ని హృదయం అవగాహన చేసుకుని బాధ పడిందంటే ఆలోపము పరిశీలకునిలో బీజ రూపములో ఉన్నట్లే! అది నిర్మలీ కరణ చేయ బడాలి! ఇతర వ్యక్తుల లోపాలని చూసి కూడా లోపల ఇబ్బంది పడలేదంటే అది సునిశితత్వం లక్షణము. ఎక్కడైతే అంతర్గత గుణాలు అవతలి వ్యక్తిలో ప్రతి ఫలించ లేదో అక్కడ లోపాలు కూడా ప్రసరింపబడవు!

తన సద్గుణాల పై ముసుగు వేసేటంత లోపాన్ని M1 ఉన్న స్థితిలో ఉండరాదు. పరిమితికి మించి పోయి తన ప్రవృత్తులను అతడు ఎన్నడూ అదుపు చేసుకోలేదు. అతడు ఫిర్యాదు చేయడం తన కర్తవ్యం అనుకుంటాడు. ఇంకా పట్టించుకునేది లేదు. నేనెన్నడూ నా బాధ్యతలో  వెనుకంజ వేయలేదు. అతడిని అడుగు, అతడేమి నిర్వహించాడు ? అతడెక్కడ కూర్చున్నాడు ? అక్కడ నన్ను నిందించడం మాత్రమే చేశాడు. కొంతమేర అతని మనస్సు అదుపు అతీతంగా ఉన్నదని నేను అనుకుంటున్నాను. కానీ దీని బాధ్యత అతనిపై మాత్రమే ఉంది. అతడు వీటిని లోపాలుగా ఎన్నడూ తలంప లేదు. నేను ఏమీ అనలేదు మర్యాదకైనా! గురుదేవులు ఎల్లప్పుడు అంతరంగ స్థితిపైననే దృష్టిని పెట్టుకుంటారు.

M1 నిరాశ హృదయుడు కానవసరం లేదు. రామచంద్ర అడుగితే నేను ఈ రహస్యాలను వెల్లడి చేశాను. మరియు అతని ఉద్దేశ్యం శ్రేయస్కరముగకూడా. నేను ఆ లోపాలను పోగొట్టుకునే మార్గం, సాధనాలు తెలిపాను. ఒకవేళ లోపము పోలేదనుకో. అప్పుడు మదన్ మోహన్ లాల్ తన రాబోవు వాటాను తాను పొందుతాడు. కానీ నా ప్రయోజనము పూర్తిగా నెరవేరదు. అతడు పాపము నుండి బయట పడాలనేది నా వ్యక్తిగత ప్రయోజనం కోసం. నీ (N1) బందువు నన్ను ఇలాంటి విషయాలలో ఎప్పుడూ భళిరా అని మెచ్చుకునే వాడు. ఇష్టమైతే అలాంటివి అన్ని లోపాలూ అతనిలోనివి పూర్తిగా తుడిచి పెట్టవచ్చు. కాని అతడు నీలో లయం కావాల్సి ఉన్నది. అప్పుడు నీవు ఈ పనికన్నా అతీతంగా ఏ పనికీ హాజరుకాలేవు. అతడు తన లోపము గూర్చి పశ్చాత్తాపము చెందినట్లయితే తన అంతర్గతంగా అప్పుడు నీవు ఈ లోపాలను పైకి తవ్వి పారేయవచ్చు వాటి స్థానాల నుండి. కానీ కష్టమేమిటంటే అతడు మరల వీటికి స్థానం ఇస్తాడు. నీవు

అతడిని నీలో లయం చేసుకున్నట్లయితే అప్పుడు నీవు అతనిపై 24 గంటలు దృష్టి పెట్టుకొని ఉండాలి. పథకము దృశ్యము గా గోచరించినది. తనకు తానుగా ప్రయత్నించమని అడుగుము. అతని సంకల్పాన్ని ఉపయోగించమను. అది కూడా ఒకే ఫలితాన్ని ఇస్తుంది. అతని శీలములో పతనానికి మరొక కారణము. నేను ఈ ప్రపంచాన్ని వీడిపోవడం అతనికి నా సాన్నిధ్య/ఉనికి భయం లేకుండా పోయింది. ప్రతి ప్రతినిధి తన సంకల్పానికి అభిప్రాయానికి బానిస అయ్యాడు. నేను ఈ ఫిర్యాదు అందరినుండి పొందాను. ఒక సంఘములో ప్రధాన అధికారి లేక అత్యున్నత అధికారి లేనప్పుడు ఇలా లోపము పాకిపోతుంది. నా ప్రియ సోదరుడు N1 నన్హే కి ఈ విషయంలో ఎన్నడూ ఏ చింతా లేదు.

అతడు ఎన్నడూ అత్యున్నత పదవి నిర్వహించనూ లేదు! అలాగే ఏ సమయంలోనూ దాని బాధ్యతలు అవగాహన చేసుకున్నదీ లేదు! నిజానికి ఇది మీ అందరి తప్పు. నా ఆదేశము లేకుండానే అతడిని అత్యున్నత అధికారిగా తలంచారు. ఇప్పుడు అది అదుపు కలిగిన మధ్యవర్తి/అధికారి ఉన్నాడు. అందులో నా స్వీయ శక్తి/చైతన్యమూ ఉన్నాయి, ఎవరి బాధ్యత అయితే ఎక్కువగా ఉంటుందో అతడు తప్పక గొప్ప అధికారాన్ని కలిగి యుండాలి. నీ ఇష్టత మరియు నివేదన దివ్య నిర్దేశము హోదాను నా పై కలిగి యుంటుంది. ఎవరైతే నీ వైపు  కేంద్రీకరింపబడి ఉండడో అతనికి విషయం లో ఆధ్యాత్మిక ప్రగతి(ఊట) మూసి వేయబడి ఉంటుంది. అది ఆ వ్యక్తి యొక్క స్వీయ ఘోర తప్పిదము అవుతుంది.   ఎప్పుడైతే నది తన అసలైన ముఖ్య ప్రవాహముతో తన  సంబంధము కోల్పోతుందో అప్పుడది ఎండిపోయే అవకాశం అన్ని విధాలా ఉంటుందనేది సుస్పష్టం. దిలారాం విషయంలో నీకు ఇష్టమయితే అతని బంధము తెంచివేసి అతడిని గొప్ప వ్యక్తి N1తో దానిని కలుపుము. తద్వారా అతను (D1) (అటువంటి కనెక్షన్ యొక్క) (విచిత్రమైన) రుచిని అనుభవించనిమ్ము.

18- 7- 44:

సూచనలు : "శరీర కోరికల మొత్తం నాభి వద్ద నివసిస్తుంది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు దానిని క్రిందకు దించి (లాగి) అవతరించేటట్లు చేయవచ్చును. తరువాత మరల సంకల్పముచే పైకి తీసుకుపోవాలి.

ఒకవేళ మార్గంలో అటూ ఇటూ తిరుగుతూ కొంత అతిగా పొందినట్లయితే అప్పుడు అది నాభి ద్వారా ఆవిరి చేయబడాలి. ఇది సామాన్యులకు ఇవ్వరాదు. లేకపోతే సుఖపు మత్తు ఈ శక్తిని పరిమితికి అతీతంగా రావడం జరుగుతుంది అప్పుడు దానిని నిర్వహించడం లేక అదుపు చేయడం కష్టమవుతుంది. అదుపు విషయంలో సామర్థ్యము గొప్పగా కలిగియున్న వారి వలననే ఇది చేయబడాలి. నేను నీకు ఇది ఎందుకు చెప్పానంటే నీవు దానిని దాదాపు తుడిచి పెట్టేశావు. ఈ విషయంలో సరైన అంచనా వేయవలసిన అవసరం ఉన్నది. అలా అవసరమైనంత మేరకే తీయ గలగాలి. అందువలన నేను ఇది ప్రత్యేక వ్యక్తుల ఉపయోగం కోసం మాత్రమే చెపుతున్నాను. మన పరిధిలో దీనికి ప్రత్యేకమైన ప్రాధాన్యం ఈ బిందువుకు ఇవ్వడం లేదు. అనవసరమైన వికాసము ఈ బిందువుకు ఇచ్చే అవకాశమును వదులుటకై ఈ శక్తి యొక్క వినియోగము గూర్చి ఎవరికైతే సంపూర్ణ ప్రావీణ్యము వృద్ధి చెందినదో మరియు ఎవరి విషయంలో అయితే ఈ బిందువు సరి పడునంత నిర్మలత పొందినదో ఆ వ్యక్తి మాత్రమే ఈ బిందువు విషయంలో సరిగా నిర్వహింప గలడు. దృవ-పథము పొందిన వ్యక్తి ఈ ప్రయోజనానికి ప్రాముఖ్యము కలవాడు. ఎందుకంటే అతడు ఈ బిందువుపై నైపుణ్యాన్ని సంపాదిస్తాడు. దీని అర్థం అతడు ముందు జాగ్రత్తలు చేసుకోడనికాదు. S1 కి ఆ బిందువు చాలా క్షాళన చేయాల్సిన అవసరం ఉన్నది.


అతడు ఈ ప్రభావాన్ని తనతో పూర్వ జన్మ నుండి తెచ్చు కున్నాడు. అతనికి నేను ఎలాంటి శిక్షణ ఇచ్చాను అంటే అది అతడిని నాకు సన్నిహితంగా ఉండేటట్లు చేసింది. ఆ విధంగా దాని ప్రభావము అతనిలో మేల్కొన కుండా ఉండినది. నా శిక్షణ లక్షణమే అతనిలో అంతటి ప్రేమను వృద్ధి చేసింది. అలాంటి శిక్షణా కారణము నేను నీకు పైన చెప్పాను.

అతనిలో ఉన్న స్వీయ ప్రాముఖ్యత తనపై తనకే ప్రేమ ఎక్కువ కారణంచే అనవసరమైనది. అతనిలో దానిని వ్యక్తం చేసే సామర్థ్యం లేదు. అతనిలో ప్రేమ తప్పక మొలకెత్తబడియే ఉన్నది. కానీ దానిని వృద్ధి చేసినది సరియైన రూపాన్ని దానికి ఇచ్చినది నేనే! చతుర్భుజ సహాయ్ నిర్మలంగా వచ్చాడు. దాని అర్థము అతడు దాని నుండి పూర్తిగా విముక్తుడైనాడు అని కాదు. మదన్ మోహన్ లాల్ కు ఎవరికీ చెప్పవలదని ఆదేశము ఇవ్వు.

ఇతరులలో ఏదైనా లోపాన్ని గమనించి ఆ వ్యక్తి కాసేపైనా దానికి సంబంధించిన ఒత్తిడితో ఉన్నట్లయితే ఆ లోపము పరిశీలకునిలో బీజరూపంలో ఉన్నదని చెప్పవచ్చు. కానీ ఈ ముద్ర కాసేపటికే వెళ్ళిపోయిన దంటే అప్పుడు అది వ్యామోహము వలననే.

<u>M1 కి సంబంధించిన ఉత్తర్వు:</u> ఏదైనా పొరపాటు జరిగితే అంటే నా ఉద్దేశ్యము ముఖ్యంగా ఎవరితోనైనా సంభాషించే టప్పుడు జరిగినట్లయితే M1 అతనిని క్షమార్పణలు కోరాలి. క్షమాపణ ఎంత హృదయాంతరాళము నుండి వస్తుందో అశృపూరిత నయనాలతో, పొరపాటు యొక్క బలము అంత మేరకు బలహీన మవుతుంది. కానీ ఇబ్బంది ఏమిటంటే మదన్ మోహన్ లాల్ ఇప్పుడు తాను అలాంటి మాటలు అనకుండా ఉండాల్సింది, అనవసరంగా అన్నానని గుర్తింపడు. అతడు తాను ఏమి ఉచ్చరించినా అది సరియైనది అనుకుంటాడు. తాను చెప్పినది ఖచ్చితమైనదే అని తలంచు తాడు కూడా. గాయపడిన వ్యక్తి తాను దిగమింగుకోలేని దానికి గుర్తు ఆ వ్యక్తి యొక్క మోము పై కానవస్తుంది. అతడు మదన్ మోహన్ లాల్ గతించిన విషయాల గూర్చి చింతించి జ్ఞాపకం వచ్చిన వాటి గూర్చి పశ్చాత్తాపం చెంది పైన చెప్పిన నిర్దేశాలను అభ్యసించాలి. దైవం తప్ప మరెవరు పరిపూర్ణంగా సరియైన వారు కారు కనుక ఈ విషయంలో గర్వించడం నిరుపయోగము. ఈ స్థితి - పరిపూర్ణ సమత్వం దైవ కృప చేతనే ఏ వ్యక్తిలో నైనా సృజింపబడుతుంది. అంటే దీనికి మూలం ఆయనే అని చెప్పడం. అలాంటప్పుడు గర్వించ డానికి సందర్భం ఎక్కడుంది ? ఒక వ్యక్తి తాను జీవించి ఉన్నప్పుడు ప్రపంచానికి ఇబ్బంది కలిగిస్తే అతడి వంటి దురదృష్టవంతుడు ఎవరూ ఉండరు. అసలు నిజం ఏమిటంటే మానవుడు సమయమంతా

దైవం వైపు కేంద్రీకరింపబడి ఉండడు. అందుచే ఒప్పు తప్పు అనే ఈ విషయాలన్నీ అతని సరదాకి సృష్టించుకున్నాడు. పూర్తి నిజాయితీతో ఆలోచిస్తే వీటన్నింటికీ నిజంగా ఆధారమే లేదు. ద్వంద్వ - వైరుధ్యాలు వాటిలో మానసిక సుఖాన్ని కలిగి యుంటాయి. మంచి తనము చెడ్డ తనము పరస్పరం వ్యతిరేకం. మంచితనము కనబడేది దానికి వ్యతిరేకమైన చెడ్డతనం ఉంటేనే! మనం దానిని గుర్తిస్తాము. అలాగే చెడ్డతనము కూడా! పోల్చడానికి దానికి వ్యతిరేకమైనది ఉండాలి. ఇప్పుడు వాటి పునాది ఏమిటో కాస్త ఆలోచించుము. ఇవన్నీ ప్రకృతి మానవుని సరదాకి సృష్టించిన విషయాలు. ఎవరైతే దానిని అలా అవగాహన చేసుకుంటారో వారు మానవ అస్థిత్వము నుండి నిర్వాణం పొందుతారు. పధకములో గోచరించినది. పథకం లో రెండు ప్రవాహాలు కల్పించినవి. మంచి వస్తువు నుండి బయల్వెడలినది ఆ ఆ ప్రవాహాలు తలక్రిందులు చేయబడితే తమ తమ ప్రభావాన్ని కోల్పోయాయి.




ఒకే మూలము నుండి దైవస్మరణ అనే ప్రవాహము మరియు ఇంద్రియ సంబంధిత పెల్లుబికినది. వాటిని తలక్రిందులు చేస్తే వాటి మూలం ఒక్కటేనని కనిపెట్టబడినది. కుడివైపు ఎడమ వైపు, కుడి వైపు దైవస్మరణ మంచితనం ఎడమవైపు ఇంద్రియత్వం చెడుతనం.

<u>ఉత్తర్వు కొనసాగింది:</u> ఎప్పుడు మానవుడు దైవస్మరణ లో నిమగ్న మవుతాడో ఆ ప్రవాహం దేనికైతే నేను నీ అవగాహనకై ఆ పేరు పెట్టానో అది తల క్రిందులు చేయబడి తన మూలమునకు - అసలును చేరుతుంది.

అప్పుడు ఆ ప్రభావం రెండవ ప్రవాహ మార్గంలో దిగివస్తుంది. చెడు ప్రవాహపు దారిలో అనగా ఇంద్రియత్వపు ప్రవాహపు దారిలో అలా ఇంద్రియలోలత నిర్మలత్వం పొంది తన మామూలు ఆకర్షణ పదునును కోల్పోతుంది. మన విధానములో ఇంద్రియత్వము అన్నింటి కన్నా చివరన పరిపూర్ణత పొందుతుంది. ఇది ప్రతి చోటనూ ముఖ్య సూత్రం. మన సంఘములో ఇతరులలో గౌరవం సంపాదించాక బ్రిజ్ మోహన్ లాల్ రకరకాల ఉపాయాలు చెప్పాడు. అవి అన్నీ అతని మనస్సు నుండి స్వయంగా నిర్మితమైనది. ఇవి సాధనకై ఉపయోగింప రాదు. నేను నీకు ఏదైతే ఇస్తున్నానో భవిష్యత్తులో ఇంకా ఇవ్వవలసి ఉన్నవో అవి మాత్రమే ఖచ్చితమైనవి లేక ఎవరైతే తన గురుదేవుల తో పరిపూర్ణ సమన్వయం పొంది దాని వలన పై నున్న మూలము నుండి తేజస్సును స్వీకరించడం ఆరంభిస్తాడో అతడు ఖచ్చితమైన ఉపాయములు ఇవ్వగలడు. మనస్సు చేత నిర్మితమైన విధానాలలో మనో ప్రభావము పూర్తిగా తుడిచి పెట్టబడి ఉండదు. సామాన్యంగా జరుగుతున్న దేమంటే ఎవరైనా ఏదైనా చెప్పడం గానీ లేక తన స్థితి గూర్చి వివరించడం గానీ జరిగితే అతనికి వీలయ్యేట్లుగా ఏదో ఒక పద్ధతి చెప్పడం జరుగుతున్నది. పద్ధతి అనడంలో నా ఉద్దేశ్యం ధ్యానపు లేక ఆధ్యాత్మిక సాధనలు. ఈ పద్ధతులు అసలైన మూలం నుండి రానివి ఖచ్చితమైనవి అవజాలవు. కొన్నిసార్లు ఇచ్చిన ఏదైనా పద్ధతి అనుకోకుండా ఖచ్చితమైనది అవ్వవచ్చును. ప్రజలు ఈ పద్ధతులను తమ ప్రాధాన్యత మరియు మనస్సుకు హత్తుకుపోవాలని ఇస్తున్నారు. ప్రతి అడుగులోనూ జాగ్రత్త అవసరం. ఆధ్యాత్మికత చిన్నపిల్లల క్రీడ కాదు, కాస్త ఆలోచించు , ఇప్పుడు నేను మరణించిన వ్యక్తినా ?

“క్లోరోఫామ్ ప్రభావం వల్ల నీ జ్ఞాపకశక్తి చెడిపోయింది.. దానికి నిమ్మకాయ విరుగుడు వార్షిక ఉత్సవ సమయంలో అనుకోనిది ఏదైనా సంభవిస్తే ప్రజల నుండి పక్కకు వచ్చి నన్ను ఒంటరిగా సమాచారం అడుగుము.

తన పద్ధతుల గూర్చి బ్రిజ్ మోహన్ లాల్ చాలా గర్వపడుతున్నాడు. చతుర్భుజ్ సహాయ్ నీ యొక్క ప్రేమ ఆవశ్యకతలో ఉన్నాడు. అతని చైతన్యము కొంత మేర  కూడా

అభివృద్ధి చేయుము.  నీ వలన మాత్రమే త్యాగం నిర్వహింప బడుతుంది. నీకు దీనిని గూర్చిన వాంఛ లేదు. ఇది నిజమైన త్యాగము. పథకము కనిపించినది. కొన్ని జీవించి ఉన్న ప్రాణులు తమ చోట్లలో స్థిరంగా ఉన్నట్లు పథకము కనపడినది. మరియు అవి సగం తలెత్తినవి కదలిక యొక్క సామర్థ్యం కోల్పోబడి ఉన్నాయి. ఇది నిజమైన త్యాగానికి నిర్వచనము. అలాంటి ఉత్తేజం అందరిలోనూ చిల్లర వ్యక్తులకు కలగదు. దాని ఉద్దేశ్యము ప్రజలు ఆ ప్రభావానికి ఉద్వాసనకు కృషి చేయ వలెనని పలుకమని కాదు. ఈ లక్షణము నీకు పసితనం నుండి ఉన్నది. ఈ స్థితి ఇలా పిలవబడుతుంది. - మనోః ప్రవృత్తుల విక్షేపం. నేను నీకు S1 యొక్క ప్రేమ గూర్చి చెప్పాను. ఎందుకంటే అతని ప్రేమ నా ఎడల ఉన్నదని చెప్పబడే దాని గూర్చి నీవు కృతజ్ఞతా భావం వహింప కుండా ఉండేందుకై.

<u>19 -7 -44:</u>

<u>ఉత్తర్వు (D1 గురించి) :</u> "M1' పిల్లల గూర్చి ఆలోచనే లేదు. అయినప్పటికీ అతడు ప్రార్థనను సమర్పించ వచ్చు మరియు దిలారాంకు తాను మదన్మోహన్ లాల్ ఆ బాలుని ఆరోగ్యంపై ప్రార్థిస్తున్నానని వ్రాయవచ్చును కూడా!

"బ్రాహ్మణ స్థితి అయినా కొందరిది, వ్యక్తి శ్రేయస్సు అందులో లేదు. ఎవరైతే బ్రహ్మాండ మండలం లో సంచరిస్తూ అంతకంటే పైకి పోలేకుండా ఉన్నారో వారు బ్రాహ్మణులు అని పిలవబడతారు. ఈ ప్రజల కన్నా పైనున్న హోదా మహా బ్రాహ్మణులు. వారి స్థితికి హద్దు పర బ్రహ్మాండ మండలం. దానికన్నా అతీతంగా వెళ్లినవారు చాతుర్వర్ణములని పిలవ బడే వాటి పరిమితి నుండి విముక్తుడు. కానీ శ్రేయస్కరమైన స్థితి ఈ దశలో కూడా ఉండదు. మహా-బ్రహ్మణులు భావనాశక్తి  పై అదుపు చక్కగా కలిగి ఉంటారు.

మరియు వారు ఇక సంప్ర దాయాలకు కట్టుబడి ఉండరు. పథకము కనబడినది నిజానికి ఈ రెండు బ్రాహ్మణ, మహాబ్రాహ్మణ బంధనాలలో ఉన్నవారు. తమ పరిమితులకు అతీతంగా ఎవ్వరినీ ఉద్ధరించ లేరు. ఈ శక్తి మహాత్మునికి  మాత్రమే చెందుతుంది. ఎందుకంటే వారి స్థితి దానికి అంటే పరబ్రహ్మాండానికి అతీతంగా ప్రారంభమవుతుంది.

అతనికి సత్-తత్త్వానికి (Real Being) చెందిన వాయువు యొక్క స్పర్శ సరిపడా కలిగి ఉంటాడు. పథకంలో ఆవతరించినది. కాని ఈ (కుద్సా) పుణ్య గోళం స్థితి కూడా మజిలీ చేయదగ్గ స్థానము కాదు. అది సరిపడిన స్థితిలో కాదని తలంపుము. పథకం కనబడింది. బాగా సూక్ష్మంగా పరిశీలిస్తే అది ప్రారంభ స్థితిలా  కనబడుతుంది. ముందుకు చూస్తే మాత్రము అంతము లేదు. "వార్షిక బండారాకి ముందు నేను నీకు ఏదైనా అందజేస్తాను."

<u>సమర్పణ:</u> నా ప్రభువు నీ ఆనందానికి తగినట్లుగా చేయండి! నాది అంతయు నేను మీకు సమర్పించాను! పర్షియన్ గీతిక అర్ధం భాగం.

<u>జవాబు:</u> నేను కూడా దీనినే పలుకుతాను. నేను నా సర్వమూ నీకు అర్పించాను!

ఈ సూచన తయారు చేయుము. దీని వలన భావి తరాలవారు నీవు నాతో ఎంత మేర సమన్వయం స్థిరపరచుకొన్నావో పాటం నేర్చుకుంటారు.

<u>21- 7 -44</u>

<u>**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు *లాలాజీఉత్తర్వు*:**</u>

“నీవు ఏమి ఆశ్చర్యకరమైన భావన రూపొందించావు?!! నీ హృదయపు యాత్ర ఇప్పటికే ముగించ బడినది. మొదటి ఆనంద స్థితి యొక్క దశ ఆదర్శ ఏకాగ్రత చిత్తాన్ని కలిగి ఉంటుంది. రెండవ దశ శాశ్వత సన్నిధానం. లక్ష్య వస్తువు ముందు ఉండటం అనగా జీవిత పరమార్ధం లేక గమ్యము అనగా భగవానుడు లేక దైవ సాక్షాత్కారము. ఇది సాధారణ ఆనందము కాదు. మూడవ దశ దీని సూక్ష్మ సారం. దీని తర్వాత యాత్ర మొదలై ఎన్నో విషయాలు వెల్లడి చేయబడటం జరుగుతుంది. దీని కంటే అతీతమైనది అనుభవ పూర్వకంగా తెలుసుకోవలసిందే కాని అనుభూతి పూర్వకంగా కాదు.  అంతే కాక దానిని మాటల ద్వారా వ్యక్తీ కరించడం సాధ్యపడదు !

ఆత్మ బిందువైన రెండవ బిందువు వద్ద పైన చెప్పబడిన వన్నియు భావనా రూపంలో సూక్ష్మంగా ఊహ్ మాత్రంగా ఉంటాయి. అనుభూతి పరమైన ఉత్సాహము వదిలి

వేయబడుతుంది. సర్వత్రా ఓ విధమైన తేలిక స్థితి అనుభూత మవుతుంది. చురుకుదనాన్ని ఇష్టపడే ప్రవృత్తి వృద్ధి చెందుతుంది. ఆకర్షణీయం వైపు మొగ్గు మాయ మవుతుంది. సరళత నెలకొనడం ఆరంభమ వుతుంది. ఎంత అని చెప్పను వర్ణించను. ఇది అంతా అనుభూతికి చెందినది.

అన్ని బిందువులకు సంబంధించిన ఆనందాలకు సంబంధించిన యాత్ర ముగిసింది మరియు నీవు దాని పైన ఆధిపత్యము కూడా సంపాదించావు. కోరు కోవలసినది లేదు. ఇవన్నీ నేను నా జీవిత కాలంలోనే పరిపూర్ణం చేశాను. అదుపులు మాత్రమే ఉంచ బడ్డాయి. ఫలితంగా నీవు అంతర్గతంగా బాగా శక్తి వంతంగా అయ్యావు. ఒత్తిడి లోపల పొందావు. కనుక దానిని మూసి వేయబడిన బల తీవ్రత జనించినది. ఇప్పుడు ఇది అంతయు సత్ పదార్థములో ఉంచబడటం మాత్రం చేయబడినది. కొత్తవి ఏమి చేయబడలేదు. ఎవరైతే ఈ దశ గూర్చి ఏదో వ్యక్తం చేసిన వారు తమ అంచనాను సరిగ్గా వేయలేక పోయారు ఎందుకంటే వారి చేరిక అంత దశ వరకూ లేదు.

నీ బలహీనత కారణం లేకుండా రాలేదు. నీవు కావాలనే బలహీనుడిగా చేయబడ్డావు. ఎందుకంటే నీవు ఆరోగ్యవంతుడిగా ఉంటే ఆ స్థితియొక్క వేడిమి ఈ దశలో కలుపబడుతుంది. ఈ స్థితి వద్ద వృద్ధి చెందిన వ్యక్తి ఆరోగ్య దశలో ఉంటే సామాన్యపు అవగాహనకు అతీతమైన 'అసంబంధ' కార్యాలు చేస్తాడు. ప్రకృతి నిన్ను బలహీనుడిగా సృష్టించినది. నీవు ఆరోగ్యం గా ఉన్నట్లయితే నీ భావన దశ ఇలా ఉండేది కాదు. హఠ - యోగికి ఆరోగ్యం అవసరం. పథకం కనబడింది. నా అస్థిత్వపు సర్వ-కణాలు 'వాస్తవ(అంతిమ) తత్వము' లో విలీనం అయి అంతిమ స్వచ్ఛత స్థితి ని (మూలపు పవిత్రతను) పొందినవి. ఈ దశను నేను ఉత్తేజ పరచ నిమ్ము. అప్పుడు నీవు ఆరోగ్యపు స్వప్నము అన్ని పొందగలవు. కాస్త ఊహింపుము.

నీవు ఇలాంటి దుర్బలత్వంతో చేసేది ఆరోగ్యవంతుడైనా చేయగలడా !? మహిమలు సంభవించే ఆ రహస్యాలను నేనింకా నీకు వెల్లడి చేయలేదు.

నీ భావనా శక్తిచే నీవు అన్నియూ చేయగలవు. ప్రస్తుతం నన్ను అవసరమైన పనిని నీ నుండి పొంద నిమ్ము. నా అవగాహనలో సాంప్రదాయక పనులు మరియు అభ్యాసములు ద్వారా సాధించిన సిద్ధులు ఆధారపడ దగ్గవి కాదు. ఈ విషయాలన్నీ నీకు చెప్పడానికి పునాది నీ బలహీనత. నేను పథకాన్ని నీకు కనిపించేటట్లు చేశాను. ఈ విషయాలన్నీ నాలో ఉన్నాయి. నేను నిన్ను నడిచి యాత్ర చేసేటట్లు వత్తిడి చేశాను. అలా అయితే నీవు చురుకుగా అవుతావు! ఇలాంటి నోటు పుస్తకాలు ఎన్ని వ్రాయబడతాయో ఎవరికీ తెలుసు ? నేను చేయాల్సినవి ఇవియే!

ఇప్పటి వరకు ఎవ్వరూ వ్యవస్థ గూర్చి రహస్యాలను మరియు విషయాలను చెప్పలేదు, వెల్లడి చేయలేదు. బ్రిజ్ మోహన్ లాల్ లో అసమన్వయ విరుద్ధ మూలకాలు ఉన్నాయి. దానివలన దేనిగురించి పరిపూర్ణత లేదు.

రామచంద్ర ఆధ్యాత్మిక స్థితిని B1 తో సంబంధము పెట్టుకొనుట ద్వారా సాధించాడు, అని నీ గూర్చి అతనికి నేను ఎన్నడైనా చెప్పడం సాధ్యపడుతుందా ? నేను నిన్ను ఇదివరకే పరిపూర్ణుడిని చేశాను. నీకు అనుజ్ఞ నియమం ప్రకారం ఇవ్వాలనే భావన ఎన్నడూ తలెత్త కుండా చూశాను.  ఎందుకంటే దానికి నీవు కృతజ్ఞతా భారము వహించాల్సి ఉంటుంది. S1 అనుమతి కోరి మాటల్లో మామూలుగా చెప్పాడు. దానిని అనుమతి గా భావింపరాదు. సంబంధించిన ప్రతి దానికి నేను బాధ్యత వహిస్తున్నాను. S3, S1 చే అనుజ్ఞ పొందాడు. అది సరిగ్గా ఇవ్వబడలేదు. అతనిలో స్థితి వృద్ధి చెందలేదు. S1 అది తన స్వంత అనుజ్ఞ అని అనుకోవచ్చు. నీవు K2 కి అనుమతిని ఇచ్చావు. అది నా నుండి ఇవ్వబడినది. మరియు ఖచ్చితంగా ఇవ్వబడినది! పోలికకై రెండు పథకాలు దృశ్యాలుగా కనబడినవి. అలాంటి S1 అనుమతులు వలన ఉపయోగం లేదు. అనుమతి ఎలా ఇవ్వబడుతుంది. ఎవరికి తెలియదు. నేను నీకు ఒక సామాన్యమైన లక్షణము తెలుపుతున్నాను. ఎప్పుడు నీ అంతరాత్మ నిన్ను ఒత్తిడి చేస్తుందో తనకు తానే మరియు దాని భావన మరల మరల నీ మనస్సుకు వస్తుందో అప్పుడు దానిని పై నుండి వచ్చిన 'దివ్య ప్రేరణ'గా తలంపుము.

రెండవ లక్షణం కూడా ఉన్నది. నీవు అవిశ్రాంతిగా తపన చెందుతావు. ఆ పని - 'దివ్యాజ్ఞ', పూర్తి చేసే వరకు. తాము ప్రతినిధులమని చెప్పుకునే వారిలో ఈ దశ అభివృద్ధి చెందడం నేను గమనించలేదు. అనుమతులు ఇవ్వడం ఆరంభించారు. ఈ విషయంలో ఇతరులకు ఏది ప్రయోజనకరమైనది అది వారికే సూచింపబడ్డాయి. మదన్ మోహన్ లాల్ తో చెప్పుము. ఎలా అనుమతి ఇవ్వబడుతుందో ప్రతినిధులమని చెప్పుకొనే వారికి సూచించమని. మదన్ మోహన్ లాల్ కు అతడు మొండిగా/దురుసుగా చెప్పే అలవాటును మానుకోవాలని కూడా చెప్పు. ఎందుకంటే ఇది ప్రజలను అసంతృప్తులు గాను వ్యతిరేకులు గాను చేస్తుంది. సంభాషణ ఎప్పుడూ ఆప్యాయతతో పొంగిపొర్లేట్టుగా ఉండాలి. ఒక్క దైవము మాత్రమే దోష రహితడు. దోషములను ఎంచుట అనేదే దోషము మరియు ఆ దోషముల నెంచు వాడే ఇబ్బందులకు గురి అవుతాడు కూడా. మదన్ మోహన్ లాల్ నాతో ఇంకొన్నాళ్లు ఎక్కువగా నివసించి ఉంటే నాలో కూడా దోషాలు ఎంచేవాడు!! అతడు ఈ అలవాటు మానివేయాలి. ఎప్పుడు ఈ అలవాటు వృద్ధి అవుతుందో అప్పుడు మనస్సు చుట్టుపక్కల ప్రజలందరిలో దోషాలను నిర్మిస్తుంది/వెదుకుతుంది. ఎప్పుడు వ్యక్తికి తండ్రి ఛాయ యొక్క బాధ్యత ఉండదో అప్పుడు అతడు ప్రతి విషయంలోనూ జాగ్రత్త వహించాలి. తద్వారా అతని చర్యలు (కీర్తిశేషుడు) తండ్రికి చెడ్డ పేరు తీసుకురాకూడదు.

22- 7- 44

ఉత్తర్వు: నేను నిన్ను ఈ గందరగోళములన్నింటి నుండి దూరం చేయాలని కోరుతున్నాను. M1 గురించి నీవు చేసిన సిఫారసును నేను సమ్మతిస్తున్నాను. నీవు ఈ వైరుధ్యాల నన్నింటినీ మదన్ మోహన్ లాల్ కు నిర్వహించమని అర్పించుము. శక్తులను బదిలీ చేయవలదు. నేను నీకు సూచించినట్లుగా మదన్ లాల్ యొక్క మనస్సు స్థితి తెరిచిన తర్వాత అతనిని ధృవస్థితి ప్రారంభమవుతుంది. కనీసం ఇప్పుడైనా మెరుగుపడనీ. అతను మదన్ మోహన్ లాల్ కు చెప్పుము అతనికి నీ కోసం పడిన శ్రమకు ఇది బహుమానం. అతనికి విశాల మనస్తత్వము లోపము ఉన్నది. సంకుచిత మనస్తత్వము కొంత ఉన్నది. ఆ గొప్ప స్థితి, ధృవ స్థితికి చిహ్నంగా ముందు నడిపించేది ఈ దశలపై అదుపు మెరుగు

పరచడమే. మదన్ మోహన్ లాల్ యొక్క మార్పు గూర్చి మనస్సులో ఎంత మేర భావన ఉన్నది? దానికి రెండింతలు భావన నా లో వృద్ధి అవుతూ ఉంటుంది కూడా. నీ మనసులో ఏది మెదులుతూ ఉంటుందో అది తీవ్రంగా ఒత్తిడి తో నాలో ఎన్నో రెట్లు పెంపొందుతూ ఉంటుంది. ఇది ఒక తత్త్వము. దాని వివరణ అవసరంలేదు.

<u>M1ని ఉద్దేశించి ఉత్తర్వు:</u>

ఇప్పటి వరకు రామచంద్ర నీకు బద్ధుడై ఉన్నాడు ఇప్పుడు నీవు అతనికి బద్ధుడై ఉండాలి. నీ గూర్చి ఏమేమి ఆలోచనలు ఉద్దేశ్యాలు నాలో ఎప్పుడూ వృద్ధి చెందుతున్నాయో అవన్నియు అతని వలననే. వివిధ కేంద్రాలకు యాత్ర చేసే కార్యము నీకు అప్పగించ బడుతుంది. అయినప్పటికీ ఈ విషయంలో రామచంద్ర కు నిషేధము లేదు. నీవు చాలా కాలము కుర్ర చేష్టల తో గడిపావు. ఇప్పుడు ఆ సమయం గడిచి గతించి పోయింది. నేను ఇప్పుడు దశ మార్చాను. అతి త్వరలోనే నీవు నాతో సూటిగా మాట్లాడ వచ్చును. కానీ ఎవ్వరూ ఉన్నత హోదాలు అనుభవిస్తారో వారు గొప్ప కష్టాలు ఎదుర్కొనాలి - ఉర్దూ గీతిక. ఇది మనస్సులో గుర్తుంచుకోవాలి. నీవు నన్ను ప్రేమించావు., నన్ను తండ్రిగా తలంచి. అందుచే నేను తండ్రి కొడుకుతో ఖచ్చితంగా(కఠినంగా) వ్యవహరించినట్లు గానే నేను నీతో వ్యవహరిస్తాను. రామ చంద్ర నన్ను ప్రేయసిగా స్వీకరించాడు. తనను తానూ పూర్తిగా నాకు సమర్పించు కున్నాడు.

అతడు తనకై ఏదీ తనవద్ద ఉంచుకోలేదు. సర్వస్వమూ నాకు ఇచ్చి వేసాడు. అతడు బీదరికాన్ని కోరుకున్నాడు. కష్టాలు అనుభవించాడు. కాని ఎన్నడూ నన్ను వదులలేదు. అందువలన అతనితో కఠినంగా వ్యవహరించడానికి నాకు హృదయం ఎలా వస్తుంది ? అతని ప్రేమ విధానాలన్నీ నన్ను వివశున్ని చేసాయి. నీవు కూడా అతని గురించి తలంచాలి. ఈ నాటి వరకూ ఎవ్వరూ నన్ను ప్రేయసిగా ప్రేమించిన వారిని నేను చూడ లేదు.

అలాంటి వ్యక్తికి నేను నా హృదయాన్ని ఇచ్చి వేయాలి. నేను నాకు చెందినది ఏదీ రామచంద్రకు ఇవ్వకుండా దూరంగా ఉంచలేదు. నాకు వచ్చేది కాని నాకు చెందినది కాని

ఇంకా ఇంకా ఎక్కువగా అతనికి ఇవ్వాలని నేను తపిస్తుంటాను. రామ చంద్రుని నరనరాలు కోసి చూస్తే, అలా చూసిన వారికీ నా శక్తీ అంతయూ అందులో వ్యక్త మైనట్లు తెలుస్తుంది/కనిపిస్తుంది. నా స్థితి ఇప్పుడెలా ఉన్నదంటే నేను అన్నింటి నుండీ పరిపూర్ణంగా విముక్తుడనై కూడా అతని భావనతో నేను చుట్టబడి ఉన్నాను. ఇలాంటి హోదాను కలిగియున్న వ్యక్తిని పొందడం చాలా కష్టమని నేను నీకు హామీని ఇస్తున్నాను. ఇప్పుడు ప్రజలు నాకోసం పరితపిస్తున్నారు. నా దేహ త్యాగం తరువాత వారు ఇప్పుడు నా స్థితి గూర్చి ఎంతో కొంత తెలుసుకున్నారు. ఇప్పుడు అదియే రామ చంద్ర విషయం లో కూడా సంభవిస్తుంది.

నేను మరల చెపుతున్నాను. అతనిని చూడగల సామర్థ్యము ఎవ్వరికీ లేదు. అతడు తనను తాను ఎంతగా లేకుండా చేసుకున్నాడంటే అది వ్యక్తీకరించడానికి లేశ మాత్రమైనా లేనంతగా అతడు ఈ అలవాటును వృద్ధి చేసుకున్నాడు.

ఇది నా తప్పు కూడా. నేను 12 సంవత్సరాలు అతని శక్తులూ మరియూ సామర్థ్యాలు మూసివేసి భద్రంగా ఉంచి మరియు అవ్యక్తంగా ఉంచనట్లయితే అతడు ఈ అలవాటును వృద్ధి చేసుకునేవాడు కాదు. మరియు ఒక్కసారే వ్యక్తీకరించుకుని మరియు వెల్లడి చేసుకునేవాడు. ఇప్పుడు రామచంద్ర యొక్క స్థితి ఎలాంటిది అంటే అతడు యావద్విశ్వపు సంపదనూ కలిగి యున్నాడు. అయినప్పటికీ ఏమాత్రమూ తాను కలిగి యున్నాననే భావన లేకుండా, ఆ అగణిత సంపద యొక్క భావ స్పర్స మాత్రమే కలిగి ఉన్నాడు. నేను నీ M1 నుండి ఆశించడం వృద్ధి చేసుకున్నాను."

"M1 లో యున్న మరొక పెద్ద దోషమేమంటే అతడు ఇతరులలో చూపించే తప్పు అతని స్వీయ ప్రాముఖ్యతను ఎక్కువగా అతనిలో కలిగి యున్నాడు. అతడు దాని గూర్చి బహుశా ఎరుక లేకుండా ఉన్నడేమో ! అందు చేతనే నేను దాని గూర్చి నీకు చెపుతున్నాను. అతడు తానేది చెబితే అది అంతా సరియైనదనే భావిస్తుంటాడు. ఈ హోదాకు చెందిన వ్యక్తికి ఇది కాల కూట విషం లాంటిది."

**M1ని ఉద్దేశించి ఉత్తర్వు:**

"నేను నీకు మరల చెబుతున్నాను. ప్రజలు రామచంద్రుని నుండి ప్రయోజనం పొందలేకపోతే అది వారి గొప్ప దురదృష్టం అవుతుంది". ప్రజలు తరచుగా అనుకునే వారు లాలాజీ సాహెబ్ యొక్క ప్రతినిధి ఏకైక వ్యక్తిత్వం కలిగి ఉంటాడని. ఇప్పుడు అది ఇక్కడ ఉన్నది. వారు చూడ వచ్చును. రామచంద్రుని లో ఉన్న పిత్త సంబంధితమైన ప్రభావాన్ని నేను తుడిచిపెట్టాలని వాంఛింపను. నేను దానిని చాలావరకు తగ్గించాను. దాని ప్రభావం పూర్తిగా తిసి వేసినట్లయితే అతడు ఊర్ధ్వ లోకానికి యాత్ర ప్రారంభిస్తాడు. మరియు అతడు భౌతిక దేహాన్ని వదిలి వేస్తాడు. ఈ స్పందన అతనిలో కొన్నిసార్లు వృద్ధి చెందుతుంది. దానిని నేను కూడా గమనించాను. అది పిత్త సంబంధితమైన ప్రభావం. అతడు కొన్ని సార్లు మొండివానిగా అవుతాడు కూడా. అది శిక్షణను కూడా ప్రభావితం చేస్తుంది. అతని క్రింద ఆధ్యాత్మిక శిక్షణకు గల వ్యక్తి త్వరగా యాత్ర ప్రారంభిస్తారు వెళ్ళిపోతారు. నేను ఈ ప్రభావాన్ని తగినంతగా తగ్గించే వేశాను. నేను అది ప్రియతముని చిలిపితనంగా తీసుకుంటాను. నేను మరలా చెపుతున్నాను. ప్రజలు N1 ని పొరపాటుగా నా ప్రతినిధిగా తలంచారు. ఆ సమయానికి అతని స్థితి రామచంద్రుని పాద ధూళితో కూడా సమానం కాదు. ఇది నేను రామచంద్రుని స్థితి ప్రజలకు తెలియ పరచుటకు చెబుతున్నాను. S1 మొదలగు వారు రామచంద్రుని తో పోలిస్తే అ, ఆ లతో చదువు ఆరంభించే స్కూలు పిల్లల వంటివారు. అతని చేరిక ఎంత వరకో ప్రజలకు తెలియ జేయదానికే ఇది నేను చెబుతున్నాను. ఎవరికైతే నాడి పరీక్ష చేయడం చేతకాదో వారు రోగి స్థితిని అతని లక్షణాలు గూర్చి తెలుసుకోలేరు. నా ప్రతినిధులంతా వారసులంతా వారు రామచంద్రుని క్రింద పనిచేసే సహాయకులమని తలంచాలి.

M1 కు సూచన: మదన్ మోహన్ లాల్ దృవుని స్థితిని అప్పుడే తెరువ వలదు. అతని ప్రస్తుత స్థితి పరిపూర్ణంగా చేసిన తర్వాతనే చేయుము.

M1 కు నిర్దేశము: "రామచంద్ర అనుసరించిన సాధన ఎంత ప్రభావితమైన దంటే నేను అతని ఎడల అదే అభ్యసించేట్లు చేసింది. అతడు 24 గంటలు అంతా నా స్మరణ  మర్చిపోలేదు. అందుకే నేను 24 గంటలు అతని స్మరణ వీడలేదు. ఇది సంవత్సరాల తరబడి కొనసాగింది. నేను ఈ సాధనను అందరికీ వెల్లడి చేయాలి ఇదే ప్రయోజనం పొందడానికి అని అతనికి ఎంతో కోరికగా ఉన్నది. అయినప్పటికీ నేను అతనికి ఇది ఇతరులకు చెప్పడం వల్ల నష్టమేమీ లేదని చెప్పవలెనని కుంటున్నాను. కానీ ప్రతి వారూ అదే ఫలితాన్ని పొందజాలరు. ఆ స్థాయికి రాగల వ్యక్తిని నేను ఎవ్వరినీ చూడలేదు!"

**నాకు ఇచ్చిన ఉత్తర్వు కొనసాగింది:**

అన్నింటికంటే ప్రధానంగా ప్రజలందరినీ ఒకే వైపుకి కేంద్రీకరింప బడేట్లుగా చేయుము. మదన్ మోహన్ లాల్ నిన్ను చాలా ప్రేమించాడు. దానికి నేను కూడా చాలా కృతజ్ఞుడను. అతడు దాని ఫలితాలను పొందుతున్నాడు. ఇతరులు కూడా ప్రేమ పెంపొందించుకొని ప్రయోజనం పొందాలని నేను ఆశిస్తున్నాను. ఎవరు నిన్ను ఎంత మేరకు ప్రేమిస్తారో ? వారు నా ప్రేమను అంతే మేరకు పొందుతారు ? ఇది ఒక ఆధ్యాత్మిక తత్వము.

N1 నీ పై మరో చిట్కా ఆడాడని దానిని నేను కూడా గమనించలేదు. నీవు ఏ విషయంపై కేంద్రీకరిస్తున్నావో దానిని విశాలం చేయడమే ఆ చిట్కా. ఇది నిన్ను మౌనంగా మరియు సహజంగా ఉండే బదులు వాగుడు కాయను చేసింది. నీవు అతని ప్రేమను అతని నుండి నాకు బదిలీ చేయడంలో మంచి పని చేశావు. ప్రకృతి వల్ల అతనికి ఇవ్వబడిన సరైన శిక్ష ఇదియే. ఇది మొదటి దాడి మరియు నిన్ను అంతం చేయుటకు పథకం కూడా వేయబడింది. దాని ప్రభావం ఇంకా ఉన్నది.  ఆలోచనలలో చంచలత్వము ఆనాటి నుండే పెరిగినది. నీ ఏకాగ్రత నన్ను వచ్చేట్లు చేస్తే, నీవు ఎంత ఘోరాన్ని చేయగాలవో అతడు అంచనా వేయగలిగాడు. నిజానికి ఆతను సంతోషంగా ఆనందంగా ఉండుటకు అది ఒక కారణము.

ఈ లోపాన్ని నేను దృష్టిలో పెట్టుకోవాలని నీవు ఆనాడే దీనిని నాకు చూపించాల్సింది. దీనికి ముందు నేను దీని గూర్చి ఎఱుకలో లేను. నిస్సందేహంగా నేను ఆశ్చర్యపోయాను అపారమైన శక్తి సామర్థ్యములు గల నీ వంటి వ్యక్తి ఆలోచనలు ఎందుకు చంచలంగా ఉన్నాయా అని, కానీ ఇప్పుడు దానిని అతని(N1) వైపుకు తిప్పుము. నీ జ్ఞాపక శక్తిని నేను ప్రశంసిస్తున్నాను.

M1 ఎక్కడైనా నియమించి అతడు అక్కడ పనికి రంగాన్ని పొందుతాడు. అతడు పచ్చి మిరపకాయలు వాడటం తగ్గించాలి. కాయగూరల్లో మెదడుకు మేలు చేసేవి చాలా ఉన్నాయి. అతడు మాంసాహారం మానివేయాలి దానికి నీకు మాత్రమే అనుమతి ఉన్నది. మదన్ మోహన్ లాల్ మెదడులో వేడి పుడుతుంది. అది అతనికి హానికరము. నీకు వేడి తక్కువ అందుకని నీకు అది ఉపయోగకరం. అతనికి అటు ఇటు తిరగడం పరిగెత్తడం అవసరం లేదు. అంటే నా ఉద్దేశ్యం షికారుకు. నీకు అది అవసరం. అతని బిందువు ఒకేసారి తెరువ బడరాదు. S1 కూడా నీ ఎడల విశ్వాసం ఉంటే మరో విధంగా అయి ఉండేవాడు. చతుర్భుజి సహాయం గురించి నీవు నిరీక్షించి చూడు. నీవు కొంతకాలం గ్రామంలో ఉండి వేటాడితే నీ ఆరోగ్యం పుంజుకుంటుంది. దీని గూర్చి ఇంకో సంగతి ఉంది. నీవు వేటాడే జంతువు పైన కేంద్రీకరించినప్పుడు అది ఆధ్యాత్మిక లాభం పొందుతుంది. దీని ప్రభావం దానితో బాటు వెళుతుంది. ఆ విధంగా వేటాడడంలో దోషం లేదు. రాముడు రావణుని విషయంలో ఇదే చేసాడు.

నీవు R1 విషయంలో చాలా ఆనందం పొందావు. నేను నీ సిఫారసు సమ్మతించాలి. నన్వే(N1) నీకు ఎంతో హాని చేశాడు. అతడు రామేశ్వర్ ప్రసాద్ మిశ్రాను పూర్తిగా చెడ గొట్టాడు. అతడు కల్తీ చేయడం ప్రారంభిస్తాడు అని నాకు భయంగా ఉంది. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా చాలా అవకాశాలు కోల్పోయాడు. అతడి ప్రస్తుత స్థితి ఇంకా కొనసాగినట్లైతే అతడి పేరు పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుంది. నీవు చాలా మంది మిత్రులను పొందుతావు ఓర్పుతో ఉండుము. ప్రజలను ఇప్పుడు రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా ఇంటికి వెళ్లడం ఆపుము. నేను

మీలో వేడిని (పదును) సృష్టించాలనుకోవడం లేదు, ఎందుకంటే మీరు అకస్మాత్తుగా విధ్వంసం సృష్టించవచ్చు.

24 -07- 44

**ఉత్తర్వు** "దైవం గురించి చేసిన ఏ పనియు ఉద్దేశ్యము లేకుండా ఉండదు. నిరాశ చెందడం హృదయంలో ఉపయోగం లేదు. పని గూర్చి ఆందోళన చెందిన అది నాకు అర్పించుము. తనను తానే నాకు అర్పించుకున్న వ్యక్తికి ఆదుర్దా దేనికి ? భౌతిక దేహం ఉన్నంత కాలం భౌతిక అల అలా ఎగసి పడుతూనే ఉంటుంది".

చతుర్భుజ్ సహాయి నుండి చాలా కాలంగా లేఖ రానందుకు ప్రశ్న వేయగా నిరాశ చెందకు. ఇది పరీక్షా సమయము నాకు. నాకు ఎంత మంది మిత్రులు ఉన్నది నేను చూడాలి. దిలారాం కోల్పోయిన వ్యక్తిగా లెక్కించుము. అతడు ఎప్పుడైనా మేల్కొంటే ఆ సంగతి అప్పుడు చూద్దాం!

M1: రామచంద్ర యొక్క శక్తుల యొక్క బాహ్య రూపకల్పన లేదు.

జవాబు: ఈ విషయంలో సరళతను అతడు నా ఉపమానం తరువాత అనుసరించాడు. అతని భావన భౌతికత వైపు కేంద్రీకరింపబడలేదు. నేను చాలా ముందుగానే అతనిలో క్రోధాన్ని తీసివేశాను. ఎవరికైతే అధికారం ప్రసాదింపబడి ఉంటారో మొట్ట మొదటిగా అతనిలో క్రోధం తీసివేయబడాలి. నా కోరిక దూర్వాసులను తయారు చేద్దామని కాదు!

M1: నా క్రోధం ఎందుకు తీసి వేయ బడలేదు.

జవాబు: "అది అతని అభిరుచి."

K5 యొక్క రహస్యాలను ఎక్కడా వెల్లడి చేయవలదని మదన్ మోహన్ లాల్ కి తెలియ జేయము. ప్రాపంచిక విషయాల్లో నేను ధైర్యం వహించి ఉన్నాను. ప్రతిదీ దైవం పునాదిగా తలంచి ఆయనపై ఆధారపడ్డాను. దీని ద్వారా పని ముగింపులో ఆలస్యం జరగదు. దీనికి ఇతరత్రా వెల్లడమనేది ఆలోచన రహిత వారి మార్గము. మొద్దు బుర్రల వారి

పని. ఈ లక్షణము పని గురించి విజ్ఞత కలిగి ఉండటం అనేది ప్రతివారి లోనూ సృష్టింపబడదు.

ప్రజలకు ధైర్యం గూర్చి పూర్తిగా తప్పుడు అభిప్రాయం ఉన్నది. మనస్సు యొక్క నిబ్బరాన్నే ప్రజలు ధైర్యంగా భావిస్తున్నారు. మనస్సు ఎంత మేరకు తొలగింప బడాలంటే వ్యక్తి తనకు తాను నిరాశా పూరితుడవ్వాలి. అప్పుడు ఈ ప్రార్థన లేక ధైర్యము ఆదేశము లేక ఆజ్ఞ యొక్క వ్యవస్థతో కలిసి ప్రసాదింప బడుతుంది. ఎవరి చేతిలోనైనా ఒక వ్యక్తి గొప్ప హానిని పొంది పగతీర్చుకోవడానికి తగిన ధైర్యము మనసులో లేక హృదయములో లేకపోతే పరిపూర్ణంగా బాధపడతాడు. తాను బలహీనుడనని మరియు నిస్సహాయుడునని మరియు అట్టి నిస్సహాయ స్థితిలో నిశ్శబ్దంగా కూర్చుంటాడు. అలాంటి నిస్సహాయ స్థితిలో ఉన్న వ్యక్తి యొక్క నిరాశాపూరిత స్థితిలోని మనసులో ఏ ఆలోచన వచ్చినా అది దృఢమైన సత్య స్థితిగా రూపు దిద్దు కుంటుంది. ఇదే గనక మామూలు భావనలో ఉండే ధైర్య స్థితిలో తన హోదా స్థితి గతుల విషయంలో సమానత్వపు వాసనలు ఇంకా మిగిలే ఉంటాయి. ఇది సేవాభావంతో కల వినమ్రత మరియు ఆయనకు చెందిన వాడినని దానికి వ్యతిరేకం.

మనసులో ఉద్రేకము పెరిగింది(మరిగినదంటే) స్వీయ ప్రాముఖ్యత జోక్యం చేసుకుంటుంది. కానీ నీవు ఎవరికీ హాని లేక అవమానం చేసే విషయంలో కేంద్రీకరింపరాదు. సామాన్య ప్రజలకు నేను మరొక పద్ధతి చెబుతున్నాను. మనస్సును జోక్యము చేయడం నుండి వారు విడినాడాలి. వారికి ఇదియే ధైర్యం. నా ఉద్దేశము వారు అవును లేక కాదు అనే భావనను వదిలివేయాలి. ఇది ప్రతి వారికి అర్థమయ్యే విషయమే కాదు. మరియు దీనిని ఎవరూ ఇష్టపడరు. ఇది సామాన్యంగా చెప్పేది. రక రకాల ప్రయోజనాలకై వివిధ విభిన్న పద్ధతులు ఉన్నాయి. ఇంద్రియ గణనీయ నిగ్రహము అనే పద్ధతి నా అభ్యాసము నుండి చెబుతున్నాను. ఇక్కడ ఆలోచనల పైకి ఎగసి పడుతున్నాయి. అవి ఒకరి 'లో' లీనం చేయాలి. ఒకరిలో అంటే ఒకరి ఆత్మలో. ఎప్పుడు ఆలోచనలు ఎగసి పడితే అప్పుడు వాటి పునాదిని 'స్వ' – (oneself) లో లయం చేయబడాలి. దీని ఫలితము ఎంత చక్కగా ఉంటుంది

అంటే ప్రజలు ఎంతో అబ్బుర పడతారు. సామాన్యంగా ఉపయోగించవలసిన పద్ధతి: తనను తాను గురుదేవులు గా తీసుకోవాలి అప్పుడు అందులో ఆయనలో (తత్) విలీనం చేయాలి. గురుదేవులు లో విశ్వాసం లేని వ్యక్తి ఈ విధానము నుండి మేలును పొందలేడు.

సమర్పణ: హృదయం లో ఎడమవైపు ఒక అగ్ని గుండం ఉందని భావించి ఎగసిపడే ఆలోచనలను దానిలో విసిరి వేయాలని ఇంద్రియ గణనీయ నిగ్రహం గూర్చి N1 ఒకరికి చెప్పారు.

జవాబు: N1 దాని గూర్చి తన ప్రత్యేక రూప కల్పనలు చెప్పుకు పోతున్నాడు. ఇక్కడి సూత్రము తొట్టి స్నానము లాంటిది. అక్కడ శరీరపు వేడిమి లాగి వేయ బడుతుంది. ఇక్కడ కూడా వేడి తగ్గించ బడుతుంది. క్షాళన మరియు స్నానము అదే ప్రయోజనం ఆశించే చేయ బడతాయి.

నేను నిన్ను ఇంకా ఆ స్థితికి తీసుకు రాలేదు ఎందుకంటే నేను నీ నుండి కొంత పనిని తీసుకోవాలి. నీ సహజత్వము/సహజ స్వభావము నిద్రాణిత దశకు చేరుకున్నది. అందువలన నేను చైతన్య రహితం లేక మందకొడి అనే మాట నేను వాడాను. భగవంతుడు నీకు ఏమి చేస్తున్నాడో దానిని నీవు నిశ్చబ్దం చేస్తూ పోతున్నావు. నీవు ప్రస్తుతం చేరుకున్న దశకు ఇంకా ముందుకు నేను నిన్ను వెళ్లనీయడం ఇష్టంలేదు. అందు వలననే నేను త్వరపడాల్సి వచ్చింది. అలా కాని యెడల నేను ఇంకా ఎక్కువ సమయం తీసుకునే వాడిని. నీవు ఈ విధానాన్ని 12 సంవత్సరాలుగా చేస్తున్నావు, దాని గూర్చి ఎరుక లేకుండానే! ఇది నిశ్చయంగా అన్ని కణాలను తేజోమయంచేసింది. కానీ ఈ స్థితి యొక్క మరింత అభివృద్ధి నా మొత్తం ప్రయోజనాన్ని నాశనం చేస్తుంది.

ప్రశ్న: ఏ ప్రయోజనం నాశనం అవుతుంది ?

జవాబు: దైవం ఏ పనిచేయడు. నీవు నీ కణాలను ఇంకా నిశ్చబ్ద పరిస్తే అదే స్థితి నెలకొంటుంది. మరియు ఈ దశ నీవు నీ మరణం తర్వాత కలగాలని నేను

కోరుకుంటున్నాను. నీ మరణం ఇప్పటికే సంభవించినది. ఈ భౌతిక ప్రపంచంలో నీ భౌతిక దేహం మాత్రమే ఉంది. ఈ సందర్భం అనుపమానము. గుర్తుంచుకో ఈ దశ నీవు ఎవ్వరికీ ఇవ్వవలదు. ఇది మానవ స్థితి కాదు. ఇటువంటి స్థితి ఆఖరికి ప్రతినిధులు వారసులకు కూడా ఇవ్వవలదు ! ఈ దశ దానికదే సాటి. కాని అది నాకు ఉపయోగం లేదు. ఎవరైనా ఈ దశను తమకు తాముగా వృద్ధి చేసుకొనగలరా ? ఇది కేవలం నీ యొక్క ఉదాహరణ మాత్రమే కలిగినది! ఇది స్వర్ణాక్షరాలతో వ్రాయవలసి నట్టిది. నీ తర్వాత ఎవరు దీనిని అర్థం చేసుకుంటారో వారు ఆశ్చర్యపోతారు. నేను మరలా చెబుతున్నాను ఇటువంటి అత్యున్నత సూక్ష్మ స్థితి సైన్య బలంతో పొంద గలిగేది కాదు. పర్షియన్ కవిత. మరలా వ్రాసుకో ఈ దశ వృద్ధి చెందితే 'ఈ' దశ అనుసరించి వస్తుంది. పథకము గోచరించినది. అనుకరణ నిస్సందేహముగా దీనిని పరిపక్వానికి తెస్తుంది. కానీ నీవు దానిని ఎంతో నిజమైన దానిని గా నిర్మితం చేశావు. అంటే అనుకరణకు అతీతంగా వెళ్ళావు నిస్సందేహంగా. నేను ఆ దశలో నివసిస్తున్నాను. కానీ నీవు వృద్ధి చేసుకున్న ఒకటి నాలో లేదు. నేను అవసరమైనంత వరకే అందులో ఉండటం అనుసరిస్తున్నాను. నీవు దానికి అతీతంగా వెళ్లావు. దానిని అవగాహన చేసుకోవడానికి అటువంటి వివేకమే అవసరం. కేవలం భగవంతుడు మాత్రమే ఈ స్థితి గురించి తెలుసుకోగల వాడని నేను తలంచుచున్నాను. నేను ఇంతకన్నా ఎక్కువగా చెప్పదలుచుకోలేదు! నేను నీకు ప్రసాదించిన స్థితిని నీ అంతట నీవే దానికి తగిన పరిసరాలను పరిస్థితులను ఇప్పటికే స్థిర పరచుకున్నావు. అందుకే నీవు ఈ మూడు నెలల్లో సాధించినట్టిది సంవత్సరాల కాలం లో కూడా సాధించడం కష్టం. అందుకే ఇహ నేను నీకు చెప్పదలచుకున్నది ఏమంటే నీవు నీ అభివృద్ధిని శిఖరోన్నతానికి తీసుకు వచ్చావని చెప్పడం మాత్రమే నేను చేయ గలిగినది. అయినా నీవు ఇంకా విశ్రమించటంలేదు. ప్రతిక్షణం అడుగులు ఇంకా ఇంకా ముందుకు ! అయ్యో, ఇంకా దీనిని అర్థం చేసుకోగలిగిన వారు ఇంకా ఎవరూ లేరు! ఎవరు దీనిని అర్థం చేసుకుంటారో వారికి నీ ఉదాహరణ ఒక సామెత లాంటిదే. ఇప్పుడు, ఆశీర్వాదాలు మరియు వీడ్కోలు (ప్రస్తుతానికి)."

25 -07- 1944:

ఉత్తర్వు :"నిన్న నేను నీ స్థితి గురించి పూర్తిగా చెప్పాను. మరియు నిన్ను ఒక నిర్దిష్టమైన అభ్యాసము నుండి ఆపు చేయించాను. నీవు దానిని భూమిపైన నీ జీవిత కాలం లో చివరి సంవత్సరము లోనే భౌతిక దేహము ఉన్నప్పుడు చేయవచ్చును. పిత్రు సంబంధ ప్రభావమును చివర్లో ముగింపు సమయంలో తీసివేయవలెను. ఈ స్థితి ఎవ్వరికైనా భావనకు అవగాహనకు అతీత మైనది! (ఒక అంచనా లభ్యమైనది)

"గురువు రూపముపై ధ్యానము గురించి నిన్న మదన్ మోహన్ లాల్ ఏమి చెప్పాడో అది ప్రతి వారికి ఉపయోగకరమే. ఆ విషయంలో నీ పద్ధతి ప్రామాణికమైనది."

"ఆ ప్రత్యేక వర్గపు ప్రజలు నాశనానికి చెందిన సూచనలు వృద్ధి చెందుతున్నాయి. వారిని దిగువకు తీసుకుపోయే అలాంటి ప్రవృత్తులను రూపొందించుకున్నారు. వీరికంటే ఆ మరో వర్గం వారు చాలా నయం. నీ మూడవ (3rd) లేక నాల్గవ (4th) వ తరం వారు ఈ పని అప్పగింపబడి ఉంటారు. కాని అతడు తన జీవితకాలంలో ఆ పని పూర్తి చేయలేడు. దాని తర్వాత ఒక ప్రత్యేక వ్యక్తి లేక విశిష్ట వ్యక్తిత్వం అవతరించి ఈ పని పూర్తి చేస్తాడు. భౌతికత్వం పెరుగుతుంది.

"మీ కుటుంబములో ఎన్నడూ ఒక యోగి ఉద్భవించ లేదు నీవు మార్గాన్ని తెరిచావు. సంఘర్షణ నుండి మాణిక్యాలు తేవడానికి ప్రకృతి ఆడే ఆట ఇది. భవిష్యత్తులో రాబోయే విశిష్ట అస్థిత్వము - వ్యక్తి కనిపించాడు దృశ్యంలో. (అతడు నీల వర్ణము కలవాడు. గడ్డం మీసాలు లేవు. ఆరోగ్యవంతుడు. కొద్దిగా బొజ్జకలవాడు. ఎత్తు తక్కువ. మొరటువాడు. సానుభూతి లేనివాడు. కాఠిన్యతకే ప్రాముఖ్యము ఇచ్చేవాడు. రక్త పాతము తప్ప మరేది చేయనివాడు)."

ఉత్తర్వు కొనసాగుతూ: "ఎప్పుడు ప్రకృతి విశ్వాన్ని సృష్టించిందో అప్పుడు మొదటి నుండి చివరి వరకు అన్ని ఏర్పాట్లు చేసింది. మధ్యలో గానీ తర్వాత కానీ జోక్యం చేసుకునే కారణాన్ని అది ఏమీ వదలలేదు. ఇప్పుడు నేను సరిగ్గా అదే చేశాను. ఈ భావితరాల

గొలుసులో నాకు వ్యక్తిగతంగా ఒక వ్యక్తిత్వం గురించి కొన్ని అనుమానాలు ఉన్నాయి. నీ అంచనా ప్రకారము ఆ వ్యక్తిత్వం అతడు 15 లేక 16 తరంవాడు అవుతాడు. ఆ సమయంలో ఈ 'పద్ధతిలో' వినూతన ప్రక్రియలు తీసుకు రావడానికి, ముందుకు నడిపించడానికి 'చాలా ప్రత్యేక ప్రయత్నాలు కృషి' అవసరమవుతాయి. నా చిట్టచివరి 'ప్రాతినిధ్యము' ప్రళయ సమయంలో అంతమవుతుంది.

ఆ వ్యూహము గోచరమైనది. నాకు దేహము లేక పోవడంచే నీవు చేయగలిగినంత మేలు నేను చేకూర్చలేను. నిస్సందేహముగా అభివృద్ధిలో 'అంతిమ స్థితి' పొందిన తరువాత నా నుండి సూటిగా ప్రయోజనాన్ని పొందవచ్చు.

26 -7 -44

ఉత్తర్వు: "అంతిమ అభివృద్ధి అనడంలో నా ఉద్దేశము నీవు సెలకొల్పిన ఉదాహరణ వంటిది. అభివృద్ధి ద్వారా వ్యక్తి నాలో లయం కానంత వరకు ప్రయోజనం పొందే ఆశలేదు. కొంతమేర శ్రేయస్సు కూర్చడం అనేది నా కరుణ పై ఆధారపడి ఉంటుంది. కానీ అది జిజ్ఞాసువు యొక్క సామర్థ్యం కాదు. అక్కడ నిస్సహాయత తల ఎత్తుతుంది. కానీ ఇక్కడ కాదు. ఇది అందరికీ చెప్పబడరాదు.

ఇది పెద్దవారం అని చెప్పుకొనే వారికి, ఎవరైతే మోసగింపబడి తున్నారో వారికి! కేవలం దృష్టి ధారణ గావించినప్పుడు వ్యక్తి ఎచట నుండి నా మార్గదర్శకత్వం సూటిగా లభ్యమవడం ఆరంభమవుతుందో అక్కడికి చేరగలడు.

నేను ప్రతి చోటకు యాత్రలు చేస్తున్నాను. ప్రతివారు తమ అర్హతకు తగినట్లు ప్రయోజనం పొందుతున్నారు. అర్హులైన వాడు సరళ ప్రభావం మరియు సత్ప్రవర్తన కలవాడై ఉండాలి. కానీ ఇది మన ఆధ్యాత్మిక శిక్షణకు(బ్రహ్మ విద్య) అతనిని తగిన వాడిగా చేయదు. ఇది చాలా అత్యున్నత స్థాయికి చెందినట్టిది. నిజమైన అర్హుడు 'అంతరంగ స్థితిని' కలిగి ఉంటాడు. నీవు దానిని సరిగ్గా ఒక్క మాటలో 'వ్యాపకము' అని చెప్పావు.

ప్రతివారు తమ యొక్క 'సామర్థ్యమును' తమతో తెస్తారు. 'వ్యాపకత్వం' అనేది చాలా స్థాయిలలో కలిగి ఉంటుంది. నేను ఉన్నత స్థాయికి చెందిన 'వ్యాపకత్వం' గూర్చి నీకు చెప్పాను. ఆ లక్షణం ఎంతమేర లోపిస్తే ఆధ్యాత్మిక శిక్షణలో ప్రయోజనం పొందడంలో అంత లోపిస్తుంది. ఈ లక్షణం అనగా 'వ్యాపకత్వం' పూర్తిగా గైరు హాజరు కాకపోతే ఎంతో కొంత అయినా సరే అభివృద్ధి ఉండి తీరుతుంది. ఇది నా అనుభవం. నేను ముఖ్యమైన విషయాలు నీకు చెప్పాను. సందర్భాలు సంఘటనలకు అవసరమైనప్పుడు ఇంకా చెబుతూనే ఉంటాను. నీవు కూడా ఏదైనా నీకు అవగాహనకు వచ్చినప్పుడు ధ్రువీకరణ అంటే స్పష్టం చేసుకొనుటకు అవసరమైనప్పుడు నన్ను ప్రశ్నించవచ్చును. తగినంత శ్రమ స్థిరపడిన ప్రవృత్తి లేక సంస్కారాన్ని మారుస్తుంది. సామెతలో చెప్పినట్లు 'గంధపు చెక్కలో కూడా అగ్నిని పుట్టించవచ్చు.'

M1 ప్రశ్న: సంస్కారాలను మార్చి వేసే విధానం ఏమిటి?

<u>జవాబు:</u> ఉన్నత స్థాయికి చెందిన పద్ధతి ఉపాయంలో ముద్రలను సంస్కారములను (పూజ్యగౌరవనీయులైన గురుదేవులు గారిదిగా అనగా లాలాజీ గారిదిగా - ?) తలంచాలి. కానీ ఎవరిలో అయితే మంచి సంస్కారాలు లేక స్థిర ప్రవృత్తులు లేవో అలాంటి వారిలో ఇలాంటి భావన రావడం చాలా కష్టము.

<u>నిర్దేశము కొనసాగుతూ:</u> "కను రెప్ప పాటు కాలంలో ఏ దశయైనా వికసింప జేసి మరియు వ్యక్తీకరణ దశకు తెచ్చేది నీవు ఒక్కడు మాత్రమే! ఇది ఎవరిలోనూ వృద్ధి చెంద జాలదు. ఈ విషయంలో ముందు జాగ్రత్త తీసుకోవాలి. ఏదైనా ఒక ఆధ్యాత్మిక స్థితిని చూపించాల్సి వచ్చినప్పుడు ఆఖరికి అది పరీక్ష కోసం అయినప్పటికీ దానిని మరల దాని అసలైన స్థితిలోనే నీ కొరకు దిగివచ్చేట్లు చేయము. నీవు దానిని స్థిరపరిచే అవసరము లేకుండా. వాకబు చేసిన దాని గురించి వివరణ ఇస్తూ: "ఇతరులు దీనికి తగిన అర్హత పొందుట లేదు. నీవు సహజంగా ఆ సామర్థ్యము కలిగి యున్నావు. దానిని నేను పెంపొందింప జేశాను. ఈ స్థితులను చదువు లేని మందకొడులకు వెల్లడి చేయడం సరియైనది కాదు."

"వేద పశువులు (వేద జ్ఞానానికి బానిసలు) కూడా కబీరు భాషలో చదువు లేని మందమతుల కోవలోకి వస్తారు. గురు పశువు అని పిలవబడే వారు ఎవరంటే శిష్యుడు తన గురువు ఆధ్యాత్మిక శిక్షణ ఇవ్వలేని వాడైనా గురువుగానే (దేవునిగా) తలంచే వాడు. తన మనస్సుకు అంటే ఇంద్రియాలకు బానిస అయిన వాడు త్రియ(తురియ) పశువు. దీనికి ఉదాహరణలు మరియు వివరణలు ఇవ్వకుండగానే గుర్తింప వచ్చును. ఎవరిలో ఐతే అహంకారము ఇంకా స్థూల రూపంలో ఉన్నదో అతడు 'నర' పశువు. తన ఆధ్యాత్మిక స్థితిని వదిలి పెట్టడానికి ఇష్ట పడని వారు, తాము ఆనందపడే స్థితికి అంటి పెట్టుకొని కొనేవారు, ఇలా ఎన్నో రకాల బానిసలు(పశువులు) ఉన్నారు."

<u>ప్రశ్న:</u> ఈ బానిసత్వానికి (పశుత్వానికి) ముగింపు ఉన్నదా ?

<u>జవాబు:</u> పశుత్వము నీవు ఉన్న ప్రస్తుత దశకు చేరుకున్న తరువాత ముగుస్తుంది. దీని ఉద్దేశ్యం నీ దశ అయిన ప్రతినిధికి సంబంధించినది కాదు. ఇది నీవు నా వారసుడివి అయినందుకు పొందినది కాదు. వారసుల్లో ఈ సంకేతాలు గుర్తించడం జరుగుతుందనేది సందేహం లేని విషయం. ఇది ప్రతి చోట ఉండేది కాదు. నీవు నీ ఆలోచనలలో ఏ చెత్త కల్మషం ఉన్నదో దానిని తొలగించి వేశావు. ఇప్పుడు పవిత్రమైన స్థితియే మిగిలి ఉన్నది. చెత్తాచెదారం అనడంలో నా ఉద్దేశ్యం ఆలోచనపై ఏదైతే భారాన్ని ఇస్తున్నదో అది ఇప్పుడు వేళ్లతో సహా పెకలించి వేయబడినది. ఒక నిర్మల స్థితి నెలకొనేట్లు చేసింది. అది పశుత్వం నుండి విడివడింది. ఇతరులను గణించడానికి వీలుగా నీకు తెలియ జేయుటకు చెప్పాను. స్థితులు ప్రతినిధులు మరియు వారసులు కాని వారిలో కూడా వృద్ధి చెందుతాయి. M1 అలాంటి ఉదాహరణ అతని ఆంతరంగిక స్థితి అలాంటిది. కానీ బాహ్యస్థితి జాగ్రత్తపడేట్లుగా లెక్క చేయడం లేదు."

<u>నిర్దేశం ఇంకా కొనసాగుతూ:</u> "వార్షిక ఉత్సవం (భండారా) ఒకే ఒకటి ఉంటుంది. అక్కడ నీ ప్రయోజనం నెరవేరేట్లయితే ఇక్కడ నీ అవసరం తలెత్తదు. ఆ సందర్భంలో భండారా ఇక్కడ నీ దేహత్యాగం తరువాత జరుగుతుంది. కాన్పూరు వద్ద ప్రజలు ఫతేఘర్లో భండారాని

పెకిలించి వేద్దామని చూశారు. కానీ అది నా ఇచ్ఛకు వ్యతిరేకము కనుక వారు సఫలం కాలేదు. N1 చనిపోయిన తరువాత ప్రజలు అతని స్మృత్యర్థం భండారా నిర్వహించాలను కుంటే అక్కడ "అంధకారపు జల్లులే కురుస్తాయి" తేజస్సును నీవు ఇప్పటికే తీసి వేశావు. N1 తో బంధము ఉన్న వారెవరూ అభివృద్ధి చెందజాలరు. ఏదైనా వారి ఇష్టానికి తగినట్లుగానే వారి స్వంత భావపు వేడిమియే వారికి నచ్చ చెప్తుంది.

G2 యొక్క మత్తు వదిలిపోయింది. అతని ప్రయోజనం వృథా అయింది. కనుక అతడు మదన్ మోహన్ లాల్ పై దృష్టి కేంద్రీకరించాలని వాంఛిస్తున్నాడు. అలాంటి వ్యక్తులను గబ్బిలాల తో పోల్చవచ్చును. అది సరియైనది. ఎందుకంటే అతనికి వ్రేలాడటం తప్ప మరేది తెలియదు. ఎప్పుడు చీకటి ఆరంభమవుతుందో అప్పుడు అతనికి తెలివి వస్తుంది. మదన్ మోహన్ లాల్ తో చెప్పుము. అతని పై దృష్టి పెట్టుకోవద్దని. అతడు G2 మంచి వ్యక్తి కాడు. అతనికి ఎవరియందు విశ్వాసం లేదు. అతడు N1 కలిసేది కూడా స్వార్థం కోసమే. కానీ N1 తన చుట్టూ గుంపును తయారు చేసుకోవాలనే ఉద్దేశంలో విచక్షణను కోల్పోయాడు. గుర్తుంచుకో అలాంటి వ్యక్తులకు నీ పరిధిలో స్థానము ఇవ్వకు. వాళ్లు N1 తోహృదయం నుండి సంబంధము తెంచుకొని పశ్చాత్తాపము చెంది ప్రమాణము చేస్తే ఫరవాలేదు. పై నుండి నీకు తప్ప ఎవరికీ అనుసంధానము లేదు. గురుదేవులు పతనం చెందితే అతడు ఇతరులకు మేలు ఎలా చేకూరుస్తాడు? వారు అంధకారంతో నిండటం ఆరంభమైనది. మదన్ మోహన్ లాల్ ఇప్పుడు. ఇటా దర్శించాలనే కోరిక వదలడం మంచిది. B. కు వెళ్లడంలో హాని లేదు.

“C1 గురించి నేను చెప్పినదంతా వెనుకకు తీసుకుంటున్నాను. అతనికి ఇప్పుడు ఇక ఏమీ వ్రాయనవసరం లేదు. నీవు ఇప్పుడు నీ వేరే సమూహాన్ని తయారుచేయవలసిన అవసరమున్నది. నా ఆందోళనను పెంచడానికి మాత్రమే అందరూ సహాయ పడుతున్నారు. నీవు తప్ప ఎవ్వరూ నా భారాన్ని పంచు కోవడానికి ధైర్యం కలిగి లేరు. చతుర్భుజ్ సహాయ్ అలాంటి స్థితి కొనసాగిస్తే అతడు పూర్తిగా ఖాళీ చేయాల్సి ఉంటుంది. పక్షులన్నీ

ఎగిరిపోతాయి. వాటి జీవితాలు ఊగిసలాడతాయి. ఇప్పుడు నా అడుగు ఏమైనప్పటికీ తీక్షణం గా ఉంటుంది. విషయాలు రోజురోజుకి మారుతున్నాయి. వారు నన్ను కూడా కష్టాల్లో పడవేశారు. నాలో చిరాకు పెరుగుతున్నది. నా 'వినాశన కాల రూపం' ధరించాల్సి ఉంటుంది. సహనం హద్దు దాటి పోయింది. ఇప్పుడు నా 'కరుణ దయాళ్  రూపం' నీకు మాత్రమే మరియు నీకు అనుసంధించ బడిన వారికి."

చతుర్భుజ సహాయ్ యొక్క అవగాహనకు జాలి కల్గుతున్నది. నీవు ఉద్దేశించినట్లుగా అతడిని (శక్తితో) ప్రాణహుతి నింపడం మంచిది కాదు. "దీపపు పురుగు అనే మాట నాకు అవమానకరం." మదన్ మోహన్ లాల్ రాసేది నా ఆదేశమే.  మదన్ మోహన్ లాల్ తన అవగాహనా  దృష్టిని దానిపైపుకి మరల్చినట్లయితే అతడు విషయమంతా నేనే నిర్దేశించి వ్రాయించినట్లు గుర్తించగలడు. ఈ లేఖకు బదులు ఇవ్వవలసిన అవసరం లేదు. చతుర్భజ్ సహాయ్ తనకు ఇష్టం వచ్చినట్లుగా దీనిని అర్థం చేసుకోనిమ్ము. మదన్ మోహన్ లాల్ ఒక్కణ్ణి మాత్రమే నా ఇష్టానికి తగిన వాడిగా నేను గమనిస్తున్నాను. మిగతా వారందరూ ఆడవారిలా మారుతున్నట్లు అనిపిస్తున్నది. నా సంఘానికి దాపురించిన ఈ పతనావస్థ మరో సంస్థకు సంభవించలేదు. నేను లోలోపల బాధపడుతున్నాను అలాగే విషయాలు కొనసాగితే నేను పూర్తి నాశనానికి నిన్ను ఆదేశిస్తాను. ఈ క్షణంలోనే నేను సానుభూతిని, మంచితనాన్ని వదలి వేస్తున్నాను. నేను నా గురుదేవులకు కేంద్రీకరింపబడి ఉంటాను. ఇప్పటి నుండి ఆయన ఆదేశాలు నెరవేర్పబడుతుంటాయి. ఇటా వద్ద నీవు మూర్ఖుడువు అని పిలువ బడ్డావు. నేను వారికి అనుమతి ఇచ్చే మునుపే నా వారసుడిని తీర్చిదిద్దాల్సినది. నేను ఇప్పుడు ఆ పొరపాటుని గుర్తిస్తున్నాను. నేను నా చేత ఇవ్వబడిన అన్ని అనుమతులు వెనుకకు తీసివేస్తున్నాను. దీనికి మదన్మోహన్ ఒక్కడే మినహాయింపు. నీవు ఈ అనుమతులను తిరిగి ఇచ్చే వరకూ ఎవ్వరూ శిక్షణను  ఇవ్వలేరు. ఎవరైనా ఇంకా శిక్షణను కొనసాగిస్తే అది ఇతరులను మోసగించినట్లు అవుతుంది. అలాగే కొనసాగిస్తే దానికి ఫలితం చివర్లో అనుభవిస్తాడు అని

గుర్తుంచుకోవాలి. నాతో చేయబడిన ఈ ఏర్పాట్లన్నీ నీవు కూడా అవే తప్పులు చేయకుండా ఉండేందుకు నీకు పాఠం నేర్పేందుకు చేయ బడుతున్నాయి.

నీవు ముందు ఎలాంటి పొరపాట్లు చేయకుండా ఉండేందుకు మొదట నీ వారసుడిని స్థిరం చేసుకోవచ్చని ఆపై శిక్షణ ఇవ్వడానికి అనుమతులు ఇమ్ము. అనుమతి అనేది ఇవ్వవలసిన అవసరము కలది కాదు. నేను నా గురుదేవులు ఆజ్ఞలు నిర్వహించాల్సి ఉంది కనుక ఈ విషయంలో త్వరపడ్డాను. నీకు నా ఆజ్ఞలు నెరవేర్చడం కర్తవ్యం. ఇప్పుడు నేను నీకు ఏ వ్యక్తులకు అనుమతి ఇవ్వడానికి సమ్మతించానో వారికి అనుమతించే ముందు నీవు మరల నన్ను మర్కొక సారి చివరగా సంప్రతించవలసిన అవసరం ఉంది. అసమర్థ శిష్యులు ఉండే కంటే అసలు శిష్యులు లేకపోవడమే ఉత్తమం. నలుగురు లేక అయిదుగురు కన్నా ఎక్కువ మందికి దీక్ష ఇవ్వవలసిన అవసరం లేదు అనే నీ ఆలోచనతో నేను ఏకీభవిస్తాను. ఈ సంఖ్య ఇంత కన్నా తక్కువయిననూ హాని లేదు. మదన్ మోహన్ లాల్ చేత దీక్ష పొందిన వారిలో ఒకరు పతనం చెందినట్లు ఋజువు అయ్యింది. సంఖ్యను పెంచవలసిన అవసరంలేదు. ఒకవేళ అర్హులెవరినైనా గుర్తిస్తే వారిని తిరస్కరించాల్సిన అవసరము లేదు. R5 పతనం చెందినవాడు. ఈ విషయంలో మదన్ మోహన్ లాల్ చేయ గలిగినది దైవాన్ని అతని (R5) గురించి ప్రార్థించడం మాత్రమే! మదన్ మోహన్ లాల్ అతడిని ఇప్పుడు ఓ ప్రక్కకు వదలరాదు. ఎందుకంటే అతడు నా చేతి మీదుగా దీక్ష పొందాడు. నా శ్రమ ఫలము ఎలాంటిది నేడు నేను చూశాను! నేను బాగానే వెళ్ళాను నిన్ను బాధల ఒడిలో ఉంచి వెళ్ళిపోయాను.

<u>ఉత్తర్వు కొనసాగింది:</u> నా ప్రభూ! మీ బాధలన్నీ నాకు ప్రసాదింపుము. నేను వాటి నన్నింటినీ భరిస్తాను. నేను నా జీవితం కోల్పోయినా పర్వాలేదు.

<u>జవాబు:</u> "నీవు నా ఆందోళనలను నీ వైపు తిప్పుకున్నావు. కనుక నేను నీకు హక్కు ఇస్తున్నాను. నీవు ఏమి చేసినా అది నాకు అంగీకారమే/ఆమోదయోగ్యమే అయి

వుంటుంది. నీవు ఏ వ్యక్తి యొక్క పునాదులైన పూర్తిగా ధ్వసం చేసినా నేను వివరణలను కోరను. నేను ఇప్పుడు అన్నీ నీకే వదిలేశాను."

27-07-44:

ఉత్తర్వు: "ఇప్పుడు నీవు ఎప్పుడు వారికి అనుమతి ఇస్తావో అప్పుడు మాత్రమే వారు పని కొనసాగించ గలుగుతారు. నేను వారికి ఇచ్చిన అనుమతులను తిసి వేశాను. వారి సంబంధాలను కొనసొగించవలేను. M5 ప్రాపంచిక వ్యక్తి గా మారిపోయాడు. ఆధ్యాత్మిక స్పర్శ కోల్పోయాడు. S5 నయమే కానీ చాలా స్థౌల్యము కలవాడు. F1 భావనలో గురుదేవులతో సంబంధము కలిగినవాడే కానీ ప్రవృత్తిలో తలక్రిందులైన తత్వం ఉంది. H2 స్థూలత్వము కలిగినవాడు మరియు నిరుపయోగి. B7 ప్రవృత్తి వ్యర్థమైనదే. అతడిని ఇంకా ప్రేరేపించ వలసిన అవసరము లేదు. అతడు స్తబ్ధుడై పోయాడు. అభివృద్ధి చెందడం లేదు. S3 తన ఉద్యోగపు మత్తులో మునిగి పోయాడు. అతడు తన విధి నిర్వహిస్తాడు. కాని నిజంగా నాతో అనుబంధము లేదు. అందులో అతడు కూడా ఉన్నత శిక్షణ పొందే అర్హత కల వాడు కాడు. M5 కాస్త నయము. అతడు వృద్ధి చెందే సామర్థ్యము కలవాడు. నాకు అతనంటే వ్యామోహం ఉన్నది. అయినప్పటికీ అతడు చతుర్భుజి సహాయ్ యొక్క సాలెగూటిలో చిక్కుకొని ఉన్నాడు. కారణం ఆత్మ గౌరవం. అతడు నాయకత్వ మంటే ఇష్ట పడతాడు. అతడు నీ పై విశ్వాసం పెంచుకుంటే మంచి అభివృద్ధి చెందే సమర్థత కలవాడు. అతడు బ్రహ్మాండ మండలంలో(కుబ్రా) అడుగు పెట్టాడు. కానీ మంచి సహాయం పొందడం లేదు. అతనిని క్షాళన చేయవలసిన అవసరం లేదు. వ్యూహం కనబడింది."

"S6 మంచి వాడు. పేదరికపు వినమ్రత కలవాడు. కాని కాస్తంత గర్వము తొణికిసలాడుతూ ఉంటుంది. N1 యొక్క బానిస. అతడు కూడా ఉన్నతంగా అభివృద్ధి చెందే సామర్థ్యం గల వారిలో చెప్పదగ్గ వాడు కాదు. S7 ఉత్తముడే ముందుకు పోగలడు. ఒక 'అస్థిత్వము' ఉనికిలో ఉన్నాడు అని అతడు నమ్మ కలిగితే అతడు ఆ వ్యక్తిపైపు మరల

గలడు. కానీ ఇది S6 విషయంలో ఊహించలేము. B8 తనలో అందం యొక్క సౌందర్య సువాసన కలవాడు.

మరింత వెల్లడి : "నా గురుదేవులు కూడా ఇలాగే నిర్దేశాలు ఇచ్చేవారు కానీ నేను కొంత వ్రాసే వాడను. మరికొంత మర్చిపోయే వాడిని. ఎందుకంటే దీని గురించి వ్రాసేందుకు నాకు ఎవ్వరూ లేరు. నీకు ఒకరు దొరికారు. నా గురుదేవులు ఆధ్యాత్మిక శిక్షణకు సంబంధించి కొన్ని ప్రత్యేక విషయాలు సూచన గా ఇచ్చారు. ఆయన 'అంతిమం' లో లయమైన తర్వాత ఆయన నాకు అంతా ఇచ్చారు కనుక ఆయన అనుభవం కూడా నీకు బదిలీ చేయబడుతుంది. కానీ నీ స్థాయిలలో ఎంతో తల క్రిందుల వ్యవహారాలు ఉన్నందు వలన నీవు పేజీలకు పేజీలు రాయాల్సి వచ్చింది. అంతేకాక నీవు నన్ను ఎంతో ఆకర్షించావు. అందువలన ప్రతీదీ సంరక్షింప బడుతున్నది. నీవు ఏ ప్రాపంచిక నష్టాలయితే నీవు అనుభవిస్తున్నావో అవన్నీ నా వలననే నీకు సంభవించినట్లుగా కనిపిస్తున్నది. నా పై దృష్టి మరల్చి మరింకే విషయాలైనా నీవు చేయాలంటే నీకు సమయం లేదు. ఇప్పటికీ నీ స్థితి అలాగే మిగిలి ఉంది. ఇప్పుడు నేను నీ గురించి లేక నీ గృహ విషయాల గూర్చి జాగ్రత్త తీసుకోమంటావా? ప్రేమకోసం సర్వము చేయబడుతుంది. నా పూజ్య గురుదేవులు కూడా ఈ విషయంలో నాకు ఆదేశాలు ఇచ్చారు. నేను ఆయన ఆదేశాలు పాటించాల్సి ఉంది కూడా. నీకు ప్రపంచంలో ఎన్నడూ కష్టాలు ఉండవు. అదృష్టం, భాగ్యము నిన్ను ఎన్నడూ వీడదు. ఇది నా ఆశీస్సులు. నీవు నాకు ఏమైతే చేశావో నేనన్నీ నీకు బదులుగా అవి తిరిగి ఇవ్వలేమో అని పిస్తుంది. నీవు ప్రతిఫలంగా ఏదైనా నన్ను అడిగి ఉంటే నేను భారము నుండి తేలిక పడేవాడిని మరియు ఆధ్యాత్మిక శిక్షణ మాత్రమే మిగిలి ఉండేది. బాధ్యతగా నీ వలె నీవు ఎవ్వరినీ చేయవలదు. అలా చేస్తే ఆ వ్యక్తి యొక్క జీవితాంతము నీవు ఆందోళన పడాల్సి వుంటుంది. నీవు నన్ను ప్రేమ కోసం కూడా అడగలేదు. ప్రజలు దాని కోసం అన్వేషిస్తున్నారు. ఇది నీ జీవితంలో నీ జీవన స్రవంతిలో లక్షణము. దీనికి మరెక్కడా ఉపమానం లేదు. ఎవరైతే ప్రేమ కోసం అడుగుతున్నారో చాలా వరకూ దాని అర్థము

పరోక్షంగా నేను వారిని ప్రేమిం చాలని ఆశిస్తున్నారు. నీకు ఎన్నడూ దీని గురించి ఆకాంక్ష లేదు. నాకు ప్రేమ కోసం గురుదేవులను అడగటం అనేది ఎంతో అమర్యాద అనిపిస్తుంది."

"దీని అంతటికీ ఫలితము నేను నీలో నా సర్వశక్తులతో లయమైనాను. ఒకే ఒక్క అభివృద్ధి మాత్రం మిగల్చ బడినది. (అది అత్యున్నత స్థాయికి చెందిన దశ). భద్రంగా 'దానిని' నేను ఇప్పుడు వికసించునట్లు చేశాను. ప్రజలు వారికి తగినట్లుగా ఎలాగైనా అవగాహన చేసుకుంటారు. ఈ వ్రాత యొక్క విలువ తర్వాత గణింప బడగలదు."

"చివరి రెండు వాక్యాలు నా వినమ్ర పూర్వక సమర్పణకు బదులుగా ప్రజలు నన్ను (రామచంద్ర, ఫతేఘర్) నేనే ప్రశంసిస్తూ రాసుకున్నానని అనుకుంటారు."

<u>ఉత్తర్వు కొనసాగింది:</u> "ఇప్పటికీ నీవు నన్ను నీ వైపుకు తీసుకుంటున్నావు. నేను స్వేచ్ఛగా లేక పోయినట్లయితే ఎవరికి తెలుసు నేను ఎంతగా తపన చెందాల్సి వచ్చేదో ? ఈ నిమగ్నతను నేను నీ నుండి తీసి వేయడానికి ఇష్టపడను. ఎందుకంటే అది నీకు అఘాతమును కలిగించ వచ్చును. కొన్ని సార్లు నేను నిన్ను మాటల్లో మరిచిపోయేటట్లు చేస్తాను సందేహం లేదు. భవిష్యత్తులో దీనికి సాటివచ్చే ఉపమానం గుర్తించడం సాధ్యపడుతుందా ? నేను అది ఆశింప లేక పోతున్నాను. నా పూజ్య గురుదేవులు నా అద్భుత సృష్టి గురించి ఎన్నో ప్రశంసలు కురిపించారు. అయ్యో ప్రజలు నీలాంటి "అస్థిత్వమును" చూడటానికి తపన చెందుతున్నారు. నీ కున్న అర్హతకు తగినంతగా నిన్ను ప్రశంసించడం సాధ్యంకాదు. నిజంగా నేను మాత్రమే నీ స్థితి ఎరుగుదును అంతేగాక నేను నీకు కూడా దీని గూర్చి సూచనలు ఇచ్చాను. నీకు నీ దశ గూర్చి అంచనా వేయాలని చేస్తే అది ఇలా ఉంటుంది. ఎంతో గొప్ప మహాత్ములు మరియు పరిపూర్ణులు తమ అనుభవం ఆధారంగా నీ దశ గురించి ఏదైతే చెప్పారో అది నీ అసలైన దశ యొక్క అత్యంత అత్యధమ స్థితి గురించి ప్రశంసింప బడి ఉంటుంది. నీవు యావత్తు విశ్వానికి అత్యున్నత గురువు గా చేయబడటానికి కారణం అదే.

ఏదైనా సంభవించాలంటే అది నీ ద్వారా మాత్రమే జరుగుతుంది! మొట్ట మొదటిగా ప్రకాశము నీకే వస్తుంది. కాని ఇదియే అంతిమము కాదు. నీ ప్రేమ యొక్క ఫలితానికి ఇది ఆరంభమము మాత్రమే అని నేను తలంచు తున్నాను. ముగింపు ఇంకా చాలా దూరం లో ఉన్నది. నీ ఆధిపత్యము ఇంకా చాలా సుదూర గోళాలకు వ్యాపించ గలదు. నేను ఇంత వరకూ మాత్రమే సూచన ఇవ్వగలను.

నీవు ప్రాపంచిక కార్యాలు సరిగ్గా నిర్వర్తింప లేకున్నావు మరియు ప్రజలు నీ పై విమర్శల వర్షం కురుపిస్తున్నారు. దీనికి కారణం ఏమిటంటే నీవు ప్రాపంచిక కార్యాలు నిర్వహించడానికి ఉపయోగపడే కణాలను చని పోయేట్లు చేసావు. నేను త్వరపడి పని చేయక పోతే నీవు అసలైన ఆధారాన్ని కూడా కోల్పోయే వాడివి, ఈ కణాలతో బాటు నేను ఇప్పుడు వాటిని అదుపు వేసాను. నాకు ఇంతకన్నా ఎక్కువ అక్కర లేదు. నీవు ఇది నీ దేహ త్యాగమునకు ముందుగా దీనిని ఒక సంవత్సరం పాటు అభ్యాసము చేయుటకు, నేను నీకు నీ విన్నపము రీత్యా అనుజ్ఞ ఇస్తున్నాను. ఇది నీ హృదయపు తపనకు విశ్రాంతి ఇవ్వడానికి మాత్రమే, నిజానికి దాని కోసం అవసరం లేదు. నీవు నా జీవిత కాలంలోనే నీ ప్రయోజనాన్ని పొందావు. నీవు తిరిగి ఈ ప్రపంచానికి రావాల్సిన పని లేదు! ఇంకా నిర్దేశించవలసినది ఏముంది. నీపై ప్రశంసలతో నాకు తెలిసినదంతయూ, నా హృదయం అంతయూ పెళ్ళ గక్కాలని నేను కోరుతున్నాను, నా హృదయానికి సంతృప్తిని కలిగించే దశను నీలో సృష్టించిన తరువాత నేను ఈ విషయాన్ని నీకు తరువాత చెపుతాను. కొద్ది రోజులకు వెనుక మాత్రమే దానికి పునాది వేయబడింది.”

“నీ మనస్సులో ప్రతీకార వాంఛాను భూతి నీకు కారణము లేకుండా రాలేదు. ఇప్పుడు N1 యొక్క స్థితి చుట్ట చుట్టుకున్న సర్పము వంటిది. ఇప్పుడు అతడు నీకు ఏ హాని చేయలేడు. ఇంతకు పూర్వము చేయలేక పోయాడు. ఇప్పుడు అతడు ఎవ్వరికీ హాని చేయలేడు కూడా, ఇది మదన్ మోహన్ లాల్ యొక్క భావాలకు జవాబు. మదన్ మోహన్ లాల్ సూచనలు పొందుతున్నాడు. కాని ఇంకా అవగాహన లేదు. ఎప్పుడు భావనలు

నిశ్చల స్థితిని పొందుతాయో అప్పుడు అవగాహన ఆరంభమౌతుంది. ఈ ఔషధం మదన్ మోహన్ లాల్ కు తప్పక మంచి/మేలు చేస్తుంది. నేను ఒక వేళ ప్రతీ వారికి విషయాలు చెబుతుంటే నీ హోదా మరియు పెద్దరికము ఇతరులపై ఎలా వ్యవస్థీ కరించ బడుతుంది ? గురుదేవులు యొక్క పరికరము ఒకే ఒక్కటి అయి ఉంటుంది. నీవు అధోస్థాయి వరకూ దిగివచ్చే అలవాటును పెంచుకోవాలి !! లేకుంటే నీ వంటి స్థితి గల వ్యక్తి సామాన్యంగా శిక్షణ ఇవ్వలేడు. ఇది అభ్యాసము వలన మాత్రమే పొంద బడుతుంది."

"నేను M1 తో అందమైన జమాల్ మరియు అలౌకిక మైన జలాల్ (సంభ్రమాశ్చర్యాలను ప్రేరేపించే) మహాత్ములు పూజ్య గ్రాండు గురుదేవులో కలగలిపి ఉన్నారని చర్చిస్తున్నప్పుడు దానికి సంబంధించిన వివరణ నిర్దేసముగా ఇలా కొనసాగింది: "నేను చెప్పిన దానికి అర్థము అభ్యాసి తన స్థితి నుండి తిరోగమనం చెందమని కాదు, సరిపడినంత పురోగమన తిరోగమనాలు ఉన్నాయి. నేను చెప్పేదాని అర్థం నీవు స్వయం ప్రతిపత్తిని కలిగి ఉండమని. ఎచట అవసరమైతే అచట నీవు వ్యవస్థీకరింపబడి ఉండాలి. ఈ నా ఉపమానము నీకు మరెక్కడా దొరకుట దుర్లభం. నేను శత్రువుని మిత్రునిగా తలంచే వాడిని ! ఇది ప్రవక్త యొక్క స్థితి."

"నిన్న నేను నిన్ను ప్రేరేపించాను - కటువుగా ఉద్రేక మార్గములో. దానికి అవసరమున్నది. నీవు క్రూరంగా ఉండవలదు. విషయాలను సరిచేయడానికి నీవు ఏదైనా చేయాల్సి ఉంటుంది. అవసరమైనప్పుడు తల్లి తన బిడ్డకు కత్తితో ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది. నీవు దీనినంతటినీ అనుసరించ వలసిన పనిలేదు అంతేగాక నేను నీలోని ఉద్రేక స్వభావాన్ని వేరే కారణం వలన తగ్గించలేదు. దానిని పూర్తిగా తొలగిస్తే భౌతికం పూర్తిగా అంతమయ్యే అవకాశం ఉంది. ఇప్పుడున్న దానికంటే ఇంకా దిగువకు తగ్గిస్తే అప్పుడు నీవు ప్రభావాన్ని కోల్పోతావు. నేను నీనుండి కొంత పనిని తీసుకోవాలని అనుకుంటున్నాను. దానికి ఈ విధమైన ఉద్రేక లక్షణము అవసరము. అది ప్రయోజనము. ఉపయోగం లేకుండా అంటి పెట్టుకుని ఉండేట్లు చేయలేదు నేను. నీకు చాలా ఏకైక శిక్షణ ఇచ్చాను. నీవు రెండు

రూపాలు కలిగి ఉంటావు. కాల రూపము మరియు దయాళ్ రూపము. ఈ రెండు పదును లేకుండా ఉంటాయి. ఇవి రెండూ దివ్య రూపాలు మరియు వాటిల్లో దుష్ట శక్తి లేశ మాత్రమూ లేదు. ఇప్పుడు నేను ఈ రెండు నిర్వచిస్తాను. దయాళ్ రూపము ఆపాదమస్తకము ప్రేమతో ఉంటుంది. కాల రూపము దానికి వ్యతిరేకంగా ఉంటుంది. శ్రీ కృష్ణ భగవాన్ ఈ లక్షణం కలిగి ఉన్నాడు. ఈ శిక్షణ నీవు ఎక్కడ చూడలేవు. ఎవరికీ ఈ శిక్షణా విధానము తెలియదు కూడా. ఈ రెండూ పక్కపక్కనే ఉండటం చాలా కష్టము. ఇది నా పూజ్య గురుదేవులు యొక్క ప్రత్యేక బహుమతి.

నా కాల రూపం ఎవరిచేత చూడబడలేదు. నేను దానికి ప్రకాశం ఇవ్వలేదు. అది నాలోనే నెలకొని ఉన్న సంపద. నేను దానిని నీకు బదిలీ చేశాను. ఎవరు ఈ శిక్షణ పొందేందుకు అర్హులుగా లేరు. ఇది ప్రత్యేక శిక్షణ ప్రతి వారికి లభ్యమయ్యేది కాదు. ఈ ప్రావీణ్యతను కలిగిన శిక్షకుడు లేడు శిష్యుడు లేడు. రెండు శక్తులు పరస్పర విరుద్ధమైనవి. అందుచే దాని శిక్షణ కష్టమైనప్పటికీ నీకు ఈ శిక్షణను ఉపయోగించే విధానము చెప్పలేదు. ఈ విధానం నీకు చెప్పడం వలన ఉపయోగము లేదు. ఎందుకంటే నేను నీకు ఏమి నేర్పానో అది నేర్చుకునే వాడు ఎవ్వడూ లేడు. ఎవరైనా ఎలా నేర్చుకుంటారు, దానిని నీవు కూడా బదిలీ చేయవలసిందే. ఈ శిక్షణకు అవసరమైన లక్షణమే మనగా నీవు నేను పూర్తిగా ఒకరి నరనరాన మరొకరు చొచ్చుకొనిపోయాము. అందుకే రెండు దేహాలలో ఒకే జీవనాడి ఉన్నదని వర్ణించినా తప్పుకాదు. ఈ సంఘటన ఎక్కడా కానరాదు. గురుదేవులకు ఎవరి ఎడల వ్యామోహము - ఋణాత్మకంగా కాని ధనాత్మకంగా గానీ ఉండదు. ప్రేమ లేక ద్వేషము ఉండవు. గురుదేవులని తన స్వంతం చేసుకోవడం అనేది శిష్యుని సామర్థ్యము. ఇది భగవంతుని లక్షణము కూడా! ప్రతీ చోటా దైవ కృప జల్లు ఒక్కటే.

<u>M1 చే సమర్పణ:</u> "ప్రతి ఒక్కరూ పూజ్య గురుదేవులు లాలాజీ సాహెబు మిగతా వారి అందరిలో కెల్లా ఒక్కరిని అత్యధికంగా ప్రేమించారని అన్నారు."

జవాబు: "నేను ఎవరినీ మోసంగింప లేదు. కాని ప్రజలు నా నుండి మోసాన్ని సంపాదించారు. నా బాహ్య జీవన సరళి ఎలా ఉన్నదో అలా కనుక ఉండక పోయినట్లయితే ఎవరు నన్ను గౌరవించే వారు కారు. నా దశ కూడా నీ రామచంద్ర వంటిదే. భేధము అనుభవంలోనే !"

"రెండవది ప్రతి వారు నాతో సూటి సంబంధము కలిగి ఉన్నారు. నేను మరల చెబుతున్నాను ఎవరు నా నుండి సరియైన శిక్షణ పొందలేదు. శిక్షణ ఇవ్వవలననే ప్రగాఢ వాంఛ మరియు బ్రహ్మవిద్యను వ్యాప్తి చేయాలని నాలో లేకుండా ఉన్నట్లయితే నేను అంత మేర ఆందోళన, సందిగ్ధము పడే వాడిని కాదు. ఎందుకంటే నేను విముక్తుడను."

ఉత్తర్వు కొనసాగింది: "ప్రజల చేత N1 దైవంగా భావింప బడుతున్నాడు. తన జీవితకాలంలోనే అతడు సాతాను రూపము పొందాడు. నీవు మరల మరల పైన చెప్పిన శిక్షణను ఎలా ఇచ్చారా అని ఆలోచన నెలకొల్పి ఉన్నావు. నీ నుండి నేను దాచింది ఏదీ లేదు. సమయం రానిమ్ము నీవు దానిని సరిగ్గా గ్రహించ గలుగుతావు. బదిలీని ఎప్పుడైన చేయవచ్చును. నీకు ఇష్టమైతే నీవు దానిని చేసే హక్కు కలిగి ఉన్నావు. కాని దాని అవసరం లేదు. ఈ శిక్షణ చాలా కష్టము. ఒకసారి పూజ్య గురుదేవులు దానిపై ప్రకాశాన్ని ప్రసరింపజేశారు. ఆ పవిత్ర మూర్తి రెండింటి సామర్థ్యాన్ని పరిపూర్ణ రూపం లో కలిగి ఉన్నారు. మీ ప్రజలు తప్పక నా మర్యాదయుత ఉదారత వలన హాని పొందారు. నేను ఈ శక్తులన్నింటినీ (ఒత్తిడులు) తొలగించడానికి ప్రయత్నించాను. ఇప్పటికే ప్రజలకు అవకాశం ఉన్నది. నేను ఎక్కడకు వెళ్లలేదు. నేను భౌతిక దేహాన్ని – భౌమికను - వదిలి వేశాను. సందేహం లేదు ఇప్పుడు ప్రజలు సరిగా భావిస్తే ఈ విషయంలో కూడా ఫిర్యాదు చేసే సందర్భం అవకాశం రాదు. రూపము మార్చుకోవడంలో హానీ ఏమీ లేదు. నేను నా రూపాన్ని మాత్రమే మార్చుకున్నాను. కాని అదియే దశ ఇప్పటికీ ఉన్నది. ప్రజల యొక్క దృష్టి దానిపై కేంద్రీకరించుటే అవసరం. ఎవరైనా సరే అనుభవం ద్వారా గమనించవచ్చు. కృప

విషయంలో ఏ లోటు లేదు! నీ పారిషదు దశ ఆరంభమైనది. నేను ఏదైతే చెప్తున్నాను అది తప్పక గమనించాలి.".”

28 -07- 44:

మధ్యాహ్నం 12:45 PM : నాకు R2 కి మధ్య సంభాషణ జరిగింది. అదంతా నేను M1 కు చెప్పాను. నా వైద్యుని ఇంటి దగ్గరనుండి R2 ఇంటికి వెళ్లాను. నా వైద్యుని ఇంటి వద్ద ఉన్నప్పుడు నా పూజ్య గురుదేవులు ‘ఇహ ఏ విధమైన ఆలస్యము చేయకుండా’ M1 ను పూజ్య గురుదేవులు అంతరంగ దృష్టి దృష్ట్యా దృవ స్థానానికి ఔన్నత్యాన్ని కలుగ చేయమని సమర్పిం చుకున్నాను.

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు ఈ విషయం లో ఏ విధమైన తొందర వలదు అని సెలవిచ్చారు. ఈ విషయాన్ని నేను గౌరవనీయులైన M1 కు కూడా తెలియపరచాను. ఈ విషయం M1 తో చెప్తున్నప్పుడు, పూజ్య గురుదేవులు (లాలాజీ) అంతరంగ ఉద్దేశ్యము M1 ను కుతుబ్ – ధ్రువ స్థానానికి ఉద్ధరిద్దామనే అని చెప్పాను.

కాని ‘ఇక ఏ విధమైన ఆలస్యము చేయకుండా’ అని అనడం లో నా ఉద్దేశ్యము ఈ విషయమై అంగీకారము పొందడం పూజ్య గురుదేవులు లో లోతుగా పాతుకోవాలని ! అందువలన గురుదేవుల అంతరంగిక ఉద్దేశ్యము అనడంలో గల కారణము సంసిద్ధత (కన్ఫర్మేషన్) గురించి అడగ కుండా అంగీకారము పొందబడాలి అని.

పూజ్య గురుదేవులు అప్పుడు ఆశ్చర్యపోయి “ఏమన్నావు నువ్వు ఇక్కడ ! అతను M1 నిజంగా దృవుని హోదాకు - స్థానానికి ఉద్దరింప బడ్డాడు ! అప్పుడు వారే మరల ఈ విషయం లో భవిష్యత్తులో తగు జాగ్రత్త అవసరం అని హెచ్చరించారు.”

అప్పుడు ఆ స్థితి M1 ను పూర్తిగా ఆవరించింది. అప్పుడు అతను తన పనికి సంబంధించిన అపరిమితమైన గోళాన్ని చూడడమైనది. పూజ్య గురుదేవులు పనికి సంబంధించిన

కర్తవ్యాన్ని కూడా ఒప్పచెప్పి "ఇది అంతా అతని మంచి ఉద్దేశాల శుభ చింతనలకు ఫలితము అని చెప్పారు.

మధ్యాహ్నం 1:50 నిమిషములకు:

భోజనం చేసిన తరువాత నేను కొద్దిగా కునుకు తీస్తున్నాను. సూచనలు ఈ విధంగా వచ్చాయి - "పూజ్య గ్రాండ్ గురుదేవులు వస్తున్నారు. అప్రమత్తంగానూ చురుకు గానూ ఉండుము. గౌరవ సూచకంగా కూర్చొనుము. భారతీయ చొక్కా మరియు టోపీ ధరింపము. ఆ తరువాత పూజ్య గ్రాండ్ గురుదేవులు వచ్చి మదన్ మోహన్ లాల్ (M1) కు కుతుబ్ ధృవుని హోదా ఇవ్వబడటం నిర్ధారణ చేసారు. తరువాత వారు నాకేసి తిరిగి ప్రాణాహుతిని ఇచ్చి ఆశీర్వదించి వెళ్ళిపోయారు. ఈ రాక ఉద్దేశ్యము పని ఎంత వరకు జరిగిందనే దాని గురించి వాకబు చేయడం కొరకే.

పూజ్య గ్రాండ్ గురుదేవులు లాలాజీ నిర్దేశము:

"నీ హోదా ఇంకను పెంచ బడినది మరియు నేను కూడా ప్రశంసింపబడ్డాను. పరిషదు హోదా చేరిన తరువాత ఈ మార్గము తెరువబడుతుంది. ఆ పథకము వెల్లడి చేయబడినది. అది పూజ్య గురుదేవులు ఉన్నట్టి అంతిమ గోళాన్ని దృశ్యమానం చేసింది. నా దేహ త్యాగము తరువాత నేను సూటిగా ఇచ్చటకు రావడానికి వీలుగా ఆ దశ గోచరించేట్లు చేయబడింది."

నిర్దేశము ఇంకా కొనసాగుతూ "నా పూజ్య గురుదేవులు నిన్ను మహాపారిషదు హోదాకు సిఫారసు చేశారు. నేను నిన్ను ఇంకా ఉన్నతంగా తీసుకువెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను. ఏ సమయంలోనూ నేను సంతృప్తిపడనూ లేదు. నేను సర్వ వేళల్లోనూ నిన్ను ఇంకా ఇంకా ఉన్నతంగా తీసుకు వెళదామని ఎంతో కోరు కుంటున్నాను."

"నీ పేరు ఎప్పుడైతే వంశవృక్షంలో పైకి వస్తుందో అప్పుడు మహా-పారిషదు హోదా ఇవ్వ బడుతుంది, కేటాయించబడుతుంది. దీనికి ఆవల హోదా దశలు లేవు. అవి అన్నీ ఇక్కడే అంత మవుతాయి. ఇప్పుడు సత్-తత్వము తన ముసుగును కోల్పోతుంది. ఈ

అత్యున్నత హోదా దశయొక్క పేరు మహాపారిషదు - ఘౌస్-ఉల్-అజాం నీకు కేటాయింపబడాలని నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే ఈ స్థితికి ఆవల ఉన్న వాటికి నామములు లేవు. వాటిని ప్రసాదింప గలగడం నా హస్తములందు మాత్రమే మిగిలి ఉండటం నాకు ఆనందము కలిగిస్తున్నది. ఈ హోదాకు రావడానికి అంతగా ఆలస్యం వ్యవధి లేదు. పూజ్య గురుదేవులు ఈనాడే ఇప్పటికే పునాది వేశారు. నీకు నేను ఇంకొక విషయం చెప్పాల్సి ఉంది. మహా-పారిషదు హోదా నుండి ఎవ్వరికీ ప్రాణాహుతిని ఇవ్వకు. ఈ స్థితి అభివృద్ధి చెందినంత-మేరకు. నీ 'చేరిక' ప్రజల అవగాహనకు అతీత మైనట్టిది. 'దానిని' అర్థం చేసుకోగల వాడు ఎన్నడూ జన్మించలేదు. నీ తర్వాత 1000 సంవత్సరములకు 'ఈ' అదృష్టము మరొకరికి లభించ వచ్చును.

చాలామంది పెద్దలు ఎవరు ఈ హోదాను ఇంతకు ముందు పొందారో వారు దానికి అతీతులుగా పోలేక పోయారు. ఒక్క ఇమామ్ రబ్బానీ ముజద్దిద్ అలీఫ్ శానీ షేక్ అహమ్మద్ ఫరూకీ (మహమ్మదీయ శకం ప్రారంభమై తర్వాత వెయ్యి సంవత్సరాలకు వచ్చిన ఆధ్యాత్మిక పరిశోధకుడు) తప్ప. నా హృదయం ఎప్పుడు నీ అభివృద్ధికై దీవెనలు వెదజల్లుతూ ఉన్నది. నీ స్మరణ లేకుండా నాకు ఒక్క క్షణమైనా గడవదు. కానీ నేను నీకు ప్రసాదించిన అభివృద్ధి మేరకే నీ చెంత నేర్చుకో కలిగినవారు ఒక్కరూ కూడా కనబడడం లేదనే విషయం నాకు విచారం కలిగిస్తున్నది. ఈ అద్భుత హోదా సైన్యపు బలగం చేత సాధింపబడేది కాదు. దీనిని సర్వ శక్తిమంతుడైన దైవం ప్రసాదింపవలెను. ఈ దశ యొక్క ఎఱుక కలిగిన ప్రజలు, గొప్ప యోగులు దీపం చుట్టూ పురుగుల వలె నీ వైపు ఆకర్షితులవుతారు. నేను ఇక్కడ నీకు ప్రసాదింపబడిన స్థితి గూర్చి ప్రస్తావించుట లేదు. దానిని ఎవ్వరూ అర్థం చేసుకోలేరు నిన్ను చూడగానే నా పూజ్య గురుదేవులు పొందిన ఆనందము ఆయన ఒక్కడికే తెలుసు మరియు దాని గూర్చి నేను గర్విస్తున్నాను.

ఇతర ప్రజల ముందు నేను నీతో చాలా అబేధముగా ప్రవర్తించే వాడిని. కారణ మేమంటే నేను నిన్ను వారికి వెల్లడి చేయడం నాకు ఇష్టం లేదు. నాకు ఎప్పుడూ ఈ

విలువైన రత్నాన్ని కోల్పోతానేమోనని ఆదుర్దా పడుతూ ఉండేవాడిని. నీ యొక్క సామర్థ్యము గూర్చి ప్రజలకు తెలిస్తే కనుక నీకు విషం ఇవ్వడానికి ప్రయత్నాలు జరిగి ఉండేవి - నేను జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ! ఈ భావనలకు చెందినవే గింగురు మంటూనే ఉన్నవి, వారు నీకు హాని చేయ లేక పోయినప్పటికీ. నీ ఎడల నా కున్న ప్రేమను ఎవరు అనుమానించకుండా నేను ఉండేవాడిని. ఆఖరికి నా కుమారునికి కూడా దీని గూర్చి తెలియదు. ఎవరికైనా సామర్థ్యం ఉన్నదా ? ప్రాతినిధ్యం వహించే సామర్థ్యం గూర్చి ప్రజలు కలలు కంటున్నారు. ఎవరో ఎల్లయ్యో పుల్లయ్యో నాకు ప్రతినిధి అవడు. వారిలో ఎవరికైనా నా ప్రత్యేక లక్షణాలు, నా దశ, నా స్థితి, నా ప్రేమ ఉన్నవేమో వారు తలంచ వచ్చును. వారి ఆలోచనలను అటు మళ్ళిస్తే  వారికే ఈ విషయం సంబంధించి వాస్తవం తెలుస్తుంది. ఏకాగ్రంగా ఎవరైనా గమనిస్తే వారికి నీ లక్షణాలు, ప్రవర్తన నా వలె ఉన్నట్లు గుర్తించగలరు. ప్రజల దృష్టి అట్టి విశాలతను పొందలేదు.  M1 తనకై తాను సంకుచితమైన పరిధికి కట్టుబడి ఉన్నాడు. అతని స్థితి బాగున్నప్పటికీ నీతో పోలికే లేదు. దానిని అతను తన స్వయంకృతాపరాధంగా పాడుచేసుకొనవచ్చును.  నీ స్థితి యొక్క స్పర్శ అయినా అతనికి లేదు. నీ స్థితిని ఇప్పటికే చెప్పినట్లు క్షణక్షణానికి మారుతున్నది. ఇది ఒక ప్రవక్త (నా వైపు చూపుతూ) స్థితి."

<u>29 -07- 44:</u>

<u>**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు**</u> నుండి ఉత్తర్వు:

"పుణ్యగోళపు దశకు అతీతంగా నీవు అభివృద్ధి చెందావు. నీవు ఇప్పుడు ఇంకా దానికి అతీతంగా వెళ్తున్నావు. ఈ సమయంలోనే నీ మనస్సు చెదరగొట్టు పడరాదని నేను కోరుతున్నాను. నీవు ప్రశాంతంగా ఉండుము.  దాని తరువాత నేను నీ ఆరోగ్యం గూర్చి దృష్టి ఉంచుతాను. నేను త్వర పడుతున్నాను."

<u>సమర్పణ:</u> నేను మీ సంకల్పానికి పరిపూర్ణంగా సమర్పణ అవుతున్నాను! ఆనందంగా: "నా సంకల్పానికి నేను పూర్తిగా సమర్పించుకుంటున్నాను అని చెప్పుము". నేను ఉన్న

గోళాన్ని నీకు చూపించాను. నీ దేహ త్యాగం తరువాత నీవు దానికి చేరుకోవాలి. నీవేమి ప్రయత్నం చేయడం లేదు. దీన్ని చేరుకోవడానికి శక్తి మాత్రమే ఆకర్షింపబడుతుంది. నీవు ఎక్కడికి చేరుకోవాలో అప్పటికే అక్కడ చేరుకుంటావు. నీ మరణం ఇప్పటికే సంభవించినది. నీ బాహ్యరూపము మాత్రమే ఈ ప్రపంచములో మిగిలి ఉన్నది. 'మహా పారిషదు' దశ త్వరలోనే వస్తుందని ఆశింపుము. ఈ దశ నేను నీకు చూపించినది దాని కన్నా అనగా మహాపారిషదు కన్నా ఉన్నతమైనది.

పరుగులన్నీ 'ఇక్కడ' ముగుస్తాయి. 'అనంత తత్వము'లో - పరమాత్మలో వ్యాకోచించడమే మిగిలి ఉంటుంది. నేను దానిని గూర్చి తరువాత చెప్తాను. ప్రస్తుతానికి ఇప్పుడు నా చేతిలో ఉన్న పనిని పూర్తిచేయనిమ్ము. ఆ స్థితి నీ భావనలో వెదజల్లబడి ఆరంభమైనది. మార్గము సుగమము అయినది. ఇహ ఇప్పుడు నిన్ను నీవు ప్రారంభకుడు అని పిలవకుము.

M1 చే ప్రస్న: "పరిషదు, మహా-పారిషదు మొదలగునవి అధికారక స్థితులా ? ఆధ్యాత్మికత ఆ స్థితులకు తప్పని సరిగా అన్వయింప బడి ఉంటుందా ?"

ప్రత్యుత్తరం: "పరిషదు, మహాపారిషదు అనేవి ఆధ్యాత్మిక స్థితులు కాదు. వాటితో ఆధిపత్యము పక్క పక్కనే వెళ్లదు. మదన్ మోహన్ లాల్ కు శుభవార్త చెప్పుము. అతడు సమ్మతించ బడ్డాడు. అతని స్థితి ఇంకనూ ముందుకు వృద్ధి చెందుతుంది. అతడు ఆశ కోల్పోవద్దు. ధ్రువ తరువాత ధ్రువాధిపతి స్థితి వస్తుంది. దాని తరువాతది పొందడానికి జీవితము అనగా ఆయుష్యు లేదు. S1 ను ముందుకు తీసుకువెళ్లాలని నేను కోరు కుంటున్నాను. కాని అతడు అభివృద్ధి చెందడం లేదు."

సమర్పణ: "మీరు ఏది ఆదేశించినా అది వెంటనే చేయబడుతుంది."

ప్రత్యుత్తరం: "మొదటగా అతడు S1 తన తప్పుకు తాను పశ్చాతాపం చెందాలి. నీవు వారి (S1&C1) కోసం నీ ప్రత్యేక శక్తులను ఉపయోగించాలి. వారు తమను తాము పాడు

చేసుకున్నారు. వారు స్వీయ-ప్రాముఖ్యత మత్తులో ఉన్నారు. C1 తను అభివృద్ధి చెందడం లేదు అనే విషయం తెలుసు. అయినప్పటికీ అతడు తన స్వీయ ప్రాముఖ్యతను వదిలిపెట్టడు. నా అనుజ్ఞ ఇప్పుడు ప్రభావ రహితమైనది, నీవు అనుమతిస్తే తప్ప. నేను అనుమతులు ముగించాను. ఈ విషయాలన్నీ వారికి చెప్పబడాలి. S2 గురించి పట్టించుకోవడం మానేయి. భండారా సమయంలో నీ వలెవారినీ, ఎవరితోనూ ఇతర స్థలాల్లో కూర్చోవడం సమ్మతించ వలదు. నీ శక్తి చేత వారిని నీ వద్దకు లాగుకొనుము. సాధ్యమైనంత వరకు ప్రతి వారికి విడిగా సమయాన్ని కేటాయింపు. స్థితి అతిగా చెడిపోయినది. మదన్ మోహన్ లాల్ కు కొంత పనిని అప్పగించుము. నా ఆధ్యాత్మిక సంతానము నుండి ఎవరూ పైకి రావడం లేదు. వారు దానిని ఆటగా తలుస్తున్నారు. గంభీరముగా ఉండుము.

N1 యొక్క ఛలోక్తులు ప్రజల హృదయాలను ఇంకా చెడగొట్టాయి. నీవు ప్రజలను ఛలోక్తుల యందు పాల్గొనడం అంగీకరించకు. ఎక్కడైనా అలాంటి సందర్భమే రాబోతుంటే పావన వాతావరణము నెలకొని ఉండుటకై! నీకై నీవే వెళ్లి అక్కడ కూర్చొనుము.

31-7-44:

**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు** నుండి ఉత్తర్వు:

"నిన్ను నీవు ఒక సామాన్య అస్తిత్వంగా భావిస్తున్నావా ?! చిన్న ఆలోచన పొడసూపినా ఘోరాన్ని చేస్తుంది,రైలు విషయంలో జరిగిన ఘటన పొందు పరచవలసినంత విలువైనది. దీని నుండి నీవు పాఠాన్ని నేర్చు కొనవచ్చును. నీ తరువాత వచ్చే వారు కూడా తెలుసుకొన వచ్చును. ఆలోచన అలాంటి ఉధృతమైన శక్తిని పొందు తుందని. నేను ఆ సంఘటన యొక్క వివరాలు నిర్దేశిస్తున్నాను. నీవు రేకుల షెడ్డులో విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు రైలు వెళుతూ దాని ప్రత్యేక శబ్దాన్ని సృష్టిస్తూ ఉన్నది. రైలు యొక్క వేగమైన పరుగులు గమనించి నీ ధైర్యము కూడా ఉరకలెత్తింది. ఇది నీ అలవాటు. నీవు దీనిని వదిలివేయాలి. ఒకటి లేక రెండు సెకన్లు నీవు దానిని తల కిందులు చేయాలనుకునే భావనను తలంచావు. కాని అప్పుడు అది చేయడానికి తగిన సంకల్పము లేదు. ఇది రైలు

పట్టాలు తప్పేట్లుగా ఫలితాన్ని ఇచ్చింది.  నీవు ఆ భావనను ఇంకా ఎక్కువ సేపు, కాస్త ఎక్కువ ధైర్యముతో ఉంచినట్లయితే రైలు భయంకరంగా పడిపోయేది.

ఇది నీ అనుచరులకు వారుసులకు భవిష్యత్తులో ముందు జాగ్రత్త సూచన. మానవ నైజము ఏదైనా చెడు వైపునకు వెళ్లి నట్లయితే తక్షణమే మనస్సులోనికి మంచి భావన తీసుకు రావాలి - తిరిగి సమత్వం - తుల్యత తీసుకు రావడానికి. ఈ ముందు జాగ్రత్త M1 కి కూడా. నీతో అనుసంధింపబడి ఉన్న వారందరి సంక్షేమం గురించి నీవు ప్రార్థిస్తూ ఉండుము. ఎప్పుడైనా వారి గూర్చి చెడు ఆలోచన తలెత్తితే ముందుగా శుభ-భావనయే దాని కన్నా మిన్నగా ఉండాలి. ప్రార్థన హృదయం నుండి రావాలి. M1 యొక్క సునిశతత్త్వం మేల్కొనబడినది. ఇప్పుడు అతడు దానిని పోనివ్వరాదు. వార్షిక ఉత్సవ సమయం లో ఏదైనా ఆలోచన చేయవలసిన అవసరం తలెత్తితే దానికి శక్తిని (ఒత్తిడిని) ఇవ్వకు. లేక పోతే వారి హృదయాలు చెల్లా చెదురై పోతాయి. నీ పరిషద్ స్థితి ముగింపునకు వస్తోంది. నీవు ఇప్పటికే మహా పారిషదు స్థితి లో అడుగు పెట్టావు. దానికన్నా ముందుకు వెళతావని ఆశింపుము.

నేను నిన్ను మహా పారిషదు స్థితి వద్ద ఎక్కువ కాలం ఉంచను. ఆ పైన నీవు నేను కలిసి మెలిసి ఉంటాము. అప్పుడు ఈ పదును ముగింపునకు వస్తుంది. వార్షిక ఉత్సవమునకు ముందు నీవు నా స్థితి లో ఉంటావు. ఇప్పుడున్న  స్థితి కన్నా దానిలో ఎక్కువ ఒత్తిడి ఉంటుంది.

<u>ఉత్తర్వు కొనసాగింది:</u>

“నేను నీ అన్ని స్థితులను ఒక్కసారే ప్రేరేపించాను. నేనేమి చెయ్యను. నాకు విశ్రాంతి అంత లభ్యం కావడం లేదు. ఇప్పటికి కూడా నేను తపనతోనే ఉన్నాను. నీవు నాతో ప్రేమగా ఉన్నావు మరియు నేను నీతో ప్రేమగా ఉన్నాను. నీవు నన్ను వదలవు. నేను నిన్ను వదలను. అయినప్పటికీ నేను నిన్ను నా దశకు తీసుకువచ్చి నన్ను నేను వదిలించు కుంటాను. కారణ మేమనగా దానికి ఆవల ప్రేమ అంతమవుతుంది. అంటే అర్థము నా పనిని

ముగింపు చేయడమన్నమాట. కానీ నీతో నివసించడం గూర్చి చెప్పాలంటే నీ జీవిత మంతయు నీతో ఉంటానని నీకు మాట ఇచ్చాను. నీవు చాలా అదృష్టవంతుడవు. మహమ్మదు తర్వాత 1000 సంవత్సరాలకు ఆవిర్భవించిన ఆధ్యాత్మక పరిశోధకుడు నిన్ను చూడటానికి వచ్చారు. ఆయన నా పనిని పరిశీలించారు మరియు ఆనందంగా వెళ్లిపోయారు. ఆయన నిన్ను కూడా దీవించారు. నీ స్థితి మార్పు పొందినది. ఆయన కూడా నీకు ఇవ్వాల్సిన దానిని ఆపుకోలేక పోయారు . పరిశోధకుని యొక్క సంబంధము నీకు ప్రసరింపబడినది. నీవు నన్ను రెండవ పరిశోధకునిగా పేర్కొన్నావు. నేను నిన్ను అలాగే పేర్కొంటున్నాను. నా హృదయం నీవు నన్ను ఎలా పిలువవలెను అనుకుంటున్నావో సరిగా అలాగే పిలవవలెనని కోరుతున్నది. దీనికి ఆవల చెప్పవలసినది మరి లేదు. నీవు నీ స్థితిని పరిశీలించు. వారిపై గౌరవం దృష్ట్యా ఇంత కంటే ఎక్కువ చెప్పడం బాగుండదు. ఈ విషయంలో పరిశోధకుడు నీలో లయమైన విధానం లో ఆయన ఇంకా అతీతంగా అడుగు పెట్టారని మాత్రమే నేను చెప్పాల్సి ఉంది. ఆ సమయం కూడా దగ్గర పడుతున్నది. ఆ సంబంధము మహమ్మదుకు చెందినట్టిది. నేను పరిపూర్ణంగా విముక్తుడను కాని యెడల ఈ మహదానందముతో చిందులు వేసి ఉండేవాడిని. చాలామంది మహాత్ములు ఉన్నారు. కానీ ఈ స్థితి ఎవ్వరికీ లభ్యమయ్యేది కాదు.

పూజ్య గురుదేవులు లాలాజీ తన చేతితో నా వీపు నిమురుతూ "ఆనందంగా ఉండు. నీవు నా పేరు చిరస్థాయిగా చేశావు"

"ఈ తయారీలన్నీ నిన్ను ముందుకు తీసుకు వెళ్లడానికే. యాత్ర సులభము అయ్యింది. ఇప్పుడు నేను నా పనికి అంకితం అవుతున్నాను. కొంత వినాశనం మరియు నిర్మాణం మిగిలి ఉన్నది. నీవు స్వేచ్ఛగా ఉండుము. నీ నుండి పనిని తీసుకోవడానికి నాకు ధైర్యం చాలడం లేదు."

**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు** వ్యక్తీకరిస్తూ:

"ఏ బిందువు యొక్క శక్తి వలన అయితే మనస్సు పని చేస్తుందో, మదన్ మోహన్ లాల్ కి ఆ బిందువును N1 మూసివేశాడు. దానికి ఆవల N1 చేరిక లేదు. అది ఇప్పుడు తెరవబడినది. నీ బిందువు తెరిచి ఉన్నప్పటికీ N1 దాని గూర్చి ఊహ లేదు. ఎందుకంటే నేను ఓ విధమైన మేలు ముసుగు వేసి ఉంచాను దానిపై. దాని కారణంగా N1 దాని గూర్చి జ్ఞానమే లేదు. దానికి ఆవల అతని భావన చేరే అవకాశం కూడా లేదు. కార్య నిర్వహణలో నా తెలివి తేటలు చూడుము. లేకపోతే  అతడు N1 అదుపు దాటి వెళ్ళి పోయేవాడు."

"వృద్ధాప్యం లో శక్తి వలన ఉపయోగ మేమిటి? నేను ఇప్పుడు ఈ పనిని ఉత్తముడైన వ్యక్తికి అప్పగించాను. అతడు హెచ్చుతగ్గుల నుండి వేడి చల్లదనము నుండి విముక్తుడైన వాడు. కొన్ని సందర్భములలో లయము తప్పినట్లుగా ఉంటుంది. సందేహము లేదు దానిని ఆపుటకు నేను జాగ్రత్త తీసుకుంటాను."

<u>M1 కోసం నిర్దేశము:</u> "ఇది నీ(M1) ప్రభావం కూడా. భవిష్యత్తులో జాగ్రత్త తీసుకో రామచంద్రునికి ఏ విషయంలో ప్రమేయం లేకుండా. దీనిని గుర్తుంచు కోవలసిన పనిలేదు. నీ ప్రవర్తన ఇలాగే కొనసాగితే అతడిని నా స్థితికి తీసుకు వస్తాను. నీవు కూడా నా చేయి జారి పోతున్నావు అందుకే నేను జాగ్రత్తపడాలి. కానీ నీవు నా మాటలను గౌరవిస్తావని నేను అనుకుంటున్నాను. నేను దేనినీ రహస్యంగా ఉంచలేదు. నేను ప్రతి విషయాన్ని విశాల హృదయంతో చెప్తూనే ఉన్నాను. ఎప్పుడైనా నీ(M1) బుద్ధికి తోచితే నీ అంతట నీవే మంచి పని ఏదైనా చేయము. నీవు దానిని రామచంద్ర తో ప్రస్తావించనక్కర్లేదు. అతడు నీవు అతనికి చెప్పిన మాటలను విని తేలికగా తీసుకోడు. అది నా ప్రయోజనానికి హాని చేస్తుంది. నేను అతడిని నా పథకం ప్రకారం తీర్చిదిద్దాను, లేకుంటే అది ఒక అడ్డంకి అయి తీరుతుంది."

<u>M1 కోసము నిర్దేశము కొనసాగిస్తూ:</u>

M1 ఈ విషయంలో వార్షికోత్సవంలో కూడా జాగ్రత్త తీసుకోవాలి. అతడు వార్షికోత్సవ సమయంలో రామచంద్రకు ఆదేశాలు ఇవ్వరాదు. అతడు రామచంద్ర సరిగ్గా నా సంకల్పం మరియు ప్రయోజనంకు తగినట్టుగా చేస్తాడు. మదన్మోహన్ తన శిష్యులను తన హృదయం

కాంక్షకు తగినట్లు తీర్చిదిద్దవచ్చు. కానీ అతనికి నా శిష్యులను అలా తీర్చిదిద్దే హక్కు లేదు. వారికి నేను ఏది సరియైనది అనుకుంటానో అది చేస్తాను. నేను రామచంద్ర ద్వారా పనిని నిర్వహిస్తాను.

రామచంద్ర మదన్ మోహన్లాల్ శిష్యులలో అవేశ పూరిత లక్షణాలు ఉత్పన్నమవకుండా జాగ్రత్త తీసుకోవాలి. M8 ని ఈ వార్షికోత్సవంలో జోక్యం కలిగించడం తగదని నేను తలంచుచున్నాను.

అప్పుడు M1 తను M8 ను వార్షిక ఉత్సవానికి తనతో బాటు తీసుకు వెళదా మని నిశ్చయించుకున్నట్లు బహిర్గతం చేశాడు.

<u>నిర్దేశము ఇంకా కొనసాగిస్తూ:</u> “M1, చెప్పేది వినడం మాత్రమే చేయాలి భావనా శక్తిని ఉపయోగించాలి. వాదాలు పోట్లాటలూ అవసరము లేకుండా చూసుకోవాలి. M1 ఈ ఆదేశాలకు అనుగుణంగా ప్రవర్తించాలి. లేకుంటే నా అయిష్టత కు కారణ భూతుడవుతాడు. M1 ఈ స్థితిని అక్కడ కొనసాగిస్తే ఎంతో చక్కగా తగినట్లు ఉంటుందని నేను అనుకుంటున్నాను. పూజ్య గురుదేవులు అవసరమైన స్థితి వెల్లడి చేశారు. అందులో శాంతి వర్షిస్తున్నది. ప్రజల ఆలోచనలు కూడా స్పష్టత లేక సందిగ్ధంగా ఉండ వచ్చును. తినడం త్రాగడంలో జాగ్రత్త తీసుకోవాలి. వార్షికోత్సవ సమయంలో అతడి మెదడుపై ఒత్తిడి ఉంటుంది. ఆ ప్రత్యేక పనిని మదన్ మోహన్ లాల్ కి నీవు (రామచంద్ర) అప్పగించు. రామచంద్రా నీవు వార్షికోత్సవ సమయమున హృదయానికి దిగి రావాలి ఎందుకంటే మెదడు పైన ఒత్తిడి లేకుండా ఉండాలి. పని సాఫీగా జరగవలెను. నీవు ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు ఉన్నత స్థితికి వెళ్ళవచ్చును. మత్తు దశను ఎప్పుడూ వదలరాదు. నేను అక్కడ నా పూర్ణ శక్తులతో ఉంటాను. నా ఉనికి అనుభూతి చెందడానికి మరియు నా ద్వారా పని జరిగేలా చేయడానికి కేవలం స్మరణ తో కూడిన భావనా అభ్యాసం అవసరం. “అంతిమ సత్యపు” స్థితి అక్కడ వర్షిస్తు ఉంటుంది.”

వార్షికోత్సవము మరియు అటువంటి పవిత్ర ఉత్సవాల సందర్భమున అందరూ పాటించవలసిన పవిత్ర సదాచారమునకు తోడ్పడే సూచనలు

1. అందరిలోనూ పరస్పర గౌరవం ఉండవలెను.

2 ఎక్కువ తక్కువ అనే ప్రశ్న ఉండరాదు.

3 ప్రతి వారు ఒకే తల్లి దండ్రుల బిడ్డలము అనే భావన అందరిలోనూ ఉండాలి.

4 ఒకరి కొకరికి అయిష్టత కలిగేట్లు మెలగ రాదు.

5 అనవసరమైన ప్రవర్తన విడనాడాలి.

6 మనస్సును ఒకేవైపు కేంద్రీకరించి జాగరూకతతో వుండాలి.

7 చర్చించడానికి, వాదానికి ఇష్టత ఉండరాదు. అవసరమైన విషయాలను, సమాచారం తెలుసుకోవచ్చు.

8 ఎవరి జ్ఞాపకం/స్మరణ కోసం ఈ ఉత్సవము జరుపబడుతున్నదో వారి స్మృతిని/స్మరణని పునరుజ్జీవంపచేయడమే ఈ వార్షికోత్సవం ప్రయోజనం.

9 ఎవరు ఎవరి శిష్యులు లేక గురువు అనే తలంపు ఉండరాదు. కృపా వర్షం సమంగా ఒకటిగా ఉండాలి.

మరింత వివరణ కోరినప్పుడు నిర్దేశము ఈ క్రింది విధంగా అవతరించింది: “బ్రిజ్ మోహన్ లాల్ మనకు అపరిచుతుడు కాడు. ప్రజలు అతని వ్యామోహంలో పడకుండా నా పై లగ్నం అయ్యేట్లుగా తగు చర్య తీసుకోవాలి. దీనిని సరిచేయడం నీ కర్తవ్యం. తనతో పోలిస్తే మరొకరికి ఎక్కువ శక్తి ఉందని తెలిస్తే అతను అతడివైపు ఆకర్షింప బడతాడు. ఆనంద రహిత స్థితి సృష్టించడం సరికాదు. M3 ఒక నిరుపయోగం. ఎవరికి అతని వద్దకు వెళ్ళడానికి ఇష్టం లేదు. ఒకరో లేక ఇద్దరో అతనంటే భయపడేవారు బహుశా వెళ్ళవచ్చు. అతనిని హాస్యం పట్టించడానికి కొంతమంది అతడితో కూర్చుంటారు. చాలామంది అతడు నన్నే (N1) కొడుకు

కనుక ఆయనకు ఆనందం కలిగించడానికి వెళ్తారు. అతని వద్దకు ఎవరూ ప్రాణాహుతి, కృప కోసం వెళ్ళరు. ఇదంతా చాలా వరకు మార్చబడుతుంది. నీకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.”.

01-08-1944:

ఉత్తర్వు : “M1 సరిపడా ఈదులాడాడని అతడికి చెప్పుము. ఆ నిర్దిష్ట బిందువు తెరువబడినది మరియు సూక్ష్మత పెరుగుతున్నది. ఇప్పుడు ప్రాణాహుతి అవసరం లేదనిపిస్తుంది. అతనికి పని ఇవ్వు; ఇదే అతడికి పూజ ధ్యానం! ఇప్పటివరకు సరిపడా చేశాడు. అతడు ఇతర సోదరులను కూడా సరియైన మార్గంలో కూడా నడిపించాలి. అతడు భావనా ప్రవాహాన్ని వ్యాప్తి చేయాలి అన్నివైపులా. ఒక్క విషయం మిగిలి ఉంటుంది. నీవు హృదయాన్ని పూర్తిగా తెరవడం చేయుము. నా యాత్ర కార్యక్రమంలో కొన్నిసార్లు అతడిని దర్శిస్తాను. ప్రస్తుతం ఇప్పుడు నేను అతనితో ఉన్నాను. నీ చేత ఈ పని చేయబడటం నాకు సంతోషంగా ఉంది. అది మదన్ మోహన్ లాల్ కు ధృవుని హోదా ఇవ్వడానికి సంబంధించిన పని. నాకు అవయవాలు లేవు. ఈ స్థితి నీవు ఇతరుల విషయంలో ఎంతో ఆలోచించుకుని ప్రసాదించాలి. నీలో ఆప్యాయత శక్తి ఎంతో ఉన్నది. నాలో కూడా ఈ లక్షణము చాలా ఉన్నది. కానీ నేను నియమ నిబంధనల గమనించడంలో చాలా నిర్దిష్టంగా ఉంటాను. నీ ఆప్యాయత వలన ఈ విషయాలు పెద్దగా లెక్క చేయను. ఆ ఆప్యాయత నీలోని ప్రతి అణువులోనూ చొచ్చుకొని ఉంది. దానిని నేను ఇంకా క్రమ యుతం చేయలేకుండా ఉన్నాను. ధృవుని హోదా పొందడం చతురోక్తులు విసరడం కాదు. ఇలాంటి శిక్షణ ఎవరూ ఇవ్వగలిగేది కాదు. ఈ సామర్థ్యము ప్రతివారిలోనూ గమనించ దగ్గది కాదు. ప్రత్యేక శక్తులు లేనంతవరకూ హృదయంలో ప్రకాశాన్ని జాగృతం చేయడం సాధ్యం కాదు. ఇంతకు ముందుగా నీవు దీనికై ప్రయత్నించావు. కానీ నీవు దీనిని పరిపూర్ణంగా చేయలేక పోయావు.

I. యొక్క పని మదన్ మోహన్ లాల్ కి అప్పగించబడింది. అతడు అతనికి ఇవ్వబడిన ప్రకాశానికి తగినట్లుగా పని చేయాలి. అతడు పని గూర్చి ఎంతో ఇష్టపడతారు. నేను ఇప్పుడు అతనితో చాలా పని చేయిస్తాను.

"నీ మహాపారిషదు స్థితి ఆరంభమైనది. పారిషదు దశ దాటబడినది. నేను నీకు చూపించిన పారిషదు వ్యక్తితో నీవు సంబంధము కలిగి ఉండాలి. నీవు అతనికి సూటిగా ఆదేశాలు జారీ చేయాలి. నేను ఆదేశాలు నీకు ఇస్తాను. నేను నీ ఈ స్థితిని ఇంకా కొన్నాళ్లు కొనసాగిద్దామను కొంటున్నాను. దానివలన మహాత్ముల లో నీ ఔన్నత్యము స్థిరపడుతుంది. ఈ దశ కంటెను నిన్ను నేను ముందుకు తీసుకువెళ్తాను. సందర్భాను సారము నీవు ఈ మహాపారిషదు స్థితికి తిరిగి రావచ్చును. మరియు ఇది నీ స్వంత ఇష్టత పై ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే ప్రాపంచిక విషయాలు ఈ స్థితి ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. నిన్ను ఆ వైపు అంత వరకు తీసుకు వెళ్లడానికి నా ప్రేమ యే కారణం. లేకుంటే ఈ హోదా భౌతిక దేహత్యాగం తర్వాతనే చేరగలవు. నా జీవిత కాలంలోనే నేను నీకు అంతా, ప్రతీదీ ఇవ్వదలుచుకున్నాను. ప్రతి మహాత్ముడూ ఇది చేయజాలడు. ఇది నా ప్రత్యేక పరిశోధన! ఈ దశ తర్వాత కూడా పరిమితి లేదు. నా జీవితకాలంలో ఈ బిందువులో చాలా ఈదులాట చేశాను. ఈ పరిశోధనల వలన మహాత్ముల ప్రశంసలు పొందాను. నేను కూడా నా ఇచ్ఛాను సారం మహాపారిషదు హోదాకు తిరిగి వస్తున్నాను. నాకు కూడా ఈ బిందువు వద్దకు తిరిగి రావడం నా అభీష్టము పైననే ఆధారపడి ఉన్నది. ఏ మహర్షి ఈ బిందువుకు ఆవల పోలేదు. హజరత్ మహమ్మద్ తరువాత 1000 సంవత్సరములకు వచ్చిన రెండవ పరిశోధకుని విషయంలో నేను మినహాయింపు చేస్తున్నాను. నీవు గాఢంగా కోరుకున్నట్లయితే నిన్ను నేను ఆపను. వంశ వృక్షములో నా పేరు తరువాత నీవు మహాపారిషదు నామము వాడవచ్చును. ప్రజలు ఇద్దరు వ్యక్తులు నీవు, నేను ఎలా దాదాపు కలిసి వస్తున్నారని ఆశ్చర్యపోతారు. దైవ సామ్రాజ్యము ఇరుకైనది కాదు మరియు నా కాలు కుంటి తనాన్ని అనుభవించడం లేదు - పర్షియన్ సామెత.

<u>స్వప్నావస్థలో శిక్షణ ఇవ్వడం గూర్చి:</u>

“నీ భావన మరియు ప్రయోజనములకు అనుగుణంగా కావాల్సిన వ్యక్తి యొక్క భావనలు అభివృద్ధి చెందాలని ఉద్దేశముతో సూక్ష్మదేహము పంపించబడాలి. స్వప్నం యొక్క విషయాలను ఏవైతే అల్లుతున్నవో ఆ అణువులను కలిగి యున్న సూక్ష్మదేహము పంపించడమే విధానం అయి ఉన్నది. దాని వెనుక ఉండి ప్రాణహుతి ఇవ్వాలి. చలనచిత్రలోవలే అవే దృశ్యాలు తెరపై ప్రచురింప బడతాయి. కానీ ఇవన్నీ ధైర్యము సంకల్పాల పై ఆధారపడి ఉంది. ప్రతి వారు దీనిని నిర్వహించలేరు. ధైర్యము, సంకల్పము లేనంత కాలం విధానాలు సరిగ్గా పని చేయజాలవు. విధానాలు పరికరాలు ప్రభావాన్ని వేగవంతం చేయడానికి ఉన్నాయి. అవి ప్రయోజనాన్ని సాధించడానికి సహాయకారులు.

**ఎప్పుడైతే ఒక వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక శిక్షణ ఆరంభమవుతుందో మొట్టమొదట హృదయ బిందువు తీసుకోవాలి. అతనిని అక్కడ తగినంత ఎక్కువ కాలము ఉంచబడాలి. అతడు తనకు తానుగా ఆ బిందువును దాటుటకు మార్గదర్శి సహాయంతో పైకి వచ్చేవరకు సాధ్యమైనంత వరకూ అతనిని ముందుకు తీసుకుని వెళ్ళరాదు.**

ఇది అతని పునాది పీఠం స్థిరంగా ఉండేట్లు చేస్తుంది. పతనం యొక్క అవకాశం అనుమానం దాట పడుతుంది. ఆ విధంగా అతడు దివ్య ప్రసరణ యొక్క ఆకర్షణ మిరుమిట్లు కాంతిని ఆనందిస్తాడు. అది అలా ఇంకా ముందుకు వెళ్ళి నప్పుడు. తేజోహీనం అవుతుంది. అలా తర్వాత ఊహ మాత్రమే మిగిలి ఉంటుంది. మరియు చివరికి ఇది కూడా వెళ్ళిపోతుంది. అలా చేయడం వలన అనగా హృదయ బిందువు వద్ద ఎక్కువ కాలం ఉంచడం వలన అతడు చాలా ఆనందము పొందేట్లు చేయడం జరుగుతుంది. అందువల్ల మనః ప్రవృత్తి చంచలత్వం పొందడం దాట బడుతుంది.”

దాని గురించి ఎలా తెలుసుకోవాలి అన్నదానికి పూజ్య గురుదేవులు నిర్దేశము కొనసాగిస్తూ: “ఎప్పుడైతే జిజ్ఞాసువు దాని ముందు కన్నా సూక్ష్మమైన ఒక స్థితిలో పైకి

రావడం ఆరంభమవుతుందో  అది అప్పుడు తరువాత బిందువు తెరవడానికి సంకేతంగా తీసుకోవచ్చును.

నీవు అవగాహన చేసుకున్నట్లుగా ఇది 'హృదయం' సామాన్యమైన బిందువు కాదు. చాలామంది పెద్ద పెద్ద ఋషులే దానిని దాట లేక పోయారు. దానిపైన పరిపూర్ణ యాత్ర అనేది చాలా అరుదైన వారి అదృష్టానికి గానీ రాదు. మన సంస్థలో ఈ బిందువును ఒక ఛాయా మాత్రపు ప్రతిబింబంలా తెరవబడతాయి. కానీ అక్కడ నెలకొని యాత్ర చేసే సామర్థ్యం ఎవరిలోనూ కానరావడం లేదు! నిలదొక్కుకోవడం అనేది రానంత కాలము పరిపూర్ణ ఆధిపత్యము సంపాదించలేరు. దీనికి దీర్ఘకాలము అవసరం అవుతున్నది. దీనికి సన్నిహితంగానే ధ్రువ లేక స్థిర ధ్రువ నక్షత్రం స్థితి ఉన్నది. ఇప్పుడు నీవు ఇది ఎంత గొప్ప బిందుపై ఉన్నదో అంచనా వేయుము. ఇప్పుడు నీకు నేను ఈ విషయాలు చెబుతున్నాను, కాని నేను నీ విషయంలో మినహాయింపు చేస్తున్నాను.

***"భౌతిక (పిండ) అస్థిత్వపు అధో ప్రాంతంలోని తక్కిన బిందువులు దీని అంతటి విశాల విస్తృతిని కలిగి ఉండవు మరియు అంత ఎక్కువ కాలము అవసరం లేదు.  ఆ బిందువులు అన్ని హృదయంతో అనుసంధింపబడి ఉన్నాయి. మొత్తం ఛాతీని హృదయంగా తీసుకో. ఎందుకంటే అది ఒక్కటే అన్ని పిండ భౌతిక శక్తుల నిర్వహణ మరియు పెరుగుదలకు నెలవై ఉన్నది. దాని యొక్క నిర్వహణ ఆగిపోయినదంటే ఒక్క క్షణములో జీవ రహిత స్థితి ఉంటుంది.***

అన్ని రకాల అర్పణలకు పవిత్ర బలిపీఠము ఈ హృదయర్పణమే అని సరిగ్గా తరచి చూస్తే వెల్లడించ బడుతుంది. ఈ బిందువును కనుక ఒక ప్రక్క వదిలివేసిన లేక స్పృశించకుండా ఉన్నా, ఇతర బిందువుల వద్ద ఔన్నత్యము బలహీనంగా ఉంటుంది. మన సంస్థ లో ఈ బిందువుకు(హృదయపు అలౌకికత్వమునకు) చాలా గొప్ప విలువ ఇవ్వబడినది. దీనిని సామాన్య బిందువుగా తలంప రాదు. ఒక పథకం సహాయంతో మీకు ఇవ్వబడిన ఈ విధానము ఎప్పుడు సత్వర ఫలితాలు అవశ్యకమో అప్పుడు

వినియోగించాలి. కానీ జిజ్ఞాసువు కి తనంతట తానే నీ సహాయం కొంత తీసుకుని పైకి వచ్చే అవకాశం ఇవ్వడం ఉత్తమం. ఇతర బిందువుల విషయంలో అంత అవసరం లేదని నేను అనుకుంటున్నాను. ఇప్పటి నీ స్వీయ స్థితి 'హృదయపు అత్యున్నత దశ'. మిగతా అన్ని ఔన్నత్యపు రూపాలు తమ స్థితి తమ వరకే పరిమితమయ్యేట్లు ఉంటాయి. ఇది హృదయపు అలౌకికత్వము మాత్రమే ప్రతి ఇతర ఔన్నత్యమునకు తోడుగా ఉంటుంది. హృదయం వృద్ధి చెందుతూ ఉంటే అది అలా ముందుకు పోతూ మనస్సును వెనకనే వదిలి వేస్తుంది. దీని అర్థమేమిటంటే 'హృదయం అభివృద్ధి చెందుతూ తన అసలు పవిత్ర లక్షణమును పొంది మాయ అని పిలువబడే అనవసరపు అస్తిత్వపు అన్ని పొరలను విదుల్చుకొని ఆ వ్యక్తి అంతిమ దశను ఆచరణకు తీసుకున్నప్పుడు మనస్సు యొక్క ఒత్తిడి తగ్గుతు ఉంటుంది.' పావన పుణ్య గోళ ప్రాంతము లో శోభ కాంతులు ప్రసరించేది ఈ హృదయములో మాత్రమే. అది ఇంకా అతీతంగా కూడా వెళ్తుంది. ఇతర అన్ని ఔన్నత్యాలు గమ్యాన్ని చేరడానికి సహాయ పడవు. అభ్యాసి ఎక్కడకు చేరినా హృదయం ద్వారా మాత్రమే చేరగలడు. ఎప్పుడు ఇది 'పరమాత్మ' చేరిక వరకు ప్రభావితం అవుతుందో అప్పుడు అది కోల్పోవ బడుతుంది. నేను హృదయం అనే పదం వాడటం లో అర్థము మాంసపు ముద్ద అని కాదు. అది హృదయం లోనికి అన్ని ఇతర ఔన్నత్యాల సారాన్ని కలిగి ఉన్న ఔషధ మిశ్రమంలాంటి తేబడిన ఏదో ఒకటి.

ఎప్పుడైనా నీవు ఎవరికైనా శిక్షణ ఇచ్చినట్లేయితే నీవు బలాన్ని హృదయానికి మాత్రమే వినియోగించాలి. బలాన్ని వినియోగించాలి అనే భావ వ్యక్తీకరణలో నా ఉద్దేశంలో ఎవరి హృదయాన్ని నీవు ఒత్తిడి చేయమని కాదు. పరమాత్మను చేరిన తరువాత ఇది హృదయం కోల్పోవ బడుతుంది. కానీ దానిని కోల్పోవడం అంటే ఏమిటో నీవు నా దశకు వచ్చిన తరువాత తప్పక అవగాహన చేసు కుంటావు. అక్కడ సర్వము లయం చెందుతుంది. నీవు ఇంకా ముందుకు వెళ్ళిన తరువాత నన్ను అడగవచ్చును. అక్కడ ప్రశ్నించడం అనేది పూర్తిగా అవకాశాన్ని కోల్పోతుంది. నీవు దానిని ఇలా అర్థం చేసుకోవచ్చును: ప్రేమ అసలైన విషయము. కానీ దాని విధానాలు, మార్గాలు బేధము కలిగి

ఉన్నవి. పద్ధతులు ప్రేమను క్రమయుతం చేస్తాయి. మరియు దాని స్వరూపాన్ని మారుస్తాయి.

"క్షుద్రప్రయోగం(చిష్టియాఖడ్గాలు)" గూర్చి పూజ్య గురుదేవులు లాలాజీ ఇలా సంభాషణ కొనసాగించారు:

“వీటన్నింటి నుండి రక్షణ పొందడం అనేది ‘గురుదేవులు శక్తి’ నాలో అంతటా చొచ్చుకొని ఉన్నది. ఈ దుష్ట శక్తుల ప్రభావం నాపై ఏమీ ఉండదు అనే దృఢ సంకల్పమును కలిగి యుండటములో ఉన్నది. మొట్ట మొదటి నుండి ఈ భావన స్వీకరించినట్లయిన, అనగా గురుదేవులు వద్దకు వచ్చిన ప్రథమ క్షణము నుండి ఈ భావన కొనసాగిస్తే అప్పుడు అటువంటి ఆయుధాల ప్రభావము ఏమి లేనంతటి శక్తి సృష్టింప బడుతుంది. అంతేగాక ఆ ఆలోచన అవసరమూ సర్వవేళలా ఉండదు. ధృడ విశ్వాసమే ఈ విషయంలో అవసరమైనట్టిది. మరియు దాని పరిపక్వత ఆవశ్యకము. గురుదేవులు యెడల విశ్వాసము ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఈ ప్రశ్నలు మదన్ మోహన్ లాల్ చేత ముందుంచబడ్డాయి మరియు అతడు ముఖ్యంగా రక్షణ గూర్చి ఆలోచనలు పెంపొందించు కుంటున్నాడు. అతని ఆలోచనలకు ఇదే సమాధానము.”

“అతడు(M1) ఇప్పుడు ఇంకా అడుగుతాడు ఎలా విశ్వాసము పరిపక్వము మరియు రూఢి ఎలా చెందుతారు అని? దీనికున్న ఒకే ఒక సమాధానం ఇది సాధకుడు పొందినట్టి ప్రవృత్తి లేక సంస్కారము మరియు మార్గదర్శకుని సహాయము. ఎప్పుడు సాధకుడు తన గురుదేవుల యొక్క జీవిత విధానం చూస్తాడో మరియు అలా సరిగ్గా ప్రవర్తిస్తాడో అప్పుడు సాధకునిలో విశ్వాసము పరిపక్వత చెందడం ఆరంభమవుతుంది. ఒకవేళ అందరూ దీనిని అనుసరిస్తే అందరూ విజయులు కాలేరు. ప్రతివారు రక్షణ శక్తిని తమలో ఉన్న విశ్వాసానికి తగినట్లుగా కలిగి ఉంటారు. అది పూర్తిగా వ్యక్తి యొక్క ధైర్యము పై ఆధారపడి ఉన్నది. మరియు ప్రేమ అత్యవసరమైన విషయం. మన సమాజములో ప్రేమకు ప్రాముఖ్యము నొక్కి చెప్పబడినది. దీని వలన స్వీయ మరపు స్థితి వృద్ధి చెంది దాని వెనుక నున్న శక్తి

నెలకొనేట్లు చేస్తుంది. తనకు చెందని ఇతర వర్గపు వారి గూర్చి మూఢమైన అయిష్టత హృదయపు దౌర్బల్యానికి గుర్తు. ఎవరు ఈ లోపాన్ని పెంపొందించు కుంటారో అతడు హృదయం బిందువు నుండి పతనం చెందిన వాడిగా గ్రహింపుము. అతని అభివృద్ధి చెల్లాచెదురు అయిపోతుంది."

పైన చేసిన వ్యాఖ్యానము దృష్ట్యా పూజ్య A1 విషయం ప్రస్తావిస్తూ పూజ్య లాలాజీ M1 కు ఇలా ఆదేశించారు " ఈ సంస్కృతిని కూడా దృష్టి లో పెట్టుకుని నీవు జాగ్రత్త వహించాలి. ఈ సభ్యత గూర్చి నీవు కూడా జాగ్రత్త వహించాలి!"

**తరువాత వారు మామూలుగా తన నిర్దేశాన్ని కొనసాగిస్తూ:**

"నేను నీకు వాయువు పై అధిపత్యాన్ని ప్రసాదించాను. దీని తర్వాత అద్భుతాల, మహత్యాల వంతు వస్తుంది. నేను నీకు మహత్యాల సముహమూ పూర్తిగా భద్రపరిచాను. నీ ఆరోగ్యము ముందుగా పుంజుకో నిమ్ము. అప్పుడు ఇవి అన్నీ ఒక్కసారిగా నీకు బదిలీ చేస్తాను. నేడు 'పరిషదు' స్థితి పూర్తిగా దాటిన తర్వాత నీవు మహాపారిషదు స్థితి ప్రవేశించి అందులో కొంత భాగాన్ని యాత్ర చేశావు. రేపటికి నీవు దానిని పూర్తి చేస్తావు. మరియు ఆ మర్నాడు నేను నిన్ను పరమాత్మతో అనుసంధానము చేస్తాను. అప్పుడు అందులో ఈదు లాడుతూ ఉండవచ్చును. అప్పుడు ఏమిటి ఎప్పుడైతే ఇద్దరు పిచ్చివాళ్ళు కలిసి మెలిసి కూర్చుంటారో అప్పుడు అది చక్కని స్నేహాన్ని తోడును సమకూరుస్తుంది. ఇది ప్రపంచంలో మొదటి ఉపమానం అవ్వాలి.

మదన్ మోహన్ లాల్ ప్రశ్న: మేము ఎవరినైతే మాకు మేము పరమాత్మ అంతిమ తత్వంలో లయమైనామో తత్ తో లయమైనట్లేనా....

జవాబు: పరమాత్మ యొక్క స్థితి ఇప్పటి ప్రస్తుత స్థితి కన్నా చాలా ముందుగానే ఆరంభమవుతుంది. చాలామంది పెద్ద పెద్ద ఋషులు ఎన్నడూ ధృవతార స్థితిని పొందలేదు.

కానీ పరమాత్మతో అనుబంధాన్ని పొందారు. నీ యొక్క స్థితి ధృవ స్థితి ని చేరక ముందే వ్యవస్థీకరించ బడినది. నీలో అంతిమ స్థితి యొక్క మంచి స్థితి నీలో ఉంది. (M1 లో).

2-8-44:

ఉత్తర్వు: "నా ఇంటి బాధలు నాకు మాత్రమే తెలుసు. తల గోడకి కొట్టుకుంటే ఏమి వస్తుంది? దానిని తపము. లేక పూజగా భావించి వీటన్నింటి నుండి నివారణ - సిగ్గు వదిలేయడమే. చాలామంది ఋషులు దానిని పొందాలని కోరుకున్నారు. కానీ దానిని పొందలేదు. అది ఒక దివ్య బహుమతి. నీ ధర్మపత్ని యొక్క ఉదాహరణ అందరి ఋషుల జీవిత భాగస్వాముల కంటే అతీతంగా ఉన్నది. కానీ ఆమె చరమాంకం బాగుండాలి. ఆమె విముక్తియై వెళ్లిపోవాలి. ఆమె ఆధ్యాత్మికత లేని స్త్రీ-కాదు.

M1 ప్రశ్న: "నా భార్య తన తండ్రిగారి స్థలములో నివసిస్తూ ఉన్నది. ఆమెను భక్తికి అంకితము చేయాలని నేను కోరుతున్నాను. కాని ఆమె అలా చేయదు."

జవాబు: "ఆమె వలననే నీవు అలాంటి స్థితిని పొందావు ఆమె ప్రవృత్తి కరుకు గాను మరియు కష్టాలు కలిగించేదిగా ను ఉండకపోతే నీవు ఇలా నాకు కేంద్రీకరింపబడి ఉండే వాడివి కావు."

ఆదేశము: "మదన్ మోహన్ లాల్ హృదయం నేడు వికసింప చేయుము.

అలా చేసిన తరువాత అతని స్థితి అతనిని కప్పి వేసింది.

***పూజ్య గ్రాండ్ గురుదేవులు లాలాజీ:***

"అలా చేసిన తర్వాత స్థితిని శాశ్వతం చేయుము."

3- 8 -44

నీవు మహాపరిషదు హోదాను నిన్ననే దాటి ఉన్నావు మరియు పరమాత్మతో నీ సంబంధం నిన్ననే స్థిర పరచబడినది. నీ స్థానము వ్యవస్థీకరించబడినది. నేను కూడా సన్నిహితంగా ఉన్నాను. నీకు దక్షిణ హస్తము వైపు స్థానము ప్రసాదించబడినది. నీవు ఈదు లాడాలని అడుగబడ్డావు. కాని నీవు సర్వస్వము నాకు వదిలి వేశావు కనక నేను

దృష్టి కలిగి యుండి నీకు ప్రాణాహుతి ప్రసాదించెదను. నేను మాట ఇచ్చి ఉన్నాను. నిన్ను ఆ బిందువు వద్ద లయం అయ్యేట్లు చేస్తాను. ఈనాటి నీ మంచి అదృష్టమును ఎవ్వరూ అంచనా వేయలేరు. నేను నీ స్థితి గూర్చి ఇలా మాత్రమే చెప్పగలను. “నా హృదయానికి తెలుసు. నాకు తెలుసు నా హృదయానికి మాత్రమే తెలుసునని.” నీవు ఒక ప్రశ్న వేస్తున్నావు దానికి జవాబు ఏమిటంటే అసలు స్థితి (బాకా) మరియు తత్ మాత్రమే అయిన దానిలో సరళమైన శాశ్వత జీవనము ఉంది. అన్ని స్థితులు అచ్చటనే ముగుస్తాయి.

<u>M1 ప్రశ్న:</u> “అసలు స్థితి (బాకా) అంటే ఏమిటి?”

<u>జవాబు:</u> “అది ఒక స్థితి పూర్తిగా వివరణకు అతీతమైనది. పథకం వెల్లడి అయింది. పథకం ఇది మాత్రమే అవగాహన చేసుకోబడుతుంది. ఉదాహరణకు శరీరము ఆత్మ ఉన్నది. శరీరము ఘనమైనది మరియు ఆత్మ సూక్ష్మమైనది. దాని రుచిని ఆస్వాదించ వచ్చును కాని ఎన్నటికీ నిర్వచింపబడదు. మదన్ మోహన్ లాల్ అంతగా కోరుకున్నట్లయితే నీవు దానిని ప్రయోగ పూర్వకంగా చూపించ వచ్చును. అతనిలో కూడా స్థితి ఉన్నది. ఈ స్థితిలో మనస్సు చాలా తెరువబడినట్లు (విశాలత) అనిపిస్తుంది. దశలు ఉన్నంత కాలము లయత్వము (ఫానా) మరియు శాశ్వత జీవనము (బాకా) ఒకదాని తరువాత మరొకటి వస్తూనే ఉంటాయి.

కోల్పోవబడటమే లయత్వమని పిలవ బడుతున్నది. మరియు ఇది ప్రతి బిందువు వద్దను వస్తుంటుంది. అది అవగాహనకై నీరు మరియు ఆవిరి ఉదాహరణ తీసుకోవచ్చు. ఆవిరి ఇంకను సూక్ష్మము చేయబడితే అప్పుడు అది శాశ్వత జీవనములో శాశ్వత జీవితము - బాకా దర్ బాకా.

M1 ను అడుగుము ఇప్పుడు అతడు అవగాహన చేసుకున్నాడేమో చూపించబడిన స్థితి? మదన్ మోహన్ లాల్ చేత తప్పక అవగాహన చేసుకోబడి యుండాలి. దీనిని కనుక ఇంకా లోతుకు తీసుకు వెళితే అది తర్వాత బిందువు యొక్క లయత్వము అవుతుంది. ఈ గొలుసు ఇలా వెళ్తూనే ఉంటుంది. ఈ విషయంలో మొదట మదన్ మోహన్ లాల్ ఏదైనా

అడగవలసి ఉన్నదా ? అతడు ఈ విషయం అడుగుటలో చాలా మంచి పని చేశాడు. ఇది చాలా మంది ప్రజల మనసులలో కదలాడుతుంటుంది. కాని నాకే పరిమితం చేసుకుని లేదు. నేను అది అందరికీ లభ్యమయ్యేట్లు చేయడం నా జీవితకాలంలో చేయలేక పోయాను. మరియు నేను అది ఇప్పుడు జరుగవలెనని కోరుకుంటున్నాను.

ప్రశ్న: "నేనిప్పుడు ఆవేదనను అనుభూతి చెందడం లేదు."

జవాబు: "కలయికలో ఆ వేదనకు స్థానం ఎందుకు ఉంటుంది ? నీ చేత ప్రవేశ పెట్టబడిన మార్పు ఈ కొద్ది చేర్పు కూడా చేయము. ఎప్పుడు రూపం హృదయం నుండి మాయం కావడం ప్రారంభ మవుతుందో అప్పుడు ఈ భావన వ్యక్తి తన శరీరమే 'గురుదేవులు శరీరముగా' తలచడం అభ్యాసానికి తీసుకోవచ్చును. దీనికి ముందుగా అభ్యాసి సరిగ్గా భావన చేయలేక పోవచ్చును. నీకు ఇష్టమైతే ఆరంభము నుండి భావనను స్వీకరించడం అనే విధానము చెప్పవచ్చును. కానీ ఆ విషయంలో జిజ్ఞాసువు యొక్క సంబంధము సూటిగా ఉంటుంది. అలాంటి జిజ్ఞాసువులు ఏమైనా గాని అరుదుగా గాని లభింపరు. అలాంటప్పుడు గురుదేవులు యొక్క ఆదర్శములను నొక్కి చెప్పడం అవశ్యకమై ఉంటుంది. అప్పుడు అతనికి సహాయం లభ్యము కావచ్చును. ఇక్కడ  గురువు యొక్క రూపం పై ధ్యానము యొక్క వివిధ దశల గూర్చి చెప్పబడినది.

ప్రశ్న: మృతి సమయంలో ప్రాణాహుతి ఎలా ఇవ్వాలి.

జవాబు: "నా చేత పూర్తి దశ అతనికి తీసుకురాబడుతున్నది అనే భావన ధృఢంగా ఉండాలి. వ్యవస్థ లోని అన్ని బిందువులు ఒక్కసారిగా తెరచి ప్రాణాహుతిని ఒక్క నిముషము పాటు పూర్ణ శక్తితో ఇవ్వాలి. మరియు చివర్లో భావనాపొర చింపి వేయబడాలి. [ఈ బిందువు అనగా హృదయపు ఔన్నత్యపు కేంద్రము అనగా మెదడులో ఎక్కడైతే భావనలు నెలకొని ఉంటాయో అది నా చేత ఇంతకు పూర్వమే సూచింపబడి ఉన్నది. మరియు అది హృదయపు బిందువు కూడా అయి ఉన్నది.]

హృదయపు భావనల పొర మొదట త్రెంచి వేయబడి, ఆ తరువాత కూడా ప్రాణాహుతి ఇవ్వవచ్చును. విధానము ఆయా నిర్దిష్ట వ్యక్తుల స్థితులను బట్టి అనుసరింపవచ్చును. భావనల పొర ఛేదింప నంతవరకు విముక్తి ఉండజాలదు. మరియు ఇది ప్రతివారితో అయ్యే పని కాదు. ప్రాణాహుతి ఇవ్వడం వలన నిస్సందేహముగా మంచి ప్రభావం ఉంటుంది. అది తనతో దానిని  మోసుకొని పోతుంది. అది తరువాత జన్మలో పరిపక్వము చెందుతుంది. ఆ స్థితిలో కొన్ని బిందువులు దాట బడినట్లయితే అప్పుడు మరుజన్మలో ఆ బిందువులకు అతీతంగా అభివృద్ధి ఆరంభం అవుతుంది. ఆ బిందువులపై చాలా సామాన్య దృష్టి సరిపోతుంది. ఈ పని అంతా ఒక్క నిమిషం కంటే ఎక్కువ సమయం పట్టదు. ధైర్యము ఆధారిత అవశ్యకతగా మిగిలి ఉంటుంది. మరణ సమయంలో ప్రత్యేక ప్రాణాహుతి  ఏమీ అవసరం లేదు. విధానము ఇలాగే ఉంటుంది. సత్వరత మరియు బలయుతము మాత్రమే సృష్టింపబడాలి.

"N1 కి ఎన్నడూ హృదయపు భావనా పొరలను ఛేదించు సామర్థ్యము లేదు అతడు ప్రాణాహుతి మాత్రమే ఇవ్వగలడు."

M1 నేరుగా పూజ్య గురుదేవులు గారివైపు ప్రణమిల్లి : "నేను మీ సహాయము ద్వారా పొరను త్రెంచగలనా ?"

<u>జవాబు</u>: "అవును. ధైర్యమే ఆధారిత ఆవశ్యకము."

(ఇక్కడ ధైర్యమే ఆధారిత ఆవశ్యకము అనునది పూర్తిగా అవగతము కాలేదు. అందువలన తరువాత దాని గురించి విశదీకరించడ మవుతుది)

<u>నిర్దేశము ఇంకా కొనసాగుతూ:</u>  "N1 ఎన్నడూ ఈ సామర్థ్యం కలిగి ఉండలేదు. అది నేను నీ కోసం భద్రపరచి ఉంచాను. నీ గురించి ఈ విషయాలన్నీ నేను వ్రాసి ఉంచాను. నేను నీకు ఏ విధమైన శిక్షణ ఇచ్చానో అన్నది భవిష్యత్తులో  ఎవరో ఒకరు అవగాహన చేసుకొనవచ్చును. ఇవి ఊరకే ప్రశంసలతో చెప్పే పలుకులు కాదు. ఇవి పచ్చి నిజాలు. నా సామర్థ్యము

అప్పుడు ప్రజల గ్రహింపుకు వస్తుంది. ఎవరు నన్ను గుర్తించలేదు. ఎవరూ నన్ను గుర్తించడానికి ప్రయత్నం చేయలేదు కూడా!

ప్రశ్న: జీవన మోక్షము అంటే ఏమిటి ?

జవాబు: "నీ స్థితి. ప్రస్తుతము ఉన్న దాని కంటే ముందు ఉన్న స్థితి జీవన మోక్ష స్థితి. నేను ఆ స్థితిని అప్పటికే నా జీవితకాలంలో సృష్టించుకున్నాను. నీవు ఇప్పటికే కర్మ ఫలితముల నుండి విముక్తి నొంది ఉన్నావు. అది మాష్టరు స్వీయ రూపంపై ధ్యానము  చేయడం వలన లభించిన బహుమతి. నీలో కృశింపబడిన ఈ లయత్వ స్థితి నుండి నేను నిన్ను క్రిందకు తీసుకెళ్తాను. లేకుంటే నీవు నా పని చేయ జాలవు. నీవు ఆ దశ యొక్క సౌరభము పొందుతూనే ఉంటావు. దశను శాశ్వతమైనది గా భావించు. నీవు స్వీయ అధిపత్యం కలిగి ఉంటావు. లయత్వము నెలకొని ఉన్నది.

సమర్పణ: మదన్ మోహన్ లాల్ విషయంలో నేను ఎప్పుడూ సునిశితత్వాన్ని తెరవవలెనని ప్రయత్నించానో అప్పుడు నేను అతని మెదడులోఒక విధమైన పెళుసు నరాన్ని అనుభూతి చెందాను.

జవాబు: "అది నస్టే యొక్కపని లక్షణం. అతడికి(M1) కి ఎన్నో కుదుపులు ఇవ్వబడినవి. అందువలన అది పెళుసు కెక్కినది. ఇప్పుడు నీవు అది సరి చేశావు. కాని అతని(N1) జీవితం ఇక మిగలడం లేదు లేకపోతే నేను అతడి (N1) నరాన్ని కూడా పెళుసు చేయమని నిన్ను ఆదేశించే వాడిని."

04-08- 44

ఉత్తర్వు: "నా ఆదేశాల మేరకు నీవు నీ గ్రాండు గురుదేవులు తో సూటిగా అయిన సమాచార సంబంధము నెలకొల్పుకున్నావు. ఆ సంబంధములో ఆయన నీకు తగిన ఏర్పాట్లు చేశారు. నన్ను పూర్తిగా నీకు వదిలారు  దాని అర్థం ఏమిటంటే ఇక నుండి నీవు ఏది కోరుకుంటే నేను అదే చేస్తున్నాను."

“నేను వినాశన కార్యక్రమములో సూటిగా పాల్గొంటున్నాను. నష్టే పూర్తిగా తలక్రిందులైనాడు. కానీ ఇతడు ఏదీ వినుటకు సిద్ధంగా లేడు. నే నిప్పుడే ఉదయం 11 గంటలకు అతడిని సూటిగా హెచ్చరిక చేశాను. కానీ అతడు గర్వముతో తనను తాను కోల్పోయాడు. అందుకే వినలేదు. నేను నా పని ప్రారంభించాను.”

**“పూజ్య గ్రాండు గురుదేవులు:**

“N1 ఎవరినైతే నేను కేవలం ఒక ఆట వస్తువుగా భావించానో ఆతను నా ఆధ్యాత్మిక సంతానాన్ని పాడుచేయడానికి చేయని కృషి అంటూ లేదు. నేను స్వతంత్రుడను. పని అంతా నీ గురుదేవులు కు ఇచ్చి వేశాను. ఆయన జాలి కరుణలకు ఉదాత్త మైన ఉదాహరణ. వారి కంటే ఉన్నత మైన ఉదాహరణ ప్రేమకు లేదు. శాకాహార వంటకము పుట్టగొడుగులది నీ గురుదేవులు ఇంటి వద్ద నేను తీసుకుంటూ ఉండేవాడిని. కాని నీ ఇంటి దగ్గర తీసుకోలేదు. అందువలన అది రెండు చపాతీలతో పాటు ఏర్పాటు చేయుము. నీ వద్దకు నా రాక అప్పుడప్పుడు జరుగుతూ ఉంటుంది. ఇహ ఇప్పుడు నేను వెళుతున్నాను. పూర్తిగా నమ్మకము పెట్టుకో నీ పూజ్య గురుదేవులు నీ వద్దకు వస్తున్నారు. నా కర్తవ్యము అయిపోయింది ఇహ.”

“M1 తన స్థితిని సామాన్యమైనదిగా భావింపరాదు. అతని నాలుక ప్రభావాన్ని సంపాదించినది. పంచ రూపముల సూక్ష్మత అనగా అధో పిండ ప్రాంతపు సూక్ష్మత మరియు తలలోని కొన్ని బిందువులు సమత్వ దశకు వచ్చాయి. హృదయం వికసించినది. గృహము కుటుంబము మరియు పిల్లల రక్షణ ఈనాటి నుండి వార్షికోత్సవము వరకు అతనికి అప్పగించబడినది. అతడు ఈ పని నిరంతరం చేస్తూ ఉండాలి. అతడికి మరల మరల ఇది గుర్తుకు తీసుకు రావాల్సిన పనిలేదు. నీవు అతడికి స్వప్నావస్థలో ధృవాధిపతి దశనుండి ప్రాణాహుతి ప్రసారం చేశావు. నేను నిన్ను అక్కడ ఆపివేశాను. దాని ప్రభావము వెళ్ళినది. నీ ప్రాణాహుతి ఎన్నడూ తగిన ప్రభావం లేకుండా ఉండదు. తగిన జాగ్రత్త మరియు అదుపు తీసుకోవాలి అంతే. ఆ బిందువు తెరవబడటం నాకు అభీష్టమే మరియు నేను ఈ

ప్రభావమునకు మాట కూడా ఇచ్చి ఉన్నాను. ఆస్థితి మదన్ మోహన్ లాల్ ను ఆవరించింది. తక్కిన ప్రతినిధులు వారసులు నిన్ను అనుసరించినట్లైతే వారు కూడా త్వరగానే లేక తర్వాతనే ఈ దశ పొందగలిగి ఉండేవారు. రెండవ ఆదేశము వచ్చేవరకు మదన్ మోహన్ లాల్ S....లేక E... లేక ఫతేఘర్ మినహా ఎక్కడ జరిగే వార్షికోత్సవమునకు అయినా హాజరు కావాల్సిన అవసరం లేదు. అతడు ఆనందంగా ఉండాలి. అతడి కష్టాలు సులభంగా పరిష్కారం కావాలని మరియు అతడు ఓ తారలా ప్రకాశించాలని నేను దీవిస్తున్నాను."

"S1 ముక్కులో తాడు లేని ఒంటె. అదుపులో లేనట్లుగానే అవుతున్నాడు. నేను చతుర్భుజి సహాయ్ ను అదుపు చేసాను. అతని అసభ్యతకు ఇది శిక్ష. నా సంతానం అంతా అలాంటి ప్రజలతో నిండిపోయింది. కొద్దిమంది మురిగి పోయిన గుడ్లువలె అయ్యారు. నేను ఎవరినైతే ఘనుడుగా చేశానో అతడే ఘనుడు మరియు అతడు వారి స్వంత సోదరుడు. N1 గురించి ప్రజలు ఎన్నడు అలాంటి భావనను ఇవ్వలేదు. నిస్సహాయత వలన ఒకరు అతడిని వీడిపోయాడు. కొంతమంది అతని బెదిరింపులు తిరస్కారాలు వలన దూరమైనారు. వయసు వలన పెద్దరికాన్ని ఆధ్యాత్మికత కట్టుబెట్టదు. అతి పిన్న వయస్కుడు మహా ఘనుడు కావచ్చును. కానీ ఎవరికి ఇదంతా చెప్పేది. అందరూ తమ చిన్ని చిన్ని అహంకారపు కోర్కెలతో మునిగి ఉన్నారు. కొందరు తమ స్వీయ సమర్థతను చూసి మురిసిపోతారు; మరి కొందరు తమతో ఉన్న అనుచరుల సంఖ్యను చూసి సంబరపడతారు. అందరూ 'సత్ పదార్థము' లేని వారైనారు, ఎవరు దానిని ఇంకా రుచి చూడలేదని అనే భావన సరియైనదే! మదన్ మోహన్ లాల్ మినహాయించి మిగతా నా వారసులు బొమ్మలతో ఆడుకొని సంతోషించే పిల్లల వంటివారని నేను వర్ణించాల్సినది. అందరూ తమను తాము వైరాగ్యులము, భక్తులము, ఆస్తికులము అనుకుంటున్నారు. కానీ వారిలో ఎవరు అలా లేరు. వీటికి సంబంధించినవి అన్నీ ఆయా సమయాల్లో వెలుగులోకి రావాలి. నా వారసులు, ప్రతినిధులు మొదట సరిచేయబడి నీ పనికి సహాయకారులుగా అవ్వాలని నేను కోరుకుంటున్నాను. కానీ ఫలితాలు వ్యతిరేకముగా మారుతున్నాయి. నేను నా జీవిత

కాలంలోనే నిన్ను వెల్లడి చేయడం నిన్ను నా ప్రతినిధిగా ప్రకటించడమే జరిగితే ఈ వారసులు తమ స్వంత ముఠాలు పెట్టడంలో నిమగ్నమై ఉండేవారు. నేను అవసరానికి తగినట్లుగా వారిని ప్రశిక్షకులుగా చేశానని వారెన్నడూ తలంప లేదు. నా గురుదేవులు యొక్క ఆదేశములనే ఘనమైన ప్రభావము కింద నేను ఉన్నాను. మరియు వారు శిక్షకులు, వారసులు దాటవలసిన అవసరం ఉన్నట్టి దశలు మరియు బిందువులను తొందరపడి దాటించలేదు. ఫలితము ఇక్కడ మన ముందు ఉన్నది. అంతేగాక ఏఏ దశలు లేక బిందువులు నేను వారిని దాటించానో, పెంచడానికి బదులుగా N1 వారిలో తగ్గించాడు."

<u>05-08-1944:</u>

<u>ఉత్తర్వు :</u> "B9 కు శిక్షణ ఒసంగుట ప్రారంభించుము. K1 మంచి స్థితిలో ఉన్నాడు. ఇంకాస్త ముందుకు వెళ్లడానికి అతనికి సహాయం చేయము. B9 నీకు అంటి పెట్టుకుని ఉన్నాడు. అందుకే ఈ భావన నాకు కలిగినది. అయినప్పటికీ అతడు అనాగరికుడు మరియు తుప్పు పట్టిన వాడు. R2 ను నేను నా స్వీయునిగా సమ్మతించాను అతడు ఆధ్యాత్మికత లేని వాడు అయినప్పటికీ; అతడు ఎవరికైనా ప్రాణాహుతిని ప్రసాదిస్తే చెడు ప్రభావమే ఉంటుంది. కాన్పూరు ప్రజల ప్రభావము సంస్కారముల రూపంలో చైతన్య రూపంలో ఉన్నది. ఇది ఒక మిస్టరీ (?). నేను వెల్లడి చేయదలుచు కోలేదు.

"పూజ్య గ్రాండు గురుదేవులు మధ్యలో కల్పించుకొని "నేను N1 ను ఒక ఆట వస్తువుగా ఉంచాను. కాని అతను ఎన్నో ఆటలు ఆడాడు. నీవు ఎవరిని 'తయారు' చేసినా వారిని మంచిగా గుర్తుంచుకో."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** నిర్దేశము కొనసాగిస్తూ:

"నేను నిన్ను ఒక మిత్రుడిగా భావించాను. నీవు కూడా నన్ను అలాగే భావించావు. ఇద్దరమూ ఒకే హోదాలో ఉన్నాము. దాని అర్థము ఇద్దరిలోనూ ప్రేమ ఒకే స్థాయికి వచ్చింది. నీవు నన్ను ఎంతగా ప్రేమించావో నేను నిన్ను అంతకంటే ఎక్కువగా ప్రేమించాను. ఇద్దరు పిచ్చివాళ్లు కలిసి మెలిసి కూర్చుంటే ఎంత అద్భుతమైన సఖ్యత ఉంటుందో గదా ! (ఉర్దూ

పర్షియన్ సామెత). నీ విలువను నా హృదయం మాత్రమే చెప్పగలదు! నా స్వీయ గురుదేవులు నీ వద్దకు రావడం ఆరంభించారు. అందుకే జాగ్రత్త మరియు ఏకాగ్రత దృష్టి మరింత అవశ్యకమైనాయి. నేను దారిద్ర్యపు రుచులతో తృప్తి పడ్డాను. కాని నా పూజ్య గురుదేవులు గొప్ప సంపదాపరుని ప్రవృత్తి కలిగిన వారు. నేను నీవు భాగ్యవంతుని జీవన సరళి కలిగి ఉండటం ఇష్ట పడతాను. అందువలననే నేను నీ ఉపయోగానికి రజిత పాత్రలు వాడమని చెప్పాను. నేను నీకు రెండు విధాలైన భాగ్యాలు ఇచ్చాను. నేను నీకోసం రజిత పాత్రలన్నీ సిద్ధం చేసి ఉన్నాను. అవసరమైన వేళ నీవు వాటిని ఉపయోగిస్తావు. ఒక కవి చెప్పినట్లు గా "ఓ వినీల  ఆకాశమా ! నేను నీకు ఇప్పుడు ఎలా చెప్పను నా హృదయంలో ఏమున్నదో , తగిన సమయము రానిమ్ము నేను నీకు చెప్పడానికి" ఉర్దూ కవిత.

పైన చెప్పిన వ్యాఖ్య నేను గనక రజిత పాత్రలలో తింటే వచ్చిన అతిధులకి, ముఖ్యులకి రజిత పాత్రలను ఎలా వాడగలను అని నేను అడిగిన ప్రశ్నకు సమాధానముగా చెప్పారు. ఇంతకు మునుపు పూజ్య గురుదేవులు నన్ను రజిత పాత్రలను వాడమని చెప్పారు. అవి నా భార్య పూర్తిగా శుభ్రం చేసి ఉంచుతుంది అని కూడా అన్నారు.

ఉత్తర్వు కొనసాగింది:

"ఎవరికి అదృష్టాం ప్రాప్తించాలని ఆ బిందువు నుండి నీవు ఇతరులకు దీక్ష ఇచ్చవు? నా చేతుల మీదుగా ఇవ్వడానికి నేను అనుజ్ఞ ఇస్తున్నాను. అది ఖచ్చితంగా నా చేతి మీదుగా ఇవ్వవచ్చును. నీవు ఉన్న స్థితికి నీవు ఎవరినైనా ఒక్క సెకనులో తీసుకుని వెళ్ళవచ్చును. నీవు ఎవరికైనను లయత్వపు స్థితి ఒక సెకనులోనే ఇవ్వగలవు. కానీ అది నిషేధింపబడినది. అన్ని శక్తులు నీలోనే ఉన్నాయి నేను చెప్పేది ఏ శక్తుల కైతే అద్భుతాలు చేసే సామర్థ్యమున్నవో అవి కూడా. అయినప్పటికీ ఆ శక్తులు ఇంకనూ జాగృతం చేయ బడలేదు. అప్పుడు వాటిని జాగృతం చేసే సమయం కూడా ఆసన్నమైనది. (ఇది నేను మహాపరిషదు స్థితి వద్ద ఎన్నో శక్తులు గుప్తంగా ఉన్నాయి అని పేర్కొన్న దానికి

సమాధానంగా చెప్పారు). ఎవరికైతే నీ యెడల ప్రేమ ఉంటుందో వారికి నేను భాగ్యములు ప్రసాదిస్తాను. నా చేత నీవు సర్వ బాధ్యతల నుండి విముక్తిని పొందావు.

6- 8- 44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"వార్షికోత్సవ సమయంలో ఈ మాటల రూపం ప్రకటన చేయబడాలి. 'శ్రీ లాలాజీ, షాజహాన్పూర్ వాస్తవ్యులైన బాబు రామచంద్ర ను తన వారసుడు మరియు ప్రతినిధి గా నియమించి ఉన్నారు. మరియు ఎవరికైతే నేనంటే ప్రేమ ఉన్నదో వారు అతనిని ప్రేమించాలి అని ప్రకటిస్తున్నారు. ఇప్పుడు అలా చేయడం లోనే వారి అందరి శ్రేయస్సు అందులోనే ఉన్నది. ఎవరు అతనిని ప్రేమిస్తారో వారు నా చేత పరిపూర్ణంగా సౌభాగ్యము మరియు పరిపూర్ణతతో నింప బడతారు. ఎవరు దీనికి వ్యతిరేకంగా ఉంటారో వారు నా నుండి ప్రయోజనాన్ని పొందజాలరు. ఇది వ్రాయబడాలి మరియు హెచ్చరికలు చేసే నిర్వహణాధికారి K1 కు ప్రకటింపబడేందుకై చేతికి అందించాలి."

మరికొన్ని సూచనలు ఇస్తూ "K1, J1 కు ఇలా చెప్పాలి:

J1 యొక్క గొప్ప శ్రేయస్సు ఇందులోనే ఉన్నదని చెప్పాలి మరియు దానిని తన స్వీయ అనుభవం ద్వారా తనకు తాను అంచనా వేయవచ్చును కూడా!" రామచంద్ర ఇప్పుడు అతని(J1) సాహచర్యం వదలడు మరియు రామచంద్రను మించిన మిత్రుడు జగ్మోహన్ కు లభ్యము కాడు. జగ్మోహన్ యొక్క తల్లి గారు అనగా లాలాజీ గారి ధర్మపత్నికి సమాచారం ఇవ్వడం మాత్రమే అవసరం. ప్రకటన నా దత్త పుత్రుడు K1 హెచ్చరిక, నిర్వహణాధికారి చేత చేయబడాలి. జగ్మోహన్ తల్లి గారు తనకై తానే కొన్ని పదాలు చేర్చదలచు కుంటే అవి నీశ్రేయస్సు కూర్చేట్లుగా ఉండి తీరాలి. ఈ వార్త ప్రజలకు సామాన్యంగా ఇవ్వబడాలి ముందు ప్రకటన ఇవ్వకుండ గనే. అప్పుడు దాని గూర్చి చర్చించే అవకాశం వారికి ఉండదు. ఓ విధమైన అనుమానం కలిగించే మాటలు ఉండరాదు. అవి వారి అధో ప్రవృత్తులను వినియోగించినట్లు చేస్తాయి. ఈ మాటలు మహత్తరమైన ప్రభావాన్ని

కలిగిస్తాయి. నేను నీకు హామీ ఇస్తున్నాను. ప్రకటన సమయంలో నీవు ఈ పలుకులను ప్రజల హృదయంలోనికి చొచ్చుకొని పోయేట్లు చేయము. ఈ పనికి హాజరవడానికి నీకు ఇంకా సమయం చాలడం లేదు. నేను ఎంత విశ్రాంతి కోరుకుంటున్నానో అంత పని మీద పడుతున్నది. నేను నిన్ను జింక చర్మం పై కూర్చొనుటకు అనుజ్ఞ ఇస్తున్నాను. నీవు ఎచ్చట కూర్చుంటావో అక్కడ నీవు దానిని పరచ వచ్చును. వీలైతే మదన్ మోహన్ లాల్ కు కూడా జింక చర్మాన్ని ఏర్పాటు చేయుము. అతను కూడా ధృవుడే. పులి – వ్యాఘ్ర చర్మం పై కూర్చొన వలసినది జలాలీ యోగులే...కారణ మేమంటే ఎప్పుడూ మానసిక ప్రవృత్తులు అంతర్గతం అవుతాయో అనగా ఏది బాహ్యంగా కనబడుతుందో అది అంతరంగంలో కనిపించడం ఆరంభమవుతుందో అప్పుడు జంతు చర్మములపై ఆసీనులవడానికి  తగిన సమయం వచ్చినట్లు. అంతకు ముందు కూర్చోవడానికి జంతు చర్మాన్ని ఉపయోగించడం కేవలం వంచన మాత్రమే.

07-08-44:

"ఈ విధానము మంచిది. మదన్ మోహన్ లాల్ కి ఇది చెప్పుము మరియు ఆరంభింప చేయుము. (ఆ పద్ధతి ఇలా ఉంటుంది: "ఎక్కడి నుండయినా ఏ సూక్ష్మతర స్థితి కైనా ప్రాణాహుతి ప్రసరింపజేయడం. కానీ తన స్వీయ మనస్సు నుండి సూచనలు కొనసాగిస్తూ ప్రక్క ప్రక్కనే. అదే సమయంలో ఫలితంగా సిద్ధించిన స్థితిని గమనించడం.")

ఒక చర్చ కొనసాగుతూ ఉంది. అది పూజనీయులైన మహాత్ముల గురించి. విషయం ఏమంటే 'పూజ్య నీయులైన మహాత్ములు తిరిగి దేవుళ్ళ గా వస్తారా అన్న దానికి సమాధానం గా పూజ్య గురుదేవులు "పూజ్య నీయులైన మహాత్ములు మరల మరల తిరిగి రారు. N1 యొక్క పాపాలు ఎన్నటికీ క్షమించబడవు."

8- 8- 44

"నీకు భౌతికమైన జ్ఞానము లేదు. కాని నీవు తరచుగా భౌతికత గూర్చి మాట్లాడుతున్నావు. భౌతికత ముగింపుకు రానంత వరకూ మానవుడు ఆధ్యాత్మికతలో,

పరిపూర్ణుడు కాలేడు. మొదటిగా అదియే నీ విషయంలో ముగింపుకు తీసుకు రాబడింది. అవతార పురుషుల రూపానికి కారణం కూడా తుడిచి పెట్టుకుపోతుంది. వారు తమకు తాము వస్తారు మరియు వెళ్ళిపోతారు. కొన్ని సార్లు ప్రజలు వారిని ఒక రూపంలో పరిమితి విధించి కిందకు తీసుకు వస్తారు. ఎప్పుడు వారి విశ్వాసం బాగా ధృఢ మవుతుందో వారు ఆలోచానల్లో ఓ విధమైన జీవాన్ని అనుభవం చెందుతారు. అది వారి విశ్వాసం వలన స్థిర పడుతుంది మరియు దానిని కొనసాగించడం కోసం పరమాత్మ  నుండి కృప ఓ అల రూపంలో దానిలోనికి వ్యాపిస్తుంది. అది వారి స్వీయ భావనా ప్రభావమే! అవతారాలు తిరుగాడుతూ ఉన్నట్లు కనిపించడం. ఎప్పుడెప్పుడు అవతారాలు కనిపిస్తుంటాయో ప్రతి విషయంలోనూ తప్పక కారణ శరీరాలు ఉంటాయి. కానీ వారి రూపాలు మార్పు చెందుతూ ఉంటాయి. ఎప్పుడు నీవు నా గూర్చి భావిస్తావో అప్పుడూ నన్ను ఒక రూపానికి బంధించకు! పరిమితం చేయకు!! ఎప్పుడైనా నీవు ఏదైనా పని చేయాలను కుంటే నీవు ఆ 'కారణం' లోకి ఆ విషయాన్ని చొచ్చుకొనిపోయేట్లుగా చేసి  ఆ ఆత్మకు అదియే సంభవించవలెనని సూచన ఇవ్వవలెను. అప్పుడు దానిలోని చురుకుదనం పదును ఉత్తేజాన్ని పొందుతుంది.

M1 ఇప్పుడు మంచి స్థితిలో ఉన్నాడు అతని బలహీనతలు వెళ్లి పోయాయి. అతడిని ఉన్నత స్థితి  లోనే ఈదులాడనిమ్మ మరియు ప్రయోజనాన్ని ఇవ్వడం కొనసాగించు. అతని సేవలకు అతడు ఇప్పుడు బహుమానాన్ని పొందుతున్నాడు. దీని అర్థము అతడు ఔన్నత్యం గూర్చి జాగ్రత్త తీసుకోవాలి. అనగా తన ప్రవృత్తులలో స్థూలత్వాన్ని ప్రవేశించ నీయరాదు. అలా చేస్తే ఈ విషయం ఎంత మేర పెంపొందుతుంది అంటే అది సర్వానికి వ్యాప్తం అవుతుంది. ఇటుచూడు. నీకు నేను ఒక విషయం చెబుతున్నాను."

<u>సమర్పణ:</u> నేను పూర్తిగా శ్రద్ధాళుపైఉన్నాను.

<u>సూచన:</u> "నిన్ను నీవు చూసుకో ! నిజ పరమాత్మ-తత్వం నిన్ను చుట్టు ముడు తున్నది."

<u>సమర్పణ:</u> "అవును అది ఉన్నది."

ప్రశ్న: "నీవు దానిని అవగాహన చేసుకున్నావా ?"

సమర్పణ: "లేదు నా ప్రభూ !"

వివరణ: "అసలు సత్-తత్త్వముతో నీ లయత్వము ఆరంభమైనది. దానితో కలయిక నీకు ఇప్పటికే ఉన్నది. ఎవరి అవగాహన కైనా అతీతమైన విషయం ఇది. ఎవరూ దానిని నమ్మలేరు. అది అలా వచ్చినదే. ఇది నా పరిశోధన."

M1 నాతో మాట్లాడుతూ ఇలా అన్నాడు: "భౌతిక దేహ త్యాగం తరువాత శిక్షణ ఇవ్వటం అనెడిది, అది వారి (పూజ్య గురుదేవులు) పరిశోధనే!"

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"మదన్ మోహన్ లాల్ చెప్పేది నిజంగా ప్రత్యేకమైనది. నా పెద్దలు ఎప్పుడో తమ దేహత్యాగం తరువాత శిక్షణ ఇవ్వడానికి సంసిద్ధులై ఉండేవారు. కానీ నేను వారి కన్నా అతీతంగా ఈ విషయంలో అడుగుపెట్టాను, మరియు ఈ కార్యము ఎలాంటి దంటే ప్రజల అవగాహనకు ఇది రాదు. నాకు దేహము ఉంటే దానిని నాకు నేనే వ్రాసి ఉండే వాడిని."

"M1 యొక్క స్థితి మంచిగా ఉంది. ఈ శుభవార్త అందజేయుము. అతడు ఇప్పుడు పాత అలవాట్లు మానివేయాలి. నా ఉద్దేశ్యం ముఖ్యంగా ధైర్యం, కోపం లేకపోవడం, ఇతర ప్రజల హృదయాలను గెలవటం అనే అలవాటును అతడు వృద్ధి చేసుకోవాలి. అతడికి ఓర్పు ఉండాలి. దురుసుతనం వెళ్ళిపోయింది. అతడు నాకు విధేయుడై ఉంటే ఇంకా ఎక్కువ వృద్ధి ఉండేది. అతనికి తండ్రిగా నేను ప్రతీదీ సహించాలి. కానీ విచారం ఉంది."

M1 తో సూటిగా: "రామచంద్రుని నీ సొంతంగా తలంపుము. నేనిప్పటికే ఇది చేశాను. అతడిని ప్రశంసించుట కై నగారాలన్నీ చుట్టూ చేరతాయి. ఇప్పుడే నేను ఏదీ వెల్లడి చేయడం నాకు ఇష్టం లేదు. అది నా హృదయంలోనే ఉన్నది. తగిన సమయానికి ప్రతిదీ వెలుగులోకి వస్తుంది. అతని అభివృద్ధికి హద్దు లేదని నేను నీకు హామీ ఇస్తున్నాను! అతనికి ముందు ముందు ఇంకా చాలా జీవితము ఉన్నది. నేను అతడిని 30 సంవత్సరముల వయస్సులో

'పరిపూర్ణుడను' చేశాను. అతడి నుండి ప్రయోజనం పొందే వారు ధన్యులు లేకపోతే ప్రజలు దుఃఖిస్తారు. మరియు నిరీక్షిస్తారు అతడికై, నాకోసం చేసినట్లుగా.

నేను అతనిలో శక్తులు అవసరమైనంత వరకే గణనీయంగా స్థిరపరచి ఉంచాను. ఇది ప్రజలను పెడదారి పట్టించ వచ్చును బహుశా! బహుశా మోసగించవచ్చును మరియు వారు నా స్థితిని అవగాహన చేసుకోలేకపోవచ్చును కూడా! నేను అతని లో వెంట్రుక వాసియంత లోటును కూడా ఉంచలేదు. కొద్దిమంది ఒకవేళ దానిని నమ్మకపోతే వారు కొంత కాలం గడిచిన తరువాత తమ పరిశీలన అయిన తరువాత ముందుకు రావచ్చు[ఇది ప్రకటన వ్యాసములో భండారాలో ప్రకటింపబడే దానిలో చేర్చాలి. నగారాలు, ప్రశంసలు నుండి......]

అతడు కొన్ని సార్లు మొండివాడిగా అవుతాడు నేను అది ప్రియతముని చిలిపితనంగా తీసుకుంటాను. నేను దానిని అతని నుండి తీసివేయాలని అనుకోను. అతని సహజ స్వభావము చాలా సంక్లిష్టమైనది అందుకే చాలా కాలం తర్వాత గానీ నేను ఇతడు నా ప్రతినిధిగా తగిన వ్యక్తి అని తెలుసుకో గలిగాను. ఈ విషయంలో నాకు వెల్లడి అయిన దానిని నా గురుదేవులు అభిప్రాయముతో సరి చూసుకున్నాను. అప్పుడు నేను అతనిపై దృష్టి కేంద్రీకరించాను. అతని నిరాడంబరత సరళత నాకు ఆనందాన్ని ఇచ్చింది. మరియు ఆ తరువాత ఎన్నో సంఘటనలు నాకు నా మార్గంలో ఆనందాన్ని తెచ్చాయి. సర్వ పూజ్యులైన పెద్దలు అందరూ అతనిని తమ స్వంత వానిగా తలంచు తున్నారని వింటే నీవు ఇంకా ఆశ్చర్యపోతావు(M1).

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"M1 ప్రతినిధిగా తగిన వాడు కాదు. అతడు దేనికి తగిన వాడో దానికి అతడు వృద్ధి చేయబడినాడు. అతని మెదడు చాలా బలహీనమైనది, మెతక. చాలా బలహీనమైనది మరియు అతడు ఒకే సమయానికి చాలా పనులను చేయలేడు. అలాగే ఒకేసారి అన్ని వైపులా దృష్టి పెట్ట లేడు. అతడు నాశనము చేయవలెనని ఆదేశం పొందితే అంతరంగములో

దాని గూర్చి గందరగోళం అవుతాడు మరియు తన స్వీయ మనస్సును దానిలో వినియోగిస్తాడు. మరియు దయ సానుభూతి చూపమని ఆదేశించబడితే అతడు దానిలోనే మునిగిపోయి ఉంటాడు. ఇంకోమాటలో చెప్పాలంటే ఏ పని అతడికి అప్పగించ బడుతుందో దాని పై పిచ్చి మోజుయే అతనికి ఉంటుంది. మరియు అతడు మొరటువారి సాంగత్యము కలిగి ఉంటున్నాడు."

"రామచంద్ర ఎప్పుడూ తన మేధస్సు వృద్ధి చేయటకై ప్రయత్నించాడు అతడు దాని గూర్చి మాత్రమే ఇష్టత కలిగి ఉండేవాడు. అనారోగ్యపు ప్రభావాలు నిస్సందేహంగా అతని మెదడు కుదుపునకు కారణమైనాయి. కానీ అవి గత సంస్కారముల వలన జరిగినవి. అందువలన సహాయం ఏమీ చేయలేము. అతడి మెదడు మెతకదే కానీ చాలా విశాలమైనది. దాని ద్వారా చేర గలిగే సూక్ష్మ విషయం ఎవరివలననూ చేరబడలేదు. ఈ విషయంలో నేను కూడా అతని నుండి సహాయం పొందాను."

"ఏ విషయం గూర్చి అతడు సలహాలు సూచనలు ఇవ్వడు, గౌరవ సూచకంగా. కానీ నేను అది గ్రహించి దానికి తగినట్లు పని ఆరంభించే వాడిని. ఇట్టి సామర్థ్యము మేధస్సు కలిగిన వ్యక్తి మరొకడు ఉండటం కష్టమని నాకు తెలుసు. అతనిలో ఏదైనా లోపాలను గమనించావంటే అందులో ఏదో ప్రయోజనం ఉండి ఉంటుందని గమనిస్తారు. ఇది చాలా అరుదు. నేను అతడిని అంచనా వేసింనత మేర ఎవరూ చేయలేరు ! ఎవరు అతడికి కనీసం విలువ కూడా ఇవ్వలేదు సరిగా. చాలా వరకు ప్రజలు అతడిని కామధేనువులా తలచే వారు. అందుచే పైపైన ప్రేమ ఉండేది. జగ్మోహన్ కి కూడా అతనిపై హృదయ పూర్వక ప్రేమ కలిగి లేదు. S1 కి అతడిని తన అనుచరునిగా ఉంచుకుందామని ఆ విధంగా అతడిని ఒక భారం మోసే పశువుగా వస్తువుగా ఉంచుకుందామని ఉంది. అతడు ఇతనిని తన స్థితిని గూర్చి అడిగి తెలుసుకుని తనకు అన్వయించుకొని తన స్వంత ఔన్నత్యాన్ని దృఢం చేసుకునేవాడు. సహాయం కావలసి వస్తే ఎక్కడైనా గదిలో తలుపులు మూసుకుని రహస్యంగా వెనక కూర్చుని పొందడం జరిగగేది. ఇది గమనించి నేను ఎంతో సంతోషించే

వాడిని. నీవు ఎన్నడు ఇటువంటి వాటికి కనీసం ఆలోచన కూడా పెట్టే వాడివి కాదు. నీ స్థితి సింహపు పిల్ల వంటిది. పుస్తకాలలో  చదివే ఉంటావు. దానికి ఆలోచన ఇచ్చే వరకు అది తన అసలు తనం గూర్చి ఎఱుక కలిగి ఉండదు. నీకు అక్కడికి వెళ్లడానికి అవకాశం కలుగలేదు. నీవు ఎక్కడకు వెళ్ళినా అతడు నిన్ను తన పరికరం వలె ఉపయోగించాడు. నిజం చెప్పాలంటే S1 నిన్ను అవివేకిగా తలంచాడు. అతడికి(S1) తెలుసు ఊరకనే 'అవును' అనే మాట మాటతో రామచంద్ర ప్రభావాన్ని సృజింపగలడని; సంకల్పం తో ఏ స్థితి నైనా సృష్టింప గలడని తెలుసు. ఇలాంటి అన్ని విషయాలకు నేను నవ్వుకునే వాడిని. అంతేగాక నీ అమాయకతకు తెలివి తక్కువ తనానినికి జాలి పడే వాడిని మరియు సంతోషించే వాడిని కూడా. ఇది ఓ విధమైన త్యాగమే నీవు అర్పించేది. ఇలాంటి ఉపమానము సాధ్యమయ్యేది కాదు. ఇక రెండవది నీవు ప్రతివారినీ నీకంటే ఉన్నతునిగా తలచే వాడివి.”

“కొన్నిసార్లు నీవు దివ్యప్రేమ లో మునిగినప్పుడు నీవు తప్పక పదునుగానూ చురుకుగాను ఉండేవాడివి. కానీ పెద్ద వాళ్ళ వద్ద వ్యక్తి తన ఔన్నత్యాన్ని  ప్రదర్శించరాదని తలచే వాడివి. ఇది నిన్ను వినమ్రునిగా చేసేది. S1 యొక్క స్థితి విషయంలో నీవు మోసగింపబడి ఆ విషయంలోనే అంతః ప్రేరణం పొరబడింది. ఇది ఎందువలన అనగా నీవు అతడిని నా ఎంపిక శిష్యునిగా (మురాద్) అనుకున్నావు, అందుకే. S1 కంటే నన్నెవరూ ఎక్కువగా ప్రేమించలేదని నమ్మావు. నీ ఇతర అంతః ప్రేరణలు సరియైనవే.”

“M1 తన గూర్చి తాను చెడుమాటలు వాడరాదు. అలాంటి వ్యక్తీకరణకు చాలా మంది ఎల్లయ్య పుల్లయ్యలు ఉంటారు. బ్రిజ్ మోహన్ లాల్(B1) తాను నా ప్రతినిధి గా తలంచాడు. ఇప్పటికీ కూడా అతని భావన అదియే. R1 ఈ భావనను అతనిలో దృఢపరచాడు. మరియు అతడిని పెడత్రోవ పట్టించాడు. అతడికి నా ప్రాతినిధ్యం వహించే అర్హత లేదు. ఆ దూషణ రూపుని R1 గూర్చి నేను ఏమని చెప్పను ? దూషణ (నింద) రూపుడు అని అనడంలో నా ఉద్దేశం దూషణమే అతనిలా వ్యక్తీకరించ బడింది. పసిపిల్లవాని జన్మ సందర్భంగా వచ్చి గంతులు వేసి నాట్యం చేసింది కొన్ని నాణాలు తీసుకుని వెళ్ళి పోయే వారి లాంటివాడు M3.

అతనిపై అతని తండ్రి ప్రభావం పూర్తిగా ఉంది. J3 ని దొంగ దోపిడి దారుడు పేరుతో నేను అభిప్రాయం కలిగి ఉన్నాను. నీవు ఏక్కడికి వెళ్లినా ప్రజలు నీ నుండి ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. ఎవరికి నిజమైన ప్రేమ లేదు! అంతేకాక ఎవరికైనా ఏదైనా స్థితి సృజింపబడిన లేక అభివృద్ధి చెందిన అందులో తన స్వీయమైన చిన్న చిన్న ప్రయోజనాల రహస్యం ఉంటుంది. ఒకచోట నీకు తక్కువరకం పనులైన పాత్రలు కడుగుట ఇతరులకు పక్కలు వేయుట మరియు భారతీయ శైలిలో పొగత్రాగే హుక్కాలను సిద్ధం చేయటం వంటి పనులను అప్పగించారు. ఇదంతా చేయడంలో ప్రయోజనం ఏమిటంటే తమ స్థలాల్లో అలాంటి భాగ్యవంతులు చిన్న చిన్న పనులు చేయడాన్ని ప్రదర్శించడానికి నీవు ఇలాంటి చిన్న పనులు చేస్తే నీ నుండి సేవ పొందే వారి గొప్పతనం చూసే వారికి తెలియ వలెనని. నా జీవితకాలం తరువాత ఎవరు నీకు ఏమీ ఇవ్వలేదు ఇంకా చెప్పాలంటే నిన్ను పాడుచేయడానికి ప్రయత్నించారు. రహస్యకరమైన స్వార్థము దాగి ఉన్నట్టి ప్రాణాహుతి వలన ప్రయోజనము ఏమీ ఉండదు. నీకు బ్రిజ్ మోహన్లాల్ ఎడల ప్రేమ ఉన్నది. కానీ ఈ విషయంలో అతడు కూడా నీ యెడల తన సరియైన బాధ్యతను నిర్వహించలేదు అయినప్పటికీ నీవు అతడెంతో నీకు చేస్తున్నాడని నీవు అనడం కొనసాగిస్తునే ఉన్నావు. దానికి గల కారణం ముందుగానే పైన ఉదాహరింబడింది. నేను ఏకైక వ్యక్తి బ్రిజ్ మోహన్లాల్ ను క్షమిస్తున్నాను. అతనికి ఎప్పుడూ నీ అభివృద్ధికి సంబంధించిన ఆలోచన ఉన్నది. నీవు పాత్రలు శుభ్రం చేయడం మరియు సేవకులు బానిసలు చేసినట్లు సేవ చేయడం నాకు అసంతృప్తి కలిగించేది. అలాంటి సందర్భాలలో నేను ఎప్పుడు నీతోనే ఉండేవాడిని. కొన్నిసార్లు నీవు దాని ఎఱుకలో ఉన్నావు. కాని చాలాసార్లు లేవు. కానీ గ్రుడ్డివారికి ఏ తారతమ్యం లేదు దానిగూర్చి. వారు అన్ని ధాన్యాలనూ ఒకే తక్కువ ధరలు తీసుకుంటారు- హిందీ సామెత. నీవు కూడా శిక్షణా బాధ్యతను తీసుకోవాలి. నీవు అలాంటి విషయాల్లో ఇతరులు రెచ్చిపోయేట్లు ఊరుకోరాదు. అసలైన విషయం గూర్చి నన్ను ఒక సమాచారం అడిగితే ప్రియమైన N1 తన అన్న పానాదులకు నీకు రుణపడి ఉన్నాడు. కానీ అతడు నీవు చేసే సేవలకు కూడా బదులు తీర్చుకోలేదు. నీతో ఎంతో సాన్నిహిత్యం ఆప్యాయతా

పెంచుకోవాలని బ్రిజ్మోహన్లాల్ చూస్తున్నాడో ఉత్సాహ పడుతున్నాడో అదంతా స్వార్థప్రయోజనం కోసమే ! అతని కోరిక ఏమంటే రామచంద్ర ఒకవేళ విలువ గల వానిగా అయితే ఆ స్థితికి  కారణము తానే అని అతడు తలంచాలియని."

ప్రకటనా పాఠం

(రాబోయే వార్షికోత్సవ సందర్భమునకు)

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** నిర్దేశము:

"ఈ ప్రపంచములో నిస్వార్థ మిత్రులు అరుదు. నాకు ధృక్పధమును నేను వ్యక్తీకరించాలంటే ఒక శిష్యునికి తన గురుదేవులు కి మించిన మిత్రుడు ఎవ్వరూ లేరు. ఏ మార్గదర్శకునకు అయితే ఈ లక్షణం ఉండదో అతడు మార్గదర్శి అని పిలువబడటానికి అర్హుడుకాడు. నేను పరిపూర్ణంగా ఎన్నటికీ నా పూజ్య గురుదేవులు ఒక్కడే నాయెడల చూపిన ప్రేమ అనుపమానమైన మట్టిది ! ఇహ నా గురించి నేను ఏమి చెప్పుకోను!!  ప్రజల అనుభవమే , చెప్పగలదు , నా ప్రేమ పూర్తిగా దైవానికి మాత్రమే తెలుసు. కాని అయ్యో! ఎవరు దానికి బదులు ఇవ్వలేదు. ఎవరు నన్ను తెరచిన హృదయం తో ప్రేమించలేదు. నేను ఇది నా తప్పు అని భావిస్తున్నాను. ఇప్పటికైనా ప్రజలు దీనికి కేంద్రీకరింపబడి ఉంటే ఇప్పటికీ అది వారికి అనుగ్రహిస్తుంది. ఎవరైనా ఉదయం దారితప్పి ఉన్నా, పక్కదారి పట్టినా సాయంత్రానికి ఇల్లు చేరితే అతడు కోల్పోయిన వాడుగా పిలువబడడు. కాలం నిస్సందేహముగా వృధా అయిపోయింది. కానీ వృధా అయిపోయిన కాలానికి తగినంత ప్రేమ మరియు బంధము సృజింపబడిన ట్లయితే అది పొందవచ్చు. ప్రజలు ధైర్యం-లోటు అనే వస్త్రపు పట్టులో ఎంతగా బంధింపబడ్డారు అంటేవారు దానిని వదులుటకు దాదాపు పూర్తిగా వివశు లవుతున్నారు. ఇది ఇలా ఎందుకు జరుగుతున్నదంటే. వారు సరియైన వాతావరణమును పొందుటలేదు. మరియు వారు తమ చిన్న చిన్న జేబులు నింపుకొనుటకై చూస్తున్నారు. ఎవరు కూడా  నిజాయితీగా నా వారసత్వ సంతానము అభివృద్ధి చెందాలని గాని అది ఏమైనప్పటికీ నా పేరు శాశ్వతంగా ఉండాలని కానీ

కోరుకోవడం లేదు. ఎవరి నుండి వారికి ఆపద సంభవించినదో వారి గూర్చి నేను ఏమని వీరికి పిర్యాదు చేయగలను. ఇదంతా నా కర్మ వశాత్తూ జరిగిందని నేను తలుస్తున్నాను. నేను మరల చెబుతున్నాను గురుదేవులు మినహా నిజమైన మిత్రుడు ఎన్నడూ కనుగొనబడలేదు.

“వారు ఏది అసలు అని అనుకుంటున్నారో అది మోసమని వారు జ్ఞప్తి యందు ఉంచుకోవాలి. వారు దృష్టి కేంద్రీకరించి చూస్తే ఇదంతా ముసుగు వెనుక నుండి జరిగే వేట అని వారిని పెడదోవ పట్టించేదుకు నాకు దూరం చేయడానికి ఉపయోగించని, సూక్ష్మ ఉపాయం లేదని వారికి తెలుస్తుంది. ఒక ప్రక్క చూస్తే మన సంఘంలో లోపాలు ప్రవేశపెట్టడం కష్టమని అనిపిస్తే, మరో ప్రక్కన ఈ కలుపు మొక్కలను నేను నా జీవిత కాలం తరువాత కూడా ఎలా ఏరి పారేస్తున్నాను అనేది ఓ ఉదాహరణ. గుర్తించడానికి కష్టమైనా ఇది నేను అన్ని బాధ్యతలతో భారం మోసాను. వారి ఇష్ట ఫలసిద్ధికి ప్రయత్నించాను మరియు వాటికి ఏర్పాట్లు చేశాను. వారిలో చాలా మందికి మాత్రమే నేను బాధ్యుడుగా ఉండాల్సిన వారు ఉన్నారు. అయినప్పటికీ  ప్రాపంచిక కాలాల అసలు స్వరూపాన్ని మార్పు చేయడం ద్వారా నా ప్రేమ కరుణలు నా మేధస్సుకు ముసుగులు వేశాయి. నేను దాని పర్యవశానాలు నేను అనుభవిస్తున్నాను.  నాకు ఈ మొత్తం గుంపులో ఒకరూ లేక ఇద్దరు మాత్రమే సహాయకులుగా ఉండేట్లు కనబడుతున్నది. నన్ను మరచిపోయి మరొకరి లోయ వద్దకు వెళ్లడం అదా  మీ కర్తవ్య పాలన ? వారు ఎలాంటి పల్లపు ప్రాంతానికి వెళ్లారంటే వారికి ముళ్ళు, ధూళితప్ప మరేది ప్రాప్తించలేదు.”

“అలా మిగతా చాలామంది భయంకర లోయలలో తమను తాము ఎంతగా పెన వేసుకు పోయారు అంటే వారి నుండి స్వగ్రహపు స్మృతులను ఎడారి గాలులు లాగే వేశాయి.”

“వారు దాదాపు మార్గాన్ని కోల్పోయారు. వారు ఏవైతే  సారవంతమైన సాగు భూములు  అని తలంచారో అవి ఊబి మరియు చిత్తడి నేలలు...వారు ఇంకను భగవత్ సామ్రాజ్యపు వెలుగుల్లో అడుగిడ లేదు. అంతే కాదు అందులోని ఆనందం దృశ్యాలను

ప్రశంసించ లేదు. సుగంధ పరిమళ భరిత పిల్ల తెమ్మెరల అనుభవము వారికి లేదు. అందలి మధుర ఊటల సజల జలాలను వారు పానము చేయనూ లేదు.

“వారు బాగా మోసపోయారని నేను తలంచుచున్నాను. వారు ఇది దివ్య త్వానికి వ్యతిరిక్తము అవునో కాదో చూడవచ్చును. నన్ను మరచిపోయి ఇతరులకు హృదయాలను ఇవ్వడమా వారి కర్తవ్యం ? ఇప్పటికే సమయం ఉన్నది ? వారు ఈ అవకాశమును తమ చేతుల నుండి జారీ పోనీయరాదు. నేను వారికి ఇవన్నీ వినేటట్లు చెప్పానని నేను అనుభూతి చెందుతున్నాను. ఇవన్నీ వారి స్వీయ ప్రయోజనం కోసమే. ఇప్పుడు ఈ సమయం ఇక్కడ ఉన్నది హృదయాన్నిఅంద జేయడం మరియు తలను మరల్చడమే చేయవలసినది. వారిలో నూతన జీవితం సృజింపచేయుటకు నేనేమీ లోటు చేయలేదు.

“రామచంద్రుని పలుకులు, విన్నపాలు, చెత్తబుట్టలో విసిరి వేస్తారు అని నేను అర్థం చేసుకున్నాను. కాని కొద్దిమంది మాత్రమే చెప్పింది చేస్తారు. వారు కూడా గుర్తుంచుకోవాలి. ఎచట రామచంద్రకు నేను దయాదాక్షిణ్యాలు ప్రసాదించానో అతనికి నేను కఠినంగా కూడా ఉండమని కూడా అనుజ్ఞ ఇచ్చాను. అతడు ఏమి చేసినా సరే నా అంగీకారం ఉంటుంది. నేను ఈ వ్యాస పాఠమును సరిపడా దీర్ఘముగా ఉండేటట్లు చేశాను. అది ఏ విధమైన లోటుగా పలకకుండా ప్రతి ప్రముఖమైన విషయము తన నిజస్వరూపంలో మరల మరల ప్రత్యక్షమయ్యేట్టును ఎవ్వరిలోనూ చంచలత మరియు సంశయము మిగిలివుండే సందర్భం లేకుండా నేను ఇది ప్రసాదించాను. అలా కాని యెడల నేను చిట్టచివరి చికిత్స ప్రయోగిస్తాను. నేను ఏది తలంచు చున్నాను మరియు రాబోతున్నదో దానికి.”

“కొందరు బహుశా దీనిని ఒక విధమైన ప్రచారం అని అనుకోవడం సహజమే సాధ్యమే. వారు అలాంటి ఆలోచనల నుండి దూరంగా ఉండటం మంచిది. రామచంద్ర వారి బానిస కాదు. అతనికి ధనం గూర్చి ఏ కోరిక లేదు. భగవానుడు ఇప్పటికే అతనికి ప్రాపంచిక గౌరవము మరియు హోదా ప్రసాదించాడు. ఈ వర్గంలో ఎవరు అతనితో సాటిరారని నాకు

తెలుసు. అతడు ఇప్పటి వరకు ఎవరి సహాయం ఆధారముల కొరకు ఎదురు చూడలేదు. భవిష్యత్తు లోనూ ఆఅవసరము లేదు.”

“ప్రజలు అన్ని విషయాలలోనూ వారికి ఉన్న ప్రశ్నలు సందేహాలను ఈ ‘ప్రకటన పాఠము’ తో పోల్చి చూసుకోవచ్చు మరియు సరియైన మార్గము లోనికి రావచ్చును. ఎక్కువ చెప్పదలచుకోలేదు. అర్థ కవితను మాత్రం చేర్చవచ్చును. ఉర్దూ అర్ద కవిత ‘అడవి ముళ్ళు ఎప్పుడు హద్దులు దాటి పెరుగుతుందో అప్పుడు అది సర్జను యొక్క కత్తి లా ఉపయోగపడుతుంది’ నేను బహుశా ఈ సూత్రానికి రాకపోవచ్చును. నేనిక్కడ ఈ పాఠమును ఆపేస్తున్నాను.”

“ప్రజలు ఆశ్చర్యపోవచ్చును నా భౌతిక దేహత్యాగము తరువాత నేనెలా ఇలాంటి పాఠాన్ని నిర్దేశిస్తున్నానని, దానికి ఋజువుగా నేను రామచంద్రను బహుమతిగా ఇస్తున్నాను. ప్రజలు వారికి స్వీయ అనుభవాలు వారు పొందవచ్చును. రామచంద్రను పరిపూర్ణునిగా చేశానని వినేట్లు చెప్పాలని నేను కాంక్షిస్తున్నాను. కొన్ని కారణాల వలన నేను అతడిని మరుగున ఉంచాను ప్రజలకు వారితో ఉన్న సర్వ మార్గాలతో సాధనాలతో అతడిని పరీక్షించి వారి నచ్చిన మార్గములో సంతృప్తి చెందవచ్చును.”

“లేకుంటే ఎవరైనా గర్వపు మత్తులో ఉంటే అతడిని సవాలు చేయవచ్చు మరియు ఫలితము చూడవచ్చును. అంతియే..”

ఈ వ్యాసము ఈ పేరును కలిగి యుండాలి: “వార్షిక భండారాకు సంబంధించిన ప్రకటన పాఠము”. ఇది పూజ్య గురుదేవులు లాలాజీ సాహెబు తనకు తానుగా నిర్దేశించి అక్కడ చదవగలరని ఆదేశించడం అయినది.

ప్రకటన పాఠము కాకుండా ఇంకా ఎక్కువ నిర్దేశము కొనసాగిస్తూ B1 తనను ప్రేమిస్తున్నాడని J1 తలంచుచున్నాడు. కానీ అతనికి తన భార్య పిల్లలను తప్పించి మరొకరి కోసం ప్రేమ మిగలలేదు. అంతేకాక జగన్మోహన్ కి(J1) ఏదైనా ప్రయోజనం దృష్టిలో ఉంటే

అది ఇప్పటికీ B1 ద్వారా పూర్తి కాదు. అతనికి మార్గదర్శకుడు ఇంకా భౌతిక రూపంలో ఉన్నాడు. అతడికి ఏది ఇష్టమో అది ఆయన నుండి పొందవచ్చును. ఒకసారి కనుక ఆయన(మార్గదర్శి) తన శాశ్వత అస్తిత్వ యాత్రలో లో వెళ్లారంటే అప్పుడు బ్రిజ్ మోహన్ లాల్, జగ్మోహన్ లాల్ ని 'అంతిమ లక్ష్యము' (DHURA) కు తీసుకు వెళ్ళలేడు. నేను అప్పుడు నిన్ను రామచంద్రను వెల్లడి చేయదలచు కోలేదు. అందుకే జగ్మోహన్ ని బ్రిజ్ మోహన్లాల్ వైపుకు కేంద్రీకరింప చేసేట్లు చేశాను నేను. ఇప్పటికే నన్హే(N1) గురించి ఆశ కోల్పోయాను. అందుకే బ్రిజ్ మోహన్ లాల్ కి మాత్రమే నేను జగ్మోహన్ లాల్ ను అప్పగించ గలను ఒక పెద్ద సోదరుని హోదాలో! ఇప్పుడు J1 నిజంగా శిక్షణ కావాలని కోరుకుంటే అతడు నీ కంటే మరో ఉత్తముని కానలేడు. అతడు ప్రజలను అంచనా వేసే సామర్థ్యము కలిగి లేడు. అతను నిన్ను అంచనా వేయడంలో పొరబడ్డాడు.

9- 8 -44

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** <u>ప్రశ్న</u>:

"కొద్దిమంది వ్యక్తులు మీరంటే ఎంతో భక్తి కలిగి యుండి నీ వలన మాత్రమే దీక్ష పొందాలనుకుంటే అది సాధ్యమవుతుందా?

<u>జవాబు:</u> "అవుతుంది కానీ చాలా అరుదుగా ఒకరో – అరో !

<u>నిర్దేశము:</u> "శిక్షణ కొరకు అనుమతి ఇచ్చేటప్పుడు స్థితి స్థిరము చేయబడుతుంది. మదన్ మోహన్ లాల్ ఏదీ లోటు లేదు. ఏదో ఒక అలవాటు మాత్రం వదిలి వేయాల్సి ఉంటుంది. ఈదు లాడవలసిన మహాసముద్రము అపరిమితమైనది! ఆధ్యాత్మికతకు అత్యవసరమైన శిక్షణ సత్ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది. రెండున్న ఒక దాని పై మరొకటి పరస్పరం ఆధారపడి ఉన్నవి. పథకము కనబడినది. సత్ప్రవర్తన యొక్క సారము తీసి వేయబడి నట్లయితే రెండు స్థితులూ ఒకటే అవుతాయి. మదన్ మోహన్ లాల్ తండ్రి గారు మంచి దశ లో ఉన్నారు మరియు దీవెనలు ప్రసాదిస్తున్నారు."

“నా పూజ్యగౌరవనీయులైన గురుదేవులు మరియు నా దుస్తులు భద్రపరచబడినవి నీవు తీసుకొనవచ్చును. కనీసం టోపీ అయినా తీసుకో! వారు కనుక అభ్యంతరం చెబితే నేను బదులుగా ఏదైనా ఇస్తాను. ఎవరికి నీ యెడల ఏ విధమైన ప్రేమ లేదు. జగన్ మోహకి నీ యెడల బాంధవ్యం లేదు. నిజం చెప్పాలంటే అతడు ఈ లక్షణాల్లో లోపము-లోటు కలిగి ఉన్నాడు. మిగతా వారందరూ కాన్పూరుకు చెందిన వారు స్వార్థపరులు. వారికి లాభం ఎంత విస్తారముగా ఉన్నదంటే నీవు పూర్తి ప్రపంచ సంపదను ఇచ్చినా వారు ఇంకా ఎక్కువ కావాలని కోరతారు.

“నరకం నష్టేను(N1) పిలుస్తున్నది. గొయ్యి తయారు చేయబడినది. నరకం ఎలాంటి చోటు అనగా అక్కడ కారుచీకట్లు నెలకొని ఉంటాయి. పూర్తిగా కాంతి అనేది ఉండదు. ఆత్మలు అందులో పడవేయ బడినవి తమ స్వంత భావాలు అనే సాలెగూడులో చిక్కుకొని పోయి ఉంటాయి. అక్కడ కొంత భౌతికత ఉంటుంది. దాని వలన ప్రతి భావన వృద్ధి చెందుతుంది. ఒక శక్తి వారిని సుడిగుండం రూపంలో తిప్పుతూ ఉంటుంది. ఆత్మలు అందులో గుండ్రంగా తిరుగుతూ ఉంటాయి. దాని ఫలితంగా మానసిక త్రిప్పుడు ఆరంభం అవుతుంది. మరియు ఈ బాధ/ఘోష/ఆవేదన ఆ ఆత్మలకు మాత్రమే అనుభవమవుతుంది. భగవంతుడు ప్రతివారిని దాని నుండి రక్షిచు గాక! నాకు ఆ పథకమును కూడా నీకు చూపించడం ఇష్టం లేదు. నేను ఈ శక్తిని నీకు ప్రసాదిస్తున్నాను. నా జీవితకాలంలో నేను ఎవరి పైనా ఈ శక్తిని ఉపయోగించలేదు. నీవు కూడా చేయవలదు. నా జీవితకాలంలో సర్వశక్తులు నేను కలిగి ఉన్నప్పటికీ ప్రజలు చాలా నిందలు నాపై మోపారు.”

“చతుర్భుజ్ సహాయ తన పాత పద్ధతులకు తిరిగి వెళ్ళాడు. అతడు సంఖ్య పెరగడం అనే విషయం చూస్తున్నాడు కానీ అందులో ఆధ్యాత్మికత ఉన్నదా లేదా అని ఏమాత్రము సంబంధము లేదు. అతడు తనను తాను ఆధ్యాత్మికతకు దేవునిగా చేసుకున్నాడు. ప్రజలు తనను పూజించేటట్లు చేసుకోవాలని చూస్తున్నాడు. ఈ మధ్యలో అతడు ఎంతో నష్టాన్ని

పొందాడు. కేవలం నీ చూపు యొక్క ఒక్క మరల్పు ఈ స్థితిని అతనిలో తీసుకొని వచ్చినది! అక్కడ కాన్పూరు వారంతా కలిసి కూడా అది చేయలేకపోయారు. అక్కడి స్థితి సరిగ్గా పద్ధతిలో పెట్టుట కుదరదు. దీవెన లో కృపా ప్రవాహము అతని వైపు వెళ్లడం అడ్డగించబడ్డనవి. నేను కూడా మౌనంగా ఉన్నాను. నీ సామాన్యమైన ప్రాణాహుతి ఇప్పుడు ప్రభావాన్ని కలిగించుట లేదు. దీనికి కారణము నీవు అతనికి చేసిన పని. అది కనుక తొలగిస్తే అప్పుడు ప్రభావము పనిచేయ ఆరంభించటం సృజింపబడుతుంది. దానికి నేను అనుజ్ఞ ఇవ్వను. మదన్ మోహన్ లాల్ యొక్క ప్రాణాహుతి కూడా ప్రభావాన్ని కలిగించడం లేదు. S1 తన పాతసాధనలకు తిరిగి వచ్చాడు. అతడు ఒక్క అంగుళం కూడా ముందుకు వెళ్లడంలేదు. ప్రజలు అతని వైపు ఆకర్షితులవడం తగ్గినది. అతడు వారిని పొగడ్తల ద్వారా వల లోనికి లాగుదామని చూస్తున్నాడు. అతడు నా పేరు వాడుతున్నాడు. కానీ తన ఆధిపత్యము గురుత్వం స్థిరపరచాలని కాంక్షిస్తున్నాడు. అతడు శిష్యుల (లిస్టు)పట్టిక తయారు చేయాలని చూస్తున్నాడు మరియు సంఖ్యను పెంచాలని చూస్తున్నాడు. అతడు కష్టపడతాడు సందేహం లేదు. అది కొంత ఫలితాన్ని తీసుకు వస్తున్నది. అతడు స్వీయ ప్రాముఖ్యాన్ని వదులుకోలేదు. ఇద్దరి విషయంలోనూ అనుమతి శిక్షణ ఇచ్చే శక్తి తీసి వేయబడినది. నీవు వారికి తాజాగా అనుమతి ఇవ్వదలచుకుంటే వారిని ఆ ప్రత్యేక శైలికి తీర్చిదిద్దిన తరువాత ఇవ్వవచ్చును. అతడు నిషేధింపబడిన, అతని గురుత్వం అప్పుడు ఒక కుదుపు పొందుతుంది. అతడు ఎందుకు నిషేధం గురించి వింటాడు ? వాతావరణమంతా చెడిపోయినది ఎంతమంది ఎవరెవరు ఏడవాల్సి ఉంది !

<u>మదన్ మోహన్ లాల్ ప్రశ్న:</u> మరల మరల జన్మించడం ప్రతి ఒక్కరి ఒక్క కారణం అహం నుండి మరొకరికి వేరుగా ఉంటుందను కొన్నప్పుడు ప్రతి కారణ దేహములోను 'ఆత్మ' వేరేగా?

దీనికి జవాబుగా దృశ్యము గోచరించినది."

<u>నిర్దేశము కొనసాగుతూనే ఉన్నది:</u>

“ప్రకృతి యొక్క పెక్కు రహస్యాలు దేహము వదిలిన తర్వాత తెలుస్తాయి. కొన్ని రహస్యాలు అనుభవానికి తీసుకురావడం కూడా కష్టమే! N1 నిన్ను కిందకు దిగజార్చలని చూస్తున్నాడు. అది అతని సామర్థ్యములో లేదు. నీవు సత్సంగము జరుగుతున్నదనే తలంపులో ఉన్నావు. నీవు ఇతరుల సమక్షంలో ప్రశంసింపబడింది లేదు! మదన్ మోహన్ లాల్ ను సంతోషపెట్టడానికి ఏదో ఒక వేళ ఏదైనా చెప్పడం జరిగి ఉండవచ్చును. నేను మదన్ మోహన్ లాల్ కు ఒకసారి ఈ బాలుడు రామచంద్ర కుటుంబానికి ‘దివ్వె’ అవుతాడు! అని చెప్పాను. అతనికి ఉన్న మంచి ప్రకృతి వలన మదన్మోహన్ లాల్ దీనిని N1 కూడా చెప్పాడు. అది ఇంకా నీకు హానికరము అయ్యింది. కానీ ఇది దివ్య వాక్కులు కనుక అవి సరిగ్గా అలాగే అయ్యాయి. N1 సామర్థ్యంలో ఉన్న రకరకాల భయంకర ప్రయత్నాలన్నీ చేయబడ్డాయి. నీకు పంపిన సందేశాలన్నీ నీ స్థితిని గమనించ డానికి పంపబడ్డాయి. నీ అసలు స్థితి అతని అవగాహనా శక్తి కి అతీతం. అది అతని చేరికకు ఆవల ఉన్నట్టిది. నిన్ను పొగడడం నాకు తపనగా ఉన్నది. వారు నీపై వర్షించిన ఈ ప్రశంసలను చతురోక్తులుగా తీసుకుంటే వారికి ఇచ్చిన సత్ పదార్థపు స్పర్స తీసి వేయ బడుతుంది. మదన్ మోహన్ లాల్ కి ఆందోళన చెందవద్దని చెప్పుము. అంతే గాక నీవు చూపు మరల్చితే నేను నా కనులు కూడా మరల్చ బడతాయి. పర్యవసానము దానంతటదే వెలుగులోకి వస్తుంది. సత్-తత్వము మరుగునపడి ఉండదు చూడు. నవ్వుతూ నేను నిన్ను ఎలా చెక్కు చెదరకుండా బయటకు తీసుకు వచ్చానో! నీ వంతు పొరబాటు కూడా ఉన్నది. ఎప్పుడైతే నీవు నన్ను సర్వస్వం అని తలంచి ఎందుకు నీవు మరొకరికి కేంద్రీకరించబడ్డావు ? నీ వంతున ఉన్న ఈ పొరపాటు తుడిచి వేయబడింది. దీనికి నీ సరళతయే కారణము! అంతేగాక నీవు ఎవ్వరిలోనూ చెడును చూడవు. నీకు మిత్రునికి శత్రువుకి భేదము లేదు. ఇది నీ సహజత్వం. యూనియన్ అంటే కలిసి మెలిసి ఉండటం. ఒకరి ఆత్మను మరొకరి ఆత్మతో పెనవేసుకొని వ్యవస్థీకరించి ప్రాణాహుతి ఇస్తే అది ‘సమాగమ ప్రాణాహుతి’ – ‘ఇత్తెహాదీ తవజ్జో’ అని తెలియ బడుతున్నది! ‘ఈ ప్రాణాహుతి నిషేధింపబడినది.

<u>ప్రశ్న</u>: “ఎప్పుడు అది ఇవ్వబడుతుంది ?”

జవాబు: "ఎప్పుడు అంతర్గత ప్రవృత్తి తనంతట తాను చెబుతుందో అప్పుడు సమాగమ ప్రాణాహుతి అవసరమవుతుంది. కొందరు తమను తాము సంక్లిష్ట పదాలతో నూతన అర్ధాలు వచ్చేట్లుగా సంభాషించే తమ సామర్ధ్యమును గూర్చి గర్వపడుతున్నారు. ఎందుకంటే తమ ప్రేక్షకులలో శ్రోతలలో అర్ధం చేసుకునే సామర్ధ్యము లేదని వారు అర్ధం చేసుకుంటారు. బ్రిజ్ మోహన్లాల్ పలుకులు విని వారు అతని గొప్పతనం ఎడల విశ్వాసము కలిగి ఉన్నారు. కనుక అతని మాటలు గ్రాంధిక అధికారముతో అలంకరింపబడి ఉన్నట్లుగా స్వీకరిస్తారు. ఎందుకంటే పాపం వారికి అవి తమంతట తాము అవగాహన చేసుకోలేరు కనుక. నేను ఈ దృశ్యాన్ని నీకు గోచరించేట్లు చేశాను. నీ రూపు అక్కడ వ్యవస్థీకరించబడి ఉన్నది. అది కనుక తుడిచి పెట్టినట్లయితే నీవు ఇప్పుడు జీవితం వదిలి వెళ్ళి పోవాల్సి ఉంటుంది. నేను నీ దృష్టికి నా లయత్వ దశను చూపించాను. నీవు కూడా నాలో నాతో లయమైనట్లు అనుభూతి చెందుతున్నావు. నీ లయ స్థితితో పాటు విశాలత కూడా ఆరంభమైనది. నీకు ఆ దృశ్యము దృగ్గోచర మయ్యేట్లు చేయడంలో నాకొక ప్రత్యేక ప్రయోజనం ఉన్నది. ఈ స్థితి (నిజానికి దీనిని స్థితి అని నిర్వచించడం సబబు కాదు). యొక్క దృశ్యము చూసిన తర్వాత ఎవరి అదృష్టానికి ఇది తీసుకు రాబడుతుందో వారు, ప్రతి వారు బయటకు వెళ్లడానికి ఇష్టపడతారు. నీకు నా వంటి మార్గదర్శకుడు కనుక లేకపోయి ఉంటే నీవు ఈ భౌతిక పంజరము నుండి ఎగిరిపోయి ఉండే వాడవు. నేను కూడా ఈ దశను అనుభవించాను.

10 -8- 44:

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు సంతోషంగా ప్రసాదిస్తూ నా నుండి నీవు ఏమి కోరుకుంటావో నీవు ఇష్టమైనది అడగవచ్చును.

సమర్పణ: "తన దైవమైన, తన గురుదేవుల ను ఒక వ్యక్తి బిచ్చ మడగటం లో తప్పు లేదు! అయినా నా పవిత్ర పావన ప్రభువు సర్వము నాకు ప్రసాదించారు! మరియు 'తన స్వీయ ఆత్మను' నాలో లయం చేశారు. ఇప్పుడు ఇక నేను అడుగుటకు ఇంకా ఏమి మిగిలింది!"

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు తన ఆశీస్సులతో భగవానుడు నీకు మహోన్నత అదృష్టము ప్రసాదిస్తాడు! నిన్ను గుర్తించడంలో నేను ప్రతిదీ పొందాను! నీవు నన్ను ప్రపంచములో ఎప్పుడూ నిత్య నూతనముగా జ్ఞప్తియందు ఉంచుతావు. ఈ సమయంలో నీ యెడల నా ఆప్యాయత పొంగి పోరాలుతూ ఉన్నది. దాని ప్రభావంమే నేను నీవు ఏది కోరుకున్నా ప్రసాదిస్తానని చెబుతున్నాను. నేను నీకు సర్వము ప్రసాదించి ఉన్నాను. నీవు కూడా నాకు సర్వము అర్పించి ఉన్నావు. నీవు నాకు సమర్పించినది నా వద్ద ఉన్నది. మరియు నేను నీకు ప్రసాదించినది నీవు కలిగియున్నావు. ఇది ఒక తత్వం. మానవుడు ప్రేమతో సర్వము ఒకరికి సమర్పించినట్లైతే ఎవరికి సమర్పణ చేయబడినదో ఆ వ్యక్తి యొక్క సర్వము శరణాగతికి లభ్యమవుతుంది. ఒక జిజ్ఞాసువు సమర్పణ చేయడంలో ఎంత లోటు కలిగి ఉంటాడో అతనికి మాష్టరు నుండి లభ్యమయ్యే బహుమతి కూడా అంత మేర లోటు కలిగి ఉంటుంది. ఈ ప్రపంచము బదులుకు నివాసము. నీవు ఈ చేతితో ఏమిస్తావో మరో చేతితో అంతే పొందుతావు నాకు ఎవరెవరు ఎంత ఇచ్చారో నేను వారికి బదులు ఇచ్చాను.

నేను వారిలో ఎవరికీ ఋణపడి లేను. నీ వర్గములో చాలా కొద్దిమంది ఇద్దామని అనేవారు ఉన్నారు. తీసుకుందాము దోచుకుందామని అనేవారే ఎక్కువ మంది ఉన్నారు. నేను ప్రతి వారిని నా స్వంత వారిగా తలంచాను. కానీ ఎవ్వరూ నన్ను తన వానిగా భావించలేదు. నిస్సందేహముగా కొందరు మినహాయింపుగా ఉన్నారు. నేను వారిని పక్కగా వదిలాను. నా సహచరులలో మత్తుకు అలవాటు పడిన వారే ఎక్కువ మంది ఉన్నారు. సత్- అన్వేషకులు చాలా అరుదు. ఎక్కడైనా వారికి కాస్త వారి మనో ప్రవృత్తికి అనుగుణంగా గాలి తగిలితే చాలు ఆ ప్రక్కకు జారిపోవడంలో ఏ మొహమాటము లేదు వారికి. మత్తు మాత్రమే ఇష్టము. వారి కోర్కెల లక్ష్యము మరింకే దియూ లేదు. సంఘములోని పరిస్థితులు ఇవి. నీవు వీటి వలన బాధపడాల్సి ఉన్నది. ప్రస్తుతము పరిస్థితి ఇంకా చెడుగా ఉన్నది. తరచుగా ప్రజలు బ్రహ్మ విద్యను(అంతిమ సత్య శిక్షణను) ధనంతో కొందామని చూస్తుంటారు. వారు అలా నేర్పబడ్డారు/పెంచ బడ్డారు. నేను చాలా ప్రత్యేకమైన వారిని ప్రక్కకు వదిలి పెడుతున్నాను.

వాస్తవానికి ప్రజలు శిష్యులు కాకపోయినా గురుదేవులు అవ్వాలని కోరికలతో ఉన్నారు. ఈ కోరికలు కాన్పూర్ వద్ద మూలారంభమైనాయి. అనుమతి అమ్మడము కొనడము క్రైస్తవ మతములో ధృవ పత్రం (సర్టిఫికెట్ల) వలె జరుగుతున్నాయి. చేతులు తడపడం కూడ ప్రవేశపెట్టబడినది. ఈ అద్భుత మైన పనికి దళారులు కూడా ఏర్పాటు చేయబడ్డారు. ప్రార్ధన, ఆ శీర్వాదాలకు డబ్బు చెల్లించడం మొదలైనది. కొంతమేర దీని బాధ్యత A1 కు కూడా ఉన్నది.

నేను చివరికి స్పష్టంగా అతని పేరు కూడా చెప్పాల్సి వచ్చింది. 'దైవం తప్ప మరెవరూ అవసరాలు తీర్చలేడు'. అనే నానుడి వదిలి వేయబడింది. ఖరీదైన ఘన ఆహారాలు స్వీట్లు, వగైరా తినవలెనని కోరిక ఎక్కువైనాయి. చవుక అయిన పోషక ఆహారము ఎవరికీ అక్కర్లేదు. మన సంస్థలో ప్రవేశపెట్టబడినది ప్రఖ్యాతి చెందింది 'సత్ పదార్థమా' ? దీనికి – ఇటువంటి పరిస్థితులకి పునాదులు వేసిన ఎవరో వారిని నేను నిందిస్తున్నాను. అవసరమైన వాడు లెక్కచేయడు. తన అవసరానికి వాడు ఎదైనా చేస్తాడు. అందుకే జిజ్ఞాసువులు క్షమించబడతారు. కాని ఎవరైతే ఆధ్యాత్మికత వ్యవస్థకు అధిపతుల మని నిలబడుతున్నారో వారు క్షమార్హులు కారు. నేను నీకు నిర్దేశించే నూతన విషయము ఇది. ఇంకా చెప్పాల్సి ఉంది. నేను త్వరలోనే చెప్తాను."

ఈ తరంగము దివ్యజ్యోతి తో నిండి ఉన్నట్టిది ప్రజల హృదయాలలోనికి సూటిగా వెళుతుంది. నీ సూచనకు సాహసో పేతమైన ధన్యవాదాలు. నీవు ఇలాగే వెళ్ళు. విజయం తప్పక సిద్ధిస్తుంది. (ఆ తరంగానికి దివ్య జ్యోతిని ఆపాదించుట వలన రంగు పులమటం అనెడిది జరగదు).

"రాత్రి 9 గంటల కి మదన్ మోహన్ లాల్ ధ్యానంలో కూర్చున్నాడు. ప్రత్యేకమైన స్థితి అతనికి ఏర్పడింది. పూజ్య గురుదేవులు ఇలా అన్నారు. మదన్ మోహన్ లాల్ విషయంలో ఒకటి తెరవబడినది. మొదట అతడిని దాని గూర్చి వర్ణించమని చెప్పుము తరువాత నేను చెప్తాను."

“మదన్ మోహన్ లాల్ తన స్థితిని వివరించుటకు ప్రయత్నించాడు. అప్పుడు పూజ్య లాలాజీ గారు అతను ‘భాండాగారమున ప్రవేశించాడు అచట సర్వశక్తులు ఆరంభమవుతాయి’. ఇందుకు నేను అతడిని అభినందిస్తున్నాను. ప్రజలు ఈ అత్యుత్తమ అవకాశమును కోల్పోయారు. లేకుంటే వారు ఏమి అయి ఉండేవారో దైవానికి మాత్రమే తెలుసు!”

“ఇప్పుడు సర్వ శక్తులు నీలో పెల్లుబుకుతున్నాయి నీలోకూడా ఈ స్థితి దాట బడుతుంది. ‘పూజనీయమైన లక్ష్యపు’ స్థితి లో అతని లయత్నం ఆరంభమైనది. బ్రిజ్ మోహన్ లాల్ స్థితి పర బ్రహ్మాండము నుండి బ్రహ్మాండమునకు తిరిగి దిగజారింది. ఈ పతనానికి అతని చర్యలే కారణము. నా జీవిత కాలంలోనే నా అస్తిత్వములోని ప్రతి భూతము పరమాత్మలో లయం అయింది.

11- 08 -1944:

<u>ఉత్తర్వు కొనసాగింది:</u> “ఆ బిందువు వద్ద లయము పొందిన తరువాత మదన్ మోహన్ లాల్ ఊర్ధ్వంగా వెళుతున్నాడు. శిష్యులలో ఎవ్వరూ ఈ దశను చేరలేదు. ఇలాంటి సూచక విషయాలు తెలియ జేసేటప్పుడు నీకు (రామచంద్రకు) మినహాయింపు ఉన్నది. నీ విషయంలో ఏ దశయూ మిగిలి లేదు. సంశయాత్మక అలవాటును వదిలి వేయము. అది హానికరం. ఎప్పుడు నీ ఫిర్యాదు అయిపోతుందో ఆ స్థితి అతి త్వరలోనే వస్తుంది. అప్పుడు నీవు ‘అనంత తత్వము’ లో లయమవుతావు. మరియు ఆ దశలో అభివృద్ధి చెందుతావు. అదియే నీ దశ అని నిన్న రాత్రి తెలిపాను. అనగా ప్రతి కణము ‘అంతిమ సత్యం’ లో పరిపూర్ణంగా లయం కావడం! నీలో సృజింపబడిన వివేకము ‘తత్’ తో నీవు సమాగమము వలననే. నేను దీనికి అడ్డులు వేద్దామను కుంటున్నాను.

కానీ ఇది నాకు అతీతముగా ఉన్నట్లు అనిపిస్తున్నది. నేను నిశ్చయముగా నిస్సహాయుడను. ‘అతీతం’ అనిపిస్తున్నది అనడంలో నా ఉద్దేశ్యము నేను అదుపుతప్పినట్లుగా అవుతున్నది అని. అది నాకు ఇబ్బంది కలిగించక పోయినా నీ స్మరణ

నన్ను అవిశ్రాంతుడను చేస్తున్నది. ఈ విషయంలో నేను నిన్ను నిషేధించను. అది నీ హృదయానికి ఘాతము కలిగిస్తుంది. ఇది నీ జీవిత కాలపు అభ్యాసం. ఎలాగూ నీవు దీని నుండి దూరం కాలేవు. ఇదియే  నీ ప్రయోజనాన్ని నెరవేర్చింది. నాకు నా పూజ్య గురుదేవులకు ఏ విధమైన భేదము లేదు. నన్ను స్మరించటం ఆయనను స్మరించటం. ఆయన అచ్చట లేకుంటే నీ అస్థిత్వం లేదు! నీవు అనుసరించిన ఒక కొత్త సాధనం ఇప్పుడు నేను చెబుతున్నాను. ఎప్పుడు స్వీయ చాలక మైన గురు స్మరణ శబ్దము నీ హృదయంలో ఆరంభమవుతుందో నీవు దాని మోమును నా వైపు మరల్చే వాడివి. దీని అర్థము నీవు ప్రతి అణువును నా స్మరణలో నిమగ్నం చేశావు. సాంప్రదాయక విధానంలో చేసినట్లు నీవు ఎన్నడూ శబ్దాలను వినడానికి ప్రయత్నించలేదు. నీవు 'నన్ను' మాత్రమే నీ జీవితానికి పునాదిగా చేసుకున్నావు! 'నన్నే' సర్వస్వముగా స్వీకరించావు! మిగతావన్నీ గడ్డిపోచలా లెక్కచేయలేదు. నేను మరొక విషయం చెబుతున్నాను. నీవు ఎక్కడికి వెళ్ళినా నా తేజస్సును మాత్రమే చూడడానికి ప్రయత్నించావు. ఫలితంగా ఆ స్థితిని పూర్తి ప్రభావపూరితంగా నీలోనికి ఆకళింపు చేసుకోనేవాడివి.  దీనివలన నీ యాత్రలో ఏ స్థలము లేక బిందువు గుండా నీవు వెళ్ళాల్సి వచ్చినా అది పరిపూర్ణంగా ఉండేది. మరియు ఈ సామర్థ్యము నేను మరెవ్వరి లోనూ చూడలేదు. ఇప్పటికి కూడా నీవు నాలోని ప్రతి నరనరాన్ని చొచ్చుకుని పోదామని ప్రయత్నిస్తున్నావు మరియు ఇప్పటికే సరిపడ చొచ్చుకుపోయావు. నీకు నేను తప్ప మరెవ్వరి మూర్తి ఊహ మాత్రంగా నైనా లేదు. నీ భావన ప్రతిస్పందన నా హృదయంలో సర్వవేళలా మారుమ్రోగుతున్నది మరియు నేను నిన్ను స్మరిస్తున్నాను. ఈ విషయాలు ఎవరి అవగాహనకైనా అతీతంగా ఉంటాయి. ఎవరైనా దానిని అభ్యాసమునకు తీసుకుంటే అది ఎఱుక లోనికి వస్తుంది. నేను ఈ విషయాలన్నీ చెప్పడంలో ఉద్దేశ్యం ప్రజలు ఈ అభ్యాసములను అనుసరించి వీటిని నీకు వలె సరియైన నిజాయితీతో ప్రయత్నిస్తారని. అది వారి ఎడల నన్ను భద్రుడనే చేస్తుంది. నీ స్థితి పూర్తిగా విభజితమై ఉన్నది. ప్రతి కణము సిద్ధంగా ఉన్నది. చెప్పాలంటే తెరచిన పెదవులతో ఎక్కడి నుండి అయినా కృపను పీల్చడానికి ఇష్టపూర్వకంగా! రామచంద్ర లోని లోపము అతడు

ప్రతి స్థితిలోనూ ఎంత నిమగ్నమయ్యే వాడంటే దాని ఎఱుక ఎవ్వరికీ ఉండనంతగా, అది అతని సామర్థ్యము. కానీ నేను అది లోపము. అని అంటాను. ఎందుకంటే అది ఇతరులకు ఉపయోగపడదు. నేను ఆ లోపాన్ని ఇప్పుడు తొలగించాను. అతడు ఎక్కడెక్కడ కూర్చున్నప్పటికీ కృప అక్కడ ప్రవహిస్తూ ఉంటుంది. ప్రజలు నాతోనే ఉన్నట్లుగా నన్ను స్మరిస్తారు. కానీ అయ్యో సంఘము ఎంతగా దిగజారిపోయిందో అంటే ఎవరూ దీనిని అర్థం చేసుకొనడానికి అక్కడ ఉండటం లేదు పవిత్రమైన నిజాయితీ వెళ్లిపోయింది. భౌతికత్వపు స్వార్థము పెచ్చరిల్లింది. అంతేగాక ఈ ప్రజలు కూడా నిందింప బడవలసిన పనిలేదు. వారికి అందజేయబడుతున్న ఆనందపు రుచిని ఆస్వాదించే అలవాటు వారికి వృద్ధి చెందినది. ఎవరిలో నిజాయితీ ఉన్నదో వారియెడల ఆకర్షించబడటం లేదు!(M1). నిజం చెప్పాలంటే ప్రజలందరూ ముఖ్యంగా కాన్పూరు ప్రజలు వారి వ్యక్తిగత ప్రయోజనాలను నెరవేర్చుకొని నా ప్రయోజనాలను  సేవించాలిసింది పోయి చెడగొట్టారు! వారు తీర్పు దినమున తమ మంచి చెడు పనులకు సమాధానం చెప్పవలసి ఉంటుంది. నేను కనుక భౌతిక దేహముతో ఉండి ఉంటే ఈ వ్యవహారాలు చూసే నా కన్నుల కన్నీరు వర్షించేవి.  సుఖాన్ని కాంక్షించే శక్తులు నా శ్రమను అంతా శిధిలం చేశారు."

"ఈ వ్యాస పాఠం అంతా నా చేత నిర్దేశింపబడిన, దీనిని నా దత్త పుత్రుని K1 కేవలం చూపించండి. అతడు అచ్చెరువొంది అప్రమత్తంగా ఉంటాడు. అతడు నా వృద్ధాప్యంలో నన్ను మోసం చేయడని ఆశిస్తున్నాను. నీవు విచారించకు. నిన్ను స్తుతిస్తూ తప్పెట్లు మ్రోగుతాయి అన్నివైపులా! అలా కాని ఎడల పూర్తి నిర్మాణాన్ని నేను తలక్రిందులు చేస్తాను. నీ హృదయము బాగా విచారకరంగా ఉంటే ఆ పని నేను ఇప్పుడే చేస్తాను. నేను నీ కన్నీరు చూడలేను. నీ హృదయం నుండి ఈ విచారము తీసివేయుము. లేని ఎడల సర్వశక్తివంతమైన ప్రకృతి ఇప్పుడే పైకి లేస్తుంది. నీ స్థితి గూర్చి ఇప్పటికీ నీకు భావన లేదు. గుర్తుంచుకో నీ ప్రతి కణంలోనూ నేను పరిపూర్ణముగా నా పరిపూర్ణ స్థితి లో ఉన్నాను! ఇది నీకు వెల్లడి చేయబడినది. నేను నా దేహత్యాగము చేసిన తరువాత మొట్టమొదటగా ఈ విషయము నీకు వెల్లడి చేయడం జరిగినది. నీ యెడల నాకు ఉన్న ప్రేమ గూర్చి నీవు

అంచనా వేయలేక పోయావు. ఎప్పుడూ నేను ఈ ప్రేమను దాచి ఉంచాను. ఇప్పుడు నేను మదన్ మోహన్ లాల్ కు దీని గూర్చి చెప్పడం ప్రారంభించాను. అతడు నన్ను నమ్మాడు మరియు నాకు విధేయుడై ఉన్నాడు. ఇది నాకు సంతోషాన్ని కూడా కలిగిస్తున్నది. భగవాన్ స్థిరత్వమును ప్రసాదించుగాక! ఈ సమయానికి నేను అన్ని వైపుల నుండీ నా దృష్టిని వెనుకకు మరల్చినాను."

"ఋషుల గూర్చి సంఘటనలు వ్రాసేటప్పుడు ప్రజలు తమ అవివేకపు మనసులను కూడా ప్రయోగించారు. సంఘటనలు మలుపు తిరగడం అంటే ఎప్పుడూ సమయం పడుతుంది. దైవం అయినా సరే ఏదైనా చేయాలనుకుంటే అవసరమైన కారణాలు 'అచట' నుండి ప్రారంభం చేయబడతాయి. నిర్దిష్టమైన సంఘటన సంభవిస్తుంది. ఎవరైనా ఒక ఋషి అనుకున్న ఫలితాన్ని తన దీవెన లేక శాపము ద్వారా తక్షణమే తీర్చుకుంటాడు అంటే దాని అర్థము ఆ 'సంభవము' నకు సంబంధించిన కారణము అప్పటికే 'ప్రోది' చేయబడి ఉన్నది అని అర్థము."

"నేను రామచంద్ర – 'అసలు ప్రవాహము' నాలో చొచ్చుకుపోయేట్లుగా ప్రయత్నించాను. కాని అలా చేయవద్దు అనే శబ్దం వినబడ్డం వలన ఆపేశాను. నేను ధ్యానం మానివేశాను. దీనిని గూర్చిఎటుకకై సమర్పణ చేస్తే- పూజ్య లాలాజీ నుండి నిర్దేశము ఇలా వచ్చింది: 'అది నేను చెప్పినదే! దానికి కారణము నేను నీలో పరిపూర్ణంగా 'లయం' కావడమే! అందుకే నీవు ఆ కార్యం చేయబోనవసరం లేదు. నిజం చెప్పాలంటే నీవు ఎటువంటి ధ్యానము, సాధన చేయనవసరము లేదు. నీవు దానిని గూర్చి చాలా ముందు నుండి మనస్సు పెట్టడం లేదు. నేను ఏదీ బలవంతం చేయడం లేదు. నీ లయతత్వము కూడా విచిత్ర తరహాకు చెందినది. అది ప్రజలు అబ్బుర పడేట్లు చేస్తుంది. ఎప్పుడైతే నేను నీవు నా వారసత్వపు ప్రతినిధి అని రూఢి పరచుకున్నానో నేను కొద్దికొద్దిగా నీలో లయం కావడానికి ప్రయత్నించాను. నేను నీకోసం ప్రయత్నించలేదని నీవు తలంపకుము. నేను కూడా నా కర్తవ్యము నెరవేర్చాను. అది నీ అభ్యాసమునకు సమన్వయంగా ఉండేది. నిజం

చెప్పాలంటే అది నా ప్రయోజనం కోసమే! అలాంటి వారసత్వ ప్రతినిధి లభ్యం కావడం అనేది దైవకృప మరియు ప్రసాదితం! లేకుంటే సత్-తత్వము కోల్పోవబడేది మరియు భౌతికత మిగిలి ఉండేది. మన వంశ వృక్షము విషయంలో ఈ నిరంతర కొనసాగింపు ఆ భగవానుని ఔదార్యమే ! తధాస్తు! ఎవరో ఒకరు అత్యున్నత వ్యక్తి అస్థిత్వము లోనికి ఎప్పుడూ వస్తూ ఉంటాడు. నీవు కూడా వారసున్ని పొందడంలో నిరాశ పొందవు. ఇది నా ఆశీస్సులు! ఈ విధమైన శిక్షణ అందరికీ ఇచ్చేది కాదు మరియు ప్రతి వారు దీనిని సాధించగలిగినది కాదు. సాఫల్యత సాధింపవచ్చును, ఫలితమును సాధించ వచ్చును కాని 'ఈ' విషయం ప్రతివారిలోనూ వృద్ధి చెందదు. ఇప్పుడే పూజ్య గురుదేవులు విచ్చేశారు మరియు నిన్ను ఆశీర్వదించి వెళ్ళిపోయారు. ఆయన మరొక విషయం తెలిపారు. అది కొంత కాలం తరువాత వెల్లడి చేయబడుతుంది."

"నేను నా దత్త పుత్రుడి కి కూడా కాస్త ప్రకాశాన్ని ఇవ్వాలి. ప్రజలు అతని వెంట కూడా పడతారు మరియు తరువాత అతనికి కూడా వ్యతిరేకత చూపిస్తారు. దానివలననే నేను నిన్ను అతన్ని ముందుకు తీసుకుని వెళ్ళమని (ఆధ్యాత్మికంగా) చెప్పాను. దీనిని ఆలస్యం చేయకుండా ఈ రోజే చేయుము. నీ ఈ కాలాన్ని మాటలతో వ్యర్ధ పరచకు. అది కొంత సమయం తీసుకుంటుంది. ఎందుకంటే అది నీవు ఒకే సారిగా చేయడానికి నిషింధిచబడ్డావు. అమ్ములపొది నీ చేతులలో ఉంది. ప్రజలు గందరగోళపు మోమూలు ధరిస్తారు. నేను భండారా సమయంలో నాకు ఉన్న పూర్ణశక్తితో హాజరై ఉంటాను. చర్యలు రూపుదాల్చడానికి కేవలం భావన మాత్రమే అవసరమవుతుంది. ప్రజల నుండి వచ్చే వ్యతిరేకతను లెక్కచేయక. ఏ మూల నుండి వచ్చే బెదిరింపులకు నీవు తలవంచాల్సిన పని లేదు. నీ వెనుక ఎంత శక్తి ఉంటుందంటే దానికి ఉపమానమే లేదు. అది అద్భుతం (మహిమ) లా ఉంటుంది అనే మదన్ మోహన్ యొక్క ఊహాసరియైనదే.

ఆయా సమయాల్లో నా అవగాహన గూర్చి నీకు తెలియ చేస్తూ ఉంటాను. ఏ శక్తి నీకు సాటి రాదు. ఈ మాటలు నేను మరలా మరలా పునరుక్తిగా చెబుతున్నాను. ఎందుకంటే

నీవు ధైర్యము వహించి నిలకడగా ఉంటావని దానిని పట్టుకుంటావని. నీ ధైర్యం గూర్చిన బాధ్యతను పూజ్య గురుదేవులు (పూజ్య ఫజల్ అహ్మద్ ఖాన్) తన స్వహస్తాలలోకి స్వీకరించారు. ఈ విషయంలో నీవు లోటును కలిగి ఉన్నావు. అందుకే నేను ఆయనను అర్థించాను. భండారా సమయంలో 'నా సన్నిధి' ఎంత ధృఢంగా ఉంటుందంటే ప్రతి నిమిషానికి దాని ప్రభావం ఉంటుంది.

ఆ సమయంలో నేను అన్ని పనులను ప్రక్కన పెడతాను. ఎన్ని ఉన్నా అది ఒక్కటే ఆ క్షణానికి నా ప్రయోజనం! అది మాటల్లో చెప్పాలంటే నా చేతన ఉన్న పని అది ఒక్కటే. బ్రిజ్ మోహన్ కనుక ఎక్కువ మూర్ఖపు వాగుడు మరియు జిత్తులు వేసినట్లయితే అతడిని కిందకు దిగజార్చి అణచివేసి కూర్చోపెట్టు  పథకం గోచరమైంది. అక్కడే ప్రజలు మీ సహాయకులుగా మారతారు.

<u>12-08-1944</u>:

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** <u>ఉత్తర్వు</u>:

"ఎవరి విషయంలోనూ ఆలోచించవలసిన అవసరం లేదు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ. నీ హృదయానికి చికిత్సకు ఔషధాన్ని చెపుతాను. నేను నీకు కుక్కకాటుకు చెప్పుదెబ్బ అనుదానికి అనుజ్ఞ ఇస్తాను. కారణ మేమనగా కొందరు ప్రజలు తమ మనసులను ఉపయోగించే అవకాశం ఉన్నది. అంటే భావన మరియు సంకల్పములను. నీకు సమాచారం నిమిష - నిమిషానికి అందుతుంది. ఇది కూడా ఒక శిక్షణా విధానమే. మనసు పైన ఒత్తిడి ఉందనుకో అది సందిగ్ధావస్థ స్థితికి వచ్చిందనుకో అప్పుడు తేలిక పరచడానికి ఏదేని హాస్యముగా చెప్పవలెను. అయినప్పటికీ  N1 చేసేట్లు గా అది విరుగుడుగా  కారాదు. ఇది ఒక వ్యక్తిని తన హోదాను కోల్పోయేలా చేస్తుంది."

"నీవు నా దత్త పుత్రుడు పై నిన్నటి రాత్రి చేసిన పని చాలా బాగుంది. నీవు ఏ బిందువు వద్దకు అతడిని తీసుకుని వచ్చావో  ఆ బిందువుకు మాత్రమే ప్రాణాహుతిని ఇవ్వాల్సిన అవసరముంది. అతనిని ఇంకా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం లేదు.

అతడు బలహీనంగా ఉన్నాడు మరియు వృద్ధాప్యంలో ఉన్నాడు. బ్రిజ్ మోహన్ లాల్ యొక్క పతనము ఆరంభమైనది. అతడు శవం వెదజల్లే చెడు వాసనను వెదజల్లుతున్నాడు. నీవు కూడా అతనికి ప్రాణాహుతి ఇవ్వడం ఆపి వేశావు. అతని అడుగులు ఎన్ని అయినప్పటికీ అవి అధోముఖంగానే ఉన్నాయి. నీవు నీ పనిని చేయము ఫలితాన్ని గూర్చి పట్టించుకోకుము."

<u>**పూజ్య గ్రాండు గౌరవనీయులైన గురుదేవులు**</u> A1 విషయము నుద్దేశించి సూచనలు ఇలా ఇచ్చారు.

"అతని గురించి జాగ్రత్త తీసుకోనుము. దీనికె నేను నిన్ను అదేశిస్తున్నాను. దీనికి సంబంధించిన పూర్తి బాధ్యత నీదే. నా జీవిత కాలంలో నేను అతని సంరక్షణ చూసుకునేవాడిని. ఇహ ఇప్పుడు నేను అతని సంరక్షణ నీకు వదలుతున్నాను. పెద్దరికం అనెడిది బుద్ధి కుశలతకు సంబంధించినదే కాని వయస్సుకి కాదు. ఒక పర్షియన్ సామెత. అతని స్థితి చాలా దిగ జారిపోయింది. బ్రిజ్ మోహన్ లాల్ కూడా ఆదే ప్రభావానికి లోనయ్యాడు. అందుకే నీ ప్రాణాహుతి అతని (B1) విషయంలో పనిచెయ్యదు. వ్రేళ్ళను సరిగా చూసుకుంటే కొమ్మలు, రెమ్మలు తాజాగా తయారయ్యి కొత్త చిగురుటాకులు వస్తాయి. ఆతను (A1) విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలి. అది నీవు అవసరమైన చోట చేయగలవు. నీ గురుదేవులు నీకు కావలసినది అంతా ప్రసాదించారు. నేను కూడా ఏ లోటూ లేకుండా చూస్తాను. నీ 'ఉనికి' వలన ఈ ప్రపంచం మొత్తము ఆధ్యాత్మిక తేజస్సుతో వెలుగొందుతుంది. చాలా మంది ఋషులు, మహాత్ములు నీ ముందు వాళ్ళు, సూర్య కాంతి ముందు వెల వెల వోయే క్రొవ్వొత్తుల వలే ఉంటారు. నీ గురుదేవులు చెప్పిన విధంగానే నేను కూడా నీ పురోగతి యొక్క అవధికి ఆతం లేదని చెప్పగలను. ధైర్యాన్ని కూడాగట్టుకో. నేను కూడా బాధ్యతను తీసుకున్నాను." ఇలా నిర్దేశిచి పూజ్య గ్రాండు గురుదేవులు వెడలి వోయారు.

“నా పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నీకు అప్పగించిన పనిని సంపూర్ణ హృదయము మనస్సు పెట్టి చేయము. ఇది నీకు అపారమైన మేలుని చేకూరుస్తుంది. నేను నా జీవిత కాలంలో నా పేరు శాశ్వతం చేసే వారు ఒకరు ఉండాలనే కోరికను పెంచుకున్నాను. ఆ కోరిక ఫలవంతమైనది. నేడు భగవానుడు దానిని నా దృష్టికి తీసుకు వచ్చాడు. పూజ్య గురుదేవులు నీకు ప్రాణాహుతిని కూడా ఇచ్చారు.”

మా మధ్య జరిగిన సంభాషణ లో M1 ఇలా అన్నాడు. “ అందరూ పూజ్య గురుదేవులు దర్శనాన్ని పొందారు. కాని నాకు ఎందుకు ఆ సౌభాగ్యాన్ని కలుగ చేయలేదు ? ఇందులకై నాలో గల లోపము ఏమిటి ? అది గనక ఏదో తెలిస్తే నాకై నేనే తొలగించు కుంటాను లేక పూజ్య గురుదేవులని దాని నిర్మూలనకై ప్రార్థిస్తాను.”

M1 తన సమర్పణ తానూ చేసుకుంటున్న సమయం లో పూజ్య గురుదేవులు విచ్చేశారు. వారు “నేడు జన్మాష్టమి మదన్ మోహన్ లాల్ కు అభినందనలు తెలియజేయము. అతడు తన స్థితిని పరిశీలింపవచ్చు. అతడు దేని గూర్చి ఫిర్యాదు చేస్తున్నాడో అది తొలగింపబడింది.” మదన్ మోహన్ లాల్ తన స్థితిని పరిశీలించాడు. అప్పుడు అతను ‘ఆయన్ని మాత్రమే తనలో పూర్తిగా చూడగలిగాడు.’

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** ఉత్తర్వు పునఃప్రారంభించబడింది:

“నీవు గౌరవనీయులైన A1 విషయంలో ఏం చేయాలనుకున్నావో అది సరియైనదే! అలాంటి గౌరవనీయులైన మహాత్ముడు తన విశ్వాసాన్ని, నిష్ఠనూ  పకడ్బందీగా ఉంచుకోక పోవడం దురదృష్టం. మన పూజ్యగౌరవనీయులైన గురుదేవులు దీని బాధ్యత నీమీద మాత్రమే ఉంచారు. నీవు ఈ బాధ్యతను నిర్వర్తిచడం లో విఫలుడవు అయితే మంచి చెడు పనుల పట్టీ లెక్క చూసే ప్రళయ దినమున  జవాబు చెప్పాల్సి ఉంటుంది. ఒక మహాతుమునికి ముఖ్యమైన గుర్తు అతనికి సన్నిహితంగా ఎవరైనా వస్తే ఆ వ్యక్తికి ఏ విధమైన బాధ లేక దిగ్భ్రాంతి లేకుండా అతని మానసిక చైతన్యం నిలకడ అయిపోవాలి. పధకము దృశ్య మానమైనది.”

"ఇది నీ దృష్టికి తేవడంతో ఉద్దేశ్యము నీ గురుదేవుల అత్యుత్తమ స్మరణ శబ్దము ను నీలో చురుకుగా పదునుగా చేయుటకు మరియు నేను నిన్న నీకు ఏదైతో చెప్పానో అది నీకు నిజంగా అనుభవానికి వచ్చేట్లు చేశాను. ఫలితంగా నీ శరీరం లోని ప్రతి కణము 'అంతిమ సత్యం' యొక్క శక్తిని అనుభూతి చెందుతూ ఉంది మరియు 'దాని వైపు' కేంద్రీకరింపబడి ఉన్నది. నిజానికి అలాంటి స్మరణకు ప్రయోజనము ఇదియే!(Shabda or Ajapa). కేవలం శబ్దాన్ని ఊరికే మాటిమాటికి పలుకుట వలన ప్రయోజనం ఉండేట్లయితే చిలక కూడా లాభం పొంది ఉండేది! మదన్ మోహన్ లాల్ కూడా ఆధిపత్య శిక్షణను నిర్వహించాలి. అతడు దీనిని వ్రాసుకోవాలి. ఈ స్థితిని సృజించడానికి విధానము రామచంద్ర అనుసరించినటు వంటిదే! నిజం చెప్పాలంటే ప్రకృతి నిన్ను ఆ స్థితికి తీర్చిదిద్దు తోంది. నా వంతు ఒక పరికరము వలె మాత్రమే! ఇది అంతా పూజ్య గురుదేవులు గారి ఆశీస్సుల ఫలితమే."

<u>13 -08- 44:</u>

గడచిన రాత్రికి సంఘటనలు ప్రశంసనీయము నేను నీ అభ్యర్థన వలన నిన్ను అధో స్థాయికి తీసుకు వచ్చాను. నీకు ఎప్పుడు ఇష్టమైతే అప్పుడు మరల నిన్ను ఊర్ధ్వ స్థాయికి తీసుకు వెళ్తాను. నీ పూర్తి నిమగ్నత నాకు రుచించదు. కానీ ప్రేమ వలన నేను దాని గూర్చి ఏమీ చెప్పలేక పోతున్నాను. ఇప్పటికీ నీ హోదాలో పతనము లేదు. కేంద్రీకరణ మాత్రమే తగ్గించబడింది. నీలో ఆ స్థితి ఇంకా కొంత కాలము కొనసాగిస్తే అత్యున్నత మహాత్ముడు (highest saint) అయినా అత్త్యున్నత స్థితి లో ఉన్న వ్యక్తి అయినా సరే నీ ప్రాణాహుతిని తట్టుకోలేడు. నీవు ఒక్క నిమిషమైనా ఎవరికైనా ప్రాణాహుతి ఇవ్వడానికి తగని వాడివి గా అయ్యేవాడివి. భౌతిక దేహం తరువాత వచ్చే దశ కు నీవు వెళుతున్నావు. సరియైన అంచనా వేసే తత్వము నీవు కోల్పోయి ఉండేవాడివి. 'మూల తత్వము' తో కూడా లయ తత్వము పొందిన తరువాత కూడా ఇదే స్థితి నెలకొని ఉంటుంది. అప్పుడు నీవు నా పనిచేయటకు సామర్థ్యము లేకుండా ఉండే వాడివి. నీ దేహము కూడా ఎక్కువ కాలము పని చేయగలిగేది కాదు. కాస్తంత తోపు ఇచ్చిన నీవు ఈ భౌతిక నిర్మాణమైన పంజరము

నుండి ఎగిరి పోతావు. ఆధ్యాత్మిక అభివృద్ధిలో దీనికి ఉపమాన మైనది లేదు మరియు పెద్ద పెద్ద ఋషులు కూడా దీని గూర్చి గర్వపడతారు కూడా, నీ అభివృద్ధి స్థాయి ఎలాగో నాతో సురక్షితమై ఉంటుంది. అది నా అదుపులో ఉండే పవిత్రం నిధి. చిట్టచివర నా స్థితి ఎలాగ వచ్చిందో కానీ నీవు అది ఆరంభం నుండే పొందావు. నా స్వంత విషయంలో నేను సంపూర్ణ లయం అందుబాటులో ఉన్నట్లు అవగాహనకు వచ్చింది. అప్పుడు నేను ఒక్కసారి అందులో ప్రవేశించాను. నీవు అది చేయనవసరంలేదు. నేను నీలో ఏది ప్రయోజనం కోసం అయితే ఉంచానో అది నాలో లేదు. అనగా కఠినత్వం, మొదలగునవి. నీ దేహం నిలిచి ఉండటానికి అది అలా అవసరం అయింది. ఈ విషయంలో నీవు పశ్చాత్తాపం చెందడం గానీ అపరాధ భావన గానీ చెందవలదు. ప్రతి దానికి నేను బాధ్యుడిని. సర్వము సరియైన కణాల్లో జరుగుతున్నాయి. నీవు ఏ విషయంలోనూ లోటు కలిగి ఉండవు. నీ స్థితి ఇంకా పెంపొందుతుంది. రూప మాత్రం మార్పు చెందినది. అనగా దాని దిక్కు దిగువవైపు కేంద్రీకరించబడినది. ఇది నీ జీవితకాల అభ్యాసము ఒక్కసారే ఉడుకు లెత్తినది దానిని తెరవగానే. దీని గూర్చి నీ తప్పు లేదు. నీకు నేను సర్వము ఇప్పటికే ప్రసాదించాను. పెద్దలు కూడా అవసరమైనది ఏది వదలలేదు. ప్రతిదీ నీ అదుపులో ఉండే బిందువు వద్దకు నీవు ఇప్పుడు తీసుకురాబడినావు. నీవు కొలదిగా ఇవ్వాలని అనుకుంటే అంత మాత్రమే ఇవ్వగల సమర్థుడవు అవుతావు. మరియు నీవు ఎక్కువ ఇవ్వాలనుకుంటే అది కూడా సాధ్యమే! ఇంతకు ముందు ఈ విషయన్ని అదుపుకు అతీతము. నీవు ఎవరికి ఇవ్వాలనుకుంటావో అతడు ఒక్కసారి వరదతో నిండిపోయేవాడు. దానికి ఆవల అతని మెదడు చెల్లాచెదురు అయ్యే ప్రమాదం ఉండేది. మదన్ మోహన్ లాల్ మాత్రం ఈ స్థితి కంటే చాలా ఎక్కువ మేలు పొందారు. అయినా పరిమితులు ఉన్నాయి. ఎవరి కయినా దానిని భరించడం కష్టమే. దానికి అతీతంగా మదన్ మోహన్ లాల్ అయినా ప్రయోజనం పొందగలిగి ఉండేవాడు కాదు. అందువలన ఆ స్థితిని తగ్గించమని నీవు ప్రార్థించడంతో తగినది. నీవు దానిని తగ్గించమని అడగకపోతే నేను నిన్ను ఎన్నడూ దిగువ స్థితికి తీసుకు వచ్చేవాడిని కాదు. అది నాకు ఎంతో శ్రమ అయినప్పటికీ. ఇప్పుడు ఇది నీకు నష్టము

కలిగించేది కాదు. కానీ నేను లాభం పొందాను. ఎప్పుడు కోరుకుంటే అప్పుడు నేను ఆ స్థితికి నిన్ను అదే కేంద్రీకరణ తో తీసుకెళతాను మరియు ఎప్పుడు నీవు అడిగితే అప్పుడు నిన్ను ఈ ప్రస్తుత దశకు వెనుకకు తీసుకు వస్తాను మరియు నీవు అక్కడ ఎంతకాలం ఉండాలను కుంటావో అక్కడ అంతకాలం ఉంచుతాను.

వార్షికోత్సవ సమయాన అవసరమైతే నేను నిన్ను ఆ బిందువు వద్ద నాకై నేనే ఉంచుతాను. అవసరాను గుణంగా నీవు ఆ బిందువు వద్ద నిలబడతావు. అయినప్పటికీ నీవు అచట నెలకొని ఉండవు. పూర్తి అయిన తరువాత నీవు ప్రస్తుత స్థితికి తిరిగి వస్తావు. నా జీవితకాలంలో అది నా నిర్వహణా విధానం కూడా. నాకు ప్రతి దాని పైన అదుపు ఉండేది. కానీ నీవు అదుపు తప్పి వెళ్ళిపోయావు. నీ కేంద్రీకరణ దేనిపైన అయినా సరే ఒకసారి వృద్ధి చెందితే దానిని తొలగించడం గానీ లేక వెనుకకు మరల్చడం కానీ చాలా కష్టము. అది నీ సహజత్వము మరియు అదియే నీ అభివృద్ధికి కారణము. నీవు అంతిమ ప్రయోజనం కేంద్రీకరింపబడి ఉండుట అనేది భగవానుని అపార కృపా ఫలితమే.

“కేంద్రీకరణ మరింత దేనిపైన అయి ఉంటే దానిలో కూడా అదే మోతాదులో పదును ఉండేది. నీ సరళత నీ భాగ్యాలకు మేలి ముసుగులా ఉపయోగపడింది. ఇది నా ప్రయోజనంసాఫల్యం కావడానికై ప్రకృతిచే ప్రసాదించబడిన సురక్షిత కవాటము. ఎందరో భాగ్యవంతులు నావద్దకు వచ్చారు. నీవు తప్ప ఎవ్వరూ వృద్ధి చెందలేక పోయారు. ఇది అనుభవ విషయము. నేను నీకు చెప్తున్నాను వారి నుండి అనగా ధనవంతుల నుండి వ్యక్తి ఎక్కువగా ఆశించరాదు. ఎప్పుడు ఒక భాగ్యము ఉన్నదో మరోదాని వైపు కేంద్రీకరణ కష్టము. దైవంకై అన్వేషించేవారు ఆందోళనలతోను, తలక్రిందులై పోయి ఉండటానికి అదియే కారణము అయి ఉంటుంది. జీవిత అత్యవసరాల విషయాల్లో కూడా లోటు కూడా ఉంటుంది వాళ్లకి. ఇది సామాన్యమైన పరిశీలన. నీ విషయం మాత్రమే మినహాయింపు. ఎలాగైతే నేమి ఒక భాగ్యవంతుడుని సరియైన మార్గంలో నిలుప గలిగినది నేనొక్కడిని ఐనందులకు సంతోషిస్తున్నాను. నీ వంశ వృక్షంలో ఈ ఉదాహరణ కనబడదు. ఇది నా త్యాగపు ఫలితం.

ఈ సమయంలో నా ప్రేమ ఋగ్గ దశలో ఉన్నది. ఎప్పుడైతే నీవు కూడా మిక్కిలి త్యాగాన్ని అర్పించడానికి సిద్ధపడతావో అప్పుడు ఈ స్థితి నీ నియంత్రణలో ఉంటుంది నా విషయంలో వలె. అయినప్పటికీ నీ బాధ్యత పెరుగుతుంది. ఈ విషయంలో జాగ్రత్త వహింపుము. ఇప్పుడు నా పూజ్య గురుదేవులు వద్దనుండి ఇదే ఆదేశాన్ని పొందాను మరియు ఆయన ఆజ్ఞాపాలన నేను నా ప్రథమ కర్తవ్యంగా స్వీకరిస్తాను. ఆయన ఆదేశం విషయాల్లో నేను నిస్సహాయుడను. నిస్సందేహంగా నీవు నీ బాధ్యత విషయం లో సఫలీకృతుడయ్యేట్లుగా పూర్తిగా చూస్తాను. పూజ్య గురుదేవుల హృదయం నీ కోసం ఉవ్విళ్లూరుతున్నది. నా ప్రేమ కంటే ఆయన ప్రేమ ఏ మాత్రం తక్కువ కాదు. ఇంకా ఎక్కువ కూడా ! ఆయన ఎక్కువగా ధైర్యం గూర్చి శిక్షణను ఒక్కటే నొక్కి చెబుతున్నారు మరియు నిన్ను దానితో నింపారు కూడా! మరియు ఏలోటు ఉండకుండా చూడమని నన్ను ఆదేశించారు కూడా."

"నా ఉద్దేశ్యము ఏమంటే నా వారసులు సమాచార, ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా ఒకరి తరువాత ఒకరు నీవద్దకు వచ్చి వార్షికోత్సవం లోపు వారు సరిఆవగలిగితే అది నీకు కూడా చాలా సహాయకరంగా ఉంటుంది. ఇప్పుడు నీవు దైవము నీ సహాయకుడని భావింపుము. నేను మదన్ మోహన్ను వార్షికోత్సవం సమయానికి మరింత ఉన్నత స్థితికి సిద్ధం చేస్తాను. వీళ్ళంతా నిన్ను అవసరమైన సమయానికి మోసం చేశారు. నేను వారిని పైకి తీసుకొని వచ్చింది ఇందుకేనా!? రామేశ్వర ప్రసాద్ మిశ్రా కూడా తొర్రలోని పాములా రుజువు అయ్యాడు, అతడి నుండి అదియే ఆశింప వచ్చును, దైవం అలాంటి ద్రోహులనుండి మాత్రమే రక్షించగలడు. ఎవరూ నీతో ఉన్నా లేకున్నా సరే నేను ఎప్పుడూ నీ తోనే ఉంటాను. ఇప్పుడు నేను ఏ ఉపాయం ఉపయోగించాలో అవగాహన లేకుండా ఉన్నాను. వారి స్థితి యొక్క పథకము కనిపించింది. నీకు నీవే ఆలోచించి సూచించుము. ఈ ప్రజలు ఒక పక్కగా కూర్చుని తమ స్వంత విచిత్ర నిర్ణయాలతో ఊహలతో ఉన్నారు. ఎవరికీ ఎవరి గురించి గానీ ఆలోచన లేదు. వారు గురుత్వపు మత్తులో ఉన్నారు. నిజం చెప్పాలంటే వారు నా పని లో నిమగ్నమై లేరు. తమ ఇంద్రియలోలతను అనుసరించడంలో మునిగిపోయారు మరియు అదే ఆనంద పూరితస్థితిలో అనుభవం పొందుతున్నారు. దానినే సర్వము అని

తలంచుచున్నారు. వారికి కనీసం ఆధ్యాత్మికత యొక్క స్పర్శ అయిన లేదు. దానిని చేరడానికి ఇంకా ముందుకు పోవాలి. మరియు ఈ విధానమును అనుసరించే ప్రజలు దానికంటే ముందు వచ్చే దానిని సరియైన ఆధ్యాత్మికత గా తీసుకుంటారు. నేను చాలా తరచుగా ఈ వారసుల గూర్చి చెబుతూనే ఉన్నాను. నా ఉద్దేశ్యము వారి అసలు స్థితి వర్ణించాలని. నా అసలైన ప్రయోజనం చనిపోయినది. గౌరవనీయులైన A1 యొక్క స్థితి రాత్రి బాగా ఉంది."

<u>14- 08 -1944:</u>

<u>***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***</u> <u>ఉత్తర్వు</u>:

"S1, C1 కి తాను బానిస అవడానికి వీలు కల్పిస్తున్నాడు. ఎందుకంటే తన గుంపు కూడా పెరుగుతుందని. ఎవరూ సత్-తత్త్వ అన్వేషకులు కారు. S1 తనను తాను పరిపూర్ణునిగా తలంచు తాడు. అక్కడ ఒక రహస్యమున్నది. ఎప్పుడు వ్యక్తి నిస్వార్థంగా శిక్షణను ఇస్తాడో అప్పుడు మాత్రమే ప్రభావముంటుంది. ఇది నిజాయితీ(ఖులూస్) అని తెలియ బడుతుంది. నేను నా దేహత్యాగము చేసిన వెంటనే నీవు కలరా పొందావు. నీ విరేచనాల రూపంలో లక్షణాలు ఇంకా ముందుగానే పొడ సూపాయి. దానికి కారణం ఏమంటే నేను ఒక్కసారిగా నిన్ను శక్తితో నింపాను. అందుచే గడ్డ కట్టుకుని ఉన్న సంస్కారాలు మురికి పరిశుభ్రం కావడం ఆరంభమైనది. ఆ బదిలీ అయిన శక్తికి తావు ఇవ్వడానికై ఇది అవసరము. ఈ అనారోగ్య సమయంలో నేను నీ చెంత ఉన్నది నిజమే మరియు నీవు బాధ పడకుండా ఆ భయంకర వ్యాధి నుండి పూర్తిగా బయటడేట్లు చేశాను. ఆ సమయంలో నీకు మార్ఫింగ్ ఇంజక్షను ఇవ్వరాదు. అది భౌతికమైన మత్తును కలగచేస్తుంది. అది క్షాళనా కార్యక్రమంపై తన ప్రభావాన్ని చూపించింది. మరియు నీవు స్వస్థత పొందడాన్ని ఆలస్యం చేసింది. లేకుంటే శక్తి త్వరగా జీర్ణం అయి ఉండేది. నీవు ఈ స్థితి గూర్చి నీ దినచర్య లో వ్రాశావు. నీ మార్గదర్శకుని భౌతిక పతనం తరువాత నీవు అపారమైన శక్తి ని అనుభూతి చెందావు అని. ఈ దినచర్య కొందరి ప్రజల గమనింపు లోనికి వెళ్ళింది. మరియు N1 యొక్క

హృదయం ఒక సూచికను గ్రహించింది. మిగతా ఎవరూ దీనిని పట్టుకొని గలిగేవారు కాదు. N1 కి లయత్వం గూర్చి అవగాహన చేసుకునే సామర్థ్యం ఉంది. ఇది ముందు జాగ్రత్త లేక పోవడం వలననే  జరిగినది. భవిష్యత్తు లో నేను ఒక ఆదేశము జారీ చేస్తున్నాను. ఈ విధమైన దినచర్య పంపడం గాని లేక అందులోని విషయాలు తెలియపరచడం గానీ వ్యక్తి తన మార్గదర్శకునికి తప్ప మరెవరికీ చేయరాదు. M2 ప్రత్యేకంగా ఈ విషయం గమనించాలి. తన స్థితులు ఎవరికీ వెల్లడి చేయరాదు. తన గురువుకు తప్ప అని. ఇతరులకు కూడా నా ఆదేశములు ఇంతే. అలాంటి అనుభవాలతో ప్రస్తుతం నా హృదయం గాయపడింది.”

“నేను నీ సంస్కారాల దగ్ధం మరియు భోగము స్వప్నాలలోకూడా చేశాను! మరియు వాటి రూప ధారణ చాలా ముందుగానే అంతమైంది. నీ విషయంలో నేను వాటి భోగము మనిద్దరం కలిసి అనుభవించేటట్లు తరచుగా చేసేవాడిని. నామ మాత్రంగా ఈ ముద్రలు మిగిలి ఉన్నవి.  అది నీ జీవితము కొనసాగేట్టు చేయుటకు మరియు నీవు నీ భౌతిక దేహము వదల కుండా ఉండేందుకు కొన్ని అడ్డంకులు కూడ ప్రవేశపెట్టబడినవి. నీవు ఉన్న బిందువు వద్దకు ఎవరైనా సరే నిర్మలత్వం పొందకుండా చేరలేరు. ఇది నా పరిశోధన. నీవు స్థిర పడిన చోటకు ఒక వ్యక్తి ఎలా చేరడం ? ముద్రలకు వ్యతిరేకముగా అడ్డంకులను సృష్టించుట వలన. ఈ విషయం ప్రజల అవగాహనకు అతీతంగానే మిగిలిపోయి ఉంటుంది. ఇది ఒక నూతన విషయం. దృశ్యం గోచరించింది ముద్రలు మేఘమాలికల వలే ఈదు లాడుతున్నట్టు గా ఒక పరిమితిలో నీ ముందున్నది. ఈ స్థితియొక్క పథకము ఆ పరిమితి చెల్లాచెదురు అయితే తక్షణమే నీవు నీ దేహాన్ని వదిలి పయనం చేస్తావు. ఇది చాల సూక్ష్మమైన విషయం దీని అవగాహనకు ప్రజలకు ఏ మాత్రమూ సమర్ధత కలిగి ఉండరు. ఇప్పుడు నీవు నీ యొక్క కొన్ని ముద్రలు భోగానికి గురికాకుండా ఇప్పటికీ ఎలా నెలకొని ఉన్నది నీవు గమనించావు. అవి ప్రాణశక్తితో కూడి ఉన్నాయి. పథకము కనిపించినది. ముద్రలలోంచి ఒక విద్యుత్తు లాంటి ప్రవాహము చొచ్చుకొని పోతున్నది వాటి అస్థిత్వము నిలబడేందుకు అవి వెల్లడైనది. ఎప్పుడు ఈ అంతర్ వాహక శక్తి అంతమవుతుందో అప్పుడు

ఈ ముద్రలభోగము పరిసమాప్తమవుతుంది. మరియు నీవు “అత్యున్నత అస్థిత్వము” వైపుకు యాత్ర కొనసాగిస్తావు.

నా మనస్సుకు సంస్కారాలకు ఏర్పాటు చేయబడిన ప్రాణశక్తి ఒక నిర్దిష్టమైన పద్ధతి ద్వారా ఆపు చేయవచ్చునని తట్టింది. వెంటనే ఆ దేశము వచ్చినది ముద్రలకు సరఫరా అయ్యే ప్రాణశక్తిని ఎన్నడూ ఆపేపని చేయకుము. ఈ ప్రయోజనంగా నీవు ఈ పథకం సూచించ బడలేదు! నా చేతుల్లోకి కనీసం కొంత అయినా వదులుము! నేను నీ నుండి పని తీసుకోవాల్సి ఉంది. నీ దృష్టికి పథకము కనిపించగానే ఆ ప్రత్యేక పద్ధతి నీ వలన గ్రహింపబడినది. అది నీ మనస్సు యొక్క సామర్థ్యము. అది పరిశోధనకు చాలా అతీతమైన విషయము. మదన్ మోహన్ లాల్ జోక్యం చేసుకుని ఒక ఆధిపత్య ఉపాయము లేక పరికరము రహస్యంగా ఉంచబడాలి అని అన్నాడు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు లాలాజీ*** నిర్దేశము ఇస్తూ:

“రామచంద్ర నుండి ఏ ఉపాయాన్ని నేను రహస్యంగా మిగల్చలేదు. అయినప్పటికీ అతని ప్రవృత్తి అతన్ని అలా చర్యలు తీసుకొనేట్లు చేయదు. ప్రేమ ద్వారా అతడు ఎవరినైనా ఎవరికైనా కార్యము నిర్వహించ గలుగు తాడు. అతని మనో ప్రవృత్తి లో బిరుసుతనములేదు. అలాంటి వ్యక్తి నాకు ఎవరైనా దొరికితే నేను ఏ ఉపాయాన్ని రహస్యంగా దాచి ఉంచను. నా హృదయము పూర్తిగా దివ్య ఉదారతతో నిండి పోయి ఉన్నది. మరియు అదే ప్రత్యేకతలు వృద్ధి చెందడం ఆరంభమైనది. ఒకరోజు నేను నీకు స్థితిని ప్రసాదించాను. దాని గూర్చి ముందుగానే సూచన ఇవ్వబడినది. దాని ప్రయోజనం ఆఖరికి చివర బంధము కూడా మిగిలి ఉండరాదని. రహస్య బహిర్గతానికి సూచన అనుసరించినది. అది నీవు కోరుకునే మరణానికి సూచన. నిజానికి ఆ కోరిక ‘పరిపూర్ణ లయత్వానికి’ / పరిపూర్ణత్వానికి చెందినది. ఇది నీకు గుర్తు ఉండే ఉంటుంది. ఇప్పుడిక ఏబంధము ఉండదు. ఛాతీ పరిపూర్ణంగా పవిత్రంగా ఉంటుంది మరియు ఎవరు ఇష్టపడితే వారు దానిని పరిశీలింపవచ్చును. ‘దివ్య తేజస్సు’ అందులో వెదజల్ల బడుతున్నది. ధృవ దశ వచ్చేంత వరకు శిక్షణ ఒసంగే సామర్థ్యమును

చేరనట్లే! ప్రయోజనం నెరవేర వచ్చును కానీ మరొకరిని దశలను దాటించడం అచట ఉండదు. మదన్ మోహన్ లాల్ సూచించిన ఉప-ధృవుని అర్థము అది కాదు. దాని అర్థము ధృవుని ప్రతినిధి అనియే! ఉపత్వమునకు నిజమైన అర్థము ఇద్దరి గురుశిష్యులు స్థితులు ఒకేలా కావడం!

"నేడు నేను కాన్పూరుకు వెళ్లాను అక్కడ స్థితి ఈ కవిత వలె ఉన్నది -- "ఘజ్నికి ఆ హాస్యయుత ఆదేశము లేదు ప్రియ బానిస అయాజ్ నుదుటి పై ఉంగరాల జుట్టు యొక్క ముంగురులు లేవు". N1 తన కర్మల ఫలితం పైననే పయనిస్తున్నాడు వారి సహాయానికి ఏ శక్తి రావడంలేదు నాశనం ఆరంభమైనది."

"ఈ అర్ధ కవిత ఆఫ్ఘనిస్తానుకు చెందిన ఒక ప్రముఖ రాజుకు ఇష్ట మైన తన బానిసకు సంబంధించినది. మిగతా దేశాలు ఆ బానిస అయాజ్ అంటే ఎంతో అసూయ పడేవారు. దానికి రాజు తనకి ఇష్టుడైన బానిస గొప్పతనాన్ని నిరూపించడానికి తన సభాసదులను ఒకరి తరువాత ఒకరు రాజ్యం రాజధాని వీదులలో పోయే ఊరేగింపుకు సంబంధించిన సమాచారాన్ని కనుగోనమని ఒకరి తరువాత ఒకరిని పంపిస్తాడు. సభాసదులు అందరూ వెళ్లి వచ్చి ఒక ప్రశ్న కు సమాధానం ఇవ్వగలుగుతారు కాని మరొక ప్రశ్నకు సమాధానం ఇవ్వలేక పోతారు. కాని అయాజ్ మిగతావారి లాగే అతణ్ణి కూడా ఒక ప్రశ్న నిమిత్తమై పంపించినా ఊరేగింపుకు సంబంధించిన ఏ ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడానికి సంసిద్ధుడుగా వస్తాడు."

"మదన్ మోహన్ లాల్ చలికాలంలో తామరపద్మం లోని ఆకుపచ్చ గుత్తిలోని తెల్లని పప్పుని ఉపయోగించవచ్చును. ఇది అతని రోగానికి మందు ఇది అతనికి ప్రయోజనకరము."

<u>15- 8- 44:</u>

"నేను ఆధ్యాత్మిక శిక్షణలో ఎలాంటి రహస్యములు తెలుపుతున్నాను అంటే అవి ఎవరి అవగాహనకు గానీ అధిపత్యానికి గానీ చెందినవి మరియు ఎక్కడ దొరకనివి. నేను నా

జీవిత కాలంలో ఎంతో విలువైన సమయాన్ని ఈ పరిశోధనలకు వినియోగించాను. దీని వలన దైవ సృష్టికి ప్రయోజనం కలుగవలెనని. నా హృదయం దైవసృష్టి ఎడల ప్రేమతో ఉప్పొంగి పోతున్నది.  ఇక్కడ రెండు శిక్షణా విధానములు రహస్యమైనవి వెల్లడి చేయబడినవి."

పైన చెప్పబడిన ఉపాయములు ఆధ్యాత్మిక శిక్షణలోని రహస్యములు. ఇవి అందరికీ చెప్పదగినవి కావు. ఇవి ప్రయోజనము కలిగించేవి కావు. దీని విలువ ఎవరికీ తెలిసేది కాదు. ఇలాంటి విషయాలు హృదయము నుండి హృదయానికి ఒకే ఒకరికి తెలుస్తాయి. అలాంటి విషయం గూర్చి N1  కి ఎన్నడూ స్పర్శ అయినా లేదు. బ్రిజ్ మోహన్ లాల్ కి నీవంటే ప్రేమ ఉన్నది మరియు కొన్నిసార్లు నీవైపు కేంద్రీకరింప బడుతుంటాడు.

M1 సమర్పణ: "అతడి ప్రేమ భాగ్యవంతుల పైననే! బ్రిజ్  మోహన్లాల్ ఎన్నడైనా పేదవాడిని ఎవరినైనా ప్రేమించాడా?"

***పూజ్య లాలాజీ ప్రత్యుత్తరం ఇస్తూ:***

"చాలా కథలు అల్లబడినవి అయినప్పటికీ మదన్ మోహన్ లాల్ ముక్కుసూటిగా విమర్శించే అలవాటు వలన చాలా నష్టం అనుభవించాడు. అతడు ఈ అలవాటును విడనాడాలి. అతడు చాలా హృదయ రంజకంగా సంభాషించాలి. కానీ నిజం నుండి దూరంగా వెళ్లరాదు. ఏది ఏమిటో అని తెలుసు కోవాలనుకుంటే అతడు నన్ను ఉపమానంగా తీసుకోవాలి."

నిర్దేశము కొనసాగుతూ:   నీవు A1 విషయంలో అనుసరించిన పద్ధతి నూతనము మరియు ప్రశంస నీయము దీనిని గమనించి మన పూజ్య గురుదేవులు చాలా ఆనందించారు. ఎవరు ఆధ్యాత్మిక శిక్షణను నీ కన్నా ఉత్తమంగా ఇవ్వలేరని నేను అర్థం చేసుకున్నాను మరియు నమ్ముతున్నాను కూడా. ఇది ఒక దివ్య వరము. దీనికి తగిన కృతజ్ఞతలు తెలుపుట ఎలా? ఈ సద్గుణ శీలం సేనా సమూహంచే సాధించగలిగేది కాదు.

దీని తరువాత పూజ్య లాలాజీ మరొక పద్ధతి వెల్లడి చేశారు

“ఈ పద్ధతి ఎవరికీ చెప్పరాదు ఎందుకంటే ప్రజలు దీనిని సుఖాన్వేషణలో వినియోగింప నారంభిస్తారు. ఇది తక్షణ ప్రభావాన్ని ఫలితాన్ని ఇస్తుంది. ఈ పద్ధతి ప్రశిక్షకులకు  కూడా చెప్ప రాదు. ఒక్క నిమిషంలోనే పూర్తి శిక్షణా కార్యక్రమమును పూర్తి చేయగల సామర్ధ్యము నీవు కలిగి ఉన్నావని నేను ధ్రువీకరిస్తున్నాను. పథకం దృశ్యమాన మైనది. ప్రారంభం నుండి నేను నీకు ఇలాగే శిక్షణ ఇచ్చాను. ప్రస్తుతానికి కూడా అది అలాగే ఉంది. దీనికి తగిన వ్యక్తిగా ఎవ్వరూ లభింపరు.”

నీ భౌతిక దేహం బాగుండకపోవడానికి మరొక కారణం ఉన్నది. తులనాత్మక స్థితి – సామ్యఅవస్థ ప్రభావము నీ దేహము లోని అన్ని అవయవాల పైనా ఉన్నది. దాని ప్రభావం క్రింద వాటి క్రియలు కూడా  క్షీణించినవి. ఉదాహరణకు నీకు ఆహారంగా ఆకలి ఉండదు. దీనికి కారణము అదే ప్రభావం. నీవు ఎంతటి లెక్కచేయని స్థితిలో ఉన్నావంటే నీ దృష్టి ఆకలి మొదలగు వాటి పైన ఉండదు. ఇదే విషయం మిగతా అన్ని ఇంద్రియ సంబంధిత గ్రంథల పైన ఉన్నది భౌతిక దేహం లో.”

(దీని తర్వాత పూజ్య గురు దేవులు ఒక లేఖను ముఖ్యమైన సూచనలు కలిగి ఉన్న దానిని నిర్దేశించినారు)

14-08-1944 న M2 వ్రాసిన ఉత్తరానికి పూజ్య గురుదేవులు లాలాజీ నిర్దేశించిన ఉత్తరము. నా ప్రియమైన నీవు, ఎల్లప్పుడూ భద్రత గానూ ఆనందంగానూ ఉండుము. అశీర్వచానాలు. నీవు వ్రాసిన ఉత్తరం మొత్తం విషయం పూజ్య గురుదేవులకు చదివి వినిపించడం జరిగింది. వారు క్రింది విధంగా ప్రత్యుత్తరం ఇచ్చారు.

“ఒక జిజ్ఞాసువులోఎప్పుడైతే లయావస్థ దశ ఆరంభ మవుతుందో అప్పుడు మార్గదర్శి తో కుటుంబ సంబంధిత బంధము ఆరంభమవుతుంది. ఇది క్రమేణా ఎంతమేర అభి వృద్ధి చెందుతుంది అంటే గురుశిష్యుల మధ్య ఆకర్షణ అనుభూతి ప్రకటిత మయ్యేంతగా.

దానికి ఆవల శిష్యుడు గురువుగా అయ్యే సామర్థ్యము పొందుతాడు. నీవు సన్నిహితంగా పరిశీలిస్తే నాకు మదన్ మోహన్ లాల్ కు ఓ విధమైన బాంధవ్యము నీవు గమనించగలవు. అది అతనిపై ధ్యానము చేయడానికి సరిపోతుంది. ఒక ప్రసిద్ధి చెందిన సామెత ఉన్నది అది ఏమిటంటే:-

"ఒక్కరినే పట్టుకో అదీ గట్టిగా పట్టుకో"

భావాలు చెదిరిపోయిన అంతకాలము ఏదీ సాధించలేము. భావనను అన్నివైపులనుండి లాగివేసి ఏకోన్ముఖం చేసి ఒకే వైపు (శక్తి యొక్క మూలమునకు అనుసంధానించబడిన అతనికి) నుండి ఆ వ్యక్తికి దివ్యశక్తి ప్రసరింప చేయడమే ఆధ్యాత్మిక శిక్షణ లోని ప్రయోజనం. మహాత్ములలో విభిన్న దశలు ఉన్నాయి. కానీ మార్గదర్శక వ్యక్తి యొక్క హోదాయే అత్యున్నతమైనది! అతనికి ఎక్కువ తక్కువ లతో పని లేదు మరియు అభ్యాసి  తన భావనలు ఆయన పైన మాత్రమే నెలకొనేట్లు చేసుకోవాలి. నీ హృదయం లోని ఈ త్రిమూర్తి భావమేమిటి ? నీ దృష్టిని నీ ప్రయోజనంకై  స్థిర పరచుకొనుము. ప్రేమకు ఒకే ఒక్క లక్ష్యం ఉంటుంది. నువ్వు ఒక కథ వినే ఉంటావు మజ్నూ హృదయంలో లైలా భావన తప్ప మరేదీ లేదు. లైలా కంటే అందగత్తెలకు కరువు వచ్చిందా ఆ రోజుల్లో ? కానీ మజ్నూ ఏ ప్రయోజనం పొందినా ఆ నల్లటి కురూపి నుండి మాత్రమే పొందాడు. ఒక్కరికి  మాత్రమే తప్ప మరెవరికైనా హృదయం ఇవ్వడమనేది ప్రేమకు వ్యతిరిక్తము. 'ప్రేమ అంటే  ఏమిటి ? ఆది కేవలం ప్రియతమునికి మాత్రమే చెందడం'. చెప్పాలంటే తన హృదయం మరొకరి చేతులలో పెట్టినంతగా ఉండటమే ప్రేమ - పర్షియన్ కవిత

"నీవు నీ మార్గదర్శి మదన్ మోహన్ లాల్ అపరిపూర్ణుడు నిన్ను అన్ని బిందువులు మరియు దశల గుండా తీసుకువెళ్లడంలో అసమర్థుడు అనుకుంటున్నావా? అతడు అలాంటి వాడయితే నేను ఎన్నడు అతడికి అప్పగించే వాడిని కాను. అది నా ప్రేరేపణ. అది ఎలాగో ఆయన్ని చేరినది. నీకు మదన్ మోహన్ లాల్ తప్ప ఇతర భావన రావడం అనేది

అసమంజసం. నీ కు ఏఆశలైతే ఉన్నవో అవి అతని ద్వారానే పొందుము. ఎవరు నీకు ఏదైనా ఇవ్వాలని ఉంటే అది అతని ద్వారానే ఇస్తాను.

"నేను కూడా అదే చేస్తాను. మార్గదర్శకుడు తప్ప శిష్యునికి మిత్రుడు ఎవరూ లేరు. ఇది నా అనుభవం. హృదయాన్ని ఆకర్షించేవారు ఎందరో ఉండవచ్చు కానీ మార్గదర్శకుని ద్వారా మాత్రమే ప్రయోజనం సిద్ధిస్తుంది. అందుకే నీవు ఎప్పుడూ ఈ సూత్రము పైనే పనిచేయుము. అదియే నీకు శ్రేయోదాయకము. నా భావన ప్రయోజనమేమంటే నేను నిన్ను తగిన వ్యక్తి కి అప్పగించాను. నీవు అతడిని సర్వస్వముగా భావించాలి. నేను ఇంతవరకే చెప్పగలను. భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదు చేసే ఘటన మరలా జరగరాదు. దీనిని హెచ్చరికగా తీసుకో!"

"నాకు నీ వంటే తప్పక ప్రేమ ఉన్నది. నీవు నీ గురువును ప్రేమించడం లోనే నాకు సంతోషం ఉన్నది. ఆయన ద్వారానే నీవు సర్వము పొందగలవు. ఆయన ఆదేశాలు పాటించడమే నీ విధి. 'నీ గురువు చెబితే నీ పూజ దుప్పటిని సారాతో తడుపుము' అనే పర్షియన్ సామెత గుర్తుంచుకో. నీ లేఖలో నీవు చేసిన ఫిర్యాదుల రకము నిన్ను నీవు కోల్పోయేటట్లు చేయడానికే నేను నిన్ను ఉత్తమంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాను. అందుకే నేను నిన్ను ఉత్తమునికే అప్పగించాను. నీవు ఆయన స్థితి గూర్చి ఎఱుకలో లేవు. నాకు మాత్రమే అది బాగా తెలుసు. గుర్తుంచుకో నేను ఆయన్ని నా వాడిగా తలంచుచున్నాను. నీ విషయంలో ఒక శిష్యుని కర్తవ్యం గా ఆయనకు నాకు బేధము సృష్టించడం మానవ మర్యాదకు వ్యతిరేకం !

"నీ అభివృద్ధికి నిరంతరం నీ మార్గదర్శకుడు శిక్షణలో ఏవేవి మార్గాలు అతను ఆలోచిస్తున్నాడో నీకు తెలియదు. అది ఆయన ప్రేమ. 'ఆయనలోనే లీనము కావడానికి ప్రయత్నించు ప్రతిదీ నీకు లభిస్తుంది.' ఆయన ఎటువంటి ఆకర్షణ కలిగి లేడు. దీనిచే మోసగింపబడవలదు. నీ దారిలో ఏ ఏ కష్టాలు వచ్చినా నీ మార్గాదర్శకునికి మాత్రమే తెలియజేయుము!"

“నీవు ఏ విషయం గూర్చి చింతింపనవసరం లేదు. కవితలు వ్రాయడం కొంత మంచిదే కానీ దాని మోజు చెడ్డది. ఈ లేఖ మరలా మరలా చదువుము. ఇది సామాన్యమైన విషయం కాదు కానీ సారవంతమైనది.”

16- 8- 44:

కొన్ని వివరణల ద్వారా గౌరవనీయమైన గురుదేవులు యొక్క సూచనలు: “స్వయంతృప్తి స్థితి - అది ఎలాంటి స్థితి అంటే అన్ని ఉద్రిక్తతలు, ఉద్వేగాలు నిశ్శబ్దమై ఉంటాయి. ఇంద్రియాలు సోమరిగా తమ తమ స్థలాల్లో చైతన్యరహితంగా ఉంటాయి. ఉన్నట్లు కనిపిస్తాయి అంతే. ఈ స్థితి మత్తు బద్ధకం వలన ప్రాప్తిస్తే ఇంద్రియాలు చైతన్యరహితంగా ఉన్నట్లు కనిపించదు.”

“ఇంద్రియ లోలత్వము. (హదీస్-ఎ-నఫ్సా). ఇది ఒక వ్యక్తి తనకు తాను సాలెగూటిలోని సాలె పురుగు వలే బంధింపబడి కుదుపు ఇస్తే తప్ప ఆ దారాలు త్రెంప బడకుండా ఉండే స్థితి కలవానికి అన్వయింప బడుతుంది.”

“దీనిని నివారించు కోవడానికి పద్ధతి: “ఎప్పుడైతే ఇంద్రియ లాలస పనిచేయడం ప్రారంభిస్తుందో అప్పుడు సర్వ వ్యాపకతా భావన పై నిమగ్నం చేయడం లోనే ఉన్నది. ఇక్కడ ఆలోచన అనేది వ్యక్తి తన జీవితంలో అన్నింటిలోనూ ఏదైతే అత్యుత్తమంగా భావించిన లక్ష్యము యొక్క ఏకైక భావనను విస్తరింప చేస్తున్నాడో దానిని. దానిని క్షాళన చేసే విధానము ప్రాణాహుతి ద్వారా ఆ తంత్రులను చేధించడంలో ఉంది. ఇది వ్యక్తి తనకు తానుగా కూడా ఉపయోగించవచ్చును. మహానుభావులు కూడా దీనికి బలైపోయారు. దీనిని వదిలించు కోవడానికి మరొక సాధనం ఉన్నది. అది ఈ దారాలను తన మార్గదర్శకునిలో విలీనం చేయడం. ఇది చాలా శక్తివంతమైన చికిత్స. ఇది కొంతకాలం క్రిందట నేను వినియోగించాను. నా జీవిత కాలంలో నేను ఒకే ఒక్కసారి

ఈ ఫిర్యాదు చేశాను. ఈ తంత్రులను లయం చేయడానికి సాధనం వాటిని తీసుకుని తన మార్గదర్శకుని తో అనుసంధానం కలిగేట్లు చేయడం. ఈ చికిత్స ఎవరికీ తెలియదు. ఇది నా స్వీయ పరిశోధన.”

“గమ్యానికి చేరవలసిన జిజ్ఞాసువులు తరచుగా ఎదుర్కొనే విషయం మరొకటి ఉంది. వారు ఒక విధమైన నిరాశ, నిస్పృహను అనుభూతి చెందుతారు. ఈ దశలో తరచుగా ప్రజలు తరచుగా తమ సాధనా ధ్యానమునకు వీడ్కోలు చెబుతారు. దీనికి గురువు యొక్క రూపం పైన ధ్యానించుట నిగ్గుతేల్చిన చికిత్స. మన వర్గంలో ఈ దశకు వచ్చినప్పుడు ప్రజలు చాలా వరకు సాధన వదిలేస్తారు. ఎప్పుడు హృదయపు స్థితి వృద్ధి చెందుతూ ఉండి సత్- తత్వపు స్థితి ప్రభావము దానిలోనికి అవతరణ ఆరంభమవుతుందో అప్పుడు ఈ దశ సృష్టింప బడుతుంది. సూక్ష్మత పెంపొందడం ఆరంభమవుతుంది. మత్తు వెనుకంజ వేయడం ప్రారంభమవుతుంది. ఎప్పుడు ఈ స్థితి మొదలవుతుందో అప్పుడు అందులో ఆనందమయ ఉత్సాహం పెంపొందించాలి. అప్పుడు జిజ్ఞాసువు ఈ లోపాన్ని అనుభూతి చెందడు. నిజానికి ఇది లోటు కాదు. ఎప్పుడు ఈ దశ వృద్ధి చెందడం ఆరంభ మవుతుందో అప్పుడు దాదాపు ప్రజలు నా మోమును చూసే సహనాన్ని  కూడా కోల్పోవడం జరుగుతుంది. ఎవరు నీవద్దకు శిక్షణకై వస్తారో ప్రాణాహుతి నీనుండి పొందుతారో వారు ఈ దశ లోనికి అడుగు పెట్టాలి కానీ ఫిర్యాదు చేయడం ఆరంభించేంత  అభివృద్ధి చెందక దానికే నిన్ను తృణీకరించడం చేయకుండా ఉండేందుకు నేను నీకు ఆశీస్సులు అందజేస్తున్నాను. ఈ దశలో నీలో ఉన్నది పథకం గోచరించింది. కానీ నీవు ఎన్నడూ ఫిర్యాదును వృద్ధి చేసుకోలేదు. నిజానికి ఏం వ్యక్తులలో అయితే ఆధ్యాత్మిక ప్రవృత్తులు తగినంత చురుకుదనాన్ని ప్రసాదింపబడి ఉండరో మరియు ఆకర్షణీయమైన మోహాలతో మరియు రెండవ స్థాయి భావనలు కలిగి తిరుగాడుతున్నారో వారిలో ఈ ఫిర్యాదు వృద్ధి చెందుతుంది. సరియైన ఆధ్యాత్మిక ప్రవృత్తి ప్రసాదింపబడిన వ్యక్తులలో అలౌకిక అనుభూతుల ఎడల అంతర్గత ఇష్టత తగు సూక్ష్మత వృద్ధి చెందుతుంది. సూక్ష్మదశలు పెరుగుతూ ఉంటే అంత మేరయు మరియు అతడు ప్రస్తుత  దశ కన్నా అంతకు ముందున్న దశ ఎన్నో రెట్లు స్థూలమైనదని గ్రహిస్తాడు. నీవు

ప్రతి దశలోనూ సరిగ్గా దీనినే అనుభవించావు. అంతేకాక చివరికి మరెవరి నుండి ప్రాణాహుతి పొందడానికి ఇష్టం లేనంత మేర దశను పొందావు. మర్యాదకు సిట్టింగుకు అర్పించుకునే వాడిని చాలా తరచుగా ఇది తప్పింప బడేది. సునిశితత్వం పురోగమించిన వారి విషయంలో ఈ విషయం వృద్ధి చెందుతుంది."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** నిర్దేశము ఇంకా కొనసాగిస్తూ:

"S1 కు ఈ విషయంలో సహజమైన మొగ్గు లేదు. నేను అతడిని ఇందులోని కి బలంగ నెట్టాను. అతడు తను తీసుకువచ్చిన ప్రేమ ఉద్రేకపు ఉద్రిక్తత పరిణామం చెందింది. నా పూజ్య గురుదేవులకు నేను ఒక్కడినే లభించాను. అలాగే నీవు మాత్రమే నాకు లభ్యమైనావు. నేను నీ క్షేత్రాన్ని సిద్ధం చేశాను. ఇప్పుడు నీవు వారిలో ఎవరు నీకు సేవ చేస్తారో వారిని ఎంపిక చేసుకోవాలి. ఈ ప్రజలు తగని వాతావరణంలో లేకుండా ఉంటే కొంతమంది లేక చాలా వరకు ఎక్కువ సంఖ్యలో వారు మంచి దశ లో ఉండేవారు. కాని వారిని ఎటువంటి శక్తి తో నింపాను అంటే వారు ధ్యానం కొనసాగిస్తే ఇతర సాధనాలు చేసినప్పటికీ వారు ఎంతో సాధింప గలిగేవారు. నేనెవరికీ ఆధ్యాత్మిక సంపద ప్రసాదించానో వారు ఇప్పటికీ నేను ప్రసాదించినది జీర్ణం చేసుకోలేదనే నీ భావన సరియైనదే! ఒకసారి నీవు మా నాన్నగారి తద్దినపు రోజున ఫతేఘర్ చేరావు. నా ముందు చెంబులో నిండుగా నీరు ఉంచి నేను నా పితృదేవతలకు తర్పణం అర్పించడంలో నిమగ్నమయి ఉన్నాను. నీవు ఆ పద్ధతిని అప్పటికప్పుడే గ్రహించగలిగావు. ఇప్పుడు నేను అప్పుడు ఏమి వదిలి పెట్ట బడినది అదే చెబుతున్నాను. దైవము అనుకూలిస్తే ఎవరైనా సాధకుడు ప్రాణాహుతిని స్వీకరించేటప్పుడు మెదడులోని ఉష్ణాన్ని వృద్ధి చేసుకుంటే అప్పుడు ఈ పద్ధతి ఏదైతే నేను నీకు ప్రయోగ పూర్వకంగా ఇచ్చానో దానిని అనుసరించడం ఉపయోగకరంగా ఉంటుంది. ఆ పద్ధతి ఇలా ఉంటుంది: ఒక గ్లాసు లేక చెంబు ఏదైతే రాగి లేక ఇత్తడి మరియు ఒక విధమైన తెల్ల లోహం ఫూల్ అని పిలువబడేది ముందు ఉంచుకొని జలము యొక్క తాజాదనమును స్థిరపరచుకొని చాలాసూక్ష్మ రూపంలో దానిని సాధకుని (మెదడు) మేధస్సుకి కేంద్రీకరించాలి.

రెండు లేక మూడుసార్లు ఆ విధంగా అతడు నివారణ పొందగలడు. ఇదియే పిచ్చిని నివారించడానికి కూడా ఉపయోగపడుతుంది. కానీ దీని ఉపయోగాన్ని నిషేధించడం జరిగింది. బాహ్య ప్రయోగ రీత్యా పితృదేవతలకు ప్రయోజనం చేకూర్చడానికి మంచి పద్ధతి ఇది. కానీ ప్రతి వారు దీనిని ఉపయోగించలేరు."

మరియొక వాకబు దృష్ట్యా పూజ్య గురుదేవులు నిర్దేశము కొనసాగిస్తూ "N1 నన్వే కి ఈ పద్ధతి పూర్తి ఎఱుక లేదు. అతడు నీకు వెల్లడి అయిన దానిని తనకు అనువుగా ఉపయోగించుకొని తన నైపుణ్యం అధిపత్యం బయటపెట్టుకున్నాడు. తనను నిలుపుకోవడానికి ఏదో ఒకటి నిర్మించుకున్నాడు. అది మొట్టమొదటిగా నీకు మాత్రమే వెల్లడి చేయబడినది. నేను N1, (M1)మదన్ మోహన్ లాల్ కి గానీ మరెవరికీ గానీ దీక్షకు అనుజ్ఞ ఇవ్వడం గూర్చి చెప్ప లేదు. అది అంతా అతడి కల్పన మాత్రమే. నేను ఏ స్థితిలో తయారు చేశానో అదంతా కాన్పూరు ప్రజల వలన చెడగొట్ట బడినది. శిష్యులు కనుక అనుకూల పరిసరాలు పొందితే

అప్పటినుండి వారిలో తాజాదనమూ పెంపొందుతుంది. ఇప్పుడు వారు వారి ముందటి స్థితి నుండి క్షాళన పొందబడాలి. అది వారి ప్రాణప్రదమైన ప్రతి నరనరాన్ని చొచ్చుకొని పోయి ఉన్నది. ఆ పైన వారిని ముందుకు తీసుకొని వెళ్ళాలి. వారిని క్షాళన చేసే పని ఏ సామాన్య వ్యక్తి చేయగలిగేది కాదు. ఈ కార్యాన్ని నీవు సరిగా నిర్వహించగలవని నేను విశ్వసిస్తున్నాను. కానీ ప్రజలు ఆ ప్రయోజనంగా నీ వైపు కేంద్రీకరింపబడి ఉండాలి. నీవు ఒక వేళ ఈ కార్యాన్ని బలవంతంగా చేస్తే అనగా వారు నీవైపు కేంద్రీకరింప బడకుండా చేసినట్లయితే వారి నరాల వ్యవస్థ ముక్కలై పోతుంది మరియు వారు ఉన్నా, నా ప్రయోజనం నెరవేర్చేందుకు పనికిరారు. భౌతికత వారిని చాలా ఆకర్షించినది. వారు ఏ మాత్రము ఆధ్యాత్మికత గూర్చి ఊహను కూడా కలిగి లేరు. వారు భౌతికత యొక్క పేడిమిని సర్వము అని అవగాహన చేసుకున్నారు. అయ్యో ఒక అర్ధకవిత గుర్తుకు వస్తున్నది 'గుండు కొట్టించుకున్న ప్రతివాడు స్వేచ్ఛ లేక ముక్తి మత్తు గూర్చి అనుభూతి చెంది ఉండడు."

“నిజం చెప్పాలంటే ఆధ్యాత్మికత రుచిని ఎవరూ చూడలేదు. వారు చెడిపోకుండా ఉంటే వారిలో చాలామంది ఇప్పటికే దానిని పొంది ఉండేవారు. మదన్ మోహన్ లాల్ కి చెప్పుము. ఈ పని అతనికి అప్పగించబడినదని. దాని కోసం అతడు సందర్భోచిత వ్యాఖ్యలు ఏరవచ్చును. అవి సాంఘిక సమావేశాలకు ఉపయోగకరమైనవి వాటిని వారికి చదివి వినిపించవచ్చును. ఇచ్చట సత్య వచనము పలక వలెను. అచ్చట భయానికి తావు లేదు. మన వర్గంలో కర్తవ్యం ఎడల నామ మాత్రపు బాధ్యత ఉన్నది. వారు ఒక కునుకు తీసి వెళ్లిపోతున్నారు. ఇదంతా ప్రిసెప్టర్ల తప్పుయే! వారిది కాదు. ఎందుకంటే

వారికి ఇంతకన్నా ఏమీ కలిగి ఉండలేదు. వారు ఇప్పుడు యుద్ధరంగానికి ముందుకు రావచ్చు. విశాల హృదయంతో వారు తమను తాము నీతో పోల్చి చూసుకోవచ్చును. అప్పుడు వారు తమను తాము నిజంగా మోసం చేసుకుంటున్నారని గుర్తించ గలుగుతారు. పూర్వపు మహర్షులలో కూడా లేని ప్రత్యేకత ఒక దానిని నేను రామచంద్రకు ప్రసాదించి ఉన్నాను. అతనితో కూర్చుంటే ఒక విధమైన ఆనందముతో అనుసంధించబడతారు. అచ్చట విసుగు చెందరు మరియు పారిపోవాలని అనిపించదు. ఎవరైనా బ్రహ్మవిద్య తన అదృష్టంగా కలిగి యుండక నీ వద్దకు బలవంతంగానో లేక బెదిరింపు వలన వచ్చి ఆపై పారిపోవాలని అని అనుకునే వారి సంగతి వేరే విషయం. రామచంద్ర లో ఉన్నది నేను చెబుతున్నాను. అతని నుండి ప్రవహించే ఆ కృపా ధార ఎలా ఉంటుందంటే ఒక వ్యక్తి యొక్క ఇంద్రియాలు నిద్రావస్థలో ఉండి అనుకోకుండా స్వప్నంలో ఎవరి వైపు అయినా కేంద్రీకరింపబడి ఉంటే ఎలా ఉంటుందో అలా! ఈ విషయం నాలో ఉన్నది. ఈ రకమైన ప్రాణాహుతి ప్రతీచోట లభ్యమయ్యేది కాదు. అలాంటి వారితో సత్సంగము చేయగలిగే వారు ధన్యులు. ఇంకా ఎక్కువగా నేను ఏమి చెప్పను ? అనుభవం కలిగి ఉండాలి. తనకు తానుగా అదియే చెబుతుంది. పథకము కనిపించింది. ఈ స్థితి జీవన్మరణ స్థితి. ఇది అందరి అదృష్టము కాదు. గొప్ప గొప్ప మహర్షులే దానికోసం పరితపించి వెళ్లిపోయారు!

17- 8 -44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** <u>ఉత్తర్వు</u>: "నా నుండి కృపయొక్క ప్రయోజనాన్ని పొందడానికి మరొక విధానము ఉన్నది. పద్ధతి ఇవ్వబడినది. ఇది ఏమైనప్పటికీ రహస్యముగా ఉంచబడుతుంది. దీని గూర్చి మరొక విషయం ఉన్నది. ఎవరైతే నాతో సూటిగా అనుసంధానం కలిగి ఉన్నారో వారు మాత్రం ప్రయోజనం పొందగలరు (లేక నాతో సంబంధము కలిగి ఉన్నారో!) అంతేగాని ప్రతి ఎల్లయ్య పుల్లయ్యలకు కాదు ఇది. నాకు నా పూజ్య గురుదేవులు గారి చే చెప్పబడినది దాని విషయంలో మరొకటి ఉన్నది. ఎవరికైతే ఈ విధానం తెలియదో కానీ వారి భావన నా వైపుకి కేంద్రీకరింపబడి ఉన్నదో అక్కడ వారికి ఉన్న ప్రేమ స్థితిని బట్టి వారు ప్రయోజనం పొందగలరు."

M1 (రామచంద్ర తో) : "ఇప్పుడే ఇక్కడ నేను లాలాజీ సాహెబును హృదయం తో దోచుకుంటాను"

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

"రామచంద్రకు నన్ను దోచుకోవాల్సిన అవసరం లేదు. అతని హృదయం వైపు ఒక వికసిత ప్రవాహం ప్రవహిస్తున్నది. నేడు నీవు అసహనముగా ఉన్నావు కనుక నేను కూడా ఆవేశం గానే ఉన్నాను. లేకుంటే నేను ఇలాంటి చిన్న విషయాలు పట్టించుకోను. నీ అలవాటును వదిలి పేయము. అంత మేర అసహనము నేనూ కోరుకోను. నేడు నీ ఉద్రిక్తత చాలాసేపు కొనసాగినది. సామాన్యంగా ఇది ఎంతసేపు ఉండదు. నేను నీ అలవాటును గణిస్తున్నాను. ఎప్పుడు నీవు కోపంతో ఉంటావో అప్పుడు భోజనము చేయవలదు."

"నీవు దీనిని వదిలించు కోలేక పోతే నీవు దానిని నాకు అర్పింపుము. ఎప్పుడు నీకు నెమ్మదిగా ఉండే సామర్థ్యం కలిగి ఉన్నదో అప్పుడు నీవు క్రోధము వచ్చినప్పుడు ఆ వైపు కూడా ఓ దృష్టి కలిగి ఉండాలి. క్రోధం అనేది సొంతము చెడ్డ విషయం కాదు. దాని వినియోగం సరిగ్గా ఉండాలి."

"ఒక మానవుడు తన జీవన సూత్రాలను ఎంతటి ఆహ్లాదభరిత కేంద్రీకరణ తో నిర్మించుకోవాలంటే అతనికి అది సర్వానంద శీలం యొక్క తేజస్సును ప్రసాదించాలి. మిత భావన ఇంకా ఎక్కువ ప్రయోజనకారి. దీని ఉద్దేశ్యం పంచేంద్రియ సైన్యమంతా మితతత్వం కలిసి ఉండాలని. ఉద్రిక్తత నిలవరించి ఉండాలి అని నా భావన. కారణం నేను ఇప్పటికే చెప్పి వేశాను. ఇది మానవ లక్షణం. అది కొన్నిసార్లు కాస్తంత ఒత్తిడిని రామచంద్ర లో సృజిస్తున్నది. దానికి కారణం మానవ అస్తిత్వపు ఆ బీజము నాశనం చేయబడలేదు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు పూజ్య లాలాజీ*** అప్పుడు ఆధ్యాత్మిక జిజ్ఞాసువులు ఆచరణలో తీసుకు రావలసిన కొన్ని జీవన సూత్రాలు సూచించారు:

1. హృదయం కలుషితం కాకుండా ఉండే విధంగా పిల్లల సంరక్షణ మరియు పెంపకంలో నిమగ్నమై ఉండాలి. వారి పట్ల ప్రేమ ప్రభావం బాధ కలిగించేలా ఉండకూడదు.

2. వ్యక్తి తన భార్యను సహాయకురాలిగా భావించాలి మరియు జీవన రధానికి తాను ఒక చక్రం మరియు తన భార్య మరొక చక్రము అని భావించాలి, ప్రవర్తించాలి.

3. ఒకరి ప్రాంతం (మరియు ఇరుగుపొరుగు) వ్యక్తులతో సంబంధాలు నిర్వహించబడాలి, తద్వారా వారు ఒకరి స్వంతంగా కనిపిస్తారు మరియు వారు మిమ్మల్ని కూడా వారి స్వంతంగా పరిగణిస్తారు. స్నేహితుల విషయంలో కూడా ఈ సూత్రాన్ని పాటించాలి.

4. బంధువర్గముతో ప్రవర్తన ఎలా ఉండాలంటే అంతరంగములో వారితో బంధము త్రెంచబడి ఉన్నట్లే ఉండాలి. అన్ని పరిస్థితులలోనూ వారి కష్ట నష్టాలలో పాల్గొనాలి మరియు ఇదే ప్రతీవారి విషయంలోనూ. వారితో డబ్బు లావాదేవీలకు దూరంగా ఉండాలి. వారి అవసరానికి తగినంత ధనం మాత్రమే వారికి ఇవ్వాలి. మరియు అది ఎంతగా ఉండాలంటే ఆ మొత్తం వారు తిరిగి ఇవ్వక పోయినా పశ్చాత్తాపం చెందడం లేక బాంధవ్యం దెబ్బతినడం జరగరాదు.

5. తన అధికారితో మెలగడ మనేది ఆయన పెద్దరికాన్ని లెక్క చేస్తున్నట్లుగానే ఉండాలి. దాని వలన కలిగిన ఏ ప్రయోజనాన్ని అయినా దైవం నుండి వస్తున్నట్లు భావించాలి.

6. తన సలహా గౌరవింపబడని చోట సలహాలు ఇవ్వరాదు. రోగి చేయి దాటి పోతున్నాడని తీక్షణంగా నమ్మేంత వరకు రోగాల విషయంలో సూచనలు ఇవ్వరాదు. ఈ అలవాటు షాజహాన్పూర్ వారిలో చాలా అమితముగా ఉన్నది.

7. వ్యక్తిగత సేవ ఎంతమేర అయితే తాను తిరిగి చేయగలడో అంతే మేర స్వీకరించాలి. నిస్సహాయత స్థితి సందర్భము వేరు.

8. వ్యక్తి తన రహస్యాలను ఎవరికీ చెప్పరాదు. అలాగే ఇతరు లెవ్వరూ ఇతడు ఏదో విషయం దాస్తున్నాడు అని తలంచేట్లుగా ఉండరాదు.

9. ఎవరైనా (అనవసరమైన) అనుబంధాలు లేకుండా సరళమైన జీవితాన్ని గడపాలి.

10. సాధ్యమైనంతవరకు ఆందోళనకు దూరంగా ఉండండి. అది వచ్చినప్పుడు కూడా, అది భగవంతుని వైపు నుండి వచ్చినదిగా పరిగణించబడాలి మరియు దానికి కృతజ్ఞతగా అతనికి అర్పించబడాలి.

11. ఆహార పానీయములు విషయంలో ఇష్టా, అయిష్టాల విషయంలో సమానంగా ఉండాలి. తీవ్రమైన ఇష్టము లేక అయిష్టము ఉండరాదు మరియు స్వీకరించడం విషయంలో తగినంత పరిమితం ఉండటం మనస్సులో గుర్తుంచుకోవాలి.

12. సర్వస్వము గురుదేవులకు సమర్పించాలి. నా ఉద్దేశ్యము ధనము అని కాదు. ఆయన సర్వస్వము తన సొంతమని మెలగాలి, సంరక్షించాలి.

13. గురుదేవుల యొక్క జీవిత భాగస్వామి పట్ల గౌరవం, ఈ విషయంలో ఉత్తమమైనది ఆయన కుటుంబ సభ్యులందరిని తన కుటుంబము వారిగా భావించాలి. అప్పుడు ఇవే కుటుంబ సూత్రాలు వర్తించబడతాయి. అవే అనుసరించాలి. ఇది గురువు సంతానం విషయంలోనూ కూడా వర్తిస్తుంది.

14. సత్సంగ సోదరులతో మెలిగే విధానం ఆహ్లాదకరంగానూ ఆహ్లాద భరితమై ఉండి వారి ఆధ్యాత్మిక పురోగతిని పెంపొందించేట్లుగా ఉండాలి. సూటియైన వ్యతిరేకత చాలా చెడ్డ విషయము.

15. ఇంద్రియ లాలస విషయంలో కఠిన వైఖరి కలిగి ఉండటం సరియైనది. స్త్రీల శిక్షణ విషయంలో నేను అనుసరించిన విధానమే అనుసరింపుము. నేను ఎప్పుడూ ఈ విషయంలో జాగ్రత్తగా ఉండేవాడిని.

నేను ఎంతో అనుభవం తరువాత ఈ సూత్రాలను కూర్చాను. ఈ సూత్రాలను నాకై నేనే వృద్ధి చేసుకున్నాను మరియు ఆయా సమయాల్లో వీటిని చెబుతూనే ఉన్నాను. కాని ఎవరు వీటిని అంటి పెట్టుకుని లేరు.

M1 చే సమర్పణ:

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u> <u>ఇలా వివరించారు</u>***:

“మహాపరిషదు పదవి, ఒక నిర్దిష్ట సమయానికి ఒక్కటి మాత్రమే ఉంటుంది. ఈ హోదా చిల్లర వ్యక్తులకు లభ్యమయ్యేది కాదు. పారిషదు కూడా చాలా అరుదుగా ఉంటారు. దీని కన్నా కాస్త ఎక్కువగా ‘ధృవాధిపతుల’ సంఖ్య ఉంటుంది. ఇహ ధృవుల సంఖ్య ఎక్కువే అయినప్పటికీ వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. ప్రకృతి యొక్క పరిపాలన మొత్తము వీరి ద్వారానే జరుగుతుంది. ప్రాచీనకాలంలో కూడా హిందూ విధానం ప్రధానంగా ఉన్నప్పుడు ఇదే ఏర్పాటు నెలకొని ఉండేది. అయినా విధానంలో కాస్త బేధము ఉన్నది.”

“అప్పట్లో ప్రజలు అవసరమైనప్పుడు ‘అంతిమ తత్వము’ తో కేంద్రీకరించుకుని దాని స్థితిని శ్రీగతి గా తీసుకువచ్చేవారు. వారికి ఆయా నిర్దిష్ట సమయాలలో ఎంత అవసరమో సరిగ్గా అంచనా ఉండేది. అవసరమునకు తగినంత ప్రకృతి సహాయం అర్థించే వారు. మరియు దానికి సంబంధించిన శక్తి సూటిగా పని చేసేది కూడా! కాలము గడచినకొద్దీ క్షీణత వృద్ధి నొంది అప్పటి సామర్థ్యములు, శక్తులు దిగజారి పోవడం వృద్ధి చెందినది. చివరకు ఆ

విధానమే అంతరించి పోయింది. అప్పుడు ప్రకృతి మరో మార్గాన్ని స్పందించినది. 'సూఫీ తత్వ విధానము' ప్రజల చేతనత్వము లోనికి అవతరించినది. దాని వేళ్ళూని స్థిరపడినది. మహాత్ములు, మహర్షులు ఈ అభివృద్ధికి తేజస్సు ఇవ్వడానికి వస్తూ పోతూ ఉండేవారు.

అయినప్పటికీ ప్రాచీన హిందూ మహర్షులు సాధించిన ఆధ్యాత్మిక ప్రాభవం, ఔన్నత్యాలు నేడు అసాధ్య కార్యాలు. వారి చేరిక సూటిగా అనంత తత్వము తో ఉండేది మరియు తరచుగా వ్యక్తిగత అస్థిత్వపు అణువులను విచ్ఛిన్నం చేయడం ద్వారా ఆత్మ 'అంతిమం' వరకు యాత్ర చేయడానికి దానినుండి పనిని స్వీకరించడం సాధ్యం అయ్యేది! దానితో పోలిస్తే సూఫీ తత్వము రెండవ శ్రేణికి చెందినది. ఒక సామెత చెప్పినట్లు పని ఏమీ లేకుండా ఉండే కంటే భత్యం లేకుండా పని చేయడం మేలు. ఇప్పుడు ప్రకృతి ఆ దిక్కుగా మలుపు తిరిగింది. అందుకే అది ప్రామాణికంగా తీసుకోబడినది. యదార్థం ఏమిటి అని నీవు నన్ను అడిగితే నేను దానిని నీకు ఈ విధంగా వర్ణిస్తాను. హిందూ మహర్షులు సాధించిన దానికి ఉపమానం లేదు.

**<u>ఉత్తర్వు కొనసాగింది:</u>** "M1ఇప్పుడే చెబుతున్నాడు 'భగవంతుడు ఏమీ చేయడని' ఒకసారి నేను వ్యాఖ్యానించానని. ఆ వ్యాఖ్యానమునకు సంబంధించిన స్థితి ప్రియ రామచంద్రకు వెల్లడి అయ్యింది మరియు అతనికి ఆ స్థితి పై ఆధిపత్యము ఇవ్వబడినది. ఈ పథకాలకు చెందినట్టివి అందరి హృదయాలకు వెల్లడి చేయవలదని ఆ దేశింప బడ్డాడు. అప్పటికీ సామర్థ్యము ఉన్నవారికి ఇది వెల్లడి చేయబడవచ్చు. రామచంద్ర ఇప్పటికే దానిని పొంది ఉన్నాడు కనుక అది అతని అవగాహనకు కల్పించబడినది. అది ఒక రహస్యము కూడా. ప్రకృతిలో స్పందన రూపంలో ఉన్నట్టు ఆ భూతమును చైతన్య వంతము చేయుటకు ఎవరైతే చైతన్యం ప్రసాదింపబడిన అతడు మాత్రమే ప్రభావితం చేయగలరు. నా జీవితకాలంలో నాకు ఎఱుకలో లేని చాలా ప్రకృతి రహస్యాలు ఇప్పుడు వెల్లడి చేయబడుతున్నాయి. నీకు నేను ఇది కూడా వెల్లడి చేసి ఉన్నాను. ఎంతో సుదీర్ఘకాలం తరువాతనే అరుదుగా అదృష్టవశాత్తు మహాపారిషదుడు కనిపిస్తాడు! సర్వశక్తివంతమైన ప్రకృతి కృప యొక్క తరంగ ప్రవాహము

త్వరితగతిన రూపధారణకై నేను దైవాన్ని ప్రార్థించాను. సాధారణంగా ఇది కనిపించడానికి సుదీర్ఘకాలం పడుతుంది. ఎన్నో ప్రతిబింబాల మరియు ప్రత్యక్షతల అనుభవం తరువాత నేను తేజస్సు పొందాను. ఏది ఏమైనా ఎవరైతే ఆయనకు తమను తాము సంపూర్ణంగా సమర్పించుకున్నారో అలాంటి భక్తుల చేతిలో ఇప్పటికీ అది ఉన్నదని నాకు జ్ఞానోదయం అయ్యింది. ఆ సమయంలో ఈ మహాపారిషదు హోదా నా విషయంలో నెలకొన్నది. మరియు నా హృదయము దైవసృష్టి ఎడల ప్రేమతో పొంగి పొరలింది. నేను మార్గాలు సాధనాలకై అన్వేషణ చేశాను. మరియు నా పూజ్య గురుదేవుల నాకు ఈ విషయమై సహాయం చేశారు - ఈనాడు ఈ దివ్య కృప ఉబికేట్లుగా."

"ఈ హోదా యొక్క యదార్థత నా ఒక్కడికే తెలుసు. లేక ఎవరైతే నాకు తమను తాము సంపూర్తిగా సమర్పించు కున్నారో వారికి తెలుసు. అంతేగాక నేను అచ్చట కూడా విశ్రాంతి పొందలేదు. అంతేగాక నా సాహసపు అడుగులు ఎప్పటి కప్పుడు ముందుకు వెళుతూనే ఉన్నాయి. దానితో నాకు మహాపారిషదు స్థితి కన్నా ఉత్తమ మైనది నా అధీనం లోనికి వచ్చింది. అందరూ ఈ దశకు చేరుకోవాలని నా హృదయం వేదన చెందుతున్నది! కాని దైవ సంకల్పానికి తగినట్లే అంతయు జరుగుతుంది.

ప్రియ రామచంద్రకు కూడా ఈ హోదా యొక్క యదార్థతను అవగాహన చేసుకోలేకపోయాడు. పూర్తిగా దీనికి కారణం ఈ బీద రామచంద్రకు పాపం అందులో మునగడానికి మీ ప్రజలకు ఇవ్వడానికి ముత్యాలు ప్రోగు చేయడానికి తగిన సమయం లేదు. తను తన పనిలో ఎంతగా నిమగ్నమై ఉన్నది అది ఇతర ప్రజలందరికి ప్రయోజనంగా గానీ లేక తన వ్యతిరేకతల వలన ఆందోళనకు గురయ్యే మనసును సమతుల్యతకు కొని వచ్చుటకు ఎంత ఒత్తిడి వస్తున్నదో గాని దాని ఎఱుక కూడాలేదు అతనికి. నేను చాలా తరచుగా అతని మెదడులోని అలసత్వాన్ని తొలగించాల్సి వచ్చేది. రామచంద్ర ఎలాంటి పని నిర్వహిస్తున్నాడంటే అది భౌతిక బలం వల్ల సాధ్యమయ్యేది కాదు. అతడు తన హృదయం మనస్సులను భౌతిక అస్తిత్వపు సంక్షేమం కై వినియోగించుటకు భౌతిక అస్తిత్వానికి

వచ్చాడని నాకు తెలుసు. అతని పనికి ప్రతిఫలాన్ని బహుమతిని నేను తప్ప మరెవరూ ఇవ్వగలరు ? ఈ హోదాకు సంబంధిత కష్టాలు ఉంటాయి. ప్రజలు అన్వేషించేది సౌఖ్య మైనది సులభమైనది కాదు. కాన్పూరు వద్ద Rs.200/- రూపాయలకే ప్రశిక్షకునిగా దీక్ష లభిస్తుంది. నేను పైన చెప్పిన కార్యనిర్వహణ ఎవరైనా చేస్తే నాకు ఎన్నో వందలు ఇస్తారు. ఎవరిలో నైనా ఏపైనా మంచి విషయాలు ఉంటే వాటిని నేను వృద్ధి చేస్తూ ఉన్నాను. నన్హే(N1) వీటిని క్షీణింప చేస్తున్నాడు. నీవు నా విధానాన్నే తప్పక అనుసరించాలి!

18 -8- 44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"ఆయన్ని అనగా దైవాన్ని భక్తికి లక్ష్యంగానూ తనను తాను భక్తునిగానూ తలచుట మానవ మర్యాద! ప్రజలు ఇది మరచిపోయి దైవం తమ అవసరాలు తీర్చాలను కొంటారు, పరికరంగా తలంచి. ఇదే ఉదాహరణ దేవుళ్ళు, మార్గదర్శకుల విషయంలోనూ సరిపోతుంది. నేను నీకు ఇప్పటికే ఇది చెప్పి ఉన్నాను. ప్రజలు నా ఫోటోలు పూలతో పూజించడం దండలతో అలంకరించడం ప్రారంభించడం అది గుమస్తా తన గురువుగారి చెక్క పాదుకలు పూజించడం ఉదాహరణగా తీసుకోవచ్చు. ఈ ఉదాహరణలు బానిస పశు పూజా వర్గము కిందకు వస్తాయి. నిజానికి అలాంటి విషయాల్లో ఎవరికి ఛాయ లేక గుర్తు తీసుకున్నారో వారికే అంటిపెట్టుకోరు. సత్-తత్వము కనుమరుగవుతుంది. కాలక్రమేణా స్థూల వస్తువులను పూజించడమే సర్వ సామాన్యము అయిపోతుంది. గురుదేవులను భక్తుని అనుసంధించే ప్రవాహమును గ్రహించుటకు ప్రయత్నించాలి మరియు అవగాహన చేసుకోవాలి. అది వివేక సామర్థ్యం. ఇది భౌతికతకు సారము. ఇది విచక్షణకు సూక్ష్మ రూపం గా నిర్వహించ బడుతుంది. ప్రతిదీ దీనికి దిగువస్థాయినే ఉంటుంది.

19 – 8- 44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** *ఇలా అన్నారు:*

“మదన్ మోహన్ లాల్ వంటి వ్యక్తి మరొకరు నీకు సహాయకునిగా ఉంటే బాగుంటుందని నాకు గాఢమైన కోరికగా ఉన్నది.

అప్పుడు నేను గౌరవనీయులైన K1, ను సూచించగా పూజ్య గురుదేవులు వ్యాఖ్యానిస్తూ “అతనికి (K1) దీనికై అర్హత లేదు. అతనికి ఒక ప్రత్యేకమైన ఊరకే ఆలోచించే గుణం ఉన్నది. దాని వలన ఏ పనిచేయాలని అతడు అనుకోడు. దాని వలన అతడు పనికిమాలినవాడు అయినప్పటికీ అతడు హుషారుగా ఉండి ఇచ్చా-పూర్వకంగానూ, గౌరవప్రదంగానూ పని స్వీకరిస్తానని మాట ఇస్తే అతనిని నీ సహాయకునిగా స్వీకరించడంలో ప్రమాదమేమీ లేదు”

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు ఇలా కొనసాగింది:</u>***

“నేను ఎన్నో సంపుటాలు వ్రాసాను. వాటిలో చాలా విషయాలను విపులీకరించాను కూడా. అవి సామాన్య జనుల అవగాహనకు అతీత మైనవి. ఎప్పుడు ఈ పనులు ముద్రణ చేపట్టుట జరుగుతుందో అప్పుడు నేను ఒక్కటొక్కటిగా ఎక్కడ నా అసలు భావన ఏమిటై ఉన్నదో ఎక్కడ నేను ఒక విషయాన్ని ఊరికే విస్తృత పరచానో చెబుతాను. రెండు కూడా ప్రయోజన కారులే, ఎవరైనా అభ్యాసము చేస్తే. నేను వాటిని ముద్రింప చేద్దామనుకున్నాను. కానీ ధనం కొరత వలన చేయలేక పోయాను. కానీ తదనంతరం వచ్చిన ముద్రణ నా హృదయాభీష్టానికి వ్యతిరేకమైనవి. మీ రచనలను ముద్రించడంలో వెనుక ఉన్న ఉద్దేశ్యం భిన్నమైనట్టిది. ఆది ప్రజలను ఆకర్షించడానికి మరియు తమ స్వీయ ప్రాముఖ్యతను మరియు సామర్థ్యం అని పిలవబడే దానిని ప్రదర్శించు కోవడానికి దానిని ముద్రణ చేయించడానికి మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయడానికి నీ ఒక్కడికే హక్కు ఉన్నది. నేను ఎంతో విలువైన సూచన తయారు చేశాను. వాటిని చూడగానే ప్రజలు దిగ్భ్రాంతి చెందుతారు. ఇవన్నీ జగ్మోహన్ వద్ద ఉన్నాయి. ఈ విషయంలో నా అనుభవం ఎంత చురుకైనదంటే నేనెన్నడు సరియైన దారిలో అసలైన విషయం చేయడానికి వెనుకాడలేదు. అందులో ఏ విధమైన సందేహంగానీ తప్పుగానీ లేదు. మదన్ మోహన్

లాల్ ఈ విషయంలోమంచి పని చేశాడు వాటిని ముద్రింప నీయకుండా. అతడు ఇలాగే ఉండాలి. సరియైన పరిపక్వ కాలం వచ్చే వరకూ వాటి ముద్రణ ఆగి ఉండాలి. నేను నీకు ఆధ్యాత్మికతత్వం తో పాటు ప్రాపంచిక సంపదలు కూడా ఇస్తున్నాను. అందుకే వాటిని ముద్రింప చేయడానికి నీవు కష్టాలను ఎదుర్కోవాల్సి ఉండదు. వాటికి వ్యయం చాలా తక్కువ ఆదాయంతో చేయ గలుగుతారు. ఈ పనికి మదన్ మోహన్ లాల్ కన్నా ఉత్తమమైన వారు ఎవరూ ఉండరని నేను భావిస్తున్నాను. అతడు అది నాకు సేవ చేయడమే అని తలచవచ్చును. భగవానుడు అతనికి ప్రతిఫలము ఇస్తాడు."

"మొదటగా అవసరమైనది జగ్మోహన్ నీ ప్రియ సోదరుడు నీ అదుపు లోనికి రావాలి. అప్పుడు ఈ ముద్రణ సాధ్యమవుతుంది. నాకై నీవు ధనమే కాదు నిన్ను నీవు త్యాగం చేసుకోవడానికి  సిద్ధమని నేను అర్థం చేసుకున్నాను. కానీ నేను నీ పై ఎంతో భారాన్ని ఉంచాను. దానిని దైవం పూర్తి చేయును. ఒక్క వ్యక్తి పనంతా చేయజాలడు. అతనికి సహాయకులు ఉండటం అవసరం. ఎవరు చేయలేని పని నీకు అప్పగించబడినది మరియు నీవు చేయలేక పోతున్న పనులు ఇతరులకు అప్పగించు. నేను మదన్ మోహన్ లాల్ ఎడల నాకు ఉన్న ఆప్యాయతను నా తెరచిన హృదయాన్ని  ప్రదర్శించి చూపలేక పోతున్నాను. ఇతర ప్రజలు నీకు సహకరించట లేదు లేకుంటే వారి స్థితి కూడా ఇలాగే ఉండేది మదన్ మోహన్ లాల్  వృద్ధుడు. వయోభారంతో ఉన్నాడు. కుటుంబ సమస్యలతో బాధలను అనుభవిస్తున్నాడని నాకు తెలుసు. కానీ వీటితో పాటు ఈ పరిస్థితులు అతనికి ప్రయోజనాన్ని చేకూరుస్తాయని కూడా నేను చెబుతున్నాను. అతనికి నేను మంచి చెడులు చూడడానికి ఏర్పాట్లు చేస్తున్నాను. అతడు కృంగి పోవాల్సిన పని ఏ మాత్రము లేదు. జరిగేవన్నింటికి కాలమే ప్రముఖ పాత్ర వహిస్తుంది. శ్రీ రామచంద్రుని చరితము శక-పురుషుడు కూడా కష్టాలనుండి తప్పించుకోలేడని తెలియజేయలేదు. రామచంద్ర విషయం ప్రత్యేకమైనది. అతని విషయం ఎక్కడా పోలికకు తీసుకోరాదు. మదన్ మోహన్ లాల్ ధనాన్నే కోరితే నేను అది ప్రసాదించ గలను. అయినప్పటికీ నేను అతని జరుగుబాటు కి ఏర్పాటు చేసే ఉన్నాను. అది త్వరలోనే వెలుగు లోనికి వస్తుంది. అది ఇప్పటికే వెలుగులోకి

రావడం సాధ్యమే. నేను మరలా చెబుతున్నాను రెండు సంపదలు కలిసిరావడం లభ్యం కాదు. నా ఉదాహరణే ఉన్నది. ఉద్యోగ రీత్యా దైవం నాకు అన్నీ ప్రసాదించినా నేను అదృష్టవంతుడిని కాదు వెనుక ఏదైనా వదలి రావడానికి. నేను ప్రపంచాన్ని వదిలేసరికి అప్పు కూడా ఉన్నది. రామచంద్రకు మన పూజ్య గురుదేవులు రెండు సంపదలను పూర్తిగా ఇమ్మని ఆదేశించారు. దీనికి కారణము అన్ని కలిగి ఉన్నప్పటికీ ఆతడు తాను పేదవాడిననియు ఏ సంపదలు లేని వాడనని తలంచుతాడు అతడు ఎన్నడూ సంపదకే దృష్టి పెట్టలేదు మరియు నన్నే తన స్వంతంగా సర్వస్వంగా భావించాడు. దైవం అతనికి ఏమి ప్రసాదించాడు ? ఇంకా ఏమి ప్రసాదింప బడుతుంది? అది ఇతరుల సేవకే అని అతడు స్వీకరిస్తాడు. అతడు ఒక సారి ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాడంటే తన భార్య పిల్లలకు వస్త్రాలు కూడా ఏర్పాటు చేయలేక పోయాడు. అయినా అవసరం లో ఉన్న వారికి సహాయం చేయడం అతను ఆపలేదు. ఇక్కడ ప్రశ్న అతడు చేసినది తప్పా ఒప్పా అన్నది కాదు. ఆధ్యాత్మికతతో పాటూ అతని సంపద కూడా వృద్ధి పొందుతున్నది. నేనిది వరకే చెప్పడమే కాదు ప్రాణాహుతి ప్రసారం కూడా చేశాను. నాకు చేయాలనే కోరిక ఉన్నది కనుక. మదన్ మోహన్ లాల్ కి ఇది అర్థం అయ్యేట్లు చెప్పాలంటే అలాంటి వ్యక్తిని పొందడం చాలా అరుదని నేను చెబుతున్నాను. భౌతిక ఆధ్యాత్మిక రంగాలలో కూడా వృద్ధి చెందే వారు ఒక్కరైనా లభ్యమైతే అతడు ఎంత ఆధ్యాత్మికతతో నింపపడతాడు అంటే అలాంటి ఉదాహరణను చూడటం చాలా కష్టం. అది భగవంతుని వరం! “ఎంపిక చేయబడిన వాడు కనుక అతడు గొప్పగా అద్భుతంగా అయ్యాడు” ఉర్దూ కవిత.

“ఇప్పుడు నేను కాలపు వక్రగతి గూర్చి చెబుతున్నాను. ఇది అనుభవపూర్వక విషయం. రామచంద్ర ప్రతి వారిని తన స్వంత వారిగా భావించాడు. కానీ పాపం అతడు ఎన్నడూ తిరిగి ఆ ప్రేమను పొందలేదు. ఎప్పుడైనా ఏదైనా ఇవ్వబడిన అది వ్యక్తిగత స్వార్థంతో మిళితమై ఉండేది. ఎవరు అతన్ని నిజంగా ప్రేమించలేదు మరియు ప్రతి వారు అతన్ని బరువు మోసే పశువుగా భావించారు. నేను మదన్ మోహన్ లాల్ ను మినహాయిస్తున్నాను. అతడు తన సామర్థ్యమును బట్టి ప్రతి పనికి సంసిద్ధుడయ్యాడు.

కనీసం దీనినైనా  ఎవ్వరూ మెచ్చుకొన లేదు. మరియు తనకున్న చురుకైన అవగాహనా శక్తికి అతడు  ఎదుటవారి గూర్చి వ్యతిరేక భావన చేయక తానే బలహీనుడనని తలంచుట ఎంతో ఆనందకర విషయం. నా కుమారుడైన జగ్మోహన్  ఉదాహరణ మన ముందు ఉంది. రామచంద్రను ప్రేమించాల్సిన అంతగా అతడు అతడిని ప్రేమించలేదు. నేను పూర్తి హామీ గా చెప్పగలను మొత్తం ప్రపంచం జగ్మోహన్ ని అతని కర్మకు అతన్ని వదిలి వేసినా రామచంద్ర మాత్రం అతడి నుంచి దూరంగా వెళ్ళడు. ఇది జగ్మోహన్ కి తెలుసు. ఇది జగ్మోహన్ యొక్క హోదాను తగ్గించడానికి కాదు. అతడు నా కుమారుడు అందువల్ల అతడిని సరియైన దారిలో పెట్టమని సలహాగా నేను చెప్పే హక్కు నాకు ఉన్నది. మిగతా అందరినీ వారి బాధ్యత కి వారిని వదిలి వేశారు!

ఇప్పుడు చెప్పు అలాంటి స్థితి కలిగిన వ్యక్తి ఎందుకు ప్రకృతి సహాయం పొందలేడు ? నా ప్రయోజనం వ్యర్థమైన పొగడ్తలతో ఆనందించడానికి కాదు. అత్యున్నత సాంస్కృతిక సిద్ధి పొందిన అరుదైన వ్యక్తి యొక్క జ్ఞాన లక్షణాలతో అందరినీ మేలు పొందాలని చెబుతున్నాను. ఒక విషయం ఈ సందర్భంగా వదిలి వేసింది గమనించాల్సింది. అన్ని సాధనలు చేస్తూ కూడా రామచంద్ర తన ఇంద్రియాలను ఎంతగా నిద్రాణం  చేశాడంటే అతడికి ముద్రలు ఏర్పడడం లేదు. ఈ ఇంద్రియ సంబంధమైనట్టి ఇది చాలా ప్రత్యేకమైన విషయం. నా ఉద్దేశ్యము ఇక్కడ అతడిని ప్రశంసించుట కాక అతడిని ప్రశంసించే సందర్భం లో ఎంతగా ప్రశంసించినా  ఇంకా అది సరిపోదు. నా ఉద్దేశ్యము ప్రజలు అతడిలా అవ్వాలని. అందువలన పూజ్య గురుదేవులు (ఫజల్-ఆహ్మద్-ఖాన్)  గారి కృపను తమ వైపు ఆకర్షించి మరియు కేంద్రీకరించుకోగలరు!

“అనుసరించవలసిన జీవన నియమాల గురించి ఇంతకు ముందుగానే నిర్దేశించడమైనది. కేవలం ఒక్క పద్ధతి అన్నింటికన్నా మెరుగైనది. కాని అది చాలా కష్టం. ఆ పద్ధతి వ్యక్తి తన ఇంద్రియ లోలతలన్నింటినీ నిశ్శబ్ద పరచడం లో ఉంటుంది. అది ఎంత వరకూ అంటే ఇహ అతనికి దేనితోనూ, ఎవరితోనూ సంబంధం ఉండదు. ఈ స్థితి యొక్క రుచి ప్రియ రామ చంద్ర సాంగత్యం లో ఎవరైనా కొంత రుచి చూడవచ్చు. అది M1 కు దొరుకు తుంది.”

నాకు M1 కు మధ్య జరిగిన సంభాషణలో 'ఆత్మ మరియు ప్రపంచము భగవంతుని యొక్క ఆదేశము' అని గౌరవనీయులైన గఫార్ సాహెబ్ వ్యక్తీకరించిన అభిప్రాయముల గురించి ప్రస్తావన వచ్చింది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు ఉత్తర్వు ఇలా అన్నారు:***

"ఈ విషయంలో నీ భావన పరిపూర్ణంగా సరియైనది. 'ఆత్మ మరియు ప్రపంచము భగవంతుని ఆదేశము' అను వాక్యము లో దైవానికి ముందు ఆదేశము అని ఉండటం తప్పు. సామాన్యమైన సంభాషణలో 'దైవ ఆదేశము' అనే పదానికి బదులు 'ఆదేశ దైవతము'వాడితే ఈ సమస్య తీరిపోతుంది. దైవం అనే దానికి పదకోశంలో అర్థము అరబిక్ లో 'ఖుదా' ! 'ఏదైతే తనకు తానుగా వ్యక్తీకరిపబడిందో అది అని' మిగతావన్ని తరువాత అభివృద్ధి చెందినవి. ఏదైనా అందులో రాజశక్తి అనగా దైవ శక్తి ఉండి., అది రూపుదాల్చితే దానినుండి మొదటిసారిగా వ్యవహారమంతా నడపడానికి ఏదైతే వస్తుందో అదే ఆదేశం! మహమ్మదీయులు దానికి అరబిక్ భాషలో 'కున్' అని పేరు పెట్టారు దైవం తర్వాతనే వచ్చే ఈ శక్తిని హిందువులు 'మహా మాయ లేక మాయ' అని పేరు పెట్టారు. 'అంతిమ సత్యము' లో కనిపించిన ఆ క్షోభను/స్పందనను దానిలో అది చైతన్య రహిత చైతన్యము అని చెప్పవచ్చును. దాని ప్రత్యక్షత రాగానే స్పందనలు ఆరంభమయ్యాయి. ఇది మాయ యొక్క ప్రధమ లేక అంతిమ స్థితి. ఆపైన అక్కడ సృష్టి, స్థితి, వృద్ధి, లయకు సంబంధించిన శక్తులు కనిపించాయి. ఇక ఈ విషయము ఇలా పొడుగ్గా సాగుతుంది. అందుకని నేను క్లుప్తంగా ఇలా చెబుతున్నాను: 'దైవము యొక్క ఉనికి అస్తిత్వములోనికి వచ్చిన వెనువెంటనే, మొట్టమొదటి సారిగా వచ్చిన 'శక్తి' 'మూల ఉద్దేశ్యము యొక్క ఆదేశము' సంబంధించి నట్టిది. (అది మూలము లేక ఆధారము వద్ద గల 'సంకల్పము' అయి ఉన్నది). దీనికి ఆవల నేను ఏమి చెప్పను?! ఇంతవరకు ఏ వ్యక్తి యొక్క భావనకు రాని దానిని నీ భావన పొందుపరచి ఉన్నది. దైవ సృష్టికి సేవచేసే అవకాశమును దైవం నీకు ప్రసాదించుగాక, నీవు నా నామం చిరస్మరణీయం చేయుగాక తథాస్తు"

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** ***నిర్దేశం కొనసాగిస్తూ:***

"దీనిని వినడంలో నేను ఆనందంతో గంతులు వేస్తూ ఉంటాను మరియు నన్ను నేను ఈ సూక్ష్మ విషయానికి త్యాగం చేసుకుంటున్నట్లు అనుభూతి చెందుతున్నాను."

ప్రజలు దిగ్భ్రాంతి చెందే విషయాలను పరిష్కరించడానికి నీవు పరికరము. విషయాలను విస్తృతం చేసే అలవాటును వృద్ధి చేసుకో ! చదువుతూ ఉండు! అదియే సర్వాన్ని తీసుకువస్తుంది. నీవు ఏ సాహిత్యం  ఐనా చదవడానికి నేను నీకు అనుజ్ఞ ఇస్తున్నాను. వార్తాపత్రికలు చదవడంలో నీకు నిషేధం లేదు. నీకు ప్రయోజనకరమైన విషయాలనే నీవు ఎంపిక చేసుకుంటావు.

"కానీ ఈ అనుజ్ఞ అందరికీ కాదు. నీవు దానికి అనుజ్ఞఇవ్వవలదు. నీ నా మార్గాన్ని అనుసరిస్తున్నది మరియు ఇది చాలా దీర్ఘ కాలము నుండి ఉంటున్నది. నీకు నీ తండ్రిగారి బుద్ధి కుశలతా సామర్థ్యపు ప్రభావం కూడా ఉన్నది. ఆయన నుండి ఈ ప్రభావం మాత్రమే కాకుండా నీవు కొన్ని ఆయన లోపాలను కూడా వారసత్వంగా తీసుకున్నావు!"

"నీలో ఉన్న ఈ లక్షణానికి ఎవ్వరూ ప్రాముఖ్యము ఇవ్వలేదు. నేను గనుక నీ మార్గదర్శిని కాకపోయి ఉంటే  ప్రజలు నిన్ను నరక కూపానికి దిగజార్చే వారు. ఇది జరిగి ఉంటే నా హృదయంలో ఏమి మొలకెత్తెనో నేను మాటల్లో వ్యక్తీకరించ లేకున్నాను. ఈ లక్షణమును ఘనీభవించేలా చేయాలని  ప్రయత్నాలు జరిగాయి."

"నా వారసుడు ఉత్తమరూపం పొందితే అది వారి భవిష్యత్తుకు మంచిదనియు, నా పేరు ప్రకాశించేట్లు చేయడానికి అతడిని తీర్చిదిద్దే బాధ్యత అసలు తమకు ఉన్నదనియూ ఆ మూర్ఖులు అవగాహన చేసుకోలేదు."

"నాకు సేవకు వారు బదులుగా ఇచ్చినది ఇది. ఇది పెద్ద పాపము ఎన్నటికీ క్షమించబడదు. నాకు జరిగిన దానికి నేను ఎవరికీ చెప్పుకుని దుఃఖించను? ఈ ప్రపంచంలో దీనికి ఉదాహరణ లేదు. మన పూజ్యగౌరవనీయులైన గురుదేవులు గారి వంశవృక్షపు

కొమ్ము నీతో అంతమవుతుంది. వారు కాన్పూరు ప్రజలు ఎలాగూ ఏది దొరకకుండా చేయడం ఆపరు. ఈ నిర్దేశం నీవు నా దత్త పుత్రుడు K1 కు తెలియ జేయము. మహిళలు తరచూ వ్యాఖ్యానించే ఒక సామెత నాకు గుర్తుకు వస్తున్నది. అది 'నన్ను పెంచు, నన్ను పెంచు నేను నీ మరణాన్ని అవుతాను' అనే హిందీ సామెత ఇది నా విషయంలో పూర్తిగా నిజం అయ్యింది. ఎవరికి ఇష్టమైన వారు దీనిని ఋజువు చూసుకోవచ్చును. నా పేరు చిరస్మరణీయం చేయడం ఆ భగవానుని కృప! జీవితంలో నాకు సూత్రము ఇలా ఉన్నది. 'ఎవరు ఓర్పుతో ఆయనపై ఆధారపడతారో ఆయనలోనే తృప్తి చెందుతారో వారికే దైవ శ్రేయ ఆశీస్సులు ఉంటాయి!' అరబిక్ సూక్తి.

"నీవు వార్షికోత్సవంలో బహిరంగంగా సవాల్ విసురు నిన్ను ఎదుర్కొనే సాహసం ఎవరు చేస్తారో! నన్ను చూడనీ! ఆ సమయంలో నేను నిన్ను ఎలాంటి స్థితిలో ఉంచుతాను అంటే నీ ఒక్క క్షణపు చూపు యొక్క శక్తిని కూడా ఎవ్వరూ తట్టుకోలేనంతగా, అది ఎటువంటి శక్తి అంటే నీ అభ్యర్థన మేరకే నేను నిన్ను ఆ స్థితి నుండి క్రిందకు తీసుకు వచ్చాను. ఆ స్థితి యొక్క వృద్ధి కొనసాగినట్లయితే ఎవ్వరూ దాని ముందు నిలువ జాలరు! ఇప్పుడు కూడా ఆ దశకు వెళ్లడం నీ చేతిలోనే ఉంది. కానీ నీలో ఆ భావన రానీయకుండా నేను చూస్తున్నాను. అవసరమైన వేళ ఈ స్థితికి అతీతంగా కూడా నీతో నా శక్తి కూడా ఉంటుంది. 'ఆ శక్తి' యొక్క ప్రదర్శన చేసే అవకాశం నాకు దైవం రానీయకుండా ఉండుగాక! అతని కష్టానికి తగిన ప్రతిఫలాన్ని మదన్ మోహన్ లాల్ పొందుతాడని నేను మాట ఇస్తున్నాను."

"ఒక వారం లోగా S1 మరియు C1 లు తమ ధోరణులు, ప్రవృత్తులు తగిన విధంగా పెంపొందించు కోకపోతే నేను వారి ఆధ్యాత్మిక ఔన్నత్యం, సూక్ష్మత అంతా లాగివేస్తానని వారికి వ్రాయండి. వారికి వ్రాసే సమాచారం ఈ విషయాలు కలిగి ఉండాలి. మీ చర్యలు హృదయానికి భారంగా ఉంటున్నాయి. ఓరిమి నశించినది. అందుకే మీరు ఒక వారం లోగా మీ 'స్థితి' ని మెరుగు పరచుకోవాలని హెచ్చరిక చేస్తున్నాను. లేకుంటే మీ ఆధ్యాత్మిక

ఔన్నత్యం-సూక్ష్మత అంతా తీసివేయలని ఆదేశాలు నాకు ఉన్నాయి. నేను అలాగే చేయాల్సి వస్తుంది. దాని తరువాత మీరు ఇంకా ఎక్కువగా శిక్షార్హులు అవుతారు. దీనిని కఠినమైన హెచ్చరికగా తీసుకోండి. మీకు గల ప్రశిక్షకుల అనుమతి తీసివేయబడినది. మీ చర్యల కిది ఫలితం. కండ్లులేని వారికి రాయభారమే ప్రభావితమైనట్టిది."

"ఈ చివరి వాక్యం చతుర్భుజ్ సహాయ్ ఒక్కరికి మాత్రమే రాయాలి. సంతకము ఇలా చేయండి. 'గురుదేవుల సేవకుడు రామచంద్ర'. రెండు లేఖలు రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి. వారు సరిగ్గా ప్రవర్తించకపోతే ఆదివారం నేను నిన్ను వారి ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని పూర్తిగా తీసివేయలని ఆదేశిస్తాను."

"ప్రవక్త మోజెస్ 'దివ్య కాంతి' ని చూశాడు. దాని గూర్చి కథలలో ఎంతో ప్రశంసలు చేయబడ్డాయి. సూక్ష్మముగా గమనించే కంటికి అది మాయ యొక్క అత్యున్నత దశ అని తెలుస్తోంది. ఒక ప్రవక్త దానిని అనుభవించాడు కనుక దానికి ఎంతో ప్రాముఖ్యం వచ్చింది. అది మహామాయ యొక్క ఏ బిందువు వద్ద అయితే అంతిమ సత్యపు ప్రతిబింబము పడుతుందో ఆ బిందువు యొక్క మెరుపు! ఇహ ఎవరైనా కొండలు లోయలు యొక్క అంతిమ దర్శనం గమనించడానికి ఇంకా ఇంకా ముందుకు పోతే ఆ వ్యక్తి ఉల్లాస భరితడు అవుతాడు. ఇక్కడ అన్ని విషయాలు అంతానికి వస్తాయి. ఒక విధమైన ప్రవాహం మాత్రమే మిగిలి ఉంటుంది. అదియే 'అంతిమ సత్యపు ప్రధాన ద్వారం!' ఢిల్లీ అనగా గమ్యం ఇంకా దూరంగా ఉంది – సామెత. నీకు ఆ దివ్య మెరుపు దర్శనమునకై గాఢ వాంఛ ఉన్నది.

'నీకు ఆ 'దివ్య మెరుపు' ను కాంక్షించాలని తీవ్రమైన కాంక్ష ఓ ప్రత్యేక విధానం లో ఉండడం వలన నీవు దానిని దాటి చాలా ముందుకు వెళ్లి పోయినప్పటికీ నేను నీ దృష్టికి దానిని తీసుకురావాల్సి వచ్చింది. నేను ఇది చెప్పడంలో ఉద్దేశ్యం నీవు ఇప్పటికే సాధించిన దానితో పోలిస్తే దీనికి ఏమాత్రం గుర్తింపు లేదని నీవు అవగాహనకు రావాలని ఈ నిజాన్ని నేను ఇప్పటికే వివరించి ఉన్నాను. దీనికి ఆవల ఇహ వర్ణించడానికి గాని వ్యక్తం చేయడానికి గాని అవదు. నేను ఈ విషయాన్ని 'పరమాత్మ' హోదా నుండి నిర్దేశిస్తున్నాను. దీని

ప్రయోజనం దీనిని నీకు అవగాహనకు తీసుకురావడానికే. మదన్ మోహన్ లాల్ కూడా దానికి అతీతంగా అడుగుపెట్టాడు. ఇప్పటికీ ఏ ఇతర శిష్యుడు ఈ బిందువులు చేరలేదు. నీవు సూటిగా కూడా ఆదేశాలు పొంద వచ్చును. కాని వాటిని గ్రహించే సామర్ధ్యం లేదు. అలాంటి సామర్ధ్యం భౌతికదేహం వదిలిన తర్వాతనే వృద్ధి చెందుతుంది ఇప్పుడు అది అసాధ్యం!"

"నేను ఎప్పుడూ మతపు మౌఢ్యము మరియు పక్షపాత ధోరణికి విముక్తుడనై ఉన్నాను. నిజం చెప్పాలంటే భారత దేశం ఎంతో మంది మోజెస్ లను కలిగి ఉన్నది. ప్రజలలో మహాత్మ్యాల గూర్చి పెరిగిన ఇష్టతయే హిందువుల పతనం చెందడానికి ముఖ్య కారణం! మరియు దానినే వారు సత్-తత్వమని భావిచడము కూడా !

22-08-44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు ఉత్తర్వు:***

'అంతిమ సత్యము' తో నీ సంబంధము చాలా గాఢమైనదిగా(లోతైనదిగా) అయ్యింది. నీ అడుగులు ఇంకా ముందుకు వెళ్తున్నాయి. నీవు ఇప్పుడు నా స్వంత స్థితికి వస్తున్నావు. దాదాపు దాని స్థితికి వచ్చేశావు. ఇంతకు ముందటి దశ కొనసాగించినట్లయితే నిన్ను ఈ ప్రస్తుత స్థితికి తీసుకురావడానికి చాలా కష్టమయ్యేది! "

"ప్రస్తుతం ప్రజల్లో కొంతమంది మంచి వారు కూడా ఉన్నారు మరి కొందరు నిన్ను పెడత్రోవ పట్టిస్తారు కూడా! నీకు వారితో పని లేదు. R5 గుర్చి M1 ప్రార్ధనలను కొనసాగించవచ్చును. లేకపోతే నేను చివరికి నీకు ఆదేశాలు ఇచ్చి ఉండేవాడిని. ఒక విషయం గూర్చినీకు సలహా ఇస్తున్నాను. నీకు ఎప్పుడైనా ఒక మంచి పని గూర్చి భావం వస్తే దానిని వెంటనే చేయుము. ఇంకా సమయం ఉంది తర్వాత పూర్తి చేద్దామని నిరీక్షణ వలదు."

“స్థితి, రక్షణకు దేవునిగా భావించే హిందువుల విష్ణు దేవుడు వెయ్యి తలల ఆదిసేషునిపై క్షీర సాగరం లో పవళించి ఉండగా ధనము అభివృద్ధి కి దేవత మరియు విష్ణుని భార్య అయిన లక్ష్మీ దేవి కాళ్ళు వత్తడం గురించి నేను చేసిన వాకబు దృష్ట్యా పూజ్య గురుదేవులు: “విష్ణు ప్రభువు క్షీరసాగరంలో ఆదిశేషుని పై పవళించి లక్ష్మీదేవి సేవలు పొందడం ఉపమానం మాత్రమే! పాలసముద్రం ఆధ్యాత్మిక సాగరమునకు, సర్పము ఇంద్రియ వాంఛలకు సూచనలు. ‘మహామాయ’ లక్ష్మీదేవి అనునవి ఉపమానములు మాత్రమే. అంటే ఎవరైతే ఇంద్రియత్వంపై అదుపు సంపాదిస్తారో వారు మాయను బానిస గా గుర్తిస్తారు. ఇప్పుడు కొనసాగుతున్న కళాకారుల బొమ్మలకు నేను దాని అర్థము చెప్పాను. మిగతా దంతా పూజారి వర్గము తమ ఔన్నత్యము స్థిర పడటానికి చేసిందే!

“ప్రకృతిలో ఎక్కడా అలాంటి రూపం లేదు! కాలం పతనం చెందడంతో స్థూలత్వం ఎంత పెచ్చరిల్లిన దంటే ఊయినే సర్వస్వంగా భావించే మనుషుల బుద్ధి కుశలతను/వివేకాన్ని ఊళ్లు అణగద్రొక్కాయి. ప్రజలు ఊళ్లనే సర్వస్వంగా భావించారు. అదే పతనానికి సూచన. మనస్సు యొక్క మూలాన్ని కైలాసపర్వతం (వినాశనానికి దేవుడైన శివుని నివాస స్థలము మరియు ఇహ పర లోకములకు సంబంధించిన మొత్తం జగన్నాటకాన్ని నడిపించే వాడు) గా తీసుకోవచ్చు. అచటి నుండియే ఇంద్రియత్వము అనేది (సకల సృష్టికి మూలమైన) కాంతిని పొందుతుంది.”

“C1 అన్ని సరుకులకు ఒకే విలువ ఉన్నట్లు తీసుకుంటున్నాడు. అతని శత్రువులు పెచ్చరిల్లి నప్పుడు నేను అతడికి సహాయం చేస్తూనే ఉన్నాను. నీ గూర్చి ప్రత్యేకంగా ఏమీ అతనికి తెలియక పోయినా నీవు అతడికి సోదరుడివి కనుక కనీసం ఆ భావంతో నైనా నీవు చెప్పబోయే దానిని ఆనందంగా వినవచ్చుగదా.”

“అతడు తన అందరు సహచర సోదరులను ప్రేమ దృష్టితో చూసే వారి గుణ గణములను ప్రోత్సహించవలెను. ఎవరిలోనైనా ఏదైనా శ్రేష్టత ఉంటే దైవాన్ని ప్రార్థించడం ద్వారా దానిని ఇంకా వృద్ధి చేయవచ్చును మరియు ఎవరైనా అతను ప్రయోజనంగా ఏదైనా

చెబితే దానిని అంగీకరించవచ్చును. ఇక్కడ ఆధిక్యత ప్రాముఖ్యతలకు చోటు లేదు అందరూ ఒక్కటే. మరో మాటలో చెప్పాలంటే  నేను అందరిని ఆప్యాయతా దృష్టితోనే చూస్తాను. చతుర్భుజ్  సహాయ కూడా ఇదే అనుసరించాల్సి ఉంది. నేను అతని వద్దకు వెళ్ళడం మానేశాను. నా పని విషయంలో నా స్వంత వారే అడ్డంకులు కలిగించడం విచారకర విషయం. ఎలాగైనా ఈ S1 మరియు C1 నీ సాంగత్యం అవకాశాన్ని పొంది ఉన్నట్లయితే వారు తమ జీవితం పరిపూర్ణ సాఫల్యం చేసుకోగలిగి ఉండేవారు. వారికి సహృదయత ఉండీ నీ వద్దకు రాలేక పోయి ఉంటే నేను నిన్ను వారి వద్దకు వెళ్ళమని ఆదేశించి ఉండేవాడిని!"

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

M1 స్థితి గురించి వాకబు చేసినప్పుడు ఇలా అన్నారు: "సర్వము తమ ఆధారము లో లయం కావాలని ప్రయత్నం చేస్తాయి. వ్యక్తి తగినంత అభివృద్ధి చెంది ఉన్నట్లయితే అతడు తప్పక అనుభవం కలిగి ఉంటాడు. అతని స్థితి చాలా ఉన్నత మైనట్టి స్థితి మరియు అది 'అంతిమ సత్యం' తో అతని బాంధవ్యాన్ని తెలియచేస్తుంది. ఏది ఏమైనప్పటికి అది హద్దులు లేని ఒక మహా సముద్రము.   ఈ స్థితిని సరిపడునట్టుగా తీసుకొనరాడు. అభివృద్ధికి హద్దు లేదు. మార్గమంతా పయనించినా పురోగతి చెందడానికి ఇంకా మిగిలే ఉంటుంది!"

23 -8- 44

"నేను నిన్ను నా జీవిత కాలంలోనే ధృవుని హోదాకు పెంచాను మరియు ఇంకా ఉన్నతంగా తీసుకువెళ్ళాను. కానీ దానిని నీకు తెలియనివ్వలేదు. గ్రహించగలిగిన ప్రజల కనులు కూడా మసక బారినాయి. మదన్ మోహన్ లాల్ కు ఇప్పుడు ఆరంభమైనది. ఫిర్యాదు చేయడం చేయరాని పని. మరో మాటల్లో అది స్వీకరించిన బహుమతులకు కృతజ్ఞత వంటిది. ఎండుగడ్డి పరక వెనుక మహా పర్వతమంత దాగి ఉన్నది. మానవునికి సంబంధించి ధృవుని స్థితి చాలా సన్నిహితం గా ఉన్నది. ఇది రహస్యం ఎవరికీ తెలియదు. నేను ఇప్పటికే దీని గూర్చి చెప్పాను. అది రహస్యంగా ఉంచడం అవసరం. నా అనుభవం నుండి నేర్చుకో."

“నీ అభ్యర్ధనను అంగీకరించి పరిపూర్ణం చేసాను. ఇప్పుడు నీవు ఆనందంగా ఉన్నావా ? మదన్ మోహన్ లాల్ అడుగులు ముందుకు వెళుతున్నాయి. అభివృద్ధికి రాజమార్గం తెరువబడినది. అతడు తనకు తానుగా క్రమశిక్షణ విధించుకుని ఎంత ఆత్మనిగ్రహం అలవారచుంటే దానికి తగినట్లుగా హోదాలో ఔన్నత్యము సాధించబడుతుంది. అయినప్పటికీ ఇక ముందు ఎవరి కోసం అయినా సరే అలాంటి సిఫారసు చేయవలదు. ఇక్కడ విషయం చేతులు దాటి పోవడం పరిపాటి. దీనికై ప్రతి ఒకరూ అర్హులు కారు. ఆఖరుకి మదన్ మోహన్ లాల్ విషయంలో కూడా నేను ఎన్నో ఉపాయాలు ఆలోచించాను అతడు అదుపు తప్పకుండా. ప్రేమ విషయంలో ఫిర్యాదు ఏమీ లేదు కానీ నాకు ఫిర్యాదు చేయ తగిన స్వభావం ఉన్నది అంతే.

ఈ హోదాకు B1 ఏమాత్రం సరిపోడు. అంతే కాక అతని కోసం కృషి చేసి నీ కాలం వృథా చేసుకోకు. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా కూడా అతడు సరియైన దారిలోకి వస్తే, ఈ హోదా త్వరపడిపడి ఇవ్వరాదు. ఎంతో ఆలోచనతో మరియు పరికించి పనిచేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచము జిత్తులమారిది. నీవు ప్రతివారిని పవిత్ర హృదయులుగా భావిస్తున్నావు. అది నిజం కాదు. నేను మరల చెప్తున్నాను. నేను ఆజ్ఞలు చేస్తే తప్ప శక్తులు ప్రసాదింప రాదు. కొన్నిసార్లు నీవు అదుపు తప్పి పోతావు. ఆ అలవాటు మానుకో!”

నేను ప్రార్ధన చేసాను. అప్పుడు పూజ్యగౌరవనీయులైన గురుదేవులు “నేను దాని సంగతి చూస్తాను. నీవు అదుపు తప్పకుండా చేస్తాను. ప్రస్తుతం ఈ శక్తులు ప్రసాదింపబడటానికి అర్హులు ఎవ్వరూ లేరు. ఇది కఠిన హెచ్చరికగా తీసుకో! ఎప్పుడైనా ఎవరైనా ఉంటే నేను నీకు తెలుపుతాను. నీవు కొన్నిసార్లు ఎవరైనా అర్హులు అనిపిస్తే నా దృవీకరణకై అడుగుము. ఈ పరిధిలోని ప్రజల్లో దైవమార్గంలో అభివృద్ధి చెందేవారు వేళ్లపై లెక్క పెట్టగలిగినంత మందే ఉంటారు. మిగతావారు ఊరకే సామాన్యంగా పోయేవారే! ఆ కొలది మంది నీ వైపు మొగ్గు చూపుతారు. వారికి స్వార్థం ప్రయోజనం లేదు. అనుభవమే చెబుతుంది. నేను కూడా చెబుతుంటాను. నీకు అప్పగించబడిన ఈ విధి సామాన్యమైనది

కాదు. 'అరుదైన హోదా కలవారు అరుదైన కష్టాలు కలిగి ఉంటారు' అనేది ఒక ఉర్దూ అర్ధ కవిత!"

"నా కాలం మంచిదే కానీ నీ కాలం అంతగా మంచిది కాదు. అందువలననే నీవు ప్రతి శక్తి తోనూ నింపబడ్డావు. మరియు ప్రతి శక్తి తన స్వీయ స్థాయిలో శిఖరంలో ఉన్నది. ఇప్పటివరకూ ఎవరికీ ఇది ప్రాప్తించలేదు. భవిష్యత్తులో కూడా ఆశలేదు. నీ విషయంలో 'ప్రకృతి' నన్ను ఒత్తిడి చేసినది లేకుంటే ఈ విషయం నీకు ప్రాప్తించేది కాదు! ఇటువంటి సంస్కృతి గల వ్యక్తి నీకు దొరుకుతాడని నాకు కొద్దిగానే ఆశ ఉన్నది. బేధము తప్పక ఉంటుంది. ఒక చోట చెప్పాను. నా పూజ్య గురుదేవులు నన్ను చూశారు. నేను నిన్ను చూశాను. అని !"

"దీని అర్థం భవిష్యత్తులోఎవరైనా ఒకరిని ఇంతమేరకు ఎదగగల వ్యక్తిని చూడగలగడం చాలా కష్టం"

"చెడు కాలం సమీపిస్తున్నది ప్రజలలో అసహన మనస్సులు వృద్ధి చెందుతున్నాయి. చాలా జాగ్రత్తగా ప్రయత్నించాలి. దైవ కృప విషయంలో ఏమైనప్పటికీ నిరాశావాదం ఉండరాదు. ఆయన ప్రతిదీ చేయగలడు. ఇది మాత్రమునా నియమము. ప్రజలు ఇప్పటికీ ప్రేమించడం నేర్చుకోలేదు. కాస్త అభివృద్ధి, కానీ అది బలవంతంగా కూర్చడం వలన మాత్రమే. మన సంఘంలో ఎక్కువమందిని అనుమతించాల్సిన అవసరం లేదు. మనకు వచ్చే వారు సరియైన వారు అవ్వాలి. వారు నీకు చెడ్డ పేరు తీసుకు రాకూడదు. నేను ఏదైతే చేశానో అది నా పూజ్య గురుదేవులు ఆదేశాల మేరకే వినమ్రంగా చేశాను. నీవు నా ఆజ్ఞలకు విధేయుడవుగా ఉండాలి. నీ కొక ఆలోచన ఉన్నది సాధ్యమైనంత వరకూ ప్రజలకు నీవు దీక్ష ఇవ్వరాదని. ఈ ఆలోచన కొంతమేర సరియైనదే! ఎందుకంటే అలాంటి వారి విషయంలో బాధ్యత పెరుగుతుంది. ఎప్పుడు ఒక వ్యక్తి తగినంత వృద్ధి చెంది పతనమయ్యే అవకాశం దాటగలుగుతాడో అప్పుడు మాత్రమే అతడు-ఆమె దీక్ష పొందాలి అనే నీ భావనను నేను ప్రశంశిస్తున్నాను."

"ఈ ఆలోచన గ్రహించడంలో నేను చాలా ఆనందించాను మిగతా వాటికి కూడా ఇదియే నా సంకల్పం. ఇప్పటికే నేను దీక్ష ఇచ్చిన వారి విషయంలో సంరక్షణ లేక జాగ్రత్త తీసుకోవడం నీ కర్తవ్యం అని నీవు భావింపుము. అది నాకు సేవే అవుతుంది. అయినప్పటికీ నేను దీనితో బాటు ఇంకొక ఆజ్ఞ ఇస్తాను అన్నాను. ఎవరైతే అనర్హులు వారు ఈ పరిధి నుండి తప్పించడం. ఆ విధంగా వారు అపకీర్తికి కారకులు కాకుండా ఉంటారు. మరియు నాకు వారి ఎడల గల  బాధ్యతా భారం కూడా నీవు తగ్గించినట్లు అవుతుంది. వీరిలో కొందరు ఇప్పటికే దూరంగా వెళ్లిపోయారు మరికొందరు నస్వేకి(N1) బలి అయ్యారు. వారి నుండి చాలా కొద్దిగానే ఆశింపుము.

నేను సూచనలిస్తాను. పొరపాటు లేకుండా ఉంటుంది. నేను ఇప్పటికే సూచించిన వారిని చేర్చుకోవలసిన అవసరము లేదు. నేను ఒక వేళ అవసరమనిపిస్తే వార్షికోత్సవ సమయంలో ప్రకటన చేస్తాను. నీవు కూడా నీ వ్రాతపతి(నోట్సు) అన్నింటినీ సిద్ధంగా ఉంచుము. వార్షికోత్సవ సమయంలోనే నీవు కష్టాల నుండి విముక్తుడయ్యేట్లు ప్రతి జాగ్రత్త తీసుకోబడుతుంది మరియు ఏదేనీ అనుకోని కష్టం సంభవిస్తే ఆందోళన చెందాల్సిన పని లేదు. నేనే ప్రతిదీ సంరక్షిస్తాను."

"దుష్ట సాంగత్యం గూర్చి ఇంతకు ముందే నీవు చెప్పావు. నిద్రించేటప్పుడు నేడు తబలా ధ్వని వినబడి నట్లుగా! అది నిజంగా ఒక ముద్రయే! దానిని నేను నిర్మూలీకరణ చేశాను. ఇక్కడ నీవు సాంగత్యం యొక్క ప్రభావం చూశావు. దాని గూర్చి కనీసం ఊహ కూడా కలుగని వారి గూర్చి ఏమని నేను చెప్పను? చాలామంది విషయంలో మంచి చెడు సాంగత్యముల ఎడల అసలు విచక్షణ కూడా లేదు.  సూక్ష్మంగా పరిశీలిస్తే   మన ఉద్దేశ్యానికి వ్యతిరేకంగా ఉండేది ఏది అయినా అది హానికరం! నీవు వెళ్లిన చోట (A..) వద్ద వాతావరణం చాలా చెడ్డగా ఉంది. ప్రతి కణము ఇంద్రియ శక్తిచే ప్రభావితమై చెడగొట్టబడిఉన్నది. ఇది నీవు గమనించినంత త్వరగా మరొక వ్యక్తి ఎవరు సంస్కార ముద్రలను గుర్తింపలేరని నేను గట్టిగా చెప్పగలను. మరొక విషయం నీవు ఆ ముద్రలకు గురి కాకుండా దానిని నిర్మూలిస్తావు.

సాధ్యమైనంత వరకూ చెడు సాంగత్యము నకు వీలైనంత దూరంగా ఉండటం మంచిది. నిస్సహాయత అనేది వేరే సంగతి. నిజానికి అట్టి స్థలాలకు వెళ్ళడానికి నీకు నిషేధము లేదు. ఎందుకంటే నీ శక్తి వాతావరణం నుండి ముద్రలను నిర్మూలిస్తుంది. కానీ ఇతరులకు అది ఎంత హానికరమో ఆలోచించు. వారు ఈ ఉదాహరణ అనుసరిస్తే నీవు పెద్ద మార్కెట్ కు వెళ్లేదారిలో నేను నిన్ను కావాలని ఆ దారిగుండా వెళ్ళేటట్లు చేశాను. ఆ స్థలం యొక్క వాతావరణము చాలా ఘోరంగా ఉంది. దానిని నేను క్షాళన చేయించాలని ఇష్ట పడ్డాను. నీతోనే ఉన్న ఇతరులు వారు ఆరంభకులు. వారికి నేను ఏ మాత్రము ఈ ఆజ్ఞ జారీచేయను. దీని అర్థము ప్రతివారు చెడు సాంగత్యం వదిలివేయడానికి జాగ్రత్త వహించాలి."

ఒక వ్యాసము: (***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు చే నిర్దేశించబడినది***)

ప్రపంచము చిన్న నల్లని అణువులను కలిగి ఉన్నది. కానీ వాటిల్లో చిరుమెరుపు కూడా ఉన్నది. అనగా మాయ పురుష కలసి మెలసి సృష్టి ప్రారంభం నుండి ఇప్పటి వరకు ఉన్నవి.

దూరదృష్టి గల వివేకవంతులు 'దివ్య పథము' పై అభివృద్ధి కొరకు కాంక్ష కలవారు అణువుల్లోని కాంతి కలిగిన భాగమును దృష్టిలో పెట్టుకుని మేలు పొందారు. దీనికి వ్యతిరేకముగా ప్రాపంచిక మరియు వ్యర్థపనులు చేసేవారు చీకటి గోళముతో స్పర్శ పొంది అంధకారపు ప్రభావమును సమ్మతించుకొని తమలో నఖశిఖపర్యంతం చిక్కుముడులు కారణమయ్యేట్లు చేసుకుని క్రమేపీ ఘనీభవించేట్టి స్థితికి చేరుకున్నారు.

వ్యక్తి తన భావాలకు అనుగుణంగా తనలో ఆ ముద్రలను ఇలా స్వీకరించి శక్తిని తగినంతగా గ్రహించి నెమ్మదిగా మాయా ముద్రలు అతన్ని పూర్తిగా క్రమ్మివేసి అదుపు లోనికి తీసుకొనేంతగా చీకటిలో మునిగిపోతాడు.

ఇప్పుడు ఈ కణాలు వ్యక్తిలో పోగుపడినట్టివి అనువైన వాతావరణం పొంది వృద్ధి చెందుతాయి. ఈ పదార్థము ఆ వ్యక్తి శరీరం లోని కణములను చెడగొట్టి మెదడులోని

పలుచని పొర పై ప్రసరిస్తుంది. ఎప్పుడు ఈ ప్రభావము ఆరంభమవుతుందో అప్పుడు మెదడులో గల మేధా బీజము ప్రభావము చెంది ప్రతిబింబాలు ముద్రింపబడటం జరుగుతుంది. ఎప్పుడు ఇది తగినంత గాడంగా అవుతాయో అప్పుడు ఈ విధానానికి గురైన వ్యక్తి అలవాటుతనం చేత బాహ్య ప్రభావములను వేగంగా పొంది ఈ విషయాలతో సంస్కారములు ఏర్పరచు కుంటాడు. ఇప్పుడు ఈ విషయాలు లోనికి కొనసాగితే సరియైన సాంగత్యము లభించకపోతే ఈ భావాలను అడ్డు కొనలేక వ్యక్తి స్థితి ఇంకా వేగంగా దిగజారి చెడు నుండి పరమ చెడ్డవాడిగా అవుతాడు. ఒక వేళ అదృష్టవశాత్తూ వ్యక్తి అత్యంత సమర్థుడైన 'పరిపూర్ణ గురుదేవుల' ను పొందితే తాను పొందిన గ్రుడ్డిచీకటి దశలో ఆయన ప్రాణాహుతి ద్వారా తేజస్సును పొందడం ఆరంభిస్తాడు. అప్పుడు సాధకుని భావన ఆరంభం నుండి ఇప్పటివరకూ అవిరామంగా చీకటి శక్తిని పొందిన వాడు కాంతిని పొందడం ఆరంభిస్తాడు. అతని భావన చీకటిగా బదులు కాంతివంత మవుతుంది. అంటే ఎవరైతే మొదటినుండి చీకటిని తనలోనికి ఆకర్షించుకున్న వాడు అదే పద్ధతిలో దివ్య వెలుగును తన లోనికి ప్రవేశించడం ఆరంభిస్తాడు. అలా క్రమక్రమంగా వ్యక్తి యొక్క అభివృద్ధి ప్రభావితమవుతుంది. అతను లక్ష్యాన్ని చేరుకుంటాడు. దాని అర్థం అతను చీకటి నుండి దివ్య వెలుగు వైపు పయనించడం ఆరంభిస్తాడు. అప్పుడు అతని స్వయం శక్తి యే అతనికి క్రమేపీ ఈ ప్రక్రియలో పనిచేస్తుంది.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u> <u>ఇంకా కొనసాగిస్తూ</u>:***

"ఇది ప్రకృతి రహస్యము నీకు వివరింపబడినది. ఎందుకంటే నీవు హానికరమైన విషయాలు వదిలి వేసి ప్రయోజనకరమైనవి అనుసరిస్తారని. ఈ వ్యాసము నా పుస్తకములో కూడా వ్రాయాలి తద్వారా నా జీవితం తర్వాత కూడా నేను ఆదేశం ఎలా కొనసాగించానో ప్రజలకు తెలుస్తుంది. ఈ వ్యాసంలో మొదటి కొద్ది మాటలు నావి. కానీ మిగతా మొత్తం విషయాలు అతనివి అనగా రామచంద్రవి.

సామాన్య వ్యక్తులకు వాడిన మాటలను పూజ్య గురుదేవులను గౌరవంగా సంబోధించేటప్పుడు వాడరాదు మరియు ఆయన్ని ఆ హోదా వ్యక్తిగా తలంపునూ రాదు. అలాంటి అవగాహన గల వ్యక్తి గురు పశువు అని తెలియజేస్తుంది."

26- 8 -44

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u> <u>యొక్క సూచనలు</u>*** :

మదన్ మహల్ ఫతేఘర్ వెళ్లాలి (ఫతేగర్‌లో అతని కుమారుడు J1 యొక్క ప్రాణాంతక అనారోగ్యానికి సంబంధించి)మరియు ప్రతి వారికి తాను నా ఆదేశాల సారం అచట ఉన్నట్లుగా చెప్పాలి. అతడికి 150 రూపాయలు ఇచ్చి పంపించుము. నీవు అక్కడికి వెళ్ళడం బాగుండదని నేను అనుకుంటున్నాను. అక్కడ నీకు ఎంత ధనము అవసరమో అది నీకు తెలియజేయబడాలి.

నీవు ఆందోళన పడవలదు. ఈ లోకంలో ఉన్నంత కాలం కష్టాలు వస్తూనే ఉంటాయి. అంతే కాక ముద్రల ఫలితాలు తప్పక భోగరూపంలో అనుభవించాల్సి ఉంటుంది.

<u>ఒక సలహా</u>: ఏ వ్యక్తి అయితే ప్రతి విధి నిర్వహిస్తూ ప్రతి పని నుండి స్వేచ్ఛ గా ఉంటాడో అతడు ఉత్తముడు!

**<u>M1 కు ఆదేశము:</u>** జగ్మోహన్ కు తెలుపుము రామచంద్రకు రావడానికి అనుజ్ఞ పొందలేదు. కారణము బాధ మరియు బలహీనత అనారోగ్యానికి సంబంధించిన ఆందోళన ఇప్పటికే ఉండగా మరల నీరసానికి సంబంధించిన మరొక ఆందోళన ఎందుకని ఇలా చేయడం జరిగింది. రామచంద్ర రావడానికి సిద్ధ పడినా నొప్పి ఎక్కువగా ఉండుట వలననే నేను వద్దన్నాను. J1 వద్దకు పోవడానికి M1 ఆదేశింప పడ్డాడు మరియు ఆయన ధనము గురించి కూడా ఆదేశించారు. రామచంద్ర తప్ప మరెవరికీ డబ్బు విషయం చెప్పరాదని.

చతుర్భుజ్ సహాయ్ C1 ఎంతగా పెచ్చరిల్లి పోయాడంటే అతడు మనుషులను మనుషులుగా చూడటం లేదు. ఆధ్యాత్మిక రంగంలో తనను తాను దైవంగా భావిస్తున్నాడు.

ఆతను  నీ ఎడల ఎలా ప్రవర్తించాడో అది ప్రాచీన పెద్దలకు యోగులకు కూడా అయిష్టత కలిగించినది. ఇప్పుడు అతడు తన శ్రేయస్సుకు కలిగిన ప్రమాదం గూర్చి జాగ్రత్త పడాలి. నిన్న రాత్రి నేను నీకు ఏ శక్తి అయితే ఇచ్చానో అది నీవు ఉపయోగిస్తే అతడి మత్తు చెల్లాచెదురై పోతుంది . ఇప్పుడు అత్యున్నత సిద్ధి పొందిన యోగి లేక మహాత్ముని యొక్క ఆధ్యాత్మిక స్థితి సైనా తిసివేసే శక్తిని నీవు కలిగి ఉన్నావు. ఇప్పుడు నన్ను చూడనీ అతడు ఏ విధంగా తన ఆధ్యాత్మిక స్థితిని నిలుపు కొని ఉంటాడో! ఇప్పుడు నాకు అతడి ముఖం కూడా చూడటం ఇష్టం లేదు. అతడు వ్యవహరించిన అమర్యాదకర పైఖరి సామాన్యమైనది కాదు. అతడు నాకు వ్రాశాడు. అలాంటి వ్యక్తి అనుసంధానము నా గొలుసులో ఇంక ఏ మాత్రము ఉండటానికి వీల్లేదు. అతడి గూర్చి నేను చెప్పాల్సింది ఇంత మాత్రమే మరియు రెండవ వాడు S1 కోసం ఎదురుచూస్తున్నాను.

<u>28-08-44</u>

రాత్రుళ్లు నీవు నీ సత్సంగ సోదరులకు ప్రాణాహుతిని  ఇమ్ము. ఇది కొన్నిసార్లు తప్పి పోయినా పర్వాలేదు. వారికి వ్యక్తిగతంగా ఇచ్చేటప్పుడు నీవు నన్ను కూడా కేంద్రీకరిస్తున్నావు. ఇది ప్రతి రోజు కూడా అక్కర్లేదు. వారానికి ఒకరోజు సరిపోతుంది. ఎప్పుడైనా ఎవరికైనా నీవు ప్రాణాహుతిని  ఇవ్వాలనుకుంటే దానికి నిషేధము ఏమీ లేదు.

S6 మంచి వ్యక్తి. కానీ చురుకైన బుద్ధి లేదు. అతడు S2 లాంటివాడు. S5 బాగా అభివృద్ధి చెందగలడు, నీ సాంగత్యము పొందితే. M5, C1 వద్దకు ప్రశిక్షకునిగా అనుమతి పొందడానికి పెళుతున్నాడు. కానీ ఆ అనుజ్ఞ వలన ఉపయోగం లేదు అతడు నీ వద్దకు విశ్వాసంతో వస్తే నీ ఆదేశాలు పాటిస్తే మంచి అభివృద్ధి ఉంటుంది. అతనికై అనుమతి ఇవ్వడానికి కాస్త నిరీక్షించు. అది ప్రకటన తరువాత చూద్దాం. R3 ఉత్తములలో ఒకడు అతడు సరళుడు. మంచి విశ్వాసం గలవాడు. అనుమతి విషయంలో నేను కాస్త కఠినంగా ఉంటున్నాను. ఇప్పుడే అనుమతి ఇవ్వడానికి నేను సందేహిస్తున్నాను. తరువాత ఒక పేళ అతడికి అనుమతి ఇచ్చినట్లయితే అది షరతుపై ఇచ్చే అనుమతియై ఉండాలి. నీవు

ప్రజలతో కఠినంగా ఉండాలి. ఎలాంటి దృఢమైన వైఖరి ఉండాలో నేను చెప్తాను. సంఘటనలు వేగంగా జరుగుతున్నాయి మరియు నీకు వ్యతిరేకత పెరుగుతున్నది. వారు తమ క్రియల పర్యవసానము అనుభవించాల్సి ఉంటుంది. చతుర్భుజ్ సహాయ్-C1 మంచి వ్యక్తి కాడు. పథకం గోచరించినది. అసలైన వాడు తప్పు చేయడు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రాచీన మహాత్ములు (గురుదేవులు) పూజారి వర్గ మునకు చెందిన వారిని శిక్షణ ఇవ్వడానికి అర్హులుగా తలంచే వారు. కానీ ఇప్పుడు వారిలో కూడా కలుషితము పెరిగింది. ఇదంతా ఇది కాల వైఖరి.

సమయం రానిమ్ము. అంతా సరి అవుతుంది. నీవు ఏదైతే చేస్తున్నావో అదే కొనసాగింపుము. ఇప్పుడు నేను జగ్మోహన్ వద్దకు వెళ్తున్నాను. జగ్మోహన్ ఈ రోజే మరణించాడు!

<u>30- 08- 44:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

"చతుర్భుజ్ సహాయ్ యొక్క ఆధ్యాత్మిక స్థితిని పూర్తిగా ఈ రోజే తీసి వేయుము. విధానము ఇవ్వబడినది. నా విధానము వరుసలో అలాంటి వ్యక్తి నిలిచి ఉండటం నాకు ఇష్టం లేదు. అతని అనుసంధాన్ని త్రెంచి వేసి అతని పేరు దీక్ష పొందిన వారి పట్టీలో తొలగింపుము. దీనిని వార్షికోత్సవ సమయంలో ప్రకటింపుము. నేను అతన్ని వదిలి వేశాను. వార్షికోత్సవం సమయంలో ఇంకేమి చేయాలో నేను నీకు చెప్తాను. అతడు ఒకదాని తరువాత ఒకటిగా తప్పులు చేశాడు. నేను అతన్ని క్షమించాను. కానీ ఈ తప్పు క్షమార్హం కాదు. నేను నా చేత అతడికి ప్రసాదింపబడిన శ్రేయస్సు మొత్తమును తీసి వేస్తున్నాను. ఈ పని ఈ రోజే ముగించుకో.

J1గుర్చి వాకబు చేసినప్పుడు "ఆందోళన పడవలదు. ప్రార్థన మాత్రమే చేయుము అని నిర్దేశము ఇచ్చారు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"S2 కు లేఖ రాయము నేను 3- 7- 44 న లేఖ పంపాను. నీవు దానికి దృష్టి పెట్టలేదు. ఏదైతే వ్రాయబడి ఉన్నదో  అది నీ మంచికే అని నాకు తెలుసు. ఇప్పుడు కాలం మారింది. చాలా కాలము పట్టించుకోకుండా ఉండటం జరిగింది. ఇప్పుడు మన పిలుపులు ఆర్తనాదాలు ఉన్నత స్వర్గాలను చేరాయి.

అవసరమైన ఫలితం వ్యక్తీకరించబడింది. అనుకూల పవనాలు వీస్తున్నాయి. కాని ఈ సదవకాశ సమయంలో నీవు వివేకంగా ప్రవర్తించకపోతే తరువాత నీవు ఫిర్యాదు చేసే అవకాశం కూడా ఉండదు. ఇంతకు ముందు పంపిన లేఖకు సరియైన స్పందన ఉండాలి. ఇప్పుడు దయచేసి ఆరంభించు.

ఉదయం ఇంటికి దూరంగా వెళ్ళిన వాడు సాయంకాలానికి ఇంటికి తిరిగి వస్తే అతడు తప్పిపోయిన వాడు కాదు. మరొక అవకాశం నీకు ఇవ్వబడింది మన సత్సంగానికి ఏమి సంభవించిందో దైవానికి తెలుసు. ప్రయోజనకర విషయాలు కూడా క్లిష్టమైనదిగా తలంప బడుతున్నాయి. దీనికి కారణము ప్రజలు తమను తామే సర్వస్వమని  తలంచడమైన కావచ్చు లేక తమ సోదరులను ఆదరణ గుర్తింపు లేని వారిగా నైనా తలచవచ్చు కూడా. వ్యక్తి హంస  లా వ్యవహరించాలి. ఈ లక్షణం అభివృద్ధి చెందక పోతే వ్యక్తి నిజంగా తన గురుదేవుల వద్ద శిక్షణ పొందలేదని అనవచ్చు. చేయడమనేది ఆయన కృప మరియు కరుణ వలననే! ఎప్పుడు ఆయన కోరుకుంటే అప్పుడు నిన్ను ఆ హోదా నుండి దింపడం కూడా ఆయన హక్కే!!

నేను ఇంత మాత్రమే నీకు చెప్పదలుచుకున్నాను. ఇంకా ఆపై నిర్ణయించు కోవాల్సింది నీవే! సమ్మతించడం లో శ్రేయస్సు ఉంది.  శ్రేయోదాయకమైనది అందరూ అంగీకరించాలి నేను S1 ఇంకా దూరంగానే ఉంచాను. అతడు తన అడుగులు ఇంకా ఆ వైపుకు సహించలేనంతగా వేయలేదు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

“నా కనులు ఎటు తిరిగినా నాకు దుఃఖమే కనబడుతున్నది. నేను ఏమి చెయ్యాలా అని దిగ్భ్రమ చెంది ఉన్నాను. నేను కఠినంగా వ్యవహరిస్తుంటే అది నా తప్పు కాదు. నిస్సహాయ స్థితిలో ఏదైనా సంభవిస్తుంది అది కూడా మధ్యవర్తిత్వం ద్వారానే! రామేశ్వర్ ప్రసాదు మిశ్రా నిస్సందేహంగా మంచి స్థితికి వచ్చాడు. ఆయనా అతన్ని అప్పుడే నమ్మరాదు. ఎందుకంటే అతడు ఆ సాతాను N1 ను మరల ఒకసారి కలుస్తానని మాటిచ్చాడు. అక్కడ కాన్పూరు నుండి తిరిగి వచ్చిన తరువాత నీవు అతడిని అంచనా వేయుము. సంఘటనల మార్పు ఎంతగా జరుగుతున్న దంటే ఖచ్చితమైన అభిప్రాయం ఏర్పరచుకోవడానికి సాధ్యం కాదు. ఆరోజు నీవు రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా కి అవసరమైన దాని కన్నా కొంత ఎక్కువ చెప్పావు. నేనది తప్పుగా తీసుకోవడం లేదు. ఆ సందర్భం అలాంటిది. నీ రహస్యాన్ని వెల్లడి చేయవలదు. నటనను కొనసాగించు.

“కొన్ని రోజుల నుండి నేను నా ఉన్నత లోకానికి వెళ్ళలేకపోతున్నాను ఇక్కడి సంఘటనలు ఎలా రూపుదిద్దుకుంటున్నాయి అంటే నిరాశాజనకంగా ఉండి నేను నీకు మాత్రమే కేంద్రీకరింపబడి ఉన్నట్లు అనుభూతి చెందుతున్నాను మరియు అర్థం చేసుకుంటున్నాను. నిన్ను మాత్రమే తీర్చి దిద్దగలనని అనుకుంటున్నాను. నేను వార్షికోత్సవం వరకు నిరీక్షించగలను తరువాత నేను పూజ్య గురుదేవులు గారి అనుజ్ఞ తీసుకొని అలాగే చేస్తాను. నీవు ఈ కాలంలో చేసిన శ్రమ ఊయినైనా మైనం వల్లే కరిగించేంత సరిపోతుంది. మదన్ మోహన్ లాల్ కి చెప్పు అతడిని తగినంత ఆలోచించి తన ఆధ్యాత్మిక తను మరింతగా విశాలం చేసి పెంచమని. నాకు ఎంతో అనుభవం ఉన్నది. మోటు సభ్యత సంస్కారం లేని వారి తో సంస్థను నింపపనిలేదు. అతడు మదన్ మోహన్ లాల్ సింహాలను సమ్మతింప వచ్చును. అతడు కనీసం ఒక సింహాన్ని నిర్మింప గలిగిన అతని బాధ్యత తీరినట్లే. నీవు నీ ప్రపంచాన్ని (ఆధ్యాత్మిక సమూహాన్ని) ప్రత్యేకంగా విడిగా

వ్యవస్థీకరించడానికి నీకు అనుజ్ఞ ఇస్తున్నాను. కానీ మదన్మోహన్ లాల్ కి ఇప్పుడు ఇచ్చిన ఆదేశాన్ని గుర్తుంచుకో!

నేను పనిని ప్రకటన తరువాత మొదలు పెట్టవచ్చా అన్నదానికి

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ:***

"నాకు ప్రకటనను గూర్చి కూడా అనుమానంగా ఉంది. దైవం నీకు విజయం చేకూర్చుగాక! నీ పిన్ని - లాలాజీ ధర్మపత్ని గారికి కూడా ఈ విషయం ఇష్టం లేదని నాకు తెలుసు. కాలం ప్రయోజనకరంగా లేదు. అయ్యో ఎవరూ నీ హృదయాన్ని అర్థం చేసుకోలేదు. నేను నాకున్నదంతా నీకు బదిలీ చేస్తున్నాను మరియు ప్రాచీన మహాత్ముల నుండి సేకరించిన దంతా కూడా బదిలీ చేస్తున్నాను.

ఈ రోజు సాయంత్రం నీవు భోజనం మాని వేయుము. పాలను మిశ్రీ తో కలిపి తీసుకో. నేను నీ అదృష్టాన్ని ఇప్పుడే నిర్ణయిస్తున్నాను. ఎవరైతే లాభం పొందడానికి ఇష్టపడతారో వారు నీకు కేంద్రీకరించ బడతారు. ఇప్పుడు మొత్తం బాధ్యత నీపై మాత్రమే ఉన్నది. నిన్ను ఈ రోజు అన్నింటికి సిద్ధం చేశాను ప్రస్తుతం వ్యవహారములు ఇలాగే కొనసాగితే నీవు అందరి నుండి ఆధ్యాత్మిక స్థితులు త్రుంచి వేసి వారిని మరొక సంస్థను చూసుకోమని చెప్పు! నీ ఎడల విశ్వాసంతో వచ్చిన వారికి ఈ విషయంలో మినహాయింపు ఉంది. ఎవరు ఈ పనికి అడ్డు వస్తున్నారో వారి శక్తిని కూడా తీసి వేయుము. ఎవరి విషయంలోనూ మెతక వైఖరి కి తావులేదు. నీవు త్రుంచిన ఆ సూత్రాన్ని ఎవ్వరూ తిరిగి పూర్వ స్థితికి తీసుకు రాలేరు. ప్రాచీన మహాత్ములందరికీ ఇది ఆమోదయోగ్యమని నేను నీకు మాట ఇస్తున్నాను. ఇందులో నేను బ్రిజ్ మోహన్ లాల్(B1) కూడా ఇందులో చేర్చాను. అవసరమైతే ఇదే చర్య అతని ఎడల కూడా చేయవచ్చును. ఆఖరికి అతని పూజ్య గురుదేవులు కూడా నీవు ఖండించిన ఎడల సూత్రాన్ని మరల యదార్థ స్థితికి తీసుకు రాలేడు. అలాగే ఏ శక్తి కూడా అతని స్థితి లాగి వేయబడ కుండా చేయబడకుండా చేయలేదు. నీవు ఇప్పుడు ఏ శక్తిని కలిగి ఉన్నావంటే అది ఎవరి అవగాహనకు రాలేదు. అంతేగాక ఏదియు దానికి సరికాదు

ప్రజలు ఇదంతా హాస్యోక్తి అని అనుకోవచ్చు. నిన్ను చూడటానికి కన్నులు కావాలి! అలాంటి కన్నులు ఇంతవరకూ ఎవరికీ లభ్యం కాలేదు! అంతేగాక ప్రజలు నీ సరళత్వం వలన కూడా మోసగింప బడుతున్నారు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** నిర్దేశము ఇంకా కొనసాగుతూ

నీవు మదన్ మోహన్ లాల్ ను వృద్ధి చేశావు ఇలా మరొక వ్యక్తిని అభివృద్ధి చేయము. నా పనిని పూర్తి చేయడానికి ఇద్దరు వ్యక్తులు సరిపోతారు. నా ప్రతినిధులందరూ వ్యర్థాలుగా తయారయ్యారు. వారిలో మదన్ మోహన్లాలు ఒక్కడే ఎలాగూ అభివృద్ధి చెందాడు. అదికూడా నీ యొక్క సాంగత్యము వలన. అంతేగాక మదన్ మోహన్ లాల్ కి నీవంటే ఆప్యాయత ఉన్నది, మరియు నీవు ఆప్యాయతకు భద్దుడు కావాలి. మదన్ మోహన్ లాల్ బాగా బాగా పైకి వచ్చాడు. దైవం నా వారసులకు జరిగినట్లుగా మరెవరికీ చేయకుండు గాక! వారంతా నిరుపయోగంగా మారిపోయారు.

సమర్పణ: "నా సోదరులు అభివృద్ధి చెందేట్లుగా నేను అన్ని విధాలా ప్రయత్నం చేశాను."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** ఇలా అన్నారు:

"నీ అభిప్రాయం మంచిదే కానీ వారు నీ వైపుకే కేంద్రీకరించబడి లేరు నేను ఏమి చేయాలి ? ఈ కారణం వలన మాత్రమే ప్రకటన ఇంకా ఎక్కువగా అవసరమవుతుంది. అందుకే ప్రజలు అంధకారములో ఉండరాదని నా ఉద్దేశ్యము. ఈ ఏర్పాట్లు అంతా వారి ప్రయోజనముకే. లేకుంటే నీవు ఇప్పటికే తీర్చిదిద్దబడ్డావు. నీ ఆరోగ్యం స్థితి ఇలా ఉండి నీవు ఎంతటి శ్రమ చేస్తున్నావు ? బదులుగా ఇది మాత్రమే ఇవ్వ బడుతున్నది. సరే ఇప్పుడు నేను వెళుతున్నాను. చతుర్భుజ్ సహాయ్ కి సంబంధించిన పని ఈరోజే పూర్తి చేయాలి. నీకు ఏదైనా అవసరమైతే నన్ను సంప్రదించు."

02- 9- 44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** ఉత్తర్వు:

"తన (M1) లో ఏ విధమైన పురోగతి లేదని M1 హృదయం లో ఉన్న బాధను తీసివేయడానికి నేను చేయని ప్రయత్నం లేదు. రాత్రంతా అదియే స్థితి కొనసాగింది. ఇప్పటికీ కూడా అదే బాధా స్థితి అతనిలో ఉన్నది. శక్తి యొక్క తరంగం ప్రదర్శింపబడింది. ఇప్పుడు నా అనుభవాన్ని విను. అన్ని శక్తులు కలిగి ఉన్నప్పటికీ నన్ను నేను నా ప్రభువు గుర్తింపులేని సేవకునిగా భావించాను. నేను ఆయన సంకల్ప తరంగము నకు గురయ్యే ప్రతి దశలోనూ ఆనందంగా ఉన్నాను. ఆయనకు వాటిపై కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది ప్రతి పని దానంతట అదే పూర్తయ్యేట్లుగా సఫలీకృతమైంది. నేను దానికి భావన చేయనప్పటికీ ఇది ఒక పరికరము. నేను చాలా అనుభవం సంపాదించిన తరువాత దీనిని అనుసరించాను. ఇందులో తప్పు చేసే అవకాశం ఉండదు. అంతేగాక దైవ సంకల్ప తరంగానికి అర్పించ బడటం మానవ సంస్కృతి. ఇది ఆయనకు నిజమైన సేవయే! ప్రజలారా ఇది మీకు విలువైన ఉదాహరణ కాదా ? నేను ఈ స్థితిలో ఉండే అలాంటి గొప్ప ఫలితాలు సాధించాను. ఇది ఇతరులకు కష్టమైన విషయం. ఇది అనుకరణకు మొగ్గు చూపించడానికి విలువైనది కాదా? మదన్ మోహన్ లాల్ ఎప్పుడూ తనకు తాను బాధకు కారణమును చూడలేదు. లేకుంటే అతడు అక్కడే జవాబు కూడా చూడ గలిగేవాడు."

"ఎవరైతే కొంత ఔన్నత్యము ఆధ్యాత్మికంగా పొందుతారో వారు తమ దృష్టి లోనే కొంత తక్కువతనాన్ని అంతమేర కలిగి ఉంటారు. ఇది ప్రకృతి యొక్క రహస్యము. ఒక వ్యక్తి తన గురుదేవులకి విధేయుడై ఉండి ఉన్నత దశ పొంది తను తక్కువ అనే భావము అనుభూతి చెందితే ఆ దశ ఉన్నదా ? ఉన్నట్లు కాదా ? దీనికి కారణం నేను చెప్పినది. అక్కడ భావన ఎలా ఉండాలంటే ఏదైతే ఉందో అది 'నీదే' అన్నట్లుగా ఉండాలి. అలా ఉన్నప్పుడు ఇహ పశ్చాత్తాపం చెందడానికి సందర్భం ఎలా ఉంటుంది!! ఎప్పుడైనా ఒక వ్యక్తి ఒక దానికి అలవాటు పడితే అతడు దాని నుండి ముందు పొందినంత ఆనందం పొందడు. రాను రాను అతడు దానిని సామాన్యమైన దానిగా తలస్తాడు. దీనినే పశ్చాత్తాప దశ లేక పతన స్థితి అంటారు. అంతే కాకుండా తల ఎగరేయడం కంటే అణిగిమణిగి ఉండుట ఉత్తమం! భక్తి ఇక్కడే ఉంటుంది! అక్కడే పరిపూర్ణ భావన నిలిచి ఉంటుంది, నాకు ఇంత కన్నా ఎక్కువగా

చెప్పాల్సిందేముంది ? ఇది ఒక రహస్యం! మదన్ మోహన్ లాల్ కి చెప్పబడినది. నేను ఇప్పటికే ధైర్యానికి నిర్వచనం చెప్పాను.ఇది ఫిర్యాదులో పూర్వం రాయబడినది. అతడి ఫిర్యాదుకు ఏమవుతుంది అది కనుక పశ్చాత్తాపానికి సూత్రముచే చేయక పోతే అప్పుడు ఆ స్థితి మాత్రమే మిగిలి ఉంటుంది. ఇది ఒక దివ్య బహుమతి.

ఎప్పుడు వ్యక్తి తన గుర్తింపు యొక్క స్మృతిని కోల్పోయి ఏ విధంగానూ తన అహంకారపు ఎఱుక తనాన్ని లేకుండా ఉన్నట్లయితే ప్రత్యక్షంగా కాని లేక పరోక్షంగా కానీ ఏ పని అయినా వ్యక్తి చేసేది అతడు చేయదగ్గది అవుతుంది. ఈ స్థితి దైవంచే ప్రసాదింపబడినట్లయితే అది సర్వ స్థితులలోకి అత్యుత్తమమైన అవుతుంది. దీనిని చేరడానికి తప్పక ప్రయత్నించాలి.

ఇప్పుడు వ్యక్తి ఒక స్థితి నుండి మరొక స్థితికి కదులుతున్నప్పుడు అచట ఒక విధమైన చైతన్య రహిత అనుభవాన్ని పొందుతాడు. దీనిని ఇలా ఉపమానంలా అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తి నదికి ఈవల ఒడ్డున నిలబడి ఉన్నాడు ఆవల ఒడ్డున చేరడానికి నదిని దాటాల్సి ఉన్నది. అతడు చేయవలసిన మొట్టమొదటి పని నదిని దాటడానికి ఒక పడవను చూసుకోవాలి. అప్పుడు అతడు దానిపై కూర్చుంటాడు. అతడు ఇప్పుడు కూర్చున్నంత సేపూ అంతకు ముందు ఈవలి ఒడ్డుకు పరిగెత్తుకు వచ్చినప్పటి కదలికను ఇప్పుడు అనుభూతి చెందదు. ఇది మధ్యంతర స్థితి అని కూడా చెప్పబడుతుంది. ప్రతి అడుగులోనూ అభివృద్ధి పథంలో మన విధానంలో ఉంటుంది. కొంత మంది ప్రజలు ఈ మధ్యంతర స్థితిని నదిని తక్షణమే దాటి వేస్తారు. వారికి దానినిగూర్చి తెలియదు. కొంతమంది సమయం ఎక్కువ తీసుకుంటారు. ఎలాగైతేనేమి విశ్వాసం ధృఢంగా ఉంటే ప్రేమ రోజురోజుకు పెరుగుతుంటే అందరూ గమ్యాన్ని ఏదో ఒకరోజు చేరతారు. పరిపక్వతలో లోటు అక్కడ సంభవించేది ఇక్కడ ఉండే దానికి అనుగుణంగా ఉంటుంది. ఈ విధానంలో లెక్కలేనన్ని సూక్ష్మ బిందువులు ఉన్నాయి మరియు నేను హామీకూడా ఇస్తాను నిజమైన అన్వేషకులకు ఏదైతే ఎదురవుతుందో అదంతా ఆశాజనకంగా ఉంటుంది. గురుదేవుల ఎడల

వ్యక్తికి ఉన్న ప్రేమ విశ్వాసములకు తగినట్లుగా అభివృద్ధి ఉంటుంది. దశలు కూడా దీనికి అనుగుణంగా ఉంటాయి. ఒక వ్యక్తి 'ఎ' అనే బిందువు నుండి 'బి' అనే బిందువుకు చేరినప్పుడు తనలో ఏది వృద్ధి చేసుకోవడో మరొక వ్యక్తి 'ఎ' నుండి 'బి' కి పయనించేటప్పుడు పొందవచ్చును.

బాహ్య పరంగా చూస్తే ఇద్దరూ ఆ బిందువును చేరినట్లే అవుతుంది. కానీ వారి స్థితులలో తారతమ్యం వారి భావన మరియు ప్రేమాధిక్యత లేక లోటుకు తగ్గట్టుగా ఉంటుంది. మాష్టరు తన విధిని వారిద్దరు విషయంలో సమంగా వర్తించారు. మరియు వారిని గమ్యానికి తెచ్చారు. కానీ శిష్యుడు తన ఆత్మ నిగ్రహం మరియు విధి నిర్వహణలోని లోపము వలన బాధ అనుభవించాడు. అందరూ ఈ సూత్రములకు సంబంధించి తమను తాము గణించు కోవచ్చును మరియు తమ దర్శనం తమలో ఉన్న ప్రేమ విశ్వాసము ఆత్మ నిగ్రహములకు అనుగుణంగా అంచనా వేసుకోవచ్చును.

ఈ విషయాలు నేను ఈరోజు స్పష్టంగా చెప్పాను. ఎందుకంటే ప్రజలు రాబోయే కాలంలో తమ గురుదేవులును వ్యతిరేకించకుండా ఉండుటకై అన్నిటి కంటే ఉత్తమమైనది నేను ఈరోజు చెబుతున్నాను. ఒక వ్యక్తి అన్నింటినీ తన గురుదేవులకే వదిలి వేయడం. ఇది అత్యుత్తమ పద్ధతి. విశ్వాసం, ప్రేమ అన్నీ ఆయనలో కోల్పోవడమే! అంతే కాక జిజ్ఞాసువు తాను ఏం చేస్తున్నాడో ఎఱుక లేకుండా ఉండాలి. దీని అర్థం అతని పరిపూర్ణ విధేయత. దీనిని సంపూర్ణ శరణాగతి అంటారు. అచట గురుదేవుల యెడల ఫిర్యాదు లేదు మరియు తన అభివృద్ధి గూర్చి ఆలోచన లేదు. గురుదేవులు తాను ఇష్టపడితే అచటకు తీసుకువెళ్ళవచ్చును. అతనికి దేనిని గూర్చి చింత లేదు. మరొక విధానం కూడా ఉన్నది. పైన పేర్కొన్న అత్యుత్తమ విధానం కంటే కాస్త దిగువ స్థాయికి చెందినది. ప్రతీది అది మంచి కానీ లేక చెడు కాని ఏదైనా రానిమ్ము. గురుదేవులు నుండే అది వస్తున్నదనే భావన కలిగి ఉండటం.

M1 యొక్క బలహీనత మరియు ధైర్యపు లోటును తొలగించడానికి నేనెంత ప్రయత్నించినో ఎవరికి తెలుసు? మరియు అతనిపై హోదాను ప్రసాదించాను. అది ప్రతి వారికి ఒసంగేది కాదు. నేను అతనికి దీని గూర్చి కృతజ్ఞతను అర్పించమన్నాను. దైవ బహుమతికి కృతజ్ఞతా రహితంగా ఉండే దోషము తప్పించుటకై! కానీ అతను తన అలవాటు నుండి ఒక అడుగు కూడా ప్రక్కకు వేయలేదు. అలవాటు అనడంలో నా ఉద్దేశం తన స్థితి గూర్చి ఫిర్యాదు చేయడం. అందుకే అతని ముందు అన్ని మతాలు సాధ్యమైనన్ని నా ఆలోచనల వెళ్లినంత దూరం ఉంచాను. భవిష్యత్తులో అతడు ఇలాంటి ఫిర్యాదులు చేస్తే నేనిప్పుడు విచారిస్తాను. అలాంటి ఫిర్యాదులు చేస్తున్నాడంటే అర్థం వ్యక్తి తన స్థితి గూర్చి అవగాహన చేసుకోవడంలో లోటు ఉన్నదని. ప్రతి మానవునికి ప్రతి అడుగులోనూ లోపాలు ఉండటం సహజమే. అతడు తనకు తానే వాటిని తొలగించు కోవాల్సి ఉంది. అతనికి సంకల్పం ఉన్నది. అది తగినంతగా వృద్ధి చెందినది. అతనికి ఉన్న సంకల్ప శక్తి మన పరిధిలోనే కాక మరెక్కడైనా చూడటం చాలా కష్టమని నేను హామీ ఇవ్వగలను. అతడు తనకు తానే తెలుసుకోవాలి. తాను ప్రత్యేక దశలో ఉన్నానని. అతని హోదా అతనికి తెలుసు. దానిని మరల మరల చెప్పాల్సిన పనిలేదు. నేను ఆ దశలో ఉన్నప్పుడు ఎలాంటి కనిపించే ఫలితాలు సాధించానంటే ప్రజలు దిగ్భ్రమ చెందేవారు. వార్షికోత్సవ సమయంలో అతని మదన్ మోహన్ లాల్ హోదా/స్థితి ప్రకటింప బడుతుంది. ఎవరైనా పరీక్షించ గలిగిన వారు ఉంటే అలా చేయవచ్చు. ఈ హోదా కలిగిన వ్యక్తి మన పరిధిలో ఎవ్వరూ లేరని నేను హామీ ఇస్తున్నాను."

నేను కూడా G1 మరణం గూర్చి చాలా విచారిస్తున్నాను. దైవ సంకల్పానికి వ్యతిరేకంగా సహాయం ఏమీ చేయలేం. ప్రియమైన నీకు కూడా సానుభూతి పొందాలి. నేను కావాలనే ఈ దుర్వార్త సమాచారం నీకు కావాలనే అందేలా చేయలేదు. చనిపోతున్నాడు అనే పదం నీ హృదయం లోనికి చాలా స్పష్టంగా దిగి వచ్చింది. నా ఉద్దేశ్యం నీకు సౌఖ్యం ఇద్దామని అంతే గానీ కష్టం కాదు. అందుకే నేను అది మరుగున ఉంచాను. ఒక చెడు వార్త లేక దుర్ఘటన పెక్కు మంది ప్రజలు దానిని ధ్రువీకరించిన తరువాతే దానిని ప్రసారం

చేయరాదని మనస్సులో గుర్తుంచుకో. నీ అభిప్రాయం సరియైనది. శకున పక్షుల దుర్వార్తల పై ఆధారపడవలదు. పర్షియన్ సామెత. సరే నిస్సహాయత అనేది వేరే విషయం. పిల్లల రక్షణ గూర్చి ఆందోళన చెందకు అన్ని సంరక్షణ లకు దైవమే ఆధారం."

K2 గూర్చి నీ అభిప్రాయం సరియైనది. అతనికి మెదడు వికసించలేదు. కారణం ప్రవేశ పరీక్ష ఏదోలాగా ఉత్తీర్ణుడయ్యాడు. ఏదో నిర్ణీత పాఠ్యభాగక్రమము (సిలబస్) పైపైన జ్ఞాపకం పెట్టుకున్నాడు మరియు మనస్సు చక్కగా వృద్ధి చెందునట్లు అవకాశం ఇవ్వలేదు. మనస్సు యొక్క సరియైన అభివృద్ధి బాల్యంలోనే జరుగుతుంది. ఆ సమయంలో మాత్రమే చేసిన కృషి ముున్ముందు ఉపయోగపడుతుంది.

భండారాకు సంబంధించిన ఏర్పాట్లు నీకు నీవే చేయడం ఉత్తమం. ఈ సంవత్సరానికి అది యదాహ విధిగా జరగనీ. ఎందుకంటే గందరగోళపు ఇంట్లో చిలక పలుకులు ఎవరు వింటారు ? నీవు ఆర్థిక సాయం చేయవచ్చు భవిష్యత్తులో నీవు భండారాను నా పేర ఏర్పాటు చేయుము. నిన్ను నీవు ముఖ్య వ్యక్తిగా భావింపుము. దానికి ఈ సంవత్సరం ప్రతి వారికి లేఖ ద్వారా నామ మాత్రంగా ధ్రువ పరచబడిన సమయంలోనే ఈ వర్షమున భండారా జరుపబడిననియు. భవిష్యత్తులో కూడా భండారా కొనసాగుతుందనియు సంవత్సరానికి ఒకసారి తెలియపరచాలి. ఇది నా జ్ఞాపకార్థం జరగ బడాలి మరియు ఇది వదిలి వేయ రాదు. ఈ సంవత్సరం సమాచార-ప్రత్యుత్తరాలు నా దత్త పుత్రుడి K1 పేరు మీద జరిగితే ఉత్తమం. M9 కి ఈ విషయంలో సమర్థత లేదు అతడు సహాయకుల లో చేర్చాబడాలి అప్పుడు అతని మనసు పై భారము పడదు. భండారాకు కాస్త ముందుగా ఎవరైనా నీ తల్లిగారి (లాలిజీధర్మపత్ని ) మరియు జగ్మోహన్ తల్లి గారు వద్దకు ఈ విషయం లో సంప్రదింపులపై వెళ్లాలి. అది ప్రజలు లేఖలు సేకరించడానికి తగినంత సమయం ఉండేంత ముందుగా జరగాలి. నీ పరిధిలో ఈ పనికి నీవే ఉత్తముడవు అయినా సాయం లేనిదే నేనేమీ చేయలేను. అందుచే నేను మదన్ మోహన్ లాల్ అయితే బాగుంటుందని అనుకుంటున్నాను. అంతేగాక అతనికి సమయం కూడా ఉన్నది. ఆహ్వాన పత్రికలు ఎక్కడెక్కడకు పంపవలెనో నేను

చెప్తాను. నేను ఈ మొత్తం పని నీ చేతుల్లోకి తీసుకోవాలని ఇష్టపడుతున్నాను. నేను ఈ పని మీ ఇద్దరికీ రామచంద్రకు మరియు M1 కు అప్పగిస్తున్నాను.

4- 9 -44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు* *ఉత్తర్వు*:**

పురోగామి అయిన సన్యాసి స్వామీజీలోకి  చాలా మొరటు విధానంలో ఆధ్యాత్మిక స్థితిని నింపబడి ఉన్నది. ఇప్పుడు ఆ స్థితిని తీసి వేసిన తరువాత శిక్షణ ఆరంభిస్తే అప్పుడు అది ఈ విధానంలో శిక్షణ అవుతుంది. K2 స్థితి వృద్ధి చెందుతున్నది.  ఉదయం నీవు అతని అవగాహన వికసించాలని భావించావు. నీవు ప్రయత్నం కూడా చేశావు. ఆ ప్రభావానికి నేను కూడా పని పూర్తి చేశాను. ఇప్పుడు దానిని నిలుపుకోవడం అనేది అతని చేతిలో ఉన్నది. అతడు దానికి దృష్టి పెడితే దానిని అలా పెంపొందించుకుంటూ పోతే అతడు సూక్ష్మ బిందువులను కూడా పరిశీలించ గలుగుతాడు.

నూతన శిక్షణా విధానము

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** నిర్దేశము కొనసాగిస్తూ:

"అప్పుడే నేను నీకు ప్రాణాహుతిని ఇచ్చాను.  మరియు నీవు స్థితితో పాటు స్పందనలను కూడా అనుభవం చెందావు. ఇది 'నిజమైన శక్తి'.  ఈ శక్తికి సంబంధించిన కణాలను ఒక జిజ్ఞాసువు లోనికి వృద్ధి చేయవచ్చును.

నేను చేసిన వాకబు దృష్ట్యా .

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఈ పద్ధతిని ఏ వ్యక్తి అయితే బ్రహ్మాండ మండలం(కుబ్రా) దాటాడో అతనిపై ప్రయోగించాలి. ఆ పై అతని పర-బ్రహ్మాండ మండలములోని(ఉలియా) దశకు శక్తిని ఇచ్చుట అభిలాషనీయమని తలంపుము. ఆ హోదా కంటే దిగువన ఉన్న వ్యక్తికి ఈ నైపుణ్యాన్ని ప్రయోగించుట తప్పు. నేను ఇది నీ  అనుభవానికి ఆరంభము నుండి తీసుకొచ్చాను. ఇది

పర బ్రహ్మాండ ప్రాంతమునకు మాత్రమే! దానికి ఆవల మరొక విధానము ఉన్నది. అది బ్రహ్మాండములో చొచ్చుకొని పోయిన కణములు వీటికంటే తక్కువ తేజం కలవి.  పిండ దేశానికి చెందిన ఐదు ఆనంద స్థితులకు వేరే విధానపు శిక్షణ అవసరం. అది కూడా నేను నీకు ఇప్పుడు అనుభవానికి తెస్తున్నాను. వివరించడం కష్టం. ఇవి ప్రయోగ పూర్వకంగా మాత్రమే అవగాహనకు తీసుకురావచ్చు.

నీవు సూచనలుగా వీటిని నోట్సుగా వ్రాయము.

1. హృదయము (ఖల్బ): హృదయ బిందువు వద్ద చొచ్చుకొని పోయిన కణములు కాస్త చీకటిని కలిగి ఉంటాయి వాటిల్లో. కానీ అది స్థూలత్వం కాదు. స్థూలత్వం ఉంటే అవి అప్పుడు భౌతిక అణువులు అయి ఉంటాయి

2. ఆత్మ (రూహ్): ఇచ్చట ఈ కణముల బాహ్య పొర మాత్రము రాలి పోతుంది.

3. అగ్ని (సిర్రా): ఇచట ఉండే కణములు ఎలా ఉంటాయంటే వేడి మరియు తేజస్సు ఓ పెద్ద ప్రకాశిత అగ్ని అంశం నుండి లాగ బడినట్లుగా. ఒకవేళ ఈ బిందువు చురుకుగా ఉండాలని కోరుకుంటే ప్రకాశత్వం ఉండడానికి అనుమతించ బడుతుంది. అనగా తీసి వేయబడదు లేక అది స్పృశిం పబడదు.

4. జలము (ఖఫీ): ఈ బిందువు వద్ద పైన చెప్పబడిన అగ్ని భూతము మార్పు చెంది ఊరకే అగ్ని యొక్క ఊహను మాత్రమే ఇస్తుంది దానిని మాటల్లో వ్యక్తం చేయలేం.

5.వాయువు (అఖ్ఫా): కంఠ చక్రం అని కూడా పిలవబడుతుంది. ఇక్కడ కణములు ఒక విధమైన విద్యుత్తేజపు నీలి వర్ణం కలిగి ఉంటాయి. ఇంతవరకు వరకు మాత్రమే చెప్పవచ్చును.

(సూఫీ వాఙ్మయము లో ఉపయోగించే అరబిక్ పదాలను ఇక్కడ బ్రాకెట్లలో ఇవ్వబడినవి. ఇహ చివరి మూడు బిందువుల విషయం లో సైతే కేవలం రహస్య లేక మార్మిక స్వభావమును మాత్రమే సూటిగా తీసుకొనవలయును)

"ఈ విధానం కూడా ఎచ్చట పడితే అచట వాడరాదు. దీనికి అర్హత గల వారు చాలా కొలదిమంది. వారు వేళ్లపై లెక్కించదగిన వారు. ఇచట అన్ని శక్తులు వృద్ధి చెందుతాయి. అందుకే దాని ప్రయోగం సామాన్యంగా నిషేదింప బడుతుంది. దీని యొక్క చిన్ని భాగాలు ఇక్కడ అక్కడ వాడ వచ్చును. కాని ఎక్కడ వినియోగించాలనే విచక్షణ కష్ట విషయం. అందుకే దీనిని ఉపయోగించకుండా ఉండటం ఉత్తమమైన విషయం. నేను దీనిని N1 యొక్క ఒక పద్మము వద్ద మాత్రమే ఉపయోగించాను. దాని ఫలితము మన ముందు ఉన్నది. విషయాలు నా హృదయంలో నిక్షిప్త పరచ బడ్డాయి. నాకు శరీరము లేక పోవడం వలన నాకు ఏ విధమైన సాయమూ లేదు, నేను సర్వాన్ని భేషరతుగా ఎవరికైనా శిక్షణ ఇద్దామంటే!

నీ విషయంలో ఈ పద్ధతిని సర్వ-చక్రాలపై ప్రయోగించబడింది. నా జీవితాంతం లో ఇది రహస్యము మరియు దాని గూర్చి చెప్పనవసరం లేదు. అంతే గాక ప్రతివారు దీనిని ఉపయోగించ లేరు. దీనికి ఎంతో సమర్థత అవసరం మదన్మోహన్ ఈ రహస్యాన్ని అతనిలోనే ఉంచుకోమని చెప్పు. బ్రహ్మరాక్షసులు దీని పై ఆధిపత్యం సంపాదించారు. రావణుడు ఈ పంచ ఆనందాలకు అధిపతి మరియు ఈ శక్తి చాలా దృఢంగా అతడిలో నింపబడి ఉన్నది.

ఒక వాకబు ద్రుష్ట్యా పూజ్య గురుదేవులు నిర్దేశం కొనసాగిస్తూ "N1 విషయంలో నేను హృదయ చక్రం మాత్రమే తీసుకున్నాను. ఆ వ్యక్తి ఆ ఒక్క బిందువుకే పరిమితమైనాడు మరియు తన శక్తిని ఎంతోమేర పెంచుకున్నాడు.

నీవు ఎలాగైతేనేమి అమితంగా నాకు అంటి పెట్టుకుని ఉన్నావు. అందుకే నీకు నీవు వృద్ధి చెందే అవకాశం లేదు. అందుకే నిన్ను అభివృద్ధి చేయడం నా విధి అయ్యింది. నీవు వ్యక్తిగతంగా ఆ స్థితిని అనుభవం చెందలేదు ఎందుకంటే నీవు సర్వ శక్తులు ఏ అత్యుత్తమ శక్తి నుండి వస్తున్నాయో ఆ శక్తి లా వృద్ధి చేయబడ్డవు. ఎప్పుడైనా ఈ శక్తులు కలిగి ఉన్న వ్యక్తులతో విభేదము వచ్చినప్పుడు నీవు అనుభవాన్ని పొందుతున్నావు".

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** తరువాత చెప్తూ

“సంభాషణల్లో హృదయం పెట్టక ఉన్నట్లయితే అది నిశ్శబ్ధం అని పిలవబడుతుంది. అనగా అవసరమైనపుడు సంభాషణ కొనసాగుతున్నప్పటికీ వ్యక్తికి అందులో ఇష్టత లేక ఉన్నట్లైతే అది నిశ్శబ్దం. ఇప్పుడు నేను ఎప్పుడు నేను నిన్ను విడిచిన తరువాత నేను సాయంత్రం నా గురుదేవులు వద్దకు వెళ్లాను. అప్పుడు జగ్మోహన్ పిల్లలు సమస్య అచట తలంప బడినది. పూజ్య గురుదేవులు ఈ పిల్లలకు గూర్చి చాలా ఆలోచన ఉన్నది. నీవు నా స్థానములో ఉన్నావు కనుక వారిని చూడటం సంరక్షించటం నీ బాధ్యత. పిల్లలు చక్కగా పైకి వస్తారు. నీవు నీ తల్లిగారిని అనగా లాలాజీ ధర్మపత్ని ఆమె ఎన్నడూ కష్టపడకుండా చూడాలి. ఆమెను ఎప్పుడూ పెద్దవారిలా గౌరవించాలి ఆమె కూడా నీ ఎడల ఆప్యాయత పెంచుకో గలదు.

<u>5- 9 -44</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** ఉత్తర్వు:

“నిశ్చల దశను ప్రజలు అవగాహన చేసుకోవడం లేదని నాకు అనిపిస్తున్నది. ఇప్పుడే ఈ సమస్య పైకి రావడం అనేది మంచిది. నిశ్చలత అనగా స్థిరత్వం అనగా గురుదేవులు ఏదైతే ప్రసాదించారో అది నిలిచి ఉండటం. ఆ పై దానికేమీ అర్థం లేదు. మదన్ మోహన్ లాల్ చెప్పాలనుకున్న దశ యొక్క యదార్థ అర్థమేమంటే ‘సత్-తత్వాన్ని’ అనుభవింపబడాలి. మదన్ మోహన్ లాల్ ఈ విషయం తనకు లభ్యం కాలేదని అనుకుంటున్నాడా ప్రజలు ‘సత్-తత్వాన్ని’ కూడా తప్పుగా అర్థం చేసుకున్నారు మరియు దానిని ఆకర్షణ చురుకుదనం మొదలు పదాలతో అనుసంధిస్తున్నారు. అది పూర్తిగా పొరబాటు. ‘సత్-తత్వాన్ని’ ఉన్నప్పుడు అనుభవింప బడేది ఎలాంటిది అనగా అది ఉదాహరణకు సూర్యుడు మరియు దాని ప్రతిబింబము లేక ఛాయవలె. స్థితి అనేది ఒక విషయంపై ఆధారపడి నట్టిది మరియు స్థిరత్వం ఉండదు. ఈ స్థితి వివరణకు అతీతమైనది. అనుభవం ద్వారానే అర్థం చేసుకోబడుతుంది. అది ప్రత్యేకమైన విషయము. అది ‘సత్-తత్వాన్ని’ యొక్క సంకేతం మాత్రమే ఇస్తుంది. మదన్ మోహన్ లాల్ ధృవతార స్థితిలో

తగినంతగా ఈదు లాడాడు కానీ అతడు బాహ్యంగా కూడా అలాగే తనని తీర్చిదిద్దుకుంటే నేను ఆనందిస్తాను. అతని ధోరణిలో మృదుత్వము రావాల్సి ఉన్నది. ఈ సామర్థ్యం అతనిలో ఉన్నది అతడు తన సంకల్పాన్ని కాస్త ఆ దిక్కుగా  మళ్ళించితే చాలు. దీని ఉద్దేశ్యం అతని స్వరములో కఠినత్వం ఉండరాదని అతడు పనిచేయాల్సి ఉంది కనుక అతని శిష్యులు అతన్ని ఈ విషయంలో అనుకరించకుండా ఉండాలి. లేకుంటే ఈ పరంపర ఇలాగే సాగి కఠిన స్వరం ప్రామాణికంగా మారిపోతుంది!! ఎవరైతే ఉన్నత హోదా కలిగి ఉంటారో వారు ఎక్కువ కష్టాలు ఎదుర్కోవాలి."

"మృదుత్వం పెంచుకోవాలంటే పద్ధతి ఏమంటే ధోరణిలో ఎంతో విధేయత తెచ్చుకుని ప్రేమ సానుభూతి ఎంతో నింపుకుని ఎవరి హృదయం గాయ పడనీయని మనస్తత్వం కలిగి యుండి పలుకులు కూడా ఎవరి హృదయాన్ని కనిష్ఠ కనీసంగా కూడా గాయ పరచకుండా ఉండాలి. మదన్ మోహన్ లాల్ కనుక ఇది చేస్తే నన్ను అనుకరణ చేసినట్లే! అది ప్రతి వారి విధి. ఇది మార్గదర్శకుని అనుసరించడం అని పిలవబడుతుంది. ఇది నా ప్రత్యేక మార్గం ఎవ్వరూ అనుసరింపలేదు."

"నేను అయినప్పటికీ నిన్ను ఈ విషయంలో అనుకరించేందుకు అనుమతి ఇవ్వలేదు. ఇది కఠినత్వము ఎగిరిపోయేట్లు చేస్తుంది. నా పరిపూర్ణ దారిద్ర్యపు లక్షణాన్ని నీవు ఎప్పటికీ అర్థం చేసుకోలేదు. అందుకే చాలా తరచుగా నీవు గందరగోళంలో పడతావు. ఈ విషయం ఇలా ఉంటుంది. 'ఆయన' (గురుదేవులు) సాన్నిధ్యంలో నేను ఒక బానిస సేవకుని వలే ఉండేవాడను. నన్ను నేను గుర్తింపు లేని వానిగా తలంచే వాడిని. బాహ్య ఆకర్షణల గూర్చి నేను పట్టించుకునే వాడిని కాదు."

"నా సర్వ ఆస్తి పాస్తులు నా గృహం అన్నీ ఆయనవి మాత్రమే అనుకొని ఏ పరిస్థితుల్లోనైనా ఆనందంగా ఉండేవాడిని. నీవు కూడా దైవం  ఏది  ప్రసాదించినా ఆయనది మాత్రమేనని తలంచి ఎప్పుడూ కృతజ్ఞతా భావంతో ఉండుము. శివాజీ ఉదాహరణ ఉన్నది. అతని గురుదేవుల సమర్థ గురు రామదాసు బిక్ష అడిగితే దానికి బదులుగా సర్వాన్ని –

భోగ-భాగ్యాలు సింహాసనం కిరీటం ఆయనకు సమర్పించి ఆ తర్వాత వాటి నన్నింటినీ ఆయనకు చెందిన వాటిగానే తలంచాడు!"

"ఈ ఉదాహరణ ప్రశంసార్హనీయం మరియు నేను చెప్పే ఉదాహరణకు అర్థానికి చాలా ఖచ్చితమైనది. ఇది చెప్పడంలో నా ఉద్దేశ్యం N1 వలె నీవు అంతయు లాలాజీకి చెందినది మాత్రమే అని అరుస్తూ ప్రకటించు కోవాలని కాదు. ఈ అనుభూతి ఉండాలి. నిజమైన వైరాగ్య ధోరణి ఉండాలి. ఇది అత్యున్నత వైరాగ్య రూపము. నీవు ఆందోళన పడవలదు. ఈ స్థితి సరిగ్గా ఇలాంటిదే. ఈ సానుభూతిని నీలో ఇప్పటికే ఉన్నది. దాని ఔన్నత్యము చుట్టూ ఉండే పొదలు ముళ్ళు వలన కనిపించదు. ఈ విషయం నేను నేడు నీకు చెప్పినది మొత్తము శిక్షణ యొక్క 'సారాంశం' మరియు చాలా ఉన్నతమైనది.  ఎవరైనా దీనిని నిజంగా అనుసరింప వచ్చును. అతడు తప్పక ఆధ్యాత్మికత ప్రసాదించే చాలా అత్యంత సూక్ష్మమైన దానిని ఆనందిస్తాడు!"

"దీనికి అత్యుత్తమ మార్గం ఒకటి:  ప్రతి మంచిని దైవానికి చెందినదని భావించి చెడు ప్రవర్తన కు దూరంగా ఉండటమే! నేను ఇది నీడైరీకి బదులుగా చెప్పాను. ఈ అభ్యాసమే సరిపోతుంది. దీనిని ఏదో ఓ సామాన్యమైనదిగా తలంప వలదు. నీ డైరీలో ఆ వాక్యాలను సంక్షిప్తము చేయుము. మొత్తం ఉత్తరం నకలు చేయడం ఉత్తమం." 27 -11 -1929న

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** లాలాజీ సాహిబ్ యొక్క లేఖ నకలు:

ప్రియమైన అస్మదీయునికి:

ఎప్పుడూ ఆనందంగా శ్రేయోదాయకంగా ఉండుము. మరింత ఉన్నత ఆధ్యాత్మిక హోదా అభివృద్ధి చెందాలని దీవెనలు. తరువాత నా ప్రియ రామచంద్ర వ్రాసిన దశలను అభివృద్ధికి సంబంధించి దైవం యొక్క శుభాకాంక్షలు నీతో ఉండుగాక. ఇవి గర్వానికి చెందినవి కావు ప్రోత్సాహానికి. వాటికి కృతజ్ఞత సమర్పించాలి. అలా గర్వం లేకుండా ఉంటుంది. ఇవి దైవానికి సంబంధించినదిగా తలంచితే అహంకారానికి తావు ఉండదు. ఏది

స్వంతముగా ఉండదు అన్నియు ఆయన నుండియే వస్తాయి. ఈ అదృష్టం సైన్యం బలంతో సాధించగలిగేది కాదు, ఆ మహోన్నత దైవమే ప్రసాదించాలి! పర్షియన్ కవిత ఆనంద రహిత స్థితి మంచిది మరియు చిరకాలము ఉంటుంది. సమస్యలను అనుభవించడం మంచిది. గృహస్థ జీవితము సహనం, క్షమలకు పాఠశాల. మన విధానంలో వీటితో ఓర్పుగా ఉండటమే తపమని పిలవ బడుతుంది మరియు అన్ని త్యాగాలు తపస్సుల కంటే ఉన్నతమైనది ఇదే. అందుచే బాధ కోపం కంటే ఓరిమి అనుసరించాలి. ఓరిమి(ఫైరాత్) అనేది ఎలాంటి అనుభూతి అనగా వ్యక్తి ఇతరులతో నిందించబడిన మందలింపు పడినను తానే నిజంగా తప్పు చేసినట్లు మరియు ఓర్పు మరియు ఆత్మ నిగ్రహానికీ ఆధారపడటం చేయడం."

ఇతరులకు అడవులకు వెళ్లడం ఒంటరితనం సన్యాస దీక్ష సహనం క్షమ, ప్రాపంచిక బాధల విముక్తికి మార్గాలు కావచ్చు. కానీ మన కుటుంబ సమస్యలు మరియు స్నేహితులు ఇతర ప్రపంచ ప్రజల మందలింపులు వీటిలో మోసాలు చిత్రవధలు నిందలు మొదలగునవి నిజమైన త్యాగములు  తపస్సులు. అందుకని కోపాన్ని వదిలివేసి ఓర్పును పెంచుకో. దైవ కృప సమర్పణ శరణాగతి అనుసరించి వస్తాయి!

అశీర్వచనములతో, రామచంద్ర, ఫతేఘర్

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు :</u>***

"నేను ఈ దేహత్యాగము తరువాత నీకువెల్లడి కూడా చేశాను. శక్తి మరియు వెల్లడి తనం ఒక్కసారే ప్రభావితమైనవి   అయినప్పటికీ వ్యతిరేకులకు గ్రహిస్తారని గుర్తించి వెల్లడి చేయడం నా ప్రయోజనం కాదని తెలుసుకొని నేను ఆ స్థితిని మూసివేశాను. మరియు ఇది నా పూజ్య గురుదేవులు సలహా కూడా అయి ఉన్నది."

నిన్న రాత్రి నుండి నేను రామేశ్వర్ ప్రసాదు మిశ్రా విషయం తీసుకున్నాను. అతను పశ్చాత్తాపం చెంది మరియు అలాంటి పొరపాట్లు భవిష్యత్తులో చేయనని ప్రమాణము చేయమని చెప్పుము. ప్రమాణంగా నా సాన్నిధ్యంలో తీసుకో! ఎప్పుడు అతడు ప్రమాణం

చేస్తాడో ఆ తర్వాతనే విషయాలేమైనా అతనికి చెప్పుము. నేను ఎన్నడూ రామచంద్రను వదిలి ఉండలేదని అతడు ఏమి చెప్పినా అది నా ఆదేశమే. ఎక్కడా అది వెల్లడి చేయాల్సిన పనిలేదు. లేకుంటే అతడు నా కోపానికి గురి అవుతాడు. అతనికి తెలుపుము నా పని అంతయు రామచంద్రకు మాత్రమే సమర్పించడం మాత్రమే జరిగింది అని. అతనికి సమర్పణ అయితే నాకు సమర్పణ అయినట్లే. నిరీక్షణ కాలం అయిపోయింది. అతని బంధువు N1 ఆధ్యాత్మికతను రామచంద్ర ద్వారా చుట్టి తుడిచి పెట్టేశాను.

తదుపరి పర్యవసనాలు తర్వాత కనపడతాయి. అతనికి స్పష్టంగా చెప్పుము. నేను ఇప్పటికే రామచంద్రని నా ప్రతినిధిగా చేశానని. కానీ ప్రస్తుతానికి ఈ విషయం ఎక్కడ అతనికి వెల్లడి చేయరాదని తెలియ జేయము. రామేశ్వర్ ప్రసాదు మిశ్రా లో అనుమానం ఉంటే రామచంద్రుని ఏ మార్గాన్ని అయినా పరీక్షించుకోమని తెలియజేయము."

R1 కాన్పూరుకి వెళ్లడానికి నేను గట్టిగా వ్యతిరేకిని. నీవు నా పరిపూర్ణ జీవనానికి నీవే ఉదాహరణ. ఇప్పటి నుండి సత్సంగము మదన్మోహన్ లాల్ స్థలం లో జరుగుతుంది. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా కూడా మదన్ మోహన్ లాల్ సాహచర్యంలో ప్రయోజనం పొందాలి. అంతర్గత గందరగోళం పూర్తిగా బయటకు పోవాలి. మోహన్లాల్ పెద్దన్నయ్య లాంటి వాడు. నేను అతన్ని నా వాడిగా చేసుకున్నాను. అంతే గాక అతడి స్థితి ధృవుని స్థితి. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా మదన్ మోహన్ లాల్ గూర్చి తెలియని వాడిలా అంధకారంలో ఉండాల్సిన పని లేదు. రామేశ్వర్ష్ ప్రసాద్ మిశ్రా ప్రమాణానికి తగినట్లు విశ్వాసపాత్రుడుగ ఉండి రామచంద్ర ద్వారా ఆదేశాలు పాటిస్తే నేను అతడిని పరిపూర్ణుడిని చేస్తానని మాటిస్తున్నాను."

"అతడికి ఇచ్చిన ప్రశిక్షకునిగా అనుజ్ఞను నేను తీసివేశానని మరియు ఇతరుల విషయంలోనూ ఇలాగే జరిగిందని చెప్పుము. ఇప్పుడు రామచంద్ర ఎవరికి అనుజ్ఞ ఇస్తాడో అదియే ఆమోదయోగ్యమైనది. నేను అన్ని ఆదేశాలు అతనికి రామచంద్రకు ఇచ్చాను. ఇంకా ఎక్కువగా ఇస్తాను కూడా. ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఇస్తాను. ఇదంతా

శిష్యుల మంచికి మాత్రమే. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా, R1  యొక్క పూర్తి ప్రభావం లో ఉన్నాడు. ఆఖరుకి రామచంద్రుని హంతకుడిగా అవడానికి కూడా సిద్ధపడ్డాడు. రామచంద్రుని తో నా శక్తి లేక పోయినట్లయితే రామేశ్వర్ దాదాపు నన్ను దీపం లేని వాడిలాచేసేవాడు. నేను ఈ సమయంలో నిర్దేశించే ఇదంతా రామేశ ప్రసాద్ మిశ్రా కోసమే. నేను ఏమి చెప్పినా అది మరల చెప్పే అవకాశం ఉన్నది. ఈ విషయం ప్రతి చోటా వెల్లడి చేయ గలిగేది కాదు. ఈ కాలంలో నేను నా శక్తిని (R2 లోఉన్నట్టి) శక్తిని తగ్గించుకోవాల్సి వచ్చింది. అతడి మామ  మరొకరిని చంపమని ఇచ్చిన శక్తికి, నా శక్తి కూడా తోడు కాకుండా చేశాను. అతనికి మరల చెప్పుము. ఇదంతా అతడికి మరియు ఇతరులకు చేసినది వారి మంచి కోసమే! రామేశ్వర్  ప్రసాదు మిశ్రా అతివాద పద్ధతి విడనాడాలి. నా జీవిత కాలానికి ప్రస్తుతానికి(లాలాజీ కాలానికి)  తేడా ఉన్నది. నేను ఆ సమయంలో రామేశ్వర ప్రసాదు మిశ్రా తో బాగానే ఉన్నాను. అతనికి ఏమైతే సందేహాలు ఉన్నాయో అవి రామచంద్రచే స్పష్టం చేసుకోవాలి. నేను ఇక్కడే ఉంటాను కూడా. అతడికి ఏది కావాలన్నా నన్ను అడగవచ్చు, పరీక్షలాగా, కానీ లేక వేరే విధంగానైనా. నేను నిరీక్షిస్తున్నాను..

"ఒక నెల రోజుల పాటు రామేశ్వర్ ప్రసాదు మిశ్రా దైవాన్ని ప్రార్థించాలి తనకు సరియైన దారి చూపించమని. ఈ సమయంలో మదన్ మోహన్ లాల్ యొక్క గొప్పతనం మరియు అతని పెద్దరికము ఇతడిని ఇంటికి తీసుకొస్తుంది. రామచంద్ర ఏ విధంగానూ వెల్లడి చేయబడకూడదు. నేను రామేశ్వర్ కి రామచంద్ర చేసిన పని, సాధించిన మహత్కార్యాలను గూర్చి చెబితే అతడు ఇంకా ఇంకా ఆశ్చర్యపోతాడు. నేను  ఒకే ఒకరిని తయారు చేశాను. ఒక్కరే మిగిలి ఉంటారు. నేను రామచంద్ర గూర్చి ఇంతమాత్రం చెప్పడం సరిపోతుంది అనుకుంటున్నాను. దీని అర్థం ఇతరులు అభివృద్ధి సాధింపరని కాదు. నా  అర్థము నేను నా పూర్ణ శక్తితో ఒకే ఒక్కరిలో లయము అయినాను. ఇప్పుడు నా అభీష్టం ఎవరూ నాతో అనుసంధించబడ్డ లేక నన్ను ప్రేమించారో వారు నాతోనే ఉండాలి ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇతరులతో అనుసంధించబడిన వారెవరైనా నేను తీర్చిదిద్దిన రామచంద్ర చెంతకు వచ్చి ప్రయోజనాన్ని పొందవచ్చు. ఎవరికైతే నేను తీర్చిదిద్దిన వ్యక్తులు వద్దకు

రావడం ఇష్టంలేదో నాకు వారి అవసరమేమీ లేదు. వారు వారికి ఇష్టము వచ్చిన దారికి వెళ్లవచ్చును.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు :***

“జగ్మోహన్ నుంచి వచ్చిన నిర్దేశము సరియైనదే. నీవు దానిని అనుసరింపుము. అతని నుండి వచ్చిన ఈ నిర్దేశాన్ని ఈనాడే ఆయా వ్యక్తులకు పంపించాలి. ఆ విషయం ఇలా ఆరంభించాలి “జగ్మోహన్ పరిపూర్ణ ముక్తిని పొందినట్లు తెలిసినది మరియు అతడు నాకు ఒక సోదరునిగా నాకు చెప్పినది ఇలా ఉంది. అది ప్రతిమాట అనుసరింప బడాలి.”

“జగ్మోహన్ ఒక విషయం చెప్పడం మరిచాడు. అది నేను నిర్దేశింప బోతున్నాను అని తెలియజేయడం. ఆ విషయం ఇది, నా రచనలు అవి ఏమైనా సరే నాశనం చేయబడకూడదు లేక వేరొకరికి ఇవ్వరాదు. అవి సురక్షితంగా ఉండాలి.

“జగ్మోహన్ ఋణాలు తీర్చుట నీ విధి. కానీ అది ఎలా ఉండాలంటే ఒకటి ఇవ్వాల్సిన చోట రెండు ఇవ్వరాదు. ఋణం ఎంతో లేదు. నీవు దానిని తీర్చగలవు. జగ్మోహన్ ఏది చెప్పాడో అదే మాట తు.చ తప్పకుండా జరగాలి.”

“నేను ఫతేఘర్ వెళ్లాను అక్కడ జరిగే వివరాలన్నీ నా కంట పడ్డాయి. జగ్ మోహన్ లేక పోవడం నా బాధ్యతను పెంచింది. ప్రతివాడు తన దారిలో తాను పోతున్నాడు. సానుభూతి ఓ పక్కన పెట్టారు. వారు తమ ప్రయోజనం మే ముఖ్యముగా ప్రాకులాడుతున్నారు. నీవు కూడా అప్రమత్తంగా ఉండాలి రెండు స్థలాలు షాజహాన్పూరు మరియు ఫతేఘర్ బాధ్యత నీపై ఉన్నది!”

“ప్రజలు చాలా గందరగోళం సృష్టించి సృష్టిస్తున్నారు. నీ తల్లి గారు చాలా సరళ స్వభావురాలు మరియు ఆమె మెదడు ప్రస్తుతం దిగ్భ్రమ చెంది ఉన్నది. నీవు ఈనాడే లేఖ నమోదు చెయబడి పంపించాలి. నీవు తరువాత ఏమి చేయాలో నేను అన్నీ గమనించి

తరువాత చెప్తాను. మూడు రోజుల పాటు పని ఆపివేయుము. మనస్సుకు విశ్రాంతిని ఇవ్వుము.

"నేను ఫతేఘర్ వెళుతున్నాను. మధ్యాహ్నం తిరిగి వస్తాను. పడక కూడా సిద్ధం చేయుము. ఎవరికి తెలుసు నేను ఏమి ఆజ్ఞలు జారీ చేస్తానో!

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"నేను ఫతేఘర్ నుండి వస్తున్నాను. మజ్నూ బీద జీవితానికి పాపం రెండు రెట్లు దుఃఖం ఉన్నాయి" పర్షియన్ సామెత కవిత. అక్కడకు అప్పుడే వెళ్ళవద్దు. ఈరోజు పథకాన్ని వాయిదా వేయుము. నేను జగ్మోహన్ ని అక్కడ ఉంచాను పరిస్థితులు చూడటానికి. జగ్మోహన్ లాంటి వ్యక్తి నాకు ఇంకొకరు అవసరం కూడా. (కన్నీరు వచ్చినది నా కనుల లోనికి). ఎన్నోసార్లు నేను నిన్ను ఇది అర్థం చేసుకోమన్నాను. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రాని తక్షణమే పిలుపు."

ధ్యానము తరువాత నిర్దేశము:

"నేను నిన్ను శక్తితో నింపి వేశాను. నా నుండి కూడా అప్పుడప్పుడు సేవను తీసుకొనుము. ఇప్పటి వరకూ మీరు నన్ను ఏవిధంగా ఆదరించారో ఆ విధంగానే చూడండి. లాలాజీ గారు నన్ను తప్పని పరిస్థితులలో బ్రిజ్ మోహన్ లాల్ కు (B1) కు అప్పజెప్పారు. ఇప్పుడు అతని ఔత్సాహిక ఆట ముగింపునకు వస్తోంది. గౌరవనీయులైన సోదరా నా జీవిత కాలంలో నా ఎడల నీకు గల ఇంత అపారమైన ప్రేమ గురించి ఏమాత్రం తెలిసి ఉన్నా నా పరిపూర్ణ అస్థిత్వాన్ని నీకు అంకితం చేసుకుని ఉండేవాడిని. అది నిశ్చయంగా నా తప్పిదమే!"

"నేను దగ్గరి వారికి ప్రాముఖ్యతను ఇచ్చాను. నాకు ఇప్పుడు ఒక గాఢమైన కోరిక ఉంది. దుష్టులు ఉండే ఆ ప్రాంతం మొత్తాన్ని తలక్రిందులు చేయండి. ఇది నా హృదయం కోరిక. నేను కూడా ఎల్లప్పుడూ నీతోనే ఉంటాను. మరియు నీ ప్రతి పనిలో సహాయ

పడుతుంటాను. నేను ఇప్పటికే ఆ ప్రాంతాన్ని తలక్రిందులు చేయమని చెప్పి ఉన్నాను. నా శిష్యులలో ఎవరికైనా నీవు సబబు అనుకుంటే ఎప్పుడైనా ప్రశిక్షకునిగా అనుమతి నా తరపున ఇవ్వవచ్చు. నీవు వినాశన కార్య క్రమంలో పాల్గొన్నప్పుడు నేను నిన్ను పరిపూర్ణంగా రక్షిస్తాను. లాలాజీ గారికి విధేయతగా ఉండడం లో R2 ఎంతో మంచి పని చేసాడని అతనికి చెప్పండి. ఆతను (R2) కనుక వారితో కలసి ఉంటే అతనికి ముక్తి (స్వేచ్ఛ) వచ్చి ఉండేది కాదు."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

"జగ్మోహన్ ఇప్పుడు చెప్పిన దానికి తగిన సమయం ఇంకా రాలేదు. ఇప్పుడే జగ్మోహన్ నీ గురించి కొంతచెప్పాడు. నేను దానిని సమ్మతిస్తున్నాను. జగ్మోహన్ యొక్క శిష్యుడు ఎవరూ అతని ప్రతినిధిగా ఉండే అర్హతను ఇంకా పొందలేదు. అందుకే అన్ని కోణాల నుండి చూస్తే ఈ 'హోదా' నీ పైననే పడింది. అది అతని(J1) కోరిక మరియు నేను దానిని అంగీకరించాను. నీవు నా తరపున ఎలా పనిచేస్తున్నావో అలాగే అతని తరపున కూడా పని చేయము. నీవు అతని చేతిమీదుగా కూడా దీక్ష కూడా ఇవ్వవచ్చును. అతడు తన పూర్తి శక్తిని నీకు బదిలీ చేశాడు. నేను దానికి అంగీకరించాను."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"నీవు ఫతేఘర్ ను దర్శించాలని అభిప్రాయాన్ని వాయిదా వేయము. మరి కొంతకాలం గడవనీ. నేను అక్కడి పరిస్థితి అంతా పరిశీలించాను. ఇప్పుదు ఎవరూ నీ మాట వినరు. అలాగే మదన్ మోహన్ లాల్ తనను తాను ఇప్పుడికిప్పుడే ప్రభావితం చేసుకోలేడు. అది మీ ఇద్దరి గూడుపుఠాని అనుకుంటారు. నీ తల్లి గారి మనస్సు సరిగ్గా లేదు. ఆమె పెద్ద అఘాతము తిన్నది. నా దత్త పుత్రుడు K1 గూర్చి ఎవరూ ఏమీ ప్రభావితంగా తల పెట్టలేదు. 'మహా గురువు' బ్రిజ్ మోహన్లాల్ అక్కడ ఉన్నాడు. ప్రజలు అతన్ని చూసి భయపడుతున్నారు. అతడు నీ పనికి ఆటంకం కలిగిస్తే అతడు కూడా లెక్కలోనికి తీసుకోబడతాడు. ప్రస్తుతానికి నేను నిశ్శబ్దంగా ఉన్నాను. కాలం కోసము

నిరీక్షింపుము. నేను జగ్ మోహన్ ను ఎక్కువ కాలం నీతోనే ఉంచుతున్నాను అతడు అక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా కి ఇప్పుడు రామచంద్ర వైపు దృష్టి కేంద్రీకరించుకోమను. అతడే అన్నీ చేయగలడు. దాని అర్థము మదన్ మోహన్ లాల్ యొక్క సాహచర్యం వదలమని కాదు. నేను ఇది కర్తవ్యంగా చెప్పాను."

7-9-44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"నా తరఫున రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా కి సాహసి అని చెప్పు. అతడు సరిగానూ సూక్ష్మం గానూ పైకి వచ్చాడు. లేకుంటే బేతాళుని బారిన పడేవాడు. అంతగా జాగృతం కాని గ్రామాలలో పసికందులను జమోగా అనే చెడ్డ భూతము ఆవహించి అమ్మోరును కలిగిస్తుందని నమ్ముతారు.

నేను ఫతేఘర్ లో చాలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నాను. నీ హృదయాన్ని ఆందోళనలో పడవేయకు. మదన్ మోహన్ లాల్ ను కూడా బాధపడవద్దని చెప్పుము. నా సూత్రము ఎప్పుడూ పాము చావాలి మరియు కర్ర విరగ రాదు అనేవిధంగ ఉంటాయి . ఏ ప్రయోజనం అనుకున్నామో అది నెరవేరి తీరవలెను. మదన్ మోహన్ లాల్ రాత్రి నాకు చాలా కష్టం కలిగించాడు. గానీ అదీ అతని ప్రేమ వలననే. అతడు నిద్రకు ఉపక్రమించే ముందు తన హృదయం కుతకుత లాడుతున్న భావనతో నిద్రించాడు. నీవు అతని అలజడిని తొలగింపు. నీ ప్రాణాహుతి గౌరవనియులైన తల్లిగారి ఎడల బాగా పనిచేసింది. ఆమె ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నారు. జగ్మోహన్ యొక్క భార్య కు ఇంతకంటే ఎక్కువ ప్రసారం అవసరం లేదు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"రామేశ్వర్ ప్రసాదు మిశ్రాకు చెప్పుము 'ఆ సమయంలో అదే అవసరమైన నట్టిది. రామేశ్వర్ ప్రసాదు మిశ్రాను లాలాజీ మహరాజు మహా సమాధి సమయంలో కానీ

సమాధిలో ఆస్తికులు ఉంచేటప్పుడు కానీ దూరంగా ఉంచడం'. అతని విధానాలు ఎన్నో కాన్పూరు ప్రజలకు వ్యతిరేకం. ఎప్పుడు నీవు, రామేశ్వర్ ప్రసాదు మిశ్రా L... వెళ్ళారో నన్ను దర్శించడానికి..., మరియు అక్కడి నుండి కాన్పూరు చేరారు. అప్పుడు అది రాత్రి సమయం. N1 మంచం పై కూర్చుని మంత్రాలు చదువుతున్నాడు. K4 కూడా ఉన్నాడు. నా బాధను చూసి అతనికి N1 ఒక ఆలోచన వచ్చింది. నేను నా దేహం వదిలించుకుంటేనే మంచిది అనే భావన వచ్చింది. ఇది నా బాధను లెక్కలో తీసుకున్నప్పటికీఅది ప్రేమకు వ్యతిరేకమైనది. N1 కు నా అనారోగ్యం గూర్చి దిగ్బ్రాంతి చెందలేదు. లేదు అతనికి నాతో రక్త సంబంధము ఉన్నది కనుక అతడు నా పక్కనే కూర్చుని నా కష్టమునుండి ఊరట చేకూర్చడం అతని కర్తవ్యం. దానికి బదులు నా సేవ ఇతరులకు అప్పగించబడినది. ఇది సరియైన ప్రవర్తన కాదు. ఇది ప్రతి వారు గుర్తుంచు కోవలసిన విషయం. ఎప్పుడు నా స్థితి విషమంగా ఉందో, బాగా బాధ పడుతున్నానో వాడు N1 అప్పటినుండి తానే తదనంతరం ఆధ్యాత్మిక పని చేయాబోతున్నట్లుగా కలలు కంటున్నాడు. ప్రజలు అప్పటికే అతనికి ఆకర్షణ పడి ఉన్నారు. అందుకే ఈ పరిస్థితి దాటుట అతనికి చాలా తేలిక. భవిష్యత్తులో అలాంటి వ్యక్తి ఎవరైనా వస్తే అతడు తల ఎగర వేసే సమయానికి ముందే అతన్ని పూర్తిగా నాశనం చేయడానికి నేను నీకు అనుమతిస్తున్నాను. ఈ విషయంలో మెతకదనానికి తావులేదు. అతడి ఆత్మను ఆక్రమించుకో. దానికి నేను పద్ధతి ఇప్పుడే ఇచ్చాను.

<u>M1 చే సమర్పణ:</u> "పూజ్య గురుదేవులు భౌతికంగా అంతరించిన తరువాత నేను B... కు వెళ్లాను. అప్పుడు N1 'పూజ్య గురుదేవులు లాలాజీ శరీరం చాలించిన తరువాత నా జీవితం కూడా అయిపోయినట్లే ! ఇహ ఇక్కడ ఉన్నది జీవచ్ఛవమే ! జీవ రహిత కట్టె మాత్రమే' అని అన్నాడు."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

““ఇది నిజమే! N1 మదన్ మోహన్ లాల్ యొక్క శక్తి అంతటినీ తీసి వేశాడు. దీనికి బదులుగా అతడు రామేశ్వర ప్రసాదు మిశ్రాను తన శక్తితో పూర్తిగా నింపాడు. కానీ ఏమిటా శక్తి అనేది మాటల్లో చెప్పలేము!? ప్రతిదీ నీకు స్పష్టంగా తెలుసు. నువ్వు చెప్పవచ్చు.”

<u>రామచంద్ర సమర్పణ:</u> “అతడు R2 సూక్ష్మతను స్థౌల్యము గా మార్చేశాడు. ఫలితంగా R2 తను ‘ఏదో’ దానితో నింప బడినట్లు అనుభూతి చెందాడు.”

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** <u>ఇలా వివరించారు:</u>

“N1 తనమీద అందరి విశ్వాసం ఏర్పరచుకోవాలనుకున్నాడు. అది రామేశ్వర ప్రసాదు మిశ్రాకు హాని కలుగ చేసింది. ఇప్పుడు అతడు ఇతర వర్గానికి చెందిన వారెవరి తోనూ కూర్చున్న రాదని ఆదేశంరావాలి. ఇది అందరికీ చెప్పాలి. ఈ విషయంలో ఆదేశాలు అవసరమైతే అవి రామచంద్ర నుండి పొందాలి. ఇప్పుడు రామేశ్వర్ ప్రసాదు మిశ్రా అభివృద్ధి విషయంలో బాట తెరువబడి ఉంది. మంచి కాలము ఉంది. అతడు అభివృద్ధికై ప్రయత్నించ వచ్చును. అతనంటే నాకు ప్రేమ ఉన్నది. రామేశ్వర్ ప్రసాదు మిశ్రా నన్ను లెక్క చేయకుండా నా పనికి అడ్డు వచ్చి ఉంటే నేను అతన్ని నాశనం చేయమని ఆజ్ఞాపించి ఉండేవాడిని. అతనికి చెప్పుము నమ్మకం లేని వారి కోసమని నేను ఈ ఆయుధాన్ని చివరి ప్రయత్నంగా ఉంచాను. రామేశ్వర్ ప్రసాదు మిశ్రా ఎడల నీకు ఉన్న ప్రేమ అతడిని ఆ ఆయుధం నుండి రక్షించినది. లేకుంటే అది దానంతట అది పని ఆరంభించి ఉండేది. ప్రేమ యొక్క ప్రభావము ఎవరు లక్ష్యమో వారిని చేరుతుంది. కనుక నేను N1 మొదలగు వారి కోసం చేసే పని రామేశ్వర ప్రసాదు మిశ్రాను కూడా చేరి ఉండేది. నేను నా ప్రత్యేక శక్తిని ‘N1 స్థితి యొక్క ప్రభావము అమాయకులైన అతని ఇతర శిష్యులపై పడకుండా, వారికి అపకారము జరుగకుండా ’ వినియోగించాల్సి వస్తున్నది.

8- 9- 44

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

“మదన్ మోహన్ లాల్ కి చెప్పుము M2 లో ఉన్న లోపం సరి చేయబడినదని. ఇప్పుడు మదన్ మోహన్ లాల్ అతనికి శిక్షణ ఇవ్వవచ్చును. ఈ సంవత్సరం అతడు వార్షికోత్సవమనకు తప్పక హాజరు కావాలి. భండారా లో పాల్గొనే వారి సంఖ్య సాధ్యమైనంత మేర పెంచుట మంచిది. M2 తనకు అందే ఉత్తరాల లోని సూచనల మేరకే పని చేయాలి మరియు తన హృదయాన్ని ఒకేఒక్కొరికి ఇవ్వాలి. దీనివలన ప్రతిదీ అతని చెంతకు వస్తుంది. ఈ అన్ని ఆదేశాలు అతని మంచికై నానుండే వస్తున్నాయని అతడు భావించాలి. రాత్రి సమయం మంచిది. M2 తన మార్గదర్శ యొక్క స్మరణలో నిద్రిస్తూ మరియు సర్వము గురుదేవులు సంకల్పానికి వదిలి వేస్తే మంచిది. పర్షియన్ సామెత లోని ‘ఒక్కరినే పట్టుకో మరియు గట్టిగా పట్టుకో’ అనే భావనను గట్టిగా పట్టుకోవాలి. మదన్ మోహన్ లాల్ నుండి తాను ఏమి పొందుతున్నాడో అంతకంటే ఉత్తమమైనది అతడు మరెవరి వద్దనుండి పొందలేడు. అతడు తన హృదయము నుండి మరెవ్వరి గూర్చి ఆలోచన లేకుండా ఉండాలి. పూజ్య గురుదేవులు పేరు మీద S1 మరియు C1 లేక మరెవరైనా ఇచ్చిన దీక్షలు నీ వైపు అనగా రామచంద్ర వైపుకు బదిలీ చేయాలి.

M2 కు ఇప్పుడే షరతులపై ప్రశిక్షకునిగా అనుమతి ఇమ్ము. దానిని నా తరపున ఇమ్ము. నీ గౌరవనీయ సోదరుడు మదన్ మోహన్ లాల్ కూడా దానిని అంగీకరించాలి మరియు సమ్మతించాలి. దానిని వాయిదా వేయాల్సిన పనిలేదు. ఈ రోజు 8:9:44 ఉదయం 10 గంటలకు నేను M2 కు షరతులపై అనుమతిని ఇస్తూ దానిని ధృవీకరిస్తున్నాను. (M1 మరియు శ్రీ రామ్ చంద్ర సంతకాలు).

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

“రామేశ్వర్ ప్రసాదు మిశ్రాకు చెప్పుము ఏ పెద్ద మనిషి అతనిలో స్థౌల్యము చొప్పించాడో అది అతనికి త్రిప్పి ఇవ్వబడిందని. ఇప్పుడు రామేశ్వర మిశ్రాను నీ కోసం నిర్మలీకరించాను. నీవు అతనికి ప్రాణాహుతి ఇవ్వవచ్చు. L1 తో ఇప్పుడు తాను చేస్తున్నట్లే

చేయమని మదన్ మోహన్ లాల్ కి చెప్పు. దీని అర్ధము అతడు ఇంక ఉపయోగపడడని నిరుత్సాహం పడటం కాదు!

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** ఉత్తర్వు ఇలా కొనసాగింది:

"రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా కి చెప్పుము నేను రామచంద్రను ఎంతో శ్రమించి తీర్చిదిద్దారని అలాంటి ప్రమాదకర లోయ నుండి రక్షించడం నా సాహసమే అని. జరిగిన ప్రతిదీ నీ మేలు కొరకు నేను ఏ ప్రమాదం నుండి నిన్ను రక్షించాను. ఆ ప్రమాదకర లోయకు ఎవ్వరూ ఇంక కేంద్రీకరించబడటం నాకు ఇష్టం లేదు. నేను రామచంద్రను అక్కడ నుండి సురక్షితంగా తీసుకు వచ్చాను. (Kanpur=లోయ). ప్రతి అడుగునా అక్కడ దొంగలున్నారు అక్కడకు చేరిన వారెవరూ మచ్చలేకుండా తిరిగిరారు.

9- 9- 44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** నుండి ఉత్తర్వు:

"నేను ఫతేఘర్ నుండి వస్తున్నాను. అక్కడి వ్యవహారాలు మామూలుగానే ఉన్నాయి. సమాధి దగ్గర చాలా చెత్త పోగయ్యింది. D2 (Lalaji మనవడు దినేష్ కుమార్ సక్సేనా) కి వ్రాయము అది శుభ్రపరచమని. మదన్ మోహన్ లాల్ తృప్తిగా విశ్రాంతి తీసుకోనిమ్ము. ఈ రోజు ఎప్పుడైనా నీవు రామేశ్వర్ ప్రసాదును ఒకసారి రమ్మను. అతడు అప్పుడప్పుడు నీ వద్దకు రావాలని నా అభీష్టము. అతడు నీ గూర్చి నీ ఇంట నీ ధర్మపత్నికి వెల్లడి చేయవచ్చును. మదన్ మోహన్ లాల్ కి చెప్పుము ఆధ్యాత్మిక సోదరత్వం కొంత పెంపొందింపమని. ఎవరు వస్తారో వారు ఆహ్వానింప బడాలి మరియు మదన్మోహన్ వారికై సమయం గడపాలి. చెప్పాల్సిన అవసరం లేదు. ఇదే ఆదేశము నీకు రామచంద్రకు వర్తిస్తుంది కూడా. ఎవరైతే వస్తారో వారికి స్థూలత్వము తొలగింప బడాలి. కొత్తగా వచ్చే వారు మదన్ మోహన్ లాల్ వద్దకు వెళ్లాలి. మదన్ మోహన్ లాల్ బహిరంగంగా రహస్యమైన కఠినమైన వేదాంత విషయాలను గ్రంథాల నుండి సామాన్యంగా చెప్పరాదు. అలాంటి విషయాలు ప్రత్యేక సత్సంగాలకు/సమావేశాలకు పరిమితం చేయాలి. వాతావరణము

మారుతున్నది. మీ ఇద్దరూ రాత్రి బాగా పని చేశారు. ఇప్పుడు ఆదేశాలు పొందితే తప్ప అనుజ్ఞ ప్రిసెప్టర్లకు ఇవ్వరాదు.

ప్రశ్న: "వినాశన కార్యము అప్పగింప బడినప్పుడు ప్రాణాహుతిని ప్రజలకు ఇవ్వ వలెనా ?"

జవాబు: "నీవు ఒక వైపుగా దృష్టి కేంద్రీకరించటం మరియు నీ శక్తి మరియు ప్రాణాహుతి పూర్తిగా అప్పగింపబడిన పని మీద కేంద్రీకరింపబడి ఉండటం నీవు ఆ సమయాలలో ఇతరులకు శిక్షణా ప్రసారము ఇవ్వడం నిషేధింపబడినది. అలాంటి సందర్భం వస్తే ఆ సాధకులను మదన్ మోహన్ లాల్ వద్దకు పంపించుము. రామేశ్వర్ ప్రసాదు మిశ్రా చేరిక హృదయం బిందువుకు ఆవల కాదు. జగ్మోహన్ సర్వమూ రామచంద్రకు బదిలీ చేశాడు జగ్మోహన్ రామచంద్రకు బదిలీ చేసే ముందుగా అయితే మదన్ మోహన్ లాల్ యొక్క అర్థింపుని సాఫల్యం చేయడం సాధ్యపడేది.

ఇప్పుడు దీని గూర్చి ఒత్తిడి చేయడం ఉండరాదు. మదన్ మోహన్ లాల్ తన అసలు స్థితిని తెలుసు కోలేక పోతున్నాడు. నా వలన ఎంత నొక్కి చెప్ప బడి నప్పటికీ ప్రయోజనం లేదు. అతడు నా మాటలపై విశ్వాసం ఉంచాలి. అతని అదృష్టానికి ప్రాప్తించిన అతని స్థితి మరెవరికీ సాధించగలిగినది కాదు. ఇప్పుడు దాని యొక్క సరియగు వినియోగము అతని చేతులలోనే ఉన్నది.

నాకు మొదట మదన్ మోహన్ లాల్ పై ప్రశంసా వర్షం కురిపించాలని అనిపిస్తుంది. అతడు తన లాంటి వాడిని మరొకరిని తయారు చేస్తే నేను ఆనందిస్తాను. నేను ఇది చూడటానికి అభిలషిస్తున్నాను ఎందుకంటే రామచంద్ర దేహత్యాగము తరువాత ఒక వ్యక్తిని తనవలె చేసే విధానంతో నాకు సంబంధము లేదు.

*"పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:

"నాకు తప్ప మరెవరికి ఈ జ్ఞానము లేదు లేక నేను దానిని ఇచ్చిన మరొకరికే తెలుసు. ఇది ప్రకృతి అధికార యంత్రాంగమూ ప్రతివారు దీనిని గూర్చి జ్ఞానము కలిగి

ఉండరు. దీక్షలు సాధ్యమైనంత వరకూ తక్కువగా ఉండాలి. లాభాన్ని పంచడంలో హాని ఏమీ లేదు. అది నీ ఇష్టము వచ్చిన వారి కెవరికైనా లేక నీకు లభించిన వారికి ఇవ్వవచ్చును. లేక మీకు ఎవరు కేంద్రీకరింపబడి ఉంటారో వారికి. అది నీ (మదన్మోహన్ లాల్) ఇష్టము. రామచంద్ర చేత దీక్షపొందవలసిన వారు ఒకరు లేక ఇద్దరు ఉన్నారు. నేను చెప్తాను. నీవు R6 కు నా చేతి మీదుగా దీక్షను ఇమ్ము. అయినప్పటికీ ఎవ్వరికీ పూర్తిగా హృదయమునుండి ప్రాణాహుతి లేక దీక్షను అతడు ఆమె జీవిత అంతములో సంస్కారాలు ఇంకా మిగిలి ఉన్న పక్షంలో ఇవ్వకు. అలా ఇస్తే అలాంటి మిగులు సంస్కారాలు నీకు బదిలీ అవుతాయి. నీవు వాటి ప్రభావానికి గురి కావాల్సి వస్తోంది. ఎవరికైతే నా ఎడల బాగా భక్తి ఉంటుందో వారికి ఈ దీక్షను ఇచ్చుట తగినట్లు ఉంటుంది. ప్రజలను మచ్చ లేని వారిగా పంపించి వారి సంస్కారములను నా అంతట నేనే అనుభవించడం అనే సాహసం నా సొత్తు. నేను నిన్నుఈ కష్టానికి గురి చేయడం ఇష్టం లేదు. సంస్కారాలు దగ్ధం కూడా చేయబడవచ్చు. అది ఏమైనా ప్రకృతి సూత్రానికి వ్యతిరేకం. నిన్నరాత్రి నీ తండ్రిగారి గారి సంస్కారాలను దగ్ధం చేయడం తప్పు. ఇప్పుడు నీవు కావాలనుకుంటే తరచుగా నీ ఆలోచనల్లో వచ్చే దానికి అనుగుణంగా నీవు ఎచ్చట నిజంగా స్థిరపడి ఉన్నావో ఆ స్థితికి ఆయనను తీసుకు రావచ్చు. నీవు నీ తండ్రి ఋణముని తీర్చి వేశావు. క్రిందటి రాత్రి నీవు ఆయన్ని స్వప్నంలో చూశావు. ఆయన ఏదైతే చెప్పారో అది అసలైన ఆనందం యొక్క చెదిరిన రూపు. అది ఆయన యొక్క చిట్టచివరి ముద్ర. దేనినైతే ఆయన తన జీవితకాలమంతా వ్యతిరేకించారో 'ఆ' శ్రేయస్సును ఆశిస్తూ ఆయన ఇంకా నూతన జన్మ పొందలేదు. ఆయన తన మరణ సమయంలో నీ నుండి కూడా కొంత 'ప్రభావాన్ని' తీసుకు వెళ్లారు. చిట్ట చివరి సంస్కారము నేను నీకు తెలియబరిచినది, అది ఆయన భావన మాత్రమే, అది రాలి పోగానే తేలికగా ఎగిరిపోతుంది. కానీ ఇది నీవు మూడు రోజుల తరువాత చేయుము. మరణించిన పెద్దవారికి కృపను ప్రసరింపడం చేస్తూనే ఉండు. నీ తండ్రి గారి విషయంలో చేసినట్లు అలాంటి అభ్యాసముతో జోక్యం చేసుకోవాల్సిన అవసరమూ లేదు. మీ తల్లిగారికి ఇందులో నమ్మకముంటే నీవు ఆవిడకు చెప్పవచ్చును."

J1 స్పందిస్తూ “గౌరవనీయులైన M1 రాత్రి చాలా మంచి పని చేసారని అభినందించారు.”

రామచంద్ర ప్రశ్నిస్తూ: “ఫతేఘర్ వద్ద ఉన్న గౌరవనీయులైన B1 నిజంగా అందరికీ ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని చేకూర్చాలనుకుంటున్నారా ?” అని అడిగారు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

“బ్రిజ్ మోహన్లాల్ కు మంచి అభిప్రాయములున్నవి. కానీ దాని పక్కనే ఆయన దానికి ఆత్మ స్తుతిని కోరుకుంటున్నాడు. గురువు అవ్వడం వలన తన ఖర్చులకు ఆదాయం కూడా కోరుకుంటున్నాడు. తన ప్రతిష్టను పెంచుకోవాలని ఆలోచన కూడా అతడు కలిగి ఉన్నాడు. తన పిల్లలకు కూడా గౌరవం లభించాలని కోరుతున్నాడు. నిజం చెప్పాలంటే వాళ్ల కుటుంబం అంతా ఈ విషయంలో మేధావులు.”

భండారా సమయం లో ఎప్పుడైతే నీవు నా ప్రతినిధిగా వెల్లడి చేయబడతావో ఆ సమాచారం నీవు ప్రతి మారుమూల ప్రాంతాలకు తెలియ జేయబడుతుంది. ఎవరైనా ఏదైనా ప్రశ్న వేస్తే దానికి నీవే జవాబు చెప్పాలి. ప్రజలు నీ గూర్చి ఎంత ఎక్కువగా తెలుసుకుంటే అంతగా వారు లాభం పొందుతారు. నేను నీ ప్రధానమంత్రిత్వం మదన్ మోహన్ లాల్ కి ఇస్తాను. అతడు తన విధి గూర్చి ఎఱుకలో ఉండాలి. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా మంచి ప్రచారం చేయగలడు. కానీ నీకు ఆ అవసరమూ లేదు. నీకు మదన్ మోహన్ లాల్ ఉండే సంబంధము నాకు A1 కు మధ్య ఉండి ఉన్నట్టు సంబంధం వలె ఉండటం నాకు ఇష్టము. మదన్ మోహన్ లాల్ తన కరుకుతనం మనస్తత్వంలో వదులుకుంటే అదే అభివృద్ధి అవుతుంది. ఏ పరిస్థితుల్లోనూ మదన్ మోహన్ లాల్ K4 కు దీక్ష ఇవ్వరాదు. ఇతర పిల్లల విషయంలో అతడు తన ఇష్టం వచ్చినట్లు చేయవచ్చును. K3 పూజ చేయటం కేంద్రీకరింపరాదు. ఎందుకంటే అతడు ఆ రకం పని చేయడానికి రాలేదు.

<u>10-9-44:</u>

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఇస్తూ ఇది ఒక క్రొత్త రకమైన దీక్ష. నేను రామచంద్ర ద్వారా ఇది ప్రభావితం చేశాను. దీనిని ప్రభావితం చేయడం నిషేధింపబడినది. ఎవరైతే సంస్కారాలను దగ్ధం చేయగలరో మరియు గురుదేవులు చే ఆదేశింప బడ్డాడో అతడు మాత్రమే దీనిని ప్రభావితం చేయగలడు. వ్యక్తి తనకు తానుగా ఇది చేయలేడు. ప్రియ రామచంద్ర తన తండ్రికి ఇచ్చినది దీక్ష పూజ్యగౌరవనీయులైన గురుదేవులు  ప్రభావితం చేశారు. అది ఆయన మరణించిన సుమారు పన్నెండు సంవత్సరముల తరువాత చేశాడు. (07 జనవరి 1933 – శ్రీ బాబూజీ తండ్రి మరణం)."

"మదన్ మోహన్ లాల్ కి చెప్పుము ఆయన శిష్యుల మనస్తత్వము అంతర్గత అయ్యే వరకు వారు జింక చర్మము పై కూర్చుండ రాదు. ఇది ప్రాచీన విధానము. నాకు దీనిని వదిలి వేయడం ఇష్టం లేదు. దీక్షపొందే అర్హత గల వారు ఉన్నత లోకంలో కొంతమంది ఉన్నారు. అలాంటి వ్యక్తులు పట్టిక విడిగా ప్రత్యేకంగా ఉంటుంది. అందులో నీ తండ్రిగారి పేరు చేర్చబడి ఉంటుంది. ఆధ్యాత్మికత చంద్రమండలము నివాసులు నీ వైపు దృష్టి పెట్టుకుని ఉన్నారు మరియు నీ కృపను ఆకాంక్షిస్తున్నారు. కొంతకాలం వారివైపు దృష్టి పెట్టుకో. దాని ప్రభావం ఇతర ప్రాంతములకు కూడా ప్రాకింది. నేను నీకొక విధానం చెప్తాను.  దాని వలన వారికి నిరంతరం ప్రయోజనం చేకూరుతుంది. నీ కార్య రంగము పరిమితి చాలా విశాలమైనది.

"నిన్న రాత్రి మదన్ మోహన్ లాల్ కు నీవు ఇచ్చిన ప్రాణాహుతి ఫలితంగా అతడు ధృవ స్థితికి ఆవలగా వెళ్ల గలిగాడు. ఇప్పుడు ఈ దశలో అతడు నిరీక్షించాలి. అది అతనికి శ్రేయస్సు. ధృవ స్థితికి వెనుక వదిలిపేయబడింది. నీవు ఉదయం అతనికి చెప్పినది అభ్యసించడం అవసరమే. ఇది అతని సంతృప్తి కొరకు చెప్పబడింది. ఈ స్థితిలో మార్పు-తగ్గింపు లేదు. ఈ ధ్యానం 'గమనించడం' అనేది అతని స్వంత చికిత్స."

<u>11- 9- 44</u>

“రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా ఇప్పుడు సరిగ్గా ఉన్నాడు. M1 మరియు నీ ఎడల సంబంధము పెంపొందుతుంది. ఈనాడు మరల నీవు ఎవరికీ ప్రసారం చేయవలదు పాలు మాత్రమే తీసుకోవాలి. ఆహారంతో కొనసాగించడం కొన్నాళ్ళు అవసరము అని అనిపిస్తున్నది. నేను ఈరోజు చెప్తాను అవసరం తలెత్తితే. ఈ రోజు పగలు నిద్రపోవవలదు. షోడా తీసుకోవడంలో హాని లేదు. అది చిన్న ప్రేగులలోని లోపం పెరుగుదలను ఆపుచేస్తుంది. కొంత గొప్ప ప్రయోజనం దృష్టిలో పెట్టుకునే నిన్ను ఈ పాల ఆహారముతో ఉంచడం జరిగింది. ఇప్పటికే కొంత సూచన వచ్చినది మరియు నీవు ముున్ముందు ఇంకా ఎక్కువగా పొందగలవు. ఫతేఘర్ లో నీ తల్లి గారు (లాలాజీ ధర్మపత్ని) శాంతంగా ఉన్నారు ఇంకా దుఃఖం ఉన్నప్పటికీ!”

<u>12- 9- 44:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** ఉత్తర్వు:

“నేను రామచంద్ర విషయంలో ఈ మూడు రోజులు పెద్ద మహాత్ములు సామాన్యంగా 40 రోజులు చేసేది నేను పూర్తి చేశాను. తరచుగా సాధకుడు ఈ రోజుల్లో పూర్తి ఉపవాసము అవసరమయ్యేది. సర్వ శక్తులు అవసరమైనవి సాధ్యమైనన్ని ఈ మూడు రోజులు కూర్పబడినవి. సాహసి రామచంద్ర సునిశిత తత్వము నా అభిలాష ఏమిటో తాను గుర్తించాడు. నేను దానిని వెల్లడి చేయడానికి నిషేధించాను. అందుకే అతడు దాని గూర్చి ఏమి వ్యక్తం చేయడానికి దూరంగా ఉంచబడ్డాడు. మదన్ మోహన్ లాల్ కి ఈ శుభవార్త తెలియ జేయము. ఇప్పటి నుండి ప్రియ రామచంద్ర నుండి మహా పారిషదుకు తగినట్టి సంకల్ప చర్యలు జారీ చేయబడతాయి. నేనుఅతణ్ణి ఆ వైపుకు దృష్టి పెట్టవద్దని హెచ్చరించాను. అతని అన్నమయకోశం చెల్లాచెదరై నది. ఎవరిలోనైనా ఈ దశ అభివృద్ధి చెందాలంటే అతడు ఆ నిర్దిష్ట కాలంలో ఉప్పు తీసుకోకుండా ఉండేట్లు చూడాలి. అతడు ఆ కారణం చేతనే ఏ రూపంలోనూ ఉప్పు తీసుకోకుండా నేను ఆ కాలంలో నిషేధించాను. ఆరోగ్య దృష్ట్యా చివరి రోజు షోడా నీరు అనుమతింపబడినది. అది చాలా ఆనందకరమైన దినము.

నేను రామచంద్రను ఈరోజు సర్వ కోణాల నుండి వాస్తవం గా పరి పూర్ణుడిని చేశాను. ఎవరి నుండైనా హానికర మహత్యాలు జరుగుతుంటే ఆ పెద్ద మహాత్ముని నుండి కూడా ఆధ్యాత్మిక శక్తులు తీసివేసే అధికారం కూడా అతనికి ఇవ్వబడినది. ఇప్పుడు నీవు మదన్ మోహన్ లాల్ విశాల హృదయంతో చెప్పవచ్చును: ఎవరైనా కావాలనుకుంటే ఏవిధంగానైనా రామచంద్రను పరీక్షించు కోవచ్చు. మరల వ్రాయము - నేను రామచంద్రను ఈరోజు పరిపూర్ణుడిని చేశాను అని. శ్రీ రామ చంద్ర నీతో చాలా కాలం సాన్నిహిత్యము గడిపినాడు అని చెప్పడంలో కూడా హానీ ఏమీ లేదు. మదన్ మోహన్ లాల్ కూడా లాభానికి దృష్టి పెట్టాలని దీనినుండి మదన్మోహన్ యొక్క సాహచర్యం వలన రామచంద్ర ప్రయోజనం పొందారని. నేను ఈ నిర్దేశము ఇచ్చినది ఎందుకంటే ముఖ్యముగా మదన్ మహల్ లాల్ కూడా స్మరణీయుడు కావాలని.

<u>సమర్పణ:</u> “పూజ్య గురుదేవులు 09-09-1944 న M1 మరియు రామచంద్రల మధ్య బాంధవ్యము A1 మరియు తనకు మధ్య నున్న బాంధవ్యము తమవలె ఉండాలని.”

<u>జవాబు:</u> “అది చెప్పడంలో ఉద్దేశము ఇద్దరూ ఒకరి నొకరు పెద్దవారిగా తలంచి ఒకరి నొకరు గౌరవించుకోవడం.

<u>13-9 -44:</u>

<u>ఉత్తర్వు:</u> మదన్ మోహన్ లాల్ కు శుభవార్తను అందజేయుము. - మహమ్మద్ ప్రవక్త తరువాత వేయి సంవత్సరములకు వచ్చిన శక పురుషుడు మదన్ మోహన్ లాల్ పైన కూడా కృపను వర్షించాడు. నిన్న సాయంత్రం నా గురుదేవులు ఇక్కడకు దర్శించడానికి వచ్చారు. కొన్ని నిమిషాల పాటు నా పూజ్య గ్రాండ్ గురుదేవులు కూడా వచ్చి ఉన్నారు. వారు విచ్చేసిన ప్రయోజనమేమంటే నా పనిని ధ్రువీకరించడానికి మరియు మహా-పారిషదు హోదా ఇవ్వడానికి. పరిశోధక మహాత్ముని వరకు ఉన్న పెద్దలందరూ, పూర్వ గురుదేవులు నా పనిని ధ్రువీకరించారు. ఇది ప్రవక్త గారికి కూడా సమాచారం అంద జేయబడింది. ‘ఆయన’ కూడా తన ఒప్పుదలను తెలియపరిచారు. పరిశోధక మహాత్ముని తన అనుబంధాన్ని

ప్రియా రామచంద్రకు ప్రసాదించారు. మదన్ మోహన్ లాల్ కూడా కృపకు పాత్రుడయ్యాడు. N1 కి ఇప్పుడు తెలుసు తప్పకుండా భాగ్యము తన చేతుల నుండి జారిపోయింది అని. రామేశ్వర్ ప్రసాదు మిశ్రా నేను పిలిపించినది అతనికి కూడా ఈ విషయాన్ని చెప్పి కొన్ని ఆదేశా లు ఇవ్వడానికి. అవి ఇలా అనుసరించాలి.

M1 కి ఎప్పుడూ షాజహాన్ పూరు ప్రజల శ్రేయస్సును కలిగివుండే ఆలోచనలతో ఉంటాడు. ఈ ప్రజల ఆధ్యాత్మిక ప్రయోజనంకే అతడు ఎప్పుడూ ప్రయత్నిస్తున్నాడు. కానీ ప్రజలందరూ అతణ్ణి ఎప్పుడూ ప్రశంసించలేదు. R2 కూడా అందులోని వాడే. అతడి ఉన్నత అభివృద్ధి కై మదన్మోహన్లాల్ ప్రార్ధన చేశాడు. అతని కృషి మరియు ప్రార్ధనలే ఈనాడు సత్ఫలితాలు నాకు కలిగేట్లు చేస్తున్నాయి. నేను అతడి సాహసం మరియు సత్ భావనలను ప్రశంసిస్తున్నాను. మరియు రామేశ్వర్ ప్రసాద్ ని మదన్ మోహన్ లాల్ వైపు కేంద్రీకరిస్తామని చెబుతున్నాను. రామేశ్వర్ ప్రసాదుకి చెందిన అనుజ్ఞ ప్రశిక్షకునిగా తీసి వేయబడినది. దానిని తిరిగి అతనికి మొన్న రాత్రి 9.00 గంటలకు ఇవ్వబడినది. ఈ విషయంలో అతడు కొన్ని సంగతులు గణన లోనికి తీసుకోవాలి. అందులో ఒకటి మదన్ మోహన్ లాల్ లేనప్పుడు రామేశ్వర ప్రసాద్ గ్రూపు సిట్టింగు నిర్వహించాలి మరియు దీనికి మదన్ మోహన్ లాల్ ఆదేశాలు పాటించాలి. రామేశ్వర్ ప్రసాదు మిశ్రా తనలో ఉన్న ఒక లోపాన్ని తొలగించుకోవడానికి మదన్ మోహన్ సహాయం తీసుకోవాలి. ఆ లోపం తాను ఏది చేపడితే దానిని చాలా త్వరగా పట్టుకోవడం స్వీయ ప్రాముఖ్యత సృష్టించు కోవడం. ఈ లోపం రామేశ్వర్ ప్రసాదు మిశ్రా నుండి శిక్షణ తీసుకొనే వారికి హానికరము. రామేశ్వర్ ప్రసాద్ ఈ విషయంలో ఆలోచన పెట్టాలి మరియు మదన్ మోహన లాల్ అతనికి కర్తవ్యంగా ఏది అప్పగిస్తాడో అది చేయాలి.”

## ***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***

హిందూ కాలమానం ప్రకారం అశ్విని మాసంలో గతించిన ఆత్మలకు శాంతిని ప్రసాదించేందుకు వైదిక శ్రాద్ధ కర్మల ద్వారా నీటిని విడిచే కార్యక్రమం గురించి చెబుతూ

అత్యుత్తమ విధానములు ఇంతకు పూర్వము చెప్పిన ప్రకారమే రోగుల కొరకు చేసినట్లే చేయాలి అని చెప్పారు. అది గులాబీ నీరు ముందు ఉంచుకుని చేస్తే మంచిది. గులాబి జలం పళ్ళెం బదులు గ్లాసులో ఉంచాలి. అందువల్ల దాని ప్రభావాన్ని పై వైపు ప్రసారం చేయడానికి వీలుగా ఉంటుంది. దీనిని మదన్ మోహన్ లాల్, జగ మోహన్ లాల్ కోసం చేయనవసరం లేదు. జగ మోహన్ లాల్ గూర్చి మదన్మోహన్ ఇంతకు ముందు ఏమి చేయమని చెప్పబడి ఉన్నాడో అది చేస్తే చాలు. జగ్మోహన్ ని నేను ఈ సమయంలో శాంతంగా ఉంచాను.

<u>14- 9- 44:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** :

నిన్న నేడు ఇప్పటి వరకు నేను ఎలాంటి పనులు చేశానంటే అవి అందరి శక్తికి అతీతమైనవి. రామేశ్వర్ ప్రసాదు మిశ్రా ఇప్పుడు బాగా పైకి వచ్చాడు. అతడికి ప్రాణాహుతి ఇవ్వాల్సిన అవసరం ఉంది. B7 కి లేఖ వ్రాయాలి. అతడు G2 తో ఆధ్యాత్మిక సాంగత్యం చేయాల్సిన అవసరం లేదని. ఇది నేను మదన్ మోహన్ లాల్ కి వదులుతున్నాను. అతడు ఏమి వ్రాయాలో అతని ఇష్టం. G2 తన ఆధ్యాత్మిక స్థితిని కోల్పోయాడు. నేను అతనితో చాలాకాలం క్రిందటే విసిగిపోయాను.

'సంకల్ప చర్య' ఉన్నత దశలో ఉన్నదని ఎప్పుడు అంటామంటే ఎప్పుడు వ్యక్తి వాటిని చేస్తున్నాడో అప్పుడు వాటి ఎఱుక లేకుండా పని జరిగి పోవడం. ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప నేను వాటిని కావాలని నిర్వహించడానికి అనుమతి ఇవ్వను. ఎప్పుడైనా గుర్తించ గలిగిన సవాళ్లు ఎదురయితే ఆ సందర్భంలో నీకు అనుమతి ఉంది. నేను ఉదయం నీ సంభాషణ అంతా వింటున్నాను. నీకు చెప్పాల్సిన ఏదీ నాకు తెలియకుండా మిగిలి ఉన్నది లేదు. కారణం నీకు తెలుసు దానిని మరల మరల చెప్పనవసరం లేదు. నీకు ఇష్ట మైతే నే నీవు వ్రాయవచ్చు. నేను నిన్ను ఏ సమయంలోనూ వదిలి ఉండను. నీ మెదడుకు విశ్రాంతి ఇవ్వడానికి నేను కాస్త వెనక్కి వెళ్ళిపోతాను. వెళ్లిపోవడానికి కారణం నిన్ను నా పై ఆధారపడే అలవాటు నుండి తప్పించడానికి మరియు నీ భావనా శక్తిని ఉపయోగించడం

పూర్తిగా మానివేయడం చేయడానికి. ఎక్కడైనా పొరపాటు ఉంటే నేను దానిని వెంటనే సూచిస్తాను. ఇది కూడా కొత్త విధానం ఇది నా పరిశోధన.

కొంతకాలం తరువాత ఒక నిర్దిష్టమైన శక్తిని మోహన్లాల్ పై ప్రసాదిస్తాను. అతని కుటుంబము లో జరిగేవన్నీ నా దృష్టిలోనే ఉన్నాయి మరియు ఇవి ఇప్పుడే చెప్పబడినవి. నన్ను ముందు నా స్థితికి రానిమ్ము. నేను దానికి తగిన వ్యావహారికము చూస్తాను. నేను నా జీవితములో ఎన్నో క్లిష్టతలు ఎదుర్కొన్నాను. మదన్ మోహన్ లాల్ వీటిలో కొన్ని తనకు కూడా ఉన్నాయని భావించాలి. కష్టాలు ఎప్పుడూ అలాగే మిగిలిపోవు. ప్రతి దానికి దాని సమయం ఉంటుంది. మదన్ మోహన్ లాల్ తిరిగి రావాల్సిన పనిలేదు. పునర్జన్మ లేదు. నా హృదయం కష్టాల ద్వారా పరిపక్వత చెందినది. నేను చాలాసార్లు ఈ పంజరం నుండి ఎగిరిపోవాలని అనుకున్నాను. అంతే కాక ఎగిరిపోవడం నా అదుపులోనే ఉంది కానీ నేను గురుదేవులు ఆదేశములు వల్ల నిస్సహాయుణ్ణి అయ్యాను.

రామచంద్ర విషయంలో కూడా నేను ఈ ముడిని వదులు చేయలేదు. కారణము తేట తెల్లము. అతడు కూడా తన వారసత్వ ప్రతినిధి విషయంలో ఇది వదులు చేయటం నిషేధము. ఎప్పుడు అతడికి దీనిని గూర్చి జ్ఞానము కలిగి నప్పుడు.

నా పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నా యెడల పూర్తిగా నమ్మకం ఉంది. అందుకే ఆయన దీని పైన కూడా నాకు అదుపు ప్రసాదించారు. నేను నా జీవితంలో ఎంతో నిగ్రహంతో ఉన్నాను. నేను ఎన్నడూ ఎవరికీ హాని చేసే భావన చేయలేదు. నేను ప్రజల పాదాల కింద నలిగిపోయే చీమను కాని వారిని కుట్టి ఏడిపించే కందిరీగ/తేలుని కాదు - పర్షియన్ సామెత. నా జీవితమంతా నేను ఇదే సూత్రాన్ని అనుసరించాను మరియు ఇప్పటికీ అదే భావనలు కలిగి ఉన్నాను. మరియు నేను నిస్సహాయుడు నైనాను. సందేహము లేదు. నా గురువు ఆ దేశముల విషయంలో (మాష్టరు ఆదేశము శిక్షించుట మరియు కఠినముగా ఉండుట) మదన్ మోహన్ లాల్ కి ఇష్టమైతే అతడు ఈ కవిత విషయం అనుసరించవచ్చు. నీ విషయంలో నేను అనుమతిని ప్రస్తుతానికి ఆపు

చేస్తున్నాను. సాధ్యం కావచ్చు బహుశా అది ఎన్నడూ ఇవ్వకుండా! నేను నీకు శిక్షణ చాలా నూతన విధానంలో ఇచ్చాను. నేను నిన్ను ముందు ముందుకు తీసుకుపోతున్నాను. ప్రతిదీ నీ దృష్టికి స్పష్టమైన అవగాహనకు రప్పిస్తున్నాను. నేను ఈ విధానము ఇతరులకు శిక్షణ ఇవ్వడంలో కూడా అనుసరిద్దాం అనుకున్నాను. కాని దానికి అరుదైన వారెవరినీ నేను గుర్తించలేదు. దీని ఫలితము ఈ శిక్షణ కూడా నూతన విధానం లోనే ఉంటుంది. ఎవరు నీనుండి శిక్షణ పొందుతారో వారు తమలో వెల్లడి అయ్యే అత్యుత్తమ సామర్థ్యమును తమలో వృద్ధి చేసుకుంటారు. అలా ఈ విషయము విస్తృతంగా వ్యాప్తం అవుతుంది. నీలో ఉన్న సహజ సామర్థ్యము నేను నీకు ఏదైతే ప్రసాదించానో అది ఇతరులకు వెళుతుంది. దైవం సంకల్పిస్తే వారు కూడా ఇదే విధంగా ఇంకా ఇతరులకు ఇస్తారు... అలా అలాముందుకు సాగుతూ...."

"ఈ చికిత్స అజీర్ణం గ్యాస్ (ట్రబుల్) ఈ నాడిని చూసిన తర్వాత సూచిస్తున్నాను. అందుకే ఇది నీ కొరకే. రామేశ్వర్ ప్రసాదు మిశ్రా ఇదే విధమైన కష్టం అనుభవిస్తున్నాడు. అతడు కూడా ప్రయత్నించవచ్చును"

<u>17 -9- 44</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u> <u>ఉత్తర్వు</u>*:**

"మదన్ మోహన్ లాల్ కి శుభవార్త అందజేయుము. నేను మాటిచ్చిన ఆ శక్తిని నేను అతనికి ప్రసాదించానని. ఏదైనా ఒక నిర్దిష్టమైన బిందువును నిర్మలీకరణ చేయాలంటే ప్రాణాహుతి ని ఆ బిందువు నుండి ఇవ్వాలి. సాధకుని ఏ దశ నుండి అయినా దాటించాలను కుంటే ప్రాణాహుతిని హృదయ బిందువునుండి ఇవ్వాలి.

<u>18 -09- 1944:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*:**

"S1 కు వ్రాయుము  కొన్ని కారణాల వలన నీవు ఉత్సవానికి హాజరవ్వ లేక పోయానని. (అతడు నిన్ను ఏ ఉత్సవానికైతే  ఆహ్వానించాడో దానికి).

“చెడు అనుభవాలతో హృదయం గాయమయ్యింది. ఇప్పుడు నేను S1 కూడా అతని దుష్కర్మల ఫలితాన్ని రుచిని చూడమని అందమని అనుకుంటుంన్నాను. దాని ఫలితానికి బలానికి గ్రంథులు వదలు అయ్యే బదులు వారు ఇంకా ఎక్కువ ముడులు వేస్తున్నారు. అందరూ తమ స్వీయ మత్తులో మునిగి ఉన్నారు.

నేను ఎంతో ఆలోచించిన తర్వాత S1యొక్క ఆధ్యాత్మిక స్ఫూర్తిని పూర్తిగా తీసి వేయబడాలనే నిర్ణయానికి వచ్చాను. ఇది ఈ రోజే చేయాలి. మదన్ మోహన్ లాల్ కి చెప్పము అతడు కూడా జాగ్రత్తగా పని చేయాలి మరియు అతనికి అప్పగించిన పనులకు ప్రాముఖ్యం ఇవ్వాలి. సాధ్యమైనంత మేర అన్ని సమయాలలోనూ తన విధులు నిర్వహించడంలో నిమగ్నమై ఉండాలి. ఆ లక్ష్యాలు త్వరగా పూర్తవ్వాలని నేను కోరుతున్నాను. సహనము బ్రద్దలయ్యే స్థితి వరకూ వచ్చింది. ఇప్పటి వరకు నేను S1 విషయంలో ఎంతో ఆలోచించి ఆగాను. వీరిద్దరూ (S1&C1) బ్రహ్మవిద్యలో (అంతిమ సత్య శాస్త్రము) శిక్షణ పొందడానికి సామర్థ్యం లేని వారు. ఇది గురుదేవులని అనుసరించడమనే మార్గము కావున నేను నిస్సహాయుడను. నీవు నీ వద్దకు బ్రహ్మ విద్య నేర్వడానికి వచ్చే వారికి ప్రశిక్షకుని అనుమతులను ఇవ్వకు. అది నీ వారసత్వ ప్రతినిధి పని. ఏదైనా ప్రత్యేకమైన సందర్భం ఉంటే నన్ను సంప్రదించండి. నా ఇబ్బందులు గూర్చి సరియైన అంచనా ఎవరూ వేయలేదు. ఇప్పుడు దేహం లేక పోవుటచే నేను ఈ కష్టాలు అనుభవం చెందట లేదు.

శిక్షణ ఇవ్వడానికి అనుమతి పొందిన వీరు దైవసృష్టికి శ్రేయస్సు చేకూర్చుచున్నారని నేను ఆలోచించాను. కాని అనుభవం దీనికి వ్యతిరేకముగా వ్యక్త మయ్యింది. మన వారి స్థితియే ఇలా ఉంటే ఇతరుల గూర్చి అనేదే ముంది. నేను నా చివరి ఆయుధాన్ని ఉపయోగించే అవసరము లేకుండా దైవం కరుణ వర్షించుగాక! సూచనలు బాహ్యపరంగాచూస్తే బాగుండలేదు. బహుశా ఆ ఆయుధాన్ని కొందరు వ్యక్తుల విషయంలో ప్రయోగింప రావలసి ఉంది. చతుర్భుజ్ సహాయ కి తన ఆధ్యాత్మిక హోదా దశ తీసి

వేయబడినది తెలుసు. అతని ధైర్యము సడలి పోయింది. కానీ అతనికి ఇతరులకు ఈ బలహీనత వెల్లడి కావడం ఇష్టము లేదు. నా భావము స్పష్టము: నేను ఇద్దరు వ్యక్తులు మదన్ మోహన్ లాల్ మరియు రామచంద్ర మినహా మరెవ్వరినీ కనుగొన లేక పోయాను. వారినే నా స్వంత వారిగా భావించి పని అప్పగించాను."

"నేను మదన్ మోహన్ లాల్ పని చేయడానికి ఒక పద్ధతి ఇస్తున్నాను. పద్ధతి, ముందు జాగ్రత్త వివరింపబడినవి. ఇప్పుడు నాకు దేహం లేదు కనుక నన్ను అనుకరించడం సాధ్యం కాదు. ప్రస్తుతం మీరు ఉదాహరణగా తీసుకోవడానికి రామచంద్ర మీ ముందు ఉన్నారు. అతని అనుభవాన్ని అనుకరిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుంది. మదన్ మోహన్ లాల్ యొక్క సునిశితత్వం తెరవబడినది. ఇక అభ్యాసమే అవసరం."

<u>ప్రత్యేక ఆదేశం:</u> "ఈ పద్ధతి ఎవరికీ ఇవ్వరాదు. ఇవి ప్రజలు మార్గం నుండి దూరంగా వెళ్లే హాని కలిగించవచ్చు. మన సంస్థలో నిషేధింపబడిన మహిమలపై ప్రాకులాట మొదలవుతుంది. అనుకరణ విషయంలో అసలైనది తెలియకుండానే ప్రభావాన్ని నీడలా కలిగిస్తున్నది అనుకరించిన దానిని దృఢపరుస్తుంది. అంతేకాక ప్రతి వారు దీనిని పని నైపుణ్యాన్ని ఉపయోగింప సమర్థులు కారు."

"ఇప్పుడు నీవు అద్భుతం చేశావు. నేను ఆనందంతో ఉప్పొంగి పోతున్నాను. విశ్వ ప్రళయం వరకు నీ పేరు నిండు చంద్రునిలా వెలుగొందు గాక! నీవు చేసిన పనివిధానమే ఇంత వరకు ఎవరి మనసుకు తట్టలేదని నేను పూర్తి అధికారంతో చెపుతున్నాను. అలాగే ఎవరేని ఆధ్యాత్మిక స్థితి తీసి వేయడానికి ఇంత కన్నా ఉత్తమమైన పద్ధతి ఉండదు. మదన్ మోహన్ లాల్ కి చెప్పండి ఇది నిజమైన సునిశితత్వం అని పిలువబడుతుంది. ఈ విధానము అందరిచే ఉపయోగింప బడేది కాదు. ఈ సమయంలో నీవు కష్టమైన దానిని నిర్వహించావు. దాని చర్యను నేను గమనిస్తూ ఉన్నాను. అందునుండి ఒక ప్రయోజనం కూడా ఉన్నది. ఈ విధానం ఆ ప్రత్యేక ప్రయోజనం పొందడం కోసమే వినియోగించరాదు. నీ సంకల్ప శక్తి ద్వారా నీవు ఏమి చేయదల్చుకున్నావో ఆ లాభం పొందడానికి నా అనుజ్ఞ

పొందాలి. ఈ విధానం వలన ఎక్కువ మంది వ్యక్తుల నుండి సంకల్పించే ఒక్క నిమిషంలోనే వారి ఆధ్యాత్మిక దశలను/స్థితులను తీసివేయడం సాధ్యమవుతుంది. అయినప్పటికీ ఇది నిషేధింపబడినది. మదన్ మోహన్ లాల్ కి చెప్పుము ఈ విధానం ఎవ్వరికీ తెలుప వద్దని. కానీ తన హృదయంలోనే దాచుకోమని."

"నిన్నరాత్రి నువ్వు నన్ను కేంద్రీకరించేట్లు చేయడానికి చూసించిన పద్ధతి చాలా ప్రభావితమైనది! ఆ విధానము అనుసరించుటకు ప్రతిచోట సత్సంగం నిర్వహించడానికి వ్యక్తులను నియమింప పనిలేదు. గణనీయంగా సంపూర్ణ ప్రయోజనం సఫలీకృతమవుతుంది. సత్సంగ నూతన విధానమునకు నీవు ప్రశంస పొందావు. నా పూజ్య గురుదేవులు దీనిని ఎంతో ఇష్ట పడ్డారు. అందుచే దానిని వెంటనే ప్రవేశపెట్టాలి. దానిని ప్రస్తుతానికి ఒప్పుకొనే వారు లేక అనుసరించేవారు కొద్దిమంది వ్యక్తులు ఉన్నారని నీవు అనుకోవద్దు. M1 రోజు దానిని అభ్యసింప గలిగితే అది చాలా మంచిది.

నిర్ణీత సత్సంగముల సమయంలో అందరూ జతకూడితే, కొత్త అభ్యాసము వస్తే అప్పుడు అక్కడే M1 చే ఆరంభించవచ్చు. ఈ పద్ధతి లాంటిది ఇప్పటి వరకు ఎవరి మనస్సుకు తట్టలేదు. ఇది నాకు కూడా ప్రశంసలు తెచ్చినది. నీకు ఇది దాచి పెట్టు కోవలసిన అవసరం లేదు. ప్రతి రోజు నిర్ణీత సమయములో ప్రజలు అన్ని దశలు దాటడానికి ఈ పద్ధతి ఒక్కటే సరిపోతుంది అని నేను అనుకుంటున్నాను."

"ప్రజలు తాము నా వారసత్వ ప్రతినిధి అని చాటు కొనుటకు ముందుకు రావడానికి నిమగ్నమై ఉన్నారు. మొత్తము సత్సంగం లో రామచంద్ర లాంటి వారు ఎవరైనా ఉన్నారా ? నా ప్రతినిధి అని చెప్పుకుని గర్వించడం దోషము. నేను నా శ్రమకు తగిన ఫలితన్ని పొంది నందుకు సంతోషిస్తున్నాను మరియు అంతరంగంలో ఆనందిస్తున్నాను. రామ చంద్రుని చూడటానికి ఇది నాకు పూర్తి సంతృప్తిని ఇస్తున్నది. రాబోయే తరాల్లోని నా ఆధ్యాత్మిక సంతానము ప్రత్యేకముగా ఈ పద్ధతిని అస్పష్టంగా దాచి ఉంచాల్సిందిగా ఆ దేశంప పడాలి."

"రెండు మూడు రోజుల క్రిందట నీ పనికి బహుమానం ఇస్తానని మాట ఇచ్చినది సఫలీకృతమైంది. అది నీకు ప్రసాదింప బడినది. ఎప్పుడూ నేను నా పూజ్య గురుదేవుల తో నీ నూతన పరిశోధన విధానము గూర్చి చెప్పానో ఆయన ఆనందంతో గంతులు వేసి నన్ను కౌగిలించుకున్నారు మరియు ఆశ్చర్యపోయారు. ఇలాంటి అద్భుతమైన వ్యక్తిని నీవు తయారు చేశావు. అప్పుడు ఆయన నీ వైపు దృష్టి పెట్టి, కొద్ది నిమిషాలు ప్రాణాహుతి ప్రసారం చేశారు మరియు దీవించారు. దైవము రామచంద్రను సర్వవిధాలా సఫలీకృతుడుని చేయు గాక ! నీవు అభివృద్ధి యొక్క అత్యంత చివరి పరిమితిని పొందావు. నీ వారసులలో ఎవ్వరూ బహుశా ఈ స్థాయికి రారని నేను అర్థం చేసుకున్నాను. నీ 'పవిత్ర నిజాయితీ' కి ఉపమానమైన వాడివి! చాలా పరిశోధనలు నీనుండి వస్తాయి మరియు ఈ వంశవృక్షము తేజో-మయం అవుతుంది. పెద్ద మాష్టర్లు అందరూ నీ విషయంలో మహమ్మదు ప్రవక్తకు సిఫారసు చేయుటకు ఏకగ్రీవంగా ఒప్పుకున్నారు. మహా మహులకే కష్టమైన దానిని నీవు నీ నిస్త్రాణ. (బలహీనమైన) స్థితి లో సాధించావు. నేను నిన్ను నా జీవిత సర్వముగా భావిస్తున్నాను. నా ప్రేమ వృథాగా పోలేదు అందులో కనీసం ఒక్కరు అభివృద్ధి చెందారు.

S2 కుఇవ్వబడిన అనుజ్ఞ మరొక్కసారి సిఫారసు చేయబడినది మరియు S1 యొక్క ఆధ్యాత్మిక దశ పూర్తిగా తీసి వేయబడినది.

<u>19- 9- 44:</u>

నిన్న రాత్రి మీరిద్దరూ మదన్ మోహన్ లాల్ మరియు రామచంద్ర చేసిన అద్భుతము. S1 స్థలంలో S... వద్ద ఉత్సవం జరగబోతున్నది. ఆ రోజుల్లో M1 ను అక్కడ ఉండమని చెప్పుము మరియు అప్పగించిన పని చేయమను. జగ్మోహన్ ఇద్దరికీ అభివందనలు అందజేశాడు. నా పూజ్య గురుదేవులు కూడా నీకు దీవెనలు పంపారు. నీకు పూజ్య గురుదేవులు యొక్క వంశ వృక్షము 'సంబంధం' కూడా ఉంటుంది. నీ కొరకే పెద్ద గురుదేవులు మహమ్మదు ప్రవక్త వైపు దృష్టి పెట్టి ఉంచారు."

“ఎప్పుడు మన ప్రవృత్తులు నిశ్శబ్దపరచ వలెను అని అనుకుంటామో అప్పుడు మితభావము సృష్టించాలో అప్పుడు పర బ్రహ్మాండ మండలం బిందువు నుండి ప్రాణాహుతి ఇవ్వాలి. ఇది ‘ప్రేమ’ అని పిలువబడుతుంది. మదన్ మోహన్ లాల్ కి నేను ప్రత్యేక ప్రాణాహుతి ఇవ్వడంలో ప్రయోజనం ఏమిటి ? రామచంద్ర సరిగ్గా అదే చేయడం ఆరంభించాడు, తనకు తాను నా నుండి ప్రత్యేకంగా సూచన లేకపోయినా. ఇప్పుడు నీకు (మదన్ మోహన్ లాల్ కు) ఏది అనుభవానికి వస్తున్నదో అదే సరిగ్గా పర బ్రహ్మాండ స్థితి. రామ చంద్రుని నుండి ప్రయోజనం పొందని దురదృష్టవంతుల గూర్చి ఏమని చెప్పను ? అతనిలో నేను ఏది కోరుకుంటానో అవే ఆలోచనలు మాత్రమే పైకి రావడం ఆరంభిస్తాయి. ఉదాహరణకు నేను ఫతేఘడ్ కు సంబంధించిన ఒక వార్తను తెచ్చాను. అక్కడ అడవి యొక్క ప్రాముఖ్యతో అచట నెలకొని ఉన్నదని. నా అభిలాష అది తొలగింపు బడవలెనని. రామచంద్ర నేను అడగకుండానే అదే చేశాడు. భవిష్యత్తులో రామచంద్ర ఏమి చేస్తాడో అది నేను చేయాలనుకొన్న పనులు గానే స్వీకరించాలి. ఇది ఆధ్యాత్మిక సంబంధమునకు ఉదాహరణ. మరియు S1 భౌతిక సంబంధమునకు ఉదాహరణ. ఇప్పుడు అతడు S1 అది కలిగి ఉండలేదు. నేను ఈ అశాశ్వత (క్షణభంగురమైన) లోకాన్ని వీడిపోగానే ఇది అతనిలో ఆవిరై పోయింది. ఎవరు తాను స్వీకరించిన దానిని చివరి వరకు ఉదారంగా తీసుకు వెళ్తారో అతడే మనిషి అంటే. నేను ఇప్పుడు రామచంద్ర ప్రస్తుత హోదా లేక స్థితి గూర్చి ఏమీ చెప్పలేను. దీనికంటే ఏది ఎక్కువ చెప్పినా దైవదూషణ అవుతుంది. నీవు ఎచటి నుండి నడిచి వెళ్లిన ఆ పాద ధూళి కూడా ప్రభావితం పొందుతుంది. ఈ లక్షణం మహమ్మద్ ప్రవక్తకు ఉండేది. మదన్ మోహన్ లాల్ కు  శుభవార్త అందజేయుము. రామచంద్రుడు మరియొకటి కనిపెట్టారని నీవు మదన్ మోహన్ లాల్ ఎప్పుడు అతడు రామచంద్ర అది చెబుతాడో దానిని రహస్య పత్రము  గా వ్రాసి ఉంచుము.”

<u>20- 9- 44</u>

“ఆనందకర శుభవార్త రామచంద్ర ఆమోదయోగ్యుడు అయినవాడు. ఈ కాలంలో అతడు ఒక దాని తరువాత ఒకటి నూతన విషయాలు కనిపెట్టాడు. చిట్ట చివరగా కనిపెట్ట

బడింది సువర్ణాక్షరాలలో వ్రాయ దగినది. అది దివ్య సృష్టికి అసంఖ్యాక మైన ప్రయోజనాలను చేకూరుస్తుంది.

ఈ చివరికి పరిశోధనలో పరిమితి యొక్క అంచనా జాగ్రత్తగా వేయాలి. సర్వ ఇంద్రియాలు మరియు వాటి పూర్ణశక్తి అంతర్గతంగా ఒక్కసారిగా చేయబడరాదు. ఎంత మాత్రం అవసరమో అంత మాత్రం గట్టిగా పట్టి ఉంచాలి అది అవసరం. ఇది వారసత్వం ప్రతినిధి తప్ప మరెవ్వరు సాధింపలేరు. ఎందుకంటే గురుదేవులు శక్తి అతనికి మార్గదర్శకత్వము ఇవ్వడానికి అతనితో ఎల్లప్పుడూ ఉంటుంది.

ఈ మూడింటిలో ఒకటి రాజకీయాలలో ఎక్కువగా ఉపయోగ కరం. అది మదన్ మోహన్లాలుచే సూచించబడినది. రామచంద్ర ఈ విషయం ఆ సూచన గూర్చి ఆలోచించాడు. అది కాకుండా అందులో ఆధ్యాత్మిక ప్రయోజనం లేదు. మదన్ మోహన్ లాల్ దీనికి కాస్త ఎక్కువ కాలం ఆలోచించుటకు ఇవ్వాలి. అందుకే అతడు దానికి కొంత అభివృద్ధికి మెరుగు పెట్టవచ్చు. రామచంద్ర చే చేయబడిన ఇతర పరిశోధనలు అద్భుతమైనవి. ఇప్పుడు అతని నేర్పు నేను బాగా ఇష్టపడ్డాను. ఇది రహస్య పత్రము లో అదనంగా చేర్చబడాలి.

“S2 కి రాయము అతనికి ఇవ్వబడిన ప్రశిక్షకుని అనుమతి 18- 09- 1944 న రద్దు చేయ బడినది. ఇది కూడా వ్రాయ బడాలి. ప్రియ రామచంద్ర అతనికి o3- 07- 44 మరియు 30- 07- 44 న లేఖలు పంపాడు. కానీ S2 వాటికి బదులివ్వలేదు ఆ లేఖలకు దృష్టి పెట్టలేదు. అతనికి ఏమి వ్రాయబడినదో అది నా ఆజ్ఞ. అతడు ఇంకా శిక్షణ ఇవ్వడం కొన సాగిస్తే అది సరియైనది కాదు. అది నా ఆగ్రహానికి కారణం అయ్యే అవకాశం ఉంది. తను ఆశించిన స్థితులు వేరొకరిలో రావని అతని బుర్రకు తోచిందా ? అదియే అయితే అతని దృష్టి విశాలతను సంతరించుకోలేదు మరియు తగినంత లోతుకు పోలేదని అర్థం చేసుకోవాలి/గ్రహించాలి. నేను అన్న ఈ మాటలను మదన్ మోహన్ లాల్ చే ఒక లేఖ గా నా తరఫున వ్రాయబడితే ఉత్తమం.

<u>22- 9- 44</u>

ఎచట ఉన్నత ఆధ్యాత్మికత గల వ్యక్తులు ఉంటారో ఆ ప్రాంతమే ధృవలోకము. ఈ ప్రాంతము నీ కార్యరంగం లోనిదే అని తలంపు. ఈ ప్రాంతంలో నివసించే వారికి భౌతిక దేహాలు ఉండవు. ఈ రోజు నీకు నేను వాయుగోళం పై సంపూర్ణ అదుపు ప్రసాదిస్తున్నాను. ఈ గోళపు యొక్క స్థానము పధకము ఈ దృష్టిలోనికి వచ్చింది, గోచరించినది. ఈ గోళము నకు ఆవల వాయు భూతానికి చైతన్యాన్ని ఇచ్చే స్థానము ఉన్నది అది నీ దృష్టి లోనికి వచ్చింది. అది చాలా సూక్ష్మమైనది. ఆ గోళము వాయు భూతానికి మెదడు అనవచ్చును. అది కొంత మేర సరియైన అనువాదము అవుతుంది. ఈ గోళము మానవ దేహంలో కూడా ఉన్నది. ఈ గోళము లో వ్యక్తి లయము అవుట ద్వారా వాయు యానముచేసే దశ అభ్యాసము చేయవచ్చును. ఇది ప్రతివారికి ఇవ్వబడదు.

“ఒక వ్యక్తి యొక్క స్థితిని తెలుసుకొనుటకై విధానము: అతనిలో ఉన్న స్థితి ఏదో అది బయటికి వ్యక్తం కావాలి అనే భావనతో అతనికి కాస్త ప్రాణాహుతిని ఇవ్వాలి. ఇది చేసిన తరువాత అతని పై దృష్టి పెట్టుకోవాలి మరియు తన నుండి అతనికి ప్రవాహము ఎంత సూక్ష్మంగా వెడుతున్నదో గమనించాలి. అయినప్పటికీ ఎవరైతే ప్రసారం చేస్తున్నారో అతడు తాను ఎవరికి ప్రసారం చేస్తున్నాడో ఆ వ్యక్తి యొక్క ప్రతి స్థితి గూర్చి గ్రహించగలిగే సామర్థ్యం ఉండటం అవసరం. మరొక ఉత్తమ విధానం కూడా ఉన్నది. ఇది ప్రత్యేక వ్యక్తులు ఉపయోగించేది. ప్రియ రామచంద్ర దీనిని చాలా తరచుగా చెప్తుంటాడు. అతని స్థితిని వ్యాప్తి చేయించుట. తద్వారా ఆ స్థితి వెంటనే జ్ఞానాన్ని కలిగిస్తుంది. మదన్ మహల్ ప్రశ్నకు జవాబుగా నేను చెప్పిన దాని గూర్చి ఆలోచించమని నేను ప్రియ రామచంద్రను ఆదేశిస్తున్నాను. దీని కంటే అతడు ఇంకా ఉత్తమమైనది ఏదైనా ఆలోచించటం సాధ్యమవుతుంది.”

<u>**సమర్పణ:**</u> "మరొక విధానం అవకాశం ఉన్నది. అదియే పరిపూర్ణమూ లేక మొత్తం కాకపోవచ్చు. అవతల వ్యక్తి యొక్క శక్తివంతమైన సూక్ష్మతను తన పైకి ప్రభావయుతంగా రప్పించుకొనుట."

"ఆనందంతో చూడు ప్రియ రామచంద్ర మరొక పరిశోధన ఎంత వేగంగా తెచ్చాడో! దీని కంటే ఉత్తమమైనది ఏదీ లేదు!! కానీ తప్పక ఈ విషయంలో అవసరమైనది దానిని చూసే దృష్టి సామర్థ్యం నా చే అతనిపై ప్రసాదింపబడినట్టిది కలిగి ఉండాలి. ఈ విధానము చనిపోయిన వ్యక్తిని సర్జను శరీరం లోని అన్ని లోని గ్రంథులు భాగాలను బయటకు తీసి మరణానికి అసలు కారణాన్ని కనుగొని పోస్టుమార్టం చేయడం లాంటిది."

"అలాగే సాధకుని స్థితి గమనించడానికై హృదయ బిందువు ద్వారా ప్రాణాహుతి చే దానిని బయటకు తీసి శూన్యం లో దానిని విస్తృత పరచి దానిని గమనించడం ద్వారా జరుగుతుంది. దాని తరువాత సూక్ష్మంగా పరిశీలించాలి. ఏ అణువులు ఆ స్థితిలో ఇంకా స్థూలంగా ఉన్నాయి ? ఏవి సూక్ష్మత్వం పొంది స్థితిని వెదజల్లుతున్నవో. స్థితి యొక్క ప్రభావాన్ని వెదజల్లే సామర్థ్యమున్న అణువులు సూక్ష్మత యొక్క జాగృత దశ పొందిన వానిగా తలంచవచ్చును. ఇదే పద్ధతి బ్రహ్మాండ మరియు పరబ్రహ్మాండ ప్రాంతములలో ఉపయోగపడుతుంది. రామచంద్ర యొక్క ఆధ్యాత్మిక అణువుల సిద్ధాంతము అద్భుతమైనది మరియు చాలా ప్రభావితమైనట్టిది. ఈ కోణము వైపుకు ఎవరి దృష్టి పడలేదు మరియు ఎవ్వరూ ఎప్పుడూ దీనిని వినియోగింప లేదు. నీవు నన్ను అడిగినట్లయితే ఇది మొత్తం ఆధ్యాత్మిక శిక్షణ యొక్క పూర్ణత్వం. దీని ద్వారా తక్షణమే కోరిన ఫలితము పొందపడుతుంది. దీని ద్వారా దైవం వరకు పయనము చేయవచ్చు! ఇది సరళ మైన ఒకవిధానం !!

"నేను రామచంద్రను తన మేధస్సును పదునయిదిగా చేసుకోమని ప్రశ్నించాను - అతడు దానిని నూతన పారిభాషక పదాల్లో జవాబిచ్చాడు."

“ప్రియ రామచంద్రకు సుప్రావార్ధియా కుటుంబం వారికి కూడా శిక్షణ ఇవ్వడానికి. అనుమతి ఉన్నది. అందుచే ఎవరైతే ఆ వర్గంలో చేరదలచుకున్నారో అది వారికి చాలా ప్రయోజనకారి. ఇది కూడా నూతన విధానం. ఇది నఖశిఖ పర్యంతం గందరగోళం లో ఉన్న వ్యక్తి స్థితిని ఉత్తమ అణువుల తో అనుసంధానం చేసి ఆ వ్యక్తి తనకు తానుగా ఏమీ చేయనవసరం లేకుండా చేస్తుంది. ఇది అతణ్ణి చక్కగా నెమ్మదిగా ఉన్నతి లోనికి తెస్తుంది మరియు ఇది సహజమైనట్టిది కూడా!”

“ప్రియా రామచంద్ర ఇచ్చిన సూచన అనగా పూజ్య తల్లిగారిని - లాలాజీ ధర్మపత్నిని ప్రశిక్షకురాలిగా చేయడానికి నేను అనుమతి ఇస్తున్నాను. అంగీకరిస్తున్నాను. ఆమె దీక్ష ఇవ్వజాలదు. అనుజ్ఞ సత్సంగం కోసమే. ఆమె స్త్రీలకు మాత్రమే శిక్షణ ఇస్తుంది. ఇది స్త్రీలకు ప్రకటింప బడలేదు. మదన్ మోహన్ లాల్ దీనిని పరిశీలిస్తాడు. ఏదైనా ఒక ప్రత్యేక కష్టం వస్తే రామచంద్ర నుండి సలహా పొందాలి. ఒకవేళ అతడు కూడా స్త్రీలకు ప్రసారము చేయాలనుకుంటే అతడు అది చేయవచ్చు. నా పద్ధతి వలన తాను తెర ఆవల కూర్చుండి ఇవ్వాలి. ఇతరులందరూ నిషేధింప పడ్డారు. ఫతేఘుర్ ప్రజలెవరైనా సత్సంగము కావాలనుకుంటే వారు ఆమె నుండి పొందవచ్చును. కానీ ఆమె ఎవరితో అయితే ముసుగు లేకుండా మాట్లాడుతుందో వారు మాత్రమే అలా సత్సంగంలో పాల్గొనవచ్చును. దీని గూర్చి సామాన్య సర్వసభ్య సమావేశంలో ప్రకటింప నవసరం లేదు. ఫతేఘుర్ ప్రజలకు విడివిడిగా తెలియపరచవచ్చు. ఆమెకు శిక్షణ విషయంలో B1మోహన్ లాల్ లేక M3 జోక్యము చేసుకోరాదు. ఆ విషయంలో వారికి సంబంధం లేదు. కాస్త ముందుగా మదన్ మోహన్ లాల్ అక్కడికి వెళ్ళ వచ్చును. దీని గూర్చి అంతా అతడు నిర్ణయం చేయవచ్చును. భవిష్యత్తులో స్త్రీలకు అనుమతి ఇవ్వరాదు.(???) దినేష్ కుమార్ సక్సేనా కూడా ఆవిడ నుండి ప్రాణాహుతి పొందవచ్చును.”

<u>24 -9-1944</u>

ప్రియమైన సోదరుడు J1 నుండి ఉత్తర్వు: "గత కొన్ని రోజులుగా నేను మన సత్సంగము జరిగే ప్రదేశాలన్నీ తిరిగి చూశాను. అక్కడి స్థితి గతులను గమనించాను. పూజ్య లాలాజీ సాహెబ్ కు అనుబంధంగా ఉన్న సత్సంగము లన్నింటినీ, అక్కడ ప్రశిక్షకులుగా పనిచేసేవారు ఎవ్వరూ కూడా ఇహ ఏ మాత్రమూ పని చేయడానికి అర్హులుగా లేరు. ఎవరో ఒక కొత్త వ్యక్తిని ఈ పనికై నిర్దేశించడం సముచితం అని నాకు అనిపిస్తున్నది. మిగతా అందరూ కూడా అతని క్రింద పని చేయాలి. పరిస్థితులను చక్క దిద్దడానికి ఇంత కంటే చక్కటి మార్గం నాకు కనిపించడం లేదు. భగవంతుని స్థానానానికి కళంకం తెచ్చే ఎంతోమంది ఉన్నత వ్యక్తుల ఆధ్యాత్మిక స్థితులు రద్దు చేసి పూజ్య లాలాజీ చాలా మంచి పని చేసారు. ఇదే పద్ధతి మిగతా అందరి విషయంలోనూ అనుసరిస్తే బాగుంటుందని అనిపిస్తున్నది. మిగతా అందరి విషయం లోనూ అనగా ఎవరికైతే పూజ్య లాలాజీ గురుదేవులు వారితో సూటిగా సంబంధము లేదో వారు అని అర్ధం."

25- 9- 44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఏవ్యక్తి తన శరీరము లోని వేడి శాంతి మిత భావము కలిగి ఉన్న ఎడల సునిశితత్వం సామర్థ్యము పొంది  ఉండును. ఒక విధమైన సర్దుబాటు తనంతో కూడిన సరళత కూడా అవసరమైన స్థితి. ఇది పిల్లలలో ఎక్కువగా మొదటినుండి ఉంటుంది."

"ఎవరినైనా మన విధానము లోనికి ప్రవేశింప చేసేముందు బ్రహ్మ విద్య లో శిక్షణ పొందడానికి ఎంత గ్రహణ శక్తి జిజ్ఞాసులకు ఉన్నదో అంచనా వేయాలి.  ప్రకృతి అతనికి ప్రసాదింపబడిన నరాల వ్యవస్థ మరియు మానసిక కూర్పును గమనించడం ద్వారా ఇది తెలుస్తుంది. ఇది ప్రశిక్షకుని దృష్టికి వెంటనే రావాల్సిన ఒక సాధారణ లక్షణం."

"శరీరం లో ఉన్న ఉష్ణము మొత్తము ప్రకృతితో సమన్వయం పొందక నరాల వ్యవస్థ లో ఉన్నట్లైతే అది ఆధ్యాత్మిక అనారోగ్యము యొక్క ధృఢప్రభావం కలిగి ఉన్నదని అర్థం. అలాంటి వారి విషయంలో తొట్టి స్నానం ద్వారా అధికోష్ణము విడుదలై పోతుంది. ఇది,

శరీరంలో ఉన్న చీముయే ఉష్ణము అని ప్రకృతి సహజ సిద్ధ వైద్యులచే పిలువబడుతుంది. ఇది జలముతో సరియైన నాళముల ద్వారా శుభ్రం చేయబడుతుంది. ఇవి సత్వరం విడుదల చేసే ప్రభావితం కలిగి ఉండగల నాళములయి ఉండాలి. ఈ అనారోగ్యం యొక్క తొలగింపు శిక్షకుని అనుభవం పై ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో ప్రత్యేక ముందు జాగ్రత్త ఉండాలి. ఆధ్యాత్మిక ప్రగతికి ఎంత అడ్డంకిగా ఉన్నదో అంత మేరకే ఇది ఉష్ణము క్షాళన చేయబడాలి. ప్రకృతి శరీరపు అస్థిత్వము పోషణకై ప్రసాదింపబడిన సహజ వేడిని తొలగించ కుండా జాగ్రత్త తీసుకోవాలి. ఈ విషయంలో రామచంద్ర పరిపూర్ణమైన నైపుణ్యము కలిగి ఉన్నాడని మరియు అతని  సూక్ష్మపరిశీలనకు తగిన ఉదాహరణ అని నా ఉద్దేశం. ఏ ప్రశిక్షకుడైనా   సాధకుని అనారోగ్యాన్ని ఉష్ణం క్షాళన చేయలేం అని అనిపిస్తే అతడు ఆ (కేసును) సంగతి రామచంద్రకు పంపించాలి. అతడు ఎన్నడూ పైన పేర్కొన్న విషయంలో పొరపాటు చేయడు. ఈ సాధన అందరికీ ఇవ్వబడదు మరియు  నిషేధింపబడినది. అటువంటి అనారోగ్యమును తొలగించడానికి ఇప్పుడు రామచంద్ర సూచించిన విధానము ఇంతవరకు ఎవ్వరి అవగాహనకు రానిది.  దీని కన్నా ఉత్తమమైనట్టిది ఎవరికీ  తట్టలేదు. అది అతనిలో ఉన్న సహజ  ప్రకృతి వరము.

<u>26 -9- 44</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*:**

"నేను ఈ నూతన పరిశోధన గూర్చిన పూర్తి వివరాలను నా గురుదేవులు గారికి తెలియ జేశాను. ఆయన చాలా సంతోషించారు. అభినందనలు అందజేయ మన్నారు. మరియు దీనిని అభ్యాసానికి ప్రవేశపెట్టామన్నారు. అది ఏకైక విధానము మరియు చాలా ప్రభావితమైనది. ఇది ఎవరి అవగాహనకు ఇంతకు ముందు రాలేదు. ఇది రహస్య పత్రములో చేర్చాలి. అందరికీ లభ్యము కారాదు. దీనిని అభ్యసింపగల సమర్థులు వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. ఈ విధానంలో చేర్పులూ అవసరం లేదు. ఇది పరిపూర్ణంగా సరియైనది. ఈ విధానం వలన మదన్ మోహన్ లాల్ ప్ర యోజనం పొందుతాడు. మార్పు చేర్పులకు నీవు

ఇచ్చిన సూచన: చలికాలంలో, చలి ప్రాంతాల్లో తగినట్టుది కాదు. నీ పరిశోధనలల్లో అత్యంత ప్రాధాన్యత కలిగినది భూమి గురించి. ఈ పరిశోధన ప్రాముఖ్యములో రెండవది.

M1 చే ప్రశ్న: మనస్సు ఏకాగ్రం గా ఉన్నప్పుడు దేవుళ్ళు, దేవతలు, గతించిన పూజ్య మహాత్ములను గుర్తించుకుంటుంది. అలాగే గతించిన మహాత్ములు, అవతారాలు కూడా తమకు తాము వారి అసలు అస్థిత్వాలని మనస్సుకు తెలియపరుస్తుంది. ఈ రెండింటిని సరిగ్గా గ్రహించడం ఎలా ?

జవాబు: "మనస్సు దేహత్యాగి అయిన గురుదేవులను తన శక్తి తగినట్లుగా దృశ్యమానము చేసినట్లయిన అప్పుడు తన స్వీయ మనస్సుతో నిర్మితమైన గురుదేవులు రూపు యొక్క కరుణా కృపవలన గురుదేవులు నిజంగా విచ్చేసిన సెడల గురుదేవులతో అనుసంధానము శక్తివంతం కావడం ఆరంభమవుతుంది. అలా కాక ఇది మనో నిర్మితం మాత్రమే అయితే ఇది(శక్తి యుతం) ఉండదు. ఎప్పుడు గురుదేవులు నిజంగా నీ ముందు ఉంటారో అప్పుడు నిర్మలత్వము హృదయంలో పెల్లుబుకుతుంది మరియు మనో ప్రవాహంలో తేలికదనం అనుభూత మవుతుంది. దీనికి వ్యతిరేకం తనకై తాను నిర్మించినట్టి రూపం విషయంలో అటువంటిది ఏదీ కనబడదు. దేవుళ్ళు, దేవతలు తమకు తాముగా ఎవరి వద్దకు అయినా వచ్చినట్లయితే ఆ దేవుని, దేవత యొక్క ప్రత్యేక లక్షణము హృదయంలో ముందుగా పెల్లుబుకు తుంది. మనస్సు కూడా దానికి తగినట్లుగా రూపొందుతుంది.

ప్రజలు ఇప్పటి వరకు తమ మనస్సులలో తమకు తామే నా రూపాన్ని నిర్మించుకుని అది నాదే అనుకుంటూ మోసగింపబడు తున్నారు. ఇప్పుడు నేను వారి ముందుకు వచ్చాను ఎవ్వరూ నన్ను గుర్తించలేదు.

M1 చే ప్రశ్న: "భౌతికంగా తనువు చాలించిన పూజ్య గురుదేవులు మహోన్నత తత్త్వాన్ని, ఆయన (గురుదేవులు) ఇక లేరు అని భావించే అభ్యాసీ హృదయం పై వారి గొప్పతనం గురించి అనూహ్యమైన ప్రభావాన్ని కలిగించి దీక్షను ఇవ్వగలిగే ఏదేని తిరుగులేని ఉపాయం ఉందా.

(ఇక్కడ M1 30/31-12-1942 న S1 మరియు M1, B. జిల్లాలో K.. వద్ద ధ్యానం లో కూర్చున్నప్పుడు S1 కు ఒక దృశ్యము కనబడింది. అందులో పూజ్య మాష్టరు లాలాజీ M1 మరియు C1 ల కేసి చూసి తన ఆధ్యాత్మిక సంతానము పనికిరానిదిగా తయారయినదని చెప్పినట్లు అనిపించింది. ఏది ఏమైనప్పటికీ ఆయన పూజ్య లాలాజీ S1 కేసి చూసారు కానీ ఏమీ అనక ఊరకున్నారు. దానిని S1 తన స్థితి చాలా బాగుంది అని లాలాజీ అన్నట్లు భావించి వారి విమర్శ కేవలం M1 మరియు C1 కే నని తాత్పర్యము చెప్పాడు)

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** నుండి జవాబు:

S1 వ్యర్థము గా తయారయ్యాడు. అతడు C1తో మంచి సంబంధాన్ని అనుభూతి చెందడం లేదు. ఇద్దరిలో ఎవరు నన్ను అనుసరించలేదు. కాన్పూరు లో నేను S1 కి ఒక ఆనందకరపు విషయ వెల్లడిని సూచించాను. దాని వలన అతడు తనను తాను ఉద్ధరించు కోవడానికి కృషి చేయడం ప్రారంభిస్తాడని తలంచాను.

నేను S1 కి జనంలో చెప్పినది నా వారసులందరూ గూర్చి ఇందులో నిన్ను కూడా రామచంద్రను కూడా చేర్చింది ఎందుకనగా నేను ఈ ప్రపంచంలో ఉన్నప్పుడు కూడా నీవు నీ హృదయాన్ని మరొకరికి ఇచ్చావు. ఈ విషయంలో భవిష్యత్తులో ఖచ్చితమైన ముందు జాగ్రత్త ఉండాలి. అయినప్పటికీ నీవు హృదయాన్ని ఇవ్వడంలో కొంత ప్రత్యేకత ఉన్నది. నీవు, నీ హృదయం నిజంగా నా వైపుకి పూర్తిగా ఆకర్షింపబడి ఉన్నది. కానీ నీవు ఇతరులను దృష్టిలో పెట్టుకుని ఉన్నావు. కారణం నీ తపన తో కూడిన ప్రేమ. ఈ స్థితిలో సరళత కూడా చేర్చబడి ఉన్నది. అందువలన నీవు నా క్షమను పొందావు! లేకుంటే నీవు కూడా ఇతరులవలే నా శిక్షకు గురై ఉండేవాడివి.

07-10-1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

రామేశ్వర్ ప్రసాదు మిశ్రాకు అభినందనలు అందజేయుము. అతని పిండ దేశపు అన్ని బిందువలు వికసించినవి. మదన్ మోహన్ లాల్కు ఒక పుణ్య ప్రాంతము

జాగృతమైనది. H3 ని అతని ఖర్మకు అతణ్ణి వదలి వేయడం మంచిది. అతన్ని గూర్చి ఇంక కృషి చేయడం అనవసరం. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా అతనికి ఏమీ చెప్పారో అది సరిపోతుంది. రామేశ్వర్ ప్రసాదు మిశ్రా ఇష్టమైతే మరొక్కసారి H3 తో మాట్లాడవచ్చును. అతడికి ప్రేరణ ఇవ్వవలసిన అవసరం లేదు. చతుర్భుజ్ సహాయ్ గూర్చి నేను మదన్ మోహన్ లాల్ కి అప్పగించిన విధిని అతడు ఆపకుండా నిర్వహించాలి. అతడు L గూర్చి ఆందోళన చెందవలసిన పనిలేదు. మదన్ మోహన్ లాల్ కి సంబంధించి నేను ఒక ఏర్పాటు ఆలోచించాను. నన్ను భండారా నుండి కాస్త తెరిపిన పడనీయండి. నేను మదన్ మోహన్ లాల్ కి కూడా రంగాన్ని సిద్ధం చేశాను. అతని సంతృప్తి కోసం నేను ఏదైతే ఆలోచించి ఉంటాను అదిపక్కకు పెట్ట పడదు అని నేను హామీ ఇస్తాను. ప్రస్తుతానికి అత్యంత ఉన్నతమైన వ్యతిరేకి అణచబడ్డాడు.

08-10-1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు వ్యక్తీకరణ:*** ***"నేడు S5 ను నేడు బ్రహ్మాండ మండలం లో అడుగు పెట్టాడు."***

09-10-1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

రామేశ్వర్ ప్రసాదు మిశ్రా నేడు బ్రహ్మాండ మండలం లో అడుగుపెట్టాడు. ఇప్పుడు రామచంద్ర యొక్క శిక్షణా విధానము చాలా నూతనంగా ఉండుట నేను చాలా ఇష్టపడ్డాడు. దానిని ఈ పద్ధతి సాధారణంగా ప్రయోగించవచ్చును. కానీ నమ్మరాని వ్యక్తి విషయంలోఇది వాడరాదు. ఈ పరిశోధన రహస్య విషయం పుస్తకంలో వ్రాయాలి. ఇది సామాన్య పరిశోధన కాదు. సామాన్య మేధస్సుకు తట్టేది కాదు. ఎవరైతే తాము నా ప్రతినిధులమని వాడుకుంటున్నారో వారు రామచంద్ర పరిశోధనలు చూస్తే తెలుస్తుంది అతని సామర్థ్యము ఎంతో! ఈ పరిశోధనలు ప్రదర్శింపబడి వలెనని దీని ఉద్దేశం కాదు. ఇది నా సంతోషాన్ని వ్యక్తం

చేయడం. ఇలాంటి నూతన పరిశోధనలు మన వ్యవస్థలో సంభవిస్తాయని, నేను ఒక చోట ఇప్పటికే ప్రకటించాను.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"ఒక విషయం చెప్పవలసిన దేమంటే నీవు నీ భౌతిక దేహత్యాగం చేసిన తర్వాత పూర్తిగా స్వేచ్ఛగా ఉంచబడతావు, మరియు ఈ సంక్లిష్టతలు, అడ్డంకుల నుండి రక్షింపబడతావు. కాని ఎన్నడూ ఎవ్వరికీ ఈ దశ నుండి ప్రాణాహుతిని ఇవ్వ వద్దు. ఇది ప్రవక్తల దశ."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:***

"నాకు N1 మించిన శత్రువు ఎవరు లేరు. నీపని యొక్క ప్రభావము స్పష్టముగ వ్యక్తీకరణ ఆరంభమైనది కొత్త సమయం 1.50 మధ్యాహ్నంరామేశ్వర్ ప్రసాద్ మిశ్రా కి ప్రతి రోజు ప్రాణాహుతి ఇవ్వాలి అతను ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అతడు ఈ సమయంలో ప్రత్యేక ప్రాణాహుతి ఎవరికి ఇవ్వరాదు. అతడు ఈ బిందువులను ప్రతిబింబము విధానము ద్వారా పయనించి దాటాలి ఇది ధృవ పదవికి అవసరము అతడు మదన్ మోహన్ లాల్ కి సహాయకుడిగా పని చేస్తాడు మరియు నేను ఇచ్చే ఆదేశాలు కూడా పాటించాలి అతడు దురభిమానాన్ని చెంతకు రానీయనని ప్రతిజ్ఞ చేయాలి. మరియు ఆదేశము లనుపాటించాలి నీవు అవసరానికి తగినట్లుగా అతనికి వినాశన కర కార్యము అప్పగించవచ్చుఅ స్థితిని సృష్టించే ముందు ఆ ప్రభావానికి తగిన శపధము అతనిచే చేయించాలి. ఈ విషయంలో ఒక షరతు కూడా ఉంటుంది అతడు ఎన్నడైనా ఆదేశాలకు వ్యతిరేకంగా చేశాడా అతనికి ఇచ్చినశక్తిఎక్కడ నుండి వచ్చిందో అక్కడికే వెనకకు తీసుకురా బడుతుంది. ప్రసాదు మిశ్రా వారం రోజుల్లో బ్రహ్మాండ మండలానికి ఆవలకి తీసుకు వేళ్ళుము ఈ కాలంలో అతడు తన స్థితిని చాలా సూక్ష్మంగా గమనించడం అభ్యసించాలి అందుకే అతడు ఇతరులకుశిక్షణ ఇవ్వడంలో సహాయాన్ని పొందుతాడు. అతడు తన పూజారివర్గములో మొదటివాడు స్థితిలో నియమించమని నేను ఆదేశించ బడే వ్యక్తిగా ఎవ్వరూ ఆ వర్గము నుండి

ఇంతవరకు ధృవుని హోదాని పొందలేదు ఇంకా సందేహం లేదు ఉదాహరణకు కారణాలు స్పష్టము R1 మనస్సుకు విశ్రాంతి ఇవ్వడానికి నేను విధానం చెబుతున్నాను అతడు నిద్రపోయే ముందు అతడు తన తల్లిగారి చుట్టూ ఒక వృత్తము స్థిరపరచాలి మరియు దృఢ సంకల్పము వచ్చేలా చేయాలి అది ఆమె దేహమునకు అంతర్ భాగములకు అనుసంధింపబడి ఉన్నదని జీవనానికి లేక మరణం గూర్చి లెక్క చేయరాదు మరణం తన సమయానికి ముందు రాదు నేను రామప్రసాద్ వ్రాసినాను ప్రస్తుత దశలో స్థిరపరచాలి. అతడి చిన్నాన్న అతడిని స్థితిని  కిందకు దించాడు, ఇప్పుడు నేను అతనిలో సామర్థ్యాన్ని సృష్టించాను.

రెండు సుదీర్ఘ నిర్దేశాలు పూర్తి వివరణలతో మరియు సూచనలతో ప్రవక్త మొహమ్మద్ నుండి అందుకోవడమైనవి.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

“ఈ ఆదేశాలు, సూచనలు పూజ్య మహమ్మదు ప్రవక్త నుండి స్వీకరించినట్టివి ఖచ్చితంగా మరియు రహస్యంగా ఉంచాలి. గాబ్రియల్ అనునది ఒక లోపరహిత మేధస్సు యొక్క నామం. కొంత కాలం క్రిందట రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో నీకు కార్యాలమయు వద్ద సరిగ్గా మధ్యాహ్నం 1-15 వెల్లడైనది

రాత్రి 7.00 గంటలకు R2 అనేది పర బ్రహ్మాండమండల ప్రాంతానికి (***ఉలియా లేదా పర*** బ్రహ్మాండమండలప్రాంతానికి); మరియు 8.20 రాత్రి. అతను దానిని దాటడానికి మరియు నమ్రత బిందువు (Ibd) వద్దకు వచ్చేలా చేయబడ్డాడు; మరియు దాని తరువాత బిందువు నుండి కూడా వెలుగు ప్రసరించుచున్నది.)

10-10-1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:***

*"వ్యవస్థ యొక్క మార్పుకు సంబంధించిన ఈ రకమైన పని యొక్క తేజము మొదట నా పూజ్య గురుదేవులు కు ఇవ్వబడినవి.*

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:</u>***

"సృష్టి యొక్క ఆరంభమునకు ముందు అంతిమ తత్వంలో కొన్ని స్థితిలు ఒట్టి ఊహాత్మకంగా ఉండేవి. క్షోభప్రారంభంలో ఆ స్థితిలో ఒక నెమ్మదైన (కుదుపు) చలనం కలిగింది, ఆపధకము కనబడినది. చలనం యొక్క ఎక్కువ తనము ఉన్నపక్క, ఆస్థితులు చిక్కటి ప్రవాహముగా రూపొందినవే, లేక నీవు ఇలా చెప్ప వచ్చును విశ్వాన్ని నడిపించే విధానం అవసరం అయిన కణములు చిక్కగానూ దృఢంగానూ ఉన్నాయి, మాటలో చెప్పాలంటే ఇది ఇలా కూడా చెప్పవచ్చు శక్తిని నేను ఇప్పుడు వివరించాను. అవి వివిధ గుణశీలములను సత్ప్రవర్తనకు పునాదులు ప్రేరకములై ఉన్నవి. ఈ శక్తులు వివేక శక్తి అని పిలవబడ్డాయి ఇందులో కొన్ని శక్తులలో మేధాసంపత్తిలో సంపదలో ఎక్కువ భాగం కలిగి ఉన్నాయి. కొన్నింటిలో కుస్తీ పోటీలకు ఉపయోగపడే భౌతికత ఉన్నాయి కొన్నింటిలో అజ్ఞానపు అంధకార దశ వున్నది ఎప్పుడు ఈ ప్రవాహములు కిందకు దిగి వచ్చిన అవి తేలిక అణువులను ఆకర్షించడం ప్రారంభించినా దానివలన సూక్ష్మత కన్నాకాస్త భారమైన దశ సంభవించినది. ఎప్పుడు మహర్షులుఈ తత్వాన్ని చదివారు వారి ఈఅసలైన మొదటి ప్రవాహాలకు విభిన్న నామములు ఇచ్చారు. మానవ శరీరం తో సంబంధము ఉన్నది ఇప్పుడు గణేష్, కార్తిక స్వామికి సంబంధిత కథలు గూర్చి చెబుతున్నాను ఇవన్నీ ఊహాత్మక నిర్మితాలే గణేష్ హోదాను స్థిరపరచడానికి కథ చెప్పబడింది. అది మూలాధార శక్తికి సంబంధించిన మరియు ఇది మెదడు వరకు చేరేటటువంటి ముఖ్య ప్రవాహము,హఠ యోగములో ఇది మొదటిమెట్టు. రాజ యోగములో ఇది చివరి మెట్టు ఈ బిందువు మురికి అయినప్పటికీ ఇది జాగృతమైన అన్ని ఇతర బిందువులు పద్మాలు తెరువబడతాయి మరియు శక్తులు సృష్టించబడతాయి. కాలము మార్పుచెందుతూ ఉన్నది అంధకారం నెలకొనడం కొనసాగింది. ఘనత్వంపెంపొందుతూ ఉన్నది మరియు సత్యం మరిచిపోవడం

పెరుగుతూ ఉంది. అలల గూర్చి అన్వేషణ జరుగుతున్నది నీటి గూర్చి ఏమీ సంబంధము లేకుండా వివేకం రానురాను పొరలను సంతరించుకుంది. పర్యవసానంగా తన హోదా సామర్ధ్యములను స్థిరపరచుటకు వ్యక్తులు తాజా కథలు అల్లుతున్నారు చదివినవారికి వాటి సృష్టికర్తల యాత్రలగూర్చిఋజువుగా ఉంటాయి. ఫలితం కథలే మిగిలాయి ఇదియేమార్పుచెందిన దుస్తులతో అలంకారాలతో పూజింప బడడం ఆరంభమైనది. సత్యము తన అస్తిత్వాన్ని అలల్లో కోల్పోయింది....

12 -10- 44:

***గౌరవనీయమైన గురువు:***

"విధ్వంసం చాలా అవసరం. ఈ రోజు ఈ పనిని పూర్తి చేయండి. ప్రస్తుతానికి ఒక వ్యవస్థను మాత్రమే అలాగే ఉంచండి.

పని పూర్తయిన తర్వాత,

***పూజ్య గురుదేవులు నిర్దేశము:***

"నీవు అమర్యాద తొందరపాటు తనం చూపించినప్పటికీ అందులో నా యెడల ప్రేమ చేర్చబడి ఉన్నది. ఇది నేను చెప్పకుండా ఉండలేను. ఒక శిష్యునికి అత్యున్నత వరాన్ని ప్రసాదించినా తన గురుదేవులు ని దృష్టిలో పెట్టుకుని దానిని తిరస్కరించడము అనే దానికి ఇది మొదటి ఉదాహరణ. ప్రజలు ఈ దశకు పరితపిస్తారు మరియు ఇది నీ వంతు కే చెందినట్టిది మరియు నిన్ను నియమాలను పాటించాలని నేను చెబుతున్నాను. అవి కర్తవ్యము వలే అవసరము. నీవు నా రూపాన్ని శ్రీ కృష్ణభగవానుని రూపములా స్వీకరించుము. అత్యున్నత దివ్య బహుమతులు సునిశతత్వము సూక్ష్మత్వము లకు వీడ్కోలు చెప్పగలిగే ఆఖరుకు తన స్వీయ గురుదేవులును కూడా త్యాగము చేసే ఇట్టి ఉదాహరణను మదన్ మోహన్ లాల్ ఎన్నడైనా కనుగొనగలడా ?....నీ నామము చిరకాలము ఉండుగాక! నేను నీకొక గొప్ప రహస్యాన్ని చెబుతున్నాను ఒక విధంగా నీవు

కృష్ణభగవానుని యొక్క లయత్వం  నీలో కలిగి ఉన్నావు!!! ఇది నీ ఎఱుకలోనికి నేడే వచ్చినది. ఈ విషయం దానికదే బదిలీ చేయబడింది. నేను చాలా ఆనందంగా ఉన్నాను"

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

"నేను నీకు వివిధ అవస్థలలో శిక్షణ ఇవ్వడానికి అనుమతించాను. ఇప్పుడు అది తీసి వేస్తున్నాను ఎందుకంటే ఆ వ్యవస్థలు నాశనమైనవి. ఇప్పుడు ఒకేఒక వ్యవస్థలో అనుజ్ఞ మిగిలి ఉన్నదిమదన్ మోహన్ లాల్ కి ఇచ్చిన వివిధ కుటుంబాల తరఫున అనుజ్ఞకూడా నేను తీసి వేస్తున్నాను,ఒక్కటి మినహాయించి నీకు ఇచ్చిన ఒకే ఒక్క వ్యవస్థ మిగిలివుంటుంది. A1చే పెక్కుకుటుంబాల తరఫున బ్రిజ్మోహన్ లాల్ కి ఇవ్వబడిన అనుజ్ఞలు కూడా తీసి వేయబడుతున్నాయి."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

"ఎవరైనా ఈ ఆదేశాలకు వ్యతిరేకంగా దీక్షను ఇస్తే అది వ్యతిరిక్తదీక్ష అవుతుంది. నీవు ఆదేశాలు జారీ చేయనని గురుదేవులు యెడల నీ విశ్వాసాన్ని మహర్షి పెద్దలు ప్రశంసించారు అయినప్పటికీ నీ శైలి అమర్యాద పూర్వకంగా ఉన్నది. నేను నిన్ను హెచ్చరించి ఉండకపోతే ఆధ్యాత్మిక మార్గదర్శకత్వ నాయకత్వంపైసంఘర్షణ ఉండేది మరియు ప్రయోజనం సగమే చేకూరేది. కబీర్ పంత్ నుండి నీవు పొందిన అనుమతి దృఢంగా ఉంది. నేను కబీర్ పంథా, దాదాపంత్ మరియు ఇతర వర్గాల నుండి అనుమతి పొందావు. అనుమతులు దృఢంగా నిలిచి ఉంటాయి అన్నిదీక్షలూనా చేతి మీదుగా ప్రభావితమవుతాయి మరియు వాటి అనుసంధానము కృష్ణభగవానునితో ఉంటాయి.

దీక్షా సమయంలో ప్రతిజ్ఞచేయించాలి శ్రీ కృష్ణ భగవానునిచే ఆదేశింపబడిన నియమాలు దీక్ష పొందిన వ్యక్తి అనుసరించాలి. ఇది నేను భవిష్యత్తులోని వారికోసం నిర్దేశిస్తున్నాను అవకాశం వచ్చినప్పుడు నా నుండి సమాచారం పొందవచ్చును వంశ వృక్షము గూర్చి

సరియైన దానిసే వచించినావు..అది సరిగ్గా అలాగే ఉంటుంది కాస్త ముందుగా చెప్పడం జరిగింది.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: "జవాబు రావడం లో కాస్త ఆలస్యం జరిగింది కారణం నీ సమర్పణ వలన ఆయన శ్రీ కృష్ణభగవానులు ఆ ప్రవాహాన్ని నా ద్వారా చేయించాలని ఆకాంక్షించారు."

<u>13 -10 - 44:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

"అవతారములు కాల రూప మరియు మహాకాల స్థాయిల నుండి అవతరిస్తారు. ఎప్పుడు ఎక్కువ కఠినత్వం కావాలో అప్పుడు మహాకాల నుండి ఉద్భవిస్తారు. మరియు ఎప్పుడూ తక్కువ కాఠిన్యం అవసరమైనప్పుడు కాల బిందువు నుండి అవతరిస్తారు. వారు మొత్తము శక్తులు కలిగి ఉంటారు. రెండు శక్తులు వారి అదుపులో ఉంటాయి. వారి రూపము భక్తి పూరితం కావచ్చు లేక వినాశకరమైనది కావచ్చు. వారు ఒక హస్తంలో ఖడ్గం మరొక చేత గ్రంథము చేబూని ఉంటారు. సత్-పథము నుండి వచ్చే వారికి అలాంటి హక్కులు ఉండవు. వారి సహజ శక్తి యుద్ధ సమయాల్లో (సంఘర్షణలు) సాయపడదు. పూజ్య ప్రవక్త మహ్మదుగారు కరుణా భాండాగారం. అవతారములు ప్రసిద్ధి చెందిన జంతురూపంలో ఉన్నట్లు చెబుతున్నవి మనో నిర్మితాలు మరియు గాలి కబుర్లు. రాముడు మరియు కృష్ణడు మాత్రమే రెండు అవతారములు.

<u>మత్స్యావతారము:</u>

ఎప్పుడైతే హిందువులు కాలము క్షీణదశ యందుండెనో, వారి ఋషులు కూడా క్రమేణా పతనమయ్యారు. తాము ఉన్న పూర్వ ఔన్నత్య దశ నుండి పతనము నెలకొంటున్నప్పుడు గౌరవ ప్రతిష్టలను భావాలు తలెత్తాయి. అలా విషయాలు ఎలా గడిచాయో అంటే ప్రతివారు తమ స్వంతగ్రంధాలు రచించడం ఆరంభించారు. గ్రంథకర్తకు అతని వారసులకు భాగ్యాన్ని కీర్తిని ప్రసాదించే కథలు అల్లబడినాయి. ఏ మహానుబావుడైతే

మత్స్యావతారమునకు బునాది వేసినాడో, అతని అంతర్గత పరిస్థితి నేను నీకు వివరించగలను. అతడు ఎన్నో తపస్సు చేసియున్నాడు అలా తన అంతరంగ శక్తులు వృద్ధి చేసుకున్నాడు. పథకము కనిపించినది. ఎక్కడైతే అభివృద్ధి యొక్క యోచన ఆవిరైపోతుందో ఆ ఆలోచన వరకూ అతడు చేరలేదు. అతడు ఎంత వరకు వృద్ధి చెంది ఉన్నాడు అంతటితో సంతృప్తి చెందాడు. అతనికి స్నానము చేయడం బాగా ఇష్టం అలాగే చేపలు పట్టడం అలవాటు. చేపలు పట్టి వాటిని నదిలో విసిరివేసావాడు. ఈ అలవాటు అతనికి ఉల్లాస క్రీడ గా పరిణమించింది. సామాన్యుల దృష్టిలో తన లోపభూయిష్టమైన ప్రవర్తనను పోగొట్టుకునేందుకు ఏదైనా వింత కథ అల్లాలని ఒకరోజు అతనికి తట్టింది. అందుచేత చెడు అభిప్రాయము ఉన్న వారు దానిని మంచి భావనతో మార్పు చేసుకుంటారు. రాబోయే తరాలవారు తన లోపాన్ని మరిచిపోయి తనను గౌరవంతో చూస్తారు.

ఆలోచించగా ఆ చేపలే అతని ఆలోచనా సాగరంలో ఎగరడం మొదలైంది.. అందుకే అతడు ఒక చిన్న చేపను తన కమండలంలో పెట్టాడు. అప్పుడు అతడు ఒక పెద్ద చేపను పట్టాడు. అది ఆ కమండలంలో పట్టలేదు. అతడు చేపలన్నీ నదిలో పారవేసి ఆశ్రమానికి తిరిగి వచ్చాడు. మరియు కథ రాయడం ప్రారంభించాడు. ఆ ఋషియే ఎంతో నైపుణ్యంగా వ్రాశాడు. కమండలంలో పట్టని చేప నదిలో విసిరివేయడం అక్కడ పడిన చేప నదిలో చాలకపోతే సముద్రంలో విసిరివేయడం జరిగింది. అప్పుడు అది ఋషితో మాట్లాడటం ప్రారంభించింది. నదీ ప్రవాహం ఎప్పుడూ వంకర టింకరగా ఉంటుంది మరి ఆ చేప ఎన్ని వంకరలు తిరిగిందో ఆ దేవునికే తెలియాలి. ఆ చేపను సముద్రంలో విసిరేసిన వ్యక్తి ఎంత బలాఢ్యుడో!

ప్రజలు తమ వివేకాన్ని వినియోగించరు. లేకుంటే ఈ కథ దానికదే అల్లబడిన కథ అని ఋజువు చేస్తుంది. నా స్థితి వేరు మరియు నీ హోదామరొకటి! వేద కాలంలో రాసిన ఏ గ్రంధాన్ని నేనెన్నడూ విమర్శించలేదు. నీవు తప్పక ఏది సరియైనది ఎంత హేతు-బద్ధమైన దోచెప్పాలి. నేను నీకు చాలా రహస్యమైనది ఒకటి చెబుతున్నాను. ఎవరికీ 'కారణ శరీరం' ఉన్నదో వారు అవతారాలు కాదు!

దుర్వాసుడు ఎందుకు రుద్రావతారమని చెప్పబడ్డాడు నీకు తెలుసా? ఎచట నుండి వినాశకర శక్తులు దిగి వస్తాయో ఆ మండలానికి అతడు తనను తాను అను సంధింప చేసుకున్నాడు. అందుకే అతడు ఎక్కడేక్కడకి వెళ్ళినా అచ్చట అతనిలో ఒక కూర్పబడియున్న (అతడు ఆ మండలంలో చాలా చాలా ఈదాడు మరియు ఆశక్తిలో చాలా భాగాన్ని తీసుకున్నాడు) ఆశక్తి అతని ద్వారా వ్యక్తమయ్యేది. ఈ శక్తి వినాశకరమైనది అగుటచే ఇతరులకు బాధ కలిగించేది మరియు వారికి దుఃఖాన్ని, విచారం కలిగించేది. కన్నీరు, పెట్టించేది. ఈ శక్తి దాదాపు పరిపూర్ణత మేర అతనిలో గ్రహింపబడి అతనికి చెందినదిగా అయ్యింది. మరియు అతనిలో అవతరించినది. అందుకే అతడు శివ అవతారమని పిలవబడ్డాడు. అతడు ఎన్నడూ ముక్తిని పొంద లేదు. ఆ శక్తి దైవశక్తి అగుటచే చిన్నచిన్న ఋషులు భయముతో అతడిని గౌరవించారు. ఈ శక్తికి సమాధానం ఏదీ లేదు.

<u>14-10-44:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

“ప్రియ రామచంద్ర మరొక చాలా ప్రభావితమైన పరిశోధన తెచ్చాడు. పాశ్చాత్యులు పదార్థమును నాశనానికి దృష్టి పెట్టారు. వారు సామాన్యమైన మంచికి చేసిన దానిలో కూడా ఉన్నది. అతడు ఎలాంటి పరిశోధన చేశాడంటే అది భౌతిక శక్తి తన ప్రభావాన్ని ఆధ్యాత్మికతపై చూపించినట్లు. అతడు ఈ విషయంలో ఇంకా ఎక్కువగా ఆలోచించడనికి నేను అనుజ్ఞ ఇస్తున్నాను.

ఈ పరిశోధనలో విద్యుత్తు కాంతిని గాజు పలక ద్వారా పోనిస్తే వివిధ వర్ణముల సృష్టించి వాటినివిభిన్న ఆధ్యాత్మిక ప్రాంతములలో ఉన్న దానిని బట్టి నిర్దిష్ట సాధకుని పై ప్రసరింపజేయాలి. నేను ఒక చేర్పు చేస్తున్నాను. సాధకునిపై ప్రభావము యొక్క బలము విద్యుత్తు యొక్క బలమునకు అనుగుణంగా ఉంటుంది. గాజు పలక ద్వారా ప్రసరింప పడిన వర్ణ తేజము. బ్రహ్మాండ మండలమునకు చిక్కటి బూడిద వర్ణము తగినది. పసిమి తో కూడిన తెలుపు పరబ్రహ్మాండానికి తగినది. పిండదేశానికి తగిన వర్ణము ఎర్రటి గులాబీ. ఎవరికైనా

చెడుప్రవర్తన ఉంటే సరియైన రంగు తేజము తో పాటు అలాంటి ప్రాణాహుతిని ఇవ్వడం వలన మంచి ప్రభావం ఉంటుంది. సరిగ్గా ఇదే శిక్షణ శ్రీ కృష్ణుని నుండి పూజ్యనీయ మహమ్మదు ప్రవక్త గారిచే పొందబడినది. నైతిక వర్తన తో పాటు చాలా సూక్ష్మగ్రాహకత్వం స్వార్థాతీతమైనట్టిది. శ్రీకృష్ణభగవానునిచే ఇదియే కూర్పు చేయబడినది. ప్రభు రాముని విషయంలో సత్ప్రవర్తనకు ప్రాముఖ్యము ఇవ్వబడింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. నీవు వినాశనాన్ని ప్రవేశపెట్టాలి.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు :***

"నీకు తెలపబడిన ఈవిషయములు (శ్రీ కృష్ణునిచే) ఇతరులకు తెలియ పరచవలసిన అవసరం లేదు. లేకుంటే ప్రజలు నీ జీవితము గూర్చి శతృత్వం వహిస్తారు. ఒకవేళ పొరపాటున ఈ రహస్యాలు శత్రువు ఎవరు చెవులలో అన్నా పడితే అప్పుడు నీవు దానిని ఆధ్యాత్మిక సాధన ద్వారా తీసివేయాలి. నీవు ఈ లోకంలో ఎక్కువ కాలం జీవించి ఉండటం జరగవచ్చు. అది అవసరంపై ఆధారపడి ఉన్నది. ఏది సరియైనదో అదే జరుగుతుంది. నేను రామేశ్వర ప్రసాదు మిశ్రాకు కొన్ని ప్రత్యేక శక్తులు ఇద్దామని ఉంది. అతడు వాటి వలన ఆ ప్రత్యేక రంగంలో పని చేయ వచ్చును.

చతుర్భుజ్ సహాయ్ యొక్క ఒక తరం వారు అయినా ముక్తిని పొందబోరు. అతన్ని ఎన్నడూ నీ స్థలానికి పిలవకు. నేను S1 ను క్షమించగలను. నీవు ఎవరి విషయంలో నైనా నీ ఇష్టం వచ్చినట్లు అవిశ్రాంతంగా ఉండుటకు నీకు నేను అనుమతి హక్కును ఇస్తున్నాను. ఈ విషయంలో మదన్ మోహన్ లాల్ ని కూడా వదలవల్సిన పని లేదు. ఈ విషయంలో నన్నిక సంప్రదించ నవసరం లేదు.

N1 ని ప్రియ రామ చంద్ర ఎలా తీర్చదిద్దబడతాడో అన్న విషయము స్వప్న లో నైనా ఊహించలేక పోయాడు. ఏ శక్తి దానిని రూపొందకుండా ఆపిందో తెలియదు. నేను దానిని ఆ శక్తిని ఉపయోగించుటకు రామచంద్రుని నిషేధించాను. తాను ఏ ప్రయోజనం సాఫల్యమొనరించడం కోసం వచ్చాడో దానికి మాత్రమే అతడు ఆ శక్తిని వాడవచ్చును.

ఇప్పుడు అతడు ఆహ్వానిస్తే సుదర్శన చక్రము తన పనిని తక్షణమే ప్రారంభిస్తుంది. ఈ పరిస్థితుల గూర్చి నాకు ఎఱుక ఉండుటచే ఈ విషయాలకు సంబంధించి చాలా ముందుగానే ఆపి ఉంచాను. అతడు ఎన్నడూ శ్రీ కృష్ణ భగవానుని కాల రూపాన్ని ఆహ్వానింపరాదు. N1 దీనిని గూర్చి తన ఉబుసుపోక కబుర్లలో చెప్పి ఉన్నాడు. ఒక 'విశిష్ట వ్యక్తిత్వము' వచ్చి ఉన్నాడని అతని మనసుకు హత్తుకుని ఉన్నట్లు భావన సరియైనదే! కానీ అతనికి ఆయన ఎక్కడ ఎలా ఉన్నది తెలియదు. మహర్షులు అతను 'విశిష్ట వ్యక్తిత్వము' గూర్చి వ్రాసి ఉన్నది కొంత ఉపమానం లాంటిది మరొక విషయం. అతని గూర్చి రహస్యం గా వ్రాసినది అతని జననం ఒక కన్య నుండి అని అది వారి ఊహల వ్యక్తీకరణ!!

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"నీవు ఈ పథకాలలో చూసిన అంధకారము మరియు లెక్కలేనన్ని సైన్యము ఇదే పథకము అర్జునుని దృష్టికి చొప్పించబడింది. శ్రీ కృష్ణుడు శ్రీ బాబూజీకి ఆనాటి యుద్ధ దృశ్యం చూపించ బడినది.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

శ్రీ కృష్ణ భగవానుడు ఏవేవి వెల్లడి చేశారో అవన్నీ ప్రతిమాట సరియైనవే. ద్రౌపది యొక్క అయిదుగురు భర్తలు విషయం వామమార్గం పూజారుల జోడింపు!!!

"వేదాల ప్రేరణాత్మక అవగాహన శృతి నీకు ఇప్పుడు వస్తున్నట్లుగానే సరిగ్గా అలాగే ఋషులకు దిగి వచ్చేవి. రూపుమాత్రమే కొంత భిన్నమైనది కాలానుగుణంగా! నీ అనుసంధానము ఆ పాత విధానానికి అన్వయించు కుంటే నీవు ఏదియు అర్థం చేసుకోలేవు. బ్రహ్మచర్యం అవలంబించుట ద్వారా తర తరాల వారు ఆ పథకము చాలా సహజంగా కలిగి ఉన్నారు. ఎందుకంటే అది ప్రకృతి వానికి సమంగా ఉండి ఉండేది. అది స్పృశించినట్లయిన చాలును. దీనిని పరిగణనలోనికి తీసుకున్న కారణంగానే శృతి ఇప్పుడు ఒక విభిన్నమైన రూపు దాల్చినది. ఏదైతే నీకు వస్తున్నదో అది ఊర్ధ్వవాణి అయి ఉన్నది కూడా."

రామేశ్వర్ ప్రసాదు మిశ్రా ప్రశ్నకు సమాదానం ఇస్తూ

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"మనిషి యొక్క ప్రతి కర్మయూ కారణ దేహముతో స్పర్శ నెలకొని ఉన్న మనసుపై ఒక ముద్రను వదులుతుంది. ఎప్పుడు వ్యక్తి ఒక చోట మరణించి మరొకచోట పునర్జన్మ ఎత్తుతున్నాడో అప్పుడు ఆ ముద్రలు అలాగే నిలిచి ఉండి అలాగే అతనితో తిసుకు పోబడతాయి.

ఒకవేళ ఈ ప్రస్తుత జన్మలో వ్యక్తి సత్కర్మలు ఆచరించకపోతే గతజన్మలో గడించిన ముద్రలు తమ భోగాన్ని ఆరంభిస్తాయి. అనగా సరియైన వాతావరణం పొంది ఆనందించడమే లేక బాధ పడటం జరుగుతుంది. వర్తమాన జీవితంలో చేసే పనులలో చాలావాటికి బహుమతిగా లేక శిక్షను వెంటనే పొందుతాడు. కొద్ది మాత్రము ముందు రాబోయే భోగానికి తిసుకు పోబడతాయి. ఈ పరంపర కట్టు ఇలా సృష్టి యొక్క ప్రళయం వరకూ కొనసాగుతూనే ఉంటుంది. ముద్రల భోగము ఒకదాని తరువాత మరొకటి వస్తూనే ఉంటాయి మరియు ఈ పరంపర త్రెంచబడకుండా కొనసాగుతూనే ఉంటుంది. ఎప్పుడు ప్రశ్న తలెత్తుతుంది ? అది ముగింపుకు వచ్చేవరకు ఈ భోగము ఎలా ముగింపునకు తీసుకు రాబడుతుంది అని ? ఈ ప్రయోజనం అత్యుత్తమమైనది తనను తాను ఎవరికైనా సమర్పించుకొని ముద్రల భోగం గూర్చి పట్టించుకొనక పోవడమే. ప్రకృతిలో పద్దుల పుస్తకము ఎదీ ఉండదు. వ్యక్తి తన అదృష్టాన్ని తానే నిర్మించుకుంటాడు మరియు తన ముద్రల భోగ రూపాన్ని తానే సృష్టించుకుంటాడు.

మరియొక ప్రశ్న కు పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నేను ఇప్పటికే ఈ ప్రశ్నకు సమాధానం ఇచ్చి ఉన్నాను. అది ముద్రల భోగము స్థితి రూపొందేది ఎప్పుడు?? దానికి అనుకూల వాతావరణం ఎప్పుడు వస్తుందో అప్పుడు. దీనికి చక్రవడ్డి-బారువడ్డీ సమస్య లేనేలేదు. అందులో మూడవ లేక నాలుగవ స్థాన సాక్షాత్కారం లేదు. ప్రతిదీ మొలకెత్తేది పెరిగేది వేడిమి వలననే! ఇది అవగాహనకు వస్తే చాలు. అది సత్-తత్వము ఎడల మనకు

గల ప్రేమ వేడిమికి, ప్రేమాగ్ని ఎంతమేర ఇవి స్పర్శ కలిగి ఉంటాయో అంతగా ముద్రలభోగస్థితిపరిపక్వం చెందుతుంది మరియు జిజ్ఞాసువు యొక్క భోగపుశక్తి వాటిని మోసుకెళ్లే స్థితిని అడ్డగిస్తుంది. మన సంస్థలో వర్తమాన కర్మల ముద్రల ఏర్పడుట 'యధార్థ రూపంలో ప్రేమ 'సత్-తత్త్వము' ఎడల వృద్ధి చెందితే ఆపివేయబడుతుంది. ఇహ గత కర్మల భోగము మాత్రమే మిగిలి ఉంటుంది. ఇది తత్వము మరియు వివరింప పడగలిగినది అయినప్పటికీ పేజీలు పేజీలు వ్రాయబడిన అవసరము, మరియు ఏ వ్యక్తి మధ్యవర్తిత్వం ద్వారా ఈ విషయాలన్నీ అవతరింపబడ తాయో ఆ వ్యక్తి యొక్క మనస్సు అంత దీర్ఘకాలం నిరంతరంగా ప్రకటితమయ్యే వాటి గూర్చి పనిచేయజాలదు.

అంతేకాక ఇవన్నీ గ్రహించవలసిన అవసరం కూడా లేదు. నేను ఎన్నో విషయాలు అవగాహన, కొద్ది మాటల్లో తెచ్చాను. ఒకవేళ నీవు రామేశ్వర ప్రసాదు మిశ్రా దానిని అనుభవపూర్వకంగా చూడాలనుకుంటే అది సాధ్యమే! ఇది తక్కువ సమయమే పడుతుంది. ఏది ఏమైనా ఒక విషయం ఖచ్చితము. ఒక ముద్ర కిందకు తీసుకురావడం జరిగితే...దాని భోగము వెంటనే ఆరంభమవుతుంది. అది సహజంగా ఉండాలి. ప్రియ రామచంద్ర తన దినచర్యలో ముద్రల గుంపు తన హృదయం పైకి దిగి వస్తున్నట్టు సూచించడం జరిగింది. అతడు అది ఇప్పటికీ పదమూడు సంవత్సరముల నుండి బాధపడుతున్నాడు."

15-10-1944

నాకు పైన ఉన్న సంబంధాలన్నీ త్రెంచి వేయుము. ఇంతకంటే మరో ఆదేశము లేదు. లేక మరో ఇతర ఉపాయము అవగాహనకు రావడం లేదు. దైవజ్ఞ దృష్టిలో పెట్టుకుంటే నేను నిస్సహాయుడను. ఎవరైతే నా పూజ్య గురుదేవుల చేతి మీదుగా దీక్ష పొందారో వారు నా చేతి మీదుగా దీక్ష పొందాలి. మరో మాటల్లో చెప్పాలంటే నా చేతి మీదుగా ఎవరైతే దీక్ష పొందరో అవన్నీ త్రెంచి వేయబడతాయి. ఈ విషయంలో నేను పూర్తిగా నిస్సహాయుడను. ఎవరైతే నాకై నేను నా గురుదేవులు చేతి మీదుగా దీక్షను ఒసొంగానో వారు నాతో సంబంధము నిలుపుకునే ఉంటారు. తాజా దీక్ష అవసరము లేదు. నేను ఆ దీక్ష శక్తిని లేక ప్రభావాన్ని నా అంతట నేనే

తీసి వేయగలను కాని ఎవరైతే నా పూజ్య గురుదేవులు గారి చేతిమీదుగా దీక్ష పొందారో వారి విషయంలో కష్టము ఉన్నది. ఇదే విషయం నా గ్రాండ్ తన గురుదేవులు చేతి మీదుగా దీక్ష ఇచ్చిన వారి విషయంలోనూ కష్టం తలెత్తుతుంది. ఇది ఇలా కొనసాగుతూనే ఉంటుంది. 'ఈ వ్యవస్థ పూర్తిగా కేంద్రీకృతం అయినదని మరియు అన్ని ఇతర వ్యవస్థలు ఇంతకు పూర్వము ఉండేవి దీనికి అనుసంధించబడి ఉన్నవి అంతమనకు వచ్చినవి అనియు. J అనే ప్రాంతానికి చెందిన K1 కు ఈ విషయం తెలియ జేయము'.

ఈ పని సూచన ద్వారా తప్పక చేయవచ్చును. కాని నీవు దీనిని నిజంగా వార్షికోత్సవం తర్వాత చేయవచ్చును. ఎప్పుడు నీవు నీ గౌరవ నీయ పిన్నిగారికి అనగా లాలాజీ గారి ధర్మపత్నికి అనుజ్ఞ ఇస్తావో ఇచ్చే ముందు నీవు ఆమె అనుసంధానము నాతో ధృఢపరచుము. ఆ విషయంలో ఏ ఇబ్బందులు ఎదురైననూ నీవు వాటన్నింటి గూర్చి నన్ను సంప్రదింపుము.

***<u>పూజ్య గౌరవనీయులైన గురువుల:</u>***

"పూజ్య శ్రీ కృష్ణ భగవానుడు నీకై అపార సంపద భద్రపరిచి ఉంచారు. నీ దేహ త్యాగం తరువాత కూడా నేను పని చేయుటకు నియమింపబడ్డాను. ఇది దైవాదేశం. అందుచే దాని నుండి తప్పించుకొని గలిగేది లేదు. నేను ఇంతకు పూర్వమే ఈ విషయమై ప్రస్తావనలో సూచనలు వస్తున్నాయని చెప్పాను. "నీ పరిపూర్ణ లయత్వము ఎవరిలోనూ కనుగొనబడలేదు!"

M1 వద్ద నుండి వచ్చిన వాకబు దృష్ట్యా పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశం ఇస్తూ "శిష్యులు నీలో లయత్వము ప్రవక్తల స్థాయి కంటే కాస్త దిగువ పరిమితి మేర పొందుతారు.

ఎవరికి ప్రవక్తల బిందువు నుండి ప్రాణాహుతి ఇవ్వకు. ఇది మరొకరికి భద్రపరచబడినది. ఈ ముడి తర్వాత విడివడుతుంది. ఎవరు నిన్ను అర్థం చేసుకోలేదు."

16 -10 -44

***గౌరవనీయమైన గురుదేవులు:***

శ్రీకృష్ణ మహారాజ్:- అశ్వమేద యజ్ఞం నిజము. ఒక అశ్వాన్ని విడిచి పెట్టెదరు, ఎవరైనా దానిని పట్టుకొన్నచో, వారితో యుద్ధం జరిగేది. ఎప్పుడైతే అశ్వాన్ని దాని స్థానానికి తిరిగి తెస్తారో, అప్పుడు జగత్ విజేతగా డంకా మ్రోగించెదరు. మరియు యజ్ఞం జరిగేది. ఆ యజ్ఞగుండంలో ఆ అశ్వాన్ని సమీదగా అర్పించెదరు. గోమేధ యజ్ఞం కల్పించినారు, దానికి బాధ్యులు వేరే వారున్నారు.

గోవుల కథ: ఏదైతే ప్రస్తావించినదో అది తప్పు.

17 10 44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***

“రామేశ్వర్ ప్రసాదు మిశ్రాను హెచ్చరించుము. అతడు నా ఆదేశములకు వ్యతిరేకముగా ఎన్నడైనా వెళితే నేను అతని నుండి సర్వము తీసి వేస్తాను. ఎవరు నా పేరు మీదుగా దీక్షను పొంది ఉన్నారో మరియు ఎవరికి నాతో సూటిగా సూత్రము లేదో అనగా ఎవరు నా చేత దీక్ష పొందబడలేదో....అవన్నీ ఆపివేయబడుతున్నవి. N1 ఇటువంటివి చాలా చేశాడు. నా పేరు మీదు గా N1 చేసినవి అన్నియు ఆపివేయబడినవి. భవిష్యత్తులో అన్ని దీక్షలూ నిర్వహించబడటం నూతన వ్యవస్థ లో జరగబడతాయి. ఎవరు ఈ నూతన వ్యవస్థలో అనగా ‘సంత్ మఠ్’ లో ప్రవేశిస్తారో వారు తప్పని సరిగా గాయత్రీ మంత్రాన్ని జపించి తీరాలి.

18 10 44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నుండి రాత్రి ఎనిమిది గంటల ౩౦ నిమిషాలకు నిర్దేశము:***

“అగస్త్య ఋషిని రాజకీయ మార్పులు ప్రభావితం చేయుటకై కదిలింపుము. దాని తరువాత కార్యము మదన్ మోహన్ లాల్ కి అప్పగించ బడుతుంది. నా చేత ఇప్పుడే నా దృష్టి మోహన్లాల్ పై ఉన్నది, మార్పు చెందినది. వీడు క్లిష్టతలను సృష్టిస్తున్నాడు. నీవు

తగ్గింపుతో నిర్వహిస్తున్నావు. నాకు ఈ సామర్థ్యము లేకుంటే ఆ ప్రజలు నా సత్సంగాన్ని అంతం చేసి ఉండేవారు. నేను సంక్లిష్టతలను తీసి వేశాను. A1 విషయంలో నేను మెతక వైఖరి అవలంభిస్తున్నాను.

19 -10- 44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

ప్రస్తుతం నేను ఉత్తేజంగా ఉన్నాను. నేను ప్రియ రామచంద్రను ఇప్పుడే ఆదేశించాను. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా లో వెంటనే ధృవాధి-పతి స్థితిని జాగృతం చేయమని. అతని అభిప్రాయం ఏమైనా సరి అని ఋజువైనది. నేను రామేశ్వర్ ప్రసాద్ మిశ్రాను పిలిపించి అతన్ని పరిశీలించాను. అతడు ఇంకను ఆ హోదాకు తగిన స్థితి నిజంగా పొందలేదు, అతడు ఆశతో ఉండవచ్చును. నేను ప్రేమ వలన సరియైన అంచనా వేయలేదు. నేను నేడు ఎంతో ఉత్తేజంగా ఉన్నానంటే నేను నేనుగా ఉండలేక పోతున్నాను. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా ధృవాధి పతి హోదా పొంద బడ్డాడు. మదన్ మోహన్ లాల్ పారిషదు హోదాకు ఉద్ధరింప బడ్డాడు. వారు నా పేరు నిలబెట్టుదురు గాక! నాకు మరెవరు లభ్యం కానప్పుడు నేను నిస్సహాయుడిగా నా ఉత్సాహాన్ని ప్రియ రామచంద్ర లో చేప్పుకునేవాడిని.

ఇప్పుడు నేను ప్రశాంతంగా ఉన్నాను. ప్రియా రామచంద్ర హోదాగూర్చి నేను చెప్పే దానిని ఇప్పుడు వినుము. దానిని ఊహ గానీ భావన గానీ అంచనా వేయలేవు. అని అర్ధము. అతని హోదా నిన్న రాత్రి మరింత ఉద్ధరింపబడ డానికి విష్ణు శక్తి చేత అతడు గ్రహించగలిగాడు మరియు ఉప శక్తి అతని ఆదేశాలకు తగినట్లుగా పని చేయవలెనని ఆదేశించబడింది. ఇది నిన్న రాత్రి అతనికి అగస్త్య ఋషి చే వర్తమానం పంపబడినది. ప్రియ రామచంద్ర సరిగ్గా గ్రహించ గలిగాడు. నా ఉత్తేజానికి కారణ మేమంటే ప్రియ రామచంద్ర హోదా పరిశీలిస్తే నేను పూర్తిగా ఉత్సాహభరితంగా అవుతున్నాను. నిన్న రాత్రి నుండి నా స్థితికి అలాగే ఉన్నది. V1 నిన్న రాత్రి తొందరగ వెళ్లిపోవడంలో పొరపాటు చేశాడు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:*** “వంశవృక్షంలో ‘ఓం తత్సత్’ ఆరంభంలో వ్రాయబడాలి.”

20-10-1944:

**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:**నుండి 8.00 గంటలకు "బ్రిజ్ మోహన్ లాల్ ఒక నిర్దిష్టమైన సాధన ఆరంభించాడు. నీరాతలు ప్రకంపనలు సృష్టించాయి అతని శక్తి అవసరానికి తగినట్లుగా తీసి వేయబడినది."

21 -10 -1944:

పైన పేర్కొనబడిన నియమాలు పూజ్య శ్రీకృష్ణుడు భగవాడుచే నిర్దేశింపబడినవి, సాధనకు సంబంధించినవి. దైవాన్ని ఒకే ఒక్కడిగా భావించవలెను. నిరుపయోగమైన పూజా విధానాలు వదిలి వేయాలి. మత దురభిమానాన్ని తిరస్కరించాలి. దైవం మాత్రమే పూజకి అర్హుడు. అందుచే దైవం ఒక్కడు మాత్రమే ఆరాధింపబడాలి. గురువు గౌరవింపబడాలి ఇతరులకు ప్రయోజనకరములైన సూత్రములను అనుసరింపబడాలి. జీవితం ఎంత సరళంగా చేసుకోవాలంటే దానిని చూడగానే ప్రజలలో సద్భావన ముద్ర వేయాలి. నేను ఎల్లప్పుడూ ఇప్పటికి కూడా విగ్రహారాధనకు వ్యతిరేకుడడను. దాని స్థూలత్వం హృదయాన్ని చెడగొడుతుంది. దీక్ష సమయంలో దీని ప్రభావానికై ప్రతిజ్ఞ తీసుకోవాలి. అంతేకాకుండా కూడా ఈ నియమాలన్నీ సత్ప్రవర్తనకు చెందినవి, అవసరము. విగ్రహారాధన కఠినంగా నిషేధంపబడాలి. నజ్దా (అరేబియన్ పీఠభూమి) పారిషదుడు అతడు ఈ నూతన వ్యవస్థ లో చేరదలచుకుంటే అతడు కూడా ఈ నియమాలను సమ్మతించాలి ఉంటుంది. ***ఈ నూతన వ్యవస్థకు సహజ మార్గము అని పేరుపెట్టిన బాగుంటుందని నేను భావిస్తున్నాను. అందులో ఏ విధమైన మాయావి భూతముల మార్పులను నేను ఇచ్చగింపను. ఎందుకంటే అవి ప్రవృత్తులను తలక్రిందులు చేసి వర్గ భేదాన్ని వాదనలను తెస్తాయి. నామము విషయంలో మదన్మోహన్ మోహన్ లాల్ సూచించిన "సత్ పధ్ పంత్" కూడా బాగానే ఉన్నది. అయినప్పటికీ దానిని 'సహజ మార్గము' ఆ పేరు అలాగే ఉండనివ్వు మార్చవలసిన అవసరం లేదు..***

ప్రాణాహుతి విధానం మార్పు లేకుండా అలాగే ఉంటుంది. సాధన విషయంలో ఆయా వ్యక్తుల ప్రవృత్తుల అనుసరించే ప్రాచీన సంప్రదాయముల కనుగుణముగా మార్పులు ప్రవేశపెట్టవచ్చును. ఇది సరియైన సమయంలో తెలియ జేయబడుతుంది. ఈ విధమైన నూతన విధానాలు నేను ప్రియ రామచంద్రకు చెబుతూ ఉంటాను. ఎవరైనా ప్రత్యేక ప్రయోజనం సరి చేయడానికి ప్రత్యేక సాధన అవసరమైతే వారు రామచంద్రని సంప్రదింప వచ్చును. అలాంటి అపారమైన వ్యక్తి గూర్చి తగిన జాగ్రత్త తీసుకోకుంటే. ఎవరికి తెలుసు ఏమి సంభవిస్తుందో. నేను నిన్న రాత్రి ఏమి జరిగిందో మదన్ మోహన్ లాల్ కు చెపుతున్నాను. ప్రియ రామచంద్ర పరిశోధక ప్రవృత్తి కలవాడు కనుక నిన్న ఒక ఆలోచనతో నిమగ్నమయ్యాడు. పెక్కు సంఖ్యలో ఉన్న ఋషుల, మహర్షులను వారి ఆధ్యాత్మిక పదవినుండి దింపి వేయాలంటే తక్కువ శ్రమతో చేయగల ప్రభావితమైన విధానము ఏది ? అందుకే అతడు స్వప్నంలో నిన్న రాత్రి ఒక విధానాన్ని అవగాహన చేసుకున్నాడు. మరియు దానిని వెంటనే ప్రయోగించడం ఆరంభం చేశాడు. నేను వెంటనే విరుగుడు ప్రవేశపెట్టి హానిని తగ్గించాను. విధానము విలువైన గమనార్హమైనది మరియు చాలా ఏకైకము అయినా అది ప్రత్యేకమైనది మరియు ఖచ్చితముగా రహస్యమైనది.

<u>24- 10- 44:</u>

నేడు ఉదయం 10 గంటలకు V1 బ్రహ్మాండ మండలానికి తీసుకు రాబడి నాడు**. *సుగ్రాను పిండ దేశము అంటారు. కుబ్రాను బ్రహ్మాండముగాను ఉలియాను పర బ్రహ్మాండం అని పర్షియాలో పిలుస్తారు*.** దానికి ఆవల 'సత్ పథ్' ఆరంభమవుతుంది. పవిత్ర స్థితి. కుద్సా పుణ్య దశ 'సత్-పద్' నకు శిఖరము. నజ్దా పారిషదు నుండి ప్రత్యుత్తరానికి మూడు రోజులు నిరీక్షణగా కాలము అంగీకరించవచ్చని చెప్పవలెను. ఆధ్యాత్మిక హోదా తీసి వేసెడి నీ విధానము అత్యుత్తమ మైనది.

<u>సహజమార్గం విధానములో జిజ్ఞాసువులు అనుసరింప వలసిన మౌలిక సూత్రములు పూజ్య లాలాజీ నిర్దేశించారు.</u>

1) ఒకటి మన రంగములో గట్టి ప్రాముఖ్యత విశ్వాసముపై నిలిచి ఉన్నది. అదే ప్రథమ సోపానము. దానిని పరిపక్వత పరిపక్వము చేయుట ప్రతి సాధకుని కర్తవ్యము. ఇది లేకుండా సరియైన ప్రయోజనము పొందబడదు.

2) ఈ ప్రత్యేక విధానం తనకు శ్రేయస్సు చేకూర్చుతుందా లేదా అని ప్రతి సాధకుడు మొదట హృదయంలో నిశ్చయించుకోవాలి. మరియు ఇది అతనికి అనుభవం ద్వారా రుజువు అవుతుంది. అప్పుడు విశ్వాసాన్ని పరిపక్వం చేయడానికి దృష్టి కేంద్రీకృత మవుతుంది మరియు తన మార్గదర్శకుని యొక్క ఆజ్ఞలకు అనుగుణంగా నడుచు కొనుట కర్తవ్యంగా తలంపవలెను.

3) అభ్యాసులకు ఒక విషయం అవగాహన చేయబడాలి. వారికి చేయబడేది సమ్మోహనం కాదు. అది ప్రాణాహుతి ద్వారా 'అంతిమ సత్యము' నకు అనుసంధించేసే విధానము అని మరియు ఈ నూతన విధానంలో అదియే ప్రముఖ విషయము. సాధకుడు తన హృదయంలోబాగా నిశ్చయించుకుని మార్గదర్శి యెడల నమ్మకముతో వచ్చేంత వరకూ అతడు/ఆమెని ఆరంభించ అవసరము లేదు.

4) సత్ప్రవర్తన ప్రముఖ విషయం. మరియు బ్రహ్మచర్యము శీలము కూడా ఖచ్చితముగా అవసరమే. ఇది భక్తి మార్గము మరియు దానితో పాటు ఏమైనా పొందనీయండి.

<u>25 -10- 44:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***

"***<u>నన్ను నేను నీలో లయం చేసుకోవటం నేను తీసుకువచ్చినట్టిది ఇప్పటి వరకు ఏ పూర్వ గురువు తమ వారసత్వ-ప్రతినిధి విషయంలో చేయలేదు.</u>*** నీ చైతన్యము ఇంకా ముందుకు వెళ్ళినది. విషయం నిలకడతనం పొందినది. ఇంకా ముందుకు పోయే తీర్మానం ఏమంటే నీవు పూర్తిగా సంస్కారాల నుండి విముక్తం అయ్యేట్లు చేయడం మరియు భౌతిక జీవితం నిల బెట్టేందుకై విశ్వాన్ని నీ రూపంగా స్వీకరించడం. ఏమైనప్పటికీ ఈ విషయం నాకే అప్పగించబడినది. నేను నా పని గూర్చి ఆందోళన చెందుతున్నాను. నీ వయస్సు ఇప్పటికీ

పెద్దగా ఏమీలేదు. అయినప్పటికీ నేను భావితరాలకు సూచనగా గమనించుటకు ఒక విషయం చెబుతున్నాను. అదంతయు మాష్టరు యొక్క ప్రేమ, అద్భుతము. ఈనాటి వరకు భూమి పై ఇలాంటి ఉదాహరణ ఎన్నడూ లేదని నేను అర్థం చేసుకున్నాను."

మదన్మోహన్లాల్ నిర్దేశము:

నీ దశగూర్చి నీకు ఎఱుక లేదు. రామచంద్ర మినహాయించి నీది కూడా ఏకైక ఉదాహరణ. దీనికి రహస్యపు ముడి తరువాత తెరవబడుతుంది. దైవ కృపకు నీ జీవితము దీర్ఘకాలము ఉండుగాక! నేను నీకు చాలా శుభవార్త ఆనందకరమైనది తెచ్చాను. ఈ రోజునుండి రామచంద్ర ఎవరికి ప్రాణాహుతి ఇస్తారో వారు శ్రీ కృష్ణ భగవానుని అనుసంధించబడతారు! ఇది మొట్ట మొదటి సూత్రము అది రామచంద్రతో ఆరంభమవుతుంది. ఈ స్థితి ఒక విధమైన బూడిద ఆకుపచ్చ వర్ణము గచ్చకాయ రంగు లో ఉంటుంది. నేను మీ ఇద్దరూ ప్రయోజనం పొందాలని ఇష్టపడుతున్నాను. అందుకే మీకు ఆదేశాలిచ్చాను.

"రామచంద్ర స్థితి ఒక పరిణామ క్రమయుత పొందినది. దాని శిఖర స్థితి ఇంకను రాలేదు. అతనికి వచ్చే ఈ ప్రాణాహుతి ప్రసారము మూలం రహస్యంగా ఉంచబడింది! అతనిలో నా యొక్క మరియు శ్రీ కృష్ణ భగవానుని మిళితమైన అనుసంధానము ఆరంభమైనది."

నా జీవిత కాలంలో నేను నా ప్రతినిధులను నా వైపు తీసుకునే వాడిని. నేడు నేను రామచంద్రుని నావైపు తీసుకున్నాను. నా యొక్క ఈ విముక్త దశలో నేను నా వైపు తీసుకొనేట్లయితే  ఎవ్వరూ తట్టుకోలేరు. నా వైపుకు ఒక వ్యక్తిని స్వీకరించడం అనే దాని అర్థము ఏదో ఉన్నది దాని అర్థం నేను ప్రసాదించ కుండా ఉన్న సంపద ఏమీ లేదు నా వద్ద అతనికైయని అతడు నఖశిఖ పర్యంతము సౌభాగ్యముతో వరద రూపుడైనాడు. ఒకసారి నేను చెప్పాను అతని పాద ధూళి లో ప్రభావం ఉన్నది అని ఇప్పుడు నేను ఇలా చెప్ప వచ్చును ఆయన నడిచే దారిలోనిధూళితుర్పర్వతపు  కాలిన బూడిద  లక్షణాన్ని పొందుతుంది సామెత

వలె. (తుర్పర్వతంపైననేమోజస్ దివ్యజ్యోతి యొక్క దర్శనాన్ని పొందాడు. ఆజ్యోతిపర్వతాన్ని బూడిద అయ్యేలా కాల్చేశింది. మోజస్ ను అపస్మారక స్థితి లోనికి విసిరివేసింది).

'అతడు నడిచిన పాద ధూళి' 'అంతిమ సత్య' దర్శనాన్ని జాగృతం చేసే ప్రభావాన్ని కలిగి ఉంటుంది. దీని అర్థము అతని పాద ధూళి వ్యక్తుల కనులలోకి విసరమని కాదు. ఈ పోలిక 'పుణ్యత్వపు ఉద్దేశ్యము' ను వ్యక్తం చేయడానికి చెప్పబడింది.

రామచంద్ర ప్రియతమునిచే ఒక విధమైన ***నూతన ప్రాణాహుతి విధానము ఆరంభమవుతుందని అది గంగా-జముని అని పిలవబడుతుంది. అనగా నా యొక్క మరియు శ్రీకృష్ణ భగవానుని ప్రాణాహుతి యొక్క మిళితము.***

<u>26 -10- 44:</u>

రామచంద్ర ఒక అద్భుత పరిశోధన చేశాడు మరియు విషయాన్ని చాలా సులభం చేశాడు. కానీ ఈ కార్యము అతనిచే మాత్రమే సాధ్యపడుతుంది. విధానము సరియైనది మరియు ప్రజలు అత్యుత్తమ ప్రయోజనం పొందెదరు. అంతేకాక అది అనుసరించడంలో హానీ ఏమీ లేదు.

***నూతన విధానం ఎలా ఉంది ? మొట్ట మొదట పిండ దేశమందలి బిందువులు సంకల్పబలంతో నిర్మలీ కరణ చేయబడాలి. అప్పుడు అభ్యాసి ఎంత మేర తీసుకువెళ్ళాలో అంతవరకు బిందువులు, ప్రాంతములు బ్రహ్మాండ మండలానికి చెందినవి నిర్మలీ కరణ చేయ బడాలి. దాని తరువాత సహజ విధంగా పిండ మండలం వికసింప చేయబడాలి. అలాగే ముందు బిందువులు బ్రహ్మాండం మరియు దానికి ఆవలి వాటిని కూడా సహజ విధంగా వికసింపచేయాలి. ఒకే సమయంలో రెండింటి పైనా కేంద్రీకరిస్తే పిండ దేశపు మరియు తదుపరి దశలు పరిపూర్ణత్వం పక్కపక్కనే పొందుతాయి. ఈ విధానానికి తప్పక బ్రహ్మచర్యము అవసరం మరియు మెదడు తగినంత దృఢంగా ఉండాలి.***

**రెండవ పద్ధతి ఏమంటే అభ్యాసి యొక్క హృదయము మెదడుల దృఢత్వపుస్థితికి అనుగుణముగా బిందువులను వికసింప చేయడం. కానీ ఈ అంచనా ప్రతి వ్యక్తిలోనూ ఉండదు.**

**అందుకే ప్రతి వారు ఈ విధానాన్ని ఉపయోగించి ఆరంభింపలేరు. అది అతనికి అంటే రామచంద్రకు మాత్రమే చెల్లుతుంది.**

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు M1 కు రాత్రి 9.00 గంటలకు:***

నీవు ఎక్కువగా ఆందోళన పడుతున్నావు మరియు ఎవరైతే ఆధ్యాత్మికత లేకుండా చేయ బడతారో వారు వెంటనే దాని గూర్చి ఎఱుక లోకి వచ్చే పరిశోధన గూర్చి సాధ్యమవుతుందనే ఉద్దేశ్యానికి వచ్చావు. రామచంద్ర అలాంటిదే కనుగొన్నాడు. ఆధ్యాత్మిక స్థితి తీసి వేయబడకుండానే ప్రయోజనం నెరవేరుతుంది ***ఈ పద్ధతిలో. వ్యక్తి తన సంకల్పముచే ఆవల వ్యక్తుల ఆధ్యాత్మిక ప్రభావము ఎక్కడ ఉన్నదో అదే స్పందన లేక శబ్దము వరకైనా సరే దానిని ఆపివేయడం మరియు ఘనీభవింపచేయడం. ఇది ఆవల వ్యక్తి యొక్క అంతరగ స్థితిని రాతివలె మారుస్తుంది. అది ఎంత స్థూలము కావాలంటే అంత మేర చేయవచ్చును. ఈ పద్ధతి ఒక వ్యక్తికి గుణపాఠం నేర్పడానికి వినియోగించాలి.*** కానీ ఇది తప్ప మరో అవకాశం లేనప్పుడు ఇది అనుసరించాలి. ఈ క్షణమే రామచంద్ర ఒక సవరణ చేసాడు. అది నన్ను ఆనందంలో ఉప్పొంగేట్లు చేస్తుంది. దైవం అతనికి మరింత ఔన్నత్యం, హోదాను ప్రసాదించి నా నామం చిరస్థాయిగా నిలుపుగాక! ఆ సవరణ చాలా సహజమైనది మరియు అది నేను ఎక్కడో ఇంతకు ముందే చెప్పి ఉన్నాను! అది ***వ్యక్తి యొక్క ఎడమ వైపు ఘనీభవనం అయ్యేట్లుచేసి కుడివేపు శక్తి మరల తెరవడానికి వీలుగా నిలిపి ఉంచడం.*** ఇప్పుడు ఈ పద్ధతి పరిపూర్ణమైనది. అతడు ఈ విధానాన్ని - సహజ మార్గమును అంత సులభము చేశాడు. దానివలన చాలా సమయం రక్షింపబడినది. అయ్యో! కానీ సాధకులు ఏరీ !! సామర్థ్యాన్ని సృష్టించకుండా ఎవరైనా ఈ విధానాల ద్వారా శిక్షణ పొందితే అతడు లేక ఆమె దానిని ప్రశంశించ లేడు మరియు కేవలం మార్గదర్శి యొక్క శక్తి పైననే ముందుకు పోలేడు."

"నా భౌతిక దేహత్యాగం జరిగి 12 సంవత్సరాలు అయ్యింది. ఈ కాలంలో మన శిష్యులకు జరిగిన హాని దైవానికి లేక నా హృదయానికి మాత్రమే తెలుసు. కారణ మేమంటే నా జీవిత కాలంలో నా ఈ సూక్ష్మ శరీరం ప్రతి వారిలోనూ ఉండేది. అది వారి రక్షణకు హామీగా

ఉండేది. మరియు వారి ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడేది.  నా దేహత్యాగము తో నా తోసే నా సూక్ష్మ శరీరాలు  నా తో పాటే వెళ్ళిపోయాయి, మరియు వారు ఈ దీవెనల నుండి దూరమైపోయారు. అందుచే ఈ కాలంలో ఇష్టమైన వారు వారికి హాని కలిగించారు. వారికి ఏదో ఒక మార్గం పై అపమార్గ దర్శకత్వం చేశారు. వారిని నాకు దూరంగా ఉంచడానికి ప్రయత్నించారు. ఎప్పుడు అయితే ఆ కాలం అంతిమానికి వచ్చిందో సర్వశక్తి వంతమైన ప్రకృతి తన స్వీయతకు పరిపక్వం చెందినది. ***ఒక 'సమగ్ర సమర్థ' వ్యక్తి మరల రూపొందాడు. అతని సూక్ష్మ దేహము వారిలో ఇప్పుడు నెలకొని ఉన్నది మరియు అన్ని విధాలా వారి రక్షణ ధృవీకరించబడింది. అందుచే గురుదేవులు యొక్క నియంతృత గల 'అభౌతిక మధ్యవర్తిత్వము' యొక్క ఆవశ్యకము ఎల్లప్పుడూ అవసరము. మరియు 'అది' యే 'వారసత్వ-ప్రతినిధి' యొక్క అర్థం!***

గమనింపదగినది జరిగితే వ్యక్తి వెంటనే గురుదేవులు యొక్క దిశాత్మక సహసంబంధం (orientationనియుత) 'అభౌతిక మధ్యవర్తిత్వము'  వైపు కేంద్రీకరింపబడాలి.

<u>27 -10- 44:</u>

**<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>**

***నేను చాలా గమనార్హమైన ఒక విషయాన్ని చెబుతున్నాను. ఒకవేళ ఏదైనా సమయంలో కష్టమైన వివాదాలు వాదాలు ఎవరితో నైనా వస్తే అతడు నిజంగా పరిపూర్ణుడై ఉంటే అప్పుడు వ్యక్తి తనకు తానే నియుత మధ్యవర్తిలో లయం కావాలి. అప్పుడు నా స్వీయ శక్తియే దానంతటదే అది పని నిర్వహిస్తుంది. మార్గదర్శికి వారసత్వ-ప్రతినిధికి బేధమే లేదు.*** ఏదో ఒక రోజున నేను నీకు 'వాసు (VASU)'  నేనొక రోజు నీ గురించి ఏదో రూపములో వసువుగా నిన్ను సూచించితిని. ఇవి అన్నియు ప్రకృతి శక్తులు మరియు సౌర, అంతరిక్షపు పరిపాలకులు. వారిపై ఆధారపడి ఉన్నారు. అష్ట వసువులు ఉన్నారు. ఇప్పుడు నేను రామచంద్ర గూర్చి చెబుతున్నాను. అతడు వసువులను అదుపు చేస్తున్నాడు. సృష్టి ప్రారంభం నుండి ఇది అతనికి తప్ప మరెవరికీ ఇతవరకు ఇవ్వబడలేదు. ఇది చాలా గొప్ప రహస్యం!

నేను ప్రకటితం చేశాను! అతని 'నివాసం' ఎక్కడా లేక పోవడం నాకు కూడా ఆశ్చర్యకరంగా ఉన్నది. అడుగిడుతున్న కొలదీ ఇంకా ఇంకా ముందు ముందుకు పోతున్నది."

"నీకు ప్రవక్తల (Nabi-నాబి) వాళ్ళ సరసన స్థానము ఇవ్వబడినది. దేవదూత గాబ్రియేలు ఇదే సందేశాన్ని తీసుకువచ్చాడు. నీది శ్రీ కృష్ణుని తర్వాత రెండవ స్థానంగా ఉన్నది. ఇది ఆరంభము. ముగింపు ఇంకా దూరంగా ఉన్నది. దైవేచ్ఛ ఉంటే నా ప్రియతముడు ఇంకా ఉన్నత సౌభాగ్యము చే గౌరవింపబడాలి. నీ పలుకులు ఆదేశముల వలె పనిచేస్తాయి. ప్రవక్త హోదా మతాధికారిగా(ఇమాం) ఆరంభమవుతుంది. ఆ స్థితి దానికి ముందుగానే ఆరంభమవుతుంది. అది ప్రవక్తత్వస్థితి అని కూడా పిలవబడుతుంది. నేను ఆ స్థితిలో ఉన్నాను. నా జీవితకాలంలో ఆస్థితి వరకు అది నీకు బదిలీ చేశాను,

28 -10-44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము.***

"ఇప్పుడు రామచంద్రను అంతిమ తత్వంలో ఎక్కడ అతని నిజంధామము నెలకొని ఉన్నదో అక్కడకు అతని ఆరోహణను ఆపడం చాలా కష్టమైనది. అవగాహనకు ఒక ఉపాయం తోస్తున్నది. అలాంటి స్థితిని తలెత్తినప్పుడు - అతడు నాకు ప్రసారం చేయడం ఆరంభిస్తే నేను వెంటనే పరిస్థితిని అదుపు చేస్తాను. అతడు తన స్థితిని తగినంతగా రూపొందించాడు మరియు ఉధృతమైన విశాలత ఆరంభమైనది.

ఇప్పుడు నేను మీ - ఇద్దరికి - మదన్ మోహన్ లాల్ మరియు రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా లకు రామచంద్ర యొక్క దశ జన్మ కాలం నాటిది వెల్లడి చేస్తాను. అతనితో క్రిందకు వచ్చినది 'ఆ స్థితి' యొక్క 'అదే ప్రాణాహుతి'! 'ఈ స్థితి అంతిమ తత్వ'పు 'పవిత్రత మాత్రమే'! ఏ మాత్రము మాయ-స్పర్శ లేదు. అందులో జనన కాలంలో నేను కూడా 'దాని' – 'తత్-స్థితి' తోనే దిగి వచ్చాను!!.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు యొక్క నిర్దేశము***:

“కాన్పూరు యొక్క విధ్వంస అప్పుడు నీవు చుట్టుపైపుల అంతయు ఒక వృత్తాన్ని విసురుము. ఎవరు తప్పించుకునే వీలు లేకుండా! కాన్పూరు వద్ద బలి అయిన వారి రక్తము ఇప్పటికీ దాని ధ్వంసానికై పిలుస్తున్నది వారి చివరి క్షణాల్లోనూ తపన బాధ ఇప్పటికీ నా కనుల ముందు మెదలుతూ ఉన్నది. అలాంటి పవిత్ర స్థలాల్లో రక్తపాతము జరిగినది. రాజుల రక్తము కూడా అక్కడ నేలపారినది. మొత్తం ప్రపంచం నిర్వహణకే బాధ్యత వహించే వ్యక్తుల రక్తాన్ని వారు పారించారు.

ఒక నిర్దిష్టమైన దేవాలయం వద్ద జరిగిన సంఘటనల దృశ్యం నా కనుల ముందు తిరుగుతున్నది. తల్లులను, సోదరిలను కించ పరచటం బంధ విముక్తుడైనా నాకు రక్తాశ్రువులు తెప్పిస్తున్నాయి. అలాంటి క్రూరుల ఎడల విద్రోహుల కంటే కూడా ఎక్కువగా కఠిన పైఖరి అవలంబించాలి. ఆ జాతి తమలో ఇతరుల రక్తాన్ని త్రాగే అట్టి అణువులను కలిగి ఉన్నది. అందుచే పూర్తిగా శిథిల పరచబడి విధ్వంసం చేయబడాలి. ఆ జాతి యొక్క పతాకం యావత్ప్ర పంచములో ఎగురబడి తన ఆధ్యాత్మిక అమృతపు సిద్ధులతో మహనీయులైన వారిని ఉత్తములను ప్రసాదించినది. వారిలో పుణ్యత్వం ఎంత మేర వృద్ధి చెందిన దంటే వాయువు లోని ప్రతి అణువూ సుగంధాలను వెదజల్లేది. ఇప్పుడు దిగజారిపోయిన రోజు ఇక్కడ ఉన్నది! నీవు నీ ప్రేరణాత్మక దృష్టితో చూసినట్లయితే వీరిలోని ప్రతి కణము తమను నరకము పైపు లాగేట్లు చేసే స్థితితో నిండి ఉన్నది.”

ఒక గొప్ప రహస్యం నేను నీకు చెబుతున్నాను. ఏ వ్యక్తి యొక్క విషయంలో అయినా ఎవరి స్థితి ఏ మాత్రం అభివృద్ధికి సాధ్యపడే సూచన ఉండదో, ఎవరి చర్యలు వారిని నరకం పైపు తీసుకువెల్తూ ఉంటాయో దాని ప్రభావము  అతని పథకము నరకంలో వృద్ధి చెందడం ఆరంభమవుతుంది, అది అతని జీవిత కాలం లోనే!

“బృందావనం కార్యము మదన్ మోహన్ లాల్ కి అప్పగింపబడాలి.  ఆతను పూర్తి బలంతో పని చేయాలి. మంచి వారు మరియు దైవారాధకులను మినహాయించి మిగిలిన వారి

నుండి జీవత్వాన్ని రామేశ్వర్ ప్రసాదు మిశ్రా తీసి వేయాలి. P యొక్క పని నీవు మదన్ మోహన్ లాల్ కలిసి చేయాలి.”

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు లాలాజీ ఆదేశము</u>***:

“HG ఆలయాన్ని నేడే విధ్వంసము చేయుము. ఇప్పుడే ఒక సంఘటన జరగకుండా ఆపడబడినది. అక్కడ ఒక పవిత్ర స్త్రీ అక్కడకు చేరడం సంభవించినది. ఆమె శరీరాన్ని, శీలాన్ని దోచుకునే ప్రయత్నం జరిగినది. ఆమె వెంటనే దైవాన్ని తన గౌరవం కాపాడమని ప్రార్థించినది. ప్రకృతి వెంటనే కోరుకున్నది. ఆమెకు ఏ హానీ జరగలేదు. ఆమె ఒక అంగవికలుని భార్య. అతడు ఆమెను రక్షింప లేకపోతున్నాడు. ఈ పని దీని కన్ననూ ముఖ్యమైనది. ఆ ఆలయం తగలబడి పోవాలి. ‘నీ ప్రస్తుత దశ’ యొక్క ప్రత్యేక శక్తులను వినియోగించాలి. ఈ రాత్రి అంతయు నీవు మేల్కొనాల్సి వచ్చినా ఈ పని ఆపవద్దు. నేను మరో ఆదేశం ఇచ్చేవరకు. ఈ పని ఆపకుండా కొనసాగించు. మరియు నేను ఈ పని నీకు మాత్రమే అప్పగించాను. మిగతా పనులన్నీ పక్కకు పెట్టుము. మరొకటి అవసరం. ఆ స్త్రీ యొక్క శీలం దోచుకొనుటకై పథకం వేసిన ఆ గుంపు వారి గృహాలు తేజస్సు లేకుండా ఉదయాని కల్లా చేయ బడాలి. వారి వంశ వృక్షాలు అంతం కావాలి.

<u>29 -10 -44:</u>

“నేను నీకు శక్తులు ప్రసాదించినది వాటిని గ్రహించిన తర్వాత ఊరకనే కూర్చుని ఉండడానికి కాదు. ఇవి అవసరమైనప్పుడు వినియోగించాలి. వ్యక్తికి తనలో అసూయ స్వార్థాలు ఎప్పుడు తలెత్తే ప్రసక్తి లేదో అప్పుడు అతడు విముక్తుడు. దానిని సృష్టించ డానికి చాలా సమయం పడుతుంది. భావన చేసి చూస్తే అందరూ ‘ఒకే శక్తి’ని కలిగి ఉన్నారు. అదియే వారి చైతన్యాలను సృష్టిస్తున్నది. రకరకాల కాలములలో ఉన్న సాంప్రదాయమును గౌరవించాలి, అనుసరించాలి. ఈ విషయం నాలో అత్యున్నతంగా ఉన్నది. శ్రీ కృష్ణ భగవానుడు ‘అసలు అంతిమ సత్యము’ యొక్క ప్రవాహమై ఉన్నారు.

గంగా జముని ప్రాణాహుతి అని పేర్కొనడం లో నా ఉద్దేశ్యము రెండు మూలకములూ మిళితముగా వెళుతున్న వనియూ లేక నీవు 'నా మరియు ఆయన - శ్రీ కృష్ణ ప్రభువు ప్రవాహములు' మిళితమై ఉంటాయి అని అనవచ్చు. ప్రపంచమంతయు నీతో తేజ మయం అవుతుంది. దాని ప్రశంస ప్రజలను నీ భౌతిక దేహత్యాగం తర్వాత చేరుతుంది."

"మధురలో యమునా నది ఊట నీవు ఎక్కడైనా ఆపదలుచుకుంటే అగస్త్య ముని నుండి సహాయం తీసుకో. 'ప్రేమ అనగా గురుదేవులుచే ఆదేశించబడిన దేనినైనా వెంటనే నిర్వర్తించుటకు తనంత తానే మొగ్గు చూపే మనస్తత్వము కలిగి ఉండటం.' అంటే ఆ ఆదేశాన్ని పాటించడంలో ఏ మాత్రం సంకోచం లేకుండా ఉండటం. మధుర వద్ద నీ రహస్యము పూజారులకు బహిర్గతమైనది మరియు వారు నిన్ను వ్యతిరేకిస్తే అప్పుడు 'శ్రీ కృష్ణభగవానుని సుదర్శన చక్రముతో సహా పిలుచుటకు ప్రార్ధన చేయుము'!!"

**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు ఆశ్చర్యార్ధకంతో M1 కు నిర్దేశం:** "నా వివేకం చూడండి. నా వాళ్ళను అనగా M1 మరియు R2 లను 'దివ్య కృప లో' చేర్చాను !"

30-10-1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశం***:

"ఈనాడు ఉదయం తొమ్మిది గంటల 45 నిమిషాలకు K2 బ్రహ్మాడ మండలంలో పరిపూర్ణుడై నాడు మరియు ప్రియ రామచంద్ర అతణ్ణి పర-బ్రహ్మాండడ మండలం వరకు తీసుకుని వేళ్ళడు. ఇప్పుడు అతని యాత్రా స్థలము ఆ మండలపు ఆధ్యాత్మిక సామ్రాజ్యము. నేను నీ కన్నా – అనగా రామచంద్ర కన్నా తగిన 'పాత్ర' ను చూడలేదు. అలాంటి మహానీయుల నుండి ప్రాణాహుతిని మరియు నిన్న రాత్రి నీకు ఇచ్చిన అలాంటి 'దశ' జీర్ణం చేసుకోవడం నీవు కనుక చేశావు! ఒక సామెత చెప్పినట్లుగా 'ఒక సారి కూడా త్రేన్చకుండా జీర్ణం చేసుకున్నావు దానిని'. అది ఎంతగా చొచ్చుకుపోయిన దంటే ఏమాత్రము దాని లేశము కూడా ఎక్కడా వదలలేదు. ప్రియ మదన్ మోహన్ లాల్ ఆ సమయంలో నాకు ప్రియ రామచంద్ర 'పాత్ర సామర్థ్యము' చూడాలని (ఉత్సు హము) నాకు కోరిక కలిగింది. నేను అతణ్ణి

15 నిమిషాలపాటు ఏకధాటిగా నింపుతున్నాను. కాని అతని పాత్ర నిండే సూచన ఏమీ కనబడుట లేదు.

నేను పూర్తి విశ్వాసం తో చెప్పగలను అదే మరెవరైనా అయితే అందులో సగం సమయం లో సైనా నా నుండి వెళ్లిన అంత ఉధృత ప్రసారమునకు గుండె పగిలి మూక్కలయ్యేది. కానీ అతను అటువంటి అనూహ్యమైన ప్రాణాహుతిని తీసుకుని  కూడా దాదాపుగా ఎఱుక లేకుండా ఉన్నాడు. అది అతనికి మామూలుగా ఉండే సత్సంగములోని దాని వలె ఏదో తేలికగా ఉన్నది. ఈ పాత్రను నింపడం నా అదుపులో లేదు!  దైవం అతనికి ఇంకా ఉన్నత హోదాను ప్రసాదించుగాక!

ఉదయం నేను శ్రీ కృష్ణ భగవానుని నుండి  ఏడు నిమిషాలు అతనికి ప్రానాహుతిని ఏర్పాటు చేసాను. కాని అతని పాత్ర ఎప్పటికీ నింపబడలేదు.

ప్రాణాహుతి ఇచ్చేటప్పుడు  పూజ్య శ్రీ కృష్ణ భగవానుల వ్యాఖ్య "ఈ పాత్ర నీ గురుదేవులుచే రూపొందింప బడినది. దానిని నింపుట కష్టం !"

<u>**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నుండి నిర్దేశము:**</u>

"వివిధ వ్యక్తుల నుండి రామచంద్రచే  తీసి వేయబడినది ఇక్కడ భద్ర పరచబడినది. ఎవరికైనా అది తిరిగి ఇవ్వవలెనని అంటే అది నా నుండి జరుగవలెను. అంటే నేను ఆ వ్యక్తి యొక్క స్థితి హద్దువరకు కొత్తగా నింపాలి.

<u>**అభ్యసి యొక్క హృదయ చైతన్యము వృప్తి చెందించేలా చేయటానికి విధానము ఇది:**</u>

***మొదట అభ్యాసి గ్రహించ గలిగిన దాని కన్నా కాస్త ఎక్కువగా ప్రాణాహుతిని ఇవ్వాలి. అది ఇమిడే విధంగా చూడాలి. మరియు ఈ విధానం అలా అలా కొనసాగించాలి. హృదయనికి ఉన్నత సామర్థ్యము సృష్టించే వరకు. అలాగే కొన్నిసార్లు దశ సామర్థ్యం కన్నా ఎక్కువగా పెంపొందించినప్పుడు దానిని ఇముడ్చు కోవడంలో కూడా సాయం అవసరం. ఏ***

***విషయంలోనూ హృదయం పై ఒత్తిడి ఉండరాదు లేకుంటే అభ్యాసి యొక్క ధైర్యము సన్నగిల్లుతుంది.***

మధుర వద్ద యమునా నది తీరం పొడవునా 6 లేక 4 మైళ్ళు వరకు తేజోమయంచేయము. ఆ ప్రాంతమంతయు నీ పాద స్పర్శ పొందితే ఉత్తమము. బృందావనం వద్ద కూడా నీ పని ఇదియే. అది చాలా పవిత్ర స్థలము. పూజారులు దానిని చెడగొట్టారు. వారి సంపూర్ణ ధ్వంసముతో మొదలుపెట్టు. నీవు అక్కడి నుండి తెచ్చే పనిని ఇంటి వద్ద కూడా కొనసాగింపుము. బృందావనము వద్ద యమునా నది దృశ్యం నా దృష్టిలో ఉన్నది అదే ఇంకనూ ప్రభావాన్ని నిలుపుకొని ఉన్నది. ఎందుకంటే అది సామాన్య ప్రజలు చేరగలిగే ప్రాంతం కాదు, మధురవలె. H4 యొక్క సోదరుడు తన భౌతిక దేహాన్ని వదలిన చోట ఏదైనా ఆదేశం స్వీకరింపబడే అవకాశం ఉంది. అతడు ప్రభువు శ్రీ కృష్ణుని ఉత్సాహపు మత్తులో మరణించాడు.

***<u>పూజ్య గురుదేవులు నిర్దేశము కొనసాగుతూ</u>***: ఇలా అన్నారు:

"ఇచట అద్భుత పరిశోధన ఉన్నది. హృదయానికి ప్రతి బిందువు తోను అనుసంధానం ఉంది. అది అత్యున్నత బిందువు (ధుర) వరకు తీసుకు పోయే ద్వారము. ఈ భావనను దృష్టిలో పెట్టుకుని ప్రియ రామచంద్ర ఒక అద్భుత పరిశోధన తెచ్చాడు. అన్ని కష్టాలు ఇప్పుడు చాలా సులభం చేయబడ్డాయి. పతనానికి అవకాశం ఇప్పుడు సన్నగిల్లింది. అడ్డంకులు ఆకర్షణలు పట్టుకుని తొలగించ బడ్డాయి.

విధానం ఇది: ***హృదయానికి ప్రాణాహుతి ప్రసారం చేసేటప్పుడు బ్రహ్మాండ మరియు పరబ్రహ్మాండ ప్రాంతములు కూడా జాగృతం అవుతున్నాయి అనే భావన చేయాలి. హృదయపు అత్యున్నత పరిమితి వరకు ఇది చేరుతుంది. ఏ బిందువు లేక మండలపు సూక్ష్మత్వాన్ని భావనలో తీసుకున్నామో అది చిగురిస్తుంది. మరియు మార్గము స్పష్టమవుతుంది. ఉదాహరణకు బ్రహ్మాండ మండలము తెరువబడ వలననే భావన తీసుకుంటే భావన ఆ పరిమితి వరకు చేరుతుంది. దానికి క్రింద ఉన్న అన్ని బిందువులపై తేజస్సు ప్రసరింపచేస్తుంది***

***మరియు ఇది ఎప్పుడూ మార్గాన్ని సుగమం చేస్తుంది. ప్రతి శిక్షకుడు ప్రధమ పేజీలో వ్రాయవలసిన విధానము ఇది.*** ఈ విధానం అభ్యాసీని ఉన్నత బిందువు వరకు తీసుకు వెళుతుంది. మరియు దానికి ముందు ఉన్న విధానం నా పరిశోధన. రహస్యంగా ఉంచబడింది. రామచంద్ర దానిని అవగాహన చేసుకున్నాడు. కాని నేను దానిని పరిపూర్ణంగా వెల్లడి కావడానికి సమ్మతింపలేదు. ఎందుకంటే అతడు దానిని అందరికి వ్యక్తం చేయకుండా ఉండటానికి. అది ప్రతి బిందువు పూర్తిగా వికసించడానికి ఉపయోగపడే విధానము. దానిని ఉపయోగించే వ్యక్తి ఒక నిశ్చయమైన భావన చేయాలి. తన హృదయంలో స్థిర బిందువు ఆవల జాగృతం జరగకుండా చూడాలి. శిక్షకుని చేరిక పరిమితి వరకు అది సాయం చేస్తుంది. రామచంద్ర ఎలా 'కూర్చ' పడ్డాడో అదంతా  నా కార్యమే కాకుండా అతని కృషి కూడా ఉన్నది. నాకు ఒక ప్రత్యేకత - సామర్థ్యం ఉన్నది. నేను పనిని పూర్తిచేయుటకు జాగృదావస్థ నుండి స్వప్న అవస్థకు వరకు తీసుకు వెళ్లే వాడిని. జాగ్రదావస్థలో నేను పూర్తి చేయలేని దానిని స్వప్నావస్థలో ముగించే వాడిని.

<u>31- 10- 44</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** ఈనాడు ఉదయం 9:25 కి K2 పరబ్రహ్మాండ మండలం పూర్తి యాత్ర అయ్యేట్లు చేయబడ్డాడు మరియు అతని ప్రార్ధనా పూరిత అణకువ (ఇబిద్ద్) బిందువు తెరవబడినది. ఉదయము 10.35 నిమిషములకు దానికి ఆవల ఉన్న  బిందువు ప్రేరేపింప బడినది మరియు ఉదయము 10.50 గంటలకు ప్రత్యేక పనికి అనుజ్ఞ ఇవ్వబడినది. ఉదయం 11.55 నిమిషాలకు అతనికి ధృవ హోదా పసాదింపబడినది. దైవం అతనికి శ్రేయస్సును ప్రసాదించు గాక.

నజ్జా పారిషదుడు తన ఆధ్యాత్మిక స్థితి అంతయు తీసి వేయబడి నాడు. అది అతని మత దురభిమానము ఫలితమే. అతడు ఈనాడు చూస్తున్నాడు. K2 ఆడవారితో కలిసిమెలిసి ఉండటాన్ని మానివేయమని చెప్పబడ్డాడు. ఎవరైనా శిక్షణకు అతని వద్దకు వస్తే అతడు నాతో ధృవీకరించు కోవాలి. దీక్ష ఇవ్వవచ్చునా  లేదా అని నా పలుకులు అతనిని చేరకపోతే అతడు

ప్రియ రామచంద్రను  అడగాలి. చిల్లర వ్యక్తులతో సంస్థను నింపవలసిన పనిలేదు. ఇదే ఆదేశము రామేశ్వర ప్రసాదు మిశ్రా కు కూడా వర్తిస్తుంది. నేను ఇది అధికారము ఉన్న అందరికీ చెప్తున్నాను.

01-11-1944:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశం*** ఉదయం 11:35 నిమిషములకు. మధుర కార్యము నాకు  రామచంద్రను స్వేచ్ఛగా వదలమని పూజ్య  శ్రీ కృష్ణ భగవానులు అడుగుతున్నారు. ఆ పనికి అవసరమైన అన్ని శక్తులు నేను అతనికి బదిలీ చేశాను.

"మండన మిశ్రుని భార్యకు ఆదిశంకరాచార్య వలన జరిగిన ద్రోహం మరొకరికి జరగలేదు. అతడు ఎన్నడూ ఆ పాపము నుండి విముక్తుడు గాలేడు. ఆమె ఒక గృహిణి. తన భర్త ఎడల పరిపూర్ణమైన విశ్వాసం గల స్త్రీ. తన విధి నిర్వహణలో  స్థిర సంకల్ప చిత్తురాలు. ఆమెతో చర్చించిన తర్వాత శంకరాచర్య ఆడవారికి విద్యను నిషేధించాడు. ఇది హిందువులు తరువాత తరాల వారికి అప మార్గదర్శక మైంది. తల్లులు తమ పిల్లలకు సరిగా విద్య నేర్పలేక పోయారు. ఈ పాప భారం అంతా అతని మెడకు  ఇంకా చుట్టుకునే ఉంది. అతడు ఒక జాతికి చెందిన మానవాళి అందరిని హత్య చేశాడు. భావితరాల భవిష్యత్తు ద్వారాలు మూసి వేశాడు. అతడు స్థాపించిన మత విధానము అతని స్వంత నిర్మాణమే!  దానికి ప్రకృతిలో ఎక్కడ ఆధిపత్యము లేదు. ఒక విధంగా వర్ణ గుణము ప్రకృతి గుణాన్ని వ్యతిరేకించింది. దానికి ప్రతిబింబము తన స్వీయ దేహముపై వర్ణమయం అవుతుంది. అది వర్ణ రాహిత్యానికి హానికరము. అతడు తన సంకల్ప శక్తి ని ఆమె - మండన మిశ్రుని భార్య పతనానికి వినియోగించాడు. కానీ అతడు ఆమెకు ఏ హానీ చేయలేక పోయాడు. హిందు జాతి యొక్క కిరీటపు స్థితి ఇది ఎవరైనా వారిపై నోరు తెరిస్తే వ్యతిరేకంగా వారు భయంకరంగా మారిపోతారు. కాషాయ వస్త్రాలు వాటికి అవే మంచివి. శంకరాచార్య  బ్రహ్మచర్యం అవలంబించాడు నిస్సందేహంగా. మరియు అతడు బాగా చదువుకున్నవాడు కూడా. కానీ అతడు ఆధ్యాత్మిక సంపద లేని వాడు. మండన మిశ్రుని భార్య ముక్తి దశకు తే బడినది మరియు అతడికి దాని

గురించి తెలియదు. ఇంతకంటే ఎక్కువ వెల్లడి చేయమని నన్ను బలవంతం చేయకు. నిజమైన సేవ ఆర్యసమాజ స్థాపకుడు స్వామి దయానంద చే చేయబడినది. కానీ అతని జీవితం దీర్ఘ కాలం కొనసాగలేదు మరియు అతని పథకం అంతా అతని హృదయం తోసే వెళ్ళిపోయింది. అతడు మరణించి నప్పుడు అతని పథకము సరిగా ప్రకటితము కాలేదు.

శంకరాచార్య పవిత్ర గ్రంథాలలో మార్పులు చేర్పులు కూడా చేశాడు. నేను ఎలాగూ నీ జ్ఞానము పెంచడానికి చెబుతున్నాను. బాలగంగాధర తిలక్ గ్రహించినంత మేర శంకరాచార్య గీతా సారము  గ్రహించ లేక పోయాడు. భగవద్గీత పై వ్యాఖ్యానలలో శంకరాచార్య, బాల గంగాధర తిలక్ వి బాగా ప్రాచుర్యము. శంకరాచార్య బాల గంగాధర తిలక్ కంటే ఎక్కువగా ప్రాచీన గ్రంథాన్ని గ్రహించే సామర్థ్యం కలిగి లేడు. అతడు గ్రంథాలలో చేర్చిన ఉపాఖ్యానాలు ఎలాంటివంటే అవి తన జాతి వారి హోదాను పెంపొందింప చేసేది. జాతి అనడంలో నా ఉద్దేశ్యం హిందూ జాతి అని కాదు. అతడు జన్మించిన కులం. సన్యాసుల సమర్థంగా ఉండుట అనేది అరుదు మరియు అరుదైన వారిలో కూడా అది వారి వ్యక్తిగత సంస్కారం, సామర్థ్యము లపై ఆధారపడి ఉన్నది. దీనికి కారణము ఏ పునాది పై ఈ సన్యాసాశ్రమము నెలకొని ఉన్నది అది బలహీనమైనది. ఉదాహరణకు ఇసుకను అద్దుడు కాగితము తో చుట్టి  దాని పై భవంతి నిర్మించవచ్చును. భవంతి యొక్క లోపము అద్దుడు కాగితం వలన పైకి దాచబడుతుంది.

శంకరాచార్య రచించిన పేటి పైనా నీవు ఆధారపడ వలదని నేను నిన్ను ఆదేశిస్తున్నాను. అవి సరియైనవి అయినా సరే. ఎందుకంటే సంస్కృతం భాష నీకు సరిగ్గా రాదు కనుక. నీవు తప్పు ఒప్పు సరిగ్గా నిర్ణయించలేవు. అంతేకాక బ్రహ్మవిద్యలో నైపుణ్యం సంపాదించాలంటే సంస్కృత పాండిత్యము అవసరం లేదు. ఇప్పటికే నా ఉదాహరణ ఉంది. దీని అర్థము సంస్కృతము చదవరాదని కాదు. పూర్ణ వాక్యము యొక్క అర్థమేమంటే పైన చెప్పినది ఒక వ్యక్తి సంస్కృతం చదవలేకపోవడం చేత బ్రహ్మ విద్యను కోల్పోవ నవసరం లేదు అని. ప్రార్థన సంబంధించి నంత వరకు అది ఆ కాలములో ఉన్న భాష అయి ఉంటే చాలు. అవసరమైనది సరియైన భక్తి భావన! అది సమ్మతించబడేట్లు ఉండాలి.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

ప్రకృతి లో రెండు సూత్రములు ఉన్నవి. ఒకటి ధనాత్మకం మరియు రెండవది ఋణాత్మకం. ఋణాత్మక మనేది బహిర్గతం లేక తొలగింపుకు గుర్తు. ఎప్పుడు చీము, పాపము, అధర్మము వృద్ధి చెందుతుందో., అది ఈ 'శక్తి' చేత తొలగింపబడుతుంది. ధనాత్మకం అనేది కోల్పోయిన దానిని పూరించడం. సృష్టి ఆరంభం నుండి ఈ రెండు సూత్రములు పని చేస్తూనే ఉన్నాయి. నిజంగా ఏదైతే లోటుగా ఉంటున్నదో అది భక్తులచే పూరింప బడుతున్నది. మరియు ఏదైతే అతిగా ఉన్నదో అది కూడా వారి చేతనే సమాన స్థాయికి తేబడుతున్నది. ప్రకృతికి కాళ్లు చేతులు లేవు. అది నిరంతరం కొనసాగే యంత్రము. నీవు అనగా 'అంతిమ తత్త్వానికి' అంకితమైన వాళ్ళు మాత్రమే దానిని ప్రకృతి యంత్రాన్ని బలహీన మొనర్చినా లేక ధృఢ పరచినా చేసేది. ప్రకృతి యంత్రాంగం ఎప్పుడు ధృఢంగా ఉంటుందో ఆ కాలాన్ని స్వర్ణయుగం అంటారు. ఈ యంత్రాంగము ఎంత మేర బలహీన మవుతుందో ఆ కాలములు అంతగా పతనం చెందుతాయి. సత్య, త్రేతా, ద్వాపర, కలి యుగములు అన్నియు కూడా ప్రకృతి యంత్రాంగము యొక్క ధృడ – బలహీనతలను అనుసరించి ధర్మాలను అనుసరించి చేసిన కాల విభజన లే! వర్తమానకాలంలో ఈ యంత్రము చాలా వదులుగా పనిచేస్తున్నది. దాని వివిధ అంగాలు చాలా బలహీనమైన పోయాయి. అందుచే ప్రకృతి దృష్టి ఈ వైపుకు కేంద్రీకృతమైనది. ఫలితము స్పష్టము. ప్రకృతిలో నిజానికి ఏది రహస్యము లేదు. అది చాలా సరళమైనది. పూజ్య గురుదేవులు పరిపూర్ణత యే దానికి ఋజువైనట్టిది. గురుదేవులు సేవకునిలో సంబంధిత అసలు స్థితి పరిశీలన చేసి గ్రహించే సామర్థ్యము కలిగి ఉండడమే అవసరమైన షరతు. నీ సత్సంగములో ఏ ఇబ్బందులు ఉన్నా అవన్నీ ఇక్కడ నుండే అనగా రామచంద్ర ద్వారా పరిష్కరింప పడతాయని నీ క్రింద ఉన్న దృవ అధిపతికి ఆదేశం పంపు. మరియు ఇచ్చిన ప్రతి ఆదేశము 'దైవ' ఆదేశముగా స్వీకరించి నిర్వర్తింప వలెను.

***ప్రియ రామచంద్ర నాకు ఒక విధానము సూచించాడు.*** అది ఎంతో సూక్ష్మం గా ఉంది. అది ప్రాణాహుతి లో హెచ్చు తగ్గుల వల్ల ఉత్పన్నమయ్యే పెక్కు సమస్యలకు పరిష్కారం తెచ్చినది. ధృవ అధిపతికి లేక అత్యుత్తమ దశ పొందిన వ్యక్తి జిజ్ఞాసి సామర్థ్యము కంటే ఎక్కువగా ప్రసాదింపబడిన ప్రాణాహుతి రామచంద్రకు బదిలీ అవ్వాలనే భావన చేసుకోవాలి. మరియు అది, సరిగ్గా ప్రసాదించబడినది, సాధకునికి కొద్దికొద్దిగా చొప్పున మొత్తం ఇముడ్చు కోవడం అవుతున్నది మరియు గ్రహింప బడుతున్నది. ఈ రెండు భావనలు కలిసి మెలిసి ఉండాలి. ప్రతి ధ్రువుడు సునిశితత్వం పెంచు కోవడానికి ప్రయత్నించాలి. నేను ఈ ప్రేరణాత్మక అంతర్దృష్టికి ఆనందంతో పొంగిపోయాను. రామచంద్ర సూచించిన ఇదే విధాంగా ఉంటుంది.

నజ్గా పారిషదుని ఆధ్యాత్మిక దశ తీసి వేయడంతో పాటు ఆ పారిషదుడు ఏ 'మహనీయ అస్థిత్వము' తో అనుసంధింపబడి ఉన్నాడో దానికి గ్రహింపగలిగే శక్తి కూడా ఉన్నది. ప్రియ రామచంద్ర ఏమైతే సూచించాడు అది అతడు పెంపొందించాడు కూడా. ఈ విషయం పరిపూర్ణమైనది ఖచ్చిత మైనది మరియు ఏకమైనది కూడా. ఎక్కడ పారిషదు దశ తెరవబడినది మరియు అతని గురుదేవులు తో అనుసంధానం స్థిర పరచు కొనడం వలన దానంతటదే కావాల్సిన ఫలితం పొందబడుతుంది.

<u>2 -11 - 44</u>

మధుర కార్యములో తేలిక పనిని రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా కి అప్పగించేట్లుగా పనిని విభజించుకుని ఏదైనా భారమైన కార్యంలో సహాయం అవసరమైతే రామేశ్వర్ ప్రసాదు మిశ్రాకు దానికి సంబంధించిన శక్తి ఇచ్చిమరల పనిపూర్తి అయిన తరువాత శక్తిని తీసివేయుము. జుమ్మా మసీదు పనిని మొదలు M1 కి అప్పగించి మరియు అతడు ఆ పనిలో నిమగ్నమైనట్లు గా ఉండమని ఆదేశించుము. నేను మధుర పనితో అవిశ్రాంతంగా ఉంటాను. ఇక మిగతా పని విషయంలో వృద్ధి చెందుతున్న కొలదీ ఆయా సమయాల్లో అవసరమైన దానిబట్టి నేను చెబుతూ ఉంటాను. మధుర అంతా తేజోమయం చేయము. బృందావనంలో అంతగా పని లేదు. బాగా పెద్ద పని మధుర పట్టణంలో ఉన్నది. నందగావ్ మొదలగు వాటి

గూర్చి విజ్ఞప్తి నీతోపాటు తీసుకువెళ్ళుము మరియు ఏఏ ఆదేశాలు ఇవ్వబడతాయో అవి అందులో వ్రాయము. యమునా నదీ ప్రవాహాన్ని మార్చడం అవసరమయ్యేట్టు గానే ఉన్నది. రైల్వే బ్రిడ్జికి దగ్గర లో వేడి నీటి బుగ్గ నది నుండి ఆవిర్భవించి ఉన్నది. ఎప్పుడు నీవు ఒక పని పూర్తి చేస్తావో అప్పుడు మరో పని చేపట్టినా నీ ఆరోగ్యం గూర్చి జాగ్రత్త వహింపుము. మొత్తం పని ఒక్కరోజులోనే పూర్తి చేసి శరీరానికి కష్టం కలిగించాల్సిన అవసరం లేదు. నీకు సరిపడా సమయం ఉన్నది. నీవు ఒకటి లేక రెండు భవంతులు ధ్వంసం చేసి తిరిగి వస్తే నేను సంతోషిస్తాను. రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా కూడా ఇందులో పాల్గొనవచ్చును. అతడిని కొద్దిగా పదను ఎక్కించు. నీవు ఏ భవంతి పైన అయినా సరే ఆరు గంటలు ఏకాగ్రంగా చూస్తే అది నిలవ జాలదు. నీకు ప్రతి అడుగులోనూ తేజం అందుతుంది. పరిసరాలలో కార్యము ముగించుకున్న తర్వాతనే మధురలోకి అడుగిడాలనే నీ ఆలోచన సరియైనది !

<u>3 -11- 44</u>:

ఇప్పుడే నేను ఒక పని చేశాను. దానిని తెలుసుకుంటే అత్యున్నత స్థితి సాధించిన పెద్ద ఋషులు కూడా ఆశ్చర్య పోతారు. ఇంతకాలం వారు దానిని చేయడం అసాధ్యం అనుకున్నారు. అది ఎలాంటి పద్ధతి అనగా దానిని ఎవ్వరూ తమ శిష్యుని విషయంలో ఎన్నడూ ఉపయోగించలేదు. దానిని చేసే సమర్థత ఎవరికీ లేదు. అది చివర విషయం. నేను అసాధ్యమైన దానిని సాధ్యమైన పరిమితుల్లోకి తీసుకు వచ్చాను. అందరు తమను తాము 'అంతిమానికి' కేంద్రీకరిస్తారు. నేను 'అంతిమ తత్త్వం' పరిపూర్ణ శక్తి/బలంతో 'అతని' వైపు అనగా రామచంద్ర వైపు ఒక కేంద్రీకరించునట్లు చేశాను. మదన్ మోహన్ లాల్ కూడా మేలు పొందాడు. ఈ విషయం వర్ణించడానికి గానీ వినడానికి గానీ కష్టమైనది మరియు అది ఒక ప్రత్యేకమైన, ఏకైక విధానం మరియు నేను మాత్రమే దానితో అలవరచ బడి ఉన్నాను! నా విముక్త దశలో కూడా నేను రామచంద్ర ప్రేమ వలన జనించిన అశాంతిని నా హృదయపు స్థితి ని నేను అనుభూతి చెందుతున్నాను. నా యొక్క మరియు అతని ప్రేమ యొక్క ఉదాహరణలు లభ్యం కావు. మధుర కార్యరంగం సిద్ధమైనది రేపే ప్రయాణం ఆరంభం కావాలి.

రాత్రి ఎనిమిది గంటలకు:

మధుర వద్ద రంగము పరిపూర్ణంగా సిద్ధమైనది. ఇప్పుడిక ఆలస్యం చేయడం అవసరం లేదు. శ్రీ కృష్ణ భగవానుడు తనకు తానే ఆదేశాలు ఇచ్చారు. నిన్ను రేపే మధురకు ప్రయాణం కమ్మని మరియు నీ పై ఆయన విశిష్ట శక్తులు ప్రసాదించారు.

05-11-44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేసము:***

“బృందావనంలోని ప్రతి స్థలం తేజోమయం కావాల్సిన అవసరం ఉంది. రాధా కుండ్ బృందావనంలోని ఒక స్థలము. నీవు అక్కడికి వెళ్లి దానిని పునీతం చేయము. ఈ పని లో రామేశ్వర్ ప్రసాదు మిశ్రా సాయం కూడా తీసుకో !

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు యొక్క నిర్దేశము:***

“నీకు నీ హోదా యొక్క అంచనా లేదు. నేను ఆదేశిస్తే తప్ప ఈ కాలములో ఎవ్వరికీ ప్రాణాహుతి ప్రసారం చేయవద్దు. క్షమ ఓర్పును కలిగి ఉండు. ఈ పని ముగించేవరకు నీవు ఈ ప్రాంతము వీడరాదు.

***కుబ్జ బావి వద్ద ఉన్న స్థితి గురించి పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:***

“ఎప్పుడు మీరిద్దరూ రామచంద్ర మరియు రామేశ్వర్ లు కుబ్జబావి వద్ద వెదుగుతున్నారో మీకు వచ్చిన స్థితి యొక్క అనుభవం...ఆ స్థలం యొక్క ప్రభావమే మరియు అది ఆ స్థలము సరిగ్గా కనుగొన్నారని ధ్రువీకరించింది. అది ఒక ఉద్వేగపు స్థితి మరియు భావన లన్నియు ఒక వైపుకు కేంద్రీకరించబడినది. హృదయం ప్రేమతో పెల్లుబికింది. ఆ స్థలము ధ్యాన అభ్యాసమునకు అనువైనది అలాంటి చోట్లు చాలా ఉన్నాయి ఇప్పటికీ ప్రజలకు వాటి ఎఱుక లేదు. అక్కడ ప్రతి అడుగులోనూ శ్రీ కృష్ణ భగవానుల కృప ఉప్పొంగుతున్నది. భూమి దానిని వెదజల్లడం ఆరంభమైనది.

6 -11- 44:

*<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:</u>*

“DD ఆలయానికి వెనుక ఒక స్థలము ఉన్నది. దాని విధ్వంసం ఇప్పుడే ఆరంభించుము. శ్రీ కృష్ణ భగవానుడు దానిని ఒక చీకటి కార్యకలాపాలకు చెందిన స్థావరము గా చెప్పారు. నీవు ఉన్న చోట దాని మీద దృష్టిని నిలుపుము.”

*<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:</u>*

“నీవు స్థలము గూర్చి సరియైన పరిశోధన చేశావు. నీవు నీ చేతి కర్రతో సూచించిన బిందువుకు చాలా దగ్గరలోనే పూజ్య శ్రీ కృష్ణభగవానుని నాభి నాళము పాతిపెట్ట బడి ఉన్నది. దానికి చాలా దగ్గరలోనే ఒక అమూల్య నిధి ఇప్పటికీ పాతిపెట్ట బడి ఉన్నది. ఏదైనా సందర్భం వస్తే నేను సరిగ్గా ఆ సంపద ఎక్కడ పాతిపెట్ట బడి ఉన్నది తెలియజేస్తాను. మధురలోఇలా నిక్షిప్తమైన నిధులు ఎన్నో చోట్ల ఉన్నాయి. కానీ ఎవరికీ వాటి గూర్చి తెలియదు.”

<u>7-11-44</u>

*<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము కొనసాగిస్తూ:</u>*

“L.B. దేవాలయానికి చెందిన కార్యము శ్రీకృష్ణ భగవానుడు నీకు ఇప్పటికే అప్పగించారు. నీవు ఇక్కడ ఉన్న ప్రతి ప్రాముఖ్యమైన ఆలయాన్ని దర్శించాలి. యమున తీరాన్ని తప్పకుండా దర్శించాలి. మొదట ఆలయాల పరిస్థితిని చదవాలి. తరువాత నేను ఆదేశాలు ఇస్తాను. ఇప్పుడు నీకు చాలా భారమైన కార్యక్రమం ఉంది.

*<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:</u>*

“బృందావనం యాత్ర అయిపోయింది. బృందావనాన్ని రేపే వీడు. గ్వాలియర్ కి పక్కన ఉన్న రెండు లేక మూడు ఆలయాలను పరిశీలించుము. నీవు కొన్ని ప్రాంతములను నీ చరణ స్పర్శతో పునీతం చేస్తే మంచిది. ఆ స్థలాలు తేజమయం కావాల్సిన ఆవశ్యకత ఉన్నది. గజ స్తంభాలతో ఉన్న నీవు కూర్చున్న ఈ స్థలము అత్యుత్తమమైనది. ఆలయం కాళిదాహ దగ్గర్లో

GJ దేవాలయం ఉంది. అక్కడ జీవితానికి ప్రమాదకరమైనది ఇంకా ఉంది. ఆ యాత్రికుల ఎముకలు ఇంకా అక్కడ ఉన్నాయి.

ప్రశ్న: ఇక్కడ గమనించిన ప్రతి స్థలాన్ని తేజోమయం చేయాలా ?

జవాబు: ఇక్కడ ఉన్న ప్రతి మారుమూల క్షాళన చేయబడాలి.

8-11-44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు సూచనలు:***

"అన్ని ప్రముఖ ఆలయాలకు నీవే అధిపతి అని తలంపుము. వాటిని కృపతో నింపడం కొనసాగింపు. అవినీతిని తొలగించడానికి ప్రయత్నించుము. దానిలో విజయము కాకపోతే ఆయా వ్యక్తులను అవినీతి కారకులను నాశనం చేయడం ఆరంభించు. నీవు బృందావనంలో వ్యక్తిగతంగా ఎన్ని ఎక్కువ స్థలాలు చూస్తే అంత మంచిది. భూమి కూడా ప్రభావాన్ని గ్రహిస్తుంది. ఆ భాగము ఎక్కడ యాత్రికుల ఎముకలు ఇంకాపడి ఉన్నాయో అది ధ్వంసం చేయ బడాలి ఆ వ్యక్తులు/దుష్టులు ఇంకా జీవించి ఉన్నట్లయితే వారు తేజస్సు కోల్పోయే ట్లుగా చేయబడాలి. ఆదేవాలయంతో పాటుగా GJ ఆలయము నుండి పడమటి వైపుగా పాత యమునా తీరమున ఉన్న ప్రాంతం అంతా చెడిపోయినది. అదంతా ధ్వంసం చేయబడ్డ అర్హత కలది. యమునా నది పెద్ద ప్రవాహము తీరం దగ్గర లోని కూర్చున్నప్పుడు నేను చెప్పాను ప్రజలు ఇక్కడ హతులు అయ్యారని.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:***

" రామచంద్రుని ధైర్యసాహసాలు శ్లాఘనీయం! ఇప్పుడు మధుర అంతా యౌగిక స్థితిలో ఉన్నది. కానీ దానిని చూడగలిగే వారు చాలా కొద్ది మందే ఉన్నారు.

మధురలో ప్రకృతి (అబ్దల్) యొక్క దైవిక క్రమాన్ని నిర్వహించే బాధ్యత కలిగిన (అదృశ్య) ఋషి నుండి ప్రశంసలు. "ఇప్పుడే మీరు మధుర మొత్తాన్ని కృపతో నింపారు.

ఋషి దయానంద (ఆర్యసమాజ్ స్థాపకుడు) శతజయంతి సందర్భంగా మరోసారి ఇలాంటిదే జరిగింది. ఈ పరిస్థితి ఎవరి గ్రహణశక్తికి మరియు ఊహకు అందనిది."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు రామేశ్వర్ ప్రసాదు మిశ్రా (R2) కి నిర్దేశం***: "ఇప్పుడే ప్రియ రామచంద్ర శ్రీ కృష్ణ భగవానుని స్థూల సూక్ష్మ రూపములో నీకు దృష్టిలో కనిపించేట్లు చేశారు. కారణం సుస్పష్టం. పూర్వపు గమనికలు చూడుము. అతడు ఎలాంటి శక్తులతో నింపబడి ఉన్నాడంటే ప్రజలు వాటిని అవగాహన గానీ లేక ఊహగానీ చేయలేరు. అయినప్పటికీ అతడు వాటిని అంతా గ్రహించాడు మరియు జీర్ణం చేసుకున్నాడు. అతని అదుపు ఉన్నంత మేరకు ఉద్రేకం ఉత్సాహం లను నిర్మూలించు కున్నాడు. ఇంకేమైనా కొలదిగా ఉన్నదంటే అది నా స్వంతమే! అతని జీవిత చరిత్ర లో ఉన్న ప్రత్యేకత ఏమంటే ఈ శక్తులు అతనికి ఇవ్వబడిన వన్నియు అతనిలో లయమైనవి. ఇవి ఇంత వరకు ఎవరికీ జరగలేదు. ఇది అతనికి జన్మతహ్ వచ్చిన గ్రహణశక్తి అది అతనిలో చాలా ఉన్నత స్థాయిలో ఉన్నది. ఆ విషయాన్ని అతనిని నేను అత్యున్నతమునకు తీసుకువెళ్లాను. అతడు చిరాయువుగా ఉండుగాక!

మామూలు నిర్దేశము కొనసాగుతూ "కదంబ వృక్షము అక్కడ తప్పక ఉన్నది మరియు ఇదియే కాళిదాహ స్థలము. కాళియ మర్ధనము జరిగిన చోటు. (యమునా నదిలో చాలా లోతులో ఉన్న ఒక బిలం లో కాళి నాగు  అనే మహా సర్పము ఉండేది. శ్రీ కృష్ణ భగవానులు చిన్నప్పుడు పిల్లలతో ఆడుకుంటున్నప్పుడు దాని తలపై మర్ధన చేసి దానిని వశపరచుకున్నాడు). నీవు బృందావనములో యమునా నదీ తీరమున కూర్చున్న స్థలంలో సాంప్రదాయక పూజారులు ఒక మార్వారీ వ్యాపారస్తుడను హత్య చేశారు. అతడు చాలా సరళ స్వభావుడు మరియు ఒంటరిగా పయనిస్తున్నాడు. దేవాలయ పూజారులచే జరుపబడిన కుట్ర ఇది. వారి నాశనం జరగ బడ వలెను."

మథురకు చెందిన అబ్దల్ (ఈ ప్రాంత నిర్వహణకు బాధ్యత వహించే అదృశ్య ఋషి) జోక్యం చేసుకున్నాడు: “నేను నీకు సంబంధించిన పనిని ఆపుతున్నాను నాకు మరో బాధ్యత అప్పగించబడింది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు సూచన:***

“నీవు ఎక్కడున్నా సరే మూడు నెలలు నీ రక్షణ భారాన్ని మధుర అబ్దాలు - పరిపాలకుడు చూడవలెనని ఆదేశించడమైనది. దీనికి ఏదైనా వ్యతిరేకంగా జరిగితే నేను సర్వం తీసి వేస్తానని అతనికి చెప్పుము. అన్ని అడ్డంకులు తొలగించి అతడు నీకు షాజహాన్పూర్ వరకు మార్గాన్ని సుగమం చేయాలి. ఈ ఏర్పాటు తాత్కాలికమైనది. నేను ఉండగానే అతనికి ఆదేశం జారీ చేయుము.”

అబ్దాల్: “ఒక నిమిషము ఆగుము !”

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

“నేను అతడి చెవులు గుంజు తున్నాను.”

అబ్దాల్: “నేను ఒక ఘోర తప్పిదాన్ని చేశాను. నేను నా పూజ్య మార్గాదర్శకుని సంప్రదించాను. నన్ను మీరు క్షమించండి!

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

“ఒకసారి ఇచ్చిన ఆదేశం తిరిగి మరల్చ బడదు.”

అబ్దాలు పూజ్య బాబూజీ మహారాజ్ మరియు రామేశ్వర్ ప్రసాదు మిశ్రాలను కలరా నుండి రెండు రోజులు రక్షింపవలెనని అదేశించడమైనది. దానిని అతడు ఉల్లంఘించాడు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***

"నేను అబ్దాలును సరిచేశాను. అతడే మాత్రం ఇంకా కొద్దిగా తప్పు చేసినా అతడి హోదా తొలగించమని నీకు ఆదేశం చేసేవాడిని. మధుర వద్ద పని దాదాపు అంతా ముగిసినట్లే. కాస్త మాత్రమే మిగిలింది.

"బృందావనం వద్ద విధ్వంసం నేను నీ భావనకు ప్రకటితం చేస్తాను నేను నిన్ను పెక్కు ప్రమాదభరిత స్థలాలకు వెళ్ళనివ్వలేదు. బర్సాన - రాధ జన్మస్థలంకు వెళ్లవలసిన అవసరం లేదు. అయినా అన్ని స్థానాలు తేజోమయం పొందాలి. నీవు నేను సూచించిన ఇతరస్థలాలకు వెళ్ళుము. ఆ నిర్దిష్ట స్థలము SJ దేవాలయానికి చెందినది అన్న భావనలో ఉన్నట్టిది నాశనం చేయబడాలి. సమయం కుదిరితే నీవు అక్కడకు వెళ్లవచ్చును. నందగావ్ వెళ్లాల్సిన అవసరం ఉన్నది. కొన్ని స్థలాలు ఇతరు లెవ్వరూ పరిశోధన చేయలేనివి నీకు అప్పగించబడినవి. రహస్యమైనది ఒకటి నేను నీకు చెబుతున్నాను. శ్రీ కృష్ణ భగవానుడు ఈ లోకాన్ని వదిలి వెళ్ళినప్పుడు ఆయన ఆదేశాలు అమలు పరచ గలిగిన వారెవ్వరూ లేరు. ఇప్పుడు దివ్య ప్రవాహం ఓ మలుపు అటువైపుగా తిరిగింది. ఆరంభం చేయడం అవసరం. అందుచే నీవు ఆయన ప్రతినిధిగా నిన్ను నీవు తలంపుము. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన వారసుడిగా కనిపించేదీ నీవే. మరో మాటల్లో నిన్ను నీవు అలా అనుకొని మరియు ఈ విషయంలో నీవు ఆయన నుండి కూడా తేజస్సు పొందుము. నేను కూడా చేర్చబడి ఉన్నాను కనుక నీకు వీలుగా ఉంటుంది. లేకుంటే నీవు చాలా కఠినమైన కార్యాన్ని ఎదుర్కోవాల్సి వచ్చేది. నీవు ప్రతి అడుగులోనూ జయం పొందుతావు. మరియు శ్రీ కృష్ణ భగవానుని ఆధ్యాత్మిక వంశపు సంబంధం నీతో ఆరంభమవుతుంది.

"నేను మీ కార్యములో ఆనందించాను మరియు నీ పై ప్రశంసలు కురిపిస్తున్నాను. మధురకు నీవే అధిపతి అని తలంపుము. నీకు ఎంత మేర ఎవరైతే ఈ కార్యములో సాయం చేస్తారో వారు అంత మేర శ్రీ కృష్ణుని కి ప్రియులు అవుతారు. యమునా నదీ ప్రవాహపు మార్పు విషయంలో నా వద్ద ప్రస్తుతం అనుకూల అభిప్రాయం లేదు. ఎందుకంటే అది విధ్వంసపు రంగంలో ఉన్నది. మరియు ఆ సంబంధం ఉన్న పూజారులు తేజో హీనులు అవ్వాలి. అలాంటి స్థలాలు

తేజోమయము కావాల్సిన పనిలేదు. ఈ స్థలాలు వదిలి వేయండి. మధుర వద్ద యమునా ప్రవాహం మళ్ళించడం విషయంలో ప్రస్తుత స్థితి ఆరంభమయ్యే ముందుగానే నీవు అవసరమైనది చేశావు.

9- 11- 44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***

నీవు అన్ని స్థలాలు తిరగ వలెనని నా అభీష్టం. ఎందుకంటే దేని విషయంలో సైనా నీవు పని చేయాలంటే ఆ నిర్దిష్ట మైన ప్రాంతం నీ దృష్టిలో ఉంటుంది. నీవు గోవర్ధనము వద్దకు వెళుతున్నావు. పరిశీలించిన తరువాత అచ్చటి స్థలాలన్నీ తేజోవంతం చేద్దువు గాని. గోవర్ధన గిరి మునిగి పోకుండా జాగ్రత్త వహించడం అనేది దానికదే జరుగుతుంది."

"నీవు చాలా సమయం వృధా చేసావు. గోవర్ధన గిరి పై తిరగడం అవసరం. రాధ కుండ్ వద్దకు వెళ్లడం చాలా సమయం తీసుకుంటుంది. సమయం కుదిరితే అక్కడికి వెళ్తే హాని ఏమీ లేదు. అది నీ నిర్ణయానికినికే వదిలేస్తున్నాను. స్థలమేమో చాలా బాగుంటుంది. ఎక్కడకు నీవు వెళ్లినా అవన్నీ వాటన్నింటి పై ఆధ్యాత్మక ప్రభావం పడేట్లు చూడుము. ఉత్తమ విధానం ఆ గిరిని ఎక్కి పైన ఎక్కడైనా కూర్చొని దానిని సంపూర్ణంగా ప్రభావితం చేయుము."

చివరి పేజీలో సంభంధించిన చిత్రాన్ని ఉంచమైనది 4

"రాధ కుండ్ పూర్తిగా ప్రభావం పొందేట్లుగా రామేశ్వర్ ప్రసాదు మిశ్రాను ఆదేశింపుము. ఇప్పటి వరకు చూసిన స్థలాలు కృత్రిమ మైనవి. వాటిలో యదార్థత లేదు. 'ఆర్థో' దేవాలయం ఇంకా ఉత్తమము గానే ఉన్నది. ఇక్కడ నీవు చూసిన ఆలయాలు పూర్తిగా వైభవాన్ని కోల్పోలేదు. నీకు నిజమైన స్థలం కావాలంటే నీవు కూర్చున్న చోటు నుండి మూడు మైళ్లు వెళ్ళుము. అక్కడ నీకు ప్రకృతి దృశ్యము గోచరిస్తుంది. అది పావన స్థలం. కానీ చుట్టూరా అంతా అరణ్యమే ఉంది.(చిత్రపటము 4 చూడుము:)"

"ఇప్పుడే రామచంద్ర చేసిన పని అనుపమానమైనది. ఈ పని యొక్క ప్రభావము ఎన్నడూ కోల్పోవ బడదు. కాని అది చూడటానికి కనులు కావాలి. నేను రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా తో కూడా సంతృప్తి చెందాను. ఈ గిరిని చెప్పులతో ఎక్కడం అగౌరవం. ఎవరైనా దీనిని ఏకాగ్రంగా గమనిస్తే 'తూర్ పర్వతం' పై మోజెస్ చూసినట్టుగా 'దివ్య మెరుపు' దృశ్యాన్ని చూడగలరు. ఎవరైనా పర్వతపు విధానం ఏమిటో తెలుసుకోవలనుకునే వారు ఈ గోవర్ధన గిరి పై ఎక్కి చూడవచ్చును. నిజం చెప్పాలంటే ఈ గిరి "అంతిమ సత్యం" తో సాన్నిహిత్యం చెందిన 'విద్యుత్ శక్తి' తో నిండి ఉన్నది. నేను ఆనందంతో దట్టింపు పడ్డాను. ఇది ప్రవక్తతత్వము అందరి పై ఒసంగ బడేది కాదు."

సోదరుడు శ్రీ రామ్ చంద్ర, గోవర్ధన్ పర్వతానికి ప్రసారం చేసి, దానిని (ఆధ్యాత్మిక) ప్రభావంతో నింపాడు తర్వాత, నా పరిశీలన గురించి నన్ను అడిగారు. గౌరవనీయులైన సోదరుడు శ్రీరామ చంద్రునికి ఒక తెలియని మూలం (గ్రైట్) నుండి దైవిక కాంతి యొక్క బలమైన ప్రవాహం వస్తోందని మరియు పర్వతం మీదుగా మరియు ప్రతిచోటా అతని నుండి ప్రవహిస్తున్నదని నేను అతనికి చెప్పాను. భూమి నుండి ఉద్భవించిన అనేక ఆత్మలు ఆ (దైవ) కాంతి యొక్క ప్రవహించే సముద్రంలో, శోషణ మరియు (తృప్తి) శాంతి స్థితిలో మునిగిపోతున్నాయి. ఏదైనా రాయిపై లేదా గోవర్ధన్ పర్వతం యొక్క భాగంపై దృష్టి కేంద్రీకరించినప్పుడు, ఒక రకమైన మైమరచే స్థితి పొందారు

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:</u>***

"BJ కి వెళ్ళుము. ఆ స్థలం ఏకైకక, నిర్దిష్టములు ఇప్పటికీ యాత్రికులు ఆకర్షింపబడేది ఎందుకో నీకు వెలుగులోకి వస్తుంది. ఆ స్థలము మహిళలు దర్శింప బడటానికి అనర్హం. నీతో కలిసి దర్శించడంలో హాని లేదు. ఇది నేను ఒత్తిడి వలన ఆజ్ఞాపించ వలసి వచ్చింది. అయినప్పటికీ దానిని దర్శించిన తర్వాత అక్కడికి నుండి తిరిగి వచ్చి తర్వాత ఏ విధంగానూ అక్కడికి వెళ్లరాదని నీవు హెచ్చరించాలి. నీవు ఈ ప్రాంతమంతా తలక్రిందులు చేయాలి. చాలా గృహములు తేజస్సు వంశవృక్షము కోల్పోవాల్సి ఉంది. అది

సమయం పడుతుంది. ఇక్కడ నుండి నీవు చాలా పెద్ద పని తీసుకు వెళ్తున్నావు. అది నీ వాళ్ళకు కొంచెం కొంచెం గా పంచుము. నిర్మాణ కార్యక్రమం మాత్రం నీ తోనే ఉండాలి. ఆ పని బదిలీ చేయబడదు. యమునా నది వంతెన సంగతి ప్రస్తుతానికి పక్కన పెట్టండి. దానిని తర్వాత చూడవచ్చును. మధుర అబ్దాల్ పరిపాలకుడికి గుర్తు చేయము. ముందు జాగ్రత్తగా అతనికి అప్పగించిన విధినిర్వహణ లో లోపము వస్తే నిర్ణయించుకున్న శిక్ష పొందుతాడని. మధుర వద్ద యమునా తీరాన్ని నీవు ఇప్పటికే తగినంత మేర పూర్తిగా ప్రభావితం చేశావు. ఈ నాడు గోవర్ధన గిరిని చేసినట్లు గానే దాని మరింత తేజోవంతం చేయకుము.

రాదా కుండ్ తేజోమయం చేసే పని ఉంది. దానికై ఆజ్ఞ వచ్చింది. నేను ఆ పనికి నిమిత్తము నన్ను నేను సన్నద్ధం చేసుకుంటున్నాను. అప్పుడు పూజ్య గురుదేవులు నుండి నిర్దేశం ఇలా వచ్చింది: “అప్పటికే పనిలో ఉన్న రామేశ్వర్ ప్రసాదు మిశ్రా నుండి పనిని తీసుకొమ్మని లాలాజీ చెప్పారు. ఆ స్థలం తేజోమయం అయ్యింది. రాధా కుండ్ లో నాకు కాళ్లు కడుక్కోవమని ఆదేశము జారీ అయ్యినది. తద్వారా నుండి వచ్చే అపరిమితము విద్యుత్తు ప్రభావము అందులోని నీరు గ్రహించ గలుగుతుందని! కాని నోరు అవీ కడుగు కోవలసిన పని లేదు.. వచ్చిన ఆజ్ఞలకు అనుగుణంగా అబ్దాల్ మధురకు ఆదేశాలు జారీ చేయడమైనది. ఆతను విధి నిర్వహణ ఎందుకు ఆపుచేసాడు అని అడిగితే అతడు క్షమాపణలు చెప్పి మరల నా రక్షణ బాధ్యతను స్వీకరించాడు.

<u>10 -11- 44:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:</u>***

“నేను గోవర్ధనగిరి పై నీవు చేసిన పనిని పరీక్షించాను. నీవు దానిని మంత్ర-ముగ్ధము చేశావు మరియు నీవు ఆసీనుడైన ఆ స్థలము కూడా తేజోమయమైనది. నీవు ఇప్పటికే ముగించిన కార్యాలకు మహర్షులలో ప్రశంసలు పొందావు. ఇంకా పని మిగిలి ఉంది. దానిని పూర్తిచేసిన తరువాత షాజహాన్ పూర్ కు తిరిగి రమ్ము. రెండు రోజులు విశ్రాంతి తీసుకో! నీవు ఇంతకన్నా ఎక్కువ దీనిపై కేంద్రీకరిస్తే ఇక్కడకు వచ్చిన ప్రజలు మూర్చితులవుతారు.

అందుకే నేను నిన్ను ఆపాను. నేను పూర్తి అధిపత్యంతో చెబుతున్నాను ఈ పని నీవు మాత్రమే చేయగలిగావు. ఎవరైనా నిశితంగా విచాక్షణాత్మక దృష్టి తో పరిశీలిస్తే ఇది ఎవ్వరిలోనూ ఎక్కడనూ లేదని తెలుసుకుంటారు. ప్రతి శిల ప్రభావాన్ని పీల్చుకున్నది. అక్కడ దివ్యజ్యోతి ఒక గృహాన్ని పొందినది. ఇది నీకు జ్ఞాపకార్థముగా మిగిలి ఉంటుంది.

<u>11-11-1944:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము కొనసాగిస్తూ:</u>***

"మధుర వద్ద ఉల్లాసకరమైన దశ ఆరంభ మైనది. ఇక్కడ నీవు ఇలాంటి అద్భుతాలు ఎన్నో చేశావు. యమనతీరం చాలా తేజో మాయం అయింది. వాతావరణం నిర్మలమైనది. మధుర వద్ద భూమిని కూడా సౌగంథ కృపతో నింపుట కొనసాగింపుము. రేపటి ప్రయాణాన్ని వాయిదా వేయము. నీ ఆరోగ్యస్థితి యాత్రకు సిద్ధంగా లేదు. అవసరమైతే ఇంకా రెండు మూడు రోజులు వాయిదా వేసినా ప్రమాద మేమీ లేదు. నీ ఆరోగ్యము జాగ్రత్తగా చూసుకో.

13- 11- 44:

***<u>మహాబాన్ గురించి పూజ్యగౌరవనీయులైన గురుదేవులు వ్యక్తీ-కరణ చేస్తూ</u>***: "ఈ మహాబాన్ శ్రీ కృష్ణ భగవానులు తన గోప-బాలురు మరియు సహచరులతో విశ్రాంతి తీసుకునే స్థలము. గోవులు వారి చుట్టూ ఒక వృత్తాకారములో కూర్చొని ఉండేవి."

"నేను నీ పనిని శ్రీ కృష్ణ భగవానునికి సమర్పించాను నేను ప్రశంసలు పొందాను." మధుర తేజోమయం అయ్యింది.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు సూచనలు</u>***:

"మహాబాన్ కు రేపే బయలుదేరుము. నీవు చాలా యాత్రా స్థలాలు దర్శించాల్సి ఉంటుంది మరియు వాటిని తేజో భరితం చేయాలి. దీని తరువాత మధుర. తరువాత నైమిశారణ్యం వెళ్లాల్సి ఉంది. A… నుండి పూర్తిగా జీవత్వము తీసి వేయుము."

**<u>ఒక ఘటన</u>:** ఈ రోజు సాయంత్రం ఎవరో ఒకరు నాకు శక్తి ప్రసారం చేసారు. కేవలం నన్ను పరీక్షిద్దామని. అతని పరీక్ష అయిన తరువాత నాకు వచ్చిన ఆదేశాను సారం అతని హృదయానికి (కల్బా) ఎన్నో సార్లు ప్రాణాహుతిని ప్రసారం చేసాను. తరువాత నా గురుదేవులు ఆదేసానుసారం అతని హృదయం లోని పిండ ప్రదేశం లోని అగ్ని బిందువు నుండి అగ్నిని ప్రసారం చేశాను. చివరకి అతను లేచి నుంచుని రెండు చేతులూ జోడించి క్షమాపణలు చెప్పుకున్నాడు. అతనికి నేను ప్రసారం చేస్తున్నప్పుడు స్పష్టంగా నేను ఛస్తాను, చనిపోతాను అను అతని ఆక్రందనలు వినబడ్డాయి.

***<u>అప్పుడు పూజ్యగౌరవనీయులైన గురుదేవులు వ్యక్తీకరణ:</u>***

"ఈ వ్యక్తి గృహస్థుడు అతడు కాషాయ దుస్తులు ధరించడం ఆరంభించాడు. అతడు ఎప్పుడూ మధుర తేజో భరితం కావడం పరిశీలించాడో అతనికి దురద పుట్టడం ఆరంభించింది. అందుకే నిన్ను పరీక్షించడానికి నీకు ప్రాణాహుతి ఇచ్చాడు."

తరువాత మధుర అబ్దాలు ఎవరికైతే నా సంరక్షణ బాధ్యత ఒప్పచెప్పబడిందో అతను నన్ను పరీక్షించి అగౌరవ పరచిన ఆ వ్యక్తికి సంబంధిత ఆదేశాల గురించి అడిగాడు. అప్పుడు నేను అబ్దాలుతో ఆ వ్యక్తి నన్ను పరీక్షించడం అయ్యిందని తరువాత అతను క్షమాపణలు చెప్పాడని చెప్పను.

<u>14 -11- 44:</u>

**<u>మహాబస్ వద్ద గౌరవనీయమైన మాస్టర్ సూచన</u>:** "ఇది శ్రీకృష్ణుడు గోవుల కాపరితో కూర్చునే మట్టిదిబ్బ. అప్పట్లో ఈ గుట్ట చాలా పెద్దది. ప్రస్తుతం మట్టిదిబ్బకు దక్షిణంగా ఆరు బిస్వాస్ (సుమారు ఎకరంలో ఐదవ వంతు) కొలిచే పొలం దానిలో భాగమైంది. ప్రాంతం యొక్క కొలతలు:

తూర్పు - రహదారి

దక్షిణ - క్షేత్రం

పశ్చిమ - యమునా నది వైపు క్షేత్రం

ఉత్తర - క్షేత్రం

నేను గుట్టపైకి వెళ్ళినప్పుడు, కృష్ణుడు (చిన్న పిల్లవాడిగా) మధ్యలో ఉన్న మట్టిదిబ్బ యొక్క ఎత్తైన ప్రదేశంలో (ఇప్పటికీ) కూర్చుని, వేణువు వాయిస్తూ, చుట్టూ గోవులు కూర్చున్న అనుభూతి కలిగింది. అతని దిగువ భాగం చాలా ఆరోగ్యంగా మరియు దృఢంగా ఉండే ఆవులు ఆక్రమించాయి. ఇక్కడ మొత్తం దృక్పథం చాలా ఆహ్లాదకరంగా ఉంది; మరియు వారు (ఆవులు) ఆనందిస్తున్నట్లు అనిపించింది. శ్రీకృష్ణుని ఆజ్ఞ: "నువ్వు ఆ ప్రదేశాన్ని సరిగ్గా గుర్తించావు. ఇది నా దినచర్య (ఆ సమయంలో). నేను చాలా సంవత్సరాలు కలిసి ఈ మట్టిదిబ్బపై (ఇలా) కూర్చున్నాను.

చివరి పేజీలో  సంభంధించిన చిత్రాన్ని ఉంచమైనది 5

మా ఆలోచనలన్నీ నిశ్చలంగా మారాయి. ప్రయత్నించినా ఆలోచనల ప్రవాహం లేదు. ఎత్తుగా ఉన్న మధ్య భాగం (దిబ్బ) గొప్ప ప్రభావాన్ని చూపింది.

రాత్రి సమయంలో, నిద్రలో ఉన్నప్పుడు, C1 యొక్క శిష్యుల బంధములను తీసివేయమని ఆదేశాలు అందాయి. ఆ సమయంలో నేను వేరే పనిలో నిమగ్నమై ఉన్నాను, అది పూర్తయ్యాక నిద్ర లేచాను. 15వ తేదీ ఉదయం ఈ ఉత్తర్వును పాటించారు

<u>15- 11- 44</u>

**<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము</u>:**

"నీవు ప్రయాణం చేసే స్థితిలో లేనందున నీ ప్రయాణం వాయిదా వేశాను. అంతేగాక నీ భార్య కూడా నీతో నందగావ్ రావాలని కాంక్షిస్తున్నది. ఆమె తనలో తాను ఆ ఆలోచనతో ఉంది. అందుకే నేను నిన్ను బస్సు దిగేట్లు చేశాను."

<u>16 -11-44:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నంద్గావ్ నిర్దేశము</u>*:**

“నీవు కూర్చున్న సరస్సు తీరాన్నే శ్రీ కృష్ణ భగవానుడు సరిగ్గా చెప్పారు. ఇది చాలా పావన స్థలము. మొట్టమొదటి సారిగా రాధాదేవిని శ్రీకృష్ణ భగవానుడు కలిసిన స్థలము ఇది. దీనికి దగ్గరలో అరణ్యము ఉండేది అచట వారిద్దరూ కలసి ఆడుకునేవారు.

చివరి పేజీలో సంభంధించిన చిత్రాన్ని ఉంచమైనది 6

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:</u>***

ఎవరో నిన్ను ఆప మార్గదర్శకం చేశారు. నీవు ఎక్కడ నుండి అయితే తిరిగి వచ్చావో సరిగ్గా ఆ లోతైన సరస్సు దాని గూర్చి నేను చెప్పేది. ఎవరైతే నీకు సరస్సు అని సూచిస్తారో అది చాకిరేవు మాత్రమే! అదే సరస్సు మాత్రమే అంటే సందేహం వలదు. నీవు ఆ స్థలాన్ని సరిగ్గా కనుగొన్నావు.

***<u>నందగావ్ నుండి తిరుగు ప్రయాణంలో పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము</u>***

“నీవు రామేశ్వరం వరకు వెళ్లాల్సి ఉంది. కాలం మలుపు తిరుగుతున్నది. కార్యము నీకు అప్పగించ బడుతుంది. నీ జీవిత కాలములోను ఆ తర్వాతను ఈ పని నీవు చేయాలి. ఈ పని నుండి నిన్ను వదలి పెట్టేది లేదు.నేను మార్గదర్శిగా నీకు సాయం చేస్తుంటాను. ఈ ప్రపంచములో ఏ మార్పులు ప్రభావితం కావాలన్నా నీ ద్వారా మాత్రమే జరుగవలెను. ఏ (మహా) అస్థిత్వము నీతో సమానంగా ఉన్నట్లు కనిపించడం లేదు. ప్రకృతిలోని సర్వశక్తులు నీ అధీనంలో ఉంచబడినాయి. వివరాలు యాత్రా సమయంలో చెప్పబడతాయి.

“భూమి యొక్క సారవంతం గుణం విడిపోతున్నది. యాత్రా స్థలాలు దిగజారి పోతున్నాయి ప్రజల గుణశీలాలు రూపు కోల్పోయినాయి. ప్రజలు ఇంద్రియ లాలసతకు బానిసలవుతున్నారు. ఉన్నత కులములో జన్మించామనే గర్వము పెరిగి పోతున్నది. సానుభూతి ఆవిరైపోతున్నది, కర్పూర హారతిలా. స్వార్థం వెల్లివిరుస్తున్నది. అవినీతి కపటత్వం ప్రజలకు హృదయాలలో నెలకొన్నది. అన్ని లోపాలూ చెప్పాలంటే లోనప్రాకినవి తొలగింపబడాలి. ఆయా సమయానికి నీవు ఈ విషయంలో సూచనలు స్వీకరిస్తావు.”

24-11-44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:***

“రామేశ్వరము మరియు ఏవైతే నేను చూపిస్తానో అచటకు వెళ్ళడము అవసరం. మరియు నీవు నీ మనస్సు అందుకు సిద్ధంగా కూడా చేశావు. ఇది చాలా మంచి ఫలితాలను ఇస్తుంది. కొంత కాలానికి నీ జీవిత కాలం తరువాత నీవు ఈ పనిని ఇంకా సులభంగా ఉన్నట్లు గమనిస్తావు. నేను నీ ఆరోగ్య విషయాన్ని కూడా దృష్టిలో ఉంచుకున్నాను. కానీ నేను ఈ విషయంలో నిస్సహాయుడను. ప్రకృతి ఆదేశాన్ని దేనినైతే నీవు పరిపూర్ణం చేయుటకై వచ్చావు అది జరగ బడాలి. నేను నిన్ను ఒక్క నిమిషమైనా విడిచి ఉండను. అందుకే నేను నా సాంగత్యము సాన్నిధ్యము ఇక్కడ తగ్గించుకోవలసి రావచ్చును. నిస్సందేహముగా నేను నీ ఇల్లు పిల్లలు గూర్చి జాగ్రత్త తీసుకుంటాను.

నేను ఇప్పుడు నీ ఆరోగ్యం గూర్చి కొన్ని ముందు జాగ్రత్తలు చెబుతున్నాను. నీవు ఏదైనా యాత్ర వల్ల బాగా అలసట చెందినట్లు అనుభూతి చెందితే మరియు శక్తిలో లోటు కనిపిస్తే నీవు వెంటనే శరీరపు అణువులను తరచూ వాటిని బ్రహ్మాండ శక్తిలో లయం చేయుము. ఇది ఒకటి లేక రెండు నిమిషాల కంటే ఎక్కువ పట్టదు. ఈ విధానము అనుసరించడంలో ఏదైనా పొరపాటు జరిగితే నేను చెబుతాను. ఏదైనా దైవము క్షమించు గాక అనారోగ్యం సంభవిస్తే నేను వెంటనే చికిత్స చేస్తాను. జలం సిద్ధంగా ఉంచుము. అది కాకుండా నీకై నీవే చేయగలిగినది నేను సూచిస్తున్నాను.

ఏదైనా ఇబ్బంది జీర్ణవ్యవస్థలో వచ్చినా లేక విరేచనాలు పట్టుకుని దైవం క్షమించుగాక అప్పుడు సూర్యుని గూర్చి దృఢ సంకల్పము చేసి నీవు నీడలో ఉన్నప్పటికీ ఎరుపు వర్ణము కిరణాలు నీ జీర్ణ వ్యవస్థకు తీసి కోనుము మరియు ఈ విధానమును 5 నిమిషములు చేయవచ్చును. అంతకంటే ఎక్కువ దీనిని సాధన చేస్తే వేడిమిని అనుభూతి చెందుతారు. దైవము నీకు నివారించు గాక ఒక వేళ దగ్గు జలుబు లాంటివి వస్తే అప్పుడు నీవు నీలి-ఊదా వర్ణపు కిరణాలను సూర్యుని నుండి నీ ఛాతి లోనికి తీసి కోనుము. ఈ సాధన 10

నిమిషములు చేయవచ్చును.  శరీరంలోఎక్కువ అలసట ఉన్నట్లనిపిస్తే నా అంతట నేనే దానిని తొలగిస్తాను. కానీ నీకు నీవే దానిని తొలగించుకోవాలంటే దానికి పద్ధతి ఏమంటే బ్రహ్మాండమండల నుండి చాలా మృదువైన జల్లులు మీ శరీరంలోని ప్రతి అణువు పైన వర్షించి నీలో తాజాదనాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నది అనే దృఢ సంకల్పం చేయాలి. ఎక్కువ దూరం నడవాల్సిన అవసరం వస్తే భూమి వెనుకకు వెళ్ళుతుంది మరియు నీ అడుగులు ముందుకు వస్తున్నాయనే భావన దృఢంగా చేయాలి. ఇది దూరాన్ని తగ్గిస్తుంది. ఈ భావనఎంత దృఢంగా ఉన్నత దశలో చేస్తావో అంత త్వరగా నీవు ఆ దూరం చేరగలుగుతావు. ఇవి అద్భుత సిద్ధులు మరియు సామాన్యంగా మామూలు ఆదేశాలకు ఇవి – అద్భుతాలు నిషేధింప బడినవి. దూరము ఎక్కువగా నడవాలంటే మరో పద్ధతి ఉంది. నీ కోసం మాత్రమే నేను సరియైన సమయంలో చెబుతాను. అది నీకై మరో విధానం ఉంది. కానీ అది నీకు మాత్రమే. నీవు ఏ శక్తిని ఉపయోగించాల్సి ఉందో ఆ శక్తికి అధిపతి అయిన దేవుని సహాయం కోసం పిలువుము. దానికి సంబంధించిన పని ఆ దేవుని చేత చేయబడుతుంది. అది అతని కర్తవ్యమే అయి ఉంటుంది. ఈ పని సులభం.

"ఆధ్యాత్మికతకు ఎన్నో నిర్వచనాలు ఉన్నాయి మరియు ప్రజలు వివిధ దశల వద్ద దానికి వివిధ నిర్వచనాలు ఇచ్చారు. ప్రతివారు తన స్థితికి అనుగుణంగా నిర్వచనాన్ని నిర్మించారు. కానీ అది ఎంత  సరళమైన మార్గం అంటే దాని గుండా ప్రయాణము చేసిన తరువాత మనసుకు పట్టిన ఆ దుమ్ము, ధూళి, మొదలగునవి అన్ని యాత్ర చేసిన తర్వాత వదిలేస్తాయి. మరియు  భావనలు ఎలా మలుపు తిరుగుతాయి అంటే అవి నిశ్చలమైనట్లుగా దేనిగూర్చి ఎఱుక లేనట్లుగా అవుతాయి. ఏదీ కూడా ఉండదు కనీసం సూక్ష్మ విషయం కూడా దృష్టిలో ఉండదు. స్వీయ ఎఱుకదనం కానీ కుటుంబం గూర్చి గాని కనీసం 'భూమ' గురించి తపన కాంక్ష గానీ ఉండదు. ఇది ఒక అత్యుత్తమమైనది. నిజమైన స్థితిలో ఇది చాలా అరుదుగా కాని లభ్యం కాదు. ఇది మాత్రమే నిజమైన ఆధ్యాత్మికత.  దీనిని చేరిన తర్వాత పంచేంద్రియాల తమ తమ స్థానాలలో లయమై ఉంటాయి. సంబంధిత వ్యక్తి తనకి శవం వలె ఉన్నట్లు గమనిస్తాడు. అచట సర్వ భాగ్యము ఉన్నప్పటికీ వ్యక్తి దాని గూర్చి ఎఱుక కలిగి

ఉండడు. మరో మాటలో చెప్పాలంటే సృష్టి ఆరంభ సమయాన అప్పుడే తాజాగా అవతరించిన వానిగా ఉంటాడు ఆ వ్యక్తి !

25-11-44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము*** “ఇప్పుడు V1 యాత్ర చేయాల్సినది బ్రహ్మాండ మండలము. M1 కు అభినందనలు తెలియ జేయుము. మదన్ మోహన్ లాల్ కు అభినందనలు అందజేయండి. ఋషి పెద్దలు రామేశ్వరము వద్ద పని ప్రారంభించారు. ఈ స్థలము ఎంతగానో అంధకారము రూపొందింది. ఎవరైనా మాహనీయ వ్యక్తి అచటకు వెళ్లాల్సి ఉంది. శ్రీ కృష్ణభగవాన్ కోరిక మేరకు ప్రియ రామచంద్ర ద్వారకకు కూడా వెళ్లాలి. ద్వారక పని ఈ యాత్ర లోనే పూర్తి చేయుము. శ్రీ కృష్ణభగవాన్ ఈ పని విషయంలో త్వరగా జరగాలని అనుకుంటున్నారు. నీవు కొంత సమయము నైజాం సామ్రాజ్యంలో ఉండాలి. హైదరాబాదు దక్కను. భారతదేశపు ఔన్నత్యము శ్రేయస్సు కోసం నీవు అక్కడ నుండి పని ప్రారంభించాలి. నిజాం పాలనను నీవు తలక్రిందులు చేయాల్సిన అవసరం రావచ్చు. నేను ఈ విషయమై సరియైన క్షణములో చెప్తాను. సమయం పరిస్థితులు సమ్మతిస్తే నీవు ద్వారక నుండి సింధు మీదుగా తిరిగి వస్తే మంచిది. అచట మత-మౌడ్యులు ఎంతో ఘోరాన్ని సృష్టించారు. అచట విధ్వంసాన్ని ఆదేశించవచ్చునని నీవు ప్రవక్తత్వ స్థితిలో ఉండేందుకు నేను అనుజ్ఞ ఇస్తున్నాను. నీకు మరియు ప్రతి చోట ఆ స్థితినుండి ఏ పనిని తీసుకొని యాత్రలో సత్సంగము చేసే అవకాశం లభిస్తే ఆ సమయానికి మాత్రమే ఆదశ నుండి కిందకు రమ్ము. నీవు ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు యాత్ర కాలములో ప్రస్తుతం ఉన్న ఆధ్యాత్మిక సంఘాలు లేక మహనీయ యోగులను ఎవరినైనా నీవు కలుసుకొనుటకు నేను మీకు అనుమతి ఇస్తున్నాను. వాటికి నీకు ఎప్పుడు అనుజ్ఞ ఉంటుంది. సందర్భం వస్తే నీవు నా వారసత్వం ప్రాతినిధ్యం గూర్చి వెల్లడి చేస్తే ఏమీ కాదు. నేను పూర్తి ఆధిపత్యం తో చెప్తున్నాను – మహామహులు, ఋషులు కూడా నీ ముందు బడి పిల్లలు లాంటివారే! హిందువులను ఇస్లాములుగా మార్చడంలో నిమగ్నమైన నవాబు ఏజెన్సీ హైదరాబాదు వారి విధ్వంసమును M1 కి అప్పగించుము.

నేను ప్రియ రామచంద్రకు నిన్న మరియు నేడు ప్రాణాహుతి ఇచ్చాను. అదీ దీర్ఘ కాలము ప్రాణాహుతి. ప్రయోజనము అతని శరీరంలోని ప్రతి అణువును 'భూమ' యొక్క పూర్ణ శక్తితో నింపుట. మరియు నేను ఇది నేను రామేశ్వరము వెళ్లే వరకు చేస్తూనే ఉంటాను. అతడు అచటకు చేరేసరికి 'భూమ' యొక్క పూర్ణ ప్రభావము పూర్తిగా ప్రతి కణంలోనూ వెదజల్లబడలి. ఇవన్నీ నా పరిశోధనలే మరియు దీనికి అతీతంగా అతనికి ఏమి వస్తాయో అది నా పరిశోధనలే అయి ఉంటాయి. ఇప్పటి వరకు భౌతిక శరీర త్యాగం తర్వాతనే లభించే అదృష్టాన్ని నేను ఈనాడు మానవ శరీరము ఉండగానే సాధ్యమయ్యేటట్లు చేశాను.

***స్త్రీలకు శిక్షణ:***

మహిళలకు శిక్షణ ఇచ్చే ఉత్తమ విధానము మొదటిగా వారిని తమ ఎదురుగా ఆసీనుడయ్యేట్లు కాకుండా పక్క వైపు కూర్చునే ఆసనం వేయుట మంచిది. తెర ఉంటే ఉపయోగకరము. ఆరంభమయ్యేటప్పుడు ఒక భావన ఒకసారి చేయాలి. దైవము ప్రకృతిని కూడా సృష్టించాడు. మరియు అందులో నెలకొని ఉన్న అణువులు 'భూమ' గా మార్పు చెందుతున్నాయి. అప్పుడు ప్రాణాహుతి ప్రారంభించాలి. ప్రసారము చాలా ప్రశాంతంగా తేలికగా మరియు సుగంధ భరితమైన ఉండాలి. ఆమె పురుషుని వలె ఎక్కువ కాలము హృదయ బిందువు వద్ద ఉంచబడరాదు. కానీ దీని అర్థము అవసరమైనంత కాలము మొదట బిందువు యాత్ర పూర్తి అయ్యేవరకు ఆమెను అచ్చట ఉంచరాదని కాదు. ఆమె శిక్షణకు అనుజ్ఞ అవగానే ఆమెను ఆత్మ బిందువు వద్దకు ఆలస్యం లేకుండా తీసుకు రావాలి. పదునైన ప్రాణాహుతి ఎన్నడూ ఇవ్వరాదు.  ఏ దశలోనైనా ఈ సంగతిని గుర్తుంచుకోవాలి. స్త్రీకి ప్రాణాహుతి ఇచ్చేటప్పుడు వారికి గృహస్థ ధర్మములు, భర్త ఉన్నట్లయితే అతణ్ణి ప్రేమించడం మొదలు విషయాలను పాఠములుగా చెప్పవలెను. విధవ స్త్రీ అయితే దైవం ఎడల ప్రేమ పెంచుకోమని ఆదేశము ఇవ్వాలి. విశ్వాసం థృఢంగా ఉండి శిక్షకుడు కూడా చాలా దృఢమైన వాడు మరియు ఉన్నత సామర్థ్యము ఉన్నవాడైతే ఆమె 'మార్గదర్శకుని' యొక్క ఆత్మనే దైవ స్వరూపంగా భావించి దానిని ధ్యానింపవచ్చును. ఏ విషయంలోనూ గురుదేవులు రూపం పై ధ్యానమును

ఉపదేశించరాదు. ఆమె అది అనుసరించడానికి అనుజ్ఞ ఇవ్వరాదు. అది నిషేధింపబడిన కూడా ఆమె భర్తను కలిగి ఉన్నట్లయితే ఈ సాధనను చేయవచ్చును. అది అనుమతింపగల విషయమే. ఆధ్యాత్మిక మార్గదర్శకుడు కూడా ఆమె పిచ్చిగా తన యెడల ప్రేమలో పడకుండా ముందు జాగ్రత్త వహించాలి. అందుకు వారికి శిక్షణ చాలా కష్టము. అందు వలననే ప్రకృతి వారికి ఈ విషయాల్లో ఎంత వరకు అవసరమో దానికి అతీతంగా భాగము  ఇవ్వడం లేదు. ఈ సాధన అవివాహిత బాలికలకు చాలా ప్రత్యేక సందర్భములలో తప్ప ఇవ్వరాదు. వారి విషయంలో ప్రార్థన మరియు సరళమైన పూజా విధానము చెప్పుటలో తప్పులేదు. నా అవగాహనలో అవివాహితులైన బాలికలను 'శ్రీకృష్ణ భగవానుని' భక్తురాలిగా చేస్తే మంచిది. కాని వారి మనసులో  శ్రీ కృష్ణ భగవానుడు ఎంతో పూజ్యనీయుడు మరియు అత్యంత పవిత్రమూర్తి అనే  దృఢమైన  భావన కలిగి ఉండాలి. పురాణాలలో వ్రాసిన ఆయన గుణశీల విషయాలు అపోహలు మరియు తప్పు అని గ్రహించగలగాలి. వారు లేకుండగా ప్రాణాహుతి ఇవ్వడంలో హాని లేదు. N1 చేత చెప్పబడిన శిక్షణ స్త్రీల విషయంలో సరియైనదే మరియు ఉత్తమమైనది కొంతవరకూ. కానీ అతడు తానే ముందు జాగ్రత్త వహించ లేదు. అతడు మార్గదర్శకుని రూపం పై ధ్యానంచేయుట ఒకరికి ఉపదేశించాడు. ఇహ  B1 విషయంలో అతడికి శిక్షణ ఇవ్వడంతో అనుమతి ఇచ్చిన తర్వాత నుండి పతనమయ్యాడు. దానికి ముందు అలా లేదు. చర్చల సందర్భంలో అంతః ప్రేరణ గురించి కొంత ప్రస్తావన వచ్చింది.

***<u>పూజ్య గురుదేవులు నిర్దేశిస్తూ:</u>***

నేను అంతః ప్రేరణ గూర్చి కూడా బదులిస్తాను.  ఎప్పుడైతే తన అనుభవం వలనను మరియు ప్రియ రామచంద్ర యొక్క తెలివి తక్కువ తనం వలనను N1 కు రామచంద్రలో సాటిలేని అంతఃప్రేరణ సామర్థ్యం ఉందని ఋజువైనదో, N1 కు అది తగ్గించాలనే ఆతురత కలిగింది. అందుచే థృఢంగా భావన చేశాడు. రామచంద్ర యొక్క భావనా విధానం చివరి బిందువు వద్ద బరువైన ఘనత్వపు రాయిఉంచబడినదని. N1 ఈ భావనను తరచుగా దృఢతరం చేయసాగాడు మరియు ప్రియ రామచంద్ర కూడా తన ప్రేరణా శక్తికి ఏదో అడ్డు

తగిలిందని గ్రహించగలిగాడు. నేను దీనిని గమనిస్తూ ఉన్నాను మరియు ఎన్నోసార్లు చెల్లాచెదురు చేశాను. ఈ అడ్డంకిని పెట్టడంలో మరో ప్రయోజనం రామచంద్ర యొక్క చురుకైన స్మరణ(సూరత్) యొక్క అభివృద్ధిని ఆపుచేయాలని ! అలాంటి భయంకరమైన శత్రువుల నుండి రామచంద్రను సురక్షితంగా బయటకు తీసుకు వచ్చినది  నా ధైర్యము మాత్రమే! రామచంద్ర నా జీవిత కాలంలోనే తగినంత సూక్ష్మంగా నాలో లయం కావడం వలననూ మరియు నేను అతని లో బాగా నెలకొని యుండుట వలననే సరిపోయింది. లేకుంటే ఇలా రక్షించుట అసాధ్యమని అనిపించింది. సాధన వలన అతనికి దృఢ సంకల్పం శక్తి కలిగింది. మన పరిధిలో గురుదేవులు ఎడల ప్రేమకు ఎవ్వరూ ప్రాముఖ్యం ఇవ్వలేదు.

**పూజ్య గురుదేవులు నుండి తదనంతరం గల పనికి సంబంధించి నిర్దేశం.**

ప్రకృతి యొక్క విభిన్న శక్తుల నుండి పనిని స్వీకరింపుము. నీ ఆదేశాలకు తగ్గట్టు వారు పని చేయకపోతే వారిని కిందకు దించే శక్తి కూడా నీకు ఉంది. కానీ అలాంటి సందర్భాల్లో నీకు నీవే వారికి అప్పగించిన పనులు చేయాల్సి ఉంటుంది.

ప్రకృతి శక్తులు ఇలా ఉన్నాయి:

1) ఇంద్ర - తూర్పు దిక్కుకు అధిపతి. పగటి సమయంలో ఇంద్రియాలకు శక్తిని ప్రసాదిస్తాడు.

2) అగ్ని - ఆగ్నేయ దిక్కుకు అధిపతి. ప్రపంచానికి స్థిరత్వం ప్రసాదిస్తాడు. ఆహారం జీర్ణం అవడానికి సాయపడతాడు.

3) యమ - దక్షిణానికి అధిపతి. నాశనానికి పనిచేస్తాడు.

4) నైరుతి - నైరుతి దిక్కుకు అధిపతి. గందరగోళాన్ని నిశ్శబ్ద పరచుటకై పనిచేస్తాడు.

5) వారుణ – వారుణ పడమట దిక్కుకు అధిపతి. జలానికి రాజు. నదులు మహా-సముద్రాలు మొదలగు వాటిని చూస్తాడు.

6) మారుత - వాయు - వాయవ్య దిశకు అధిపతి. ఇది ప్రాణశక్తి ఎరుపుదనాన్ని ప్రజ్ఞ చేతనత్వాన్ని ప్రసాదిస్తుంది.

7) కుబేర – కుబేర ఉత్తరానికి అధిపతి. ధనము, సంపదలు మొదలగు అన్నింటినీ చూస్తాడు.

8) ఇషా - ఈశాన్య దిక్కుకు అధిపతి. దివ్య ప్రకాశము మరియు శివ అని కూడా పిలుస్తారు.

9) బ్రహ్మ – సృజనాత్మక శక్తి. ఊర్ధ్వ  దిశ – ఆకాశ కు అధిపతి.

10) అనంత లేక శేష (వెయ్యి తలల సర్పము) : అధోలోకానికి/పాతాళానికి అధిపతి.

11) ఆదిత్య – సూర్య : ఉష్ణము, వెలుగు  ప్రసాదిస్తాడు. రంగులు సృష్టిస్తాడు.

12) చంద్ర – నిషాపతి – (చంద్రుడు లేక రాత్రికి గురుదేవులు లేక భర్త). గుణాలు ప్రసాదిస్తాడు. చల్లదనాన్ని వృద్ధి చేస్తాడు. రాత్రులు కామాన్ని ప్రసాదిస్తాడు.

<u>26-11-44:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ</u>***

"H3 చెప్పండి ఇప్పటి వరకు అతడు B1 ప్రజల వలన మోసగింప బడ్డాడని.  ఇహ ఇప్పుడు B1 చేరిక ఇక బ్రహ్మాండ మండలానికి దిగినది. కానీ తన ఔన్నత్యము సిద్ధ పరచు కోవడానికి  H3 కి ప్రాణాహుతి ఇచ్చాడు. కానీ దానిని సరి చేయుటకు సామాన్య శక్తి సరిపోదు. నేను ఇప్పుడే H3 నీ హృదయ బిందువు వద్ద ఉంచాను. అతనిలోకి నింపబడిన అన్ని అనవసరమైనవి తీసి వేశాను. దీని ప్రయోజనం గూర్చి అతడు ప్రియ రామచంద్ర లేక M1 ను వ్యక్తిగతంగా అడగవచ్చును. H3 నన్ను ఎంతో ప్రార్థించాడు. ఎవరైతే అంతర్గతంగా నా వంశ-వృక్షానికి మాత్రమే అనుసంధించబడి ఉన్నారో వారి వద్దకు తనను సాధ్యమైనంత త్వరగా చేర్చమని. నేను ఆ ప్రార్దనను ఆమోదించాను మరియు ఒక సారి చాలా స్పష్టంగా బదులిచ్చాను కూడా.

నేను ఈనాడు అతడిని మహా మహాయోగులు ఎవరి ముందు బడి పిల్లల వలె కనిపిస్తారో ఆయనకు అర్పిస్తున్నాను. H3 అతని ఆదేశాలను తప్పక పాటించిన ఎడల నేను అతడిని పరి పూర్ణ స్థితి వరకూ తీసుకువెళ్తానని ప్రమాణం చేస్తున్నాను. ఇప్పటివరకు బ్రిజ్ మోహన లాల్ మరియు ఇతరులు నా  వారసత్వ ప్రతినిధి విషయంలో మోసం, దగాతనం కింద ఉన్నారు. ఈ విషయం కూడా బహిర్గాతం అయ్యే సమయం వస్తున్నది. నేను బ్రిజ్ మోహన్ లాల్ కి కూడా చెప్తాను. అతడు మరల ఒకసారి నా వద్దకు వచ్చి ఈ రహస్యాన్ని నేను ఆజ్ఞ ఇచ్చే వరకు వెల్లడి చేయనని ప్రమాణం చేస్తే అతనికి చెప్తాను.  అతడు ఒక వేళ ఈ రహస్యం నా అనుజ్ఞ కు ముందే బహిర్గతం చేస్తే నేను అతడి ఆత్మను ఆక్రమించి మరి ఎవరైనా ప్రత్యేక వ్యక్తికి ఆ దేశాన్ని ఇస్తాను. నాకు వారసత్వపు ప్రతినిధిని గుర్తించడం H3 సామర్థ్యము లోనికి ఉన్నప్పటికీ అది పెద్ద లెక్కలోకి రాదు. నేను మొత్తం ప్రపంచానికే సవాలు విసురుతున్నాను ప్రజలు ఎంతగా తమ భావనా శక్తిని విసిరినా అది నా వారసత్వ ప్రతినిధి యొక్క అసలు స్థితిలోని మొదటి మెట్టును చేరుతుంది. నాకు మాత్రమే తెలుసు ప్రియ రామచంద్ర యొక్క అంతిమ దశకు పరిమితి ఏదో!  ఇప్పుడు ప్రశ్న ఉదయిస్తుంది నేను ఇది ఇప్పుడు ఎందుకు ప్రకటిస్తున్నాను ? నా దేహత్యాగము అయిన 13 సంవత్సరముల తరువాత ? దానికి జవాబు అది ఆ సమయం లో రహస్యంగా ఉంచాల్సిన సందర్భము. అది అతని జీవితానికి ప్రమాదకరమైనది మరియు ఇప్పుడు కూడా అది ఆ కొద్ది మంది ప్రజలకు N1 తెలిస్తే వాళ్లు అతణ్ణి ఈ ప్రపంచం నుండి పంపే ప్రయత్నం చేస్తారు. వారు తమ ప్రయత్నంలో సఫలత పొందలేరు. అది వేరే విషయం. వారు కొద్ది అవగాహనకే విషప్రయోగం చేద్దామని తలచారు. కానీ నేను ఈ ఆలోచనను ఆ దుష్టుని(M3) హృదయంలో ధృఢం కాకుండా చూశాను ఇప్పటివరకు. అందుకే నేను ఇన్నాళ్ళు ఈ విషయాన్ని మరుగున పరచి ఉంచాను. అతడిని నా వారసత్వ ప్రతినిధిని ఎవరు ప్రేమిస్తారో వారు నా ప్రేమతో  తడిసి పోతారు. ఎందుకంటే రామచంద్ర అస్థిత్వము లోని ప్రతి కణమూ నాలో లయమైనది. నేను నా పూర్ణ శక్తితో అతనిలో లయమైనాను !

***<u>తరువాత పూజ్య గురుదేవులు కఠీనమైన ఆదేశం ఇలా వచ్చింది.</u>***

“నాకు ఇప్పుడు సహనం లేదు! A1 యొక్క విధ్వంసం ఆరంభించుము. అతనివంశ వృక్షపు జ్యోతి ఆర్పివేయబడాలి. నేను ఈ పని నే ముగ్గురికి అప్పగిస్తున్నాను రామచంద్ర, మదన్ మోహన్ లాల్ మరియు రామేశ్వర్ ప్రసాదు మిశ్రా.

మీరు పనిని ఈ విధంగా పంచు కొనండి మీలో మదన్ మోహన్ లాల్ అతడిని పూర్తిగా స్థూలత్వం కలవానిగా చేయాలి. అతని మెదడులో ఆలోచనా సామర్ధ్యము లేకుండా చేయాలి. రామేశ్వర్ ప్రసాదు మిశ్రా ఆతనిలోను మరియు అతని సహచరుల అందరిలో నుండి జీవము తీసివేయాలి A1 తో సహా! నీవు రామచంద్ర ప్రవక్త ప్రవక్తత్వ స్థితికి ఆరోహించి...అక్కడనుండి నాశనము చేయుము. అతడు A1 చాలా భయంకరమైన సాధన(ఆమాల్) ఆరంభించాడు. మీ ముగ్గురు కలిసి మీ కుటుంబాలు పిల్లలను రక్షించుకోవాలి. వారు ఎక్కడున్నా నేను ఇప్పుడే M.. వెళుతున్నాను మరియు Kh...కూడా వెళతాను. అచట నీ కుమార్తెలు ఉన్నారు కదా !? (A1 దెయ్యపు ఐక్యత ను ఆరంభించాడు!)

***<u>మరికొంత సేపటికి పూజ్య గురుదేవులు నుండి నిర్దేశము</u>***

“నిన్న సూచించినట్లుగా నేను నీ రామేశ్వరం యాత్ర ఏర్పాట్లు పూర్తి చేశాను. ప్రియ రామచంద్రతో వాళ్ళు మాట్లాడుతున్నారు కనుక క్షాళన పూర్తి కాలేదు. నేను అది రేపు చేస్తాను.

అతని ప్రతి కణంలోనూ ‘భూమ’ యొక్క పరిపూర్ణ స్వరూపము కనబడుతున్నది. డిసెంబరు 10 న లేక ఒకటి రెండు రోజుల తరువాత గాని బయలు దేరడానికి ప్రయత్నించు. అక్కడ రామేశ్వరం వద్ద సన్యాసులు మోసం చేస్తున్నారు. ఇప్పుడే నేను ఈ విషయంలో వారి నాశనమే ఉత్తమ విధానం అని అనుకుంటున్నాను. కానీ నీవు ఈ పని సరిగ్గా ఆ స్థలం చేరిన తర్వాత నా ఆదేశం అనుగుణంగా ప్రారంభిద్దువుగాని. నిజాం రాష్ట్రం తలకిందులు చేయబడాలి. ఇది నిర్ణయింపబడినది. ద్వారక వద్ద నేను చాలా వింత విషయాలు గమనిస్తున్నాను. పూజారులు విభిన్న తరహాలలో అరాచకం చేస్తున్నారు. యాత్రికుల జేబులు బాగా దోచుకోవడం జరుగుతున్నది. ఈ పవిత్ర స్థలము చాలా అపవిత్రమైన పోతున్నది.

ఇష్టమువచ్చి నట్లుగా కల్తీ కూడా కొనసాగుతున్నది. వీటన్నిటి నాశనము ప్రభావితం చేయబడాలి.”

***<u>ఇంకా తరువాత పూజ్య గురుదేవులు సూచన ఇలా ఇచ్చారు</u>***.

“నేను M5 ని బ్రహ్మాండము నుండి పరబ్రహ్మాండానికి అచటి నుండి వినమ్రమండలానికి ఉద్ధరించాను. కానీ అదృష్టం లేని వారు పరిపూర్ణ మార్గదర్శి ఉండి ఏమి లాభం పొందుతారు! ‘ఖిజ్రా అలెగ్జాండర్ ను అమృత సరస్సునుండి దప్పిక పెదవులతోనే తిరిగి తీసుకు వచ్చాడు’ అనేది పర్షియన్ సామెత.

M5 నీతో ఎంత పొగరు మోతు గొంతుతో మాట్లాడాడుట? నేను అతనికి ప్రాణాహుతి ఇచ్చినందుకు తెచ్చినందుకు బాధపడ్డాను. నేను అతనికి ఎంతో చేసినందుకు ఇప్పుడు అతని అదృష్టం స్పష్టంగా లేదు. ఇంతకంటే ఎక్కువ వద్దు. నేను అతడిని ధ్రువుని స్థితికి తీసుకు వద్దామని అనుకున్నాను. అతని రహస్యాలు వెల్లడించవద్దు.

<u>27 -11- 44</u>

నిన్ననే నేను H3 ని పిండ ప్రదేశము నుండి బయటకు తీసుకువచ్చాను. నేడు అతని యాత్ర ప్రాంతము బ్రహ్మాండ మండలము. దైవం అతనికి మరింత విజయం చేకూర్చు గాక! ఇది యాత్రకు తయారు చేయడం.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** : సాయంకాలం 7:02 నిమిషాలకు

A1 నుండి దీక్ష పొందిన అందరూ - వారు ఏ మతానికి చెందిన సరే ఇప్పుడు వారి అనుసంధానములు త్రెంచి వేయబడినవి. B1 మినహాయించి మిగతా వారందరి వినాశనము జరగాలి. ఒకవేళ S8 సరియైన దారి లోనికి రాకుండా ఉంటే అంతయు నవంబరు 29 న తీసి వేయుము.

**<u>తరువాత పూజ్యగౌరవనీయులైన గురుదేవులు వ్యక్తం చేస్తూ</u>** “ఇప్పుడు రాత్రి 9.00 గంటలకు, H3 యాత్ర చేసేది పర బ్రహ్మాండమండలం లో.

28 -11- 44.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము***

"M5 ఇప్పుడు ఎలాంటి ప్రాణాహుతి పొందాడంటే ఎవరికీ అంత ప్రసాదింప పడటం జరగదు. పిండ, బ్రహ్మాండ, పర బ్రహ్మాండ మండలాలు తగినంతగా వికసించాయి. అతడు ఇప్పుడు శిక్షణ ఇవ్వడానికి అర్హుడు. కానీ నిస్సహాయులం.

రామేశ్వర్ ప్రసాద్ మిశ్రా కు ఒక ధ్యానాభ్యాసం చాలా ప్రయోజనకారి. అతడు పక్క పైన గానీ మరేదైనా గానే తన వీపు పై పడుకొని అలాగే కొంత సేపు ఎఱుకతో ఉండాలి. కానీ ఏమీ కదలరాదు. అప్పుడు అతడు ఇలా సూచన ఇచ్చుకోవాలి 'తన మార్గదర్శకునిచేత అంతవరకూ జాగృతం చేయబడిన ఆధ్యాత్మిక బిందువులన్నీ వికసిస్తున్నాయి మరియు మార్గదర్శకుని శక్తి అన్నింటి నుండి చొచ్చుకుపోతున్నదని దృఢ భావన కలిగి ఉండాలి. ఈ అభ్యాసం చేస్తూ ఎప్పుడు తుల్యావస్థ వృద్ధి చెందుతుందో అప్పుడు అతడు అదే భావనతో ఉండి అలా పడుకొని ఉండాలి. ఇది చాలా ప్రయోజనకారి అని ఋజువు అవుతుంది. M1 కి అది అవసరం లేదు. K2కి కూడా ఈ సాధన ఇవ్వవచ్చు ధ్యానానికి.

N1 చేత దీక్ష పొందిన వారికి సూత్రములు త్రెంచి వేయము మరియు 11 గంటల 44 నిమిషములకు ఉదయం ఆదేశం పూర్తి చేయబడింది. B1 కి A1 తో ఉన్న సూత్రము నిన్న రాత్రే 11.49 నిమిషములకు త్రెంచబడినది. ఇప్పుడు A1 సూత్రము కూడా నా పూజ్య గురుదేవులచే త్రెంచబడినది. A2 దశను తీసి వేయము. ఆదేశము పూర్తి చేయబడినది. A1 నుండి ఇక్కడకు వచ్చిన లేఖలు అతనికి పంపిన లేఖలు యొక్క కాపీలు సిద్ధం చేసి వాటిని బ్రిజ్ మోహన్ లాల్ కి పంపించాలి. మదన్ మోహన్ లాల్ ద్వారా M5 కి M1 ద్వారా C1 తో ఎలాంటి సంబంధమూ లేకుండా చేయాలి. చతుర్భుజి సహాయి రామచంద్రకు రాసిన లేఖను M5 కి చూపించి చతుర్భుజి సహాయికి అలా వ్రాయడానికి ఎంతవరకు హక్కు ఉన్నదీ అందుకే అతడిని నా శిష్యరికంనుండి త్రెంచివేసినట్లు తెలుపుము. M1 ఈ పని సాయంత్రానికి

చేసి నేను సాయంత్రం ఇక్కడకు వచ్చేసరికి నాకు నివేదిక ఇవ్వాలి. నేను A1 నే లెక్కచేయనప్పుడు C1 ఎంత...!?

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు తదుపరి నిర్దేశం</u>***

"నేను M5 యొక్క పరిణామ వినమ్రతకు సంతోషించాను. మరో విషయం అతనికి అనుభవం ద్వారా ఋజువైతే అతడు చంచలత్వం వదిలేస్తే ప్రతినిధి ఎవరా అని అప్పుడు నా కృపను చూస్తాడు...."

29- 11- 44

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నుండి నిర్దేశము</u>***:

"నేను రామచంద్ర లోని ప్రతి కణమును తేజోమయం చేశాను మరియు ప్రతి కణంలోనూ 'అంతిమ సత్యము' యొక్క పూర్ణశక్తి నెలకొని ఉన్నది. మదన్ మహల్ లాల్ కి అభినందనలు తెలియజేయము. నేను అతడి శిష్యులు M8 ని పరిపూర్ణడిని చేశాను. మరియు అతనికి ప్రణాహుతిని ప్రసారం చేసేందుకు అనుజ్ఞ ఇచ్చాను. అతను గ్రామాలు తిరిగి పని చేయాలి మరియు అతని పుస్తకంలో నేను నా వారసత్వ ప్రతినిధి బాబు రామచంద్ర ద్వారా అతనికి అనుజ్ఞ ఇచ్చానని మరియు అది అతని(M8) మార్గదర్శి మదన్ మోహన్ లాల్ చేత ధ్రువీకరించబడినట్లు వ్రాసుకోవాలి. మరియు మదన్ మోహన్ లాల్ అతని నుండి పని తీసుకోవాలి.

"నేను ప్రియా రామచంద్రకు పరిపూర్ణంగా అనుసంధింపబడి ఉండుట వలన అతడు ప్రవృత్తి రీత్యా చురుకైన వాడు అవుట వలనను నేను ప్రాణాహుతి విషయంలో అదుపు చేస్తుంటాను. అతడు ఇప్పుడు ఈ విషయంలో సరియైన పరిధికి వచ్చాడు. కానీ భావనలో త్వరితము ఇంకా ఉంది. అతని కోరికలు భోగానికి వచ్చేట్లు త్వరగా వరుసగా వచ్చేట్లు చేయుటకు కారణము అదియే. ఫలితంగా అందువల్ల అతని పవృత్తిచే ధృవ, ధృవాధిపతి, పారిషదులను త్వరగా సృష్టించాలి. ఒకటి రెండు విషయాల్లో నేను తొందర పడాల్సి వచ్చింది. అతనికి ఏ భావం వచ్చినా దాని ప్రతిధ్వని అంతిమ సత్యం లో ప్రతిధ్వనిస్తుంది.

అందుకే నేను దానికి అనుగుణంగా చేసి తీరాల్సిందే. మరో మార్గం లేదు. నాకు మొదటి నుండి ఇప్పటి వరకు అతని అభ్యాసము ఇదియే. అతడు తన విషయంలో చాలా త్వరగా ఉన్నాడు మరియు ఇతరుల విషయంలో అలాగే ఇవ్వాలనుకుంటాడు. అంత దీర్ఘకాలం నుండి ఉన్నా ఆ అలవాటును అతడు అంత త్వరగా తొలగించుకోలేడు. ఇప్పుడు అతడు దైవ సంకల్పాన్ని సమ్మతించుటకు వ్యక్తం చేశాడు. నేను అవసరమైనంత మేరకు దానిని సరి చేశాను మరియు దానిని ఇంకా ఎక్కువ నిర్దిష్టంగా చేస్తాను."

01-12- 44:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నుండి వచ్చిన నిర్దేశము***:

"ఆధ్యాత్మికత లో ఉన్నత అభివృద్ధిని కాంక్షించే ఏ వ్యక్తికి అయినా పూజ్య రాధాజీ సూచించిన విధానం తప్ప మరొకటి లేదు మరియు అవసరమైన స్థితి ద్వారానే మన రంగంలో ఎవరైనా అభివృద్ధి చెందారు. ఇది నా ఉదాహరణను కూడా చేర్చి ఉంది. దీనిని నేను తన విధానంలో ప్రవేశ పెట్టిన మొదటగా ప్రజలు తమ గురుదేవులు ఎడల తన అనుభూతిని తండ్రిగానో, ప్రియునిగానో, గురువుగాను లేక మిత్రునిగానో వృద్ధి చేసుకొనిమ్ము. అనుభూతి అనడంలో నా ఉద్దేశ్యము శిష్యుడు తన లో గురుదేవులు యెడల 'ప్రేమ' స్థిరపరచుకొని బాంధవ్యం పెంచుకోవడం అని. అప్పుడు వారు ఆయన్ను అనుసరించవచ్చు. అత్యుత్తమ బాంధవ్యము మరి నీవు నాతో సెలకొల్పుకున్నావు అది. ఏది ఏమైనప్పటికీ వ్యక్తికి గురుదేవులు ఎడల గల మన ప్రవృత్తిని బట్టి మొగ్గు చూపుతుంది. పూజ్య రాధాజీ బాంధవ్యాన్ని మరో రూపంలో స్వీకరించింది. నేను కూడా దానికి ఉదాహరణ అయనప్పటికీ ప్రతివారికి ఈ బాంధవ్యాన్ని నొక్కి చెప్పరాదు. కొందరిలో దీని వైపు మొగ్గు చూపించ లేక పోయే స్థితి ఉండవచ్చు. అటువంటి వారి విషయంలో ఈ ఉపాయం ఉపయోగకరంగా ఉండదు. ఇది గొప్ప హృదయం గల వ్యక్తి యొక్క పని. ఇది అందరూ చిల్లర వ్యక్తులతో పంచుకున వలసినది కాదు. చాలా అరుదైన వారు మాత్రమే దానిని అనుసరిస్తారు. ఇది సత్సంగంలో ప్రముఖముగా చెప్పబడ వచ్చును. అనుసరించవలసిన రూపము ఏదైనా కావచ్చును."

**<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నుండి నిర్దేశము:</u>**

"ఏది నేను తప్పించు కుందామని అనుకున్నానో అది వదులు కోను వీలుకాదు. సర్వాధారకుని ఆదేశం అదే కనుక, ఇది తప్పనిసరి..! ప్రియా రామచంద్రకు స్వామి వివేకానంద తన సొంత వ్యవస్థలో అనుజ్ఞను సూటిగా ప్రసాదించారు. అయినప్పటికీ అతడు నాకు చెప్పమని చెప్పి తనకు తాను ఒప్పుకొనలేదు. అందుచే స్వామి వివేకానంద నన్ను అర్థించారు. అందుకే రామకృష్ణ పరమహంస నుండి అవతరించిన వ్యవస్థలో నేను అనుజ్ఞను ప్రసాదిస్తున్నాను. అది ఇప్పుడు ఆ వ్యవస్థ కూడా అతనికి రామచంద్రకు సంబంధించి ఉంటుంది. స్వామి వివేకానంద దీనిని తన గురుదేవులకు చెప్పారు ఆయన సరే అన్నారు."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు యొక్క సూచన</u>***: "M1 ఈ సిస్టమ్ నుండి అనుమతి ఇవ్వవచ్చు, అతను ఎవరికైనా ఇష్టపడవచ్చు."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము</u>***

"ఎప్పుడు ఈ విషయం – మన వ్యవస్థ లోని అభ్యాసులలో ఉదాసీనత మరియు చంచలత్వ స్థితిని గూర్చి వివేకానంద చెప్పడం...నాకు చెప్పడం జరిగిందో నాకు ఒక విధమైన సిగ్గు కలుగుతున్నది. అందుచే ఇది ప్రాణాహుతి ద్వారా తొలగింపబడాలి. నిన్ను ఈ యాత్రలో (దక్షిణ భారత, ద్వారక) కలకత్తా పంపించను.

2-12 -44:

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము</u>***:

"ఆయా ప్రాంతాల ఆధిపత్యము అబ్దాల్ కింద ఉంటుంది. అవతార పురుషుల హోదా ఇంకా కొద్దిగా ఉన్నతమైనది. ఎప్పుడు నేను ఇక్కడ నుండి ఊర్ధ్వ ప్రపంచానికి వెళ్తానో స్వామి వివేకానంద తన పని కూడా రామచంద్రకు అప్పగించ వలెనని నొక్కిచెప్పారు"

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:</u>***

“రామచంద్ర కు సంత్ కబీరు  తన వ్యవస్థలో అనుజ్ఞ ఇచ్చారు. కానీ అతడిప్పుడు నా వైపుకు చూస్తాడు కనుక నేను ఆ వ్యవస్థలో  కూడా పనిచేయడానికి అనుజ్ఞ ప్రసాదిస్తున్నాను. నాకు కూడా ఈ అనుమతి ఉంది. నా జీవితకాలంలో ఇవ్వబడినది నాకు.

4-12- 44:

***గౌరవనీయమైన గురుదేవులు నిర్దేశము:***

“ప్రియ రామచంద్ర సామాన్యమైన పద్ధతి ఏమంటే అభ్యర్థి యొక్క స్వీయ శక్తిని ఆయా నిర్దిష్ట బిందువుల వద్ద ఉత్తేజ పరచడంగా ఉంటుంది. అతడిని బయట నుండి పొందుపరచుట బదులుగా. ఈ విధానం అభ్యాసి స్వయం కృషి తో ఎంత స్థితి వరకూ చేరగలుగుతాడో అంత వరకు ఉంటుంది మరియు ఇది అత్యుత్తమ విధానం. అభ్యర్థికి వాస్తవమైన ప్రయోజనకరమైన విధానం దీనికి మించినది  ఏదీ లేదు !

***గౌరవనీయమైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ***

“పూజ్య శ్రీ కృష్ణభగవాన్ ఇప్పుడు ఏమిచెప్పారో అది ఎవ్వరికీ వెల్లడి చేయడం నాకు ఇష్టం లేదు మరియు స్వామి వివేకానంద దీనిని పూర్వమే చెప్పియున్నారు. అది రహస్యంగానే ఉండిపోతుంది. అది నీతోనే ఉండి పోతుంది. ఎన్నడూ ఈ స్థితి నుండి ఎవ్వరికీ ప్రాణాహుతిని  ఇవ్వద్దు. నేను ప్రియ రామచంద్రకు ఎంత శక్తిని ప్రసాదించానంటే అతడు యావత్ ప్రపంచపు ముఖ చిత్రాన్ని వారం రోజుల్లో పునర్నిర్మాణము చేయగలడు. అతడు అది ఒక్క నిమిషంలో కూడా చేయగలడు కానీ అలాంటి తొందరలో ప్రజలు బ్రతకజాలరు!

5 -12 -44

***గౌరవనీయమైన గురుదేవులు నిర్దేశము:***

“స్వామి వివేకానందజీ శ్రీ రామ చంద్రను తనవలె రూపొందించారు. ఇది చాలా ఆనందకరమైన విషయం. అనగా పూజ్య స్వామీజీ యొక్క మొత్తం శక్తి రామచంద్ర లో లయ మైనది. ఇప్పుడు ఈ వర్ణం కూడా మన వ్యవస్థలో నెలకొంటుంది

10 -12 -44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ***

"ప్రజలు నిరీక్షిస్తున్నారు. ఆదేశాలు జారీ చేయబడ్డాయి. రేపు ప్రయాణం ఆరంభించవద్దు నాకు ప్రదేశాలు అంతా స్పష్టంగా ఉన్నట్లనిపిస్తే నేను అనుజ్ఞ ఇస్తాను బహుశ నీవు మంగళవారం 12- 12 -44 న బయలుదేరాల్సి ఉంటుంది అంత, కాలం పై ఆధారపడి ఉంటుంది అగస్త్య మహర్షి నీభద్రతకు హామీ ఇచ్చారు; మరియు ప్రదేశాలన్ని కూడా సిద్ధంచేశారు స్వామి వివేకనంద మద్రాసు ధ్రువుని మీ రక్షణకి ఆజ్ఞాపించారు నీవు ఆధ్రువుని మద్రాసు రైల్వే ప్లాట్ ఫారంపై అడుగుపెట్టినప్పటి నుండి తన విధి మొదలవుతుందని చెప్పడంలో నీవు కాస్త పొరపాటు చేశావు. నీవు అతణ్ణి ఇంకాముందు నుండే పనిని స్వీకరించమని చెప్పాల్సింది.

రామచంద్ర సాహెబ్ మరియు మదన్ మోహన్ లాల్ మధ్య సంభాషణ జరుగుచుండెను. బాబూ రామచంద్ర తెలిపెను, "మొదట్లో ఎవరైనా యోగి నాతో పరోక్షముగా మాట్లాడడం జరుగుతుండేదో, వెంటనే, అతను ఏమి చెప్పుచున్నాడో! నా అవగాహనకు వచ్చెడిది" అని.

ప్రియరామచంద్ర ఎంత ఉన్నతంగా ఎదిగాడో మరియు లయము అయినాడంటే పెద్దల భావన ప్రవాహము ఆఎత్తుకు కుదుపును ఇవ్వలేకపోతున్నది. అతడు కాస్త దిగువకు దిగితే అప్పుడు గ్రహించగలుగుతాడునిజానికి నియమం ఏమంటే వ్యక్తిఇప్పుడు తనను తాను తక్కువ స్థాయిలోనే ఉండేట్లు చూసుకోవాలి పని సమర్థవంతంగా చేయుటకు....నేను అతన్ని ఈ విషయంలో బలవంత పెట్టను మరియు అతనికి తెలుసు నేను అవసరమైనప్పుడు అతన్ని ఆదేశిస్తారు అని M1 గారు ఈ పద్ధతిని అభ్యసించాలి వ్యక్తి తాను ఉన్న అసలు హోదా కంటే దిగువగాఉండుట హృదయాన్ని వ్యక్తి తన దృష్టిలో పెట్టుకోవడానికి రామచంద్ర అనుసరించే విధానం మంచిసాధనం ఇప్పుడు నేను విశ్రాంతిలో ఉన్నాను అతడు ఒక పద్ధతి కనుగొన్నాడు అది చాలా అత్యుత్తమమైనది పూర్వము దానికి మించినది లేదు. అతడు రాత్రి 9 గంటలకు

అనుసరించాల్సిన సాధన విధానాన్ని కనుగొన్నాడు దానికి సూచననోట్సోవున్నది అది అవసరమైనట్టిది.ఇప్పటి పరిశోధనను నేను స్వామి వివేకానంద జీవి కూడా చెబుతాను. ఈ విధానము గురు శిష్యులిద్దరూ కలిసి ఉపయోగపడుతుంది ఈ విధానము ఏమి ఆశిస్తున్నట్టు అభ్యర్థి ఎవరైనా తన హృదయంలో గురుదేవులు రూపాన్ని ధ్యానించమని చెప్పబడితే అతడు తాను ఏ పెద్దనైతే ధ్యానానికి స్వీకరిస్తున్నాడో ఆయనభూమతో అనుసంధింపబడి ఉన్నాడనే భావన కలిగి ఉండాలని ఆదేశించబడింది. ధ్యానము ఈధృఢ భావనతో ఆరంభము చేయాలి. ఈభావన ఒక్కసారి మనస్సుకు తెచ్చి గురుదేవులు రూపంపై ధ్యానం చేసే ముందుగా మరియు సాధనలోనిమగ్నమయితే అదింకా ఉత్తమం.

ఒకవేళ సాధకుడు జ్యోతిపై ధ్యానం చేయాలని ఆదేశించబడిన ధృఢ భావనకు తీసుకొని జ్యోతి భూమ దివ్యశక్తినుండివచ్చేజ్యోతియనిభావించమని ఆదేశం పడాలి ఈ పరిశోధనలన్నీ (నోట్) పుస్తకములో వ్రాయబడాలి

<u>11- 12- 44</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

ఎంతో పనిపై వచ్చి పడుతున్నది ఇదంతా ఎలా ఎదుర్కోగలుగుతాం నాకు తెలియడంలేదు నీఆరోగ్య స్థితి చూస్తే నిరంతరం ఎవరైనా వైద్యుడు పరివేక్షణలో చూస్తుండాలి. అయినప్పటికీ దివ్వదేశము ముందు మన అభీష్టాల తో పనిలేదు ఇదంతా భూమా జాతవ్రాయబడి ఉన్నది ప్రతి వారు ఈ విషయంలో నిస్సహాయులు.

<u>13- 12- 44</u>

**<u>పూజ్యగౌరవనీయుల్లైన గురుదేవులు యొక్క వ్యాఖ్య:</u>**

"సామీ వివేకానందజీ ఆదేశాలన్నీ నావలె విలువైనవి."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము</u>***

"A3 లేఖ గూర్చి నేను ఫతేఘర్ ప్రజలను, షాజహాను పూరు నుండి ఏది వస్తే దానిని సమ్మతించ మని చెప్పాను ఇదిచెప్పాల్సిన అవసరం ఉంది వారి చెవులకు పిలుపులు చేరినవి ఇప్పుడు సహాయం చేసే ఈ ప్రజలు దీర్ఘకాలంలో వారితో కలిసిమెలిసి ఉపయోగకరముగా ఉండరు చివరికి అవసరమైనది నీవు మాత్రమే చేయాలి వారి కోరిక సాధ్యపడేది కాదు.ఆవిడ లాలాజీ ధర్మపత్నిని విలువను ఇప్పటికీ గుర్తించలేదు ఆమెకు ప్రతివారి ఎడల ఉన్న ఆప్యాయత దాదాపు ఒకటే ఇది ప్రశంసనీయము మహిళలు ఏమైనప్పటికీ విచారణకు విచక్షణను కలిగి ఉండరువారు బాహ్యంగావ్యక్తపరిచే పొగడ్తలను ముఖస్తుతులను ఇష్టపడతారు అందువలన వారు ఎవరి వలన అలాంటి కపటాలకు పడిపోతారు. ఆవిడకువిధేయంగాఉండవలసిన అవసరం లేదు. అది నా ప్రయోజనాన్ని బలహీనపరిచేటప్పుడు నేను ఇది భండారాలో ప్రకటనకు సంబంధించినచెబుతున్నాను పరిణామాలు ఏమైనప్పటికీ ప్రకటన చేయబడాలి.

<u>18-12-1944</u>

**<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:</u>** "నీవు అచ్చట పని పూర్తి చేశావు. రామేశ్వరానికి రేపు వెళ్లుము. నీవు 'అంతిమ సత్యం' లో లయ మవడం నాకు హాని కలిగించినది. నేను ఏ పనీ చేయలేక పోతున్నాను. నా అంతట నేను."

<u>22 -12- 44</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము</u> ఇస్తూ***

"నీవు అచ్చట చాలా పని చేయాల్సి ఉంది మొత్తం ఆలయాన్ని తేజోవంతం చేయుము. ఈ శివ కుండం కోనేరులో పాదాలు కడుక్కోవాలని ఆదేశము. నీ చరణ విద్యుత్తు ఆ కోనేటి నీటిలో నెలకొంటుంది. నీవు ఇక్కడప్రతి మారుమూలలు తేజోమయం చేయాలి యాత్రికులు ప్రయోజనం పొంద గలుగుతారు పూజారుల నాశనాన్ని ఆరంభము చేయముడానికి నీవు మొదట ఎవరిని కలుసుకుంటావు అతనితో మొదలుపెట్టు దానికి ధనుష్కోటికి వెళ్లాల్సిన అవసరం లేదు ఇతర స్థలాలన్నీ దర్శింపబడాలి రాత్రంతా మేలుకొనే ఉన్నాడు అందుచే

విశ్రాంతి తీసుకోండి మద్రాసు వద్ద జరిగిన పని బాగుంది ఆధ్యాత్మిక శిక్షణ నిజమైన స్థితిలో అచ్చట అప్పుడే ఆరంభంగా రాదనే నీఉద్దేశ్యంసరియైనదే ఈభాగము అన్నిటికన్నా చివరికి వస్తుంది నీవు చూసిన సేవకుడు సరియైన వాడేభయపడవలసిన అవసరం లేదు అయినప్పటికీ ముందు జాగ్రత్త అవసరం."

25-12-1944

*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము*:

"నీవు శ్రీలంకకు ఉపద్రవము సృష్టించితివి. నేను సరియైన క్షణంలో రాకుంటే చాలా మంది ప్రజలు తమ జీవాల్ని కోల్పోయేవారు. నీవు అంతిమ సత్యం యొక్క మొత్తం శక్తిని శ్రీలంక వైపు తిప్పావు. అందులో కొంతను తీసి వేయుము. ప్రజల మనస్సులో సామాన్యమైన చైతన్యం కోల్పోయి స్తబ్దత తో నిండిపోయింది. అతిశక్తిని తీసి వేయుటకు త్వరపడుము. ఆదేశము నిర్వర్తించబడింది.

"నీవు ఇప్పుడిక శ్రీలంకపై ఏమాత్రమూ దృష్టి పెట్టకుము. ఇక్కడనుండి రేపే బయలు దేరుము."

*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము*

"ఈయన చాలా గొప్ప ఋషి. ఆయనకు శ్రీలంకలో సాటి ఎవ్వరూ లేరు. ఆయన C...ను తలక్రిందులు చేయాలని అడుగుతున్నారు. కాని ఇంకను దైవం నుండి ఆ దేశం లేదు."

27 12 44

*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ* :

"ఋషి పెద్దలలో నాకు ఎంతో ప్రశంస కలిగింది మరియు ప్రతి వారి దృష్టినీపై స్థిర పడుతున్నది. నీ తర్వాత ఈ పవిత్ర కాలాన్నే ప్రజలు గుర్తుంచుకుంటారు ఈ పని పూర్తైన తర్వాత దివ్యకృప నీపైఇంకా ఎక్కువగాకురుస్తుంది అది ఈ పనికి బహుమానము ఎక్కడి

పనులు నీ ద్వారా త్వరగా ముగింపు చేసి నిన్ను తమ తేజో లోకానికి పిలిపించుకోవాలని ఋషి పెద్దలు అభిప్రాయపడుతున్నారు. కానీ నేను ఈ ఉద్దేశ్యముతో. లేనుఇది జరగనీయను.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ:***

"ఈ పరిశోధనను మధురైలో ఉపయోగించిన నూతన పరిశోధన షాజహాన్ పూరు చేరిన తరువాత పుస్తకములో వ్రాయము.

(మదురైలో ఉపయోగించబడుతుంది) విధానం: నేను మధురై అన్ని వైపులా శక్తితో సూక్ష్మ రూపంలో వ్యాపించి, , భూమి మరియు (దాని) పరమాణువులలోకి శక్తి నింపాను.

29- 12 -44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:***

"కన్యాకుమారికి రేపు వెళ్లుము మరియు దానిని బాగా తేజోవంతమవుతుంది కానీ శ్రీలంక వల్లే కాదుతిరిగి వచ్చిన తర్వాత ఒక రోజు ఇక్కడ త్రివేంద్రంలో ఉండీ అప్పుడు మైసూరుకు ఉదయపు రైలులో బయలు దేరుము బెంగళూరు లో ఉండాల్సిన పనిలేదు అచట నీవు వేలూరు లాంటి ప్రదేశాలు కొన్నిచూడవచ్చు దాని తరువాత హైదరాబాద్ వెళ్ళవలెను అక్కడ పనిఎదురుచూస్తోందిఅక్కడినుండి దౌలతాబాద్ అజంతాను దర్శించిన బొంబాయి చేరాము నేను అక్కడ ఎంత సమయం ఉండాలో చెప్తాను పూనా వెళ్ళవలసిన అవసరం లేదు. బొంబాయి నుండి ద్వారకకు వెళ్ళము. బొంబాయ్ నుండి ద్వారకా వెళ్ళుము. త్రివేంద్రంలో కూడ పని మంచిగా జరిగింది. త్రివేంద్రంలో కావలసినంత ఎక్కువ దృష్టి పెట్టియున్నావు. ఇప్పుడు ఇంకా అవసరం అనిపించడం లేదు. సున్నితమైన ఆలోచన పెట్టుము. పద్మనాభ స్వామి మందిరం మంచిగా ప్రకాశవంతమైనది. ఈ రోజు రాత్రి బ్రాహ్మణుల వినాశనము చేయుము. ఈ జాతి హిందూ సమాజమును సర్వనాశనము చేసినది. తీవ్రమైన నాశనము యొక్క అవసరం ఉంది

31-12-44

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు సూచన:***

"నీవు నిన్న (30-12-1944) కేప్ కొమోరిన్‌కు వెళ్లావు. మీరు మార్గంలో పనిని పూర్తి చేసారు. వాతావరణం మొత్తం మారిపోయింది. రేపు ఉదయం ఇక్కడ నుండి ప్రారంభించండి. ఇకపై ట్రావెన్‌కోర్ రాష్ట్రంలో (ప్రస్తుతం కేరళ అని పేరు పెట్టారు) ఉండాల్సిన అవసరం లేదు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు ఇలా వివరించారు:***

"స్వామి వివేకానందజీ నీవు జనకుని వంటి రాజుగా జీవించాలని చెప్పారు

3-1-45:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:***

"నేను నిన్ను ఇక్కడ (బెంగళూరు) ఒకరోజు ఉండమని ఆజ్ఞాపించారు ఎందుకంటే నేనూ అలిసి ఉన్నావు మరియు ఇంకా ప్రయాణం చేసే స్థితిలో లేవు లేకపోతే ఉండడానికి ఇష్టపడేవాడిని కాదు.

21-1-1945

సూరత్ రైల్వే స్టేషన్ దాటినందున గుజరాత్‌ను ప్రకాశింపచేమని ఆదేశాలు వచ్చాయి.

23-1-1945

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు ఆజ్ఞలు***:

"నీవు ఇక్కడ ద్వారక పని పూర్తి చేసిన తరువాత ఇంటికి వెళ్ళుము. నీవు మధుర అత్తగారి ఊరు లో ఒకటి లేక రెండు రోజులు ఉండవచ్చును. నీ భార్యను షాజహానుపూర్ అప్పుడే తీసుకు వెళ్ళవద్దు. ఈ నిషేధం భండరా సమయం వరకూ ఉంటుంది. ఆమె తనకు తానూ వస్తే సమస్య లేదు. కాని కొన్ని కారణాల రీత్యా ఇప్పుడే అక్కడికి రావడం మంచిది కాదు. నీవు ఓఖా వెళ్ళడం అవసరం."

24-01-1945

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:***

"దేవాలయం సరిపడా తేజోమయం అయ్యింది. ఇప్పుడు పట్టణం పై దృష్టి పెట్టుము"

02-02-1945

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:***

"నేను చేయలేక పోయిన పనిని నీవు చేస్తే నేను సంతోషిస్తాను. ఆధ్యాత్మిక సంస్థ ప్రతి దానికి నిర్వహణ అవసరం. నా కాలం లో ప్రజలందరి భావనలూ నా పై కేంద్రీకరింపబడి ఉండేవి. శిక్షణ వారు ఎవరి వద్ద నైనా పొందినా నేనంటే వారికి గౌరవమూ భక్తీ ఉండేవి. ఇదే విధానం కొనసాగాలి. ఎవరినైతే ప్రజలు గొప్పవారుగా భావించుతారో, లేక ఎవరినైతే భగవంతుడు గొప్పవానిగా చేసియున్నాడో అటువంటి ఒక వ్యక్తితో ప్రజల మనోభావాల ప్రవాహములు కలవాలి. ఇది కూడా సాధ్యమే ! ఏమనగా ప్రత్యేక అస్తిత్వము గల వారిలో నుండి ఎవరైతే ప్రస్తుతస్థితికి తేబడినారో మరియు ఎవరినైతే నా వారిగా తలంచానో వారు ప్రజలను వ్యక్తిగతం గా తమ వైపు ఆకర్షించుకోవచ్చు మరియు వారి అనుసంధానమును తాము ఎవరు మహాత్ముడనీ తలంచారో వారితో చేయాలి. నా ఉద్దేశ్యము వారు తమ శిష్యులనో లేక ప్రజలనో వదలుకొమ్మని కాదు. బాధ్యతను ఆ నిర్దిష్టమైన వ్యక్తికీ అప్పగించమని. ***నా ఉద్దేశ్యము గురుదేవుల యొక్క ఆధ్యాత్మిక ప్రతినిధి నుండే ఆదేశాలు జారీ అవుతున్నాయనే నమ్మకాన్ని వారు ధృడంగా కలిగి ఉండాలి. ఆ ఆదేశాలను పాటించడం వారి విధిగా కర్తవ్యమై ఉన్నది! అనగా ఆ నిర్దిష్టమైన వ్యక్తిని నా ఆధ్యాత్మిక ప్రతినిధిగా స్వీకరిచాలి.***

ఎవరు సంస్థను నిర్వహించాలో వారు తాము ఎలా ఇతరులను తీర్చి దిద్దాలనుకుంటున్నారో అలా తమను తాము నమూనాగా నిర్మించుకోవాలి. ఉదాహరణకు ఒక వ్యక్తీ తానూ మధుర పదార్ధాలు బాగా తింటూ అలవాటు పడి ఇతరులను అలాతీపి పదార్ధాలను తినకుండా చూడడం. అలాంటి వ్యక్తీ మొదట తాను తీపి వస్తువులను మానివేసి అప్పుడు ఇతరులు తినకుండా ఉండేట్లు ఉద్దేశ్యం కలిగించాలి. నా జీవిత మంతా ఇదే నా

సాధన ! నేను ఇతరులు ఏమి అభ్యసించవలేనని కోరుకున్నానో వాటిని మొదట నేను అభ్యసించే వాడిని. ఈ సూత్రాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు అడుగులు వేయవలయును. ఒక విషయం విలువైనది ఉంది గుర్తుంచుకోవడానికి ఏ లోపమైన అది బహిరంగంగా కాని లేక రహస్యంగా కాని శిక్షకునిలో ఉన్నట్లయితే అది చాలా దూరం పోతుంది. మరియు ఎవరైతే తన మార్గదర్శి రూపం పై ధ్యానం చేస్తారో ఆ సాధకునిలో త్వరగా చొచ్చుకొని పోతుంది. అదియే కారణము గురువు రూపం పై ధ్యానం చేయడానికి. ఆ గురువు స్థితి సమతుల్య స్థితికి వచ్చి ఉండాలి. మరియు ఆధ్యాత్మిక రంగములో నిషేధింపబడిన లోపములు బాగా లేని వారై ఉండాలి. అలాగే నైతిక సూక్ష్మత్వం కలిగిన వ్యక్తి అయి ఉండాలి. *ఈ రూపం పై ధ్యానం అనేది ప్రతీ వారికీ చెప్పరాదని నా ఉద్దేశ్యము. ఆ స్థితిని చేరే వరకూ ఆ శిక్షణ ఇచ్చే శిక్షకుడు ఇది ఉపయోగింప రాదు. అందుకే ప్రతి శిక్షకుడు తనను తానూ తీర్చి దిద్దు కోవాలి. తనకు తాను ఎలాంటి స్థితిని నిర్మించుకొనాలనగా తన రూపంపై అతని శిష్యుడు ధ్యానం చేయగల స్థితికి తాను చేరుకోవాలి !"*

04-02-45:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము***:

"నేను ఫతేఘడ్ నుండి వస్తున్నాను. వృద్ధురాలు, (లాలాజీ ధర్మపత్ని) కూడా లోభత్వములో పడి పోయినది. స్వామి వివేకానదజీని సలహాను ఆర్థించుము.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:***

"నేను ఈ పనిని (సంస్థను సరి చేయుట) స్వామి వివేకానదజీకి అప్పగిస్తున్నాను) ఇప్పుడు ఏది సరియైనదో అది ఆయనే చేస్తారు. మీరందరూ ఆయన ఆజ్ఞకు విధేయులై పని చేయండి. నీవు ఆయన ఆజ్ఞలను లేశ మాత్రమైనా ఉల్లంఘించినా నా క్రోధమునకు పూర్తిగా గురి కాగలవు. నేను కొంత మేర M1 విషయములో అసంతృప్తిగా ఉన్నాను.

అతడు తన పూర్వపు స్థితికి మరియు అలవాటుకి వచ్చేస్తున్నాడు. అలాంటి ఉన్నత స్థాయికి చెందిన వ్యక్తి ప్రజలను ఆకర్షించడంలో పరాజితుడవుట ఎంతో విచారించ దగిన

విషయము. నేను దీనిని గూర్చి ప్రియతమ రామచంద్రకు చెప్పాను. అతడు ఈ సంగతిని M1 యొక్క పెద్దరికం యెడల గల గౌరవ మర్యాదల వలన చెప్పాడు. ఇప్పుడు నేను నాకై వేలెత్తి చూపించాల్సి వచ్చింది. నేను మొదటగా నా స్వంత ప్రజల ఎడల కఠినంగా ఉండటం ఆరంభిస్తున్నాను. M1 ఎప్పుడూ తనను ఊపివేసే గాలులకు ఊగిసలాడుతాడు. ఈ అశాశ్వత ప్రపంచంలో ఆందోళనలు ఎవ్వరినీ వదలి పెట్టవు. వాటి రూపము మాత్రమే మారతాయి. ఒకరు ఒక రకంగా బాధపడితే ఇంకొకరు ఇకొకరకంగా బాధ పడతారు. మరొకరికి మరో విధమైన కష్టాలు పొంచి చూస్తూ ఉంటాయి. నేను వాటి నుండి స్వేచ్ఛ పొంది యున్నానా ? అలా బాధలు ఉన్నప్పటికీ నేను ఎన్నడైనా నా కర్తవ్యములలో లోటు చేసానా ? అలాంటి సామర్ధ్యము ఉన్న వ్యక్తి అయినప్పటికీ, ఎంత క్షాళన పొందినప్పటికీ తన స్వీయ సంకల్పబలము యొక్క అలవాటు చేతనను తాను క్రిందకు దిగజారుతున్నడు.

అందు వలన M1 తనకు తానే తన సంకల్ప శక్తి చేతనే పనిచేసి ఇలాంటి పతనపు అల్ప ఆలోచనల నుండి ఉద్దరించుకోవడం అవసరం. కాలానికి తగినట్లుగా అతను తనను తాను తీర్చి దిద్దు కోవాలి. పాత కుతంత్రాలు ఇప్పుడు ముగుస్తున్నాయి. అతడు ఎంతో పని చేయవలసి ఉంది. కాని అతని మనస్తత్వము దానికి కేంద్రీకరించుట లేదు. అతడు తగిన సాధనలు విజయం పొందడానికై తీర్చిదిద్దు కొనకపోవడం, విచారకరం."

నేను అతనికై (ప్రయోజనంకై) M1 ఒక సులభమైన సూత్రం చెప్తున్నాను. దానిని అతడు ఒక నిర్ణీత సమయంలో ప్రతీ రోజు చేయాలి. అదిప్రార్ధన. అతని లోపాలు భావనల రూపంలో అతనికి గోచరించే వాటిని దైవం ముందుంచి, వాటిని తొలగించమని ప్రార్ధించాలి. మామూలు సాధన దీనితో పాటిస్తూండాలి. చల్లని వస్తువైన గంధం నుండి అగ్ని జనించుట లేదా ? ఎండు కలప ఉష్ణ విధానము ద్వారా సూటిగా (తిన్నగా) చేయబడుట లేదా ? అతడు ఇతరులు తనవైపు ఆకర్షింప బడేట్లుగా తనను తాను తీర్చిదిద్దు కోవాలి. ఈ విషయంలో ఇంకేమి కావాలన్నా అతడు నన్ను సంప్రదించ వచ్చును. నేను బదులిస్తాను. ఈ విషయము అతని శిష్యుల లోనికి కూడా ప్రాకుతుందేమోనని నేను భయపడు తున్నాను. ఈ

విషయంలో నేను ప్రత్యేకంగా హెచ్చరిస్తున్నాను మరియు ఆదేశిస్తున్నాను. ఒట్టి ఆధ్యాత్మికత మాత్రమే సరిపోదు. దానిని చాలాకొలది మంది మాత్రమే అవగాహన చేసుకోగలరు. సామాన్యంగా ప్రజలు బాహ్య వ్యక్తీకరణ బట్టే అంతరంగమును కనుగొంటారు. భాషణములో ఆకర్షణ, సూక్ష్మమైన ఒంపులు, సొంపులు ఉండాలి. ఇది నేను వారి కోసము చెపుతున్నాను. ఒక వ్యక్తికి ఆధ్యాత్మికంగా ఏలోటూ లేక పోయినప్పటికీ, దాని వ్యక్తీకరణ తగిన స్థాయిలో లేక పోయినట్లయితే నేను అతడిని సంపూర్ణుడని పేర్కొనను. తన ప్రయోజనము నెరవేర్చు కొనడ మనేది వేరే విషయము.

అయినప్పటికీ ఇప్పుడు నేను రెండో విషయములోనికి వస్తున్నాను. ఒకవ్యక్తి తన ప్రయోజనము నెరవేర్చుకొని, ఇతరులను తీర్చిదిద్దే సామర్థ్యము తాను తీర్చిదిద్దు కోకపోతే నేను ఆవ్యక్తిని స్వార్థపరుడు అనడానికి సిద్ధము. ఈ పలుకులు బహుశా చాలా కఠినంగా అని పించవచ్చు.

కాని ఇవి మాత్రమే అత్యుత్తమ మాధుర్యం కలిగి యున్నవి. అతడు వీటిని స్వీకరించడానికి సంసిద్ధుడైతే నేను M1కి ఇచ్చిన ఈ నిర్దేశం నీచేత కూడా వ్రాయబడాలి. మరియూ ఇది తరచుగా ఎక్కువ సందర్భాలలో చదువ బడాలి. దాని స్మరణ అది తాజాగా ఉంచ బడటానికై!

దక్షిణ భారత దేశ యాత్ర గురించి సంక్షిప్త గణనీయత:

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:</u>***

"ప్రియరామచంద్ర దక్షిణ భారత దేశాన్ని ఒక నెలన్నర పాటు దర్శించాడు. అతడు అచట ఎలాంటి ప్రముఖ కార్యాలు నిర్వర్తించాడో చూడటానికై కనులు కావాలి. అతడు ప్రతి ఆజ్ఞను ముగింపు స్థాయికి తీసుకువచ్చాడు. అతని పని గూర్చిచాలా ప్రత్యేక శైలి ఉంది. అది అతని మేధా సంపత్తి యొక్క ప్రశంలకై సంపుటాలుగా భాషిస్తున్నది. అతడు తగిన ప్రదేశాలలో, తన పనిని ఎవరూ చెడగొట్ట కుండా ఉండేందుకై సూక్ష్మ ముడులు వేశాడు. మరొక విలక్షణత ఏమంటే అతను ఆ భూముల ఉపరితలానికి దిగువున కొన్ని గజాల లోతు వరకూ

తేజో భరితం చేశాడు. అతని కార్య సాధనా విధానము అత్యు త్తమమైనది. ఏదైనా ఒక ప్రాంతానికి వెళ్ళే ముందుగానే ఆ ప్రాంతములో భూమిలోనికి చొచ్చుకొని పోయి ఉన్న లోపాలలును తీసి  వేయడం ఇంకా ఉత్తమ మైనదేమంటే దాని ప్రభావము వాతావరణములో కూడా లేకుండా చేసేవాడు. అతడు తొలగించిన కాలుష్యాన్ని కూడా ప్రాణాంతకమైన అంటు జాడ్యంగా మారకుండా ఉండేందుకై క్షాళన మొనరించే వాడు. ఒక ప్రదేశములో నిస్సందేహముగా అతడు కొంటెపని చేసాడు. అది ద్వారకకు చేరిన తరువాత. అతడు లోపాల ప్రభావాల్ని బయటకు తీసి వాటిని క్షాళన చేసే బదులు పశ్చిమ దిశగా మరల్చాడు.  నేను అతని చర్యను కొంటెపనిగా వర్ణించాను కాని ఆ సమయంలో నా కాంక్ష కూడా సరిగ్గా అదియే. అతడు దేవాలయాలను మరి ఒక 100 సంవత్సరాల వరకూ శక్తి భరితం చేయవలసిన అవసరం లేనంతగా ప్రభావితం చేసాడు. ఇంకా తాను నడిచిన కొన్ని నిర్దిష్టమైన వీధులు, సందులు, ధ్యాన ప్రయోజనంకై ఉపయోగపడేటంతటి ప్రభావము కల్గించాడు. కొన్ని పట్టణాలలో ఆ తెజోభరితము,  ప్రతి-తలుపు, గోడ కూడా ప్రభావితం కలిగి ఉండేట్లుగా చేయబడింది. అచటి వాతావరణములోని కణములను అంతటిని తేజోమయం చేసి వాటిని మరెవ్వరూ చెడకొట్ట కుండా తగిన రక్షణ చేసాడు. చాలా తరచుగా మొత్తం నగరాలు ఎంతగా శక్తి తో నింపినాడంటే  ప్రజాలందరూ అధ్యాత్మిక దశలన్నీ ప్రయత్నము లేకుండా దాట గలిగేట్లుగా సంభవించినది. అది, అయినప్పటికీ నా ఉద్దేశ్యము కాదు. ఎందుకంటే అది ప్రకృతి కార్యమును అంతము చేస్తుంది.  మరియు ప్రకృతికి మూలజీవనమైన భిన్నత్వం,  వైరుధ్యం మాయమవుతాయి. అయినా అతడు సర్వకాలమూ తాను తన కర్తవ్య నిర్వహణ పూర్తి చేయడంలో ఏమైనా లోటు కల్గుతుందేమోనని భయ పడుతుండే వాడు. అంతటి భారమైన కార్యములో నిమగ్నంమై ఉంటే తనచేతిలోని పని పూర్తి అవుతుందో లేదోనని ఖచ్చితంగా నమ్మకం కలిగి ఉండేవాడు కాదు. కారణం మేంమంటే అతడు తనను తాను ఎంత మేరకు ఋణాత్మకం (శూన్యం) చేసుకున్నాడంటే అతని భావన ధనాత్మకత అంచునైనా స్పృశించకుండా ఉండి పోయింది.  అది నా స్వీయ తప్పిదం.

"అతని యాత్రా సమయంలో ఒక కోరిక అతనిలో ఉత్పన్నమైనది. కన్యాకుమారిచేరిన తరువాత ఇంతకు ముందు ఎన్నడూ సంభవించినంతగా ఏదైనా శిలను సమ్మోహిత మొనర్చుదామని ! అతని కోరిక మేరకు స్వామి వివేకానందజీ కూడా అనుజ్ఞ ఇచ్చారు. మరియు తన శిలకు దగ్గరలో ఈ ప్రయోజనంకై మరొక శిలను సూచించారు. అయినప్పటికీ అతడు ఈ కార్యము నుండి వెనుదిరిగాడు. ఎందుకంటే ఈ కార్యమును గుర్తించడం ఎవరికైనా అసాధ్యము మరియు నాపేర దీనిని ఆవి ష్క్రించడం హోదా కష్టమే ! మరొక రకంగా అది సరియైనదే. అతడు తన ప్రబల కాంక్ష అనుగుణంగా ఏదైనా చేసి ఉన్నా అసలు ఆ మార్గమే మూత బడే ఉండే అవకాశం కల్గి ఉండేది. మరియు అలెగ్జాండ్రియా సామెతలగా ఉండేది.

"చివరగా నేను ఒక్కటే చెప్పదలచు కున్నాను. అతడు నా పేరు శాశ్వతంగా జీవత్వం ఉట్టి పడేట్లు చేసాడు. మరియు అతని విలువ పూజ్య ఋషుల దృష్టిలో చాలా ప్రత్యేకత సంతరించుకుంది. అతని గణ్యత ఎక్కడో అత్యున్నత ఋషుల సంఘములో తయారయి ఉండుట సాధ్యమే ! కృష్ణభగవానుని దృష్టికూడా అతనిపై ప్రత్యేక శైలిని పొందినది. ఈ కార్యము ఎంతో గొప్పగా గర్వించ దగ్గ విషయము ఏమనగా అతడు లేనన్ని రోజులు అతడి నివాసము పై కృష్ణ చక్రము తిరుగుతూ ఉండినది. మరియు శ్రీ కృష్ణజీ మహరాజ్ ఆ స్థలపు రక్షణ భారం తన స్వీయ హస్తాలలోకి స్వీకరించారు. రైల్వేలైను నుండి పిల్లవాణ్ణి తొలగించడం ఆయన చేసిన పనియే ! శ్రీ కృష్ణ భగవానుడు అతని యాత్రా సమయం స్థిర పరచిన రోజు నుండియే రక్షణ భారం వహించి అది 2 ఫిబ్రవరి, ఉదయం 9.30 కి రామచంద్ర మేల్కొనే వరకూ ఆయన కృష్ణ చక్రము జాగృతమై (చైతన్యమై) ఉంది. రామేశ్వరం తరువాత రామచంద్ర నిర్వహించిన పని యంతయూ అతడు బాధతోనే (కడుపునొప్పితోనే) చేసాడు."

<u>05.02.1945</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము M1 ఉద్దేశించి</u>:***

"దీనిని ఔషధ సూత్రాలకు సమన్వయించి అనువాదం చేయాలంటే వారిలో (చెడిపోట) క్రుళ్ళిపోయి విడిపోవుట ఆరంభమైనది. "లూయిస్ కొహెన్" దీనిని – ఇలా విడి

పోవుటను క్రుళ్ళి పోవుటగా పేర్కొన్నాడు. నేను ఈ స్థితిని క్రుళ్ళి పోవుటగా పేర్కొనడం మరొక విధంగా అధ్యాత్మిక దృష్టితో చెప్తున్నాను. ఒకవేళ ఎవరైనా ప్రకాశవంతమైన హృదయం గల వ్యక్తి వారి (ఆ జనుల) ముందు కూర్చున్నచో, అతనికి తరచుగా ఆ జనుల నుండి దుర్గంధపు వాసనలు రావడం గమనించగలరు ఇప్పుడు దీనికి పరిష్కారము శస్త్ర చికిత్సయే (శస్త్ర చికిత్స చేసే వైద్యుడు) ! కొంత మంది విషయంలో శస్త్ర చికిత్స అవసరం కావచ్చు. మరికొందరు సంస్థను విడువవచ్చును. సంస్థ అంటే ప్రస్తుతము ఉన్నటువంటి సంస్థ. అన్నియు దగ్ధం అయినాయి ఇప్పటికే! నేను ఈ స్థితిని మీ ముందు ఉంచాను. ఇది వారి స్థితికి సరియైన వర్ణన! మాటల్లో చెప్ప గల్గినంత చెప్పాను. కొందరు మంచివారు కూడా ! కానీ ఇతరుల సార్వభౌమత్యం వారిలో పెక్కుమంది పై ప్రభావము కల్గి ఉన్నది."

08-02-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము***

"దైవం క్షమించు గాక ! భాండారాలలో ఒకవేళ విజయం లోపించినట్లయితే అది దైవకృప వలన జరుగదు. నేను నిన్ను శ్రీ కృష్ణ భగవానుని చక్రాన్ని అక్కడ పూర్తి శక్తితో కేంద్రీకరించుటకు అనుజ్ఞ ఇస్తున్నాను. వారెవ్వరైనా సరే ఏమాత్రమూ లెక్క చేయపనిలేదు. వినాశన కార్యము చేసేటప్పుడు మరియు ఆ సందర్భములో నీ షాజహానుపూరు ప్రజలు ప్రదేశము వెంటనే విడువవసివస్తుంది. నేను మరొక ఆజ్ఞ జారీ చేస్తున్నాను. ఎక్కడ అవసరమవుతుందో అపుడు కృష్ణభగవానుని ఆహ్వానింపుము. ఆయన నీ కోరికను త్రోసి పుచ్చడని హామీ ఇస్తున్నాను. నేను మరియు స్వామి వివేకానంద అచట పూర్ణశక్తితో పాల్గొంటాము. నీవు ఏదైనా శ్రీ కృష్ణ భగ వానునికి పూర్తి హృదయముతో అర్పిస్తే మొత్తం వ్యవస్థ తలక్రిందులై పోతుంది. ***నేను నీకు మరొక విషయం చెప్తున్నాను. నీవు "భూమ" తో అత్యంత సాన్నిహిత్యము పొందియున్నావు. ఎంత మేరకు అంటే అది కూడా సుడిగుండం స్థితికి వచ్చి ప్రళయ దృశ్యమును నెలకొనేట్లు చేస్తుంది. నీకు ఈ శక్తుల గూర్చి ఎఱుక లేదు. కారణము సుస్పష్టము. నీవు నాలో ఎంతగానో లయం అయ్యావు – ఏ విషయాలు తల ఎత్తనంతగా !***

***అందుచే నేను నీ ప్రవృత్తి ఏదో సమయంలో ఉడుకెత్తుట (తీవ్రముగ) లెత్తుతుందని (క్రోధంచే) నేను కోరుతున్నాను. లేకుంటే మొత్తము నిర్మాణము అనిర్మితమైపోతుంది ! ఏదైనా ఒక ప్రత్యేక ఆజ్ఞ వస్తే తప్ప. నేను నిన్ను దాదాపు అలా తయారు చేసాను. నేను నీ వలన ఏదైతే అవసరమో అంతకు మించి చేయ బడరాదని, కాంక్షిస్తున్నాను."***

<u>*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము*</u> M1కై:

"నేను రామచంద్రకు ఆ శక్తిని ఇచ్చాను. అతడు ఆ దశకు చురుకైన క్రోధంతో వస్తే అతడు సంపూర్ణ ప్రళయాన్ని తీసుకొని రాగలడు. అది ప్రకృతి నియమానికి వ్యతిరేకమే అయినప్పటికీ ! మరియూ ఇది అతని చర్యవల్ల ఎన్నడూ జరుగదు. కాలం పరిపక్వత చెందితే తప్ప. ఎందుకంటే అతని పగ్గాలు నా చేతుల్లో ఉన్నాయి. అలాంటి శక్తులు మరెవ్వరిలో నైనా కుదింప బడి ఉంటే అతడు మండి పడి ఉండే వాడు. ***అతనికి ప్రకృతి నుండి ఆజ్ఞ ఉంది. మరియు దానికి తగ్గట్లుగా అతడు తీర్చి దిద్ద బడ్డాడు. ఈ శక్తులు ఎవరికీ ప్రసాదింపబడవు. వీటి నుండి వారసత్వపు ప్రతినిధులు కూడా దూరంగా ఉంచ బడతారు. నిజం చెప్పాలంటే ఈ శక్తులు చాలా ఔన్నత్యం సాధించిన గురుదేవుల లో కూడా కనుగొనలేము. ఇప్పటి వరకూ సృష్టి ఆరంభం నుండి ఈ శక్తులు భద్రంగా ఉంచ బడినవి.*** వాటి భాండాగారముగా నేను ఉన్నాననేది నిస్సందేహము. ఈ రకమైన శక్తులను తట్టు కొన ఆరోగ్యము కూడా (రామచంద్ర) నికి కూడా లేదు. ఇది నా సామర్ధ్యము. అసాధ్యమును సాధ్యముచేయుట చేసి చూపించాను. దాని ఆశ్చర్యకర విషయమేమంటే అరోగ్య స్థితి ఈ శక్తులను వినియోగించుటకు అడ్డంకికాదు. నా జీవిత కాలంలో నాచేరిక 'భూమ' యొక్క అత్యంత చిట్ట చివరిదశ. మరియు నేను అంత మేరకు అతనికి బదిలీ చేశాను."

"ఇప్పుడు నేను M1 గూర్చి చెప్తున్నాను. అతడి చిన్నాయన (R1) అతడికి అడ్డు ఏర్పరచనిచో మరియు అతడు ఈ కష్టములను ఆనందంగా భరించి ఉంటే. అతడు కూడా ఎంతయో పొందడానికి హక్కు కలిగి యుండే వాడు. ఇప్పటికి కూడా ఎలాగూ రామచంద్రను మినహాయిస్తే ఎవరూ అతనికి సాటిలేరు. ఇక్కడ కనుగొనని విషయ మేమంటే ! ఇతడు (M1)

నన్ను అపరిమితంగా ప్రేమించాడు. మరియు ఫలితంగా నేను ఈ ఉన్నత దశలో కూడా నా కనులతో చూస్తున్నాను. ఇదియే (ప్రేమ) అసలైన విషయము. మరియు నేను మీ ఇద్దరికీ (M1 మరియు రామచంద్ర ) ఇది మీ శిష్యులలో ప్రేమ పెంపొందించమని సలహా ఇస్తున్నాను. 'ఇదియే సర్వస్వమూ మరియూ ప్రతీదీ దీనిద్వారానే రప్పింప బడుతుంది. ఇదిలేకుండా అన్నిసాధనలూ --- బాహ్య మరియు ఆంతరంగికగ మైనవి అన్నీ ఉపయోగము లేనివే !! ప్రియ రామచంద్ర ఎన్నడూ ఖచ్చితమైన నియమ నిష్టలతో శ్రమింపలేదు – ఏవిధంగానూ... అతని ఉదాహరణను ఎవ్వరూ తీసుకొనరాదు. 'అతడు ఒక ప్రత్యేక పాత్ర. ప్రజలు ఈ దృష్టిని కలిగి యుండరాదు. ఈ 22 సంవత్సరాలలో అతడు కష్టించినది రోజుకి 2 లేక 3 నిమిషాలు మాత్రమే !! అది కూడా అతడు సాంప్రదాయాన్ని పూర్తి చేయాలనే దృష్టితో చేసినదే. కాని ఇది ఇతరులకు ఉదాహరణగా పనికి రాదు. నేను ఈనాడు బహిర్గత మొనర్చిన విషయాలు., చాలా గ్రొప్ప రహస్య మైనవి. 'ప్రియ రామచంద్ర సంస్కృతిని ప్రేమ తన వైపు ఎంతగా తీసుకున్నాడు అంటే అతడు తన ఇచ్చాను సారంగా ఆజ్ఞలు పొందగలడు. కాని అతనెన్నడూ నన్ను ప్రక్కన పెట్లేదు. మేము పరస్పరము ఒకరి కొకరము సహజమైన అవశ్యకత కలవారము. ఈ ఉదాహరణ అనుసరించ దగ్గ విలువైన విషయము."

<u>09-02-45:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు కొనసాగిస్తూ:</u>***

"ప్రియ రామచంద్ర ఎంతో బాధను అనుభవిస్తున్న ప్పట్టికీ అది ఎంత మేరకో నాకు మాత్రమే లేక అతని హృదయానికి మాత్రమే తెలుసు. అయినా అతడు పనిని ఏమాత్ర మూ వదలి పెట్టుట లేదు. ఈ విషయము అనుకసరింప దగ్గది. అందరూ అలా చేయవలెననే భావన వైపు మొగ్గు చూపించెదరు గాక! నేను ప్రియ రామచంద్రను M1 సంస్కారాలను అనుభవించడం ఆరంభించమని ఆదేశించాను. అతడు ఇప్పటికే కొంతభాగము అనుభవించాడు. రామచంద్ర యొక్క స్వీయ సంస్కరల విముక్తి కి చాలా కొలది మాత్రమే ఉండుటచే ఈ అవసరము తలెత్తినది. నేను M1 సంస్కరల నుండి విముక్తి పొందుటకు శక్తిని

ప్రసాదించాను. ఏవైతే రామచంద్ర అనుభవింప బోతున్నాడో, అందుచే వాటిని భోగ రూపమున త్వరితంగా విముక్తుడవుతాడు. మరియు దానివల్ల M1 కూడా ఏదో ఒక విధంగా, వాటి నుండి విముక్తుడవుతాడు. M1 ఎన్నో గృహసంబంధమైకష్టాలు, ఇతర వ్యవహారాలకు సంబంధించినవి అనుభవించి యున్నాడు.

<u>10-02-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము కొనసాగిస్తూ:</u>***

"M1 ఎడల నాకు ప్రేమ ఉన్నది అతని మార్గదర్శిగా ! అంతే కాక అతను నా కార్యములో సహాయకారిగా ఉంటున్నాడు. భవిష్యత్తులో కూడా అలాగే జరుగుతుందని ఆశిస్తున్నను. ఇంకా నా ప్రేమ ప్రియ రామచంద్రతో సంబంధించి M1 ను అతని సంస్కారాల నుండి కొంత మేర శ్రమ తగ్గించవలెనని అనిపించింది. అందువల్ల M1 తన జీవితాంతము ఎంత మేర తేలికగా భోగము పొందగలడో అంతమేరకు అన్ని సంస్కారములను మాత్రమే వదలమని నేను ప్రియ రామచంద్రను ఆజ్ఞ పించినాను. మిగతావి ప్రియ రామచంద్రయే అనుభవించాలి. M1 కు సుస్పష్టంగా తెలియాలి. నేను గనక అతని యెడల ప్రేమను కలిగి యుండక పోతే నా అంతట నేనే ప్రియరామచంద్ర సంస్కారాలను అనుభవించి యుండే వాడిని. ఇప్పుడు అతణ్ణి మరొకరి సంస్కారాలను అనుభవించమని ఆజ్ఞా పించను కదా !?"

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** :

ఒక ప్రశ్న వేస్తూ "మన సత్సంగు సంస్థలో ప్రాకిన ఈలోపాలను మరల భవిష్యత్తులో రాకుండా చేయవలెనంటే ఉపాయం ఏమిటి ?"

నేను రామచంద్ర ఒక జవాబు సమర్పించాను. దానికి పూజ్య గురుదేవులు ఈ రకంగా వ్యాఖ్యానించారు. అలాంటి పద్ధతి ఎన్నడూ జనింపలేదు! పరిపూర్ణంగా తీర్చి దిద్ద బడినది. భవిష్యత్తులో కూడా ఈ విషయములో లేశ మాత్రం ఆశ లేదు. అందుకే నన్ను మిత్రునిగానో లేక మార్గదర్శకుని గానో ఎలాగ తలచుతారో మీ ఇష్టము. మీ అందరికీ నా సలహా ఏమనగా పెద్ద చిన్నఅనేది తలంపక మీరు అతని (రామచంద్ర) నుండి ప్రయోజనం పొందండి !

అధ్యాత్మిక మార్గములో ఇప్పటికే పరిష్కారానికి అతీతంగా ఉన్న క్లిష్ట సమస్యలను పరిశ్కరించుకొనండి. ఈ కాలము మరల మరల రాదు. అలాంటి వ్యక్తి మరల మరల వస్తాడని ఊహింపలేము. ఇప్పుడు లభ్యమైనట్టి ఈ సదవకాశాన్ని ఎక్కువగా వినియోగించు కొనండి. నేను మీ అందరికీ హామీ ఇస్తున్నాను. ఇందులో "భూమ" యొక్క ఒక ప్రత్యేక పథకము ఉన్నది. మరియు అందుకే "భూమ" అతని ద్వారా సహాయము చేస్తున్నది. ఈ పలుకులు నేను 'భూమ" సామర్ధ్యముతో 'భూమ' తరపున ఉద్ఘాటిస్తున్నాను. అతని మనస్సును (శ్రీ రామచంద్ర) దివ్య మనస్సుగా తలచండి. అతనిలో తనదంటూ ఏమీ మిగిలి లేదు. అందువలననే అది ఎంత క్లిష్ట ప్రశ్న అయినానూ సరే తక్షణము జవాబు వస్తుంది. ఆలోచించుటకు సమయమే అక్కరలేదు. ఇప్పుడే నేను చాలా ప్రముఖమైన క్లిష్టమైన ప్రశ్నను వేశాను అతనికి. జవాబు వెంటనే సిద్ధం !? ప్రశ్న వేయగనే ! సువర్ణానికి తావి అబ్బినట్లుగా ఈ పద్ధతి అత్యుత్తమ విధానంలో అతని భావనలో దిగి వచ్చినది. ఇది ప్రశ్నయొక్క ఉద్దేశ్యము కాదు. కాని జవాబుతో పాటు విధానము కూడా అవసరమే! వెల్లడి చేయబడిన విధానము ఇలా ఉంది."

*"ఎప్పుడైతే ఒకవ్యక్తి ప్రశిక్షకుని ముందు ప్రాణాహుతికై కూర్చుంటాడో, అతడు మొదట సాధకుని హృదయాన్ని నిర్మలీకరణ చేయాలి. అపుడు అన్ని బిందువులూ కాస్తంత నిర్మలీకరణ చేయబడాలి. సాధనకు అడ్డంకులు కల్గించే భౌతిక లోపాలు తొలగింపబడాలి. నా ఉద్దేశ్యము బిందువులన్నీ పూర్ణంగా వికసింపబడేంత వరకూ నిర్మలీకరణ చేయాలని కాదు. కాని మార్గములో అడ్డు వచ్చే దుమ్ము, ధూళి తొలగించుటయే ! దాని తరువాత సాధకుని యొక్క మెదడు యొక్క సూక్ష్మ ప్రవాహము, అతని హృదయానికి మళ్ళింప చేసి మరియు ఈ ప్రవాహము, కొంత మేర పవిత్ర మొనర్చి., తరువాత సాధకుని కారణదేహమునకు, అనుసంధింప చేయాలి. అప్పుడు శిక్షకుడు తాను సాధకునిలో ఏమి చొప్పింప చేయదలచాడో దానిని బీజ రూపంలో అభ్యాసీ కారణ దేహములోనికి ప్రవేశ పెట్టాలి. మరియు కారణ దేహపు అరలు సరియైన విధంగా, గాఢంగా (లోతుగా) తయారు చేయాలి. (బీజరూపంలో ప్రవేశ పెట్టినవి ఉండేట్లుగా) ప్రభావము కారణ దేహము నుండి వృద్ధి చెందుతుంది. అందుచే కారణ*

*దేహములో ఏదైతే బీజ రూపంలో ఉంటుందో అది అనుభవింపవలసిన భోగ రూపంగా అవతరిస్తుంది (దిగివస్తుంది). కాని నేను మరల ఇద చెప్తున్నాను.ఇదిసామాన్య మైన వ్యక్తికి సాధ్యమయ్యే పని కాదు."*

"ఈ విధానానికి వ్యతిరేక విధానము కూడా ఉంది. పైన చెప్పిన విధానాన్ని ఎవరైనా సిగ్గు, ఎగ్గులు లేకుండా లేక ఇంద్రియ సంబంధిత లోభంతో లేక తాను ఇతరులతో పూజింప బడవలెనని అనుసరిస్తే ఈ సాధనా ప్రభావము తొలగింపబడ వచ్చును. ప్రతికూల విధానము ఇలా ఉంటుంది. (చెడకొట్టబడిన) సాధకుని కారణ దేహము బ్రహ్మాండ మండలపు కారణ దేహమునకు అనుసంధింపబడాలి. బ్రహ్మాండ మండలమునకు ఉన్న మార్గాన్ని శుభ్ర పరచిన తరువాత సూక్ష్మ-బ్రహ్మాండ లోకములో ఆ నిర్ధిష్టమైన లోటు తీసి వేయవలసినదిగా పథకము వేయాలి. సంబంధిత వ్యక్తి చేరిక బ్రహ్మాండము వరకూ ఉంటే ప్రతికూల చర్యకు ఇంకా ఉన్నత స్థాయిని తీసుకోవాలి. ప్రతీ వారికీ అంత వరకూ చేరిక ఉండదు."

<u>11-02-45</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ</u>:***

"ఇప్పుడు నాకు ఎంతో ఆనందంగా ఉంది. ప్రియ రామచంద్ర 'దీక్షా విధానాన్ని కూడా నూతనీకరించాడు. ఇదే అతని మొదటి దీక్ష(ఆర్2). అయినా తప్పక తొందర పాటు ఉన్నది. నేను ఈ నూతన దీక్షా విధానమే నెలకొనేట్లు అనుమతి ఇస్తున్నాను. ప్రస్తుతము ఉన్న నా వారసులు భవిష్యత్తులో రాబోయేవారు. దానికే అంటి పెట్టుకొని ఉంటారు. ఈ పద్ధతి ఇంత వరకూ ఎవరికీ, ఏ మనస్సుకూ తట్టనిది. అత్యున్నతమైనట్టిది. దాని మోము సరళంగా సామాన్యంగా కనబడినప్పటికీ దానికి ఎన్నోలెక్కలేనన్నీ ప్రయోజనాలున్నాయి. అనుభవమే చెబుతుంది. నా నాలుక ఆ ప్రయొజనాలను వర్ణింప లేకున్నది. అనుభవమే చెబుతుంది. ఈ విధానము అవసరమైనప్పుడు చెప్పడుతుంది. ఎప్పుడు M1 అనుమతి ఇస్తాడో, అప్పుడు వారికి చెప్పవచ్చును. నూతన దీక్షా విధానము ప్రియ రామచంద్రచే కనుగొనబడినది ఇలా ఉంది:

*"మొట్టమొదట శిష్యుని యొక్క బంధము అతని స్వీయ గురువు మరియు అత్యున్నత పరిపాలకునికి స్థిరపరచ బడుతుంది. అపుడు శిష్యుడు హృదయము నుండి (మేధస్సు మెదడు) చిత్ కు సంబంధము మొదట స్థిర పరచ బడుతుంది. దాని తర్వాత హృదయం నుండి మనస్సు ద్వారా అత్త్యున్నత పరిపాలకునకు సంబంధము స్థిర పరచబడాలి. మరియు ఇది సూక్ష్మము –(తేలిక)– శక్తి తో ప్రసాదింపబడాలి"...*

"ఇది మాత్రమే భవిష్యత్తులో విధానమై ఉంటుంది. మరియు ఈ పరిశోధన ప్రియ రామచంద్రకు సంబంధించినదిగా నమోదు చేయబడి ఉంటుంది. ఇది స్థితికి సంబంధించినది. ఇలాంటివి అతని నుండి వస్తున్నవి".

" ఎవరికైతే M1 ఉపదేశించియున్నాడో, వారందరిని ఈ పద్ధతి ద్వారా సరిదిద్దవలయును మరియు ఇక ముందు ఎవరు చేరుతారో, వారందరు, ఇదే పద్ధతి అవలంబించెదరు. నా ఉత్తర్వులుగా తెలుసుకొనుము.

"ఆతడు మరొక ఆధిపత్య పద్ధతి ప్రయోగించాడు అతడు దీక్షను నేరుగా శ్రీకృష్ణ పరమాత్మ నుండి అనుమతిని పొంది ఉపదేశం చేసియున్నాడు.

<u>12-02-45:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ</u>***

"ఇటు చూడు M1, ప్రియ రామచంద్ర నీ అవసరము, నా అవసరము లేకుండా తీర్చాడు. అతడు మరియొక పరిశోధన చేశాడు. చాలా కష్టమైన నొకదానిని, అతడు కొంతమేర సులభం చేశాడు. ఆ పద్ధతి దానికదే కష్టమైనప్పటికీ, అది ఈ కాలంలో ప్రతీవారు చేయగల్గే పని కాదు. ఏమైన అతడు దానిని ఎలా ఛేదించాడనేది ముఖ్యం. ప్రశంసనీయం."

***మొదటి విధానం మార్గదర్శి సాధకుడిని కొన్ని దశలు కొంత మేర దాటించి, మధ్యలో ఉన్న గమ్యాలను చాయా మార్గంగా పయనించేట్లు చేసిన తరువాత సాధకుడు తనకు తానే స్వయం కృషితో తన బిందువులు, చక్రాలను(పద్మాలను) వికసింప చేసుకొనే ఉపాయం. దీని కోసం***

*రెండు ఉపాయాల ఉన్నాయి. అతడు రెండవ దానికి ప్రాముఖ్యత నిచ్చాడు. నేను కూడా దానికే ప్రాముఖ్య మిస్తున్నాను.*

మొదటి-ఉపాయం: *వ్యక్తికి అతనికి మెదడు నుండి నిరంతరం హృదయానికి ప్రాణాహుతిని ఇవ్వడం. నేను కాని ప్రియ రామచంద్ర కాని ఈ విధానము పై మొగ్గము. ఎందుకంటే అవసరమైన దాని కంటే ప్రాణాహుతి ప్రసరించే అవకాశము మెండుగా ఉంది. అయినప్పటికీ ఈ ఉపాయం ఉన్నది మరియు అది సరియైనదే !*

**"రెండవ సాధన: వ్యక్తి యొక్క సూక్ష్మ దేహము ముందు ఉన్నదని తలచి ఆ సూక్ష్మ దేహపు హృదయానికి ప్రాణాహుతిని ఇవ్వడం.... వ్యక్తి దీనిని చేస్తూ ఉంటే అభివృద్ధి చక్కగా కొన సాగుతుంది. ఈ ఉపాయంలోనే ద్వితీయ శాఖ ఇలా ఉంటుంది. ఇది అందరి వలన కాదు. దీనికి చాలా సంస్కారి మరియు సునిశిత వ్యక్తి అవసరము. ఈ పద్దతిలో వ్యక్తి తన స్వీయ సూక్ష్మ దేహానికి ప్రసారం చేయాలి. లయత్వం పొందే వరకు మరియు తర్వాత. అందులో శాశ్వతంగా జీవించే స్థితి ఉధ్బవిస్తుంది. ఈ స్థితిలో ప్రాణాహుతి కై తర్వాత బిందువును, అనగా ఆత్మ బిందువును తీసుకోవాలి. ఎప్పుడు ఈ బిందువు వద్ద లయత్వం పొంది, అందులో శాశ్వతంగా నెలవు సాధించామో, అపుడు తర్వాత బిందువు పైన అగ్నిని తీసుకోవాలి. అలాగే తరువాత జల, వాయు బిందువులపై కూడా పద్ధతి ఇలాగే కొన సాగించాలి. దీని వలన ప్రయోజనం మంచి విశద రీతిలో యాత్ర కొనసాగుతుంది. అపుడు మొత్తం పిండదేశాన్ని జాగృతం చేసి అపుడు ఈ పూర్ణ దశను బ్రహ్మాండ మండలం అని పిలవబడే మెదడుకు బలవంతంగా సంబంధం మొనర్చాలి. అపుడు ఇదే పద్ధతి, వ్యక్తి యొక్క స్థితిని విస్త్రుత మొనర్చుటకై ఇక్కడ నుండి వ్యక్తి యొక్క స్వీయ సూక్ష్మ దేహానికి ప్రాణాహుతిని ఇవ్వాలి. ఎపుడు ఇక్కడ కూడా లయత్వ, శాశ్వత నెలవు (సాయుజ్యత) సాధింపబడుతుందో అపుడు ఈ దశ తర్వాత ఉన్నత మండలానికి తీసుకుని పోవాలి. అనగా పరబ్రహ్మాండ మండలానికి మరియు అక్కడ నుండి వ్యక్తి యొక్క స్వీయ సూక్ష్మ దేహానికి ప్రాణాహుతిని ఇవ్వాలి. అక్కడ కూడా లయత్వం లో లయత్వం సాయుజ్యత (బాకా) మొదలయిందో అపుడు ఇంకా ఉన్నత మండలానికి తోసుకొని**

వెళ్ళాలి. ఇదే సాధనతో. దానికి ఆవల ఆలోచన(భావన) పని చేయదు. మరియు శక్తి యుతమైన మార్గదర్శి - అవసరము. నేను ఈ విధానము మన సంస్థలో నెలకొల్పాలని కోరుతున్నాను."

*"ఎవరైనా ఒక వ్యక్తి వచ్చి ప్రాణాహుతికి కూర్చొని తన గమ్యమును చేరుకోవాలని ఆశిస్తాడో అతనికై కూడా ఓ విధానము ఉన్నది. ఈ విధానము సన్యాసులు చేస్తే మంచిది. విధానము ఇలా ఉంటుంది. ఉపవాసము మూడు రోజులు ఉండాలి. పూర్తిగా ఆహారం మానివేయాలి. నీరు మాత్రం తీసుకోవచ్చు. అవసరానికి తగినట్లు ఉప్పు, షోడా కొంత మేరకు వాడ వచ్చును. సువాసనలు, సెంట్లు సాధ్యమైనంత వరకు వాడరాదు. ఈ మూడు రోజులూ కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత వ్యక్తి శవాసనంలో పరుండాలి. ఒక ధృడ సంకల్పము చేసుకోవాలి --- 'భూమ' యొక్క స్థితి తన మెదడుతో సంబంధము కలిగి యుండి., అది తన హృదయం ప్రశాంత స్థితిలో దిగుచున్నదని సాధ్యమైనంత వరకూ ఈ ధ్యానము మూడు రోజులు చేయాలి. దాని తరువాత ఈ అభ్యాసము ఉదయము మరియు సాయంకాలము మరియు పెక్కుసార్లు (రాత్రింబగళ్ళు) మూడు నెలల పాటు చేయాలి. పవిత్ర భావనలు ఉండేట్లుగా ప్రయత్నించాలి. మూడు నెలల తరువాత మరల మూడు రోజులు వీలైతే వారం రోజులు ఉపవాసం చేయాలి. మరియు శవాసనంలో ధృడ సంకల్పము చేయాలి. హృదయం ఇప్పటికే నిండి పోయింది. మరియు ఇప్పుడు అదే దశ. భూమ యొక్క ప్రకాశము ఆత్మ బిందువు లోనికి చొచ్చుకొని పోతున్నదని. ఎపుడు ఈ రెండు (హృదయం,ఆత్మ) సరియైనవో. అపుడు మూడు నెలల తరువాత మరల ఉపవాసము ఉండాలి. కనీసం మూడు రోజులు, ఎక్కువగా ఉండగల్గితే వారం రోజులు, ధృఢ కాయులైతే 15 రోజులు అవసరం. ఇదే ధృడ సంకల్పము. అగ్ని, ఆపైన 4, 5 బిందువులవద్ద కూడా చేయాలి. 5 వ బింధువు వద్ద అయితే ఉపవాసం 21 రోజులు ఉందాలి. అయినప్పటికి ధ్యానం ప్రతి రోజూ హృదయం వద్ద-నే చేయాలి. ధృడ సంకల్పము తో ఆ రోజు వరకూ, తపస్సు, సాధనతో ఏ ఏ బిందువులు నిండి నాయో అవన్నీ ఉపవాస దీక్ష రోజు వరకూ బిందువు నిండినవి యనియు, దివ్య ప్రకాశము, వర్షించుచున్నది భావన కలిగి ఉండాలి.*

***"ఎప్పుడు పిండదేశము ఈ విధానము వలన పరిపూర్ణత్వము పొందుతుందో, అపుడు ఆ వ్యక్తి బ్రహ్మాండ దేశము పై దృష్టి పెట్టవచ్చును. కాని అది భిన్న్న త్వమైనట్టిది. ఆ పద్ధతి శక్తి నంతటిని, పిండదేశపు, లాగివేసి, ఆ పై తన పిండ మనస్సును, బ్రహ్మాండ మానసంలో నెలకొల్పాలి మరియు అక్కడనుండి నేరుగా శక్తిని పొందాలి. అపుడు ఈ విధానం ఆ పైదశలకు.... అనగా బ్రహ్మాండాతీత మరియు ఇంకా ఇంకా అలా ముందుకు చేయవచ్చును."***

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము M1-కై</u>:***

"నేను ప్రియ రామచంద్ర కు చాలా కష్టమైన ప్రశ్నను వేశాను పరిష్కరించుటకై. మరియు అతడు చాలా సంపూర్ణమైన సరియైన పరిష్కారం అత్యుత్తమ విధానంలో ఇచ్చాడు. ***ఇది వేరే పద్ధతి. తనకు తానుగా మరియు ఇది పై విధానంలో పిండదేశమును పరిపూర్ణము చేసుకున్న తరువాత చేర్చవచ్చును. ఈ విధానం బ్రహ్మాండ మానసంలో అనంత శబ్దాన్ని స్పందింప చేయునట్లుగా ధృడ సంకల్పం చేయడం మరియు ఆ ప్రతి ధ్వని హృదయంలోనికి పంపించడం. ఈ భావన ఏది ఏమైనా ఒక దాని తరువాత ఒకటిగా స్వల్ప వ్యవ ధుల్లో చేయాలి. శక్తి సృష్టింపబడిన దానికి అనుగుణంగా భావన చేయాలి. ఏ బింధువు వద్ద అయిననూ దాని ప్రతిధ్వనిని ప్రవేశపెడితే అనంత శబ్దం వెంటనే జాగ్రుత మవ్వడం ఆరంభమవుతుంది. అయినప్పటికీ నేను ఈ విధానాన్ని నిషేధిస్తున్నా ను. (శాశ్వత శబ్దం – అనంతవాణి స్పందన గూర్చి). సామాన్యంగా సరియైన బ్రహ్మచర్యం స్థిర పడేవరకూ".***

<u>13-2-45:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేసము ఇస్తూ</u>:***

"ఈనాటి జీవన రంగపు వినూత్న లక్షణ మేమిటంటే నీవు భూమ నుండి సూటిగా ప్రయోజనాన్ని పొందావు. దీని అర్థం నీవు చాలా గాడమైన ఛేదింప శక్యము కాని సంబంధము 'భూమ' (అంతిమం) తో ఏర్పరచుకున్నావు అని. ప్రతీవారు ప్రాచీన ఋషుల (పెద్దల) నుండి తమ అర్హతకు అనుగుణంగా ప్రయోజనం పొందేవారు. ప్రతీ వారూ అనడంలో నా ఉద్దేశ్యం మంచి విశ్వాసం మరియు గురుదేవులు యొక్క ఆరాధకులు యని. కాని నీవు

మాత్రమే భూమి నుండి ప్రయోజనం పొందావు. ఇటు చూడు M1 చాల మహనీయులైన ఋషి వర్యులు మరియు దైవ సాన్నిధ్యపు ఔన్నిత్యపు స్థాయికి వెళ్ళిన వారు కూడా దీనికై తపించి గతించి పోయారు."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేసము ఇస్తూ</u>***

"నా ఆనందానికి హద్దులు లేవు. అభినందనలు. భగవానుని ఆశీస్సులు ఎల్లప్పుడూ నీ పై వర్షించుగాక !"

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ</u>*** "రాధ ప్రేమ యొక్క బాంధవ్యము నూతన బాంధవ్యము విధానము లో ఉత్పన్నమైనది."

<u>17-02-45:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:</u>***

"నేను ఎవరినైతే కార్యదర్శిగా నియమించిన M1 యే ప్రస్తుత ధ్రువీకరణ పత్రముల పై మరియు వ్యాసముల పై సంతకము చేయాలి. మరియు సరిగ్గా నియమానుసారంగా వేయబడాలి. ఇది ఇప్పటి నుండి జరుగుతుంది. అతడు తనకు తానై ఉపకార్యదర్శి R2 తాను ఏదైనా విధిని అప్పగించవచ్చును. మిగతా అందరూ సహాయకులుగా తెలియ బడతారు. ఒక వేళ ఏదైనా అత్యవసరపు పని ఉండి, ఆ సమయంలో M1 లేక పోతే R2 ఉపకార్యదర్శి ఆ పని నిర్వహింప వచ్చును. కాని ఇది గుర్తించుకోవాలి. కార్య నిర్వహణాధికారిని మాత్రము నేనే !! (ఆఫీసర్ కమాండింగ్) అనగా నా ఆదేశాలు లేకుండా ఏదీ జరుగరాదు. అవి మధ్యవర్తి ద్వారా వస్తుంటాయి. R2 తన సహాయకులను ఎంపిక చేసుకొని M1 కి తెలియ బరచ వచ్చును. సహాయకులు పూర్తిగా మనవారై ఉండాలి. లేక నన్ను తనవారిగా భావించి యుండాలి. వ్రాత విషయంలో మరియు సమాచార విషయంలో నేను నూతనత్వం సంతరింప చేద్దామను కుంటున్నాను. నేను M1 ను బాహ్య ప్రాంతములకు వెళ్ళమని అనుమతి ఇస్తే, అతను సమ్మతిని పొందాలి. నా ఆదేశాలు అతనికి సమాచారము తెలియ బరచాలి. ప్రత్యేక విషయాల్లో మినహాయింపు ఉండ వచ్చును. అలాంటి సందర్భాలలో కూడా అతనికి చర్యల

గూర్చి సమాచారము తెలియ బడాలి. కార్యదర్శి వద్ద ఒక నమోదు చేయు పట్టిక ఉండవలెను (రిజిష్టరును) భద్ర పరచుతాడు. అందులో దానిలో విషయములు క్లుప్తముగా గుర్తు కొరకు వ్రాయాలి. అనుబంధములకై ఉప కార్యదర్శి వద్ద ఇది నకలు ఉంచాలి. నేను ప్రియ రామచంద్రను ఈ కార్యలయం నిర్వహణా ఏర్పాట్ల నుండి స్వేచ్ఛగా ఉంచాలను కుంటుంన్నాను. నేను అతని మనస్సును ఈ చిక్కులలో తగుల్కొనేట్లు చేయుట ఇష్టము లేదు. అతని మానసము ప్రాణాహుతి యొక్క ఊట బావివలె ఉంటుంది. మరియు ఆదేశాలు దాని ద్వారానే స్వీకరించ బడతాయి. నేను ఎవ్వరికైతే ఈ విధులు అప్పగించానో, వారు వీటిని తమ స్వంతముగా పరిగణించాలి. నేను ఉత్తర, ప్రత్యుత్తరాల వ్యయంకై నేనొక ఖాతా విభాగాన్ని స్థిరపరచగలను. ఎవరైతే ఈ విధులు పొందారో వారు వాటిని నా స్వంత పనియని తలంచాలి. అయినప్పటికీ దాని అర్థం  వారు నేనెందుకు వారిని తీర్చి దిద్దానో ఆ పనిని వదలమని కాదు. అది వారికి ప్రధమ కర్తవ్యముగా ఉంటుంది."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము కొనసాగిస్తూ</u>*** :

"ప్రియ రామచంద్ర, ఇప్పుడు నిర్దేశించిన దంతయూ అతని కూర్పుయే, మరియు అది సరియైనది. ఇది ప్రక్రుతి రహస్యము. అది అతని నోటి ద్వారా వెలువడింది. అతడు ఏమైనప్పటికీ దీనిని వివరించడానికి మాటలు కనుగొన లేక పోయాడు. ఇది పూర్తిగా విముక్త జీవులకు సంబంధించినది. మరియూ ఇది ఎప్పుడూ అతడు నాతో లేక భూమాతో సర్వకాలమూ స్మ్రుతి కలిగి యుండుట యొక్క ఫలితము."

వివరణ కొనసాగిస్తూ "సృష్టి ఆరంభమునకు ముందు 'అంతిమ సత్యము'  యొక్క దశను అవగాహనకై, ఒక పై కప్పు ఆకారముగా ఉందని అనుకోవచ్చును. ఎప్పుడైతే సృష్టి ఆరంభ సమయము ఆసన్నమైనదో, చైతన్యం మొదలైనది. ఓ విధమైన సంకల్పముతో ఈ చైతన్యం ఆరంభముతో అణువులు, పరమాణువుల శక్తి కణములు పెద్ద అణువులుగా రూపుదిద్దుకోవడం ఆరంభమై ఖనిజాలు, వృక్షములు, జంతువులు జపమాలలోని పూసలను పోలినట్లుగా, అల్ల బడినవి. చెప్పాలంటే సర్వవస్తువులు ఆ మూలము నుండి

వచ్చాయి. అది భూమ కు సంకల్ప సమయంలో సన్నిహితంగా ఉన్నట్టిది. మరియు వాటితో అవి శక్తిని తెచ్చుకునన్నాయి.  ప్రకృతి ప్రహంలో ఒకగ్రంధి/ముడివలె రూపొందింది. అది పూర్ణ-శక్తితో ఉంది. ఈ ప్రవాహాలు శక్తిని కలిగి ఉన్నాయి. భూమ యొక్క ఔన్నత్యానికి దానికి అవి సన్నిహితంగా ఉన్నంత మేరకు. ఇప్పుడు మానవుడు లోనికి ఈ ధారలు, చొచ్చుకునిపోయి ఉన్నవో, మరియు చుట్టు ముట్టబడి ఉన్నవో అతడు తనతో ప్రవాహం అవతరించినంత, (దిగివచ్చినంత) శక్తిని తీసుకుని వచ్చాడు. ఈ అసలైన ప్రవాహం మరింత సూక్ష్మ – మరియు మరింత సూక్ష్మతర మరియు సూక్ష్మ తమ రూపాల్లో విభాజితమైనది. వర్ణనకు వీలుగా చెప్పాలంటే. మానవుని తిరుగు ప్రయాణము, వ్యతిరేక విధానములో పైకి ఎక్కాలి (ఆరోహణ) అది కూడా ఈ ప్రవాహము గుండా....అంతకు ముందు అధోముఖమైన దాని ద్వారా, మరియు అలా 'భూమ' కు అత్యంత సన్నిహితంగా సూక్ష్మతమ దశలో చేరాలి. అతని శక్తి ఇక్కడ సంబంధిచి నట్టిది. అతడు పైకి వెళుతున్నకొలది,  మరింతగా వృద్ధి చెందుతుంది."

"ఈ వివరణకు సంబంధించిన ప్రశ్నలకు, పరిష్కరింప బడవలసినవే"

(1) ఆధ్యాత్మిక దశలు ఎలా స్థిర పరచబడినవి మరియు అవి పైన పేర్కొన బడిన విస్తృత భాగాలు ఎలాగుర్తింప బడినవి? వీటిని ఇంకా ఉప భాగాలుగా గురుతు పెట్టుట సాధ్యం కాదా ?

(2) హఠ యోగపు పునాది ఎలా వేయబడినది? మరి ఆ తరువాత రాజయోగం ఎలా వెలుగులోనికి వచ్చినది ? మానవ చిత్త ప్రవృత్తులు ప్రకృతితో ఏ రకమైన సంబంధము కలిగి యున్నవి. మరియూ వాటి సూత్రాలు ఏమిటి ?

(3) ఎక్కడ నుండి మానవుడు జీవత్వము పొందాడు. లేక మరో మాటల్లో చెప్పాలంటే అతనిలో శక్తి ఎలా సృజింప బడింది. ? దాని వలన అతడు తన జీవితాన్ని ఎలా కొన సాగించ గల్గుతున్నాడు. ?

(4) మెదడు(మేధస్సు) యొక్క కణాలు ఏ మండలానికి అనుసంధింపబడి ఉన్నాయి? మరియు ఆ మండలపు సహజత ఏమిటి ?

(5) మానవ నైజం ఎలా మార్చ బడగలదు?

(6) సహజ ప్రభావములచే గుణ శీల ధారణ ఎలా వృద్ధి చెందు తుంది.? మరియు పతనం చెందుతుంది. ?

(7) వారి పరమాణువులు ఎక్కడ అనుసంధానింపబడి యున్నవి.? మరియు వారి (మానవుల) పరమాణువులు ఎలా మార్పు చెందబడతాయి ? "

"ఇవీ సమస్యలు నేను ప్రియ రామచంద్రకు పరిష్కరించుట కై ఇస్తున్నాను. అతడు వీటికి వార్షిక సమావేశపు ఉత్సవాలు అయిన తరువాత కేంద్రీకరించాలి. కొన్ని విషయాలు అవగాహనకు వస్తే అతడు వ్రాయవచ్చును. ప్రస్తుతము వీటి అవసరంలేదు ఇపుడే. రాత్రి 9.30::గంటలకు:: అతడు కుడి ఎడమల వైపు కొంత కదలికను అనుభూతి చెందాడు. అతడు దాని గూర్చి కొంత వ్రాయలి."

మేమిద్దరం మాలో మేము మాట్లాడుకుంటున్నాం. మా మాటల్లో మన సంస్థ చిహ్నం గురించి ప్రస్తవాన వచ్చింది. పూజ్య గురుదేవులు ఒక పర్షియన్ సామెత చెపుతూ "చిట్ట చివరి వరకు ప్రేయసి మోము వర్చస్సులో నిమగ్నమై పొమ్ము! అలా ప్రేయసితో సన్నిహిత అనుబంధము పొందితే నీకు 'నీవే' అపరిచితుడవు అవుతావు".

<u>18-02-45:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు వివరణ ఇస్తూ</u>*** :

"ప్రియ రామచంద్ర శ్రీ కృష్ణ భగవానునుకి ఆయన గృహంలో జరుగుతున్న నెలకొని ఉన్నవ్యవ హారాల గూర్చి తెలియ బరచాడు. మరియు ఎవరైతే తన పూజ్య గురుదేవులు చేతుల మీదుగా దీక్ష పొందారో మరియు ఆయనతో అనుసంధానం ఉన్నదని భావిస్తారో వారు మార్పు చెందాలని ప్రార్థించాడు. అంతేకాక ఎవరైనా పెద్ద ఋషి ముందు వారి దశలు చూస్తే

అవి తమ గురుదెవులైన లాలాజీ మహరాజ్ పేరు చెడగొట్టేట్లుగా పరిస్థితి సంభవించ కుండా ఉండాలనియు ప్రార్థించాడు. అపుడు కృష్ణ భగవానుడు అలాంటి మహనీయ వ్యక్తిపేరు చెడగొట్ట బడే పరిస్థితి రాబడదు అని చెప్పారు....మరియు తనకు తానే చిట్ట చివరి ప్రకటన ను నిర్ధేశించారు. ఇపుడు దానిని దైవాజ్ఞ గా స్వీకరింపుము."

<u>**చివరి ప్రకటన (పూజ్య శ్రీకృష్ణుడు భగవాడు నిర్దేశించినట్లుగా):**</u> "మా గౌరవనీయులైన గురుదేవులు సాధ్యమైనదంతా చేసి, కష్టాలను ఎదుర్కొని మిమ్మల్ని బలపరచడానికి మరియు సంస్కరించారని సంతోషకరమైన వార్తలు; కానీ నీవు రెచ్చిపోలేదు, లేదా (అప్పుడప్పుడు) (ఛీడింగ్) క్రమశిక్షణ లేక పోవడం మరియు సూచనలు కావాల్సిన ప్రభావాన్ని తీసుకురాలేదు. (భగవంతుడు క్షమించుగాక, ఈ ప్రకటన చేసే సందర్భం రాకపోవచ్చుగాక.) నేను భావించే దీని అర్థం, నీవు నిర్లిప్తంగా కూర్చున్నవు, నీవు మా గౌరవనీయమైన మార్గదర్శి యొక్క మంచి పేరును కించపరచడానికి ఉద్దేశించినది. ఇది జరగడానికి నేను అంగీకరించను అనే నమ్మకం కలిగి ఉండండి. భగవంతుని చేత నేను అలా జరగనివ్వబోనని ప్రకటిస్తున్నాను అయ్యో! నీవు నా ప్రభువు యొక్క విపరీతమైన దయ నుండి ప్రయోజనం పొందలేదు. ఇప్పుడు, దాని (దయ)కి వ్యతిరేకమైన దాని యొక్క మరొక వైపు నీ ఆలోచనకు తీసుకురా మరియు ప్రభావాన్ని చూడండి. అంతే."

<u>19.02.45:</u>

<u>***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:</u>

"ప్రియ రామచంద్ర మరియు M1 ఫతేఘర్ మార్చ్ 29, 1945 న చేరాలి. ఎం1 అక్కడకు 28 న చేరాలి. ఇనస్పెక్టరు సాహెబ్ (ఐ1) ఆయనతో వెళితే మంచిదే అది ! లేకుంటే అతడు భండారాలో తప్పక పాల్గొనాలి. నా తరపున అతనికి ఆహ్వానము ఉన్నది."

20-2-1945

22-02-45:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము***:

"ఈ కాలంలో విషయాలు ఎలా గడుస్తున్నవంటే, హాని జరుగకుండా బయట పడుట కష్టంగా ఉంది. నిజమైన మానవుడు ఎవరంటే సర్వజనుల మధ్య అనుపమ వ్యక్తిగా జీవింప గలిగే వాడు. వాతావరణము మానవ ముద్రల ప్రభావము ఎంత మేరకు తీసుకున్నదంటే ప్రజల భావనలు కలుషితం కాకుండా ఉండలేక పోతున్నాయి. ఇది మన స్వీయ లోపము. మన సంకల్పము ఎంతగా బలహీన మైనదంటే సహకార భావనయే కనబడుటలేదు. దీనికి కారణము ప్రజలు తమ వెర్రి ఆలోచలనలతో ఆనందాన్ని పొందుతున్నారు. ఎవ్వరూ కూడా ఒకపని పూర్తి అయిన తరువాత ఇంకొక పని చేపట్టుట లేదు. (రెండు మూడు పనులు ఒకేసారు చేయాలనే తాపత్రయం). ఒకే సమయంలో ఎన్నో ఆలోచనలతో హృదయం చాంచల్యత పొందుతున్నది. లేక పోతే ఒకే ఆలోచన ఎంతో ఒత్తిడితో హృదయానికి ఎంతో భారమౌతున్నది. ఈ జబ్బు పోవాలంటే దైవకార్యము ఏదో ఒకటి అంతటి గాఢమైన సంబంధముతో స్వీకరించి అదే కార్యసాధనను మోక్షమునకు పరికరంగా వృద్ధి చేసుకోవాలి. ఈ బోధనయే మనరంగములో ప్రతీవానికీ ప్రవేశపెట్ట బడుతుంది. ఈ విధానాన్ని ఎవరైతే చేపడతారో వారు చాలామేర విజయవంతులవుతారు. దానిని ఎలా అయినా అనుసరింపవచ్చును. ఆ విషయములో ఏ మాత్రం హానీలేదు. ముఖ్యమైన విషయము ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొనుటే. ప్రతీ వారూ అనుసరింప వలసిన మరొక ముఖ్యమైన విషయము. వ్యక్తి ప్రేమ, భక్తికి ఎంతగా మొగ్గు చూపాలంటే అదియే ప్రముఖ మైనదనే భావన ఉండాలి. ఇప్పుడు ప్రశ్న ఉదయిస్తుంది. ఇది ఎలా తీసుకురావాలి అనే భావన ? సమాధానము భగవత్సరూపాన్ని అసలైన వ్యక్తి రూపంలో ఊహించాలి. ఎవరి నైతే మనము పరిపూర్ణ వ్యక్తిగా తలంచు తామో ఆయనలో మరియు ఆయనను ప్రేమించడం ఆరంభించాలి. ఇప్పటికీ ఒక విషయము మిగిలిపోతుంది. ఈ అనుబంధ భావన పైఖరి(సెంటిమెంట్) ఎలా జనిస్తుంది. ? దానికి జవాబు సత్-ప్రవర్తనయే! సమస్య ఇప్పటికీ పరిష్కారము కాదు. ఇది ఇంకా ఆలోచన ఇస్తుంది. ఈ శీలవర్తనము ఎలావృద్ధి చేసుకోవాలి ?

జవాబు : ప్రార్థించుట మరియు ఇతరుల ఎడల గౌరవ మర్యాదలు చూపించే అలవాటు కలిగి ఉండుట. మరో ప్రశ్న ఉదయిస్తుంది. ఆ దశకు మనము ఎలా చేరుకుంటాము ? జవాబు: సత్సాంగత్యము , భక్తుల, ఋషి పెద్దల చరితలు చదవడం మరియు వినడం ! "

" ఒక వ్యక్తి యొక్క సంకల్ప శక్తిని ఏ సాధన లేక ధ్యానము లేకుండా ఏ విధంగా ధృడ పరచుకోవాలి? జవాబు-ఏమిటంటే: ఏదైనా ఒక పనిని ప్రముఖం గా ప్రధాన మైనదిగా తీసుకుని, మిగతా పనులు రెండవ దానిగా, మూడవ దానిగా తలచడం. అయినా ఈ సమస్య ఇంకా తీరలేదు. వ్యక్తి ఇలా సంభవించేటట్లు ఆరంభించడం, మరియు ఆ అలవాటు అభివృద్ధి అయ్యేటట్లు ప్రభావితం కావటంఎట్లా ఈ ప్రశ్నకు బదులు ఏమనగా వ్యక్తి మొదటగా సంకల్పబలం వృద్ధి చెందాలనే ధృడ నిశ్చయము తీసుకోవాలి. అపుడు అతనీ పనిని చేపట్టాలి. ఫలితము దీనికి ఏమనగా ప్రియ రామచంద్ర పూర్వం సూచించిన కారణ అస్థిత్వపు తత్త్వరీత్యా ఒక ముద్ర అక్కడ ఏర్పడుతుంది. మరియు ఈ దృష్టితో చేసిన పని సహాయకారి అవుతుంది. కారణ దేహములో దాని ముద్ర గీచేది ఎలా అనే అనే ప్రస్న ఉదయిస్తుంది. సమాధానం దృష్టి యొక్క ఏకాగ్రత. సమస్య ఇంకా తీరలేదు. ఏకాగ్రదృష్టి ఎలా రూపొందుతుంది. ? దీనికి ప్రత్యుత్తరం వ్యక్తి మొదట ఏకాగ్ర దృష్టి ఉన్నదనే భావన స్వీకరించడం. ఇది కల్పనయని పిలవ బడుతుంది. దీనినే ప్రియ రామచంద్ర తరచుగా '' గురుదేవులు రూపం పై ధ్యానం చేయడంలో అనుకరించేవాడు/అనుసరించేవాడు. మరియు అది అతని పరిశోధన. కల్పనా విధానము అనేది ఏది జరుగబడాలో అదేభావన ధృడంగా ఉంచుకోవడం మరియు విజయం చేకూర్చుకోవడం; మరియు దానికి వ్యతిరేక భావన స్పృజింపబడరాదు. ఈ సాధన ఏ ప్రాపంచిక పనులలో నైనా ప్రయోగింపవచ్చును. అది సరియైన దైతే ! "

సాయంకాలం:05.25: గంటలు:

"ప్రియ రామచంద్ర, 'అంతిమ సత్యము' తో ఎంతటి గాఢమైన సంబంధము పెట్టుకున్నాడంటే శృతుల రూపంలో సూటి ప్రత్యక్షమైన ఆదేశాలు అతనికి దిగి రావడం ఆరంభమైనది ఈ రోజునుండి.... ఇది ఎంతో ఆనంద దాయకము. ప్రియ రామచంద్ర కు నేను

ఒసొంగిన శిక్షణ మరియు దాని శైలికి ఉపమానమైన ఉదాహరణయే లేదు. మహా మహా ఋషుల యొక్క అవగాహనా ఊహలకే అది అందేది కాదు; మరియు నిజం చెప్పాలంటే అలాంటి పూర్తిగా వినూత్నమైన విధానానికి అతడు కూడా అర్హుడైన పాత్రుడు. నేను అతనికి ఒసొంగిన ప్రాణాహుతి అతనిచే జీర్ణింప బడినది. కాని ఇతరుల విషయంలో వారి దశ స్పృజించే సరికి అది విసిరి వేయబడినది. అయినప్పటికీ ఇది నేను చాలా కాలం తరువాత చేశాను. (ప్రత్యేక దశలో ప్రియరామచంద్రను నింపడం). నేను పూర్తిగా అతడు నా వారసత్వపు ప్రతినిధి గా తగిన పాత్రుడని నిశ్చయానికి వచ్చిన తరువాత . ఇతరులు బాహ్యంగా చూసినట్లయితే తమ ప్రాణాహుతి ప్రభావము అతనిపై ఉన్నదనుకుంటారు. కాని అతని అంతర్గత (పొర) తెరను చూసినట్లయితే ప్రాణాహుతిని ఇచ్చిన వారే సమ్మోహితులై పోతున్నారు అనే వాస్తవాన్ని గ్రహించగలుగుతారు. నేను చాలా రహస్యమైన ఒక విషయాన్ని వెల్లడి చేస్తున్నాను. ఎవరెవరు అతనికి ప్రాణాహుతిని ఇచ్చారో వారు లాభాన్ని పొందడం ఆరంభించారు. అది నా నుండి వచ్చినట్లుగా వారు భావించేవారు. ఇటు చూడు M1 అలాంటి శిక్షణ ఒకే ఒక వ్యక్తికి ఇవ్వ బడుతుంది. మరియు ఇది తగినంత అప్యాయత, ఆకర్షణ ఇద్దరి లోనూ (గురుశిష్యులు) వృద్ధిచెందిన తరువాతనే సాధ్యమౌతుంది. ఇది దివ్యవరము. ఇది ఒక వ్యక్తి యొక్క శక్తి కాదు. నిజానికి ఎవరూ అతనికి సరియైన మార్గదదర్శకత్వము నెరప లేదు. పైపెచ్చు (కొందరిచే) అతడిని పెడ త్రోవ పట్టిద్దామని చూసారు. గురుదేవులు రూపంపై ధ్యానం కూడా ఇతనికి చెప్పబడలేదు. కాని నిషేధింప బడింది కూడా. అతడు తన వినమ్ర పరిశోధన వలన దానిపై ఆధార పడవలసి వచ్చింది. మరియు అది సరిగ్గా వచ్చింది. భగవానుడు అతనిని ఈ ప్రస్తుత దశకు తీసుకుని రావల్సి వచ్చినది. కనుక అతని ఈ సాధన – గురుదేవులు రూపం పై ధ్యానం) దానంతట అదే వచ్చింది. ప్రియ M1 ఒక విషయంలో అభ్యాసుల మూర్ఖపు అవిధేయత కనబడుతోంది. సామాన్యంగా మన ప్రజల్లో మిగిలి ఉండిపోయినది. గురుదేవులు రూపంపై ధ్యానం చేసేటప్పుడు వారు గురువు యొక్క పై శరీరభాగము పైననే భావన కల్గి ఉంటారు. అంటే శిరస్సు. కాని గురుదేవులు యొక్క పూర్తి రూపాన్ని భావనలో తీసుకోవాలి. ప్రియ రామచంద్ర దీనిని సరిగ్గా అభ్యసించాడు. దానిని

పరిపూర్ణంగా సాధించగలిగినప్పటికీ అతడు తాను గురుదేవుల రూపం పై ధ్యానం సరిగ్గా చేయలేక పోతున్నానేమో అని పరితాపం చెందడం గమ్మత్తుగ ఉంది. ఈ భావనా ఒత్తిడిచే అతను నన్ను అడిగాడు. తాను సరిగ్గా సాధనను చేయలేక పోతున్నానని. అతనిలో 'లయత్వం' ఎక్కువగా ఉండుట చేతనే తాను దానిని అభ్యసించలేక పోతున్నాడని, మాత్రమే నేను అతనికి బదులు ఇచ్చాను. (ఇంతకంటే ఎక్కువ అతనికి చెప్పడం సందర్భం కాదు అని తెలిసి) అతడు, అయినప్పటికీ అపుడు కూడా అతను విశ్రాంతి తీసుకోలేదు. అతడు నన్ను సూక్ష్మాతి సూక్ష్మరూపాల్లో నా స్మరణను కొనసాగించాడు. మరియు ఎపుడు స్మరణ దాదాపు మరపుకు రావడం ఆరంభం అయిందో అపుడు అతడు తను తన గురుదేవులు స్మరణ దశలో తాను ఉన్నట్లుగా కల్పన చేసేవాడు అతడు పూర్వం కనుగొన్న తత్వం రీత్యా కాని తరువాత కూడా అతను ఈ సాధనను పెక్కుసార్లు పెక్కు రూపాల్లోకి మార్చాడు. ఏదో ఒక శైలి కనిపెట్టి గురుదేవులు రూపంపై ధ్యానం నిరంతరం ఏదో ఒకరూపంలో ఉండేట్లు కొనసాగించాడు. నేను హద్దులు చెల్లా చెదురు చేసేంత వరకూ అతను ఇదికొన సాగించాడు. దాని తరువాత కూడా అతను తాజాదనం పొంది, అదే విషయాన్నిఆ హద్దుల బలం ద్వారానే తాజాగా చేయడం కొనసాగించాడు. దాని ఫలితంగా నేను M1 హృదయంలో రామచంద్ర ను దానిని ఆపమనే భావన కలిగించాల్సి వచ్చింది. కారణ మేమంటే అతను తన బంధనాలను త్రెంచి వేసే అనుభవంవచ్చేవరకు పూర్ణ శక్తితో అతడు కేంద్రీకరింపబడి ఉన్నాడు. అది కూడా గురుదేవులు రూప ధ్యానం (షగల్-ఎ-రబైతా) యొక్క అంతిమ దశ! దానిని అతడు పకడ్బందీగా నిర్వహింప గలిగాడు. అతడు ఈ అలవాటును చాలా దీర్ఘ కాలము నిలువరించు కొన్నాడు. అందుచే అతడు ఈ శక్తిని అదే అలవాటును, ధృడ పరచడానికి వినియోగ పరచాడు."

నాకై నేనే ఈ రోజు ఒక నైపుణ్య శైలిని కనుగొన్నాను. దివ్యప్రేమను ఉత్తేజిత పరచే కవితా గేయం తీసుకొని దానిని మరల మరల జపించాలి పాడాలి. ఏ వ్యక్తి అయితే ఆ పద్యాన్ని ఆలపిస్తున్నాడో అతడు శ్రోతలను ప్రేమతో నింపుతూ ఉండాలి. మరొక వ్యక్తి అతడు చాలా ధృడమైన వాడై ఉండాలి. అతడు ఆ ప్రభావాన్ని చాలా తేలికగా నెమ్మదిగా మరియూ తేలికగా

లాగుతూ ఉండాలి. ప్రేమ ప్రభావాన్ని తీసి వేసే విధానము: ఎపుడు శ్రోతలలో ప్రేమ ప్రభావము తరంగాల రూపంలో వ్యాపించడం ఆరంభించిందో అపుడు ప్రవేశ పెట్టాలి. ఏ దైతే శ్రోతలలో నింపబడిందో అది నెమ్మదిగా వారిలో నిండిన తరువాత తీసి వేసే నైపుణ్యం ఉన్న వ్యక్తి వైపుకు వెళుతున్నట్లు భావన కలిగి ఉండాలి.

మరీ ఎక్కువ ధృడ సంకల్పము యొక్క అవసరము లేదు. ఎందుకంటే నింపే వ్యక్తి అంతమేర (ధృడంగా) నింపరాదు. దీని యొక్క ప్రయోజనం ఏమంటే శ్రోతలు దివ్యఔన్నత్యపు రుచిని చూస్తారు మరియు వారి పద్మాలు/చక్రాలలో తేజో కిరణాలు ప్రవేశ పెట్టవచ్చును. ఈ విధానాన్ని ఏమైనా ప్రతి ఎల్లయ్యా పుల్లయ్యా చే, ప్రయోగింప బడవలసిన అవసరము లేదు.

M1 దీని ప్రయోగింపవచ్చును. కాని అపుడు ప్రియ రామచంద్ర తీసి వేసే విధానము చేయడానికి కూర్చోవాలి; మరియు ఎపుడు ప్రియ రామచంద్ర నింపేకార్యక్రమము చేస్తాడో, M1 తీసి వేయడానికి కూర్చోవాలి. అంటే దీని అర్థం ఈ విధానంలోని వ్యక్తులు ఇద్దరూ, తగినంత ధృడంగా ఉండాలి. ఇది అందరికీ అంగీకరింప బడరాదు. ఈ ఉపాయం బాగా ప్రయత్నింప బడినది. ఇద్దరు వ్యక్తులు సాధ్యము కాకపోతే, ఇదే పద్ధతిని ఒకే వ్యక్తి నింపడము తీసి వేయడము చేయవచ్చు కూడా తనకు తానే ఒంటరిగా! ఈ విషయంలో నేను ప్రియ రామచంద్ర విధానం ఇష్ట పడతాను. ఒక వృత్తము ఆరంభించి అభ్యాసుల ద్వారా పయనించి, తన వైపుకు తీసుకోవడం. ఈ విధానం రెండవ అవసరమైన వ్యక్తి, సమర్థుడైన వాడు అచట లేనప్పుడు, అత్యుత్తమమైనది.

<u>23-02-45:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***

ఈ స్వల్ప కాలంలోనే ఎవరైతే నాకు సహాయకులుగా ఉన్నరో మరియు ఎవరైతే నాకు సూక్ష్మ దశ వద్ద సహకరించారో వారిని నేను పైకి తెచ్చాను. ఇది ఎవరి వల్లనైనా, కష్ట

సాధ్యము. ఇప్పుడు ప్రశ్న నేను ఎందుకు అలా చేసాను ? ఇది నాస్వార్థము అనుకోవచ్చు. లేక దైవాజ్ఞ గా తలంపవచ్చా ఇవి రెండూ సరియైనవే వాటి స్వీయతగా!

వారిని అలా తీర్చి దిద్దడంలో ప్రయోజనం నిజానికి వేరే విషయము అయి ఉన్నది. వారు దైవ కార్యములో సహకరించి తీరాలి, చేస్తారు. ఇచట మొదట ఆశయం ముగుస్తుంది. ఇపుడు రెండవది ఆరంభ మవుతుంది. నా సత్సంగ స్థితి దుర్గతిలో ఉంది. ఇది నీ అందరికీ తెలుసు. మరియు నేను మీ అందరికీ వేలెత్తి చూపిస్తూనే ఉన్నాను. దానిని సరిచేయడం నీ కర్తవ్యమని నీవు తలంచాలి. నీవు నా నుండి విధానాలు తీసుకుంటూనే ఉన్నారు. కాని ఈ ప్రయోజనం కోసం ఒక మార్గదర్శి అవసరం. మరియు అతడు నాతో సూటిగా సంబంధము కలిగి ఉన్నవాడై ఉండాలి. ఆజ్ఞలు వారికి అందుట కై మరియు వారు నా ఆదేశాలు అనుసరించుటకై వీలు కలుగు తుంది. ఇపుడు ఈ ప్రయోజనం నెరవెర్చేందుకు, ఏ సమాచారము కావాల్సినా నన్ను సంప్రదించ వలసిన అవసరము బాధ్యత నీపై ఉన్నది. నా పరికరము ఇక్కడ ఉన్నది. ఇది మాటిమాటికి చెప్పనవసరములేదు.

"నేను ఊహించిన ఏర్పాటు ఇపుడు నేను వ్యక్తము చేస్తున్నాను. అది M1, B.... (ఊరుపేరు) వద్ద ఉండాలి. మరియు R2 ఈ జిల్లా (షాజహాన్పూరు) కార్యము చూస్తూండాలి. ఇది గుర్తు పెట్టుకోవాలి. ప్రతి ఒకరు మరొక ప్రాంతము (పరిధి) లోని పనిని కూడా చూడ వచ్చును. నిజానికి దీనికి వృత్తాలు (పరిధులు) ఏమీలేవు. కాని శిక్షణ పొందే వారి మరియు పొందబోయేవారి వీలుకై కార్యనిర్వహణా ఏర్పాట్లే ఇవి. శీల పరివర్తన కర్తవ్యము వారి విధి (M1,R2). మరియు ఆధ్యాత్మిక శిక్షణ కూడా దానితో పాటు ప్రక్కనే వెళుతుంది. ఇపుడు ప్రశ్న తలెత్తుతుంది ? ఎలాంటి శీలము ఉండాలి ?? సమాధానము ప్రశిక్షకులు నా జీవన విధానము అనుసరించాలి., మరియు శిక్షణను ఇతరులకు దీనికి తగినట్లుగా ఇవ్వాలి."

<u>ప్రశ్న:</u> ఇది ఎలా సాధ్య పడుతుంది ?

"ప్రశిక్షకులే తమకు తాము నా శీలము వంటి దానికి ఉదాహరణగా ఉండాలి. ఈవిషయం బాగా నొక్కి చెప్పాలి. మరియు దీనిని ప్రభావితం చేయడానికి ప్రార్ధనా విధానం

వాడాలి. నేను ఇది ప్రతీవారికీ చెపుతాను. R2 ఈ జిల్లాలో యాత్ర చేయాలి. మరియు నేనెక్కడకు పంపితే అక్కడకు వెళ్ళాలి. మరియు అతడు K2 కి సహకరించాలి. M1 కూడా, R2, K2 లను ఎక్కడకు అవసరమైతే అక్కడకు పంపాలి. ఈ పనియంతా నాదిగా మిగిలి పోతుంది. ఇంకా ముందు ముందు, ఎపుడెపుడు నేను ఏమేమి అవసరమనితలచుతానో నేను ఆదేశాలు ఇస్తాను.! "

26-02-45:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:***

“నేను ఫతేఘర్ నుండి వస్తున్నాను. నేను పరిస్థితిని సమీక్షించాను. మరియు అపుడపుడు చెపుతున్నాను. నేను ఒక ‘ప్రత్యేక వ్యక్తి’ స్వామి వివేకానందజీని దీనికై ఉంచాను. మరియు ఆయన తిరిగి రాలేదు. పని పూర్తయ్యే వరకూ ‘అసలైన భాండాగారానికి’ తిరిగి రావలెనని అనుకోవడడము లేదు. ఋషి పెద్దలలో ఆయనకు సాటి ఎవ్వరూ లేరు! నేను ఒక పనిని ఇంస్పెక్టరు I1 లేక లల్లూకి అప్పగిస్తున్నాను. నేను దానికై ప్రతి ఫలాన్ని ప్రసాదిస్తాను. ఆ పని అతడు ఫతేఘర్ చేరిన తరువాత ఉంటుంది. అతడు తన ఆంటీని - లాలాజీ గారి ధర్మపత్నిని- అంతకు ముందు వ్యతిరేకులతో పెడత్రోవ పట్టించబడిన మనస్తత్వాన్ని ఇటు వైపు మరల్చ గలగాలి. షాజహానుపూరుకు చెందిన ఒకనిర్ధిష్టమైన వ్యక్తి లేక వ్యక్తులకు వ్యతిరేకంగా చేయమని ఆవిడ మనస్సులో ధృడంగా నాటబడిన దాని ప్రయోజనం అర్థం ఆవిడకు తర్వాత సుస్పష్టంగా తెలుస్తుంది. ప్రస్తుతానికి ఆవిడ మనస్సులో ఉన్న విష ప్రభావం షాజహానుపూరు ప్రజల గూర్చి ద్వేషభావం తొలగింపబడాలి. అతడు (I1) ఈ విషయంలో అన్ని సంగతులూ ఆవిడకు తెలియపరచాలి (విశదపరచాలి). నా ఉద్దేశ్యం అసలు విషయం (ప్రతినిధి విషయం) వెల్లడి చెయబడే లోపే ఆవిడ మనస్సు సరియైన మార్గానికి రావాలి. ఎపుడైతే ఆ ‘నిర్థిష్టమైన వ్యక్తి’ గూర్చి ప్రకటన చేయబడుతుందో అపుడు ఆవిడ, అతడు తనను ఒక కుమారుడు తన తల్లిని ప్రేమించేటంతగా తన యెడల అప్యాయత కలిగి ఉన్నాడా ? అనేది గణించ గలగాలి. I1 ఈ విషయాన్ని రామచంద్ర అక్కడకు చేరే

వరకూ నేను ఆదేశం జారీ చేసే వరకూ రహస్యంగా ఉంచాలి. ప్రకటితమయ్యే వరకూ I1 యొక్క సమక్షం హాజరు అక్కడ అవసరం ధృవీకరణ – డిక్లరేషన్ - ప్రకటన' చేసే సమయంలో అతడు ఉండాలి. అసలు అతడే ఈ శుభకార్యం నిర్వహించినా మంచిందే సరే ! అతడు ఈ కార్యం చేయగల్గితే రామచంద్ర దేహ త్యాగం తరువాత చరిత్రలో అతని పేరు పెద్ద అక్షరాలతో వ్రాయబడుతుంది. నేనూ ఆనందిస్తాను. నేను తయారు చేసే ఈ వ్రాత ప్రతి రామచంద్ర ఆత్మకథ లో చేర్చ బడతాయి. ఋషి పెద్ద లందరూ అతని చరితము తయారు చేయబడవలెనని ఆకాంక్షింస్తున్నారు. నా చరితము కూడా దానితో బాటే ఉంటుంది. ఎందుకంటే అతనికంటే బాగా ఎవరూ నన్ను అర్థంచేసుకోలేదు. నేను ఫతేఘర్ మరల వెళుతున్నాను. స్వామి వివేకానంద పని పూర్తయ్యే వరకూ 'అసలు శక్తి గృహానికి' తిరిగి రానని ప్రతిజ్ఞ బూనాడు."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు సూచన:</u>***

(కొంతకాలం తర్వాత): "ఇక్కడ చూడండి M1, ఈ సమయంలో ప్రియ రామచంద్ర ఎంత మర్యాద చూపాడో! గురునానక్ దేవ్ అతనికి అనుజ్ఞ ఇచ్చిన సమయంలో నేను ఇక్కడ లేను. గురునానక్ దేవ్ అతనికి చెప్పినది., నా అంగీకారం కోసం నాకు చెప్పాల్సి వస్తే స్వామి వివేకానందజీ సాన్నిధ్యంలో అది అయుంటే స్వామివివేకానందజీకి అది ఎంతో ఘోరమైన అవమానం అయి ఉండేది! అతడు నా స్థానంలో స్వామి వివేకానందజీని తీసుకున్నాడు. ఆ సమయంలో ఇది సరియైన గౌరవము తగిన మర్యాద. మా ఇద్దరికీ అతనిపై సమాన హక్కు కలిగి ఉన్నాము. అతడు సరిగ్గా ఇదే చేయవలసి ఉంది. నేను చాలా ఆనంద పడ్డాను. అతడు ఎపుడు కూర్చున్నా ధ్యానమునకు (గురునానక్-ముందు) అతడు భావనలో నన్ను పెట్టుకున్నాడు. ఇది అత్యున్నత మైన ప్రవర్తన ఆ సమయంలో ! నేను నా సంస్థలో అలాంటి వ్యక్తులను కోరుకున్నాను. కాని అయ్యో ! నా గాఢ వాంఛ అలాగే మిగిలి పోయింది. ఇది కష్టమేమీ కాదు. బాహ్యంగా అలా కష్టంగా అనిపించి నప్పటికీ. కాస్త అనుబంధము పొందాలి. మరి అనుబంధము సూత్రము ఎన్నటికీ తెగిపోరాదు. ఈ ఉపాయం (ఆదర్శం-ఎపోరిజం)

నేను ఈనాడు చెప్పేది చాలా మంచిది. ఇది ప్రతి వారికీ ఉపయోగపడాలి. M1 తన శిష్యుల్లో ఇది అభివృద్ధి అయ్యేట్లుగా ఆదేశించాలి. ప్రతి వారూ దీనిని నిర్వహిస్తే ఇలా నేను చాలా సంతోషిస్తాను! అపుడు నా సంస్థ పరి-పూర్ణమవుతుంది. మరియు ఏమీ చేయాల్సిన అవసరంలేదు!"

04-03-1945:

**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:**

"పరి పూర్ణ పరివర్తన అనబడే సమస్యను కూడా రామచంద్ర పరిష్కరించాడు. తత్త్వవేత్తలకు ఈ విధంగా పరిష్కరించడం కష్టమైయుండేది. తమ విలువైన జీవితాలను దానికి అంకితంచేసి, అతని అంతర్దృష్టి ఎన్నడూ విషయం వైపునకే వెళ్తుంది మరియు అది ఎక్కడ తగలాలో అక్కడే తగులుతుంది "

తరువాత సాయంత్రం 5 గంటలకు S1 నుండి వచ్చిన ఉత్తరం విని స్వామి వివేకానందజీ ఈ విధంగా తెలియచేసారు.

"పూజ్యగౌరవనీయులైన ***గురుదేవులు***

_S కి వెళ్ళారు... మరియు విధ్వంసం చేస్తున్నారు. అతనిని త్వరలో అతన్ని ఆపగలవు; "పూజించే గురువుకు ప్రార్థనలు జరిగాయి, మరియు అతను ఏమి చేయడం ప్రారంభించాడో దానిని విరమించుకున్నాడు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశం ఇస్తూ:***

"స్వామి పూజ్య వివేకానందజీ ఏదైతే ఆదేశించారో ముందు జాగ్రత్తలు ఆ విషయంలో అవసరం. అలా వ్యతిరేకంగా పనిచేయుటకు నా సన్నిధిలో ఎవరికీ శక్తి లేదు. ప్రియ రామచంద్రకు రక్షకులుగా ఉన్న కార్యకర్తలు శాంతి పాఠములో విశ్వశాంతికి 'ఓం శాంతి' అనే జపం చేయడం పాల్గొనరాదు. వీరిలో M1 మరియు R1 చేర్చబడి ఉన్నారు."

05-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:***

"భవిష్యత్తులో నా సాన్నిధ్యం కాని లేక ప్రియ రామచంద్ర సాన్నిధ్యం కాని లేకుండా చేసే 'పరిపూర్ణ పరివర్తన సాధనను' నిషేధిస్తున్నాను. ఈ విధానము తన శిష్యుల పై ప్రయోగింపరాదు. ఒకవేళ అవసరం వస్తే ఆ విషయం (కేస్) ప్రియ రామచంద్రకు పంపాలి. ఈ విధానంలో గత ముద్రలు గుత్తులు గుత్తులుగా ఒకచోటకే దిగివచ్చి తక్షణ ము భోగమునకు వచ్చి తక్షణ భోగము యొక్క (కష్టాలు బాధలు అనుభవించడం) అవకాశం ఏర్పడటం సాధ్యం కావచ్చు. దీని యొక్క ప్రమాద భరిత విషయం ఇదే ! "

07-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము M1 ఉద్దేశించి***

"సంభాషణా శైలి నా వలె ఉండాలి. ధ్వనిలో హెచ్చు తగ్గులు లేకుండా ఉండాలి. ఇంకా చెప్పాలంటే సృష్టి ఆరంభము నుండి సమంగా ప్రవహిస్తున్న దివ్యప్రహపు రీతిలో ఉండాలి. నేను దానిసే అనుసరించాను. దాని ప్రయోజనాలు లెక్కలేనన్ని., వర్ణనాతీతము. ఇది ఒక తత్త్వము. ఎపుడు భాషణా ప్రవాహము 'సత్ – తత్త్వము' తో సమన్వయంతో కొనసాగుతుందో అపుడు (సత్యానికి, భాషణకు) మధ్య బాంధవ్య దశ వృద్ధి చెంది, దాని ద్వారా దివ్యమార్గము, అభివృద్ధి చెందే ఆరంభము దానంతట అదే అవుతుంది. ఇది ప్రభావితం చేసేట్లుగా ఫలవంత మౌతుంది. ఏదైతే మాట్లాడ బడుతుందో అది శ్రోతల హృదయాల్లో హత్తుకు పోబడుతుంది. మరో మాటల్లో ఓ విధమైన బాంధవ్యము సత్య-ప్రవాహముతో నెల కొంటుంది. మరియు ఎపుడైతే బాంధవ్యము స్పృజింపబడిందో అపుడు ప్రభావము ఉండి తీరాలి. ఎవరైనా దీనిని అనుకరిస్తే అపుడు ఏది చెప్ప బడాలో, సరియైనదో ఆపలుకులే ఉపన్యాసములో ప్రవాహములా వస్తాయి. ఈ విషయము నా చరితములో కూడా వ్రాయ బడుతుంది. ఈ నైపుణ్యం అనేది స్వరంలో హెచ్చు తగ్గుల స్థాయిని తగ్గించడానికి మొదటిగా ఉంటుంది. సంభాషించే టప్పుడు ప్రయత్నించడంలో ఈ ప్రవాహము 'తత్' తో బాంధవ్యము సాధించేంత

వరకూ వృద్ధి పొందుతూ ఉంటుంది. సరిగ్గా కావలసినంత మేర వరకూ. , దేనినైతే (ఆవేశం) పదును అని కూడా అందురో, మొట్టమొదట దానిని దూరం చేయుటకు ప్రయత్నించవలయును. అది బాగా స్థూలత్వం, కొంత మిగిలి ఉండటం ఈ విషయములో అది ఏమాత్రమూ రానీయ రాదు. నేను చెప్పేదాని అర్ధ మేమంటే, సంభాషణా ప్రవాహము దానితో ఏ విధమైన భారమూ మోసుకొని పోరాదు. దీనికి ఉదాహరణ వాయు ప్రసరణలు, ఇది చాలకష్టము . అయినా స్థిరమైన , కృషి ధైర్యము, గురుదేవులు, కృప కూడా వాటితో, ప్రతీదీ సాధించడం సాధ్యమే ! ఒక పర్షియను కవిత "ఎక్కడా – కష్టము లేదు, సౌలభ్యము రాకుండా ఏదీ కూడా ఉండదు. అది మానవుణ్ణి నిరాశ పడకుండా, ఉపయోగ పడుతుంది."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** నిర్దేశము ఇస్తూ:

"S1 కూడా భండారాకు రావాలి, మరియు ఆ దురదృష్ట జీవి N1 కూడా వస్తాడు. దూషణలు వింటూ ఉండు మరియు నిశ్శబ్దంగా పని చేస్తుండు. ఏ ఆజ్ఞ ఉంటుందో దాని ప్రకారం శక్తులు వినియోగించుతూఉండు. నేను మీకు (M1 మరియు R2 కు) ఒక విషయం చాలా ప్రయోజన కరమైనది చెపుతున్నాను. ప్రకటన సమయం వరకూ అవసరమైతే ఆ తరువాత కూడా ప్రియ రామచంద్ర యొక్క శక్తితో (అతనికి ప్రసాదింపబడినది) సంబంధం పెట్టుకోండి. " కాని చూడండి, నేను దానిని భాండారా తరువాత అనుమతించను. అపుడు నా స్వీయ-శక్తియే మీ అందరి ద్వారా ప్రసరించడం ఆరంభమౌతుంది. ప్రతి వారూ, ఏమైనప్పటికీ తమ నోటిని అదుపులో ఉంచుకోవాలి. బాహ్యమైన గౌరవ మర్యాదలు నిషేధింప బడవు. మన ప్రవర్తన మనతో ఉంటుంది. (మన నడవడి మనతోనే ఉంటుంది). ఇతరుల దానికి వారే స్వయంగా బాధ్యులుగా ఉంటారు. గౌరవ మర్యదలు చూపించ మనడంలో నా ఉద్దేశ్యము, అది దురదృష్ట వంతుడు (N1) కి అయినా సరే, నేను అతనికి వ్యతిరేకంగా ఉన్నట్లు అనిపించేట్లు నీవు ఉండరాదు. కాని పైపెచ్చు నీ అంతట నీవే అతణ్ణి కలవడానికి ప్రయత్నించు, నీ కర్తవ్య నిర్వహణకై, అది మంచిది కూడా ! "

**<u>సమయం రాత్రి 9.40</u>** : నేను ప్రియ రామచంద్రకు 'అగ్నిపై' ఆధిపత్యము అదుపును ప్రసాదించాను. అతని ప్రవృత్తి ఎంతో చల్లనిది. అందుకే ఈ వరం ఇవ్వాల్సిన అవసరం కలిగింది. ఈ తత్వంపై ('అగ్నిపై') అదుపు ఇవ్వడం నిషేధింప బడింది. నేను దీనిని పరిశీలించాను, పాటించాను. నీవు కూడా దీనిపై అదుపు ఎవ్వరికీ ఇవ్వవద్దు. తరచుగా ప్రజలు దీనిని భరించడానికి సామర్థ్య లోపం కలిగి ఉంటారు. మరియు ఎక్కువ మంది దీనిని కలిగి ఉండరు.

<u>08-03-1945:</u>

*<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ</u>* :

" శ్రీ కృష్ణ భగవానుడు ప్రియరామచంద్ర లో సంపూర్ణంగా లయమవుదామనే తలంపు కలిగి ఉన్నాడు. కాని భౌతిక దేహత్యాగము అయ్యే అవకాశము ఉందనే అవగాహనతో, నేను, ఇది జరువలదని, ఆయన్ని ప్రార్థించాను. స్వామి వివేకానందజీ కూడా ఒప్పుకున్నాడు. మరియూ నా ఈ భావనను బలపరచినాడు. అయినప్పటికీ శ్రీ కృష్ణ భగవానుడు నావద్ద అతని కై పూర్ణ భాండాగారాన్ని (శక్తులను), భద్ర పరచాడు. ఇది దక్షిణ భారతదేశములో చేసిన కార్యమునకు వరము."

<u>09-03-1945:</u>

*<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ</u>*

"ప్రియ M1 చూడు పని పెరుగు తున్నది. అయిననూ అందరూ నిస్సందేహంగా నా విజయం కోసం ఎదురు చూచుచున్నారు. నేను ప్రియ రామచంద్ర ఆరోగ్యము గూర్చి ఆందోళన పడుతున్నాను. సాధ్యమైనంత వరకూ నేను అతనికి పనిని అప్పగించడం వదిలి పెడుతున్నాను. ఇది ఒకటి మాత్రమే కాదు. నా వద్దకు చాలా పెద్ద ఋషులు వచ్చుచున్నారు. వారందరి ప్రయోజనం అతనికి పని అప్పగించాలని. నేను S1 ని కూడా ఏదైనా చేసి ఉండే వాడిని, అతడు ఈ మార్గానికి దృష్టి పెట్టి ఉంటే ! నా జీవిత కాలంలో అతడు నా పైచూపిన ప్రేమకు ప్రతి ఫలము ఇచ్చాను. M1 ఇది సరియైనదే అనుకుంటే వ్రాత (నోట్స్) లోని ఈ భాగాన్ని అతనికి చూపించి, అతణ్ణి రమ్మని, ప్రయత్నించేసి, ఈ మార్గంలో అనుభవాన్ని

పొందమని, అడుగ వచ్చును. అతడికి స్థితి నచ్చకపోతే నేను దానిని వెనుకకు తీసు కుంటాను. నేను మరల మరల చెబు తున్నాను. ఇలాంటి సదవ కాశము మరల మరల రాదు. ఈ సమయంలో ఎవరు నాకు ఏ చిన్న సహాయం చేసినా నేను అతడికి (వారికి) ఫల ప్రాప్తి 100 రెట్లు ఇస్తాను. నేను భవిష్యత్తులో కూడా ఇలాగే చేస్తాను. ఎపుడు నా చూపు మరలుతుందో (మలుపు తిరుగుతుందో) ఏ మాత్రం ఉపయోగం కలుగదు. ఇప్పటికీ సమయం మించి పోలేదు."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ</u>*** :

"నేను ఇప్పుడే పూజ్య శ్రీ కృష్ణ భగవానుని నుండి వస్తున్నాను. ఆయన నిన్ను (రామ చంద్రను) కుంభమేళాకు, హరిద్వారుకు  పంపించు దామనే అభిప్రాయంతో ఉన్నారు. అందుచే ఇది వదిలి పెట్టలేనిది. భండారా నుండి తెరిగివచ్చిన తరువాత నీ మనస్సు దాని పై నెల కొల్పుము."

<u>10-03-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము</u>***

"రామచంద్రను  హరిద్వారకు పంపించడం ఆపు చేయడానికై, నేను, చాలా ప్రయత్నిం చాను. చివరికి ఈ నిర్ణయం తీసుకోవల్సి వచ్చినది. నేను కుడా అంగీకరించాల్సి వచ్చింది. అతడు తప్పకుండా వెళ్ళాలి. ఇది పూజ్య శ్రీ కృష్ణ భగవానుని ఆజ్ఞ!  రామచంద్ర ఋషికేష్ వద్ద మజిలీ చేయాలని తలంపుతో ఉన్నాడు. కాని అది సరియైనది కాదు. అతడు హరిద్వార వద్దే ఉండి, అక్కడి నుండే అంతటినీ అదుపు చేయాలి. అచట సన్యాసుల గుంపు చాల పెద్దది చేరుతుంది. ఋషులు మాత్రము చాలా స్వల్పంగా ఉంటారు. కొద్ది మంది తమ అద్భుత శక్తులు ప్రదర్శించే  అవకాశం ఉంది. వారు కష్టం కలిగించి నట్లుంటే వారి అద్భుత శక్తులు నీవు తీసి వేయుము. అంతకు పూర్వపు కుంభ మేళాలో చాలా కొద్దికాలానికి వెనుక ఒక వ్యక్తి అక్కడకు వచ్చి ప్రజలకు చాలా ఇబ్బందులు కలిగించాడు. ఆ వ్యక్తి మరల అలా చేస్తే లేక చేయాలని ప్రయత్నిస్తే అతని శక్తులు తప్పక తీసి వేయుము. "

"మధుర-ఋషి" (అబ్దాల్) ఒక కర్తవ్యము నకు మూడు నెలల వరకు నియమించబడి యుండెను. కాని అతడు మరొక నెల ఎక్కువగా చేస్తూ ఉన్నాడు. నిన్న రాత్రి అతను దాని గూర్చి చెప్పాడు. అతడు దాని నుండి విముక్తు డైనాడు. అతడు తన సేవలకు కొంత ప్రతిఫలం కోరాడు. ప్రస్తుతానికి అది వదలి వేయబడింది. నేటి సాయంత్రము అతనికి ప్రతి ఫలం ముట్టింది. మరియు తగినంత బహుమతి పొందాడు. అతని పిండ దేశపు, మరియు బ్రహ్మాండ దేశపు బిందువులు చాలా సూక్ష్మ మైన జాగ్రుత దశకు తీసుకు రాబడినవి. అతని పిండదేశము ఇప్పటికే వికసించే దశకు చేరుకుంది, ఈ దశను అవగాహన చేసుకోగానే అతను ఆనంద భాష్పాలు కార్చాడు. తనలోకి చొప్పించ బడ్డ ఈ దశకు ఇప్పటి వరకు తన జీవిత మంతా ఇలాంటి దశకై తాను పరితపించానని చెప్పాడు. సంతోషంతో అతడు తనకు తానై ఇంకో నెల తన విధి నిర్వహిస్తానన్నాడు. నేను 15 రోజులుఎక్కువగా పొగిడింప దలచుకున్నాను.

<u>12-03-1945:</u>

"

**<u>*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*</u>** పరిషియాలోని ఒక దైవభక్తుని పై దృష్టి పెట్ట మన్నారు. అతడు ఈ భౌతిక ప్రపంచాన్ని వీడ బోతున్నడు. అందుచే నేను అతనికి ఐదు నిమిషాల సేపు ప్రాణాహుతిని ఇచ్చి, అతడు అంతిమ శ్వాస తీసుకో గానే ఆపేశాను.

**<u>*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ*</u>**

"M1 చూడు ప్రియ రామచంద్ర అద్భుతమైనది ఒకటి చేశాడు. నా ఆనందానికి హద్దులు లేవు. ఎప్పుడు పూజ్య స్వామీజీ అతణ్ణి చూడాలని అనుకున్నారు. కాని తాను తన పనిని వదల లేను అని చెప్పినప్పుడు, రామచంద్ర వెంఠనే అక్కడకు (ఫతేఘర్) చేరాడు. మరియు తన శిరస్సును స్వామీజీ పాదాల చెంత ఉంచాడు. అతడి అంతర్దృష్టిని తాకిన ఈ సంఘటన ఎంతటి ఔన్నత్య పరమో, గదా ! అలాంటి ఉదాహరణ చూడాలంటే చాలా అరుదైనది."

**<u>*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ*</u>**

"M1 చూడు ఇప్పుడే! ఈ సమయంలో ఒక గొప్ప శుభ సంఘటన జరిగినది. శ్రీ కృష్ణభగవాన్ ఇప్పుడే వచ్చారు. అతనిలో (రామచంద్ర) లయం కావాలనే భావనతో ! అతని ప్రవర్తనలో ఒక అంశము మరియు భావన ఎంత సుందరముగ ఉంది, అనగా అది (దివ్య-అనుసంధానము) అత్యంతోన్నాతబంధాన్ని కదిలిస్తుంది.

ప్రియ రామచంద్ర, స్వామి వివేకానందజీకి చెందిన సంఘటన, నేను ఇంతకు ముందే పేర్కొనినది., ఏదో సామన్య మైనది కాదు, జాగ్రత్తగా చూస్తే ఈ వివేకమును విచక్షణా వివేకముగా పేర్కొన వచ్చును. లేక అంతకంటే అత్యుత్తమమైంది. నిజమేమంటే అతను సర్వమూ పరిత్యజించాడు. అలాంటి విషయాలు వెంటనే సంభవించడానికి అదియే కారణము. నా భావితరాల వాసులు దానిని అనుకరించగలిగేట్లు, దైవం దీవించు గాక ! ప్రస్తుత వారసుల గురించి నేనేమి చెప్పను ? ఎప్పుడు సమయం వస్తుందో అపుడు నేను సరిగ్గా నీకు (M1) కు ఏమి చెప్పానో అదే చెప్తాను. ఈ సామర్ధ్యము అతని (రామచంద్ర) తర్వాత వచ్చేవారిలో ఉండేట్లుగా అనిపించుట లేదు. అందుకే అతడు తన దేహత్యాగము చేసేలోపే అన్నిపనులూ పూర్తిచేయాలని నేను కోరుకుంటుంన్నాను. ***అది ఒక దివ్యవరము. కాలానికి తగినట్లుగా అది అవతరిస్తుంది. ప్రతీ వారు అందులో పాల్గొనలేరు."***

కొన్ని రహస్య భోదనలు చెప్పిన తరువాత ***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** నిర్దేశం ఇలా కొనసాగింది:

"ఈ శక్తికి కాస్త చైతన్యం ప్రవేశ పెడితే ఒక అద్భుత సంఘటన ఆనందదాయకంగా జరిగి తీరుతుంది. నేను చెప్పేది, భండారా సంబంధించినది. అతని గూర్చి జాగ్రత్త వహించడంలో నేను ఒక్క నిమిషం కూడా ఖాళీగా వదలి పెట్టను. మరియు నేను ఆ శక్తి పైకి ఉబికి రానీయడంలేదు. కాని అణిచి పెడుతున్నాను. నేనుమరలచెపుతున్నాను మీకు M1, ఈశక్తిమరలరాదు.

13-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ***

"ప్రతీ వారి ఆధ్యాత్మిక దశ ఒక్కసారే తీసి  వేయబడాలనే అభిప్రాయంతో J1 ఉన్నాడు. ఇది M10 నికూడా చేరుస్తుంది. నేను I1 ని ఓ ప్రక్క వదలి వేస్తున్నాను. మీరిద్దరూ, (M1 మరియు రామచంద్ర) ఈ కార్యము రాత్రికి చేయాలి.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"ఎం1 నిన్ను గుర్తించి నప్పుడు అతనికి ఆధ్యాత్మిక దశ తిరిగి ఇచ్చి వేయుము. ఎవ్వరినీ వదిలి పెట్టవద్దు. నీకు ఇష్టమైతే ఈ పనిని కొంత R2 కి పంచి పెట్టుము.  నీ తల్లి గారిని (పూజ్య లాలాజీ గారి ధర్మంపత్నిని) మరియు J1 యొక్క ధర్మపత్నిని ప్రక్కకు వదలి వేయుము. వారందరికీ నీ పై విశ్వాసము ఉంది."

ప్రియమైన సోదరుడుJ1 : “దీనిలో D2 మరియు నా శిష్యులందరూ ఉన్నారు. M10ని ప్రత్యేక కేసుగా పరిగణించండి. నేను ఈ విషయాన్ని ఇద్దరికీ (M1 మరియు రామ్ చంద్ర) చెబుతున్నాను.

14-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***

“దైవం మాత్రమే అతని (రామ చంద్ర) జీవితానికి రక్షకుడు. నేను నా కున్న సామర్థ్యములో అత్యంత సామర్థ్యాన్ని నిలుపు కుంటానికి ప్రయత్నిస్తాను. "

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేసము ఇస్తూ:***

M1 తో “రక్షింపబడటానికి (భౌతిక అణువులను నిలుపు కోవడం) భూమ యొక్క శక్తి వంతమైన స్థితిని తన దేహపు కణాల్లో నిలువరించు కోగలగటం. ఇంతకంటే ఉత్తమ విధానం మరొకటి లేదు. ప్రియ రామచంద్ర అంతర్దృష్టికి ఇది ఎంతో చక్కగా తట్టినది. ఒక పెద్ద సమస్య ఏమంటే ఇలాంటి అద్భుతాలు అంచెలంచెలుగా జరుగుతున్నాయి. నేను కూడా

నన్ను నేను నిలువరించు కోలేక పోతున్నాను. ఇవ్వాళే ఒక సంఘటన జరిగింది. ఎప్పుడైతే నేను ఖిన్నుడై ఉన్నానో అపుడు అతడు నావద్దకు  సన్నిహితంగా వచ్చేశాడు. అతడు నా చెంతకు వచ్చేసరికి, నేనెందుకు నిశ్చింతగా సమత్వ స్థితిలో ఉండగల్గానో నేనుచెప్పలేను, నాకు తెలియదు. ఇది నేను హృదయం పూర్తిగా వచ్చిన విషయం మరియు శ్రీ కృష్ణ భగవానుడు కూడా తనను తాను పరిమితులలోఉంచుకోలేక పోతున్నాడు. (సంభాళించుకోలేకపోతున్నాడు) -

15- 03- 45

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** కొన్ని సామాన్యంగా వాడబడే ఆధ్యాత్మిక సిద్ధాంతము మరియు సాధనకు చెందిన కొన్ని నిర్ధిష్ట సాంకేతిక పదాలకు వివరణ:

1.శాంతి(Peace): పరిపూర్ణ శాంతికి ఇతరుల నిందలు, దూషణలు పెల్లుబికి వచ్చి మీద పడినా బోర్లించిన కుండపై పడిన నీరు ఎలా ప్రభావం కల్గింపదో అలాంటి మనస్తత్వము అవసరము, తప్పని సరి, బలవంతపు పరిస్థితుల్లో ప్రదర్శించే సహనము ఈ నిర్వచనం క్రిందకు రాదు. ప్రాధమిక దశల్లో అలవాటు ఏర్పరచు కోవడానికై తప్పని సరియనేది అవసరము.

2. బాంధవ్యం:(Conjugation): ఎపుడు అన్ని కోర్కెలు మరియు తగవులు {ఒక్క సారిగా బద్దలై పోవడం} [Outbursts] అయిపోయిన తరువాత బాంధవ్యం ఉంటుంది. కలయికకై గాఢ వాంఛ గాని లేక వియోగం గూర్చి తపన గాని, లేకుండా ఉండాలి. అయినప్పటికీ ఎవరైనా ఇది ప్రారంభం నుండి అనుసరిస్తే అది పూర్తిగా తప్పు అవుతుంది. మరియు పెడత్రోవ పట్టిస్తుంది. కాంక్ష అనేది లయత్వం కొరకై మాత్రమే ఉండాలి. అది జిజ్ఞాసువు అయిన భక్తుని విధి. మరియు అది దైవ కృపకు మిగిలి ఉంటుంది. భక్తుణ్ణి, కోర్కెలకు, తగవులకు, అతీతుణ్ణి చేయడం. ఆధ్యాత్మికత అనేది తేలిక దనపు నామం. దానిని క్లుప్తంగా ఒక్క మాటలో చెప్పాలంటే ; అది లేకుంటే నేను దాని పరిపూర్ణ నిర్వచనం నేను ఎక్కడో ఇచ్చియే ఉన్నాను. (ఇది వరకే)

3. కాంక్ష (Passion/Longing) :ఇది రెండు రకాలైనవి. అధమము, మరియు ఉన్నతము. అధో: స్థాయికి చెందిన కాంక్ష నిరంతరం మానసిక ప్రవృత్తిలో ఉద్రిక్తత (ఆవేశం) ఉంటుంది. ఇది ప్రాథమిక దశల్లో ఎక్కువ ప్రయోజనకారి. ఉన్నత కాంక్ష రూపం గురించి నిన్న స్వామి వివేకానందజీ వివరించారు. నీ ప్రేమ కలపలో దాగి ఉన్న అగ్ని వంటిది. అర్ధమేమనగా అంతర్గత ప్రేమాగ్ని జ్వలిస్తూనే ఉంటుంది, కొనసాగుతుంది. కాని హృదయంలో తిరుగు బాటుదనం(ఆవేశం), స్పృజింపబడదు. కాంక్ష యొక్క నిజమైన అర్ధం మోహం (అనుబంధము). మోహపు గణనీయత, బాంధవ్య, బంధపు గాఢత్వాన్ని బట్టి , వృద్ధి చెందుతుందని చెప్పవచ్చును.

4. భగవంతుని సాక్షాత్కారానికి (సులూక్) మార్గంలో సత్ప్రవర్తన అత్యున్నతమైన ప్రేమ రూపంలో నిది., సర్వమూ అని నా ఉద్దేశ్యం. వ్యక్తి యొక్క స్వీయ స్థితి, నిద్రాణిత దశలో ఉన్నట్లు, కనిపిస్తుంది. దాని యొక్క రెండవ స్థాయి రూపాలు ఉన్నాయి. ప్రధమ స్థాయికి చెందిన సత్ప్రవర్తన దైవ మార్గం లో కనుగొన బడటం అరుదు.

5. విశ్వాసం/నిశ్చయత: విశ్వాసం ఒక వ్యక్తి యొక్క బంధము ఆయనతో ఎంతగా స్థిరంగా నెలకొన బడాలంటే అది మరల్చు దామన్నా అఖరుకి అదుపు తప్పి అలా చేద్దామన్నా అంత మేరకు వచ్చినప్పుడు, కూడా స్థిరంగ ఉంటే అదీ విశ్వాసము. అలాంటి విశ్వాసాన్ని సాధించడానికి ప్రయత్నించాలి.

6.ఆధారపడటం/ఆలంబన/అర్పితం (Dependency/Faith):

క్లుప్తంగా చెప్పాలంటే ఏ సమయంలో నైనా సరే ఆయన పై తప్ప మరెవ్వరిపై ఆధారపడ కుండా ఉండటం. ఆయన సాయం తప్ప మరే ఇతరుల సాయంపై ఆధారపడ కుండా ఉండటం.

7. కృతజ్ఞతా భావము (Gratitude/Thankfulness) :

సర్వ పరిస్థితుల లోనూ ఆనందంగా ఉండటమే కృతజ్ఞతా భావన.

8. విధి (Gratitude/Obligation): ఎన్నడూ ఆయన స్మరణను మరచి పోకుండా ఉండుట. మరియు ఆయనను ప్రతి క్షణమూ తలచుటయే ! మన స్వంతదనం యనుకోవడం – ఈ దశయే విధి. ఆయన అంటే దైవము. ప్రాపంచిక విధి యనేది ఇక్కడ అర్థము కాదు.

9. తృప్తి (Contentment/Patience):

అన్ని పరిస్థితులలోనూ తృప్తిగా ఉండుట. తన మనస్సులో అంత కంటే మంచి గూర్చి (ఎక్కువ) జరుగవలెనని కోరుకోక పోవడం.

10. ఆవేదన/వాంఛ:

దైవం గూర్చి తప్ప మరే దాని గూర్చి ఆవేదన చెందరాదు.

11. (Longing/Pining):

అవిశ్రాంతముగా ఉండుటయే దీని అర్థము. మరియు ఇది ప్రేమ యొక్క అసలుదనానికి చేర్చుతుంది. ఇది అర్థముగానే (మాటల్లో) మిగిలిపోతుంది. ఇపుడు అసలు నిర్వచనము వినుము. నిజమైన పరితాపము హృదయములో ఆ ప్రవాహము తప్ప మరేదీ తలెత్తి నప్పుడే వస్తుంది.

12. ప్రపంచము (World):

ఎచ్చట ప్రతీవారు తన ప్రతిఫలము కోరుకుంటారో అదే ఇది.

13. ఊర్ధ్వ గమనం (Transcendence/Hereafter): ఇక్కడ ఎవరూ ఎవరితో ఏమీ చేయనక్కరలేదు. అంటే ఇతరుల ఎడల మోహం ఉండదు.

స్వామి వివెకానందజీ కూడా కొన్ని నిర్వచనాలు ఇచ్చారు. : ఒకరిపై ఒకరు ఆధారపడటం ప్రపంచ విషయంగా నా ప్రభువు యొక్క భావన. దీనికి వ్యతిరేకమైనది, పరలోకం.స్వర్గం ఈ రెండు లేనటువంటిది తప్ప ఏమీ కాదు. స్వర్గం అనగా నా అర్థం (ఉద్దేశం)

ప్రియ M1 ఇపుడు పర్షియను కవిత నానుండి వచ్చేనది రాసుకో ! ''ఎక్కడ ఏ కష్టమూ మిగలదో అదీ స్వర్గము. ఎపుడూ ఎవరూ ఎవ్వరి కోసం ఏమీ చేయనవసరం లేదో అదీ ! "

అది ఒక స్థితి మాత్రమే.

14. మాయ (Phenomenal-Reality):

అది భగవంతుని యొక్క అంధకార పక్షము.

15: పురుష (Purusha):

అది భగవంతుని యొక్క తేజోమయ పక్షము.

దీపపు ప్రజ్వలన బిందువును పురుషునిగా తీసుకో ! మరియు వ్యాపించే కాంతియే మాయ. నీవు ఈ కాంతి గుండా ఈదుతూ జ్వలిత బిందువును చేరతావు. ఎచట తేజము అంత మౌతుందో అచట అంధకారము నెలకొంటుంది. మన పరిమితి తయారు చేస్తుంది. అది మాయ యొక్క స్థూలదశ యని చెప్పట డుతుంది. నా ఉద్దేశ్యము అక్కడ కాంతి బిందువులుగా చేరుతుందే తప్ప వ్యాపక మార్గములో కాదు. ప్రజలు సామాన్యముగా ఈ పెద్ద వృత్తపు భాగములో, ఆవరింప బడి-యుంటారు. గురువు ఈ వృత్తానికి జ్వలన బిందువు నుండి తేజస్సును తీసుకు వస్తాడు. దీర్ఘ కాలములో అంతా సమానమయ్యేట్లు చేస్తాడు. ప్రశ్న ఉదయిస్తుంది. ఆయన చీకటి యొక్క మూడవ వృత్తములో జన్మించి నపుడు., అలాంటి తేజమును ఎచట నుండి తెస్తాడు ? ఆ పదము తనకు తానే సూచించి నట్లుగా ఆయన ఎల్లపుడూ జ్వలన బిందువు దగ్గర-దగ్గరగా ఉంటాడు. అక్కడ నుండే తేజస్సును సూటీగా స్వీకరించే పొరను (తెరను) వెనుకకు గాఢాంధ కారంలోకి వదలి వేస్తాడు. "

[సంస్కృతంలో గు=చీకటి; రు=తొలగించేది. అనగా చీకటి తొలగించేవాడు. 'గురు'.]

<u>16-03-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:</u>***

“ఇంతకు కాస్త పూర్వమే అతనిచే (రామచంద్ర) మరొక చర్య చేయ బడింది. స్వామి వివేకానందజీ అతణ్ణి చూడాలనే కోర్కె తో ఉన్నారు. అతడి ఖచ్చితమైన, సరిగ్గా, ప్రస్తుత రూపంలో తనకు సన్నిహితంగా, చూడాలని. తక్షణమే రామచంద్ర స్వామీజీకి దానంతట అదే జరిగేట్లుగా, చేశాడు. (ఆటోమాటిక్). అలాంటి విషయాలు నేను మళ్ళీమళ్ళీ చెప్పడంలో, నా ఉద్దేశ్యము ఏమంటే ప్రజలు దీనిని అనుకరించాలి చేయాలి. ఈ పరిపూర్ణమైన అనుబంధాన్ని; మరియు వారు అపుడపుడు, ఇలా సంభవించే ఉదాహరణలు తీసుకొని, (చూడటానికి పైకి చిన్న చిన్న విగా కనిపించినా – హృదయాన్ని కదిలించే గుర్తింపు చర్యలు ఇవి). తమలో కూడా అలాంటి కోర్కలు సరియైనవి కలిగి ఉండాలి."

**<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:</u>**

"చూడు, M1 ప్రియ రామచంద్ర ఇప్పటికే, నాతో పరిపూర్ణమైన అనుబంధాన్ని సాధించాడు. ఇప్పుడు పూజ్య స్వామీజీతో కూడా అతని బాంధవ్యము అలాగే వచ్చినది."

<u>17-03-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:</u>***

"నేను ఫతేఘర్ వెళ్ళాను. కార్యము చేపట్టిన నుండి స్వామి వివేకానంద ఎప్పుడూ ఆ స్థలము వదలలేదు." J1 కూడా తీరుబడి లేకుండా ఉన్నారు. సాధకుడు నమ్మకం విషయంలో పతనం చెందనంత వరకూ మరియు ధృఢ విశ్వాసము కలిగి యున్నంత వరకూ కాలుష్య ప్రభావము ఉండదు. (పరిసరముల అపరిశుభ్రత) ఎవరైనా బాహ్యంగా వత్తిడితో నింపబడటం వేరేసంగతి. అయినప్పటికీ సరియైన విశ్వాసము దానిని కూడా తీసివేస్తుంది (ఒడగడతుంది). దాని ప్రభావం పడటాన్ని సహింప నీయదు. రెండు ఉదాహరణలు ఇక్కడ ఉన్నాయి. ఒకరు ప్రియ రామచంద్ర మరియు రెండవ వారు B2. M1 కి అభినందనలు అందజేయుము. నేను B కి చెందిన అతని శిష్యుడు M2 ను ఒక దశను దాటించాను. నేను అతడి పిండ దేశాన్ని పరిపూర్ణం చేసాను. బ్రహ్మాండ మండలానికి వెళ్ళే మానసిక (సహజమైన) ప్రవృత్తి ఇంకా జాగృతం కాలేదు. "

18-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ***

"నా వారసత్వపు ప్రతినిధిగా సమర్థుడయ్యే వ్యక్తి లభించాలనే ప్రార్థన, ఆ భగవానుని నేను ప్రార్థన చేసినప్పుడు, ఆ ప్రార్థనా ఫలంగా నీ రూపం నాకు ఒకసారి దృశ్యంలో కనబడింది. నీ మోము యొక్క ఆదృశ్యం ఎప్పుడు నాకు కనిపించిందో, అప్పుడు, నేను నిన్ను నా వైపుకు ఆకర్షించడంకై కృషి సల్పాను. ఇది నీవు నా వద్దకు రావడానికి చాలా ముందుగా సంభవించినది. నేను నీకు దీక్ష ఇవ్వడానికి చాలా ఆలస్యం చేశాను. నీవు ఇంకా కాస్త ఎక్కువగా ప్రజ్వలించాలని. నీవు నా వద్దకు నిశ్చయముగా వస్తావని నాకు తెలుసు. అయినప్పటికీ త్వరితంగా జరుగవలెనని నేను నిన్ను ఆకర్షించే కృషి చేసాను. నీ దశలు అప్పుడే అక్కడే మారడం ఆరంభించాయి. నేను నీ గురించి ఇది వరకు ఇచ్చిన వివరణలు, ఇదంతా జరిగినా కూడా నిరంతరం నా పర్యవేక్షణ (జాగ్రత్త) – కొనసాగిస్తూనే ఉన్నాను. అయినప్పటికీ నా అనుభవాన్ని నా పూజ్య గురుదేవులతో ఎప్పటి కప్పుడు చెప్పి సరి చూసు కుంటున్నాను కూడా. ఈ ముందు జాగ్రత్త నేను తీసుకోవడానికి ఒక కారణం, వెనుక నున్న సంపన్నపు కుటుంబ స్థితి గూర్చి కూడా. అందుచే నేను నీ ప్రతి అడుగులోనూ నిన్ను జాగ్రత్తగా గమనిస్తూ వచ్చాను.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము కొనసాగిస్తూ***

M1 మరియు R2 కై: ప్రియ రామచంద్ర మనస్సుకు తట్టే విషయాలు చాలా అత్త్యున్నత సమర్థులైన వ్యక్తులకు జరగడం కష్టం. ఈ నైపుణ్యం ఎవరి అవగాహనకు రావడం లేదని నేను చెప్పగలను. నేను చెప్పేది ఈ మధ్య కాలపు ఋషి పెద్దల గురించి. లేకుంటే దీని గూర్చి పూర్తి పెద్ద దనం ఏమీ లేదు. కష్ట మేమిటంటే అతడు గాని లేక మీరు (M1 మరియు R2) గాని, తమ సూక్ష్మం దేహాన్ని సహాయంగా పనిచేయించ డానికి ఉపయోగించే టప్పుడు, అది సరిగా పనిచేయడం లేదు. ప్రాణాహుతి అవసరం ఇంకా ఉంటూనే ఉంది. ఇప్పుడు ఈ లోటు సరిచేయ బడినది. నైపుణ్య శైలి ఏమంటే సూక్ష్మ దేహాన్ని బయటకు తీయగానే దానిని

జీవత్వంతో ప్రభావితం చేయాలి. చైతన్యం వెంటనే అనుభూతి చెంద వచ్చును. అప్పుడు అది చేతిలో ఉన్న పనిని పూర్తి చేస్తుంది. ప్రత్యేక పనికై మరి కాస్త ప్రత్యేక శక్తిని ఇవ్వాలి. నాకు మాత్రమే అతని (రామచంద్ర) ధీశక్తి తెలుసు. మరియు అతనికి మాత్రమే నేనేమిటో తెలుసు. చెప్పాలంటే అది విముక్తాత్మలను అనుకరించడమే !

19-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** M1 నకై నిర్దేశిస్తూ:

"ప్రియ రామచంద్రను, ఎంతయని ప్రశంసించను ? ఈ సమయంలో అతడు నన్ను శాంతుణ్ణి చేయడానికై ప్రయత్నించి ఉంటే, నేను అతడికి శిక్షవేసి ఉండే వాడిని. ఇతర సమయాల్లో నన్ను శాంతింప చేయుట తగినదే . కాని ఈ సంధర్బంలో కాదు. ప్రియమైన M1 ఇటుచూడు అతని స్థితి ఎంత అల్పంగా ఉంటుందో ! ఇప్పుడు నేను కావాలని ఉద్రేకం కలిగించాను. మరియు ఇది అతనికి పరీక్ష. లేకుంటే అతని పలుకులు నేను పట్టించు కోకుండా ఉండటం ఎలా సాధ్య పడుతుంది ? ఎవరైనా ఒకవ్యక్తి చాల పెద్దశిక్ష అనుభవింప బోతున్నాడు అనుకుంటే అపుడు ఎంతో కృప అతనిపై వర్షించుట కూడా విధియై ఉన్నది. అలాంటి ఉదాహరణ ఎక్కడైనా సాధ్యమేనా ! ఎంత మాత్రమూ లేదు. అతనిలో ఏ భావన వచ్చినా సరే అది నేను సఫలీకృతం చేస్తానని మాటిస్తున్నాను. అది మంచియా లేక చెడుయా అనే ప్రశ్న లేదు. నేను అతడికి ఇద్దామని ఎంపిక చేసిన అత్యంత శిక్ష ఎవరి విషయంలోనూ నేను తలంచలేదు. అతడు ఎలాగయితే ఆ పరీక్ష నుండి విజయుడిగా బయట పడ్డాడు ? అందుచేతనే పైన పేర్కొన్నది ఇక్కడ అతనికి చెప్పబడినది. ***వారసత్వపు ప్రాతినిధ్యము అనెడిది చిన్నపిల్లల ఆటగాదు !*** నేన్నెవ్వరినీ ఇలా పరీక్షించ లేదు. ఎందుకంటే దానికి సమానంగా ఎవరూ తట్టు కోలేరు. అలాంటి శిక్ష ఉన్నది గనుక ఇప్పుడు బహుమతి ఎంతో ఉన్నత మైనది, ఎన్నో రెట్లుగా కూడా ఉంటుంది. నేను ఒకవేళ ఇది చేయక పోతే నేను న్యాయం చేకూర్చ లేదనే, అపరాధభావంతో, ఉండాల్సి వస్తుంది.

ఏ వ్యక్తి యొక్క లేశ మాత్ర తప్పిదం, దైవం క్షమించు గాక! ఒక వేళ జరిగి ఉంటే పూర్తిగా నాశనము చేద్దామని నేను అనుకున్నాను. ఇప్పుడు బహుమతి కూడా సమానంగా ఇవ్వాలని నా అభిప్రాయం. అందువల్ల అతడికి వ్యక్తిగతంగా స్వేఛ్ఛ ఆచరింపవచ్చును. ముఖ్యంగా అలాంటి సంఘటనలో ! అతడు అత్యత్భుతంగా నిర్వచించాడు.

ఎప్పుడు నేను అతణ్ణి బలవంతంగా ఏదైనా అడగమని ప్రశ్నిస్తే అతడు ఇది ప్రాధేయ పడ్డాడు. 'విశ్వం ఉన్నంత వరకూ నా ప్రభువుని నామం సూర్యుని వలె ప్రకాశించాలి.' నేను మరల శపధం చేస్తున్నాను. భవిష్యత్తులో కూడా అతడు ఏది అడిగినా అదియే అనుగ్రహింప బడుతుంది. ఎప్పుడు నేను నా ప్రియతముడి పై అలాంటి ఘోరాన్ని చేద్దామనుకున్నాను అతడు ఏమైనా తప్పుచెస్తే మరి ఇలాంటి పల్కులు నేను ప్రసాదించడంలో తప్పేమున్నది. ఇది అతడికి అంతిమ పరీక్ష. ఈనాటి వరకు అలాంటి ఆప్యాయతా అనుబంధము ఎవ్వరిలోనూ వృద్ధికాలేదని నేను ధృఢంగా చెప్పగలను. నాలో ఎన్నడైనా ఆవేశం వృద్ధి చెందితే అతడు తన ఇష్టమొచ్చినంత మేర దానిని తగ్గించడానికి నేను ఇప్పుడు అతనికి అనుజ్ఞ ఇస్తున్నాను. ప్రియ M1, నేను ఇపుడు అతనికి ప్రసాదించినది ఎమిటో నీవు ఎపుడు తెలుసు కోలేవు. శ్రీ కృష్ణ భగవానునికి, సుధామునికి (కుచేలునికి) మధ్య జరిగిన అటుకుల చరిత్రను తలచుకో... "

"ప్రియ M1 అతడు (రామచంద్ర) సూక్ష్మతను వదలి పెట్ట లేదు. నేను ఏమిటి వాంఛిస్తున్నానో అదియే అతను నన్ను ఆజ్ఞాపిస్తున్నాడు. ఇది అతనికి పరీక్ష కాదు. ఆ విషయంలో ఇప్పటికీ నేను నియతి ఏర్పరచు కున్నాను. ప్రియ రామచంద్రా నీ జీవిత కాలంలో గాని ఆ తరువాత గాని నీవు ఎవ్వరినీ ఇలాంటి ఘోరమైన విధంగా పరీక్షింపవద్దని నేను ఆదేశిస్తున్నాను. M1 నీకు కూడా నేను ఇదియే నేను చెబుతున్నాను."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** :

"చూడు M1 రామచంద్ర మరల చక్కగా ప్రవర్తించాడు. స్వామి వివేకానందజీ అతనితో ఆనందం పట్టలేక ఈ సంఘటన శ్రీ కృష్ణ భగవానునికి సమాచారం అందింప బడుతుందని

చెప్పాడు. ఆయన ఉద్దేశ్యము శ్రీ కృష్ణ భగవానునికి ప్రియ రామచంద్ర యొక్క జయపు (కఠినపరీక్ష) శుభవార్త చెప్పి ఆనందింప చేద్దామని! అతడు (రామచంద్ర) అప్పుడు చాలా చక్కగా స్వామీజీని ఆర్థించాడు. శ్రీ కృష్ణ భగవానునికి ఇలాంటి కఠినమైన పరీక్ష పెట్టి నట్లు చెప్పాడం బాగుండ దనియు., ఏ మాత్రం తప్పినా తన నాశనం జరిగి ఉండేది. ఈ సమయంలో నేను నా హృదయ స్థితిని మాటల్లో చెప్పలేక పోతున్నాను. ఏ వ్యక్తీ తన మార్గదర్శి ఎడల ఇంతకన్నా ఉత్తమంగా గౌరవం చూపించలేడు. నన్ను అడిగినా లేదా నాకు చెప్పినా దేనినైనా నేను నా హృదయంలో ఎలా అశ్రద్ధ చేయగలను ? పరీక్షలు అయిపోయినాయి. ఇపుడిక లేవు. నేటి నుండి నన్ను నేను అతనికి సమర్పించాను. ఇంతకంటే ఎక్కువగా ఏమి చెప్పను. ! ప్రియ M1 దైవం మీద ప్రమాణం చేసి చెప్తున్నాను. నేటి నుండి నాతో ఏదీ ఉంచుకోవడం లేదు. మరియు సర్వస్వమూ అతడికి బదిలీ చేయబడింది. మరియు నన్ను నేను పూర్తిగా ఖాళీ చేసుకున్నాను. ఎన్ని సంపదలు సాధ్యమై ఉన్నవో ఆ సర్వ ఐశ్వర్యములు నేను అతని పై వర్షిస్తున్నాను. అతడు మరల అద్భుతంగా కార్యం నిర్వహించాడు. నేను అతణ్ణి అడిగాను ఇంకా నేను అతనికి ఏమి ఇవ్వాలి అని ? మరి అతడు బదులు ఇచ్చాడు – "నిత్యమూ మీ కృపా బాంధవ్య ఛాయ ప్రసాదించండి అని" అలాంటి ఉదాహరణ ఎక్కడా లభ్యం కాదు. భవిష్యత్తులో కూడా అది ఊహించ లేము. ప్రియ M1 ఇవ్వాల్సినది ఇంకా ఏదైతే మిగిలి ఉందో అతడు అదియే అడిగాడు. ! నేను పునరుక్తి (ఉదాహరణ మరల చెప్తున్నాను) చేస్తున్నాను. ఈ ఉదాహరణ మరల దొరకదు. ప్రజలు పాఠం నేర్చుకొని తీరాలి.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

"ప్రియ M1, నిజం చెప్పాలంటే, నేను నా కోసం ఒక ఆసనం ఎక్కడా కూడా మిగుల్చు కోలేదు."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***

"ఎంత మనోహరమైన జవాబిచ్చాడు రామచంద్ర ?? ఎపుడు స్వామీజీ అతడిని తనకు తాను స్వామీజీకి ప్రభువుగా తలంచమని అడిగితే : 'చక్రవర్తి సింహాసనంపై సేవకుడిని

కూర్చోనబెడితే అతని హోదా నిజానికి సేవకునిదే అయి ఉంటుంది, అతనికి రాచమర్యాదలు లభ్యమైనప్పటికినీ ? ' ఈ జవాబు నాకు స్వామీజీకీ ఎంతో ఆనందాన్ని కలుగ చేసింది. మార్గదర్శి ఎడల చూపించాల్సిన గౌరవానికి ఇది సంస్కృతి కాదా!"

20-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము*** M1 కై ఇస్తూ "మధ్యాహ్నం :

"నేను తేజోమయ లోకాన్ని వదిలాను. మరియు ప్రియ రామచంద్ర పూర్తి జీవిత కాలం (భూమిపై ఉన్నంత వరకు) తిరిగి అచటకు వెళ్ళాలనే కోరిక లేదు. అవసరం అనేది మరో ప్రశ్న. లేకుంటే అపుడపుడు కొద్ది సమయాల్లో వెళ్ళి వస్తుంటాను. నా నివాసము ఎక్కువగా ఇపుడు ఇక్కడే ఉంటుంది. ఇపుడు నాకు తేజోమయ లోకానికి వెళ్ళే హక్కు లేదు. ఎందుకంటే నేను దానిని కూడా అతనికే ఇచ్చివేశాను. (రామచంద్రకు).

21-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము ఇస్తూ:***

"నేను నాకై నేను బర్నై (బాబూజీ జమీలో ఉన్న ఒక గ్రామం) వద్ద ఉన్న పరిస్థితిని గమనించాను. నీకున్న బాధ్యాయుత విధి నిర్వహణ భూస్వాములలో కనుగొనడం కష్టం. మరియు వారంటే నీకు ఆప్యాయత కూడా ఉంది. కాని కాలపు లక్షణము ఏమంటే వారు తిరిగి అలాంటి అప్యాయత నీ ఎడల చూపించడానికి ఇష్టపడుట లేదు. నేను ఒక ఏర్పాటు గూర్చి ఆలోచించాను. నీవు L2 ను సహాయకుడిగా నియమించు. అతడు మంచివాడు. అతడు నిజాయితీ పరుడు. మరియు నీకు విధేయుడు. అంతేగాక ఒక నిర్దిష్ట మైన కులానికి చెందిన వాడు. సన్నిహితంగా ఉండే వారే నీకు ముళ్ళు నాటు తున్నారు. (కష్టాలు కలిగి స్తున్నారు). ఇందులో J4 కు కొంత మినహాయింపు ఉంది. పై నుండి ఆదేశము ఏమంటే వీరి నందరినీ పూర్తిగా నాశనము చేయమని. నేను ఈ పనిని M1 కు అప్ప గిస్తున్నాను. ప్రియ రామచంద్ర (relent) వ్యతిరేకించవచ్చు. వెనుకంజవేయవచ్చుకూడా. అందుకే ఇది M1 కు

మాత్రమే అప్పగించుట మేలు. M1 ఈ పనిని తన స్వీయ సంకల్పాను సారం, ఆరంభించ వచ్చును. అది అతనికి శాశ్వత పనిగా మిగిలి ఉంటుంది. "

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేసిస్తూ</u>***

"ఈసమయం మరల దీర్ఘకాలానికి కాని ఇపుడురాదు. ఈప్రేమకి ఓసామెతసరిపోతుంది. 'మజ్నూతనఇంటిలోనికిఅడవినితెచ్చాడు., కాని నేను అరణ్యంలోనికి నాగృహాన్నిమార్చాను.' ప్రేమయొక్కగమ్యంఏమిటి ? -- రహస్యంఎక్కడరు పొందియున్నది?

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేసిస్తూ,</u>*** M1కి ఉద్దేశించబడింది:

ఇపుడే R2 తల్లి గారి ***అనారోగ్యము తీసి వేయడానికి మార్గము చూడమని సూచిస్తే ఎంత చక్కటి విధానం కనుగొన బడింది. (రామచంద్రచే) ఆ విధానము ఇలా ఉంది. రోగి యొక్క సూక్ష్మ శరీరాన్ని అతని స్థూలదేహం నుండి విడదీయాలి. మరియు రోగి యొక్క రోగాన్ని ఆ సూక్ష్మం దేహంలో పెట్టాలి. ఆ వ్యక్తిని ఎంతకాలం రోగం నుండి విముక్తునిగా ఉంచదలచు కున్నామో అంతవరకూ సూక్ష్మం దేహం అతనిలో ప్రవేశ పెట్టరాదు.రోగమును ఆ సూక్ష్మ దేహములో ఉంచి ఆరోగాన్ని క్షాళన చేసిన తరువాత. అపుడు సూక్ష్మం దేహాన్ని తిరిగి స్థూల దేహంలో ప్రవేశ పెట్టాలి. ఈ విధానం ప్రతి చిల్లర వ్యక్తుల పై మరల మరల ప్రయోగింపరాదు. ఇది ఏదైనా ప్రత్యేక అవసరం కలిగితేనే ఆ సమయంలో మాత్రమే వినియోగించాలి. ఈ విధానం దీర్ఘ కాలం ప్రయోగించాల్సి వస్తే సూక్ష్మ దేహాన్ని ఒక భావనా చక్రం లో పరిమితం చేయాలి.***

***ఎప్పుడు ఆ రోగాన్ని మరల ఆ రోగికి ఇవ్వదలచు కున్నప్పుడు ఆ చక్రాన్ని ధ్వంసం చేయాలి.*** ఈ విధానము R2 తన తల్లి విషయములో ప్రయోగించ వచ్చును. అదీ అతడు సరియైనదని భావిస్తే ! నేను ఈ విధానము ప్రియ రామచంద్రకు వినియోగించాను. నా భౌతిక దేహ త్యాగానికి కొద్ది నెలల ముందుగా అతడు నావద్దకు వచ్చి కొంత కాలం గడిపి నప్పుడు. అతని అనారోగ్యకాలంలో ఈ విధానాన్ని ఎన్నో రాత్రుళ్ళు నిరంతరం ప్రయోగించాను అతనిపై.

22-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ***

"నేడు ఉదయం 10.20 కి నేను నా వద్ద నున్న ప్రత్యేక శక్తిని నీ లో ప్రవేశ పెట్టాను. అది నీకు శ్రీ కృష్ణ భగవానుని నుండి, బహుమతిగా ఇవ్వబడింది. నా వద్ద భద్రంగా ఉంచబడింది చాలాకాలంగా.

23-03-45:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ***

"నేను ఫతేఘర్ నుండి వస్తున్నాను. గమ్యము చేరడానికిప్రయత్నం చేయుచున్నాను.

24-03-1945

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ***

"ఉదమం 8.24 గంటలు"పరమాత్మ (అంతిమ సత్యం) నుండి ప్రవాహం దిగి రావడం ఆరంభమైనది. 'అంతిమ సత్యం' నుండి ఈ వరం నీ జీవిత కాలం అంతటా ఉంటుంది. "

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ*** :

"ఇప్పుడే మొహమ్మద్ ఘజనీ అయాజ్ల కథ, సరిగ్గా నీ మనస్సుకు తట్టినది. అందుచే నేను కూడా ఈ కవిత గానం చేయడం తగినట్లు ఉంటుందనుకుంటున్నాను. "వేలాది బానిసలకు ప్రభువైన మొహమ్మద్ ఘజనీ చక్రవర్తి తాను ఎంతటి దారిద్ర్యమునకు గురి అయినాడంటే, అతడు బానిసలకే బానిస అయ్యేంత హోదాకు దిగజారాడు" ఇదీ నా స్థితి.

"సూటిగా దీక్షనిచ్చే పద్ధతి నాది. పూర్వము ఇది ఎవ్వరి అవగాహనకు రాలేదు. ఎన్నడూ ఇది అభ్యసించనూ బడలేదు."

25-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** "R2 కు :

"ఇప్పుడే ప్రియ రామచంద్ర ఓ అధ్భుతాన్ని నిర్వహించాడు. దీనినే లక్ష్యమును సూటిగా ఛేదించడం అంటారు.

అతడు శ్రీ చైతన్య మహాప్రభువునకు అవసరమైనది ఏదో ఈ క్షణం లో చేసి ఉండక పోయినట్లయితే అది మహా అపరాధము అయి ఉండేది. భగవానుడు అతని సునిశతత్వాన్ని దీవించుగాక!"

అతని మార్గదర్శితో S2 యొక్క సంబంధం మధ్యాహ్నం 12 గంటలకు అతని గురువు నుండి తొలగించబడినది. (అర్ధరాత్రి) మరియు విధ్వంసం కోసం ఒక ఉత్తర్వు జారీ చేయబడింది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** R2 కు:;

నేను ఇప్పుడు మీ ప్రజలకు ఒక పాఠము ప్రవేశ పెడదామని వచ్చాను. ఒక ఉదాహరణ ఇవ్వబడు తున్నది. సంస్థను (శ్రీమాన్ మహాత్మా రామచంద్రజీ మహరాజ్, ఫతేఘర్, వారి శిష్యులు మరియు వారసుల) మెరుగు పరచే విషయము నుండి ప్రియ రామచంద్ర నిషేధింపబడ్డాడు. ఎందుకంటే అది ఋషి పెద్దలు తమ స్వీయ హస్తాలలోకి తీసుకున్నారు. ఇది శిష్యులు చాలా కఠినంగా (ఖచ్చితంగా) అంటి పెట్టు కోవలసిన (పాటించవలసిన) విషయము. కాని అతనికి నాతో జారీ చెయబడిన ఆజ్ఞ ఉన్నప్పాటికీ, తన తల్లిగారి (లాలాజీ గారి ధర్మపత్ని) ఊహకు చైతన్యం ఇచ్చాడు. ఎవ్వరూ అలాంటి పనిని చేయడానికి సాహసించరని తలుస్తాను. అసలు విషయం ఏమిటి విశదంగా ?? నేను నా ఎఱుక లేకుండగనే అతని (రామచంద్ర) సహాయం ఆ ప్రత్యేక కార్యములో కోరు కుంటుంన్నాను. అది అతని మాత గార్కి సంబంధించినది. నేను ఈ విషయం చెప్పడంలో ఉద్దేశ్యము ఏమిటంటే నా ఎఱుక లేకుండా నా కోరికకు సంబంధించిన ఖచ్చితమైన భావమే అతని హృదయంలో మొలకెత్తింది. ఇదియే పరిపూర్ణ తుల్యత (ఏకత్వం), అస్థిత్వం అని తెలియ బడుతుంది. "

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ*** "R2 కు:

రాధాజీచే నిర్వహింపబడిన ప్రియ రామచంద్రకై ఈ పరీక్ష ఒక చాలా విచిత్ర ప్రకృతి కలది. అది ఎవరి అవగాహన కైనా తట్టడం అత్యంత అరుదు. రాధాజీ తాను నిర్వహించిన పరీక్ష గూర్చి అతడు ఏమి జవాబు చెబుతాడో ఊరకే చూద్దామని ఆవిడ అనుకున్నారు. జవాబు ఆవిడ ఏమి అభిలషించిందో అదే సరిగ్గా పదమునకు పదము వచ్చినది. ప్రత్యుత్తరం ఇది. నన్ను నీ సోదరుడని నీవు అన్నవు గదా ! మరి నేను ఒకవేళ నీ పరీక్షలో తప్పితే నీ సోదరుడు పరీక్షలో పరాజితుడైనాడని ఇతరులకు నీవు చెప్పడం భావ్యంగా ధ్వనిస్తుందా !?? ఈనాటి వరకూ ప్రియ రామచంద్ర ఎదుర్కొన్న అన్ని పరీక్షల్లోకి ఇది అతి కఠినమైన పరీక్ష."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ*** R2 కు :

"ప్రియ రామచంద్రకు సంపూర్ణ అధిపత్యంకై నేను ఇవ్వకుండా మిగిలి ఉంచింది ఏదీ లేదు. అతడు వినమ్రంగా నన్ను ప్రార్థించిన విధానము సామాన్యమైన ధీశక్తికి చెందినది కాదు. నేను ఆ సమర్పణా తీరును ఎంతో ఇష్ట పడ్డాను. దానికి బహుమానంగా ప్రకటనను జారీ చేసాను. ఎవ్వరూ అతనికి ఏ పరీక్షా పెట్టడం నిషేధింపబడినది. మరియు నేను అతని ప్రార్థనను 'అంతిమ సత్యానికి' నివేదించాను. అతని ప్రార్థనా పల్కులు ఇవి. "నేను ఓ సామాన్య మానవుడను., మరియు ప్రతీ అడుగు లోనూ పొరబడే అవకాశం ఉంది. నీసార్వభౌమత్వ కరణా కృప వలన నేను ఇంత వరకు పరీక్షల్లో విజయుడనైనాను. ఇప్పుడు నా హృదయం పరీక్ష అనే భావనకే వణికి పోతున్నది. పరీక్షకు విజయుడనయ్యే శక్తి నాకు లేదు. ఒకవేళ దైవం క్షమించుగాక నే నేదైనా పరీక్షల్లో తప్పితే ! --- నేనింక ఏమీ చెప్పలేను."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ*** :

"నీవు నిజంగా నా పేరు చిర స్మరణీయం చేశావు. ఎవరూ కూడా ఈ పరీక్షల గుండా విజయం సాధింప గలిగే వారు కాదు. ఈనా ఏకత్వం – నీతో ఎంతో మహనీయమైన ఆశ్చర్యం, ప్రశంసలకు పాత్రమైనది. (పూజ్య ఋషి పెద్ద ల్లో), మరి అది అలా ఎందుకు కాకూడదు ? నీ దేహము లోని ప్రతి రోమ రోమం లోనూ నేను ఉన్నాను.

R2 ఇటు చూడు. రాత్రి 9.50, కి శ్రీ కృష్ణ భగవానుడు ప్రసాదించిన బహుమతుల్లో ఒక శక్తిని అతనిలో ప్రవేశ పెట్టాను. "

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ:</u>***

"ప్రియ రామచంద్ర నీ విషయాలన్నీ నేను ముందే తెలుసు కున్నాను. నా జీవిత కాలంలో. నీలో ఏది నెలకొని యున్నది.? (స్టోర్), మరియు మున్ముందు నీకు రాబోయే విషయాల తెలియును."

<u>26-03-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ:</u>***

"ఒకరు తాను బలహీనుడని తలచడము, ఎంతో బలహీనుణ్ణి చేసే విషయము."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ:</u>***

"B1 నేను తయారు చేసిన అన్ని నమునాలన్నియు తీసుకు పోయాడు., స్వామి వివేకానందజీ ఆదేశం మేరకు నీవు ఆయనకు నివేదించిన, సూచన సమ్మతింప బడినది. శక్తి ఆరంభమైనది. మరియు ఆ ప్రజలందరూ విధ్వంస పరిధిలో ఇప్పుడు ఉన్నారు. భండారా తరువాత ఎవరైనా వ్యతిరేకులుగా వస్తారో వారందరూ, ఇప్పటి నుండియే నాశనానికి తీసుకో బడటమే సూచనా ప్రభావము. నీవు ప్రస్తుత పరిస్థితుల్లో నీ తల్లిగారిని, (లాలాజీ గారి ధర్మపత్నిని) మినహాయించి సిఫారసు., చేస్తున్నావు. నీవు తప్పకుండా ఒక అవకాశము చేర్చావు. సూచనా ప్రభావము సరియైనది మరియు మంచికి కారణమైతేనే చేయమని. అందుచే ఇప్పటి వరకూ R7 మరియు M10 లు విధ్వంస కక్ష్యలోనికి తీసు కోబడ్డారు. R7 కు సంబంధించిన ఆజ్ఞ 03-04-1945, సాయంకాలం7. 00 గంటలకు అమలు పరచబడినది. (పూర్తిచేయబడినది). వారి యెడల వ్యతిరేక చర్య సూటిగా అంతిమ సత్యం చేతనే ఆరంభింప బడినది. నీవు వీరి నాశనం కోసం పని చేయవలసిన అవసరం లేదు. ఈ శక్తి ఈ వ్యక్తుల నాశనం, పూర్తి చేసిన తరువాతనే మరల వెనుకకు తిరిగి వస్తుంది. మరి

కొందరు వ్యక్తులు ఈ చర్యలో చేర్చబడటానికి అవకాశము ఉంది. అది ఇప్పటికే ఆరంభమైంది. నా యంతట నేనే వారిద్దరి సూత్రాలు తీసి వేశాను. ఈ విషయంలో నీ వేమీ చేయ నవసరము లేదు. నీవు ఏ వ్యక్తి పేరు నైనా అతడెవరైనా సరే వార్షికోత్సవ సమయంలో నాశనం చేయబడవలసిన అవసరము ఉన్న వారి గూర్చి నాకు సూచించే హక్కు నీకు ఇస్తున్నాను. లేకుంటే (సూటిగా) ఆ శక్తికే చెప్పవచ్చును కూడా., గుర్తుంచుకో. అయినప్పటికీ, ఇతరుల సలహాపై ఆధారపడి మాత్రము కాదు. నాప్రత్యేక ప్రజల విషయంలో అంటే M1, I1 (లల్లూ) మరియు R2 లు ఎవరి నుండి అయినా కష్టం అనుభవించినట్లయితే, వారు కూడా నాకు ప్రార్థనా రూపంలో చెప్ప వచ్చును. కాని ఈ ఆయుధం వెంట వెంటనే వాడరాదు."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ:</u>***

"నేను N1 కు ఎంతటి కఠినమైన శిక్ష విధించానంటే, అతడు గురుతు పెట్టుకొనేంటంతగా, (తన పాపాలను గూర్చి కుమిలి పోయేట్లు). శిక్ష ఏమిటంటే అతను నరకానికి తన మేధస్సుతో సహా వెళతాడు. – అంటే దాని సునిశిత భాగంతో! నాసత్సంగము ఎంతటి గందర గోళానికి గురి అయినది, నా త్యాగాలు ఇలాంటి దురదృష్టానికి నోచుకున్నవి కావు.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు తరువాత వివరిస్తూ</u> "అభ్యాసి యొక్క పతనము మహాపారిషదు, హోదా వరకూ సంభవించగలదు. కాని సామన్యంగా ఇది జరగదు., తీసి వేయబడటం కూడా ప్రభావితం కాగలదు. అయినప్పటికీ ఇది మహా-పారిషదు హోదాకు అతీతంగా, వెళ్ళిన వ్యక్తి చేతనే చేయ బడగలదు. ఆ దశలో కూడా తగినంత ఈదిన వాడై, ఉండాలి., 'అంతిమ సత్యం' తో సంబంధం స్థిర పరచుకున్న వాడై ఉండాలి. ఈ దశ పొందియున్న వ్యక్తి ఎన్నడూ కోల్పోవ బడడు (తన ఆధ్యాత్మిక స్థితిని దోచుకోబడడు). పైపెచ్చు ఎవరైనా అతడి స్థితిని తీసి వేద్దామని ప్రాయత్నిస్తే, వారే అందులో పడిపోతారు. దీని అర్థము ఎవరైనా ఆ మహనీయ వ్యక్తి, ఆధ్యాత్మిక స్థితిని తీసి వేద్దామని ప్రయత్నిస్తే, ఆ మహనీయుని సూచన లేకుండానే, తన స్వీయ సామర్థ్యాన్నే కోల్పోతాడు మరియు అతడి సామర్థ్యము ఆ***

***మహనీయ వ్యక్తిలో లయమై పోతుంది*****.....**ఈ కార్యమునకై 'అంతిమ సత్యము' నుండి దిగి వచ్చిన, విధ్వంసక శక్తికి నేను S2 ను అప్పగించాను. ఇప్పుడు సాయంకాలం 7.10 గంటలకు నీ సూక్ష్మ దేహాన్ని అచట నుండి తొలగింపుము. నీవు ఇతని విషయాన్ని స్పృశింప పని లేదు. A1, N1 మరియు M3 లు కూడా అదే శక్తికి అప్పగింప బడ్డారు.

రాత్రి సమయం7.20 గంటలు.

మిగతా వారు భండారా తరువాత చూడబడతారు. ఇప్పుడు మీ రందరూ ఈ పని నుండి పవిత్ర హస్తాలతో దూరంగా నిలబడండి."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు లాలాజీ*** R2 యొక్క అనారోగ్య నివారణమునకు ఒక చికిత్సా పద్ధతిని చెప్పారు. అది ఇతరలకు కూడా తగిన మార్పులతో ప్రత్యేక, అవసరాలను బట్టి చేయవచ్చును.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** R2 కు :

"ప్రియ రామచంద్ర యొక్క మేధస్సును, అవగాహనను ఎలా ప్రశంసించాలి? అతడు సరిగ్గా నేను కోరుకున్న ప్రార్ధననే సమర్పించాడు. "

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఈ సమయంలో నా హృదయం ఉప్పొంగి పోతోంది. నా నామము వలె అతని (రామచంద్ర) నామమూ, అతని వారసులు శాశ్వతం చేయుగాక ! మరియు అతని మహోదాత్త (ఔన్నంత్యపు) లక్షాలు పుణ్య శ్లోకాలుగా ప్రశంసింపబడుగాక – ఎప్పటికీ! ప్రపంచం నిలిచి ఉన్నంత వరకూ అతని పేరు పూర్ణచంద్రుని వలె పున్నమి వెన్నెలలు కురుపించుగాక!! అతని సంతానం శుభంగా ఉండుగాక !!! వర్తమాన సంతతి కొరకు, వారికి ఆధ్యాత్మిక – ప్రాపంచిక సంపదల రెండింటికై నేను ప్రార్ధిస్తున్నాను. అతడి గృహాన్ని ఎన్నడూ, ఆధ్యాత్మికత వీడకుండా ఉండుగాక ! మా నామములు శాశ్వతం చేపట్టే అస్థిత్వములు, ఆ వంశవృక్షము నుండి వచ్చెదరుగాక ! అతని కష్టాలు సులభమై పోయి, దినదినమూ, నిమిష నిమిషమూ, క్షణ-

క్షణమూ అతని పై కృప వర్షించు గాక ! శాశ్వతంగా అతని స్నేహితులు ఆనందించెదరు గాక! మరియు శతృవులు మాయమౌతారు. ఒక విషయము నేను అదనంగా చెపుతున్నాను. అది సరిగ్గా అలాగే జరుగును. ఏ భూమి, స్థలముల పై అతను కాలూనుతాడో, (కాలుపెడతాడో) అది సౌరభం వెదజల్లుతుంది. అతడు ఎచ్చటకు వెళ్ళినా అతని సామ్రాజ్యం వ్యవస్థీకరింప బడుతుంది. అతడు తన ముద్రను అచట స్థిరపరచి తను తిరిగి రావచ్చును. అతని సాన్నిధ్యం లో ఉన్న వారెవరైనా సరే ఐశ్వర్య వంతుడౌతాడు. ఎన్నడూ దారిద్ర్యము పొందడు. ఇవన్నీ ప్రభావములో ఉన్నవని నమ్మండి!; మరియు భవిష్యత్తు కూడా ఇలాగే వస్తుందని నమ్మండి. ఈ నా దీవెనలు 'అంతిమ సత్యము' హోదా నుండి వచ్చినవి, మరియు ఎన్నడూ వృధాకావు!"

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

_"నా స్మృతిలో ఇప్పుడే ఒక సంఘటన (కథ) మెదిలినది. అది రామచంద్ర దశకు పోలిక కలిగి నట్టిది. ఎప్పుడూ మజ్నూ కాబా (మక్కాలోని అత్యంత పవిత్ర స్థలము) కు వెళ్ళాడో అతడు అచట దైవాన్ని, తన మనస్సు నుండి ప్రేయసి లైలా ఎన్నడూ, వీడరాదని ప్రార్థించాడు. ఈ కథ నిజమో లేక ఆబద్ధమో కావచ్చు. అది అసంగతము; ముఖ్య ప్రయోజనము అనుబంధానికి సంబంధించిన వ్యక్తీకరణ! "

27-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** :

"స్వామీజీచే సూచింప బడిన ముందు జాగ్రత్తలు గమనింప బడాలి. పూజ్య శ్రీ కృష్ణ భగవానుడు తనకు తానే నీ రక్షణ కై అచట ఉంటాడు. ఆయన సుదర్శన చక్రము నీ వెనుకే నీ పిలుపుకై కార్య నిర్వహణకు సిద్ధంగా ఉంది. అయినప్పటికీ నా నుండి స్పష్టమైన ఆదేశం వచ్చే వరకూ నీవు దాని నుండి పనిని తీసుకోరాదు. ఎవరు నీ రక్షణ కోసం విధి నిర్వహణలో ఉంటారో వారు భండారాకు తర్వాతనే గాని లేక ఇప్పుడే గాని వారందరూ బహుమతులు పొందుతారు. అది వారి మధుర సంకల్పములపై ఆధారపడి ఉంటుంది. "

28-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము***

" I1 కు చెప్పుము. ఈ వార్తని, M9 ఇంటికి మరల ఇంకొకసారి, తీసుకు వెళ్ళమని, అతడు నా పనిలో సహకారిగా, ఉండటానికి ఇష్టం లేక పోతే, కనీసం తటస్థంగా (Neutral గా) నైనా ఉండమను.

వ్యతిరేకంగా నిలబడి కూడా ప్రమాద రహితంగా ఉండగలిగే విషయము కాదుఇది !"

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** "M1 నుండి వచ్చిన లేఖను వినిన తరువాత నేను ప్రియ రామచంద్ర ను నేనిప్పుడు ఏమి చేయాలి అని ప్రశ్నించాను. అతడు ఎంతో సభ్యతా సంస్కారముతో బదులిచ్చాడు : ' మీకు ఏ సలహాను ఇచ్చే వివేకం నాకు లేదు., నా ప్రభూ!, కాని నేను ఎక్కడో ఏ పుస్తకం లోనో చదివాను. మొదట్లో నీవు విజయం పొందలేక పోతే, మరల మరల ప్రయుత్నించుము, ప్రయత్నించుము ! దీనికన్నా ఉత్తమమైన జవాబు ఉండదు. నేను సంతోషంతో ఉప్పొంగి పోయాను. అయ్యో ! ఈ మేధస్సు మరియు అవగాహనా శిఖరం...! ఎవ్వరూ తగినంతగా ప్రశంసించరు కదా ! నేను ఈ క్షణమే ఈ విషయం స్వామి వివేకానందజీకి చెప్పడానికి వెళుతున్నాను. నిజం చెప్పాలంటే ఈ జవాబు నా హృదయాన్ని ప్రత్యేకంగా ఛేదించినది. ఇప్పుడు నా వద్ద ఏమీ మిగిలి లేదు., దీవెనలు మినహ్ ! వాటినే నీకు ఇస్తున్నాను మరియు ఇపుడు వెళ్ళి పోతున్నాను.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** "మధ్యాహ్నం1.48 గంటలకు:

"శ్రీ కృష్ణ భగవానుని సుదర్శన చక్రం, పరిభ్రమించడం ఆరంభించినది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** :

"అటువంటి సందర్భం వచ్చినప్పుడు, ఖచ్చితంగా ఉండమని నన్ను అడగండి (మర్యాద చేయండి). ఈ అధికారం నీకు ప్రత్యేకంగా ఇవ్వబడింది; మరియు ఇది నీకు

శ్రీకృష్ణుడు ఇచ్చిన బహుమతి. దాని ప్రస్తావన నాచే వ్రాయబడి ఉన్నది(నోట్స్‌లో ఉంది). ప్రత్యేక శక్తిని ప్రత్యేక సందర్భంలో మాత్రమే ఉపయోగించాలి. ”

<u>*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*</u>

" ఎప్పుడైతే అలాంటి సందర్భం తలెత్తుతుందో నన్ను అడిగి ధృవీకరించు కొనుము.

(శ్రీ కృష్ణ భగవానుడు మహాభారత యుద్ధ సమయం లో 18 రోజులు తెరచి యుంచిన 'విధ్వంస-కాక్షి' శ్రీ బాబూజీకి ఇచ్చియున్నారు. దానిని తెరవమని ఆయన చెప్పారు అవసరమైతే !!! )

ఈ శక్తి నీకు ప్రత్యేకంగా ప్రసాదింపబడినది. మరియు ఇది శ్రీ కృష్ణ భగవానుని బహుమతుల్లో ఒకానొకటి నీకు. దానికి చెందిన ప్రస్తావన నా వ్రాయబడి ఉన్నది (నోట్సులో ఉంది). ఆ ప్రత్యేక శక్తి ప్రత్యేక సందర్భం లో మాత్రమే వినియోగించాలి.)

<u>*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ*</u>

"ఒక వ్యక్తి తప్పు చేయక పోయినా క్షమించమని అడిగితే, అతడికి క్షమా భిక్ష ప్రసాదింప బడకపోతే ఇది ఎంత కాఠిన్యత (ఘోరం!!) ఏది ఏమైనా నీవు చేసినది తప్పు కాదు. ఇది నా ఆదేశమే ! ఎపుడు నా ప్రస్తావన ముందు ఉంచినప్పటికీ దానిని ఎవరు నమ్మలేదో వారిదే తప్పు! మీరా బాయి కథ గమనార్హము కాదా !? కృష్ణ భగవానునిచే పంపబడినదని చెప్పినంత మాత్రం చేతనే ఆమె కాలకూట విషాన్నే త్రాగలేదా !? "

<u>*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:</u>

"ఇది నీ తప్పు కాదు ! ఈ రెండు కుదుపులు (నీ హృదయం లోనివి) నావే ! సహనము దాని హద్దును చేరినది. శ్రీ కృష్ణ భగవానుడు రంగమును వదుల లేదు. నీలో ఈ క్రోధమును కలిగించినది నా క్రోధమే !

29-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము*** R2 నుద్దేశించి.

ఇప్పుడే ప్రియ రామచంద్ర అనుపమానమైన మర్యాదను పాటించాడు. మొట్ట మొదటగా అతడు స్వామి వివేకానందజీ ముందు సాష్టాంగ ప్రమాణం చేశాడు వినమ్రంగా! అది అతనికి సరియైన విధి. అపుడు అతడు శ్రీ చైతన్య మహా ప్రభు ముందు ప్రణమిల్లాడు. ఎప్పుడు నా వంతు వచ్చిందో అప్పుడు, అతడు తన ముందు తానే విధేయతతో ప్రణమిల్లాడు. ఈ వ్యాక్యము మాటల్లో వ్యక్తం చేయడం అసాధ్యము. ప్రత్యేక విషయము ఏమంటే అతను తనకు తానే తన ముందు మోకరిల్లడం."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***

"నీ అదృష్టానికి నీకు ప్రాప్తించిన హోదా ! ప్రజలు పరితపిస్తారు. ఈ దురదృష్ట వంతులకు చెప్పుము! వారి కనులింకా తెరువ బడలేదు. వారికి ఇప్పటికీ తమ గూర్చి కూడా తమకు తెలియదు. ! ఏమి జరుగుతున్నది మరియు ఏమి జరుగ బోతున్నదో! కొంత కాలం తరువాత ప్రపంచం 'నీకై' విలపిస్తుంది. నేను చెప్పే పలుకులు అర్ధ మేమనగా ప్రజలు గాలివీచే దిక్కుగా పరిశీలిస్తే దాని ఉల్లాస భరితమైన సౌరభానికి కేంద్రీకరించి దాని వ్యాప్తికి సెలవు ఇవ్వాలి. అప్పుడే నేను చెప్ప బోయేది, వ్యక్తపరచేది వెలుగు లోనికి వస్తుంది. నేను ఈ విషయంపై నా వ్రాత ప్రతి (నోట్సులో) ఒక చోట వెలుగు నిచ్చాను (స్పష్ట పరచాను). శక్తులన్నీ దిగి వస్తున్నాయి. ఋషి పెద్దలు తమ నివాసము ఇచట ఏర్పాటు చేసు కుంటున్నారు. స్వామి వివేకానంద తన స్థానము తేజోమయ లోకములో వదలి వేస్తున్నాడు. శ్రీ చైతన్య మహాప్రభు ఇదే భావనతో ఉన్నారు. మహాత్మా బుద్ధ తన దృష్టి నీ వైపుకి కేంద్రీకృతము చేయుటకై మరల్చు తున్నారు. నీవు ఆజ్ఞలు సూటిగా స్వీకరించేవి., ఎవరైనా గొప్ప గురుదేవులు లేక ఇతరునికి సమర్పించ వలసి రావచ్చు బహుశా!"

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** “ఉదయం10.05 గం||కు :

"ఈ ఆజ్ఞలు జారీ చేయబడింది. ప్రకృతి నుండి విలువైన భూషణ హారము నీకై అవతరిస్తు న్న ది. సూటిగా అయిన దీక్షా సమయంలో నేను నీకు ఏదైతే సూచించానో అది నిరంతరం ప్రవహిస్తుంది. ఇప్పుడు నేను ఏదైతే చెప్పానో అది దానికి అదనంగా చేర్చ బడినట్టిది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** (ఫరూఖాబాద్‌లో సమయం 10.39 P.M.):

“నేను కొంత కాలం క్రితం సూచించిన అధికారాన్ని (నీకు) బదిలీ చేసాను. నేను వచ్చిన తర్వాత రేపు ఉదయం అల్పాహారం తీసుకోండి. ఇప్పుడే, నేను ఫతేఘర్ వెళ్తున్నాను.

ఫరూఖా-బాదు:-10.39 గంటలకు::

"నేను నీకు శక్తిని బదిలీ చేశాను. దాని ప్రస్తావన నీకు కొంత కాలం క్రిందట తెల్పియున్నాను. రేపు ఉదయం అల్పాహారం తీసుకో! నేను వచ్చిన తరువాత!!.

30-03-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** R2 కు:

నేను నిరాశా నిస్పృహలతో ఉన్నట్లు రామచంద్ర గ్రహించి అతడు వెంటనే నాకు ప్రాణాహుతిని ఇవ్వడం ఆరంభించాడు. ఇది అతని ప్రేమ. నిజానికి నేను ఎన్నడూ నిరాశ చెందను. నాకు ప్రాణాహుతిని ఇవ్వడంలో అతడు ఎంతో చక్కని విధానం అనుసరించాడు. ! అతడు తనను తానే నన్నుగా భావించి, ప్రాణాహుతిని ఇచ్చాడు - తనకే. ఎంత అత్యుత్తమ సౌశీల్యము ! నేను నీకు ఒక సలహా చెబుతున్నాను. సామాన్యంగా మీరెవ్వరూ అలాంటి చర్యలు అనుకరించ వలదు.

ప్రియ రామచంద్ర ప్రదర్శించేవి నీవు నాతో తగినంత లయత్వం (సాయుజ్యత) స్థిరపరచు కొనేవరకూ...గుర్తుంచు కొనండి (జాగ్రత్తగా), విషయం ఒక వేళ వ్యతిరేకమైనది

అయినా లేక భావన ఏదైనా పొరబాటు బడినా ఇది అత్యంత తప్పిదము అవుతుంది. (అలాంటి చర్యలలో చాలాఘోరమైన శిక్ష అనుభవవించ వలసి-వస్తుంది)."

<u>***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** R2 కు:</u>

ఎప్పుడు ప్రియ రామచంద్ర కష్టము నేను సహించలేనో మరియు ఒకవేళ అది సంభవిస్తే నేను దానిని తొలగించడానికి ప్రయత్నిస్తానో అలాగే అతని సౌశీల్య రీత్యా అది అతని విధికూడా అవుతుంది. అతడు కూడా నా నిరాశా దశను చూసి సహింప లేకపోవడం – ఇది ఎంత సుందరమైనది ?? !! ఇదియే బాధ్యత యొక్క సరియైన అర్థము.

<u>***31-03-1945:***</u>

ఉదయం::08:40 గంటలకు

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు శ్రీ లాలాజీ మహరాజ్ గారి ఆదేశాను సారము శ్రీ రామచంద్ర, షాజహానుపూరు, 'ఆయన' వారసత్వ ప్రతినిధిగా, సర్వసభ్య సమావేశంలో ఆధ్యాత్మిక సహచరుల ముందు, R2 (పండిట్ రామేశ్వర్ ప్రసాదు మిశ్రా) ద్వారా ప్రకటన-చేయబడినది.***

<u>03-04-1945:</u>

<u>***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***</u>

ఈ విజయపు కిరీటము R2 శిరస్సును అలంకరించ వలెను. సహచరుల సంస్థాగత విషయానికి సంబంధించిన నీ పూర్తి ఆలోచనలకు ఇది సమాధానము. ఆయా సమయాలకు కావల్సినవి నేను నెలకొల్పలేదని నీవు చేసిన ఫిర్యాదుకు కూడా ఇది జవాబు. ఒక నిర్దిష్ట సమయం లో మరియు స్థలము లో ఏ విధంగా అయితే ఉత్తమంగా ఉంటుందో యనే అవగాహన నాకు మాత్రమే ఉంటుంది. ఆ ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న సహచరులు ఆ సమయంలో తాము పొందిన స్థితిని ఇంకా త్యజింపలేదు, మరచిపోలేదు. సవాలు చేసే సందర్భము రూపమే

వచ్చి ఉంటే నేను నా హృదయాన్ని తెరిచే వాడినని నమ్ము. సవాలు రూపంలో సమ్మతించి ఉంటే ఎన్నో రోజులు నుండి పడిన శ్రమ, వృధా అయినదనే విషయము నీకు అర్థం అయినదా ? ఇప్పుడు మరొక పధకం వస్తున్నది. ఇది సమాచారము.

(దక్షిణ భారత దేశమునకై మరొక సంవత్సరపు గడువు నిర్మాణ కార్యక్రమానికి స్వామి వివేకానంద అధిపతి గాను, ఆధ్యాత్మికతకు శ్రీ లాలాజీ అధిపతిగానూ ఉండే శాశ్వత పథకము. ఇది శ్రీ కృష్ణ భగవానుని నుండి వస్తుంది)

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: సాయంకాలం7. 00 గంటలు

నేను R7 ను విధ్వంసం నుండి మినహా యిస్తున్నాను.

నా ధన్య వాదములు అందుకో ! ఈశ్వర్ సహాయ్ చేసిన అద్భుత పనికి నేను అతడిని అభినందనలు తెలియ జేస్తూ ప్రశంసిస్తున్నాను. నేను ఎంతో సంతృప్తి చెందాను. అతని పనికి నేను మూడు రోజుల్లో బహుమతికి ఇస్తానని ఈశ్వర్ సహాయ్ కి మాట ఇస్తున్నాను.

05-04-45:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ప్రియ రామ చంద్ర ఏమి చెప్పి దైవాజ్ఞ అని దేనిని చెప్పాడో దానిని నేను స్వీకరిస్తాను. అతడు నాకు ఏమేమి పని అప్పగిస్తాడో దానిలో నఖ శిఖపర్యంతమూ నిమగ్న మౌతాను. ఒక విషయం మీ అందరికీ అప్పగిస్తున్నాను. మరో ఆజ్ఞ జారీ చేసే వరకూ ! నీవు సంస్థను నిర్మించే పనిని స్వీకరించి, దానినే కొన సాగించు. నేను ఈ పనిని ఎప్పుడు పూర్తి చేయగల్గుతానో అప్పుడే విశ్రాంతిని అనుభూతిని చెందుతాను

11-04-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఇప్పుడు నేను ప్రియ రామచంద్ర నుండి కార్యములు స్వీకరించే సాధనము కనుగొన్నాను. నాకై నేనే అతనిలో అనగా అతని దేహములో నివసిస్తాను. మరియు అతడి చర్యలు విధులు

నా ఇచ్ఛ అనుగుణంగా నిర్వహిస్తాడు. అవసరాలకు తగినట్లుగా నేను వస్తూ పోతుంటాను. మరియు శిక్షణా ప్రయోజనాలకు అతనికి బాహ్యంగా ఉండవచ్చును. ఇది ఎవరి అవగాహన కైనా రావడ మనేది అసాధ్యమైనట్టిది. దైవం సర్వవ్యాపకుడు. 'నాకై నేనే' అనే పలుకుల అర్థము నేను తేజోలోకములో నెలకొని ఉన్న హోదాలో యని మరియు నేను అతనిలో అదియే సామర్థ్యముతో నివసిస్తాను. నేను అతడిని ఇప్పటికే ఆ ప్రయోజనంకై తగిన పాత్ర సామర్థ్యము కల వానిగా తీర్చిదిద్దాను.

<u>12-04-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

ఇచట పవిత్ర స్థలాలని భావింప బడుతున్న అన్ని స్థలములు పునీతము చేయుము. భూమి నుండి కూడా స్థూలత్వమును తొలగింపుము. పూజారి వర్గము విధ్వంసము క్రిందకు రావాలి. నీవు వివిధ సన్యాసి – సాధువుల వర్గాలను వెళ్ళి కలుసు కోవడానికి, అనుజ్ఞ కలిగి ఉన్నావు. హరిద్వారును 14 న వీడి ఢిల్లీకి బయలు దేరుము. ఢిల్లీ నీ కొరకు ఎంతో పనితో ఎదురు చూస్తున్నది."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*** తదుపరి సూచనలు "ఉదయం10. 30 గంటలకు

రేపు ఉదయం8.00 గంటల నుండి నీ కర్తవ్యము గంగానదీ ఒడ్డున గల స్నానఘట్టం చెంత. అచట నీవు కనీసం ఒక గంట వ్యవధి ఉంటావు. హరిద్వారు స్థూలత క్షాళన మొనర్చ బడినది. రాత్రి వేళ వినాశన కార్యము నిర్వహింపుము. మరియు పగటి వేళ హరిద్వారును తేజో వంతము చేసే పనిలో నిమగ్నమై ఉండుము.

<u>13-4-45:</u>(కుంభమేళాలో ప్రముఖ స్నాన దినము)

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

ఉదయం 8.40 గంటలకు నీవు ఢిల్లీ చేరబోయే సంగతి అచట తెలియ చేయబడినది. ఉదయం 9.00 గంటలకు ఢిల్లీలోని ఒక పెద్ద ఋషి అక్కడికి చేరుకునే రోజు మరియు సమయం

గురించి నన్ను అడిగారు. పూజ్య గురుదేవులు “రేపు మధ్యాహ్నము ఢిల్లీకి బయలు దేరుము. నీవు ఇచట ఉన్నంత వరకూ హరిద్వారును తేజో మయం చేసే కార్యక్రమములో నిమగ్న మై ఉండుము. ఒక్కసారే సర్వశక్తినీ కేంద్రీ కరింప కుండా జాగ్రత్త వహింపుము. నీవు ఒకటి రెండు చోట్ల అలా చేసి యున్నావు. తేలిక పాటి భావనను మాత్రమే కలిగి ఉండుము. (వ్యవధి) ఇప్పుడు హరిద్వారు తగినంత సూక్ష్మదశలో ఉంది. (12.00 గంటలు)

ఢిల్లీకి చెందిన (యోగి) (అబ్దల్) నిర్వహణకు బాధ్యత వహించే అదృశ్య సాధువు, నేను ఢిల్లీకి వచ్చే తేదీ మరియు సమయం గురించి మళ్లీ ఆరా తీసి, నా భద్రతను చూడమని తనకు ఆదేశాలు అందాయని చెప్పాడు.

15-04-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"అంతిమం నుండి నీవు కార్యము తీసుకొనే విధానము ఎవ్వరి చేత చేయబడగల్గదు ?"

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"(అల్టిమేట్ బీయింగ్) మూలము (జాత్) నుండి నీవు తీసుకున్న పనిని ఎవరూ చేసి ఉండరు." ఢిల్లీలో పని గఢ్ ముక్తేశ్వర్, రైల్వే స్టేషన్‌లో కేటాయించబడింది. నేను ఢిల్లీ రైల్వే స్టేషన్ నుండి బయటకి అడుగు పెట్టగానే, ఢిల్లీ బాధ్యత తీసుకుని ఉన్న ఆయన ఉన్న అదృశ్య సాధువు నాకు తనను తాను పరిచయం చేసుకున్నాడు మరియు అతను తన విధి నిర్వహణను ప్రారంభించినట్లు నివేదించాడు.

సాయంకాలము: 03.00- గంటలు

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఢిల్లీ వద్ద చాలా పని ఉంది. మరియు దానికై ఎంతో శ్రమ అవసరము. రేపు ఢిల్లీ అంతటినీ క్షాళనము చేయుము. మరియు ప్రతికణము ద్వారా సత్-తత్వము యొక్క తేజము నెమ్మందిగా పొంగి పొర్లేతగా దివ్యకృపను నింపుము. అప్పుడు మరింత కార్యము అప్పగించ

బడుతుంది. నేనిప్పుడు వెళ్ళి పోతున్నాను. రెండు గంటల పాటు విశ్రాంతి తీసుకో. పని రాత్రికి ఆరంభమౌతుంది.

16-04-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఢిల్లీ వద్ద పని చక్కగా అభివృద్ధి చెందుతుంది. సలహా దారుని ఆసనమును తల క్రిందులు చేయుము. నేటికి ఇది ఒక్కటే కార్యక్రము.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

రేపటి నుండి ఢిల్లీని మరల తేజోమయం చేయుము. కృప నిరంతరమూ ఢిల్లీలో ప్రవహిస్తున్నది. ఇప్పుడు కూడా అదియే ఉన్నది. భూమా యొక్క శక్తి సూటిగా ఢిల్లీ వైపు కేంద్రీకరింప బడి ఉన్నది. పని రేపటికి చేయబడు తున్నదని ఆశిస్తున్నాను."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఢిల్లీలో కృప ఎంతో సూక్షంగా ప్రవహిస్తున్నది. అది అవగాహనచేసుకోవడం చాలా కష్టం. ఆకాశంలోని అణువులు, కణాలు తేజోవంత మయినాయి. అచట నుండి భూమి అణువులు కూడా ప్రభావితమౌవుటలో నిమగ్నం అవుతున్నవి. ప్రజల పై ఉండే ప్రభావము కొద్దిగా మాత్రమే ! సందేహం లేదు. కాల క్రమేణా ఈ అణువులు నీవు మేధా కౌశల్యము ద్వారా సృజించినట్టివి ప్రజానీకమును ప్రభావితము చేస్తాయి. ఢిల్లీ యొక్క ప్రతి పరమాణువు తేజో మయమైనది. నా ఉద్దేశ్యము ఈ భూమి. సమయం:సాయంకాలం:10.30 గంటలు.

17-04-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: "ఇప్పుడు నీవు ఢిల్లీ వద్ద పనిని పూర్తి చేశావు. ఇచట నుండి రేపు బయలు దేరుము. ఢిల్లీలోని పాతాళ స్థాయిలోని భూమిలో నీవు ఆధ్యాత్మిక భాండాగారమును/రిజర్వాయరును నెలకొల్పావు. మరో మాటలో చెప్పాలంటే నీవు దానిని దివ్య కృపకు స్వగృహము వలె చేశావు. భూమి క్షాళన ఒందినది. శూన్యంలో దివ్య కృపను

తేజస్సును నింపడం కొన సాగింపుము. చాలా కాలం తరువాత ఢిల్లీ ప్రజలు ప్రమాణ స్థాయికి చేరుకుంటారు. నీవు నీ పనిని ముగించావు. ఢిల్లీ భూమి క్షాళన మొందుటకే నీవు ఢిల్లీ పంప బడ్డావు.

ఢిల్లీ అదృశ్య సంరక్షక మహాత్ముడు – అబ్దాల్ – ఢిల్లీ – ఢిల్లీ లోని పవిత్ర భూమి దివ్య సుగంధాన్ని వెదజల్లుతోంది. అయ్యో ఎంత దురదృష్టము దాని వీక్షించుటకు ఎవరికీ తగిన కన్నులు లేవు కదా!

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ప్రియ రామచంద్రా ఇచట నీ మజలీ సంతోషము నిచ్చినది. అది దైవ సంకల్పము. మరియు నీవు మరేదో కూడా చేయాల్సి ఉంది. నీవు కనుగొన్న ప్రాంతాల్లో తగినట్టి నిర్మాణము నీయంతట నీవే నెలకొల్ప గలిగేట్లుగా. నీవు అలాంటి సూచనలు పొందగలవు. నీవు B10 వద్దకు వెళ్తే వెళ్ళవచ్చును. ఒకవేళ అతడు ధనమదంతో నీ వైపు కాస్తంత హేళనా దృష్టితో చూసినా నేను అతని పూర్తి సంపద, సామ్రాజ్యం తీసి వేస్తాను. దానిని దైవాజ్ఞగా స్వీకరింపుము. అందుచే అతని వద్దకు వేళ్ళాలనే ఊహను పూర్తిగా వదలి వేయుము. సామ్రాట్టులకే దుర్లభ మైనటు వంటి భాగ్యాన్ని నేను నీకు ప్రసాదించాను. ప్రపంచములో ఎన్నియో సంవత్సరాలు నీవు జ్ఞాపకముంచుకొనబడతావు! మరియు ఎవరో ఒకరు నీ సంస్థాను పూర్తిచేయుటకు (వ్యవస్థను – ప్రాణాళికను) మరియు పరిపూర్ణం చేయుటకు పైకి వస్తారు. మధురలో నీవు కనుగొన్న స్థానములను కని పెట్టే సామర్ధ్యము (శక్తి) ఎవ్వరికీ లేదు. ఈ విషయాలు సామాన్యంగా వాటి ప్రకటనకై తగిన సమయం వచ్చే వరకూ మరియు వాటిని ఎవరో ఒకరు తెలియ జేయుటకు సిద్ధ పడనంత వరకూ ప్రచారము చేయబడరాదు."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: R6 కై ఉదయం 9.30 గంటలకు నిర్దేశం:

"R6! నేను మరల చెపుతున్నాను నీకు నీ సోదరుడైన రామచంద్ర స్థితి సంగతి నీకు బాగా తెలియదు. ; నిజానికి ఇక్కడ ఎవరూ దానిని అంచనా వేశే స్థితికి ఎదుగ లేదు. అతనితో

పోల్చడానికి ఈ ప్రపంచములో ఏ శక్తీ, ఏమహాత్ముడూ కూడా సరికాదు ! ఉన్నత లోకంలో ప్రాశంసలు పొందబడి నట్టి వానిని నేను తీర్చిదిద్దాను. అతని చేత ఏ ఆజ్ఞలు ఐతే జారీ చేయ బడతాయో వాటిని ఉన్నత లోక వాసులు అనగా విధేయతతో కట్టుబడి ఉండవలసి వస్తుంది. దీనికి నాకు కూడా మినహాయింపు లేదు! అతడు తనను తాను సరళతలో ఎంతో గుప్తంగా ఉంచు కున్నాడు. అందుచే ప్రజలు అతనిని అంచనా వేయ లేకున్నారు. అతని నుండి ఎవరైతే ప్రయోజనం పొందుతారో మరియు సాన్నిధ్యము, లేక సన్నిహితత్వం నిలుపుకుంటారో వారు ధన్యులని నేను మరల చెబుతున్నాను. ఇప్పట్లో చాలా కాలానికి గాని ఇలాంటి అవకాశము రాదు. ఈ హోదా మరియు పదవి గల వ్యక్తి వచ్చేట్లు కనిపించడం లేదు. అతని హోదా అవతార పురుషుని వంటిది! అది రహస్యమైనది. సమర్థులైన ఋషి పెద్దలు అతనిని తమ వారసత్వ ప్రతినిధిగా వృద్ధి చేసుకున్నారు. ఇంకా నిరీక్షిస్తూ మిగిలిపోయిన వారు కూడా. అతనిపై ఆశలు నిల్పుకున్నారు. అందుకే R6 నేను నీకు చెప్తున్నాను., ఎంత ప్రయోజనమైనా నీవు అతని నుండి పొందుము. అతడిని ప్రేమించుట నన్ను ప్రేమించుటయే! నా ప్రతి అణువు అతనిలో లయం చేసుకున్నాను. మరియు పూర్తిగా అతనితో తుల్యత (గుర్తింపు) పొంది నిలబడి యున్నాను. అలాంటి లయత్వం ఎక్కడా దృష్టికి కాన రాదు. భవిష్యత్తులో వస్తుందని ఆశయూ లేదు!! నాకు అర్పించకుండా అతడు తనలో ఏదియూ మిగిలి ఉంచుకోలేదు. ఇది కూడా మరి ఎక్కడా గమనింపము. అతడిని ఉదాహరణగా తీసుకొమ్ము. మరియు దానిని అనుసరించడానికి ప్రయత్నింపుము. ప్రస్తుతానికి ఇంతియే!"

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: సాయంకాలం::7. 20 గంటలకు

"నీవు ఢిల్లీ వద్ద పనిని పూర్తి చేశావు. మరిక దృష్టి పెట్ట వలసిన అవసరము లేదు. భూమా నుండి ఢిల్లీ పై కృప వర్షించుచూ ఉండటం ఇప్పటికి 36 గంటలు అయినది. రాత్రికి నీవు R2 కి అప్పగించిన పనిని తీసుకో ! "[రాజకీయ పరిస్థితి గురించి]

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: రాత్రి 11.00 గంటలకు

పైన పేర్కొన్న పనిని గూర్చి నాప్రశ్నకు జవాబు.

"నీవు సూక్ష్మ భావనలో కొనసాగిస్తానంటే నేనేమీ నిషేధించేది లేదు. అయినప్పటికీ మరిక అవసరము కూడా లేదు. ఈ సమయానికి నీవు 'భూమ' యొక్క అనంత శక్తికి, మూడు త్రోపులు/కుదుపులు ఇచ్చావు."

22-04-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** M1 కు:

"నా అదృష్టానికి నేను మురిసి పోతున్నాను. ఇవే పలుకులు స్వామి వివేకానందజీవి కూడా. ఈ సూక్ష్మ ఔన్నత్యం కొరకై సాహసింపుము. అతడు రామచంద్ర ఎలాంటి విషయాన్ని లేవనంత్తాడంటే అది ఎంతో తార్కికమైనది మరియు సహేతుకమైనది. దానిని ప్రకృతి కూడా అంగీకరించుటకై తిరస్కరింపజాలదు. అతడు పూర్తిగా మానవ ఋణధర్మం నెరవేర్చాడు. కాని నాకు ప్రసాదింప బడిన ఈ పదవిని నేను నిలుపుకొని పొందగలిగేది ఏముంది ? నేను దీనిని అతనికే బదిలీ చేయ వలసినదే ! ఈ విధమైన వైశిష్ట్యము ఉదాహరణ అమీరు ఖుశ్రో అందివ్వగలడు. కాని అది ఓవిభిన్న మైనట్టిది. నిజం చెప్పాలంటే ఈ విధమైన ప్రేమ ఎన్నడూ ఖుశ్రోలో కనుగొన లేము. ఇది విధేయత అని పేర్కొన బడుతుంది. నేను రామచంద్రకు ఒక్కసారి చెప్పాను. నన్ను స్వామి వివేకానందజీని ఒకే విధంగా తలంచి, మెలగమని. అందుచే దృష్టిలో అదే భావన ఉంచి అతడు ప్రభు శ్రీకృష్ణుని పావన సాన్నిధ్యములో ఇద్దరికై ప్రార్ధించాడు. మరియు మేమిద్దరమూ ప్రయోజనం పొందాము. ఆ ప్రార్ధన ఇది. 'నేను ప్రతి చిన్న సందర్భాలలోనూ వరాలు పొందుతున్నాను. మరియు సార్వభౌములైన నీవు ఇదంతా నా పూజ్య గురుదేవులు గారి మహాత్మ్యం/అధ్భుతం అని చెపుతున్నావు. ఎవరు నన్ను ఇలా తీర్చిదిద్దారో ఆయనను అటువంటప్పుడు, నా పూజ్య గురుదేవులకై దీనికి గాను ఋణం తీర్చుకోవడానికి మార్గంలో ఏదీ ఆడ్డుగా నిలబడి ఉన్నట్లుగా అని పించుటలేదు., మరియు నా ప్రార్ధన ఇది. పూజ్య స్వామి వివేకానందజీ ఏదీ లోటుగా వదిలి యుండ లేదు కనుక ఆయన కూడా వరప్రసాదితుడు కావాలి. "

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** ఉదయం 10:40 గం||లకు ::

పూజ్య శ్రీ కృష్ణ భగవానునిచే మాకు ప్రసాదింప బడిన హోదాలకు చెందిన ఆజ్ఞలు స్వీకరింప బడటం.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నేను M2 ను నీ క్రింద శిక్షణ కై అప్పగిస్తున్నాను. నేను ఆదేశించే వరకూ అతను M1 తో సంబంధము పెట్టు కోరాదు. M2 యొక్క ఈ శిక్షణా కాలంలో M1 అతని పై ఏ మాత్రమూ దృష్టి పెట్ట నక్కరలేదు. అయినప్పటికీ రామచంద్రా నీవు M1 విషయంలో త్వరపడ నవసరము లేదు. నేను M2 తగినంత సిద్ధమైన తరువాత అతణ్ణి M1 కి అప్పగిస్తాను. అపుడు ఇక వ్యవహారం వారిద్దరి మధ్యా ఉంటుంది. "

25-04-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** ఉదయం11: 15 గం||లకు:

"నేను M1 కి ఈ కర్తవ్యాన్ని అప్పగిస్తున్నాను. నేటి నుండి అతడు ఇది తన జీవిత కాలమంతా అవశ్యకమైన విధిగా నిర్వహించాలి. ఆ కర్తవ్య మేమంటే – అతడు ప్రియ రామద్రను పరోక్షంగా (అతడు ఎదురుగా లేకుండా) ఆధ్యాత్మిక శక్తితో నింపుతుండవలయును. మరియు తనలో కూడా చేసుకోవాలి. ఎపుడు అతను అవసరమను కుంటాడో అపుడు. నా అదృష్టానికి లభించిన హోదాను నేడు అతనికి బదిలీ చేద్దామనే ఉద్దేశ్యంతో నేను అతడి (రామచంద్ర) అభిప్రాయాన్ని అడిగాను. మరి అతడిలా బదులిచ్చాడు. "నా ప్రభువు యొక్క అనుగ్రహమే ఉంటేనే విలువగా ఉంటుంది. మరి నా ప్రభువు యొక్క ఆనందము ఎలా ఉన్నప్పటికీని" నేను ఈ జవాబుకి, నా హృదయాన్ని పట్టి ఉంచాల్సి వచ్చింది. ఇపుడు నన్ను నేను ఆపుకోలేను, అతడు తన విధి తాను నిర్వహించి నప్పుడు, నేను కూడా నాది నేను చేస్తాను. ఉదయం11. 40 గంటలకు నేను బదిలీ చేశాను. నేను ఏమి చెయ్యగలను ? నా కై నేనీపని చేయ కుంటే ఇది దాని కదే వస్తుంది. ఇదీ రహస్యము. నన్ను ఆపుకోవడం సరియైనది కాదు."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** M1 కై:

ఇచట అతని (రామచంద్ర విలువకు గుర్తింపు లేదు). ఎవరైనా ఉన్నత లోకానికి వెళ్ళి చూడండి. లేక ఎవరి కనులైతే తెరిచి ఉన్నవో వారు చూడవచ్చు. ఇదంతా కాలం యొక్క ప్రత్యేక విలక్షణత.”

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: రాత్రి 9:10 గంటలకు:

"ఈ రోజు నేను పూర్తిగా సమయం అంతా తీరిక లేక ఉన్నాను. నేను స్వామీజీ భారత దేశంలో స్థాపించిన ఆశ్రమాలన్నీ (శ్రీరామకృష్ణా మిషను) దర్శించాము. మరియు ఇతర దేశాలకు కూడా వెళ్ళాము. ఆశ్రమ వాసులు చదువరులు మరియు ఎంతో నేర్చుకున్న వారు ఉన్నారు. నేను సంస్థాగతంగా చాలా బాగుండుట గమనించాను. ప్రజలంతా ఒకే వ్యక్తి పై ఆధారపడి యండుట గమనించాను. ఈ పాఠమంతా మీరంతా స్వీకరింప దగ్గది. నా సంస్థలో కూడా ప్రజ లందరూ ఎవ్వరైనా సరే ఒక వ్యక్తి కే విధేయులై ఉండాలి. అతని ఆజ్ఞకు విధేయులై ఉండుట వారి కర్తవ్యము. "**నా వారసత్వపు వరుసలో ప్రముఖులైన ప్రతీ వ్యక్తీ అధ్యక్షుడనే హోదా స్థితియూ కలిగి యుంటాడు. మరియూ అందరూ అతనితో తమ సంబంధము కలిగి ఉండాలి. అతనికి విషయాలు *(జ్ఞానమూ మరియు సూచనలు) సూటిగా రావడ మనేది నిర్ధిష్ట మైనది.* మరియు ఇవి మాత్రమే ఇతరులకు ఆజ్ఞలుగా ఉంటాయి. షాజహానుపూరు ప్రధాన కేంద్రంగా ఉంటుంది. నేను ఆదేశించేవరకూ ఇదియే కేంద్రంగా ఉంటుంది. ఇతర స్థానాలు మఠములని పిలువ బడుతాయి. "షాజహానుపూరునే నేను కేంద్రముగా ఎందుకు వ్యవస్థీ కరించానో నీకు తెలుసా ? దీనికి కారణము ఆస్థలము ఎక్కడైతే దైవకృప చేత; భవిష్యత్తులో ఎన్నడూ స్ఫురింప బడతాడనే ఆశ లేనట్టి వంటి, అలాంటి (రామచంద్ర) అద్భుతవ్యక్తి ఉదయించాడో,. అలాంటి ఆ స్థలమే ‘ఆది’ బిందువుగా రూపొందాలి.** "

<u>27-04-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: రాత్రి9: 00 గంటలకు: “M1 మరియు R2 లకు:

"సౌశీల్యము యొక్క అత్యంత సూక్ష్మ బిందువును రామచంద్ర స్పృశించాడు. చూడండి అది ఎంత సూక్ష్మమైనదో ! అంతేగాక అది ఓ చిన్నం విషయం. మిమ్ములనదరినీ క్షాళన

చేసేటప్పుడు, అతడు, మాలిన్యాల్ని (స్థూలత్వం) వెనుక వైపు నుండి త్రోసి వేయుటకు బదులుగా, బయటకు తీసి తన వైపు లాగుకున్నాడు. అతడు నేను అచట ఉన్నానని భావించాడు. (మీ వెనుక)."

_**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు**_: M1 కు :

“ఈ సారి అతడు అంతిమంనకు చైతన్యం కలుగ చేశాడు. ప్రియ M1, హిందూ ఋషులు మినహా ఎవ్వరూ ఇంత వరకూ "అంతిమ సత్యం" నుండి పనిని స్వీకరింప లేదు. ఇంకా చెప్పాలంటే హిందూ ఋషులు కూడా తమ మేధస్సును ఇలా ఉపయోగించ లేదు.

29-04-1945:

_**పూజ్యగౌరవనీయులైన గురుదేవులు**_:

"ఎంత ఆనందకరమైన విషయము! ప్రియ రామచంద్ర యొక్క అవగాహనను భగవంతుడు దీవించుగాక ! వర్తమాన కాలాన్ని దృష్టిలో పెట్టు కుంటే అలాంటి విషయాలు అతని అవగాహనకు తట్టడం అవసరము. ***ఇప్పటి వరకూ పెద్దల హృదయానికి ప్రాణాహుతిని ఇచ్చే వారు. అప్పుడు పిండ దేశ బిందువులు, బ్రహ్మాండము మరియు దానికి ఆవల చివరకు హృదయానికి దిగువ బిందువులకు, ముఖ్యంగా నాభి దిగువ బిందువులకు తిరిగి వచ్చే వారు. కాని మారుతున్న కాలానికి అణుగుణంగా ఈ బిందువులను కూడా ప్రక్క ప్రక్కనే తీసుకోవాలి, అతడు తరచుగా ఈ అధో బిందువులను, పద్మాలను తనకు తానే క్షాళనకై స్వీకరించే వాడు. ఇప్పుడు నేను నేటి నుండి ఆదేశించే దేమిటంటే హృదయ చక్రాన్ని క్షాళన చేసిన తరువాత ఈ అధోచక్రాలను కూడా పూర్తిగా క్షాళన చేయండి. కాని జాగృదావస్థకు తీసుకు రావలదు. వీటినిక్షాళనచేసినతరువాత పిండదేశాన్ని క్షాళనచేయాలి. ఆ తరువాత మరల హృదయం నుండి శిక్షణ కొనసాగించాలి ముందుకు. ఇంతకు పూర్వము సాంప్రదాయ బద్ధంగా వ్యవస్థీకరింప బడిన ప్రకారము. ప్రస్తుత కాలము దృష్టిలో నిడుకొని ఈ పద్మాలను మొదట తీసుకొనుట అవసరమై ఉన్నది. అందుచే తగిన రీతిలో తపన తేబడుతుంది. రామచంద్ర ను మాత్రం అనవసరంగానూ, అనుకోకుండానూ, ఈ బిందువులపై వత్తిడి తేవలదని ఆదేశిస్తున్నాను.*** ఇలాంటి ఆదేశానికి

కారణం ***ఏమనగా, వాటిని జాగృతం చేస్తే అద్భుతమైన శక్తులు వెంటనే వస్తాయి.*** ఆ పరిస్థితుల్లో సాధకుడు దైవానికి దూరంగా మరలే ప్రమాదం ఉంది. ఈ ముందు జాగ్రత్త ప్రతీ వారూ గమనించాలి. ప్రియ M1, రామచంద్ర దేహ త్యాగం తరువాత ప్రజలు ఆశ్చర్యం చేందేంతగా అతని ద్వారా అలాంటి విషయాలు వెలుగులోకి, వస్తాయి. అతనిని జీవిత కాలంలో ప్రశంసించేది ఎవ్వరు. ??? అతని భౌతిక దేహం చూస్తే ఏముంది ఎముకల గూడు తప్ప, కాని నేను అందులో సర్వస్వమూ నింపియున్నాను ఉంచాను ! ఈ రోజు నుండి రామచంద్రచే కనుగొనబడిన ఈ విధానమే సామాన్యంగా అనుసరింప బడుతుంది."

<u>03-05-1945</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: M1 నుద్దేశించి

" విముక్తి చెందిన స్థితిలో యున్న గురువు యొక్కప్రాణాహుతిని అనుసరించడం చాలా కష్టమైన పని. ఓ మదన్ మోహన్!ఈ మేధస్సు ఇక ముందెప్పుడూ జన్మించదు. ప్రియమైన రామచంద్ర,ఈ సమయంలో, విముక్తి పొందిన లేదా మోక్షం పొందిన ఆత్మలు ఏవిధంగా ప్రాణాహుతి నిచ్చెదరో ఆ విషయం అనుభూతి పొందెను మరియు పద్ధతిని తెలుసుకొనెను. ఈ విధానము అత్యంత కష్టమైనది. ఒక వ్యక్తి భౌతిక పరిమితుల నుండి, విముక్తుడైన వాడి వలె, అలా దేహము రహితుడై ప్రాణాహుతిని స్వీకరించడ మనేది. నేను అతనిలో లయమైనా ననేది సుస్పష్టము. మరియు అతని ప్రతి ప్రాణాహుతి ప్రసారము, నా స్వీయ ప్రాణాహుతియే, అవుతున్నది. ఈ విధానము అతడు ఇపుడు ఏరుకున్నటువంటిది. మరియు ఆ విధాన రూపములో ప్రాణాహుతిని ప్రసారము చేసెడిది, ఏది ఏమైనప్పాటికి, అర్ధ మేమంటే అతడు తనకు తానే, విముక్తుడై తాను ప్రాణాహుతిని ఇస్తున్నాడు. లేక నాకై నేనే నా ప్రస్తుత దశ నుండి, ప్రాణాహుతి శక్తిని, ప్రసారము చేస్తున్నాను.

<u>04-05-1945:</u>

**<u>పూజ్యగౌరవనీయమైన గురుదేవులు</u>:**

"ఢిల్లీ పూర్తిగా తేజో మయ మైనది. ఇప్పుడు ఉత్తరభారత దేశమంతటినీ స్వీకరింపుము. రాజపుఠణాను తరువాత స్వీకరింప వచ్చును.

05-05-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:**

M1 అతని భావనకు తట్టిన పూర్తిగా ***ఈ నూతన రకము అయిన ప్రాణాహుతి ఇది. ఎవరికైతే ప్రాణాహుతి ఇవ్వబడుతుందో అతని ఇంద్రియాలపై తను కోల్పోయిన ఇంద్రియ ప్రవృత్తిని కేంద్రీ కరించడంలోఉంది. అయినప్పటికీ ఈ నూతన కౌశల్యాన్ని ప్రయోగించే ముందుగా, ఎవరికి ప్రాణాహుతిని ఇస్తున్నా రో అతని ఇంద్రియ ప్రవృత్తులు క్షాళన చేయ బడాలి.*** ఈ పద్ధతిని అమలులో పెట్టవలయును మరియు ప్రియ రామచంద్ర దీనికి పరిశోధకునిగా భావింపవలెను."

09-05-1945:

**పూజ్య స్వామి వివేకానందాజీ:**

రాత్రి పదిగంటలకు ఆహ్ ఎంతఅద్భుత పరిశోధన! నీ గురువు గారు దీనిని వివరిస్తారు నేను ఈ విషయాలను నా నా మిషనులో కూడా ప్రవేశపెట్టాలి.

పూజ్య గురుదేవులు "రామచంద్ర పరిశోధనలకు తగినట్లుగా అలాంటి శిక్షణ మరియు నేర్చుకొనుటకు, ఎవరూ ఆ స్థాయికి రాక పోవడం చాలా విచారించ దగ్గ విషయము. ! అతని విలువను గ్రాహించడానికి నేను మినహా మరి ఎవ్వరు ఉన్నారు. అతని ద్వారా వెలువడే సూక్ష్మ మరియు ప్రయోజన కరమైన విషయాల మేధా సంపత్తిని సరిగ్గా అవగాహన, చేసు కొనగల్గేది, నేను మినహా మరి ఎవరు ఉన్నారు? ఎప్పుడు అతను తనకు తానే M2 యొక్క నిశతత్వాన్ని ప్రశం సిస్తున్నప్పుడు, అతనిలో ఓ ఆలోచన మొల కెత్తినది. ప్రతి వారిలోనూ ఈ సూక్ష్మ నిశితత్వం ఎందుకు వృద్ధి చేయరాదు. అందుకే ప్రకృతి అతనికి సాయం చేసినది. మరియు విధానం దిగి వచ్చినది అతని అవగాహనకై. అది ఇచట వివరింప బడినట్లుగా ఉంటుంది. ***ఎప్పుడు ఒక వ్యక్తి యొక్క నిశితత్త్వం, అభివృద్ధి చేయవలెననే కోర్కె కలిగిందో, అప్పుడు***

***మొదటగా ఒక మినుకు మినుకు నక్షత్రం ఆ వ్యక్తి హృదయంలో ప్రవేశ పెట్టబడినదనే ధృఢ భావన, స్థిర పరచుకోవాలి. మరియు ఆ నక్షత్రం యొక్క ప్రకాశ తత్త్వం, పొందేంతగా దాని సునిశిత తేజస్సును తన స్వీయ సంకల్పంచే ఉత్తేజ పరచాలి. అప్పుడు ఆ తేజస్సును ఆ వ్యక్తి హృదయంతా విస్తరింప చేయాలి. మరియు ఆ నక్షత్రం యొక్క సంబంధం, మెదడుతో వ్యవస్థీ కరింప చేయాలి. కొద్ది రోజులు ఇది అప్పుడప్పుడు చేస్తుండాలి., అది శాశ్వత రూపు దాల్చే వరకు. అది ఇంకా పదునెక్కాలి (షార్ప్) అని తలంచితే, నక్షత్రం బదులు సూర్యుణ్ణి స్థిర భావన చేయాలి.*** ఏదేమైన ప్పటికినీ నేను దీనిని, కొన్ని ప్రత్యేక సందర్భాలలో తప్ప అనుమతించను. అదీ ఎవరైతే నాతో గాని ఋషి పెద్దలతో గానీ ఎంతో గాఢంగా సంబంధం నెలకొల్పుకుని ఉండి, ఈ విషయంలో వెలుగు ప్రసరింప చేయుట, మరియు అనుజ్ఞ ఒసంగుట, మొదలగు వాటిని పొందగలిగే వ్యక్తికే దీనిని, అంచనా వేయగలిగే శక్తి ఉంటుంది. ఈ స్థితి అవతార పురుషులకు, మాత్రమే లభ్యము. అందుచే అది సామాన్యంగా కఠినంగానిషేధింపబడినది. చంద్రుని యొక్క భావన ఎన్నడూ స్థిర పరచు కోరాదు. అది వేడిని తగ్గించి మందకొండి తనాన్ని సృజిస్తుంది. ఎక్కువ ముందు జాగ్రత్త మరియు ఖచ్చిత మైన, అంచనా వేయటం అవసరం, సూర్య భావన స్థిర పరచు కోవదానికి కూడా. నా నుండి అనుజ్ఞ పొదితేతప్ప ఈ సాధనలు వేటినైనా ఉపయోగించుటను, నేను కఠినంగా నిషేధిస్తున్నాను. ఈ సాధనకు (తారకు) అవసరమైన ప్రత్యేక విషయం ఏమంటే, ఈ అభ్యాసం ప్రయోగించే వ్యక్తి యొక్క ఇంద్రియ తత్వములు, నిద్రాణిత దశకు వచ్చి యుండాలి. మరియు ఈ సంధర్భానికి బాగా తగినట్టి వ్యక్తి ఎవరంటే ఈ దశలో శాశ్వత తత్త్వం సాధించిన వ్యక్తి. మరియు ఎప్పుడు భావన చేసినా కూడా అతనికి ఇంద్రియ తత్వములు లేనట్లుగా ఉండాలి. మరియు ఏ విధమైన అనుభవమూ తలెత్తరాదు. ఇతరుల విషయంలో చాలా ప్రత్యేక వ్యక్తులు, ఏ వ్యవధి కాలంలో నైనా సరే, తను ఇంద్రియతత్వములను, నిద్రాణిత మొనర్చిన వారు ఈ విధానం ఇతరులపై ప్రయోగింప వచ్చును. కాని వారు అది ఆ వ్యవధిలోనే చేయాలి. అప్పాటికీ కూడా నేను ఈ విధానం వినియోగించడం నిషేధించాను.

10-05-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: M1 నుద్దేశించి :

"ఈ సమయంలో ప్రియ రామచంద్ర ఒక అద్భుతం సాధించాడు. ప్రాణాహుతి వ్యవస్థను పూర్తిగా మార్చి వేయుము. మరియు ఈ కార్యములో నిమగ్నులై ఉన్న నీ శిష్యులకు ఇప్పటి నుండి ఈ నూతన పద్ధతి ద్వారా ప్రాణాహుతి ప్రవేశ పెట్ట బడుతుందని ఆదేశింపుము. చాలా కాలం నుండి ఒక సూత్రం అతనిలో (రామచంద్ర) మెదలు తున్నది. 'అంతిమ సత్యం' లో విశ్వ సృష్టి సమయాన ఒక విధమైన క్షోభ జనించింది. ఆ అతుల్య (లేక కోల్పోయిన). క్షోభ వివిధ రూపులు సంతరించు కుంది. అది తన వెనుక 'అంతిమ సత్యం' యొక్క శక్తిని కలిగి యున్నది. దానిలో ఓ అంశ ప్రస్థావన అంశ మానవునిలో మానసముగా రూపుదాల్చినది. దాని వెనుక భూమ యొక్క శక్తి పరుగు లిడినది. ఫలితముగా వివిధ రూపములు అస్థిత్వము లోనికి వచ్చినవి. అతని మెదడులో మెదిలిన ఒక వినూత్న విషయం ఇది. ఎవ్వరూ ఖచ్చితమైన ఈ విషయాన్ని తిరస్కరింప జాలరు. అలా ప్రతి ఆధ్యాత్మిక జీవిలోనూ నెలకొని ఉన్నదశ, మానవునిలో ఉత్తమ రూపులో ప్రత్యేక ఆకర్షణ దానికి తోడై ఉన్నది. ఆది (మూల) కాంక్షతోడై కారణ భూతమై జనించిన అతుల్య క్షోభ ఏదైతో ప్రవాహ రూపంలో మానవునిలో అవతరించిందో మరియు దేనినైతే నేను మానసము అని పేర్కొన్నానో దాని వెనుకనున్న ఆది క్షోభ అదియే దశ నెలపై యున్నది. ఈ ప్రధమ క్షోభ ఏదైతే మానవునిలో మానసముగా నెలకొని యున్నదో అది మరింత పదునెక్కి ఉన్నదై మానవుని విషయంలో క్షోభ రహిత తుల్యావస్థ యొక్క శక్తి వెనుక నున్నట్టిది ప్రాముఖ్యమును కోల్పోయినది. మరియు తేజో రహితముగా గా ఉన్నట్లు కనిపించ సాగింది. అందుకే మొట్టమొదటగా ఆ దశ (ఆదిక్షోభ) క్షాళన చేయ బడాలని ప్రాణాహుతి ఆరంభిచే టప్పుడు, అనగా ప్రధమ క్షోభ ఏదైతే మానసముగా రూపొందిందో దాని అస్తవ్యస్తముగా ఉన్న కణములు, తమ అతుల్య ప్రభావాన్ని కోల్పోవడమో లేక కనీసం తగ్గించు కోవడమో జరుగుతుంది. అప్పుడు ప్రధమ క్షోభకు శక్తిని ఒసొంగెడి భూమా శక్తిని వ్యక్తి తన అధ్యాత్మ శక్తి ద్వారా పొర (మానవ అస్థిత్వంపై) వలె నున్న మనస్సు యొక్క దిక్కుకు నిర్ధేశించాలి. ఈ సాధన ప్రతిపద్మము పై పునరావృతం చేయాలి. ఇది ఆది క్షోభ వెనుక నున్న

భూమా శక్తిలో ఫలితాన్ని ఇచ్చి, స్వీయ చలనముగా (ఆటోమేటిక్గా) తన ప్రతిబింబాన్ని ఏర్పరచడంలో నిమగ్న మవుతుంది. అందుచే ఏ విధమైన అభివృద్ధి సాధింప బడిందో అది పరిపూర్ణము గానూ మరియు శాశ్వతముగానూ ఉంటుంది. ఈ విధానము ద్వారా ప్రాణాహుతి ఆరంభ మైనప్పుడు ఈ సాధన యొక్క సూక్ష్మాలు, ఔన్నత్యాలు అవగాహనకువస్తాయి."

11-05-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నిర్దేశిస్తూ ఎక్కడో ప్రియ రామ చంద్ర M1 తో చెపుతూ **"ఏదైనా సూక్ష్మమైన దానికి పెక్కు ఆవృతాలు ఇచ్చినట్లయితే అది ఘనత్వము పొందుతుందని ప్రియ రామచంద్ర ఒకసారి తన సోదరుడు,** M1 తో చెప్పాడు. భూమ నుండి స్వీకరింప బడిన త్రోపు ఫలితంగా, ప్రవాహములో లక్షలాది సంవత్సరముల నుండి, అలాంటి ఆవృతాలు పొందబడి ఉన్నాయి. అణువులు ఆయా వృత్తాలలో పరిభ్రమిస్తూ., ఆవృతాలు కొనసాగిస్తూ పెద్ద ప్రోవులు పడిన శక్తులుగా రూపొందినవి. మరియు ఆ అణుసమూహముల మధ్య నున్న శక్తియే ఆయా శక్తులకు దేవుళ్ళుగా పేర్కొన బడినవి. దీని అర్థమే మంటే నేను చెప్పే దానికి అణువులు పరిభ్రమించే సమయంలో తమ స్వీయ వర్గానికి చెందిన అణువులను (ఆకర్షించి) లాగుకొని, వాటి కవి పెద్ద బల సమూహములుగా, వృద్ధి చెందినవి. ఈ దశయే దీర్ఘ కాల వ్యవధిలో కొనసాగుతూ ఉండుంటచే, ఇవి విభిన్న గోళాలుగా ఏర్పడినవి, రూపొందినవి. పరిభ్రమణము అ ప్పటికీ ఆగి పోలేదు. అస్థిత్వంలోఉన్న భౌతిక పదార్ధమునకు, అవసరమైన దానికి అనుగుణంగా, అలాంటి రూపములు పొంద నంత వరకూ ఎట్లా ఉన్నదో అలాగే ఉన్నది ఆ పరిభ్రమణ. పరిభ్రమణ మరియు విచ్ఛేదన ఇప్పటికీ కొన సాగుతూనే ఉన్నది. మరియు దాదాపు ప్రళయ కాల పరిమితి వరకూ అలాగే ఉంటుంది. మానవుడు తనకు తానే ఇవన్నీ సూక్ష్మంగా కలిగి యున్నట్టి, విశాల వ్యాపిత మండలము. అందువలన "యోగి పెద్దలు మానవుణ్ణి మిశ్రిత ముద్దగా, (పిండము,బ్రహ్మాండమునకు తరువాత) పేర్కొనిరి. మానవునిలో పరిభ్రమిస్తున్న అణువుల స్థూలత్వము కూడా ఉన్నది. మరియు దాని వెనుక 'భూమ' దశ

పరిపూర్ణ రూపములో పదిలంగా ఉన్నదని చెప్ప వచ్చును. ఇప్పుడు ప్రళయ సమయంలో ఏమి జరుగు తున్నది ? ఘనత్వము (స్థూలత్వం) తుడిచి పెట్టుకు పోవడం ఆరంభం అవుతున్నది. మరో మాటల్లో చెప్పాలంటే పరిభ్రమణ అణువుల్లో సృజింప బడిన శక్తి అంతమునకు దానంతట అదే వస్తే దానిని ప్రళయానికి, మరియు ధృవీకరణ (నిశ్చ్యము) అని తెలుసు కోవచ్చును.

నిన్న (నోట్స్ గా) వ్రాయబడిన ప్రాణాహుతి విధానము గూర్చి, ప్రకృతి సూత్రాలను దృష్టిలో పెట్టుకొని మరింత విశద పరుస్తున్నాను. నిరంతర పరిభ్రమణ చైతన్యముతో ఘనత్వము (స్థూలత) పొందిన అణువుల వైపుగా పరిపూర్ణ రూపములో నున్న భూమాను కేంద్రీకరించడంలోఉన్నది ఆ విధానం. అయినప్పటికీ అణువుల యొక్క ఆకృతి నిలిపే ఉంచాలి. పూర్తిగా తుడిచి పెట్టరాదు. ఇచట ఒక హెచ్చరిక ఉన్నది. ఈ విధమైన ప్రాణాహుతి, త్వర-త్వరగా, వరుసగా ఇవ్వరాదు, మరియు దానిని పొందే అర్హత ప్రతి ఎల్లయ్య, పుల్లయ్యలకు ఉండదు. నేను ఈ విధానాన్ని "సర్వసారము" అని తెలుపు తున్నాను."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ప్రియ రామచంద్రచే పైన నిర్దేశించ బడిన ఈ విధానం అతని మనస్సులో చాలా కాలంగా మెదులుతున్న విధానానికి పునాది. దానిని వ్యక్త పరచడానికి అతనికి తగిన మాటలు లభ్యం కావటం లేదు. ఇప్పటికీ అది సరిగా వ్యక్త పరచ బడలేదు. అది సరిచేయ బడాలి. నేను తరువాత ఎప్పుడైనా చేస్తాను."

<u>12-05-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"నీవు ఆరంభించిన విజ్ఞానము శాస్త్రమును ముగింపుము. మరియు ఆపై ముందుకు సాగిపొమ్ము. 'భూమ' క్షోభకు వెనుక నున్నట్టి దశలో ఎవరైనా వ్యక్తి తనను తాను లయంచేసుకొని అప్పుడు, ప్రాణాహుతిని ప్రసారం చేస్తే ప్రభావము భయంకరంగా ఉంటుంది. అయినప్పటికినీ ఈ విధానము ప్రతి వారి వల్లనూ ప్రయోగింప బడలేదు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

నీవు మొదలిడిన శాస్త్రాన్ని (సైన్స్) పూర్తి చేయుము, అప్పుడు ముందుకు వెళ్ళుము. మూలము యొక్క క్షోభ వెనుక యున్న స్థితిలో నీకు నీవుగా లయమొంది ప్రాణాహుతినిచ్చినచో, అత్యద్భుతమైన ప్రభావముండును. కాని ఈ పద్ధతి ప్రతి వారు చేయలేరు.) రామచంద్ర ఇప్పుడే ఈ విధానానికి మరింత మెరుగు పరచే ప్రభావము కలుగ చేసాడు. మానవునిలో ఉన్నట్టి క్షోభలో నిమగ్నమై యున్న అణువుల అంధకారమును మొదట తీసివేయాలి. దాని పై ప్రకాశతము దానిని ఓ రకమైన పదార్ధమని పేర్కొన వచ్చును.. దానిని కూడా తీసి వేయవలెను. కాని నిర్మాణపు ఆకృతిని అన్ని వేళలా భద్రంగా ఉంచాలి. మూడవ దశ మరింత ఉత్తమ మైనట్టిది. చెప్పుకో దగినట్టిది. ఇప్పుడే అతని భావనకు తట్టింది. ఆ విధానములో ఉన్నదే మంటే ప్రకాశపు భావాన్ని కూడా ఏదైతే అణువుల్లో పరిణామ క్రమంలో గ్రాహింపబడి ఉన్నదో దానిని తొలగించ వలెను. ఇప్పుడు అచట పవిత్రత ఉన్నది. ఆ బిందువునకు ఋషులు మరియు యోగులే చేరుకున్నారు. ఎన్నో ఏండ్లు పూజలు ప్రార్ధనలు అభ్యసించి నప్పటికీ ఆ బిందువు ఇంకనూ సుదూరంగానే ఉంటుంన్నది. ఈ విధానము ద్వారా సాధకుడు., చేరుటకు కష్ట సాధ్యమైన ఆ స్థలములో తన మొదటి అడుగును వేయ గల్గుతాడు. వేదాలలో పురాణాల్లో ఏ శ్లోకాలైతే ప్రశంసించ బడ్డవో మరియు ఊర్ధ్వ గమనానికి విలువైనవిగా వర్ణింప బడ్డాయో అవి మొట్ట మొదట ప్రాణాహుతిలోనే స్పష్ట మౌతాయి. ఆ బిందువు ఏమిటి ? ఇస్లాంలోని అత్యున్నత కృపను పొందిన సూఫీ యోగులు., దానిని పవిత్రత మరియు పుణ్యమండలమని పేరిడిరి. (ఆలం-ఏ-ఖుద్సా). మరియు మన స్వీయ (హిందూ) గ్రంధాలలో ఇది అవ్యక్త గతి లేక మాయా రహిత దశ యని తెలియ జేయ బడినది. ఈ విధానాలు ప్రయోగింప బడితే మాయా గ్రంధులు చెదిరి పోవుట ఆరంభ మౌతుంది. యాత్ర ఆరంభానికై,ఇప్పటి వరకూ ఈ విధానం ఎవ్వరి భావనకు తట్టలేదు. ఇది అన్ని కష్టాలు కరిగి పోయేట్లు చేస్తుంది. మరియు శిష్యుడు ఎంతో శ్రమను తగ్గించుకో గలుగు తాడు. ఈ విధానం నిరంతర సాధనగా చేపట్టితే నా భాగ్యానికి ప్రాప్తించిన స్థితి సులభంగా సాధింప బడుతుంది.

**<u>ప్రత్యేక-ఆదేశము:</u>** మూడవ దశకు చెందిన ప్రాణాహుతిని తరువాత దశలో ప్రవేశ పెట్ట బడవలెను. మొదటి దాని గురించి సామాన్య మైన అనుజ్ఞ ఉంది. మరియు రెండవ దాని గురించి, ప్రత్యేక మైన వారికి మాత్రమే అనుమతించ బడింది.

<u>ఆజ్ఞ:</u>

ఈ రోజుల్లో మనస్సు చాలా అవిశ్రాంతంగా ఉంటున్నది. మరియు దానికి అను గుణంగానే వాతావరణము ఏర్పరచ బడి ఉంటుంన్నది. అందుచే చిత్త వృత్తులు శాంతిని పొందలేకున్నవి. అందువల్ల నేను ఎవరైతే సమర్ధులో నా వారసులలో (ఆధ్యాత్మిక-సంతానం) వారిని మొట్టమొదట ఈ చిత్తవృత్తులపై అదుపును అభ్యసించమని ఆదేశిస్తున్నాను. సామాన్యంగా ఎవరికైతే ఏ ఏ బిందువుల వద్ద ఎంత బలాన్ని ఉపయోగించాలో లేక ఈ విధాల ద్వారా ఏఏ అభ్యాసాలు చేయాలో ఈ అవగాహన తగినంత లేనివారు. వారిని నేను హృదయపు సూక్ష్మ ఔన్నత్యాన్ని స్వీకరింపమని అడుగు తున్నాను. కాని ప్రతి బిందువునూ క్షాళన చేస్తుండ వలెను, ఇప్పటివలె."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: M1 మరియు R2 లను నిర్దేశిస్తూ:

“రామచంద్ర ఈ విధానంలో మరొక పరిశోధనలో సఫలీ కృతు డైనాడు. ఈ పరిశోధన శిక్షణకు సంబంధించినది. కాని అతని కర్తవ్యమునకు చెందినట్టిది. అతడు ఈ విధానాన్ని తన కర్తవ్యమునకు మెరుగులు దిద్దడానికి స్వీకరించాడు. మరియు కొన్ని సార్లు దానిని రూప రహిత దశలో ప్రయోగించాడు కూడా. భూమ శక్తి సర్వత్రా వెదజల్ల బడుతున్నది. మరియు అణువుల్లోనూ నెలకొని ఉన్నది. మరియు వాటిని క్షోభయని పేర్కొన వచ్చును, పిలువవచ్చును. ప్రస్తుతం నెలకొని ఉన్న ప్రపంచపు స్థితిని ఎలామార్చడం మరియు దానిని ఆ దశకు తీసుకు రావడం సాధ్యమవుతుంది. అనగా ఏ దశ అయితే మూలం యొద్దకు దానికి కాస్త ముందుగా ఉన్నదో దాని వద్దకు తీసుకు రావడం దానికి సంబంధించినది ఈ విధానం. భూమ యొక్క శక్తి తీసుకు రా బడవలెను. మరియు దాని ప్రభావాన్ని అవగాహనకు 'బాహ్య పొర ' యని అనుకోవచ్చును. దాని వైపునకు మరల్చాలి ఈ బాహ్యపొరనే ! నేను ఎన్నో సార్లు

మరల మరల క్షోభ దశయని పిలుస్తున్నాను. కాని ఈ చెదిరిన స్థితి యొక్క రూపం మాత్రం నిలిచే ఉండటాన్ని కొనసాగించాలి. అత్యుత్తమ విధానము మరియు పైన పేర్కొన్న దానికంటే ఉత్తమ మైనది ఏమనగా అది తరువాత కనుగొనబడినది, వ్యక్తి తనను తాను భూమ యొక్క శక్తిలో (ఆ 'పెద్దశక్తి' లో) లయం చేసుకొని ఏ ప్రత్యేక దశ లేక మార్పు ప్రవేశ పెట్టాలో దాని యొక్క భావనను స్వీకరించాలి. దాని వలన పూర్తి శక్తి నెలకొనబడి మరియు ఆ పైఅణువులలో ఉన్న ప్రభావాన్ని తుడిచి పెట్టుటకై, నిరంతరం బలంగా త్రోపును ఇవ్వాలి. ఇది కావాల్సిన దశ లేక మార్పు యొక్క ప్రభా వము పూర్తిగా గ్రహింప బడేంత వరకూ చేయవలెను. ఈ కర్తవ్యం కై ఎవరైతే నియమింప బడ్డారో ఆ వ్యక్తి చేత మాత్రమే ఈ విధానం అభ్యసింప బడవలెను. దీనికి ఆవల ప్రళయ దశ ఎలా తీసుకుని రావలెనో, దానిని కూడా రామచంద్ర కనుగొన్నాడు. ఈ విధానం అతని హృదయంలోనే నెలకొని ఉండాలి. దానిని గూర్చి నిర్దేశం ఇవ్వడం నాకు ఇష్టం లేదు.!

<u>15 -05 -45:</u>

<u>***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశిస్తూ***:</u>

"దీర్ఘ అనుభవం తరువాత నేను ఈ విషయాన్ని గుర్తించాను. ***అదే మనగా ఒక వ్యక్తిని పరిపూర్ణంగా తీర్చి దిద్దినట్లయితే తన గురువు ఋణాన్ని అతడు తీర్చినట్లేనని చెప్ప వచ్చును.*** నా విషయం లో సరిగ్గా ఇదే జరిగినది. ఆయన కృప వలన R2, K2, M1 లాంటి ఉత్తములు, తీర్చి దిద్దబడుటకై పైకి రావడం జరిగినది. ఇది వేరే విషయం. నిజానికి నేను నా జీవితకాలం అంతటికీ ఒకే ఒకవ్యక్తిని తీర్చి దిద్దగలిగాను. కానిఅయ్యో ! ఎవరూ ప్రశంసింప లేక పోయారు. కాలం యొక్క ధోరణి ఎలా వచ్చిందంటే సామన్యంగా ఆకర్షణయే ప్రజలను ఆనంద పరచడం జరుగు తున్నది. ఆఖరుకి ప్రత్యేక వ్యక్తులు కూడా దానికే మొగ్గు చూపుతున్నారు. ఎవ్వరూ తళుకు లీనని దానిని పొడిగా ఉనంట్లనిపించే ఆధ్యాత్మికతను అసలు ప్రశంసించరు.

ఇప్పుడు, నేను నా అసలైన విషయానికి వస్తాను. ప్రియ రామచంద్ర నా జీవిత పరమార్థంగా పైకి వచ్చాడు. అది ఎంతగా అంటే ఋషి పెద్దల దృష్టి, వాటి కవే అతని వైపు మరల్చబడి, స్థిర పడేటంతగా!

అతనిలో కోరతగ్గది ఏదీ నేను వదుల లేదు. దాని ఫలితంగా కఠినాతి, కఠినమైన, చిక్కుముడులు కూడా, ప్రతి వారికీ కలవర పాటు కల్గించినవో అవి అతని ద్వారా పరిష్కరింపబడినవి. ఎన్నోరోజుల నుండి, అతని హృదయంలో ఒక ఆలోచన ప్రతి ధ్వనిస్తున్నది. మితతత్త్వానికి పైకి ఎగసి పడే అతి మనో చైతన్యాన్నితగ్గించేట్టి , విధానాన్ని, కనుగొనాలి యని. అలాంటి విధానం ఇప్పుడు అతని మనస్సుకు, తట్టినది. మరియు పరిశీలించి చూడగా, నేను అది ఖచ్చితమైన దని గుర్తించాను."

**మొదటి-విధానము**:

హృదయంలో మనో స్థితి అనవసరమైన తపనతో కొట్టు మిట్టాడు తుంది. మనస్సును 'అంతిమ సత్యం' యొక్క అంతర్భాగ మేనని స్వీకరించాలి. ఎట్లాగంటే ఆ రెండూన్నూ అనగా మనస్సూ మరియూ 'అంతిమ సత్యం' ఏక వర్ణము లైనవిగా భావించాలి. ఇచట 'వర్ణము' అనడంలో నా ఉద్దేశ్యము ఎరుపు, పసుపు, నలుపు మొదలగునవి కాదు. అంతిమ సత్యం జ్యోతియని వర్ణింప బడినది కనుక, మనస్సు కూడా అదియే అంతిమం యొక్క అంశగా ఉంటుంది. అదియే రూపంలో నున్న మనో మోమును అంతిమ సత్యం వైపు మరల్చి, అదే అంతిమ సత్యం లో నిమగ్న మైపోవాలి. మనో మోము బాహ్యం వైపు నుండి లాగబడి 'తత్' వైపుకు లాగ బడాలి; మరియు ఈ ప్రాణాహుతి సిట్టింగు సమయమంతా ఎవ్వరైనా అభ్యాసికి నిల్పి ఉంచాలి.ఇది మనస్సు యొక్క అన్ని లోటు పాట్లను తొలగిస్తుంది. "

**రెండవ-విధానం**:

సర్వబింధువులు మరియు పద్మములు ఒకదాని తరువాత ఒకటి తీసుకుని, మరియు వాటిలో ఉన్నట్టి స్థితిని క్షాళన చేసి భూమాస్థితిలో ఏకత్వం, పొందేట్లుగా చేయాలి. ఎంతగా అంటే

అంతిమం యే ఆ రూపులో లేక స్థితిలో తనకు తానే జాగృతమైనదా అన్నంతగా ! అప్పుడు నేను ఇప్పటికే చెప్పినట్లు, మొదటి విధానంలో ఆ ఏకత్వ దశను, భూమ వైపునకు లాగవలెను. అనగా లయం చేయవలెను. "

"ఎంత సూక్ష్మ మైన విజ్ఞాన విషయం ఇది. ఎప్పుడైతే, స్వల్ప వస్తువు పెద్ద వస్తువు చేత అన్ని వైపుల నుండీ నొక్కబడితే లేక అందులో ముంచ బడితే పెద్ద వస్తువు దాని పరిధిలో అన్ని వైపులా చుట్టు ముడుతుంది. ఒక వేళ చిన్న వస్తువు పెద్ద వస్తువు చేత అన్నివైపులా ఎక్కువ కాలము నొక్కబడితే, ఈ చిన్న వస్తువు ఆ పెద్ద వస్తువు లో అంశ కనుక ఆ రెండు వస్తువులు ఒకే ఒక్క వస్తువుగా లయ మౌతాయి. ఎప్పుడు అన్ని చక్రాలూ ఈ నూతన విధానం ద్వారా దాటబడుతాయో అనగా అన్ని చక్రాలూ అంతిమ సత్యంతో ఏకత్వ స్థితికి కొని రాబడతాయో అప్పుడు ఆ మొత్తం స్థితి, అంతిమ సత్యం లో మునిగి పోతుంది. ఈ అభ్యాసము సాధకుని పై తగినంత కాలము కొనసాగింప బడుతే, ఎందరో పెక్కు సుగుణవంతులు, ఉత్తములైన వారి సౌభాగ్యమునకు, కష్ట సాధ్యమైనట్టియు, తమ స్వీయ సాధనచే సంవత్సరాలు కొలదియు సాధన చేసినా లభ్యము కానట్టి దానిని సాఫల్య పొందుటకు ఇదియే పద్ధతి. ఈ మొదటి విధానం ద్వారా మనస్సు యొక్క తపన అంత మౌతుంది. ఈ విధానం చాలా కష్టము మరియు అందరి వలన అభ్యసింప బడగలిగేది కాదు. ఎవరికైతే దైవం సంబంధము అనుగ్రహిస్తాడో అతడు దానిని నిర్వహిస్తాడు. నేను వ్రాయడానికై ఒక రహస్యాన్ని చెబుతున్నాను. దైవంలో పరిపూర్ణ లయత్వం (ఫానా ఫిల్లా) పొందడానికి ఇదియే విధానము ."

17-05-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: ప్రియ M1 కి నిర్దేశిస్తూ :

"ప్రియ రామచంద్ర యొక్క అడుగులు ఈ దశలో కూడా రోజు-రోజునకు ముందుకు వెళుతూనే ఉన్నాయి. ఈ మహా-సముద్రము ఎంత పరిమితులు లేని దంటే ఇది 'అగాధము' అని పేర్కొన బడ వచ్చును.

ప్రియ M1 ఈ మేరకు నన్ను దోచుకునే హృదయాన్ని నేనెక్కడా చూడ లేదు. ప్రజలు ఆశ్చర్య పోతారు; బహుశా నా గురించి విమర్శించ వచ్చుకూడా. నేను పూర్ణశక్తితో ముందుకు సాగుతున్న తీరంలేని మహాసముద్రంలో సాధించిన దాన్ని., నేను ఇప్పుడు అతనికి బదిలీ చేశాను. 'నేను ఇప్పుడు, ఎక్కడ ఉంటున్నానో అక్కడే ఉంటుంన్నాను, ఉన్నాను. నేను అతడికి తాను కోరుకున్న ఎవరికైనా ఇలాగే చేసే నైపుణ్యాన్ని కూడా నేను ప్రసాదించి యున్నాను."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ప్రతివానిని నా వలె తీర్చి దిద్దాలని మరియు పరిపూర్ణంగా తెరచిన హృదయంతో నాలో ఏమున్నదో దానిని ఒసంగే శిక్షణ ఇద్దామనే, ఉధృతంగా, పెల్లుబికే కాంక్షాగ్ని నాలో ఉంది. కాని అయ్యో నిజంగా నిశితంగా, నేర్చు కోవాలనే వారి నెవ్వరినీ నేను కనుగొన లేదు. ఇప్పటికీ అది అలాగునే ఉంది. ఎవరూ తమ ఆంతరంగ శౌర్యము, నా ప్రభావము ఉప్పెన వలె వారి పై వర్షించేటంతటి, మేర వృద్ధి చేసుకోలేదు. అసలు నిజం చెప్పాలంటే, ప్రతి వారినీ నిజంగా , నన్నునేను ప్రేమించిన దాని కంటే మిన్నగా ప్రేమించాను. ఈ మధ్య నేను M1, R2 మరియు K2 ల వంటి అధ్భుత వ్యక్తులను తీర్చి దిద్దాను. కాని వారిలో ఎవ్వరూ నా చేత దివ్య లాలిత్వాలను (మృదుత్వాలను), వర్షింప చేసేంతగా పైకి రాలేదు. దాని గూర్చి నిజమైన ప్రశంస ఎవ్వరిలోనూ లేదు. అందుచే ఎన్నో లయత్వ దశలు ఇంకా తెరతీయ బడకుండా ఉన్నాయి. నేను చెప్పే దాని అర్థ మేమిటంటే, నన్ను చేరడానికి పెక్కు దశలు దాట బడాల్సి ఉన్నాయి అని. సౌలభ్య మనేది ఏదీ లేదనేది నేను సూచించినట్లు సులభంగా-తెలుసుంది."

"**<u>విధానము</u>**:

వ్యక్తి తనలో తాను సాధ్యమైనంత మేరకు చొచ్చుకొని పోవాలి. వ్యక్తి తన స్వీయ లోపాలను గుర్తించాలి. మరియు వీటిని ఒకటొకటిగా తీసి వేయాలి. ఎక్కడే క్కడ కష్టము ఎదురవుతుందో అచట, గురుదేవులు, సహాయం అర్థింప బడాలి.

19-05-1945:

**పూజ్యగౌరవనీయమైన గురుదేవులు:**

“"ఇప్పుడే రాధాజీ , పూజ్య శ్రీ కృష్ణభగవానుని తో కలిసి వచ్చారు. మరియు ఆవిడ నీకు ప్రాణాహుతిని ఒసొంగినది."

22-05-1945:

*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:

"రామచంద్ర ఆధ్యాత్మిక శిక్షణకై ఒక విధానం కనుగొన్నాడు. అది తప్పక ఎక్కడో ముందుగానే వ్రాయబడి, ఉంటుంది. సంక్షిప్తంగా, అది ఇది: ***ఎప్పుడు ఒక వ్యక్తిని పిండదేశము నుండి బ్రహ్మండ మునకు తీసుకు వెళ్ళాల్సి ఉంటుందో, అప్పుడు, లయత్వ స్మృతి-ప్రవాహాన్ని, (సూరత్) పిండ దేశము నుండి బ్రాహ్మండములోనికి తెచ్చుకుటకు బదులుగా, బ్రహ్మడ మండలములోనే ఆ ప్రవాహాన్ని సృజించాలి. మరియు ఈ లయత్వ స్మృతి-ప్రవాహాలు రెండింటినీ ప్రక్క ప్రక్కనే వృద్ధి చెందేట్లు, వీలుకల్పించాలి మరియు ఇంకా మున్ముందుకు*** వెళ్ళాలి. ఇప్పుడే I2 పై వినియోగించిన విధానం. ఒక విభిన్నతరహాకు చెందినది. అది ఇలాఉంది. :: ***భావన యొక్క ఒక అంచు పిండ దేశములో ఉంచి, ఆవలి అంచు బ్రహ్మండ మండలము వైపునకు కేంద్రీ కరించాలి. పిండ మండలము వైపునకు కేంద్రీక రించ బడిన అంచునుండి, ప్రవాహములు, పిండ దేశపు, పంచ సూక్ష్మ బిందువులపై, ప్రసరింప చేయాలి. దీని ప్రయోజనం పిండ దేశము పరిపూర్ణ దశకు తీసుకు రాబడటము, మరియు బ్రహ్మండము తెరువబడేట్లు చేయడము. ; మరియు రెండు మండలాలకు, ధృఢత్వము, ప్రక్క ప్రక్క – చేకూర్చడము. ఇదే విధానము ముందున్న బిందువులు మరియు మండలాలకు, ఒసంగవచ్చును***. రామచంద్రుని తలంపు లోనికి వచ్చిన ఈ విధానము అనుపమాన మైనది (అసమాంతరమైనది). అతని నుండి, శ్రేయస్సు పొందిన వారు ధన్యులు. నేను ఇది మరల చెబుతున్నాను. ఇలాంటి సమయము మరల యిచటకు రావడము, కష్టము, మరియు ప్రకృతి, యింతమేరక అల్లిక చేయడము, కష్టము. ఈ వ్యవస్థ

యొక్క అన్నిముడులు, మరియు గ్రంథులు, విప్పేసిన తరువాతనే అతడు వెళ్ళిపోతాడు. వ్యవస్థ నూతనంగా ఉద్ధరింపబడుతున్నది మరియు ప్రజలకు దాని గూర్చి, ఎఱుక లేదు!"

24-05-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:**

I2 ఇప్పుడు యాత్ర చేసే ప్రాంతంలో బ్రహ్మాండము తటస్థ పడుతున్నది. అతడు అనుసరించే విధానమును, దానిని ఇష్టపడే వారికి, ఇతర, నూతన, వ్యక్తులకు, కూడా ప్రవేపెట్టుటకు నేను అతడికి అనుజ్ఞ ఇస్తున్నాను. ప్రాణాహుతిని ఇచ్చే సందర్భం వచ్చి నప్పుడు. అతడు తనకు బదులుగా నేనే (లాలాజీ) కూర్చుని ప్రాణాహుతిని ఇస్తున్నారని తలంచాలి. ఇది ఇప్పుడే ప్రవేశ పెట్టబడినది. నిర్వహణా ఏర్పాటుగా. క్రొత్త వారి విషయం ఎప్పుడైనా తీసుకున్నప్పుడు, నేనే ప్రాణాహుతిని ఇస్తున్నాననియు మరియు ఆ నూతన సాధకుడు (జిజ్ఞ్నసువు) యొక్క హృదయం ప్రక్షాళన చేయబడు తున్నదనియు తలంచాలి. క్రొత్త వ్యక్తికి రెండు లేక మూడు రోజులు, వ్యక్తిగత సిట్టింగులు ఇవ్వబడాలి. దాని తరువాత అందరితో పాటు తీసుకొనవచ్చును. అన్ని సమయాల్లోనూ నేనే ప్రాణాహుతిని ఇస్తున్నాననే భావనను ప్రయోగించాలి. I2 ఒకవేళ మాలిన్యము లేక స్థూలత్వము, తనలో అనుభూతి చెంది నట్లయితే, అతడు ఒంటరిగా కూర్చొని, అతని పై ప్రాణాహుతి ప్రవాహము వర్షిస్తుందనియు, మరియు అతని స్థూలత్వం వీపు వైపు నుండి, ఆవిరి, లేక పొగరూపంలో క్షాళన, చేయ బడుతున్నదని, భావించాలి.

27-05-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:**

"ఇప్పటివరకునెలకొనిఉన్న, దివ్య కృపను ఆహ్వానించే విధానమును, ఆపివేయాలి. ప్రజలకు, కృపను, శీలాన్ని, ఒసంగుటకు గాయత్రి మరియు ఇతర మంత్రాలు వినియోగింపుము."

29-05-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:**

'M1 పై ఇప్పుడే పరీక్షించిన విధానము మంచిది. అందులో అన్ని వైపుల ప్రయోజనములు మరియు శ్రేయస్సులు ఉన్నాయి. ***ఇది రోగ చికిత్సకు కూడా ఉపయోగ పడుతుంది. ఈ విధానం ప్రయోగించడం ద్వారా భౌతిక మరియు అధ్యాత్మిక రోగములు నివారింప గలవు. విధానం ఇలా ఉంటుంది. శక్తి తన అను సంధానము, శక్తి యొక్క భాండాగారముతో కల్గియుండి, మానవ మనస్సులో నెలవై యుంటుంది. దివ్యజ్యోతి యొక్క నిర్మాణ అంశగా, స్వీకరింప బడిన, ఆ శక్తిని, క్రిందకు తెచ్చి హస్త, పాద చక్రములు, మరియు అన్ని భాగముల గుండా ప్రవహింప చేసి, బయటకు తీసి వేయాలి. అప్పుడు – దేహపు మరో వైపు కూడా ఇలాగే చేయాలి. దివ్యజ్యోతిలో ఒక అంశ, మెదడు, యొక్క అత్యంత ప్రధానమైన భాగము నుండి, నెమ్మదిగా కదులుతూ, దేహపు వివిధ భాగముల నుండి, ప్రవహిస్తూ వాటిని, ఒక్కొక్కటిగా క్షాళన చేస్తున్నదని, భావించాలి. చివర్లో శరీరము నుండి, కాలుష్యము, స్థూలత్వము, మొదలగు వాటితో సహా బయటకు, త్రోసి వేయబడుతున్నదని, భావించాలి. ఏదైనా గ్రంధిలో రోగము ఏదైనా ఉంటే, ఆ జ్యోతిని ఆ గ్రంధి ద్వారా, ప్రసరింప జేసి, ఆ రోగమును, మోసుకొని, అది శరీరము నుండి, బయటకు, వెళ్ళి పోవుతున్నదని, ధృడంగా, భావించాలి. ఈ విధానం ప్రతి ఒక్కరికీ తెలుపుము.***

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:**

***"ఈ విధానం మరో వ్యక్తిపై కూడా వినియోగింప వచ్చును. ఆ మరో వ్యక్తి, ఈ విధానం తనకు తానే ప్రయోగించే బలం కల్గియుండక పోయినట్లైతే, అలాంటి విషయాల్లో సాధకుడు, తన స్వీయ మనస్సు యొక్క దివ్యజ్యోతిని కాస్త , ఉన్నత, స్థితి నుండి, ఉపయోగించ వచ్చును. దానికి కావల్సిన వ్యక్తి యొక్క మనస్సులోని అత్యున్నత బిందువును, తేలికగా, స్పృశించి, తరువాత దానిని నెమ్మదిగా, ఆ ఇతర వ్యక్తి యొక్క దేహపు వివిధ భాగాలను, పైన వివరించి నట్లుగా అధో ముఖంగా ప్రాకుతుండేట్లు చేయాలి. దానిని దేహపు అధో అంచులనుండి, కాలుష్య,***

*స్థూలత్వముల, మొదలగున వాటితో, బయటకు త్రోసేట్లు చేయాలి. వివిధ గ్రంధులు, భాగాలు, పద్మాలు, మొదలగున వాటిని, క్షాళన చేసి బయట పడేట్లు చేయాలి. ఈ విధానము సాధకునిచే మరొక వ్యక్తిపై ఉపయోగింప బడేట్లయితే, ఒక విషయం జ్ఞప్తి యందుంచు కోవలెను. సాధకుడు జ్యోతిని ద్వీయ చేరిక లేక హోదా యొక్క అత్యున్నత బిందువు నుండి, కాకుండా, ఇతర వ్యక్తి యొక్క స్థితి కంటె కాస్త ఉన్నత బిందువు నుండి మాత్రమే, ఆ నిర్దిష్ట వ్యక్తి యొక్క మెదడు (మేధస్సు) యొక్క అత్యున్నత బిందువును జ్యోతి సృజించేట్లు చేయాలి. ఇది కఠినమైన హెచ్చరికగా తలంప వలెను. ఈ మెరుగు పర్చబడిన విధానము, సంక్షింప్తంగా పూర్తిగా చెప్పాలంటే వ్యక్తి తన స్వీయ మనస్సు యొక్క అధిరోహ స్థితి కంటే కాస్త ఉన్నత స్థితి నుండి, అత్త్యున్నత స్థితి నుండి కాక కావాల్సిన, వ్యక్తి మెదడు (మేధస్సు), యొక్క అత్యున్నత, బిందువును, నామ మాత్రంగా స్పృశించి, దిగువకు నెమ్మదిగా, ప్రాకేట్లు చూడాలి, చేయాలి. మరింత పైగా ప్రయోగింప వలసిన అవసరము లేదు."*

*<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*:

' నీ జీవితం ఇలాంటి కార్య నిర్వహణతో (ఆధ్యాత్మిక పరిశోధనతో) గడుప బడుతుంది. చాలా ముడులను ఇంకా విప్పవలసియుంది. ప్రకృతి నీ ముందు పూర్తిగా బహిరంగ మవుతుంది. మహా మహా మహుల అదృష్టమునకు కూడా, దుర్లభమైనది ఇది. అది భౌతిక రూపము పొందితే, దాని (బంధవ్యము) సంబంధము, నేను నా భౌతిక అస్థిత్వముతో, ఉన్నప్పుడు, నాతో ఉండటం, ఎలా సంభవించినదో, అలా వస్తుంది. దానిని మరింత వివరించడం నాకు ఇష్టం లేదు."

<u>30-05-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: H4 కు:

"నీవు J....కి వెళ్ళి నప్పుడు, M10 కి చెప్పుము. అతడు ప్రియ రామచంద్రను సంబోధించి, వ్రాసిన, లేఖకు, ప్రత్యుత్తరము ఏదైతో వ్రాయబడినదో, అది ఇంకా నిరీక్షింప బడుతున్నది. అతని అధ్యాత్మిక స్థితి ఇపుడు, సున్నాయే ! ప్రియ రామచంద్ర అతని ఆధ్యాత్మిక

స్థితిని, పూర్తిగా తీసి వేసాడు. ఇది అతడు చేయక పోయినా, అది దానంతట అది, సంభవించే యుండేది. ఎందుకంటే అను సంధానములు తీసి వేయ బడ్డాయి."

<u>**నన్ను ఉద్దేశించి అంతర్వాణి కొనసాగిస్తూ**:</u> "నా తరపున H4 నకు చెప్పుము. అతడు తన సోదరుణ్ణి, (రామచంద్రను) ప్రతి సాధ్యమైన మార్గములో పరీక్షించు కోమని. H4 యొక్క సంబంధము మూలముతో లేదు. దానిని నేను నిస్సందేహముగా నిర్వహిస్తూనే ఉన్నాను."

<u>భౌతిక ప్రయోజనాలకై రాత్రి కొన్ని తాయెత్తుల గూర్చి తెలిపారు:</u>

"ఎవరైనా మానసిక ఆందోళన వల్లగాని లేక అనారోగ్యముచే తపనతో ఉన్నా కానీ, లేక పీడకలలతో బాధ పడటం కానీ, లేక తెలియని కారణంతో అపస్మారకంగా, ఏడ్చే పిల్లల ఏడ్పులకు లేక బీదరికపు క్లిష్ట పరిస్థితులకు, గాని లేక నిరుద్యోగానికి గానికి కూడా, ప్రియ రామచంద్ర పేరిట తాయెత్తును, ఇవ్వ వచ్చును."

"యుద్ధ రంగములో ఎవ్వరినైనా రక్షించాలను కొన్నా లేక తల్లి గర్భం లో పిండము సురక్షితంగా ఉండాలన్నా, లేక పసిబిడ్డ, చనిపోవుటచే ప్రసవం తరువాత, వచ్చే జబ్బులకూ, పూజ్య శ్రీకృష్ణభగవానుని పేరు మీదుగా తాయెత్తును, ఇవ్వ వచ్చును. ఎవ్వరైనా తల్లికి మాటి మాటికి గర్భ శ్రావములు అవుతుంటే ఆమె తాను గర్భవతిగా ఉన్నప్పుడు ఇదియే తాయెత్తును మెడలో ధరింపవలెను, వచ్చును. ప్రసవం తరువాత ఆ తాయెత్తునే పసిబిడ్డ మెడలో ధరింప-జేయాలి."

"తాయెత్తులకై హిందీ భాషకే (మాటలకే) ప్రాముఖ్య మివ్వాలి. తాయెత్తుల విషయంలో ఒక జాగ్రాత్తను, గమనించాలి. తాయెత్తులు కాలి క్రింద పడి నలుగ రాదు. ఏదైనా నదీ ప్రవాహానికి దానిని, సమర్పిస్తే మంచిది.

ఏదైనా అంటు వ్యాధులు వస్తే నన్ను గుర్తుంచు కోవచ్చు; కాని మనస్సులో ఒకటి గుర్తుంచు కోవాలి. నా పేరు, స్వామి వివేకానందజీ తో బాటు, వెళుతుంది."

ప్రతి - తాయెత్తు, 'ఓం' అనే అక్షరంతో ప్రారంభం కావాలి. నేను ఎవ్వరికైతే అనుజ్ఞ ఇచ్చానో వారుగానీ లేక ఎవ్వరైనా నా ద్వారా అనుమతి ఇచ్చినా గాని వారు మాత్రమే వీటిని ప్రసాదించాలి. ఈ తాయెత్తులన్నీ ప్రజలకు తెలియ జేయబడాలి. ప్రజలు వాటి ప్రయోజనం పోదేట్లుగా ! 'ప్రజలు' అనడంలో నా ఉద్దేశ్యం మంచివారు మరియు దైవ భక్తులుయని. ఈ విషయంలో ఇది కూడా అవసరమైన-షరతు.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ఇప్పటి వరకూ భౌతికత్వమే ఉంది. దీనికి ఆవల ఆధ్యామిక రంగము ఉన్నది. ప్రాధమిక ఆధ్యాత్మిక విధానము మరియు ఎక్కువగా అభివృద్ధి చెందిన విధానము, ఏదైతే బ్రహ్మాండ మండలమునకు దిగువ నున్న, బిందువులన్నీ పూర్తిగా జాగృతమైనట్టి, సాధకులు, ఉపయోగిస్తారు (అవి ఇప్పటికే నీకు తెలుప బడినవి, 29-05-1945వి )

<u>31-05-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ఈ చురుకైన అవగాహన కలిగిన సాహసీ, ఏదైనా ఒకటి ఉచ్ఛరించితే చాలు, పరిశోధనా సాఫల్యత ఉంది. వెంఠనే. ఆ ఆనందాన్ని మరియూ ఈ దివ్య వరాన్ని ఎంతగా వ్యక్తం చేయగలను నేను ?! అతనికి కేంద్రీక రింపబడని వారి గూర్చి-విచారిస్తున్నాను."

"మాయ మరియు పురుషుల కలయిక కల్గిన బిందువు ఒకటి ఉన్నది. ఇది మాయ(NATURE) యొక్క అంతిమ దశ మరియు పురుష(GOD) యొక్క ఆరంభ బిందువు. ఈ రెండింటి కలయిక వలన ఒక బలాన్విత శక్తి సృజింప బడుతుంది. దానిని సుడిగుండపు దశయని పిలువ వచ్చును. దానిలో దానిలో ఉన్న బలమును దృష్టిలో పెట్టుకొని. అత్యంత బలహీన సమయంలో, అందువలన, వ్యక్తి యొక్క భావనకు ఆ సుడి గుండపు రూపులో నున్న శక్తితో స్పర్సను తెచ్చు కోవలెను. మరియు ఆ వ్యక్తి యొక్క దేహములోనికి వచ్చే దాని మార్గమును తెరువ వచ్చును. ఆ శక్తి యొక్క స్పర్స తో కూడిన భావనను తీసుకు వచ్చే టప్పుడు., సుడి గుండపు దశను, స్థితిని (నిశ్చలంగానే) భావించాలి.

అలా వ్యక్తి యొక్క వ్యవస్థ లో దాని ప్రతి ధ్వని లేకుండా చూసుకోవాలి. అయినప్పటికీ దీని అభ్యాసము ప్రతీ వారి ఉపయోగార్ధము కాదు. ఈ బిందువు వరకూ చేరిన వారు మాయ లేక ప్రకృతికి అతీతంగా వెళ్ళిన వారు మాత్రమే దీనిని అభ్యసించ వచ్చును.

ఏది ఏమైనా కొంత ప్రయోజనం ప్రతీ వారు పొంద వచ్చును. దైవత్వస్థితి (పుణ్య) మండలములో ప్రవేశించిన వ్యక్తి దీనిని చక్కగా అభ్యసింప గల్గుతాడు. ఈ అభ్యాసీకి ఒకటి లేక రెండు నిమిషాలు అర్పించ వచ్చును. ప్రియ రామచంద్ర యొక్క ఉహా శక్తి ప్రమాణమునకు నేను ఆనందిస్తున్నాను. అతనికి ప్రసాదింపకుండా నేనేమీ మిగుల్చు కోలేదు. ఏదైనా మిగిలి ఉంటే, దానిని అతనికి ఇవ్వడానికి నేను వెనుకాడను."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"మరో పరిశోధన! మన పరిధిలో సోమరితనం అనే జబ్బు పెరుగు తున్నది. ; మరియు దాని పరిష్కారం వెదుక బడలేదు. ఈ విషయం కూడా పరిష్కరింప బడవెలనని భావన ప్రియ రామచంద్ర మనస్సులో సంభ వించినది. అందుకే పరమాత్మ " అతనికి సాయం చేశాడు. మరియు ఒక ప్రయోజనకర విధానము పరిశోధింప బడినది."

<u>"ఆవిధానము:</u> ఇంతకు ముందే నేను మాయ పురుషులు కలిసే చోట ఉండే సుడిగుండపు దశ గూర్చి మాట్లాడాను. ఆ బిందువుకు కాస్త దిగువుగా భావం స్థిరంగా నిలిపి మరియు ఆ స్థూలపు స్థితి వ్యక్తి యొక్క దేహములో విస్తరిస్తున్నది మరియు సోమరితనం ఆవిరై పోతున్నది అని తలంచాలి. దీనికై గట్టి శ్రమ అవసరము. ముందు చెప్పాబోయే పరిశోధనకు ఒకటి లేక రెండు నిమిషాలు అవసర మౌతుంది. ఈ విధానము ప్రతి ఒక్కరూ ఉపయోగించు కోవచ్చును. ఎవరైతే ఈ మండలం వరకూ చేరలేదో వారు, తన భావన ఆ స్థలం యొక్క స్పర్శ కలిగి యుండి, తన శరీరంలోనికి ఆ ప్రవాహములు., శక్తి ఆకర్షిస్తున్నదని తలంపు కల్గియుండాలి. ఇదీ విధానము. సోమరితనాన్ని వదుల్చు కోవడానికే ఈప్రయత్నము. మరియు అది వచ్చినట్లైన, ఈ విధానము ప్రయోగింప వచ్చును. ఎవరిలో నైతే ఈ

సోమరితనపు జబ్బు వృద్ధి చెంది మరియు తగ్గడం లేదో, వారు ఈ విధానము నిరంతరం కొన సాగించాలి. దీనిని అభ్యసించడానికి ప్రతివారికీ అనుజ్ఞ ఉంది."

" మారుతున్న కాల ప్రభావము వలన జీవించడానికి సంఘర్షణ మరి కొంతమేరకు, ఎలా గడుస్తున్నవంటే ఈ విషయాల ప్రభావము నుండి, విముక్తు లవ్వడం చాలా కష్టంగా ఉంది. కాని వీటికి బానిస కాకుండా ఉన్నవాడే అసలైన మానవుడు. నా జీవితపు పరిస్థితుల గూర్చి తెలిసి ఉన్నవారికి, నేను ఎంతగా ఆనందముతో నేనిల్చియున్నానో అంచనా వేసు కోవచ్చును. నా మోము ఎల్లప్పుడూ (శాశ్వతంగా) చిరునగవుతోనే ఉండేది. నా పైన పడిన కష్టాలు ఎవ్వరితో పోల్చినా తక్కువేమీ కావు. విషయం యొక్క సారాంశం ఏమిటంటే నేను అన్ని పరిస్థితులలోనూ ఆనందంగా నిలద్రొక్కుకునే అలవాటును వృద్ధి చేసుకున్నాను. ఏ కష్టం వచ్చినా ప్రతీ దీ దైవం నుండియే మంచికై వచ్చినదని స్వీకరించి; అలా ఆయన సంకల్పానికి వినమ్రుడనై యుండే వాడిని. ప్రేయసి నుండి వచ్చే బహుమతి అసంతృప్తికి కారణము కారాదు. అది ప్రేమ చిహ్నానికి సమన్వయ మైనది కాదు. నా చేత ఎక్కడో ఒక సందర్భంలో పూర్వం పేర్కొన బడిన మీరాబాయి జీవిత ఘటన, ఉదాహరణ కాదా !? ఆమె తన ప్రియతముడు పూజ్య శ్రీ కృష్ణభగవానుని నుండి, పంప బడిన బహుమతియని చెప్పబడినంత మాత్రముననే, కాల కూట విషాన్నే సేవించినది."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

M1 ప్రశ్న కు జవాబు ఇస్తూ "స్నేహ చిహ్నానికి ఎవ్వరికీ మినహాయింపు లేదు. అతడు సన్నిహిత బంధువు అయినా లేక ప్రియులైనా సరే! ప్రేమ బంధమునకు పేరుయే మిత్రత్వము. సన్నిహితంగా దృష్టి కలిగి చూస్తే శతృత్వం కూడా ఓవిధమైన బంధమే ! ఒక వ్యక్తి యొక్క సమస్యను అది కూడా పరిష్కరిస్తుంది. వ్యక్తి దాని యొక్క తగిన చిహ్నాన్ని పూర్తి మేర దానిని మోసుకు వెళ్ళ గలిగితే !"

05-06-1945:

**_పూజ్యగౌరవనీయులైన గురుదేవులు_**: ప్రియ రామచంద్ర కు భవిష్యత్తులో భూకంపం గురించి దృష్టి కేంద్రీ కరించ రాదని నేను హెచ్చరిస్తున్నాను !

07-06-1945:

**_పూజ్యగౌరవనీయులైన గురుదేవులు_**:

"ఒక విషయం సామాన్యంగా ఎవరి అవగాహన కైనా అతీత మైనట్టిది. రామచంద్ర సత్సంగునకై కూర్చున్న వెంటనే అంతిమం నుండి కృపా ప్రవాహం చుట్టు ముట్టి వృత్తకారం రూపంలో వెంటనే ఆరంభ మౌతుంది. ఈ విషయం నిన్న ఆరంభ మైనది. నేడు కూడా అదియే ఉన్నది. కృపా లహరి కొనసాగు తునే ఉన్నది. రాత్రి:9:35:నిమిషములకు:

ఎవ్వరైనా ఈ దశ గూర్చి తమకు ఉన్నదని చెప్ప గలరా ? ఎవ్వరూ అనలేరు ! .....K... వద్ద పూర్తి విధ్వంసం ఆరంభమైనది."

**_పూజ్యగౌరవనీయులైన గురుదేవులు_**:

"ఈ కృపకై దేవతల రాక ఆరంభ మైనది"

08-06-1945:

**_పూజ్యగౌరవనీయులైన గురుదేవులు_**:

***"ఈ విధానంలో ఇతర వ్యక్తి యొక్క సూక్ష్మ దేహం, వ్యక్తి తన భావనలో తీసుకోవాలి; మరియు దేహపు కణములు నిలిచి ఉండేట్లు చూడాలి. భావనలోనికి తీసుకోవడం అనడంలో నా ఉద్దేశ్యం ప్రాణాహుతి ప్రసారం చేయడం జిజ్ఞాసువులో ఏమేమి నైతిక లక్షణములు శిక్షకుడు ప్రవేశ పెట్టాలను కుంటాడో అవి అతనిలో ప్రవేశ పెట్టాలి. ఇది ఏమైనప్పటికి మొదట సిట్టింగులోనే ప్రవేశ పెట్టడానికి ప్రయత్నించ రాదు. అంతరంగం నుండి, అది చేయుటకై ప్రకాశం పొందిన తరువాతనే చేయ బడాలి.***

ఈ విధానం వలన శక్తి సూటిగా సూక్ష్మ శరీరానికి వెళ్తుంది. నీలాంటి మహాత్ముడు మరలా జన్మింపడు. నీవు సహజ విధానములో వ్యాపింప జేస్తున్న ప్రభావమే నీ మహత్యానికి గుర్తు. నీవు ఇప్పుడు దివ్యశక్తులను వాటి స్వస్వరూపాలతో పూర్తిగా నిండి ఉన్నావు. ఇప్పుడు ఈ శక్తులు నిన్నిక ఎన్నడూ వీడవు. శ్రీకృష్ణ భగవానుడు మానవ దేహం ధరించి వచ్చినప్పుడు అవతరించినప్పుడు కూడా ఇదియే దశ ఉంది. భేదము ఏమిటంటే నీవు ఇప్పుడు ఈ స్థితిలో ఉన్నావు. ఆయన జన్మతహ్ "ఆ స్థితి" లో ఉన్నారు. కారణ మేమిటంటే నీ గురువుచే నీవు ఈ ప్రస్తుత స్థితికి తీసుకు రాబడ్డావు. ఆయన శ్రీకృష్ణ పరమాత్మ అప్పటి నుండి లేక పుట్టినప్పటి నుండి "ఆ స్థితి" లోనే ఉన్నారు. ఈ స్థితి భవిష్యత్తులో ఎవరికీ రాదు. మరి అంత పెద్ద అవసరమైతే తప్ప! నీ మానవ రూపము ఇప్పుడు మానవత్వపు యొక్క ఊహ మాత్రమే!

ఉదయం 9.19 గంటలకు శ్రీకృష్ణుడు ఒక ఉత్తర్వు జారీ చేసాడు, కానీ ఇంకా స్పష్టంగా లేదు.

నీ స్వీయ అధిపత్యం విలువను నిలుపుకొన డానికై నిన్ను నీవు మార్చుకోవాలి. ప్రజలు నిన్ను గౌరవించేట్లుగా నిన్ను నీవు తీర్చి దిద్దుకో. నిన్ను అగౌరవపరచడం అంటే మాలో ప్రతి ఒక్కరికీ అనగా విముక్తమైన అందరిని అగౌరవ పరచినట్లే! నిన్ను గుర్తించ లేని వారికి కొంత శిక్ష విధింప పడుతుందేమోనని నాకు భయంగా ఉంది.!? నా ఉద్దేశ్యము మానవతా ధర్మము దానిని నిర్దేశిస్తుంది. అందుకనే నేను నిన్ను నీ ప్రస్తుత హోదాకు తగినట్లుగా ఉన్న మంటున్నాను. రెండు రోజుల కిందట నుండీ దివ్య శక్తులు నీ చుట్టూ ఆవరించి ఉన్నాయి! ఇంతకు ముందే నేను చెప్పినట్లు ఇది ఆధ్యాత్మిక అభివృద్ధికి అంతము. ఆనందముగా ఉండము.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"M1 – ఇప్పుడు నా స్థాయి ఏమిటో గుర్తింప వచ్చును. ఇంతకంటే నేను ఇంక ఏమి చెప్పాలి ! "నా జీవితంలో నేను ప్రభు శ్రీ కృష్ణుని రూపును పొందాను." నేను ఇంతకంటే ఎక్కువ చెప్పాలని కోరుకోను. అది-అగౌరవమౌతుంది."

10-06-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నిర్దేశిస్తూ “అన్ని పరిశోధనలు ఇప్పటి వరకూ చేయ బడినవి. ప్రశంసనీయాలు. కాని ఇప్పుడే తీసుకు వచ్చిన పరిశోధన గూర్చి తెల్సుకొని నా హృదయం ఉప్పొంగి పోతున్నది. దీని వలన చిక్కు వీడని గ్రంధి ఉండదు. ఇటు చూడు M1, ఇది అద్భుతమైన పరిశోధన, కాని అయ్యో ఈ పద్ధతులు ప్రయోగించే వ్యక్తులెవరు ??!! సరే ఈ విషయాలు ఎలా ఉన్నవో వాటితోనే మమ్ము సంతృప్తి పడనిమ్ము ! "విధానం ఇలా ఉంది: ఏ వ్యక్తి కైతే అత్యుత్తమ, అసమాంతర శిక్షణ ఇవ్వబడాలని ఉంటుందో ఆ వ్యక్తి యొక్క అనుసంధానము తన స్వీయ హృదయంతో స్థిర పరచు కోవాలి; తన స్వీయ భావనా అనుసంధానముతో కూడిన దానిని అసలు భాండాగారములో మునక వేయించాలి. ఒకవేళ ఉన్నతర స్థితి తీసుకురావాలని ఆశిస్తే ఆవ్యక్తితో స్థిర పర్చబడిన తన స్వీయ అనుసంధానమును, తన స్వీయ హృదయంపై లాగుకుని మరియు ఆ విషయం యొక్క సూత్రం అచట అడుగు పెట్టేట్లు చేయాలి. అలా అసలు కృప యొక్క ఊట ఎవరి సూత్రము అక్కడకు తేబడిందో ఊరుతూ (స్రవిచడం) ఉంటుంది. మరియు అసలు కృప యొక్క ప్రయోజనం నిరంతరం లభ్య మౌతుంటుంది. ప్రియ రామచంద్రా, నీవు ఈ విధానాన్ని మరింత మెరుగు పరచడానికి, ప్రయత్నింపుము. "

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

" రామచంద్ర ఈ విధానమును మెరుగు పర్చాడు., మరియు అది చిన్న విషయమే – ఎచట గురుదేవుల దశ నెలకొని ఉన్నదో అక్కడ సూత్రమును స్థిర పరచి ఉంచాలి. ఇచట గురుదేవులు అంటే నేను కాదు ఎవరైతే ఈ విధానం ఉపయోగిస్తున్నారో వారని! నాకై నేనే ఈ విషయం గూర్చి ఎఱుకలో ఉన్నాను. మరియు నేను ఈ విధానం ప్రియ రామచంద్ర విషయంలో ఉపయోగించాను. అప్పుడు , అతడు నాకు వ్రాసాడు. తన దినచర్య గురుదేవులు ప్రవాహం తన హృదయంపై 24 గంటలు వస్తున్నది. ఈ చిట్ట చివరి విధానం సామాన్యంగా నిషేధింప బడాలి. ***ఈ విధానం వినియోగించే వ్యక్తి నాచేత ధృవ పరచుకోవాల్సి ఉంటుంది. అతడు మరింత***

***మెరుగు పరచాడు దీనిని. ఏదైనా పద్మములు జాగృతం చేయాలన్నా లేక కృపతో నింపబడాలన్నా తన స్వీయ భావనా ప్రవాహమును ఏ వ్యక్తి పైన అయితే ఈ విధానం ప్రయోగింప బడుతుందో ఆ వ్యక్తి యొక్క భావనా ప్రవాహంతో కలిపి , ఆ నిర్ధిష్ట మైన పద్మంపై తీసుకు రావాలి. మరియు అపుడు అతడిని అచట వదలాలి. తన స్వీయ భావన వెనుకు తీసుకు రావాలి. "***

మేము (యోగి సాధన) కొత్తగా వచ్చేవారికి కొన్ని అభ్యాసాలను సూచించాల్సిన అవసరం గురించి మా మధ్య మేము మాట్లాడుకుంటున్నాము.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నేను కూడా క్రొత్త అభ్యాసులు ఏదైనా అభ్యసించాలని కోరుకుంటున్నాను. అందుచే ప్రియ రామచంద్ర మనస్సు నుండి అత్యుత్తమ అభ్యాసము ఉద్భవించింది. అతని పై ఎంత ప్రశసలు వర్షించినా అది సరిపోకుండా మిగిలే పోతుంది. ఈ విషయాలు ప్రపంచములో జ్ఞాపకము ముంచు కోబడతాయి. మరియు ప్రజలు ఈ విషయంలో నన్ను కూడా స్మృతిలో ఉంచుకునే అవకాశము ఉంది. M2 నేను నిన్ను ఆదేశిస్తున్నాను. ఇలాంటి సమయం మరల రావడం చాలా కష్టము. ఈ కాలాన్ని నీ వెంత ఇష్టపడితే అంత సద్విని యోగం చేసుకో. నేను పెక్కు మంది అస్థిత్వాలను తీర్చిదిద్దాను.

"**విధానము**:

***హృదయం లో దివ్య జ్యోతి ఉందనే భావన ధృడంగా ఏర్పరచుకోవాలి; మరియు ఆజ్యోతిలో ఓ అంశను బ్రహ్మ రంధ్రము వరకూ పైకి లాగాలి మరియు 'ఓం' ని ఉచ్చరించాలి. మరియు చివరగా ఆ జ్యోతిని నాభి బిందువు వద్ద ఒక కుదుపు ఇస్తున్నందని భావించి 'సత్' యని ఉఛ్చరించాలి. ఇది మూడు పార్శ్వములుగా మూడు మూలల లో పునరుద్ధరించే పవిత్ర "ఓం తత్ సత్" సాధనా పద్ధతిలో మొదటి స్థాయి;."***

**చిత్రపటము:**




"రెండవ దశలో ఊహించిన హృదయంలోని దివ్యజ్యోతిని పైసాలో ¾ వ వంతుకు తగ్గించి, అప్పుడు పైకి లాగడం మరియు క్రిందకు తేవడం, పైన చెప్పిన పద్ధతి ప్రకారం విభిన్న స్థితుల వద్ద పదాలను ఉచ్చరించడం పునఃపునః (మరలమరల) చేయాలి. అపుడు దాని తృతీయ దశ వస్తుంది. అలా పద్ధతి ప్రకారం చేసిన ట్లయితే మంచి సాధకులలో అత్యుత్తమైన వారు కూడా దానిని తట్టు కోవడము చాలా కష్టము. ఈ అభ్యాస దశలో తగ్గింప బడిన దివ్య జ్యోతిని జ్యోతియనే భావన మాత్రమే ఉండేంత మేర శూన్యము చేసు కోగల్గితే మరియు పూర్వపు దశల్లో వలె పైకి తీసుకు వెళ్ళడం, క్రిందకు దింపడం ఉంటుంది. మరియు చివరకు నాల్గవ దశను వినుము. మూడవ దశలో ఊరక భావించింది. మరియు అభ్యసించినది, దివ్యజ్యోతి గూర్చి, ఏదైతే ఉన్నదో అది కూడా లేకుండా పోవాలి. ; మరియు అప్పుడు, ఏమి మిగిలి ఉంటే దానిని పైకి లాగడం మరియు క్రిందకు తేవడం అదే మార్గంలో చేయాలి. దీనిని భావనలోనికి తీసుకోవడం అనేది వదిలి వేయుము. దాని యొక్క సరియైన అవగాహన కూడా కష్టమే. మరియు ఎవరైతే యీ దశ వరకు వచ్చారో, వస్తారో వారు దానిని అసలు చేయడం ఎందుకు ! ప్రయోగంగా చేయడం అనేది వేరే సంగతి."

11-6-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"నా జీవితం శిక్షణ ఒసొంగుటలో గడుప బడింది, మరియు అదియే ఇప్పటికీ కొన సాగుతోంది. ఎవరైనా నాకు కేంద్రీ కృతం కాక పోవడ మనేది వేరే సంగతి. కాని నేను నా ఆచరణ నుండి పైదొలగ లేదు. ఇప్పుడే ఒక నివారాణో పాయం నాకు వచ్చినది. ఒకవేళ ఎవరైనా

జిజ్ఞాసువు విక్షేపం లేకుండా ఇంద్రియత్వం (కోరుకున్న) పరిత్యజింప గల్గితే ఇక అక్కడ చేయుటకు మిగిలేదేమీ ఉండదు. ప్రియ రామచందర్ను ఎంతో సూక్ష్మంగా పరిశీలిస్తే, ఇది అతనిలో దాని శిఖరంగా ఉన్నట్లు నేను కనుగొన్నాను. ఇప్పుడు దీనిని అనుకరించడం ఎట్లా ?? దీనిని చివర అసలు తనంగా చెసు కోవడం ఎలా ??? విధానము ఏ మనగా వ్యక్తి తన ఆంతరంగిక ప్రవృత్తులను నిశ్శబ్ద పరచు కోవడమే ! M2 తన స్థితిని పరిశీలించు కోవచ్చును. రామచంద్ర M2 కు తనకున్న దీనినే రాత్రంతా ప్రసారం చేసాడు. అది చాలా గొప్పా బహుమతి. అయినప్పటికీ , M2 స్థితి నిద్రాణిత దశలో ఉన్నది. దాని యొక్క రుచి మేల్కొనాలంటే చాలా సమయం పడుతుంది. నిజం చెపాలంటే, ప్రియ M2, రామచంద్ర నీపై పనిని పుర్తి చేశాడు. ఆలవర్చు కునడమే మిగిలింది. మరియు అది క్రమేణా వస్తుంది."

<u>12-06-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

"సంస్థాగత సమస్యల గూర్చి చాలా కాలం నుండి మనస్సులో ప్రతి ధ్వనిస్తున్నది. రామచంద్ర మేధస్సును (?) మరింత ప్రశంస వర్షింప బడాలి. అతడు సూత్రమును గ్రహించాడు. అతని ధృక్పధం రీత్యా పరిశోధన ప్రభావం లోనికి వచ్చినది. ఒక కుటుంబంలో, నా ఉద్దేశ్యం విద్యావంతులు, సంస్కారములు, కల్గిన దానిలో ఏవైనా చిన్న చిన్న విభేదాలు ఉండ వచ్చును. కాని చివర్లో, ఎప్పుడు సందర్భం అవసర మౌతుందో, అందరూ ఒకటిగా కలిసి పోతారు. ఎందుకంటే వారు అంతరంగంగా, రక్త బాంధవ్యముతో అల్లిక చేయబడి ఉంటారు. కలిసి పోతారు. ఇక్కడ విషయం కూడా ఇలాగే ఉంటుంది. ప్రజల్లో ఏదైనా విభిన్న అభిప్రాయాలు ఉండ వచ్చును. అది సరియైన నిర్ణయానికి రావడానికి ఆవశ్యకమే ! కాని చివరకు అందరూ ఐక్యమత్యానికి, రావాలి. ప్రతి ఇతర ప్రాణాహుతి కంటే ఓ తరహాకు చెందిన ప్రాణాహుతి ప్రవాహం ప్రతి వారి గుండా ప్రవహించాలి. మరియు అది సౌశీల్యము లో ఒక అంశముగా రూపొందాలి. ఇప్పుడు అది ఏమిటి ? ఇది అనుభవ రీత్యానే సమాచారముగా ఇవ్వ బడుతుంది."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

“పెక్కు పరిశోధనలు రూపొందుటకు వచ్చినవి ; మరియు ఈ పద్ధతి ఇంకా కొన సాగుతూ ఉన్నది.  అయ్యో అయినప్పటికీ, ఎవ్వరూ వాటిని అభ్యాసానికి పెట్టడం లేదు. ఎవ్వరూ ఆధ్యాత్మిక మరియు నైతిక రోగాలాను., తొలగించు కోవడానికి,  ప్రయత్నించడంలేదు. ఉదాహరణకు సోమరితనం పోవడానికై ఇవ్వబడిన నివారణోపాయం, ఎవరైనా అభ్యసించినా నామ మాత్రంగా విధి నిర్వహణవలె చేస్తున్నారు. ధృడ ప్రయత్నం ఎన్నడూ చేయ బడటం లేదు. ఈ విషయంలో ప్రియ రామచంద్ర ఉదాహరణ పేర్కొన్నా లేక అతణ్ణి సాధించినా అది సరియైనది కాదు. ఎందుకంటే అతడు సర్వశక్తులతో ఊర్ధ్వగామియై మిగిలి ఉన్నాడు. ఇది తప్పక అతని దేహము మరియు మోమును, ప్రభావితం చేస్తుంది. అతడు అంత ఊర్ధ్వోన్ముఖుడు అగుట నేను కోరుకోను. మరియు తరచుగా అతణ్ణి నేను క్రిందకు దించ వలసి వస్తుంది. అతనిలోని సోమరి తనానినికి కారణము., ఇదియే ఊర్ధ్వోన్ముఖుడుగా ఊండుటయే ! కాని ఇతరుల విషయంలో ఈ స్థితి వృద్ధి కాలేదు. అందుచే వారు ఆ స్థితి అభ్యసించడం అవసరము. ఇటు చూడండి, అతడు సోమరితనాన్ని తొలగించుటకై మరొక విధానం కనుగొన్నాడు, అది సులభము మరియు ప్రతివారు అభ్యసించ గలిగేది. అది ఇలా ఉంటుంది. ప్రతి వారి వెనుక ఉన్నటు వంటి, ప్రత్యేక శక్తి ద్వారా, వ్యక్తి తన స్వీయ మోముపై ప్రాణాహుతిని ప్రసరింపజేయాలి. కనులు సంరంక్షింప బడవలెను. మరియు ఆ నిర్ధిష్ట శక్తి మోముకి కృపా స్థితిని తీసుకు వస్తున్నదని భావనను తీసుకోవాలి. ఇది ప్రయో జనాన్ని కొని తెస్తుంది."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

"నేను ప్రతి వారికీ చెప్తున్నాను, ఇంకా చెప్పాలంటే దుందుభి మ్రోగిస్తున్నాను. ప్రతి సాధకుడు మొట్ట మొదట్నుండే తన నైతిక ప్రవర్తనను సంరంక్షించు కోవడానికి, ప్రయత్నించాలి.  ఇతరులు భరించలేని దానిని వ్యక్తి ఉచ్ఛరింపరాదు. ఇతరులకు అయిష్టత కల్గేది చేయ రాదు. ఈ రెండింటినీ జాగ్రత్తగా మనస్సులో పెట్టుకొని వ్యక్తి తన  ప్రవర్తన అభివృద్ధి చేసుకోవాలి. ఇవి ప్రాధమిక సూత్రములు.  ప్రజలు వీటిని పట్టించు కొనరు. నేను సౌశీల్యతకు ఇచ్చిన ప్రాముఖ్యతను ఆధ్యాత్మికతకు ఇవ్వను. ఎవ్వరూ తమ ఆంతరంగిక ప్రవృత్తులను

నిశ్శబ్ద పరచుటకు ప్రయత్నించుట లేదు. ఒకవేళ ఎవరేని తన చేరికను "స్థిర మూలము" వరకుకు, తీర్చిదిద్ది కొనియు, నైతిక బలహీనత మిగిల్చి కొన్నచో నేను అతడు అస్సలు ఆధ్యాత్మిక సారమును పొందలేదని అంటాను. ఎప్పుడు మానవునిలో ఉన్న ప్రతీదీ మితత్వమునకు వచ్చి మరియూ అదియే అచరింప బడుతుందో అప్పుడు పరిపూర్ణ సౌశీల్యత ఉంటుంది. ఇదికూడా శూన్యము, చేయబడితే, దానితో పోల్చ దగ్గది ఏదీ ఉండదు. ఇది వ్యక్తికి కష్ట సాధ్యమే కాని దాని అర్ధము సాహసింప వలదని కాదు. ఇవి ప్రాణాహుతి ద్వారా సృజింప బడవచ్చును కూడా ! "

13- 06- 45

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: -M1-కై::

"M2 విషయంలో ఒక్క నిముషములోనే ఇప్పుడు. అతని బ్రహ్మాండ మండల స్థితిని పరిపూర్ణ దశకు తీసుకు రమ్మని ప్రియ రామచంద్రకు కఠిన ఆదేశము ఇద్దామని నాకు అంతరంగములో బలమైన అనుభూతి కలిగినది. అందువల్ల అదియే జరిగినది. దైవం అతణ్ణి దీవించుగాక! M2 ప్రతి నెల తన దినచర్యని పంపిస్తూ ఉండాలి."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: M1-కై:

"నా రహస్యము లేవీ రామచంద్రకు తెలియకుండా మర్మముగా లేవు. ఇప్పుడే నేను అతడి ని ప్రక్కకు పిలిచి అతని జీర్ణ వ్యవస్థను కొంత మేర సరిచేద్దా మని అనుకున్నాను. నేను అతడికి ఏమి చేశానో , అతని అవగాహనకు అది వచ్చినది. నేను అతడికి ఏమిచేసానో అది మాటల్లో వర్ణించుట అసాధ్యము."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నిజమైన మార్గము 'సులభ మార్గము – సహజ మార్గము నామ కరణం ఎందుకో వ్యక్తీక రించడానికి అంతమంచిగా ఉన్నట్లు అనిపించుట లేదు. "

14 - 06 -45:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ప్రియ రామచంద్ర మనస్సు పై ఒత్తిడిని అదుపు చేయుటకై, నేను అతని కేమేమి, పనులు అప్పగించ బడినవో, అవి వాటంతటవే స్వీయ ఛాలకముగా పూర్తి అయ్యే ఉపాయం నేను ఆచరిస్తున్నాను. ఇది ఏది ఏమైనా, అతడు వాటి నొకటొకటిగా తీసుకోవలదని అర్థము కాదు.

15-06-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

మూడు నెలల పాటు ఏ విధమైన పూజలోనూ M2 ప్రమేయం పెట్టు కోరాదని ఆదేశింప బడాలి. మరియు అతడు దానికి బదులుగా త్వరిత విరామాల్లో తన స్థితుల గూర్చి వ్రాస్తుండాలి. (ప్రియ రామచంద్ర)

[M2 ఒక అడ్వకేటు, ఆయన శ్రీ రామచంద్ర మిషను, షాజహానుపూరు, యొక్క రాజ్యాంగము, మరియు బైలాస్ మరి కొందరితో కలిసి రూపొందించాడు.]

17-06-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: ఉదయం 10.00 గంటలు

నేను M1 ను ఇంకా చురుకుగా చేసినాను. అతని శక్తి వృద్ధి చేయబడింది. ఎవరితో అయితే అతడు  ఉత్సాహముతో ఉంటాడో , అప్పుడు ఆ వ్యక్తి పై ఆ ఉత్సాహ ప్రభావము తక్షణమే ఉంటుంది. నేను అతడి ఆనందాన్ని నిల్పి ఉంచాలి.  అతడు శక్తులు పొందుతూ ఉండ వచ్చును."

"I2 యొక్క యాత్రా ప్రాంతము పరబ్రహ్మాండ మండలము మరియు ఇది ఇప్పుడే చేయబడినది. సత్వరముగా పరిపూర్ణత చేకూర్చాల్సిన అవసరము అవశ్యకత వస్తున్నది."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు లాలాజీ మహరాజ్:***

"ఇది దైవాదేశము. అది మూడు రోజుల క్రితమే ఆరంభ మైనది. అప్పటి నుండి, నేను నీ నుండి స్వీయ ఛాలకముగా కార్యమును తీసుకుంటాను. చాలా ఉధృతంగా ఆరంభమైన కార్య వేగము, తగ్గింపవలెను. ఎందుకంటే అది నీ హృదయానికి ఇబ్బంది కలుగ చేస్తుంది. మరియు నీ బలహీనతకు అది భారమైనట్టిది.

19-06-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** శిక్షణా-పద్ధతులు:

1."అలాంటి కఠిన (శ్రమకరమైన విధానపు ఆధ్యాత్మిక శిక్షణను పొందుటకు సంసిద్ధులయ్యే ధైర్యము ఎవరికైన ఉన్నదా? అవసరమైన షరతులు ఏవంటే 25 సంవత్సురములు) బ్రహ్మంచర్యము కఠినంగా పాటించాలి. మరియు ధృడ శరీరము వృద్ధి చెందించు కోవాలి. అప్పుడు వ్యక్తి గృహస్థునిగా జీవితం గడపాలి. సంతానం పొందిన పిదప, భార్యా భర్తల బాంధవ్యము కొంతకాలము, ప్రామాణిక గ్రంధాల నియమాలకు తగ్గట్లు నిర్వహింపబడవలెను. ఈ కాలములో కూడ అభ్యాసాలు మరియు ధ్యానము మొదలగునవి కొనసాగించాలి. కాని ఆరోగ్యం (భౌతిక, మానసిక) ప్రతి మెట్టులోనూ సంరక్షింప బడాలి. 40 సంవత్సరలు వరకు దివ్య సాన్నిధ్యపు, విజ్ఞాన శాస్త్రము, మరియు వ్యవస్థ లో నిపుణిడిగా అగుటకై, అధిక కృషి సల్పాలి. 41 వ సంవత్సరపు ప్రారంభములో గృహస్థునిగా పరి త్యాగము చేసి మార్గదర్శి చెంతనే నివసించడం, ఆరంభించాలి. మరియు ఈ బాంధవ్యము. తప్ప మరేదీ నిలిచి ఉండ రాదు. నేను అనుకున్న విధంగా ఇప్పుడు ప్రియ రామచంద్ర కనుగొన్నట్టి, మరియు తలచినట్టి, శిక్షణ ప్రారంభము కావాలి.

**ఆ పద్ధతి ఇది** : "వ్యక్తి తనలోని ప్రతి యొక గ్రంధిమీద పూర్తి బలంతో పనిచేసి అనంతత్వంలోని శక్తి ఆయా గ్రంధుల్లోని కణ కణంలోను నిండిపోయేట్లు చూడవలెను. దానికి అనేక సంవత్సరాలు పడుతుంది. అణువణువు వేర్వేరుగా తీసుకొని పూర్తిగా శుద్ధి చేయవలెను. ఇదేపని ప్రతి గ్రంధి (లేక చక్రము)లోనూ చేయవలెను. పిండ స్థానంలోని చక్రాలన్నీ శుద్ధి అయిన తర్వాత

బ్రహ్మాండ పరిధిలోని చక్రాల విషయం చేపట్టవలెను. తరువాత పర బ్రహ్మాండమండలం చేరి పై విధంగానే ప్రతి బిందువును శుద్ధిచేయవలెను. ఈ స్థితి కూడ పూర్తిఅయిన తర్వాత శరీరంలోని అణువణువును తీసుకొని ప్రతి చోట పై చెప్పినంత శ్రమను పడవలసి వున్నది. శరీరపు కణాలన్నీ శుద్ధి చేయబడిన తర్వాత, వాటిలో ఒకేవిధమైన వైఖరిని ఏర్పరచవలెను. అంటే ఆ పాదమస్తకము అవన్నీ ఒకే వైఖరిని ప్రదర్శించవలెను. ఇది పూర్తి అయిన తర్వాత అనంతత్వము (Ultimate)తో దీనిని పూర్తిగా అనుసంధిం చవలెను. ఒకరి జీవితంలో ఈ పద్ధతి అనుసరిస్తే, జీవిత కాలమంతా ఒకే ఒక వ్యక్తి ని తయారుచేయడానికి వీలుపడుతుంది. కాని ఆ విధముగా తయారైన వ్యక్తికి సమానులెవరూ వుండరు.

ఇప్పుడు నేను అనుసరించిన పద్ధతి వినుము. నేను నా జీవిత కాలంలో నిన్ను పరిపూర్ణుని చేసినాను. అయితే పైన నేను చెప్పిన పద్ధతిని అనుసరించ లేకపోయినాను. నిన్ను అత్యున్నత దశకు తీసుకొని పోయిన తర్వాత, నేను నా శరీరాన్ని వదలి, మరల నిన్నే ఆశ్రయించి, నీపై నా ప్రయోగాన్ని కొనసాగించినాను. దాని ప్రభావము నీలో కనిపించేది. అవసరమేర్పడినప్పుడు, పని తొందర కలిగినప్పుడు, నిన్ను దక్షిణ భారతాన్ని సందర్శించమని చెప్పినప్పుడు, నేను నీలోని కణ కణంలోనుండి వచ్చిపోయే విధంగా ఈ పద్ధతిని ఉపయోగించినాను. ఈ పద్దతిన నీవు పూర్తిగా పరిపూర్ణుడవై నావు. ఈ పని మొత్తం ఒక్క క్షణంలో చేయవచ్చును. కాని దీనికి అవసరమైన భగవత్ కృప ఎవరిలోనూ వున్నట్లు కనిపించదు. నిశితంగా చూస్తే మానవ శరీరంలోని ప్రతి అణువులోను అసమాన్యమైన శక్తి వున్నది.

కాని దీని కంటే మరింత ఉత్తమ విధానం మరొకటి ఉంది. ఆ విధానములో శిక్షణ పొందే వ్యక్తికి 'అంతిమ సత్యం' (అనంతత్వము) తో ఒక కుదుపును ఇవ్వ బడేట్లు చేయ వచ్చును. కాని ఆ కుదుపు ప్రతివారి చేతనూ సహింప బడగల్గేది కాదు. నేను ఇది కూడా చేశాను. కాని నేను దీనిని ఆచరణకు కఠినంగా నిషేధిస్తున్నాను."

23-06-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"సాయంత్రం సమయాన ప్రియ రామచంద్ర తన నిశ్చల స్థితిని గూర్చి, పేర్కొన్నాడు. మరియు ప్రియ M1 దానిని గూర్చి ఇష్టత పెంచుకున్నాడు. అతడు దాని గూర్చి ప్రయత్నింప వచ్చును. ఆ విధానంలో ప్రక్కని సర్వవేళలా పరిశీలించడంలో ఉంటుంది. ప్రకృతి యొక్క సరళత మరియు సౌరభము. ప్రకృతి యొక్క ఏకత్వపు అంచనాను రూపొందించు కొని దానిని శాశ్వతంగా దృష్టిలో ఉంచు కోవాలి. అదియే దశ అంతరంగములో మరియు బాహ్యములో ఆవృతమైనట్లుగా నెలపై ఉన్నట్లుగా, భావించాలి. వ్యక్తి సర్వకాలమూ ఇదే తలంపుతో ఉండాలి. కాని ఈ అత్యుత్తమ సౌశీల్యము, బలంచే పొందేది కాదు. దైవ కృప ప్రసాదింప బడక పోతే సాధ్యమయ్యేది కాదు. (పర్షియను కవిత). 'ధృవ' స్థితికి అతీతంగా వెళ్ళిన వారికే నేను ఇది అభ్యసింపుటకు అనుజ్ఞ ఇస్తున్నాను. ఈ విధానము ప్రియ రామచంద్ర చే కనుగొన బడినది, మరియు ఇది పరిపూర్ణంగా ఖచ్చిత మైనది. భేదమేమంటే అతడు ఒక్క విషయంతోనే ముందుకు సాగి పోయాడు. దానిని వెనుకనే వదిలి వేయాల్సి వచ్చే సమయం సాధించే వరకూ అతడు ఎన్నడూ దానిని వదల లేదు. సర్వమూ దాని వలలనే సాధింప బడింది. ఎవరికైతే దానిని గూర్చి ఇష్టత ఉన్నదో వారు దానిని అభ్యసింప వచ్చును. నేను ఈ విషయాన్నే అనగా సంపూర్ణ-శరణాగతిని స్వీకరించుటను, నిషేధింపను. ప్రయోజనం ఏమిటంటే లక్ష్యము చేరబడవలెను – ఏ విధంగా ప్రాప్తించి నప్పటికినీ. రెండు విధానములు సరియైనవే!"

25-06-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ప్రియ రామచంద్ర ఆధ్యాత్మిక విధానము నుండి భావోద్రేకమును పూర్తిగా తీసివేశాడు. అతని ప్రాణాహుతిని నివురు గప్పిన నిప్పువేడిమి తో లేక వేడిఇసుకతో పోల్చవచ్చును. అతనిచే ప్రవేశ పెట్ట బడిన ఇది ఏకైక మైనది. అధ్యాత్మిక అభివృద్ధికి భావోద్వేగం అవసరంగా నిలిచి ఉండనక్కర లేదు. అయినప్పటికీ అతని ప్రాణాహుతి నుండి తగినంత ప్రయోజనం

పొందిన వారి వల్లనే, శిక్షణ ప్రవేశ పెట్టడము సాధ్యమౌతుంది., సందేహంలేదు. శిక్షణను స్వీకరించే వ్యక్తి లోనికి ఆరంభము నుండియే 'అంతిమ సత్యము' దశ పరుగు లిడుతుంది. ఇప్పుడే నేను అతని ప్రాణాహుతిని పరిశీలిస్తూ ఉన్నాను. అందులో పరిపూర్ణ పవిత్రత మరియు క్షణకాల దర్శనముగా 'అంతిమ సత్యము' దశ బాగా ఉన్నది.

ఇప్పుడు కూతలు, ఏడ్పులు ముగింపు దశకు వచ్చాయి. ఉద్రేక, ఉద్వేగ భావాలు సాధింప లేనిది, సౌశీల్యము వలన, ప్రాప్తిస్తుంది. ప్రియ రామచంద్రలో ఉన్న అంతర్గత ప్రజ్ఞ వలన నాదశ అచట ఉంటుంది. ఈ విధానపు శిక్షణ మాటల్లో వర్ణింప జాలము. కాని అవసరమైనప్పుడు., అవగాహనకు తీసుకు రాబడుతుంది."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: "అంతిమ ప్రయోజనం ఏమిటో దానినే ప్రారంభం నుండి, స్వీకరించడం కంటే ఉత్తమ మైన విధానం ఉండదు."

19-07-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

“H4 యొక్క పిండ మండలము పరిపూర్ణం చేయ బడినది. మరియు అతడు మూడు రోజుల్లో, నా ఆశల మేరకు సంసిద్ధుడిని చేయబడవలెనని ఆదేశ మిచ్చినాను నేను. అయినప్పటికీ కాలం అతనికి అనుజ్ఞ ఈయ లేదు. అందుచే అతనికై ఆశించినది మరల వాయిదా వేయ బడినది. పిండ మండలము పరిపూర్ణం కాక ముందే అతడు K... కు వెళ్ళి యున్నట్లైతే, ఈ అనుభూతి ప్రవృత్తి అచట నుండియే తెచ్చినట్లుగా అతడు ఆలోచించి యుండరాదు. అతడి కంటే మెరుగైన వారు కూడా వ్యతిరేకులుగా ఉండుట అనుభవంగా ఉన్నది. కొంత సమయం గడువు నిమ్ము."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: M6-కీ:

“నీవు నీ జీవితంలో పెద్ద భాగం వృధా చేసావు. అయినప్పటికీ ఎవరైతే ఉదయం దారి తప్పి, సాయంత్రానికి ఇంటికి చేరుతారో, అతడు కోల్పోయినట్లుగా తలంప రాదు. నీవు ఎవరితో

అయితే కొద్ది కాలం పాటు నివసించావో ఆగౌరవనీయులైన పెద్ద మనిషి S4, మోక్షాన్ని కూడా పొందలేదు. ఈ ప్రపంచంలో కళంకం పొంద కుండా జీవించడం కష్టం. తన ఉద్వేగ సంబంధమును 'ఆ' వైపునకు కేంద్రీకరించిన వాడే అసలైన మానవుడు! నా భౌతిక ఆధ్యాత్మిక దేహత్యాగం తరువాత అంధకారము, గందరగోళపు సమయం అనుసరించినది; కాని కొద్దిమంది ఇంకా ఉన్నారు. నన్ను ఒంటరి వాడిని చేయని వారు, వారి ధైర్యము ప్రశంస నీయము. మీ మొగ్గు ఆ వైపునకు కేంద్రీకరించండి. మరియు పనికి అంకితం అవ్వండి. గడచిన కాలం తిరిగి రాదు. ప్రియ రామచంద్ర కంటే ఉత్తముడైన మిత్రుడు, లేక బంధువును మీరు కనుగొనలేరు. అతడు సర్వమూ నాకు సమర్పించాడు.; మరియు నేను అతనికి ప్రసాదింప కుండా ఏమీ ఉంచలేదు. దైవానికి మాత్రమే అతని దశ తెలుసు. తమ వారసత్వ ప్రాతి నిధ్యాన్ని అతనికి ఒసంగిన ఆ గౌరవనీయులైన పెద్ద లందరి గూర్చి నీకు తెలియదు. పెద్దలందరి కృపా దృష్టి మరియు ఆశలు అతని పైననే ఉన్నాయి. ఈ కాలం మరల మరలా రాదు; ఈ దశ ఎక్కువ కాలం వృద్ధి చెంది ఉంటుందని ఆశింప వీలుకాదు. అందుచే నీ హృదయాన్ని నింపుటకై అవకాశం సద్వినియోగం పరచుకో !"

***[21-07-1945 న శ్రీ రామచంద్ర మిషను, షాజహానుపూరు, ఉత్తర్ ప్రదేశ్, సొసైటీ రిజిస్ట్రేషను యాక్టు క్రింద, బరైలీ వద్ద నున్న , అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫీసు, వద్ద రిజిష్టరు చేయ బడినది]***

23-07-1945:

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

నీ గురించి శ్రీకృష్ణ భగవానుని తో మాట్లాడి ఉన్నాను. ఆయనకు నీ పై చాల మంచి అభిప్రాయం కలిగింది. కానీ విచారకర విషయం ఏమిటంటే నీవు  ఏ మార్గంలో ముందుకు దూసుకుపోతున్నా  దానిని మీలోదాదాపు అందరూ నిన్ను సరిగ్గా అనుసరించడం లేదు. వారు తమ స్వంత కథలు చెపుతూ తీరుబడి లేక ఉన్నారు. బాగా గమనించిన తర్వాత గానీ వాతావరణానికి సంబంధించిన శక్తులు ఎవ్వరికి ఇవ్వకు. నీవు ఒకసారి కనుక వాతావరణంతో ఎవరికైనా అనుసంధానం కలిగిస్తే ఈ అనుసంధానాన్ని అపరిమిత మైన  శక్తులు కలిగి ఉన్న

నీవు తప్ప మరెవరూ  అనుసంధానాన్ని ఖండించలేరు. యొక్క ఐక్యతను మరియు విడిపోవుటను యొక్క అదుపు కలిగి ఉండే వ్యక్తివస్తారో లేదో ఎవరికి తెలుసు? నీవెప్పుడూ ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి. ప్రకృతికి అవసరము లేని విషయాలలో జోక్యం చేసుకుంటే అది అమర్యాదకరం. చౌకగా సంపాదించడం చౌకగా పోతుంది. నేను సామాన్యంగా ఇచ్చే ప్రాణాహుతి గురించి కాకుండా నీవు ప్రత్యేకంగా ఇచ్చే దాని గురించి నేను చెప్తున్నాను.

నేను వేసిన ప్రశ్నకు సమాధానంగా పూజ్య స్వామిజీ వివరణ ఇస్తూ “కష్టము ఏమిటంటే నీ దృక్పథాన్ని ఇష్టతను మేము తిరస్కరింప లేము. నీ  దృక్పథానికి అంటి పెట్టుకొనడంలో నీ వెన్నడూ తప్పు చేయడం లేదని నేను హామీ ఇచ్చాను. వీటన్నింటికీ మా హృదయాలలో అనుసంధానము ఉన్నది మరియు మా నుండి పూర్తి మార్గదర్శకత్వము కూడ ఉన్నది. ఈ సూచనలు నీకు మాత్రమే కాక రాబోయే తర తరాలకు కూడా చెందినట్టివి.”

<u>04-08-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*:**

"ప్రియ రామచంద్ర ఇప్పుడు చేసినది, రక్తార్పణం చేసే వేట కుక్కల సిద్ధాంతానికి చెందినది. కణములలో ఉన్న ఆధ్యాత్మిక అణువులను, అధ్యామిక ఉధృతిని ఆడ్డుకొనే ఇతర పదార్థాలను, మ్రింగి వేసేటంతటి పదునును కలుగ చేయడంలోనూ అలా ఆధ్యాత్మిక భూతమును తేజోవంతమును చేయడంలోనూ, ఉన్నది,  ఈవిధానం. ఇది చాలా మంచి పద్ధతి మరియు ఆధ్యాత్మికతలో ప్రత్యేకించి నట్టిది. ప్రతి బిందువు వద్ద దానిని విడిగా, ప్రభావితంగా పెట్టవచ్చును. ఈ ప్రభావ పూరిత ఆయుధం వల్ల ప్రతి చక్రము, సరి చేయబడుతుంది ఇది పూర్తిగా స్వీయ ఛాలకమైన కార్యము. ఈ విధానములో వ్యక్తి తన సంకల్పము, లేక ఆధ్యాత్మిక శక్తి ద్వారా తన తలంపు యొక్క కణాలను ప్రవేశ పెట్టి, అవి అడ్డువచ్చే విషయాలను తొలగించవ్రేయడమో లేక లోపాలను తమలోనికి తీసుకునే సామర్థ్యాన్ని పొందగలిగేట్లు చేయాలి. వ్యవస్థలలో  లేక కణములలో ప్రవేశ పెట్టే ఆలోచనా కణములు, అంత మేర సామర్థ్యం కలిగి యుండేట్లుగా ఉండాలి. లోపాలను లేక అడ్డంకి అంశాలులను, తమలోనికి తీసుకోవడం

వలన తమను తాము రూపం కోల్పోయేట్లు కాకుండా ఉండేంత ఉన్నత శక్తిగల అణువులను అప్పుడప్పుడు బలపూరితములను చేయడంగాని లేక మాటిమాటికి వాటిని బలపచర్చ వలసిన అవసరంలేనంత పదునుగా మొట్టమొదటిగా ప్రవేశ పెట్టడం చేస్తే ఇంకా ఉత్తమం. నేను ఏమైన అప్పుడప్పుడు బలం పెంపొందించే విధానమే ఉత్తమమని తలుస్తున్నాను.!"

15-08-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"సాధనా ప్రారంభ దినం నుండీ, మాయ నుండి, విడివడుటకు ఏదైనా ఒక విధానం కనుగొనవలెనని, ప్రియ రామచందర్ చాలా ఆతురతతో ఉన్నాడు. తన చేరిక మేర అతడు ఎంతో ఈదులాడాడు. చివరకు సర్వారాధకుడు అతనికి సహాయం చేశాడు మరియు సమస్య పరిష్కరిపబడింది. ఇది ఈ నాటి వరకూ పరిష్కరింప బడనట్టిది. ఈ పరిశోధన ఇతని పేరు మీదుగా, ఉండి పోతుంది. ఋషి పెద్దలు  పెక్కు విభిన్న బిందువుల వద్ద ధ్యానం మరియు ఏకాగ్ర విధానాలను ఉపదేశించారు. కాని ఎవ్వరూ ఈ లక్ష్యాన్ని ఛేదింప లేదు. సామాన్యంగా జనులచే హేయంగా తలంప బడినట్టిదియు, మహర్షుల, జిజ్ఞాసువుల నేత్రాల అన్వేషణకు, విలువ లేనిదిగా, వదల బడినట్టి దానిలో ప్రతీదీ ఉన్నది. ఆ విధానం ఇలా ఉన్నది. ఏదో ఒక బిందువును కుడి పాదపు బొటన వ్రేలిలో స్థిర పరచుకొని, దాని పై దృష్టిని నిలిపి ధ్యానించాలి. దైవం సర్వజ్ఞాని మరియు సర్వవ్యాపకుడు. ఈ దశ అక్కడ నిత్యమై ఉండాలి. సంపూర్ణ మహాప్రళయ సమయంలో కూడా, అది (THAT - తత్) ఇప్పుడు ఎలా ఉన్నదో అలా పరివేష్టించి ఉంటుంది. సృష్ట్యాది కాలము వచ్చి నప్పుడు, అందులో సరైన సమయములో స్వరూపాలు రూపొందినవి. మానవునిలో వ్యాపించిన దైవపు విధానం ఒక వింతైన మార్గంలో సంభవించినది, అవగాహనకు కష్ట మైనట్టిదియును అది.  అవగాహన కోసం మెదడునే 'అసలు అంతిమ సత్యం' అని భావింప వచ్చును. అచటి నుండియే తేజం లేక శక్తి పూర్తి జీవిపై కేంద్రీకరింప బడినది. దాని అంచులేక ముగింపు నిజ మార్గంలో చెప్పాలంటే, ఊహాతీతము, ఎందుకంటే అది అపరిమితమైనది. అర్థం చేసుకోవడానికి మరియు వింతమార్గంలో

మానవప్రాణిలో నివసించిన విధానంలో అది పాదపు చిట్టచివరి అంచులో (THAT - తత్) దాని చివరి ముగింపు ఉన్నదని చెప్ప వచ్చును. మరియు రహస్య మైనది ఏమంటే ***శరీరంలోని ఈ పాదపు బొటన వ్రేలికి (శిరోపరి భాగములో) అత్యున్నత మైన భాగము ఒకే ఒక్కటియై ఉన్నది, మేధస్సు కలుషితానికి అతీతంగా. అందుచే ఈ బిందువుపై కేంద్రీ కృత దృష్టి పెట్టడమంటే, వ్యక్తి తన ఆది బిందువుపై ఏకీకృత మైనట్లే ! మరియు ఈ సాధన వాంఛా ఫలమును ప్రాప్తింప జేస్తుంది. అదియే సమస్యా పరిష్కారానికి ఆరంభం. ఎవరైతే తమ పాదాలపై తమకై తాము సాంప్ర దాయ బద్ధులై చెల్లా చెదురై పోయారో, వారు ఈ సాధన చేయవలెనని నేను ఆదేశిస్తున్నాను. వాంఛా ఫలప్రాప్తి అవగాహన చేసుకున్న వారు ఆశ్చర్యపోతారు***. కాని సామాన్యంగా సంఘము దీనిని ప్రశంసింపలేదు. ఎందుకంటే ఇది వారి అవగాహనకు అతీత మైనది. ఎందుకంటే ఇది వారు చదివిన, నేర్చిన సర్వనియమాలకు, సూత్రాలకు అతీతమైనట్టిది. ప్రియ M1 ఈ విషయానికి విలువ కట్టలేము. నిజం చెప్పాలంటే రామచంద్ర అసలి-యత్ యదార్థమును (REALITY - Threadbare) ను వ్యక్తం చేసాడు. M2 దీనికి దృష్టి పెట్టి తన తన స్థితి గూర్చి, వ్రాయాలి. నేను ఇంతకు ముందు, విధించిన మూడు నెలల పాటు సాధన, పూజల నిషేధాన్ని రద్దు చేస్తున్నాను. దీని యొక్క నకలు (కాపీని) ఉన్నదున్నట్లుగా M2 కి పంపాలి. ఎవరైనా ఈ సాధన ఆరంభించాలంటే వ్యక్తి తన మార్గదర్శిని, సంప్రదించాలి. ఎందుకంటే సర్వమూ అతడు అత్యుత్తమంగా అవగాహన చేసుకొని ఉంటాడు."

<u>17-08-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"నేను ఇప్పుడు ప్రముఖంగా చెప్ప దలచు కొన్నది ఏమిటంటే సంస్థ ఇప్పుడు ఒక నమోదయినట్టి నిర్వహణాలయము; ఇప్పుడు అది నిర్వహణను ఆరంభించాలి. ఎవరైతే యువకులో మరియు మంచి పనిచేయుటకు సమర్థులో వారు ఎంపిక చేయబడాలి. ఒక ఆధ్యాత్మిక సంస్థలో వయస్సును గూర్చి తలంపవలసిన అవసరము లేదు. ఎవరెవరు కార్యాన్ని నిర్వహింప గలరో వారికి ఆ పనిని అప్పగించాలి. మరియు కుప్పిగంతులు

వేయకుండా దానిని నిర్వర్తించాలి. మీలో మీరు పనిని విభజించుకోండి మరియు మీరందరూ నియమాలకు కట్టుబడి యుండాలి. అయినప్పటికీ మీరు ప్రతీ కార్యంలోనూ ఒకరి కొకరు సాయం చేసుకోవాలి. ఎవ్వరి పనైనా మందగించినట్లు నీవు గమనిస్తే ఆ పనిని నీవే అతని తరపున ఆరంభింపుము. ఎవరికైతే ఎక్కువకాలం వీలుకుదురుతుందో, వారు ఎక్కువ పని చేయాలి. పరస్పర ప్రేమతో మెలగాలి. ఎక్కువ తక్కువ యనే ప్రశ్న యుండ రాదు. దీనికి నా ఉదాహరణ నుండి గ్రహించండి. నా సంస్థలో వాదోప వాదనలు నేను సమ్మతింపను. అలాగే అల్ప విషయాలకై, హృదయ వేదనలనూ నేను సమ్మతింపను. ఈ పని అంతానాదే ! అందరూ దీనిని చేయండి. దానిని అలాగే స్వీకరించండి. ఏదైనా చర్చా మీమాంశ వచ్చినట్లయితే, నన్ను సంప్రదించాలి., మరియు నా ఆదేశమే ఆ విషయంలో అంతిమ తీర్పు."

19-08-1945:

(శ్రీ కృష్ణా ష్టమి: శ్రీ కృష్ణ భగవానుని పుట్టిన రోజు)

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

***"ఇప్పటినుండి, ప్రతి సంవత్సరమూ, శ్రీకృష్ణ జన్మాష్టమి, ఉత్సవములు, మొదటి రోజున ఉపవాస దీక్షతో జరుప బడుతుందని ప్రతీవారికీ లేఖలు, పంపించబడాలి. పగలు మాత్రం ఒక్కసారి తేలిక పాటి ఆహారము తీసుకొనవచ్చును; మరియు వ్యక్తి తన యొక్క ఆలోచనలు పవిత్ర మైనవిగా మరియు మంచివిగా ఉండేట్లు ప్రయత్నించాలి."***

20-08-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

“స్వామీజీ యొక్క అన్ని ఆదేశాలు ఖచ్చితంగా పాటించాలి. (జన్మాష్టమి రోజు నాటివి). అసభ్యకరమైన పనికి మాలిన విషయములు మాట్లాడరాదు. పిల్లల విషయంలో జాగ్రత్త వహించాలి."

23-08-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

సంస్థ యొక్క ప్రతి సభ్యుడు దినచర్య వ్రాయడం పాటించాలి. అందులో మార్గదర్శక సూత్రాలు స్వామీజీచే ఆదేశించబడినవి వ్రాసుకుని వ్యక్తి అప్పుడప్పుడు దానిని క్షుణ్ణంగా చదివి తన లోటు పాట్లను తొలగించు కోవాలి. ఆ దినచర్యలో వ్యక్తి తన లోపాలను వ్రాసు కోవాలి. మరియు ఇకనూ ఏమేమి మిగిలి ఉన్నవో వ్రాయాలి."

25-08-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ప్రళయానికి ఆవల పరిపూర్ణ నిశ్శబ్దం (ఆశబ్దం) ఉంది. ఎప్పుడు విశ్వరూపుకై కాలం ఆసన్నమైనదో అప్పుడు ఓ విధమైన అల్ల కల్లోలం (క్షోభ) అంతిమ సత్యంలో వృద్ధి చెందింది. అచట్నుండి క్రియ సంభవించినది. అందుచే ఈ సమయంలో (ప్రియ రామచంద్ర చే ప్రాణాహుతిని ప్రసారం చేసినప్పుడు) అనుభవంలో, అంతిమ సత్యం లో సంభవించిన అదే క్షోభను అనుభూతి చెందారు. అది ఎవరి యొక్క ఆలోచనా ప్రభావమూ కాదు. ఈ విధానం ఎక్కువగా వినియోగించి నట్లయిన, మెదడు యొక్క నరాలు చెదిరి(చిట్లిపోవుట) ఆరంభమయ్యే అవకాశం ఉంది. ఈ విధానం 'అదే స్థితిని' సృజించడంలో ఉన్నది. (విశ్వ ఆవిర్భావ సమయాన నెలకొని యున్న స్థితి). ఈ ప్రాణాహుతిని నిషేధిస్తున్నాను. నా విషయంలో ఈ సామర్ధ్యం నా భౌతిక జీవితం ముగింపులో వచ్చినది. ఈ స్థితిని నేను ఇప్పటికే ప్రియ రామచంద్రకు బదిలీ చేసాను. నేను దీనిని గూర్చి పూర్వమే నిర్దేశము ఇచ్చి ఉన్నాను. ప్రియ M1 ఈ అభివృద్ధిని చూడగలిగే సామర్ధ్యం ఎవ్వరిలోనూ లేదు. అలాంటి వ్యక్తి ఒక్కడైనా అస్థిత్వం లోనికి వచ్చినా నా సహజ శోభ(వైభవం) యొక్క అంచనా సాధ్యమౌతుంది. M1 ప్రశ్నకు బదులు ఏమనగా మరెవ్వరైనా నా ఉద్దేశ్యము ఉన్నత సామర్ధ్యము కలిగిన యోగి పెద్ద ఎవరైనా దానిని నిర్వహిస్తే అది ప్రియ రామచంద్ర యొక్క ఈ అసలు నిర్వహణకు ప్రతి బింబమే అవుతుంది."

26-08-1945:

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ప్రతి వారు నా వంటి తుల్యావస్థను వృద్ధి చేసుకొనుటకై యత్నించాలి. అప్పుడు ఏ రహస్యమూ మిగిలి ఉండదు. అందులో ఎంత లోటు ఉంటే అంత మేర ఈలోటు ఉంటుంది. ఇది మాత్రమే నిజమైన లయత్వం. దానిని సాధించుటకు ఎంతయో సాధన అవసరము."

<u>27-08-1945:</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>

“ప్రతి ఒక్కరూ నా లాంటి సమతుల్య స్థితిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించాలి. అప్పుడు ఏ రహస్యం ఉండదు. ఇందులో లోపం ఉన్నంత మేరకు దీని వల్ల లోపం ఉంటుంది. ఇది ఒక్కటే నిజమైన విలీనం. దాన్ని సాధించడానికి చాలా సాధన అవసరం."

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"అంతిమ సత్యంలో లయమయ్యే విధానం సరళం మరియు సులభం. అది చక్కగా కనుగొనబడింది. ఒక విధానం తన గురువులో లయం కావడం. రెండవది ‘అంతిమ సత్యం’ తో సూటిగా సంబంధ మేర్పరుచు కొని, మరియు లయం కావాడం. ‘అంతిమ సత్యం’ లో సూటిగా లయ మయ్యే విధానంలో వ్యక్తి తలంపు ద్వారా విస్తృత మొనర్చుకుని, అనుభూతి మరియు తన వ్యాపకతను సర్వత్రా ఉన్నట్లు నమ్మగల్గాలి – అనగా మొత్తము, భూగోళము మరియు వాతావరణములో తన వ్యాపకతను అనుభవింప గలిగి ఉండాలి. ఈ అభ్యాసం ఇంకా మెరుగు పరచి తన స్వీయ విస్తారత మరియు వ్యాపకత భూగోళము మరియు వాతావరణములో ఒక్కటిగా, సమానంగా అనుభవం పొందడం ఆరంభం కావాలి; మరియు తనను తాను కోల్పోవుతున్నట్లు అనుభూతి ఆరంభం అవుతుంది పైకి ; మరియు క్రమేపి అప్పుడు ఈ తలంపు కూడా కరిగి పోతుంది. గురుదేవులతో లయత్వం కై ప్రయ త్నించాలియని నేను అభిప్రాయ పడుతున్నాను. అందుచే సాధింపబడింది నిలిచి ఉంటుంది మరియు కొన సాగుతుంది. ‘అంతిమ సత్యం’ తో సూటియైన లయత్వం చాలా (సూక్ష్మమైనది) మరియు

ఉత్తమమైనది కాని దానికి ఉదాహరణ ఇప్పటి వరకూ కబీరు మాత్రమే ! అతని లోని ఈసామర్ధ్యం 'దివ్యవరం'; మరియు మొట్ట మొదటి రోజు నుండి, అతనిలో ఉన్నది మరియు తరువాత అది వికసించినది. నా స్వీయ పూజ్య గురుదేవులు దానిని, తన స్వీయ గురుదేవుల లో పూర్తి లయం అయిన తరువాత స్వీకరించారు. ఈ సాధన అత్యున్నత దశకు అధిగ మించిన తరువాత దానంతట అదే వస్తుంది."

30-08-1945:

*__పూజ్యగౌరవనీయులైన గురుదేవులు__*:

"నా పై ఆధారపడి ఉన్న ప్రతి వారికి వారి ఎడల నా బాధ్యత ను నేను పూర్తి చేశాను."

__06-09-1945:__

*__పూజ్యగౌరవనీయులైన గురుదేవులు__*:

"నేను నా అనుభవం నుండి చాలా ప్రముఖమైన విషయం చెబుతున్నాను. మిత్రత్వం అనేది ఇద్దరి హృదయాల్లోనూ పరస్పర, ప్రశంస మరియు గౌరవము ఉన్నప్పుడే నిలబడ గల్గుతుంది."

ప్రశ్న: ఆధ్యాత్మికతకు విషం ఏది ?

జవాబు:-క్రోధం.

*__పూజ్యగౌరవనీయులైన గురుదేవులు__*:

దాని మరింత వివరిస్తూ "క్రోధం వలన ఏ ప్రభావము, వస్తున్నది వ్యవస్థ భారత్వము, పొందుతుంది. మరియు ఒత్తిడి సృజింప బడుతుంది. ఫలితంగా ఆధ్యాత్మికపు నిర్మల (ఫ్రీ) మరియు అత్యంత సూక్ష్మ ప్రవాహం, వ్యవస్థలోనికి చొచ్చుకొని పయనించుటకు, వీచుటకు అవకాశం ఉండదు. మరియు భావం దాని భారము నుండి, విడివడదు. ఇప్పుడు, ప్రశ్న వ్యక్తి ఈ క్రోధం నుండి, విముక్తి పొందటం ఎలా అనేది ?? దానికి నివారణ ఇక్కడ ఉంది. వ్యక్తి తనను తాను గురుదేవులకు వినమ్రుడిగానూ, సేవకుడిగానూ భావించాలి. ఇది నమ్మకము మరియు

వ్యక్తి ఆ వినమ్రత మరియు సేవకత్వపు వర్ణము, తన పూర్తి వ్యవస్థలోని ప్రతి గ్రంధిలోనూ చొచ్చుకుని పోయేట్లు అభ్యసించాలి, అనుభూతి చెందాలి. ప్రతి చోట ఈ క్రోధము పై అదుపు ప్రశంసింపబడింది. దుర్వాస మహర్షి, ప్రభు శ్రీ కృష్ణుని అతిధిగా ఉండి, పూర్తి ఆనందంగా వెనుకకు వెళ్ళినట్లు, చెప్ప బడిన సందర్భం విలువైనట్టిది కాదా ?? ప్రతి చోట శాంత హృదయం ప్రశంసలను పొందింది. మరియు ఆధ్యాత్మిక రంగములో అలాంటి హృదయం అవసరము. ఈ హృదయం ఎంత సుకుమారమూ మరియు కోమలమూ మరియూ తేలికైనది అనగా చిన్న గాలి తెమ్మెర లోని ప్రవాహ మార్పు కూడా దానిని కదల్చుతుంది ."

<u>27-09-1945:</u>

ఈ రోజు ఈ సమయంలో B2 అనుసంధానము పొందిన ఆదేశాల/శాసనము ప్రకారము త్రుంచి వేయడ మైనది.

రాత్రి11:00 గంటలు

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"L1 ఫతేఘర్ నుండి వచ్చిన తరువాత ఆధ్యాత్మిక శక్తి యొక్క అద్భుతమునకు సాక్షిగా ఉండ గలడేమో సిద్ధం కమ్మని సవాలును విసురుము. అతనికి ఇష్టమైతే ఓ విధమైన ప్రమాణ స్థాయికి చెందిన సూత్రమును స్థిర పరచు కొని అతనికి ప్రదర్శింపుము. అలాంటి విషయాలు సంభవిస్తాయో లేవో అనేది. ఇది పావన మైన ఆధ్యాత్మిక శక్తి. అది గారడీ సంకల్ప శక్తి యొక్క మహత్మ్యము. ఈ రెండింటి మధ్య విశాల తారతమ్యము ఉంది. ఆధ్యాత్మిక రంగములో ఆకర్షణ కరకు తనం మొదలగునవి వెళ్ళి పోయి ఉంటాయి. మాయ అచట పూర్తిగా గైరు హాజరు అవుతుంది. నిర్మల అధ్యాత్మికత ఉధృతికి అచట ఏదీ తట్టు కోవడానికి జోక్యం చేసుకోదు. దానికి దిగువ (సంకల్పమే) ఇచ్చ మాత్రముగా ఉంటుంది. అది మహిమలు సృజించడానికై ఉపయోగ పడుతుంది. అసలైన ఆధ్యాత్మికతలో అద్భుతాలు ప్రదర్శింప గలవారు ఎవ్వరూ ఇంకా జన్మించలేదు. K... కు సంబంధించిన విషయం నా ధృక్పదం లో

ఉన్నది. “నేను మరియు ప్రియ రామచంద్ర ఇద్దరమూ స్వచ్ఛమైన అధ్యాత్మికతా రంగములో ఉన్నాము. బేధము మాత్రము నేను అనంతత్వమును-అపరిమితమును కలిగి ఉన్నాను."

"నేను R2 ను ప్రాణాహుతి ఇవ్వడాని కై మరియు అతనికి పనిని అప్పగించుటకై పిలిచి యున్నాను. నిన్న విధ్వంసానికై ప్రస్తావన ఉంది. అది అవసరము మరియు వాదానికి అతీతమైనది. ప్రజలు దీనిని తమ స్వంత పని తలంపక పోవుటచే ఈ పని ఆలశ్యం చేయ బడినది. కొందరు వ్యక్తులు ప్రార్ధనను స్వీకరించాలి మరియు ఇతరులు ఇతర పనులకు అంకితంకావాలి. ప్రార్ధనను నేను ఎంపిక చేసిన వ్యక్తులకు అప్పగిస్తాను. R2 తనకు ఒప్పగించిన పనిని 09-10-45 మొదలు పెట్టాలి మరియు దానికి ముందుగా ప్రార్ధన చేయాలి.

18-10-1945:


***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

“ప్రియ రామచంద్ర లఖింపూరు-ఖేరికి బస్సులో వెళ్ళుతున్నప్పుడు, ఒక ఆలోచన అతనికి తట్టినది, వచ్చినది. మానవ మనస్సులో నెలకొని ఉండి అనవసరమైన ప్రభావాలకు అల్లిక చేయడం ఆరంభించేది ఏది ? మరియు దానిని సరి చేయడం ఎలా సాధ్యపడుతుంది. ఆ ఆలోచనకు తర్వాతనే మరో ఆలోచన అనుసరించి వచ్చింది. పతనానికి దారి తీసిన విధానమే తలక్రింధులుచేస్తే ప్రతీదీ సరి అవుతుందియని. అందుచే, ఒక మంచి సులభమైన మరియు చాల శ్రేయోదాయకమైన ఉపాయము అతని ఆలోచనలో వచ్చింది. ఈ ధ్యానము తప్పక ప్రతి మానవుడు అమలు చేయాల్సిన బాధ్యత ఉంది. అది (ప్రతి రోజు) 15 నిమిషాల సేపు అభ్యసించాలి. దానిని ప్రవేశ పెట్టుము. ప్రతి సంస్థ అభ్యాసీ చేత సాధన చేసేట్లు చూసే కర్తవ్యం M1.ది.

**<u>ఈ ధ్యాన విధానము:</u>**

ఎడమ ఛాతీ యొక్క చను మొన నుండి సరిగ్గా 2 వ్రేళ్ళు వెడల్పు లెక్కింపుము. రెండు చను మొనల మధ్య నున్న రేఖపై అచటి నుండి మూడు వ్రేళ్ళ వెడల్పు సరిగ్గా క్రిందకు కొలువుము. ఈ 'A' అనే బిందువు వద్ద లోకంలోని మహిళలు అందరూ తన సోదరీ యనే తలంపు పై ధ్యానం

చేయాలి. వ్యక్తి మరియు ఈ భావననే ధ్యాన సమయంతా ఎడ తెరపిలేకుండా ఊంచు కోవాలి. ఇది సత్యమనే ధృడ విశ్వాసము కలిగి యుండాలి.




ఇది చాలా చిన్న ధ్యానము. కాని చాలా సత్వర ప్రభావము కలిగి యున్నది. అది ధృడమైన పూర్ణ హృదయంతో అభ్యసించి నట్లయితే ఈ అభ్యాసం ఆరంభించి నప్పటి నుండి, దాని ప్రభావము వెంఠనే రూపొందు తుంది. దాని ప్రభావము ఎన్నడూ చెదిరి పోనంత ధృడంగా ఉండాలి. ఋషి పెద్దలు చాలా సాధనలు మరియు చాలా ఉత్తమ విలువలు కలిగిన ధ్యానాలు కనుగొన్నారు. కాని ఈ చిన్న బిందువు వద్దకు ఎవ్వరూ చేరలేదని నేను పందెం కాస్తాను. అది ఎచటా లభ్యం కాలేదు. సాధ్యమైనంత సత్వరంగా ఈ ధ్యానం ఆరంభించాలి. ఎవరైతే బయట ఊళ్ళకు వెళ్ళారో వాళ్ళకు కూడా లేఖల ద్వారా తెలియ బర్చండి., వాళ్ళకు స్పష్టమగా చెప్పాలి, ఎవరైతే దీనిని అభ్యసింపరో, వారు మన బాధ్యతా రంగము నుండి, దూరంగా ఉంచ బడతారు. ఈ బిందువును ఎవరి నడవడికలో ఏలోపమున్న ఈ బిందువును ధ్యానమునకు తీసుకోవాలి.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:**

తరువాత ఇంకా చెప్తూ "ఈ ధ్యానం వలన ఫలితంగా , చంచలత మాయమై వ్యక్తి యొక్క మనో ప్రవృత్తి సూటియై తగిన మంచి రూపు సంతరించు కుంటుంది. గ్రహణ శక్తి సామర్ధ్యము వృద్ధి చెందుతుంది. మరియు మనస్సు తన స్వీయ అసలు దనాన్ని తనకు తానే గుర్తిస్తుంది. మహిళలకు ఈ ధ్యానం కాస్త మార్పుతో ప్రవేశ పెట్టాలి. ఈ విధానం ఎందుకైతే కనుగొన బడిందో అది ఎక్కువ మగవారిలో ఉంటుంది. అతి చంచలత మరియు ఆధ్యాత్మికత వైపు మ్రొగ్గు

చూపడంలో లోటు ఉన్న ప్రతి స్త్రీకి ఈ పద్ధతిని సూచించాలి. ఆమె తన మనస్సులో భగవత్ కృప అందరికీ అందు బాటులో ఉందని మరియు ప్రతి ఒక్కరూ ప్రతి పురుషుడుని మరియు స్త్రీని తన స్వంత సోదర, సోదరీ మణులుగా తలంచు చున్నారనియు , మరియు తాను కూడా దీనికి మినహాయింపు కాదనే భావనతో, ధృడ సంకల్పము తో ఈ బిందువు పై మాత్రమే ధ్యానం చేయాలి.

<u>19-10-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ఈ ప్రపంచంలో ప్రతీ వారికీ కొన్ని విషయాలు అవసరము. మానవుడు ఆ న్యాయ సూత్రాలు అనుసరింపక పోతే అతడు, ఆమె ''మానవుడని'' పేర్కొన బడే అర్హత కలిగి యుండరు. ఒకపేళ ఎవరైనా నన్ను దైవంగా ఉండడానికి ఇష్ట పడతారా అని అడిగితే, నేను మానవుడిగా ఉండాలనే మ్రొగ్గు చూపుతానని మాత్రమే చెపుతాను. దేవుళ్ళు ఒక వాచీలో స్ప్రింగువలె చుట్ట బడిన దశలో ఉంటారు. వారు ఆస్ప్రింగు యొక్క చుట్లు ఉన్నంత వరకూ పని చేస్తూనే ఉంటారు. ఆ స్ప్రింగు చుట్లు అయిపోగానే వారు తమ హోదాను కోల్పోతారు. ఇప్పుడు ఈ చుట్లు చాలా దీర్ఘకాలం నుండి ప్రభావం లేకుండా ఉన్నాయి. అందుచే వారు నిర్వహణా సామర్ధ్యము లేకుండా (లూజుగా) వదులుగా పని చేస్తున్నారు. అందుకే వారు కోరిన ఫలితాలను సృజింప లేకున్నారు. అగ్నికి సమర్పించిన ఆహుతులు వృధా అవుతున్నాయి. పంటలు సరిగ్గా పండటం లేదు. ఇలాంటివి ఎన్నో సంభవిస్తున్నాయి. ఎంతయని నిర్దేశింపను! సృష్టి సమయంలో మానవునికి ఇవ్వబడిన చుట్లు ఇప్పటికీ నిలిచే ఉన్నాయి. మరియూ దానినీ కోల్పోవడము సాధ్యము కాదు. ఇది చివరి వరకూ అలాగే ఉంటుంది. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే మనం మన కర్తవ్యం పూరించడం ఎలా ?

(మన మానవులపై ప్రసాదింప బడిన దానికి కృతజ్ఞతగా). మానవ గడియారం ఖచ్చితమైన సమయం చుపించేట్లు ఈ చుట్లను క్రమబద్ధీకరణ చేయడం ఎట్లా ? దీనికి పెద్దలు పూర్వము నుండి చెప్పిన నివారణ ఉపాయములు ఉన్నాయి. వాటిని ఉపయోగిస్తే మానవ

ప్రమాణ స్థాయి యొక్క స్థిరీకరణ నిశ్చయమవు తుంది. ఇవి దైనందిన కార్యక్రమం, సత్ప్రవర్తన, మితభావము మొదలగునవి. దాని సారంశము తులనాత్మక జీవనము. ఇప్పుడు ప్రతిదానిని ఆ మౌలిక సూత్రములకు అనుగుణంగా సరి చేయుటకు ఏమి చేయాలి ? దీనికై బాహ్యంగా పరిశీలించే ప్రవర్తన మంచిది. ఉదాహరణకు ఉదయం పెందలకడే లేవడం, శరీరకపరిశుభ్రత, నిర్ణీత వేళల్లో భోజనం మరియు ప్రజలతో మరియు పరిసరాలతో మామూలు సంభంధాలు శ్రేయోదాయకం. ఇవి ప్రాధమిక విషయాలు. ఇవి మొదట సాధించాలి. అప్పుడు వ్యక్తి ముందుకు అడుగు వేయాలి. యువకులు ఈ రోజుల్లో సామాన్యంగా ఈ విషయాల్లో అలవాట్లకు వెనుక బడుతున్నారు. మరియు ఇది ఒక పెద్ద లోపము. ఈ అలవాట్లు సాధించిన పిమ్మట దైనందిక మామూలు జీవితంలో వ్యక్తి గృహ సంబంధిత వ్యవహారాలో కొన్ని నిర్ధిష్టమైన సూత్రాలు గమనిస్తూ నిమగ్నమవ్వాలి. వ్యక్తి తన జీవన భ్రుతి సంపాదించడంతో బాటు ఇతరులకు శ్రేయస్సు కూడా చేకుర్చాలి. కాని వ్యక్తి ఈ విషయాల్లో అనవసర ఆందోళన సంక్లిష్టత పడరాదు. ప్రతి పనిలో దైవ స్మరణ ఉండాలి. ఇతరులతో ప్రవర్తించేట ప్పుడు., సమానత్వం ప్రతి బింబించాలి. దాని అర్ధము ఫలానా వ్యక్తి తనకు అప్పగించిన పని నిర్వహణలో ఏ లోటు లేకుండా చేయడమని భావించాలి. వ్యక్తి యొక్క ప్రతి చిన్న మరియు ప్రవర్తనలో ప్రేమ ఉట్టి పడుతూ ఉండాలి. పరస్పర సేవాభావము, ప్రతి వారి కర్తవ్యముగా భావించాలి. ఆయా వ్యక్తుల విషయాల్లో వారి ప్రాముఖ్యము, స్థితులను బట్టి తన ధర్మము వ్యక్తి నిర్వహించాలి. దుష్ట కార్యములకు సంబంధిచిన ఆలోచనలు వ్యక్తి హృదయము నుండి ఆవిరై పోవాలి. ప్రతి వారిని దైవ సృష్టిగా భావించి 'ఆయనను' మాత్రమే సర్వానికి గురువుగా తలంచాలి. ప్రతివారినీ ఈ దృ ష్టితో గౌరవించాలి. ఇది ప్రతివారికీ ఆతడు తన పవిత్ర సంస్థకు చెందినా లేకున్నా భేదము లేకుండా నిర్వర్తించాలి. సామాన్యంగా ఈ జీవన సూత్రాలు ప్రతి వారి ఎడల నిర్వర్తింప బడాలి.

<u>24-10-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

“విగ్రహారాధన ఎలా ఆరం భమైంది ? ఎందుకోసం ? ఇవి రెండు ప్రజలకు ఎక్కువగా ఆందోళన కలిగిస్తున్నవి. కొందరు దానికి అనుకూ లముగా ఉంటారు. కొందరు దానిని వ్యతిరేకిస్తారు. ఇద్దరూ యదార్ధమును తెలియ కుండానే ఉంటారు. ఈ రెండింటి కీ మధ్య బిందువు, ఎవరి అనుభావానికైనా అరుదుగా అనుభావానికి రావడం చాలా కష్టము. కొందరు ఊయిని తీసుకున్నారు. మరికొందరు ఆరాధనకై మరేదో తీసుకున్నారు. దాని కనుగుణంగా విభిన్న తరహాలకు చెందినవి సామాన్యమైన పూజలకు వచ్చినవని చెప్పవచ్చును. కొందరు గ్రంధాలకు పుష్పాలను సమర్పించడము, మరి కొందరు ఇలాంటివే చేయడం జరిగింది. (ఆరంభించారు)...నదీ నదాలు పుజించడం మొదలయినది. ఆయుధాలు కూడా పూజార్హ మైనవి.. సేవకులు పూజింపబడ్డారు. నిజం చెప్పాలంటే దైవ పుజకై లెక్కలేనన్ని పూజా రూపాలు కనిపెట్ట బడ్డాయి. ఫలితంగా అనేకత్వం నెలకొన్నది. ఏకత్వం ముసుగు వేయబడింది. తెరలపై తెరలు దానిపై ముసుగులు వేశాయి. పూజ కోసమై స్థిర పరచుటకై హృదయాన్ని ఏదైనా ఒక లక్ష్యము పై స్థిర పరచి ఉంచడం ఉత్తమం. మరి కొంత వినుము. ఒక వ్యక్తి ముందు ఎప్పుడైతే విగ్రహము స్థిర పడిందో, అది భగవంతుని పాత్ర ఎంతగా పొందినదంటే, ప్రార్ధనా దృష్టికి అదియే ఆకర్షించడం జరిగింది. ఎప్పుడైనా దైవ సహాయం కావాలి అనుకొన్నప్పుడు, దివ్య వైభవం రూపు దిద్దు కొనుటకు, మారుగా వ్యక్తి ఏకాగ్రతకు అదియే కేంద్రము అయ్యింది.

నిజానికి ప్రజలు తమ కాంక్షను భగవంతుని వైపు మళ్ళించాలి. కాని వారి భావానలు విగ్రహానికి మాత్రమే బంధింపబడి ఉంటాయి.

ఒక వేళ వారు కాస్త ఉన్నతంగా వెళితే మరియు ఆ మార్గములో ఉద్దరింప బడితే ఆనందకర మయన విషయాలు ముందుగా వారికి పరీక్ష వలె వస్తాయి. కాని ఇక్కడ ప్రజలు తమ సంకుచిత భావనలు విగ్రహాల నుండి మరల్చుటకు ఇష్ట పడరు. విగ్రహారాధన గూర్చి ఎఱుక లో లేని కాలం కుడా ఉంది. ఆ తరువాత ఆలోచనలు తిరుగుట మొదలై, మరియు దేవతల వైపు వెళ్ళడం మొదలైనది.దేవతలు చెక్క బడటం, ధ్రువ పరచడం మేధోపరంగా మొదలయ్యింది. అయినా ఇవేవి ఆరాధనకుగాని పూజకు గాని ఉపయోగింపబడ లేదు.

తరువాత వాటి ఎడల గౌరవం హృదయంలో ప్రారంభమయింది. మెల్లగా భగవంతుని భావన ఆ చెక్కడాలతో ముడి పెట్టడం మొదలయ్యింది. ఈ దిశ వైపు శిల్పి యొక్క ప్రావీణ్యత హృదయాన్ని ఆకర్షించడటం ఆరంభం అయ్యింది. పతనావస్థ కాలములు స్థూలత్వాన్ని పెంపొందిస్తూ-ఉన్నవి. అందువలన స్థూల వస్తువులదే పై చేయి అయినది. మరియు ఇష్టులైన వారు స్వార్ధ పరత్వము దృష్టి తో ఆకర్షణ ప్రవేశ పెట్ట బెడడము మొదలైంది. అది అలా చివరకు మనోధోరణి కేంద్రీకరింపబడి మరియు మొగ్గు దానికై చూపించబడినది. మరియు అత్యున్నతమైన దానికి హృదయాన్ని అర్పించే దాని యొక్క బంధాన్ని లాగివేసేంతగా ఉత్సాహము పెల్లుబికింది మరియు 'అధోలోకములు స్వార్ధ చింతనతో అల్లబడినవి'. ఇది ప్రమాదకరమూ మరియూ ప్రయోజనకరమున్నూ కుడా ! నేను మరలా నొక్కి చెప్పేదేమిటంటే ఈ విగ్రహారాధన వలన ఎవరైతే భగవానునికి మాత్రమే అను సంధానింపబడి, ఉండి, విగ్రహమనేది దృష్టి స్థిర పరచుకోనుటకు కేవలం ఒక స్థిర కఠిన సాధనమని గ్రహించే వానికే దీనివలన ప్రయోజనము ఉంటుంది. ఇది జీవితాంతమూ కాదని తెలుసుకోవాలి. కాని ఆ సమయము కొరకు నిరీక్షించాల్సి ఉంది. అప్పూడు ఇది - విగ్రహం పై ఆధార పడటం అనేది దానంతట అదే పడి పోతుంది. ఇది సాధనం మాత్రమే అని స్వీకరించినపుడు, సాధ్యమవు తుంది. ఎవరైతే మూర్ఖులో వారికే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. మరియు తమ స్థూలత్వ ధోరణి సంతృప్తి పరచేది ఏదైతే అనుసరింపరో, దానికే అంటి పెట్టు కొంటారో, వారికిదే గతి. నిజానికి దీనికి కుడా మార్గదర్శి అవసరం. ఎవరైతే కనీసం మూర్ఖున్ని కూడా ముందుకు తీసుకు వెళ్ళగలగాలనే సామధ్యము కలిగి యుండి, అతని స్థూలత్వ స్థాయికి దిగి వచ్చే వాడై ఉండాలి.

ఈ వ్యాసము నేను సుచనల మాత్రముగా నిర్దేశించి ఉన్నాను. పరిస్థితులు నెలకొని ఉన్నవిధంగా మరియు ప్రవృత్తులు సమన్వయంగా, బాల్య దశలో నున్న అన్వేషకుడిని ముందుకు, వెళ్ళేట్లు, చేసి, దశలన్నీ దాటించి, సర్వహద్దులూ, దాటింప గలగాలి. నా జీవిత కాలంలో నేనొక సమయంలో సూచిచాను. 'సంచార ఋషులు' ఏ స్థలంలో నైనా నిశ్శబ్దత,

ప్రశాంతత గమనిస్తే, వారు కృపా దృష్టితో దాని ముందు ప్రణమిల్లే వారు. కేవలం దానిని కృపతో నింపడానికి మాత్రమే.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

ఇది ఎక్కువగా ఆలయాల్లో జరుగుతుంటుంది. ఏదైతే జనులతో విస్తారంగా పెనవేసుకొని ఉంటుంది; వారు (తిరుగాడే ఋషులు) విగ్రహాలను మంత్ర ముగ్ధులుగా చేసి దాని ముందు కుర్చుని ఉండే వారు.

అక్కడకు వచ్చే వారు అందరు ప్రయోజనం పొందేట్లు చేసే వారు. ఇది విగ్రహాన్ని శక్తితో పూరించడం మరో విధానమైన కౌశల్యము. ఇది ఋషుల యొక్క పరిశోధనా సాఫల్యము. వారు అలాంటి వ్యవస్థ వచ్చినప్పుడు ఇది చేయడం ఆరంభించినారు.

<u>26-10-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u> <u>తత్సంబంధిత అందరికి సూచనలు ఇస్తూ</u>*** "మూడు నెలల బాటు మామూలు పనిని వదలి వేసి నీవు(రామచంద్ర) స్వేచ్ఛగా ఉండవాలె ననెడి, నీ కోరిక నేను ఇష్ట పడుతున్నాను. తారీఖు నేను నిర్ణయిస్తాను, స్థిర పరచుతాను. ఆ కాలములో అసలు రకమైన చదువు మరియు నాతో శాస్వత సంభంధం ఉంటుంది. నీవు శిష్యులకు పరోక్షంగా అయి కుడా సహా యము చేయ గలుగుతావు. ఒక వేళ నేను ఎవరినైనా ఏ సమయంలో నయినా అవసరమైతే, నేను అతణ్ణి పిలుస్తాను. ఆ సమయం లో అతడు (రామ చంద్ర) పూర్తి విశ్రాంతి ఇవ్వ బడతాడు. ఏ క్లిష్ట సమస్యలూ అతనిని అడుగ రాదు. మరియు అంతర్గతంగా వెళ్ళే అవకాశము ఒక్కటే అతనికి ఇవ్వబడుతుంది. దర్శనాలు మరియు సమావేశాలు బాగా తగ్గించాలి. అతడి హృదయము మరియు మెదడుకు విశ్రాంతి ఇవ్వబడిందని ప్రజలకు తెలియజేయ బడాలి. ఈ వ్యవధిలో తక్కువగా మాట్లాడుట అతని విధానముగా ఉంటుంది. సంస్థలో ఉన్న సంక్లిష్ట తలకు అతన్ని దూరంగా ఉంచాలి. ఏది అవసరమో అది ముందుగా తయారు చేసి ఉంచాలి. అందువలన అతని హృదయానికి మరియు మెదడుకి ఒత్తిడి తగల కుండా ఉంటుంది. నా కృప (ప్రాణాహుతి) రాత్రి 9.00

గంటలకు ఆరంభామౌతుంది. అందుచే ప్రజలు శ్రేయస్సు పొందెదరు. అతని స్మరణ తో కూడిన నా ప్రానాహుతి యే ఉంటుంది. అయినప్పటికీ అతడు ఒక వేళ ఎవరినైనా పిలిస్తే అతడు రావాలి. మరియు అతడు (రామ చంద్ర) కోరుకున్నంత సేపు ఉండాలి. ఇక్కడ ప్రజలు ఎలాంటి కృపా స్పందనలను స్వీకరిస్తున్నారో వారి స్వంత స్థలాల్లో కుడా అలాగే పొందుతున్నట్లు నేను అవగాహన చేసుకున్నాను. నా కృప విశ్వ వ్యాపితము. "

29-10-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ప్రియ రామ చంద్ర యొక్క మనస్సు నూతన ఆధ్యాత్మిక విధానపు శిక్షణ యొక్క పూర్తి సారాన్ని గ్రహింప గల్గింది. అతని శిక్షణ పరిపూర్ణమైనది. కాని అవతారపురుషుని స్థితి ప్రతి వానిలో ప్రవేశ పెట్ట బడటం జరుగుతుందేమో అని భయంగా ఉంది. అందుచే అంతిమ శిక్షణా సా ఫల్యము ఛాతీ లోనే భద్ర పరచబడి ఈ విధానము ఇకనూ ముందుకు తీసుకొని పోవలెను. శిక్షణ కొంత పరిమితి వరకూ ప్రవేశ పెట్ట వచ్చును. కాని ప్రతీ వారికీ కాదు. ఇది ప్రభు కృష్ణుని ఆదేశము..."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"పెద్ద ఋషులు అందరూ తమ కార్యమును నీకు అర్పణ చేసి వారికి వారు స్వేచ్ఛగా ఉన్నారు. ఆధ్యాత్మిక గురుదేవుల యొక్క ప్రతి పరంపర మరియు కుటుంబము నుండి నీకు అనుమతి ఉంది. నీకు ఇష్టమైన ఏ వ్యవస్థ మరియు స్థాయి నుండైనా పరంపర ఇవ్వదలచుకొన్నా శిక్షణ నివ్వుము. అదే సంబంధం ఏర్పడగలదు..''

08-11-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఇప్పుడు నాకు విసుగు పుడుతుంది. ఈ ప్రజలు అందరూ నా సహనాన్ని కోల్పోయేట్లు చేశారు."

*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:

"రామచంద్ర మెదడు పై అనవసరమైన వత్తిడి లేకుండా నేను ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటాను. ఎందుకనగా ప్రకృతి అతని నుండి పనిని తీసుకోవాలి. దానిని గూర్చి ఇప్పటికే సూచనలు ఉన్నాయి."

10-11-1945:

రామచంద్ర చే కనుగొనబడి, లాలాజీ మహారాజ్ మెరుగులు దిద్దబడిన ఒక పద్ధతి.

**విధానము :**

"వ్యక్తిగతమైన వ్యవస్థ బాహ్యాగానూ మరియు అంతర్గత మైన చెడు భావనలు లేకుండగనూ, పరిశుభ్రముగానూ ఉండాలి. మనో ప్రవృత్తి శాశ్వతంగా పరిశుభ్రంగానూ ఉండాలి. మరియు హృదయం భారము, విచారముల నుండి శాశ్వతంగా స్వేఛ్ఛగా ఉండడానికి ప్రయత్నం చేయాలి. ఇది అభ్యాసము వలన అభివృద్ధి చెందుతుంది. పై నుండి పడే నీటి ప్రవాహము మార్గము శుభ్రముగా ఉన్నంతవరకూ ఎలా పావనముగా సరళముగా ప్రహిస్తుందో అలాంటి ఉదాహరణ అభ్యాసి తీసుకుని, తన స్థితిని పావనముగా ఉంచుకుని, మెలగవలెనని అర్ధము...ఇదియే ముఖ్య సూత్రము. వ్యక్తి అలాంటి స్థితిని సృజించు కొన్నట్లయితే, అంతిమ మూలము నుండి, ఆరంభ మైనట్టిదియైన అది తిన్నగా ఉంటుంది. ఇది మరో మాటలలో చెప్పాలంటే ప్రకృతిని లేక దివ్య దశను అనుకరించడము మరియు దానితో ఒక సంబంధము సాధిచడమే !"

14-11-1945:

రాజస్థాను కు యాత్ర ఆరంభమైనప్పుడు, ఆగ్రాకు రైల్లో వెళ్తున్నప్పుడు అంతర్వాణి:

*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:

"ఈ బిందువు నాకు తప్పక తెలిసియున్నాదని నేను నమ్మకంగా చెప్పగలను. ఇది పూర్వము కనుగొనబడలేదు.  హృదయము లోనే విషయము నెలకొని ఉండటం అనేది,

ప్రకృతి యొక్క అత్యన్నుతమైన అద్భుతము. ప్రజాలు సుషుప్తి లోనికి ప్రవేశించే బిందువు ఇదియే! అందరికీ, చిల్లర వ్యక్తులకూ దీని జ్ఞానము లభింపదు. ఇక్కడ ఎన్నో పెక్కు విషయములు ఉన్నవి..ఇది ఆశ్చర్యకరమునకు నివాసము. ఎందరో పెద్ద ఋషులు అందులో మునిగియే ఉండి పోయారు....దివ్య సందేసాలు దిగివచ్చే బిందువు ఇదియే ! ప్రవక్తల లో మాత్రమే ఈ బిందువు వికసించి ఉంటుంది. ఈ బిందువును కనుగొన్న రామచంద్రకు ఆధ్యాత్మిక విజ్ఞాన శాస్త్రములో ఏ విషయమూ మర్మముగా ఉండరాదని నేను దీవిస్తున్నాను."

17-11-1945: (శికార్-వద్ద)

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఇప్పుడే తెలియ జేయబోయే విషయమేమి టంటే, నేను ప్రియ రామ చంద్ర తో నా ద్వందత్త్వమును నిలుపుకొనే ఉన్నాను. అతనికి నాకు మధ్య

ఒక తెర వంటిది ఉండేట్లు చేసాను. అందువల్ల నాతో పూర్తి ఐక్యము చెంది తన దేహమును వదలి వేసే అవకాశము లేకుండా ఉంటుంది. ఈ స్థితి యొక్క రూపు ఎలాంటి దంటే ఎవరైనా వ్యక్తి మరొకరికి అంటుకుని పోయి ఉండి., ఆ మరో వ్యక్తి నుండి తన గుర్తింపుగా ఇకనూ విడిగా ఉండుట లాంటిది. ఇది ఉరకే భావగర్భిత మైనట్టిదే అది ఏదో ఒక ప్రయోజనము నకు సంబంధించి అలా నిల్పబడినది. ఈ విషయము అతని చరమ వేళ లో ఎగిరిపోతుంది. అనగా అతడు తన భాతిక దేహము వదలాలని ఎప్పుడు కాంక్షిస్తాడో అప్పుడు. నేను ఇది అంత వరకూ అతనికే వదలిపేసాను. ఎందుకంటే ప్రకృతి మరో విధానము అనుసరింప లేదు. దీనినే నీవు మరో విధంగా చెప్పాలంటే దీనినే ఎప్పుడూ ఏ సమయంలో నీవు ఈ ప్రపంచాన్ని వాస్తవంగా వదల దలుస్తావో, వెంటనే రప్పించుకోగలననే వాగ్దానము నేను చేసియున్నాను.

02-12-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

M2 ని గూర్చి నీ అనుభూతి సరియైనదే ! ఇప్పటికే నీవు అతనిపై ఎంతో కృపను వర్షించావు. అతడు అది సమ్మిళితము చేసుకోవడానికి కాలము అవసరము. ఇప్పుడే నీవు అతని స్థితిని ఒక మాటతో "సుడి గుండం" అని వర్ణించావు. ఇప్పుడు అతనిలో క్షోభాను కలుగ జేయు అవసరము లేదు."

03-12-45:

ప్రశ్న: "ఎవరు అత్యంత ప్రమాదకరమైన పెద్ద శత్రువు ?

జవాబు: అహంకారం

15 -12-45:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నీవు ఒరిస్సా వెళ్ళాల్సి వచ్చేట్లుంది. మొదట వారణాసి వెళ్ళుము; మరియు అక్కడ పని పూర్తి అయిన తరువాత ముందుకు కొనసాగుము."

17-12-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

M1 ఉద్దేశించి " ఒక కష్టము వస్తున్నది. ఏమనగా ఈ వివరాలన్నింటి ఎడలా ఎవరూ విశ్వాసము పెంచు కోవడంలేదు. వారు ఇదంతా ఊహతో అల్లిక చేయబడినదే అనుకుంటుంన్నారు. మరియు నీవు ప్రజలకు ఈ వ్యవస్థలో దీక్ష ఇచ్చేది వారి ఆధ్యాత్మిక ప్రయోజనాలు చెడగొట్టడానికో లేక వారిని మోసం చేయడానికో కాదని గ్రహించుట లేదు. (S1 మోదలగు) తాము తమ శిష్యుల ఎడల బాధ్యులు అని తలంచి నప్పుడు నీవు ఏమాత్రమూ వారితో పోలిస్తే బాధ్యత తక్కువకాదని వారు తలంపరు ! ఒక ప్రస్న తప్పక తలెత్తుతున్నది. ఏమనగా ప్రతీ వారూ రామచంద్రకు శిక్షణ ఇవ్వడానికి తయారయ్యే వారే ! మరియు ఎంతో కొద్దిగానో ఎక్కువగానో అతనికి శిక్షణ ఇచ్చి ఉన్నారో మరి అలాంటప్పుడు, అన్ని విషయాలు అతని ఒక్కనిలో మాత్రమే నెలకొని ఉండడానికి కారణ మేమిటి ? ఒక్క విషయం నాకు

అనిపిస్తున్నది ! అలాంటి విషయాలు నా పూజ్య గురుదేవుల కాలంలో జరిగి ఉంటే బహుశా నా పూజ్య గురుదేవుల సమకాలికులు ఆడ్డంకులు లేవనెత్తే వారు. మరియు వారు విశ్వాసం కలిగి ఉండడాన్ని, వ్యతిరేకించే వారు. అప్పుడు ఏమి జరిగి ఉండేది ? నా వ్యవస్థ కొనసాగి ఉండేది. ఇప్పుడు కూడా అలాగే జరిగినట్లుగా స్వీకరించుము, వారు గనుక అనుసరించడానికి వ్యతిరేకిస్తే ! ఈ 'అంతిమం' గూర్చిన జ్ఞానం కలిగి యుండే వారు ఎప్పుడూ ఒక్కరే ఉంటారు. ఎందుకంటే ఎవరైతే దానితో పరిపూర్ణ సమన్వయం పొంది ఉంటారో వారిని మాత్రమే ప్రకృతి తన పరికరంలా తయారుచేస్తుంది. (దైవవాణి) అశరీరవాణి కూడా అతనికే వెల్లడి అవుతుంటాయి. మరియు 'అది' మాత్రమే ప్రకృతి ప్రయోజనానన్ని నెరవేరుస్తుంది. పరంపర ఆ వ్యక్తి ద్వారా మాత్రమే కొనసాగుతూ ఉంటుంది. ఇప్పడు ఇతరులకు నమ్మిక కలిగించే విషయానికి వస్తే అది ప్రేమ మాత్రమే ! ప్రయత్నం చేయాలి. ఒకవేళ ప్రజలు అలాంటి వ్యక్తిని గుర్తించినట్లయితే విస్తారమైన అతని ఆధ్యాత్మిక సంపదకై ప్రకృతి భావనకు తగినట్లుగా తమ విబేధములు దాట గలగాలి. అది ఎలా సంభవింస్తుదో అయినప్పటికీ ! ప్రకృతి ఒక్క వ్యక్తియే పరిపూర్ణ సౌభాగ్యముతో ఉద్దరింపబడవలెనని కాంక్షిస్తుంది. మరియూ ఆదియే జరుగుతుంది. నిజమైన ప్రేమికుడు ఒకే ఒక్క ప్రేయసిని కోరుకుంటాడు. మరియు ఇదియే స్థాయికి ప్రకృతి తనకు తానే వెళ్ళింది. నేను కూడా ఇదియే వాంఛిస్తున్నాను. తన భర్త కే అంకితం కావాలనుకొనే భార్య ఒకే ఒక వ్యక్తిని భర్త గా స్వీకరిస్తుది, అలాగే భర్త కూడా ఒక్క దృష్టి కలిగి ఉంటాడు. దీనిని సరిగ్గా అలాగే గ్రహించు. ఇంతకంటే మరింత వివరణ చేయాల్సిన అవసరం లేదు !

"S1 నన్ను ప్రేమించాడని చెప్పగలడా? ఏ మాత్రమూ కాదు. అతనికి కనుక ప్రేమే ఉంటే ఈ విషయం యొక్క ప్రకటన మొదట అతనికి మాత్రమే అవతరించి ఉండేది. నా జీవితం అంతిమ క్షణం వరకూ అతడు నిలుపుకున్నది అలవాటయిన ప్రేమ క్రీడ మాత్రమే అడుగకుండా నా అవసరాలు తీర్చడం, ప్రేమకు నిదర్శనమనుట నిర్వివాదాంశమే ప్రేమకు ఊతం ఇచ్చేవే కాని 'ప్రేమ' అని పేర్కొనలేము. యజమాని యొక్క ధోరణి, కోరికలు ఖచ్చితంగా అంచనా వేసి సరిగ్గా ఆయా సమయాల్లో అవన్నీ సమకూర్చి పెట్టే సేవకునిగా ఉదాహరణ

ఉన్నది. కాసేపు అతన్ని పొమ్మని చెప్పి చూడు., అతడు నిన్నేమైనా లెక్క చేస్తాడేమో చూడు ! నన్ను మరొక విషయం చెప్పనీయ్ ! S1 కే నాపైన ప్రేమ ఉంటే, అతడు ప్రేమ ప్రియ రామచంద్రకు కూడా ఎందుకు అవసరాలు తీర్చడు (గ్లాసుడు నీళ్ళు తీసుకురాడు). అతనికి నా పట్ల ఆకర్షణ ఉండి యున్న యెడల ఇది తనకు తానుగా సంభవించి యుండేది. గతించిన పెద్ద ఋషుల శిష్యులు తమ గురువుగారి దేహ త్యాగము తరువాత వారి ఆధ్యాత్మిక 'వారసులను' ప్రేమించిన ఉదాహరణలు లేవా ?! ఎందుకని !? వారికి తమ గతించిన గురుదేవులు యొక్క బీజము వారిలో ఉందని వారు ఆయన యొక్క రెండవ రూపము అని వారు భావించేవారు. అంతేకదా? అవును అది అంతియే !

ప్రతిరోజు ప్రతిచోటనూ గమనిస్తే ఇదియే జరుగుతుందని తెలుస్తుంది. నా సమాధి అతనికి ప్రియంగా లేదా !? ఎందుకని పాపం ? అది ఎదుకంటే నా కాల్చిన అస్థికలు ఏవైతే ఒట్టి జడములో అవి అక్కడ పాతి పెట్ట బడినవి. ఆ అస్థికల గూర్చి ఎందుకతడు మొగ్గు చూపిస్తున్నాడు ? ఎందుకంటే అతని ప్రేమ ఆ ఎముకలకే సంబంధించి ఉన్నది. నా 'అంతిమ తత్త్వము' గూర్చిన ప్రేమ బాంధవ్యములు లేవు ఏ మాత్రమునూ ! అది గనక ఉండి ఉంటే పైన చెప్పబడిన అభ్యాసము ప్రియ రామ చంద్ర ఎడల జరిపేవాడు. నేను ఒక కథ చెపుతున్నాను. ఊరక వినుము. ప్రియ రామచంద్ర విషయంలో అలాంటి వివేకం ఎన్నడూ ఉండేది కాదు. ప్రత్యేక సందర్భాలలో ఎప్పుడూ నా స్వీయ భావన ఉండేదో అప్పుడు మినహాయింపు ఉండేది ! తన గురుమహారాజ్ కి అవసరమైనప్పుడు దుస్తులు అందించడం, కోర్టుకి వెళ్ళేటప్పుడు ఆయన బూట్లు పాలిష్ చేయడం మొదలగునవి. ఏమిటి కారణం ? అతనికి అవగాహన చేసుకోవడానికి కాని మరియు ఆలోచించడం కాని అలాంటి విషయాల గూర్చి అతనికి తీరిక లేదు. అతడు నాకు అంటి పెట్టుకుని యుండేవాడు. మరియు అంతర్గత పరిశీలనకై తనను తానూ కోల్పోయి యుండే వాడు. మన యొక్క అసలైన ప్రయోజనం ఏమిటో దాని గూర్చే ఆతను పట్టించుకొని యుండే వాడు. మరింక దేనినీ ఎన్నడూ తన ఆలోచనల్లో రానివ్వలేదు. దీని అవసరం లేక పోయినా నేను ఈ పోలికల తారతమ్యాన్ని ముందుంచాను. ఎందుకంటే S1 తన ప్రేమను ప్రియ రామచంద్ర ప్రేమతో పోల్చి

చూసుకోవచ్చును మరియు నా జీవిత కాలంలో  నన్నెంతో ప్రేమిచాననే అతని భావనను వదలు కోవచ్చును. అభివృద్ధి మార్గంలో ఈ ఆలోచనలు అడ్డంకియై నిలుస్తాయి. M1 చర్చలప్పుడు ఇవి సూక్ష్మ విషయాలు, ఇవన్నియూ ఉపయోగించు కోవడానికై ఇవ్వబడ్డాయి, అయితే కావచ్చు.

పైన నేను చెప్పిన దానిని వ్యతిరేకిస్తూ, S1 నీ(M1)తో వాదింపవచ్చును. తనకు నా పైన ప్రేమ ఉన్నట్లయితే నాకు ఎటుల చేస్తుండెవాడో అదియే రామచంద్రకు కూడా చేస్తుండేవాడని విషయంలో ఆ వాదనను వ్యతిరేకించ వచ్చును. రామచంద్ర యే లాలాజీ యొక్క రూపము. విషయము అయితే S1 నాకు ఎటుల చేస్తున్నాడో అది ప్రియ రామచంద్ర విషయంలో కూడా అభ్యసించడం దానికదే ఆరంభమై ఉండేది. అయినా  ఇది ఎలా సంభవిస్తుంది !? S1 రక్త మాంసములతో నిర్మితమైన నా భౌతికమైన దేహాన్ని మాత్రమే ప్రేమించాడు. నాలో ఉన్న ఆధ్యాత్మిక సారములో తన లయత్వమును సాధింప లేక పోయాడు. ఇప్పటికైనా అతడు అది చేస్తే ఆ విషయమే పైకి వస్తుంది., మరియు అతడు రామచంద్ర వైపుకి ఆకర్షితుడవుతాడు. ఒక సేవకుడు తన  గురువు యొక్క అవసరాలను వ్యక్తి గతంగా నేరవేర్చవచ్చును. కాని ఇది అతని అదృష్టానికి  ఏమాత్రమూ రాదు. దానికోసము ఏమిటి చదువుకున్నవారు జమా ఖర్చులనేవిధంగా కలుపుతారో, వాటిని వారే స్వయంగా అర్థము చేసుకోనటు వంటి ఉదాహరణలు లేవా? అవును ఉన్నాయి. మరియూ ఈ విధమైన ప్రేమను కల్గినవారు మార్పిడిగా పొందేమిటో తెలుసా అతిగా భావించే అహంకారమే ! మరి అప్పుడు రామచంద్ర వంటి ప్రేమకు మార్పిడిగా పొందే దేమిటి ? శూన్యము. ఎందుకని  అలాంటి అత్యుత్తమ ప్రేమకు అల్లాంటి ఫలితమా! అసలు విషయ మేమిటంటే అది ఒక దశ. ప్రతిఫలం ఏదైనా  పొందాలనుకుంటే అచట జీతం బెత్తంల అంచనా ఉంటుంది. నేను చెప్పేదానికి అర్థం ఏమిటంటే ఏదైతే శూన్యము అని పేర్కొన బడుతుందో అది మాయకు అతీతంగా ఉంటుంది. మరియు నేను ఈ శూన్యము అనే మాట  అసలైన అర్థములో వాడాను. అతడు దేనికి చెందిన వాడో దానిలోనే మిగిలి ఉంటాడు. ఈ వ్యక్తీకరణకు (అతడు దేనికి చెందిన వాడో దానిలోనే మిగిలి

ఉంటాడు) అర్ధము ఏమిటి ?  దాని అర్ధము అతడు ఎక్కడనుండి వచ్చాడో అక్కడ జీవిచడం ఆరంభమైనదని! వచ్చినది ఎక్కడికి ? అతని గృహములోనికే ! పొందినది ఏమిటి ? ఏమీ లేదు.

ప్రియ సోదరా ఈ విషయాలు ఎవరికి చెప్పాలి ? మరియు ఎవరు వీటిని అర్ధం చేసుకుంటారు ? ముత్యము అయితే రాజువల్ల గాని మరియు నగల వర్తకుని వల్లగాని ప్రశంసింప బడుతుంది ! బరువైన కర్ర మోసే ప్రతీవాడూ శక్తివంతమైన సైనికుడు కాజాలడు. ప్రతీ ఒక్కరూ ఈ దశను గ్రహింప గలుగుట జరుగదు ! అప్పుడు ఏడ్చేది దేని కోసం ? సామర్ధ్యము లేనప్పుడు పోటీ నుండి తొలగి పోవాల్సి ఉంటుంది. ఇక మిగిలేది ఏమిటి అప్పుడు ? ఒట్టి ఆయుధ ధారుడుగా ఉండుటయే ! చదువుకున్న వాళ్ళ విషయం లో గ్రంధా లేవేవో ప్రోగు చేసుకొని ఉండటం ! మరియు చదువు లేని వారి విషయంలో ఒట్టి మొరటు కోపము ! నా ప్రియ సోదరా తాము అర్ధము చేసుకోలేని గ్రంధాలు దాచుకొని ఉంచుకొనే వారి ఉదాహరణ లు లేవా ? తప్పక ఉన్నారు., అలాంటి వారు. వారెవరు ? ప్రశిక్షకునిగా !! నా ఉద్దేశ్యములో పాత తరహా వారు కొత్త విధానమునకు చెందిన వారు కారు! వారు 600 మంది శిష్యులను చేర్పించామనే మత్తులో ఉన్నారు!

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

తన నిర్దేశము కొనసాగిస్తూ బాగు చేయవలసిన ఆధ్యాత్మిక సత్సంగ సహోదరుల సమూహము ఉటంకిస్తూ, “వచ్చే స్టేషన్ లో ఘనమైన స్వాగతాలు అట్టహాసాలు, ఏదో ‘సింహము’ వస్తుందనే ముద్ర వేసినట్లు సృష్టించడమూ ! ” అనవసరమైన వాతావరణము మితిమీరి నెల కొంటున్నట్లు ఉంది. నివాస స్థలములోనే ఇప్పుడు  సత్సంగము ఆరంభము అవుతున్నది. ప్రార్ధన ఉపన్యాసము మొదలవుతుంది. ‘మన పూజ్యగురువు ఉన్నత దశకు చెందిన యోగి.’

ఆయన సమాధి ఫతేఘర్ లో ఉన్నది. ఆయన తన గురువును ఎంతగా ప్రేమించే వారంటే, దానికి ఉదాహరణయే లేదు ! ఇప్పుడు ! ఆయన ఎలాంటి విలువైన కార్యము నిర్వహించే వారంటే అది చూడటానికి కనులు కావాలి. ఒకసారి ఆయన ఒక వృద్ధుడైన యోగిని

కలుసుకోవడం జరిగింది. ఆయన వీరికి ఎంతో గౌరవము ఇచ్చి అడిగారు. మున్షీజీ ఎందుకని ఈ దశ నా అదృష్టమునకు నోచుకోలేదు ? ఆయన బదు లిచ్చేరు. అది గురువు యొక్క సమర్థతయే ! ఆయన తాను ఎవరిని ఎంపిక చేసుకున్నారో వారిని తన ఇచ్చ వచ్చినట్లు తీర్చి దిద్ద గలరు. వీలైనంత వరకూ ఆయనకు ఆనందాన్ని కలుగ చేయాలి. ఆధ్యాత్మికతలో లెక్కింప తగ్గది ఇదియే ! మిగతాది అంతయూ గ్రంధాలు నిల్వ చేసి యుండుటయే ! నేను కూడా ఇది చేసాను. నేను నా సాధ్యమైనంత మేర నా గురువును ఆనంద పరచాను. మరియు ఆయన కృపయే ఈ సేవకునికి ఈ దశ పట్టే అదృష్టాన్నిచ్చింది ! సోదరులారా ఇది మాత్రమే ఆసలైన సద్వస్తువై యున్నది ! దీనిని ఎన్నడూ మీ పట్టులో నుండి జారి పోకుండా చూసుకోండి ! సారాంశముగా ఇదియే ప్రయోజనకారి మరియూ చివరికి ఈ విషయాలే ఉపయోగపడతాయి. ఎందుకంటే గురువుతన త్రోపు ఇచ్చేంత వరకూ ఎవరూ ఈ భవసాగరమును దాటలేరు. ప్రజలు ఈ ప్రారంభో పన్యాసమును విన్నారు. మరియు ఆయనను ఆనంద పరచేందుకు సాధనాలు అన్వేషించడం మొదలు పెట్టారు. ఒకరు ధోతిని పట్టుకొన్నారు. మరొకరు రహస్యంగా ఆయన జేబులో డబ్బును వదిలారు. ఈ డబ్బు తన జేబులో చుసి గురువు పెదాలపై చిరునవ్వు. గురువు ఆనందమును నిలిపి ఉంచాలంటే ఇదియే మార్గమని శిష్యుడు అవగాహన చేసుకున్నాడు. అప్పుడిక తరువాత ఏమిటి !? నాణెములు, నోట్లు గౌరవంగా గురువు ఆనందానికై బహుమతి గా ఎన్నెన్నో బహుమతులు కుప్పలుగా పడుతున్నాయి. రుచికర తినుబండారాలు రావడం మొదలు మరియు గురువు అవసరాలు తీరిపోతున్నాయి !"

"శిష్యులు ఒక సమస్య చాలా తేలికగా పరిష్కరించారు మరియు గురువును ఎలా ఆనందంగా ఉంచాలో చాలా సులభ సాధనాన్ని కనుగొన్నారు. అందుచే రావడం మరియు తేవడం అనేది కొనసాగించడం ఆరంభమైంది. శిష్యులు విలువ కట్టడాన్ని ఇంకా ఉత్తేజపరిచారు. గురువుగారు తన స్వంత గురువును పొగిడినట్లే వీరు తమ గురువును పొగడడాన్ని బోధించాడాన్ని ఆరంభించారు. తప్పకుండా మూలకారకమైన శ్లోకము జ్ఞప్తి లో ఉంది. మరియు ఎవరికీ ఇదే సందేశము కావాలన్నా ప్రచారము చేయబడుతున్నది. ఎందుకంటే ఈ విరాళాల గూర్చి అర్థం చేసుకోవడం తేలిక. 10 లేక 20 రూపాయలతో ఎవరికైనా హాయం చేయడం

చాలామంది ప్రజలకు సులభమైన క్రీడ, కొందరికి ఇది కూడా కష్టమే! అయినా సందర్భము వచ్చినప్పుడు వారు కూడా పిల్లలకు జబ్బు చేస్తే వైద్యునికి ఇచ్చినట్లు గానే ఇవ్వడం జరుగుతున్నది. ఇప్పుడు ముటా సభ్యులు సమావేశమైనారు. సోదరా ఎంత మంది ఉన్నారో పట్టీ చదవండి ! ఇది చూసారు. ప్రోగు అయిన ధనమును చూసుకొని తన వ్యక్తి గత అవసరాలకు సరిపడా రాలేదనుకొని సభ్యుల సంఖ్య చాలలేదని అంటారు. ఇప్పుడు దశ ఎలా ఉంది. ?? గురువు ఆధ్యాత్మికత మర్చి పోయాడు. ఈ శిష్యుల సంఖ్య మరియు ప్రోగైన డబ్బు గూర్చి మాత్రమే ఆందోళన చెందుతాడు. శిష్యులు అప్పటికే పవిత్ర శ్లోకమును అనగా గురువును ఆనందముగా ఉంచాలి అనేది వినియే ఉన్నారు. మరియు వారు తమ కర్తవ్యమునకు బద్ధులై చాలా నిజాయితీగా మరియు హుషారుగా ఉన్నారు. ఇప్పుడిక ఆదుర్దా యింకా పెరిగి పోయింది. ఏ శిష్యులైతే గురువుగారి ఆనందాన్ని నిర్వర్తించారో, చూసారో వాళ్ళను ఆనందంగా గురువుగారు ఉంచాలి. వాళ్ళు వండే పాత్రలలో ఉప్పు లేకుండా వదిలి వేసి పారిపోకుండా చూ సుకోవాలి !

“మన ఆధ్యాత్మిక సహచరుల సత్సంగపు స్థితి సరిగ్గా ఇలాగే ఉంది కదా! దీనిని నగ్న సత్యంగా S1 మరియు C1 మొదలగు వారి ముందు ఉంచుము. నీ మిత్రులైన M1 మరియు ఇతరులు వారి దశ ఈ వర్ణనవలె ఉందని ప్రమాణం చేసి చెప్పండి ! ఓ భగవంతుడా ఇలాంటి విషయాలు నా వారసులకు ప్రాప్తించకుండా ఉండుగాక ! మరియు ఒక వేళ ఇది ప్రాకినా ఇది తుడిచి పెట్టుబడి పోవుగాక !”

“నీకు తెలుసా నా ప్రతినిధి, వారసుడు ఎవరో? ఎవ్వరు నా వారసుడిగా ఇంక ఏ మాత్రమూ మిగిలి లేరు. ఎవరైతే నన్ను తమ హృదయాల్లో స్వీకరించి తమలోనే నివసింప చేసుకో గల్గి మరియు నేను ఎవ్వరినైతే ఇష్ట పడ్డానో నా వారసునిగా తలంచానో అతని కృపకై కేంద్రీకరింప బడిన వారే నా సంతానము. ప్రజలు ఎవ్వరినో ఒకరిని లేక అధికారిని ప్రసన్నుడిగా చేసుకోవడం కోసం ఎన్ని కష్టాలు పడ్డారో ఎన్ని పద్ధతులు, ఉపాయాలు పన్నారో కేవలం దైవానికే తెలుసు. చివరికి ఆ అధికారి ప్రేమ ఎవరు పొందారో కనుగొని అతడిని భూమి మీద

అందరికంటే ఎక్కువగా ప్రేమించడం ఆరంభించారు. ఫలితంగా అతని హృదయంలో హత్తుకొని పోయి, అతని సిఫారసు ద్వారా వారి ప్రయోజనాలను నేర్చుకున్నారు. ఈ ఉదాహరణ సామాన్య ప్రాపంచిక ప్రయోజనానికే సంబంధించినా, మీరు మీ వర్గములో చెందిన పరిస్థితులకు ఇది అనుసరిస్తే నా కృప మీ పై వర్షించడం ఆరంభం కాదా !? అయినా ఎవరికి ఈ అవగాహన ఉంటుంది?

18-12-1945

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: "ప్రజలు ఎన్నో చెదర గొట్టే ఆలోచనలు వస్తున్నాయని ఫిర్యాదు చేస్తుంటారు !"

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

నిర్దేశం ఇస్తూ "నా నిర్దేశపు కాపీ తో బాటు స్వామి వివేకానంద నిర్దేశాన్ని కూడా జోడించండి. ప్రియమైన M1 నీవు ఎవ్వరినైతే కలుస్తావో వారికి ఇది మాత్రమే అవకాశమని నేను ధృడంగా నిశ్చయించు కున్నాను. వారు ఋజువు చూసుకోవడానికి రావచ్చును. కాని ఇప్పుడిక ఆలోచించడం అదే ధ్యాసతో ఉండడానికి సమ్మతించేది లేదు.

"S6 ఏ మాత్రమూ మంచి అవగాహన గలవాడు కాదు. అతడు భండారా సమయం లో ఆహారం వడ్డించడానికే మొగ్గుచూపిస్తాడు. అతడు వార్శికోత్సవమునకు హాజరయిననూ ప్రాపంచిక ఆనందామృతం పానం చేయాడమే తప్ప ఇంకనూ కృపను పానం చేయడం అలవాటు కాలేదు. F1 లాంటి ఇతరులు సరళమైన ప్రవృత్తి కలవారు. మోసాలను వాదనలను పట్టించుకోరు. వారి విషయంలో త్వరపడి ఏ నిర్ణయం తీసుకున్నా అది క్రూరత్వ పరిధిని తాకినట్లే అవుతుంది. ఇతరులు ఎప్పుడు ఉంటారో అప్పుడు M1 వారిని కలిసి వారిని తమ పరీక్షలు చేసుకోమని అవశ్యకముగా చెప్పాలి. నిస్సందేహమైన విషయమేమంటే పరీక్ష గూర్చి. ప్రాణాహుతి అసలు స్థాయి, స్థితి నుండి ఇస్తే వారు దానిని తెలుసుకొనేది ఎట్లా ?! ఇది ఎవరైతే ఆ వ్యక్తితో సత్సంఘము చేస్తారో క్రమంగా వారికి తెలుస్తుంది. అందువల్ల వారు అంతే సమయాన్ని సత్సంగము లో గడుపుట మంచిది. స్వంత ప్రదర్శన ఆపితే C1

నిస్సందేహముగా అర్థం చేసుకోగలడు. S1 కి అతని అంచనా ప్రకారం సత్సంగము యొక్క అవసరము లేదు. అతనికి తెలుపుము. అతనికి నిజంగా దాని అవసరం లేకోపోతే అది సమస్య కాదు. కాని సోదర బంధము కలిగి యుండుట నిస్సందేహముగా అవసరము. ఇప్పుడు జరిగే భండారాల యొక్క అవసరము ఏమిటి అని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే వారి నాయకుల తత్వమే అలా ఉంటే వారి అనుచరులు కూడా అదే తత్వమును కలిగి యుంటే సమస్య ఏముంది ? మరియు C1 కి వారికి ఏవిధమైన మార్గదర్శకత్వము చూపే హక్కును కోల్పోయాడు. అందువల్ల అతని స్వంత మాటల్లోనే, S1 ఎప్పుడైతే ప్రయోజనం గూర్చి ఆలోచిస్తాడో అప్పుడు ఆతను తన శిష్యులకు శత్రువులా కన్పిస్తాడు. ఈ వివరాలు M1 కి ఎందుకని ఇవ్వబడ్డాయంటే అతడు వీటన్నిటి గూర్చి అలోచిం చి, అవసరానికి తగినట్లు సంభాషించ డానికి సిద్ధం అవుతాడని.

“మరొక భావన సర్వ సామాన్యంగా నెలకొంటున్నది. నీవు అనగా M1, రామచంద్రను పై ఉద్ధరించావని, నేను ఈ భావాన్ని కూడా వేలెత్తి చూపాల్సి వచ్చింది. జవాబు ఏమిటంటే ఎందుకని నీవు అతన్ని 13 సంవత్సరాలుగా ఉద్ధరించలేదు ?? మరియు అలాంటి శక్తి వంతమైన స్థితులు ముందుగా ఎందుకు సృష్టింప బడలేదు ? రామచంద్ర యొక్క ఆధ్యాత్మిక స్థితి బాగున్నదని అందరికీ అగీకారమే ! S1 కి కూడా ఇది తెలుసు మరియు అతని సూక్ష్మ సునిసత్వాన్ని సమ్మతించాడు. ఈ విషయం/సంగతి ఒక్కసారి S1 కి గుర్తు చేయి. ఎప్పుడు రామచంద్ర S.. కి వెళ్ళాడో అప్పుడు S1 కి తన స్థితి గూర్చిన ఎఱుకను ఒక్క క్షణం లో నే ఇచ్చాడు. మరియు తన ఉద్దేశ్యము మరియు ప్రయోజనం అది ఏమైనప్పటికీ పరిపూర్ణ లయత్వం తన భాగ్యానికి ప్రాప్తించినట్లు, తాను అన్ని వేళలా దానికోసమే ప్రయత్నిస్తున్నట్లు చెప్పాడు. S1 కాని మరి ఎవ్వరైనా అలాంటి ఉన్నత ఆదర్శాన్ని దృష్టిలో పెట్టుకొన్నట్లు చెప్పగలరా? మరియు ఆ స్థితికి రావడానికై ఎవరైనా అంత ఆవేదన పొందగలరా అయ్యో ఈ ఆవేదన ఎలాగైనా మన ప్రజలలో అభివృద్ధి చెంది యుంటే మన వర్గములో మూర్తి మంతులు లభ్యమయ్యి ఉండేవారు. ఇది ఏదో సామాన్యమైనది కాదు. దీనిని గూర్చి మాట్లాడటం తేలిక. ఎంతో సమయం వృధాగా పోయినప్పటికీ వారు ఇప్పటికైనా దానిని ప్రయత్నించి ఫలితాన్ని

చూడవచ్చును. M1 ప్రశ్నకు జవాబు ఏమనగా వారు దానిని స్వీకరించినట్లైన ఈ వైపునకు తప్పనిసరిగా ఆకర్షింపబడేవారు.”

19-12-1945:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

M1 కై నిర్దేసము ఇస్తూ “C1 ఎంతో జిత్తుల మారి వాడు. మోసము, వంచన మరియు రెండునూ చేయగలవాడు మరియు ఇతరులను అదుపులో పెట్టగలవాడు. అతన్ని మరో మామ (N1) గా తీసుకో, బేధమేమంటే S1 కుస్తీ పట్టే రకం, ఇక్కడ C1 ఏమో వ్యాపార మనస్తత్వం. దుకాణం తీసి ఉంచడం ముఖ్య విషయమం మరియు తీయదనము ముఖ్య ప్రయోజనము. నూరు తిట్లు తిట్టు ఆతను ఏమీ ఉద్రేక పడకుండా ఊరకే వింటాడు. అతని చెవులు తెరిపించి అతని నుండి జవాబును పొందుము. అతడు తాను ప్రజలను మోసం చేయట్లేదని ప్రమాణము చేస్తూ ప్రకటించమను ! అతడు పాత రకపు గురువు హోదాతో సంతృప్తి చెందినట్లు నేను భావిస్తున్నాను. శిష్యుల చెవులలో ఏదో ఒక మంత్రాన్ని గొనిగితే చాలు. అతడు తన ఆధ్యాత్మిక అదృష్టాన్ని చెడగొట్టు కుంటున్నాడు. మరియు ఇతరులను మోసం చేసాడు. ఈ నేరము పోగొట్ట సమానమైన దేమీ లేదు. దీనిని నివారించడానికి ఏ ఉపాయమూ లేదు.

ప్రజల విశ్వాసమును స్వార్థం ప్రయోజనంకై తీసుకుని వారిని చెడగొట్టి అందుకే తప్పక శిక్ష పడుతుంది. వ్యక్తి తన హోదా సమగ్రత పూర్తిగా తెలుసుకుని కూడా వర్తమాన కాలపు పూజ్య గురు దేవునిలా ఫోజు కొట్టి ప్రజలను ఆకర్షించడం కంటే ఘోరం పాపం ఏముంటుంది ఈ దశయే కొనసాగుతూ ఉంటే వారు ప్రజలకు ఎంత పెద్ద మొత్తం లో ప్రమాదం తెచ్చిపెడతారు ఆలోచించు. ఆ పేర ప్రజలు బ్రహ్మవిద్య పొందాలని వచ్చారు. అది ఏమిటో వారే అంచనా మరియు గణన చేసుకోవాలి. అపకీర్తి పొందేది. ఎవరు నేను ఆ సC1 యా ? ఇప్పుడు నేను ఒక ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చాను ఒకవేళ సంఘటనలు నన్ను ఒత్తిడి చేసినా లేక కాలాలు మార్పు చెందడం వల్ల నేను ఏదైనా చేసేట్లు చేస్తే అది వేరే విషయం. వ్యక్తి కోర్కెలు లేని

వాడు మరియు లోభత్వము తొలగడమో లేక దాదాపుగా లేనివాడుగా అవ్వడమో జరిగితే తప్ప శిక్షణ ఒసంగుటకు అనుజ్ఞ ఇచ్చేది లేదు మానవుడు ఎంతయో చేయగలడు. మనిషి ఇతరులకు శిక్షణ ఇవ్వడం మాత్రమే కాదు చేసేది C1 లంఘించాడు మరియు కూర్చున్నాడు. తాను సర్వమూ పొందినట్లుగా అతను తనకు తానే గురువు అయిపోయాడు. తన గురువుగారికి కూడా తేజస్సును ఇచ్చాడు. తనకు తానే ప్రయోజనం పొందాడు. తన అన్ని ప్రయోజనాలను పొందాడు. ఇంకా ఉత్తమమైనవి ఏమున్నవో అతనికి ఇది మాత్రం చాలు. అతడు గౌరవం పొందడం ఆరంభమైనది. గురుత్వ వ్యాపారం దూరతీరాలకు పాకినది. ప్రజలు అతడిని కీర్తించడం ఆరంభమైనది. చక్కగా నిర్వహించబడుతున్న ప్రజల ఉత్సవాలు అతని హృదయానికి ఆనందాన్ని ఇస్తున్నాయి ప్రజలు వచ్చి పడుతున్నారు కుప్పలుగా. ఇక అతడు కోరుకునేది ఏముంది. అతను విచ్చేస్తున్నాడు. ఎంతగానో పనిచేస్తున్నాడు. మున్ముందు కాలానికి కూడా చక్కగా పథకం చేయబడుతున్నది. అతడు తన నామమును చిరస్థాయి చేసుకున్నాడు. ఆహా ఎంత సాధించాడు.

“ప్రాపంచిక శిక్షణలకు వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. ముఠాతత్వం కి ఎంత రక్తం పారింది. తన ఔన్నత్యం నిలుపుకోవడానిక ఎంత గొప్ప క్రూరత్వం చూపబడింది. వ్యక్తి తన హోదాకు ఎన్నో పనికిరాని ఉపాయాలు అనుసరింప బడుతున్నాయి. ఎన్ని విందులు ఏర్పాటు చేయబడాలి. ఎన్ని పాదాలు కడగాలి. వ్యక్తిగత ఆనందాలకు ఎంత శ్రమ పడాల్సి వచ్చినదో ఇప్పుడు ఒక్కసారి ఆలోచించు. ఎంత డబ్బు, కాలం గడప పడినవి ఇదంతా జరగడానికి. ఎంత కష్టపడాలి. జీవితంలో పెద్ద భాగం ఈ పిచ్చి పరుగులకై గడప బడినది. మరియు వ్యక్తి తరచుగా తన పథకాలకు తగినట్లుగా విజయం పొందడు. అంతేకాక చాలా ప్రమాదాలు. ఎన్నో రకాల నష్టాలు. చాలా విధాలైన కష్టాలు ఉన్నాయి.”

“అందువలన గురుత్వపు ఆట మొదలు పెట్టడం ఉత్తమం అది ఈ రోజుల్లో కొత్త తరహా గురువుగా అది బాగా నెలకొని ఉన్నది మరియు ప్రఖ్యాతి చెందినది మరియు ఎవరో ఏదో ఎవరికీ లోటు గొణగడం మరొకరు ఇంకొకరికి చేతుల్లో చేతులు ఉంచడం జరుగుతుంది ప్రియ సోదర

శిష్యుల సంబంధం సరిగ్గా స్థిరపడిన లేదా అనేది జ్ఞాని కానీ లేక ఆ గురువు అనబడే అని పిలువబడే వ్యక్తికి తనలో ఆ సమర్థత ఉందా లేదా అనే ప్రశ్న లేదు తన ప్రయోజనం నెరవేరినది అనేదే ముఖ్యం గురుత్వమే చివరి గమ్యం తన అన్న పానీయాలను తీసుకోవడం తన అవసరాలను తీర్చుకోవడానికి ఆదుర్దా పడటంమే పని. అందువల్ల మీరు అంత తేలికగా గురువు అయిపోయాడు మరియు ఏ హాని చేసినా ఫరవాలేదు. ఇది చక్కని ఉపాయం లా ఉన్నది. సోదరా ఇది ప్రతి వారి చేత అనుసరింప బడాలని నేను అర్థం చేసుకున్నాను అయినప్పటికీ అంతిమ భాగ్యము ధృవ పరచబడినదా…? ఏ మాత్రమూ లేదు అలాంటి వ్యక్తికి మొట్టమొదట లోతయిన బీటలు సిద్ధంగా ఉంటాయి. అలాంటి వ్యక్తిపై భగవానుని కృప ఎన్నడూ పడదు. అతని కుటుంబ సభ్యులు ఎన్నడూ ఆ దైవ సామ్రాజ్యంలో అడుగుపెట్ట లేరు. మరియు ఆ దొంగ గరువు జీవితాల్లో త్వరలోనే లేక తర్వాతనో ఎవరైనా అసలైన సమర్థత ఉన్న వారు వస్తే ఇతడిని మోసగాడిగా గుర్తించడం జరుగుతుంది. అలాంటి వ్యక్తులు దైవం పేరిట పన్నులు వసూలు చేయడం జరగడం లేదూ ! అది క్షమార్హమైన విషయము ఏ మాత్రము కాదు. అతనికి ప్రాప్తించాల్సినది అక్కడ ఉంటుంది. వినాశనం సంభవిస్తుంది. మరో మాటల్లో చెప్పాల్సి వస్తే ఇది దోపిడీ గాడికి తనను తాను సమర్పించుకోవడమే ! అంతిమ భాగ్యం గురించి మాట్లాడుకోవడం దేనికి అసలు ప్రారంభమే వ్యతిరేక ఫలమైతే ! మొట్టమొదట నుండే తన తుచ్ఛమైన స్వార్థపరత్వమే మితి మీరి పోతే ! ఏ విధమైన ఆధ్యాత్మికత ఉంటుంది ? ఎన్నడైనా ఈ వ్యక్తులు నా పై ఆధ్యాత్మికత కై ఆధారపడి నారని చెప్పగలరా! అది గనక అసలు విషయమైతే ఇలాంటిది ఎన్నడూ జరగవు. ఏ వ్యక్తి అయితే అన్ని బలహీనతలు తుడిచిపెట్టగల సమర్థుడో అతని ముందు తన బలహీనతలు బయటపెట్టడం మర్యాద లక్షణం కాదా !? వారు అది ఎందుకు చేయరు. సిగ్గు అవమానములు గూర్చియే కదా ! అదే జరిగితే ఎవరైనా తమ లోపము తెలుసుకొని తమను అపకీర్తి పాలు చేస్తారు. శిష్యుల మనసులు ఇప్పటికే మూసుకుపోయాయి. గురుదేవులకు అతీతంగా ఏదీ తలంచ లేకపోతున్నారు. వారొక వేళ ఆలోచించినా ఎన్నడైనా అవగాహన చేసుకోగలిగినది ఏమైనా ఉన్నదా! ఆహా ఎంత చక్కని యంత్రాంగం దైవం మాత్రమే మనల్ని రక్షింపగలడు !!!

“ఈ వ్యాసము 17.12.45 న చెప్పిన దానితో జోడించబడి ఉంటుంది”

“ఎంత సాహసం! ఆహ్ ఎంత ఉత్తమ విషయం ! ఇప్పుడు మేము దానిని కాపీ చేయాల్సి ఉంది ఇది ప్రాపంచికతను హామీ గా ఉంచుతుంది. ఎవరైతే ఇక నుండి ప్రపంచాన్ని సంరక్షించాలో వారికి. అది భగవానుని ఒక్కరికి మాత్రమే తెలుస్తుంది. ఇప్పుడు సోదరా ఇది మేము భగవానుని పవిత్ర నామములో అనుసరిస్తాం. ప్రాపంచికత తప్పక నిర్వహించబడాలి మరియు అంతిమము గూర్చి మనము ఏమి చేయాలి !? దానికోసం పూర్తి గురుదేవుల బాధ్యులుగా ఉంటారు. మరియు ఆయన దానిని చక్కగా నిర్వహిస్తారు. ప్రియ సహోదరులారా నేను ఈ విషయాన్ని చాలా బాగాను చక్కగాను తెలియజెప్పాను. ఆ విషయంలో నాకు సంబంధం ఉంటే ఎందుకు నేను గురువు వద్దకు ఈ వ్యవహారాన్ని తీసుకువెళతాను ? ఆయన కూడా కొంత విషయానికి బాధ్యులు ఉండాలి కూడా. లేకపోతే మనం ప్రతిది మనకి మనమే చేయాలా. ఇప్పటి నుండి చివరి వరకు సంరక్షణ జాగ్రత్త చేసేది ఆయన మాత్రమే. దానిని గురించి మనము ఏమి చేసేది లేదు. ఆయన అది చేస్తారా లేదా అనేది ఆయన పని మాత్రమే. ఏది ఏమైనా ఆయన అది చేస్తారు. నేను అది పరిపూర్ణంగా నమ్మి ఉన్నాను. అది ఆయన బాధ్యత మాత్రమే. మరియు ఒకవేళ ఆయన ఆది చేయకపోతే ఆయన దానికి జవాబుదారిగా ఉండరా ? తప్పక ఆయన కూడా దానిని వదలరు. భగవానుడు ఇద్దరిలోనూ ఉన్నాడు మరి అటువంటప్పుడు ఆయన గురుశిష్యులు ఇద్దరికీ న్యాయం చేకూరుతుందని వారి కర్తవ్యములను పట్టించుకోకుండా ఉండడం ఎలా సాధ్యమవుతుంది ? ఆయన అది చేయకపోతే అప్పుడు నేను ఆయన ఉనికి గూర్చికూడా సందేహించవలసి వస్తుంది. తన కర్తవ్యం బద్ధకించడం అనేది ఆయన విషయంలో ఉండటం సాధ్యమా ? సరే ఇవన్నీ రోజువారీ మామూలు విషయాలు. ఉదాహరణకి నేను ఒకరోజు కోర్టు నుండి తిరిగి వస్తున్నాను అప్పుడు రెండు గాడిదలు పోట్లాటలో తన్నుకుంటూ నా వెనుకగా వచ్చాయి. నేను ధ్యానస్థితిలో ఉండుటచే భగవానుడే ఆందోళన చెందాడు. నేను కింద పడి నలిగి పోతాను మరియు అదే జరిగితే ఈ ప్రపంచంలో తనకు బానిస వలె భక్తితో అంకితమైన భక్తుడే లేకుండా తాను ఉండిపోవాల్సి వస్తుంది. అప్పుడు ఏమి జరిగింది. భగవానుడు ఒక దేవదూతకు అనుజ్ఞ

ఇచ్చాడు. ఆ రెండు గాడిదలను విడదీయమని లేకపోతే ఈ బీదవాడు గాయపడతాడని. ఆ ఆజ్ఞ వెంటనే అమలు చేయ బడినది. మరియు రెండు గాడిదలు విడదీయ బడ్డాయి నేను ఇది ఒక చక్కటి ఉదాహరణగా ఇస్తున్నాను. ఇలాంటివి ఎన్ని జరిగి ఉంటాయో కదా ?! ఎంతని వర్ణింపను. చిట్టచివరకు ఈ దృఢ విశ్వాసము నాకు వచ్చింది. భగవంతుడు సహాయము మరియు ఉపకారము చేస్తాడు అని. తప్పక చేస్తాడు. ఎప్పుడైతే గాడిదలను విడదీయడానికి సహాయపడ్డాడు అంటే ఆయన మానవునికి సాయపడటం లో ఎలా వెనుకంజ వేస్తారు. మరి మనిషి సంగతి ఇలాంటిది. అతడు తన పూర్తి శక్తితో గురువుగారి చేతిపై గుచ్చడానికి గోళ్ళు ఎత్తు ఉంచి తన చేయి గురువు చేతిలో వేసి తన బాధ్యతను గురువుకి అర్పణ చేస్తాడు. ఈ విషయాలు ఋజువు దశను తెలియజేయవా ? చేతిని పట్టుకోవడం హాస్యం కాదు. వ్యక్తి బంధములు జీవితకాలము నిలుపుకోవాలి. అంతేకాక గురుదేవులు ఎప్పుడైతే చేతిని పట్టు కుంటాడో ఆయన జీవిత కాలం తర్వాత కూడా ఆ బంధము నిలుపుకోవాలి. ఎందుకంటే ఆయన గురువు కనుక. ఆయన భవ సాగరమునకు అతీతముగా తీసుకువెళ్లాలి. ఆయన వదిలించు కుంటాననడం హాస్యం కాదా ? అయన నా వాడైనాడు దానికై ఆయన ధనము కూడా పొందాడు. ఆయన చేతి మీదుగా దీక్ష తీసుకునేటప్పుడు నేను ఆయనకు కానుక కూడా ఇచ్చాను. అందువల్ల ఒక్క క్షణం ఆలోచించు గురువు డబ్బు కూడా తీసుకున్నాడు. శరణాగతి అంగీకరించాడు. మరియు చేతిని కూడా పట్టుకున్నాడు. అలాంటప్పుడు మరి ఆయన మనకు సహాయం చేయడు. అనే భావన ఎలా వస్తుంది ఇప్పుడిక కావాల్సింది ఏముంది ? ఇంతకంటే చవక అయన గురువు ఎవరికైనా ఎన్నడైనా లభిస్తాడా ! ఏ మాత్రమూ కాదు. సోదరులారా ఇక మిగిలేది ఏముంది. నేను నా పూజ్య గురుదేవుల యెడల అనుసరించిన దానిని మీరు అనుసరించడానికి సరిపడ సమర్థులుగా ఉండండి. అది ప్రాపంచికము మరియు అంతిమమును చక్కగా స్థిర పరచబడి ఉంటుంది. ఇక దానిని గూర్చి చేయవలసినది ఏమీ లేదు. అలాంటి గురువును పొందిన తరువాత కూడా ఇంకా ఏమైనా మిగిలి ఉంది అంటే అలాంటి గొప్ప సమర్ధత కలిగి యున్న గురువును పొందడం లో గల లాభం ఏముంది ? మనకు ఇష్టం వచ్చిన ఎవరి దగ్గర సైనా దీక్ష తీసుకొనవచ్చును. మహా అయితే ఖర్చు పెరిగేది సంవత్సరానికి

ఒక ధోవతి గురువుగారికి ఇవ్వడానికి అంతే కదా !? ఇది కూడా మిగతా బాధ్యతలు బరువులకు జోడించవచ్చు. ఒకవేళ ఆయన మన స్థలం లోనే ఉండి పోయారంటే రోజు అది నిస్సందేహముగా నష్టమే. కానీ ఒకవేళ గురువు ఇలాంటి రకం అనుకుంటే మనం 365 శిష్యులు ఉండే గురువులు ఎంపిక చేసుకోవడం కష్టమేమీ కాదు. అప్పుడు ఆయన రోజుకు ఒక శిష్యుడు చొప్పున సంవత్సరానికి ఒకసారే ఉంటాడు. ఇప్పుడు మిత్రులారా ఇప్పుడు విషయమంతా ఇక నుండి ఆయన బాధ్యత గా ఉంటుంది. ఎందుకంటే నేను నా స్థితిని స్పష్టం చేశాను. నేను ఆయన్ని ఎందుకు నా గురువుగా ఎంపిక చేసుకున్నాను తెలియజెప్పాను. లేకపోతే గురువులకు కరువు లేదు. ఒక వ్యక్తి తనకు ఇష్టం వచ్చిన వ్యక్తిని ఎవరినైనా గురువుగా పొందవచ్చును. అంతిమ సత్యం వద్ద క్షమార్పణ పొందడం గూర్చిన సమస్య లేకపోతే ఆయన మాత్రమే నా గురువుగా మిగిలి ఉంటారు. ఎప్పుడైతే ఎలాగైతే ఇది ఇలా వచ్చినప్పుడు అంతిమ సత్యం నా భాగ్యము, నాకు ఎందుకు ప్రాప్తించదు ? మరియు ఈ ప్రపంచములో నా పేరు ప్రకాశించాలని కోరుకోక పోవడానికి కారణము లేదు. ఇక్కడ వినండి ప్రియమైన అయ్యా ! ఎవరికి అంతిమ గమ్యం భద్ర పరచబడి ఉన్నదో అతని గురించి ఎన్నడైనా ఎటుక ఏమైనా ఉన్నదా ? ఏ గురువు అయితే సమర్థుడు కాడో ఆయన గూర్చి తప్పక గ్రహింపు ఉండాలి అది మంచిది. మరియు సామెత ఇలా ఉంటుంది. ఓ గురువా లేక దైవమా ! నీవు నాకు భక్తి లేక పోయనా, ఆయన భవసాగరాన్ని దాటించే గలిగితే అప్పుడు అది నిజంగా నీ చేత దాటగలిగి నట్లే సుమా ! అంతేగాక నాకు ఆయన పై ప్రేమ ఉన్నది. అంతేగాక ఎవరైనా ఆయన్ని, అంటే గురువు గారిని చిన్న మాట అనమనండి. చూద్దాం నా దుడ్డు కర్ర వాడి బుర్ర పగలు గొడుతుంది. చిన్న అగౌరవపు పలుకు పలికిన వాడి బుర్రను దుడ్డుకర్రతో మోదడం కంటే మించిన ప్రేమ ఏముంది. నాకు అర్థమైనది ఏమంటే అంతకంటే ప్రేమ తరహాలో ఉత్తమమైనది గురువు కూడా కనుగొనలేదు. కోరుకో వలసినది ఏమంటే నేను అనేది ఎంతగా త్యాగం చేయబడాలంటే నేను అనేది తనను తానే గుర్తించకుండా పోవాలి. అది త్యాగ జీవితం మరియు అదే ప్రేమ. ఏమి సంభవించింది అంటే వారు ఎలాంటి స్వార్థం త్యాగము అనుసరిస్తున్నారంటే వారు తారుమారైన ఆత్మతో మిగిలిపోతారు. ఇది ఎంత సూక్ష్మంగా జరిగిందంటే ఈ విధానాము అలా అలా

జరుగుతూనే ఉంది. ఫలితం ఏమిటీ ? నీకు నీవే గమనింపుము మరియు స్వార్థం మాత్రమే మిగిలి ఉంది. త్యాగం పోయింది అని తెలుస్తున్నది. అంటే దాని అర్థం ఏమిటి. స్వార్థపూరితం మిగిలింది, ఆత్మ తత్త్వం పూర్తిగాపోయింది. అంటే మరో మాటలో చెప్పాలంటే ఒక్కడే కాకుండా సర్వము మాయమయింది నేర్చుకున్నదంతా మరియు శిక్షణ దానికదే పోయింది. ఇక్కడ సిద్ధి గూర్చిన ప్రశ్న ఏముంది ఉండాల్సిందేమో అదే పోయిన తరువాత. ఇప్పుడిక మిగిలినది ఏమిటి ప్రాపంచిక తప్ప మరేదీ కాదు. తనను తాను మర్చిపోవడం గూర్చి ఇప్పుడు కథ వినండి ఈ మాటే కాదు ఇప్పటికే మీకు తెలుసు స్వీయ మరపు అంటే గురుదేవులు యొక్క స్మరణ మాత్రమే మిగిలి ఉంటుంది. ఇది N1 చే ఇంటికి చక్కగా తేబడింది. మరియు ఈ సమస్యను అతను మాత్రమే పరిష్కరింపగల్గాడు. మరియు చిల్లర వ్యక్తులందరికీ ప్రదర్శించాడు. అతడు అది ఎలా చేశాడు. సరే నీవు చేసే ప్రతీ పనీ గురువుతో సంబంధం కల్పించు. ఊరకే నిర్వహింపుము మరియు దానిని కలుపుము. ఏమి జరిగింది. అతడు ఒట్టి ధర్మ ఉపన్యాసమును మొదలుపెట్టాడు మరియు గురువు పేరు పనిచేస్తున్నాడు ఊరికే చెప్పు విషయం పరిష్కారం అయిందా లేదా ఇప్పుడు వారు ఏమి చేసినా అది గురువుగారి పని అని చెప్పడం మరియు వచ్చే ధనము వారు తమ స్వంతంగా అనుకోవడం అయినా గురువు ఆధనముతో ఏమి చేసుకుంటాడు ? మొదట దీక్షలో ఇచ్చేదే చాలా తగినంత డబ్బు కదా ! ఆయనకు ఇక్కడ డబ్బు అక్కర్లేదు. సరే ఏదో పని అయింది మరియు నిజంగా అన్ని పనులు అయ్యాయి నా పని పూర్తి అయింది మరియు నీ పని కూడా మరియు స్వీయ మరో విషయం కూడా డబ్బు తెచ్చి పెట్టింది. ఇప్పుడిక మిగిలింది ఏమిటి. ఇప్పుడు నాకు చెప్పు. నాలో ఆధ్యాత్మికతకు లోటు ఏమి ఉంది ? పూజ్య గురుదేవులు పేర జరపబడినది కానీ నేను చేయనది కానీ ఏదైనా మిగిలి ఉందా?

“ఏమిటి నీకు అలాంటి వ్యక్తులు అంటే ఇష్టం లేదా? నా మనస్సుకు వారు చాలా మంచివాళ్లు. ప్రపంచం ఈ విషయాలే పరిగణన లోనికి తీసుకుంటుంది మరియు ఆధ్యాత్మిక అంచనా దీని ద్వారానే తయారుచేస్తుంది. అలా ఇది ఎవరిలోనైనా ఏమేరకు అయినా ఉంటే అతడు లేక ఆమె ఆధ్యాత్మికతలో అంతమేర గొప్పవాడని ప్రపంచంలో ప్రజల కన్నులకు

కనపడుతుంది. అప్పుడు ఎందుకు ఎవరైనా ఉండి ఎండు ఎముకలను లెక్కకు తీసుకుంటారు ? వాటి లో ఏమి లేదు కదా ? కాదు అసలు 'వాటి' లోనే అంతా ఉంది! వారు ఈ మార్గంలో నడిచి ఉంటే ఎంత బాగుండేది త్వరితంగా గమ్యాన్ని చేరుకొని ఉండేవారు ! మరియు జీవిత పరమార్థం పొందపడి ఉండేది! ఆధ్యాత్మికత రుచి చూడబడి ఉండేది. కష్టాలు సులభం అయి ఉండేవి. పరిపూర్ణ లయము చేర గలిగి ఉండేవారు. కాంక్షలు అంతమయ్యేవి. ప్రేమ గమ్యము చేర్చబడి ఉండేది. మొత్తము ప్రయోజనం చేకూర్చపడి ఉండేది. ఎంత అని తిరిగి లెక్కించాలి, ప్రతి విషయము పరిపూర్ణత్వం పొంది ఉండేది!!

"అన్ని వైపులా రుచి చూసి ఆనందాలకు అతీతంగా ఉద్ధరింపబడడానికి ఎండిన శాంతి లోయ లోనికి ఈనాడు అడుగు పెట్టే సైనికుడు ఎవరు? ఈనాటి క్షేత్రములో అలాంటి సైనికుడే పరిపూర్ణమైన సాహస మానవుడు. ఎక్కడో ఒకడు ఉంటాడు; మరియు పరికరం వలె ఉపయోగపడే అతని ద్వారా మాత్రమే ప్రతీ వారి నావ ఒడ్డును చేరుతుంది. తథాస్తు !!!"

<u>22-12-1945:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ప్రజలు నాకు బాధ్యత వదలడం అనేది హాస్యము కాదు. ఈ తప్పు ప్రియ రామచంద్ర దే! అతడు నన్ను కరకుగా ఉండ నీయడం లేదు. ఆతడు తన అంతర్గత మనసును గట్టి పరచుకొని కఠినముగా ఉండే ధోరణి ఉంటే ప్రతీ విషయమూ ఇప్పటికీ పూర్తి అయి ఉండేది. ప్రియ M1 నేను ఏమి చేయగలను ? నీవు గనుక నా వంటి స్థితిని పొంది ఉండి, ప్రియ రామచద్ర లో నేను లయ మయినట్లుగా ఎవ్వరిలోనైనా లయమయ్యి ఉండి ఉంటే అతని ఆనందం సంకల్పాలకు నీవు వ్యతిరేకంగా ఎలా ఉండగ ల్గుతావో చూడాలని నాకు ఉంది. నేను రామచంద్ర యొక్క ప్రతి కేశము, నరనరాన, రోమరోమములో, ప్రతి నరము మరియు రక్తనాళములో, ప్రతి రోమ మూలములో (రామచంద్రలో) ఉపస్థితియైయున్నాను.. ఇప్పటి వరకూ అలాంటి లయత్వం ఎవ్వరూ పొంది ఉండలేదు!

"సాధనం ఏమంటే అతడు ప్రకాశించుట మాత్రమే. ఇది సాధ్యం అయ్యేది ఏదైనా ముఖాముఖీ సంభాషణ ఉంటే అతడిని పదును చేసేది ఏదైనా రావచ్చు. ఈ విషయంలో C1 విజయం పొందుతాడు. ఎందుకంటే అతని స్థితి విమర్శలు కురిపించడం వల్లనే ఉత్పత్తి అయి ఉంది. ఆ అలవాటే అతనిలో ఉంది. అందు వల్లనే అతడు గొప్ప ప్రమాదానికి గురి అవుతాడు. ఈ సమయంలో గమనికలు చాలా విలువైనవి. ఇవి పుస్తకంలో వ్రాయబడతాయి. నేను M1 కి ఇచ్చే గమనికలు ఉత్తేజ పరిచే సారముతో సంబంధించి, తారీఖు వారీగా వ్రాయ బడాలి. మిగతా గమనిక వీటితో కలిసి ఒక ప్రకటన పత్రము వలె తయారవ్వాలి. మరియు M1, S1 మరియు C1 లతో జరిపిన సంభాషణతో తారీఖు వారీగా వ్రాయ బడాలి, వారికి తెల్పుము. ఇదే చివరి అవకాశము నిమ్ము. ఆ తరువాత అంతా బాధ్యత వారిదే యని, దాని తరువాత మన వైపు నుండి ఏ విధమైన కదలిక ఉండదు."

(M1, 22-12-1945 న ఒక 15 రోజుల పాటు యాత్ర చేయడానికి పూజ్య గురుదేవులు శ్రీమాన్ మహాత్మా శ్రీ లాలాజీ సాహెబ్ గారి పాత శిష్యులను కలసి శ్రీ బాబూజీ మహరాజ్ ను పూజ్య లాలాజీ సాహెబ్ గారి అసలైన వారసత్వ ప్రతినిధిగా ఒప్పించుటకై బయలుదేరారు)

<u>31-12-1945:</u>

<u>***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:</u>

"నన్ను నేను నీకు సమర్పించుకున్నాను పెట్టుకున్నానని గౌరవనీయులైన స్వామిజీ చాలా సరిగ్గా చెప్పారు. ఈ ఉపమానము గమనింప బడటానికి అరుదైనది. నా ఉద్దేశ్యంలో నీవు 10 జనవరి 1945 లో నుండి నేను చెప్పేంత వరకు సెలవు తీసు కోవాలి. బహుశా అది మూడు నెలలు కానీ తక్కువ గానీ ఉండ వచ్చును. అది నీ హృదయము మనసులకు శ్రేయోదాయకము. ఆ సమయంలో నిన్ను చెదరగొట్టు వారు ఎవ్వరూ ఉండరు.

"నా ప్రియ రామచంద్ర నేను ఒక విషయం నేను చెబుతున్నాను. నీ సహచర్యం అమృతం కానీ ఏ వ్యక్తి అయితే నీ దేహమందు నేను 'నీ అస్థిత్వాన్ని ఆవరించి నెలకొని ఉన్నట్లు'

చూస్తాడో అతనికి! ఎవరి వల్లనైనా వ్యక్తి దశలు దాటింప బడవచ్చు అయినప్పటికీ పరిపూర్ణము ఎవ్వరైనా ఇచ్చే విషయము కాదు 'ఎవరైనా' అనడంలో నా ఉద్దేశ్యం "నా అస్థిత్వము" లోనికి చొచ్చుకొని పోయిన నా శిష్యులు అని! నీవు సమ్మతిస్తే నేను మరొక విషయం కూడా జోడిస్తానుకూడా. నీ సాహచర్యం ప్రమాదకరము కూడా! కాని ఎవరైతే నన్ను నీలో చూసి కూడా నిన్ను తమ అదుపులో ఉంచుకోవాలని అనుకుంటారో వారికి మాత్రమే! నా ఉద్దేశ్యము ప్రజలు పరిశీలించడం లేక చేయడం వద్దని కాదు. నేను చాలా సామాన్యమైనది చెప్పాను. ఇది నీలో ప్రబల ద్వేషము కలిగించక పోతే కలిగించక పోవడమనేది ప్రశంసనీయము, సందేహము లేదు. కాని నీ హృదయం మరియు మనస్సులపై తప్పక ప్రభావము ఉంటుంది. అది నాపై ప్రభావము చూపిస్తుంది. నా స్థితి కూడా దాదాపుగా కాస్త ఎక్కువగానో తక్కువగానో సమానంగానో ఉంటుంది. నీవు ఓర్పుతో చర్య తీసుకోక పోతే ప్రభావము లేకుండా పోతుంది. సందేహము లేదు. ప్రియ సోదరా గురుదేవులు లో పరిపూర్ణ లయము పొందిన విషయములో అలాంటి పద్ధతి తప్పక సంభవిస్తుంది. నా స్థితి నా జీవిత కాలంలో కూడా అలాగే ఉండేది! ఈ విషయాలు గొప్పగొప్ప పాఠాలను నేర్పుతాయి. ఎవ్వరైనా నా స్థితిని చేరి తన శిశ్యునిలో నా వలె లయమై ఉంటే అతడు కూడా నా వలె అదే భాగ్యము అనుభవించాలి. ఇది ప్రకృతి మరియు ఎవ్వరూ దీనిని ఆపలేరు. నేను ఇంకనూ చెపుతున్నాను, అలాంటి శిష్యుణ్ణి అవసరమైనంత స్వీకరించినా ఎన్నో లెక్క లేనన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి, నీకు తెలుసా! నేనెప్పుడు ఏ దశ కైనా అతీతంగా ఉన్నాను! నా లో ఏమి ఉంది ? నీలో ఏమి ఉన్నదో అదే ఉంది! రామచంద్ర ఇది ఎప్పుడూ ఇంతియే ఇందులో కొత్త ఏమీ లేదు. నేను నీలో ఎక్కువగా పరిపూర్ణంగా లయమై నంత మేర ప్రత్యేకంగా ఉన్నంత విషయమే సందేహము లేదు. దీనికి ఉపమానము చాలా కష్టము. ఈ ఉదాహరణ ఏ విధముగా ఇక సాధ్యపడదు. ఎప్పుడైనా అది లభ్యమైతే దానిని దైవాజ్ఞగా స్వీకరించాలి!

"సరే ఆ ప్రస్తావన తేక ముగిసింది ఇప్పుడు ఇక ముందు విషయం విను! ఇప్పుడు ప్రకృతి కార్యము పూర్తిగా నీకే వదల బడినది మరియు నీవు మాత్రమే పూర్ణంగా అది చేయాలి ఇప్పుడు మరియు నీ దేహ త్యాగము తర్వాత కూడా మాకు పూర్తిగా వాటా లేనట్లే అందువల్ల

ప్రియ సోదరా పనిని పూర్తి చేయడానికి త్వరపడు పని ఇంకా నిరీక్షిస్తూనే ఉంది మరియు నీవు ఎంతో చేయాల్సి ఉంద ఈ విషయాన్ని అర్థం చేసుకో  ఈ జనన కాల మందు ప్రపంచం ఎలా ఉందో అలాగే వదిలిపేస్తే వెళ్తావా ఆ తరువాత ఎలా ఉందో అలాగే వుంచుతారు లేదు అలా జరగరాదు ఈ కార్యము పూర్తిగా ముగించిన తర్వాత మాత్రమే వెళ్తావు మరియు శరదృతువు గాలులు కూడా ఆర్పి వేయాజాల ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించి వెళతావు. నా ఒక్కడికి తెలిసినంతగా నేను ఆనందిస్తున్నాను. మరియు నీ గూర్చి ఏమి చెప్పను ఈ విషయాన్ని నీ జీవిత కాలం అయిన తర్వాత తెలుసుకుంటావు! పూజ్యులైన పెద్దల సంరక్షిత ఛాయ ఎవరిపైన అయినా అదృష్టవశాత్తు వచ్చినట్లు ఎవ్వరైనా చెప్పగలరా ? అది నీ ఒక్కడి వంతు  మాత్రమే !

భగవాన్ నీ పై మరింత కృప వర్షించుగాక! మరియు నా జ్ఞాపకాలు ప్రతిక్షణము తాజాగా ఉంటున్నాయి. గుడ్డి వాళ్ళు ఇప్పటికీ చూడలేకున్నారు. తమ స్వార్థపరత్వంతో సౌకర్యంగా కూర్చుని తమను తామే గురువులుగా చేసుకోవడమే కారణం వారు తెలుసు కోకపోవడం విషయము కాదు కొందరు భయము చేత కూడా దాటి పోతున్నారు మరియు కొంతమంది ధనము గూర్చి ఆందోళన చెందుతున్నారు అది కోల్పోతామేమోనని, ప్రియతమా నీ పనిని నీవు చేయము మరియు క్లిష్టతలను పక్కన పెట్టుము. ఎవరికి ఏమి వస్తుందో వాటిని మాత్రమే నిర్వహించును నేను ఈ విషయంలో R2 తో పూర్తిగా అంగీకరిస్తాను. ఒంటె పర్వతము దగ్గరకు వచ్చేవరకు తానే పెద్దది అని అనుకుంటుందిట. (ప్రసిద్ధ భారతీయ సామెత!)

ఈ స్థితి యొక్క దశను అనుభావింపకున్నప్పుడు నీకు చెప్పే ఈ నిర్దేశాలను నమ్మేది ఎవరు ? అది సంభవించి ఉండేది, కాని ప్రశ్న ఏమంటే “హృదయాన్ని సమర్పించాలి.”!

<u>2-1-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

నిర్దేశము R2 తో “N1 పూర్వ జన్మములో కుష్టు వాని సంతానం. అతనికి పెద్ద సంసారము ఉండేది. అతడు జీవితపు చివరి కాలంలో గంగానది ఒడ్డున జీవించాల్సి వచ్చింది ఎందుకంటే అతని జబ్బు అతని తండ్రికి పట్టుకుంది నామస్మరణతో గడిపేవాడు మరియు

ఇతరులు ఏమిస్తే దానితోనే బ్రతికే వాడు. ఇది అతనికి తన మంచి సంస్కారములు అభివృద్ధి అయ్యేందుకు ఉపయోగపడింది ఆ విధంగా సాధ్యమైనది అతడు తన భాగ్యంగా ప్రోగు చేసుకున్నాడు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నా గురించి అడిగి నీవు ఎందుకు తెలుకోవాలనుకుంటావు ? నా పూర్వజన్మలో నేను బీద వాడిని. ఈ జీవితంలో కూడా అలాగే మిగిలి ఉన్నాను. నా జీవితం నిస్సందేహముగా పుణ్యవంతంగా, పవిత్రంగా ఉంది. మరియు నేను ఏది పొందానో దానికి భగవంతునికి కృతజ్ఞతలు తెలుపుకునే వాడిని. పిల్లలను పెంచి పెద్ద చేశాను. శ్రమతోనూ మరియు నిజాయతీతో కూడిన జీవితం పైననే ఎప్పుడూ ఆధారపడి ఉండేవాడిని. ప్రాపంచికపు వ్యామోహము ఉండేది కాదు. భార్యాబిడ్డల ఆప్యాయత అన్నది బోనులో పట్టుబడిన ప్రేమలా ఎన్నడూ లేదు. చెప్పాలంటే ఆయన స్మరణ ఎన్నడూ మరువలేదు. దీర్ఘ కాలం అలా ఆ దశలో ఉండిన తరువాత నాలో మితతత్వపు దశ స్థిరపడింది. మాయా ప్రాపంచిక వ్యాపకత్వం నాకు నకిలీ అనిపించడం మొదలైంది. దివ్య ప్రేమ అంకురించింది. కష్టాలు భరింప గలిగాను. ప్రపంచము అశాశ్వతముగా కనబడినది. నా గత జన్మలో దేహాన్ని వదలడానికి చాలా ముందుగా నాకు ఉన్న దశ ఇది. నా జీవితాంతము లో నేను స్థిరపడిన దశను ఇప్పటి రూపంలో దానిని వైరాగ్యము అని పేర్కొనవచ్చును. అసూయ మాయమైనది స్మరణ మాత్రమే మిగిలి ఉండేది. నా మరణము ఈ జన్మలోని మరణము కంటె ఆ గతజన్మలో 7/8 సంవత్సరముల కంటే ముందుగా జరిగినది.

ఆ గత జన్మలో నేను బ్రాహ్మణ కుటుంబములో జన్మించాను. నా వృత్తి వ్యవసాయము. ఆ జీవితంలో నాకు గురువు లేడు. లేకుంటే మరలా జన్మ అవసరమే ఉండేది కాదు. ఒక విషయము చెప్పబడలేదు. 'దివ్య ప్రేమ' అలాంటి దశ వరకు వృద్ధి చెంది ఉంటే నేను మరలా ఎందుకు జన్మించాను దైవస్మరణ చివరి క్షణం వరకూ ఉండిపోయే ఉంది. విషయం అదే దేహాన్ని స్మరణతో వదలడం వలననే దానికదే నన్ను చివరి జన్మకు తీసుకు వచ్చింది మరింత

ఆధ్యాత్మిక పురోగతికి పునాది వేసింది. అదే దివ్యస్మరణ నన్ను ప్రస్తుత దశకు తీసుకు వచ్చినది. నన్ను దారి తప్పకుండా చేసినది. అది నన్ను సరియైన మార్గము లోనికి తెచ్చినది. చివరి వరకు దివ్య ప్రేమ స్థితి సమంగా అని ఉన్నది. మరియు వృద్ధాప్యపు దశలో ఆ దివ్య ప్రేమ యే నా అస్థిత్వ మంతటిని అదుపు లోనికి తీసుకుంది. అందులో 'నాణ్యత' ఉన్నది. మోహము లేదు. నీవు దానిని ఇలా అర్థం చేసు కోవచ్చును. 'దివ్య ప్రేమ' ఏకత్వముగా మార్పు లేకుండా ఉంటుంది. ఈ విషయం చివరి జన్మలో మాత్రమే ఉంది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నీ ప్రేమ పూర్తిగా జ్వలించినది. ప్రేమించడం గాని ఇతరులచే ప్రేమించబడటం అనే భావన లేదు. నిజం చెప్పాలంటే రామచంద్ర నీవు తీసుకున్నటు వంటి ఇది ప్రేమ యొక్క చిట్టచివరి బిందువు. ఈ దశ మరి ఎవరికి వెల్లడి చేయబడదు. ప్రజలు దీనిని అనుకరింప రాదు. అది వారిని దారి తప్పించవచ్చు."

03-01-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులులాలాజీ***:

"రామచంద్రుని మేధస్సును ఎంతని ప్రశంశించను..? మొట్టమొదట 'దివ్యలోకాల కృప' అనే వాక్యముతో ఆరంభించి గమనింపుము. ***నిర్వహణలో పెద్ద సముహమునకు (గుంపునకు) ప్రాణాహుతి నివ్వడంలో ఎంతటి సులభ విధానము కనిపెట్టబడినది' అందరి మనస్సులు త్రాళ్లవలె లాగి ఒక్క స్థానంలోనే స్థిరపరచాలి. ఈ స్థానమున దృఢ సంకల్పముతో ప్రాణాహుతి నిలిస్తే చాలా మంది ప్రజల మనస్సులు నిలుపుదల దశకు వచ్చినట్టు చూడవచ్చును.*** మరియు వారిలో ఎవరు ఈ ప్రభావము నుండి మినహాయింపు పొందుట అసాధ్యము. ***స్థిరపరచ బడ్డ బిందువు వద్ద వ్యక్తి తన స్వీయ ధృఢ సంకల్ప బలము తో, ఏక దృష్టితో ఎంత పదునుగా ప్రాణాహుతిని ఇస్తాడో అంత ప్రభావం చురుకుగా ఉంటుంది. ఇది ఈ ప్రాణాహుతిలో మొదటి దశ.*** ఇప్పుడు ***రెండవ భాగము మొదలవుతుంది. వినండి ! ఈ మనస్సులు ఏవైతే తాళ్ల వల్లే పైకి లాగబడి ఒక స్థానంలో స్థిర పరచబడినవో అవి పైకి కనబడిన పెద్ద సమూహములోని వారి***

***ఆలోచనలపై సూక్ష్మ ప్రభావం ఉంటుంది. ఈ ప్రవాహము ఉన్నతమైన ప్రవాహమునకు కలుపబడి మరియు ఆ బంధము అనంతములో కోల్పోయినట్లయిన మరియు అక్కడి నుండి శక్తిని కేంద్రీకరించితే అప్పుడు ప్రాణాహుతి నిచ్చే వ్యక్తి అదుపు ఉన్న వాడు అయితే మనస్సులు ధ్వంసము అయ్యే ప్రమాదము ఉంది.*** ఈ విధానమును ప్రయోగించగలిగే ఆవకాశము ఉన్నట్లయితే వ్యక్తి ఎవరైతే పర్యవేక్షకుని చేత అలాంటిది శక్తి ప్రసాదింపబడి ఉంటారో అతడు లేక ఆమె తన హోదా మరియు సంకల్పమును పూర్తి బలముతో కేంద్రీకరించడం నుండి దూరంగా ఉండాలి. అది అవసరమైనంత మేర ఉపయోగించాలి. కాని అధిపత్యం కలిగి ఉన్నట్టివి. వీటి చూడగలిగేంత విశాల దృష్టిని పొందగలగడం చాలా అరుదు. మనస్సులను ప్రభావితం చేసే శక్తి ఇది, దాని రూపు ఆధ్యాత్మికంగా ప్రభావితం మార్పు చెందుతుంద ప్రియ సోదరులారా ప్రశ్నలు అడగండి మరియు కొన్ని పరిష్కార ములను పొందండి ఈ సమయం మరల మరల రాదు.

07-01-1946

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:: “నేను అన్ని విషయాలు క్షుణ్ణంగా గమనించాను.”

***పూజ్యగౌరవనీయులైన ఆది గురుదేవులు***:

"నేను సర్వాంతర్యామి స్థితి (జాత్) నుండి వచ్చాను. మీ గౌరవనీయమైన గురువు ఉన్నారు. అన్ని పరిస్థితులను గమనించారు. ఈ విశ్వాసం గురించి ఆందోళన లేని వ్యక్తికి విధ్వంసం తప్ప మరే చికిత్స ఉండదు!

"నేను పగ్గాలు బిగించాను: అది దేవుని ఆజ్ఞ!

"ఇది గొప్ప మరియు గొప్ప వ్యక్తుల గురించి తెలియదు, S1 గురించి ఏమి మాట్లాడాలి. చాలా ప్రత్యేకమైన వారికి మాత్రమే తెలుసు; మరియు వారు పూజ్యమైన హిందూ మత పెద్దలు. చివరిది ఇది ప్రతి ఒక్కరికీ వాస్తవికతను వెలుగులోకి తెచ్చే విధంగా వికసించటానికి వస్తుంది. తక్కువ మంది వ్యక్తులు కానీ బాగా ప్రావీణ్యం ఉన్నవారు చాలా పని చేయగలరు. S1కి (వాస్తవ) అనుభవాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం అస్సలు లేదు : అతను ధృవీకరించగల (ధృవీకరించే) సామర్థ్యం ఉన్న పెద్దలెవరూ కనుగొనలేకపోయారు! ఈ వ్యక్తుల కోసం ఏ

పరిగణననైనా పూర్తిగా పక్కన పెట్టండి: కేవలం ఈ రోజుల్లో చెడ్డవారి సంఖ్య పెరుగుతోంది: చీకటి వెలుతురుతో వస్తుంది (తప్పనిసరిగా) తీయడం గురించి, సవాలు ద్వారా ముందుకు వచ్చింది, దానికి సమాధానంగా వారి కళ్ళు కి తెరలు కప్పబడి ఉన్నాయి ఈ వ్యవహారాన్ని (కేవలం) నాకు వదిలేయండి! ఈ మొరటు సంభాషణ నుండి మీరు M1 పై ఏ నిర్ణయానికి వచ్చారు? (M1 నుండి సమర్పణలపై) అనుభవం సరైనది: ఉత్కృష్టత ఆవిరైపోతుంది మరియు స్థూలత్వం ఉంది! మనిషిని శక్తి కలిగి ఉంటాడు; మరియు ఇది, ఒకరు ఎంతగానో పెంచుకోవచ్చు ఒకరు కోరుకునే విధంగా! కానీ శక్తి అనేది ఆధ్యాత్మికత కాదు: ఆ ఆధ్యాత్మికతకు సంబంధించిన ముఖ్యాంశం ఏమిటంటే, దానికి సంబంధించిన నియమాలు మరియు నిబంధనలు పాటించనంత కాలం పురోగతి ఉండదు! అది వారి పరిస్థితి (స్టేటస్)గా భావించండి. ఎప్పుడైతే ఆధ్యాత్మికతయేలేదో, అనుభవం ఎలా రాగలదు మరియు వెలుతురు ఎలా రాగలదు. అనుభవము యొక్క పొగడ్త కొరకు ఉమాశంకర్ను తీసుకొనవచ్చును. అతనిని గురుమహారాజ్ గారు మహాత్మ బుద్ధునికి అప్పజెప్పియుండిరి. (నోటు:- ఉమాశంకర్ ఏటాలో తెలిపియుండెను ఏమనగా తనకు స్వప్నములో గురుమహరాజ్ తనను బుద్ధభగవానునికి అప్పజెప్పిన అనుభవం కలిగిందని, 'ఆ ప్రజల శిష్యులు విశ్వసించేది (మంచిదిగా భావించబడింది) కేవలం ఎండమావి అని కాలమే రుజువు చేస్తుంది. దీపం వెలుగుని అందించడానికి ఇది మాత్రమే ఉంటుంది, అది స్థాపించబడింది. ఇది భగవంతుని ఆజ్ఞ. వెలుతురు ఇక్కడ నుండి మాత్రమే (మాత్రమే) లభ్యమయ్యే సమయం వస్తుంది: మిగతావన్నీ మసకబారిపోతాయి. సమయం కేవలం గడిచిపోనివ్వండి. పెద్దల కథలు తప్పక విని ఉంటారు (మీకు). చాలా మంది సాధువులు మరియు ప్రవక్తలు వారి జీవిత కాలంలో ఎలాంటి విజయం సాధించవచ్చో నీవు తప్పక తెలుసుకోవాలి; మరియు ఏ ఆకారం (dimension) అది తరువాత ఊహించబడింది. నీవు ప్రవక్తల (పూర్వపు) గురించి తప్పక చదివి ఉంటారు: ఇది యుగాల నుండి సాధారణ మార్గం!"

పై నుండి "ఎముకల కుప్పలు" అనే పదాలు,

***పూజ్యగౌరవనీయులైన గ్రాండ్ గురుదేవులు:***

సరిగ్గా చెప్పబడింది, నీవు (రామచంద్ర) చాలా ముళ్ళు మరియు ముళ్ళ పొదలు శుభ్రం చేయాలి! ప్రకృతి నీకు ఈ స్థితి (హోదా) ఇచ్చింది: ఖచ్చితంగా ఉండాలి దానికి ఏదో ఒక కారణం కావచ్చు!వాస్తవానికి, మార్గంలో అడ్డంకులు కనిపించనంత కాలం ప్రకృతి యొక్క పనిలో మెరుగుదల యొక్క ఆకృతి రాదు. నీవు జీవితకాలంలో ప్రకటించబడి ఉంటే- (నీ గౌరవనీయమైన గురువు) సమయం (నీ గౌరవనీయులైన గురువు), ఈ విషయాలు కూడా ఉండేవి మరియు అడ్డంకులు వచ్చేవి: ప్రకృతి యొక్క పని వీటి కోసం కొనసాగదు! (పాజ్) అతను తన పనిని చాలా బాగా చేశాడని M1 కి చెప్పు! నేను ఉన్నాను. ఎవరైనా వచ్చినా (నీ మార్గంలో) లేదా రాకున్నా పట్టించుకోనవసరంలేదు: నీవు నీ బాధ్యతను నిర్వర్తించారు; మరియు సందర్భం వచ్చినప్పుడు, ప్రతిస్పందనగా సాక్ష్యంగా ఉత్పత్తి చేయడానికి తగిన పదార్థం ఇప్పుడు ఉంది! (పాజ్) R2 (ఇప్పుడు) చేయవలసి పని SI తో సహచరులు తో లేకుండా చూడటం; మరియు అంతా చెదరగొట్టాటం ఒక్కసారి ఆలోచించండి , ఈ విషయాలు చాలా సాధారణం అయితే, ఈ సామర్ధ్యం (శక్తి) కేవలం ఒక వ్యక్తిలో ఎందుకు నింపబడి ఉండాలి? ప్రతిఒక్కరికీ (అవసరమైన) పట్టు (వీటన్నింటిపై) ఉంటే విషయాలు ఎందుకు అంతగా మారాయి? ఇక్కడి ప్రజలు ఆధ్యాత్మికతతో కొట్టుకుపోయారు: అది అలా జరిగి ఉండేది! కొత్త వ్యవస్థ ఉనికిలోకి వచ్చినప్పుడల్లా, ఈ విషయాలు ఆచరణాత్మకంగా అమలులోకి వచ్చాయి! ప్రియమైన మున్షీ పుట్టు లాల్ (గ్రాండ్ మాస్టర్ ఈ మారుపేరుతో గౌరవనీయమైన గురువును ఆప్యాయంగా సంబోధించేవారు) ఈ విషయాల గురించి చాలా ప్రత్యేక పరిస్థితుల్లో నా నుండి ధృవీకరణ పొందవలసి ఉంటుందని హృదయ తృప్తితో నేను చాలా నిబంధన చేశాను."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

నా పూజ్య గురుదేవులు ఎంతో కరుణతో ఆయన తో మాట్లాడుటకు నాకు అనుజ్ఞ ఇచ్చారు భారము తేలిక పరచబడింది. నా ప్రియ సోదరా పట్టించు కోవడం మాని వేయుము.

మరియు చేత నున్న పనిని గూర్చి కట్టుబడి యుండుము. M1 నీవు ప్రయత్నం చేయలేదని నన్నెవరూ అనలేరు. ప్రజలు కూడా ఏమీ అనలేరు ఋజువు ఉంది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఇప్పుడు ప్రియ రామచంద్ర నన్ను ఆప వలదు". సరే S1 గురించి వ్రాసుకో. నేను అతడిని నా శిష్యరికం నుండి వదిలి వేస్తున్నాను. నేను ఇది ఇదివరకే ప్రకటించి యున్నాను. బహుశా అది ఏదో ఒక లేఖలో కావచ్చు. నేను ఇది ఇద్దరి విషయంలో (S1&C1) చేయాల్సి ఉంది.మరియు అది సరియైనదే. ఇది ఇలా జరగాల్సి ఉందని నాకు అవగాహన ఉన్నది కానీ రామచంద్ర యొక్క ఆశింపులు నన్ను ఆపివేశాయి. నేను కూడా ఇంత సుదీర్ఘకాలం ఓర్పు వహించాను. నేను ఇచ్చిన అన్ని నిర్దేశాలు M1 వివరించిన యాత్రతో పాటు రాసి ఈ సంక్షిప్త పత్రాన్ని అతని పేరు మీదుగా పంపించబడాలి."

08-01-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఎవ్వరూ ఈ మృదుత్వము చెంతకు రాలేదు. దాని అర్థము కూడా అవగాహన చేసుకోలేదు."

**పూజ్యగౌరవనీయమైన గురుదేవులు**:

నిర్దేశము ఇస్తూ: "ప్రియ M1 మోక్షము అనే విషయము మన వర్గములలో చాలా తేలికగా మారి పోయింది. చివరలో గురుదేవులు ఒక కుదుపు ఇస్తారు మరియు నౌక తీరాన్ని చేరుతుంది. అందువల్ల అవసరమైనదంతా గురువును పొందడం మాత్రమే. అప్పుడు వాళ్ళు అనుకుంటున్నారు. నన్ను ముక్తుణ్ణి చేయడం గురువు గారి సొంత ఇష్టమే. కానీ నాకు బాధ్యత లేదు. నీ సోదర వర్గము పెద్దదిగా పెరిగితే దైవం క్షమించుగాక ఈ భావం పాతుకుపోయినది నేను అనుకుంటున్నాను, ఇది ప్రకాశం లేని ముస్లిం మరియు క్రైస్తవ గుంపుల వలె అయిపోతుంది. హజరత్ మహమ్మద్ సాహబ్ మరియు క్రీస్తు ప్రభువు క్షమార్పణ మరియు

మోక్షం కోసం సిఫారసు చేయడం మరియు కల్మా చదవడం మాత్రమో లేక బాప్టిజం మాత్రమో సరిపోతుంది. ప్రియ సోదర ఈ విషయం అంత తేలిక కాదు. ఎందువల్ల జనులు సింహాసనాన్ని కాలదన్ని అడవుల్లో వెదికేవారు మరియు భోగవిలాసములకు స్వస్తి చెప్పేడివారు? సందేహం లేదు ఎట్లైనా గురువు యొక్క గొప్పదనం మరియు ఔన్నత్యము దానివల్ల స్థిరపడాలనే చేయని పని చేస్తున్నాను భావన ఉంటే మంచిదే, హానిలేదు. నేను నా జీవిత కాలంలో చేయని పనిని ఇప్పుడు చేస్తున్నాను. అది నా పనిగానే స్వీకరింపుము. నేను రహస్యములను సూత్రములుగా వెల్లడి చేస్తున్నాను. మరియు నేను ఇది మరింత చేస్తాను. ఎవరూ అర్థం చేసుకోలేరు. ఇది ఒక వినూతన మైనది. ఆజ్ఞ అలా ఉన్నది. ప్రజల మనస్సులకు సామాన్యముగా దీనిని అవగాహన చేసుకునే సామర్థ్యం ఉండదు. చెప్పుకోవడానికి మరియు నిజంగా ఏదైనా చేయడానికి మధ్య చాలా తేడా ఉంటుంది. నిజం మార్గములో చాలా తర్వాత వికసించే స్థితి ఇది. మీకు విశ్వాసము అనేది ఎలా ఉంటుందో నన్ను చెప్ప నిమ్ము. తనను తాను పూర్తిగా కోల్పోయి 'అంతిమం' తో సంబంధం ఏర్పరచుకొని ఎన్నడూ అది వేరు పడనంతగా ఉంటుంది. అది నిజమైన అర్థంలో ఈ దశ స్థిరపడితే మోక్షము మాత్రము తప్పనిసరి గాను అవశ్యకమైనది గాను అవుతుంది. ఈ స్థితికి క్రింద లోటు పాటుకి తగినంత మేర ప్రయోజనంలో తక్కువ దనం ఉంటుంది.

09-01-1946:

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: రాత్రి 7 గంటలకు

నీవు నీ కార్యక్రమపు సాయం సంధ్యలో ఉన్నావు. ఉదయమే మేల్కొనమని గుర్తు చేస్తున్నాను. మాలో ఎవరో ఒకరు నిన్ను మేల్కొల్పుతారు.

<u>10-01-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ఎప్పుడు భగవానుడు ఇంద్రియ లోలత్వము ఇచ్చాడో అప్పుడు మరి మానవుడు ఎందుకు తన కర్మలకు తానే బాధ్యలవుతున్నారు? వివేకం కూడా ప్రసాదించబడినది మరియు దీనివలననే ఆయన స్వేచ్ఛగా ఉండ గలిగాడు సూక్ష్మ మైన విషయం ఏమై ఉంటుంది ? పావన

వివేకం అని ఏది పిలవబడుతుంది ? ఎంత కష్టమైన విషయం నేను ఒక వేళ పరిష్కారాన్ని ఇస్తే వ్యక్తి ఒక మార్గదర్శకత్వం పొందవచ్చు మరియు వ్యక్తి దానిని అభ్యాసంలో పెడితే వ్యక్తి తెలివి తక్కువ వానిగా అభివృద్ధి చెందవచ్చు. పరిశీలన చేయడం మరియు సమాధానం పొందుము."

ఈ స్థితి జ్ఞానమునకు అతీతమైన అజ్ఞాన స్థితి సామాన్యమైనది కాదు. మన ప్రభువు మాట్లాడేది మరొకటి ఎంతో సూక్ష్మమైనది. నిజానికి ఎవరు అందులో ప్రవేశిస్తారు ? ఎవరైతే కోల్పోవ బడ్డారో వారే! దానికి పైన ఏదీ లేదు. అతీతంగా  ఏదీ లేదు! తాము ఈ లోకానికి వచ్చినది మరణించడానికి అని తెలిసే ప్రజలు ఎందుకు విలపిస్తారు ? అదే అపసవ్య  విజ్ఞత! ఎందుకలా ప్రాపంచిక వ్యవహారాలపై అతి వ్యామోహము ?

ఆనంద స్థితి అనేది మూర్ఖత్వమే. తెలివి లేని తనము. అది లేకుండా మంచి అనేది లేదు. తెలివిలేని తనము అసలైన స్థితి జ్ఞానము. తెలివిలేని తనము స్థితిలో ప్రవేశించానని ఎవరైనా చెప్పగలరా ?

అలా ఉండాలని ఎవరు కోరుకొంటారు ? ఇది సత్సంగములో దీనికి ఎవరైనా ఉదాహరణగా ఉన్నారా ?

M1: అయ్యా అలా ఉండాలని ఎవరైనా కోరుకున్నారా...???

<u>జవాబు:</u> నీవు అలా అవమని నేను చెప్పింది.

మానసిక అలసట అనేది ప్రకృతిని కాపీ చెయ్యడంలో అత్యున్నత మైనది. వెనుదిరగడం అనేది బలహీనత. సంపదలు స్వర్ణం. సంపదను వదిలి వేయు. నిద్ర మొత్తాన్ని తీసుకుపోతుంది!

స్వప్నం  తిరిగి వస్తుంది తిరిగి రావడం అనేది వృధాయే! మేల్కొనడం అనేది నిజమైన స్వప్నం అప్పుడిక ఏమిటి ఏమిలేదు. శూన్యం  గోళము!

ముసలితనం అంతం. బాల్యం ప్రేమ. నిన్ను నీవు బాల్య దశ లోనే ప్రేమ స్థితిలో ఉన్నావని తలంపు. ఎప్పుడు మొదలవుతుందో అప్పుడు. ఎప్పుడు నీవు యువకుడు

అవుతావు ? జీవితం అంత మవుతుంది ? యవ్వనం జీవితము ఎంతో భాగ్యము. యవ్వనం. బిషప్ పోగొట్టుకున్న వాడు. మతాధికారి (పోప్) గొప్పవాడు. మరణం విచారకరం. కృపా కరుణ మరణం. జన్మ స్వీకారం భగవంతునికి అనుసంధానమైన స్వీకారం ఏది ? ఎఱుక లేని జ్ఞానం. జ్ఞానపు అజ్ఞానం రెండూ ఋణాత్మకమే నెగెటివ్ !

11-01-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ప్రశ్న: " సరే వారసత్వ ప్రతినిధి యొక్క అవసరము ఎందుకో నాకు చెప్పుము. ప్రకృతి ఉనికిని అంతరిస్తుందా ?"

12-01-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నేను నిన్ను ప్రపంచం నుండి దూరంగా ఉండమని అడగటం లేదు. కానీ దైవం తో నివసించమని మాత్రమే కోరుతున్నాను. ఏ పనిచేసినా ఆయనతోనే ఉండమని చెబుతున్నాను. ప్రసిద్ధ పర్షియన్ కవిత.. ఎవరైనా ఒకవేళ అలాంటి దశ తనలో తెచ్చుకున్నట్లుయిన దాని అర్థము అతడు లేక ఆమె ప్రార్థన యొక్క అసలు దశ లోనే ఉంటున్నారు. అన్ని వేళల్లో ఆయనవైపు కేంద్రీకృతము కావడమంటే వ్యక్తి తన 'గురుదేవులు' ను 'గురుదేవులు'గా తనను తాను ఆయన వాడిగా అంటే బానిసగా తలంచినట్లే! ఆ విధంగా సేవకత్వ సంబంధము స్థిర పడుతుంది. ఆ వ్యక్తి దైవాన్ని దైవముగా అవగాహన చేసుకొని సేవకత్వ నియమానికి చెంత విచ్చేసినట్లే! ఈ దశకు అందరూ చేరగలరా ? అవును. కానీ ఎంతో అలవాటు అయిన తరువాతనే ఎవరైతే ఈ దశకు చేరతారో వారు ప్రార్థనా రంగములో ఉంటారు. అతనికి ఏ విషయమైనా వినమ్రంగా తన గురుదేవులకు నివేదించే హక్కు ఉంటుంది. ప్రార్థనా సమయంలో ప్రతి వారు ఈ వినమ్ర ముద్ర లోనికి రావాలి. అప్పుడు మాత్రమే ప్రార్థన సమ్మతించ బడుతుంది. వ్యక్తి తన యొక్క పరిధిని గురుదేవులు యొక్క పరిధి లోనికి తీసుకొని వచ్చే ఈ సంబంధమే ప్రేమ ! ఒక్కసారి కలుపబడితే దానిని మరల ఎన్నటికీ ఏ

విధంగాను త్రెంప లేనట్టి సూత్రము ఇది. గమ్యము సుదూరంలో ఉంది. ఇది ప్రతి వారికి తెలుసు. కానీ దానిని సులభము చేసేది స్మరణయే. ప్రేయసి యొక్క స్మరణయే ప్రియుని ఆయన సామీప్యానికి తెస్తుంది. ఈ సంబంధపు పరిమితుల్లో ఉండే ప్రేమకు తగినట్లుగా ఆవైపు పురోగతి ఉంటుంది. మనము ఈ సంబంధాన్ని మనతో తెచ్చాము. దీనిని అభివృద్ధి చేయడమే మన కర్తవ్యముగా మిగిలి ఉంటుంది. అంటే మనం ఆయన దగ్గరకు ఎంత మేరకు వెళ్ల గలుగు తున్నాము అంతగా ఇది అభివృద్ధి చెందుతుందని నీవు అనవచ్చును. ఇది భక్తులకు చెందిన ప్రార్థనా స్థితి అయి ఉన్నది మరియు అది భక్తి ప్రేమల ద్వారా మాత్రమే అభివృద్ధి చెందుతుంది. ఇది పరమాత్మ-అంతిమ సత్యం వరకు మనలను చేర్చే నిచ్చెన. ఇలా ఒక దానితో ఒకటి కలిపి ఉన్న ఎన్ని నిచ్చెనలు జత చేస్తే అవన్నీ జనం ఆయనను చేరుటకు సహాయపడటానికి అని ఎవరికి తెలుసు? అన్ని గమ్యాలు దీనిలో మాత్రమే ఉన్నాయి. ప్రార్థనకు నిర్దిష్టమైన సమయం అనేది స్థిరపరచే పని లేదు. పైన పేర్కొన్న భావన ఎప్పుడు ఉంటుందో అప్పుడు ప్రార్థన ఆరంభించవచ్చును. మరియు ఒకవేళ ఆ ధోరణి లేకుంటే అది సృష్టించుకోవాలి. ప్రార్థన ఎప్పుడూ ఎవరైతే నిజమైన మాష్టరు మరియు గురుదేవులు అని పిలవ బడటానికి అర్హుడో ఆ గురుదేవులకు అర్పించాలి!! తన అత్యున్నత గురుదేవులకి (Supreme Master) కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మినహా ప్రాపంచిక విషయాల గూర్చి ప్రార్థించుట మూర్ఖత్వము మరియు పరిపక్వ జ్ఞానములో లోటు మాత్రమే అయినప్పటికీ గురుదేవులచే ఆదేశించబడిన ప్రార్థన చేయడమనేది సరే అది మంచిది. ఇది అత్యున్నతమైన మానవ సంస్కృతి క్రిందకి వస్తుంది మరియు ఆయనను మన గురుదేవులుగా సమ్మతించి హృదయ పూర్వకంగా ఆయన పై ఆధార పడి ఆయనకు శరణాగతి చెందడాన్ని ఇది సూచిస్తుంది.”

“ఇప్పుడు ప్రశ్న ఉదయిస్తుంది ఇతరుల శ్రేయస్సుకై ఎలాంటి ప్రార్థనా విధానం అనుసరింప బడాలి? సమాధానం ఏమంటే ఎవరైతే ప్రయోజనం పొంద పడాలో వారు వ్యక్తి తాను ప్రార్థనా సమయంలో ఏ దశ కైతే వస్తున్నాడో అదియే దశ సృష్టింపబడేట్లు తీసుకొని రావాలి. ఇది సాధించడం ఎలా ? సర్వపాలకుని సామ్రాజ్యము ముందు మనమంతా వినమ్ర సేవకులం. చిన్న భిక్షగాళ్లమనే భావన మరియు అందరం ఆయన వైపుకు కేంద్రీకృతులము. మన వినమ్ర

హోదాతోనే అయి ఉన్నాడు అనే భావన వారందరిపై ముద్ర వేయాలి. అతడు తన సర్వస్వమూ తన గురుదేవు ముందు సమర్పణ చేయాలి మరియు ఆయన సంకల్ప తరంగానికి తలవంచాలి. మరియు ఆయన అసలు రూపమునే అనుసరించి అన్ని వైపుల నుండి సంకోచించుకుని ఈ ప్రపంచమంతా అంధకార శిథిలమయం వలె భావించి గురుదేవుల వైపుకి కేంద్రీకరింప బడి ఉండాలి. ఆయన స్మరణలోనే అన్ని స్మరణలు ఇమిడేటట్లు మరియు తనలోని ప్రతి అణువణువు ఆ ఒక్క స్మరణతోనే ఉండిపోయట్లు చూసుకోవాలి ! ఇదియే పరి పూర్ణ లయము (Perfect Merging (Fana-E-Mutlaq) అని పిలువబడుతుంది. ఒక మానవుడు ఈ దశను తనలో సృష్టించుకొంటే నేను ఆ వ్యక్తిని నఖశిఖ పర్యంతము ప్రార్థనా స్వరూపముగా స్వీకరించాలని అర్థం చేసుకున్నాను. మరియు అలాంటి వ్యక్తి యొక్క ప్రతి ఆలోచనా గురుదేవుల సంకల్ప తరంగాల వలె ఖచ్చితంగా ఉంటుంది. ఏది జరిగినా గురుదేవుల సంకల్ప తరంగము ద్వారా జరుగుతుంది. అందుకే ఆ సంకల్ప తరంగము పైననే ఆధారపడి ఉంటారు. హిందీ కవిత.

“అలాంటి వ్యక్తి ఎన్నడూ “దివ్య అధిపత్యానికి” వ్యతిరేక భావనగా కేంద్రీకరింపబడడు. గురుదేవులు ఆదేశం ఏదై ఉంటుందో దానినే కోరుకుంటాడు. ప్రజలు ఇలాంటి ప్రార్థనను సమర్పించుటకు సిద్ధం కావాలి. ఎవరైనా ఇది పరిపూర్ణము చేసుకున్నా లేక ఈ దశలో స్థిరపడినా అప్పుడు ఆయన స్మరణ తప్ప ఇంక మిగిలింది ఏమిటి నాకు తెలుపుము ? మరియు అది ఏ విధమైన స్మరణ ? అది ఏవిధమైన స్మరణ అంటే అటువంటిది ఎన్నడూ జరగదు !!! ఎంతో మది పెద్ద పెద్ద వాళ్ళు దీనికై పరితపించి పరితపించి వెళ్ళిపోయారు ! కాని కనీసం తీరాన్ని కూడా చేరలేదు. “కేవలం పరితపించడం మాత్రం మిగిలిపోయింది !”

ఈ దశను మరింత విస్తరించి చెప్పమన్న R2 ని ఉద్దేశించి పూజ్య లాలాజీ ఇలా కొనసాగిస్తున్నారు - “R2 నీవు ఈ విషయం సామాన్యమైనది అనుకుంటున్నావా ? ఇలాంటి ప్రశ్నలు అడగటానికి అచట (FANA-E-MUTALAQ) ఏముందో నేను చెబితే నీవు మంత్ర ముగ్ధుడవై ఆశ్చర్యపోతావు! సరే నీకు నీవే చెబుతావు. అచ్చట అక్షర అపరిమితమైన సరళత

ఉంది. అందులో స్పందన మొదట్లో ఉన్నను అచట ఉందని చెప్ప  లేనట్లు ఉంటుంది. ఇక ప్రకాశం గూర్చి గాని ఎగిసి పడే అలలు గూర్చి మాట్లాడడానికి ఏముంది? నీవు దానిని అల్ప కాంతి లేక డిమ్ లైట్ అని అనవచ్చును. కాని అది సరైనదేనా ? సరే కాంతి యనేది వదలి వేయుము మరియు దానిని చీకటి అని పిలువు అప్పుడు అది సరిపోతుందా ? ఏమాత్రమూ కాదు !

“ఇప్పుడు ఏమి మిగులుతుంది నా ప్రియమైన R2 నీవు ఇష్టపడని దశ మరియు ప్రియ రామచంద్ర తనలో తాను అణుచుకున్న దశ (నీతో పంచుకోవడం వీలు లేక R2)  ఏమిటి అది ? ఎక్కడ సర్వము అంతమవుతుందో మరియు ఏదైతే సర్వానికి  మూలము మరియు సారము అయిఉన్నదో - అది ‘తత్’ (THAT) విచ్చేసి నట్టిది. ప్రతి  స్థితి ఇక్కడ ముగిసిపోతుంది. నేను దీనికి అతీతంగా ఇంకా  ఏమి ఉందో ఎలా చెప్పను ?  మీ అందరికీ వెల్లడించే ఆ సమయము దైవము తెచ్చుగాక ! తథాస్తు! అది అలా జరుగు గాక ! ఇపుడు ఇంకనూ ఏమి మిగిలి ఉంటుంది?

R2 మొదలగు వారిని అడుగుము. నేను ముందుకు నిర్దేశం కొనసాగిస్తాను. సేవకులకు, బానిసలకు ప్రార్థనలు సమర్పించడం న్యాయం కాదని నేను తలంచుతున్నాను. నా ఉద్దేశంలో వారు మానవులకు క్రిందివారుగా ఉండడానికే పంపబడ్డ శక్తులు  మరియు మానవుల నుండియే శక్తులను పొందుతారు. కాలములు ఆ దేవుళ్ళ బానిస శక్తులను కూడా బలహీనపరచాయి.

“R2కి కర్మ తత్వము గూర్చి ప్రశ్న కూడా ఉన్నది. అందులో చాలా మూర్ఖత్వములు కూడా చేర్చబడి ఉన్నాయి. మరియు ఇవి తమ స్వంత ప్రభావాన్ని ఉత్పత్తి చేస్తున్నాయి. అందువల్ల  మానవుని వైపు నుండి వచ్చే ప్రతి మూర్ఖత్వానికీ జవాబు ఉండదు. దాని కారణంగా నీవు  ఇవాళ అత్యుత్తమ   సమ భావనలో ఉండటం సంభవించినది. కాన రేపు నీవు దానికి వ్యతిరేక భావనలో నిమగ్నమై దానినే  దృఢపరిచే వికసించినట్లు చేయవచ్చును. బహుశా ఇట్టి పరిస్థితిలో అయితే వ్యతిరేక భావన చేశాడు. అతడే దానికి బాధ్యులు ఆ వ్యక్తి దానికి తగినట్లు

తన వాటా పొందుతాడు. తన విధికి చేర్చబడుతుంది. ముతక రూపంలో కొన్ని సూత్రములు నిస్సందేహముగా చెప్పబడ వచ్చును. ఏవైతే ప్రకృతి నియమాలపై ఆధారపడి ఉన్నాయో వాటి గూర్చి. నేను ఎక్కడైనా దీని గురించి చెప్పి ఉండనే వచ్చు. నీవు దానిని గమనించు, అధ్యానం చేయి మరియు తరువాత ఎప్పుడైతే అవగాహనకు అతీతంగా ఉంటుందో అప్పుడు నన్ను విచారింప వచ్చును"

14.01.1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ప్రియ సోదరా రామచంద్ర నీవు ఏదైతే చేస్తున్నావో అదంతా దానికదే ప్రార్థన. దానికి మరింత శోభ చేకూర్చడానికి నీవు నీ ఇచ్చాను సారం ఏదైనా అనుసరించ వచ్చును. ప్రధాన విషయమేమంటే ప్రయోజనం నెరవేర్చబడాలి. గాఢమైన లోతైన గుర్తింపు గల విషయాలను ప్రవేశ పెట్టారంటే ఉదాహరణల ద్వారా వివరిస్తే తప్ప వీలుకాదు. మరియు దృష్టాంతమును సృష్టింపబదితే గాని అది సాధ్యము కాదు. అసలు విషయము నుండి దారి మళ్ళింపు ఉండకుండా ఉండడానికి దానికి మేధస్సు యొక్క ఆవశ్యకత ఎంతో ఉన్నది. మరియు విషయం పూర్తిగా వెల్లడి చేయబడాలి. అది తప్పనిసరిగా సరియైనదిగా ఉండాలి"

15-01-1946:

**పూజ్యగౌరవనీయమైన గురుదేవులు**:

"నేను నీకు చాలా ప్రత్యేకమైన ధ్యానము చెబుతున్నాను. ***వ్యక్తి విసుగు చెందని ఏ రకమైన ఆసనము లోనైనా కూర్చోనాలి. నా ఉద్దేశ్యము ఆసనము సులభంగా ఉండాలి. అప్పుడు ధ్యానము: మొదటి వ్యక్తి ఇంద్రియములు పూర్తిగా క్షాళన చేయబడినవి అనియు మఱియు జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములు తమ అసలు లక్షణములు పొందిన వనియు ధృఢ భావమును కలిగి ఉండాలి. వ్యక్తి ఇది సాధింపబడినదని ధృఢ సంకల్పము కలిగియుండాలి. ఒక్క నిమిషము పని ఇది. పూర్తిగా క్షాళన పొంది వ్యక్తి 'అంతిమ సత్యము' యొక్క గోళము లోనికి ప్రవేశించడమే దీని ప్రయోజనం. దీని తర్వాత రెండో దశలో అన్ని పంచేంద్రియములు దృష్టి, శ్రవణం, వాక్కు,***

***స్పర్శ, మరియు ఘ్రాణము, తమ అసలైన సారములో లయత్వం పొందినవి మరియు ఆ పరిపూర్ణ లక్షణము ఏదైతే అచట గమ్యము వద్ద ఉన్నదో మరియు గమ్యమై ఉన్నదో అవి తమ స్థానము స్వీకరించినవి మరియు వ్యక్తి అదే స్వభావపు రూపును తనలో అభివృద్ధి చేసుకున్నాడు అనే భావనను కలిగి యుండాలి.***

<u>ఈ ధ్యానానికి మరింత వివరణ గమనిక ఇస్తూ</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ఏ వ్యక్తి కైనా ప్రత్యేకంగా ఏదైనా అతిగా ఉన్నట్లైతే అది తప్పనిసరిగా క్షాళన కై తీసుకోవాలి. ఎప్పుడు జ్ఞానము అయిపోతుందో వ్యక్తి అదే భావన లేవాలి. అంటే అవసరమైన దశ సందేహాతీతంగా స్థిరపడచ బడినది. విధానమును బ్రహ్మాండ మండలము వరకు చేరిన వ్యక్తి స్వీకరింపవచ్చును. ఈ దిగాజారిపోయిన సమయాల్లో గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు కోసం మరొక విషయం గమనించాలి. అవసరం కనుక చెబుతున్నాను, ప్రజలచే కనుగొనబడిన లేక కనుగొనబడబోయేవి శ్రేయోదాయకం కాదు! ఏ ధ్యానమైతే వ్యవస్థాపక పరిశోధకుని చేత సరి చూడబడిందో మరియు ఏదైతే 'పై నుండి' అంతర్ వాణులు కలిగి యున్న తరహాకు చెందినదో ఆ ధ్యానము మాత్రమే ఖచ్చితమైనది.

<u>16.01.1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: నిర్దేశిస్తూ

***"అద్భుత సత్యము (Phenomenal Reality) కలుషితం లేనట్టిది మరియు నిర్మల మాయ. సృష్టి ప్రారంభమునకు ముందు స్వామి వివేకానందజీ మహారాజు చెప్పినట్లుగా నిశ్చల శాంతి ఉన్నది మరియు ఆ నిశ్చల శాంతి తప్ప మరేది లేదు. అది ఎప్పుడు కిందకు దిగి వచ్చిందో అది తనతోపాటు తన అసలు లక్షణాన్ని అనగా తేజస్సు సారములను తెచ్చినది. ఆ విషయపు దశ ఏదైతే అసలు సారము తో కలసి వచ్చినదో అది దాదాపు అలాగే ఉన్నది. పొర పైన పొర ఒక దానిపై ఒకటి చుట్టు ముట్టినవి. నీకు నీవే ఇది తీసుకువచ్చావు. నది యొక్క అలలు ఒక సముద్రాన్ని తయారు చేశాయి. చాలా బిందువులు ఒకచోట కలిసి నదిని***

*ఏర్పరచాయి. అసలైన సారము ఏది ? అదియే బిందువు, సారము లేక ఋతము కలిసి వచ్చి నట్టిది మూలము వద్ద. నది యొక్క పునాది ఏమిటి ? ఊట / జలపాతము నుండి వచ్చి పడే కొన్ని బిందువులే నదీ ప్రవాహాన్ని సృష్టించాయి. దీని అర్థము ఏమిటి ? ఆ బిందువుకు అనవసరమైన బిందువును చేర్చబడినాయి.*

*ఆ విధంగా మౌలికమైన సారవంతపు బిందువు మరుగున పడి దాని ఛాయా రూపము స్వీకరించబడినది. అనగా ఆ సారము స్థూలత్వము గా మరియు ఘనముగా మారిపోయినది."*

**"ఎవరైనా వ్యక్తి ఏదైనా వస్తువును పరిశీలిస్తే ఎప్పుడూ ఆ వస్తువు యొక్క స్థూల భావనయే ఆ వ్యక్తి దృష్టికి గోచరిస్తుంది. ఒకవేళ పరిశీలన ఆపకుండా కొనసాగిస్తే ఆ వస్తువు యొక్క స్థూల భావన చెదిరిపోయే సమయం వస్తుంది. మరియు దాని యొక్క రూపు మాత్రమే మిగిలి ఉంటుంది. ఇంకా ప్రయత్నం కొనసాగిస్తే ఈ రూప భావన కూడా మాయమవడం ఆరంభమవుతుంది. అనగా ఆ అసలు వస్తువు చుట్టూ వ్యాపింప చేసేందుకు ఏదయితే వ్యాపింప చేసేందుకు ఏదైతే ప్రోగు బడి ఉన్నది అది మొత్తం అంతర్ధానమై ఆ నగ్న రూపం మాత్రమే ఉండి పోతుంది ఇది ఎలా సంభవిస్తుంది మన భాగ్యానికి వచ్చిన ఆసారవంతపు పదార్థమును దృష్టిలో ఉంచుకొని అన్ని పనులు పూర్తి అయ్యే వరకు నిర్వహించే మేర అభ్యాసము చేయడం వలన మాత్రమే!"**

**"ఆ వస్తు సారమును నీ దృష్టిలో నిలిపి ఉంచిన దృక్పథాన్ని నీ ప్రార్థన బిందువుగా తీసుకోవాలి. దీనినే ఆరంభముగా తీసుకోవాలి మరియు నీవు ఎక్కడినుండి అయితే ఉద్భవించావో ఆదశ ప్రార్థన యొక్క మొదటి స్థితిగా తలంచాలి. ఇది ప్రతివారిలోనూ గమనించగలము."**

"ఎప్పుడైతే ఎవరైనా ఇది ఆరంభించి మరియు దృష్టి బిందువు అచట స్థిరపడితే దాని ప్రభావము ఆ స్థుల వస్తువు పై పరుగులిడడం మొదలవుతుంది. రానురాను ఆ వ్యక్తి ఎలాంటి దశకు వస్తాడంటే ఆ దృష్టి బిందువు అతని దృక్పధం లో నిలచి పోయి ఆవ్యక్తి యొక్క ఆసనము ఆ బిందవు పైననే స్థిరపడుతుంది. ఇది ప్రారంభపు గమ్యము ఎప్పుడైతే వ్యక్తి అక్కడికి రాగలిగిన

ధైర్యము కలిగి ఉన్నాడో వ్యక్తి తనకు తాను ఎచటనుండి క్రిందుగా నిరంతరం కొనసాగుటచే మందంగా స్థూలంగా వృద్ధి చెందినదో ఆ ముందు ఉన్న ప్రవాహము ద్వారా కేంద్రీకృతడు కావలెను. ఆ బిందువు విస్తరిస్తూ ఉంటుంది విస్తరణ అంటే బూరవలె ఉబ్బిపోవటం కాదు. కానీ ఆ వస్తువు లేక అందులో ఉన్న శక్తి ఏదైతే దాని సారమో అది వృద్ధి చెందటం. ఎప్పుడైతే అభివృద్ధి అచట ఆరంభమై మరియు స్థూల విషయం బాగా తేలికయై మరియు సూక్ష్మమై మొదటి దాని కన్ననూ.... ఉన్నదో చూచినప్పుడు స్వల్ప కాంతితో ఉండి చివరకు కొట్టుకొని పోతుందో అప్పుడు నీవు అచట నైతే స్వల్ప కాంతి మరియు అత్యంత స్వల్ప కాంతిగా ఉంటుందో ఆ గోళమునకు ప్రవేశమును పొందగలిగావు అని అర్థము."

"సారవంతమైన "అసలు సత్ – తత్త్వము" యొక్క ప్రవాహము నుండి చాలా ఆకృతులు రూపొందినవి. అన్ని వస్తువులు తమ మూలము ఊట లేక ఫౌంటైన్ నుండి దిగివచ్చినవి. ఇవి వివిధములైనవి కావు. కానీ చెప్పాలంటే విభిన్న రూపాల్లో మార్గాల్లో పనిచేయడం మొదలిడిన శక్తులు అవసరానికి తగినట్లుగా ఈ బలాలు తమ ప్రభావాన్ని ప్రదర్శించాయి ఈ శక్తులన్నీ ఆ విధంగా తమ అసలు సారం నుండి రూపొందినవి మరియు తమ ఆయా ప్రభావాలను ప్రదర్శించినవి ఒక పసిపిల్ల వాని స్థితి ప్రతివారికీ తెలుసు. ఒకానొక సమయంలో మొదట్లో కదలలేని స్థితిలో పూర్తిగా ఉంటాడు. తరువాత పిల్లవాడు కదలడం, లేవడం, కూర్చొనడం, మాట్లాడడం మరియు పరిగెత్తడం ఆరంభమైనవి. ఏదైతే స్థితి శక్తి గా ఉన్నది చెప్పాలంటే అభివృద్ధి చెందడం ఆరంభం మరియు పరిపూర్ణ మానవునిగా పరుగులిడటం సంభవించినది."

<u>17-01-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

<u>"నిన్నటి నిర్దేశం కొనసాగుతూ ఉంది.</u>:

***మొదట్లోలో పసికందులో నింపివేయబడిన విషయాలు ఇప్పుడు అభివృద్ధి చెంది విభిన్న రూపాలు పొందినవి. సారము ఏమిటి ? ఒక బిందువు మనకు ప్రాప్తించినది మాత్రమే ! అందులోనే క్రమపి నేను చెప్పినట్లు పొరమీద పొరగా చాలా విషయాలు చాలా చేర్చబడినవి. ఎలా***

***ఇది జరిగింది ? తల్లి అలవాట్లు మరియు ప్రభావం తండ్రి ఆలోచనలు ఉద్దేశ్యాలు ఊహలు మరియు శిక్షణ, విద్య మార్గము ద్వారా మరింకనూ ఇతరుల ప్రభావము వలన రూపొందినది.***

ఇవన్నీ తమ చర్యలను తమకు తాముగా ఆరంభించినట్టివి మరియు వెంటనే ప్రభావాలను స్థిరపరచినట్టివి మరియు అలా స్థిరపడిన వాటిలో కూడా చర్యలు సంభవిస్తున్నాయి. అందువల్ల ఎంతయని వర్ణించాలి ? చర్య మీద చర్య అలా అలా కొనసాగినది మరియు అది ఎలా గడిచిందంటే ఎన్ని చర్యలు కర్మలు ఎన్ని విధానాలు జరగబడినవో వాటి ఎఱుక కూడా లేనంతగా! ఇప్పుడు ఈ కర్మలన్నీ పొందబడినవి ఒక స్థూల రూపము ఏర్పరుచుకున్నవి. ఇప్పుడు ఈ స్థూల వస్తువు ఏ ప్రయత్నము వల్లను కదలడానికి వ్యతిరేకిస్తుంది. అది ఆగిపోయినది లేక తనకు తాను తనలో ఎంతమేరగా చిక్కుకు పోయినది అనగా ఏమి జరిగినదో యనే ఎఱుక కూడా లేకుండా పోయినది.

"విషయాలు ఇంకా ముందుకు సాగాయి అతడు ప్రపంచాన్ని ప్రత్యక్షంగా చూశాడు ధనము, తన స్వంత ప్రభావాన్ని కలిగించినది. నడవడి తీరుతెన్నులు తమ ప్రభావము కలిగి ఉన్నాయి. సంభాషణలు ప్రభావాలను ఉత్పత్తి చేశాయి. సంఘటనలు తమ ముద్రలను ఏర్పరిచాయి. ఆందోళనలు తమ పట్టును చూపాయి. అందువలన ఇప్పుడు ఆ బిడ్డడి ఆకృతి మరో విధంగా అయ్యింది. ఇప్పుడు ఇంకా ముందున్న కథ వినండి. ఈ విషయాలు అలా వివిధ వర్ణములు గా పొందు పరచబడినవి. తమ స్వయం సమన్వయమైన అణువులను ఆకర్షించడం మొదలు పెట్టాయి అవి మరింత నునుపు తేలాయి. ఒకసారి తలంపుము. అది అసలు కలిగియున్న ఆకృతి ఏమిటి మరియు ఇప్పుడు అది వచ్చినది ఎలాంటి స్థితికి ? బిందువు లేక అణువు ఎంతమేరకు అణచబడిన దంటే అసలు తేజస్సు ఎక్కడా కడబడలేదు. ఇది ఒక్కటే కాదు ఏదైతే నీలో పూర్తిగా చొచ్చుకొనిపోయి ఉన్నదో మరియు నీవు పొందిన మరియు దానిని కల్పించే పదును చర్యను కలిగించి అదే మేర అంత పదును కలిగిస్తుంది దానికి.

పదును ఎంత వృద్ధి చెందుతుందో అంత ఎక్కువగా నీవు ప్రకృతి శక్తులను ఆకర్షిస్తున్నావు. ఉదాహరణకు నదిగా ఏర్పడక పూర్వము ఉన్నట్టి ఊట జలమును తీసుకో.

పర్వతముపైన వెనక ఉన్నట్టే ఊటలో పోగుపడిన కొద్దీ జలసారగా స్రవించే బిందువులు, మంచు గడ్డలు కురిసే మంచు సహాయం కొంత మరియు నీటి సాయము కొంత ఉంది. అందుచే మరికొంత నీరు బొట్లుబొట్లుగా చేరసాగింది.  బిందువులు మరియు నీటి పరిమాణం పెరుగుతూ ఉన్నది  మరియు ప్రవాహము జలపాతపు పొందినది ఏమి జరిగింది. అది ముందుకు సాగింది అటునిటు నీరు కలిసింది. ప్రవాహం పెద్ద కొలతలు పొందినది.  కొన్నిచోట్ల అది గోతులను నింపింది. కొన్నిచోట్ల అది అక్కడి నుండి వెలువడి    సెలయేరుగా  దూకడం జరిగింది. ఇంకా ముందు అన్ని వైపుల నుండి వచ్చిన ప్రవాహములు ఏరులుగా అందులో చేరాయి. అప్పుడు ఏముంది ఈ ప్రవాహలన్నీ కలిసి సముద్రము ఏర్పడినది. దాని హోదా ఏమిటో గమనించుము. మొదట ఉన్న అసలు ఏమిటి ? చివరిలో ఎంత పరిమితికి వృద్ధి చెందినది ? అది ఒక పసి బిడ్డ పెరిగి పెద్దవాడైన తరువాత ఎలా అయ్యాడో అలా అయినది”

“నది యొక్క అలలు, నదిలో రూపొందిన అలల సారము కలయికలా మరియు మార్గ మధ్యంలో వచ్చి చేరిన వాటి రూపమే ఇవి. ఈ అలలో ప్రజలు ఎవరికి ఊహించినవే నడిచే దారిలో వచ్చే ఆ కర్మల యొక్క ఫలితములే కాని వేరే ఇంకేమి కాదు.ఇంద్రియ సుఖముల ఫలితము. ఈ విధానము ముఖ్యంగా యవ్వనము లోనే మానవ జీవితంలో సంభవిస్తుంది. అప్పుడే ఎక్కువగా, అప్పటికే పొందిన వాటికి నునుపుదనం ఇస్తాయి.  సముద్రపు స్థితి మానవునకి      వచ్చినదని చెప్పవచ్చును. అది కర్మ పైన  కర్మల ఫలితం అని అర్థం చేసుకోవచ్చును.”

“కొద్ది ముఖ్యమైన సమస్యలు తలెత్తుతాయి. మొదలుపెట్టడానికి ఎందుకు స్థూలరూపం దృష్టి కేంద్రీకరించి నప్పుడు  మాత్రమే అచట వదులుతుంది మరియు తరువాత అది కూడా మాయమవుతుంది ? ఇది ఎందుకు జరుగుతుందంటే భౌతిక త్వానికి భౌతికమే చూడగల సామర్థ్యము ఉంటుంది మరియు దానికి అతీతమైనది చూడాలంటే భావానికి అతీతమైన శక్తి ఉంటుంది ఇంకా అతీతంగా అంతిమంగా ఏ శక్తి అయితే ఉంటుందో దానిని చూడగల అవగాహన చేసుకోగల సామర్ధ్యం ఉంటుంది. ఈ పరిశీలనా శక్తుల గొలుసు మరింత అతీతంగా ఉండే శక్తి పై

అస్థిత్వము కలిగి చివరకు పరిశీలనా శక్తి పూర్తిగా మాయం అయ్యేంత వరకు ఉంటుంది. దానికి అతీతంగా ఇంకా ఉంటుంది. కొనసాగుతూనే ఉంటుంది. అది అనుభూతి రూపంలో రూపొందుతుంది. అప్పుడు ఇది కూడా ఆగిపోతుంద దానికి ఆవల అది కూడా మిగలదు. దాని తరువాత ఏమి చెప్పాలి మిగిలి ఉండడం అనేది కూడా మిగలదు మరియు ఇది కూడా మిగలదు. అప్పుడు ఏమి జరుగుతుందో అదియే శూన్యము మరియు అదియే సారము కూడా! ఎవరికైనా దీనిని అవగాహన చేసుకునే నైపుణ్యం సామర్థ్యం వివేకము ఉన్నాయా ? అక్కడకు చేరిన వారికి మాత్రమే ఉంటుంది ఇది కూడా పొరపాటే! ఎవరైతే శూన్యము మరియు 'శూన్యము' లో ఈదుతున్నారో అతనికి మాత్రమే అని మనం అనాలి! కానీ సోదరా ఈ శూన్యము కూడా ఏదో ఒకటై ఉన్నది! అది అలాకాకుంటే ఎందుకు అది అలా వర్ణింపబడినది? ఇంకా ముందుకు పోవు ఇప్పుడిక మాట్లాడుటకు సాధ్యం కాదు."

"అప్పుడు రెండో ప్రశ్న తలెత్తుతుంది ఎందుకు ఈ ప్రవాహం కిందకు దిగి వచ్చేటపుడు స్థూలత్వాన్ని ఎందుకు పొందుతున్నది? ఇది చాలా సూక్ష్మ మైనది. అయినప్పటికీ ఇప్పుడు అది చెప్పబడుతుంది. సరే వినండి. ఎందుకు మానవుడు ఎత్తునుండి  అంటే గోడ మీద రెండు లేక పైకప్పునుండి కాక ఎత్తైన పర్వతం  నుండియో దూకు తున్నప్పుడు తన బలమును కోల్పోతాడు ? ప్రజలు దీనికి సమాధానము భూమి యొక్క భూమ్యాకర్షణ శక్తి అని చెపుతారు. ఈ క్రమంలో వ్యక్తి పైనుండి క్రిందకు వెళ్లాలనే భావన కలిగింది. దూకే వ్యక్తి యొక్క భావనా వేడిమి క్రింది వైపుగా ఉపయోగపడింది అని చెప్పవచ్చును. మరో మాటల్లో ఈ భావన వేడిమి ప్రాణాధార శక్తి ఒక కుదుపును సేకరించి క్రిందకు దూకుదామనుకునే వ్యక్తి లో ప్రవాహం క్రిందకు దిగిపోతుంది. అలాగే ఎప్పుడూ పైనుండి ప్రవాహం క్రిందకు దృష్టి పెడుతుందో దానిని అలాగే అవగాహన చేసుకోవాలి. ఘనత్వము అనగా స్థూలత్వమ అంటే నిర్జీవ పదార్థంలో నెలకొని ఉంటుంది. అదే ఇది."

"ఇప్పుడు ప్రజలు మూడవ ప్రశ్న వేయవచ్చును. ప్రకృతి ప్రవాహములో జీవత్వము లేకుండా ఉండటం ఎలా సాధ్యము ? అన్ని వస్తువులు ప్రకృతి నుండి ఉద్భవించినవే అని

సమాధానము. వృక్షాలు, రాళ్లు, ఖనిజాలు, ఇవన్నీ అదే ప్రకృతి నమూనాలు. కానీ వీటిని జీవిస్తున్న వస్తువులని పేర్కొన గలమా ? ఏ మాత్రము కాదు. ఇదే విధంగా ఆ స్థితిని తీసుకో! అది నిద్రాణితమై ఉన్న జీవితపు దశ. మానవుడు తన స్వీయ కర్మల ద్వారా ఆ చైతన్య రహిత నిర్జీవ భౌతిక దశకు సంబంధము కలుపుకుంటున్నాడు. మరియు దానితో ఏకత్వము పొందుతున్నాడు."

<u>23-01-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

నిర్దేశము "పూర్వపు గురువులు ధర్మము గురించి ఎన్నో వివరణలు ఇచ్చి ఉన్నారు. వారు ఏది వదల లేదని నేను తలుస్తున్నాను. అయినప్పటికీ నేను ఈ విధంగా చెపుతున్నాను. అర్థం చేసుకోవడానికి వినండి. ఒక వ్యక్తి వ్యవసాయదారునికి జన్మించాడు మరియు దానికి తగినట్లుగా మార్గాన్ని అనుసరిస్తారు. అతడు నాగలి ఎద్దులతో పొలంకి వెళతాడు మరియు గోధుమ జొన్న మొదలగునవి ఎంతో కృషితో పండిస్తాడు. అతనికి ఈ మార్గమే ప్రియమైనది గా కనిపిస్తుంది. మరియు దానికి తన కాలాన్ని అర్పిస్తాడు. అతడు నిర్వహించి తన కర్తవ్యమని మరణం వచ్చే వరకు చేస్తాడు. ఆ పై అతడు జీవితము ప్రపంచము వదిలి వెళ్ళిపోతాడు. ఒక కర్తవ్యము అతను తప్పక నిర్వహించాడు. కానీ మరొక కర్తవ్యమును అతడు నిర్వహింప లేదు. ఈ ప్రాపంచిక విధితో పాటు అతడు 'ఆ' జీవిత ప్రయోజనమే అయిన ఆ విధిని కూడా అతడు నిర్వహించి ఉంటే అది సాంసారిక జీవితానికి శోభను చేకూర్చి ఉండేది. రెండు విషయాలు అవశరములు. రెండూ ప్రక్క ప్రక్కనే నడిచి ఉండేవి కదా లోపము ఏమిటి ? అతడు తన దృష్టికి కనబడిన బాహ్యమునకు హాజరైనాడు అతని దృష్టి దానికి ఆవల వెళ్ళలేదు. అయినా అతడు తన తల్లిదండ్రులు ఇద్దరూ అన్నివేళలా అదే లౌకిక జీవనాన్ని గడపడం చూసినప్పుడు ఎలా 'దానికి' అతీ తంగా పోతాడు ? అతనికి ఏ బిందువు నైతే నొక్కితే పైనుండి శక్తి దిగివచ్చి రూపొందుతుందో అర్థం కాలేదు. దాని వికృత రూపాన్ని మాత్రమే చూసి ఉన్నాడు. వ్యక్తిగతంగా పెంచి పెద్ద చేయబడ్డ జీవిత అవసరములు మానవ శ్రమతో సంపాదన ద్వారా

తీర్చ బడుతున్నప్పుడు 'ఏదో ఉన్నది ఆవల' – 'ఆపైన అతీతంగా' అనే అనుభూతి అతనికి ఎలా కలుగుతుంది ? సమాధానం ఏమనగా అతడు ఆధ్యాత్మికత వైపుకు ఈ భౌతిక జీవనమును దృష్టిలో పెట్టుకొని కూడా వెళ్లి ఉండాల్సి ఉంది. మరియు ఎవరైతే ఆధ్యాత్మికత వైపు అతడిని నడిపించగలడో అతనితో సంబంధము సత్సంగము కలిగి ఉండాల్సింది. ఆ విధంగా అతడు ప్రాపంచిక ప్రమాదాల నుండి దూరంగా ఉండేవాడు మరియు తన జీవితము, ప్రపంచము మరింత అందంగా కనిపించేది."

<u>02-02-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

నిర్దిష్టంగా M2 కి సలహా ఇస్తూ "ఈ కాలములో శిష్యుల సంఖ్య గురువుల సంఖ్య వలె కనబడుతున్నది. అనగా ఒక వ్యక్తి తన ఇష్టం వచ్చిన మంది శిష్యులను కలిగి యుండ వచ్చును. మరియు గురువులు కూడా చౌకగానే దొరుకుతున్నారు. ఏది ఏమైనా ఈ విషయము పతన కాలాన్ని సూచిస్తున్నది. శిష్యుడు నిజానికి ఎవరైతే గురువు అడుగుజాడలలో నడుస్తాడో అతడు గురువు యొక్క ఆలోచన ఏదైనా సరే శిష్యుని మనస్సుకు తట్టాలి మరియు గురువు యొక్క సంకల్పము ఏది అయి ఉంటుందో శిష్యుడు దానినే అనుభూతి చెందాలి. అంతర్గత సమన్వయం గురువుతో కలిగి ఉండటమే ప్రధాన విషయం. ఇది సత్సంగము ద్వారానే సాధించబడుతుంది మరియు ఇది మాత్రమే ఆ వైపుకు వస్తుంది, అనగా గమ్యాన్ని జేరడానికి సహాయకరమని ఋజువు జేస్తుంది. ఏకైక దృష్టితో ఉండట మనేది గురువుతో సంబంధాన్ని వృద్ధి చేస్తుంది. నా ఉద్దేశ్యము గాఢ సంబంధము అభివృద్ధి అవుతుంది. విశ్వాసము నమ్మకము ఉంటే ఒక విధానము ఉంది. దానిని పొందుటకై భక్తితో కూడిన మహనీయుల యొక్క సహాయము తీసుకోవాలి. ఏదైనా ఎంతని చెప్పను ? పూర్తి సారాంశం ఏమంటే వ్యక్తి సాధ్యమైనంత ప్రయత్నము చేయాలి. ఏది ఏమైనా పెద్దల ఉదాహరణలు ముందు ఉన్నవి. అవి దృష్టిలో పెట్టుకోవడానికి ఈ పని అప్పగించబడిన వ్యక్తి మరియు ఈ పనిలో నిమగ్నమై ఉన్న వ్యక్తి, ఆ వ్యక్తి ప్రత్యేకంగా అనవసర విషయాలకు

దూరంగా ఉండాలి. దాని అర్థము వ్యక్తి అనవసర విషయాల బరువు తగ్గించుకోవడానికి భహిర్భుమికి వెళ్లి వచ్చినట్లుగా మెలగాలి. ఇలాంటి అనవసర విషయాలతో మెలిగినప్పటికీ తన హృదయానికి కుదుపులు లేకుండా చూసుకోవడమే ప్రయోజనము. ఇది ఒక అలవాటుగా ప్రభావితం చేసుకుంటే ఆ అలవాటే అనుకూలములు పూర్తిచేసుకుని ఎక్కడెక్కడ ఏమేమి అవసరమో అది చూసుకుంటుంది. ఈ నిర్దేశము యొక్క మొత్తము ఉద్దేశం ఏమిటి ? తన గురువుతో అదే గాఢము దృఢమయిన సంబంధము స్థిరపరచు కోవాలి. ఏ మార్గంలో నైనా సాధ్యమైనంతవరకు మరియు ఇతర విషయాలు దానికి అప్రధాన విషయాలుగా ఉండాలి. క్లుప్తముగా సారాంశముగా చెప్ప బడినప్పటికీ. M2 అందుచే ఈ విషయాలన్నీ గుర్తుంచుకొని జాగ్రత్త వహించాలి.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

నిర్దేశిస్తూ “స్వామీజీ చే చెప్పబడిన అత్యున్నత దశ ఎలా తెచ్చుకోవాలి, వెల్లడి చేసుకోవాలి, మరియు రూపొందించు కోవాలి. S2 నా శిష్యరికం నుండి విడువ బడ్డాడు”

<u>03-02-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైనగురుదేవులు</u>***:

“ఈ సమయంలో ఉపయోగించిన విధానము నిరుపమానమైనది. నాకు చెందిన శిక్షకులకు, (ప్రిసెప్టర్లకు) ఈ విధానము ఈయ బడుటకు నేను ఇష్ట పడుతున్నాను.

<u>విధానము:</u> ***ఏదైతే పరిగణన లోనికి తీసుకోవాలో ఆ చక్రానికి ప్రాణాహుతి ఆ వైపుకు కొనసాగించాలి మరియు అది సామర్థ్యమునకు తగినంతగా తెరువబడాలి. ఇది అందరికి, ప్రతి వారికి తెలుసు. సరే అవశ్యకతగా మిగిలినది ఏమంటే ఏదైతే ఆ చక్రాన్ని తనంత తానుగా వికసింప జేసి ఆ వైపుగా అభివృద్ధి చేస్తుందో ఆ పదార్థాన్ని వ్యక్తి తన సంకల్పముతో చక్రములో అలాంటి చైతన్యమును సృష్టింపగలుగుట. చెప్పేదే మనగా ఆయా నిర్దిష్టమైన పద్మము లేక ఆ చక్రమములో ఎలాంటి శక్తి సృష్టింపబలి అంటే అది వికసింపజేస్తూ తన ధైర్యము ప్రయత్నం ద్వారా కోరిన ఫలితాన్ని ఇవ్వగలగాలి ఆ వైపుగా. ఈ విషయం అనుభూతి ద్వారా బాగా***

***గ్రహించబడుతుంది. ఈ విధానం ప్రతి చక్రము పైనను ప్రయోగింపబడి వచ్చును. ఎప్పుడు ఆ ఒక్క చక్రమనే తీసుకోవాలి అనుకుంటామో అప్పుడు మరియు ఇది చాలా గొప్ప ప్రయోజనాలను నెరవేరుస్తుంది. ఈ విధానము వ్యక్తిగతంగా మార్గదర్శకుని వద్దకు రావడమునకు తక్కువ సమయమే కలిగి ఉంటాడో అతనికి బాగా ప్రయోజనకారి."***

04-02-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"స్వామి వివేకానందజీ చే స్థిర పరచబడిన హద్దు లోపు, అనగా 01-04-1946 ఎవరైతే నీవు నా వారసత్వపు ప్రతినిధి అనే విషయంలో విశ్వాసం కలిగి ఉండరో వారిని నేను నా శిష్యరికం నుండి సడలించుటకు నిర్ణయించాను. నేను ఇప్పటికే కొందరిని (C1,S1,S2) నా శిష్యరికం నుండి సడలించాను. ఎవరి నుండి అయితే ఆశాజనకమైనది ఇక లేదో వారికి తగిన సమయంలో ప్రకటన జారీ చేయబడతాయి.

06-02-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"G1 తనకు పంపబడిన ఆదేశాల ప్రకారమే నిర్వర్తించాడు. అందుకే నేను అతడి సంబంధమును సరిచేసి నాతో కలుపుకుని సహజ మార్గమునకు కలిపాను. పూజ్య లాలాజీ మహారాజు జన్మదిన సమారోహాలు షాజహానుపూరు లో జరుపబడ్డాయి.

08- 02- 46

***గౌరవనీయులైన గురుదేవులు***:

లాలాజీ సాహెబ్ యొక్క పూర్వం శిష్యుడు: "నాకు ఎక్కడా శాంతి కనిపించలేదు. నా దగ్గరకు వచ్చాను, నా హృదయంలోనే దాన్ని కనుగొన్నాను, రామచంద్రా, మీరు పుస్తకం చదువుతున్నారు మరియు నాపై కురిపించిన ప్రశంసలు వింటున్నారు మరియు నా ద్వారా ఉద్భవించిన వ్యవస్థ. అయితే, మీ గౌరవనీయులైన గురుదేవులు లాలాజీ సాహెబ్ మీకు

ప్రసాదించినది. ఎవరికైనా లభించే శక్తి (సామర్థ్యము)యుండెనా. ఆ నిర్వాణము యొక్క సువాసనయైనా పొందగలుగుటకు ఇంకేమేమి చేసియుంటినో తెలియదు. నేను జీవితమును అడవుల్లో గడిపితిని, ఆకులను నమిలితిని నా జీవితాన్ని గడిపాను/వృథా చేసుకున్నాను ఆ పరిమళాన్ని ఆశించి నేను ఎలాంటి తపస్సు చేశానో ఎవరికి తెలుసు ఆ నిర్వాణ స్థితి.చివరికి, సాధించగలిగాను. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి చాలా రోజులు పట్టింది.నేను స్వయం కృషి చేశాను, ఎన్నో కష్టాలు పడ్డాను, పోరాడాను అసంబద్ధమైన ఆలోచనల హడావిడి, ముండ్ల పొదలను శుభ్రపరచితిని, అప్పుడే నా అదృష్టానికి సాక్షాత్కారపు వెలుగు వచ్చింది. అక్కడికి రాగానే ఈ అడ్డంకులన్నీ తొలగిపోయాయి. అప్పుడు మనసులో ప్రశాంతత వెల్లివిరిసింది, అంతటా అపారమైన శాంతి నెలకొంది. నిజం చెప్పాలంటే, అది స్వచ్ఛమైన నిర్వాణం (స్వేచ్ఛ = బాధలను పూర్తిగా నిర్మూలించడం) యొక్క సువాసన. ఇది నేను సాధించిన కథ. ఇప్పుడు, మీ గురించి వినండి! ఇది మీకు ఉచితంగా వచ్చింది. అందువల్ల, దాని విలువను తగినంతగా అంచనా వేయలేకపోయింది. "ప్రియ సోదరా! ముండ్లపొదలు శుభ్రం చేసినప్పుడే స్వచ్ఛత ఏర్పడగలదు. కృషి చేయవలయును. ఈ పని వాస్తవానికి నీదే. లేక ఇవన్నీ అందులోనే మిళితమైపోవునట్లు తయారగుము. శ్రమ లేకుండ ఈ పద్ధతి, ఈ మార్గమును ఎంత సులభతరము చేసినదనగా, దాని గొప్పతనము పోవుచున్నది. పుస్తకము వ్రాసిన అతని గురించి నేనేమి తెలుపను, అతడు అటువంటి గురువుకంటే, నాకు ప్రాధాన్యతనిచ్చినాడు. నా ఉద్దేశమేమనగా ఇటువంటి గురువు ఎప్పుడూ జన్మించలేదు. మరియు ఇంతటి ఘనమైన రీతిగా ఎవరూ త్యాగం చేయలేదు.

09-02-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"నిన్నరాత్రి ప్రియ రామచంద్ర ఎలాంటి వివేకపు వాదనలు చేశాడంటే నేను అతని పథకాన్ని కాదనలేకపోయాను. అతడు చివరికి నన్ను ఉన్నత లోకానికి తిరిగి వచ్చేట్లు

చేశాడు. కొంత కాలం కిందట అది పనిచేసి నన్ను అక్కడ జీవింప చేసే కారణాన్ని ముందుంచాడు"

11-02-1946

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఆధ్యాత్మికత తో బాటు మనస్సు దాని వాయువును కూడా స్వీకరిస్తుంది. ఏదైనా సుగంధము పూసి మట్టితో తయారుచేసిన వస్తువును. తెరుచుటకు పగలకొడితే అక్కడ మట్టి మాత్రమే ఉంటుంది. నా ఉద్దేశ్యం ఏమంటే అది ఆధ్యాత్మికత యొక్క స్థూలత్వము. దానిని బుద్ధ భగవానులు కలుషితం అని పేర్కొన్నారు. దానిని నిరంతరం తొలగించడానికి ప్రయత్నించాలి. ఆత్మకు చెందిన పవిత్రతను కలిగి ఉడాలంటే అది తప్పదు. ప్రతి వారు ఈ మురికి లేక స్థూలత్వము లేక సువాసన లేక ఆధ్యాత్మిక వాయువునే ఆధ్యాత్మికత గా తలంచి మోసపోయారు ! "

19-02-46

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నిజం చెప్పాలంటే వారిలో ఎవరు లయత్వము సాధింప లేదు. నేను ఎలాగూ కొందరిని శిక్షణ ఇచ్చి ఆదశకు తీసుకుని వచ్చను.

ప్రజలు నిస్సందేహంగా ప్రయోజనం పొందడం ఆరంభించారు మరియు ఆధ్యాత్మిక జ్ఞానము అన్నివైపులా ప్రచారం పొందినది. నిజం చెప్పాలంటే నేను ఈ జ్ఞానము యొక్క పునాది వేయాలని అనుకొన్నాను. ఎవరికి మూల భూతం అయి ఉన్న ఆ దశ నుండి శక్తిని ఇచ్చే అనుజ్ఞ ఇవ్వాలో ఎవరు అలాంటివారు కనుగొనబడలేదు. విషయాలు త్వరితంగా చేయబడ్డాయి. ప్రియ రామచంద్ర అడిగిన ప్రశ్నకు సమాధానము ఇది. ఎవరైతే నా జీవితకాలంలో శిక్షణ ఇవ్వడానికి అనుజ్ఞ ఇవ్వబడ్డారో వారు లోపాలు పంచుకుని గర్వము మరియు తలబిరుసు లాంటివి తప్పులు ఎందుకు చేస్తున్నారని నిన్ను సవాలు చేశాడు ? ప్రియ రామచంద్ర ఒక ఉర్దూ కవిత ప్రస్తావించాడు. "అర్థమేమనగా ఎవరికైతే పసుపుకొమ్ము

ముక్క దొరికెనో, అతడు తానొక పసుపు వర్తకుడని తలంచెను." నేను ఈ కవితను ఇష్టపడ్డాను. ఈ శిక్షణ ఇచ్చే అనుమతి ప్రజలను మోసగించినది. అనుమతి పొందాలని కోరికతో తమలో లోటు ఉన్న వారు (తమకు అర్హత లేదు అని గుర్తించిన వారు) కొంతమేర నయం. ఈ అనుమతి ఇవ్వడం అనది గర్వమును పెంచి అసలైన గమ్యము నుండి దూరంగా పడవేసింది. తన స్వీయ ప్రాముఖ్యము పై నిలిపి ఉంచే ప్రేమ అది ఏమి ప్రేమ ? ప్రాముఖ్యత అనెడిది ఒక్క స్థూలత్వము యొక్క పేరు మాత్రమే కాదు దానిని గర్వము అని పేర్కొనడమే ఉత్తమము !"

26-02-46

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నిర్దేశిస్తూ: "శిక్షణ, జ్ఞానము మరియు ముడి సరుకులు లాంటి ఎంత అద్భుత మైన విషయాలు నీవు పొందు తున్నావు, బుద్ధభగవానుని బోధనల ద్వారా! బుద్ధ భగవానునిచే తేబడిన ఈ దృక్పథపు విషయము చాలా మనోహరంగా ఉన్నది. ప్రియ రామచంద్ర మనసులో పడిన శూన్యము లేక ఖాళీ అనే పదము 'ఆ స్థితి' కి (THAT) అనువాదమే!

03-03-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: **లాలాజీ మహారాజ్** లఖింపూర్ ఖేరి వద్ద సహజ మార్గం సాధకుల కొత్త తరం వారికి:

"మీ ప్రజలపై నా ఆశలు ఆశయాలు సంబంధములు కలుపుకొని ఉన్నాయి. మరియు అద్భుత మైన అభ్యాసులుగా ఉండండి.అభివృద్ధి చెందండి. నా కాలానికి చెందిన ప్రజలు/అభ్యాసులు కొద్దిమంది మినహా దాదాపు అందరూ పతనము చెందారు. వారికి ధుఖమే మిగిలి ఉంది. వారు దాని బారి నుండి తప్పించుకోలేరు. ఇప్పుడు నూతన సంతతిపై నమ్మకముంది. ఆధ్యాత్మికత పిల్లలకోసం హాస్యమో లేక ఆటయో కాదు. ఎంతో జాగ్రత్తగా, సంరక్షణతో అడుగులు ముందుకు వేయాలి. మనో ప్రవృత్తులు అదుపులో పెట్టుకోవాలి. చెడువైపు ఉపయోగాన్ని ఆపు చేయాలి. పగ్గాలు ఎప్పుడూ చేతి లోనే ఉండాలి. అవసరమునకు మించిన దేనినైనా సమ్మతింపరాదు. మనసును అదుపు తో జాగ్రత్త

పరచవలెను. ఎన్నియో నియమాలు ఉన్నాయి అవి ఒక మెట్టుగా వాటంతట అవే వస్తాయి. వీటికి తగిన నివారణలు కూడా ఉన్నాయి. దానికి ఆత్మ నిగ్రహము కావాలి. ఉత్సాహము పట్టుదల సహాయం చేయవు ప్రజలు ఉత్తమము మరియు పట్టుదల అనే పదాలను పొరపాటుగా తీసుకోగా పోవచ్చును నా మాటలు ఉద్దేశం ఏమంటే సామాన్య దశను అలాగే గట్టిగా పట్టి ఉంచి వారు అన్ని విధాలా "పూర్ణ రూపంలో భగవంతునితో" అంటి పెట్టుకొని ఉండాలి. ఇది ఎలా ఉండాలంటే వారికి తమను గూర్చి కూడా ఏమాత్రం ఎరుక లేనంతగా. దీని అర్థము ఇంద్రియాలు తెచ్చిన వాసనలను వాటిని పక్కనే వదిలివేస్తుంటారు వాటికి ఏ మాత్రమూ సంబంధించి ఉండక. ఇది నది యొక్క పెరుగుదల గా తీసుకొనవచ్చును వరదతో పనిలేదు అలలు పైకి లేచి పడిపోవడం పట్టించుకోడు వీటిని చివరకు అంతమయ్యే ట్లు చేద్దామనుకుంటాడు వ్యక్తి ఈ విషయాలు మొట్ట మొదటి నుండి అంతమయ్యేట్లు చూస్తూ ముందుకు సాగాలి. ఒక విషయం అది చాలా విలువైనది, సూక్ష్మ మైనది మనోహరమైనది చెబుతున్నాను అది ఏమంటే "మీకు అనవసరమైనవన్నీ తుడిచిపెట్టండి".

*__పూజ్యగౌరవనీయులైన గురుదేవులు__*: నిర్దేశిస్తూ

"ఏవి వదిలించుకోవాలని కుంటున్నావు వాటిని అలా తొలగించు కొనుటకు చికిత్స ఏమంటే 'శక్తి భాండాగారము రామచంద్ర (ఆధ్యాత్మిక వారసునివైపు నుండి) అటువంటి శక్తిని లాగవలయును. శక్తి భాండాగారము నుండి లాగ బడిన ఈ శక్తి తొలగించవలసిన దాని పై ప్రవహిస్తూ మొండిగా వృద్ధి చెందిన దేదో అది దాని కదే ప్రభావమును కోల్పోవుతున్నదని ధృఢ భావన చేయాలి. అవశ్యకమైన క్షాళన కోసం ప్రయోజనం కొరకు తగిన ప్రవాహము శక్తి గృహము నుండి వచ్చు చున్నది మరియు అవాంఛితమైన ప్రభావము పూర్తిగా తొలగించబడినది అనే భావన చేయాలి. క్షాళన అనేది అత్యవసరమైన విషయం ఎందుకంటే అసలు వస్తువు మురికికి కల్మషానికి శక్తిని ప్రసాదిచకుండా చూసుకోవాలి. ప్రియ రామచంద్ర ఎన్నో బిందువులు కనుగొన్నాడు మరియు ఎవరికి తెలుసు మరిన్ని బిందు లింకను కనుగొనబడి వలెను ? ఆ ప్రయోజనంగా చాలా సమయం అవసరం. బిందువులకు

సంబంధించిన చాలా ప్రత్యేక లక్షణాలు వెల్లడి చేయబడతాయి మరియు ఈ ఆదేశాలు అనుసరించబడాలి. కొన్ని లక్షణాలను కనుగొనాలి. వాటికి అతడు ఒంటరిగా ఉండాల్సి వస్తుంది. కారణ మేమనగా బిందువులు విషయాలు విస్తరించే సమయంలో ఎవరైనా అతణ్ణి చెడగొడితే అతని శ్రమంతా వృథా అవుతుంది. ఉదాహరణకు అతడు పరిశోధనకే మౌలిక నిర్మాణము స్థిరపరచడానికి ఆరంభిస్తాడు. మరియు ముందుకు సాగుతాడు. అంతలో ఎవరో వస్తారు. మరెవరో వచ్చారు అని చెప్తాడు. అంతటితో అప్పటి వరకు చేసిన పని అది అక్కడే ఆగి పోతుంది. అందుకే ఇలాంటి విషయాలు జరగకుండా ఉండాలంటే అతను ఎక్కడికైనా వెళ్ళాలి. ఈ విషయాలు సులభం కావు. ఇవి వీటిని వైజ్ఞానిక ప్రయోగాలుగా తీసుకోవాలి. ఎక్కడికైనా తీగ తప్పుగా కలుపబడిందో మొత్తం ధ్వంసము అయిపోతుంది. ఇక్కడ ప్రతి ఒక్క నరము ప్రపంచాన్ని వినాశనము చేసే సామర్థ్యముగల శక్తిని కలిగి ఉంటుంది. ఇవన్నీ మనలోనే ఉన్నాయి. వీటిని బయటకు తిప్పితే భౌతిక పరిశోధనలు ఆరంభమవుతాయి. అంతరంగం లోనే ఉంటే అధ్యాత్మిక పరిశోధనలు వస్తాయి. ప్రాచీన భారతీయులు భౌతికతతో కలుపబడి లేరు. అలా కలప బడి ఉంటే వారు భౌతిక విషయాల్లో కూడా ఉన్నత స్థాయికి చెందిన వారుగా ఉండేవారు. వారు అవసరమైనంత మేర మాత్రమే పని చేశారు మరియు అప్పుడు అది కూడా వదలిపేశారు. ఇవన్నీ నీ జ్ఞానమునకు తేబడినవి. ఎందుకంటే ఆధ్యాత్మికత అభివృద్ధి ఉన్నతస్థాయిలో ప్రభావితమవుతుంది, సాధ్యమవుతుంది నీవల్లనే మరియు ప్రతిదీ ఆ గమ్య ప్రయోజనానికి వినియోగించబడాలి. వ్యక్తి ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. గణించాలి. పోల్చి చూడాలి. ఆపై ఏది మంచిదో అనుసరించి చెడును ప్రక్కకు వదిలి వేయాలి. లేకపోతే ఈ విషయాలన్నీ వాటికవే వీడ్కోలు చెప్పేంతగా ఆంతరంగికంగా ఆధ్యాత్మికత వైపు కేంద్రీకరించాలి."

"ఎంత సులభ సూత్రము అది అవగాహనను కూడా తప్పించుకో జూస్తుంది. మరియు ఈ అ జాగ్రత్త ఆఖరికి అసహ్యకరమైన మరియు చెడును కూడా తొలగించుకోవడాన్ని వదిలేస్తున్నది. ప్రజలు తమ హృదయానికి ఇచ్చ వచ్చిన కోరికల వెంట పరుగులు మరియు అది కొనసాగిడటం మరియు అదియే కొనసాగించుటకు ఇష్ట పడటం అనే ఈ లోపం చాలా

సామాన్యమైనది. నన్ను ఎవరైతే పరిశీలించారో వారిని నా దశ గురించి సమాచారము అడుగవచ్చును. ప్రజలు తాము అన్వేషించే దానిని దానిని పొందుటకు ఆలస్యమయ్యే పనిలేదు. మానవత్వమును  అతని స్థాయికి దిగ జార్చిన లోపములు మరియు కారణములను తొలగించడం లోనే ఆలస్యము జరుగుతున్నది. ఉదాహరణకు ఎవరైనా  కుంటి, దుర్బలుడైన వాడు రాజ సింహాసనంపై ఆసీనుడు అయ్యాడు.  అతడు సింహాసనం పై ఆసీనుడగుట వలన  రాజహోదా పొందుట వలన  తన లోపాలను  అతడు  పోగొట్టుకోగలడా ? ఈ  ఉదాహరణ  వలనే విషయాన్ని తీసుకోండి.  అన్ని భిన్నత్వముల నుండి స్వేచ్ఛను సమత్వమును పొందినట్టి ఆ అసలు స్థితిని పొందితే చాలు ప్రతీదీ సౌందర్యమును పొందుతుంది. పూర్తి ఎరుకతో శ్రద్ధతో వినండి మరియు ఆచరించండి. ముళ్ళ పొదల క్రింద మాణిక్యం పాతిపెట్ట బడితే ఏమవుతుంది ? సామాన్య ప్రజలకు ముళ్లు మాత్రమే కనబడతాయి బయటకు తేబడాలి. అది పైకి ఒక్కొక్కటిగా రావాలి మీకు మీరే అర్థం చేసుకోండి నేను ఎంతయో చెప్పాను

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:: కొనసాగిస్తూ:

ఉదయం 11 40 గంటలకు లఖింపూర్ కేరి వద్ద ఇప్పుడే నేను పూజ్య శ్రీ కృష్ణభగవాన్ కు  సమాచారం ఇచ్చి జవాబు స్వీకరించాను. వారు శ్రీ కృష్ణ భగవానులు నిన్ను తన సంతానంగా తీసుకున్నారు. కనుక ఇప్పుడు నీవు  ఆయనతో అదే హోదాలో సంభాషింపవచ్చును.  నీ పని గూర్చి ఎంతో సంతోషించారు. నీవు దారి తప్పిన వారిని సత్-తత్వమునకు తెస్తున్నందుకు ఆనందించారు. పూజ్య శ్రీ కృష్ణ భగవాన్ అని గౌరవ సూచకంగా నీవు పిలువక పోవడమనే నిబంధన తొలగింపబడింది. నీవు ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఆయన్ని గౌరవంతో ప్రార్థన ద్వారా ఆహ్వానించుటకై నేను నిన్ను ఆదేశిస్తున్నాను.  ఆయన నుండి సూటిగా ఆదేశాలు పొందుటకు గాని లేక ఆయనను  నీ అంతట నీవే చేరుటకు గాని నీకు నా అనుమతి ఉన్నది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: "ఈ విషయం ఇప్పటికీ సాధ్యమే! ఎంతో భయంకరమైన క్రూర జంతువులు కూడా అదుపులోకి తీసుకురావడం చేయవచ్చును.

గమనిక ఉదాహరణకు అంగుళమాలి. అంగుళమాలి లోని క్రూరత్వము నుండి బౌద్ధ భిక్కు నిగా బుద్ధ భగవానుడు మార్చడం గూర్చి.

04-03-1946:

**పూజ్యగౌరవనీయమైన గురుదేవులు:**

"M1 ఇప్పుడు ఇప్పుడే అతనికి ప్రయోగింపబడిన ప్రత్యేక విధానమును రాసుకోవాలి మరియు దానిని ఉపయోగించుకోవాలి. ప్రియ M1 నేను రామచంద్ర ను నా వారసత్వ ప్రతినిధిగా తీర్చిదిద్దడంలో నేను పొరపాటు చేశానా ? నీవు దీనిని గూర్చి ఏమనుకుంటున్నావో నేను మాత్రం పొరపాటు చేయలేదని నేను అనుకుంటున్నాను. మరియు అందుకే అలా తీర్చ దిద్దబడ్డాడు. అలాంటి 'చురుకైన దివ్యజ్ఞానము' కల వ్యక్తి ఎవరినైనా ఎవ్వరైనా సృష్టించమని నేను సవాలు చేస్తున్నాను. అది ఒక ఆదేశం దానికి తగినట్లుగా అది నెరవేర్చ బడినది

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: "ఎన్నో విధానాలు కనుగొనబడినవి. కానీ ప్రతి క్షణము ఏదో ఒకటి లేక మరో వినూత్న మైనది వస్తూనే ఉన్నది. ఈ ఆధ్యాత్మిక శాస్త్రం ఎంతో విశాలమైనది మరియు పరిమితం అనేది దానికి లేదు."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: మధ్యాహ్నం 1.00 PM:కి: "ఇప్పుడే P1 యొక్క బంధము తీసివేయుము"

05-03-1946:

**పూజ్యగౌరవనీయమైన గురుదేవులు:**

"బుద్ధ భగవానుడు ఇచ్చిన ఈ విస్తృత సూచనలు ప్రభావం కలిగి ఉంటాయి. ఆంతరంగిక పవిత్రత బాహ్య ప్రవర్తనను బట్టి గణనింప బడుతుంది. కర్మకాండముల వల్ల కలిగే ప్రయోజనము ఇది. వాటి వలన ముక్తి ప్రసాదింపబడదు. జీవితమంతా ప్రజలు ఈ పూజలతోనే గడుపు తారు. ప్రజలకు అది కూడా మంచిదే ఎందుకంటే ముక్తి కోసం అన్వేషించే వారు బహు కొద్ది మంది. నిజానికి సంప్రదాయములు సామాన్య మార్గములో అనుసరించాలి. అవి

వ్యక్తిలోనూ సంఘములోనూ మంచితనము, సత్ప్రవర్తన, కట్టడము సాధించుటకు ఉపయోగపడుతుది. అది కూడా ధర్మమే ఒక రకంగా కాల్పనికంగా సత్-తత్వ సాధనలో ఒక మెట్టులా ఉపయోగపడుతుంది. అది గమ్యము చేరుటకు నిచ్చెన లోని మెట్ల లాంటిది. ప్రజలు ఈ వైదిక కర్మలలో నిమగ్నమై ఉండుట మరియు దైవం అందులోనే ఉన్నాడనుకునే వారిని చూసాను. వైదిక కర్మలు నిర్వహణచే జనించిన ఉష్ణము వారికి సర్వము సరిగ్గా ఉందని హామీ ఇస్తుంది. ఎవరికైనా ఈ వైదిక కర్మలు ద్వారా హాని జరిగినా అతడు తన పరిపూర్ణతను పొందాడని తలచుతారు. ఇది మరీ అతి చాందస్తం. వినమ్రత మృదుత్వము తీసుకు రాని పూజా విధానము నిరర్థకం. ఈ విషయాలన్నీ ప్రార్థనా మార్గముగా నిర్వహిస్తే మంచి ఫలితాలు కలగాలి. హిందుత్వం యొక్క గొప్ప పునాది ప్రార్థన లోనే ఉన్నది.

<u>09-03-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"M1 యొక్క ఇప్పటి స్థితి బావున్నది. అతడు ఇప్పుడు ఆనంద రహిత స్థితి వైపు కొనసాగుతున్నాడు. ఇప్పుడు తీసుకున్న బిందువు ఏకైక మైనది. (అది ఇప్పటి వరకూ ఉపయోగించనిది). అతడు వృద్ధాప్యములో తీసుకున్న ఈ బిందువు అతడు చక్కగా చేస్తాడని నేను భావిస్తున్నాను.

<u>10-03-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

("Tazkia-e-Nafsa) మనస్సును పరాజయముగావించుము అనే పదాన్ని ఇంద్రియలోలత పై విజయము అని పేర్కొన వచ్చును లేక నిర్వహించవచ్చును.

**<u>పూజ్యగౌరవనీయమైన గురుదేవులు:</u>**

"ఇప్పటి నుండి నా ఆదేశము ఏమనగా నీవు ఇతరుల ఎవరి ద్వారానైనా ఇవ్వబడిన బంధాలను నీవు లాగివేయుము. గొలుసులో, పరంపరలో చేర్చబడ్డాననే అనేవాడిని నేను

వదిలిపెట్టను ఇక. అయినప్పటికీ ప్రజలు హక్కు ఉన్నదని వాదించే వాళ్ళు ఎగిరి పడే వాళ్లు ఉంటే ఉండని. దాని వల్ల లాభమేమిటి!

13-03-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"సామాన్యముగా రెండు లేక మూడు ధ్యానములే నిలకడగా ఉంచాలి. ప్రత్యేక పరిస్థితుల్లో ఎవరికైనా ఏదైనా ధ్యానము చెప్పబడిందో అది అందరూ చిల్లర వ్యక్తులకు వర్తించదు. ఈ మూడు ధ్యానాలు ప్రియ రామచంద్రచే నిన్న వ్రాయబడినవి ప్రతివారికి చెప్పబడ్డాలి. తరచుగా పరిశీలించిన దేమంటే ప్రజలు కొన్నాళ్ళు నిమగ్నమైన తర్వాత సాధనాలను వదిలివేస్తారు. లేక నాలుగు ఐదు రోజులు అనుసరించి దారి మళ్లిస్తారు తరచుగా. ఇది నా జీవిత కాలంలో తరచుగా జరిగినది.!"

18:03:1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

పూజ్య స్వామీజీ ఈ హోలీ పండుగకు గురించి చాలా చక్కగా వివరించారు. ఈ విధానములో ఆధ్యాత్మిక విలువ కలిగిన రహస్యమున్నది.

19-03-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: రామచంద్రా నీవు మరీ కష్టించి పని చేయ నవసరం లేదు. అలాంటి పని దానంతటదే సాగిపోతుంది.

25-03-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

***స్వామీజీ చెప్పిన దానికి అర్థమేమంటే ఏదైతే నీవు తొలగించు కోవాలని అనుకుంటావో దానిని అది అప్పటికే తొలగి పోయినది అని తలచి ధ్యానము చేయుము. ప్రతి లోపము రోగమునకు ఇదియే చికిత్స.***

30-03-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

***ప్రకృతి యొక్క సూత్రము ఎంత చక్కనిది. ఎప్పుడు క్షాళన అవసరమవుతుందో ఎవరో ఒక 'మూర్తిమత్వం', అస్తిత్వం పైకి ఉద్ధరింప బడతారు. అతని వ్యాపకత సర్వత్రా విస్తరిస్తుంది.***

02-04-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: M1 తో:

నేను ఇప్పటికే పని నుండి స్వేచ్ఛ పొందియు న్నాను. నేడు రామచంద్ర నా పూజ్య గురుదేవులను కూడా విముక్తుల్ని చేశాడు. ఇతర పూజ్యులైన పెద్దల విషయంలో కూడా ఆదేశాలు బహుశా అవతరింప వచ్చును. ఇప్పుడు నీకు పని ఏమి ఉన్నది. ఇంకను మిగిలి ఉన్న వారు నాలుగు లేక ఆరు లేక ఎనిమిది లేక తొమ్మిది మంది ఆధ్యాత్మికత యొక్క శిఖరాన్ని తప్పక చేరాలి. ప్రజలు విశ్వాసం పొందేందుకు ప్రోత్సహింప బడాలి. తమను తాము తీర్చిదిద్దుకుని అభివృద్ధి చెందాలి. బ్రహ్మ విద్యను అన్ని వైపులా విస్తరింపజేయడం మరియు బోధించడంలో నిమగ్నం కావాలి. అత్యున్నత సమర్థులైన పెద్దల నుండి అత్యుత్తమ ఆదర్శాలు గమనికలుగా నిరంతరం వస్తున్నాయి . అవన్నీ ఆకళింపు చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఆ స్థితులు అన్ని అదరిలోనూ మొదటగా తనలో వృద్ధి చేసుకోవడానికి ప్రయత్నించాలి. వేలాది పూర్వ జన్మలు గడచి పోయాయి. ఇంక ఏ మాత్రము ఇప్పుడు జారి పోనీకూడదు. ముక్తి అనేది ఏ మాత్రమూ కష్టము కాదు. అంటి పెట్టుకుని ఉండే భావం ఉంటే చాలు. ప్రియ రామ చంద్రను అడుగుము. అతడు ఎంత సులభంగా తన ప్రయోజనాన్ని పొందాడో! ఆతను అనుసరించిన విధానములు నిరుపమానమైనవీ మరియు అవి అతని స్వంత పరిశోధనలే అతడు ఒక్కొక్కటిగా ప్రవేశపెడుతున్నారు. ఇవన్ని ఇప్పటివరకూ ఎవ్వరూ వాడనివి, కొత్తగా ఆవిష్కరించ బడినవి. ఈ విధానాలన్నీ వ్రాసుకుని ప్రజలకు ఆచరించడానికి చెప్పాలి. ఇవన్నీ చాలు చాలా తేలికైనవి. నా సాన్నిధ్యము నుండి దూరంగా ఉన్నా అతడు ఎన్నడూ నా భావం నుండి దూరంగా లేడు మరియు కలిసి ఉన్నప్పుడు కూడా అతడు స్మరణ నుండి విడివడి

లేడు. ఆఖరికి అతడు ఈ సాధన చేస్తున్నదెవరు అనే భావనే కూడా కోల్పోయాడు. ఆనందము అతడు అనుభూతి చెందినది అవగాహనకు ఏమీ రాదు. అసలు  సారవంతమైన విధానము ఏమిటి ? సర్వ విషయాలు కలిపి ఒక్క దానిలోనికి ఐక్యము అయిపోయాయి.

"ప్రియ మైన M1 ఈ విషయం ఎప్పుడూ అసలు ఉన్నత స్థాయిలో ఉన్న పెద్దలకు ఉంటుంది. ఇప్పుడే అతడు వాడిన సులభ విధానములు నా భావనకు తగిలి నేను ఆనందంతో పొంగిపోతున్నాను. అలాంటి నైపుణ్యాలు చాలా అరుదు. ఇప్పుడు ఒక విషయం ఏమంటే ఇది అతని జ్ఞాపకంలో వ్యాపకంలో ఉన్నాయాయని ! ఏది  ఏమైనా ఇవి ఇతరుల ప్రయోజనం కోసం వ్రాయ బడాలి. అతడు తన అభివృద్ధిని ఎక్కడి నుండి ప్రారంభించాడు ? గడిపి తిరిగి వచ్చి అదే విధానములు వేటిద్వారా వృద్ధి చెందాడో అలా కదులుతూ ఇప్పటివరకు అభివృద్ధి  చెందిన యాత్రలో గల సంఘటనలు గమనికలుగా వ్రాసినట్లుగా నేను అతడిని ఆదేశిస్తాను.  ఇది దైవ సృష్టి కోసం చేసే గొప్ప త్యాగం అవుతుంది. మరియు ఈ మధ్య కాలంలో నా పని కొన్ని రోజులుగా నిస్సందేహముగా  నిశ్చలంగా ఆగిపోతున్నది. దీని వలన అతనిలో ఉన్న స్థిర పడిఉన్న ప్రభావము తగ్గ కుండా ఉంటుంది అని నేను ఆశీర్వదిస్తున్నాను. అనగా పరమాత్మ నుండి ప్రత్యేక ఆజ్ఞ వస్తే తప్ప అతనిలో 'ఉన్నది' అలాగే ఉండుగాక! ఆ దశలో ప్రత్యేక ఆదేశాలు జారీ చేయబడినప్పుడు  అతణ్ణి కనుక అభివృద్ధి యొక్క చివరి అంచుకు తీసుకు వెళ్ళినపుడు సంగతిని దృష్టిలో పెట్టుకొని ఆ సందర్భంలో అతడు ప్రస్తుతం ఉన్న దశను తాత్కాలికంగా కొన్ని రోజులు ఎలాగైనా  కోల్పోయినట్లుగా ఉండవచ్చును"

<u>6-4-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

ఉదయం 8:10 నిమిషములకు:  "ఎప్పుడు రామచంద్ర శ్రీలంక ఋషికి అవ్యక్త గతి స్థితి నుండి ప్రాణాహుతి ఇస్తున్నాడో అప్పుడు ఆయన దైవకార్యంలో నిమగ్నమై ఉండి ప్రాణాహుతిని గూర్చి ఎరుకలో లేడు. ఇప్పుడు ఆయన సమాచారము పొందాడో ఆయన దృష్టి పెట్టి ధ్యానమునకై  కూర్చున్నాడు. అతని దశ ఎంత ఆకర్షణీయంగా ఉన్నదంటే ఆయన ఆ

స్థితికి చెందిన బిందువును జాగృతం అంటే వికసింప చేయమని ప్రార్థించే వరకు వెళ్ళింది. ప్రకృతి నుండి ఇప్పటికీ ఆ దేశము లేదు కనుక అది చేయబడలేదు. అతని హృదయం ఎంతగా ఆకట్టు కొందంటే అతడు ఈ బిందువు జాగృతం అయ్యేవరకు ఉపవాసం ఆరంభించాడు. అతడు ఆ ఉపవాసము కొన కొనసాగిస్తున్నాడు. ప్రకృతి ఆజ్ఞకు ఎదురు చూస్తున్నాము. తన గురుదేవుల వైపు కేంద్రీకృతుడైనాడు. ఆజ్ఞ మరియు అనుమతి ఇవ్వబడినది. సమాచారము ఎలా ఇవ్వబడినది అంటే ఆ బిందువు జాగృతం చేయగల సామర్థ్యం ఒకే ఒక్క వ్యక్తి ఉన్నది ఈ ప్రపంచములో. అనగా ప్రియ రామచంద్రకే. కనుక అవసరమైనది అతని పై కేంద్రీకృత మైతేనే పొందబడుతుంది

గమనిక ఈ విషయంలో శ్రీలంక ఋషి యొక్క పూజ్య గురుదేవులు అభ్యర్థించారు.

**<u>లాలాజీ అంతర్వాణి కొనసాగుతూ</u>**

అంతటి గొప్ప ఋషి ఇలా మాట్లాడటం నేను సిగ్గుపడుతున్నాను. అందుకే శ్రీలంక ఋషిని సహస్రదళ కమలము వరకు లాగమని నేను  నిన్ను ఆదేశిస్తున్నాను. అయినప్పటికీ ఇది అంతయూ ఒక్కసారే చేయవలదు.  అతడిని నీ శిక్షణ లోనికి తీసు కొమ్ము. నీ గురుదేవుల నుండి ఆదేశము పొందినందు వలన ఇక ఆయన ఉపవాసము చేయనవసరం లేదని ఆయనకు సమాచారం పంపుము. ఆయనకు తప్పక ఓర్పు  అవసరం.

నేను శ్రీలంక ఋషి యొక్క గురువును క్షమిస్తున్నాను. ఎందుకంటే ఆయన ప్రపంచపు అవసరములు తీర్చడంలో పనిచేయుటకు సమర్థత ఉన్న శిష్యుని   తయారు చేశారు కనుక. లేకుంటే నేను ఆయన ఆధ్యాత్మిక దశను లాగి వేయమని క్రిందకు దించమని ఆదేశించే వాడిని. విషయం ఏమంటే ఇప్పటికే ప్రకృతి నుండి ఆదేశములు ఉన్నది. ఏమనగా ప్రియ రామచంద్ర ను ఇక ఏ మాత్రము పరీక్షలకు గురి కాకూడదు. ఆయన రామచంద్ర ను ఎందుకు కఠిన పరీక్షకు గురి చేశాడు ?

నీవు పరీక్ష నుండి బయట పడటం అనేది నా తయారుయే ! శ్రీలంక ఋషి గురువుకు ప్రియ రామచంద్ర ప్రాణాహుతి ఇవ్వడం అనేది ఈ పరీక్షలలోని ఉద్దేశ్యము. ఆయన యొక్క ఈ పరీక్ష వెనుక ఉద్దేశ్యం ఏమంటే విముక్త ఆత్మలకు ఇవ్వవలసిన సభ్యతతో నీవు ప్రాణాహుతిని ఇవ్వగలవా లేదా అని! ప్రియ రామచంద్ర పరిపూర్ణ వైశిష్ట్యత ప్రదర్శించుటయే గాక ఆయనకు పూజ్య పెద్దలు తమ పవిత్ర రూపంలో ఆత్మలకు ఎలా ప్రాణాహుతి ఇస్తారో సరిగ్గా అలాగే ప్రసారం చేశాడు. అక్కడ చిన్న పెద్ద అనే భావన ఏ మాత్రం మిగిలి ఉండదు. ఇది చూసి ఆయన దిగ్భ్రాంతి చెందాడు.

ఈ విధంగా ప్రాణాహుతి ప్రసారం చేయటం ఎవరికీ తెలియదు. ఎప్పుడు విషయం ఇలాంటిదియై ఉన్నదో రామచంద్రను ఇంకా పరీక్షలకు గురి చేయరాదని ప్రకృతి నుండి జారీ చేయబడిన ఆజ్ఞలు ఉన్ననూ అవి పూర్తిగా తెలిసి కూడా ఎందుకు రామచంద్ర పరీక్ష చేయబడ్డాడు ?

<u>7 -4 -1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

ప్రజలు ఆధ్యాత్మికతను చతురోక్తిగా తీసుకుంటున్నారు. దానిని వారు మార్గదర్శి యొక్క కర్తవ్యంలో భాగంగా తలంచుచున్నారు. వారు ప్రాపంచిక వ్యవహారములలో మునిగి ఉంటారు. నిర్దిష్ట సమయానికి కాసేపు ధ్యానం లో జోగి వెళ్లిపోతారు. జన్మల తర్వాత జన్మలు గడిచిపోతున్నాయి. వారు తమ స్థిర అభిప్రాయాల తోనే ఉండిపోతున్నారు. ఎవరు ఆధ్యాత్మికతకు మొగ్గు చూపించేట్లు జాగ్రత్త వహించారు. మరియు దీనిని ప్రధాన విషయంగా మెలగరు. అన్ని భావనా ప్రవాహములు ఈ వైపునకు మళ్లింపరు. ఇది సామాన్యంగా ప్రజల స్థితిగా ఉండటం సంభవిస్తున్నది. వారు హృదయంలో దీనికి అంటి పెట్టుకుని ఉండాలి. విధానాల గూర్చి, గ్రంథులు విడివడటం గూర్చి, ముందున్న కార్య నిర్వహణకు గూర్చి సమాచారం అడుగవలెను. ప్రాపంచిక వ్యవహారములు తేలికగా ఉన్నట్లు కనబడతాయి. ఎందుకంటే వాటికి ఎక్కువ సమయం వినియోగించటం వల్లనే.

దీనిపై సమయం నిమగ్నమయి ఉంటే ఆధ్యాత్మికత కూడా సులభంగా ఉంటుంది. పొందడంలో ఎందుకు లోటు జరుగుతున్నది. మొత్తంగా దానికి కారణం ప్రేమ లోటుయే. దేనినైనా సాధించడానికి ప్రతి లోటు వదిలివేయడానికి ధ్యానము ఉన్నది. ప్రేమ ఒక్కటే గమ్యానికి సరిగ్గా చేర్చగలిగిన విషయం. సులభ ధ్యానము కలిగి ఉన్నదేమంటే ఆయన స్మరణ ఒక్క క్షణం కూడా మరుపు లేక ఉండటం. మరియు ఇది మాత్రమే సులభతరమైన నివారణోపాయం. దానికి సహాయం చేసే నైపుణ్యం విధానాలు ప్రక్కప్రక్కనే అనుసరింప వచ్చును. లేకుంటే ఇక ఈ నీ ప్రేమ ఉంటే ఈ విషయాలు వాటంతట అవే వస్తాయి. ఎక్కువ సమయం ఈ స్మరణ లేక భావనలోనే నిమగ్నమై ఉండాలి. ఇది బాగా ప్రయత్నించ బడిన చికిత్స మరియు ఎన్నడూ విజయం పొందడంలో వెనుకంజ లేనిది. ప్రాపంచిక విషయంలో ప్రేమ ఎక్కువగా ఇంద్రియ సుఖములపై నిమగ్నమౌతుంది. మరియు ఇది సులభంగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే హృదయాలు వాటి వైపు మొగ్గు చూపిస్తుంది. ఈ విషయం అటు వైపుకి అనగా ఆధ్యాత్మికత వైపు తీర్చిదిద్దబడితే ప్రతిదీ సాధించ బడుతుంది ఇక్కడ అంతులేని ఆనందముకై బద్ధుడైతే! అది అందరికీ చిల్లర వ్యక్తులకు లభ్యమయ్యేది కాదు. అదే ప్రభావముచే తేబడాలి. బద్ధత మార్చబడటం మాత్రమే సంభవించేది. అక్కడ ఇంద్రియ గ్రంధుల మొల కెత్తబడిన ప్రవాహముల ప్రభావము క్రింద ఉండటం జరిగితే ఇక్కడ చెడు వైపుకి బద్ధుడగుటచే జనించిన బలం లోనికి ఆశక్తి చొచ్చుకుని పోతుంది. మొత్తం మీద ఒకే ఒక్క విషయం గూర్చి ప్రయత్నించాలి. ఒకదానిలో పిచ్చితనం ఉన్నది మరోదానిలో మానవత్వ సంస్కృతి ఉన్నది. మరియు అది బయట ఉన్నది అనుభవపు వృత్తములో ఆధ్యాత్మికత సరి చేయబడితే ఇతర విషయాలు అదుపు లోనికి వస్తాయి. అంతిమ నిర్ణయం ఏమంటే ప్రేమ ఒక్కటే సర్వత్రా విజయానికి రహస్యము. అది జిజ్ఞాసువును అంతిమ సత్యము వరకు తీసుకు వెళుతుంది మరియు అప్పుడు తనను తాను కోల్పోతుంది లేక మాయమవుతుంది. ప్రేమంటే ఏమిటి ? పరమాత్మ యొక్క ఛాయ మరియు మానవుని అసలు సారం! అంత దగ్గరలో ఉన్నది. వెలుగు లోనికి రాగానే నీడ వెలవెలబోతుంది. ప్రేమను అర్థం చేసుకోవడానికి మూడు దశలను స్థిరపరచుము. సామాన్యంగా లభ్యమయ్యేది ఉదాహరణ అవసరం లేదు. వ్యక్తి ప్రతి ప్రాపంచిక

విషయంలోనూ అనవసరంగా జోక్యం చేసు కుంటాడు ఉపయోగం ఏమీ లేకపోయినా. లేక తన సంగతి పట్టించుకోకుండా వ్యక్తి ఆ చిన్న వ్యవహారాలలో ఏవైతే ముఖం మరియు గాఢమైన దిగ్భ్రాంతికి కారణ మవుతాయో వాటిల్లో నిమగ్నమవుతారు. కాస్త ఊరట పొందగానే దశలో మార్పు వస్తోంది వేరే దిశ వైపుగా. రెండవ దశ దీనిపై పైన ఉంటుంది. అలా చాలా పైన ఉంటుంది. అది ఇలా చెప్పబడ వచ్చును. ఇప్పుడు జాగ్రత్త ఉంటుంది నిస్సందేహంగా పనిలో చురుకుగా పాల్గొనడం కూడా ఉంటుంది. కష్టము బాగా అనుభూతి చెందుతాడు. కానీ భేదమేమంటే విచారము తీవ్రత ఆ పని ఉండదు. ఇంకా ముందుకు వెళ్తే మరియు మూడవ దశను ఎగబాకితే పనిలో పనితో బాటు భావన నిరంతరం ఉంటూనే ఉంటుంది. బాగా శ్రమించడం ఉంటుంది. ఆశించిన ఫలితం సాధించక పోయినా అది భగవానుని నుండి అలాగే ప్రాప్తించ బడిందని అని స్వీకరించడమే ఉంటుంది. ఈ దశకు చేరిన తరువాత దివ్య భావనలు ఆరంభమై మరియు బాంధవ్యము మొదలవుతుంది. కార్యమునకు పరికరంవలె సేద చేస్తుంది. అటువైపు నుండి అనగా ప్రాపంచిక వైపు నుండి మరలి ఇటువైపుకు అనగా ఆధ్యాత్మికత వైపుకు సాగుతుంది. అంటే చివరకు దీనిని తొలగించడం మరియు అవసరమునకు తగినట్లు మాత్రం ఉండటం మాత్రమే 'పరిశుద్ధ ప్రేమకు' తొలి బిందువు. ఇక్కడ 'మార్చడం' లేక 'మళ్లింపు ఇవ్వడం' అనే వ్యక్తీకరణ అర్ధవంతమైనది. హిందీలో ఓ సామెత ఉన్నది  ఎంత శిక్షణ మలుపులు ఇస్తారో అంత మేర పూర్వము ఆకర్షణీయంగా మరియు ఉపయోగకరంగా అవుతుంది. దీనిని క్లుప్తంగా నిర్దేశించాను. ఈ విషయమై నిదానంగా అభివృద్ధి చెంది వ్యక్తిని క్రమేణా 'సుదూర' గమ్యానికి చేరుస్తుంది.

08-04-1946:

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: అప్పుడప్పుడు ఊర్ధ్వ లోకానికి కేంద్రీ కృతకృతుడు అవ్వమని అడుగుతున్నాను.

<u>పూజ్యగౌ ***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***</u>: <u>నిర్దేశము</u> :7:45 PM కు:

నేను నిశ్శబ్దంగా ఉన్నాను. ఇప్పుడు నిర్ణయం తీసుకోబడింది. శ్రీ కృష్ణ భగవానుని లయత్వము నీలో సంభవించ వలెనని వ్రాసియున్నది. ఆయన ఇప్పటికే సూచించి ఉన్నారు. (30-01-1946). అయినప్పటికీ అది నిదానంగా నేను నీలో లయత్వము పొందినట్లు గానే జరుగును. ఆ విధానము - శ్రీ కృష్ణ భగవానుని లయత్వము నీలో ఇప్పటికే ఆరంభమైనది !!

09-04-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఈ సూచనకు అర్థమేమంటే శ్రీ కృష్ణ ప్రభువు నిన్ను తన స్థాయికి తీసుకు రావాలని కాంక్షిస్తున్నారు.

"M3 ఇప్పుడు మోక్షం వైపుకు ప్రయాణిస్తున్నాడు అతడు ఇలాగే కొనసాగించాలి."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: నిర్దేశము:

"నీకు ఇప్పుడు చాలా కార్యములు ఉన్నాయి అందువలన ఇలాంటి చిన్న చిన్న విషయాలను లెక్క చేయవద్దు. N3 7/4/46 రోజున వ్రాసిన ఉత్తరం వగైరా. M1 రేపు వేకువనే లేవాలి. అతనికి వీలయితే స్నానం చేయాలి. సరే అతడు 5 గంటలు ఉదయం కల్లా పనికి సిద్ధమై ఉండాలి. మన ప్రభువు అతని కార్య నిర్వహణకు అతనికి శక్తిని ప్రసాదించారు. అతడు తన పనిలో చాలా సక్రమంగాఉండాలి A4 జవాబు ఇచ్చిన పద్ధతి చాలా తీవ్రంగా ఉంది. నేను ఈ రోజు నుండి అతనిని సరిచేస్తాను. దానంతటఅదే జరిగితే తప్ప నీ పని బయటకు తెలియరాదు.

A4 వంటి వ్యక్తులు అలా జరిగితే తప్ప దారిలో పడరు. వారు విడిపోయి ఉన్నారు. కొత్త ప్రపంచాన్ని సృష్టించడం మొదలు పెట్టు. "అంతిమ సత్యము" నే కదిలింప బడవచ్చు. కానీ దీనిని గుర్తించేది ఎవరు ? స్థితిలు నీవు ఒక్క క్షణములో ఇవ్వచ్చు. కానీ ఎవరు ఈ సహజత సరళత గుర్తిస్తారు....?

11-04-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: **నిర్దేశము**: పూజ్య బుద్ధ భగవాన్ నిర్దేశముచే చెప్పదల్చుకున్న దేమనగా సర్వత్రా సమత్వస్థితిని అభివృద్ధి చేసుకున్న వారికి బేధత్వము అనే ప్రశ్న ఉండదు.

14-04-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

పూజ్య స్వామీజీ రహస్యము బయట పెట్టేశారు.

గమనిక: ఈ రహస్యము “బాబూజీ యే పతంజలి అని!”

30-04-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఇది కూడా నా పరిశోధనయే. సర్వము ఇచ్చిన తరువాత కూడా వ్యక్తిని ఇంకనూ ముందుకు ఎలా తీసుకు వెళ్ళ బడవలెనో ‘అది’ !

04-05-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఇప్పటివరకు నేను ప్రియ రామచంద్ర యొక్క కార్యశీలత ప్రయోజనముల గూర్చి అంతయు చెప్పాను. అలాగే అతని వ్యక్తిగత సామర్ధ్యము కనిపెట్టిన విధానములు మరియు అతడు ఉపయోగించిన అభ్యాసములు అనుసరించినవి వెలుగులోనికి అన్నీ తేబడినవి. అయినప్పటికి చాలా ధృఢ మైన విషయం ఒకటి ఉన్నది చెప్పాల్సినది. అతడు నావైపు కేంద్రీకృతుడై ఉన్నాడు పూర్తిగా. మరియు అన్ని ముళ్ళపొదలు కంపలతో సర్వంతో సహ్ నాలో లయ మవడానికి ప్రయత్నించాడు. అవి మంటపెట్టి నప్పుడు ముళ్ళు బూడి దైనట్లు అయిపోయాయి. ఎచట సర్వము సత్-తత్వము తో కలిసి పోయి "దానితో" ఒక్కటై పోతాయో ఆ దశకు వీటన్నింటిని  తీసుకురావడానికి ప్రయత్నించాడు. ఇది భగవంతుని వరము. ఈ

విషయంలో అతనికి ఏమీ ఆ దేశములు ఇవ్వబడలేదు. ప్రజలు దీనిని అనుకరించ వచ్చును. వారు ఇష్టపడితే. ఇది రహస్యమైనది మరియు ఇంతకు అంతకు పూర్వము వెల్లడి చేయబడలేదు. నాకై నేనే ఇది నిర్వహిస్తూ వచ్చాను. ఇప్పుడు నేను అది వెల్లడి చేస్తున్నాను. అహంకార ప్రాముఖ్యమనే పొర జన్మించిన వేళకే చిరిగిపోయే దశలో ఉన్నది. అది అతనికి మరింత సహాయం చేసిందని ఋజువైనది.

<u>19-05-46</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: ఉదయం 8గంటలకు

అందరూ తమ వ్యక్తిత్వాలను కోల్పోతూ ఒక్కరినే కార్యనిర్వహణకు తయారు చేశారు. ఈ క్షణమే బుద్ధ భగవానుడు తన ప్రత్యేక వ్యక్తిత్వాన్ని వదిలివేసి నీలో లయమైనారు.

<u>28-05-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

“B యొక్క ఒక అదృశ్య ప్రకృతి నిర్వహణ పాలకుడు అబ్దాల్ యొక్క ఆధ్యాత్మిక హోదా లాగివేయబడినది. కారణమేమనగా కుల తగాదాల కుమ్ములాటలో అతడు ప్రకృతి ఆజ్ఞలకు వ్యతిరేకంగా ఒక కులానికి చెందిన సభ్యులకు సహాయం చేశాడు.

B మరియు S అతని పాలనలో ఉన్నవి. రెండున్నూ అతని అదుపులో నుండి తీసి వేయబడినవి.

<u>29-05-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

S మరియు B లను మధుర యొక్క అబ్దాల్ అధిపత్యంలో ఉంచుము అతడు నీకు మంచి సేవ చేసి ఉన్నాడు. పెరిగిన పని యొక్క భారము వహిస్తానని అతను కనుక మాట ఇస్తే మద్రాసు యొక్క ధృవుని పరిధిని పెంచవచ్చును. అప్పుడు అతని పరిధి కోస్తా వైపుగా ఒరిస్సా వరకు ఉంటుంది

బీహార్ యొక్క ధ్రువుని పరిధిని బెంగాల్ మరియు అస్సాం వరకు పొడిగింప వచ్చును. ప్రస్తుతానికి బొంబాయి మరియు మలబారులకు ఎవరూ లభ్యం కావడం లేదు.

గుజరాత్ మరియు రాజపుతణా ఒక వ్యక్తి యొక్క పరిధిని లోనే ఉంటాయి. పంజాబ్ కాశ్మీర్ మరియు సింధు లు ఒక విభాగం గా ఉంటాయి. K2 యొక్క పని యునైటెడ్ ప్రావిన్స్ అయి ఉన్నది. R2 వీటన్నింటి అజమాయిషీ చూడాలి. B.. వద్ద ఒక అబ్దాల్ ఉన్నాడు. అతని హోదా/స్థాయి మరియు ఆధిపత్యము లాగివేయుము.

24-06-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నైమిశారణ్యమును తేజోమయం చేయుము. అక్కడ కొన్ని శవాలు పడి ఉన్నవి. అస్థిపంజరాలు మాత్రమే మిగిలి యున్నవి. అస్థికలు నైమిశారణ్యమనకు యాత్రకు వెళ్లిన యాత్రికులకు చెందినవి. నేను నీకు చూపిస్తాను. వారు సద్భావన కలిగిన వ్యక్తులు. వారు శాంతిని పొందలేదు. మరియు వారి ఆత్మలు ఇంకా తమహంతకుల చుట్టూఇంకా తిరుగుతూనే ఉన్నాయి. కృష్ణ భగవానుడు వీరందరూ అనగా హంతకులు నాశనం కావాలని ఆకాంక్షిస్తున్నారు. వారి కుటుంబాలలో ఆఖరుకు పిల్లలను కూడా వదలరాదు. మరొకరు స్థలము ఉన్నది. నేను అది అక్కడ ఆ సమయంలో చూపిస్తాను. హతులైన వారిఆత్మ లు పూర్తిగా విముక్తి చెందాలి. ఈ మత నిర్మాతలు అని అలా పిలువబడేవారు వల్లనే నీతి పతనం చెందినది. వ్యక్తి ఎన్నడూ పూజారి ఆతిథ్యాన్ని స్వీకరించరాదు. వీరిలో కొందరు మంచి వారు కూడా ఉన్నారు. కానీ వారిని గుర్తించడం చాలా కష్టం.

27-06-46

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: ఉదయం 11గంటలకు నైమిశారణ్యంలో

నీవు అన్ని వేళలా ధ్యానము చేస్తూ ఉన్నావు. ప్రాణాహుతిని ఇస్తున్నావు. ఈ ప్రాంతం ఆధ్యాత్మిక ప్రతి ధ్వనులతో ప్రతి ధ్వనిస్తున్నది. ఇంకా ప్రాణాహుతి ప్రసారం చేయవలసిన అవసరం లేదు. చక్ర తీర్ధముజలము కూడా ఆధ్యాత్మిక పూరితమైనది. సరిపడా ఇక్కడ ఇక

అంతగా పని లేదు. అందుకే నీవు రేవు బయల్దేరు. ఒక విషయం నిస్సందేహంగా మిగిలే ఉంటుంది. చంపబడిన యాత్రికుల ఎముకలకు గూర్చి మన ప్రభువుని ఆదేశాను సారం అనుసరించాలి. ఆ పని చాలా ముఖ్యమైనది నీవు ఈ స్థలాన్ని వదిలిపేసే ముందుగానే ఆ పని పూర్తి చెయ్యాలి. చక్ర తీర్థము వ్యాస ఋషి పీఠం ఇవి ముఖ్యమైన ప్రాంతములు ఇక్కడ. ఉన్నతమైన తేజ ప్రాంతాలు అవి.

రాత్రి 7గంటలకు

నీవు నన్ను సంప్రదించి ఆ ముక్తిని ప్రసాదించవలసిన ఆత్మల యొక్క సంస్కారాలను దగ్ధం చేయాలా లేక బదిలీ చేయబడాలని అడిగావు. జవాబు ఏమిటంటే సంస్కారాలు దగ్ధం చేయడం అనేది ప్రకృతి సూత్రానికి వ్యతిరేకము. అయినప్పటికీ నీవు దాదాపు పూర్తి చేశావు. అంటే నా ఉద్దేశ్యం నీవు చాలా వరకు సంస్కారాలు దగ్ధం చేశావు. కాని ఇంకా మిగిలి ఉన్న కాస్తా ఇప్పుడు నీవు బదిలీ చేయుము ! మిగతా పని నీవు ఇంటి వద్ద పూర్తి చేయుము.

<u>29-06-1946:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

నైమిశారణ్యం వద్ద నీపని బాగున్నది. వకీలు సాహెబు (PO) నిన్ను లఖింపూరు ఖేరికి తీసుకు వెళ్లాలని ఎంతయో కాంక్షిస్తున్నారు. కానీ నిన్ను అడగలేకపోతున్నాడు. అందుకే నేను నిన్ను అక్కడకు పంపించాను. చేయవలసిన పని చాలా ఉన్నది. అందుకే విరామము లేదు. అందంగా ఉండటానికి కోర్టు తెరవబడి పోతున్నది. వేసవి శలవులు అయిపోయినాయి అందుకే మనము నిస్సహాయులం. గయ వద్ద ఉన్న స్థిత బాగుంది చెప్పకపోవడమే ఉత్తమము. అవకాశాన్ని లాగివేయు. అప్పుడు వెళ్లే యాత్రలో నీవు తప్పక వెళ్ళాలి. మరి పూరి విషయంలో కూడా సంరక్షణ తీసుకోవాలి. మొదట గయ తర్వాత పూరి మరియు నదియా చైతన్య మహా ప్రభువు యొక్క స్వస్థలము మరియు కార్యరంగం అచటనే సముద్రములో జీవిత చరమాంకంలో భౌతిక దేహత్యాగము చేశారు. ఒరిస్సాకు నీవు భగవాన్ చైతన్య మహాప్రభుచే పంప బడుతున్నావు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: గయ వద్ద వినాశన కార్యమును ఆరంభము చేయుము.

10-08-46

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: ఈ ఉదయం C.. వద్ద ఒక ఋషి ప్రకృతి కార్యమునకు ఎంపిక చేయబడినట్లు అనుభూతి చెందారు. అతనికి స్థితి ఆరంభము అయిన ఆ క్షణములోనే నీవు అనుభూతి పొందావు.

10-09-46

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: కాన్పూరు వద్ద నిర్వహణ, విద్యా శిక్షణ మరియు సత్సంగము లకు నేను N3 నియమించాను. అతడు తన ఆధ్యాత్మిక అభివృద్ధికి అంకిత మవ్వాలి మరియు ఇతరులకు ప్రయోజనాన్ని తేవాలి. అతడు ప్రాణాహుతి ప్రసారం చేసేందుకు నేను అతణ్ణి సమర్ధుని చేశాను.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"అతను కొత్త వ్యక్తులను సత్సంగానికి (ఆధ్యాత్మిక సభ) పరిచయం చేసినప్పుడు మరియు వారి శిక్షణ మొదలైన వాటి కోసం ప్రత్యేకంగా ఏదైనా తెలుసుకోవాలనుకున్నప్పుడు, అతను ఇక్కడ నుండి విచారించవచ్చు (మరియు సహాయం తీసుకోవచ్చు).

21-09-46

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ప్రకృతి ఇంక ఏ మాత్రమూ కుల భేదములకు తావు ఇవ్వకుండా ఉండేందుకు చేతన ఆరంభించినది. కుల వ్యవస్థ యొక్క నాశనము విషయంలో కఠిన వైఖరి అవసరము. కుల వ్యవస్థ ప్రవేశ పెట్టడంలో ప్రకృతి ఆదేశము లేదు. అది సాంఘికమైన ఏర్పాటు మాత్రమే. అది భిన్న వర్గాలు స్థిరపడేటట్లు చేసింది. బ్రాహ్మణులు అధిక భాగమును పొందారు. ఆ సమయంలో వారు దానికి అర్హత కలిగి ఉన్నారు కూడా. కానీ అక్కడి నుండి చెడు మొలకెత్తడం ఆరంభమైనది. వేదాలు ప్రేళ్ళూనాయి. శాఖలు నెలకొన్నాయి. ఎవరికి తెలుసు ఎన్ని శాఖ ఉప

శాఖలు వచ్చాయో! దేహ భావము స్థిరపడి స్వీయ ప్రాముఖ్యత ముఖ్య విషయంగా దృష్టి లోనికి వచ్చినది. ఇట్లే ఇతర కులాల్లో కూడా అభివృద్ధి చెందినది. వర్గాలు అభివృద్ధి చెంది ఎక్కువ తక్కువ అనే అభిప్రాయాలు ఉన్నాయి. ప్రకృతి కుల వ్యవస్థను ప్రోద్బలము చేసే వారి విషయంలో పూర్తి నాశనము ధృఢముగా ప్రవేశపెట్ట వలదనే నీ సవరణ లోని అంతమేర వరకే ఒప్పుకోవడం జరిగినది. ఆజ్ఞ కఠినమైనది దాని ప్రయోగానికి నీవే ఆ పరిధి లోనికి వచ్చావు. ప్రతివారు నీవల్లే సద్భావనతో దిగిరాలేదు. విషయాలు సరిచేయడానికి రక్తపాతం అవసరం. ఇది లేనిదే పొందవలసిన ప్రయోజనాలు పొంద బడవు. ముందరగానా లేక ఆలస్యంగానా అనేది నీ చేతుల్లో ఉన్న విషయము. ఆ విషయంలో మా విముక్త ఆత్మ లకు ఏమాత్రం సంబంధం లేదు. కుల వ్యవస్థ కృశించి పోతుందనే ధృడమైన సంకల్పమును కల్గి యుండుము. మరియు ఏ విధంగానూ కృసించి పోని మూర్ఖ పట్టుదల కల్గిన కుల తత్వమునకు ప్రోద్బలము ఇచ్చే వారి నాశనమునకై ప్రాణహుతిని ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఈ విషయంలో కనికరం అనవసరం. అది ఆదేశము. ఈ నాలుగు కులములు కార్యనిర్వహణా ఏర్పాటుకై వచ్చినవి. వాటిని యుద్ధ సమయపు ఏర్పాటుగా స్వీకరించు. యుద్ద సమయంలో ప్రవేశ పెట్టబడిన ఏర్పాట్లు నియమాలు తర్వాత శాంతి సమయంలో నిలువజాలవు. మొట్టమొదట నీవు యుద్ధ రంగానికి రమ్ము. కులవ్యవస్థ ఆ నియమాలను ఆపుదల చేయుము. నీకు ఏది సమంజసంగా ఉంటుందో అది ప్రవేశ పెట్టుము. కొంతకాలమును నుండి నీకు అప్పగించబడుటకు ఈ కార్యము ఆపుదల చేయబడినది. ఎవరినైతే లక్ష్యానికి గురిగా తీసుకొనబడటం జరిగిందో వారి వినాశనము ఆరంభమైనది అని నేను నీకు రహస్యముగా తెలియ జేయుచున్నాను. మరియు చాలా వంశ వృక్షములు కోల్పోయినవి. అయినప్పటికీ ఇది సరిపోదు. అది చాలా పెద్ద పని మరియు నీవు శ్రమించి పని చేయాలి. దానిని అనుసరిస్తూ నిర్మాణాత్మక కార్యక్రమము ప్రక్క ప్రక్క నే వెళుతూ ఉండాలి. రెండూ అవసరము మరియు తప్పింప రానివి.

<u>02-10-46:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

నేను నాతో ఏమీ ఉంచు కోలేదు. ఎప్పుడూ నీకు ఎదో ఒకటి ప్రసాదించాలని నిరీక్షణ ఉండేది. బలహీనమైన దేహము. మరియు అపరితమైన శక్తి. గురుభక్తికి అరుదైన ఉదాహరణ ఇచ్చుట ఉన్నది. ఈ మార్గముగా అవగాహన పనిచేయని వారు పిచ్చి వారు ! "అంతిమ తత్త్వము" యొక్క పూర్ణ శక్తి ఒక్క సారిగా అతయూ ఉడుకు లెత్తుట, ఎన్నడైనా జరిగినదా మేము దాని శక్తి నీ ఛాతీ పై వరదలా ఒక్కసారే పడి నీ యాత్ర శాశ్వత ఉనికి గల లోకానికి ఇప్పుడే ఆరంభ మయ్యేట్లు చేయకుండా మేమంతా జాగ్రత్తతో నిమగ్నులమై ఉన్నాము.

24-10-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

శ్రీ లంక పని అసంపూర్తి గా ఉన్నది. అది బాగా ఆలస్య మవుతున్నది. ఆయన సంకల్పము పై ఆధార పడటం మరియు పరిపూర్ణ సమర్పణ అంతిమ దిశ గా ఉంటుంది. నిస్సందేహముగా అయినప్పటికీ అది ఆరంభమే ! మరియు ముగింపు శూన్యము, ఎక్కడా లేదు. అది ఎక్కడైనా పైకి రావచ్చును. పరిసీలింప బడిన దేమంటే పెద్దలు చాలా తరచుగా ఇక్కడి నుండియే (ఆయన సంకల్పమునకై పరిపూర్ణముగా) శరణాగతులై యుండుట ఆరంభామైనారు మరియు ఇది కూడా సంభవించినది. మరియు ఇదియే యాత్ర సమయంలో ప్రాప్త మైనది. చాలా తరచుగా ఇది వ్యక్తి యొక్క అదృష్టానికి కొన్ని దశలు దాటిన తరువాత కలిగినది. ఇదంతా వ్యక్తి యొక్క ధైర్యము పై ఆధార పడి ఉన్నది. అదీ గాక ఆయన సంకల్పమే ఈ అత్యుత్తమ దశను భక్తునికి ప్రసాదించాలి. పరిపూర్ణ పేదరికపు లక్షణమునకు సూచన. వినమ్రత, మృదుత్వము, తదేక దృష్టి మొదలగునవి.

09-11-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నీ తండ్రి బాబూ బద్రీ ప్రసాదు ఎంతయో చెప్పారు. కాని ప్రస్తుత దశ యొక్క వ్యవహారములో ఒక చిన్న పొరపాటు చేసారు. ఈ ఆకృతి రామచంద్ర ఆయన చేత సంతానముగా కనక పోతే నేను ఎవరిలో లయమై ఉండే వాడిని. భగవంతుడు అలాంటి

సంతానము అదరికీ ప్రసాందించుగాక ! నీ వంశము లో మరొక వ్యక్తి వస్తున్నాడు. ఎప్పుడు ? కాలము మాత్రమే చెబుతుంది. !"

27-11-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నేడు 8.00 PM కి R2 యొక్క కుండలినీ శక్తి జాగృతమైనది. మరియు మూలాధార చక్రము వద్ద చైతన్యము కలిగినది. అతడు జాగ్రత్త వహించాల్సిన అవసరము ఉన్నది. మరియు చిన్న పిల్లల చేష్టలతో జోక్యము చేసుకోరాదు. ఈ తరహా ప్రాణాహుతిని ప్రయోగించడము సామాన్యముగా నిషేధింపబడినది. "

28-11-1946:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నీకు ఎదో చెప్పడానికి శ్రీలంక ఋషి గురువుగారు ఇప్పుడు ఇక్కడ ఉన్నారు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

చూడు ఒకటి రెండు కోరికలు పెరిగినవి. నేను నిన్ను ఏయే బిందువుల గుండా యాత్ర చేయించానో అనగా 'అంతిమ సత్య' పు ప్రాంతములో ఈదులాడే టప్పుడు నిన్ను ఏయే బిందువులు లేక దశలు దాటించానో మరియు ఇప్పుడు దాటుతున్నావో వాటిని తనకు కూడా దాటించమని శ్రీలంక ఋషి గురువు నన్ను అభ్యర్థిస్తున్నాడు! నేను ఒక చక్కని బదులు ఇచ్చాను. ఇప్పుడు ఇదంతా ప్రియ రామచంద్ర చేతుల్లో ఉన్నది. అన్ని విషయాల్లోనూ స్వయం నిర్ణయాధికారాన్ని నేను అతనికి ఇచ్చాననియు లేక నన్ను నేను అతనిలో పోగొట్టుకోన్నానియు చెప్పాను! కాస్త అదుపు మాత్రమే మిగిలి యున్నది. అందువల్ల నేను ఈ పని నేను నీకు అప్పగించుతున్నాను. నీవు ఎప్పుడు కాంక్షిస్తే అప్పుడు ఆయనను పిలువ వచ్చును.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఏ దశయైతే ఆయనకు అడ్డుగా కారణభూతమై ఉన్నదో దానిని నీవు ఒక కనురెప్ప పాటులో చెదర గొట్టావు. మరియు ఆయనను తీరంలేని మహాసముద్రములో ఉంచావు. అలాంటి తొందరపాటు పనిని నేను కోరుకోను. సరే భవిష్యత్తులో జాగ్రత్త వహింపుము. ఆయన జ్ఞాపకం ఉంచు కుంటారు. మరియు ఆయన నన్ను ఆర్డించారు గనుక ఇది తగిన సమయమే

**పూజ్యగౌరవనీయమైన గురుదేవులు:**

అభ్యాసులకై: "ప్రియ సోదరులారా ఈ దశ నుండి నీవు  ప్రయోజనం పొందేది ఎప్పుడు ? కాలం జారిపోతున్నది"

05-12-1946:

**పూజ్యగౌరవనీయమైన గురుదేవులు:**

"నా వారసత్వపు ప్రతినిధికి అర్హత జీవకళ అవసరం. పకృతి యొక్క ప్రతి పని వెల్లడి చేసుకోగల సామర్థ్యము ఉన్న శక్తి కలిగిన ఆత్మా ఎక్కడైనా ఉన్నదా ? ప్రజలు దానిని హాస్యముగా తీసుకున్నారు. ఎవరైతే తక్షణమే జాగ్రుతమవుతారో తనకు తానై అతడు మాత్రమే వారసత్వపు ప్రతినిధి అవుతాడు. తనను తానూ పరిపుఉర్ణుడు గా చేసుకుంటాడు. వారు గృహ సంస్కృతి వారితో నే  గృహ సంస్కృతిగా ఊరికే ఉండి పోతుంది. అన్ని హక్కులూ మరియూ సర్వ సంపదలకూ అధిపతులుగా ఉండాలని వారు అనుకున్నారు ! ఈ విషయం నేసే కుట్టే వారికి నేతగాల్లకు మరియూ దర్జీ వాళ్ళకూ వచ్చేది కాదు. నేను పూర్తిగా చొచ్చుకొని పోయి ఉండాలో అలాంటి హృదయం కావాలి. అలాంటి ఉదాహరణ ఎక్కడైనా లభ్యమవుతుందా ? తప్పక కాని ఒకే ఒక్కరి లో! అలాంటి యదార్ధమైన ప్రతిభ గల మనస్సు ప్రసాదించబడిన వారు ఎవరైనా ఉన్నారా ? త్యాగమునకు మరో ఉదాహరణ ఉన్నది ఇలా ! జన్మకు ముందే చాలా పొరలు తొలగింపబడిన వ్యక్తి ఎవరైనా ఇప్పటికైనా జన్మించారా ? అసలు దనము (సత్-తత్వము) తన పవిత్ర రూపములో సర్వే సర్వత్రా ఉన్నట్లు దశను తనతో మరెవరైనా తీసుకొని వచ్చారా ?  అలాంటి విషయాలు అన్వేషించండి. అప్పుడు మాత్రమే నిజంగా కనిపెట్ట గలుగుతారు. నా వారసత్వపు ప్రతినిధి ఎవరో ? నీలో తప్ప ఈ ఉదాహరణ మరెక్కడా

కనుగొనలేనని నాకు ఖచ్చితంగా తెలుసు ! అత్యున్నత స్థాయి కలిగిన పెద్దలు నా సృష్టిని తమ స్వంతంగా సమ్మతించడానికి నేను మినహా మరెవ్వరైనా గర్వించగలరా !?

ఇది నిజంగా నాకు మాత్రమే ప్రాప్తించిన మరియు నిలిచి ఉండే అదృష్టము ! ఇప్పుడే ప్రియ రామ చంద్ర నీవు తయారు చేసిన పరిశోధన దాని అసలు రూపములో నీ ఎఱుక లోనికి తెచ్చినట్లైన మరియు నీవు దానిని నీవు అలాగే చూడగలవు. మరెక్కడైనా ఈ ఉదాహరణ లభ్యం కాదు ఏ మాత్రమూ ! హృదయ ప్రాంతమని పేర్కొన బడిన విశాల వృత్తమునకు సంబంధించిన పరిశోధనను నేను ప్రస్తావిస్తున్నాను. అది ఎంత వరకూ విస్తరించి యున్నదంటే దానికి ఆవల అనంత సత్యమే తన పవిత్ర రూపంలో మిగిలి ఉంటుంది. అక్కడ మాత్రమే విముక్త ఆత్మలు దేహ త్యాగము తరువాత ఈదులాట కొన సాగిస్తాయి. నా వారసత్వపు ప్రతినిధి అయిన ప్రియ రామ చంద్ర భావన కు ఇది తట్టినది. ఈ ప్రాంతమును దీక్షా సమయం లో తీసుకొని దాని ఆరంభమునుండి క్షాళన మొదలు పెట్టి మొట్ట మొదట ప్రాణాహుతి ప్రసారంలోనే దానిలో ఉండాల్సిన శక్తి ని ప్రవేశ పెట్టాలి. అతడు ఈ పరిశోధనను అభ్యాసమునకు ప్రవేశపెట్టాడు ఇప్పుడే ! దీని యొక్క ప్రయోజనం కొద్ది కాలము తరువాత కనబడుతుంది !

<u>07-12-1946:</u> లఖింపూర్-ఖేరి

**<u>పూజ్యగౌరవనీయమైన గురుదేవులు:</u>**

"ఎంతటి అవగాహన ఓ సాహసీ! ప్రకృతి రహస్యాలు నీ ద్వారా వెల్లడి అగును గాక మరియు తద్వారా దైవ సృష్టి ప్రయోజనం పొందుగాక !" ఇప్పటి వరకూ ఎవరైతే సాధనాలు చేపట్టారో వారు ఎంతో ప్రయత్నమూ శ్రమలతో విజయం సాధించారు. వారు తపములు ఆచరించారు. విజయం సాధించారు. దుమ్ము ధూళి లో తిరిగారు. గడప గడప కూ వెళ్లి భిక్ష మెత్తారు. ఎన్నెన్నో కష్టాల తరువాత ఎలాగో అలాగా క్షణకాల దర్సనం పొందారు. మరియు చాలా మంది అలాంటి ఔన్నత్య మృదుత్వాన్ని పొందడానికి దూరంలోనే ఉండి పోయారు/మిగిలి పోయారు. ఇది జరగ దానికి కారణము వారు సులభమైన దానిని కష్ట సాధనాలతో పొందాలని కాంక్షించారు. మరియు దానికి(ఆధ్యాత్మికతకు) చాలా చిక్కులు

జోడించారు. ఎంత సులభ వ్యవహారము ఎంతో దగ్గరలో ఉన్నది. ప్రజల అవగాహన లేమి వల్ల వాళ్ళ దృష్టి నుండి తప్పించుకు పోయినది. సాధన కై చాలా విస్తృతంగా పద్ధతులు కనిపెట్ట బడినవి. కాని వారి ప్రాప్తమునకు వేడి మాత్రమే దక్కినది, మరియు ప్రజలు దానినే ఎంతయో దక్కినదని సంబరపడ్డారు. యాత్రలోని చురుకుదనము మరియు ఉద్రేకమునే ఆధ్యాత్మికత గా వారు పోర బడ్డారు. మరియు ఈ తేరయే మిగిలి ఉన్నది. వారు ఋతము పై దృష్టి పెట్టలేక పోయినారు. మరియు తమ అపోహలతో సందేహములతో గందరగోళములో నిలిచి పోయినారు. వారికి ఋతము గూర్చి ఎఱుక లేదు. ఇప్పుడు కాలములు ఓ మలుపు తిరిగాయి. మరియు నీలాటి వ్యక్తిత్వము రూపుదిద్దుకోవడం నా అదృష్టం/సౌభాగ్యము ! నీవు నేర్చు కున్న అవకాశము కంటే ఇతరులకు మరిన్ని రెట్లు సౌలభ్యముగా కూడా పద్ధతి అభివృద్ధి చెందుతుంది !

ఎంత అద్భుత భావన నీ మనస్సుకు తట్టినది ? మరియు నీవు చిక్కు ముడిని విడదీశావు ! ఆ అద్భుత భావన ఏమంటే వ్యక్తి తన తీరుబడి లేని ప్రాపంచిక వ్యవహారముల్లో మునిగిన వాడు మేల్కొన్న తరువాత తాను అదే ఆధ్యాత్మిక లక్ష్యముతో నిరంతరము అంటి పెట్టుకొని యున్నాననే ఊహ కలిగి ఉండటము.

అనగా ఎప్పుడు వ్యక్తి ఆధ్యాత్మిక లక్ష్యములోనికి వస్తాడో అప్పటివరకూ తానూ ఆధ్యాత్మిక లక్ష్యమును దృష్టిలో పెట్టుకోలేదని గ్రహిస్తాడో అప్పుడు ఆవైపుకు ప్రాముఖ్యము ఇవ్వడము. అప్పుడు వ్యక్తి ఈ సులభ సాధన యొక్క మహాత్మ్యమును గమనింపవచ్చును ! దీని ద్వారా అన్ని దశలూ ప్రయోగ పూర్వకముగా దాటవచ్చును ! చివరకు మనమందరూ ఎక్కడకు చేరాలో అదియే మిగులుతుంది క్లిప్తముగా /అక్కడకే చేరుతాము. మరియు అప్పుడు అందులోనికి (ఋతము - మానవ జీవన లక్ష్యము) దూకుము మరియు అద్భుతమును చూడుము ! ఇంకా చెప్పాల్సి యున్నది తరువాతనే ! ఈ దాశ కు వచ్చిన తరువాత నన్ను ప్రస్నింపవచ్చును ఆ వ్యక్తి ! అలాంటి వాడు సూటిగా దృష్టి దానంతట అదిగా

కలిగి యుండే భాగ్యము పొందడం సాధ్యం కావచ్చును. దీని యొక్క తత్త్వము సిద్ధాంత రీత్యా అంతయూ, అవసరమైన వారి విషయంలో నీకై నీవే వివరింపుము !

<u>22-12-1946:</u>

<u>**పూజ్యగౌరవనీయమైన గురుదేవులు**:</u>

"నీవు లేనప్పుడు ఎవరైనా సహచరుడు ఇక్కడకు వచ్చి నా మంచము ముందు నా కృప కై యత్నిస్తే నేను తక్షణమే అక్కడ హాజరవుతాను. అతడు/ఆమె తన ఇష్టమొచ్చినంత సేపు అక్కడ కూర్చొన వచ్చును. అతిగా అయిపోయిన విషయంలో/కృప పరిమితికి మించి నిండి పోయినప్పుడు నేనే వెళ్ళిపోతాను."

<u>02-01-1947:</u>

<u>***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:</u>

నేడు రాత్రి 9.30 ని||లకి, H3 కి పిండ దేశముపై పూర్తి ఆధిపత్యము ప్రసాదింపబడినది. ఇప్పుడు అతడు దైవ సాన్నిహిత్య రంగములో (విలాయత్/Vilayat) ఉన్నాడు. అతనికి పని అప్పచెప్ప బడుతుంది. R1 అతని పై దృష్టి పెంచి ఉంచుతాడు! ఇప్పటి వరకూ మధుర అబ్దాల్ తో చూడబడుతున్న షాజహాన్పూర్ పరిధి అతనికి (H3) కి అప్పచెప్ప బడుతుంది. అతడు తన విశ్వాసమును గట్టి పరచుకొని తన పనిని చేపట్టాలి.దాని తరువాత అతని మొదటి కార్యము సూచింప బడుతుంది. మధుర యొక్క అదృశ్య పాలకునికి మధురను మాత్రమే చూడమని తెలియ జేయుము."

రాత్రి 9.20 గంటలకు మధురకు చెందిన అబ్దాల్‌కు సమాచారం అందించబడింది మరియు షాజహాన్‌పూర్‌ని అతని పని నుండి తప్పించారు. ఇదంతా R2 సమక్షంలో జరిగింది; మరియు అతని చేతివ్రాతలో పుస్తకము వ్రాయబడ్డాయి.

13-01-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఎంతో కాలము నుండి నిరీక్షిస్తున్న చంద్ర గోళమునకు చెందిన వ్యక్తికి రాత్రి ఎనిమిది నలభై ఐదుకి నా చేతి మీదుగా ప్రియ రామ చంద్ర చే పై నుండి ఆజ్ఞల వాళ్ళ దీక్ష ఇవ్వ బడినది. అవసరము ఎప్పుడు ఉంటుందో మరియు నేను అది సరియైనదని అనుకుంటానో ఇతరులు అర్హులైన వారెవరో వారు కూడా దీక్ష పొందుతారు. ఈ వ్యక్తి హాజరయ్యి ఉంటాడు మరియు గ్రూపు ధ్యానములకు హాజరవుతాడు. అతని దీక్షా సమయపు సమయపు ప్రమాణము లో ఏదైతే అనుసరించాడో అదియే అతని శిక్షణా విధానము అయి ఉంటుంది."

14-01-1947:

ఉదయం 9.40 AM

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

వెల్లడి అవుతున్న తరుణం కు వచ్చిన ఏదైనా వార్తలు వచ్చే సమయం లో అక్కడి నుండి స్పందనలు ఆరంభమౌతాయి. ఈ ఆవృతమయ్యే స్పందనవల్లనే ప్రజలు కష్టాలు అని తలంచుతారు. నేను రాత్రి అంతయూ తేజో లోకములోనే ఉన్నాను. మరియు అక్కడే ఉండి పోయాను ఇంకా ! ప్రపంచము ఓ ప్రత్యేక తరహాలో గడిచి పోతున్నది. చిక్కు ముడులు రూపొందుతున్నవి. ఏదో ఒక రహస్య గ్రంధి విడి వడుటకు దగ్గరలో ఉన్నట్లు కనబడుతున్నది. పశ్చిమ సంస్కృతి తన గృహము నుండి వీడి పోవుటకు తయారుగా ఉన్నట్లు కన్పిస్తున్నది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

పూజ్య రాధాజీ చే ఈ క్షణం లో ఇవ్వ బడిన ఈ నిర్దేశనలు నీకు చాలా విషయాల జ్ఞానము ముందుగా తెలియ జేయుటకే ! నిజం చెప్పాలంటే నీకు ఇప్పుడు తీరిక లేదు. పని నిరంతరమూ వస్తూనే ఉన్నది. నీ విచక్షణను ఉపయోగించి పనిని ఇతరులకు అప్పగించుము. నీకు ఇవ్వంబడినట్టివి ఇవి సూచనలు మాత్రమే ! "

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"రామ చంద్ర యొక్క విధ్వంసక ఆయుధము పనిచేస్తూ ఉన్నప్పుడు భూమి కంపించకుండా చూసే పని M1 మరియు R2 లకు అప్పగిస్తున్నాను.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఆయా సమయాల్లో అవసరానికి తగినట్లు గా పనికి సంబంధించిన ఆదేశాలు నీవు స్వీకరిస్తున్నావు. ఈ రోజు నుండి ఎం౧ మరియు ఆర౨ తమ పనిలో నిమగ్నమై ఉండాలి. వారి కర్తవ్యము ఇదియే (ఇప్పటికే సూచింపబడినది). మరల మరల అడుగ వలసిన పని లేదు. ప్రియ ఎం౧ నీవు పనిపై దృష్టి పెట్టుట లేదు సరిగ్గా ! ఈ విధమైన ధోరణి పునరావృతము కారాదు మరలా ! మళ్లీ చేయవద్దు. పరిణామాలకు నీకు బాధ్యత లేదు. నీవు పని చేస్తూ పొమ్ము ! (అప్పగిమ్చినవి).

16-01-1947:

18-01-1947:

**పూజ్య స్వామి వివేకానందాజీ:**

రష్యా ప్రస్తుత స్థితిలో ఉండడం నాకు ఇష్టం లేదు. అన్ని కష్టాలకూ మూల కారణం అదే

26-01-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"సహజ మార్గ వ్యవస్థ లోని పరంపరలో 2.05 PM కి ప్రిఫెక్ట్/ప్రిసెప్టరు గా అతని భార్య నియమితురాలైనట్లు ఆర౨ కి తెలుపుము. నేను ఆమెకు తాత్కాలిక అనుమతిని శిక్షణను ఒసొంగుటకై ఇచ్చు చున్నాను. ఆమె నేటి నుండి మహిళలతో పని చేస్తుంది. ఆమె పని ఆరంభించాలి. ఆమె రేపు ఇరపై ఏడు ఒకటి నలుబై ఏడు న ఇక్కడకు వచ్చినప్పుడు ఎక్కడ ఆమె కూర్చుంటుందో అక్కడి నుండి యే ఆ సమయానికి అక్కడ ఉన్న మహిళ లదరికీ ప్రానాహుతిని ప్రసారం చేస్తూ ఉండాలి. అలా అయితే ఉత్తమము. ఈ రోజు బసంతోత్సవము.

చాలా పవిత్రమైన దినము. మరియు సంస్థ దానికి చాల ప్రాముఖ్యమిస్తుంది. అందువల్ల కూడా నేను ఆమె శిక్షణ ఇవ్వడానికి/ఒనొంగుట ఆరంభము చేయుటకు ఈ రోజును స్థిర పరచాను. ఆమె పనిని పరిపూర్ణ ధైర్యముతో ప్రారంభించాలి. ఆమె శిక్షణ ప్రభావం లేకుండా జరుగదు.

బసంత పంచమి - సోమవారం

వసంత పంచమి సోమవారం రాత్రి 11 గంటలకు

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"నీవు దీనితో బాటు ఇతర ఒరిస్సా లాంటి యాత్రలు తీసుకుంటే బాగుంటుందనే అభిప్రాయం తో నేను ఉన్నాను. నీవు బెనారస్ మరియు గయ కు కూడా వెళ్ళాలి. గయ వద్ద పనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. అవసరమని నాకు అనిపిస్తే నేను నిన్ను పూరీకి పంపిస్తాను. ఒక పెద్ద పని నీవు ఇంకనూ ఆరంభించనిది, నేను ఇంతకు ముందు నా గమనికల్లో వ్రాసినట్టిది. సరే నీకు మరలా గుర్తు చేసేందుకై నేను ఇది పేర్కొంటున్నాను. అది ప్రాచీన గ్రంధములని సరిచేయడమనే పని. అది చాల సమయం తీసుకుంటుంది. మరియు నీ తరువాత ఈ పని సరిగ్గా చేసేవారు ఎవ్వరూ ఉన్నట్లు కనిపించుట లేదు ! నీవు మనుస్మృతి తో ఆరంభము చేసావు. నీవు కొన్ని శ్లోకాల తరువాత ఆపి వేసావు. ఆ పనిని పూర్తి చేయుము. అప్పుడు రెండవ గ్రంధము, దాని తరువాత మూడవది... "

<u>31-01-1947:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"కారణము నిర్మితము కాగానే ఆకృతి దానికి తగినట్లుగా రూపొందటం సృజింప బడినది. ఎప్పుడు దేహము ప్రాప్తించినది ? అందులో ఏ ఏ కర్మలు జరిగాయో అవి కారణ దేహములో ముద్రలు వదలినవి. దేహము వెనుక వదలి వేయ బడినది. ఎప్పుడు కాలము ఆసన్నమైనదో అప్పుడు. ఇప్పుడు దేహము చేత ఏదైతే నిర్మింపబదినదో అది తరువాత జన్మకు కారణంగా రూపొందినది. ఇప్పుడు ఏవే కర్మలు నిర్వహింప బడినవో ఆ జన్మ ద్వారా

ఆయా కర్మలు ఉన్నంత వరకూ మరియు ముద్రింప బడిన ముద్రలు తమ వంతు వచ్చినంత వరకూ ఆది కారణమును పోషించినవి. ఈ పరంపర తెగిపోకుండా కొనసాగుతున్నది. మనం ఎన్ని కారణ దేహములను రూపొందించామో  ఎవరికి తెలుసు ? ఎక్కడి నుండి అయితే ఈ పరంపర ఉనికి లోనికి వచ్చిందో అది ఒక మౌలిక కారణము కూడా ! ఇదియే ఆరంభమును తెచ్చుటకు కారణమని చెప్పవచ్చును. "

01-02-1947

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఎవరో ఒక వ్యక్తిత్వము ప్రత్యేకముగా నిర్మితము కానంతవరకూ ఈ విషయము అభివృద్ధి చెందదు. అనగా ఒక వ్యక్తి తాను ఏమి కాంక్షిస్తాడో మరియు దానిని అదే దశకు వెనుకకు తెస్తాడో అది తన మధుర సంకల్పమునకు సమన్వయముగా తయారవుతుంది."

04-02-1947

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

R2 ఎందుకు భయ పడతాడు? థిసిస్(pthisis) రోగి విషయం లో కూడా ! ఎవరి ఎముకలైతే పూర్తిగా క్షీణిస్తున్నవో అతడు కూడా ఆధ్యాత్మిక దశలు ఎరుక లేకుండానే దాట గలుగుతాడు మరియు   ఏమీ బాధను అనుభూతిని చెందడు అని చెప్ప బడినా కూడా సందేహము లేదు. బాధను కూడా అనుభూతి చెందడం జరుగుతుంది. ఎప్పుడైతే వ్యక్తీ పరీక్షింప వలెనని కోరు కుంటాడో అప్పుడు దశ ఉపరితలమునకు పైకి రావలసిన అవసరము ఉంటుంది. ఈ విషయాలు అంత త్వరగానూ మరియూ సులభం గానూ ప్రసాదింపబడేవా !? ఇది అతని సౌభాగ్యము. దానిని పొందడమనేది అతని మధుర సంకల్పముపై ఎక్కువగా ఆధార పడి యున్నది ! అతడు ఇష్ట పడితే అతడు పొంద వచ్చును. R2 ని సరిగ్గా కనుక్కోమని M1 ని అడుగుము అవసరం అయితే! మరి అది అతని మధుర సంకల్పముపై ఆధార పడి ఉన్నది. నేను A1 ని కాను. మొదట ఎదో ప్రమాణము చేసి తర్వాత సందేహించడానికి.

6-02-1947

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"వాటి పై అదుపు పొందకుండా కుండా కొన్ని చక్రాలను దాట వచ్చును అని ఎవరు చెప్పారు? ఈ వైజ్ఞానిక శాస్త్రము స్థూలము నుండి చాలా వేరైనట్టిది. మరియు ఏ దశ అయితే సృష్టి ఆరంభము కాక పూర్వము ఉన్నదో దానికి చెంది నట్టిది ! ఏదైతే విశ్వసృష్టికి కారణమో కి కారణమో మరియు భౌతిక రూప ధారణ కలిగి ఉన్నదో ఆ అసలైన భావన ఇది. ఇది ఎలాంటి శక్తి అనగా తన ప్రభావమును కలిగించుటలో అపజయ మెరుగదు. అన్ని భూతములూ ఎవైతో విభిన్న దేహములు ఏర్పడేట్లు చేసినవో అవి అందులో ఉన్నాయి. ఈ భూతములు పంచ తత్వములుగా విభజించినట్లయితే అప్పుడు ప్రతీదీ విశ్వ సృష్టి కి కారణమైన ఒక్కో శక్తి ని అంశగా తీసుకుటుది. ఆరంభించడానికి మొదట్లో ఏమి ఉంది ? ప్రతి అశకూ దాని ప్రత్యేక శక్తి కలిగి ఉన్నది మరియు దాని స్వంత ప్రత్యేకతను కలిగి ఉండుటతో బాటు అన్ని పంచ శక్తులూ అందులో కలిగి ఉన్నది. ప్రతి భూతములోనూ అన్ని పంచ శక్తులూ కలిసి పని చేస్తాయి. దానికి ప్రత్యేకత కలిగిన శక్తి మాత్రమే లేక మరియు దానికి చెందిన ప్రత్యేకత ప్రాధాన్యత వహిస్తుంది. అలా ప్రతి అంశకూ పంచ ఉప అంశలు కలిగి ఉన్నాయి. మరియు ఇవన్నియు కలిసి 25 (ఇరవై ఐదు) గా పూర్తి సంఖ్య తో వస్తుంది. ఈ మిశ్రమపు యొక్క కలయిక యే భౌతిక జీవపు సారముగా కలిగి ఉంటుంది. దీని నివాసము పిండ లేక సుగ్రా గోళములో వ్యక్తి యొక్క యోగ వ్యవస్థ లో నెలకొని ఉంటుంది. ఇది పిండ దేశపు దశ మరియు దాని మరియు దాని సూక్ష్మ సారము బ్రహ్మాండము వరకూ ఉంటుంది. మరింత ఉన్నత సూక్ష్మ సారముగా బ్రహ్మాండ దేశములో ఏ దైతే మిగిలి ఉంటుందో అది పర బ్రహ్మాండ మండలము వరకూ మరియు ముందు ముందు ఉంటుంది. అందువల్ల ఈ విషయం సూక్ష్మ తరంగా వృద్ధియై మరింత సూక్ష్మతరమై మరియు చివరకు పరిపూర్ణ సూక్ష్మ మై లేక చక్కనిదై ఋతములో కోల్పోబడుతుంది. ఇప్పుడు శక్తులకు సంబంధించిన ప్రశ్న ఉదయిస్తుంది. ఒక పద్మములో ఉన్న శక్తి 2,3,4 మరియు 5 పద్మములలో కూడా ఉంటుంది. అప్పుడు భిన్నత్వము ఎక్కడ ఉంటుంది ? అధః దిగువున ఉన్న లేక మొదట్లో ఉన్న వాటి కంటే ఊర్ధ్వ ఎగువన ఉన్నటువంటి లేక తరువాత లేక

అతీతముగా ఉన్నటువంటి పద్మములలో శక్తి మరింత సూక్ష్మంగాను మరియు శ్రేష్టం గాను ఉంటుంది. ఉన్నత యౌగిక భాగానికి ఎవరైతే దానికి పుర్వపు భాగములను పూర్తి చేస్తారో వారే చేరెదరు లేక దాని అవసరము కలిగిన వారే చేరెదరు అని నీవు చెప్పవచ్చును.

"స్వచ్ఛతకు వ్యతిరేకంగా స్వచ్ఛతను రుద్దితే, స్వచ్ఛత (ఖులూస్) మాత్రమే వస్తుంది. ఆ భాగం (ప్లెక్సస్ = ప్రాంతం) ఒక్కటే పెరుగుతుంది, స్వచ్ఛత (రుద్దవలసినది) దానికి చెందుతుంది. అలాగే, అధికారాలు ఉంటే, ఆ అబద్ధం అందులో నిక్షిప్తమై ఉంది, పనిలో పెట్టండి, ఫలితం ఉండదని భరోసా ఇవ్వండి!ప్రకృతి వాటిని పనిలో పెట్టినప్పుడు, ఆశించిన ప్రభావం ఉంది: అంతకు ముందు అది తప్ప ఏమీ జరగలేదు. సూక్ష్మమైన లేదా మంచి విషయం ఎక్కువ విస్తరణను కలిగి ఉంటుంది.విస్తరణ ద్వారా బిందువు పెరుగుదల ఆకారాన్ని సృష్టిస్తుంది (అంతరిక్షంలో). ఈ విధంగా తీసుకోండి: మీరు ఈ స్థానానికి చేరుకుంటారు; ఆపై అదే రూపాలు (కేటగిరీలు = వస్తువుల ఆకారాలు) ప్రవహిస్తాయో లేదో చూడండి మీ వ్యక్తిత్వం, సంపూర్ణత్వం నుండి మొత్తం బయటకు ప్రవహించింది.వాస్తవానికి ఈ ప్రవాహాలలో తనను తాను కలుపుకోవాలి!దీనిని శక్తిగా పేర్కొనలేమా?వీటన్నిటి యొక్క మొత్తం మరియు పదార్థం ఒక్క జన్మ సురక్షితమైనది మాత్రమే. వచ్చే (జీవితం) మరియు వెళ్ళే (మరణం) చక్రం నుండి ఒకరి విడుదల!"

<u>13-02-1947:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"అతను (హనుమంతుడు) గర్వంగా తీక్షణంగా వచ్చాడు; మరియు ఆ స్థితిలోనే (భగవంతునికి శరణాగతిలో అపూర్వమైన శౌర్యం) అది అతని జీవితకాలం పూర్తిగా కలిసిపోయింది. భౌతిక అస్తిత్వం చివరిలో).నేను ఇప్పుడే అతని సామర్థ్యాన్ని ఆవిరైపోయాను; మరియు అతనిలో 'అక్కడ ఉన్న' గర్వంగా ఉన్న పదును మరియు ధైర్యాన్ని అతను కోల్పోయాడు. అతను ఇప్పుడు మృదువైన (మరియు సౌకర్యవంతమైన) స్థితితో వెళ్లిపోయాడు! అతనిలో పెరుగుదల (వాక్సింగ్) ప్రజలు అతని నుండి అనవసర

ప్రయోజనాలను పొందుతున్నారు: హత్య చేసే సమయంలో, ప్రజలు ఆ శక్తి (అహంకార పదును మరియు పరాక్రమం) సహాయం కోరేవారు!" హనుమాన్ జీ నుండి మరిన్ని వెల్లడి: "నాకు తోక లేదు; అందువల్ల, దానిపై ఏమీ చుట్టబడలేదు. నా సంకల్ప శక్తి చాలా బలంగా ఉంది: నేను ఒక్క దెబ్బతో అతిపెద్ద భవనాలను పడగొట్టగలను. నేను సముద్రం నుండి వచ్చిన వాయువుతో లంకను కాల్చివేసాను, దానికి వ్యతిరేకంగా రావణునికి విరుగుడు లేదు.ఇది (వాయువు) లంక (సిలోన్) అంతటా సమృద్ధిగా దొరుకుతుంది. నేను దానిని నా సంకల్ప శక్తితో వెలికితీసి, లంకకు దిశానిర్దేశం చేశాను. ఆ సమయంలో ఎవరూ నాకు బలంతో సాటి లేరు, తప్ప గురువు (రాముడు) నాకు ఇష్టమైతే ఒక్క దెబ్బతో లంకను తలదన్నేలా చేస్తాను; కానీ అది సీత తల్లికి హాని కలిగించేది, ఇంకా అవసరమైన అనేక ఇతర విషయాలు నెరవేరకుండానే ఉండేవి కాబట్టి, నేను స్వీకరించలేదు. లంకను బంగారంతో చేసినట్టు మాట్లాడటం ఎంత మూర్ఖత్వం!అది పూర్తిగా అసంబద్ధం.దానికంటే మెరుగైన భవనాలు (నిర్మాణాలు) నిజంగా మరెక్కడా కనిపించవు అని అర్థం.లంక పరిమాణం ఎంత ఉందో ఊహించండి. (మొత్తం): మొత్తం ప్రపంచంలో అందుబాటులో ఉన్న బంగారాన్ని సేకరించినట్లయితే, అవసరమైన దానికి సమానంగా ఉండకూడదు (లంకలోని అన్ని నిర్మాణాలను, ఘన బంగారంతో నిర్మించడానికి)! బహుశా, కొన్ని గోపురాలను ఆ విధంగా నిర్మించవచ్చు! రాజుల రాజభవనాలు ఆభరణాల ఆభరణాలను కలిగి ఉంటాయి మరియు బంగారాన్ని కూడా భవనాలలో అలంకరణ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. అక్కడ ఎటువంటి సందేహం లేదు; మరియు ఈ విషయంలో బంగారం (లంకలోని భవనాల నిర్మాణాలలో) సమృద్ధిగా ఉంది."

<u>19-02-47</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

"ఓ సోదరా, విషయం చాలా స్పష్టంగా ఉంది: అగ్నికి దగ్గరగా ఉండటం మరియు వెచ్చదనాన్ని అనుభవించడం సాధ్యం కాదు. ఈ విషయం సాధారణంగా మాట్లాడే ఎవరికైనా

అర్థం చేసుకోలేనిది. కాబట్టి, ఎక్కువ ఇవ్వడం పనికిరానిది. దానికి తోడు ఎవరికీ ఎలాంటి సంబంధం లేదు."

10-03-47

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: R2 కు:

"ప్రకృతి యొక్క సంకల్పమునకు దాని మార్గము అది అవశ్యము ఉంటుంది. ఒక గొలుసు లేక వ్యవస్థ అలాగే వేయబడడం లేక విధ్వంసం చేయబడినదో అనగా అర్థము ఇక్కడ అది ముగిసి పోయింది అని కాదు. దాని అర్థం నీవు తాజాగా వాటిని ఆరంభిస్తావు వారసత్వ ప్రతినిధిగా అని అర్థం ! కబీర్ సాహెబు తో ఇప్పటి వరకు సంబంధం స్థిరపడి ఉన్నదని నమ్మిక ఎవరికి కలిగి యున్నదో అది ఎవరి మధ్య వర్తిత్వం ద్వారాను ఇప్పుడు నిలిచి ఉండదు. కానీ నీవు దానికి పునాది ఏర్పరుస్తావు. మరియు అది నీ ద్వారా సంభవిస్తుంది కూడా ! నీ వలననే సాధ్యమవుతాయి. ఈ వ్యవస్థలో నీ ద్వారా R2 కి శిక్షణ ఇవ్వడానికి అనుమతి ఇస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను అతడిని రేపు పిలువుము. కబీరు సాహెబు ప్రియ రామచంద్రను తన వారసత్వ ప్రతినిధి గా స్థిరపరిచారు. ఇప్పుడు ఈ శాఖ ఇతర శాఖలతో పాటు చక్కగా నీ ద్వారా కొనసాగుతాయి. ప్రాణాహుతి లో అదే స్థితులు ఉంటాయి. అలాంటి బలాలు లేక శక్తులు చేర్చబడి ఉంటాయి. కబీరు సాహెబు కూడా నా వ్యవస్థలో చేర్చ బడుటను నేను కాంక్షిస్తున్నాను. ఏమేమి దీక్షలు భవిష్యత్తు లో ప్రభావిత మవుతాయి ? వాటి సంబంధము కబీరు సాహెబు తో కూడా ధృవీకరింపబడి ఉంటాయి. ఇప్పుడు వినుము బుద్ధభగవానుడు, చైతన్య మహాప్రభు, కబీరు సాహెబు, స్వామి వివేకానందజీ మహారాజ్ మరియు నాకై నేను మరియు మన జగ్మోహన్ నారాయణ్ అందరూ ఒకే ఒక్క పరంపర లో ఉన్నాము. మా అందరి శిష్యులను వారెవరైనా ఈ వ్యవస్థకు కలుపుము. ఇది మొత్తం ఒక "సహజ మార్గం" అని పిలువబడుతుంది. ఇది ప్రియ రామచంద్ర విధి. అందరినీ ఒక్కొక్కరిగా తీసుకో. ఎవరి పరంపర అయితే ఎవరు ఎక్కడ హాజరై లేరో మరియు బయట ఎక్కడ ఉన్నారో ఇటువైపు గా వంచి

వారందరికీ స్పష్టము చేసిన తరువాత వారు ఇక్కడకు వచ్చిన తరువాత వారు కూడా దీని గూర్చి ఎఱుకతో ఉండేట్లు చేస్తే ఉత్తమమని నేను తలంచు చున్నాను.

గమనిక: R2 మరియు H3 యొక్క సంబంధములు ఆజ్ఞల ప్రకారము 11/3 మరియు 19/3 న వంచ బడ్డాయి.

19-03-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"పైన వ్రాయబడిన దానికి సమన్వయము నకు ఎవరైనా వ్యతిరేకిస్తే వారు ఘోర తప్పిదమని చేయబోతున్నారు!"

31-03-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నీ మనో నేత్రాల ముందు గత కొన్ని దినాలుగా తళుక్కుమనే పథకము నీవు కేంద్రము మరియు కేంద్ర ప్రాంతం అని పేర్కొన్నట్టు దాని యొక్క శిక్షణకు పునాదిని కలిగియున్నది. ఈ విధమైన శిక్షణను ఆరంభించడం యొక్క ప్రధమ దినము నేడే ! అనుభవం ద్వారా అందులో ఏమి ప్రత్యేక లక్షణము ఉన్నదో నీవు తెలుసుకో గలుగుతావు. మరియు దానిని దాని యొక్క తగిన రూపానికి తేవడం ఎంత కష్టమో తెలుస్తోంది. మొదటి వృత్తము సామాన్య జనులకు భద్రపరచబడినది అనగా ఆధ్యాత్మిక శిక్షణకు ఆరంభ బిందువు ఇది అయి ఉండాలి. దాని తరువాత వెలుగు దానికదే మార్గదర్శకానికి మరియు అభివృద్ధికి లభ్యమవుతుంది. మొదటి వృత్తంలోనే చాలా దశలు దాటి పోతాయి. రెండవ వృత్తము వరకు చేరే వ్యక్తులు చాలా అరుదు. ఇంకా మున్ముందు వాటి గూర్చి ఏమీ చెబుతాను ! ఈ చిక్కుముడి సమస్య ఇప్పుడు విడివడే పరిష్కారానికి వచ్చినది. అలాంటి శిక్షణ ఒసంగేవారు గాని ఇంతకు ముందు ఈ భావన తట్టిన వారు గానీ ఇంత వరకూ ఎవ్వరూ జన్మింప లేదు. ఇంద్రియత్వము ఈ ప్రథమ వృత్తంలోనే దాట బడుతుంది. దీనికి ఎన్నెన్నో సంవత్సరాలు తపస్సులు చేయడం జరిగింది. ఈ మొదటి వృత్తము యొక్క ఒక బీజపు - ధాన్య గింజ పరిమాణములో పిండదేశము ఉంటుంది.

02-04-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ప్రజలు సరైన దృష్టి పెట్టి అభ్యాసము చేయడం లేదు. చెప్పిన పద్ధతి చేయడం లేదు. లేకుంటే వారు గొప్ప ప్రయోజనం పొంది ఉండేవారు. ఎవరైతే ధ్యాన సాధన స్వీకరించి ఉన్నారో వారు ప్రయోజనం పొంది ఉండేవారు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ప్రియ రామచంద్రా అలాంటి విషయాలు ఎన్నడూ ఎవరి మనస్సుకు దిగి రాలేదని నేను చెప్పగలను. నీకు ప్రపంచాన్ని వదిలి వెళ్లే లోపు ప్రతి దానిని స్పటికపు స్పష్టతతో సాధ్యమైనంత అత్యుత్తమ మేర వెల్లడి చేయుము. రహస్యములు చాతిలో భద్ర పరచ వలసిన అవసరము లేదు. కారణమేమనగా నీవు ఏవైతే నీతో తీసుకువెళ్తావో అవి ప్రపంచమునకు కోల్పోబడినట్టివే"

08-04-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నిర్దిష్టమైన బిందువులు మరియు ప్రాంతములకు ప్రాణాహుతి చాలా తరచుగా ఉపయోగించబడుతుంది. మరియు ప్రయోజనాన్ని తెస్తుంది ఒక పద్ధతిగా నింపబడుతుంది మరియు సరియైన దారిలో ఉంటున్నది. ప్రయోజనములు కూడా. సాధింప పడుతున్నాయి మరియు ఏది భావిస్తున్నామో అది నిర్వహింపబడుతున్నది. పెద్దలు నిరంతరము విజయం పొందారు. మరియు కోరిన గమ్యాన్ని చేరారు. ఈ ఆధ్యాత్మిక విద్యకు సంబంధించి నిరంతరము పరిశోధనలు మరియు కనుగొనడములు జరిగాయి. అయినప్పటికీ ఎందుకు మనం చాలా అత్యున్నత వ్యవస్థ ను చూసామో దానిని ఎందుకు మన ఆధ్యాత్మిక శిక్షణ కై అనుసరించి ఎన్నో సంవత్సరాల సమయాన్ని రక్షించుకో కూడదు. !?

“మనం హృదయ బిందువు నుండి మొదలు పెడతాము. హృదయము యొక్క శిక్షణ ప్రత్యేకంగా ప్రియ రామచంద్ర కు వెల్లడి చేయబడినది. ఈ విభాగము గూర్చి అవగాహన చేసుకోవడానికి ప్రజలు అతని నుండి స్పష్టికరణలు పొందవచ్చు. ఈ విషయం లో మరిన్ని ప్రకటితములు రాబోతున్నాయి. అవి తగిన సమయం లో వెలుగులోకి వస్తాయి. ఇప్పుడు నేను ఈ విషయం ఇక్కడ వదలి ఉప ప్రధాన విషయానికి వస్తాను. దానిని ప్రియ రామ చంద్ర ఇప్పుడే బహిర్గతం చేసాడు. ప్రజలు దానిని ఆదేసింప బడినట్లుగా అభ్యసించాలి. నేను దానిని సంక్షిప్తంగా ప్రస్తావిస్తాను. ప్రకృతి మానసము యొక్క కార్య నిర్వహరణ లో ఖాళ గా ఏ స్థలమూ ఉండదు. ఎవరు ఎక్కడ ఉన్నారో అతడు ఆమె ఆ పరిధిలో పనిచేసి తీరాలి. ఒక వేల అది మెరుగు పడితే దాని యొక్క మొత్తము క్షేత్రము క్షాళన అవుతుంది. అందువలన మన గమ్యము లేక అంతిమ ప్రయోజనము కల్గిన శక్తి తో ఆ మనస్సులో చొచ్చుకొని పోయే దృష్టిని పెట్టినట్లయితే అది ఉత్తమము. అప్పటికే చెడిపోయినట్టి ఆక్షేత్రమును కుడా దీనితో అత్యుత్తమం గా క్షాళన చేయుట మొదట పని. ఈ విధానము బాగా తగినట్టిదియని నేను భావిస్తున్నాను. ప్రతి పద్మము లోనూ ఈ స్థితియే నెలకొని యుంటుంది. మరియు ఈ శిక్షణా విధానమే ప్రతీ చోటా ప్రయోగించాలి. లేక పోతే వ్యక్తి హృదయానికి మాత్రమే ప్రాణాహుతిని ఇవ్వడం కొనసాగించ వచ్చును. అక్కడి నుండి అన్ని బిందువులూ తేజస్సును పొందుతాయి. అయినప్పటికీ ఈ విషయం లో నిస్సందేహముగా నెమ్మది యైన అభివృద్ధి యనే సమస్య ఉంటుంది. లేకుంటే హృదయాన్ని కొంత దశ కు తీసుకొని వచ్చి ఇతర బిందువులు మొదలగునవి ఏవైతే అసలు సారాన్ని కల్గి ఉంటాయో వాటిని ఒక దాని తరువాత ఒకటిగా తీసుకొనవచ్చును.”

<u>20-04-1947:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>*:**

"పని పెరుగు తున్నది. కార్య కర్తలను తయారు చేయుము. హెచ్ ౩ చెవులు కాస్త గుంజుము. అలాంటి పెద్ద కార్యము ఈ అశ్రద్ధయా ! ఇది బలహీనతే యని నేను అంటాను.

ప్రజలు సూటిగా అందుకొనే సామర్థ్యము అభివృద్ధి చేసుకోవడం లేదని నీవు ఫిర్యాదు చేస్తున్నావు. పనిని శ్రద్ధగా తీసుకుంటే ఇది తప్పక అభివృద్ధి చెందుతుంది. ఇది ఒక లోటు. ప్రజలు పని చేస్తున్నప్పుడు హృదయానికి కూడా దృష్టిని పెట్టి ఉంచితే కొంత అభాస సమయం తరువాత సూచనలు దిగి రావడం మొదలవుతాయి.

27-04-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఇప్పుడే ప్రియ R2 యొక్క మూలాధార చక్రము మేల్కొనుటకు ప్రాణాహుతిని ఇవ్వబడినది. మన వ్యవస్థలో చాలా ఆలస్యముగా జాగ్రుతమయ్యే చివరి బిందువు ఇదే అది జాగృత దశకు రావడానికి మూడు రోజులు పడుతుంది. ముందు జాగ్రత్త చర్యగా మూడు రోజులు అల్పాహారము తీసుకోవాలి. మరియు అతడు మూడు రోజులు నీవద్దకు వరుసగా రావాలి. అతని కుండలినీ శక్తి జాగ్రుతా వస్థకు వచ్చినది.

30-04-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

శుభవార్త. R2 గణేష్ చక్రము (మూలాధార చక్రము) పరిపూర్ణం గా జాగ్రుతావస్థకు వచ్చినది. ఈ రోజు నేను స్వాధిష్టాన పద్మం సంగతి కూడా తీసుకుంటున్నాను. రేపటికి ఇది కూడా తన అసలు స్థితికి వస్తుంది.

01-05-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

“ప్రియ R2 యొక్క స్వాధిష్టాన చక్రము కూడా జాగ్రుతావస్థకు వచ్చింది. ఇది చాలా ఆనందకరమైన విషయం. శక్తి విషయం లో ఇప్పుడు ఏ లోటూ లేదు. మూలాధారము పూర్ణ వికాసమునకు వచ్చినది. కాని దానికి కొన్ని ప్రాణాహుతి ప్రసారములు అవసరము. నిజానికి అది సరిచేయ బడాలి. దానికి వచ్చే దివ్యాదేశములు పరంపర కట్టేందుకై. ఇప్పుడు R2 తన

సంస్థ యొక్క బాగు కోసం నిమగ్నమై ఉండాలి. మరియు సోదరులను పరివర్తనులను చేయాలి. ఇప్పుడు అతని కర్తవ్యము ఇది మాత్రమే! మరియు భవిష్యత్తులోని అతని అభివృద్ధి దీని ద్వారానే వస్తుంది. పూజ అతనికి బాధ్యతగా ఉండదని నేను తలంచుతున్నాను. అతడు అందులో నిమగ్నం కావొచ్చు లేకుంటే లేదు. అది అతని మధుర సంకల్పముని అనుసరించి ఉంటుంది. నిజానికి పైనుండి వచ్చే ఆజ్ఞలకు సమన్వయంగా ఉండుటయే అతనికి ఇప్పుడు కర్తవ్యము. నా ఆధ్యాత్మిక వంశములోని వర్గములో ఇలా మరి కొంతమంది వ్యక్తులు అభివృద్ధి చెంది కల్సిమెలసి ఉంటే అప్పుడు చెప్పుము సంస్థ ఇంత నెమ్మదైన వేగముతో వెనుక బడుతుందా ?? వెన్నెముకలోని గుండ్రని డిస్కుల లోని శక్తి నిద్రాణితమై ఉన్నది. కొంతమేర పూర్ణ వికాసము అవసరమై ఉన్నది. అవి నిదానంగా  ముమ్ముందు ప్రియ రామ చంద్ర చే జాగృత మొనబర్చ బడతాయి. అయినా అదరికీ చిల్లర వ్యక్తులకు ప్రసాదింప బడే శక్తులు కావివి. ఈ విధానమై శిక్షణా విధానము రామచంద్ర కు మాత్రమే తెలుసు. మరియు నేను ఈ దశ యొక్క శిక్షణ ద్వారా నేను అతని అంతిమ దశను పరిపూర్ణము చేసియున్నాను. లేక పోతే సోదరా ఆధ్యాత్మితకు హద్దు లేదు. మరియు అంతేగాక మరియు ఆధ్యాత్మికతకు వెన్నెముక లోని శక్తి తో పని ఏమీ లేదు. నిస్సందేహముగా అయినప్పటికీ  అందులో కొంత భాగము ఉంది. అతని మెదడు యొక్క అన్ని బిందువులు  వికసించి యున్నవి. ఇప్పుడు కుద్సా (Qudsa) లేక అవ్యక్త గతి లేక పుణ్య - పవిత్ర ప్రాంతం దగ్గర లోనే ఉన్నది. కాని దానికి ఆవల లెక్కలేనన్ని బిందువులు ఉన్నాయి. వాటికి పరిమితి లేక అంతము లేదు. కేంద్రమునకు చేరగానే ఇవి అంతమవుతాయి. రామచంద్ర శిక్షణా విధానము నిజంగా అనుపమానమైనది. అది అతని ఎఱుక లోనికి అనుభావంద్వారా దిగి వచ్చినది. నా ప్రియమైన R2 ఆ లెక్క లో రెండవ వృత్తము చేరినాడు. దానికి ఆవల చాలా చాలా దాటాల్సి లేక యాత్ర చేయాల్సి ఉంది. అప్పుడు కేంద్ర  ప్రాంతములోనికి ప్రవేశించుట నిజంగా సాధ్యపడుతుంది. ప్రతిబింబ(Aksi) మార్గము ద్వారా తీసుకుని వెళ్ళడమనేది మరో విషయం. ఇక్కడ నేను పరిపూర్ణ మైనట్టి అసలు చేరికకు సంబంధించి చెబుతున్నాను. ఒక్క సారి చూడు భౌతికంగా బలహీనుడైన నీ సోదరుని సాహచర్యము ఏమి కార్యము నిర్వహిస్తుందో ! వ్యవస్థలు మరియు శక్తులు దారి

ఒనొంగుతున్నవి. కార్యమునకై ధైర్యము ఇంకా అవసరమే మరియు అది తన ప్రభావమును ఆ శక్తులు వ్యవస్థలపై చూపుతుంది."

<u>26-05-1947:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>**:*


"వ్యక్తి త్వరగా ఇంద్రియ లోలత్వము పై అదుపు సంపాదించే ఉపాయం బహిర్గతం చేయుటకై నీవు ఆతురతతో మరియు ఆందోళన తో అభ్యసిస్తున్నావు మరియు కృషి చేస్తున్నావు. నీ యొక్క భావన నిన్నటి నుండి ప్రతి ధ్వనిస్తున్నది. అందుకే భగవాన్ ఇప్పుడే సాయం చేసాడు. మరియు సరిగ్గా అదే ప్రయోజనం I2 కు ప్రాణాహుతి ఉపయోగించబడింది. ఈ విధమైన ప్రాణాహుతి ఎంతయో క్షాళన చేసిన తరువాతనే ఇవ్వాలి. ఆయా సమయాల్లో మొదట కావాల్సిన వ్యక్తిని ఎంతో క్షాళన చేయబడాలి. విభిన్న విధానముల ద్వారా తగినంతగా చక్కగా క్షాళన చేయబడిన తరువాత మొత్తము దశ ఆత్మకు ఆవలగా పరిపూర్ణ పవిత్రత పొందేట్లు, చొచ్చుకు పోయే ప్రభావమును ఇచ్చేట్లుగా ప్రాణాహుతి ని ప్రవేశ పెట్టబడాలి. ఎప్పుడు నీ ఆధ్యాత్మిక గురువు యొక్క సంకల్పము ఆ నిర్మల ప్రాణాహుతి క్షేత్రమును క్షాళన మొనర్చింది అని హామీ ఇస్తుందో అప్పుడు ఆ కావలసిన వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక శక్తిని క్షోభిత మొనర్చి శుద్ధమొనర్చ బడిన దశల ఖాళీలను నింపవలెను. ఈ అభ్యాసము అప్పుడప్పుడు ప్రయోగిస్తూ ఉండవలెను. ఎందుకంటే మానవ నైజం ఎప్పుడూ ఏదో ఒక దానిలో నిమగ్నమై ఉంటుంది. మరియు దీని ఫలితము భగవానునికి పుర్తిగా అనుసంధానింపబడక పోతే ఏదో ఒక లోటుగానీ మరేదో మానవ నైజముచే సృజింప బడుతుంది."

<u>23-06-47:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>**:*

"మధుర వద్ద ఇప్పటికీ బహిర్గతము కాని స్థలములు ఎన్నో ఉన్నవి. పూజ్య శ్రీ కృష్ణ భగవాన్ ఎక్కడ జన్మించడం జరిగిందో అక్కడి నుండే ఆయన కలిసి వెళ్ళిన దారి ఉంది. జైలు కి పడమర వైపుకి ఒక రహస్య ద్వారము ఉన్నది. దాని ద్వారానే ఆయన గోకులానికి రప్పించ

బడ్డాడు. ఆ స్థలమును కనుగొనబడవచ్చును గాని ఇప్పుడు అది ఎలాంటి ప్రాంతములనుండి పోతున్నదంటే చాలా మార్పులు పొందినది. అందుచే ఆగీత సామాన్య జనుల దృష్టికి తీసుకు రాబడలేదు. అది సూచింప బడవచ్చును మరియు కొలతలను కూడా గీయవచ్చును. దాని ఖచ్చితమైన కొలతలు ఎప్పుడు ప్రభుత్వ సహకారము రానున్నదో అప్పుడు సాధ్యమౌతుంది. నీకు ఈ విషయం చాలా కష్టము. మీ ప్రాచీఇన హిందూ చరిత్ర కూడా తప్పుగా వ్రాయ బడినది. మధుర వద్ద ఉన్న పవిత్ర స్థలములని పిలువబడే వాటి గూర్చి ఎవరో ఒకరు స్వప్నం ద్వారా ఎదో ఒక స్థలాన్ని కనుగొన్నారు. మరియు ఇంకొకరు తన ఊహ ప్రామాణిక మైనదని తన మనో సంతృప్తితో గణించి చెపుతాడు. స్థలాలు ఎన్నో ఉన్నవి. ప్రయోజనం కోసం ప్రభుత్వ సహాయం ఉంటే ప్రతి ప్రాంతము యొక్క ప్రతి మూలమూలలూ వెల్లడి చేయబడుతుంది. పవిత్ర చరణ ముద్రలతో దీవింప బడిన స్థలములు కూడా చూపించ బడినవి. ఈ గోకులము యొక్క మ్యాపు/నక్షా అప్పుడు ఉన్నట్టిది. ఆ కాలములో ఉన్న కొలతలు సరిహద్దులతో పూర్తిగా ఇవ్వబడుతుంది. అలాగే ఆ కాలములో ఉన్న మధుర కూడా పరిపూర్ణమైన ఖచ్చిత మైన కొలతలతో ఇవ్వబడ వచ్చును. వీటన్నింటినీ బహిర్గతమొనర్చిన తరువాత ధైర్యంగా ప్రచురణ చేయగల వారెవరైనా ఉన్నారా ? ఎవరైనా ఈ శ్రమకు బత్తెములుచెల్లించే వారు ఎవరైనా ఉన్నారా!? ప్రతి సరైన స్థలము మరియు అవసరమైన సమాచారం బహిర్గత మనడానికి మరియు అందుబాటులో ఉండాలంటే ఒక సంవత్సరం కంటే ఎక్కువ సమయమే పడుతుందిలేక ప్రతిరోజు ఆరు గంటలకు తక్కువ సమయమే పడుతుంది నేను నీకు గోకులంలో వద్ద ఒక స్థలము తప్పుడుగా బహిర్గతమైన దానిని చూపిస్తారు.



24-06-1947:

గోకుల్ "మహాబాణ్ గుట్ట వద్ద ఉదయం 10 గంటలకు

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

“నిన్ను ఇక్కడకు రెండవసారి రప్పించుటకు నాకు అవసరం ఉన్నది మొదటిసారి, 14 -11 -1944 న సంపుటి-2; సంచిక-2 ఇదియే స్థలము ఇదియే ఈ ప్రాంతము వంక ఒక చూపు చూడు. మీరందరూ ఇచ్చట కూర్చోండి నేను ఎక్కడో ప్రస్తావించాను ఒక శిష్యుడు ప్రశిక్షకునిగా దీక్షపొందాలంటే కనీసం పరబ్రహ్మాండ మండలంమైనా చేరి ఉండాలి. ఈ బాధ్యత నేను నా తోనే ఉంచుకున్నాను. ఎవరైతే ఎవరినైతే నేను తగిన వాడు మరియు అర్హుడు అనుకుంటాను అతనిని ఎలాగైనా పరబ్రహ్మాండ మండల స్థాయికి తీసుకు వస్తాను. సమయము మరియు స్థలము మంచివి. నేను ఇప్పటికే N3 ను పర బ్రహ్మాండ మండలమునకు ప్రతిబింబ(Aksi) మార్గమున తెచ్చాను. ఇది నేను ఇప్పుడే చేసాను. నీ దీక్షా కార్యము ఈ స్థలము నుండి ఆరంభం కావడం సముచితంగా ఉంటుంది. మరియు రికార్డులో ఇది ఈ స్థలములో నిర్వహించ బడెనని వ్రాయబడినది.

25-06-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

“నా ఆధ్యాత్మికత దశ జనన సమయ మందు అది ఏమైనప్పటికీ వివరింప బడినది చెప్పాలంటే - నేను నా వాటాను దాదాపు ఎక్కువగా నాతో తెచ్చాను. ‘దివ్య ప్రకాశము’ నాకు సంబంధించిన తేజము నా అస్థిత్వములో నది చాలా సహజంగా ఉంది. అదియే నన్ను ‘సత్-తత్త్వపు జ్ఞానము’ వైపు మ్రొగ్గు నట్లు చేసినది. స్వాభావికమైన ఆ తేజములో నేను నిమగ్నుడనై ఉన్నాను. ధ్యానపు అభ్యాసమునకు పునాది అక్కడి నుండియే ఆరంభ మైనది. దశలు దాటడం ఆరంభమైనది. ప్రాచీన గురుదేవులు, పెద్దలనుండి తేజస్సు స్వీకరిస్తూ ఉండి పోయాను. నేను ఏదైతే నిర్వహించానో అది నా స్వీయ పదవితో చేశాను మరియు అదే

మృదుత్వమును నింపుటకు అదే ప్రయోగించడంలో ఉండి పోయాను. అది నాలో ఒక దివ్య-వరముగా ఉన్నది. నా హృదయం మీద ఎప్పుడూ భారత దేశ ప్రతిష్ట ముద్రవేయడం కొనసాగింది. మరియు ఎంతో మంది మహానుభావులు ఉన్నత స్థాయికి చెందిన వృద్ధి చెందిన ఆత్మలతో జన్మించిన స్థలము ఇది అని నేను నిర్ణయించు కున్నాను. నా ఆలోచన ద్వారా ఈ అత్యున్నత స్థాయికి పరిణామం చెందిన వ్యక్తులను కూడా పరిశోధిస్తూ ఉండిపోయాను. నా దృష్టికి వచ్చిన వారిలో అత్యంత ఉన్నతమైన వ్యక్తిత్వము శ్రీ కృష్ణ భగవానులు. ఆయన ఈ వైపుగా ఎంతో తేజమును ప్రసాదించారు కూడా! మరియు ప్రభావితం చేశారు. నేను ఎన్నో విషయాలు ఆవిష్కరించాను మరియు ధోరణిని కూడా మార్చాను. అయినప్పటికీ ఎక్కడికయితే భారతీయ మహాత్ములు వృద్ధి చెందారో అక్కడికి నేను అధిరోహించలేదు! దాని అర్థం నేను ఆ ప్రాచీన భారతీయ గురు మహామహాత్ముల విధానముల ఎడల గౌరవము పాటించాను. దివ్య ప్రకటనలు నా పై దిగి వచ్చేవి! ఇది ఇటు వైపు మొగ్గుటకు కారణము అలాంటి సామర్ధ్యమున్న వారెవరు అరేబియాలో జన్మించడం సంభవించలేదు పూజ్య ప్రవక్త తర్వాత!

<u>30-06-1947:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

"ప్రతి వారికి ఒక పని అప్పగింప బడవలెను మరియు వారు దానికి బాధ్యులు గా ఉండాలని నేను ఇష్ట పడుతున్నాను మరియు వారి హృదయాలు కూడా వారిని ఆ పనుల ఎడల బాధ్యులుగా పట్టి ఉంచాలి. నా ఉద్దేశ్యం ఏమంటే ప్రతి వారు బాధ్యతను అనుభూతి చెందేది తన స్వీయ హృదయం చేతనే !

నూతన తరము వారే ఉత్సాహముతో పని చేయ గలుగుతారు. ముఖ్యమైన పనులు మరియు సమర్థులైన వారికి దైవ కార్యములు అప్పగించబడాలి. అలాంటి వ్యక్తులకు పనిని ప్రత్యేక మొగ్గు చూపించే అప్పగించాలి. వారు ఇతర ముఖ్యమైన పనిలో కూడా నిమగ్నమై ఉండవచ్చును. అయ్యో మీరు సంఖ్యలో కొద్దిమందే! అయినప్పటికీ కూడా మీలో భేద

భావములు దాట బడలేదు! భగవంతుడు క్షమించు గాక అలాంటి విషయం భావి తరములలో ఎన్నడూ పొడసూప కూడదు. నా పరిధిలోని శిష్యులు ఇప్పటికే చెడిపోయారు. నేను చేసిన పొరపాట్లు వెలుగులోనికి వచ్చాయి. నా సహాధ్యాయులకు మరియు శిష్యులకు నేను చూపించిన సానుభూతులు బాగా బదులు తీర్చాయి. ప్రజలు సంఖ్యలో కొద్దిమందే ఉన్ననూ మీరు అందరూ కలిసి మెలిసి ఉండే నిర్వహించలేని మరియు పూర్తి చేయలేని పని ఉండదని నేను హామీ ఇస్తున్నాను. సహాయము అంతేకాక దైవసహాయము మీతో ఉన్నది. దృఢ నిర్ణయమే కావాల్సినది. అదియే చైతన్యమును సృజిస్తుంది. మరియు దివ్య సాయము పనిచేయడం ఆరంభ మవుతుంది. ఎంతయో కార్యనిర్వహణల నుండి తీసి వేయడం జరిగింది. దైవం క్షమించు గాక మిగిలిన వారిలో కూడా మరల తీసి వేయబడడం జరగకుండ గాక! ఒక వ్యక్తి బాధ్యత తో భారము పొంది ఉంటే చిత్రమేమంటే మొదటి వ్యక్తి ఆ బాధ్యత నెరవేర్చునట్లుగా అతనికి ఆ బాధ్యత అప్పగించిన వ్యక్తి కూడా దానిని చూడాలి మరియు ఏదో ఒకటి చేయాలి. ఒక రాజు ఎవరైనా అధికారి యొక్క హక్కులు తీసి వేస్తే అది ఆ అధికారి యొక్క మరియు రాజు యొక్క ఆధిపత్యము మరియు మొత్తం వ్యవస్థ మరియు ఏర్పాటు పతనాన్ని కూడా సూచిస్తుంది. అందుకే ప్రకృతి తాను ఎవరికైతే బాధ్యత ప్రసాదించినదో అతనికి తగు సహాయకులను ఏర్పరచి కార్యము పరిపూర్ణముగా చేయడంలో అపజయ మొందదు. ప్రతి పరిస్థితుల్లోనూ పనికి సంబంధించి అందరి సహకారముతో నిర్వహించబడి మరియు ఏ వ్యక్తి అయితే 'అంతిమ దశ' (Ultimate State - Permanent Base – DHUR) ను పొందాడో అతని సహాయం కోసం అర్థించుట ఉత్తమమని నేను భావిస్తున్నాను. నేను భావి తరముల నా శిష్యరికం వరుసలోని వారికి ఒక గమనికను వదులుతున్నాను. అది పెద్ద అక్షరములతో వ్రాయబడి ప్రముఖముగా చూప బడ్డవలెను.

ఏ వ్యక్తిని కూడా అర్హుడు చేయబడకుండా ఉన్నత దశలకు తేబడ రాదు. ఉన్నత దశలకు తేవలెనని ఏ వ్యక్తిని గూర్చి అనుకున్నట్లయితే మార్గదర్శకుడు మరియు శిష్యుడు కూడా శ్రమకు బద్ధులైఉండాలి!

“రెండే ప్రభావితమైన విధానం విధానములు ఉన్నవి. వ్యక్తి తనకు తాను ఆధ్యాత్మిక మార్గదర్శికి శరణాగతుడు కావాలి. ఎలాగంటే స్నానము చేయించే వారి చేతిలో ఉన్న మరణించిన వ్యక్తి వలె! లేకుంటే వ్యక్తి తనకు తాను శ్రమిస్తూ ఆదేశాలను పాటిస్తూ గురుదేవులు యొక్క ప్రాణాహుతి ద్వారా తనను తాను అర్హత పొందే వానిగా లాభం పొందుటకై తీర్చి దిద్దు కోవాలి. రెండవ రకానికి చెందిన వారు లభ్యమవుతారు. మొదటి విధానము అనుసరించే వారు కూడా కనిపిస్తారు. కానీ చాలా కొద్ది మంది మాత్రమే. నిజం చెప్పాలంటే మొదటి విధానమును సరిగ్గా అనుసరించే వారి విషయంలో చేయడానికి ఏమీ మిగలదు. అయినప్పటికీ అతడు కూడా ఆదేశాలను పాటించడంలో అన్ని పరిస్థితుల్లోనూ బాధ్యుడు గానే ఉంటాడు. మినహాయింపు లేకుండా నియంతృత్వం ఎప్పుడు ప్రభావితం గానే ఉంటుంది. ప్రత్యేకంగా ఆధ్యాత్మికత విషయంలో అలా చెప్పడం లో నా ఉద్దేశ్యం ఏ వ్యక్తికి అయితే దివ్య  ఆదేశములు అవతరిస్తాయో అతడు ఆదేశములకు శిరసావహిచడం విషయం లో ఏవిధమైన మరోమాట లేదు అని చెప్పేది లేదు”

27- 7-1947

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: నిర్దేశము:

(ఈశ్వర సహాయమరియు ఇతరుల శ్రేయస్సుకై)

“భవిష్యత్తులో సంస్థ యొక్క జీవితమునకు నిర్మాతలు ఎవరూ మరియు అందులోనే శ్రద్ధ ముఖ్యముగా కలిగియున్నారో లాంటి వ్యక్తుల పైన మాత్రమే నేను నా పనిని ఆధారపడేట్లు చేయాలని, ప్రపంచంలో నాకు కలిగిన చేదు అనుభవాలు నన్ను ఈ విధంగా దృష్టి సారింప చేశాయి. నా ఆధ్యాత్మిక వంశమంతయు ఒకరిద్దరు మినహా విలువ లేని వారని ఋజువైంది! రామచంద్ర కూడా ఆ గుంపులో చేర్చబడ్డడు. కొన్ని పరిస్థితుల్లో. ఎందుకంటే నేను అపరిమితమైన సానుభూతిని కలిగి ఉండే వాడిని. మరియు నీవు ఆ విషయంలో కూడా ఒక అడుగు ముందుకు వేశావు కనుక !

ప్రపంచపు కాల పరిస్థితులను గణింపగా నీవు చాలా విషయాలు చేశావు. వాటి పరిణామాలు ఇప్పుడు అనుభవించాల్సి వస్తుంది. ఒకరు లేక ఇద్దరు నీతో ఉన్నవారు కూడా వీడ్కోలు చెప్పడం ఆరంభించారు.

ఇద్దరు కాకపోతే ఒక్కరు. సరే నన్ను అప్పటికే ఎన్నో విషయాలను ప్రభావితంగా ఉంచుటలో నిర్ధోధించుట నీ కర్తవ్యమా ? నీవు నన్ను ఆపివేసి ఉండక పోతే పీఠమే తిరగబడి పోయేది. ఏది ఏమైనా నీ నియంత్రణ దానిని జరగకుండా ఆపగలిగింది (సంభవించ కుండా)

"ఏది జరగవలసి ఉన్నదో అది జరుగుతుంది. నీవు చూపించే సానుభూతి అసమంజసమైనది. అది నీకు చెడ్డ పేరు తెచ్చింది. మరియు మొదట నాకు కూడా. ఏది రాసిపెట్టి ఉన్నదో చివరికి మనము అది చేయాల్సి ఉంది. ఒక వ్యక్తి ఎంత ఆలస్యం చేసినా చివరికి ఫలితం అది అయి ఉంటుంది. నిజం చెప్పాలంటే నీవు ప్రకృతి పనిలో జోక్యం చేసుకున్నావు. అది ఏ విధంగాను తగినట్టిది కాదు. అయినప్పటికీ ఉదయం ఇంటి నుండి దూరంగా వెళ్ళి పోయినవాడు సాయంత్రానికి తిరిగి వస్తే అతడు కోల్పోవ బడిన వాడు కాదు. మరియు నా రక్తము ఎలాంటిది అంటే ఒక్క బిందువు నుండి వందలాది మంది ఋషులు మహషులు తయారవుతారు. ఈ బిందువు అనంతమైనది. తనను అవే మాటలు అంటే ఓర్చుకోలేని ఎవరైనా అవే మాటలు నిన్ను అనే ధైర్యం (శక్తి) ఎవరికైనా ఉన్నదా ? ఆ వ్యక్తిని ఆ మాటలు అంటే అతడు భరింప గలడా ? నిజం చెప్పాలంటే నీ సరళత్వమే నన్ను అధికంగా వేధించింది! మొదటిగా మరియు నీ రక్షణకి నేను బాధ్యుడిని అయ్యాను. ఎన్నడూ వ్యక్తం చేయని వ్యవహారాల ద్వారా నీ క్షమా గుణం నా పై ముద్రలు వేసింది. ఏమి జరిగింది ? అతని అదృష్టాన్ని, భవిష్యత్తుని ముద్ర (సీలు) వేసినది. ఫలితాన్ని నీవు చూశావా ? నీవు ఓర్పునే కొనసాగించా వంటే ఎవరైనా తన పూర్తి అస్థిత్వాన్ని నాశనం చేసుకుంటాడు. అది ఇప్పటికే జరిగింది! కానీ ఇంకా నీ సద్భావన నిలచే ఉన్నది!! ఈ విషయం ఎన్నడూ ఉండ రాదు! కానీ సంకల్పము వినియోగించాలి. విజయం ఎప్పుడూ ఈ దారి లోనికి వస్తుంది. ఇది ఎలా సాధ్యం

అవుతుంది ? ఇది అలాంటిది కాదు. ఎందరో పెద్ద గురుదేవులను 'నీ వలే' తనలో లయం చేసుకోగలిగే వారు ఎవరూ భవిష్యత్తులో రాబోవడం లేదు !

నేను ఏమి చెయ్యను ? అయినప్పటికీ నీవు రామచంద్ర ఎప్పుడు ప్రస్తుత స్థితికి చేరడానికి ముందే సర్వమూ ముగించావు! ఈ విషయాన్ని పొందడానికి శారీరక బలహీనత మరింత సహాయం చేసింది. ఉష్ణము మరియు వేడి యువకులకు అవసరం. దీనిని నేను సూర్యుని యొక్క వెచ్చదనం అని పేర్కొన్నాను. దీనిని కూడా నీవు చల్లనిదిగా మార్చి వేశావు. అప్పుడు ఆరోగ్యం ఎలా అభివృద్ధి చెందుతుంది ? లేకుంటే ఎవరైనా అలాంటి సామర్థ్యమున్న వాడు భూమిని తలక్రిందులు చేసి ఉండేవాడు. సరే ఏమి జరిగినదో దానిని మరిచిపో! ఏమి రాబోతోందో దాని విషయంలో జాగ్రత్త తీసుకోండి! ఇప్పుడు చేయవలసిన దేమంటే ఎవరైతే ఈ ఆధ్యాత్మిక శిక్షణా కార్యక్రమమును ఇష్ట పడుతున్నారో  వారు సంస్థ పనిని ప్రథమ కర్తవ్యంగా భావించాలి. కనీసం నీ జీవిత కాలములో అయినా మరియు దానికి అంటి పెట్టుకుని ఉండాలి. నిర్మించుటకు సమయం పడుతుంది. ఎలాగైనా తిరుగుతూ ఉంటే రథం దానంతట అదే ముందుకు కదులుతూ పోతుంది. చక్రాలకు తప్పనిసరిగా ఆయిలు వేయాలి. సందేహం లేదు. మరియు దానికి ఎవరో ఒక వ్యక్తి తప్పక లభ్యమవుతాడు."

<u>గమనిక:</u> ఈ నిర్దేశం అంతా M1 యొక్క పతనస్థితి కి చెందినది.

<u>06-08-1947:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ప్రియమైన R2 రెండవ వృత్తపు పరిపూర్ణత్వమనుస్వీకరించిన ఈ విషయం ధన్యవాదములందచేయవలసినదే. దీనిని గూర్చి ఇప్పటికే సూచన ఇవ్వబడినదిరాత్రి07:05R8లయత్వపు రంగములో  అడుగుపెట్టాడు. అది మరింత కృతజ్ఞతలు అందజేయవలసిన విషయందైవం అతనికి దృఢత్వము ప్రసాదించుగాక మరియు అతడు ముందుకు ఒక్కో మెట్టు ఎక్కుతూ వెళ్ళు గాక తథాస్తు!"

21-10-1947:

**పూజ్యగౌరవనీయమైన గురుదేవులు:**

"సంస్థ యొక్క పరిపాలనా విషయాలను అదుపు చేసేందుకు నేను నీకు అధికారం ఇస్తున్నాను. అనగా ఏఏ వరాలు మరియు శిక్షలు నీవు కోరెదవో మరియు ప్రతిపాదిస్తావో అవి నాకు అవి నాకు సమ్మతం అవుతాయి. ఆధ్యాత్మిక దశలు నా చేత ఇవ్వబడతాయి. వీటిని కూడా నీ యొక్క చిన్న సూచన చే వెనుకకు తీసుకోబడుతాయి. అందరు వ్యక్తులు అదృష్టం నీ చేతుల్లో ఉంటుంది. ఎవరైనా నీ నుండి దూరంగా పడిపోయి అయినా లాభం పొందాలనుకుంటే అది బొత్తిగా సాధ్యము కాదు. నన్ను నేను నీ చేతుల్లోనికి సమర్పించుకున్నాను

25-10-47:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఈ విధమైన గణనీయ తో గౌరవనీయులైన ఋషి పెద్ద ని కనుగొనడం కష్టం. ఆయన తన శరీరమును పునర్నిర్మింప చేసుకున్నాడు. ఆయన తన భావనా శక్తిచే తన అస్థిత్వము లోని అన్ని అణువులను పరిణామం పరిణామం చెందిచాడు.

22-11-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

గానము మరియు అభ్యాసము ద్వారా ప్రేమగా వ్యక్తీకరణ పొందిన మహర్షి నారదుడు అందులో అతడు దైవమును సాధించాడు. ఇది అంతర్వాణి కి కూడా కలుపబడినది మరియు అందులో అతడు తన విలీనం సాధించాడు మరియు తన రంగాన్ని అందులో విస్తృతం చేశారు. కోరికలు వీడ్కోలు చెప్పినవి. చాలాకాలము తీసుకున్నాడు. దీనికి అతని చేరిక మరియు వ్యాపక మంత దశ వరకు అంటే హృదయ ప్రాంతపు అధో దశ కంటే కాస్త ఉన్నతమైన బిందువు. అందువల్ల నీవు అతడు ఈ నిచ్చెనమెట్ల లో బాగా క్రిందుగా ఉన్నవాడని చెప్పినది సరియైనదే. బాగా అనే మాట తీసివేస్తే అప్పుడు వివరణ సరి పోతుంది. అతని చేరిక నిచ్చన యొక్క

అత్యంత దిగువ నున్న మెట్టు కంటే కాస్త పైన ఉన్న మెట్టు లేక అది ఒకటి మరియు రెండవ మెట్టునకు మధ్యన అని నీవు చెప్పవచ్చును

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"ఈ గ్రంథము రాజయోగ ప్రభావము పూజ్య శ్రీ కృష్ణభగనుని చే ధృవీకరింపబడినది. సరిచేయ వలసిన అవసరము లేదు. భాషను సరి చేయించు అవసరానికి తగినట్లుగా"

<u>22 -12 -1947</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

నేను ఇదివరకే అన్ని విషయాలకు హెచ్చరించి ఉన్నాను. సరే ఇప్పటి సంగతి చూడు.

<u>24-12-1947:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

ప్రజలు నన్ను అధిక  సహృదయుడని అనుకుంటారు. ఇది నిజమే కానీ ఎప్పుడు న్యాయము అనేది అవసరమైన క్షణము అవుతుందో అప్పుడు అది నాకు ఏ మాత్రము దగ్గరలో ఉండదు. నీ అనారోగ్య సమయంలో నేను వైద్యుడను అయ్యాను. అది ఒక శిక్ష కూడా. న్యాయం విషయంగా శిక్ష అనేది ఉన్నది. చికిత్స వైద్యుడిగా చేయడమనేది కరుణకు గుర్తు. అది కాదు. ఏది ఏమైనా స్వాభావికత లో నేను కారుణ్యమును కోల్పోయానని అర్థం చేసుకో. నీ సంకల్పం ద్వారా ఏదైతే నీవు కావాలని పేర్చుకున్నావో దానిని తొలగించే అవసరం కోసమైతే అవసరమైనది. నాకు ఒకడే ఉన్నతుడు కావాలి మరియు మిగతా అందరు అతని ఆదేశాలకు బద్ధులై సహాయకులుగా ఉండాలి. ఆ ఒక్క వ్యక్తే ఇతరులు(M1)  తన పై పెత్తనం వహించటం కోసం నిరీక్షిస్తూ నిల్చుంటే  అప్పుడు నా అసలు ప్రయోజనం దెబ్బ తింటుంది. ఈ అలవాటు నిస్సందేహంగా నీకు మంచిని తెచ్చిపెట్టింది. నీవు ప్రతి వారిని నీకంటే ఉన్నతుడిగా భావించావు. అతడు ఆధ్యాత్మికంగా నీకంటే ఎన్నెన్నో దశలు క్రింద గా ఉన్ననూ! ఇది ఏమైనా ఆ సమయంలో అవసరమైనది. కానీ ఇప్పుడు కాదు. పూజ్య స్వామీజీ నిరంతరం నీకు

హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అయినా నీవు వీటిని పాటించుటకు నిస్సహాయంగా ఉండి పోయావు. నేనిప్పటికే నా పూర్వపు అన్ని నిర్దేశాలలోనూ నా ఆధ్యాత్మిక సంతతి అంతయు ఒకరు లేక ఇద్దరు మినహాయించి విలువ లేనిదిగా అయిపోయిందని చెప్పాను.

ప్రజల విశ్వాసం వంక  ఒక్కసారి చూడు. ఎవరినైతే నేను సొంతంగా సమ్మతించానో అతడి పై పెత్తనం చెలాయించాలని కాంక్షిస్తూ ఉన్నారు. నేను కొన్ని ప్రదర్శనలు ఇచ్చాను. ఈ విషయంలో నేను ఎవరికైనా లాభం చేకూర్చ దాము అనుకుంటేనే నీ మనస్సు అటువైపు ఒరగ కుండా ఉండటం సాధ్యపడుతుందా ? నా మనస్సు అదే విధంగా రూపొందుతుంది అని గట్టిగ నమ్ముము. ఆ వ్యక్తి పొంద వలసిన ప్రయోజనం పొందలేదు. ఇది ప్రకృతి నియమాలు విధానము దానికి సంబంధించి అంతయు నిస్సహాయంగా సంభవిస్తుంది. నేను నిజం చెపుతున్నాను. నీ హృదయంలో ఆ నిర్దిష్ట వ్యక్తి (M1) గురించి ప్రేమ బంధము లేకపోయి ఉంటే అప్పుడు ఈ వ్యతిరేకత నాకు చాలా అరుచిగా కూడా ఉండేది. ఈ విషయంలో నా యొక్క ఒక్క ఆదేశము కూడా నీ చేత అనుసరింప బడలేదు. మరియు తప్పులు అన్నియు నీ ఈ క్రియల ప్రవర్తన లో రికార్డులు నమోదు చేయబడినాయి. ఒక ఋషికి ప్రేమ, ఆప్యాయతల విలువ ఏమి ఉంటుంది. ఏదైతే ఆదేశము అయి ఉండునో  అది మాత్రమే ఒక ఋషికి సరియైనది! ఘోరమైన తప్పులు నీవు చేశావు. దాని కోసమే ప్రకృతి నుండి ఆజ్ఞలు జారీ చేయబడ్డాయి. దాని నిర్వహణ 24 గంటలు ఆలస్యం చేసావు! ఇది సరియైన విషయం ఏ మాత్రం కాదు. ఎవరికైతే(M1) ఈ ప్రవర్తన మెలగ బడినదే అతని ధోరణి ఒక్కసారి చూడు. అతడు ఎప్పుడూ తనదే పైచేయిగా అయి ఉండాలని ప్రయత్నించే వాడు. ఆ పెద్దమనిషి అని ఆలోచన ఏమి కలిగి ఉన్నాడంటే రామచంద్ర వారసత్వ ప్రాతినిధ్యం పొంది ఉన్నాడు కనుక అతడు తనకు విధేయుడైన సేవకుడిగా ఉండాలి!! మూలమైన రామచంద్ర ద్వారా తను అలాంటి ఉన్నత దశను స్వీకరించానని ఎన్నడూ M1 ప్రస్తావించనే లేదు! అది అహంకారము కాదా !? ఉన్నతుడిగా ఫోజు కొట్టడం లో అతడు ఎప్పుడూ గురుదేవులు! బాధ్యత వహించిన వ్యక్తియే తప్పుగా తీసుకోబడతాడు.

ప్రకృతికి ఎవ్వరితోనూ బంధ మోహము ఉండదు మరియు అది ఏ వ్యక్తినైనా తన పరికరంలా చేసుకుంటుంది. ఈ సూత్రము ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది. ఈ విషయాలన్నింటికీ నేను నీకు శిక్ష విధించుట అవసరము. నేను ఇది వరకే ప్రస్తావించి ఉన్నాను. నీ పొరపాటు ఎన్నడూ తేలికగా క్షమించబడదు. ఇది విని కూడా ఆ వ్యక్తి M1 ఒళ్లు దగ్గర పెట్టుకుని నీకు శరణాగతుడై ఉంటే అతడు అప్పుడు తన స్థితిని పరిశీలించ గలిగే ఉండేవాడు. అతని విషయంలో నీవు వేగంగా పని చేసిన సంగతిని కూడా అతడు లెక్క చేయలేదు. ఒక పెద్ద మనిషి యొక్క లక్షణం ఇది. దీని గురించి అతనికి విధింపబడినది. అతడు విముక్తిని కోల్పోయాడు. మరియు అది ఎన్నడూ అతని వద్దకు రాదు. ఇప్పుడు ఇక్కడ ఎన్నో విషయాలు ఉన్నవి. వీటిలో కొన్ని క్లుప్తంగా ప్రస్తావించ బడినవి. ఏ వ్యక్తి అయితే నీ ఎడల ప్రేమ, అనుబంధము  ఉంటుందో అతడు అంత మేర నన్ను ప్రేమిస్తున్నాడని తీసుకో!

నీవు అంటే నేను! రేపు నేను నీవు R2 మరియు R6 ఉన్నప్పుడు చర్చించిన విషయంగూర్చి నిర్దేశం ఇస్తాను. అప్పుడు నీవు నీ జీవితాన్ని క్రమబద్ధం చేసుకో. నేను ఇప్పటికే చెప్పియున్నాను మరియు మరల తిరిగి చెపుతున్నాను. నాకు మంచి చెడు అనే తలంపు లేదు. నీవు దానిని తీసుకో ఎందుకంటే నీవు శరీరము అనుభవము కలిగియున్నావు. నేను నీవు ఏమి చెబితే/కోరితే అది చేస్తాను.  నేను ఎంత నష్టము పొందినా నా ప్రమాణము నుండి పైదొలగ లేను. నాకు తేజో మయ లోకమనిన ప్రేమ లేదు. ఎందుకంటే నీవు తప్ప నేను కాదు అచట నివసించేది! నిస్సందేహముగా నేను సహజ మార్గ పూల దోటను ఉల్లాస భరితం గాను మరియు వికసిత కుసుమాల తోనూ చూడాలని ఇష్ట పడుతున్నాను. నీ అనారోగ్య సమయంలో ఎప్పుడు ప్రియ R2 తన భార్య గూర్చి ఏదో చెప్పినప్పుడు నీవు నీ సోదరునకు (R2 కు) తన ఇష్ట మొచ్చిన వారికి ముక్తిని ఇచ్చే శక్తిని ప్రసాదించాలని భావన చేసావు. నేను ఇది ప్రసాదిస్తున్నాను. ఇది ఇప్పుడు అతనిలో నెలపై యున్నది. అయినప్పటికీ ఇది ప్రతీ చోటా ఉపయోగించ రాదు. ఏమైనా అది అతని (R2) మధుర సంకల్పముపై ఆధార పడి యున్నది. నేను అతనికి విధానము చెపుతాను.

25-12-1947:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

తనకు ఎవరైతే సమర్పితుడయ్యాడో పూర్తిగా అతని రక్షణ వహించడం ప్రకృతి ఆరంభిస్తుంది. ఆ 'మహా శక్తి' (ప్రకృతి) నేత్రము ఆ వ్యక్తి పై స్థిర పడటం ఆరంభమౌతుంది. స్విచ్ ఉదాహరణ గా పనిచేస్తుంది. పరంపర ఒక కుదుపు స్వీకరించిన వెంటనే పై నుండి వాణి దిగివస్తుంది. ఈ ప్రేమ స్థాయి గల వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. మరియు ఇది కష్టము కూడా. అందువల్ల మనం గురుదేవుల సహాయమకై ప్రయత్నిస్తాము. మరియు వెనుక వైపుగా కదులుతూ ఈ దశకు చివరికి వస్తాము. కొందరు వ్యక్తులు గురుదేవులపై అసలు ఆధార పడటం అసలు చేయనే చేయరు. వారు తప్పక ఈ లోపం మిగుల్చు కుంటారు.

చివరి సమయం లో అనగా భౌతిక దేహ త్యాగ సమయంలో ఇద్దరూ ఎవరైతే పూర్తిగా ప్రకృతికి శరణాగతులవుతారో మరియు ఎవరైతే గురుదేవుల పై ఆధారపడి ఉంటారో చివర వరకూ ఒకే సమాన దశను చేరెదరు. నేను ఏది ఏమైనా ఇదే దృష్టిలో పెట్టుకున్నాను. అనగా గురుదేవులపై ఆధార పడటం చివరివరకూ. మరియూ నిన్ను కూడా అదియే చెయ్యమని సలహా ఇచ్చాను. ఎప్పుడు సంకల్ప బలము సుషుప్తి నివాసమును నింపుతుందో అప్పుడు ప్రకృతి ప్రవాహము ఆరంభిస్తుంది."

కొన్ని సార్లు సంకల్ప బలము ప్రయోగించినా పనిచేయదు. మరికొన్ని సార్లు కాస్త తట్టితేనే ప్రభావిత మౌతుంది. నిజానికి ఆ ప్రభావ పూరితమైన బిందువు ఏమిటి మరియు అది ఎక్కడ ఉంది అన్న R2 ప్రశ్నకు సమాధానముగా

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఈ బిందువు కనుగొన బడినది. ఈ బిందువు A మరియు B బిందువుల మధ్య దారిలో ఉంటుంది. దానికి బాగా దగ్గర లో సుషుప్తి నివాసం ఉంటుంది. అక్కడ నుండి ఒక లైను

హృదయపు పై సగ భాగము వరకు వెళ్తుంది. ఈ ప్లాను మ్యాపు లో రెండు భాగాలుగా చూప బడింది.

"ఒక పర్షియన్ కవిత ఉన్నది. ఈ సుడిగుండం లో వెయ్యి పడవలు ధ్వంసం అయ్యాయి. ఒక్క చెక్క ముక్క కూడా ఒడ్డు పైన కనిపించలేదు. హిందూ ఋషులు చాలా తరచుగా ఈ బిందువును 'బన్వర్ గుఫ'/సుడి గుండపు గుహ యని పెరెడినారు. వారి ఆలోచన యాత్ర మెదడు లోని ఈ భాగమునకు వెళ్ళినది. మరియు అది సుడి గుండపు గుహ అని ఊహించారు. నిజానికి ఇది దాని ప్రతిబింబము. ప్రియ R2 నేను అర్ధం చేసుకున్నాను ఈ విషయం ఇప్పటికీ పరిష్కరింప బడలేదు. ఒక బిందువును A అనుకుంటే మరియు మరి ఒక బిందువును B అనుకుంటే మరియు దీనికి ఏ విధమైన పరిమితి లేకుంటే అంటే వ్యాపకత; అది అంతము లేకుండా; ఇప్పుడు చెప్పుము ఏది దేనికి ప్రతిబింబము అని పెర్కొనవచ్చునో ???

29-12-1947

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నిన్న రాత్రి నీవు ప్రజలు ఎందుకు తమలోపల తమను తాము దహించుకొని కరిగి పోవటంలేదా యనే సమస్యను గురించి సతమతమైనావు ! ఇది నీ లోపము వల్లనే! నిజానికి అసలైన ఉత్తములు ఈ రోజుల్లో ఆరుదు. మరియు వారు తయారు చేయబడాలి. కొంత మేర జిజ్ఞాసువు సామర్థ్యము మరియ మార్గదర్శకుని స్వంత సంకల్ప బలము కలసి ఉపయోగించాలి. వాంఛా ఫలితమునకై నీ సామర్ధ్యము నిజానికి నీతోనే పరిమితమై ఉండాలి. నీ జీవిత కాలములో అంత మేర శిక్షణను సామర్ధ్యము కలవారిని ఎవ్వరినైనా కనుగోలవని ఆశిస్తున్నావా ?

నా అంచనా ఏమంటేనీ వారసత్వం ప్రతినిధిగా పైకి వచ్చే వ్యక్తికి కూడా బలవంతంగా ఆధ్యాత్మిక శక్తి కూర్చవలసిన అవసరం ఉంటుంది. నీ స్థితి అది ఏమైనా నీవెలా తీసుకున్నను ప్రకృతిచే అభివృద్ధి చేయబడినది, ప్రకృతి ప్రయోజనం కోసమే! నీ పైన ఉన్న పని భారం చిన్న సంభాషణ జరపడానికి కూడా తీరుబడి నివ్వదు. నీలో ఏదైతే కూర్చబడి ఉన్నదో అది నీ జీవిత

కాలము తరువాత ఉపయోగ పడుతుంది. నీ ప్రాణాహుతి అత్యంత సూక్ష్మమైనది. కానీ దానికి విలువ ఇచ్చే వారు ఎవరు ? గాఢ ఆవేదన మరియు కరగడం (గాఢ తపన మరియు అవిశ్రాంతత) అభివృద్ధికి సంకేతం. నీ ప్రాణాహుతి ఈ దశ నుండి అనగా 'అంతిమ సత్యము' నుండి ప్రవహిస్తుంది. నీవు అలాంటి గాఢ బాంధవ్యము అంతిమ సత్యము తో వృద్ధి చేసుకున్నావు. నీకు దాని నుండి క్షణమైనా దూరం కావడం ఇష్టం లేదు. ఇది అలవాటు ఫలితము. నేను నీ పైన కాస్త అదుపు తక్కువ చేసినట్లయితే నీవు ఆధ్యాత్మిక శిక్షణ ఇవ్వడానికి అసమర్థుడివి అయి ఉండేవాడు. ఎందుకంటే ఈ సూక్ష్మతత్వం ఆధ్యాత్మికాభివృద్ధి లో అత్యంత ఉన్నతులకు మినహా మరెవ్వరికీ అనుభూతికి చేరి ఉండేది కాదు. దీని కంటే ప్రయోజనం ఉత్తమముగా మరెన్నడూ ఉండదని హామీగా చెప్పగలను. సందేహం లేదు మరియు ఇది మాత్రమే అంతిమ ప్రయోజనాన్ని నెరవేర్చగలదు. గానీ ప్రియ సోదరా! నీ పై విశ్వాసం ఎవరికి ఉంటుంది ? మరియు దానిని అర్థం చేసుకోగల సామర్థ్యం ఎవరికి ఉంది? నిన్ను అధో బిందువులు/కేంద్రములనుండి ప్రాణాహుతి ప్రసారం చేయమని బలవంతం చేస్తే నీవు పడే కష్టం నాకు భరింపరానిది. అంతే కాక మరొక ఇబ్బంది ఉంది. నేను ఇది ఇదివరకే ప్రకటించినట్లుగా నేను నీలోని సర్వబిందువులలో కణమలలో 'అంతిమం' యొక్క పూర్ణ స్థితిని నింపాను. అది నా కర్తవ్యము కూడా!

అప్పుడు నేను నా భౌతిక రూపంలో ఉన్నాను. నాకు పరిమితులు ఉన్నాయి. ఆ కాలానికి ప్రస్తుత కాలానికి ప్రపంచపు భిన్నత్వము (భూమికి ఆకాశం మధ్య ఉన్న భిన్నత్వము వలె ఉంది.) మరియు అది ఇప్పుడు అస్థిత్వంలో ఉన్నది. నేను నా ప్రియ రామచంద్రకు రాత్రింబగళ్ళు ఎంతయో ప్రాణహుతి ప్రసారం చేశాను. ఈ ప్రస్తుత రూపులో భౌతిక జీవన హద్దులకు అతీతమైన మరియు అదే స్థితి ఇప్పటికీ నిలిచి ఉన్నది. అందుచే అదే ప్రవాహము అత్యవసరమై ఉన్నది. నేను నీలో ఉన్నాను. మరియు నీవు నాలో ఉన్నావు. భేదము లేదు అప్పుడు ఎందుకు నా విషయంలో ఉన్నట్టు అలాంటి ప్రాణాహుతి నీనుండి ప్రవహించడం ఎందుకు తప్పిపోతున్నది ?

అంతరంగిక ఆవేదన అవిశ్రాంత గహనము కరగడం వృద్ధి చెందడానికి ఉత్తమ సాధనాలు. నేను నిన్ను తప్పు పట్టే ననుకో అది ఎలా సాధ్యమవుతుంది ? సరే సాధ్యమైతే సామాన్యంగా హృదయ బిందువు నుండి ప్రసారము చేయుము. వాస్తవం చెప్పాలంటే ఈ బిందువు వద్ద ఏఏ దశలు అనుభూతమౌతాయో నీ ప్రసారములలో అవి అసలైనవి మరియు ప్రభావితమైనవి. కానీ ఏమి చేయగలము ? నీ ప్రాణహుతి కి విలువకట్టే అవగాహన చేసుకోగల వ్యక్తులు లేరు! ఒక వ్యక్తి పూర్తి విశ్వాసంతో నీవద్ద ఒకే ఒక్క ప్రాణాహుతి ప్రసారం తీసుకొనిన అతడు మహామహా ఋషులు అర్హులు తపించినట్టి అలాంటి దశలను పొందుతాడు. అంతేగాక ప్రతి వారు నా ప్రియ రామచంద్ర ప్రవేశపెట్టే ఆ ప్రాణాహుతి ప్రసారమును స్వీకరించడానికి తట్టుకొనే సామర్థ్యము గల అర్హులు కారు. అది నీ ఆధ్యాత్మిక హోదా వారు అలా తట్టుకోగలిగేట్లు చేస్తుంది. నీవు అంత మేర చల్లగా వృద్ధి చెందావు!

<u>02-01-1948:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

నీ చేత అభివృద్ధి చేయబడిన నీతి శాస్త్రములు హృదయం ఆత్మల ద్వారా పరిశీలించబడిన ప్రతి సమస్యను పరిష్కరింప సామర్థ్యము కలది. కొన్ని చిన్నవైన సామాన్య విషయాలు ఇంకా మిగిలే ఉంటాయి. నీకు మరియు నీ ఆధ్యాత్మిక సంస్థకు చెందిన సోదరులకు సంబంధించినవి అగుటచే నీకై నీవు వాటిని చెప్పలేనివి చాలా విషయాలు ఉంటాయి. ఏది ఏమైనా సంస్కృతి ప్రతి చోటను అవసరమే దానికి నీకై నీవు కొన్ని విషయాలను స్థిరపరచి ఎవరికైనా అప్పగిస్తే అతడే ప్రజలకు ఆయా కాలములలో చెబుతూ ఉంటాడు. ఇది పూర్తిగా మాష్టరు ఎడల గౌరవానికి సంబంధితమైన ఆధారపడి ఉంటాయి. ప్రతి వారు మార్చకుండా, ఒకే ఆసనంలో కూర్చుని ఉండాలి. అతడు తన మాష్టరు ముందుగానే లేక పూజనీయులైన పెద్దవారి ముందుగానే కూర్చుని ఉన్నప్పుడు ప్రత్యేకించి సత్సంగ సమయంలో ప్రతి వారు ప్రతి వారు ఏమి ఆజ్ఞ ఉంటుందా అని శ్రద్ధగా నిరీక్షింపవలెను. మరొక అవశ్యకమైన విషయమేమంటే వ్యక్తి సహచర శిష్యులను సరిగ్గా తన సోదరుల వలే భావించి వారితో అలాగే మెలగవలెను.

సహచర తోటి సోదరులు నిరాశలో ఉన్నప్పుడు నిజాయితీతో కూడిన ప్రయత్నము చేయాలి. మాష్టరుకు చేయడానికి ఏదైతో తగినదిగా ఉంటుందో అలాగే తోటి సోదరులకు సేవ చేసే విషయంలోనూ ఉండాలి. సాధ్యమైనంతవరకు విచారముగా ఉండరాదు. విచార సందర్భం ఇంకా ఉండే ఉన్నట్లయితే అది అలా ఉండటం దైవము లేక గురు సంకల్ప ప్రవాహముగా స్వీకరించి ఓర్పు కృతజ్ఞతలతో భరించాలి. ఇది ఊరటను కలిగిస్తుది. దైవ దూషణ సంభాషణ వినుట నష్ట భరితం. ఏదైనా సమావేశంలో అలాంటి సంభాషణలో జరుగుతూ ఉంటే ఏవైతే నిజంగా వినతగనివో అప్పుడు వ్యక్తి ఆ సమావేశానికి దూరంగా వెళ్ళి పోవడం మంచిది. గౌరవ నీయుడైన మార్గదర్శకునిగా ప్రతి వారి ఎడల సమదృష్టి అవసరం. కృపా వర్షము ఒకరు మరొకరు అని భేదము లేకుండా కొనసాగ వలెను. ఆయన బాధలు తనపైన వేసుకుని ప్రతివారికి ఆధ్యాత్మిక ప్రాపంచిక మార్గము రెండింటి లోనూ సేవ చేయాలి. ఈ విషయంలో సంస్థ సోదరులు ఒకరికి మరొకరు ఏమి చేయవలెనో అదియే గురుదేవులకు కూడా వర్తిస్తుంది. మరో మాటల్లో చెప్పాలంటే గురుదేవుల తను సంస్థ సోదరుల కంటే ఏ విషయంలోనూ గొప్పవాడినని తనకు తాను భావింపరాదు. ఎవరైతే మార్గదర్శకుడో అది నిజమైన అర్థంలో ఈ ప్రత్యేక దశలోనే ఉంటాడు. ఎవరైనా వ్యక్తి ఉత్తమ లేక మంచి సూత్రమునకు వచ్చి యుంటే అది తక్షణమే మార్గదర్శి యొక్క దృష్టికి తీసుకు రావలెను. ప్రేమ మాత్రమే సర్వమును పరిపూర్ణతకు తెస్తుంది. ఇది తనకు తానే నిర్వహింప బడేందుకు పైకి వచ్చునట్లుగా సంభవిస్తుంది. అందరూ ఈ సూత్రము ద్వారా అల్లిక చేయబడాలి పూలదండ లోని దారము వలె"

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***: కొంత ఆగి మరల నిర్దేశము కొనసాగిస్తూ:

"నేను 18.09.1944 న ప్రస్తావించినది మరియు 1948 లో భండారా సమయములో ఫతేఘడ్ వద్ద సూచించిన ధ్యానము... ఒక సవరణ సవరణతో తప్పనిసరిగా నిత్య అభ్యాసముగా ప్రవేశ పెట్టబడి వలెనని నేను కాంక్షిస్తున్నాను. ధ్యానము ఈ భావనతో ఉండాలి "దివ్య ప్రేమ అభివృద్ధి చెందుతున్నది మరియు విశ్వాసము మాష్టరు యొక్క మధ్యవర్తిత్వము ద్వారా సంస్థ సోదరుల యందు మరియు నా హృదయము యందు పెంపొందు తున్నది. అది

నిజముగా సాధింపబడినది అనే ధృఢ భావనతో ధ్యానము ముగింపు బడాలి. ఈ జ్ఞానము ప్రతి ఒక్కరి చేత నూ సరిగ్గా రాత్రి 9 గంటలకు ఎవరు ఎక్కడ ఆ సమయములో ఉంటారో అక్కడే అభ్యసించాలి"

**<u>గమనిక:</u>** ఈ సవరణ I2 సూచనవలన ప్రవేశపెట్టబడినది. లాలాజీ సాహెబు భావన కూడా అదియే ! అనగా ఈ విధానమునకు 'వారసత్వ ప్రతినిధి' కేంద్రముగా ఉండాలి.

అంతర్వాణి ఇంకనూ కొనసాగిస్తూ ఇలా అన్నారు. నేను ఇది చాలా ముఖ్యమైనదిగా భావిస్తున్నాను. ఇది పంపుకు రక్షిత ద్వారం వంటిది. ఇందులో అసంఖ్యాకమైన ప్రయోజనములు ఉన్నాయి. ఆధ్యాత్మిక మరియు నైతికమైన రెండునూ. ప్రజలు దీనిని అవశ్యమైన సాధనగా స్వీకరించాలి. ఒక లోపము ఉన్నది. ప్రతివారు బద్ధకముతో ఉంటున్నారు. ప్రేమ ఉన్నది సందేహము లేదు. కానీ బద్ధకము ఏ పనీ చేయనీయడము లేదు.

ఎంత పెద్ద జబ్బు!

<u>13-01-1948:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

"నా సోదర గాంధీ గూర్చి ఏమి చెప్పాలి ? మత రహితుడు అనేది బహుశా తగిన వ్యక్తీకకరణ. ఎన్నడైనా వ్యాపారస్తులు పరిపాలకులుగా మంచి చేశారా ? గాంధీజీ ప్రతిపాదించే ధోరణి ప్రకృతికి సమ్మతమైతే భగవాన్ శ్రీ కృష్ణుని అవతారము ఎన్నడైనా ఉండేదా ?

అతడికి గాంధీకి ప్రకృతి యొక్క సంకల్పం గురించి ఎరుక లేదు. అలాగే దైవ సంకల్పం సాఫల్యమును ఆపగలిగే శక్తి లేదు. అంతటి అరాచకం చూసిన తరువాత కూడా అతడి కనులు తెరువబడలేదు. అలాంటి క్రూరత్వము మరియు హింసాత్మక చర్యలు చూసిన తరువాత ప్రతి హృదయం ఉరకలెత్తుతుంది. ఇది నేను ఏ ప్రత్యేక ప్రయోజనం తోనూ చెప్పడం లేదు. ఏది ఏమైనా సాంఘిక సూత్రముల పై దృష్టిని పెట్టుము. అది నిన్ను గాంధి ఎంతవరకు సమంజసమో తెలియజేస్తుంది. నా ఉద్దేశ్యము శతృత్వము అని కాదు. అది ఎవ్వరికీ

ఉండరాదు. కానీ ఈ అతి ఘోర హింసను ఆపవలసిన కర్తవ్యము అతనిది. అవతలి పక్షము వారిని నిశ్చబ్దులను చేయుటకై అతడు బలాన్ని ప్రదర్శించాల్సి ఉన్నది. అది ప్రకృతి సంకల్పమును వృద్ధి చేయుటకు కారణ భూతమై ఉండేది కూడా. సరే అతడు ఏమి చేయాలను కుంటాడు చేయనిమ్ము అతడిని. నీవు ఆజ్ఞలో ఎలా ఉన్నా సరిగ్గా దానికి సమన్వయంగా చేయము. గాంధీజీకి హిందూ సంఘమును అదుపు చేయగలిగే శక్తి లేదు. అతని పద్ధతులు కూడా ఆ గమ్యం వైపు దృష్టి పెట్టేవి కాదు. ఈ విషయంలో సర్వశక్తివంతమైన ప్రకృతియే ప్రభావితమైనది. సంకల్పము లేకుండా ఏదీ సంభవము కాదు, వ్యక్తి తన అంగములతో ఎంత కృషి చేసినా సరే !"

05-02-1948:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"గాంధీజీ ఆత్మ ఉరికే తిరుగుతూ ఉన్నది. అది పైకి వెళ్దామని చూస్తున్నది. కాని వెళ్ళ లేక పోవుతున్నది. అది ముక్తిని పొందినదా ? ఏ మాత్రమూ లేదు. అతడికి వ్యామోహము ఉన్నది. అది ఎవరి ఎడల అయినా అవ్వనీ ! కుటుంబ సభ్యులు లేక సామాన్య ప్రజలైనా సరే ! ఈ విషయం లో ఒక స్థాయి లో ఉంటారు. ఎంత మందో సంస్కర్తలు ఉన్నారు. వారందరూ ముక్తిని పొందారా !? ఏ మాత్రమూ లేదు. ఈ విషయము చాలా తేలిక. అంటే సంస్కర్తగా అవ్వటం. పుస్తకాలు చదువు. బాగా తగినంతగా పఠించు. విషయాలు గ్రహించు. మరియు ఒక లైనులో పనిని ఆరంభించు. ప్రభావితమైన వక్తృత్వము ఉంటే ప్రజలు నమ్మడం ఆరంభము అవుతుంది. ఏదైనా దుర్మార్గము గూర్చి అయినా అనుభవ పూర్వకమైనవి ఉంటే దానిలో కూడా నీవు విశ్వాశ పాత్రులను చూడగల్గుతావు. గాంధిజీ విషయంలో ఏమి జరిగినది ? సందేహం లేదు. అతడు స్వాతంత్ర సౌరభాన్ని భారత దేశంలో సర్వత్రా వ్యాపింప చేసాడు. ప్రజలు ఆయనను అనుసరించడానికై వచ్చారు. మరియు ఫలితం ఉన్నది. కాలం ద్వారానో లేక దివ్యాదేశం ద్వారానో ! ఎట్లా జరిగినా పేరు ఆయనకు వెళ్ళినది. నీవు మూడు సంవత్సరముల క్రిందట ఢిల్లీ వద్ద ఏమి చేసావో దానిని చేయ గలిగే శక్తి ఆయనకు ఉందా ? సరే స్వాతంత్రము

సాధింపబడినది. కాని ఎవరికీ తెలుసు ఇంకా ఏమి సంభవింప బోతున్నదో ? ఇంకా ఏమి మిగిలి ఉన్నదో ఎవరికీ ఏ విధమైన ఊహ కూడా లేదు. ఇహ అక్కడ స్వాతంత్రం ప్రసాదింప బడటం అనేది మిగిలిన విషయం. ఏరులు పారతాయి. నా ఉద్దేశ్యము మానవులు నరుక్కోవడం కాదు. కొన్ని శక్తులు మాయ మవుతాయి. అంతరిస్తాయి. ప్రభుత్వము తన దారిని మార్చు కోవాలి. మీ ప్రజలకు మరల విధులు అప్పగింప బడతాయి. భూమి ఇంకా రక్త దాహముతో ఉన్నది. ఏమి జరుగ బోతున్నదో చూస్తూ ఉండు. పాకిస్తాన్ తన పగడను ఎత్తుతుంది. తన శక్తిని బలపర్చుకోవడానికి మరియు సామ్రాజ్యం చేజిక్కించుకోవడానికి పూర్తిగా రాత్రింబగల్లూ ఏర్పాట్లు పాకిస్తాన్ లో జరుగుతున్నాయి. అరేబియా, పర్షియా మరియు అలాంటి దేశాలు తగిన శక్తి వంతంగా ఉండి ఉంటే - అదియే జరిగి ఉండి ఉండేది."

08-02-48

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"పూజించే స్వామి వివేకానంద జీ నీగురించి చాలా రహస్యాలు బయటపెట్టారు. నా ప్రస్తావన నీ ప్రశంసల గురించి కాదు. సంఘటనల గురించి ఎవరికైనా ఏదైనా గ్రహించే హక్కు ఉంది. ప్రజలు అవతార్ స్థితి గురించి ఒక భావనను కలిగి ఉంటారు. వారి హృదయాలను దగ్గరగా కూర్చోవడం మరియు అతని నుండి ప్రసారం పొందడం ద్వారా, ఒక వ్యక్తి పాపాల నుండి విముక్తి పొందగలడు.రాముడు మరియు శ్రీకృష్ణుడి అవతారం విషయంలో ఖచ్చితంగా ఈ విషయం ఉంది. నిస్సందేహంగా వారి దగ్గరికి చేరుకున్నారు, నిస్సందేహంగా బాధల సాగరాన్ని దాటారు. ఇది ఏమైనప్పటికీ అలాగే కొనసాగుతుంది; మరియు ఈ విషయం ప్రతి అవతారానికి అనుబంధంగా ఉంటుంది. అయితే, ఇది విముక్తిని ఇవ్వడానికి ఒక హాస్యము కాదు; అది వేరే వ్యవహారం!ఈ విషయం కేవలం తన చేతుల్లోనే జరుగుతుందని ఎవరైనా గర్విస్తారా?నిజం చెప్పాలంటే, ఎవరినైనా దాటేలా చేయడం - సరైన పదం లేకపోవడం వల్ల నేనేం చెప్పను - పాఠశాలలో ఉద్యోగం. -అబ్బాయి ! నిజమైన మనిషి అతడే నిజమైన అర్థంలో ఎవరినైనా విముక్తి చేస్తాడు! ఒక వేళ మూసివేసిన తర్వాత పంపినట్లయితే, చుట్టబడిన  చుట్ట (రీకాయిలింగ్)

ప్రక్రియ పూర్తయినప్పుడు తీరిగి యధాస్థితికి రావాలి. అసలు విషయం, చెప్పాలంటే, విముక్తి! నేను చెప్పాలా చేయగలిగిన వ్యక్తి ఎవరైనా ఉన్నారా! అవును, ప్రకృతి దీన్ని (వాయిద్యం) ఎవరి చేతిలో ఉంచిందో వారు ఒకరు ఉన్నారు: ఒకరు మాత్రమే అలా ఉంటారు! నేను ఇంకా ఒక విషయం చెప్పాలి, ఏమైనప్పటికీ: ఒకరిని బాధలకుగురి కాకుండా (లేదా ఆనందించకుండా) ముద్రల నుండి విముక్తి కల్పించడం కూడా ప్రకృతి ధర్మానికి విరుద్ధం! ఈ సామర్థ్యం (శక్తి) ఉండగలిగే వ్యక్తులు ఉన్నారు; కానీ ముద్రల నిర్మూలనకు సంబంధించి వారికి నైపుణ్యం లేదు. అలాగని వారు మౌనం వహించారు! ఈ విషయంలో ప్రకృతి నిజంగా మిమ్మల్ని పూర్తి స్థాయిలో ఉంచింది: ఇది మీకు రెండు రకాల నైపుణ్యాలను ప్రసాదించింది. అయితే, నీవు ఈ విధనం చాలా అరుదుగా ఉపయోగించాలని నీకు నా సలహాతెలుసుకుంటారు మరియు అర్థం చేసుకుంటారు? అటువంటి సామర్థ్యం (గ్రహణశక్తి) ఎవరికి ఉంది? అయ్యో,! సరే, అయ్యో, ఈ స్థితిని అర్థం చేసుకోవడానికి ఎవరూ ఉండరు! నీవు ఈ వస్తువును నీహృదయంలో మోస్తూ వెళ్లిపోతారు. ఎవరైనా (కనీసం ఒక్కరైనా) నీ నుండి ఈ రహస్యాన్ని అవకాశం మేరకు తీసుకోవచ్చు. నేను నిర్మాణం చేసాను; కానీ ఒకటి మాత్రమే సాధ్యమవుతుంది. నా జీవిత లక్ష్యం ఇది మాత్రమే! నేను అలాంటి "శూన్య స్థతి" వ్యక్తిని సృష్టించగలనని దేవుడు ఇప్పుడే నిరూపించాడు! సోదరుడు, అటువంటి వ్యక్తికి, ఈ పదం మాత్రమే సముచితమైనది: సరిపోయేంత ఇతర పదం అందుబాటులో లేదు. అందరూ అలాగే ఉండేందుకు ప్రయత్నించాలి! నా (ఆధ్యాత్మిక) సంతానం అలా రావాలి, ఆమేన్!

ఒక మహాత్ముని కొరకు అనగా గొప్ప ఆత్మ కొరకు "ఏమిలేని" అనే ఇటువంటి పదము వాడబడినదని తరచుగా జనులు ఉలిక్కి పడవచ్చును. నా భాషా పదజాలములో మహాత్ముని కొరకై ఇంతకంటే మంచి పదం దొరకదు. దీని అర్థం " మహాత్మా " అని అర్థం! " (అత్యంత గ్రేట్ సోల్). ఇది అతని అర్హత మాత్రమే! ఈ గమనికలు చాలా గోప్యంగా (పెరుగుతూ) ఉంటాయి, ఎవరైనా వీటిని ఎగతాళి చేయవచ్చు మరియు అన్నింటినీ ఇలా తీసుకోండి. స్వయంగా (రామ చంద్ర) చెప్పిన ప్రశంసలు! నేను ఈ విషయాలను అటువంటి సమూహములో పరిమితం చేయాలనుకుంటున్నాను, దాని నుండి ప్రజలు పాఠాలు నేర్చుకోగలరు.

*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:

పూజ్య స్వామిజీ నీ గురించి చాలా రహస్యములు వెల్లడి చేసారు. నా ప్రస్తావన నీ పొగడ్త కోసం కాదు. సంఘటనల గూర్చి ఏ విషయాన్నైనా అవగాహన చేసుకునే హక్కు ఎవరికైనా ఉంది. ప్రజలు అవతార పురుషుని దశ గురించి తమ హృదయాల్లో కొన్ని స్థిర అభిప్రాయాలు కలిగి ఉన్నారు. అవి ఏమనగా ఆయన దగ్గర కూర్చొని ప్రాణాహుతిని స్వీకరిస్తే వ్యక్తి తన పాపాలను పోగొట్టుకొని ముక్తిని పొందుతాడని. ఈ విషయం తప్పక ఉన్నది - అవతార పురుషులైన శ్రీ రామ చంద్ర ప్రభువు మరియు శ్రీ కృష్ణ భగవానుల విషయంలో ! ఎవరైతే వారికి సన్నిహితంగా చేరారో వారు దు:ఖ సాగరమును నిస్సందేహముగా దాటారు. ఏమైనా ఇది అలాగే కొన సాగుతుంది. ఈ విషయం ప్రతి అవతార పురుషునికీ అంటి పెట్టుకొనియే ఉంటుంది. అయినప్పటికీ ముక్తిని ప్రసాదించడం తమాషా కాదు. అది వేరే వ్యవహారం ! ఎవరైనా ఇది తన చేతుల్లో ఉన్నదని గర్వమును అనుభూతి చెంద గలడా ? నిజం చెప్పాలంటే ఎవరైనా దు:ఖ సాగరము నుండి దాటించడం - ఏమి చెప్పాలి నేను తగిన పదము లభ్యము కానందున ? పాటసాల బాలుని పని యని ! "నిజార్థములో ఎవరినైనా విముక్తిని కలిగించే మనిషే అసలైన మానవుడు !" ఎవరైనా చుట్టబడి పంప బడితే తిరిగి చుట్లు విడి వడటం పూర్తి అయిన తరువాత వెనక్కి వస్తే లాభము ఏమిటి ? అసలైన విషయం చెప్పాలంటే అది ముక్తి మాత్రమే!

*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:

"ప్రియమైన సోదరా, ఒక వ్యక్తిలో ఈ విషయాలు రావచ్చు, అతను ఒక విషయం తప్ప కోరిక లేనివాడు; మరియు అతని ప్రతి ప్రయత్నమూ ఆ విధంగానే చేయబడుతుంది! (పాజ్) దీనికి సమాధానం ప్రశ్న ఇలా ఉంటుంది: నీవు ఆ విధంగా చేసినా అంటే ముద్రలను నిర్మూలించినా, నీవు దేనికీ దోషిగా ఉండలేరు. ముద్రల నిర్మూలన నీ సామర్థ్యానికి మాత్రమే ఉంది. అయితే, నా సలహా కేవలం నేను పైన నిర్దేశించినది, అంటే సామర్థ్యం (శక్తి) ఉన్నప్పటికీ దానిని ఉపయోగించకూడదని. నీకు అనుజ్ఞ ఉంటే ఎప్పుడూ వేనుకంజవేయకు! ఎవరైతే ఈ విషయాలను వీలైనంతవరకు తీసుకొనేటటువంటివాడు లభించుగాక!."

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

మన ప్రభువు పూజ్య శ్రీ లాలాజీ సాహెబు ఉద్దేశం ఏమిటంటే ఒక వ్యక్తి చంద్రుడిని చేరాలనుకుంటే సూర్యుని చేరడానికి ప్రయత్నించాలి. నీ చిలిపి చేష్టలు తెలివి తక్కువ అలవాట్లు మాను ఈ విషయంలో నీ పూజ్య గురుదేవులను అనుసరింపుము. నొప్పి ఆమ్లం ఎక్కువ అగుట కడుపులో ఒక లోపం. అయినా దానికన్నా నీకు నీవే ఆటంకము ఏర్పరచుకుంటావు. మరెవరైనా ఇది అనుసరిస్తామని నాకు భయంగా ఉంది. సామాన్య ప్రవృత్తి ఎలాంటిదంటే ఏది అనవసరమో దాంట్లో ప్రవేశిస్తారు. దానిని ఎవరికైనా గురుదేవులకు గానీ లేక ఆయన స్థానంలో ఉన్న మరెవరికైనా అంకితం ఈయుము. ఇతరులు అనుసరించేట్లుగా మంచి ఉపమానముగా తయారుకమ్ము. ఈ విషయంలో ప్రపంచములో నీ కన్నా ఉత్తములైన వారు చాలామంది ఉన్నారు. ఆయన తన కాలంలో మొట్ట మొదటి ఋషి. ఆయన గూర్చి నీవు రాజ యోగ ప్రభావంలో చెప్పి ఉన్నావు. ఆయన 'అంతిమం' లో ఈదు లాడుతున్నారు. ఆయన తనకు తానే నిన్ను చూడటానికి వచ్చారు. ఆయన గొప్ప ఋషి! నిస్సందేహంగా మేమంతా ఆయనను గౌరవిస్తాము!!

20-3-1948

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ప్రపంచ స్థితి దిగజారిపోవుచున్నది. నాకెంత పని చేయవలసి వచ్చినదనగా బహుశా ఎప్పుడూ (ఇలా) చేసియుండలేదు. హాజరు కాని దినములు ఎన్ని వున్నవనగా, ఇంతకు ముందెన్నడూ ఇలా ఉండలేదు. వినాశనపు సూచనలు నెమ్మది నెమ్మదిగా అయినప్పటికీ, అగుపించడము ఆరంభమైనవి. రష్యా తన శక్తి సామర్థ్యాన్ని తీవ్రతరము గావించుకొని కూర్చొనియుంది. అమెరికా ధనగర్వంతో మత్తెక్కి యున్నది. చిన్న రాజ్యాలకు ఆపద యుంది. మరియు ప్రణాళికలు కూడా సిద్ధం చేయబడుచున్నవి. గందరగోళంగా యుంది. బ్రిటన్ పశ్చాత్తాపపడుచున్నది .

31-3-1948

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నేను మంచి ఆధ్యాత్మిక స్థితిలో 12 మందిని కనుగొన్నందుకు సంతోషిస్తున్నాను; కానీ ఢిల్లీ (గమ్యం) ఇంకా చాలా దూరంలో ఉంది. కొంత దిగ్బంధనం, అలసత్వం అని చెప్పండి. దానిని అతను (రామ చంద్ర) ఇష్టానుసారం తొలగిస్తాడు. ఎవరూ చేయలేరు. నా జీవిత కాలమంతా నా రహస్యాన్ని కనుక్కోండి, అతను (నేను) సౌమ్యుడైన మంచి మనిషి.. ఆశావహులు (అభ్యాసీలు) నాపై ప్రేమ కలిగి ఉన్నప్పటికీ, నా గురించి ఖచ్చితమైన ఆలోచనను పొందలేకపోయారు. ఇక్కడ కూడా (నీ విషయంలో) నేను అదే విషయాన్ని (పరిస్థితులు) కనుగొన్నాను.ఇది నిజంగా చెప్పబడింది: ప్రపంచం సారాన్ని చూడదు: వారికి కళ్ళు లేవు! నా ఆశీర్వాదాలు నీకు ఎల్లప్పుడూ ఉంటాయి. సంస్థ అభివృద్ధి చెందుతుంది: నీవు నీ జీవిత కాలంలోనే నెరవేర్పును చూసినట్లయితే మంచిది, వ్యక్తులలో అలసత్వం విచిత్రమైన మార్గాల్లో అభివృద్ధి చెందుతుంది, ప్రజలు తమకు అప్పగించిన పనిని (విధిని) మరచిపోతారు, నేను ఎంత నిర్దేశించాలనుకుంటున్నానో ఎవరికి తెలుసు నీవు నిర్దేశించినది, ఏదైనా సాధారణం నీవు భయంకరమైన భారంలో ఉన్నావు: నాతో పాటు నీ స్వంత ఇంటిపై కూడా! ఈ ప్రయోజనం కోసం 12 మందిని విడిచిపెట్టడం సాధ్యం కాదా? అంటే పుస్తకాలు మరియు దానికి సంబంధించిన ఏర్పాట్లు (నిర్వహణ) ప్రచురణ H3 కూడా సహాయం చేయాలి (సహాయం). సెలవులు సమీపిస్తున్నాయి : నాకు ఆంగ్ల పుస్తకం (రాజయోగ ప్రభావం) గురించి ఆలోచన (ఆందోళన) ఉంది. ఇవి పాతబడిపోయినప్పుడు విషయాలు ప్రచురించబడితే! ఇంత నోమరితనం నేను ఎక్కడా చూడలేదు!"

2-4-1948

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

భక్తి మరియు జ్ఞానం గురించి ఎంతటి శ్రేష్ఠమైన ప్రశ్న. ఒకవేళ ఎవరైనా ఒక వ్యక్తి ముత్యాల అన్వేషణలో సముద్రంలోనికి దిగినచో, అతనికి ఎటువంటి పరిస్థితి ఎదురగుననగా,

ఏ ముత్యపు చిప్పను చూచినా శంఖునే పొందగలడు, అయినప్పటికి దాని నుండే ముత్యములు లభించును. అతని స్థితి ఏమైయుండును. ఎంత నిరాశ చెందుననగా, అతను ఈ ఆచరణ (ముత్యముల కొరకు వేట)నే వదలివేయు అవకాశమున్నది మరియు అతనికి ముత్యములను పొందే భాగ్యమే ఎప్పుడూ లేకుండ పోవచ్చును. జ్ఞానమే స్వచ్ఛమైనది. మలినంతో నిండియున్న విషయము యొక్క ఆకర్షణ మాలిన్యముతో నిండియున్న విషయముతో యుండును మరియు శుద్ధమైన దాని యొక్క ఆకర్షణ శుద్ధమైన దానితో యుండును.ఎప్పుడైతే ఖాళీ ఉండునో, అప్పుడు వాయువు వ్యాప్తి చెందుటకు స్థలము లభించును. ఒకవేళ ఎవరికైనా మొదటి నుండియే ఆ రుచిహీనమైన విషయముపై ఉంచినచో, ఎక్కడైతే ఖాళీ కలదో మరియు అచ్చట ముత్యములు తయారుచేయబడే విషయము తప్పనిసరిగా యున్నదో, అతని కాంక్ష (ఆకర్షణ) ఎంతవరకు ఉండగలదు. జ్ఞానం ఎటువంటి విషయమనగా, దాని వ్యాకోచ మరియు సంకోచములచే ముత్యములు తయారగును, లేక ఎలా చెప్పవచ్చుననగా ముత్యములను వాస్తవ స్థితికి తీసుకువెళ్ళినచో ఆ వస్తువు ఏదైతే దాని యొక్క యదార్ధమో, అదియే తయారగును. దానంత కదే ఏర్పడు భక్తిని దాని యొక్క యదార్ధస్థితికి తెచ్చినచో అది జ్ఞానము కాగలదు, మరియు సోదరా, ఇంకా తెలియజేయనా? విజ్ఞానమును దాని యొక్క అసలు స్థితికి తీసుకొని వెళ్ళినచో, దేనినైతే అన్వేషించు చుండెదమో అదే విషయము మిగిలి యుండును. ఉద్దేశ్యమేమనగా వాస్తవంగా, యదార్ధస్థితిని పరికిస్తూ మరియు దాని ఎట్టెదుట నిలిచినపుడు, జ్ఞానం మరియు భక్తి యదార్ధము కాజాలదు. ఆ విషయము (గమ్యం) వీటి కంటే కూడా ఆవల ఉండగలదు. కాని భక్తి ద్వారా పయనించినచో జ్ఞానం పొందబడును. మరియు జ్ఞానము, దాని అసలు స్థితికి వచ్చినచో, ఏదైతే యదార్ధమే కేవలము యదార్ధమై ఉన్నదో, కేవలము అదే లభించగలదు. ఒకవేళ మనం మొదటనే జ్ఞానమును చేకొనినచో, భక్తి నుండి దూరమగుదుము. ఒకవేళ మనం భక్తిని చేకొనినచో, జ్ఞానము నుండి దూరం కాము. ఈ రెండు విషయాలు జిజ్ఞాసువు (అమర సేవకుని) కొరకు అత్యవసరమైనవి, కాని ఈ రకమైన సేవకుడు భక్తిని చేపడుతాడు మరియు అతనికి చివరలో జ్ఞానం ప్రసాదించ బడుతుంది. భక్తిని చేపట్టడము సేవకుడి యొక్క చిహ్నము, జ్ఞానము

ప్రసాదించడము భగవంతుని యొక్క చిహ్నము కాగలదు. ఒక విషయమును మనము చేపట్టితిమి. రెండవ విషయము బహుమానంగా స్వతహాగా సంక్రమించినది. ఎప్పుడైతే మనం దీనిలోనికి వచ్చి చేరితిమో, అప్పుడే దానికి చేరువైతిమి. ఆ విషయము దాని యొక్క ఇంకా ముందుకు వెళ్ళినచో, యదార్ధము కేవలము సారమై యుంది. యదార్ధమే మిగిలి యుండెను. నా ఉద్దేశ మేమనగా భక్తిని చేకొనవలయును. జ్ఞానాన్ని స్వీకరించడములో కూడ ఎలాంటి హాని లేదు. కాని సోదరా, ఈ మార్గము కుంటిది కాగలదు.

<u>4-4-1948</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"అందరికీ అత్యున్నతమైన ఆధ్యాత్మిక శిక్షణ ఇవ్వాలని నేను ఇష్టపడతాను; కానీ ప్రజలు ప్రాపంచిక చిక్కులను వదిలించుకోరు. సందేహం లేదు, నేను నేనే, కాని అభ్యాసీ యొక్క శ్రద్ధ ఈ (ఈశ్వరుని) వైపు మళ్ళవలయునుగా! ఒకవేళ వదలలేకున్నచో, కనీసము వాటి నుండి ముఖం త్రిప్పుటకైనా మనస్సు కోరుకొనవలయును. ఏదో కొంత చేయవలయును. ఎంత సులభమైన విషయము. కష్టముల నుండి దృష్టిని దూరం కావించవలయును మరియు తన బంధాన్ని ఇటు (భగవంతుని) వైపు మళ్ళించవలయును. ఇంత కంటే సులభమైన పద్ధతి ఎచ్చట కూడా లభించదు. ఇచ్చట బాధ్యత గురువుపై ఆధారపడియుంది. శిష్యుడు స్వేచ్ఛగా ఉండును. కేవలము దృఢవిశ్వాసము యొక్క లోపం యుంచరాదు, మరియు అతని (గురువు)తో చివరివరకు అంటి పెట్టుకుని యుండవలయును. ప్రతి పనిలో అతడు (గురువు) చేర్చబడియున్నట్లుగా భావించవలయును. మరియు ఆజ్ఞా పాలనను చేస్తున్నట్లు భావించవలయును. తనంతకు తాను కేవలమాతనిపై వదలి వేయు ప్రయత్నము చేయవలయును. తమకు ధనం అవసరమైనప్పుడు జనులు ధనవంతుడైన వ్యక్తితో స్నేహమునకై ప్రయత్నము చేయుదురు. అతన్ని సంతోషంగా ఉంచుటకు అన్ని రకాల ప్రయత్నాలు అవలంబించుదురు మరియు ఎప్పుడైతే (అతను) సంతోషించునో అతనికి అత్యంతోన్నత సేవలు చేయుటకు జనులు సిద్ధంగా యుందురు; ఎందుకనగా తనతో (అతని)

సహవాస సంబంధము (పరిచయము) ఎప్పుడైనా ఏ రీతిగా వృద్ధిచెందగలదనగా, ప్రతి అవసరమైన విషయము పూర్తికాబడుతూ యుండగలదు. ఈ ఉద్దేశ్యము కొరకై ఏ రీతిలో ఇతరుల కొరకై జాగురూకతతో పనిని నిర్వర్తించెదరో చెప్పండి. భగవంతుని విషయంగా కూడ ఒకవేళ ఎవరేని ఇలా చేసినచో మరియు అతనిని సంతోషపరచగలిగినచో, ఏమి ధనికుని వద్దలేని ఆ భగవత్ కృప దిగి రాకుండ యుండడమనునది సంభవమవగలదా?,

7-4-1948

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"దక్షిణ భారతదేశంలో ఎవరైనా ఈ క్రమశిక్షణ (వ్యవస్థ)ని ప్రతిపాదించి, విస్తరించగలిగితే, నేను ఆ వ్యక్తిని విముక్తి చేస్తానని నేను వాగ్దానం చేస్తాను. ఈజిప్టును స్వాధీనం చేసుకోవాలి. అది చాలా పురాతనమైన ప్రదేశం; మరియు అది పైకి రావాలి. . మీ (మృదువైన) ఆరోగ్యం చాలా నిస్సహాయతకు సంబంధించిన విషయం!"

13-4-1948

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నేను ఇంతకంటే మెరుగైన పద్ధతిని ఎప్పుడూ చూడలేదు. ఇది నిజంగా మహిళలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది."

29-5-1948

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఏ మానవుడూ కష్టాల (దుఃఖాల) నుండి తప్పించుకోలేడు: ఇది ప్రతి ఒక్కరికీ ఎక్కువ లేదా తక్కువ. ఇది మానవ లక్షణం: భగవంతుని నుండి ఏ ఆరాధకుడూ మినహాయించబడిలేడు. ఏమైనప్పటికీ, ఎంచుకున్న పెద్దల (ఋషుల) హృదయం, ప్రశాంతంగా యుండగలవు: ఇది సాధారణంగా మానవులకు మరియు ప్రత్యేకంగా ప్రసాదించిన వారికి మధ్య "ప్రత్యేకమైన లక్షణం"గా ఉంటుంది. ఇబ్బందులను భరించండి. ఒక లోపం

ఖచ్చితంగా ఉంది: ఒక మనుష్యుని (జ్ఞాని = మనిషి) యొక్క హృదయ వేదన ప్రభావము కలిగించకుండ యుండదు., (ప్రాపంచిక) కష్టాల నుండి (మరియు విపత్తుల నుండి) విముక్తి కోసం ప్రజలు చాలా తరచుగా అరణ్యాలకు దారి తీస్తారు. మన సంస్థలో, ఇవి కేవలం కఠోర సాధన తపస్సులు గృహములోనే కూర్చొనుము మరియు సహించుము. నీ ఇంటిలో నీ హృదయాన్ని వాస్తవమైన రీతిలో కొనుగోలు చేయువారు ఎవరూ లేకుండిరి. . నిన్ను ఎవరు చూచినప్పటికి, అన్యుడుగానే భావించారు: ఇది (నీ) ఇంటి యొక్క స్థితి. అందరూ అదుపు తప్పుచున్నారు. విచిత్రం ఏమనగా ఏ మాతృమూర్తి ఒడిలో నీవు పెరిగితివో, ఆమె నిన్ను ఇంతవరకు అర్థం చేసుకోలేకపోయింది. ఎవరి చేతిలోనైతే ఈ ప్రపంచము మరియు పరలోకము కూడా కలదో, అటువంటి సంతానము మహోన్నత భాగ్యముతోనే లభిస్తుంది. ఈ కష్టాలు ఏవైతే యున్నవో అవి అందరికి ఉన్నవి. ఏ యోగి కూడా వీటి నుండి విముక్తుడై లేడు.

<u>8-6-1948</u>

" ***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

M2 M1ప్రతినిధిగా ఆదేశము వ్రాయించుచున్న సమయంలో, అందులో ఒక వాక్యం “ఒకవేళ జీవించియున్నచో" అనే విధంగా యుండినది, కాని అది వ్రాయడంలో విస్మరించబడినది. ఇది తప్పనిసరి నీ రక్షణ కొరకు అని కాదు. ఆ తప్పుకు నీవు బాధ్యునివి. నీ గురువు నీవు ఏది చెప్పుదువో, అదే చేయుదురని, లేక ఏది మెరుగైనదని ఆలోచించెదవో, దానినే చేయుదురని నీకు తెలియును. అంటే, ఆ లేఖను ఎందుకు రూపొందించారు: సందేహం లేదు, M2 సామర్థ్యం కలిగి ఉన్నాడు. M1 ఆ సమయంలో నీ సరళత్వము (నిరాడంబరత)ను ఉపయోగించుకొని నిన్నణగత్రొక్కుచుండెను. నీవతన్ని తృప్తి పరచుటకై ఎన్నో చేసితివి. అందువల్లనే తప్పులు పరిణమించినవి. ఇది పొరపాటు ఈ తప్పు యొక్క వివరణ అదే, ఇది నిజంగా మానవత్వం!"

15-6-1948

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

"విమర్శల కారణంగా నా హృదయం వేడెక్కింది ఎక్కడా అభ్యాసం చేయకుండా నేర్చుకున్న వ్యక్తి గౌరవాన్ని పొందుతాడు. M1 చేసిన విమర్శలకు నేను ఇప్పుడు సమాధానం ఇస్తున్నాను.

అతను తన (ఆధ్యాత్మిక) స్థితి యొక్క అత్యల్ప పరిమితికి రావచ్చు. ఇదే స్థితిలో, ఆ విషయం ఉనికిలో ఉంది దీన్ని వివరించడం కష్టం. ఇది ఎటువంటి విషయమనగా, అది ప్రతి వ్యక్తి యొక్క వంతులోనికి రాదు. ఈ విషయంలో ప్రత్యేక వ్యక్తిత్వం మాత్రమే పరిపూర్ణంగా ఉంటుంది. ఇది ఎటువంటి విషయమనగా, అది ప్రతి వ్యక్తి యొక్క వంతులోనికి రాదు. ఎవరైతే ప్రత్యేకమైన వ్యక్తిత్వమై యుందురో, వారే దీనిలో సంపూర్ణులగుదురు. దీనిలో పరిపూర్ణులైన వారినెవరిని నేను చూడలేదు. ఏదో కొంత లోపమునే గావించితిని. ఒకవేళ ఆ విధంగా అయినచో ఇంకా చేయవలసినదేమియు మిగిలియుండదు. మరియు అతడు ఆ శక్తులకు యోగ్యుడు కాగలడు, అది జీవన్ముక్తి కొరకై తప్పనిసరియైన ఉపకరణము. మంచిది, ఈ విషయాలు దూరమందున్నవి. ఇదంత భగవంతునిపై ఆధారపడియుంది. అతను ఎవరికి కావాలనుకొనునో వారికి ఈ దాన సంపత్తిని బహుకరించగలడు. తప్పనిసరిగా మనకు ఉండ వలసిన కర్తవ్యమేమనగా మనము ఈ స్థితి వరకు చేరుటకై ప్రయత్నించ వలయును. ఎంతవరకు సఫలీకృతులము కాగల్గెదమో, అంత శ్రేష్ఠము. దీని కొరకు చాలా పరిష్కారములున్నవి. కాని నీవు అతనికి (మదన్ మోహన్లాల్) తెలిపిన పరిష్కారమే ప్రభావ వంతమైనది, అనగా ఒకరు ఇంకొకరికి వినమ్రముగా సమర్పించుకొనడం లేదా లోబడి యుండడం. జనులు దీనిని నిర్వహించుటకై అలవాటు నవలంబించ వలయును మరియు గృహం నుండే దీనిని మొదలిడ వలయును. ఉత్సాహము హృదయంలో ఉండవలయును మరియు ప్రతి పని నిర్వహించు చుండవలయును. అప్పుడు ప్రేమ ఏ విధంగా జనించదో చూడండి. ప్రతి వ్యక్తికి ఇదే ఉపదేశించ వలయును. ఈ అనుభూతి సరియైనది, ఏమనగా ప్రకృతి

సర్వశక్తివంతమైన స్థితి కలిగియుంటూ కూడా తనంతకు తాను వినమ్రముగా సమర్పించుకొని యున్నది. ఒకవేళ దీని ప్రకృతిలో తీవ్రత యుండినచో, జనులకు, దీని ద్వారా జీవితమును గడిపి, ఎక్కడికి చేరవలయునో, అక్కడి వరకు చేరుటకు ఈ రీతిగా శక్తి యుండెడిది కాదు.

21-6-1948

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*** (ప్రకృతి లేదా అసాధారణమైన వాస్తవికత అంటే మాయ నుండి ఒక పనిని ఎలా తీసుకోవచ్చు అనే ప్రశ్నకు సమాధానంగా):

మనం మొదట మాయ ఏమిటని అర్థము చేసుకోవలయును. ఎవరైతే దానిని (మూలమును) ఏ కనులతోనైతే చూచియుండెనో, ఆ కనులతోనే మాయచూడబడగలదు. ఒకవేళ మనం మూలమును గుర్తించినచో, మాయను అర్థము చేసికొనుటకేమియు మిగిలి యుండదు. లేక ఒకవేళ మనం మూలంతో సంబంధం జోడించుకున్నా కూడా మాయ ఒక వేరైన విషయముగా కనిపించనారంభించును. దాని తదనంతరముండే స్థితి వాస్తవంగా మాయ. ఈ వలలోనే మన లాలన పోషణ జరిగినది మరియు దీని ద్వారానే పయనిస్తూ మన మనుగడ సాగించబడును. ఒకవేళ మనం వాస్తవికతలో మన సంకోచమును పూర్తిగా చేయగలిగినచో, మనం ఈ స్థితి (వాస్తవికత) లోనికి చేరినట్లగును మరియు ఇది స్థిరపడిపోవును అనగా ఈ విషయము(మాయ) మన అనుభవంలోనికి రాదు. ఇప్పుడు ఈ విషయము మన అనుభవంలోనికి రాకుండుటకు కారణం మన దృష్టి ఇప్పుడు దీనిపై కేంద్రీకరించబడినది. విషయము అనుభవంలోకి రాకపోవడం యొక్క అర్థమేమనగా మనం ఆ స్థితి కంటే ఉన్నత స్థితియందున్నట్లగును. ఇప్పుడు మనమున్న స్థితి తప్ప ఇంకే స్థితి మన దృష్టిలోనికి రాదు. ఇప్పుడు ఆ ముసుగు (మాయ)పై మన ఆధిపత్యమున్నట్లగును. ఆ స్థానములో తగినంతగా స్థిరపడినందున, ఆధిపత్యము చేయు శక్తి మనలో తగినంత వృద్ధిగాంచినది. మూలం యొక్క ప్రకంపనల ఫలితమే మాయ యొక్క ఆరంభము అది వివిధమైన చమత్కారములను ప్రదర్శించినది. అధిపతి ఎవరు? దేనికారణంగా ఆ విషయము ప్రకటితమైనది. ఇప్పుడు నీకు ఏదైతే అధిపతిగా తెలుపబడినదో, దానితోనే దగ్గరి బంధం ఏర్పడినది. దాని ప్రకంపనలను

గైకొని, అది మన ద్వారానే కలుగుచున్నదని, నీవు నీ అంచనాలను వేయుచున్నావు. ఇప్పుడు నీవు దానిపై అధికారమును చేయుచున్నావు. ఏదైతే విస్తరించబడియున్నదో అందు నీ ఆటుపోటు స్వయంగా పనిచేయుచున్నది. అనగా నీలో ఏ విధంగా ప్రకంపనలు జనించుచున్నాయో, అదేవిధముగా తీవ్రతను నీవు మాయ యొక్క పరిధిలో కల్గించుచున్నావు. ఇంకొక విధంగా తెలిపినచో నీవు మాయ నుండి పనితీసుకొనుచున్నావు.

28-06-1948:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"ఋషి యొక్క  లక్షణాలుగా నీవు వివరించినవి సరియైనవి. కానీ వీటిని అవగాహన చేసుకొనే వారు ఎవరు లేరు. నేను ఈ విషయాన్ని చాలా ఇష్ట పడ్డాను. ఈ లక్షణపు ముద్ర నిజమైన దృష్టితో చూస్తే మోజస్ ప్రభువు దృశ్యము దృష్టి లోనికి వస్తుంది. ఈ మొత్తం నేను వివరించినది ఎలాగంటే ఏ వ్యక్తి యొక్క సూక్ష్మ శరీరాన్ని దృష్టిలో పెట్టుకుని అప్పుడు ఆ వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక దర్శనం అంచనా వేయడం. ఈ లక్షణము చిహ్నం ప్రతివారి చేతను ఉపయోగించ బడవచ్చు ను."

"నేను ప్రస్తావించబడిన నిర్దేశము నేను నీ దర్శన మాత్రమే గణన చేసి చెప్పినది C2 కు చెప్పుము. అప్పుడ ప్పుడు K7 యొక్క సూక్ష్మ దేహమును గమనించమని అతనికి మనస్సులోనికి ఆసక్తి చొచ్చుకొని పోయే అవకాశమున్నది. అయినప్పటికీ సోదర C2 ఏమీ చేయడం ఎవరైనా వ్యక్తి యొక్క సూక్ష్మ శరీరమునకు కేంద్రీకృతమైనప్పుడు ఏ దశ అయితే ప్రసరింప బడుతుందో అదియే ఆ వ్యక్తి యొక్క దశయైఉన్నది. ఆ విషయానికి నేను చాలా విషయాలు ప్రస్తావించి ఉన్నాను మరింత చెప్పాల్సిన అవసరం ఉన్నట్టు అనిపించలేదు నీవు అవగాహన చేసుకోగలిగితే నన్ను అడుగ వచ్చును. మరియు లేకుంటే నీవు ఇప్పటికే ఉపయోగించిన నైపుణ్యత లకు సంబంధించి స్పష్టీకరణ ప్రయత్నించ వచ్చు. నేను నీ యొక్క అభీష్టమునకే వదలి వేస్తున్నాను."

“యోగి మరియు కవి అయిన తులసీదాసు తో అంతర్వాణి ఉన్నట్లు ఊహలతో కుస్తీ పడే C2 ను ఉద్దేశించి ***అంతర్వాణి ఈ పిచ్చి స్వయంగా తెచ్చిపెట్టుకున్నది***. మరియు మనస్సును పాడుచేసుకునే అలవాటు ఫలితము. అనగా ఆ వైపుగా మనసును కేంద్రీకరించి ఆవరించే అలవాటును చేయడం. నీవు ఇప్పటికే C2 చెప్పిన విధానమే దీనిని పోగొడుతుంది. C2 నీవు రామచంద్ర ఈ విధానములు తనకు తానే మనస్సులో తయారు చేస్తున్నాడని అనుకోకు. ఈ పద్ధతులు అన్నీ నావే. ప్రేమ మంచి ప్రభావము కలిగి ఉంటుంది. మనస్సుపై మరియు అది కూడా ఒక పద్ధతిగా వాడవచ్చును. మరొక విధానం ఏమిటంటే వ్యక్తి తన ఆస్థిత్వమును ప్రియ రామచంద్రది గా తలంచి మరియు ఇది హత్తుకుని పోయేటట్లుగా ఉండాలి. మరొక పద్ధతి కూడా ఉంది తన మనస్సును ప్రియ రామచంద్ర మనస్సు అని ఊహించుకోవాలి. ఇది తేలిక సూత్రములు. అవి బోధింప బడినవి మరియు ప్రస్తుత కాలములో ఇవి అభ్యసించవచ్చు లేక పోతే ఇంకా చాలా ధ్యానములు మరియు పద్ధతులు ఉన్నవి. ఈ పిచ్చి వదిలించు కోవడానికి కానీ అవి చాలా కష్టమైనవి.”

16- 9- 1948:

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

“బ్రహ్మరంధ్రము ఒక బిందువు మరియు ఇది ప్రవక్తల(Naabi) విషయంలో తెరవబడి జాగృతమవుతుంది. ఎప్పుడు ఉన్నత లోకాలకు ప్రవేశించాల్సిన అవసరము కలుగుతుందో అది ఈ బిందువు ద్వారానే ప్రభావిత మవుతుంది. ఈ స్థితి ప్రతి చిల్లర వ్యక్తుల లోనికి చొప్పించ బడేది కాదు. మరియు దాని అర్థము ఇదియే అంతము అని కూడా కాదు. అక్కడి నుండి ముందుకు చాలా ఉన్నది! ఒకే సమయములో ప్రపంచము మొత్తములో ఒక్కరికి మాత్రమే ఇతర లోకాల లోనికి ప్రవేశించే సామర్థ్యము ఉంటుంది. నేను రంధ్రము అని పేర్కొన్నాను. ఎందుకంటే ఒక వ్యక్తి నాకు ఈ బిందువును ఇలాగున సూచించాడు

“ఇప్పటికీ ఎవరూ కపాల క్రియ తత్వము గూర్చి దృష్టి పెట్టలేదు. హిందువులు శవాన్ని దహనం చేసేటప్పుడు కపాలము నడినెత్తిన పెద్ద కర్రతో పగిలేటట్లు కొట్టడం గూర్చి. ఆది

ఆలోచనలకు పరిమితి ఉన్నది, మెదడులో ఏమున్నది దానిని భౌతిక దేహము నుండి విడదీయడమే ఉత్తమము. సూక్ష్మ సారములో ఒక ఆకర్షణ శక్తి ఉన్నది. అందుకే శిరస్సు పై భాగం పగులగొట్టుటకు ఏది మిగిలి ఉన్నదో అది సూక్ష్మ సారమనకు అంటి పెట్టుకొని వ్యక్తి తనతో మొత్తంగా తీసుకు వెళ్ళతాడని చెప్ప వచ్చును. ఇది ఏదైతే సూక్ష్మత మిగిలి ఉన్నదో అది. అది ఎవరి బ్రహ్మాండము తమ భౌతిక దేహము నుండి విడదీయ బడినదో వారితో వెళ్ళిపోతుంది."

31-10-1948;

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:***

" గురుదేవులు M1ని తిరస్కరించారు మరియు అతనిని అవిధేయ సంతానం అని ప్రకటించారు.

31-10-48 న లాలాజీ చెప్పిన నిర్దేశాన్ని శ్రీ బాబుజీ వ్రాయక పోవటమే నేడు వెంటనే వ్రాసుకోమని స్వామి వివేకానందకు మరల ఆ నిర్దేశాన్ని చెబుతున్నారు.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

M1 ను తిరస్కరించారు మరియు అతడిని అవిధేయులైన సంతానముగా ప్రకటించారు. నీవు ఈ విషయములో ఏమీ పశ్చాత్తాపం చెందవలసి అవసరం లేదు. M1 రెండింతల ప్రమాదము తెచ్చుకున్నాడు తనకు మరియు తన మనవడు K4 నకు. అతడు నీకు ఏమీ కాని చేయలేక పోయాడు. ఏదో కాస్త హృదయంలో బలహీనత మినహా మరేమీ లేదు. అతనికి నష్ట పరిహారం ఏమీ ఇచ్చేది లేదు. అతడిని ప్రవాహము ఎక్కడినుండి వస్తున్నదో అన్వేషణ చేయమని మరియు తన బంధము ఎక్కడ ఉన్నదో వెతకనిమ్ము. నా సంతానము ఇంకా మిగిలే ఉన్నది. ఇప్పుడు నీ ద్వారా సరే ! శ్రీ కృష్ణ భగవానుని కుటుంబములో ఒకే ఒక్క అనగా ఆయన మనవడు 'అనిరుద్ధుడు' పట్టపురాణి రుక్మిణి కుమారుడైన ప్రద్యుమ్నుడి కొడుకు మిగిలాడు. అతడే వంశ వృక్షమును పెంపొందించాడు. అది ఇప్పటికీ ఉన్నది. మీరందరూ రామచంద్రుని కొద్ది మంది శిష్యులు నా సంతానం మరియు. ఈ సంస్థ ఎంతగా ప్రకాశిస్తుందంటే

ప్రజలు దీనిని గమనిస్తారు. శరదృతువు యొక్క వినాశన గాలులు ఏవీ కూడా దానిని కదల్చ లేవు.

M1 S. వద్ద ప్రాతినిధ్యం గురించి సందేహాలను వ్యక్తం చేసింది, S1 స్థానంలో అతను మోసం లేదా మోసం చేయబడ్డడని భాధపడుతున్నడని చెప్పాడు).

31-10-1948న డిక్టేషన్ 12 ద్వారా నమోదు చేయబడింది మరియు రహస్య పుస్తకంలో నమోదు చేయబడింది.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"సోదర కాస్త అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు. ప్రజలు జాగృతమై మరియు విశ్వాసము కలిగి ఉంటే ఆశ్చర్యముతో హతాశులవుతారు"

06-11-1948:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ప్రకృతి సూత్రాలు ఎలా రూపొందించ బడినవి అన్న ప్రశ్నకు జవాబుగా పూజ్య గురుదేవుల అంతర్వాణి:

"మనసుకు ఎంత చక్కని భావన కలిగినది అది చాలా తేలిక అయింది. కానీ ప్రజల దృష్టి ఎన్నడూ అటువైపు మరలదు. మొత్తము ప్రపంచానికి తెలుసు ప్రపంచానికి ఒక ఆది ఉన్నది అని. అందుచే ప్రతి దానికి ఒక ఆరంభ బిందువు ఉంటుంది. ఒకవేళ ఆరంభ విధానమే పరిపూర్ణత పొందిన దనుకో. అప్పుడు ఏమి సంభవిస్తుంది. స్పందన. అది దాని లక్షణము మరియు అది సూత్రము అని పేర్కొనరాదు. అందుచే స్పందన ఆరంభమైనది సరే. ప్రపంచాలు ఉనికి లోనికి రావడం నిర్మితమైనది ఎవరికోసం ? అందులో ఉండే నివాసులకు. వారు వచ్చారు మరియు ఇతరులు కూడా. మొదట వచ్చిన వాడు నీవే అనుకో మరియు ఇతరులందరూ ఆ తర్వాత వచ్చారని కొత్తగా వచ్చేవాడు ఆశ్చర్యపోతారని సోదరా నీవు ఒప్పుకుంటావు. ఒక ఆటవికుడు విమానాన్ని చూడగానే ఆశ్చర్యము పొందుతాడు. మనము ఈ ఆశ్చర్యాన్ని ఒక

స్పందన లేక చైతన్యపు నిశ్శబ్దపు దశ అని పేర్కొనమా లేమా ? లేక మరో విధంగా చెబితే ఈ ఆశ్చర్యమే స్పందనకు తల్లిగా వచ్చినది. అందుకే మొదటగా వచ్చిన వాడు తాను ఎక్కడి నుండి వచ్చాం అని ఆశ్చర్యపోయాడు. మరో మాటల్లో చెప్పాలంటే అతడు ఆధ్వర్యములో ఆనందాన్ని అనుభూతి చెందాడు మరియు భావించడం మొదలు పెట్టాడు. ఆశ్చర్యము తన అంతిమ దశకు వచ్చే వరకూ ఆలోచన ఆశ్చర్యముతో పాటు కలిసి ఉంటుంది. అంతిమదశలో పూజా భరితమైన సేవను అర్పించే మేరకు ప్రకటితము ఆరంభ మవుతుంది జరిగినది ఇప్పుడు ఇది. జరిగినది ఆశ్చర్య దశలో వెల్లడి కావడం పరుండిన వ్యక్తి తన జీవిత అవసరాలకు ఆతురత చెందాడు. మరియు అతని సంబంధము ఆ ప్రాంతమునకు కలుపబడినది. అతని దశ యొక్క సందేశము చిట్ట చివరి హద్దుకు చేరడం ఆరంభమైనదని చెప్పవచ్చును. నీవు అప్పటికే నీలో బలమును తెచ్చావు. అంతేకాక నీవు నీ పవిత్ర రూపములో వచ్చావు. ఇప్పుడు మన దృష్టిలో ఉన్నట్టే వ్యామోహము అప్పటికి ఇంకా లేదు. నీతో ఉన్న ఇది పవిత్రమైనది మాత్రమే! అందువలన సోదరా ఈ పనికే ఎక్కువ సమయం వినియోగం కాలేదు. అందుకే నీ ఆలోచనల్లో ఏదైతే ఉన్నదో అది ఆ పొలిమేరను చేరినది. దానిని మొలకెత్తడం మరియు పోషించడం చేసింది. అలా ఆ పవిత్రమైన ఆకృతులు మరియు రూపములు ఉనికి లోనికి వచ్చాయి జీవనానికి అవసరాలకు ముఖ్యమైనది మరియు చాలా ఉందని అక్కడ ఉన్నది అని గట్టిగా చెప్పినట్లయితే అది తప్పు అవుతుంది. అది పవిత్ర అసలు ధనం నుండి అసలు ఆకృతులుగా విధాన నిర్వహణకై ప్రారంభమైనవి మరియు ఫలితమే ఉనికి లోనికి రావడంగా రూపొందడం పెరిగినది. ఇప్పుడు పవిత్రత రువాత వచ్చేది ఏమిటో అది నీవు సృష్టించగలవు. ఎందువల్లనంటే పవిత్రత తరువాత ఉన్నది నీ ఉనికియే ! ఒకవేళ ఎవరైనా ఈ ఆకృతులు మరియు రూపములు పవిత్రత తనకు తానే తెచ్చినది అని నొక్కి చెప్తే సోదరా ఎప్పుడు అందులో రెండవది చేర్చబడి లేదో ఎక్కడ మరియు ఎలా ఈ మూడో విషయం ఉత్పన్నమవుతుంది అని బదులిస్తే అది తప్పు అవుతుందా! పవిత్రత నుండి పవిత్రత మాత్రమే వస్తుంది! మరియు 'తత్' తర్వాత ఏదైతే వచ్చినదో దాని నుండి బయటకు ఉధ్భవించేది 'తత్' నుండి ఏ దైతే వచ్చినదో ఆ దశయే వస్తుంది. సరే నండి ! అవసరాలకు ప్రయోజనం ఇప్పుడు సుస్పష్ట మైనది. నీవే వీటిని ఆశ్చర్య

కోణములో సృష్టించావు. ఈ జ్ఞానమే ఆ బలమునకు వచ్చినది. అందుకే అవి ఇలా మధ్యవర్తి ద్వారానే పనిచేయాలి. మాటల్లో నీవు ఒక పీఠాన్ని నిర్మించావు. దానిపైన ఇక నుండి ప్రకృతి బలాలు పని చేయడం జరుగుతుంది. అవసరాలకు ఎలాంటి ఆహారమును పెట్టారంటే ప్రకృతి శక్తి కేంద్రీ కృతమైనట్లు చేశారు. నీవు ఒక ప్రవాహం ప్రవహించేట్లు చేశావు. దాని నుండి ఉనికి తప్పక వచ్చి తీరాలి. విశాల దృష్టి తో చెప్పాలంటే ఇది విశ్వవ్యాపక మైనది మరియు దీని ద్వారా అలాంటి చాలా వ్యవస్థలు ఉద్భవించి ఆయా ఆయా కాలములలోఆ వస్తువులను సరఫరా చేసేందుకు శక్తి మరియు బలాలు పనిచేయడం ఆరంభమైనది. ఆ విధంగా ఒక ఉపరితలం స్థిరపడినది మరియు ప్రతిదీ దానిద్వారా మిణుకు మిణుకు మనడం మొదలైనది. మరియు కార్య నిర్వహణ జరగడం ఆరంభమైనదని చెప్పవచ్చును. ఇప్పుడు అక్కడ ఏమి ఉన్నది ? నీవు ప్రతి వస్తువుకు ఒక ఆత్మ ఉండేట్లు ఏర్పాటు చేశావు. దాని వలన అన్ని విషయాల్లోనూ శక్తి వృద్ధి చెందుతూ ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే నీవు ఒక పరిమితి స్థిర పరిచావు. దానికి అతీతంగా ఈ ప్రకృతి శక్తులు పోజాలవు. మరియు ఇవి వాటి కార్య నిర్వహణకు కేంద్రము అయినది. మరో విధంగా చెప్పాలంటే ఈ విషయమై ఈ శక్తులలో ఎలాంటి వేళ్ళు ఊనిందంటే ఆయా కాలములలో అవి కార్య నిర్వహణ చేయుటకు సిద్ధముగా ఉంచినవి. ఇదియే మరొక రకంగా చెప్పాలంటే ఆ ప్రకృతి శక్తులు నిస్సహాయంగా పని చేసి తీరాల్సిందే లేక వ్యవస్థలు నిర్వహించడంలో నిమగ్నమై పోయినవి. మరియు ఆ పని చేయకుండా ఉండలేవు. నీవు నీకు నీ స్వంతంగా పంపిన వస్తువు తీసివేయు వరకు అవి కార్య నిమగ్నమవడం అనేది ఇప్పుడు వాటికి సూత్రము అయినది. ఇప్పుడు ఈ విషయం నీకై నీది అయినది. మరియు ఒక సోదర భావం స్థిర పడినది. ఆనందము మరియు క్రీడలలో జోక్యము మొదలైనది మరియు నీ చర్యలు ఇప్పుడు వివిధ నిర్మాణములు గా ప్రారంభమైనవి. నీవు ప్రతి పాత్రను నటిస్తూ ప్రతి ముసుగును ఉపయోగిస్తూ నీ నీపై ప్రతి రంగును వేసుకుంటున్నావు. ఇప్పుడు ప్రతి విషయం నేలలో లోతుగా వ్రేళ్ళు ఊనింది. ప్రతి రంగు రకరకాలుగా లోపని చేస్తున్నది. ప్రతి కర్మము దాని భిన్నత్వ విధానమును నెలకొల్పినది. మరియు ప్రతి మార్గము దాని కదే రూపొందుతున్నది. అందులో మొక్కలు మొలకెత్తి రావడం మొదలయ్యింది. మరియు గడ్డి

కూడా పెరుగుతున్నది. హేమంత, వసంత ఋతువులు కూడా రావడం జరిగింది. వాటితో పాటు వివిధ స్థాయిలు ఏర్పడటం మొదలైనది. కానీ మొట్ట మొదట నీచేత నెలకొల్పబడిన ఆ ఒక్క శక్తికి ఈ శక్తి ఉప శక్తియే ! ఇప్పుడు సోదరా వ్యవహారాలన్నీ సంభవించడం మొదలైనది. నీవు ఒక నగ్న సత్యం గూర్చి ఎరుకలో ఉన్నావు ఎలాగైనా. అదేమంటే మనలోనే ఒకరు అవసరం కోసం ఇవన్నీ ఏర్పాటు చేశారు అని. ఇప్పుడు ఈ వ్యవహారాలు వివిధ స్థాయిల క్రింద సంభవించినట్టివి. ఏదైనా ఒక పరికరం యొక్క అదుపులో ఉండాలి. ఇప్పుడు అదుపులో ఉంచే పరికరం గూర్చి ఆందోళన నెలకొన్నది. ఎవరికీ నీలోనే ఒకరికి. ఆ సమయానికి మీరు ఎక్కువ మంది అయ్యారు. ఇప్పుడు ఆలోచన వచ్చినది ఏమంటే ఈ విషయాలు ఇలా నిరంతరం పెరుగుతూ పోతుంటే మరొక ఆనంద క్రీడా ఆకృతి దాలుస్తుంది అదియే ఏడుపు కూడా. అందుచే సోదరా ఎప్పుడు ఇవి సంభవించినదో వ్యతిరేక రూపాలు, కానీ పైకి రావడం మొదలైంది. ఆనందంతో పాటు దుఃఖం ఇవి రెండూ సంభవించడం ఆరంభమైనది. రెండు రంగుల కలయిక చేయ మూడవ రంగు ఉత్పత్తి అవ్వడం ఇప్పుడు ఆరంభమైనది. మరియు ఇవి అన్నీ కలిసి కలగలిసి ఒక గుట్ట ఆకృతి అనుసరించినది. ఒక్క భగవంతునికే తెలుసు అలాంటి గుట్టలు ఎన్ని రూపొందినవో అని. పరిశీలకుడు ఆశ్చర్యం పొందాడు! ఎవరికి తెలుసు ఈ ప్రపంచములో చాలా గుట్టలు అలాంటివి వస్తాయి అని ? ఈ ప్రపంచం ఇలాంటి వాటితో నిండి పోవుట సాధ్యమే. ఎప్పుడు గడ్డి తగినంత పొడుగ్గా క్రమంగా పెరిగినది దానిలో కొంత గడ్డి ఆకృతిలో రూపొందినది మరియు మరికొంత ఇంకొక రూపము. కొన్ని రకాలలో ఒక పదునైన అంచు వృద్ధి చెందినది. ఎంత మేర అంటే ఎవరి బట్టలైనా దానికే ముక్కలు ముక్కలై పోయేంతగా! మరియు కొంతమందికి ఒళ్ళు గాయ పడినవి.  దానివలన తోటమాలి ఆందోళన చెందాడు. తగినంత కత్తిరింపులు లేకపోతే ప్రతి సందర్శకుని కీ అసౌకర్యంగా ఉంటుంది అని అందుచే తోటమాలి కొత్త కొడవలి ఉపయోగించడం మొదలు పెట్టాడు. కష్టాల యొక్క మూలము ఎంతగా తొలగింప బడినదంటే తోటల్లో అడవిలా పెరిగిందంతా క్షాళన చేయ బడినది. అయినప్పటికీ అది మరలా వచ్చినది పైకి. అందుచే ఆలోచన వచ్చినదే ఇప్పుడది దెబ్బలు వేళ్ళతో సహా పెకిలించి వేయాలి అని. అతడు కత్తెరతో తొలగించి ఆపై గునపంతో ఎంతగానో త్రవ్విప్రేళ్ళతో సహా తీసివేశాడు.

అయినప్పటికీ ఎప్పుడు ఆకాశం నుండి వర్షం కురుస్తుందో అప్పుడు ఎవరికి తెలుసు కత్తిరింపులలో ఏఏ కణములు మిగిలిపోయి ఉన్నవో గడ్డి మరియు అంతయు మరల పూర్వం వలే పెరిగి పోయినట్లు అతడు గమనించాడు. విత్తనము ఏదో ఒక రూపంలో మట్టిలో నాట బడినదని అప్పుడు అవగాహన చేసుకునబడినది. అందుకే పాపం ఆ తోట మాలి పాటు పడుతూనే ఉన్నాడు. ప్రతిదీ శుభ్రం చేశాడు మరియు కొంతకాలం స్థలాలు సదరు చేశాడు. అయినా చాలా గడ్డి మొదలగునవి మరలా వచ్చాయి. ఆ విధానము మరల కొనసాగినది. అలా నీచేత నిర్మింపబడిన రంగుల వస్తువులు మరియు ఆనందము క్రీడ మరియు పైకి వచ్చిన గుట్టలు అన్నియు బీజరూపం పొందాయి. సోదరా ఇప్పుడు వృద్ధి చెందడం ఆగిపోవడం లేదు. వీటి యొక్క ప్రేళ్ళు నీచేతనే నీ అత్యున్నత  ఆధారకుడు నెలవు చేసిన ఆశ్చర్య అంబరము లోని శూన్యము లోనికి చొచ్చుకొని పోయినది. వాటి చొచ్చివేత తో బాటు నీ స్వంత చొచ్చివేతతో నీవు ప్రయత్నించావు. అక్కడ కూడా నీవు నీ స్వంత ధ్యానములు మిశ్రమం ఉడికించావు ! నీవు పవిత్ర వస్తువులోని మిశ్రిత అణువులను ప్రవేశపెట్టావు. మరియు అవి పవిత్ర పదార్థములకు సన్నిహితంగా చేరుతున్నాయి. ఇప్పుడు చెప్పుము వ్యవస్థాపకుడు గురుదేవుల కత్తిరింపు తనకు తానుగా చేయకపోతే పెరుగుదల ప్రతి వారిని గాయపరచి వారందరినీగాయపరచి రక్తసిక్తం చేసి ఉండేది కాదా ! పరిశీలకుని దృష్టి అంతా ఇలా పరిమితి వరకు చేరినది. ఆయన అందుచే పవిత్రత పవిత్రతని జనింప చేస్తుంది మరియు తోడేలు తోడేలు పిల్లనే పుట్టిస్తుంది, కానీ సింహ కిశోరమును కాదనే సూత్రమునకు కేంద్రీకృతుడై నాడు మరియు గురుదేవుల యొక్క సేవకుడిగా ఆ తోట మాలి ఒక్కడే యుండుటచే ఆయన తాను కూడా కట్టడి చేయడం మొదలు పెట్టాడు. ఇప్పుడు గురుదేవుల యొక్క కొడవలి పనిచేస్తున్నది ఫలితంగా అనవసరమైన గడ్డి అసలు ప్రేళ్ళు కదిలిపోయే కుదుపులు తీసుకున్నది. అనగా ఆ కొడవలి ఏ గుట్ట నుండి ప్రేళ్ళు నిన్ను చేరుతున్నాయో ఆ గుట్ట పైకి రావడం జరిగింది. ఎప్పుడు గురుదేవుల శక్తి వృక్షపు మొలకలపై ఆయన భావన అనే కొడవలి ద్వారా పనిచేసినదో అప్పుడు దాని స్పందన అవతలి చివర దానిని తొలగించే ప్రభావం కలిగించినది ఒక విధమైన చెదర గొట్టడం రోగము రూపములో శరీరము నుండి భౌతిక

ప్రభావములు తొలగించుటకై పైకి తేబడినది. ఇప్పుడు అయయా నీవు ఎలాంటి మార్గాన్ని నిర్మించాలంటే కత్తిరింపు చక్కగా హామీగా ఉండేట్లు రంగు వేసే వాళ్లు మరియు భోగలాలస ఒకవేళ వాళ్ళు హద్దులు దాటితే శిక్షలను అనుభవించేటట్లు చేశావు. ఇప్పుడు ఆయన శక్తి కార్యం నిర్వహిస్తున్నది. ఇస్తున్నది మరియు అది చక్కగా సంరక్షణ ఇస్తున్నది. మరియు అది ఎలాంటి ముగింపు ఇచ్చిన దంటే సక్రమ కార్యశీలత నుండి తప్పించుకునే అవకాశమే లేదు. ప్రతి అవాంఛనీయ కార్యమునకు ఇప్పుడు కొడవలి ఉన్నది. ఇతరులను పదునైన అంశతో కత్తిరింపు చేస్తుంది. ప్రతిదీ పదునెక్కిన కోతలు మాత్రమే ఉంటే ప్రజలు గాయాల బారిన పడతారు మరియు వినాశనాన్ని పొందుతారని ప్రతీది పదునులో అభివృద్ధి చెందరాదని.ఈ స్థాయి వద్ద నీవు ముద్రణ కూడా వేశావు. సోదరా ఇప్పుడు నీవు గమనించావు. అవాంఛనీయమైన ముండ్లు మరియు పదునెక్కిన అంచుల గడ్డి ఉంటే పై నుండి కొడవలి కత్తిరింపు పడుతుందని నీవు గమనించావు. భయం ఉత్పన్నమైనది. భయం ప్రభావితమై దారి తరువాత ఏర్పాటుగా ప్రజలు నిగ్రహమును అభ్యసించడానికి ప్రయత్నించారు. కొందరు మాత్రమే ఏది ఏమైనా సిగ్గు లేని తనంతో ప్రాపంచిక సౌఖ్యాల నుండి దూరం కావడానికి తిరస్కరించారు అలాంటి వారు తమ సంతానమునకు కూడా మోసకుపోయారు. అయినప్పటికీ సోదరా కొడవలి పడటం మరియు నీ పని కొనసాగడం ఎన్నడూ ఆగదు. వారు తమ భోగాలను ఆపరు మరియు పదునైన అంచును తొలగింపనూ లేరు. తమ మనస్సులో పెట్టుకుని వెళ్ళి పోయరు ఎవరికి తెలుసు ? అలాంటి వ్యక్తులు ఎంత మంది నిర్మితమై ఉన్నారు అని చెప్పడానికి వేలకొలదిగా కాదు లక్షలాదిగా తమ స్వీయ నమూనాలతో ఉన్నవారు ఉన్నారు.

<u>21-11-1948</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:H3 నిఉద్దేశించి:

“నీవు రామ చంద్రుని యొక్క లేఖలు చూసే ఉంటారు నీవు వాటి అర్థం ఏదో తేలిక అయినది అనుకుంటున్నావా? ప్రతి వాక్యానికి విస్తరణ అయిన వ్యాఖ్య అవసరము. మామూలుగా కూర్చో! అప్పుడు దానికి ఏకాగ్ర దృష్టి పెట్టు. నేను అత్యంత సులభమైనది

తీసుకుంటున్నాను. C2 కు నవంబరు 18న ఈ మధ్యనే వ్రాసిన లేఖలో రామచంద్ర ఇలా వ్రాశాడు. నా దశ ఏదైతో మీ ముందు ఉన్నదో అది ఎవరైతే నన్ను ప్రేమించారో ఆ పూజ నీయులైన పెద్దవారి దయ చేత చేయబడిన మహాత్మ్యమే ! అది ప్రియత్వము సౌరభాన్ని వెదజల్లడం లేదా అవతలి వారిని ప్రేమికునిగా సేకరించడంలో వెనుక ఎంత చక్కని సౌశీల్యత దాగి ఉన్నదో కదా ! అంతేగాక ఆ వ్యక్తీకరణ గూర్చి వ్యాఖ్యానము చేయడానికి పేజీలకు పేజీలు అవసరము. పెద్దల యొక్క దయ చేతను మహాత్యముగా చేయబడుట వలన సంభవించినది. ఈ వ్యాఖ్యలు ఎంత చక్కగా నెలకొన్న దంటే అది సర్వ శక్తి వంతమైన ప్రకృతి సేవకునిలో ఎలా అల్లుకు పోయినదో సూచిస్తున్నది. ఇప్పుడు ఒక గారడీ వాడు ఒక ట్రిక్కుని  నిర్మిస్తాడు. నిజానికి అతడు మాత్రమే దాని ద్వారా పని చేస్తాడు. అతని చేత నిర్మితమైన ట్రిక్కు అతని వ్యాపకం కలిగి ఉంటుంది. అతని మేథా ప్రవాహము అతని భావాల ప్రవాహము ప్రతిదీ. అతని వల్ల అల్ల బడుతుంది. ఇప్పుడు చెప్పుము అతని వ్యాపకత యొక్క ఋజువును తెలియ జేయకుండా మిగిలి ఉండేది ఏమున్నది ? ఇప్పుడు మహత్మ్యము ఏదైనా గారడీ మొదలగు వాటి రూపంలో ఉండవచ్చును.

కానీ ఇక్కడ అతడు మరేదో వ్రాశాడు. అది దశ యొక్క మహత్యము. తగినంత అభివృద్ధి చెందిన తర్వాతనే అది నాకు వచ్చిన దశ అయి ఉన్నది. ఏమంటే అది మాత్రమే సూక్ష్మ స్థితిలో కూడా వ్యాపించి ఉన్నది. ఇది జరిగి ఉంటే అప్పుడు సేవకత్వము,  అర్థము భక్తుని దశ కూడా స్థిర పడుతుంది మరియు వరము కూడా సాధించ బడుతుంది. సత్-తత్వము యొక్క ప్రతిబింబము అతనిపై పడింది. అది తగినంత అభివృద్ధి అయిన తరువాత  అసలు ధనం అనగా సత్-త్తత్వము కూడా అంత మేర ఉంటుంది! అయినప్పటికీ ఈ మర్యాదను గుర్తుంచుకో! తాను అంతిమ గమ్యము (DHURA) ను చేరుకున్నప్పటికినీ  ఈ మర్యాదకు ఎన్నడూ  వీడ్కోలు మానవుడు చెప్పగూడదు.  ఈ మర్యాద మాత్రమే ముందున్న సేవక తత్వపు హోదాను నిర్మితం చేస్తుంది. ముందు కూడా మర్యాదగా వ్యవహారం నిలుపు కోవాలి. ఈ లేఖ మొత్తం సూక్ష్మమైన సౌశీల్యతతో నింపబడి ఉన్నది. ఒకమాటలో చెప్పాలంటే  భగవంతునితో మజ్నాకు ఏమి పని అనేది అతని సాహస దృష్టికి ఋజువు!”

05-04-1949:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"గయ వద్ద చాలా పని వున్నది. నేటికి విశ్రాంతి తీసుకో. నీకు తగినంత సమయం ఉన్నది పనిచేయడానికి."

06-04-1949:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఈ పని సామాన్య మైనది కాదు. చాలా శ్రమ అవసరమైన పని ఇది. ఈ రకమైన సాంప్రదాయక అభ్యాసములు హిందువులలో నెలకొన్న వాటివల్లనే మతము అపఖ్యాతి చెందినది. నీవు వీటన్నింటినీ తొలగించాలి. నీవు కోరుకుంటే నీవు నిరుపయోగమైన మూర్ఖమైన అవాంఛనీయమైన మూల వ్యక్తులను ముగింపుము. లేక నాశనము చేయుము. ఎప్పుడైతే భగవంతుడు ఈ హస్తాలకు ఈ పని అప్పగించాడో అప్పుడు నీవు ఈ పని పూర్తి అయిన తర్వాతనే ఈ గయ పట్టణాన్ని వదిలి వెళ్ళాలి. గయను పవిత్ర మొనర్చవలసిన అవసరము లేదు. ఇక్కడ నెలకొని ఉన్న వ్యవస్థ పూర్తిగా తుడిచి పెట్టుకొని పోవాలి.

**సొంత అనుభవానికి సంబంధించిన గమనిక:** నేను 5-4-1949న గయా పట్టణంలోకి ప్రవేశించినప్పుడు, వాతావరణంలో ఏదో హృదయములో ఒత్తిడి ఏర్పడింది. ఈ ప్రదేశం యొక్క స్థితి మా హృదయాలలో తిరుగుతోంది; మరియు అది చేయవలసి వచ్చింది. మన హృదయాలపైకి దూసుకెళ్లకుండా ఆపాలి.ఇక్కడ వాతావరణంలో ఎంతటి కృరత్వము స్థూలత్వము నిక్షిప్తమై ఉందో చెప్పడానికి నిదర్శనం.ఇది ఈ పవిత్ర యాత్రాస్థలం పరిస్థితి, ఇక్కడ ప్రజలు చిమ్మట గుంపులుగా వస్తారు. గతించిన పూర్వీకుల విముక్తి కోసం డబ్బు ఖర్చు తప్పనిసరి.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"భగవంతుడు బుద్ధుడు నీకు సూచించిన దానిని సరిగ్గా చేయండి; కానీ నేను దీనిని అనుమతించను -'ఏదీ లోటును వదలవద్దు' అక్కడికి వెళ్లేవారి మెదళ్లు పగిలిపోవడం (పగిలిపోవడం) ప్రారంభమవుతుంది!"

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

పూజ్య బుద్ధభగవానుడు ఏమి ఆదేశించారో సరిగ్గా అలాగే చేయము. బుద్ధగయ వద్ద. కానీ నేను 'ఏదీ లోటు లేకుండా వదులు' అనే దానికి నేను అనుజ్ఞ ఇవ్వడం లేదు. ఇది చిన్న ఆదేశపు భాగముని సరిగ్గా ప్రవేశ పెడితే అక్కడకు వెళ్లే వారి మెదడు లోని నరాల కేంద్రములు పగిలి పోవడం ఆరంభ మవుతుంది.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

ఈనాటి నీ కార్యము బాగున్నది. 'నదియా' యొక్క పనితో కూడా కొద్ది కొద్దిగా సాగుము.

<u>07-04-1949:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"రామచంద్ర గొప్ప గొప్ప ఋషులు తమ తమ కార్యాలయములను ఖాళీ చేస్తున్నారు"

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"మరొక విషయం వ్రాసుకో! ఈ ఆశీర్వాదము చైతన్య మహాప్రభువుది మరియు బహుశా ఇది ఎన్నడూ ఆత్మతో ఉన్నట్టు ఎవరికీ ప్రసాదింప బడలేదు. మరణ సమయంలో భగవంతుని స్మరిస్తూ మేలు కలుగు తుందని గ్రంథాలలో వ్రాయబడి ఉన్నది. ఆ సమయంలో అదే మేలు పొందుటకై నీవు స్మరింప బడుట సాధ్యము కాదా ? అది సంభవిస్తుందా లేదా అనేది వేరే విషయం ! నేను చెబుతున్నాను అత్యంత లాభము ఉంటుంది దాని వల్ల"

<u>08-04-1949:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>***

"సోదర నీవు ఈజిప్టుకు వెళ్లడం అవసరం. ఈ పనిని పూర్తి చేయుటకు నీ తరువాత ఏ 'మూర్తిమత్వము' రావడం లేదు"

10-04-1949:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

చాలా పెద్ద పనులు ప్రియ రామచంద్రకు అప్పగించబడినవి. అతని కంటే అతీతంగా ముగింపు చేయగల వారు ఎవ్వరూ ఉండుట సంభవించలేదు. ఇప్పుడు మాస్కో వ్యవహారము ఉన్నది. కార్యశీలత లేకుండా ఈ పని పూర్తి కాదు. భగవానుడు అత్యున్నతడు మరియు ఆయన సర్వము చేయగలడు. కష్టమైన పనులు నీకు చెప్పబడినవి మరియు నీవు వీటన్నింటినీ పూర్తి చేశావు.

11-04-1949

***పూజ్య గురుదేవులు***:

సోదరా! ఒకవేళ మానవుడు తన పనులన్నింటిని భగవంతునివైపు నుండి సంకల్పించి చేసినచో ఎంత లాభం చేకూరును. నేను ఎటువంటి సంపదను నాతో ఉంచుకోదలచలేదు. జీవితమంతా సంపాదించినదైతే బదలాయించియేయున్నాను, ఇప్పుడు ఏదైతే సంపాదించుదునో, అది కూడా బదలాయించగలను. ఇంతకు ముందు సంపాదించిన సంపదను బదలాయించి కొద్ది నెలలే గడిచి యుండవచ్చును. ఇప్పుడు మళ్ళీ బదలా-యించగలను. ఇటువంటి వ్యక్తికి, ఎవరైతే వాస్తవంగా అర్హత కలిగియున్నాడో, సంపద ఎందువలన బదలాయించరాదు. సోదరా, ఈ అద్భుతమంతా దృఢమైన బంధానిది కాదు, సంపూర్ణ సాయుజ్యము వలన కాదు, సంపూర్ణ ఏకత్వం వలన. విషయము ఆపడం వీలు కానిది, అయితే సామర్థ్యమును పెంపొందించుటకు సమయము పట్టును. ఆ సమయం వరకు నేను నా వద్ద ఉంచుకోగలను.

13-04-1949:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

12-04-49 న నీవు గయ నుండి వారణాసి వెళ్ళే దారిలో నేను నీకు పని అప్పగించాను. అదే పనిలో తీరుబడి లేకుండా ఉన్నావు ఇప్పటి వరకు ప్రతి మూలము తేజోమయం చేయుము. గంగానదీ పరీవాహమును కూడా  చేర్చుము. ఇది తేజోభరితము అయితే సామాన్య జనులకు గొప్ప లాభము సమకూరుతుంది. దేవాలయములను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన అవసరం లేదు. పని గురించి తొందర పడవలసిన అవసరము లేదు. చూడు వారణాసి ఎంతగా చెడిపోయినది ? అవినీతికి ఆలవాలమైన ఆయా మారుమూలలను నీవు ఇంకా చూడలేదు.(బెనారస్ వారణాసి వద్ద)

14-04-49

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నీవు నా పేరును చిరస్థాయిగా నిలిపినావుసోదరా...

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

ఈ వారణాసిలో ఎంతో చక్కని మరియు ఉన్నత ఋషులు తమ సాన్నిధ్యము తో అనుగ్రహించిన పవిత్ర స్థలము అయి ఉన్నది. ఇప్పుడు దీని దశ ఇలా ఉన్నది. చెత్త తప్ప మరేదీ మిగలలేదు. కాలములలో ఎన్ని మలుపులు ఎలాగైతే నేమి ఇప్పుడు ఈ స్థితి ఇక ఉండదు. నీ పవిత్ర పాదాలు ఈ మట్టిని స్పృశించాయి. అన్నీ పోగొట్టుకున్న నేను నిన్ను మాత్రమే కనుగొన్నాను మరియు నీ ద్వారా మరి ఇద్దరో లేక ముగ్గురినో ! భగవాన్ వారిని వాంఛనీయమైన గమ్యానికి తెచ్చును గాక! నీ పెద్ద సోదరుడు M1ఎలాగూ పోగొట్టుకున్నాము.

<u>15-04-1949:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"వారణాసి ఇక ప్రాణాహుతి ఇవ్వ వలసిన అవసరము లేదు. లేకుంటే ప్రజలు ఆవేదన పెరిగి పోతుంది ఇక్కడి నుండి ఈ ప్రభావము తుడిచి పెట్ట బడలేదు"

ఈరోజు ఉదయం 8గంటల 20 నిమిషములకు కబీరు చౌరా శ్రేయస్సు కలిగించడము కోల్పోయింది. ఇది ఆదేశాను సారము జరిగినది. ఇక్కడి నుండి విరజిమ్మబడే శ్రేయస్సు ఇప్పటికే మందగించినది. ఇప్పుడు ఇక ఏ మాత్రము లేదు.

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

పూజ్య కబీరు సాహెబు తన సంస్థకు ముగింపు నిచ్చాడు. ఊరిని సన్నిధిలో మినుకుమనే నక్షత్రాల అవసరం లేదనే ఉద్దేశంతో ఈ ఆదేశము ప్రభావము లోనికి వచ్చింది.

<u>29-09-1949:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

ఈ అత్యంత దృష్టి నీ కోసం భద్రపరచబడిన దానిని నీవు నీ దివంగత ధర్మపత్నికి నీశక్తి ద్వారా లభ్యమయ్యేట్లు చేయడం నేను ఇష్టపడను. ఆమె తన స్వీయ సామర్థ్యముచే తనకు తానే ఈదులాడనీయుము. ఆమె తన సొంతంగా ఏ స్థాయికి అభివృద్ధి చెందుతుందో చెందనీయుము. ఆమె ఆ నిర్దిష్ట మూలకు చేరవలెనని భావనతో నీవు ఆమె ఈదులాటకై శక్తిని ప్రవేశపెడితే ఆమె అక్కడికి సరిగ్గా చేరుతుంది సుమా ! నీ మనస్సు నిన్ను అటు వైపు మొగ్గేట్టు చేస్తున్నది. కానీ నేను దానిని నిషేధిస్తున్నాను. ముక్తి కై ఈ బాలిక పైకి వచ్చిన అట్టి దానికి మోము అర్హత కావాలి మరియు నీకు సోదరా ఆమె కష్టాలు మాత్రమే ఇచ్చినది. నిజమైన మరియు సరళమైనవి.

ఏది ఏమైనా నీవు ఆమె వలన కూడా చాలా దశలు దాటావు. ఆమె ప్రేమ అలాంటి విషయాల వలన పైకి రాలేదు. అయినప్పటికీ నీ కర్తృత్వ భావనకు ప్రశంసలు. ఈ ఉదాహరణ అనుసరణీయం. నిజానికి సోదరా ఈ ప్రశంస అంతయు నాకే చెందుతుంది. ఇంత స్వల్ప వ్యవధిలో ఇలాంటి స్థితికి తీసుకు రాగలిగే సైనికుడు ఎవరైనా ఉన్నారా ఈ ఆధ్యాత్మిక రంగములో ?! నీలో చేతనగా ఉన్నది నా శక్తి మాత్రమే ! మరియు నిజానికి ఇది నీది కాదు. నాది కాదు. కానీ ఒక్కటి మాత్రమే. ఏ వ్యక్తి అయినా తన మధుర సంకల్పాను సారం నీది లేక నాది అనవచ్చును. R2 కూడా ఎంతో పని చేశాడు. కానీ నీవు అతడిని అలాంటి సందర్భాలకు తగ్గట్టు శిక్షణ ఇవ్వాలి. I2 చూడు ఇది నిజంగా అద్భుతం.

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నేను పూర్తిగా సమ్మతి స్తున్నాను నీఅభిప్రాయముతో"

03-10-1949:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"సోదరరా నీకు తెలియదు నీ జీవితము ఎంత విలువైనదో నేను నీ విషయంలో సంతృప్తి చెందలేదు. ఈ ఉద్దేశ్యము వదిలి వేయుము. నా ఆత్మ యెడల నేను సంతృప్తి చెందడం ఎలా సాధ్యమవుతుంది. అది నా స్వహస్తాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు. అలాంటి విషయం ఎన్నడైనా ఎలా సంభవిస్తుంది ?

18-06-50

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: "భగవానుని అనంత కృప ద్వారా ప్రియ R2 చేరిక ఉన్నత బిందువు (పవిత్రత – ఖుద్సా – అవ్యక్తగతి) వద్ద ఉండటం మరియు ఆ బిందువు వద్ద యాత్ర ఆరంభించడం నేను చూశాను"

25-06-50

*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*: "ప్రియ R2 మాయా వృత్తాలు 5 తరువాత ఉన్నట్టే! అవి దాటి అంహంకారపు 11 వృత్తాలలో మూడు వృత్తాలు దాటి నాలుగవ వృత్తములో ప్రవేశించాడు."

26-06-50

**పూజ్యగౌరవనీయమైన గురుదేవులు:**

"నేటి ఉదయం షరతులతో కూడిన అనుజ్ఞ C2 కు ఇవ్వబడినది. అతడు ఉదయం 9 గంటల 38 నిమిషములకు ఇతరులకు విధానము చెప్పి ప్రసారము చేయవచ్చును. కానీ అతడు దీక్ష నిర్వహించాడు. అతనికి దీని గూర్చి చాలా కాంక్ష ఉన్నది. ఈ అనుజ్ఞ ప్రసాదించే ముందుగానే గురువు అవ్వాలనే అతని నిజమైన కోరిక దాదాపుగా తుడిచి పెట్టడం జరిగినది. అయినప్పటికినీ ఈ వర్ణము అతని లోనికి ప్రవేశించకుండా అతడు జాగ్రత్త వహించాలి. ఆధ్యాత్మిక శిక్షణను దైవకార్యంగా స్వీకరించాలి. ఆయన వైపు నుండి మాత్రమే విధింప బడుతున్నది అను భావనకు కలుపు కోవాలి. ఎందుకంటే "ఆయనే" "అత్యున్నత శక్తి" మరియు అందరికీ గురువు. ఈ అనుజ్ఞ సహజ మార్గం సంబంధితము. అతను ప్రాణహుతి ప్రసారంచఘయఢలడు కానీ దీక్ష ఇవ్వలేడు.  అన్ని అనుజ్ఞలు సంస్థ అధ్యకుని ఆజ్ఞలకు కట్టుబడి ఉండేట్లు గానే ఉంటాయి. అతడు దైవ సృష్టి యొక్క ఆధ్యాత్మిక శ్రేయస్సుకై ప్రయత్నించాలి మరియు అందరినీ సోదర సోదరీమణులుగా తలంచి మెలగాలి."

ఇది I2 దస్తూరీతో వ్రాసి సంస్థ అధ్యకుని సంతకము తీసు కొనవలేను.

29-06-1950:

*పూజ్యగౌరవనీయులైన గురుదేవులు*:

"I2 యొక్క యాత్రా ప్రాంతము పుణ్యలోకము అనగా అవ్యక్త గతి."

01-07-50

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

నేను పూజ్య రాధాజీ పలుకులు అనువదిస్తున్నాను. ఆమె తన కార్యానికై రంగాన్ని సంసిద్ధం చేయమంటున్నారు. చెడుకాలం గడిచి పోనీయి. కానీ తగినంత వినాశనం తర్వాతనే ! నీవు ఇంకనూ ఆలస్యం చేస్తూనే ఉన్నావు. ప్రకృతి ఏమో తొందర చేస్తున్నది మార్పుకై! పూజ్య రాధాజీ ఈ విషయంలో ఓ కాళీ వలె జుట్టు విరబోసుకొని పనిచేస్తుంది. ఆమె మీ సోదరి అవసరమైనప్పుడు నీవు ఆవిడ పక్క పక్కనే ఉండి పని చేయాలి. కాల చక్రమ రష్యా నుండి వెనుకకు రావాలి. ఇప్పుడు భారతవర్షము దానికి లక్ష్యం. కానీ ఆజ్ఞల కై నిరీక్షింపుము.

18-11-1950:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

“నీవు నా పేరును ముందుకు తెచ్చావు.  అందుకే ప్రతి ఋషి పెద్ద అవసరమైనప్పుడు నా వంక చూస్తున్నారు. నేను ఆ అవసరమును పరిపూర్తి చేయమని నిన్ను ఆజ్ఞాపిస్తున్నాను. అందుకే ఇప్పుడు సోదరా  ‘సేపాల్ ను నాశనము చేయును’.

స్వామి వివేకా నంద జీ: నాకు అక్కడ పూజారి వర్గపు ఔన్నత్యము  ఇష్టం లేదు

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

“నేను ప్రస్తుత భారతదేశ ప్రభుత్వం గూర్చి కొంత చెప్పాను అది అన్ని పరిమితులను దాటి పోయి పనికిరానిది అయ్యింది. ఎవరో విమర్శించినట్లు, బ్రిటిష్ ప్రభుత్వమే ఇలాంటి జాతీయ ప్రభుత్వము కంటే ఎన్నో రెట్లు ఉత్తమం. ఆ బ్రిటిష్ పాలకులకు ఇతరుల హక్కుల గురించి పట్టించుకోవడం ఉండేది. దీనిని (ప్రభుత్వమును) క్రిందికి లాగివేయుము. కానీ విదేశీ పాలన దీనిని ఆక్రమించరాదు. !"

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"K7 ఇంకా పూజ (ధ్యానం మొదలగున వాటి గురించి) ఎందుకు తాపత్రయ పడుతుందో నాకు అర్థం కావటం లేదు. బహుశా ఆమెకు పూజ గురించి కొన్ని స్థిర అభిప్రాయాలు ఉన్నట్లు ఉంది. అయినప్పటికీ మాష్టరు యొక్క ఆదేశములు అన్ని రకాల పూజల కంటే ఉత్తమ మైనది. పూజ కోసం ఇప్పుడు సమయం అయిపోయిందని ఆమెకు చెప్పుము. ఇప్పటి వలె సద్భావన ఉన్నంత వరకూ ఆమె అభివృద్ధి చెందుతునే ఉంటుంది. ఇప్పుడు నాకు అవసరమైనది పని. త్వరగా ముగించడం ఉత్తమం.

<u>25-05-1951:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

"సమస్యా పరిష్కారము సోదరా ! నిజం ఎలాంటిది అంటే దానికి జవాబు లేదు. మరియు అది సరి అయినదే ! దానికి సందేహము లేదు. కాని ఈ విషయాన్ని ఎలా ప్రదర్శించేది ప్రపంచ జనులకు ? ఎవ్వరూ నీవు మినహా అలాంటి భావన కలిగి యుండనప్పుడు ?

(శూన్యము ఆకాశ లక్షణము గూర్చి)

ప్రజలు తప్పక ఒప్పుకుంటారు ఆకాశం లో కృత్రి మత్వం లేదని. అందులో అణువులకు తావు లేదు. అలాగే ఆకర్షణ మరియు తేజము లేవు. అది పరిపూర్ణంగా పావనమైనది. పూజ్య స్వామీజీ నీ ముందు ఉంచిన దానికన్నా ఉత్తమమైన పరిష్కారపు వ్యక్తీకరణ ఉండదు. నీకు వచ్చే శబ్దము ఎంత అత్యల్పమంటే ప్రధాన విషయం యొక్క స్పందన మినహా మరేదీ నీవు గ్రహింప (పట్టుకోన లేక) పోతున్నావు. ఎందుకంటే స్వామి వివేకానంద ఆ దశ లోనే ఉండి మాట్లాడుతున్నారు. ఏది ఏమైనా ఈ పరిష్కారములో విశ్వాసము ఉండేది ఎవరికి !? అంత మేర చేరిక ఉండేది ఎవరికి ? అది పశ్చిమ దేసీయుల పడక కుర్చీ తత్త్వముగా స్వీకరిపరాదు!"

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>:***

ఒకటి ఆకాశము మరియు మరొకటి అవకాశము (కాలము).

అవకాశము ఆకాశము యొక్క స్థూల దశ. ఈ విశ్వమంతయూ అవకాశము యొక్క వ్యాపకతయే. మరియు ఆకాశము యొక్క వ్యాపకత ఒక్క భగవానుడు మాత్రమే !!

08-06-1951:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

“దైవ పూజ అవసరమైనట్టిదని చెప్పాల్సి ఉన్నది. ఈ విషయము ఊహకు సంబంధించినదే అయినప్పటికీ ఆ దశకు చేరిన తరువాత మాత్రమే ఒక అవగాహన లేక భగవానుని గూర్చిన ఒక భావన లేక ఒట్టి ముద్ర ఉంటుంది. అనగా గుర్తింపు ఎన్నడూ లయం కాదు. నీవు నన్ను ఊహా రూపం లో స్వీకరిస్తే నా గుర్తింపు మిగిలి ఉంటుంది. నాకై నేను నా గుర్తింపునకు బద్ధుడనై ఉంటాను చాల వరకు. నేను ఎన్నడూ దైవ సాన్నిధ్యమును వదలి వేయలేదు. నీతో పోలిస్తే నా మాష్టరు ఎడల నా ప్రేమ తక్కువ ఏమీ కాదు. అయినప్పటికీ ఈ సూక్ష్మ విషయము గూర్చి అవగాహన ఉంది. అయినా గురుదేవులు కూడా కొంత దశకు అతీతంగా సూటి యైన బాంధవ్యము తీసుకు వస్తారు. దీని అర్థము ఇప్పుడు నీవు నీ ప్రయోజనం నిర్వహింపుము. తగిన హద్దుల్లో ఉండి, ఆయనను లక్ష్యముగా ఉంచుకొనియే ఉండాలి.”

"ఆకాశం గూర్చి ఎవరెవరి వల్ల ఏమి చెప్పబడినా అందులో సంకోచ వ్యాకోచ రూపములు తప్పక ఉన్నవి. అది తేజో హీనము మరియు అవగాహనకు మరియు సూక్ష్మ గ్రాహకత్వమునకు అతీతముగా ఉన్నది. అది శాశ్వతత్వమును కలిగి యున్నది. మరియు అదియు ఎన్నటికీ మిగిలియే ఉంటుంది. ఇప్పుడు దీని నుండి ఏమేమి అభివృద్ధి చెంది యుండి ఉంటుందో అది దాని రూపమే అయి ఉంటుంది మరొక విధంగా !

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

“ఎక్కడ అస్థిత్వము ఉన్నది అనేది ఉంటుందో అక్కడ నాస్తి లేదు యనేది యొక్క అవగాహన కూడా ఉంటుంది. దీని అర్థము ఈ రెండింటి మధ్య ఏదో చైతన్యమో లేక మరేదో తప్పక ఉంటుంది. లేకుంటే లేదు (Non-Being) యనే ఊహ ఉండి ఉండేది కాదు. ఇప్పుడు

ఇది ఎవరి చేతన ఇది ? అస్థిత్వ నాస్తి మధ్య ఎదైతో ఉందో దానికి చెందినది. ఆకాశము ఉన్నది అంటే దాని అర్ధము అది లేని కాలము కూడా ఉండాలని అర్ధము. ఇది అలా ఒట్టి ఊహ మాత్రమే

ఒక వేళ ఒక నిర్దిష్ట బిందు కాలములో అది ఉండక పోయినట్లయితే అది అస్థిత్వము లోనికి ఎప్పుడు వచ్చినదో అప్పుడు అది నాస్తి నుండి ఆస్థిత్వం లోనికి వచ్చి ఉంటుంది. ఒక వేళ అది నాస్తి అయి ఉంటే అప్పుడు మరల అది వచ్చి యున్నది మరియు ఇప్పుడు అంతమైనది యని నిశ్చయింపవచ్చును. ఎప్పుడు అది కొన్ని సార్లు ఉన్నది మరియు ఎప్పుడు అది లేదు ? ఎప్పుడు ఉన్నదో ఉన్నది. ఎప్పుడు లేదో అప్పుడు అలా సంభవించినది యనేది మాత్రమే జవాబు. ఇది ఏమి ఋజువు చేస్తుందంటే ఏదైతే ఉన్నదో అది లేకుండా పోతుంది. మరియు ఎదైతో లేదో అది రావడానికి అవకాశము ఉన్నది. ఋణాత్మకం నుండి ధనాత్మకం రావడం అంటే దాని అర్థం రెండింటి మధ్య తప్పక ఎదో కర్మ (చైతన్యం) దాగి ఉంది. ప్రతి దానికి రెండు దశలు దాగి ఉన్నవి. ధనాత్మకం మరియు ఋణాత్మకం అవశ్యకముగా. ఒకటి మరొకటిని సూచిస్తుంది. మరియు ప్రత్యయముగా నన్ను మరొక విషయం అదనంగా చెప్పనీయుము ! శూన్యము యొక్క ఋనాత్మక దశ అర్ధము చేసుకోబడితే అది భగవంతునిగా మాత్రమే సంభవ మవుతుంది.

27-12-1953:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***: "వ్యక్తి ఏ మెట్టు లోనూ ఆశను కోల్పోవ రాదు"

20-06-1955:

***పూజ్యగౌరవనీయులైన గురుదేవులు***:

"నేను L3 యొక్క ఆధ్యాత్మిక దశ మరియు సామర్ధ్యమును పూర్తిగా తీసివేసాను. నీవు అతని శిక్షణ క్రింద ఉన్న మిగతావారిని నీవు తీసి వేయుము. నేను ఎన్నడూ ఇలాంటి బుద్ధి లేని ఇత్తడి మొహాన్ని చూడలేదు. ఏ సంస్థ నుండి ప్రయోజనాన్ని పొందుతున్నారో దానికి వ్యతిరేకంగా ఇలాంటి సిగ్గు మాలిన విమర్శలా ! అలాంటి ప్రజలు నాకు అవసరం లేదు. వారి నుండి నీ బాంధవ్యము లాగి వేయుము.

<u>గమనిక</u> : అధ్యక్షుడు SRC సంస్థ(మిషన్) షాజహాన్‌పూర్ ద్వారా L3కి శిక్షణ కోసం ఇచ్చిన అనుమతి స్వయంచాలకంగా నిన్న - 19-6-1955 - స్వయంగా ఉపసంహరించబడింది.


<u>30-06-1955:</u>

***<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>***:

"సంస్థ లో రెండు విభాగములు ఉండాలనేది సరియైనది. ఒకటి విద్యావంతులను కలిగి ఉండాలి. మరియు రెండవ దానిలో విద్యా విహీనులకు ప్రవేశము కల్పించవచ్చును. రెండవ విభాగమునకు చెందిన వారిని సత్సంగ సమావేశములకు ప్రవేశింపనీయరాదు. వారికి అభ్యాస విధానము మాత్రమే ఇవ్వాలి. దాని తరువాత శిక్షకుని బాధ్యత ఎడ తెరిపి లేకుండా అతనిలో బ్రహ్మ విద్య ఎడల తపన వృద్ధి అవుతున్నదా  లేదో మరియు స్థూలత్వ దశ ఎట్లా ఉన్నదీ పరిశీలిచడం కొనసాగించాలి. తపన తగిన స్థితికి అభివృద్ధి చెందితే బ్రహ్మ విద్య అనగా అసలు సారాన్ని ఆ సంబంధిత   వ్యక్తికి ప్రవేశ పెట్టాలి. ఎంత దీర్ఘకాలము అయినప్పటికీ ! తపనలో లోటు ఉంటే ఈ విధానం ప్రాణాహుతి ద్వారా ఇవ్వడం ప్రభావం లోనికి రానివ్వరాడు. కొంత కాలము విద్యావంతుల వలసే వారు నీ స్థలము లో కొన్నాళ్లు మజిలీ చేసి సాధనను కొనసాగించడం కూడా సాధ్య పడవచ్చును. అందులో హాని ఏమీ లేదు. అయినప్పటికీ వారు గ్రూపు సిట్టింగు లో పాల్గొన రాదు. ఈ రెండవ విభాగము వారు కూడా ప్రయోజనం పొంద కుండా ఉండరాదనే వ్యవస్థీకరింప బడుతున్నది. కార్య కర్తలు అందరూ విద్యా వంతులైన వ్యక్తులు ఉండాలి. ఎందుకంటే చదవకుండానే ప్రతీదీ గ్రహించడం మరియు అనుభవం పొందడం అనేది కొద్ది మందికే సాధ్యం. ఒక వేళ అలాంటి వ్యక్తి లభ్యమవుతే ఆ వ్యక్తికి కూడా కార్యము అప్పగించ వచ్చును. ఎక్కడ ఉన్నవాడు అక్కడే గట్టిగా ఆగిపోయే వ్యక్తులు అవసరం లేదు. శ్రమ పడితే నిజానికి అలాంటి వ్యక్తులు కూడా సరిచేయ బడతారు. అయినా దానితో అవసరమేముంది ? ఇక్కడ ప్రతి చిల్లర వ్యక్తులకూ తావులేదు. ఎంతో అనుభవం సంపాదించిన తరువాత గాని అవగాహన చేసుకొనే సూక్ష్మ మైన మనోహరమైన విషయం ఇది. విద్య అవసరం లేకుండా పూర్ణంగా అంతయూ నేర్చుకొనే వ్యక్తులు తప్పక ఉంటారు. కస్తూరి కొద్ది గ్రాములే లభిస్తుంది.

ఇది నీవు గుర్తుంచుకో ! నేను చెప్పే విద్యా వంతులు అనే పదము “సంస్కృతి కల బుద్ధి” అనగా సంస్కార వంతులు యని అర్థం. మనస్సు సంస్కరింప బడి యుండాలి. లేకుంటే విద్యావంతుల్లో కూడా సంస్కార హితులు ఉంటారు.”

****




ఓం-తత్-సత్